TUOMAS C

TU 09013

1

ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక.

1911 వ స నెలు 12 వ తేది.

విరోధికృన్నామసంవత్సర చైత్రశుద్ధపాడ్యమి శుక్రవారము.

వివిధవ్యాసములతోను, చిత్రపటములతోను, నాంధ్రపత్రికాధిపతిచే బ్రకటింపబడి

తత్వవివేచక ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది.

బొంబాయి.

1911.

DIGIT

ANDHRAPATRIKA

THE ANNUAL NUMBER.

CONTAINING

Pictures of Eminent Persons

And Contributions from Telugu Scholars etc.

Printed at the Tatva-Vivechaka Press.

April 12 1911.

BOMBAY.

అ మృ తాం జ న ము.

తలనొప్పులకు, అన్నినొప్పులకు. గినొం

పీఠిక.

శ్లో. ఓంనమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే। నిర్మలాయ ప్రసన్నాయ దక్షిణామూర్తయేనమః ॥

అనంతకాల చక్రములో నొక యేడుముగిసినది. సాధారణనామ సంవత్సరము పరిసమాప్తి నొందినది. విరోధికృన్నామ సంవత్సర మారంభమైనది. సృష్ట్యాద్యబ్దములు 195,58,85,811 గతించినవి. ఈయనంతకాలములో నొక యేడెంతటికాలము! ఈస్వల్పకాలములో లోకములో జరిగిన మార్పు లనేకములు, రాజ్యపరివర్తనములు జరిగినవి. రాజులు గతించిరి. బీదలు సంపన్నులైరి. శ్రీమంతులు దరిద్రులైరి. సఫలీకృత మనోరథులై సుఖించువారు కొందరు. విఫలమనోరథులై విచారాక్రాంతులైన వారుకొందరు. ఈయనవరతకాలపరివర్తనమెలోకస్థితి. గతవార్షిక సంచికనుఁ బ్రచురించినపుడు శ్రీమన్మహా రాజాధిరాజ సప్తమ ఎడ్వర్డు సార్వభౌముండు బ్రిటిషు సామ్రాజ్యమునుఁ బాలించుచుండెను. చైత్రబహుళ ద్వాదసి శుక్రవాసరంబున శ్రీవారు ఆకస్మికముగ స్వర్గస్థులైరి. ఈరాజేంద్రునిమరణవార్త బ్రిటిషు సామ్రాజ్యములో ప్రజలకును నితరులకును విచారమును గలిగించినది. ఇప్డు వారి ప్రియపుత్రులు శ్రీపంచమ జార్జి రాజరాజేంద్రుడు వారిప్రియపత్నియైన మేరీరాజ్ఞీ సమేతులై బ్రిటిషు సామ్రాజ్యమునుఁ బాలించుచున్నారు. వారు రాగల డిసంబరులోస్వయముగ హిందూదేశమునకు విజయముచేసి ఇంద్రప్రస్థ నగరములో పట్టాభిషిక్తులగుదురను నువార్త హైందవులకమందానందంబును గలిగించినది. దూరదేశప్రయాణము వలనఁ గలుగు క్లేశములను గమనింపక శ్రీపంచమ జార్జి చక్రవర్తి యవలంబింపనున్న నూతన పద్ధతి హైందవులపై వారికిఁగల యనురాగమునుఁ జాటుచున్నది. భగవదనుగ్రహమువలన నీమహోత్సవము హిందూదేశాభ్యుదయమునకై తోడ్పడవచ్చును.

సాధారణనామ సంవత్సరము సౌమ్యముగ ముగిసినది. అతివృష్టిరనావృష్టిదోషములులేక పంటలు బాగుగఁ బండినవి. ధరలు తగ్గినవి. ప్రజలు సుఖములఁ బడయుచున్నారు. దేశమునకు యుద్ధోపద్రవములు గలుగలేదు. దేశదాయములో వ్యయముపోగా రూ. 5,23,39,00 లు మిగిలినవి. ఈసామ్మును రాగల సంవత్సరములో విద్యావ్యాపనకును, పారిశుద్ధ్యాభి వృద్ధికిని, పట్టాభిషేక మహోత్సవాది కార్యములకును వినియోగింపఁబడును. శ్రీమింటోప్రభువు దమరాజప్రతి నిధిత్వభారమును నవంబరు మాసాంతమున హార్డింజిప్రభువు వశపరచిరి. మింటోప్రభువు సాధ్యమగు నంతవరకుఁ దనపాలనా కాలము దేశహితార్థమై వినియోగించెను వారి ప్రసంగములోని ఈవాక్యము లీయర్థమును ప్రతిపాదించుచున్నవి. "మరంతకుల ద్రోహప్రచారమువలన హైందవు లందరును రాజద్రోహాభి ముఖులనినే నెప్పుడును నమ్మలేదు. అనుకూలములైన రాజ్యాంగపరివర్తనములు చేయఁబడవేని రాజభక్తి తత్పరులు రాజద్వేషులుగ మారియుందురేమోనే నూహింపఁజాలను. రాజద్వేషుల దుర్మార్గమువలన రాజభక్తిపరుల యోగ్యతృష్ణలకుఁ బ్రతిబంధకములఁ గల్పించుట న్యాయవిరుద్ధము." శ్రీహార్డింజిప్రభువుగారి గంభీరసంభాషణ ప్రవర్తనములు సత్పరి పాలనమున కనుకూలముగ నున్నవి. శాసననిర్మాణ సభల వ్యవహారక్రమ ముచితరీతుల నిర్వర్తింపఁబడినచో రాజ్యవ్యవస్థలలోఁ గ్రమమైన మార్పు లేర్పడ వచ్చునను యాసగలుగుచున్నది. శ్రీసత్యేంద్రప్రసన్న సింహా బొబ్బిలి మహారాజుగారులు దమ కార్యనిర్వాహక సభికత్వములను జాలించుకొనిరి. శ్రీఆలి ఇమాముకృష్ణస్వామయ్యరు గారలీ పనులకు నియమింపఁబడిరి. ప్రయాగ పట్టణములో మార్గశీర్ష మాసములో దేశీయ మహాసభాది సభలు యథాక్రమముగఁ గూడినవి. ఈసభల కార్యక్రమమును, వస్తుప్రదర్శన వ్యవస్థలను వీక్షించిన వారలు దేశములో వ్యాప్తము గుచున్న మార్పుల నూహింప నోపుదురు. దేశీయసభా సదులురాజ్యవ్యవస్థలలో నవసరములైన మార్పులనుఁ జర్చించిరి. సంఘసంస్కరణాభి మానులు సంఘస్థితికి ముఖ్యములైన మార్పులను నిర్ణయించిరి. ధర్మమత నిరతులు వాటి పరిశుద్ధస్థితి కనుకూలములైన మార్గములను యోచించిరి. విద్యాస్వాతంత్ర్యములనుఁ గోరునారీమణులు స్త్రీల యుక్తములైన సాధనముల నిరూపించిరి. ఈసచురింపబడిన విద్యావతు లనేకులీసభ నలంకి

ధ్రామిక సభాసదులు పరిశ్రమాభ్యున్నతి కనుకూలములై న విషయములను విచారించిరి. భారతీయుల నిరంతర వ్యవసాయ పరాయణత్వము వారిమనోభీష్ట సిద్ధికి సాధనము.

ఆంధ్రులు.

తక్కుగలభారతీయులవలె నాంధ్రులును నభివృద్ధి నందుచున్నారనుటకు నిదర్శనము లనేకులు గలవు. నూతన జనాభాలెక్కల ప్రకారము తెలుగుబాసను మాటలాడువారి సంఖ్యరమారమి 2,50,00,000 మందియుండ వచ్చును. పదేండ్ల లోపల వారి సంఖ్య 30,00,000 పెరిగినది. ఇదియె వారిసుఖస్థితికి నిదర్శనము. ఈసిద్ధాంతము ముఖ్యముగఁ గృష్ణా గోదావరి గుంటూరు మండలంబులకుఁ జెల్లుచున్నది. ఇక్కడి ప్రజలు ధనసంపన్నులై సుఖజీవనములనుఁ గలిగియున్నారు. రాజ్యవ్యవస్థలనుఁ జర్చించుటకు మండల సభలు యథాప్రకారము గూడినవి. కవుతవరములోఁ గమ్మవారొక సభనుఁజేసిరి. ఆసభా తీర్మానముల ననుసరించి కొన్ని ప్రథమ పాఠశాలలు స్థాపింపఁబడినవి. సంఘసంస్కరణ సభలును సమావేశములైనవి. స్త్రీపునర్వివాహములు గొన్ని జరిగినవి. ఆంధ్రదేశీయు లనేకులు విద్యాభ్యాసమునకై విదేశముల కేగిరి. నిమ్నజాత్యుద్ధరణార్థము గొన్ని ప్రయత్నములు సేయఁబడినవి. భిన్నజాతీయులు దమసంఘములోని దురాచారములను రూపుమాపుటకై సభలనుఁజేసిరి. గుంటూరులో నాంధ్రమహిళాపరిషత్తు గూడినది. దేశమునందుఁ గొన్ని చోట్ల స్త్రీ సమాజము లేర్పరుపఁబడినవి. స్త్రీజనాళికి విద్యా స్వతంత్రము లందభిరుచి గలిగినది. ఈయభిరుచికీ సంచికలో నారీమణులచే వ్రాయఁబడిన వ్యాసములె దృష్టాంతములు. స్త్రీల కున్నతవిద్యను నేర్పుట కాంధ్రదేశమున నొక యున్నత విద్యాలయము గావలయునను తలంపు స్త్రీవిద్యాభిమానులకుఁ గలిగినది. దేశాభిమానులకు నితర రాష్ట్రవాసులకుంబలె దేశాభివృద్ధికి ముఖ్యసాధనము విద్యాభివృద్ధియను నమ్మక మేర్పడినది. బందరు

మనం ఈ కళాశాల స్థాపింపఁబడినది. ఆకళాశాలలో సా
మెకాకసాంకేతికవిద్యనయితముగఅపఁబడుచు
హేంద్రవరములో నొక విద్యాలయము స్థాపింపఁబడినది. పల్లెటూళ్ళలో నచ్చటచ్చటపాఠశాలలు స్థాపింపఁబడినవి. ఈవిద్యాలయంబులం బోషించుటకై జనులు త్వరపడవలయును. కృష్ణాగోదావరి నెల్లూరు మండలములలో వ్యవసాయాభివృద్ధికిఁ బశుప్రదర్శనములు జరుపఁబడినవి. రాజకీయ వ్యవహారజ్ఞులైన శ్రీయుత గంజాము వెంకటరత్నముగారి యొక్కయు కృత్తివెంటి పేర్రాజుగారి యొక్కయు మరణమువలన నాంధ్రలోకమునకుఁ గొఱత యేర్పడినది. శ్రీమతిరాజ్యలక్ష్మమ్మగారి స్వర్గగమనము దన ప్రాణమునకు ప్రాణమయియుండిన రావుబహద్దరు వీరేశలింగము పంతులుగారి కేకాక నాంధ్రలోకమునకు విచారమును గలిగించినది. మ॥రా॥శ్రీ, న్యాపతి సుబ్బరావు పంతులుగారును కురుపాంరాజాగారును సార్వభౌమిక శాసన సభలోను, మోచర్ల రామచంద్రరావు, గాది రాఘవరావు, వరదా కామేశ్వరరావు, గుత్తికేశవ పిళ్ళగార్లు రాష్ట్రీయ సభలోను దేశసేవనుఁ జేయుచున్నారు. మ॥రా॥శ్రీ, వారణాసి సుబ్రంహ్మణ్యముగారికిని జయంతి రామయ్యగారికిని, సీలము రామదాసునాయుడుగారికిన్నినున్నతోద్యోగ లాభము గలుగుట యాంధ్రులకు సంతోషకరము.

ఆధ్రభాషాస్థితి.

జననియును, జన్మభూమియును, మాతృభాషయును మానవుల గౌరవంబునకు భాజనంబులు. సుఖంబునకు సాధనంబులు. స్వార్థత్యాగమునకుఁ దల్లి నిదర్శనము. తల్లి సకలకష్టములకోర్చి స్వశరీర రసముచేఁ బిల్లలఁబోషించును. జన్మభూమి దేశభక్తికిఁ గారణము. మాతృభూమి తనను, తనకుటుంబమును, తనవంశమును, తన జాతీయ జీవనమును నుద్ధరించును. మాతృభాష జ్ఞానబీజవర్ధనమునకు మూలము. మాతృభాష ముద్ముందు తలిదండ్రుల మనంబుల రంజిల్లఁజేయు ముద్దుమాటలకును నావత్సమయంబునం దవితర్కితముగ స్మరణమునకువచ్చు పవిత్రనామోచ్చారణమునకును సహజసాధనము. మాతృపూజయును, దేశభక్తియును, భాషాభిమానమును మానిసులకు పవిత్రధర్మములు. అమ్మాయను పవిత్రనామమునొకసారియైన నుచ్చరించని హీనమానవుండుండునా? ప్రాజ్ఞులు దామెన్నినవీన భాషలనభ్యసించినను దల్లిభాషయ

దభిమానమును గలిగియుందురు. అభిమానము లేకుండ టయు నసాధ్యము. ఆంగ్లేయభాషాపాండిత్యమునుగడించి న యాంధ్రమహాజనులిపుడు తెలుగుబాసపై నభిమాన మునుబూనుచున్నారు.

దేశభాషలందుఁ దెలుగు లెస్సయను వాక్యమిపు డాంధ్రదేశమునందుఁ బ్రశస్తినిగాంచుచున్నది. తెలుగు భాషలోఁ జక్కగ నుపన్యాసములను గ్రంథములను వ్రాయఁగల స్త్రీపురుషు లనేకులుగలరు. ఆంధ్రభాషలో నిరువదియైదు మాసపత్రికలు వెలువడుచున్నవి. వాటిలో నాంధ్రభారతియును మానవసేవయును నూతనపద్ధతిని బ్రచురింపబడు సచిత్రమాసపత్రికలు. శశిలేఖ దైనికపత్రిక గాఁ బ్రకటింపఁబడుచున్నది. గతసంవత్సరములో రమారమి 600 తెలుగుగ్రంథములుముద్రితములైనవి. వాటిలో సగముపాలు గావ్యములు, నాటకములు. శతకములుపాటలు పద్యములు రెండవస్థానము నలంకరించుచున్నవి. నవలలు ప్రబంధముల స్థలము నాక్రమించు కొనుచు మూడవ స్థానము నాక్రమించు కొనుచున్నవి. వైద్యము, ప్రకృతిశాస్త్రములు, చరిత్రములు, ధర్మశాస్త్రము, మతములు మొదలగు విషయములను గురించిన గ్రంథములుగొన్నిముద్రింపఁ బడినవి. విజ్ఞానచంద్రికామండలివారును, నాంధ్రభాషాభివర్ధనీ సంఘమువారును, శాస్త్రగ్రంథములను చరిత్రగ్రంథములనుఁ బ్రచురించి భాషాభ్యుదయమునకుఁ దోడ్పడుచున్నారు. మండలివారిచివర గ్రంథము రావుబహద్దరు వీరేశలింగముపంతులుగారి స్వీయచరిత్రము. ఆంధ్రభాషలో స్వీయచరిత్ర గ్రంథములనుఁ బ్రకటించుట కిదియేయారంభము. ఈగ్రంథమాంధ్రులలో నగ్రగణ్యులైన పంతులవారిని గురించియై యుండుట న్యాయసమ్మతము. శ్రీపంతులవారు గ్రంథకర్తలు సంఘసంస్కర్తలు. ఈమహనీయునిగ్రంథము లాంధ్రుల జ్ఞానోత్పత్తికిఁదోడ్పడినవి. ఈసత్పురుషుఁడు వితంతువులకు వరప్రదాత. స్వయంసహాయమునకును, సత్యప్రియత్వమునకును, నిరంతర వ్యవసాయ పరాయణత్వమునకును, బ్రమాణముగ నెన్నఁదగిన యీపూజ్యుని సచ్చారిత్రము పఠనార్హము. చిలుకూరి వీరభద్రరావుగారిచే రచింపఁబడిన ఆంధ్రులచరిత్ర మాంధ్రులకుఁ దమప్రాచీనోన్నత స్థితిని దెలుపుటకును చరిత్రాంశములం దభినివేమును గల్గించుటకునుఁ దోడ్పడుచున్నది. ఆదినినాంధ్రభాష నుద్ధరించిన మహనీయులు నన్నయభట్టారకుఁడు తిక్కనసోమయాజి. తిక్కనకు మించిన కవిసార్వభౌము డాంధ్రదేశంబునఁ బుట్టఁబోఁడు. ఈకవివర్యులస్మరణ ప్రతిష్ఠాపనార్థమై చేయబడు ప్రయత్నములు సర్వజనాదరణీయంబులు. భాషాభిజ్ఞులసంస్మరణము భాషాభిమానమున కుచితమార్గము.

భా షా భి వృ ద్ధి .

వంగమహారాష్ట్ర ఘూర్జర ద్రవిడ కర్ణాటకభాషలవలె నాంధ్రభాషయు నభివృద్ధినొందుచున్నది. కృష్ణదేవరాయల కాలానంతర మాంధ్రభాష దీర్ఘమైననిద్రావస్థనుఁ బొందినది. బ్రౌనుదొరగారు నిఘంటువునుఁ బ్రచురించిన పిమ్మట మెల్లమెల్లగ నాంధ్రభాష నిద్రావస్థనుండి మేల్కొన నారంభించినది. నాలుగేండ్లనుండియు నుమూలమూలల వ్యాపించుచున్న స్వదేశాభిమానము భాషాభిమానమునకుఁ దోడ్పడుచున్నది. కావ్యములను నాటకములను, బ్రబంధములను, మతగ్రంథములనురచించుటకుఁ దగినపరిభాష తెలుగుబాసయందుఁ గలదు. పాశ్చాత్యదేశములలో వర్ధిలుచున్న ప్రకృతిశాస్త్రములను, వైద్యవిద్యను, రాజ్యాంగ నిర్మాణమును దెలుపుగ్రంథములను వ్రాయుటకు నూతనపరిభాష గావలయును. ఈపరిభాష రెండువిధములుగఁ గల్పింపఁబడుచున్నది. మొదటివిధము సంస్కృత భాషాపదములనుండి నూతనపరిభాషనుఁగల్పించుట. ఈపద్ధతియె భాషాభిజ్ఞులచే సామాన్యముగ నవలంబింపఁబడుచున్నది. వీరలైనంతవరకు గ్రంథకర్తలుసాంస్కృతిక పరిభాషనుపయోగించుచున్నారు. వంగమహారాష్ట్రాది భాషలలో నీపద్ధతియే యవలంబింపఁబడుచున్నది. ఆంగ్లంబున ముందుగ శాస్త్రగ్రంథములను రచించిన వీరేశలింగము పంతులుగారిమార్గమునె యవలంబించిరి. రెండవపద్ధతి యన్యదేశ పదములనుఁ జేర్చుట. సంస్కృతభాషలో లేనినూతనపరిభాషకుగాను నన్యదేశపదములను వాడుట లోకాచారసిద్ధము. ఉన్నపదములకు బదు లన్యదేశపదములనువాడుట నిరర్థకము. ఈరీ-

మాంగ్లేయభాషా సమీక్షణమువలన బోధపడఁగలదు. ఆంగ్లేయభాషలో గ్రీకులేటినుభాషల నుండి క్రొత్తపదములుచేర్చబడినవి. అందువలన నాంగ్లేయభాషకు గ్రీకులేటిను భాషలతో సన్నిహిత సంబంధమేర్పడినది. నూతన పరిభాష ఆభాషాపదములనుండి కల్పింపఁ బడుచున్నది. ఆంగ్లేయభాష స్వతంత్రభాషయయ్యును, గ్రీకులేటినుభాషాపదములు లేక శోభిల్లనేరదు. ఆవిధముననేహిందూదేశభాషలు సంస్కృతసంపర్కము లేక గళావిహీనములగుచున్నవి. సంస్కృతభాషా పోషణములేని దేశభాషలుబలహీనములగుచున్నవి. దేశభాషలు రెండువిధములైయున్నవి. సాంస్కృతికభాషలు, ద్రావిడభాషలు. ప్రాకృతభాషలన్నియును సంస్కృత సమములు. ద్రావిడభాషలు స్వతంత్రభాషలయ్యును సంస్కృతభాషచేఁ బోషింపబడినవి. ఇంతవరకాభాషలకుఁ గలిగిన సంస్కృత సంపర్కమునుఁ దొలగించుట యెవరితరము? హిందూదేశములోని భాషలకు సన్నిహితసంబంధమునుఁ గల్పించుటకు సంస్కృతముసాధనము. భాషాభివృద్ధినిఁ జేయుమార్గములను సూచించు వ్యాసము లీసంచికలో గొన్నిప్రచురింపబడినవి. భాషాభిమానులా వ్యాస విషయములను బాగుగవిమర్శించి భాషాభివృద్ధికరమైన మార్గములను నిరూపించుటకు బ్రార్థితులు. ఈసందర్భమున భాషాభిమానులమనంబులంగలవరపరచుచున్న విషయము విచారయోగ్యము.

గ్రామ్యభాష గ్రాంథికభాష.

ఈవిషయమునకుసంబంధించిన వ్యాసములనేకము లాంధ్రపత్రికలోఁ బ్రచురమునుఁగాంచినవి. భాషాభివృద్ధికి గ్రామ్యభాషాప్రయోగము సాధనభూతమనికొందరు వాదించుచున్నారు. గ్రామ్యభాషాప్రయోగముభాషావిలయమునకుగారణమగుననియును గ్రాంథికభాషాప్రయోగమె భాషాసుస్థితికి శరణ్యమనియును ప్రతిపక్షవాదనము. ఈవాదప్రతివాదములను దెలుపు వ్యాసము లీసంచికలో ముద్రింపబడినవి. భాషాభిమానులీ విషయ విమర్శనమునకు దారకొనుటయుచితము. భాషకుప్రయోగము శరణ్యము. భావవ్యక్తిప్రయోజనము. రసస్ఫూర్తినిమిత్తము. వాగ్జాలముజీవము. కళాభిజ్ఞులునిర్మాణకులు. ప్రజలుపోషకులు. గ్రాంథికభేదములు నిమిత్తమాత్రములు. భాషాభిజ్ఞుల కీభేదము లసహజములు. సమయోచితముగ భావానుకూలములయిన మాటలనింపుగ గూర్చుటయె వారి ప్రజ్ఞావిశేషము. కళాదక్షులు మహామహులు. వారినిర్మాణములురమణీయంబులు. సాధనసంపత్తి భావానురూపము. కనులవిలోకనమునఁదోచు భావావస్థలు విలోకకుని భావనానురూపములు. చిత్రకళా ప్రవీణుని సంకల్పములు చిత్రవర్ణములచే నిరూపింపఁబడును. వృక్షశాస్త్రజ్ఞుని తలంపులు పుష్పజాతి పరిజ్ఞాన భరితంబులై యుండును. కవీశ్వరుని కల్పనలు చిత్ర వర్ణాలంకృతంబులై యొప్పుచుండును. సామాన్యుల భావనలురసహీనములై యుండును. భావగర్భితములైన కల్పనలు మనోహరములై జ్ఞానాభివృద్ధికిఁ దోడ్పడును. కల్పనాదక్షులకు భాషాప్రతిబంధక మసంభవము. గ్రామ్యగ్రాంథిక భాషానిర్బంధము వారిని బాధించదు. వారినోటినుండి వెడలు పదములు రసవంతములై విద్వజ్జన ప్రాపకములుఁ బొందును. తిక్కయజ్వ సూరనార్యుల రచనలందు దేశీయపదములు కుప్పలు తిప్పలుగ వాడఁబడిననవి విద్వజ్జనాదరణీయమునుఁ గాంచినవి. ఆదేశీయభాష యిపుడు గ్రాంథికభాషగా నెంచబడుచున్నది. కళాదక్షతలేని గ్రంథకర్తల రచనలు గ్రాంథిక పదప్రయోగసహితములైనను గ్రామ్యపదప్రయోగ సహితములైనను విద్వజ్జనాదరణీయములుగా నేరవు. కావ్యకల్పనలకు భావము ప్రాణము. భాషదేహము. ప్రాణములేని దేహమువలె భావములేని రచనలు వర్జనీయములు. గ్రామ్యభాషా ప్రయోగమునకుముఖ్యోపయోగము సామాన్యులకుగ్రంథరచనయం దుత్సాహమునుఁ బూరించుట. కాని యిదియసంభవము. అనుభవమునకు విరుద్ధము. గ్రామ్యభాషను వాడుటకు జనులు సమ్మతించిన మాత్రమునసామాన్యులకు గ్రంథరచనానైపుణ్యము గలుగనేరదు. రంగుల పెట్టెనుగల వారందరును చిత్రకారులు గానేరరు. పనిముట్లనుగల వారందరును శిల్పిశాస్త్రప్రవీణులుగాఁజాలరు. చిత్రకళా ప్రావీణ్యునకు రంగులు సులభముగ లభించును. శిల్పికళాదక్షునకు సాధనసంపత్తి దుర్లభంబుగాదు. కల్పనాశక్తిగలవానికి గ్రాంథిక భాషాభ్యసనము సులభసాధ్యము. కల్పనాదక్షులు వెయ్యింటికొక్కరుండుట దుర్లభము.

గ్రాంథిక భాషలో వ్రాసిన గ్రంథము లన్నియును బ్రశస్తిని గాంచుటలేదు. లోగడ ప్రశస్తిని గాంచిన గ్రంథములను బఠించక గ్రంథరచనకు దొరకొను వారెచ్చటను గానరారు. గ్రామ్యాశక్తికి పతనమవసరము. ఈ గ్రంథపఠనము కల్పనాశక్తికిని సాహిత్యజ్ఞానమునకును దోడ్పడుచున్నది. విద్యావంతులకు గ్రాంథిక భాషాజ్ఞానము సహజముగఁ గలుగుచున్నది. ప్రయత్న పూర్వకముగ గ్రాంథిక పదములను వదలి గ్రామ్యపదముల నుపయోగించుట వలనఁ గలుగు లాభము దుర్గ్రాహ్యము. ఈపదములు గ్రంథములలో వాడఁబడిన తోడనే గ్రాంథిక పదములు గమారుచున్నవి. ఆపదములనుఁ దిరిగి వర్జింపవలయునా? వర్జింపకుండిన నెప్పటికైనను గ్రంథరచనలకు గ్రాంథికభాషయే శరణ్యము.

గ్రామ్యభాష గ్రాంథికభాషగాను గ్రాంథికభాష గ్రామ్యభాషగాను మారుచుండుట ప్రకృతిసిద్ధము. విద్యావంతులు వాడుపదములు దోషరహితములై గ్రాంథికభాషనుఁ బోలియుండును. విద్యావ్యాపనమైనకొలఁది గ్రాంథికభాష వాడుక వ్యాపించి యదివాడుకభాషగా మారుచున్నది. వాడుక భాష కాలక్రమమున గ్రామ్యభాషగాఁ బరిణమించుచున్నది. విద్యావ్యాపన కాటంకము గలిగినపుడును కళాదక్షులు గ్రామ్యభాషా ప్రయోగములను వాడినపుడును నది గ్రాంథిక భాషగా మారుచున్నది. ఈమార్పుల ననరతము జరుగుచున్నవి. వీటి నాపుట యొకరి తరముగాదు. గ్రామ్యభాష గ్రాంథికభాషగా నుపన్యాసముల వలన మారనేరదు. భాషకు ప్రయోగమె శరణ్యము. ప్రయోగార్హములైన గ్రామ్యపదములుగల రచనలు గ్రామ్యపద ప్రయోగమునకు సాధనములు. గ్రామ్యభాషకొక మితిమేర లేదు. నైజాము రాజ్యములో నుపయోగములోనున్న గ్రామ్యభాషనగము హిందూస్తాని పదములతో మిళితమై యుండును. దక్షిణ భాగమునవాడు గ్రామ్యభాష ద్రవిడపదములతో సమ్మేళనమై యున్నది. గంజాము మండలములోని గ్రామ్యభాష యుత్కళభాషా మిళితమై యుండును. ఈయన్యభాషా సమ్మేళనమెకాక మండల మండలములోను వాడుకలోనున్న గ్రామ్యభాషలో భేదములుగలవు. ఏమండలవాసులా యా ప్రాంతములలో వాడుకలో నుండు గ్రామ్య ప్రయోగములతో గ్రంథరచనకుఁ బూనికొనిన నాంధ్రభాషలో ననేక భేదములేర్పడును. ఆంధ్రభాషా పరిజ్ఞానమున కీభిన్న గ్రామ్యపద జ్ఞానము గావలసియుండును. దేశమున కంతయు నేకభాషా వ్యాపన మావశ్యకముగా నెంచఁబడు నీ కాలములో నొక భాషలో నంతర్భాగములనుఁ బుట్టించు మార్పులా దరణీయములుగావు. గ్రామ్యభాషలో స్థానిక భేదము లుండవచ్చును. గ్రాంథిక భాషలో నీభేదముల నుపయోగములు. సంకరభాషను గ్రామ్యభాషనుగాఁ దలంచుట యనుచితము, వాడుకలోనున్న సంకర భాషాప్రయోగములను గ్రంథస్థలమును చేయుటచే భాషకు దుర్బలత్వమేర్పడును కాని బల మేర్పడదు. "హరిశ్చంద్ర డ్రామాషోకుగానున్నది" యనునట్టి సంకరభాషా ప్రయోగములు దేశమునందుఁ గుప్పలు తిప్పలుగా వ్యాపించియున్నవి. ఈవాక్యములో నాంగ్లేయాంధ్ర హిందుస్థాని భాషలు చేరియున్నవి. ఇట్టి పదముల నాంధ్రములోఁ జేర్చుటవలనఁ బ్రయోజన మేర్పడునా? అభివృద్ధినిఁ గాంచిన వంగ మహారాష్ట్ర భాషలలో నీపద్ధతి యవలంబింపఁ బడుచున్నదా? ఆంగ్లేయ భాషలో నీపద్ధతి యవలంబింపఁబడినదా? యను సంశయములు విచారణార్హములు. ఇతరులు త్రొక్కనిత్రోవ నాంధ్రులేలఁ బోవలయును? భాషాభివృద్ధియైన కొలది భాషలో మార్పులు గలుగుట సహజము. ఇప్పటి శైలికినిఁ బూర్వపు శైలికిని భేదముగలదనుట నిర్వివాదాంశము. కాని తెలుగుభాష నైజధర్మము మారలేదు. ఈసహజ ధర్మము మారకుండ భాషాభివృద్ధినిఁ జేయుట భాషాభిమానులవిధి. ముందుభాషలోగల పరిభాష నుపయోగించుటకుఁ బ్రయత్నింప వలయును. ఈపరిభాష చాలనపుడు సాంస్కృతిక పరిభాషను గల్పింపవలయును. ఈరెండుమార్గములు ప్రయోజనకారులుగానపు డన్యదేశపరిభాషనుఁ జేర్చుటయుచితము. చిత్రలేఖకుని చిత్రపటములుసహజానుకూలవర్ణ విరచితములై శోభిల్లుచుండును. గ్రంథకర్తల రచనలు సహజోచితభాషాభూషితములై విరాజిల్లుచుండును. మహామతులైన కళాదక్షుల నీభేదము బాధించదు, తదితరులను బాధించినను భాషకు నష్టములేదు గాన నీ వివాదఫల మత్యల్పము.

వ్యాసములు.

దేశాభివృద్ధి కనుకూలములైన విషయము లనేకములు. అవి దేశకాలపాత్రస్థితి కనురూపములు. ఒకకాలమున రాజకీయ వ్యవహారాందోళనము, ఒకసమయమున సంఘసంస్కరణాభిలాష, ఒకవేళ మతమీమాంస, ఒకసందర్భమున భాషాభిమానము జనుల మనంబుల నాకర్షించుచుండును. విషయపరిచయము ప్రజలస్థితి కనుగుణ్యముగనుండును. రాజ్యాంగవిజ్ఞానము స్థిరత్వమునుం గాంచనపుడా విషయపరిజ్ఞాతలు లేఖకు లరుదుగనుందురు. ఈదేశపు ప్రస్తుతస్థితిలో సామాన్యరాజ్యాంగసిద్ధాంతవిచారణ కవకాశముగలదుగాని వ్యవహారయోగ్యములైన రాజ్యాంగనిర్మాణవిచారణ కవకాశము తక్కువ. అవకాశమున్ననుపత్రికా నిర్వాహకులు లేఖకులం బ్రార్థింపఁగలరుగాని నిర్బంధింపనోపరు. ఈసంచికలో నేబదివ్యాసములును కొన్ని పద్యములును ముద్రింపఁబడినవి. యువతీలలామములచే వ్రాయఁబడిన వ్యాసము లేడుగలవు. ఆవ్యాసవిషయములు స్త్రీలకు సంబంధించియుండుట సహజము. వ్యాసములలో భాషావిషయక వ్యాసములు పండ్రెండును, మతధర్మములను గురించినవి పండ్రెండును, రాజకీయవ్యవహారమునుగూర్చి మూడును, సంఘస్థితినిగూర్చి పదియును, వాణిజ్య పరిశ్రమములనుగూర్చి నాలుగును, జీవితచరిత్రము, వైద్యము, గానము, చిత్రనిర్మాణము మొదలగు విషయములకు సంబంధించినవి కొన్నియునుగలవు. విషయబాహుళ్యమునుం గూర్చుటకు సాధ్యమగు ప్రయత్నములు సేయఁబడినవి. పాఠకులు వాటి లాభాలాభములను నిరూపింపనోపుదురు. వీటిలో దీర్ఘవ్యాసము లనేకములుగలవు. లేఖకులు ముందీలోపమును నివారించుటకుఁ బ్రార్థితులు.

చిత్రపటములు.

నిత్యమంగళ స్వరూపులైన రాధాకృష్ణులపటము మొదటను, తరువాత బ్రిటిషు సామ్రాజ్య పరిపాలకులైన శ్రీరాజా రాణుల పటములును ముద్రింపఁబడినవి. మిగిలిన పటములలో మతస్థాపకుల, రాజుల, యువరాజుల, మంత్రుల, దేశభక్తుల, కవుల, విద్యావతుల, సమాజముల, శరణాలయముల, పుణ్యక్షేత్రముల, జమీందారుల, సుందరమందిరముల, పర్వతశిఖరముల పటములుగలవు. ప్రాచీనాధునిక చిత్రకళావిశేషములను దెలుపుపటములునుగలవు. నూటడెబ్బదిచిత్రపటములు ముద్రింపఁబడినవి.

స్వవిషయము.

సృష్టినిర్మాణములో సకలమునుఫలప్రదము. సకలప్రపంచమీ నియమబద్ధము. ఫలాపేక్ష ద్వివిధము. ప్రత్యక్షము. పరోక్షము. ఫలాపేక్షలేని ప్రయత్నములు దుర్లభములు. స్వకీయప్రకటనము హేయము. అతివినయము ధూర్తలక్షణము. విజయమునకుఁ బ్రకటనము సాధనము. దుర్గ్రాహకుల వినయము మూలము. మున్పదిమాసములనుండి పత్రిక క్రమముదప్పకఁ బ్రచురింపఁబడుచున్నది. రెండు సంవత్సరాదిసంచికలు చందాదారుల కందఁజేయఁబడినవి. ప్రతిఫలము ధనలాభమనుట యసంగతము. దేశసేవయనుట శంకాస్పదము. సంకల్పసిద్ధి దుర్లభము. కర్తవ్యమత్యధికము. కృతమతిస్వల్పము. ఈసందర్భమున స్వవిషయక నివేదనము నిష్ఫలము. కాని దేశబాంధవుల దయాతిశయ మీయుద్యమమునకుఁ బురికొల్పుచున్నది. ఆంధ్రపత్రిక వయసున చిన్నదయ్యును వ్యాపకమున పెద్దదిగానున్నది. కారణ మాంధ్రులపోషణ ప్రోత్సాహములు. దేశభక్తిని, రాజభక్తిని, భాషాభిమానమును, స్వయంసహాయమును, నుదారసంకల్పములను, పవిత్రభావనలను పాఠకుల కుపదేశించుటకై యీపత్రికశక్తి వంచనలేకఁ బాటుపడుచున్నది. పరిపూర్ణత్వము దుర్ఘటము. లోపములుండుట సహజము. పత్రికా నిర్వాహకులకీవిషయ మనుభవవేద్యము. కారణము సామర్థ్యాభావముగాని యభిమానాభావముగాదు. పాఠకులును లేఖకులును తక్కుంగల దేశబాంధవులును దమ యుదారభావములచేఁ బత్రికా నిర్వహణమునకుఁ బూర్వమువలెనే తోడ్పడి దాని యుపయోగమునుఁ బెంపుసేయుటకుఁ బ్రార్థితులు. ఈశ్వరానుగ్రహమువలనఁ బత్రికానిర్వాహకుల సంకల్పములు ఫలవంతము లయ్యెడుగాక.

వందనములు.

గ్రాహకులకును, వ్యాసలేఖకులకును, చిత్రపటప్రేషకులకును, నితర పోషకులకును ననేకవందనములు. ఛాయాచిత్రపట ఫలకములను సిద్ధముచేసిన శిల్పికారులకును, వ్యాసములను, చిత్రపటములను ముద్రించి కార్యమును సానుకూలమునుఁజేసిన తత్త్వవివేచక ముద్రాక్షరశాలాధిపతులకును ననేకవందనములు. సర్వేశ్వరానుగ్రహమువలన సకలజనులును దమ వాంఛితములనుఁబడసి విరోధికృన్నామసంవత్సరంబున సుఖించెదరుగాక.

పత్రికాధిపతి.

9

విషయానుక్రమణిక.

	పుటలు.
పీఠిక.	3-8
విషయానుక్రమణిక	9-12-A
విరోధికృన్నామసంవత్సర పంచాఙ్గము	13-32
వ్యాసములు.	
ఈశ్వరస్తుతి, చె. భానుమూర్తిగారు	33-37
కవిత్రయము, శతఘంటము వెంకటరంగశాస్త్రిగారు	38-44
భగవద్రామానుజదర్శన సంగ్రహము, గొ. రమాకాంతాచార్యులుగారు	45-48
శ్రీకృష్ణదేవరాయలకాలంబున నాంధ్రభాషాస్థితి నా. సుప్పస్వామయ్యగారు	49-53
ఛందశ్శాస్త్రమున నూతనవిషయములు, తే. రాజగోపాలరావుగారు	53-60
సంస్కృతాంధ్రములు, జ. హనుమంతరావుగారు	61-64
బుద్ధజయంతి, గొ. సీతారామశాస్త్రిగారు	65-68
హిందూవితంతువుల స్థితివారి దేశోపయోగము, దా. సీతమ్మగారు	68-70
ఉత్తమ విద్యాబోధకలక్షణములు, తా. వెంకటశివుడుగారు	71-72
బ్రహ్మజ్ఞానము, పి. సీతాపతయ్యగారు	73-76
హరికథ, అ. నారాయణదాసుగారు	77
ఆంధ్రులకొకవిన్నపము, తా. ధర్మారావుగారు	78-80
భరతమాత, మం. వేంకటశర్మగారు	80
సనాతనధర్మము, జొ. తులశమ్మగారు	81-83
స్త్రీవిద్యాప్రశంస, పా. వేంకటరమణమూర్తిగారు	84
అక్షరగీతిక, వేంకటపార్వతీశ్వరకవులు	85-86
చాతకము, మం. వేంకటశర్మగారు	86
ఆధ్యాత్మిక విద్యయొక్క ప్రాముఖ్యత, పు. సత్యనారాయణగారు	87-90
ఎవరెక్కువ ? స్త్రీలా, పురుషులా ? మా. చూడమ్మగారు	91-93
చమత్కారచంద్రిక, మం. వేంకటశర్మగారు	93,95,123,143
మనకుంగావలసినదేది - పరార్థపరత్వము, బా. శేషమ్మగారు	94 95
హిందూస్త్రీల ప్రస్తుతస్థితి. మా. కామేశ్వరమ్మగారు	96
ప్రాచీనచిత్రనిర్మాణము, రా. సుబ్బారావుగారు	97-100
ఆంధ్రభాష చెడుచున్న మార్గములు, క. భాస్కరరావుగారు	101-104
క్రైస్తవమతవిమర్శనము, మ. వేంకటరత్నముగారు	105-107
నాటకచరిత్ర, కో. శ్రీనివాసరావుగారు	108-112
కమ్మవారు, త్రి. రామస్వామిగారు	113-115
బిల్హణీయము, గు. అప్పారావుగారు	116-120
ఆంధ్రభాషా మహాసంఘము, జ. రామయ్యగారు	121-123
మహమ్మదుజీవితము, ఉమ్రా అలీషాగారు	124-125
ఫన్నులు, బం. సూర్యనారాయణగారు	126-128
ఆంధ్రభాషలోం గావలయు గ్రంథములు, అ. సూర్యనారాయణరాజుగారు	129-132

జపానుదేశమునందలి వాణిజ్యవిద్య, విం. భావనాచార్యులుగారు 133-134

కృత్రిమరత్నములు, వే. వి. శర్మగారు 135-137

విధవావిలాపము, భో. నారాయణమూర్తిగారు 137

కాగితపుటట్టల పరిశ్రమ, గో. జానకిరామ్‌గారు 138-141

నిమ్నజాత్యుద్ధరణసాధనము, దు. సూర్యప్రకాశరావుగారు 142-148

తిక్కనసోమయాజిచరిత్రము, జె. కృష్ణరావుగారు 149-154

పతితజాతిస్థితి, మా. హనుమంతరావుగారు 154

ఇండియాలో క్రైస్తవమతముయొక్క భవిష్యత్తు, ఎమ్. ఎ. ఆర్చిబాల్డుగారు 155-158

భాగ్యము, వేంకటపార్వతీశ్వరకవులు, ... 158

సంస్కృతభాషావాఙ్మయము, మం. భుజంగరావుగారు 159-160

జాతీయైక్యత, భో. పట్టాభిసీతారామయ్యగారు 161-165

శ్రీపంచమజార్జిగుణాభివర్ణనము, నే. సూర్యప్రకాశముగారు 166

పురాతనపు వైద్యగ్రంథకర్తలు, ఆ. శ్రీరామశాస్త్రిగారు 167-168

హిందూదేశాభ్యుదయమునకు స్త్రీలెట్లుతోడ్పడగలరు, క. వెంకటరమణమ్మగారు ... 169-172

గవర్నమెంటువారి వేసవియాత్ర, మో. రామచంద్రరావుగారు 173-174

తెంకణాదిత్యుని కుమారసంభవము, బి. శేషగిరిరావుగారు 175-179

సింహాచలదేవాలయము, యస్. టి. వీరరాఘవాచార్యులుగారు 179-180

సంఘపారిశుద్ధ్యము, యస్. ఎల్. నారాయణరావుగారు 181-182

కోహినూరువజ్రపూర్వవృత్తాంతము, త. పానకాలరావుగారు 183-184

చిత్తశుద్ధి, అ. సూర్యనారాయణగారు 185-190

పరిశ్రామికోన్నతి కీదేశమునందుగల ఆటంకములు నం. చలపతిరావుగారు 191-192

కర్ణాటకగానము, వా. నాగభూషణముగారు 193-200

జడదారిరాయుడు, యస్. దీక్షితులుగారు 200

శ్రీమదానంద గజపతిరాజుగారి చరిత్రము, కి. రామానుజాచార్యులుగారు 201-209

నాటకములు, విక్రమదేవవర్మగారు 209-210

త్రిలింగశబ్దానుశాసనము, పా. వెంకటస్వామిగారు 211-214

మనశ్శక్తి, ము. సూ. గోపాలకృష్ణయ్యగారు 215-218

ఆత్మనిరూపణము, దో. వెంకటరమణాచార్యులుగారు 220-224

చలిజ్వరము, అ. లక్ష్మీపతిగారు 225-233

చిత్రపటములవివరణము. 234-256

ప్రకటనలు. ... ... I-VIII

చిత్రపటములవిషయానుక్రమణిక.

దీనిలోఁ దెలుఁగంకెలు చిత్రపటములున్న పుటలసంఖ్యను, నింగ్లీషు అంకెలు వాటి వివరమును దెలుపు పుటలసంఖ్యను, దెలుపును.

		పుటలు
శ్రీ రాధాకృష్ణులు	౧ -	234
శ్రీ పంచమజార్జి రాజరాజేంద్రుడు	౨ -	,,
శ్రీ విక్టోరియా మేరీరాణి	౩ -	235
శ్రీ హార్డింజిప్రభువు	౪ -	,,
శ్రీ క్రూప్రభువు	,, -	,,
శ్రీ నైజాముయువరాజుగారు	౫ -	236
శ్రీ మైసూరు యువరాజు గారు	,, -	,,
శ్రీ ఆనందగజపతి మహారాజుగారు	౬ -	,,
శ్రీ విజయరామ గజపతిమహారాజుగారు	,, -	,,
శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రినాయుడుగారు	౭ -	237
జాతీయకలాశాల, రాజమహేంద్రవరము	,, -	256
శ్రీ సర్. సాలరుజంగుగారు	౮ -	,,
శ్రీ మహారాజా కిషన్ప్రసాదగారు	,, -	,,
శ్రీ దర్భంగామహరాజుగారు	,, -	,,
శ్రీ బర్ద్వాను మహారాజుగారు	,, -	,,
శ్రీ సర్. విలియంవెడర్బరనుగారు	౯ -	238
శ్రీ ఏ. ఓ. హ్యూముగారు	,,	,,
శ్రీ గోపాలకృష్ణ గోఖలెగారు	౧౦ -	,,
శ్రీ సర్. ఫిరోజిషా మెహతాగారు	,, -	239
,, అమీరాలీగారు	౧౧ -	,,
,, ఆగాఖానుగారు	,,	,,
,, బదురుద్దీను తయ్యబ్జిగారు	,,	,,
,, ముఖర్జీగారు	,,	,,
,, సర్. గణేశచంద్రవర్కారుగారు	౧౨ -	240
,, ఎడుల్జీవాఛాగారు	,,	,,
,, మహాదేవ గోవింద రానడెగారు	,,	,,
హిందూదేశ సేవకసంఘము	౧౩ -	,,
హిందూవితంతుశరణాలయము, పునహా	౧౪ -	241
ట్రాన్సువాలులోని భారతీయవర్గము	౧౫ -	,,
శ్రీ రావువేంకటమహీపతి గంగాధరరామారావుబహద్దరుగారి అనాధశరణాలయము	౧౬ -	,,
,, స్త్రీవిద్యార్థినీసమాజము	,,	242
ప్రయాగ వస్తుప్రదర్శనశాలలు	౧౭ -	,,
మహానందీశ్వరదేవాలయము	౧౮ -	,,
సింహాచలదేవాలయము	,,	179
తాజమహాలు దివ్యమందిరము	౧౯ -	242
విక్టోరియా టర్మినస్ రైలుస్టేషను	,,	,,
బొంబయినగర పారిశుద్ధ్యసంఘ కార్యాలయము	౨౦ -	,,
ప్రయాగ ప్రదర్శనానిర్వాహక కార్యాలయము	,,	,,
తంజావూరుదేవాలయము	౨౧ -	,,
చిదంబరం దేవళము	,,	243
రామేశ్వరము సహస్ర స్తంభమంటపము	౨౨ -	,,
కాళహస్తీశ్వరదేవాలయము	,,	,,
గన్నవరము వంతెన	౨౩ -	,,
చెన్నపురి దీపాలయప్రాంతము	,,	,,
శ్రీరంగము గోపురము	౨౪ -	,,
జటప్రోలు సంస్థానాధీశుని తనయ	,,	,,
పార్వతీపరమేశ్వలు	౨౫ -	,,
ఏసుక్రీస్తు	,,	,,
గౌతమబుద్ధుడు సుజాత	,,	,,
జోరాస్టరు	,,	,,
శ్రీ రామకృష్ణపరమహంస	౨౬ -	244
,, సచ్చిదానంద నృసింహభారతీస్వాములవారు	,,	,,
,, ఈశ్వరచంద్ర విద్యాసాగరులు	,,	,,
,, దయానంద సరస్వతిస్వామి	,,	,,
,, కే. ఆర్. కామాగారు	౨౭ -	,,
,, టాల్‌స్టాయిప్రభువు	,,	,,
,, వివేకానందస్వామి	,,	245
,, క్లా దొరగారు	,,	,,
,, శశిపాద బెనర్జిగారు	౨౮ -	,,
,, పండిత శివనాథశాస్త్రిగారు	,,	,,
,, కేశవ చంద్రసేనుడు	,,	,,
,, మహర్షి దేవేంద్రనాథ టాగూరు	,,	,,

	పుటలు	
తాజమహాలులోని యంతర్భాగము	౨౯ -	”
జాతీయ కళాశాలా భవనము, బందరు	”	246
జాతీయ కళాశాలలోని యంత్రశాల	౩౦ -	”
సహగమనము	”	”
శకుంతలా వృక్షసేచనము	”	”
” విద్యాగౌరి రమణాబాయి మహీపత్రాంగారు	౩౧ -	”
” శారదాగౌరి బోలానాథ్ పరభైగారు	”	”
” సుబ్బమ్మగారు	”	”
” శ్రీరంగమ్మగారు	”	”
” రుక్మిణమ్మగారు	”	”
” కందాళం వెంకటమ్మ అమ్మవార్లంగారు	౩౨ -	”
” డొక్కా సీతమ్మగారు	”	”
” కొచ్చర్లకోట బంగారమ్మగారు	”	”
” వేమూరి శారదాంబగారు	”	”
” హార్డింజి ప్రభ్వీణిగారు	౩౩ -	”
” లేడీ క్లార్కుగారు	”	”
” లేడీ లాలీగారు	”	”
” కూచిబిహారు మహారాణి	”	”
” అనిబెసంటుగారు	౩౪ -	247
” అర్చిబల్డుగారు	”	”
” పిట్ దొరసానిగారు	”	”
” బేంజూరు దొరసానిగారు	”	”
” కుముదినీ మిత్రగారు	౩౫ -	”
” పారుకుట్టి అమ్మగారు	”	”
” స్వర్ణకుమారీ దేవిగారు	”	”
” సరళాదేవి చౌధరాణిగారు	”	”
” శోకరీబాయి షామరావు దీనానాథ మాష్కరుగారు	౩౬ -	”
” మొదలిగంటి రామాబాయమ్మగారు	”	”
భారతీ సమాజము	”	”
” హామాబాయి పేటిటు కన్యగారు	౩౭ -	248
” అలి అక్బరిగారు	”	”
” పండిత రామాబాయి సరస్వతిగారు	”	”
” ద్వారకాబాయి కమలాకరుగారు	”	”
కామినీకాముక సమావేశము	౩౮	”
” అన్నపూర్ణా దేవిగారు	”	”
” అలివేలు మంగమ్మగారు	”	”
” బొమ్మవరపు వేంకట రత్నమ్మగారు	”	”
భరత మాత	౩౯	”

	పుటలు	
” గాంధిగారు	౪౦ -	”
” లాల్ శంకరు ఉమాశంకరు	”	”
” జీవంజిగారు	”	”
” లాల్ భాయి దలపతిభాయి	”	”
” జే. ఎన్. తాతాగారు	౪౧ -	”
” సర్. చిమ్నాభాయి మాధవలాల్	”	”
” సర్. కరింభాయి ఇబ్రాహిం	”	249
” రతన్ తాతాగారు	”	”
” రాజా రవివర్మగారు	౪౨ -	”
” ఆనంద కుమారస్వామిగారు	”	”
” రవీంద్రనాథ టాగూరుగారు	”	”
” ఆర్. వెంకయ్యగారు	”	”
” గంజాం వేంకటరత్నముగారు	౪౩ -	”
” లాలా లాజపతిరాయిగారు	”	”
” బాబూ బిపిన చంద్రపాలుగారు	”	”
” పల్లె చెంచలరావుగారు	౪౪ -	”
” ఆరవపల్లి సుబ్బరావుగారు	”	”
” గాజుల లక్ష్మీనరసు శెట్టిగారు	”	”
” తల్లాప్రగడ సుబ్బరావుగారు	”	256
” బెహరాంజి మలబారిగారు	౪౫ -	249
” దామోదరదాసు సుఖడ్వాలాగారు	”	”
” అకలకోట స్వామి	”	”
” మాడపాటి వెంకటేశ్వరరావు పంతులుగారు	”	250
” రాయి కిషోరిలాల్ గోస్వామిగారు	౪౬ -	”
” భూపేంద్ర నాథబాసుగారు	”	”
” మోచర్ల రామచంద్రరావు పంతులుగారు	”	”
” కోలాచలం వేంకట్రావు పంతులుగారు	”	”
” భద్రాచలం జమీందారుగారు	౪౭ -	”
” గురజ జమీందారుగారు	”	”
” భద్రాచలం కుమారజమీందారుగారు	”	”
” వత్సవాయి జగపతిరాజుగారు	”	”
” జటప్రోలు సంస్థానాధిపతులుగారు	౪౮ -	”
” మైలవరం జమీందారుగారు	”	”
” రామచంద్రపురం జమీందారుగారు	”	”
” సంగవల్స జమీందారుగారు	”	”
” దేశరాజు. శీతారామరాజు పంతులుగారు	౪౯ -	
” దేశరాజు. కృష్ణయ్యపంతులుగారు	”	
” జయంతి రామయ్యపంతులుగారు	”	
” వి. గోపాలయ్యగారు	”	251

	పుటలు		
,, మంగు శ్రీనివాసరావు పంతులుగారు	౫౦	-	,,
,, పి. టి. శ్రీనివాసయ్యంగారు	,,		,,
,, డి. లాజరస్సుగారు	,,		,,
,, మల్లాది వెంకటరత్నంగారు	,,		,,
,, మంత్రిప్రగడ భుజంగరావుగారు	౫౧	-	,,
,, కందుకూరి బాలసూర్యప్రసాదరావుగారు	,,		,,
,, బవులువాడ ప్రొప్రయిటరుగారు	,,		,,
,, పేర్ల రామమూర్తిగారు	,,		,,
,, పద్మనాభ నారాయణదేవుగారు	౫౨	-	,,
,, విలియం వెంకట్రామయ్యగారు	,,		255
,, నారాయణదేవబహద్దరుగారు	,,		256
,, వత్సవాయి తిమ్మగజపతిగారు	,,		,,
,, రాయిగజపతిగారు	,,		,,
,, బచ్చురామేశంగారు	౫౩	-	,,
,, పైడా రామకృష్ణయ్యగారు	,,		,,
,, వెలగపూడి సుందరరామయ గారు	,,		252
,, పూసర్ల చినతమ్మన్నశ్రేష్ఠిగారు	,,	-	,,
,, బసవరాజు గవర్రాజుగారు	౫౪	-	,,
,, కో. వెంకటరమణారావుగారు	,,	-	,,
,, దాసు శ్రీరాములుగారు	,,		,,
,, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారు	,,		,,
,, వి. ఆర్. కృష్ణశాస్త్రిగారు	౫౫		,,
,, ఓ. వి. రామశాస్త్రిగారు	,,		,,
,, వెంకటసుబ్బరాయ, వెంకటరమణకవులు	,,	-	,,
,, బాలాంత్రపు వెంకట్రావుగారు	,,		,,
,, ఓలేటి పార్వతీశంగారు	,,		,,
,, కంథమనేని వెంకటరంగయ్యగారు	౫౬	-	,,
,, హనుమోర రామస్వామిగారు	,,		,,
,, కొవ్వూరి బసివిరెడ్డిగారు	,,	-	253
,, ములుకుట్ల అమృతరామయ్యగారు	,,		,,
,, సి. రామలింగారెడ్డిగారు	౫౭	-	,,
,, సి. వై. చింతామణిగారు	,,		,,
,, పి. కర్షాప్పుగారు	,,		,,
,, కొంతిరామమూర్తిగారు	,,		,,

	పుటలు		
,, కూచి నరసింహంగారు	౫౮	-	,,
,, గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారు	,,		,,
,, బుర్రా శేషగిరిరావుగారు	,,		,,
,, అత్తిలి సూర్యనారాయణగారు	,,		,,
,, ధర్మవరం కృష్ణమాచార్యులుగారు	౫౯	-	,,
,, మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు	,,		,,
,, పాలెపు గోపాలముగారు	,,		,,
,, కోలాచలం శ్రీనివాసరావుగారు	,,		,,
,, మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు	౬౦	-	,,
,, దోడేపల్లి వెంకటరమణాచార్యులుగారు	,,		254
,, శీతారామ ఘనపాఠిగారు	,,		,,
,, శ్రీపరవస్తు శ్రీనివాసభట్టరాచార్యుల అయ్యవార్లంగారు			,,
,, మున్నంగి రామయ్యపంతులుగారు	౬౧	-	,,
,, దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు	,,		,,
,, కె. నరసింహంగారు	,,		,,
,, కనకపల్లి భాస్కరరావుగారు	,,		,,
,, వేదుల కామశాస్త్రిగారు	౬౨		,,
,, మూజటపల్లి బుచ్చికామకవిగారు	,,		,,
,, ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు	,,	-	,,
,, పురాణకొండ మల్లయ్యశాస్త్రిగారు	,,		,,
,, ఆచంట సూర్యనారాయణ రాజుగారు	౬౩	-	,,
,, కస్తూరి శివశంకరకవిగారు	,,		,,
,, కామిశెట్టి పేరమ్మనాయుడుగారు			255
,, గ్రంధి రంగయార్యులుగారు	,,		,,
,, విక్రమదేవ వర్మగారు	౬౪	-	,,
,, నడకుదుటి వీరరాజకవిగారు	,,		,,
,, న్యాపతి రామారావు పంతులుగారు	,,		,,
,, ఉమర్ ఆలీషా కవిగారు	,,		,,
,, అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు	౬౫	-	,,
,, త్రిపురనేని రామస్వామి చౌధరిగారు	,,	-	,,
,, గుమ్మలూరి లక్ష్మీనరసింహశర్మగారు	,,		,,
,, బాలకవి భోగరాజు నారాయణమూర్తిగారు	,,		,,
హిందూవితంతు శరణాలయము, రాజమహేంద్రవరము	౬౬		,,
,, వత్స్య నారాయణగారు	,,		,,
,, కల్లేపల్లి వెంకటరమణమ్మగారు	,,		256

BLANK PAGE

శ్రీరస్తు - శ్రీవేంకటేశ్వరస్వామినేనమః.

విరోధికృత్ నామసంవత్సరసిద్ధాన్తపంచాఙ్గమ్.

అస్య సంవత్సరస్య సృష్ట్యాది గతాబ్దాః	౧౯౫౫౮౮౫౦౧౧
కలియుగ గతాబ్దాః	౫౦౧౧
శాలివాహన శకగతాబ్దాః	౧౮౩౩
విక్రమార్క శకగతాబ్దాః	౧౯౬౭

హూణశకాబ్దాః	౧౯౧౦-౧౯౧౧
శ్రీరామావతార గతాబ్దాః	౧౨౫౫౬౨౯౬౭
భరతరాజగతాబ్దాః	౫౦౫౫
ఫసలీ ...	౧౩౨౦-౧౩౨౧

శ్రీకల్యాణగుణావహంరిపుహరందుస్స్వప్నదోషాపహం। గంగాస్నానవిశేషపుణ్యఫలదం గోదానతుల్యంనృణాం।
ఆయుర్వృద్ధిదముత్తమంశుభకరం సంతానసంపత్ప్రదం। నానాకర్మసుసాధనం సముచితంపంచాంగమాకర్ణ్యతాం॥
శ్రీజానకీహృదయపంకజపద్మమిత్రం। మిత్రాన్వయోద్భవమనీశమనుజనాభిరామం। రామంనతోస్మినురసేవితపాదపద్మం। పద్మోద్భవప్రముఖదైవగణాగ్రగణ్యం॥
శ్ర్యాయతాంసుఖమాయుష్యం ధన్యంపుణ్యంయశఃప్రదం। జ్ఞానవిజ్ఞానసంపన్నం పంచాంగంపావనంపరం॥

ఈసంవత్సర చైత్రమాస మునగాఢమైన మంచు గలిగినను అతిశయగ్రీష్మముగా నుండినను అచ్చటచ్చట సువృష్టిగావర్షించుటయున్నూ వైశాఖ మాసమునందు గ్రామదేవతాది మహోత్సవములు దేశమునందు గల్గునట్టి చీడపీడాదులచే జనులు భయంబును బొందినవారలై తిరుపతేమనను కొరకై జేయుటయును జ్యేష్ఠాషాఢమాసములయందు సస్యోపయోగము గు వర్షణాములు గురిసినను జనులు భయంకరులై యుండుట యున్న శ్రావణ భాద్రపద మాసంబులయందు సువృష్టిగ వర్షించి ఆశ్వీయుజ కార్తీక

మాసములయందుచక్కగవర్షించినను అచ్చటచ్చట మారీస్ఫోటకచోరరోగాది బాధలచేపీడింపబడుదురు. శ్రీపురుషాదులు అతిశయ ప్రేమాతిశయులై మదోన్మత్తులై ధర్మశూన్యులై అతిశయప్రేమాతిశయములచే రతిపురతిసమరతులచేతృప్తిబొందుచూ నటింతురు. శ్వేతభూములు శ్వేతధాన్యములు చక్కగా ఫలించును పూర్వాపరసస్యాదులు చక్కగా ఫలించుటయే గాక రసవస్తువులు నీరసవస్తువులకు వెలలాధిక్యతగానున్నూ యుండును ఆశ్వీయుజ బ ౩౦ ల యందొక సపాస సూర్యగ్రహణంబును

గల్గుటయేగాక ౧౧ వీసముల కధికముశై పంటలు ఫలించును స్వస్తిసర్వేజనాస్సుఖినోభవంతు.

ఈపంచాఙ్గము మ_రా-శ్రీ, అక్కి-నెపల్లె జానకిరామారావు దేశముఖుదేశపాండ్యా జాగీర్దార్ మాజే కొండగడపతాలూకా భువనగిరియిలాకానైజాంగవర్మెంటువారిఆశ్రితుడును

నిమ్మగడ్డ వెంకటనరసింహసిద్ధాంతిగారిపుత్రులగు గణితవిద్యావిశారదులగు జ్వాలాపతి సిద్ధాంతిగారి

భాగినేయుండును ఆదిమవంశ పయఃపారావారరాకాసుధాకరుండునగు వెంకటసుబ్బాశాస్త్రిగారిచే గుణింపబడి

భువనగిరి - రంగయ్యశెట్టిగారి మనవడును చెన్నకేశవులుశెట్టిగారి కొమారుడగు బి. వి. రంగయ్యశెట్టిగారి

శ్రీలక్ష్మీనృసింహవిలాసముద్రాక్షరశాలయందు ముద్రించి ప్రచురింపబడియె.

మదరాసు 1910 వ సం|| నవంబరు 20 తారీఖు.

అమృతాంజనము. సుప్రసిద్ధమయిన స్వదేశీయౌషధము. సర్వవిధములయిన నొప్పులకుదివ్యమయినమందు. 0 8 0

12 (d)

☞ విరోధికృత్సంవత్సర భాద్రపద బ ౧౧ రోజున ఆకాశమునందు మేఘాచ్ఛాదనగల్గును. దీనిని ఇంగ్లీషులో హాలీస్ కామెట్ (ఆగామిక ధూమకేతువు) అని యందురు. ఇది కనబడుటవలన వైపరీతము లెచ్చటను పుట్టవు. అది సర్వాబద్ధము యీధూమకేతు విడివరకే కొన్నిచోట్ల కనపడినది.

వారాః.	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అమృతయోగాః.	మూ	మృ	జ్యే	పూ-ఫ	స్వా	మూ	మృ
	శ్ర	స్వా	మూ	పూ-షా	పుష్య	హ	స్వా
	రే	రే	అశ్వి	పూ-భా	అశ్వి	రే	శ్ర
	హ	పున	ఉ-ఫ	కృ	మఖా	అశ్వి	రో
	రో	శ్ర	ఉ-షా	ఉ-ఫ	,,	అనూ	శత
	ఉ-ఫ	,,	ఉ-భా	ఉ-షా	,,	స్వాతి	,,
	ఉ-షా	,,	,,	ఉ-భా	,,	ఉ-షా	,,
	ఉ,భా	,,	,,	,,	,,	ఉ-షా	,,
	,,	,,	,,	,,	,,	ఉ-భా	,,
మృత్యుయోగాః.	అనూ	మఖా	శత	ధని	మృగ	పుష్య	చి
	జ్యేష్ఠ	విశా	ఆర్ద్రా	మూ	రోహి	రోహి	పూ-భా
	మఖా	కృ	విశా	రే	శత	జ్యేష్ఠ	హస్త
	విశా	పూ-షా	పూ-భా	అశ్వి	ఆర్ద్రా	శ్రవ	రే
	ధని	ఉ-షా	,,	హ	విశా	ఆశ్లే	ఉ-ఫ
	,,	,,	,,	,,	పూ-భా	మఖా	చిత్తా
	,,	,,	,,	,,	,,	,,	ఉ-భా
రాహుకాల	౨౾|	౩౾	౨౨౹	౧౫	౧౮౹	౧౧|	౭౹
గుళికాలః,	౨౾|	౨౨౹	౧౮౹	౧౫	౧౧|	౭౹	౩౹
దగ్ధయోగము.	...	ఏకాదశి	పంచమి	తృతీయ	షష్ఠి	అష్టమి	నవమి
జ్వాలాముఖియోగము.	...	౪ పూ-ఫ	౫ మఖా	౩ అనూ	౪ కృత్తి	౮ రోహి	

శ్రీరస్తు.

ఇందుమూలముగా సుగుణానేక సంపద్విభవాది సజ్జనుల కందరికిని విన్నవించునది యేమనగా సాధారణ సంవత్సర పంచాంగము నందలి ఈసంవత్సర భాద్రపద బ ౧౧ ల రోజున నొక నక్షత్రోత్పత్తి గల్గునని వ్రాసియుంటిని తద్విషయమును గురించి యాలోచించి చూడగా కృతయుగాదియందు విశ్వజిత్ - సర్వజిత్ - అభిజిత్ యను నక్షత్రములతోటి ముప్పది నక్షత్రములై యుండెను ఇదికృతత్రేత ద్వాపరములలో నశించెను. ఏతత్సంవత్సర భాద్రపద బ ౧౧ ల రోజున వింధ్యపర్వతోత్తరదేశమునకు మూరుయోజనముల దూరములో విశ్వజిత్ అనునక్షత్ర ముత్పన్నము గాబోవుచున్నదిగాన యాకాలమున వృషభరాశి యేజన్మ లగ్నమును జన్మరాశిగల వారందరును నవగ్రహారాధన తచ్ఛాంతియును నెరవేర్చుకొని క్షేమములను పొందగలవారగుదురని వక్కాణించెద.

అమృతాంజనము.

అమృతాంజనము:— తలనొప్పి అన్నినొప్పులకు దివ్యమయిన ఔషధము.

అమృతాంజనము:— బెణుకులకు, వాయుపోట్లకు నిరుపమానమయినది.

అమృతాంజనము:— తేలుకాటు, పశువాతములకు వజ్రాయుధము,

అమృతాంజనము;— చక్కని పరిమళముగలిగి, నొప్పులను తక్షణమే మాన్పును.

అమృతాంజనము;— ఆబాలగోపాలము దీని మహిమను గొనియాడియున్నారు.

అమృతాంజనము;— నీయింట ఒక్కబుడ్డిలేనియెడల ఒక పెద్ద లోపమే.

అమృతాంజనము డిపో;— వారి ఔషధము లనేకములు గలవు. క్యాటలాగు ఉచితముగ బంపుదుము.

చిరునామా;—

అమృతాంజనము డిపో.

నెం. 5. హార్న్బీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

పారాయణ సుందరకాండము.

చెన్నపురి గోవిందప్పనాయకువీథి 171 వ నెం. గృహమునందుండు భువనగిరి చెన్నకేశవులు శెట్టిగారి కుమారుండగు బి. వి. రంగయ్య శెట్టిగారి స్వకీయ శ్రీలక్ష్మీనృసింహ విలాస ముద్రాక్షరశాలయందు ముద్రించిన పెద్దచ్చు సుందరకాండము పారాయణమునకు అనుకూలమగునటుల దళసరి కాగితములయందు చిన్నసైజున ముద్రించియున్నాము. దీనివెల రూ 1 - 4 - 0.

అమృతాంజనము. అనేకవేలు విక్రయము అమృతాంజనముండని యాంధ్రగృహములేదు. 0 8 0.

☞ ఈ చెన్నపట్టణమున బజారు పోకటింటికి అయిదుఆరు అచ్చాఫీసులుయేర్పడెను. నాయొక్క చిన్నవయస్సునయందు యింత బాహుళ్యములేదు ఇదియాయుండగాక శ్లో॥ కశ్చే నిత్యుపపంచాంగంవిధ్యాంవిఖ్యాం ముకంఠియాం । భిక్షాటనకనైకేత ద్విండ్గాంతీత్రపకధ్యతే॥ అను న్యాయము గానూతనసిద్ధాంతి కాధనుశిరోమణులు ముండుగవచ్చు కావుటనపంచాంగము నొకటి సంగ్రహించి జగద్విఖ్యాంతిగా కీర్తినిసంపాదించబడినినిమ్మగడ్డ వేంకటనరసింహ్మ సిద్ధాంతిగారి ప్రయశిష్యులనివారి వృత్తిరుద్ధులకొరకు నాయనీపులు గాపున్న కాలమునుండి శ్రీమన్మహారాజరాజేశ్రీత్యాదిబిరుదాంకితులగు సి.యస్ ఐ. మహారాజులంగారి ఆశ్రితులై శ్రద్ధవహించి పంచాంగమును గుణించుఅచ్చువేయుచురాబడినవారు పొకపిల్లను శ్రీపూర్ణయ్యాసిద్ధాంతిగారు దప్ప నికనెవ్వరునులేరు ఆహాఆహాహా నేనేమిజెప్పుదు ప్రస్తుతం నిమ్మగడ్డ వేంకటనరసింహ్మ సిద్ధాంతిగారి శిష్యులమని ప్రశిష్యులమని ప్రప్రశిష్యులమని ఇత్యాదిపేళ్లపెట్టుకొని॥ అబద్ధంవా సుబద్ధంవా కుంతీపుత్రో వినాకః॥ అనునటులనున్నా ఇదియేయుండగాక కుంతీనందనుమూడ్కి మూఢతనయా గోవిందు సేవింపుమా అనుపద్యమునకు పూర్వాన్యం తెలియక అర్జునవరిచేను మూఢుడవా నన్నిట్లంటివని తల్లినిచావకొట్టె నట అట్లేశిష్యప్రశిష్యప్రప్రశిష్యులమని వారిప్వరూపము నేను గ్గగని అగస్త్యభ్రాతలుబయలుదేరికి వార్లపంచాగములు మాటుకో నే వారి తెలివితేటలు సజ్జనులైనవారుగని పెట్టుతూయున్నారు వినననువారికి కాలంరాకమానదు. ఈవిషయమును గురించి కేవ్రాయుట అనావస్యము.

నిమ్మగడ్డ జ్వాలాపతిసిద్ధాంతి.

ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక;— తెలుగు దేశపత్రికలలో బధ్రమ పత్రిక.

ఆంధ్రపత్రిక;— అనేక వ్యాసములు సులభశైలిని వ్రాయబడును.

ఆంధ్రపత్రిక;— స్వదేశ విదేశ వార్తలతో నిండి యుండును.

ఆంధ్రపత్రిక;— ను, చేతబుచ్చుకొనినవారు ప్రపంచమునందు జరుగుచున్న సంగతులను చక్కగాదెలిసికొనవచ్చును.

ఆంధ్రపత్రిక;— ఇంగ్లీషు భాషాజ్ఞానము లేని ఆంధ్రులకు ప్రపంచజ్ఞానాభివృద్ధిని గలుగజేయుటకు ప్రథమసాధనము.

ఆంధ్రపత్రిక;— ను శేషుని వలె కొనియాడని చందాదారుండు లేడు.

ఆంధ్రపత్రిక:— సంవత్సరాది సంచికను గొప్పవారజనులు వ్యాసములను వ్రాయుటయే పత్రికాయోగ్యతను చాటుచున్నది.

ఆంధ్రపత్రిక;— లో ప్రతివారము మహాపురుషుల చరిత్రలు, పటములు ప్రకటింపబడును.

ఆంధ్రపత్రిక;— చందా సం॥ 1కి 2-2-0 లు మాత్రమే.

ఆంధ్రపత్రిక;— మేనేజరుగారికి, ఫోర్టు బొంబాయి అని వ్రాయుడు

రవేరశ్విన్యాదినక్షత్ర సంచారకాలేష్వనా వృష్ట్యాదినిర్ణయః క్రియతే.

అశ్విని ౧ చరణే స్త్రీపురుషనక్షత్రద్వితసంయోగకాలే పాదజలరాశౌ శిఖివాహనా యూథవశాత్సువృష్టిః.
భరణీ ౧ చరణే స్త్రీ స్త్రీనక్షత్రద్వితసంయోగకాలే నిర్జలరాశౌ నరవాహనా యూథవశాత్సువృష్టిః
కృత్తికా ౧ చరణే స్త్రీపురుషనక్షత్ర ద్వితసంయోగకాలే పాదజలరాశౌ దుర్ధుర వాహనా యూథవశాత్సువృష్టిః.
రోహిణీ ౧ చరణే స్త్రీపురుషనక్షత్రద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ ఆఖువాహనా యూథ వశాత్సువృష్టిః.
మృగశిరా ౧ చరణే స్త్రీపురుషనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ జంబుకవాహనా యూథవశాత్స్వదేశేసువృష్టిః;
ఆర్ద్రా ౧ చరణే పుంపుంనక్షత్రద్వితసంయోగకాలే నిర్జలరాశౌ అజావాహనా యూథ వశాదనావృష్టిః.
పునర్వసూ ౧ చరణే స్త్రీనపుంసక నక్షత్రద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ హస్తివాహనా యూథ వశాత్సువృష్టిః.
పుష్యమీ ౧ చరణే స్త్రీనపుంసక నక్షత్రేపూర్ణజలరాశౌ అజావాహనా యూథ వశాత్సువృష్టిః
ఆశ్లేషా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే పూర్ణజలరాశౌ నరవాహనా యూథవశాత్సువృష్టిః.
మఘా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే పూర్ణజలరాశౌ వాజీవాహనా యూథవశాత్సువృష్టి.
పూర్వఫల్గునీ ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే నిర్జలరాశౌ ఆఖువాహనా యూథవశాత్సువృష్టిః.
ఉత్తరఫల్గు ౧ చరణే స్త్రీనపుంసక నక్షత్రేపూర్ణజలరాశౌ వాజీవాహనా యూథవశాత్సువృష్టిః.
హస్త ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే పాదజలరాశౌ శిఖివాహనా యూథవశాత్సువృష్టిః.
చిత్రా ౧ చరణే స్త్రీ స్త్రీనక్షత్రద్వితసంయోగకాలే నిర్జలరాశౌ వాజీవాహనా యూథవశాత్సువృష్టిః.
స్వాతీ ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రేపాదజలరాశౌ జంబుకవాహనా యూథవశాత్స్వల్ప ప్రాంతదేశేసువృష్టిః.
విశాఖ ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే పూర్ణజలరాశౌ శిఖివాహనా యూథవశాత్సువృష్టిః.
అనూరాధా ౧ చరణేనపుంసకనక్షత్రద్వితసంయోగకాలే నిర్జలరాశౌ హస్తివాహనా యూథవశాత్సువృష్టిః.
జ్యేష్ఠా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే నిర్జలరాశౌ జంబుక వాహనా యూథవశాత్స్వల్ప ప్రాంతదేశేసువృష్టిః.
మూలా ౧ చరణే స్త్రీపురుషనక్షత్రే ద్వితసంయోగకాలేపాదజలరాశౌ ఆఖువాహనా యూథవశాత్సువృష్టిః.

శ్రీరస్తు.

ఓం॥ వాగీశాద్యాస్సుమనస సర్వార్థానాముపక్రమే। యన్నత్వా కృతకృత్యాస్స్యుస్తన్నమామి గజాననం॥ అచింత్యావ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే। సమస్తజగదాధారమూర్తయే బ్రహ్మణేనమః॥ మందారం సప్రతీతజన బృందానాం వంద్యమునీశ్వ మఖిలసురాణాం। కలికల్మషపరిహరణానాం కులదైవం వేంకటేశ్వరం నౌమి చిరం॥ విప్రశ్రీత్య్యూహముపాస్మహే పశుపతిం కిష్టంవింబించిశివాం లక్ష్మీం వాగధిదేవతాంగణపతిం తండుంకుమారం మునీన్। సప్తాశ్వోం దుకుజజ్ఞజీవభృగుజచ్ఛాయాజరాహుధ్వజాన్। నింద్రాద్యం తకళాణపాశ్వవపవన శ్రీదేశదిక్పాలకాన్॥ లక్ష్మీవాసగృహాస్సయః ప్రతిదినం పద్మ స్వసౌభాగ్యదో। యచ్ఛాకేణకల ధర్భోగకంకణః కాలశ్చ సంజాయతే। యచ్ఛత్తుర్యగతా మమందఫలదం సాక్షీచయః కర్మణాం తంవందేశ్రుతి మందిరం ప్రణమతా మోజస్కరం భాస్కరం॥ కుందసుందరమందహాస విరాజితాధరపల్లవా। మిందుబింబనిభాననా మరవింద చారువిలోచనా। చన్ద్రనాగరుపంకరూషితతుంగపీనపయోధరాం। చన్ద్రశేఖరవల్లభాం ప్రణమామి శైలసుతామమాం॥

గురువందనం.

బుధ్యాదిక గతిభేదాత్కాలానుగుణం ఫలంప్రదేయుర్యే।
కృపయాతుతస్వరూపం స్తుతింగతం ప్రాంచబద్ధ గురుమీడే॥
శ్రీమద్భాసుర నిమ్మగడ్డ కలశాంభోరాశి రాకావిధుం।
జ్యోతిశ్శాస్త్రి విదగ్రగణ్య మమలం ప్రజ్ఞానిధిం భూసురం।
జ్వాలాపత్యభిదాన మార్యవినుతం। శ్రీమన్నృసింహాత్మజం।
విద్యాదాన ధురంధరం గురువరం। మన్మాతులంభావయే॥

శ్రీరస్తు.

శ్లో॥ శ్రీదయానిధి వేంకటేశ్వరసత్ప్రసాదబలోచితః। శ్రీమదక్కి సెపల్లిలక్ష్మీ నారసింహమనుతస్సదా॥ వేంకటేశ్వర పాదభక్తి గుణాంకితః కలజానకీరమరయాఖ్యజగర్వ సుధర్మపాలనతత్పరః॥ కొండగడపజాగిరుపాలకః। తత్ప్రిభుః ప్రిణతకీర్తిరదారః। శ్రీరక్షోనిప్రిహీకృతేర్మమలోకేన తత్కృతియతః ఖలుపూజ్యః॥ ప్రిభో నస్యభాగ్యం ప్రిణ కృతం యశోవానుకీర పృశకర్యంకధంశకృమన్నైశ్రేష్ఠితాయ స్యహస్తేసదాదాన లక్ష్మీర్బుద్ధిజే శౌర్యలక్ష్మీర్మహ్యధి సర్వలక్ష్మీః॥ ఆదిత్యేందు మహీజకు ద్గురుకవి బ్రిధ్వాన్తమహాజాహిధ్వజాశ్శౌర్యం సౌఖ్యమపార ధైర్యవిభవం విద్యానుపుత్రోదయం భోగందీర్ఘతరాయురత్యధనం విజ్ఞానమేవం క్రమాద్ధత్వా సత్ఫలయుదాయుకాః కృతిపతిం రక్షంతు సర్వేగ్రహాః॥

కాశ్యపగోత్రపవిత్రస్పురచిరగుణధైర్యశౌర్యశుభచారిత్రః। వెలనాడు మొదలివంశీ కృష్ణయ్యాభిధ మహీసురేట్పుత్రః। సూరంభట్టమపాత్రః వేంకటసుబ్బయ్య నామధేయగణకః। గణకానందాయముదేగణకానందప్రికారిణా॥ వెలవాడువంశభూసుర। చరణానుగ్రహసమాప్తశిద్ధాంతార్థః। కుర్వేతత్పంచాంగం సారో పనిషత్సమాద్యతంహితం॥

శ్రీరస్తు.

శ్రీవేంకటాచలపతయేనమః.

అస్మిన్నబ్దే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః శేషాచలస్యదక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః చాంద్రసౌరమానాభ్యాం విరోధికృత్ నామసంవత్సరః వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః బార్హస్పత్యమానేన సుధర్మ ద్వారినామసంవత్సరః అస్మిన్నబ్దేగురూదయకాలాత్ వైశాఖాబ్దో గ్రాహ్యః అన్యసమస్తకల్యాణభాజనస్యశ్రౌత స్మార్తనిత్యనైమిత్తికకామ్యకర్మానుష్ఠానోచితస్య సకలవ్యవహార హేతుభూతస్య విరోధికృత్ నామసంవత్సరస్య. ....

రాజా	...	శుక్రః.	అర్ఘాధిపతిః.	...	బుధః.
మంత్రీ	...	గురుః.	మేఘాధిపతిః	...	బుధః.
సేనాధిపతిః	...	బుధః.	రసాధిపతిః..	...	కుజః.
సస్యాధిపతిః	...	సూర్యః.	నీరసాధిపతిః,	...	సూర్యః.
ధాన్యాధిపతిః.	...	శుక్రః.			

అస్మిన్నబ్దే సవర్తమేఘః మెరోరుత్తరదిగ్భాగ మేఘపోత్పత్తిః॥ విమేఘఫలం వాయుపూరితతోయం చవర్షణం సర్వదిక్షు చలవణార్ణవపర్యంతం సంవర్తమేఘలక్షణం॥ అస్మిన్నబ్దే తులాధక పరిమితం వర్షం॥ అధక ప్రమాణంతు॥ షష్టియోజనవిస్తీర్ణం శతయోజనమున్నతం అధకస్యప్రమాణంతు దేవమానేనగణ్యతే దశభాగాస్సముద్రేషు షడ్భాగాః పర్వతేషుచ భూమ్యాంతు భాగాశ్చత్వారః వాసవేనవినిశ్చితః

అథవర్షధాన్యా. దయోలిఖ్యంతే		పుణ్యం	౧౧	అగ్నిభయం	౨	మోహం	౧౧	ముక్తత	౯	దయాళుత్వం	౧౬	సౌఖ్యం	౧	తన్నాశః	౧౧	సిడంబం	౧
		పాపం	౧౧	తచ్ఛాంతిః	౩	మదం	౯	పురుషోత్పత్తిః	౧౨	నిర్దయాళుత్వం	౧౫	కీటకభయం	౧౩	పశువృద్ధిః	౦	మిత్రభేదః	౨
వర్షం	౧౯	వ్యాధయః	౨	మృగోపద్రవః	౧౯	మాత్సర్యం	౩	స్త్రీణాముత్పత్తిః	౨	స్థైర్యం	౧౨	తన్నాశః	౧౩	తన్నాశః	౩	రత్నోత్పత్తిః	౫
ధాన్యం	౧౧	తదుపశమనం	౧౯	మృగక్షయః	౫	సుఖం	౧౧	ధాతుర్వాదం	౧౩	అన్యాయం	౧౯	శలభవృ	౪	శుకవృ	౫	పథనివృత్తి	౩
శీతం	౧౯	ఆచారం	౫	కీటకభయం	౧౬	దుఃఖం	౧౨	భయం	౧౯	జ్ఞానం	౧౯	తన్నాశః	౧	తన్నాశః	౫	పక్షివృద్ధికి	౧
తృణం	౧౧	అనాచారం	౯	తన్నాశః	౧౧	భోగం	౩	శౌర్యం	౨	అజ్ఞానం	౯	మశకవృ	౧	క్షుదా	౭	తన్నాశః	౨
ఉష్ణం	౨	జన్మాని	౫	మూషకవృ	౧౨	విడంబం	౩	దుష్టనిగ్రహః	౧౧	కాపట్యం	౧	తన్నాశః	౧	త్రుష్ణా	౧౧	రేణువృద్ధిః	౬
మారుతం	౨	మరణాని	౧౯	తన్నాశః	౧౫	మనోవ్యథా	౧౯	శిష్టానాంపాద	౧౩	నిష్కాపట్యం	౯	మత్కుణవృ	౧౩	నిద్రా	౧౫	తన్నాశః	౨
ప్రజావృద్ధిః	౧౫	దేశోపప్లవం	౩	సర్పోపద్రవః	౩	ద్వేషః	౧౨	సఖ్యం	౩	ధార్మికత్వం	౧౬	తన్నాశః	౧	ఆలస్యం	౧౩	మహిషవృద్ధిః	౮
తన్నాశః	౧౫	దేశస్వాస్థ్యం	౧౧	తన్నాశః	౬	ప్రతిష్ఠ	౧౩	అసత్యం	౨	అధార్మికత్వం	౧౨	వృశ్చికవృ	౧౦	ఉద్యోగం	౧౩	తన్నాశః	౨
రాజవిద్వరం	౧౪	చోరభయం	౧౩	కామం	౧౯	అప్రతిష్ఠ	౨	విశ్వాసం	౯	గోమాయువృ	౨	తన్నాశః	౧౩	శాంతం	౧౩	మృగవృద్ధిః	౪
ఉగ్రం	౧౧	తన్నాశః	౧౧	క్రోధం	౯	ద్యూతం	౧౩	అవిశ్వాసం	౧	తన్నాశః	౧	వ్యాఘ్రవృ	౧౭	క్రోధం	౮	తన్నాశః	౧

...గవృద్ధిః	౪	తన్నాశః	౪	కూద్రవృద్ధిః	౩	ద్విదళార్యవృ	౫	స్వర్ణవృ	౧౪	పీనవృ	౧౦	సర్షపవృ	౧౦	అతివృష్టిః	౯	రాజపూజ్యత్వం	౬	స్వర్ణాః	౧౯		
...న్నాశః	౭	వ్రీవృ	౬	తన్నాశః	౬	కురకతవృ	౬	రజతవృ	౬	వ్రీహివృ	౪	చణకవృ	౧౬	అనావృష్టిః	౯	రాజావమానం	౫	జరాయుజాః	౧౨		
...వృద్ధిః	౪	తన్నాశః	౫	మ్లేచ్ఛవృద్ధిః	౫	మాణిక్యవృ	౫	తామ్రవృ	౧౪	శాలివృ	౪	గోధూమవృ	౧౬	స్వచక్రభయం	౧౨	స్వప్నం	౧౪	స్థావరాః	౯		
...న్నాశః	౫	తిలవృ	౪	తన్నాశః	౩	ముక్తారాగవృ	౬	కాంస్యవృ	౪	యవవృ	౪	ఆఢకవృ	౧౬	పరచక్రభయం	౧౩	సుషుప్తి	౬	జంగమాః	౧౦		
...వృద్ధిః	౪	తన్నాశః	౬	సంకరవృ	౩	నీలవృ	౫	లోహవృ	౭	తిలవృ	౧౬	రాజమాషవృ	౧౬	విద్యుత్	౬	జాగ్రత్	౧౪	తత్సాహు	౬		
...న్నాశః	౫	వైశ్యవృ	౫	తన్నాశః	౫	వజ్రనీలవృ	౬	త్రపువృ	౭	మాషవృ	౧౪	నీవారవృ	౬	శిలాపాతం	౦	అండజాః	౧౯	—			
...వృద్ధిః	౩	తన్నాశః	౪	వజ్రవృ	౬	మౌక్తికవృ	౫	త్రపువృ	౧౦	ముద్గవృ	౬	శాలివృ	౪	గర్జితం	౦	స్వేదజాః	౧౧				

శ్రీరస్తు,
శ్రీగణేశాయనమః.

చాంద్రసౌరమాసాభ్యాం విరోధికృద్వత్సరఫలమ్ విరోధికృద్వత్సరే తుపరస్పరవిరోధినః సర్వేజనాన్నృపాశ్చ పమధ్యసస్యాదివృష్టయః బహుళాస్సత్యమానే నరుధిరోద్గారివత్సరఫలమ్। చిత్రవర్ణంచ ధాన్యం సర్వేలభ్యన్తే తన్మతాః। శోణితం పిబతే ధాత్రీ రుధిరోద్గారివత్సరే—

రాజ్ఞశ్శుక్రస్యఫలమ్.
సమృద్ధసస్యావసుధా సువృష్టిర్గర్భపూర్ణా సంపూర్ణా పయోధరాశ్చ। స్త్రీ సంప్రియా రాజనయంతితోషం కామోపచారైర్భృగుజేబ్దనాథే—

అథమంత్రిత్వఫలమ్.
జీవేష్యమాత్యే బహుధాన్యసంపదః ప్రభూతవర్షాశ్చభవంతిలోకే లంతివృష్టా బహుధాన్యసంకులా వసుంధరా సాధిరాపనందగోకులాః.

బుధస్యసేనాధిపతిత్వఫలమ్.
వాతావాతానారిధరాశ్చ దాచిద్వర్షంతిసస్యాని ఫలాన్వితాని। శోకాస్సదా పీడితకామచారైః సేనాధిపత్యే ఖలుచంద్రజస్య—

సూర్యస్య సస్యాధిపతిత్వ ఫలమ్.
సస్యాధీశేభాస్వతివిరళాని సర్వసస్యాని। అతివిపులంత్వతిభయం ధుత్తచూకాదిసంపూర్ణాం—

శుక్రస్య ధాన్యాధిపతిత్వ ఫలమ్,
అతివృష్టిసుభిక్షంచఫలితా ధాన్యజాతయః। మానవానీరుజాస్సర్వే శుక్రేధాన్యాధిపేసతి—

బుధస్య అర్ఘాధిపతిత్వ ఫలమ్.
అర్ఘాధినాథే గజశీకరాత్మజే వృష్టిప్రభూతా సస్యాని బహూని సస్యాః। కుమారపావండజనేంద్రబాలిశాః ప్రభుత్వమాన్యేనతథా రజన్యాః—

బుధస్య మేఘాధిపతిత్వ ఫలమ్.
గజితాశనిపాతైః వాతాన్వితసౌమ్యోఘధరాః। మధ్యదేశేమధ్యంబుధేమేఘాధిపేసతి—

కుజస్య రసాధిపతిత్వ ఫలమ్.
రజిత లవణం సర్పిః తిలతైల గుడాదయః। మహార్ఘ్యాం యాంతితే సర్వేభౌమే యది రసాధిపే—

శనైశ్చరస్య నీరసాధిపతిత్వ ఫలమ్.
నీరసాధిపతౌ సూర్యపుత్రే తాంబ్రచందనయోరపి। రత్నమాణిక్యముక్తానాం జాయతేవృద్ధిరుత్తమా—

అథమేష సంక్రాంతి ఫలమ్.
ఏతద్వత్సర చైత్ర శు ౧౫ గురువాసరే దివావే మేషరాశిప్రవేశాత్ తత్ఫలం దివాచే స్మేనసంక్రాంతి ర్దనమకలహప్రదా.

అథరవేరార్ద్రాప్రవేశకాల ఫలమ్.
ఏతద్వత్సర జ్యేష్ఠబ సౌమ్యవాసరే అశ్వినీ నక్షత్రే రాత్రౌ రవేరార్ద్రాప్రవేశకాత్ తత్ఫలం। యదార్ద్రాం ప్రవిశేద్భానుః నారాత్రౌ సస్యాభివృద్ధయః। సుభిక్షం క్షేమమారోగ్యమర్ధరాత్రే మహానిశి। దశేమ్యాం శుభదం ప్రోక్తం సౌమ్యవారే సుఖప్రదం। సస్యవృద్ధి తు బాహ్వాన్యమతిగంధశీలయ్ధకృత్। విష్ట్యాంవృష్టివినాశస్యాత్ కార్ధిశ్చకాలకోవిదైః। రవేరార్ద్రాప్రవేశే తు చంద్రమసః భరణ్యాది మ్ముండలేస్థితతవ్యక్తమంభోవతి॥

కుజాస్త్ర ఫలమ్.
కుజస్యోదయనక్షత్రాపేక్షయాస్తమనక్షత్రే వక్రం గతశ్చేత్ మతిలాఖ్యయోగః। శస్త్రాగ్ని భీతిదసమితివక్తవ్యం.

గురుచార ఫలమ్.
ఏతద్వత్సర చైత్ర శు ౧ ప్రభృతి కార్తీక శు ౧౫ పర్యంతం తులారాశిస్థితగురుఫలం॥ తులాస్థితే దేవగురౌ సువృష్టిః సంపూర్ణసస్యాని భవంతిభూమౌ। యానీహవస్తూని తులాధృతాని సువ్యస్థానివ సర్వాణి సమ్యక్ప్రభావవంతి॥ తత్ప్రభృతి వత్సరాంతం వృశ్చికరాశిస్థితగురుఫలం॥ మదోద్ధతానాం భూపానాం యుద్ధజనపదక్షయః। అతుష్టవృష్టిశ్చ త్యాగం డాంబరం కీటకేగురౌ.

అథశనిచార ఫలమ్,
ఏతద్వత్సర చైత్ర శు ౧ ప్రభృతి శ్రావణ శు ౩ పర్యంతం భరణీనక్షత్రస్థితశనిఫలం॥ యామ్యర్క్షగో సర్వగజాహృద్యక్షుద్రనాశకః॥ తదాది ఆశ్వీయుజ శు ౧౫ పర్యంతం కృత్తికానక్షత్రస్థితశనిఫలం॥ అనలర్క్షే శనౌవాంతి చమూపానగ్నిజీవినః। తత్ప్రభృతివత్సరాంతం భరణీనక్షత్రస్థితఫలం పూర్వోక్తం॥ చైత్ర శు ౧ ప్రభృతివత్సరాంతం మేషరాశిస్థితశనిఫలం॥ మేషస్థితే మందగతౌ సూపానామతంగజానాం చతురంగజానాం। కవీశ్వరాణాం మపిగాయకానాం వైద్యోత్తమానామపివైకృతిస్యాత్.

అమాశుచిత్రానక్షత్రయుక్త ఫలమ్.
ఆషాఢస్యసితే పక్షే నవమీవృష్ట్యా సంయుతే సర్వసస్యసమృద్ధిస్యాద్వృష్టిరోగాదంతే నిరామయాః॥ జ్యేష్ఠ శు ౧ ఇందువాసరయుక్తఫలం॥ సుభిక్షం క్షేమమారోగ్యంవృష్టిస్సస్యవివర్ధనం। ఆనందనీరదాధాత్రీ జ్యేష్ఠాదౌ చంద్రవాసరే.

అస్మిన్నబ్దేగోపాలకస్య కఘునాయకత్వాత్ఫలమ్। వకువృద్ధిమక్షీరంచబహుసస్యాకులసంపదః। సంపూర్ణతృణవృద్ధిశ్చ గోపాలేపశునాయకే.

అథగురుశుక్ర మౌఢ్య నిర్ణయః,
ఏతద్వత్సర భాద్రపద బ ౨ ప్రభృతి, బ ౧౩ పర్యంతం శుక్రమౌఢ్యం॥ కార్తీక శు ౧౩ ప్రభృతి మార్గశిర బ ౨ పర్యంతం గురుమౌఢ్యం॥

సూర్యగ్రహణమ్.
ఏతద్వత్సర ఆశ్వయుజ బ ౩౦ భానువాసరే చిత్రానక్షత్రే సూర్యోపరాగః కేతుగ్రస్తః ధూమ్రవర్ణః। పాదగ్రాసః వాయవ్యస్పర్శః ఈశాన్యమోక్షః.

ఆమ్నితాంజనము.— ను బటి పోలికలేని యో బయలుదేరినవి. వానినికొనరుకు. అవివటినివ యోజనమయిననత్తయిలములు. మోసపోకుడు. ౧ ౮ ౦

అమృతాంజనము.— ప్రతిప్రయాణికుని పెట్టె నలంకరింపవలసిన అమృతము. అమృతాంజనం డిపో, ఫోర్టు బొంబాయి అని కేటలాగుకు వ్రాయుడు.

సూర్యోదయాదిస్పర్శకాలఘటికాః ౩-౫ ఘంటాది ౭-౧౮
మధ్యకాలఘటికాః ౫-౨౩ ఘంటాది ౮-౧౧
మోక్షకాలఘటికాః ౭-౫౭ ఘంటాది ౯-౧౧
ఆద్యంతపుణ్యకాలఘటికాః ౪-౪౭ ఘంటాది ౧-౫౫

మాసఫలం। కాంభోజచీనయవనాత్సహళల్య వృద్ధిబాహ్లీకసింధుతటవాసజనాంశ్చహన్యాత్। ఆవర్తపౌండ్ర భిషజశ్చకిరాతదేశాన్ దృష్టోఽసురోఽర్కశశినోజ్ఘతి భూరిసువృష్టికృచ్ఛ॥ అయనఫలం వైశ్యశూద్రాణామరిష్టం॥ దక్షిణాయనత్వాత్.

భానువారే సూర్యగ్రహణం సంభవతి చూడామణ్యాఖ్య యోగః తత్ఫలమ్.

సూర్యవారే రవిగ్రాసః సోమవారే విధుగ్రహః। చూడామణిరితిఖ్యాతస్తత్రానంతఫలప్రదం॥ వారేష్వన్యేషుయత్పుణ్యం గ్రహణే చంద్రసూర్యయోః। తత్పుణ్యం కోటిగుణితం గ్రహే చూడామణౌ స్మృతమ్.

అథ మకరసంక్రాంతి ఫలనిర్ణయః.

ఏతత్సంవత్సర పుష్య బ ౧౧ భానువాసరే విశాఖ నక్షత్రే దివారవేర్మకరరాశి ప్రవేశత్వాత్తత్ఫలం॥ సంక్రాంతిపర లక్షణంచాభిగణ్యతే॥ త్రిశీర్షం ద్విముఖంచైవతం చవక్త్రం త్రినేత్రకం। లంబకర్ణం రక్తదంతం లంబభ్రూదీర్ఘనాశికం అష్టబాహుం ద్విపాదం చవికృతం కృష్ణవర్ణకం। స్త్రీపుంరూపంసు విజ్ఞేయం సంక్రాంతినరలక్షణం॥ అస్యపురుషస్య ఘోరనామధేయః। అగరుస్నానం। శ్వేతవస్త్రధారణం। కస్తూరీగంధానులేపనం। పున్నాగపుష్పధారణం। మాణిక్యభూషణధారణం। సువర్ణపాత్రే

అన్నభక్షణం। నారికేళఫలభక్షణం। భిండివ్యాయుధధారణం। శ్వేతఛత్రధారణం। సింహవాహనం। స్థితాబ్దే నివిష్టావస్థా। పూర్వముఖదిగ్యానం నాముఖలం। శూద్రబ్రాహ్మణానామరిష్టం। స్నానఫలం। సువృష్టిప్రదం। వస్త్రఫలం। ఆరోగ్యప్రదం। గంధఫలం పుణ్యస్త్రీణామరిష్టం। పుష్పఫలం। కీర్తినాశః। భూషణఫలం, రత్నానాంనాశః। పాత్రఫలం దుర్భిక్షప్రదం। ఛత్రఫలం దుర్భిక్షం। ఫలభక్షణఫలం అన్నవృద్ధిః। ఆయుధఫలం క్షయం। ఛత్రఫలం ఆరోగ్యప్రదం। వాహనఫలం సుఖప్రదం। చేష్టాఫలం అశుభప్రదం। దిగ్యానఫలం ప్రాగ్దేశ

క్షేమదాంజరం। పశుఫలం సుభిక్షప్రదం। తిథిఫలం సుఖప్రదం। వారఫలం। వ్యాధిపుభిక్షతస్కరాదిభయం। కాలఫలం రాజపీడా। లగ్నఫలం ప్రహారిష్టం ముహూర్తఫలం అర్ఘవృద్ధిః। ఏవం ఫలం సర్వమాలోక్య నిశ్చిత్యకించియ్యాసై కావశాం శుభఫలం వక్తవ్యం.

అథవర్షయోగాస్తద్భంగాశ్చలిఖ్యంతే.

చైత్ర శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం, కుజేతరగ్రహాణాం వాతాతివాతదహన నాడీషు సంచారిత్వాన్నిదాఘసహితపశ్చిమవాయురాతీతి వాచ్యం॥ తథాపి॥ బుధశుక్రయోరేకరేఖా స్థితత్వాత్పురశ్చక్రయోగబలాచ్చవృష్టియోగః॥ బుధశుక్రాయదేకత్రపర్యాదేకాణాం వంసుహిం॥ పురో బుధత్వేనావృష్టిః పురశ్శుక్రప్రవర్షణమితి॥ ఏతస్మాత్కారణాత్ జలచంద్రకాలే తత్రతత్రస్వల్పవృష్టిరితివక్తవ్యం.

వైశాఖ శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం భూపుత్రేతరగ్రహాణాం వాతాతివాతదహననాడీషుసంచారవశాద్బుధబుధశుక్రయోర్మధ్యైరవిస్థితత్వాద్రుడుధమర సహితపశ్చిమవాయుర్యాతీతివాచ్యః॥ తావుభౌరవిమధ్యస్థౌ సముద్రమపిశోషయేదితి॥ తథాపి॥ పురశ్శుక్రయోగబలాచ్చసౌమ్యస్సోదయవశాద్వృష్టియోగః॥ పురోబుధత్వేనావృష్టిః పురశ్శుక్రప్రవర్షణమితి॥ ఆషాఢే పౌష వైశాఖే శ్రావణే ప్రృదితే బుధః। వృష్టియోగం ప్రకుర్వీత॥ ఏతస్మాత్కారణాత్ జలచంద్రకాలే తత్రతత్రఖండవృష్టిరితిమంతవ్యం.

జ్యేష్ఠ శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం, బుధ గురు శనైశ్చరేతరగ్రహాణాం జలసుధారస నాడీషు సంచారిత్వాత్పురశ్శుక్రయోగబలాచ్చ సువృష్టిః॥ పురశ్శుక్రప్రవర్షణమితి॥ కించ॥ బుధశుక్రసమీపస్థాకుర్యాత్తా సుమహద్వర్షణమితి॥ తథాపి॥ బుధశుక్రయోర్మధ్యైరవిస్థిత్యాత్ తద్వృష్టిభంగః॥ తావుభౌరవిమధ్యస్థౌ సముద్రమపిశోషయేదితి। బలాబలవిచారేణ సతికించిద్దోషాధిక్యత్వాత్స్వల్పవృష్టిరితివక్తవ్య ఆషాఢ శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం భూపుత్రశనిశుక్రేతరగ్రహాణాం సౌమ్యజలసుధారసనాడీషు సంచారిత్వా ద్బుధశుక్రయోరేకరేఖాన స్థితత్వాత్పురశ్శుక్రయోగ బలాచ్చబుధోదయవశాదంగారకచలనవశాదత్యంతసువృష్టిః॥ పురశ్శుక్రప్రవర్షణమితిచ॥ ఆషాఢే పౌష వైశాఖే శ్రావణే ప్రృదితే బుధః। వృష్టియోగం ప్రకుర్వీత॥ బుధశుక్రాయదేకత్రకుర్యాత్తామహద్వర్షమితి॥ చలత్యంగారకేవృష్టిరితిచ॥ తథాపి॥ పశ్చిమముఖాపంచకాదియోగవశాత్తద్భంగః॥ పూర్వే స్వాతీత్రయంచైవపశ్చిమేపిత్రుపంచకే అనావృష్టిర్విజానీయాదితి బలాబలవిచారణాయాం సత్యాం గుణాధిక్యతయా సువృష్టిరేవవక్తవ్యా

శ్రావణ శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం శని కుజగురుశ్వేతరగ్రహాణాం జలసుధారసనాడీషు సంచారాద్బుధశుక్రయోః సామీప్యసహచర్యవశాదంగారక చలనవశాత్పురశ్శుక్రయోగబలాచ్చశుక్రస్య

రాశేరష్టమరాశౌ శనిస్థితత్వాదత్యంతసువృష్టిః॥ బుధశుక్రాయదేకత్రకుర్యాదితి॥ చలత్యంగారకేవృష్టిః॥ శుక్రస్యరాశిమారభ్య చతురష్టసితేశనౌ వృష్టియోగం ప్రకుర్వీత ఇతి॥ శుక్రస్యపశ్చిమముఖాపంచకాదియోగవశాత్కుజస్య రాహుయుతత్వాదంగారకగుర్వోర్వక్రమసప్తకాదియోగవశాత్తద్భంగః॥ రాహుకేతుయుతే భౌమేవృష్టిరాగ్నిర్వాదిపీడనం। చోరవృష్టిభయంచైవ అనావృష్టిర్భవేదితిన్యాయేన॥ భాద్రపద శు ౧ ప్రభృతి బ ౩౦ పర్యంతం కుజశని గురుశ్వేతరగ్రహాణాం జలసుధారసనాడీషు సంచారవశాచ్ఛుక్రోదయవశాచ్ఛుక్రస్యరాశేరష్టమరాశౌ శనిస్థితత్వాచ్చబుధశుక్రయోస్సామీప్యవశాత్సువృష్టిః॥ వృష్టిస్స్యాద్భార్గవోదయయుతి॥ జలరాశిగతే చంద్రే యుతి॥ ఆశ్వీయుజ శు ౧ ప్రభృతి కార్తీక శు ౧౫ పర్యంతం బుధరవి శుక్రాణాం సౌమ్యజలసుధారస నాడీషు సంచారత్వాద్బుధశుక్రయోస్సామీప్యసహచర్యవశాద్గుర్వస్తమయవశాత్సువృష్టిః॥ బుధశుక్రాయదేకత్రయితి॥ గురౌరస్తంగతే వృష్టిః॥ తథాపి॥ పురోబుధాదియోగవశాద్బుధశుక్రయోర్మధ్యైరవిస్థితత్వాచ్చతద్వృష్టిభంగః॥ పురోబుధత్వేనావృష్టిరితి॥ తావుభౌరవిమధ్యస్థౌ సముద్రమపిశోషయేదితి॥ గుణదోషయోర్మధ్యే కించిద్గుణాధిక్యాన్మధ్యవృష్టిరితి మంతవ్యః॥ ఇతఃపరమేవతులావృష్టిః॥ కన్యాపనీకాంచన దిగ్గజానాంగవాం సహస్రం సతతం ద్విజేభ్యః॥ దత్వాఫలంయల్లభతే మనుష్యస్తత్తత్ఫలావ్యబ్ద ఫలంచశ్రుత్వా॥ స్వస్తిసర్వేషాం సమస్తసన్మంగళానిభవంతు.

ఆంధ్రపత్రిక.

తెలుగుదేశమందలి పత్రికలలో నెల్ల నగ్రగణ్యమయినది. ప్రతి ఆంధ్రగృహమందును నాంధ్రపత్రికను జదివితీరవలయును. సంవత్సరాది సంచిక నిచ్చిన ప్రధమ పత్రిక ఆంధ్రపత్రికయే.

సం॥ 1కి చందా రూ. 2 - 2 - 0

అథ కందాయ ఫలాని.

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పు	ఆ	మ	పు	ఉ	హ	చి
౨	౫	౦	౩	౬	౧	౪	౪	౨	౫	౦	౩	౬	౧
౨	౦	౧	౨	౦	౧	౨	౧	౧	౨	౦	౧	౨	౦
౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦

స్వా	వి	అ	జ్యే	మూ	పూ	ఉ	శ్ర	ధ	శ	పూ	ఉ	రే
౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧
౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧	౪

శ్లో॥ ఆదిమూన్యే మహావ్యాధి ర్మధ్యమూన్యే మనోవ్యథా । అంత్యమూన్యే ఫలంస్వల్పం త్రిమూన్యే నిష్ఫలం భవేత్ । విషమే చార్థలాభం స్యాత్సమే కుసమతా భవేత్ ॥

ఆదాయ వ్యయాః	
మేషవృశ్చికయోః ఆ ౨ వ్య ౮	సింహస్యాదాయః ఆ ౧౧ వ్య ౫
వృషభతులయోః ఆ ౧౧ వ్య ౧౪	ధనుర్మీనయోః ఆ ౫ వ్య ౧౪
మిథునకన్యయోః ఆ ౧౪ వ్య ౧౧	మకరకుంభయోః ఆ ౮ వ్య ౮
కటకస్యాదాయః ఆ ౮ వ్య ౧౧	సర్వాదాయః ఆ ౫౯ వ్య —
	సర్వవ్యయః ౭౧ వ్య —

అథ చాంద్రమానార్ఘః.

చైత్రే సమార్ఘః	శ్రావణే మహార్ఘః	మార్గశీర్షే సమార్ఘః
వైశాఖే సమార్ఘః	భాద్రపదే సమార్ఘః	పుష్యే మహార్ఘః
జ్యేష్ఠే సమార్ఘః	ఆశ్వయుజే సమార్ఘః	మాఘే సమార్ఘః
ఆషాఢే అర్ఘ్యసమః	కార్తీకే అర్ఘ్యసమః	ఫాల్గునే సమార్ఘః

అథ రాజపూజ్యావమానాని

మేషస్య రాజపూజ్యం ౧ అవ ౦	తులాయాః రాజపూజ్యం ౫ అవ ౬
వృషభస్య రాజపూజ్యం ౪ అవ ౦	వృశ్చికస్య రాజపూజ్యం ౧ అవ ౨
మిథునస్య రాజపూజ్యం ౭ అవ ౩	ధనుషి రాజపూజ్యం ౪ అవ ౨
కటకస్య రాజపూజ్యం ౩ అవ ౩	మకరస్య రాజపూజ్యం ౭ అవ ౨
సింహస్య రాజపూజ్యం ౬ అవ ౩	కుంభస్య రాజపూజ్యం ౩ అవ ౫
కన్యాయాః రాజపూజ్యం ౨ అవ ౬	మీనస్య రాజపూజ్యం ౬ అవ ౫

అథ వివాహోపనయన ముహూర్తా నిలిఖ్యంతే.

చైత్ర బ ౧ శు, స్వాతీ, దివామిథున వివాహః ఉదయాదిఘ ౧౨-౪౨
బ ౬ బు, మూల, దివామిథునే వివాహః ఉదయాదిఘ ౧౧-౫౮
వైశాఖ బ ౫ గు, ఉ, షా= దివామిథునే వివాహః ఉదయాదిఘ ౮-౧౨
బ ౯ ఆ, ధని= దివా మిథునే వివాహః ఉదయాదిఘ ౭-౪౩
జ్యేష్ఠ శు ౭ బు, పున= మిథునే దివావాహః ప్రాక్ ఉదయాదిఘ ౬-౧౭
శు ౯ సో, ఉత్త= దివా కటకే వివాహః ఉదయాదిఘ ౭-౫౭
బ ౧ సో, మూల= దివా కటకే వివాహః ఉదయాదిఘ ౬-౫౬
బ ౩ గు, ఉ, షా= దివా కటకే వివాహః ఉదయాదిఘ ౬-౩౦
బ ౯ బు, రే= దివా కటకే వివాహః ఉదయాదిఘ ౫-౩౦
మాఘ శు ౨ ఆ, ధని= రాత్రౌ సింహే వివాహః అస్తాదిఘటీ ౭-౫౩
శు ౧౦ సో, రో= దివా మీనే వివాహోపనయనం ఉదయాదిఘ ౮-౧
శు ౧౩ గు, పున= రాత్రౌ సింహే వివాహః అస్తాదిఘటీ ౫-౫౨
బ ౫ బు, హస్త= దివా మీనే వివాహోపనయనం ఉదయాదిఘ ౬-౩౦
బ ౯ ఆ, అను= దివా మీనే వివాహః ఉదయాదిఘటీ ౫-౫౧
ఫాల్గుణ శు ౭ ఆ, రో= రాత్రౌ మకరే వివాహః అస్తాదిఘ ౨-౧౭

అథ కుజచారః.

చైత్ర శు ౫ సో, ధని ౧ కుజః
శు ౧౭ బు= కుంభే కుజః
బ ౭ శు= శత ౧ కుజః
వైశాఖ శు ౧౨ మం= పూర్వా ౧ కుజః
బ ౧౦ మం= మీనే కుజః
బ ౩౦ ఆ= ఉత్తరా ౧ కుజః
జ్యేష్ఠ బ ౩ శు= రేవ ౧ కుజః
ఆషాఢ శు ౯ మం= మేషే కుజః
బ ౧౩ సో= భర ౧ కుజః
శ్రావణ బ ౧౫ = కృ ౧ కుజః
బ ౧౨ సో= కృత్తికా వృషభే కుజః
భాద్రపద శు ౧౩ సో= రో ౧ కుజః
ఆశ్వయుజ బ ౧౦ మం= వక్రారంభః
కార్తీక బ ౧౨ శు= రో ౨ వక్రి కుజః
మార్గశీర్ష శు ౧౩ శు= కృ ౧ వ, కుజః
పుష్య శు ౧౫ శు= వక్ర త్యాగః
బ ౧౨ ఆ= కృ ౩ బు, కుజః
మాఘ బ ౧౦ సో= రో ౧ కుజః
ఫాల్గుణ బ ౧ గు= మృ ౧ కుజః
బ ౧౦ బు= మృ ౨ కుజః

బుధచారః.

చైత్ర శు ౭ శ= అశ్విని మేషే బుధః
శు ౧౨ సో= భర ౧ బుధః
బ ౧౦ మం= వక్రారంభః
బ ౧౩ శ= పశ్చాదస్తం బుధః
వైశాఖ శు ౬ ఆ= భ వక్రి బుధః
బ ౧౩ శు= పూర్వోదయం బుధః
బ ౬ శు, వక్రత్యాగః
బ ౧౩ ఆ= భ ౨ బు, బుధః
జ్యేష్ఠ శు ౭ శ= కృ ౧ బుధః
శు ౧౧ బు= కృ ౨ వృషభే బుధః
బ ౩ బు= రో ౧ బుధః
బ ౧౫ ఆ= పూర్వాస్తం బుధః
బ ౧౧ మం= మృ ౧ బుధః
బ ౧౨ శ= మిథునే బుధః

ఆషాఢ శు ౫ బు= ఆర్ద్రా ౧ బుధః
శు ౯ సో= పున ౧ బుధః
శు ౧౩ ఆ= కటకే బుధః
శు ౧౨ సో= పుష్య ౧ బుధః
బ ౭ ఆ= పశ్చాదుదయం
బ ౯ సో= ఆశ్లే ౧ బుధః
బ ౧౩ మం= సింహే బుధః
శ్రావణ శు ౧౦ గు= పూ ఫ ౧ బుధః
బ ౭ బు= ఉ ఫ ౧ బుధః
బ ౧౨ ఆ= కన్యా యాం బుధః
భాద్రపద శు ౩ ఆ= వక్రారంభః
శు ౧౦ ఆ= పశ్చాదస్తం బుధః
ఏతస్మిన్నే శు= ఫ వక్రి బుధః
బ ౭ శ= పూర్వోదయం బు
బ ౧౨ శు= వక్రత్యాగః
ఆశ్వయుజ శు ౫ బు= పూ ఫ ౪
బుధ వక్రి బుధః
శు ౧ శ= ఉ ఫ ౧ బుధః
శు ౧౦ మం= కన్యాయాం బుధః
ఏతస్మిన్నే పూర్వాస్తం బుధః
౧౫ ఆ= హస్త ౧ బుధః
బ ౭ ఆ= చిత్ర ౧ బుధః
బ ౧౨ గు= తులాయాం బుధః
కార్తీక శు ౧ సో= స్వా ౧ బుధః
శు ౫ సో= విశా ౧ బుధః
బ ౧౦ మం= వృశ్చికే బుధః
బ ౧౩ గు= అనూ ౧ బుధః
బ ౧౨ శు= పశ్చాదుదయం
బ ౧౩ శ= జ్యే ౧ బుధః
మార్గశీర్ష శు ౧౨ శ= జ్యేష్ఠ బుధః
శు ౬ సో= మూల ధనుషి బు
బ ౧ గు= పూ షా ౧ బుధః
బ ౭ శ= పశ్చాదస్తం
బ ౧౩ బు= పూ షా ౨, బు
పుష్య శు ౭ శు= పశ్చాదస్తం బు
శు ౧౩ శ= మూల వక్రి బు
శు ౧౦ శ= మూల కే బు

ఆషాఢ శు ౫ బు= ఆర్ద్రా ౧ బుధః
శు ౧౫ ఆ= పూర్వాస్తం బుధః
బ ౧౦ సో= మకరే బుధః
బ ౭ ఆ= మిథునే బుధః

గురుచారః.

చైత్ర శు ౧౧ ఆ= స్వాతి వక్రి గురుః
వైశాఖ శు ౭ శు= స్వా ౩ వక్రి గురుః
జ్యేష్ఠ శు ౯ సో= స్వా ౨ వక్రి గురుః
ఆషాఢ శు ౯ సో= వక్రత్యాగః
శ్రావణ శు ౫ ఆ= స్వా ౩ బు, గురుః
భాద్రపద శు ౫ సో= ర గురుః
బ ౧౪ గు= విశా ౧ గురుః
ఆశ్వయుజ శు ౧౨ గు= విశాఖ గురుః
బ ౧౦ ఆ= విశా ౩ గురుః
కార్తీక శు ౧౩= పశ్చాదస్తం గురుః
శు ౧౫ సో= వృశ్చికే గురుః
మార్గశీర్ష శు ౨ బు= అనూ ౧ గురుః
శు ౧౫ బు= అనూ ౨ గురుః
బ ౨ శు= ప్రాగుదయం గు
పుష్య శు ౧౫= అనూ ౩ గురుః
బ ౧౫= అనూ ౪ గురుః
బ ౧౦ శు= జ్యేష్ఠ గురుః
మాఘ బ ౧౩ శు= జ్యేష్ఠ ౨ గురుః
ఫాల్గుణ బ ౭ ఆ= జ్యేష్ఠ ౩ గురుః
బ ౭ శు= వక్రారంభః

శు ౧౧ ఆ= ప్రాగుదయంబు
శు ౧౫ గు= వక్రత్యాగః
బ ౭ గు= మూల ౨ బు; బుధః
మాఘ శు ౧౨ శ= పూ షా ౧ బుధః
శు ౧౧ మం= ఉ షా ౧ బుధః
శు ౧౫ శు= మకరే బుధః
బ ౬ గు= శ్రవ ౧ బుధః
బ ౧౩ శు= ధని ౧ బుధః
ఫాల్గుణ శు ౨ మం= కుంభే బుధః
శు ౬ శ= శత ౧ బుధః
శు ౧౨ శ= పూ భా ౧ బుధః
బ ౬ శు= మీనే బుధః
బ ౬ శ= ఉ భా ౧ బుధః
బ ౧౩ శ= రేవ ౧ బుధః
బ ౩౦ సో= రేవ ౨ బుధః

అమృతాంజనము.— తలనొప్పి కీళ్ళ నొప్పులను కొని కొని విసిగి, అమృతాంజనము వలన తుట్టతుదకు బాధానివృత్తిపొందితిని. "

తాంజనముడిపో.— వారి ఔషధములు జగత్ప్రసిద్ధములు. కేటలాగుకొరకు తత్క్షణమే వ్రాయుడు. ఉచితముగ బంపబడును. అమృతాంజనం డిపో, ఫోర్టు బొంబాయి.

శుక్రచారః

చైత్రశు౨శ=భర౨శుక్రః
౧౬శ=కృ౧శుక్రః
శు౧౩మం=కృ౨వృషభేశు
బ౬బు=రో౧శుక్రః
వైశాఖశు౨ఆ=మృ౧శుక్రః
శు౭శ=మిథునశుక్రః
శు౧౪గు=ఆర్ద్రా౧శుక్రః
బ౧౧బు=పున౧శుక్రః
జ్యేష్ఠశు౫శు=కటకేశుక్రః
శు౭ఆ=పుష్య౧శుక్రః
బ౫శ=ఆశ్లే౧శుక్రః
ఆషాఢశు౩గు=సింహేశుక్రః
బ౨గు=పూ=ఫ౧శుక్రః
శ్రావణశు౫ఆ=ఉ=ఫ౧శుక్రః
శు౯గు=కన్యాయాంశు
బ౩౦గు=వక్రారంభః
భాద్రపదశు౧౬సో=ఉ౨వ,శు
బ౨ఆ=పశ్చాదస్తంశుక్రః
బ౫బు=ఉ=ఫ౧వ,శుక్రః
బ౧౨మ=పూ-ఫ౧వ,శు
బ౧౩బు=ప్రాగుదయం
ఆశ్వయుజశు౩సో=పూ-ఫ౧వ క్రశుక్రః
శు౧౨గు,వక్రత్యాగః
బ౧౧బు=పూ-ఫ౧బు-శు
కార్తీకశు౩బు=ఉ-ఫ౧శుక్రః
శు౭సో=కన్యాయాంశు
బ౫శు=హస్త౧శుక్రః
మార్గశీర్షశు౪శ=చిత్ర౧శుక్రః
శు౧౬శ=తులాయాంశు
బ౩శు=స్వా౧శుక్రః
బ౩౦బు=విశా౧శుక్రః
పుష్యశు౯శు=వృశ్చికేశుక్రః
శు౧౨సో=అనూ౧శుక్రః
బ౯శు=జ్యే౧శుక్రః
మాఘశు౪మం=మూ౧శుక్రః
బ౧శు=పూ షా౧శుక్రః
బ౧౨బు=ఉ-షా౧శుక్రః
బ౧౪శ=మకరేశుక్రః
ఫాల్గుణశు౮ఆ=శ్రవ౧శుక్రః
బ౪గు=ధని౧శుక్రః
బ౧౦బు=కుంభేశుక్రః
బ౩౦సో=శత౧శుక్రః

శనిచారః

చైత్రశు౯శు=భర౧శనిః
శు౧౫గు=పశ్చాదస్తంశనిః
బ౧౪బు=భర౨శనిః
వైశాఖబ౬శు=ప్రాగుదయంశ
బ౯సో=భర౩శనిః
జ్యేష్ఠబ౭మం=భర౪శనిః
శ్రావణశు౩శు=కృ౧శనిః
భాద్రపదశు౯శ=వక్రారంభః
ఆశ్వయుజశు౧౫ఆ=భర౪వ,శనిః
మార్గశీర్షశు౧మ,భర౩వక్రశనిః
పుష్యబ౧౧సో=వక్రత్యాగః
ఫాల్గుణబ౫శు=భర౪బు,శనిః

రాహుకేతుచారః.

వైశాఖబ౫గు=భర ౧ రాహుః
స్వా౩కేతుః
ఆషాఢబ౯శ.అశ్వ౪రాహుః స్వా
౨కేతుః
భాద్రపదబ౧౪గు అశ్వ౩రాహుః
స్వా౧కేతు.
మార్గశీర్షబ౨బు=అశ్వ౨రాహుః
చిత్ర౪కేతుః
మాఘబ౫బు=అశ్వ౧రాహుః
చిత్ర౩కేతుః

పర్వాధిపతులు.

గణకశ్చంద్రః, గ్రామపాలకో గురుః। దైవజ్ఞో బుధః। పురోహితస్సూర్యః। రాష్ట్రాధిపశ్శుక్రః। దేశోద్యోగపతిర్గురుః। అశ్వాధిపతిర్గురుః। గజాధిపస్సూర్యః। శూనాధిపస్సూర్యః। దేవాధిపతిస్సూర్యః। నరాణామధిపతిర్బుధః। గ్రామపాలకశ్శనిః। వస్త్రాధిపతిర్భౌమః। రత్నాధిపశ్శుక్రః। వృక్షాధిపశ్శుక్రః। జంగమాధిపస్సూర్యః। సర్పాణామధిపశ్చంద్రః। క్షుధాధిపశ్శుక్రః॥

సూర్యునియొక్క ఉదయాస్తములను తెలియచేయుపట్టీ.

నెల	మద్రాసుకు					సకలదేశములకు		గుంటూరుకు			
	తేది	ఉదయం		అస్తం		ఉచ్చ		ఉదయం		అస్తం	
		గం.	మి.	గం.	మి.	గం.	వి.	గం.	మి.	గం.	మి.
జనవరి.	౮	౬	౩౩	౫	౫౨	౧౨	౭	౬	౫౦	౫	౪౪
	౧౮	౬	౩౪	౫	౫౭	౧౨	౧౨	౬	౪౬	౫	౪౬
	౨౮	౬	౩౫	౬	౩	౧౨	౧౫	౬	౩౯	౫	౫౫
ఫిబ్రవరి.	౫	౬	౩౫	౬	౮	౧౨	౧౬	౬	౩౭	౬	౨
	౧౫	౬	౩౦	౬	౧౦	౧౨	౧౫	౬	౩౩	౬	౬
	౨౫	౬	౨౬	౬	౧౩	౧౨	౧౫	౬	౨౯	౬	౬
మార్చి.	౭	౬	౧౯	౬	౧౫	౧౨	౧౩	౬	౨౨	౬	౧౨
	౧౭	౬	౧౩	౬	౧౬	౧౨	౧౧	౬	౧౫	౬	౧౫
	౨౭	౬	౬	౬	౧౬	౧౨	౭	౬	౭	౬	౧౬
ఏప్రల్.	౬	౬	౦	౬	౧౮	౧౨	౫	౬	౧	౬	౧౮
	౧౬	౫	౫౪	౬	౧౭	౧౨	౩	౫	౫౮	౬	౧౮
	౨౬	౫	౪౭	౬	౧౯	౧౨	౧	౫	౫౧	౬	౨౦
మే నెల.	౧	౫	౪౬	౬	౧౯	౧౧	౫౯	౫	౪౪	౬	౨౨
	౧౧	౫	౪౩	౬	౨౧	౧౧	౫౭	౫	౩౯	౬	౨౫
	౨౧	౫	౪౧	౬	౨౪	౧౧	౫౭	౫	౩౫	౬	౨౯
జూన్.	౧	౫	౪౦	౬	౨౮	౧౧	౫౭	౫	౩౪	౬	౩౦
	౧౧	౫	౪౧	౬	౩౦	౧౨	౧	౫	౩౨	౬	౩౨
	౨౧	౫	౪౨	౬	౩౩	౧౧	౩	౫	౩౬	౬	౩౭

నెల	మద్రాసుకు					సకలదేశములకు		గుంటూరుకు			
	తేది	ఉదయం		అస్తం		ఉచ్చ		ఉదయం		అస్తం	
		గం.	వి.	గం.	వి.	గం.	మి.	గం.	మి.	గం.	మి.
జూలై	౧	౫	౪౫	౬	౩౪	౧౨	౫	౫	౩౯	౬	౩౯
	౧౧	౫	౪౭	౬	౩౫	౧౨	౮	౫	౪౨	౬	౪౦
	౨౧	౫	౫౦	౬	౩౪	౧౨	౭	౫	౪౫	౬	౩౯
	౩౧	౫	౫౩	౬	౩౧	౧౨	౭	౫	౪౭	౬	౩౬
అగష్టు	౧౦	౫	౫౪	౬	౨౭	౧౨	౮	౫	౫౧	౬	౩౧
	౨౦	౫	౫౬	౬	౨౩	౧౨	౫	౫	౫౩	౬	౨౫
	౩౦	౫	౫౬	౬	౧౮	౧౨	౩	౫	౫౫	౬	౧౯
సెప్టెంబర్	౯	౫	౫౬	౬	౧౦	౧౧	౫౯	౫	౫౫	౬	౧౧
	౧౯	౫	౫౬	౬	౨	౧౧	౫౬	౫	౫౬	౬	౪
	౨౯	౫	౫౮	౫	౫౫	౧౧	౫౨	౫	౫౬	౫	౫౬
అక్టోబర్	౯	౫	౫౮	౫	౪౯	౧౧	౪౯	౫	౫౯	౫	౪౮
	౧౯	౫	౫౯	౫	౪౩	౧౧	౪౮	౬	౨	౫	౪౦
	౨౯	౬	౧	౫	౩౯	౧౧	౪౮	౬	౫	౫	౩౫
నవంబర్	౧౨	౬	౬	౫	౩౫	౧౧	౪౬	౬	౧౦	౫	౩౦
	౨౨	౬	౧౧	౫	౩౫	౧౧	౪౭	౬	౧౪	౫	౨౬
	౩౦	౬	౧౪	౫	౩౬	౧౧	౫౦	౬	౨౦	౫	౨౭
డిసెంబర్	౮	౬	౧౭	౫	౩౭	౧౧	౫౪	౬	౨౬	౫	౩౧
	౧౮	౬	౨౬	౫	౪౨	౧౧	౫౯	౬	౩౨	౫	౩౪
	౨౮	౬	౨౭	౫	౪౮	౧౨	౪	౬	౩౭	౫	౩౭

౩౧	౨౮	౧౯		శు॥ శు॥ ప్రతిపత్-౫౪ రేవ ౩౦-౨౬ మాహేంద్రం ౨౯-౫౮ బవ ౨౬-౫౪ దివి ౧-౨ ప్రతిపత్తిథిః శ్వేతవరాహకల్పాదిః చాంద్రవత్సరాదిః తైలాభ్యంగస్నానం నింబకుసుమభక్షణం అమృతసిద్ధయోగః చంద్రోదయః దక్షిణశృంగోన్నతః భు ౨-౧౫ చ ౩౦ (ఉగాది పండుగ)
౧	౨౯	౧౯	బుశు	శ॥ ద్వి ౨-౨౬ అశ్వి ౨౭-౩౦ వైధృతి ౨౧-౩౫ కౌ ౨-౨౬ దివి ౧౮-౧౯ రా, విర్ల-౫౧ తిథిద్వయం అశ్వ౧ మేషే బు౧౦ భ-ఉత్తర ౩ శ్రీ వేదవ్యాసతీర్థానాం పుణ్యదినం భు-
౨	౨౯	౨౦	బు	ఆ॥ తృ ౧౪-౭ భర ౨౪-౧౩ విష్కం ౧౪-౩౩ గర ౧౭-౪ రావి ౨౧-౪ చతుర్థీ తిథిః అశ్వ ౨ బు ౫ ఆందోళికసౌభాగ్యగౌరీవ్రతం సౌభాగ్యగౌరీవ్రతం ఉత్తమమన్వాదిః
౩	౩౦	౨౧	రకుశు	సో॥ చ ౧౧-౪౯ కృ ౨౦-౧౯ ప్రీ ౬-౦ అయుష్ ౨-౨౧ భద్ర ౧౧-౪ రావి ౧౭-౦ అహః ౩౦-౨౯ శేష ౨౪ రవిః ౧౭-౪ ధనిష్ఠ ౧౪ అధర ౩ కు ౧౬ లక్ష్మీగణపతివ్రతం కూర్మకల్పాదిః మత్స్యజయంతి భు ౨-౩౯ చ ౩
౪	౩౧	౨౨		మం॥ పం ౫-౩౦ ఉప రోహిణి ౩-౫౪ రోగ ౧౬-౬ సౌభా ౫౧-౩౩ బాల ౫-౩౦ కౌ ౨౬-౫౭ శేషః ౧-౫ శ్రీ ప్ర ౩-౪ దివి ౧౯-౧ దగ్ధయోగః భు ౨-౪ చ ౪
౫	౧	౨౩	బుశు	బు॥ షష్ఠి ౩-౨౧ మృగ ౨-౦ శోభ ౩-౫ తైతి ౨౬-౨౬ రా, వి ౦-౫౮ అశ్వ ౩ బు ౩ భర ౪ శుర్షష్ఠీ సిద్ధతిథిః భు ౨-౫ చ ౫
౬	౨	౨౪	ర	గు॥ స ౬-౫౨ ఆర్ద్ర ౨-౨౨ అతి ౩౫-౨ వణి ౨౦-౨౯ రా, వి ౫-౩౬ అహః ౩౦-౩౧ రవ ౩ రవిః ౪౦-౪ అశోకాష్టమీ రథయోగః భు ౩-౨ చ ౬
౭	౩	౨౫	కుబు	శు॥ నర్మ ౨-౩ పునర్ ౩౦ సుకర్మ ౩౦ బాల ౫-౨ దివి ౩-౩౦ ధని ౩ అశ్వర బు ౫ శ్రీరామనవమి శ్రీకవీంద్రతీర్థానాం పుణ్యదినం భు ౩-౧ చ ౭
౮	౪	౨౬	శు	శ॥ దశ ౩-౩౪ పుష్య ౧-౩౦ ధృతి ౩౪-౩ తైతిల ౪ ౩ రా, వి ౧-౨౬ కృ ౩ ధర్మరాజదశమీ ఆశ్లేష సప్త కుజవేధః భు ౩-౧ చ ౮
౯	౫	౨౭	శు	ఆ॥ ఏ ౩౫-౧౬ మఘ ౫౭-౪ అహః ౧౭-౫ వణి ౨౯ దివి ౨౯-౨౧ సర్వ ఏకాదశీ గురుడోలోత్సవః సప్త రాహు వేదః శృంగార లబ్ధస్వామికళ్యాణోత్సవం భు ౩-
౧౦	౬	౨౮	రబు	సో॥ ద్వా ౩౨-౪ పుబ్బ ౫౭-౪ గండ ౨-౧౯ బవ ౩-౫ దివి ౭-౩ అహః ౩౦-౪౬ రేవ రవిః ౫-౧ భగ వామనజయంతి అశ్వవాహనం భు ౩-౩౫ చ ౧౦
౧౧	౭	౨౯	శు	మం॥ త్ర ౩౧-౩౦ ఉత్త ౨౬-౯ వృద్ధి ౧-౬ కౌ ౨-౩ దివి ౫-౪౭ అమృత భేర్యా అనంగత్రయోదశి గరుడవాహనం శ్రీసత్యప్రియతీర్థానాం పుణ్యదినం భు ౩-౪ ౩
౧౨	౮	౩౦	బు	బు॥ చతు ౩౧-౩ అహ స్త ౦-౧౯ ధృవ ౫-౪ గర ౧-౩౨ దివి ౨౦-౧ నృసింహజయంతి పాత్రప్రవేశః సిద్ధయోగః ౧-౪ రథోత్సవం భు ౩-౫౦ చ ౧౨
౧౩	౯	౧	రశు	◯ గు॥ ౩౨ అహ స్త ౧-౧౯ వ్యా ౩-౧౫ భద్ర ౨-౪ దివి ౨౧-౨౧ అహః ౩౦-౫౪ అశ్వ ౧ మేషే రవిః ౧౯-౦ ఫః ౩ కుం భేకుం౧౬ రాచ్చకమన్వాదిః మదనపూర్ణిమ మహాచైత్రీవిషుపత్పుణ్యకాలః సౌరమాన ప్రవేశః చంద్రదర్శనం శృంగారవల్లభస్వామివారి చక్రతీర్థం భు ౩-౫౭ చ ౧౩
౧౪	౧౦	౨		బు॥ శు॥ ప్ర ౩౫-౪ చిత్త ౪-౨౪ హ ౧-౪ బా ౩-౧ దివి ౧౯-౩ సిద్ధతిథిః తిరువల్లిక్కేణి పార్థసారధి స్వామివారి ముత్సవారంభః భు ౦-౪ చ ౧౪
౧౫	౧౧	౩		శ॥ ద్వి ౩౯-౧ స్వాతి ౭ వజ్రం ౧-౪ తై ౭-౭ది, వి ౨౪-౨ అమృతాదియోగః భు ౦-౧౨ చ ౧౫
౧౬	౧౨	౪	రబుశు	ఆ॥ తృ ౩-౩ విశాఖ ౧౪-౦ సిద్ధి ౨-౧ వణి ౧-౫ ది, వి ౨-౫ అహః ౩౧-౦ అశ్వ ౨ రవిః ౫ ౩-౬ భు ౩ బు ర కృర శు ౫ విశాపంచ కుజవేధః ఉత్పాతయోగః శ్రీవాగీశతీర్థానాం పుణ్యదినం పార్థసారధి స్వామినాం గరుడోత్సవః భుం-
౧౭	౧౩	౫	శు	సో॥ చ ౧౯-౩౭ అనూ ౨౦-౫ వ్య ౩-౧ బవ ౫ రా, వి ౫-౨ ధర శు ౩౯ అనూ పంచ రాహువేధః భుం-౨ చ ౧౭
౧౮	౧౪	౬		మం॥ పం ౫-౫ ౩ జ్యే ౭-౨ వరీ ౫-౪ కౌ ౨-౧౭ కపుటికాభావః దగ్ధయోగః భుం-౩ ౫ చ ౧౮
౧౯	౧౫	౭	శు	బు॥ ష ౫-౫ ౩ మూ ౩౩-౫ పరి ౬-౩ గర ౨-౨ దివి ౪-౩ రోహిణి రంగ తాదిస్థాపనం భుం-౪ ౩ చ ౧౯
౨౦	౧౬	౮	రబు	గు॥ స ౨౦-౧౫ పూషా ౩౯-౫ శి ౭-౪ భద్ర ౩౧-౧ది, విం-౨౦ అహః ౩౧-౧ అశ్వ ౩ రవిః ౧౯-౩౯ ధర బు ౩౯ తిదిస్పృక్ భుం-౫౧
౨౧	౧౭	౯		శు॥ స ౩-౧ ఉ, సా ౫-౧ సిద్ధ ౧-౨ బవ ౩-౧ ది, వి ౧-౩ ఉ రా, వి ౪-౨ ఆనందయోగః నూతనవసనధారణం భుం-౫౯ చ ౨౧
౨౨	౧౮	౧౦	రకుశు	శ॥ ద ౧౬-౪ శ్ర ౫ సాధ్య ౧-౩ కౌ ౧౬ రా; వి ౧-౧౬ అహః ౩౧-౧ వృష భాయన గతో రవిః ౩౧-౧౫ తకు ౨ తిరువల్లిక్కేణి పార్థసారధిస్వామి నాం చక్రతీర్థం భు ౧-౭ చ ౨౨
౨౩	౧౯	౧౧	ర	ఆ॥ ఏ ౧౯ ధని ౫౧-౫ శు ౩ గర ౧-౧౯ శేషః ౩-౫ ద్వాదశ ౧-౧ అశ్వ రవిః ౪-౧ నృత్యారంభః భు ౧-౫ చ ౨౩
౨౪	౨౦	౧౨	బు	సో॥ ద్వా ౩-౩ శు శుభం ౫-౩ భద్ర ౧-౨ దివి ౦-౧ బుధ క్రూరారంభః శత కేతు వేధః మహావైధృతి ప్రవేశః ౩౬-౧ గమః ఉపనృత్యారంభః భు ౧-౩
౨౫	౨౧	౧౩	శు	మం॥ త్ర ౪౦ పూ, భా ౫ ౩-౫ ఐంద్ర ౨-౪ మహేంద్ర ౧౬-౦ బాలువ ౪౦ దివి ౩-౬ రో ౩ శు ౩ ర రథమోగః సర్వత్ర త్రికాదశి భు ౧-౩ చ ౨౫
౨౬	౨౨	౧౪	కుశ	బు॥ చ్చ ౫-౭ ఉ, భా ౫ ౩-౧ వైధృతి ౪ తైతి ౫-౭ వివి ౧౭-౩ ౧ శత ౨ ఉ ౫ ధర క్షే ౩ ౦ వృక్ష భేదః భు ౧-౩౯ చ ౨౬
౨౭	౨౩	౧౫	రబు	గు॥ అమ ౨-౭ రేవ ౫-౧౦ విష్కంభ ౨-౯ చతు ౨-౨ దివి ౨౦-౧ అహః ౩౧-౨ భగ రవిః ౫-౫ అపశ్చాస్తం ఉ ౩ ౩ శ్రీసత్యవిజయతీర్థానాం పుణ్యదినం భు ౧-౪ చ ౨౭
౨౮	౨౪	౧౬	శు	శు॥ చతు ౦-౧౯ ఉప ౩౫-౩ అశ్వర ౨ ప్రీతి ౨-౩ కులం ౧౯ చతుస్పాత్ ౭-౪ రా, వి ౭-౨ రోహిణి ౧ అమావాస్య చాతుర్మాస్యం భు ౧-౫ చ ౨౮

	రబుశు రా	శు	
	శు ౨౮-మే-బుధః		
	శు ౧౫-మే-రవిః		
శు	కు ౧౫-కు-కుం. శు		
	శు ౧౩ మం-వృ-శు		
		గు కే	

నూతన పారాయణ - సుందరకాండము.— ఇది పారాయణము చేయువారికి చేతికి యినిమిడికగ, చిన్న సైజులో మంచి పెద్దచ్చరములతో, ముద్రించియున్నాము. వలయువారు, చెన్నపురి, గోవిందప్పనాయుని వీధి 171 వ నెం.గల బి. వి. రంగయ్యశెట్టి గారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

అమృతాంజనము.— దీనియొక్క గుణావభావములు చెప్పుటకు నాలుగు నాలుగాయెను వెల 0 - 8 - 0.

అమృతాంజనము.— అన్ని నొప్పులను మాన్పును వెల 0 - 8 - 0.

౨౯	౨౫	౧౭		శు॥ శ॥ ప్రతి౦-౨౬-భర౫-రఅయు [illegible] భు౨-౨చ౯
౩౦	౨౬	౧౮	రవు	ఆ॥ ద్వితీయ-౩౭కృతి౦-౧౩సౌభా-౨౭-౪౭ బాలు౧౭-౩౧దివి౧౨-౩౮ అహః ౩౧-౩౦ భర ౨౮ రవిః ౬-౧౬ మృగశుక్ల౦ సశుశ్రృంగచంద్రోదయః భు౨-౧౦చ౩౦
౧	౨౭	౧౯	శుబు	సో॥ తృతీయ-౩౩ రో౩౭-౭ శో౨౦-౧౨ తైతి౧-౩౬ దివి [illegible] అహః ౩౧-౩౨ భర౩౭ వక్రీబు [illegible] అక్షయతృతీయా కరక ప్రదానం పరశురామజయంతి వార్తాక గౌరీవ్రతం శ్రీవిద్యాధిరాజతీర్థానాం పుణ్యదినం భు౨-౧౮ జమాదిలవల్ చ౧
౨	౨౮	౨౦		మం॥ చతు [illegible] శ్రీకంఠస్థాపన యోగ్యతిథిః భు౨-౨౬చ౨ (తిరునక్షత్రం భు౨-౩౩చ౩)
౩	౨౯	౨౧	శు	బు॥ పంచ [illegible] లక్ష్మీదేవీజయ [illegible] ఎంబెరుమానారు
౪	౩౦	౨౨	రబు	గు॥ షష్ఠి౦-౫౦ పున [illegible] వృషభ సంక్రమణం [illegible] వక్రీబు౧౧ కర్కాట ప్రవేశః చక్రవర్తి తిరునామాను తిరునక్షత్రం శ్రీరామచంద్రతీర్థానాం పుణ్యదినం దగ్ధయోగః అమృతాదియోగః భు౨-౪౦చ౪
౫	౩౧	౨౩	శుగు	శు॥ సప్త౫-౪౫ పుష్య౨౨-౫౮ గండ౪౩-౪౪ వణి౧౫ [illegible] అష్టమీతిథిః [illegible] ఉత్పాతయోగః భు౨-౪౭చ౫
౬	౧	౨౪	శు	శ॥ అ౧౧-౨౧ ఆశ్లే [illegible] వ్యతీపాతప్రవేశః [illegible] మిథునసంక్రమణం లీసంస్థాపనయోగ్యతిథిః
౭	౨	౨౫	రబు	ఆ॥ నవ౭-౪౮ మఘ [illegible] అహః ౩౧-౪౪ [illegible] వక్రీబు [illegible] (భు౨-౫౬చ౬)
౮	౩	౨౬		సో॥ దశ౫-౧౯ పూ-ఫ౭-౨౬ వ్యాఘా-౩౩ గర [illegible] శ్రీశంకర భగవత్పాదారాధనం భు౩-౧౭చ౭
౯	౪	౨౭	మకు	మం॥ ఏక౩-౫౭ [illegible] శ్రీరాజశేఖరస్వామి కల్యాణోత్సవః భు౩-౨౦చ౯
౧౦	౫	౨౮	ర	బు॥ ద్వాద౩-౫౭ హస్త [illegible] అహః ౩౧-౫౨ [illegible] ప్రతిష్ఠా కర్మవర్జం భు౩-౨౭చ౧౦
౧౧	౬	౨౯		గు॥ త్రయో-౫౭ చిత్త [illegible] నృసింహజయంతి చిత్రా [illegible] తిరునక్షత్రం అనధ్యయన చతుష్టయం భు౩-౩౬చ౧౧
౧౨	౭	౩౦	శు	శు॥ చతు౩-౨౦ స్వా [illegible] శ్రీరామచంద్రదర్శనం అమృతాదియోగః వరదరాజస్వామినాముత్సవారంభః భు౩-
౧౩	౮	౩౧		◯ శ॥ ౧౧-౧౮ విశా౩౩-౧౫ [illegible] వ్యజనదానాని [illegible] వ్రతం [illegible] పంచకవి [illegible] శ్వరస్వామి మహోత్సవః రాజశేఖరస్వామి తీర్థస్నానం భు౩-౫౦చ౧౩
౧౪	౯	౧	రబుకు	బ॥ ఆ॥ ప్రతి౫-౨౬ అనూ [illegible] అహః ౩౧-౫౬ [illegible] ద్వితీయాతిథిః [illegible] ద్వాపరయుగాంతః [illegible] అనూ=పంచ=రాహువేధః మృత్యుయోగః కాంచ్యాంవరదరాజస్వామినాం గరుడోత్సవః భు౪-౦చ౧౪
౧౫	౧౦	౨	శు	సో॥ ద్వి౨౦-౨౨ జ్యేష్ఠ [illegible] విష్ణుపదిపుణ్యకాలః [illegible] భు౦-౫-చ౧౫
౧౬	౧౧	౩		మం॥ తృ౫-౩౦ మూ [illegible] అత్రితిథిః [illegible] భు౦-౧౪చ౧౬
౧౭	౧౨	౪	ర	బు॥ చ౩౦-౫౫ పూ-షా [illegible] అహః ౩౨-౨ [illegible] భు౦-౨౩
౧౮	౧౩	౫	కురాకే	గు॥ పం౩౪-౩౧ [illegible] ఆర్ద్రా [illegible] భుః లతాదిస్థాపనం భు౦-౩౨చ౧౮ (దయోగః నూతనవస్త్రధారణం భు౦-౪౧చ౧౯)
౧౯	౧౪	౬	కుబుశు	శు॥ ష౩౭-౩౯ [illegible] ప్రాగుదయం [illegible]
౨౦	౧౫	౭	శు	శ॥ సప్త [illegible] మహాపైతృకప్రవేశః [illegible] శ్రవణే కాంచీవరదరాజస్వామినాం తీర్థోత్సవః భు౦-౫౧చ౨౦ (౩౩వృష చెదః భు౧-౦చ౨౧)
౨౧	౧౬	౮	రబు	ఆ॥ అష్ట౦-౩౬ ధని౧-౧౩ మాహేంద్ర [illegible] అహః ౩౨-౧౦ [illegible]
౨౨	౧౭	౯	శ	సో॥ నవ౦-౬ శత౧౩ [illegible] నూతనవస్త్రధారణం భు౧-౯చ౨౨
౨౩	౧౮	౧౦	రకు	మం॥ ద౩౭-౨౩ పూ-భా [illegible] అహః ౩౨-౧౪ [illegible] భు౧-౧౭
౨౪	౧౯	౧౧	రకు	బు॥ ఏ౩౯-౨౫ ఉ-భా [illegible] లతాదిస్థాపనం భు౧-౨౬చ౨౪
౨౫	౨౦	౧౨		గు॥ ద్వా౩౧-౩౬ రే [illegible] నూతనవస్త్రధారణం భు౧-౩౫చ౨౫
౨౬	౨౧	౧౩	బు	శు॥ త్రయ౨౬-౧౧ అశ్వి [illegible] అనధ్యయనచతుష్టయం భు౧-౪౦చ౨౬
౨౭	౨౨	౧౪	శు	శ॥ చ౨౧-౩౫ భర [illegible] (వృష భెద్వి గ్రహణ కాలః భు౧-౫౦చ౨౭)
౨౮	౨౩	౧౫	రకు	● ఆ॥ ౧౫-రకృ [illegible] అహః ౩౨-౧౬ [illegible] ప్రతిపత్తిథిః ఉ=భా ౧ శు ౧౪ కతిలాకి త్యాగః

	శ రా బు	ర	శు
శు	శుచాశ - మి - శుక్రః		
	బ౧౦ము౦ - మా -		
	కుజః		
		గు కే	

మేషయుగాది॥ ౧౪ (first column, beside rows ౪–౧౩)
వృషభ॥ (second column, beside rows ౭–౯)
వృషభసంక్రమణం (beside rows ౧౭–౧౯)

౨౯	౨౮	౧౬		శు॥ సో॥ ప్ర-౩౫ మృ౫౩-౫౨ [illegible] జయంతి అమృతసిద్ధయోగః శ్రీసత్యసంధతీర్థానాం పుణ్యదినం చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు-౨-౭చ౨౯ (జమా దిసానిచ౧
౩౦	౨౫	౧౭	బుశు	సం॥ ద్వి౩-౪౧ [illegible] తృతీయా సిద్ధతిథిః అవమాహః భు-౨-౧౬
౩౧	౨౬	౧౮	ర	బు॥ [illegible] అమృతాదియోగః భు-౨-౨౪చ౨
౧	౨౭	౧౯	కుశు	గు॥ [illegible] అమృతసిద్ధయోగః భు౧-౩౨చ౩
౨	౨౮	౨౦		శు॥ [illegible] మృత్యుయోగః సిద్ధతిథిః భు-౨-౪౦చ౪
౩	౨౯	౨౧	బు	శ॥ [illegible] భు-౨-౪౯చ౫
౪	౩౦	౨౨	రశు	ఆ॥ [illegible] పుష్యగురు ౨౨ భు-౨-౫౭చ౬
౫	౩౧	౨౩	గు	సో॥ [illegible] భు౩-౬చ౭
౬	౧	౨౪	కు	మం॥ [illegible] భు౩-౧౪చ౮
౭	౨	౨౫	రబు	బు॥ [illegible] నిర్జలైకాదశీ భు౩-౨౨చ౯
౮	౩	౨౬	శు	గు॥ [illegible] కూర్మజయంతి రామానుజుడు ద్వాదశి [illegible] భు౩
౯	౪	౨౭		శు॥ [illegible] శ్రీవిద్యారణ్య [illegible] తిరునక్షత్రం భు౩-౪౦చ౧౧
౧౦	౫	౨౮	బు	శ॥ [illegible] పుణ్యదినం సిద్ధతిథిః భు౩-౪౯చ౧౨
౧౧	౬	౨౯	రకుశు	◯ ఆ॥ [illegible] పూర్ణిమా [illegible] యోగః భు౩-౫౭చ౧౩
౧౨	౭	౩౦	బు	బ॥ సో॥ [illegible] భు౪-౬చ౧౪
౧౩	౮	౩౧		మం॥ [illegible] పుణ్యదినం భు౪-౧౫చ౧౫
౧౪	౯	౩౨	రబుశు	బు॥ [illegible] సదశీతి పుణ్యకాలః [illegible] పుణ్యదినం భు౪-౨౩చ౧౬
౧౫	౦	౧	శు	గు॥ [illegible] భు౦-౧చ౧౭
౧౬	౧౧	౨	బు	శు॥ [illegible] భు౦-౧౦-చ౧౮
౧౭	౧౨	౩	శు	శ॥ [illegible] భు౦-౧౮చ౧౯
౧౮	౧౩	౪	రబు	ఆ॥ [illegible] భు౦-౨౭చ౨౦
౧౯	౧౪	౫	శు	సో॥ [illegible] భు౦-౩౫చ౨౧
౨౦	౧౫	౬	సబుర	మ॥ [illegible] అమృతాదియోగః సిద్ధతిథిః భు౦-౪౪చ౨౨
౨౧	౧౬	౭	ర	బు॥ [illegible] భు౦-౫౨చ౨౩
౨౨	౧౭	౮	బుశు	గు॥ [illegible] ఏకాదశీ గురువారవ్రతం [illegible] భు౧-౧చ౨౪
౨౩	౧౮	౯		శు॥ [illegible]
౨౪	౧౯	౧౦	రబు	శ॥ [illegible] భు౧-౧౦చ౨౫
౨౫	౨౦	౧౧	రకుబు	ఆ॥ [illegible] భు౧-౧౮చ౨౬
౨౬	౨౧	౧౨	శు	సో॥ [illegible] అమృత [illegible]

శు	శ రా	బుర	
	శు గు కు-కే		శు
		శుకే	

21

అమృతాంజనము.— సుప్రసిద్ధమగు సువాసనగలది ఇదియు ...

విరోధికృత్ నామసంవత్సర ఆషాఢమాస తిథివారాదయః కల్యాదిగతాబ్దాః ౫౦౧౨ శాలివాహన శకాబ్దాః ౧౮౩౩ ఫసలీ ౧౩౨౦. 24

౧౯౧౧ సం. జూలై నెల.

౨౭	౨౨	౧౩	బు	శు॥ షం॥ ప్ర ౨౭-౪ ఆర్ద్ర ౧౦-౨౯ ధృవం ౪౩-౧౭ కింస్తుఘ్న ౧౧-౧౧ బవ ౨౫-౫౩ రా, ౫౫-౫౭ మృ రబుర చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు ౨-౦ చ ౨౯ రజబ్ చం౧
౨౮	౨౩	౧౪	రబు	బు॥ ద్వి ౨౧-౧౮ పున ౬-౩౭ వ్యా ౩౬-౨౧ శా ౨౧-౧౮ దివి ౨౫-౫౧ అహః ౩౨-౩౪ ఆర్ద్రా ౩ రవిః ౫౪-౩౬ తిథిద్వయం ఆర్ద్రా ౧ బు ౩౫ అమృతాదియోగః నృత్యారంభః భు ౨-౧౦
౨౯	౨౪	౧౫	శు	గు॥ తృ ౧౬-౩ పుష్య ౩-౧౯ హర్షణ ౨౯-౨౦ గర ౧౬-౩ రా వి ౧-౧౨ చతుర్థీతిథిః మఖ ౧ సింహే శు ౨౦ అమృతసిద్ధయోగః భు ౨-౨౦ చ౨ చ౩
౩౦	౨౫	౧౬	కుబు	శు॥ ౧౧-౨౬ ఆశ్లే ౦-౨౪ మఖ ౫౭-౪౭ వజ్రం ౨౩-౧౩ భద్ర ౧౧-౨౬ దివి ౨౯-౧౮ శేవరకు ౭ ఆర్ద్రా ౨ బు మృత్యుయోగః జ్వాలాముఖీయోగః కంద్రయోగః భు ౨-౨౯
౧	౨౬	౧౭	బు	శ॥ పం ౭-౪౦ పూర్వఫ ౫౭-౧౩ సిద్ధి ౧౭-౪౯ బాలు ౭-౪౦ దివి ౧౭-౫౨ ఆర్ద్రా ౩ బు ౩౭ స్కందపంచమీ భు ౨-౩౯ చ౪
౨	౨౭	౧౮	రశు	ఆ॥ షష్ఠి ౪-౫౬ ఉఫ ౫౭-౨౧ వ్యతీ ౧౩-౧౭ తైతు ౪-౫౬ దివి ౧౫-౧౫ అహః ౩౨-౩౨ ఆర్ద్రా ౪ రవిః ౨౫-౪౦ మఖ శు ౩౯ కూర్మషష్ఠి సిద్ధతిథిః భు ౨-౪౯ చ౫
౩	౨౮	౧౯	బుగు	సో॥ స ౩-౨౦ హస్త ౫౮-౪౦ వరీ ౩౯ వణి ౩-౨౦ దివి ౧౮-౪౯ ఆర్ద్రా ౪ బు గురుమక్ర త్యాగః ౪ం సిద్ధతిథిః భు ౨-౫౯ చ౬ (సంభు ౩-౯ చ౭
౪	౨౯	౨౦	శుబు	మం॥ అ ౨-౫౮ చిత్ర ౬౦-౦ పరి ౭-౦ బవ ౨-౫౮ దివి ౧౯-౩౧ అశ్వ ౧ మే శు ౫౨ పున ౧ బు ౩౬ చాతుర్మాస్య మన్వాదిః లక్ష్మీవ్రతారంభః శ్రీసత్యాదిరాజతీర్థానాం పుణ్యది
౫	౩౦	౨౧	ర	బు॥ న ౩-౫౩ చిత్ర ౧-౩౧ శివ ౦౫-౨౩ కౌ ౩-౫౩ దివి ౩౧-౯ అహః ౩౨-౩౦ పున ౧ రవిః ౫౬-౪౭ లతాదిస్థాపనం భు ౩-౧౮ చ౭
౬	౩౧	౨౨	బుశు	గు॥ ద ౬-౨౫ స్వాతి ౫-౨౧ సిద్ధం ౪-౪౪ గర ౬-౨౯ దివి ౨౦-౨౯ పున ౨ బు ౧౧ మఖ ౩ శు ౨౯ పెరియాళ్వారు తిరునక్షత్రం భు ౩-౨౯ చ౯
౭	౧	౨౩	బు	శు॥ ఏ ౯-౧౯ విశా ౧౦-౧౪ సాధ్యం ౪-౫౬ భద్ర ౯-౧౯ దివి ౨౧-౨ పున ౩ బు ౪౫ శయనైకాదశీ గోపద్మవ్రతారంభః సిద్ధతిథిః భు ౩-౩౮ చ౧౦
౮	౨	౨౪		శ॥ ద్వా ౧౩-౩ అనూ ౧౬-౨౫ శుభ ౫౫ బా ౧౩-౩ దివి ౩౧-౩౧ వాసుదేవద్వాదశీ శాకవ్రతారంభః అనూ-పంచ-రాహు వేదః శనిత్రయోదశీ భు ౩-౪౮ చ౧౧
౯	మహర్రం ౩	౨౫	ర	ఆ॥ త్రయో ౧౯-౨౨ జ్యే ౨౨-౨౯ శుభం ౭-౨౩ తైతు ౧౯ విషఘటికాభావః అహః ౩౨-౨౪ పున ౪ రవిః ౭-౪౩ చతుర్దశీతిథిః పాతాభావః ఆశ్వ శు ౩ పునర్కటకే బు ౩ శివశయనం భు ౩-౫౮ చ౧౨
౧౦	౪	౨౬	బుశు	సో॥ చతు ౨౩-౧౭ మూల ౨౭-౫ బ్రహ్మ ౯-౪ వణి ౨౩-౧౨ దివి ౪-౪ రా, ౪౨-౫ శూన్యతిథిః పుష్యబహుళ పవిత్రారోపణం మూ=రవివేదః శ్రీకాంచంద్రదర్శనం భు ౪-౭ చ౧౩
౧౧	౫	౨౭		○ మం॥ పూ ౨౯ పూర్వా ౩౫-౧౪ ఐంద్రం ౧౧-౩ బవ ౨౯ పూర్ణిమాతిథిః వ్యాసపూజా యతీనాం క్షౌరకాలః భు ౪-౧౭ చ౧౪ (భు ౪-౨౬ చ౧౫
౧౨	౬	౨౮	రబు	బు॥ ప్ర ౩-౨౬ ఉషా ౪౦-౫౦ వైధృతి ౧౧-౫౦ బాలు ౨౩ క్షేమః ౧-౩ తిత్తిప్ర ౨౩ రా, ౪౯-౨౪ అహః ౩౨-౨ పున ౩ రవిః ౫౭-౪౨ పుష్య ౨ బు ౩౫ లతాదిస్థాపనం
౧౩	౭	౨౯	శు	గు॥ ద్వి ౩౫-౪౦ శ్ర ౪౫-౫ విష్కం ౧౦-౨ తైతుల ౪ రా, ౨౪-౩ పూ=ఫ గురు ౫ కచతుర్మాస్యాద్వితీయా నూతనవస్త్రధారణం భు ౪-౩౭ చ౧౬
౧౪	౮	౩౦	కుబు	శు॥ తృ ౩౭-౦ ధని ౪౯ ప్రీతి ౯-౩౯ వణి ౨ క్షేమః ౦-౩౯ త్యాజ్యప్ర పుష్య ౩ బు అపశీతముఖః ౨౩-౭ లతాదిస్థాపనం భు ౪-౪౭ చ౧౭
౧౫	౯	౩౧	బు	శ॥ చ ౩౮-౪౬ శత ౫౧-౫౫ ఆయు ౧౦-౫ బవ ౨౩ దివి ౧-౨ పుష్య ౪ బు ౫౫ శతకేతువేదః సిద్ధితిథిః భు ౪-౫౬ చ౧౮
౧౬	౧౦	౧	రబు	ఆ॥ పం ౩౯-౨౧ పూ=భా ౫౩-౧ సౌభాగ్య ౯-౪ కౌ ౩౯ దివి ౧-౨౦ అహః ౩౨-౨౦ పునర్కటకే రవిః ౨౯-౩౭ పశ్చాదుదయః బు ౩ దక్షిణాయనపుణ్యకాలః సూర్యోదయాది నవఘటికాంతం శ్రీజయతీర్థానాం పుణ్యదినం భు ౫-౬ చ౧౯
౧౭	౧౧	ఆడి ౨	బుశు	సో॥ ష ౩౬-౪౪ ఉ=భా ౫౨-౫౪ శోభ ౭-౪౭ గర ౭-౪౦ దివి ౧౭-౧ ఆశ్లే బు ౪ పూ=ఫ గురు ౩౬ వృశ్చికే దర్శః భు ౫-౧౬ చ౨౦
౧౮	౧౨	౩		మం॥ స ౩౩-౫౭ రేవ ౫౧-౬ అతి ౧-౩ సుక ౫౫ భద్ర ౫-౯ దివి ౨౨-౨ సన్నల్లి సంస్థాపనయోగ్యతిథిః భు ౫-౨౬ చ౨౧
౧౯	౧౩	౪	శుబు	బు॥ అ ౩౦-౧౩ అశ్వ ౪౯ ధృతి ౫౦-౨ బాలు ౧-౪ కౌ ౨౭-౫౯ దివి ౭-౪ అశ్వ ౪ కుజ ఆశ్లే బు ౪ రుద్రసావర్ణిక మన్వాదిః మృత్యుయోగః భు ౫-౩౬ చ౨౨
౨౦	౧౪	౫	ర-రాకే	గు॥ న ౨౫-౩౫ భర ౪౪-౪౩ శూల ౩-౪ గర ౨౫-౩౫ దివి ౧-౨౯ అహః ౩౨-౧౮ పుష్య ౩౦ నవమీతిథిః అశ్వ ర రాహుః స్వాతి ౨ కేతుః ౧౦ భు ౫-౪౬ చ౨౩
౨౧	౧౫	౬	బుశు	శు॥ ద ౨౦-౧౫ కృత్తి ౩-౧౧ గండ ౩౬-౪౪ భద్ర ౨౦-౧౧ దివి ౧౪-౭ తిథిద్వయం పాతాభావః ఆశ్లే ౩ బు ౩౪ పూ=ఫ ౩ శుక్ర ౧౦ లిల్లీ సంస్థాపనయోగ్యతిథిః భు ౫-౫౬ చ౨౪
౨౨	౧౬	౭		శ॥ ఏ ౧౪-౩౦ రో ౩౯-౧౪ వృద్ధి ౯-౧౦ బా ౧౪ దివి ౨౦-౩౩ రా, ౯ ద్వాదశీతిథిః అమృతసిద్ధియోగః సర్వేషామేకాదశీ భు ౬-౫ చ౨౫
౨౩	౧౭	౮	రబు	ఆ॥ ద్వా ౮-౨౧ మృ ౩౫-౪౯ ధృవ ౦౭-౪ తైతుల ౮ రా, ౪౨-౨ అహః ౩౨-౧౮ పుష్య ౨ రవిః ౩౦-౫౭ ఆశ్లేష బు ౨౭ దగ్ధయోగః భు ౬-౧౯ చ౨౬
౨౪	౧౮	౯	శు	సో॥ త్రి ౨-౧౫ ఆర్ద్ర ౩౦-౫౩ వ్యాఘ్ర ౪-౨౪ భద్ర ౨-౧౬ రా, ౯౬-౨౯ భర ౧౩ మాసశివరాత్రిః భు ౬-౨౫ చ౨౭
౨౫	౧౯	౧౦	రబుశు	● మం॥ ౫౦-౧౭ పున ౨౬-౫౭ హర్ష ౬-౩౩ వజ్రం ౫౧-౩ చతుష్పాత్ ౨౩-౧౩ రా, ౧౩-౩ అహః ౩౨-౧౬ సింహాయనగతో రవిః ౪౬-౫ అమఘ సింహే బు ౨ పూ=ఫ శు ౭ శ్రీసత్యాధిశతీర్థానాం పుణ్యదినం కర్కటకవర్గ్యోపాకర్మ భు ౭-౩ చ౨౯

శు	శరా		రబు
	శు౩గు-సిం-శు శురామం-మే-శు శు౧౩ఆ-క-బు బ౩౦మం-సిం-బు		
			శు
		గుకే	

గ్రంథాలయం 23

౨౬	౧౦	౧౧		శు॥ బు॥ ప్రథమ-౪౭పుష్య౨౩-౨౩సిద్ధి౫౬-౧౬కింస్తుఘ్నం౧౮-౩౬రా విం౧-౧౪థుం౧-౪౦చ౨౬
౨౭	౧౧	౧౨	రబు	గు॥ ద్వి౪౧-౧౮ఆశ్లే౦-౫౬వ్యతీ౫-౪౬బాల౨-౩౬రా,వి౭-౧౧అహః౩౨-౧౨పునర్వసునక్షత్ర శేషము: చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః థు౧-౫౧చ౩౦
౨౮	౧౨	౧౩	శ	శు॥ తృ౩౬-౩౦మఖ౨౭-౧౫వరీ౭౦-౩౦తైతి-౨౧రా,వి౫-౪౪వృశ్చికః౩౪౦ధిమెయ గః థు౨-౧౬చ౧
౨౯	౧౩	౧౪	బు	శ॥ చ౩౩-౪౩పూ,ఫ౧౮-౪౪పరి౩౬-౬వణ౫-౧౮రా,వి౩-౬౪థ౨౬౧౪వమఖ౩బ౫౬పూ,ఫ-రాత్రౌ శేషః చూట్లుకుడు తన్నారాయణ తిరుపతిక్షేత్రం థు౨-౧౨చ౨
౩౦	౧౪	౧౫	రగుశు	ఆ॥ పం౩౨-౦౬-ఫ౧౬-౪౪శివం౩౧-౫౬బవ౨-౪౫రా,వి౬-౪అహః౩౨-౬పుష్యార్కవిః౩౧-౨౨స్వాతిబుధ,గుర్వారవిజయ నాగపంచమి కెచద్దరుడపంచమి తృ వ్యతేథు౨-౨౩చ౩
౩౧	౧౫	౧౬		సో॥ ష౩౧-౩౫హ స్త౧౮-౫౫సిద్ధం౨౯-౫౪కౌ౧-౪౧రా,వి౬-౩౯సూర్యషష్ఠీ థు౨-౩౩చ౪
౧	౧౬	౧౭	బు	మం॥ స౩౨-౨౬చిత్ర౨౧-౧౪సాధ్య౨౮-౧౬గ౪౧-౫౧రా,వి౩-౩వఖరబు౯౨శ్రీ త్వవరకేదార్నాం పృథ్వ్యాదిన థు౨-౪౩చ౫
౨	౧౭	౧౮		బు॥ అ౩౪-౩౦స్వా౨౩-౪౫శుభ౨౬-౨౪భద్ర౩-౨౦రా,వి౬-౫౬బుధాష్టమీ థు౨-౫౩చ౬ (శుక్రోదయః థు౩-౩౬౬
౩	౧౮	౧౯	రశుబు	గు॥ న౩౮-౪౨విశా౨౭-౩౩శుభం౨౬-౬బా౬-౦రా,వి౮-౩౧అహః౩౧-౫౭ఆశ్లేషరవిః౧-౧౨పాత భావః థు౩ శు౫౬౬ శు ,ఘ౦బుర౯ఉ=ఫ౦౮న్యాయాం౯ శుక్ర౨ప్ప
౪	౧౯	౨౦	శు	శు॥ ద౪౧-౫౨అనూ౩౩-౫౮బ్రం౨౮-౧౩తైతి-౪౩రా,వి౧౮-౩౧దధివ్రతారంభః వరలక్ష్మీవ్రతంఅనూ=నస్త=రవివేధః లకాదిస్థాపనం థు౩-౧౪చ౭
౫	౨౦	౨౧	బు	శ॥ ఏ౪౬-౪౨జ్యే౪౧-౧౬మాహేంద్రం౨౯-౩౫వణి౧౪-౧౮౮ఘటికా భావః పూ౨బు౩౩వృశ్చిక భేదః థు౩-౨౫చ౮
౬	౨౧	౨౨	ర	ఆ॥ ద్వా౫౧-౪౯మూల౬-౨౦వైధృ౩౦-౧౩బవ౯-౧౬వి౧౦-౦అహః౩౧-౫౪ఆశ్లే౨౪౬౩౦-౪౭దామోదరద్వాదశీ అమృతాదియోగః థు౩-౩౬చ౧౦
౭	౨౨	౨౩		సో॥ త్ర౫౬-౪౬పూ,షా౫౩-౧౬విష్క౩౧-౪౯కౌ౨౪-౧౬వి౧-౪౯ఉత్పాతయోగః థు౩-౪౮చ౧౧
౮	౨౩	౨౪		మం॥ చతు౬౦-౧౧ఉ,షా౫౯-౧౨ప్రీతి౩౩-౪౭౨౭-౫౫దికి౧౫-౧౫రా హజయంతి త్రిదినస్పృక్ థు౩-౫౭చ౧౨
౯	౩	౨౫	శుబు	బు॥ చతు౦-౫౭శ్ర౬౦-౧౧ఆయు౩౩-౪౩వణి౦ ౫౭౨౭౧౦-౨భ౪శు౪౧పూ౩బు౧౬ హయగ్రీవోత్పత్తిః ఆశ్వలాయనాపస్తంబోపాకర్మ॥
				శ్లో॥ శ్రావణశ్రవణంసర్వసంగవస్పృ గ్జ్యగాధ వేత్ తద్దౌదయికం గ్రాహ్యంనాన్యదౌదయికంస్మృతమితి॥ పరదివె సంగవ వ్యాప్త్యభావాత్ థు౪-౧౦చ౧౩ విఘునపాళ్వారుతినక్షత్రం
౧౦	౪	౨౬	రశు	○ గు॥ ౪-౨౦శ్ర౩-౫౫సౌభా౩౩-౩౫బవ౪-౨౦దికి౧౪-౩౫అహః౩౧-౪౬ఆశ్లే౩౪౬౦౬ఉ=ఫ౩శు౮లతాస్థాపనం థు౪-౨౦ (చ౧౪
౧౧	౫	౨౭		బ"శు॥ ప్ర౬-౫౫ధని౮-౫౩శో౩౨-౪౯శు౬-౩౫దికి౨౬-౩౯చాతుర్మాస్యద్వితీయా ఆశు నశయనవ్రతంథ=పంచ=రవివేధః ఆన ధ్యాయనవతస్తయః థు౪-౩౦చ౧౫ (చ౧౬
౧౨	౬	౨౮	బు	శ॥ ద్వి౮-౩౬శత౧౦-౩౧అతి౩౦-౨౪గర౮-౩౬దివి౧౬-౫౫పూ,ఫ౪బు౫౯ శతశేతువేధః శిరాఘుకెంద్రదితీరానష్ణ్యాదిసంథు౪-౪౦
౧౩	౭	౨౯	ర	ఆ॥ తృ౮-౨౧పూ=ఖా౧౧-౫౫సుక౨౮-౧౬భద్ర౮-౨౧రా వి౪-౨౨అహః౩౧-౪౦ఆశ్లేష౪౬౬౬-౬వృశ్చిక భేదః థు౪-౫౧చ౧౮
౧౪	౮	౩౦		సో॥ చ౫-౫౧ఉ=భా౧౨-౧౦ధృతి౨౩-౧౩బా౫-౫౧రా వి౧౦-౨వృతాశ్యాంభః థు౫-౨చ౧౭ చ౧౯
౧౫	౯	౩౧	శు	మం॥ పం౩-౧౪ఉ,పరి౫౬-౩౯శవ౧౧-౧౫శూల౧౭-౧౪తైతి-౧౪గర౨౭-౨౦రా వి౨౭-౨కృష్ణ౨౭దగ్ధయోగః ఆవమా హా థు౫-౧౩ః
౧౬	౧౦	౩౨	శబు	బు॥ ష౫౫-౧౬అశ్వి-౨౧గండ౨-౨౯భద్ర౨౮-౨౪శేషః౩-౨౨తా స్త్ర౫-౫౨రా వి౧-౪౦అహః౩౧-౩౬మఖ౧సింహే రవిః౫౬౮-౪౯ తాభావః ఉ=ఫ౧౨౪ మృత్యుయోగః థు౫-౨౫చ౨౦
౧౭	౧౧	౧		గు॥ అ౪౯-౫౫భర ౬-౩౭వృ౬-౪వృవం౫౩-౭బా౨౨-౩౧రా వి౩-౨౪స్మార్తానాం శ్రీకృష్ణజన్మాష్టమీ మహారిపదశుభ్యకాలః౦౨౧తకృతయు రో=రవివేధః థు౫-౧౭
౧౮	౧౨	౨		శు॥ నవ౪-౭క్ర౩-౧౪రో౫౬-౧౫వ్యా౫౧-౪౬తైతి౮-౧రా,౯-౧౨భులీనస్థాపనయోగకృతిః థు౦-౧౨చ౨౨
౧౯	౧౩	౩		శ॥ ద౩౭-౩౬వ్య౫౫-౧౫హర్షణ౪౪-౬వణి౧౧-౮దిని౨-౩౦సూతకనష్టశ్రీధారణం థు౦-౨౨చ౨౩
౨౦	౧౪	౪	రబు	ఆ॥ ఏ౩౧-౫౪ఆర్ద్రా౫౧-౦వజ్ర౩౬-౨౨వర-౫౯బా౨౬-౫౫దిని౧౪-౪౫అహః౩౧-౪౬పుష౨౬౦౬ఉత,ఫ౬నాస్థాయాం రభర౨ సిద్ధతిథిః థు౦-౩౨చ౨౪
౨౧	౧౫	౫	శు	సో॥ ద్వా౨౫-౪౯పున౬-౫౮సిద్ధి౨౮-౪౪తైతి౨౫-౪౮దిని౧౭-౫౫పావంశే శిక్షః కృష్ణపక్ష శరధ్భిథిః వృషభ భేదః థు౦-౪౩చ౨౫
౨౨	౧౬	౬		మం॥ త్ర౧౦-౦పుష్య౪౩-౨౨వ్య౧౧-౨౦వణి౨౫-౫౫దిక్షయః అగస్త్యోదయం౫౯-౫౫కృష్ణాంగారకచతుర్దశీ ఆనధ్యయనవతస్తయః థు౦-౫౩చ౨౬
౨౩	౧౭	౭	ర	బు॥ చతు౧౪-౪౪ఆశ్లేషం౧౨౯౬-౬శ౧౫౧౪-౪౪దిని౩-౪౦అహః౩౧-౨౦మఖ౩రవిః౫౪-౦ఆమాతిథిఃఆప్నాపావణకముస్వయంభుం౧-౩చ౨౮
౨౪	౧౮	౮	శు	గు॥ ౧౦-౨౦మఖ౩౮-౪౬పరి౭-౫౮నాగవం౧౧-౨౧వి౫-౫౫రా,వి౬-౧౫కుక్రవరారంభః౫౦శ్రావణమానవ్రతం సిద్ధతిథిః సింహేద్వితీ గ్రహావూలః థు౧-౧౬చ౨౯

	శ కురా		
	శుక్రగు-క-శు బ౧౧-ఆ క-బు బ౧౨సో-వృ-శు		ర
			బు
		కు.కే	శు

నమోదు సంఖ్య

అమృతాంజనము. “ మేము మామిత్రులు” అనేకపర్యాయములు కొని విశేషలాభమును పొందియున్నాము. నొప్పులను బాపుటయందు నిరుపమాన

విరోధికృత్ నామసంవత్సర భాద్రపదమాస తిథివారాదయః కల్యాదిగతాబ్దాః ౫౦౧౨ శాలివాహనశకాబ్దాః ౧౮౩౩ ఫసలీ ౧౩౨౦

౨౫	౧౯	౯		శు॥ ప్రతి-౧౨పూ॥ఫ౩౬-౧౭శివం౨-౯సిద్ధం౫౪-౪౭బవ౬-౧౨ శేష౧-౨౮త్యాజ్య ప్రర-౧౦రా॥వి౨-౫౬ అమృతాదియోగః చంద్రోదయః॥ త్రిశృంగోన్నతిః ఘు౧-౨౫
౨౬	౨౦	౧౦	ర	శ॥ ద్వి౩-౨౩ఉ॥=ఫ౩౫-౫౪ సాధ్యం౫౨-౫౫శౌ౩-౨౩రా,వి౨౫-౫౮అహః౩౧-౧౪కన్యాయనగతోరవిః౪౭-౬ తామసమన్వాదిః షోడశోమాగ్రవ్రతం బలరామజయంతి
౨౭	౨౧	౧౧	రశుబు	ఆ॥ తృ౧-౪౧హస్త౩౬-౩౦శుభం౫౦-౪౯౫౪౧-౪౧ శేషః౧-౧౨త్యాజ్య ప్రర-౩రా,వి౨౬-౯ముఖరరవిః౨౧-౩౧కృ౩కు౫౯ ఉత్పాదయోగః ఘు౧-౩౫రంజాక చ౧ బుధవక్రారంభః ౩రవినాయకచతుర్థీ సామవేదినా ముపాకర్మ అమృతసిద్ధయోగః ఘు౧-౪౫చ౨
౨౮	౨౨	౧౨		సో॥ చ౧-౧౩చిత్త౩౭-౩౭శుర౮-౪౨భద్ర౧-౧౩రా,వి౨౨-౧౫మహావైధృతిప్రవేశః౩౯-౨౮నిర్గమః౪౯-౨౯గ్రహాజనని యోగః ఘు౧-౫౫చ౩
౨౯	౨౩	౧౩	గు	మం॥ పం౨-౨స్వాతి౧-౫౩బ్రహ్మ౬-౩౭బా౨-౨రా,వి౨౫-౪౭స్వాతిగు౩౪ పాపహరగౌరీవ్రతం సూర్యషష్ఠిదగ్ధయోగః ఘు౨-౬చ౪
౩౦	౨౪	౧౪	ర	బు॥ షష్-౯విశాఖ౬-౧౫మాహేంద్ర౪౬-౨౮తైత౪-౯ శేషః౧-౧౫త్యాజ్య ప్రర-౧౮రా,వి౨౬-౫అహః౩౧-౬పూ॥ఫ౧౪రవిః౪౭-౪౨వృత్తిభేదః ఘు౨-౧౬చ౫
౩౧	౨౫	౧౫		గు॥ స౮-౨౩అనూ౫౧-౩౯వైధృ౪౬-౧౮వణ౮-౨౩ శేషః౧-౩౧త్యాజ్య ప్రర-౨౨ముక్తాభరణసప్తమీ ఆనందయోగః లతాదిస్థాపనం ఘు౨-౨౮చ౬
౧	౨౬	౧౬	శ	శు॥ అ౧౧-౩౪జ్యే౫౮-౫౦విష్కం౪౭-౧౮బవ౧౧-౩౪దివి౮-౫౪శనివక్రారంభః౩౪దూర్వాష్టమి జ్యేష్ఠాష్టమిదగ్ధయోగః గ్రహాజన్మయోగః ఘు౨-౩౭చ౮
౨	౨౭	౧౭	కుశ	శ॥ న౧౬-౨౪మూ౬౦-౧౧ప్రీతి౪౯-౪౯కౌ౧౬-౨౪దివి౨౭-౫౬దశమీతిథిః కృ౪కు౫౨శనివక్రారంభః౪౯వం౧ నవమీదగ్ధయోగః ఘు౨-౪౯చ౭
౩	౨౮	౧౮	రబు	ఆ॥ ద౨౧-౨౮పూ॥ష౨-౧ఆయుష్మ౧-౨౦గర౨౧-౨౮శేషః౪-౧౭త్యాజ్య ప్రర-౨౬రా,వి౦-౨అహః౩౦-౫౬పూ॥ఫ౨రవిః౧౫-౨౫కూన్యతిథిః పశ్చాదస్తంబు౩౪ఉ॥ఫ౧ వక్రీసింహే౫౫అమృతాదియోగః శ్రీనత్యేష్ఠ కామతిర్థానాం పుణ్యదినంఘు౩-౦చ౯
౪	౨౯	౧౯	శు	సో॥ ఏ౨౬-౨౯పూ॥షా౧౧-౫౨సౌభా౫౨-౪ భద్ర౨౬-౨౯రా,వి౧-౫౭ఏకాదశీతిథిః శు॥ఫ౨వక్రీశు౩౫ బార్హస్పత్యమానాబ్దప్రవేశః ఘు౩-౧౧చ౧౦
౫	౩౦	౨౦		మం॥ ద్వా౩౦-౫౬ఉ॥=షా౧౬-౫౨శో౫౩-౩బా౩౦-౫౬దివి౮-౪౩ధుల్లీసంస్థాపనయోగ్యతిథిః ఘు౩-౨౨చ౧౧
౬	౧	౨౧	రబు	బు॥ త్ర౩౪-౨౩శ్ర౨౨-౦అతి౫౩-౨౯కౌ౨-౪౪రా,వి౧-౫౭అహః౩౦-౫౨పూ॥ఫ౩రవిః౪౧-౫౦పూ॥ఫరవక్రీబు౨౩వృత్యారంభః ఘు౩-౩౪చ౧౨
౭	౨	౨౨		గు॥ చతు౩౬-౪౮ధని౨౬-౧౧సుక౫౨-౩౫౫-౩౫రా,వి౧౪-౧౮అనంతవ్రతం ఘు౩-౪౫చ౧౩
౮	౩	౨౩		○ శు॥ ౩౮-౫౯శత౨౯-౧౦ధృతి౫౦-౧౪భద్ర౮-౫౯రా,వి౧౪-౫౩ ఉమామహేశ్వరవ్రతం స్త్రీణాం చంద్రదర్శనం॥ శ్లో॥ సూర్యాస్తమానాత్పరతశ్చతుర్థశీ కలార్ధ మాత్రంస్పృశతే యదిస్యాత్ తత్పూర్ణచంద్రం నవిలోకయిత్వాపరేహ్ని కుర్యాద్విజరాజదర్శనమితిఘు౩-౫౬చ౧౪
౯	౪	౨౪	రశు	శ॥ ప్రతి౩౮-౫౦పూ॥భా౩౦-౫౨శూల౪౮-౪౩బాల౦-రా,వి౪౪-౨౩మహాలయపక్షారంభః ఆనందయోగః ఘు౪-౫చ౧౫
౧౦	౫	౨౫	శు	ఆ॥ ద్వి౩౬-౨౬ఉ॥=భా౩౧-౧౯గండ౪౩-౪౮తైతి౧-౧౩ విషఘటికాభావః౩౦-౪౦పూ॥ఫరవిః౮-౪౬పశ్చాదస్తంశు౨౪న్యత్యారంభః ఘు౪-౧౫చ౧౬ (వ్రతంఘు౪-౨౪చ౧౭)
౧౧	౬	౨౬		సో॥ తృ౩౩-౫౯రేవ౩౦-౩౯వృ౩౭-౫౩వణి౫-౧౫దివి౦-౫౯మహావ్యతీపాతప్రవేశః౭-౫౮నిర్గమః౯-౫౩రోగకుంభబృహత్యమా
౧౨	౭	౨౭		మం॥ చ౩౦-౧౮అశ్వ౨౭-౫౫ధృవం౩౩-౨౧బవ౨-౧౪బా౨౭-౩౩దివి౯-౧౨రా,వి౨-౧౩౪అమృతసిద్ధయోగః ఘు౪-౩౫చ౧౯
౧౩	౮	౨౮	రశు	బు॥ పం౨౫-౫౦భర౨౨-౨౭వ్యా౨౭-౨౭తైతు౨౫-౫౦రా,వి౩-౧౫అహః౩౦-౩౧శు॥ఫ౧రవిః౩౩-౧౩ఉ॥ఫ౧సింహే,వ,శు౪౪ భరణిమహాలయః రంధ్రయోగః ఘు౪-౪౬చ౨౦
౧౪	౯	౨౯		గు॥ ష౨౧-౪౪కృ౩-౨హర్ష౨౯-౫౨వణి౨-౪౭విషఘటికాభావః తిథిద్వయందగ్ధయోగ జ్వాలాముఖీ యోగః ఘు౪-౫౮చ౨౧
౧౫	౧౦	౩౦	రబు	శు॥ తి౧౫-౨౨రోహి౧౮-౧౮వజ్ర౧౨-౩౧బవ౧౫-౨దివి౦-౩౨రా,వి౧-౫౬అష్టమీతిథిః మధ్యాష్టమీరుద్రాష్టమీ సూర్యసావర్ణికమన్వాదిః కన్యకరణస్త్రం వైష్ణవానాం శ్రీకృష్ణజయంతిఘు౫-౯చ౨౨ (మమీదుర్గోత్థాపనం క్రోత్థాపనంఘు౫-౧౯చ౨౨)
౧౬	౧౧	౩౧		శ॥ అ౯-౪౯మృ౧౧-౧౨సిద్ధి౪-౫౩వ్యతీ౫౨-౧౭కౌ౯-౪౪రా,వి౪-౨౧అహః౩౦-౨౬ఉ॥ఫ౨న్యాయోరవిః౫౯-౨౧ప్రాగుదయంబు౪వ్యతీపాతమహాలయః అపిగ్న
౧౭	౧౨	౧		ఆ॥ న౨-౫౮ఉపర౫౩-౫౬ఆర్ద్ర౧౧-౯వరి౪౯-౨౪గర౨-౫౮వణి౨౬-౫౪రా,వి-౩౮అవమాహఘు౫-౨౭చ౨౩
౧౮	౧౩	౨		సో॥ ఏ౫౧-౬పున౬-౫౫వరి౪౧-౫౩బవ౪౪-౦దివి౨౫-౨౩స్మార్తానామేకాదశీలతాదిస్థాపనంఘుం-౧౦చ౨౪
౧౯	౧౪	౩	కుశు	మం॥ ద్వా౪౫-౪౯పుష్య౨-౫౦ఆశ్లే౫౬-౫౬శివం౩౪-౫౪కౌ౧౭-౨౭రా,వి౪౩-౫౩౪౪౩౬పూ॥ఫర వక్రీశు౩౦యతీనాం మహాలయః ఆనందయోగః వైష్ణవానా మేకాదశీ॥ శ్లో॥ నవమీశేషసంయుక్తాదశమీ సకలాయదిద్వాదశ్యా ముపవాసంతుత్రయోదశ్యాంతు పారణమితిఘుం-౨౦చ౨౫
౨౦	౧౫	౪	రశు	బు॥ త్ర౪౧-౩మఖ౫౮-౭సిద్ధం౨౭-౫౪గర౩-౩౧దివి౨౭-౨౮అహః౩౦-౧౬ఉ॥ఫ౩రవిః౨౩-౧ప్రాగుదయంకుం౩౦ఘుం-౩౦చ౨౬ లయః ఘుం-౪౦
౨౧	౧౬	౫	బుగు	గు॥ చతు౩౮-౨౮పూ॥ఫ౫౫-౫౫సాధ్యం౨౨-౧౬భద్ర౯-౧౭దివి౧౬-౩౪బుధవక్రత్యాగః౧౭విశాఖగుర౮అశ్వ౩రాహు॥స్వాఙ్కేతుః౫విషఘ స్త్రీహతాదీనాం మహా
౨౨	౧౭	౬	రాకే	● శు॥ ౩౪-౪౧ఉ॥=ఫ౫౪-౪౪శుభం౧౮-౦చతుష్పాత్౬౦దివి౧౩-౧౩మహాలయమావాస్యాశ్రీమాధవతీర్థానాంపుణ్యదినంద్విగ్రహావుటః ఘుం-౫౦చ౨౭

సెప్టెంబరు — ఆశ్వీజ — సెప్టెంబరు

	శరా	శు	
	శు౧౦అ-సిం బ-బధః ౭౫బు-సిం-౭ శు		రబు
		కుకె	శు

౨౩	౧౮	౭	రబు	శు॥ శ॥ ప్ర౩౩-౨హ౫౫-౧౬ హస్త౧౦-౨-౩ కింస్తుఘ్న౧౩-౪౫ దివి౧౫-౫౫ అహః౩౦-౧౦ శు=ఫరరవిః౪౭-౯ మహావైధృతిప్రవేశః౧౭-౨౫ సర్గమః౭-౨ పూ=ఫ౩ వక్రీ బుధోదయః దౌహిత్రకృత్యమహాలయః నవరాత్రప్రారంభః కలశస్థాపనం ధు౧-౧౭౯
౨౪	౧౯	౮		ఆ॥ ద్వి౩౨-౩౭ చిత్ర౫౫-౫౩ ప్రీతి... బాలు౨-౪౩ దివి౧౫-౪౬ ప్రీతిద్వితీయా చంద్రోదయః ఉత్తరకృత్యం గోస్తనీ లతాదిస్థాపనం ధు౧-౧౦-౩ (ధు౧-౨ వ్యాప్తి
౨౫	౨౦	౯	రశు	సో॥ తృ౩౩-౨౯ స్వాతి౫-౪౭ మాహేంద్ర౧౦-౪౦ తైతి౨-౫౫ దివి౧౧-౩౩ అహః౩౦-౬ తులా మనగతోరవిః౫౭-౫౧ పూ=ఫ౩ వక్రీ శుక్రః ఉపాంగలలితావ్రతం సువర్ణగౌరీవ్రతం కృత్యారంభః
౨౬	౨౧	౧౦		మం॥ చ౩౫-౩ విశాఖ౬౦-౧౧ వైధృతి౪-౦ వణిజ౪-౭ దివి౧౪-౫౪ ధుల్లీసంస్థాపనయోగ్యతిథిః ధు౧-౪ చ౭ (చ౩
౨౭	౨౨	౧౧	రబు	బు॥ పం౩౯-౫౫ విశాఖ౧౫ విష్కం౪-౪౩ బవ౭-౧౭ దివి౧౫-౭ అహః౩౦-౨ అహస్తగరవిః౧౦-౫౫ పూ=ఫ బుధ్యే బు౩౩ గజగౌరీవ్రతం ఉపాంగలలితావ్రతం ధు౧-౪౩
౨౮	౨౩	౧౨		గు॥ షష్ఠి౩-౧౩ అనూ౨౨-౨౯ ప్రీతి౫-౬ కౌల౧౧-౨౨ దివి౪-౫ ఆనందయోగః దగ్ధయోగః ధు౧-౫౩ చర
౨౯	౨౪	౧౩		శు॥ సప్త౨-౭ జ్యేష్ఠ౫-౨ ఆయు౬-౪ గర౧౫-౪౦ విషఘటికాభావః గ్రహజన్మనియోగః శ్రీసత్యపరాయణతిథిర్నాం పుణ్యదినం ధు౧-౩ చ౫
౩౦	౨౫	౧౪	రబు	శ॥ అ౫౩-౨౪ మూల౨-౫ సౌభాగ్య౩-౨౬ భద్ర౨౦-౪౬ దివి౭-౨౬ రావి౧౯-౩౬ అహః౨౯-౫౪ హస్తారవిః౩౪-౧౩ ఉ ఫం బు౭ సరస్వతీపూజా॥ శ్లో॥ జ్యేష్ఠామిత్రం తథ్యామన్నం ... రోహిణీ జ్యేష్ఠాయుక్తా ... పుణ్యదినం ధు౧-౧౩
౧	౨౬	౧౫	శు	ఆ॥ నవ౫౯-౩౩ పూర్వాషా౨౯-౩౬ శోభ౫-౪౭ బాలు౫-౫౭ రావి౨౦-౩౬ రోహిణీ ౩ కుజశవిమదశమితీ ముఖ౧౬-౫౫ మహానవమి దుర్గాబలి మహానవమిపూజా స్వారోచిషమన్వాదిః
౨	౨౭	౧౬	బు	సో॥ దశ౧-౧౪ ఉత్తరాషా౩౪-౩ అతిగం౧-౩౦ తైతి౩౦-౪ రావి౧౫-౩ ఉఫ విజయదశమి శమీపూజా అపరాజితాపూజా సీమోల్లంఘనం శ్రీవిద్యాదశమీవ్రతం త్రిదినస్పృక్
౩	౨౮	౧౭	ర	మం॥ ఏ౩-౪౪ శ్రవణ౩-౫౭ సుకర్మ౧౧-౭ గర౩-౩౪ రావి౭౦-౫౫ అహః౯-౪౭ మహా౩౪ సరస్వత్యుద్వాసనం రాజ్యాం పట్టాభిషేకః పేదాంతదేశికతిరునక్షత్రం ధు౭-౪౪
౪	౨౯	౧౮	బు	బు॥ ఏ౬-౩౪ ధనిష్ఠ౭-౬ ధృతి౧౧-౭ భద్ర౬-౩౪ విషఘటికాభావః ఉ=ఫ౩ బు౭౫ గోద్వాదశీ గ్రహజన్మనియోగః సర్వేషామేకాదశీ॥ శ్లో॥ విద్ధాధికాద్వాదశీ చబహుశాయదివాధా వేత్ । అవిద్ధాత్రసర్వే ... పారాయణం ధు౨-౫౩ చ౧౦
౫	౩౦	౧౯	గుశు	గు॥ ద్వా౯-౨౪ శతభిష౭-౩౯ శూల౧౦-౨౧ బాల౨-౪౭ దివి౩-౭ అహః౭ గుశు౪ (వక్రి) త్యాగః పద్మనాభద్వాదశీ ధు౩-౫ చ౧౧
౬	౧	౨౦	బు	శు॥ త్రి౧-౧౫ పూర్వాభా౯-౪౧ గండ౯-౪౪ తై౧-౧౫ దివి౪-౧౦ మహావ్యతీపాతప్రవేశః౯-౯ ఉఫ బు౭౪ వృశ్చభేదః ధు౩-౧౫
౭	౨	౨౧	ర	శ॥ చతు౧౧-౩ ఉత్తరా౯-౭౨ వృద్ధి౫-౧౨ వణి౧౦-౧౩ దివి౩-౫౦ అహః౨౯-౩ రవిః౯-౩ నిర్గమః ౧౦ సిద్ధతిథిః కౌముదీపూర్ణిమా చంద్రదర్శనం ధు౩-౨౫ చ౧౩ (చ౭
౮	౩	౨౨	బుశ	○ ఆ॥ ౬-౫ రేవతి౧-౧ ధ్రువ౨-౭ వ్యాఘా౩౪ బవ౯-౫ దివి౨౦-౧ రవిః౧ బు౧౭ భరణి కృత్తి శక్రీశ౩౬ దానాఫలవ్రతారంభః ధు౩-౩౬
౯	౪	౨౩	రబు	సో॥ ప్ర౬-౩౧ అశ్వని౨-౭ హర్ష౨-౫౩ కౌల౩-౧౧ రావి౨-౨ అనఘవ్రతచతుష్టయం ధు౩-౪౬ చ౧౫
౧౦	౫	౨౪	బు	మం॥ ద్వి౨-౫ ఉపరి౫-౫౩ భరణి౫ వజ్ర౪౫-౪౪ గర౨౫-౪ వణి౭౭-౫౬ దివి౧౧-౩౦ అహః౨౯-౩౦ చిత్రగరవిః౪౧-౩౩ హస్త బు౧౩ చంద్రోదయో మహావ్రతం గ్రహజననయోగః అవమాహః ధు౩-౫౭ చ౧౬
౧౧	౬	౨౫		బు॥ చ౫౩-౪౦ కృత్తి౨-౪ సిద్ధి౩౭-౫౧ బవ౨౬-౭ దివి౧౨ వ్రతధుల్లీసంస్థాపనయోగ్యతిథిః ధు౪-౭ చ౧౭
౧౨	౭	౨౬	బు	గు॥ పంచ౨-౧౯ రోహి౧-౨ వ్యతీ౩౧-౩ కౌ౨-౪౭ దివి౨౦-౨౩ రావి౨-౫ అహః౩ బుధ ఉత్పాతయోగః లతాస్థాపనం ధు౪-౧౭ చ౧౯
౧౩	౮	౨౭	బు	శు॥ షష్ఠి౨-౩ మృగ౩౫-౯ వరీ౨౩-౫ గర౧౫-౧ రావి౫-౧౬ రావార బు౫ సిద్ధతిథిః ధు౪-౨౮ చ౨౦
౧౪	౯	౨౮	ర	శ॥ స౩౬-౭ ఆర్ద్రా౩౦-౫ ఉపరిఘ౯-౩ దావి౨౯-౩౦ అహః౨౯-౧ చిత్రరవిః౩-౭ వృశ్చభేదః ధు౪-౩౯ చ౨౧
౧౫	౧౦	౨౯	బు	ఆ॥ అ౩౦-౭ పునర్వసు౬-౬ శివ౧౧-౧ బా౩-౦ కా౨౨-౧ శేషః ౩౫ త్యాజ్య౩-౪౪ రావి౧౬-౧౦ చిత్రగబు౫ అన్వష్టాక శ్రాద్ధం ధు౪-౫౦ చ౨౧
౧౬	౧౧	౩౦		సో॥ నవ౪-౭ పుష్య౨౨-౫ సిద్ధ౦-౩౯ సాధ్య౫-౩౫ తైతి౨-౭ రావి౩-౫ నవమీతిథిః నూతనవసనధారణము ధు౫-౧ చ౨౨ (గవిషవస్పృశ్యకాలః౯-౫౯
౧౭	౧౨	౧	రశుబు	మం॥ దశ౩౯-౩౯ ఆశ్లే౯-౩౦ శుభ౨౨-౭ భద్ర౯-౯ దివి౧౯-౫౫ అహః౨౯ చిత్ర౩ తులా యామగరవిః౨౪-౧౧ ఆనందయోగః తిథిద్వయం తులాసంక్రాంతిః ౨౪ చిత్రబు
౧౮	౧౩	౨	శు	బు॥ ఏ౧౪-౩౬ మఖ౧౧-౨౫ శుక్ల౧౦ దావి౩౫-౩ రావి౯-౫ మహావైధృతిప్రవేశః౫౫-౨౬ ద్వాదశీతిథిః పూ=ఫర బు ధ్రువ శు౨ ధు౬-౫ చ౨౪
౧౯	౧౪	౩	బు	గు॥ ద్వా౧-౫౫ పూర్వ౧౨-౫ బ్రహ్మ౩౪-౫౭ తైతి౧-౬ రావి౩-౯ నిర్గమః౫-౫ చిత్ర౩ తులాయాం బుధోదయః వృశ్చభేదః ధు౦-౧౬ చ౨౫
౨౦	౧౫	౪	ర	శు॥ త్రయో౧౩ ఉత్తర౩-౫౬ ఐంద్ర౧-౯ వణి౨-౧౩ రావి౫-౫౬ అహః౨౯-౬ చిత్రరవిః౩౪-౫ నరకచతుర్దశీస్నానం చంద్రోదయకాలే తత్రాభ్యంగం ధు౦-౨౬
౨౧	౧౬	౫	బు	శ॥ చతు౧౫-౪౦ హస్త౨-౪ వైధృతి౭-౪౦ శకుని౧౫-౪౦ రావి౫-౪౪ చిత్ర బు౭౪ దర్శతిథిః దీపావళిః ధనలక్ష్మీపూజా వహ్నిపూజా ... సంవత్సరాదిః వృశ్చభేదః ధు౦-౩౬ చ౨౭ (వ్యాఘాతఘటికాః౫-౫౩ మహాలయఘటికాః౭-౫ తులాయామపంచగ్రహయుతిః ధు౦-౪౬ చ౨౮
౨౨	౧౭	౬	శు	● ఆ॥ ౭-౧౨ చిత్ర౧-౫౫ విష్కం౧-౫ నాగవం౬-౧౨ రావి౧-౧౫ విశాఖ౩ గుహ ౫ కేదారవ్రతం స్వాతిభంగ స్నానం సూర్యగ్రహణం పాదగ్రాసః స్పర్శఘటికా౩-౫౯

శరా	శు
శు౧౦ సో-క-బ	
బ౧౨ గు-తు-బ	శు
	శుకే	రబు

అమృతాంజనము డిపో:— వారి ఔషధములను ఆంధ్రదేశమున వాడనివారు లేరు. గొప్ప డాక్టరులు, వైద్యశాలవారు మామందులను వాడుచున్నారు.

చిరునామా:— అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి, వెల ౦ ౮ ౦.

25

౨౩	౧౮	౭	ర	శు॥సో॥ ప్రతి-౧౯ స్వా౧౪-౧౩ ప్రీతి౨౧-౪౦ బవ౭-౧౯ రావి౪-౯ స్వా౧బు౪౬ యమద్వితీయా యమపూజా అనధ్యయనచతుష్టయం చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు ౦-౫౮ చ౨౯
౨౪	౧౯	౮	ర	మం॥ ద్వి౯-౩౬ విశా౨౧-౭ ఆయు౨౦-౫౧ కౌ౯-౩౬ రావి౩-౫౬ అహః౨౮-౫౬ స్వా౧౪౫-౨౦ ధాత్రవస్త్రధారణం భు౧-౯ జిలకాజీ చ౧ (ప౨
౨౫	౨౦	౯	బుశు	బు॥ తృ౧౩-౦ అనూ౨౭-౨ సౌభా౨౦-౫౪ గర౧౩-౦ రావి౧౩-౨ స్వా౨బు౪౭ ఉ=ఘ౧ఘ౨౯ త్రిలోచనగౌరీవ్రతం అమృతసిద్ధయోగః సిద్ధయోగః నృత్యారంభః భు౧-౨౦
౨౬	౨౧	౧౦	ర	గు॥ చ౧౭-౨౩ జ్యే౩౫-౫౭ శో౨౧-౩౪ భద్ర౧౭-౨౩ విషఘటికా వః అహః౨౮-౫౨ వృశ్చికాయనగతో రవిః౧౪-౩౧ నాగచతుర్థీ భు౧-౩౦ చ౩
౨౭	౨౨	౧౧	రబు	శు॥ ప౨౨-౧౯ మూ౩౯-౧౪ అతి౨౨-౫౦ బాలు౨౨-౧౯ రావి౫-౫౯ స్వా౪ అ౭ః౨౫-౧౩ శూన్యతిథిః స్వా౩బు౪ మనవాళమహామునుల తిరునక్షత్రం భు౧-౪౦ చ౪
౨౮	౨౩	౧౨		శ॥ ష౨౭-౪౩ పూషా౪౫-౪౯ సుక౨౪-౬ తై౨౭-౪౩ దీక్ష౫-౫౨ సేనమఃయాళ్వారు తిరునక్షత్రం భు౧-౫౦ చ౫
౨౯	౨౪	౧౩	బు	ఆ॥ స౩౨-౪౩ ఉ=షా౫౨-౧౯ ధృతి౨౫-౩౪ గర౦-౨౧ దివి౭-౫౫ స్వా౪బు౪౯ కోటిసోమవారంవ్రతం గ్రహజన్మనియోగః భు౨-౧౬ భు౨-౧౬ చ౭
౩౦	౨౫	౧౪	రశు	సో॥ అ౩౭-౩౦ శ్ర౫౭-౫౧ శూ౨౬-౫౯ భద్ర౪-౧౬ దివి౩-౫ అహః౨౮-౪౬ స్వా౩రవిః౪౪-౫౪ ఉ=ఘ౨౯ గోష్టమీ అమృతాదియోగః పూహైయాళ్వారు తిరునక్షత్రం
౩౧	౨౬	౧౫	బు	మం॥ న౪౧-౩౮ ధని౬౦-౧౧ గండ౨౬-౪౩ బాలు౯-౦ దివి౮-౩౪ విశా౧బు౫౦ కృత్తయా గాదిః ఉత్పాతయోగః భు౨-౨౮చ౮ వరతీర్థానాం పుణ్యదినం భు౨-౩౩చ౯
౧	౨౭	౧౬		బు॥ ద౪౩-౪ శతభిష౨-౧౬ వృద్ధి౨౬-౭ తైతు౧౨-౪౧ దివి౭౧-౨౦ మహావ్యతీపాతప్రవేశః౨౫-౪౮ నిర్గమః౩౮-౪౬ ఆరోగ్యలక్ష్మీవ్రతం పూతత్తాళ్వారు తిరునక్షత్రం శ్రీసత్య
౨	౨౮	౧౭		గు॥ ఏ౪౫-౨శత౫-౪ ధృవం౨౪-౩౭ వణ౧౪-౨౫ దివి౨౨-౧౬ భోధనైకాదశీ వ్రతం=కేతు వేధః ఏకాదశీ గురువారవ్రతం పేయాళ్వారు తిరునక్షత్రం శ్రీవేదనిధి తీర్థానాం పుణ్యదినం ప్రీతికాపుర్యాంకుంతీమాధవస్వామి నాముడుపోత్సవః భు౨-౪౩చ౧౦ దశిస్వాయంభువమన్వాదిః భు౨ ౫౩చ౧౧
౩	౨౯	౧౮	రశుబుశు	శు॥ ద్వా౪౫-౩పూ=భా౯-౫వ్యాఘా ౨౨-౩౦బవ౧౫-౪రావి౩-౩౭ అహః౨౮-౩౮స్వా౪రవిః౪-౫ రోహిణీ౭ విశా౨బు౭ ఉ=ఘ౩౪౯ యో గీతాపారాయణద్వాదశీ చిలుకుద్వా
౪	౧	౧౯	శు	శ॥ త్ర౪౩-౪౭ ఉ=భా౯-౪ హర్షణ౧౮-౩౦ కౌ౧౪-౨౫ రావి౧౦-౨౬ పశ్చాద స్తంగురుశని త్రయోదశః భు౩-౩చ౧౨
౫	౨	౨౦	బు	ఆ॥ చతుర౧-౨౧ రేవతి౮-౫౭నవజ్ర౧౪-౪౩౫౧౨-౩౪ రావి౪౯-౨౪ విశా౩బు౫ వైకుంఠచతుర్దశీ తులసీవ్రతో ద్యాపనం భు౩-౧౪చ౧౩
౬	౩	౨౧	రశు	○సో॥ ౩౭-౪౭ అశ్వ౭-౪౧ సిద్ధి౯-౪౭ భద్ర౯-౩౭ శేమః౧-౫౧ త్యాజ౩-౫౩ రావి౨-౧౯ అహః౨౮-౩౨ విశా౧రవిః౨౨-౫౭ అశా౪ వృశ్చికేగురః కేశబంధనగౌరీవ్రతం జ్వాలాతోరణం ధాత్రీపూజా భీమనదీపుష్కరప్రవేశః భు౩-౨౪చ౧౪
౭	౪	౨౨	బు	బు॥మం॥ప్ర౩౩-౩౧ భ౫-౩౦ వ్యతీ౨-౩౭ వరీ౫౩-౧౯ బాలు౫-౪౩ రావి౫-౨౪ విశా౪ వృశ్చికేబు౩ గ్రహజన్మనియోగః భు౩-౩౫చ౧౫
౮	౫	౨౩	శు	బు॥ ద్వి౨౭-౪౧ కృ౨-౩౨ రో౫౬-౩౫ పరి౪౭-౪౨ తై౧-౧౪ ర౨౭-౪౦ రావి౧౧-౪౭ ద్వితీయాక్షిధిః ఉపరాగమంటపాలు నృత్యారంభః స్వాద్వితీయా అమృతాదియోగః భు౩-౪౬చ౧౬ (యోగః నృత్యారంభః భు౩-౫౭చ౧౭
౯	౬	౨౪	రబు	గు॥ తృ౨౨-౫౩మృ౫౫-౩౭ వం౪౧-౨భద్ర౨౨-౫౩దివి౧౨-౧౦ అహః౨౮-౨౬ విశా౨రవిః౪౧-౨౭ తిథిద్వయం అనూ౧బు౧మృత్యు
౧౦	౭	౨౫	బు	శు॥ చ౧౭-౨ ఆర్ద్రా౫౦-౫౦ సిద్ధం౩౩-౧౩ బాలు౧౭-౨దివి౧౪-౩౪ పంచమీతిథిః అనూ౨బు అ౧ శ్రీవిద్యాసేతు తీర్థానాం పుణ్యదినం భు౪-౭చ౧౮
౧౧	౮	౨౬	శు	శ॥ పం౧౧-౩ పునర్వ౬-౨౯ సాధ్యం౨౫-౧౬ తై౧౧-౩ దివి౧౮-౪౦ హంసవాహనకీర్తి నృత్యారంభః భు౪-౧౭చ౧౯
౧౨	౯	౨౭	ర	ఆ॥ ష౫-౧౦ ఉపరి౫౪-౧౮ పుష్య౪౨-౩౮ శు౧౭-౩౪వ౫-౧౦ భద్ర౨౭-౯ దివి౫-౧౨ అహః౨౮-౨౦ విశా౩రవిః౫౯-౨౯ సావిత్రీకల్పాదిః సిద్ధతిథిః అపమావాస్యాః భు౪-౨౮చ
౧౩	౧౦	౨౮	శుబు	సో॥ అ౫౪-౨౦ ఆశ్రే౩౯-౬ శుభ౧౧౦-౬ బాలు౨౬-౫౬ దివి౧౨-౪౫ మహా వృతి ప్రవేశః౪౬-౧౫ నిర్గమః౫౮-౩౧ రోహిణీ వక్రీకుర౪ అనూ౩బు౪౭ ఇంద్రసావర్ణికమన్వాదిః సిద్ధతిథిః భు౪-౩౫చ౨౧
౧౪	౧౧	౨౯		మం॥ న౪౯-౫౩ మఖ౩౬-౧౧ బ్రం౩-౨౫ హేంద్రం౫౩-౧౮ తై౨౨-౯ దివి౭-౩౮ రావి౨౭-౧౫ సిద్ధతిథిః భు౪-౪౮చ౨౨
౧౫	౧౨	౩౦	బుశు	బు॥ ద౪౬-౧౮ పూ=ఫ౩౪-౪ వైధృతి౫౦-౩ వణ౧౮-౭ రావి౨౩-౪౧ అనూ౪బు౫౫హ౨శు౩౬ పూ=ఫరావ వేధః భు౪-౫౯చ౨౩
౧౬	౧౩	౧	ర	గు॥ ఏ౪౩-౪౩ ఉ=ఫ౩౨-౫౪ విష్కం౦౪౫-౩౩ బవ౧౫-౨రావి౨౫-౪౪ అహః౨౮-౧౨ విశా౪ వృశ్చికే రవిః౧౭-౨౪ త్రేతాయుగాంతః హరిపదపుణ్యకాలః ఏకాదశీగురువారవ్రతం గ్రహజన్మనియోగః భు౫-౧౦చ౨౪
౧౭	౧౪	౨	బు	శు॥ ద్వా౪౨-౨౧హ౩౨-౫ ప్రీతి౪౧-౩౦ కౌ౧౩-౨రావి౨౫-౬ పశ్చాదుదయం బుధ౧౭ మూతసవసనధారణం భు౦-౭భు౨౫
౧౮	౧౫	౩	బు	శ॥ త్రి౪౧-౪౦ చిత్ర౩౩-౫౯ ఆయు౩౮-౨౩ గర౧౨-౧౩ రావి౨౦-౨౬ జ్యేష్ఠ౧బు౧౩ శనిత్రయోదశీ రంధ్రయోగః భు౦-౧౮చ౨౬ (౦-౨౯చ౨౭
౧౯	౧౬	౪	రశు	ఆ॥ చతుర౩-౧౭ స్వా౩౬-౧౧ సౌభా౩౬-౧౫ భద్ర౧౨-౪౨ రావి౨-౩-౭ అహః౨౮-౬ అనూ౧రవిః౪౪-౪౧ మా౩కు౧౮ యమదీపం శ్రీపద్మనాభ తీర్థానాం పుణ్యదినం భు
౨౦	౧౭	౫	బు	●సో॥౪౫-౪౦ విశా౩౯-౫౬శో౩౫-౪చతుష్పాత్౧౪-౨౪ రావి౨౨-౪౧ జ్యేష్ఠబు౧౭ అమావాస్యా సోమవారవ్రతం వృశ్చికే బాహ్మణ భూటంః భు౦-౪౦చ౨౮

	శరా	కు	
	శుసో-క-శు శు౧౫సో-వృ-గు బ౧మం-వృబు		
	గుబు	రబుకే	శు

౧౯౧౧ నవంబరు

౨౩	౧౮	౭	రబు	శు॥ శ॥ ప్ర౩౩-౨౩హస్త౫౫-౧౬శుభ్రం౧౨-౩౨కింస్తుఘ్న౦౩-౪౫దివి౧౫-౫౫అహః౩౦-౧౦ఈ=ఘ౪౪రవిః౪౭-౯ మహావైధృతి ప్రవేశః౧౭-౨౫సిద్ధమః౨౭-౨పూ=ఘ౩ వక్రీబు౩౯ దౌహిత్రకృత్యము మహాలయః నవరాత్రప్రారంభః కలశస్థాపనం ఘు౧-౧చ౨౯
౨౪	౧౯	౮		ఆ॥ ద్వి౩౨-౩౭చిత్ర౫౬-౫౩ వైధృతి౬-బాలు౨-౪౩దివి౧౫-౪౬ప్రీతిద్వితీయా చంద్రోదయః ఉత్తరకృత్యం గోస్తనీలతాదిస్థాపనం ఘు౧-౧౦చ౩ (ఘు౧-౨ వ్యాఘ్ర౬౧
౨౫	౨౦	౯	రశు	సో॥ తృ౩౩-౨౯స్వాతి౫౯-౪౮హర్షణ౬-౪౦తై౨-౫౮దివి౧౧-౩౩అహః౩౦-౬తులా మనగతోరవిః౫౮-౫౧పూ=ఘ౩ వక్రీశు౧౦స్తనవృద్ధిగౌరీవ్రతకృత్యారంభః
౨౬	౨౧	౧౦		మం॥ చ౩౫-౩౮విశాఖ౬౦-౧౦వజ్ర౪-౦వణజ౨౭దివి౧౪-౪౫ఘల్లీసంస్థాపనయోగ్యతిథిః ఘు౧-౪౨చ౨ (వ౩
౨౭	౨౨	౧౧	రబు	బు॥ పం౩౮-౫౫విశాఖ౧-౫సిద్ధి౦౪-౪౩బవ౭-౧౨దివి౧౫-౭అహః౩౦-౨హ స్త౧రవిః౧౦-౫౫పూ=ఘ౪బుజ్వేబు౩౩గజగౌరీవ్రతం ఉపాంగలలితావ్రతంఘు౧-౪౩
౨౮	౨౩	౧౨		గు॥ షర౩-౧౧అనూ౯-౨౮ప్రీతి౫-౬కౌ౧౧-౨౩వి౨౪-౫౨ఆనందయోగః దగ్ధయోగః ఘు౧-౫౩చ౪
౨౯	౨౪	౧౩		శు॥ సప్త౮-౮జ్యేష్ఠ౧౫-౨౬ఆయు౬-౪౭గర౧౫-౪౦విషఘటికాభావః గ్రహజన్మని యోగః శ్రీసత్యపరాయణతీర్థానాం పుణ్యదినంఘు౧-౩చ౫
౩౦	౨౫	౧౪	రబు	శ॥ అ౫౩-౨౪మూల౨౦-౫౨సౌభా౭-౨౬భద్ర౨౦-౪౬దివి౧౭-౨౬రావి౧౮-౩౬అహః౨౯-౫౪హస్తా౨రవిః౩౪-౧౩ఉ ఫ౧బు౭సరస్వతీపూజా॥ శ్లో॥ జ్యేష్ఠామిత్రంతయః స్నాంలమస్మిన్మిత్రం చరోహిణీ జ్యేష్ఠాకుర్యాత్ స్మిత్రమిత్రం గ్రామ రాశంకులతః యమితి॥ కాళికాష్టమీయని గాష్టమీ శ్రీసత్యపరాక్రమతీర్థానాం పుణ్యదినంఘు౧-౧౩
౧	౨౬	౧౫	శు	ఆ॥ నవ౫౮-౩౩పూషా౨౮-౨౩శో౮-౫౮బాలు౨౫-౫౮రావి౨౦-౩౬రో౩కు౫౭ప మడశీతి మఖః౧౫-౫౨మహానవమీ దుర్గాబలిః సువాసినీపూజా స్వారోచిషమన్వాదిః
౨	౨౭	౧౬	బు	సో॥ దశ౧-౧౭ఉషా౩౪-౩౨అతి౧౦-౩తై౩౦-౪౮రావి౧౫-౩౮ఉ ఫ౨కన్యాయాం బు౨౯ ప్రాగ్విజయదశమీ శమీపూజా సోపపదంద్విదళవ్రతారంభః త్రిదినస్పృక్
౩	౨౮	౧౭	ర	మం॥ ద౩-౩౪శ్ర౩౯-౫౭సు౧౧-౨గర౩-౩౪రావి౨౦-౫౬అహః౨౯-౪౮హ౩రవిః౫౭-౧౧సరస్వత్యుద్వాసనం రాజ్ఞాం పట్టాభిషేకః వేదాంతదేశిక తిరునక్షత్రం ఘు౨-౪౪
౪	౨౯	౧౮	బు	బు॥ ఏ౬-౩౪ధని౪౪-౨౬ధృతి౧౧-౮భద్ర౬-౩౪విషఘటికాభావః ఉ=ఘ౩బు౨౫గోద్వాదశి గ్రహజన్మని యోగః సర్వేషామేకాదశీ॥ శ్లో॥ విద్ధాధికా ద్వాదశీ చ బహూ ళాయుదివాభవేత్। అవిద్ధాత్ర సర్వైర్ద్వాదశ్యాముపోష్యమనుజైః పరా ఘు౨-౫౫చ౧౦
౫	౩౦	౧౯	గుశు	గు॥ ద్వా౯-౨౪శత౪౭-౩౯శూల౧౧-౨౧బాల౯-౨౪వి౩-౨౪విశా౨౧౫౪శు (వక్రీ) త్యాగః పద్మనాభ ద్వాదశీ ఘు౩-౫చ౧౧
౬	౧	౨౦	బు	శు॥ త్ర్యో౧-౧౫పూర్వాభా౪౯-౪౧గండ౯-౪౮తై౧౧-౧౫దివి౪-౧౧మహావ్యతీపాతప్రవేశః౪౯-౧౯ ఉ ఫ౪బు౨౧వృక్షభేదః ఘు౩-౧౫
౭	౨	౨౧	ర	శ॥ చతు౧౧౩ఉత్తరాభా౫౦-౨౭వృద్ధి౫-౫౧వణిజ౧౦-౧౩దివి౧౩-౫౯అహః౨౯-౩౮హా౪రవిః౧౯-౩౧నిర్గమః ౧-౦సిద్ధతిథిః కౌముదీ పూర్ణిమా (సా) చంద్రదర్శనం ఘు౩-౨౫చ౧౩ (చ౧౪
౮	౩	౨౨	బుశ	○ ఆ॥ ౮-౫౬రేవతి౦-౧ధ్రువ౨-౭వ్యాఘ్ర౫-౩౪బవ౮-౫౫దివి౨౦-౧రహ౧బు౧౭భరవక్రీశ౩౬ దానఫలవ్రతారంభః ఘు౩-౩౬
౯	౪	౨౩	రబు	బు॥ సో॥ ప్రతి౬-౩౧అశ్వని౮-౨౮హర్ష౫౨-౫౫కౌల౩౧రావి౮-౨౨అనధ్యయనచతుష్టయం ఘు౩-౪౬చ౧౫
౧౦	౫	౨౪	బు	మం॥ ద్వి౨-౫౮ఉపరి౧౫-౫౩భర౬-౫౨వజ్ర౦౫-౫౪గర౨-౫౪వణ౭-౫౬దివి౧౧-౩౦అహః౨౯-౩౦చిత్రరవిః౪౧-౩౩హస్త బు౩చంద్రోదయోమహావ్రతం గ్రహజననయోగః అవమాహః ఘు౩-౫౬చ౧౬
౧౧	౬	౨౫		బు॥ చ౫౩-౪౦కృత్తి౨-౪౪సిద్ధి౩౮-౫౧బవ౬-౭దివి౧౨ ఘల్లీసంస్థాపనయోగ్యతిథిః ఘు౪-౭చ౧౭
౧౨	౭	౨౬	బు	గు॥ పం౫౪-౨౦౩౯-౧వ్యతీ౩౧-౩౧కౌ౨౦-౪౭వి౨౦-౨౩రావి౨-౫౨అహః౩బు ఉత్సవయోగః లతాస్థాపనం ఘు౪-౧౮చ౧౮
౧౩	౮	౨౭	బు	శు॥ షర౨-౩౬మృ౩౫-౯వరీ౩-౫౪గర౧౫-౧రావి౫-౧౮హాకబు౫౦స్కందతిథిః ఘు౪-౨౮చ౧౯
౧౪	౯	౨౮	౮	శ॥ స౩౬-౮ఆర్ద్రా౩౦-౫౬పరి౬-౪భద్ర౯-౩౦రావి౨౯-౩౧అహః౨౯-౧౨చిత్రరవిః౩-౮వృక్షభేదః ఘు౪-౩౯చ౨౦
౧౫	౧౦	౨౯	బు	ఆ॥ అ౩౦-౧పున౨౬-౪౭శివ౮-౧౭బా౩-౦కౌ౨-౧౭శేషః౨ ౩౫త్యాజ్య౩-౪౪రావి౧౬-౧౦చిత్ర౧బు౫౧వృత్యారభః ఘు౪-౪౯చ౨౧
౧౬	౧౧	౩౦		సో॥ నవ౪-౨౧పుష్య౨౨-౫౫సిద్ధ౦-౩౯సాధ్య౫౨-౩౫౪౪-౨౧రావి౩-౫౨నవమీతిథిః నూతనవసనధారణం ఘు౪-౫౯చ౨౨ (కవిష్వక్సేనుంకాలంఘ౫-౯
౧౭	౧౨	౧	రశుబు	మం॥ ద౯-౯ఆశ్లే౧౯-౩౦శుక్ల౭-౫౭పర౭-౯దివి౧౮-౧౬బ్రహ్మ౨-౯-౧౪చిత్ర౩తులా యాం బు౨౪-౧౪ఆనందయోగః తిథిద్వయం శుక్ల కాలారంభ౪౪చిత్రబు
౧౮	౧౩	౨	శు	బు॥ ఏ౧౪-౩౬మఘ౧౬-౪౬సుకర్మ౧౭ బా౧౩౫-౩౫రావి౧౬-౫౫మహావైధృతి ప్రవేశః౫౫-౪౬ద్వాదశీతిథిః పూ=ఘ౪బుజ్వేబు౨౪ఘు౫-౧౦చ౨౪
౧౯	౧౪	౩	బు	గు॥ ద్వా౧౧-౫౬పూ=ఫ౧౪-౫౨వై౨౩౪-౫౭తై౧-౫౬రావి౩-౨౯నిర్గమః౫౫-౫౨చిత్ర౩తులా యాం బు౭ వృక్షభేదః ఘు౫-౨౦చ౨౫
౨౦	౧౫	౪	ర	శు॥ త్ర్యో౧౩ఉత్తర౩-౫౬మా హేంద్ర౨౯-౫౭వణిజ౧౩రావి౫౫-౫౬అహః౨౯-౨ చిత్రరవిః౪౪-౫౧నరకచతుర్దశీ స్నానం చంద్రోదయకాలే కర్తవ్యం ఘు౫-౩౧
౨౧	౧౬	౫	బు	శ॥ చతు౬-౪౦హస్త౪-౫౮వైధృతి౨౬-౨౦శకుని౬-౪౦రావి౫-౪౪చిత్ర౫బు౫౪దర్శతిథిః దీపావళి ధనలక్ష్మీపూజా వహిఘూజ రాజ్ఞాం నవత్సరాదిః వృక్షభేదః ఘు౬-౩౬చ౨౭ (ద్యుకాలఘటికాః౫-౨౩ సూర్యకాలఘటికాః౭-౫ తులాయాం పంచవర్గ హోరాకాలః ఘు౫-౪౬చ౨౮
౨౨	౧౭	౬	గు	● ఆ॥ అ౧-౨౧చిత్ర౨-౧౫విష్కు౧౨-౨౩నాగవం౬-౨౧రావి౧-౧విశాఖ౩గు౫౫కేదారవ్రతస్య త్యాగస్నానం సూర్యగ్రహణం పాదగ్రాసః స్పర్శఘటికా౩-౫మ

	శరా	శు
	శు౧౦సో-క-బు బం౨గు-కు-బ	
	శుకే	రబు

అమృతాంజనము డిపో:— వాతబౌషధములను ఆంధ్రదేశములో వాడనివారు లేరు. గొప్పడాక్టరులు, వైద్యశాలవారు మామందులను వాడుచున్నారు.

చిరునామా:— అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి, వెల 0 8 0.

౨౩	౧౮	౭	ర	శు॥ సో॥ ప్రథ-౧౯ స్వా౧౪-౧౩ ప్రీతి౨౧-౪౦ బవ౬-౧౯ రాత్రి౪-౯ స్వా౧బు౪౬ యమద్వితీయా యమపూజా అనధ్యయన చతుష్టయం చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు ౦-౫౪చ౨౯
౨౪	౧౯	౮	ర	మం॥ ద్వితీ-౩౬ విశా౨౨-౭ ఆయు౨౧-౫౧ కౌ౯-౩౬ రావి౩-౫౬ అహః౨౮-౫౬ స్వా౧౪౫ అం ధాత్రీవస్త్రధారణము భు౧-౯ జలకాంచనం (పతి
౨౫	౨౦	౯	బు శు	బు॥ తృ౧౩-౦ అనూ౨౭-౫౬ సౌభా౨౦-౫౭ గర౧౩-౦ రావి౧౩-౫౬ స్వా౧బు౪౬ ఈశ్వ౧౯ త్రిలోచన గౌరీవ్రతం అమృతసిద్ధయోగః సిద్ధయోగః నృత్యారంభః భు౧-౨౦
౨౬	౨౧	౧౦	ర	గు॥ చ౧౭-౨౩ జ్యే౩౫-౫౬ శో౨౧-౩౦ భద్ర౧౭-౨౩ విష్టిఘటికాః౨౫ అహః౨౮-౫౪ వృశ్చి కాయనగతోరవిః౧౪-౩౧ నాగచతుర్థీ భు౧-౩౦చ౩
౨౭	౨౨	౧౧	రబు	శు॥ పం౨౨-౧౯ మూ౩౯-౧౪ అతి౨౨-౧౯ రావి౫-౫౯ స్వా౯ అహః౫౫-౧౩ శుద్ధ నిత్యతిథిః స్వాతి బుధవారము నవాళ్వారు మునల తిరునక్షత్రం భు౧-౪౦చ౪
౨౮	౨౩	౧౨		శ॥ ష౨౭-౪౩ పూ షా౫౫-౪౯ సు౪౪-౬ తై౨౭-౪౩ దివి౫-౫౬ సేనముద్ధియాళ్వారు తిరునక్షత్రం భు౧-౫౦చ౫
౨౯	౨౪	౧౩	బు	ఆ॥ స౩౨-౪౩ ఉ=షా౫౨-౪ ధృతి౫౫-౩౪ గర౦-౨౦ దివి౩౫-౫ స్వా౪బు౪౯ కోటిసోమవారంవ్రతం గ్రహజన్మనియోగః భు౨-౧చ౬ భు౨-౧చ౭
౩౦	౨౫	౧౪	రశు	సో॥ అ౩౭-౩౦ శ్ర౫౭-౫౧ శూ౭౬-౫౬ భద్ర౪-౧౬ దివి౩-౫౦ అహః౨౮-౪౬ స్వా౩౪ ఉ-౫౪ ఉఫ౨౯ గోష్ఠాష్టమీ అమృతాదియోగః పూ హైయాళ్వారు తిరునక్షత్రం
౩౧	౨౬	౧౫	బు	మం॥ న౪౧-౩౦ ధని౦-౧౧ గండ౭౬-౪౩ బాలు౯-౦ దివి౨-౩౪ విశా౧బు౫ కృతయుగాదిః ఉత్పాతయోగః భు౨-౨చ౭ వరతీర్థానాం పుణ్యదినంభు౨-౩౩చ౯
౧	౨౭	౧౬		బు॥ ద౪౩-౪౫ శని౨-౧౬ వృద్ధి౨౬-౭ తైతు౧౨-౪౧ దివి౧-౨౦ మహావ్యతీపాతః ప్రవేశః౫౪-౪౫ నిర్గమః౩౭-౫౬ ఆరోగ్యలక్ష్మీవ్రతం పూతత్తాళ్వారు తిరునక్షత్రం శ్రీసత్య
౨	౨౮	౧౭		గు॥ ఏ౪౫-౨౪ శత౫-౪ ధృవం౨౪-౩౭ వణి౪-౨౫ దివి౨౨-౧౬ భోధసైకాదశీ తత్-కేతు వేదః ఏకాదశీ గురువారవ్రతం పేయాళ్వారు తిరునక్షత్రం శ్రీవేదనిధి తీర్థానాం పుణ్యదినం క్షీరకాపూర్వాంకం తీమాధవస్వామి నామ మహోత్సవః భు౨-౫౩చ౧ దశీస్వాయంభువమన్వాదిః భు౨-౫౩చ౧౧
౩	౨౯	౧౮	రశుబుశు	శు॥ ద్వా౪౫-౩ పూ=భా౯-౫ వ్యాఘా౨౨-౩౦ బవ౧౫-౪ రావి౩-౩౭ అహః౨౮-౩ స్వా౪౫ః౪-౬ రో అరుణోదయ విశాఖాబు ఉ=భ౩ గురుయోగ గీత్యాదద్వాదశీ చిలుకుద్వా
౪	౧	౧౯	శు	శ॥ త్రి౪౩-౪౭ ఉ=భా౯-౪ హర్షణ౮-౩౧ కౌ౧౪-౫౫ రావి౧౦-౨౬ పశ్చాదస్తంగత శని త్రయోదశీ భు౩-౩చ౧౨
౫	౨	౨౦	బు	ఆ॥ చతు౪౧-౨౧ రేవ౭-౫౭ వజ్రం౧౪-౪౩ ౫౪౧౨-౩౪ రావి౨౯-౨౪ విశా౩బు౫ వైకుంఠచతుర్దశీ తులసీవ్రతోద్యాపనం భు౩-౧౪చ౧౩
౬	౩	౨౧	రగు	○ సో॥ ౩౭-౪౭ అశ్వ౭-౪౧ సిద్ధి౭-౪౭ భద్ర౯-౩౭ క్షీమ౧౧-౫౧ త్వద్ర౩-౫౩ రావి౨-౧౯ అహః౨౭-౩౨ విశా౧రవి౨౨-౫౨ విశా౪ వృశ్చికే కర్తకేశబంధన గౌరీవ్రతం జ్వాలాతోరణం ధాత్రీపూజా భీమనదీ పుష్కర ప్రవేశః భు౩-౨౪చ౧౪
౭	౪	౨౨	బు	బ॥ మం॥ ప్ర౩౩-౩౧ భ౫-౩౦ వ్యతీ౨-౩౬ వణి౫౩-౧౯ బాలు౫-౪౩ రావి౫-౨౪ విశా౪ వృశ్చికేబు గ్రహజన్మనియోగః భు౩-౩౫చ౧౫
౮	౫	౨౩	శు	బు॥ ద్వి౨౭-౪౧ కృ౨-౩౨ రో౫౬-౩౫ పరి౪౭-౪౨ తైతి౧-౧౫౪ ౨౭-౪౦ రావి౧౧-౪౭ ద్వితీయాతిథిః ఉఫర శు౧౨ బాతుర్నాస్యాద్వితీయా అమృతాదియోగః భు౩-౪౬చ౧౬ (యోగః నృత్యారంభః భు౩-౫౬చ౧౭
౯	౬	౨౪	రబు	గు॥ తృ౨౨-౫౩ మృ౫౫-౩౪ వం౪౧-౨ భద్ర౨౨-౫౩ దివి౧౨-౧౦ అహః౨౭-౨౬ విశా౨ రవి౪౧-౨౭ తిథిద్వయం అనూ౧బు౧ మృత్యు
౧౦	౭	౨౫	బు	శు॥ చ౧౭-౨ ఆర్ద్రా౫౦-౫౦ సిద్ధం౩౩-౧౩ బాలు౧౭-౨ దివి౧౪-౩౪ పంచమీతిథిః అనూ౨౬ ౨౭ శ్రీవిద్యాధితీర్థానాం పుణ్యదినం భు౪-౭చ౧౮
౧౧	౮	౨౬	శు	శ॥ పం౧౧-౩ పునర్వ౬-౨౯ సాధ్యం౨౫-౧౬ తై౧౧-౩ దివి౧౮-౪౦ హం౧శు౫ నృత్యారంభః భు౪-౧౭చ౧౯
౧౨	౯	౨౭	ర	ఆ॥ ష౫-౧౦ ఉపరి౫౪-౧౮ పుష్య౪౨-౩౮ శుభ౨-౩౪ వ౫-౧౦ భద్ర౨౭-౯ దివి౫-౧౨ అహః౨౭-౨౦ విశా౩ రవి౫౯-౨౯ సావిత్రీకల్పాదిః సిద్ధతిథిః అమావాః భు౪-౨౮చ
౧౩	౧౦	౨౮	కుబు	సో॥ అ౫౪-౨౦ ఆశ్రే౩౯-౬ శుక్లం౧౦-౬ బాలు౨౬-౫౬ దివి౧౭-౪౫ మహాద్యుతి ప్రవేశః౪౬-౧౫ నిర్గమః౫౮-౩౧ రో వక్రీ కుర్వ అనూ౩బు౭ ఇంద్రసావర్ణిక మన్వాదిః సిద్ధతిథిః భు౪-౩౫చ౨౧
౧౪	౧౧	౨౯		మం॥ న౪౯-౫౩ మఖ౩౬-౧౧ బ్రం౩-౨౫ మహేంద్రం౫౩-౧౮ తై౨౨-౯ దివి౭-౩౮ రావి౨౭-౧౫ సిద్ధతిథిః భు౪-౪౮చ౨౨
౧౫	౧౨	౩౦	బుశు	బు॥ ద౬-౧౮ పూ=ఫ౩౪-౪ వైధృతి౫౦-౩ వణి౧౮-౭ రావి౨౩-౪౧ అనూ౪బు౫ హా౫౬౩౬ పూ=ఫరాహు వేధః భు౪-౫౯చ౨౩
౧౬	౧౩	౧	ర	గు॥ ఏ౪౩-౪౩ ఉ=ఫ౩౨-౫౪ విష్కం౦౪౫-౩౩ బవ౧౯-౨౨ రావి౫౫-౪౪ అహః౨౭-౧౨ విశా౪ వృశ్చికే రవి౧౭-౨౪ త్రేతాయుగాంతః హరిపద పుణ్యకాలః ఏకాదశీ గురువారవ్రతం గ్రహజన్మనియోగః భు౫-౧౦చ౨౪
౧౭	౧౪	౨	బు	శు॥ ద్వా౨-౨౧ హ౩౨-౫౨ ప్రీతి౧-౩౦ కౌ౧౩-౨౧ రావి౨౫-౬ పశ్చాదుదయం బు౧౭ నూతనవసనధారణం భు౫-౨భు౫
౧౮	౧౫	౩	బు	శ॥ త్రి౪౧-౪౦ చిత్ర౩౩-౫౯ ఆయు౩౮-౨౩ గర౧౨-౧౩ రావి౨౦-౨౬ జ్యేష్ఠ౧బు౧౩ శనిత్రయోదశీ రంధ్రియోగః భు౦-౧౮చ౨౬ (౦-౨౯చ౨౭
౧౯	౧౬	౪	రశు	ఆ॥ చతు౪౩-౧౭ స్వా౩౬-౨౧ సౌభా౩౬-౧౫ భద్ర౨౨-౪ రావి౨౩-౭ అహః౨౮-౬ అనూ౧రవి౪౪-౧౫ హ౩ గురుయమదీపం పద్మనాభతీర్థానాం పుణ్యదినం భు
౨౦	౧౭	౫	బు	● సో॥ ౪౫-౪౦ విశా౩౯-౫౬ శో౩౫-౪ చతుష్పాత్ ౧౪-౨౪ రావి౨౨-౪౧ జ్యేష్ఠ౧బు౧౪ ఆమావాస్యా సోమవారవ్రతం వృశ్చికే బాహుబ్వాగ్నిహోత్రుకం భు౦-౪౦చ౨౮

	శరా	కు	
	శు.సో-క-శు శు.౫సో-వృ-గు బ.మం-వృబు		
	గుబు	రబుకే	శు

౧౯౧౧ నవంబరు

[illegible]

౨౧	౧౮	౬	శ	శు॥ ప్ర [illegible]
౨౨	౧౯	౭	రబుహ	బు॥ ద్వి [illegible]
			రాకే	[illegible] భు౧-౩౮౩౦
౨౩	౨౦	౮	శు	గు॥ తృ [illegible]
౨౪	౨౧	౯	రబు	శు॥ చ [illegible]
౨౫	౨౨	౧౦	శు	శ॥ పం [illegible]
౨౬	౨౩	౧౧	ర	ఆ॥ షం [illegible] (ఆదిము X భు౧-౫౯చ౫
౨౭	౨౪	౧౨	బు	సో॥ స [illegible]
౨౮	౨౫	౧౩	శు	మం॥ అ [illegible]
౨౯	౨౬	౧౪	రబు	బు॥ [illegible]
౩౦	౨౭	౧౫		గు॥ ద [illegible] నవమితిథిః [illegible] కేతువేధః [illegible]
౧	౨౮	౧౬	శు	శు॥ [illegible] దశమీతిథిః [illegible] పుణ్యదినం [illegible]
౨	౨౯	౧౭	రబు	శ॥ ఏ [illegible]
౩	౧	౧౮	శు	ఆ॥ ద్వా [illegible] ద్వాదశి [illegible]
				[illegible] పుణ్యదినం [illegible]
౪	౨	౧౯		సో॥ త్ర [illegible]
౫	౩	౨౦	రబుశు	మం॥ చతు [illegible]
				[illegible]
౬	౪	౨౧	శు	◯ బు॥ అ [illegible]
				[illegible]
౭	౫	౨౨	బుశు	గు॥ పా॥ ద్వి [illegible]
౮	౬	౨౩	శు	శు॥ తృ [illegible]
౯	౭	౨౪	ర	శ॥ చ [illegible]
౧౦	౮	౨౫	బు	ఆ॥ పం [illegible]
				[illegible]
౧౧	౯	౨౬	శు	సో॥ ష [illegible]
౧౨	౧౦	౨౭	ర	మం॥ స [illegible]
౧౩	౧౧	౨౮		బు॥ అ [illegible]
౧౪	౧౨	౨౯	శుశు	గు॥ న [illegible]
౧౫	౧౩	౩౦	ర	శు॥ ద [illegible]
౧౬	౧౪	౧	బు	శ॥ ఏ [illegible]
౧౭	౧౫	౨	శు	ఆ॥ ద్వా [illegible]
౧౮	౧౬	౩		సో॥ త్ర [illegible]
౧౯	౧౭	౪	ర	మం॥ చ [illegible]
౨౦	౧౮	౫	బుశు	● బు॥ అ [illegible]
				[illegible]

	శరా	శు
	శు౦శు=శు-శ శు-సో-భ-బు	
బు	రగు	శుకే

అమృతాంజనము. నాగపురము వస్తుప్రదర్శన సంతలో పతకము బహుమానముగ అమృతాంజనము యొక్క యోగ్యతకు యిచ్చినది. వెల 0-8-0

27

				విరోధికృత్ నామసంవత్సర పౌష్యమాస తిథివారాదయః కల్యాదిగతాబ్దాః ౫౦౧౨ శాలివాహన శకాబ్దాః ౧౮౩౩ ఫసలీ ౧౩౨౧
౨౧	౧౯	౬	గు	శు॥ గు॥ ప్ర ౩౮-౨౭ మూ ౪౯-౫౩ కింస్తుఘ్నం ౪౭-౪౭ దివి ౯-౫౩ రావి ౧౩-౨౩ అమా ౩ గు ౫ ఘం-౫౯ చ౨౯
౨౨	౨౦	౭	రబు	శు॥ ద్వి ౪౨-౫౭ పూషా ౨౦-౫౩ ధ్రువం ౫౧-౧౫ బాలు ౧౦-౧౩ రావి ౧౫-౨౮ అహా ౨౮-౩౨ మూ ౩౪ ౧౮-౩౭ పశ్చాదస్తంబు ౨౨ చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః ఘు ౧-౧౧
౨౩	౨౧	౮	బుశు	శ॥ తృ ౪౭-౧౪ ఉషా ౨౮-౧౬ వ్యా ౫౨-౨౪ తైతు ౧౫-౩౬ రావి ౧౦-౪౪ మూ ౪ వక్రీబు ౨౩ విశా ౨ శు ౩౦ లతాదిస్థాపనం ఘు ౧-౨౨ మొహరం చి౧ (చ౩౦
౨౪	౨౨	౯	ర	ఆ॥ చ ౫౨-౫౪ శ్ర ౩౩-౧౫ హర్ష ౫౩-౫౬ వణి ౨౦-౩౩ రావి ౧౬-౩౬ అహా ౨౮-౩౦ మకరాయనగతో రవిః ౨౩-౫౨ నూతనవస్త్రధారణం ఘు ౧-౩౩ చ౨
౨౫	౨౩	౧౦	రబు	సో॥ పం ౫౬-౩౬ ధని ౩౭-౨౩ వజ్రం ౫౩-౧౨ వ ౨౪-౪౧ రావి ౩౦-౭ మూ ౪౪ విః ౩౩-౪ మూ ౩ వక్రీబు ౫౦ లతాదిస్థాపనం ఘు ౧-౪౪ చ౩
౨౬	౨౪	౧౧	శు	మం॥ ష ౫౯-౯ శత ౪౨-౩౦ సిద్ధి ౫౨-౧౭ కౌ ౨౮-౪ శేషః ౧-౫౪ త్యా ప్ర ౪-౧౬ రావి ౩౧-౪౫ విశా ౩ శు ౨ అమృతయోగః ఘు ౧-౫౬ చ౪
౨౭	౨౫	౧౨		బు॥ స ౬౦-౭ పూభా ౪౫-౨౫ వ్యతీ ౪౯-౫౬ గ ౨౯-౩౭ శేషః ౩-౨౫ త్యా ప్ర ౪-౭ పూభా కేతుశేధః ఘు ౨-౭ చ౫
౨౮	౨౬	౧౩	రబు	గు॥ అ ౦-౭ ఉభా ౪౭-౪ వరీ ౪౭-౯ భద్ర ౩౦-౧౧ దివి ౧౦-౫ అహా ౨౮-౩౨ పూషా ౧ రవిః ౪౭-౩౨ మూ ౨ వక్రీజ ౧౭ వృత్తు భేదః ౨-౧౯ చ౬
౨౯	౨౭	౧౪	శుశు	శు॥ న ౫౭-౫౭ రేవ ౪౭-౨౬ పరి ౪౩-౧౪ బాలు ౨౯-౨౬ దిని ౧౭-౧౬ కుజవక్రీత్యాగః ౩౭ శారవృశ్చి కేతు ౧౨ నూతనవస్త్రధారణం ఘు ౨-౩౦ చ౭
౩౦	౨౮	౧౫	బు	శ॥ ద ౫౬-౨౩ అశ్వ ౪౬-౪ శివం ౩౭-౨౧ తై ౨౭-౩౦ రావి ౯-౨౩ మూ ౧ వక్రీబు ౪౭ వృత్తు భేదః ఘు ౨-౪౧ చ౮
౩౧	౨౯	౧౬	బు	ఆ॥ ఏ ౫౨-౪౯ భర ౪౪-౫౪ సిద్ధ ౩౨-౩౭ వణి ౨౭-౨౭ దివి ౯-౫౭ సాగుదయంబ వరై వతము న్వాదిః వైకుంఠైకాదశి ప్రరంభ క్షేత్రే ద్వారదర్శన మహోత్సవః సిద్ధతిథిః ఘు ౨-౫
౧	౩౦	౧౭	రశు	సో॥ ద్వా ౪౭-౨౪ కృ ౪౨-౧౫ సాధ్యం ౨౬-౧౫ బవ ౨౦-౩౦ దివి ౧౩-౩౪ అహా ౨౭-౩౬ పూషా ౨ రవిః ౩-౫౪ అనూ ౧ శు ౩ కూర్మద్వాదశి శ్రీకూర్మ త్రయతీర్థానాం పుణ్యదినం మాధ్వానామేకాదశి ఘు ౩-౩ చ౧౦
౨	౧	౧౮		మం॥ త్ర ౩౬-౩౭ రో ౩౭-౫౪ శుభ ౧౯-౧౪ కౌ ౧౫-౪౬ దివి ౨౦-౭ రావి ౨౪-౨౩ సిద్ధతిథిః ఘు ౩-౧౩ చ౧౧
౩	౨	౧౯	శు	బు॥ చతు ౩౮-౪ మృ ౩౫-౬ శుభ్రం ౧౨-౪౪ ౧౦-౩౦ రావి ౨౮-౧ పాతాభావః అనూ ౨ శు ౫ ఉత్సృత్యారంభః ఘు ౩-౨౫ చ౧౨
౪	౩	౨౦	రబు	◯ గు॥ ౩౧-౫౩ ఆర్ద్రా ౩౦-౫౭ బ్రహ్మం ౪-౧ మాహేంద్రం ౫౮-౩౪ భద్ర ౪-౦ బవ ౨౮-౧౩ రావి ౩౧-౧౩ అహా ౨౮-౩౭ పూషా ౩ రవిః ౧౯-౧౮ బుధవక్రత్యాగః ౧ చిత్తంబర క్షేత్రే ఆర్ద్రాదర్శన మహోత్సవః ఘు ౩-౩౮ చ౧౩
౫	౪	౨౧	గు	బు॥ శు॥ ప్ర ౨౫-౫౮ పున ౨౬-౪౫ వైధృ ౪౭-౨౦ కౌ ౨౫-౫౮ శేషః ౨-౩౪ త్యా ప్ర ౩-౪ ౩ రావి ౧౮-౪౫ అనూ ౪ శు ౮ సిద్ధతిథిః ఘు ౩-౫౦
౬	౫	౨౨	శు	శ॥ ద్వి ౨౦-౧౧ పుష్య ౨౨-౪ ౩ విష్కం ౦౪౦-౩౬ గర ౨౦-౧౧ రావి ౨౪-౫౨ తిథిద్వయం అనూ ౩ శు ౪ లతాదిస్థాపనం ఘు ౪-౧ చ౧౫
౭	౬	౨౩	ర	ఆ॥ తృ ౧౪-౪౫ ఆశ్లే ౧౯-౧ ప్రీతి ౩౩-౧౪ భద్ర ౧౪-౪౫ రావి ౧౯-౪ అహా ౨౮-౪౦ పూషా ౪ రవిః ౩౪-౩౯ వృత్తు భేదః ఘు ౪-౧౨
౮	౭	౨౪		సో॥ చ ౯-౪౯ మఖ ౧౫-౪౭ ఆయు ౨౬-౨౦ బాలు ౯-౪౯ రావి ౮-౩౮ ఘుల్లీసంస్థాపనయోగ్యతిథిః ఘు ౪-౨౪ చ౧౮
౯	౮	౨౫	శు	మం॥ పం ౫-౩౫ పూఫ ౧౪-౨౨ సౌభా ౨౦-౦ తై ౫-౩౫ రావి ౩-౫౨ అనూ ౪ శు ౩ ౧ పూఫ-రా పాపువేధః దగ్ధయోగః శ్రీకృత్యకామతీర్థానాం పుణ్యదినం ఘు ౪-౩౫ చ౧౭
౧౦	౯	౨౬	ర	బు॥ ష ౨-౧౪ ఉ=ఫ ౧౧-౪౪ శో ౧౪-౨౬ వణి ౨-౧౪ రాత్రి ౫-౫౬ అహా ౨౮-౪౬ ఉ=పా ౧ రవిః ౫౦-రాత్రి ప్రస్పష్టకాదశవ దశీతిముఖః ౧౧-౧ శ్రీనరహరితీర్థానాం పుణ్యదినం ఘు ౪-౪౬ చ౧౯
౧౧	౧౦	౨౭	బు	గు॥ సం ౨౭ పరి ౫౭-౩౧ హస్త ౧౧-౧౦ అతి ౯-౩౯ బవం ౨౭ బాలు ౨౯-౧౬ రావి ౩-౩ మూ ౨ బు. ఉభౌ మావాశిః ఘు ౪-౫౭ చ౨౦
౧౨	౧౧	౨౮	శు	శు॥ న ౫౭-౩౪ చిత్ర ౧౧-౪౬ సుక ౫-౫౦ తై ౨౭-౪౦ దివి ౨౬-౧౨ జ్యే ౧ శు ౨ ౧ నూతనవస్త్రధారణం ఘు ౫-౧౦ చ౨౧
౧౩	౧౨	౨౯		శ॥ ద ౫౯-౫౭ స్వా ౧౩-౩౫ ధృ ౨-౫౮ వణి ౨౬-౨౫ రావి ౦-౩౨ అమృతాదియోగః ఘు ౫-౨౨ చ౨౨ (దానాని త్రిదిసస్పృక్ ఘు ౫-౩౪ చ౨౩
౧౪	౧౩	౧	రకుబు	ఆ॥ ఏ ౬౦-౧౦ విశా ౧౬-౪౦ శూ ౨-౩ బవ ౩౧-౨౯ దివి ౨౮-౨౨ అహా ౨౮-౪౬ ఉ=మాఘ కరేక ౫-౩౭ కృ౩ బుశు ౩౯ మూ ౩ బు ౨ ౩ ఉత్తరాయణపుణ్యకాలః కూష్మాండ
౧౫	౧౪	౨	కుశ	సో॥ ఏ ౩-౭ అనూ ౨౦-౫౫ గండం ౧౫ వృ ౫౭-౨౭ బా ౩-౨ రావి ౭-౧౮ జ్యే ౨ శు ౧౧ కనివక్రత్యాగః ౫ పాతాభావః దగ్ధయోగః సర్వేషామేకాదశి సంపూర్ణైకాదశి యత్ర ప్రభాతే పునరేవ సా సర్వైరేవోత్తరా కార్యా పరతో ద్వాదశి యదీ॥ పునః ప్రభాతసమయే ఘటికైకా కాదశి భవేత్ తత్రోపవాసో విహితశ్చతుర్థాశ్రమవాసినాం॥ ఘు ౫-౯ చ౨౪
౧౬	౧౫	౩		మం॥ ద్వా ౬-౫౧ జ్యే ౨౬-౩ ధ్రువం ౬-౧౦ తై ౬-౫౧ విషఘటికాభావః ఘు ౬-౭ చ౨౫ (ఉప్పుయం ఘు ౬-౩౧ చ౨౬
౧౭	౧౬	౪	రబు	బు॥ త్ర ౧౨-౩౬ మూ ౩౨ ౧౫ధృ ౦-౩౭ వణి ౧౨-౩౬ దివి ౨౮-౫౦ రావి ౩౦-౫౧ అహా ౨౮-౫౦ ఉ=పా ౩ రవిః ౨౧-౨౧ చతుర్దశీ తిథిః మూ ౪ బు ౪ ౧ వృత్తు భే. ౮ ఆ: ద్యయనచ
౧౮	౧౭	౫	శు	గు॥ చతు ౧౬-౫౧ పూ=షా ౩౭-౪౫ వ్యా ౨-౨ వణి ౧౬-౫౧ శేషః ౩-౮ త్యా=ప్ర ౪-౨౬ శు న్యతిథిః జ్యే ౩ శు ౧ శివద్వాదశీ తీర్థానాం పుణ్యదినం ఘు ౬-౪౧ చ ౨౮
౧౯	౧౮	౬	శు	● శు॥ ౨౨-౧౭ ఉ= పా ౪౫-౧౮ హ ౩-౨౨ నాగవం ౨౨-౧౭ దివి ౦-౫౬ రావి ౨౭-౨౮ అమా వాస్యతిథిః జ్యే ౧ గు ౨౮ ఆనందయోగః మ. రేద్వి గహకూటః ఘు ౬-౫౨ చ ౨౯

	శరా	శు	
	శుగకు-వృ-కు జగలా-ము-రవిః		
రబు	గుశు	కే	

౧౯౧౦ సం॥ జనవరి నెల, మార్గళి నెల, తై నెల

౨౦	౧౯	౭	రుశు	శు॥ ప్రతి-౩౧ శ్రవ-౩౨౦ ర-౩౬ బవ౨౭-౩౧ శేషః౦-౪౪ ర త్యాగ్ర౪-౫౦ అహః౨౭-౫౬=మా. ౭౬ వి ౩౭-౩౮=మా౧బు౫ జ్యేష్ఠ ఉరంచంద్రోదయః ఉత్త రఫల్గుణ్యాం భు౧-౩౯
౨౧	౨౦	౮		ఆ॥ ద్వి౩౨-౧ధని౫౬-౫౦ సిద్ధి౫-౫౭ కౌ౩౨-౭దివి౨-౫౧ లతాదిసాపనం భు౧-౧౩ సఫర్ చ౧
౨౨	౨౧	౯	ర	సో॥ తృ౩౪-౩౪ శత౬౦-౧౦ వ్యతీ౫-౩౭ తైతు౩-౫౬ దివి౧౫-౫౩ అహః౨౭-౫౪ కుంభాయనగతోరవిః౪౩-౩౫ సు తనవసనధారణ భు౧-౨౪చ౨
౨౩	౨౨	౧౦	బాశు	మం॥ చ౩౭-౫౫ శత౧-౪ వరీ౪-౫౭ ౬౬-౪౧ దివి౧౭-౫౪ శ్రవిః౫౩-౦ పూ=మా౨బు౫ మూ౧ధమకృతః కుచతుర్థీ వివతః క్రీసోపవదం భు౧-౩౪చ౩
౨౪	౨౩	౧౧	రాకే	బు॥ పం౩౯ ౩పూ=భా౪-౧౨ పరి౩-౭౩ బవ౮ ౩౬ రా౧-౫ మదనపంచమీ ఆశ్వ౧రాహః చిత్ర౩ కేతుః౫౪ పూ=భా=కేతువేః భు౧-౪౫ చ౪
౨౫	౨౪	౧౨	బు	శు॥ ష౩౮-౫౦ ఉ=భా౬-౭౦-౫౦ సిద్ధం౫౬-౪౩ కౌ౮-౫౮ రా౮-౨౮ పూ=పా౩బు౫ ౩దగ్ధయోగః భు౧-౫౬చ౫ (భు౨-౬చ౬
౨౬	౨౫	౧౩	శు	శు॥ స౩౭-౨౦ రేవ౬-౪౮ సాధ్యం౫౨-౫౭ గర౮-౮రా౭౮-౨౧ మూ౨శు౧౮ వయువస్యతిథిః సప్తమీ సూర్యచంద్రవ్రతం ఆభోజ్యార్క్రవ్రతం అమృతసిద్ధయోగః
౨౭	౨౬	౧౪	ర	శ॥ అ౩౪-౩౨ అశ్వ౬-౧౯ ౪౭-౩౪ భద్ర౬-౬ శేషః౦-౨౧ త్యాగ్ర౩-౫౮ రా౧-౩౮ అహః౨౮-౨ శ్రవిః౯-౮ నూతనవసనధారణం భు౨-౧౬చ౭
౨౮	౨౭	౧౫	బు	ఆ॥ న౩౧-౫౧ ౪-౪౮ శుభ్రం౪౧-౨౩ బా౨-౫౯ కౌ౨౮-౬౮ ౫-౩౦ పాతా భావః పూ=వ ౪బ ౬గ్రీష్మదానంద తీదాః వాంఫ్రణ్యాదిసంపీరితా పుర్వాంకుంతీమాధవ స్వామినాముత్సవారంభః భు౨-౨౭చ౮
౨౯	౨౮	౧౬	శు	సో॥ ద౨౬-౩౮ కృ౨-౨౩ రో౫౭-౨౮ బం౩౪-౩౪ గర౨౬-౩౮ రా౧౨-౧౮ మూ౩శు౭ నృత్యారంభః భు౨-౩౭చ౯ (మీనాంకః శ్యనోత్సవః భు౨-౪౮చ౧౦
౩౦	౨౯	౧౭	రబు	మం॥ ఏ౨౧-౩౧ మృ౫౫-౪౧ మా హేంద్రం ౨౭-౧౯ బద్ర౨౧-౩౧ వి౧౨-౩౨ అహః౨౮-౮శ్రవిః౨౫-౨౫ తిథి వ్యయాంఉమా ౧బు౩౯ భీష్మ పంచకం కుంతీమాధవస్వా
౩౧	౩౦	౧౮	శు	బు॥ ద్వా౧౫-౫౬ ఆ౫౧-౩౩ వైధృ౧౯-౪౧ బాలు౧౫-౫౬ దివి౧౪-౧౫ త్రయోదశీతిథిః మూ౪శు౫౬ భీష్మద్వాదశీ వరాహద్వాదశీ ద్వాదశీసోపపదంసిద్ధితిథిః
౧	౧	౧౯		గు॥ త్ర౧౦-౭ పున౪౭-౨౦ విష్క౦౧౧-౫౨ తైతు౧౦-౭ దివి౧౯-౨౬ వరాహకల్పాదిః కుంతీమాధవస్వామినాం రథోత్సవః భు౩-౧౦చ౧౨
౨	౨	౨౦	రబు	శు॥ చతుర్-౧౨ పుష్య౪-౯ పుష్య౩-౧౧ ప్రీతి౪-౨ ఆయుష్మా౫౨-౧౦ వణిజ్-౧౨ భద్ర౨౭-౫దివి౫-౫౭ అహః౨౮-౧౫ శ్రవిః౪౧-౫౭ ఉ=మా ౨మ౩ రేఖ్య తీమాధవ తీదాననాం చక్రతీర్థం గుడుపుష్పోత్సవః భు౩-౨౦చ౧౩
౩	౩	౨౧	కుశు	శ॥ పూర్ణి౨-౫ ౩ఆశ్లే ౩౯-౨౪ శోభ౭-౧౧ బాలు౨౫-౩౯ దివి౧౩-౧౦ క్షీరకుండం పూ=మా౧శు౪౫ భు౩-౩౦చ౧౪
౪	౪	౨౨	బు	ఆ॥ ద్వి౪౮-౦ మఖ౩౬-౪౭ అతి౧-౩౭ తైతు౨౦-౨ దివి౭-౪౪ రా౨౬-౪౯ ఉ=మా౩బు౨ తిరుముడియ శ్వేతతిరునక్షత్రంభు౩-౪౧
౫	౫	౨౩	ర	సో॥ తృ౪౩-౪౯ పూ=ఫ౩౩-౨౫ అతి౩౪-౮ వణి౧౫-౫౫ రా౨౭-౩౦ అహః౨౮-౨ ధనిరవిః౫౮-౩ ౭పూ=ఫ రాహువేధః భు౩-౫౧
౬	౬	౨౪	బుశు	మం॥ చ౪౦-౩౩ ఉ=ఫ౩౧-౩౬ సుక౨౯-౨౦ బవ౧౨ ౧౨ రా౨౩-౫౫ ఉ=మా౪బు౩౩ పూ=మా౨శు౪౫ వ్యాలానుషీయోగః భు౪-౨చ౧౭
౭	౭	౨౫		బు॥ పం౩౮-౨౦ హ౩౦-౪౯ధృ౨౪-౨౧ ౬౯-౨౬ రావి౨౨-౨౯ ఆనందయోగః కుశుత్యాశ్వారుతిరునక్షత్రంభు౪-౧౨చ౧౮
౮	౮	౨౬	బు	గు॥ ష౩౭-౧౬ చిత్ర౩౧-౬ శూ౨౦-౩౧ గర౭-౪౫ రావి౧౭-౨ శేగబ ౩౮ దగ్ధయోగః భు౪-౨౩చ౧౯
౯	౯	౨౭	రశు	శు॥ స౩౭-౨౮ స్వా౩౨-౪౧ గండ౧౭-౬భద్ర౭-౧౯ రాశి౧౮-౪౮ అహః౨౮-౨౪ ధని౨ రవిః౧౫-౩౮ పాతాభావః పూ=పా ౩శు ౨౪ తిసౌమ్యకాః భు ౪-౩౪చ౨౦
౧౦	౧౦	౨౮	బు	శ॥ అ౩౮-౫౨ విశా౩౫-౨౦ వృ౧౪-౫౯ బాలు౮-౧౦ రా౧౭-౧౬ శ్రీ ౭బు౨౮ క్షీరభేదః భు౪-౪౪చ౨౧
౧౧	౧౧	౨౯		ఆ॥ న౪౧-౪౨ అనూ౩౮-౬ ధృవం౧౩-౫౦ తైతి౦-౧౮ రా౨౫-౨౨ మృత్యుయోగః భు౪-౫౪చ౨౨ (అంకలయుగాంతః భు౫-౫౪చ౨౩
౧౨	౧౨	౧	కుబు	సో॥ ద౪౫-౩౪ జ్యేష్ఠ౪-౩౦ వ్యా౧౩-౩౪ వణి౧౩-౩౮ శుమఘటికా పావః అహః౨౮-౩౪ ధని౩ కుంభేరవిః౩౨-౫౪ రోగకు౨౭౭౩బు౬పూ=మా౪శు వారిదవప్యాకా
౧౩	౧౩	౨		మం॥ ౧౫౦-౧౬ మూ౫౦-౨౫ సా౧౪-౪ బవ౧౭-౫౫ రా౧౭-౨౫ భుల్లీసంస్థానయోగ్యతిథిః భు౦-౪చ౨౪ (కళ్యాణోత్సవ ఇదంపంచాహ్నికత్వాత్ భు౦-౧౩చ౨౫
౧౪	౧౪	౩	శు	బు॥ ద్వా౫౫-౩౭ పూ=షా౫౬-౫౪ వజ్రం౧౫-౭ కౌ౨౩-౦ దివి౧౭-౧౭ ౪బు౨౮ మా౧శు౪ సిద్ధతిథిః శుక్ల తేశ్వరస్వామినాం పారిజాతకాలే ధ్వజారోహణంరాత్రౌ
౧౫	౧౫	౪	ర	గు॥ త్రి౬౦-౧౦ ఉ=షా౬౦-౧౦ సిద్ధి౧౬ ౨౯ ౫౪ ౨౮-౨౪ దివి౧౯-౭ అహః౨౮-౪౦ ధనిరవిః౫౦-౨౬ నృత్యారంభః తిదినప్పక్ భు౦-౨౬చ౨౬
౧౬	౧౬	౫	బుగు	శు॥ త్రి౧-౭ ఉ=షా౩-౩౩ వ్య౧౭-౫౦ గర౧-౭ దివి౧౪-౩౫౯ నిబు౨౨ జే ౭శు శుశివరాత్రిః కుశు ఈశ్వరస్వామినాం నందవాహనోత్సవః భు౦-౩౭చ౨౭
౧౭	౧౭	౬	శు	శ॥ చ౬-౧౧ శ్ర౯-౪౭ వరీ౧౮-౫౭ శ ని౬-౧౧ దివి౨౦-౪ ఉ=మా౨మకరేఖా ద్వాపరయుగాదిః కుశ్వేశ్వరస్వామినాం రథోత్సవః భు౦-౪౭చ౨౮
౧౮	౧౮	౭	కుబు	ఆ॥ ౧౦-౩౫ ధ౧౫-౯ పరి౯-౨౧ నాగవం౧౦-౩౫ ఔ౫-౫౬ ౭ తిథిః ర్గాకుశు ధని అ౨౨౨ ఈశ్వరస్వామినాం త్రిశూలస్నానం॥ శ్లో॥ పర్వంతూదయయుక్తం చేన్మాసనక్షత్రసంయుతః। అపభ్యందరతత్తిదోకార్యంసౌ తుప్పార్వదినేథవేత్ శేషపవ్యాధిసర్వత్రైవ సమాచరేదితి ॥ స్వాగ్ర హాతూటః భు౦-౫౯చ౨౯

	శరా	కు	
	కుజ మం ధ-శు శుగురుశు-మ-బు బుగురుశ మ-శు		
ర			
శుబు	కు	కె	

౧౯	౧౯		ర	శు॥ సో॥ [illegible] ద్వితీయా [illegible] చంద్ర దర్శనః భు౦-౫౮
౨౦	౨౦		బుశు	శుం॥ [illegible] తృతీయా [illegible] శ్రీసత్య వేదతీర్థానాం పుణ్యదినం భు౧-౭ప౧
౨౧	౨౧	౧౦	ర	బు॥ తృ౧౬-[illegible] సౌమ్య [illegible] మీనాయనః [illegible] భు౧-౧౬ప౨
౨౨	౨౨	౧౧	రబు	గు॥ [illegible] పంచమీతిథిః మహా [illegible] ప్రవేశః [illegible] శాంతచతుర్థీ భు౧-౨౫ప౩
౨౩	౨౩	౧౨	శు	శు॥ [illegible] షష్ఠీతిథిః నిర్గమః [illegible] భు౧-౩౫ప౮
౨౪	౨౪	౧౩	శుబు	శ॥ [illegible] సప్తమీతిథిః [illegible] శ్రీసత్య వ్రతతీర్థానాం పుణ్యదినం భు౧-౪౪ప౫
౨౫	౨౫	౧౪	శు	ఆ॥ [illegible] ఘటికాభావః [illegible] మంగళగిరి నృసింహస్వామి నామోత్సవారంభః భు౧-౫౩ప౬
౨౬	౨౬	౧౫	బు	సో॥ [illegible] జ్వాలాముఖీయోగః [illegible] భు౨-౨ప౭
౨౭	౨౭	౧౬		మం॥ [illegible] ప్రతిష్ఠాపనయోగ్యతిథిః భు౨-౧౧ప౮
౨౮	౨౮	౧౭	బుశు	బు॥ [illegible] నూతనవస్త్రధారణం భు౨-౨౦ప౯
౨౯	౨౯	౧౮	రబు	గు॥ [illegible] నృసింహద్వాదశీ [illegible] భు౨-౨౯ప౧౦
౧	౩౦	౧౯	శు	శు॥ [illegible] మంగళగిరి నృసింహస్వామి నాం పున్నాగవృక్షసేవ భు౨-౩౮ప౧౧
౨	౩౧	౨౦	బుశు	శ॥ [illegible] శివసన్నిధౌ స్నానం నృసింహస్వామి నాంగరుడోత్సవః భు౨-౪౭ప౧౨
౩	౧	౨౧	ర	ఆ॥ [illegible] పూర్ణిమా [illegible] మంగళగిరి నృసింహస్వామి నాం రథోత్సవః భు౨-౫౬ప౧౩
౪	౨	౨౨	బుశు	బు॥ సో॥ [illegible] మంగళగిరి నృసింహస్వామినాం వసంతోత్సవః భు౩-౫ప౧౪
౫	౩	౨౩		మం॥ [illegible] ద్వితీయా [illegible] భు౩-౧౪ప౧౫
౬	౪	౨౪	రబు	బు॥ [illegible] భు౩-౨౩ప౧౬
౭	౫	౨౫	శుశు	గు॥ [illegible] భు౩-౩౨ప౧౭
౮	౬	౨౬	బు	శు॥ [illegible] వృక్షభేదః భు౩-౪౧ప౧౮
౯	౭	౨౭	బు	శ॥ [illegible] భు౩-౫౦ప౧౯
౧౦	౮	౨౮	రగుశు	ఆ॥ [illegible] (వృక్షభేదః భు౩-౫౯ప౨౦)
౧౧	౯	౨౯	బు	సో॥ [illegible] ఘటికాభావః [illegible] వస్త్రధారణం భు౪-౮ప౨౧
౧౨	౧౦	౩౦		మం॥ [illegible] భు౪-౧౭ప౨౨
౧౩	౧౧	౧	రశుబుశు	బు॥ [illegible] పుణ్యకాలః
౧౪	౧౨	౨	బు	గు॥ [illegible] వృక్షభేదః భు౪-౨౬ప౨౩
౧౫	౧౩	౩	శు	శు॥ [illegible] భు౪-౩౫ప౨౪
౧౬	౧౪	౪	రబు	శ॥ [illegible] భు౪-౪౪ప౨౫
౧౭	౧౫	౫		ఆ॥ [illegible] భు౪-౫౩ప౨౬
౧౮	౧౬	౬	బుశు	సో॥ [illegible] భు౫-౨ప౨౭

శ్రీవిక్టోరియా మేరీరాణి.

శ్రీ క్రూ ప్రభువుగారు.

శ్రీ హార్డింజి ప్రభువుగారు.

ఈశ్వరస్తుతి.

మ. రా. శ్రీ, చెన్నాప్రగడ భానుమూర్తి బి. ఎ., ఎల్. టి. గారిచే విరచితము.

ఉ॥ ఇందును నందు నెల్లెడల నెల్ల చరాచరవస్తుజాతమం
దుండగ బాహ్యమంతరమునుం గలయన్ఘటకంకణాదులం
బొందిన యాకవంబుగతిఁ బూర్ణతనుండు నఖండసచ్చిదా
నందమయైక తేజము ననారతము న్మదిలోఁ దలంచెదన్. 1.

ఉ॥ భూతములందు నేకగతిఁ బూసలలోపలదారమట్లను
స్యూతత నేకతత్త్వమయి శుద్ధసువర్ణ మనేక భూషలా
భాతి నుపాధిభిన్నమయి భాసిలుచుండి వివేకదృష్టికిం
జేతన మాత్రరూపమగు చిన్మయ తత్త్వము నాశ్రయించెదన్. 2

శా॥ ఏ తేజంబునఁ జేసి కన్నుగనునో యెద్దాన సర్వేంద్రియ
వ్రాతంబు న్నిరతంబు స్వస్వనియత వ్యాపారముల్సేయునో
యే తేజంబెడఁబాయ వే కవియునో హేరాళవుం జీఁకటుల్
ఆ తేజంబున కాకరంబగు నఖండాత్మన్మదిన్నిల్పెదన్. 3.

శా॥ ఏ తేజంబనలార్క విద్యుతులకున్ దీప్తిచ్ఛటల్గూర్చునో
యే తేజంబిడుఁ జంద్రతారకలకుం తేసౌమ్యకాంతివ్రజం
బే తేజంబు లవంబు కారణము దానీలోకమందొప్పునా
నా తేజోమయవస్తుజాతమునకున్ ధ్యానింతు నత్తేజమున్. 4.

ఉ॥ ఏ మహితాత్ము నాజ్ఞఁ జరియించుచు నించుక వహ్నివాయువుల్
భూమియు నాకసంబు జలముల్పదదాటఁగ నేరవెన్నఁడున్
ఏ మహిమానిధానమగు నెల్ల విభూతులకున్నిదానమే
నా మహనీయ తత్త్వ మనయంబుఁ దలంచెద నాత్మశుద్ధికిన్. 5.

చ॥ ఎవఁడు గణింపఁగానలవి యీనియజాండములెల్లఁ ద్రిప్పువాఁ
డెవఁడు తదాశ్రితంబులగు నెల్ల చరాచరమౌళి మన్పువాఁ
డెవనియలంఘ్యశాసనములించుకయేనియు మేరమీరవీ
భువనములున్నసు స్తమగు భూతచయంబును వానినెంచెదన్. 6.

చ॥ అనఘుపిపీలికాది మనుజాంతము గాఁగల నీదుసంతతుః
ల్మనుటకునాయితంబయిన మందిరమౌ భువి కెల్లఁ దారకా
గణమణిదీపికానిచయకాంతివిచిత్ర మహావితానమై
తనరు నభంబు నీమహిమఁ దప్పక చాటుజగజ్జనాళికిన్. 7.

చ॥ అనిశము శ్రాంతిలేక వియదంతముదాకఁ బరిభ్రమించునా
వనరుహమిత్రుఁ డెప్పుడును వార్ధిపరీత పమస్తధాత్రియం
దనయముఁ జూచుచుండు భవదద్భుతచాతురియుం ప్రసాదము
న్జనులకు నంతరంగమున సంతసమచ్చెరువుం బెనంగొనన్. 8.

చ॥ ద్యుమణియుఁ గ్రుంకునంతనె ప్రదోషతమంబొకయింత గ్రమ్మవే
గమె హిమధాముఁడందికొని కాంచెడు వారలకెల్ల సర్వముం
గమలహితోదితంబునె పునఃకథనం బొనరించు నీకథ
ల్గమలహితాదులందరు దగన్గణుతింప సమాప్తినొందునే. 9.

ఉ॥ పూనికతోడ నీకథనె బోధయొనర్చుగదా గ్రహాళి రే
యేనికిఁ జుట్టు నన్వెలుఁగు టిక్కలగుంపును నీయువంతమే
నూనము నూనముం జెప్పుడు సుద్యగదే భువనైకవంద్య లో
నూనినభక్తి తత్పరతనోలిఁ బ్రపంచమునందు నెల్లెడన్. 10.

చ॥ భువి నివి చుట్టి మానమునఁ బోవుటగాంతుమె కాని యేమియుం
జెవివిన నేరదేల యని చెప్పుట యొప్పను మాదుజ్ఞానపుం
జెవినిది యెల్లఁ గీల్కొనఁగఁ జేసిన యంతనె తెల్లమౌకదా
వివిధవిచిత్రవస్తుయుతవిష్టపకర్తవు నీవకా మఁటన్. 11.

ఉ॥ కన్నులనంధకారములు గ్రమ్మకయుండఁ బవల్దివాకరు
న్విన్నెలరాత్రులిచ్చుటకు వెన్నెల ఱేనినిటిక్కతండము
ల్మిన్నలలంకరింపఁ గరుణించిన మేటివి నీవ కావె యా
పన్నశరణ్య నీమహిమ ప్రస్తుతి సేయ దరంబె యేరికిన్. 12.

ఉ॥ కన్నులఁ గానఁ జేయుటకుఁ గౌముదినిచ్చుటె కాదు జ్ఞానపుం
గన్ను వివేకపుంజ ఘనగాఢతమః పటలాంతరంబున
న్విన్నదనంబునొందక వినీతినెఱుంగ వివేకకౌముది
న్మన్ననతోడ నిచ్చితివి మర్త్యులకీవు దయాపయోనిధీ. 13.

ఉ॥ వెన్నెల నన్నిరాత్రులను బ్రీతినొసంగఁగ నేర్తువైన సం
పన్నులకల్మియు న్మరి విపన్నుల యాపదయు న్మహీస్థలిం
గ్రన్నన నేగుఁగాని కలకాలము కాపురముండదన్న మా
టన్నరుఁ డెన్నఁడున్మదిని డాయఁగనోపఁడు గాన దానిమా
కన్నులఁ గట్టఁ బూనితివి గాకిల నీకు నసాధ్యముండునే. 14.

చ॥ సకలచరాచరాత్మకవిశాలజగద్రచనాద్భుతక్రియా
ప్రకటితశిల్పచాతురికిఁ బాత్ర మగారము విశ్వమే నిర

క. ప్రాజ్ఞుఁడు రమించు నొక్కఁడ, ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ బ్రీతిఁ బరఁగఁగఁ జేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుం డగుఁ, బ్రాజ్ఞుఁడు గలహమునఁ దొట్టు పడక తొలంగున్. భా. శాం.

గ్ధకములు పర్వతక్రతు ధరణ్నర కల్పిత దేవమందిర
ప్రకరములన్న బుద్ధిమదిఁ బొడుకొనుం దలపోసిచూచినన్. 15.

ఉ॥ నీలనభం బుడుప్రకరనిర్మలదీపసహస్రశోభితం
బౌలయమెన్న నీవు మఘవాశ్మవినిర్మిత మింద్రచాపశో
భాలలితామలాం బుధరపంక్తి తిరస్కరిణీచయంబు శం
పాలతికాళి తోరణపుఁ బాళి మహీస్థలిపాద పీఠమున్. 16.

చ॥ అనుదినము న్వసుంధర సమగ్రగతి న్ఫలపుష్పవంతతు
ల్దనరఁగ నిచ్చి నిచ్చలును తావక పావన పాదపంకజా
ర్చనమొనరించుఁగాలములుచాటెడు నీమహిమాదు లెప్డునీ
యనుచరవర్గ మీపృథివి యాదిగగల్గిన పంచభూతముల్. 17.

చ॥ బిలబిల నెల్లదిక్కులను బెంపువహించెడు నీదుసంతతి
న్నిలుపు సురక్షితంబుగను నిచ్చలుగంధవహుండు కుక్షిలో,
నలరవి వేయిచేతుల జలార్ణవమందలి క్షారవారిని
ర్మల రసమున్గ్రహించుచు నిరంతర కాంతుల సర్వచేతనం
బులకునుఁ జేతనత్వమిడి పోషణసేసెడు, మేఘుడెంతయు
న్సలలితవారి పూరముల సస్యసమృద్ధినిగూర్చుచుండు, నీ
యిల వివిధౌషధీరసములిచ్చెడు నీప్రజకావసంతుఁ డు
జ్జ్వలకుసుమాది సంపదలఁ బాదపపాళి కనుగ్రహించుచుం
గలపిక కూజితంబులను గమ్మనితావుల నింద్రియాళికిం
జిలుకు నపారసౌఖ్యముల, నిద్దపువెన్నెలగాయుచందురుం
డెలమిని బాల్దరింప, ఘటియిల్లెడు నీకనుసన్న నిన్నియు,
న్దలమెనుతింప నీదు కరుణాపరిపూర్తి దయాపయోనిధీ. 18.

చ॥ ఇల భవదీయమౌ క్షమ మహీధరము దార్ఢ్యము మిన్విభుత్వమున్
జలదము నీవదాన్యతను చంద్రుడు నీదు దయాప్రసాదముల్
జలనిధి నీగభీరతను శైలములున్నతినిం బ్రభంజనుం
డలఘు భవద్బలోద్ధతి నహర్పతి తేజముఁ జాటుచుండెడున్. 19.

చ॥ పెళపెళమంచు పిడుగులును వెంబడి వృష్టియునిచ్చు మేఘుడు
న్శిలలుద్రవింప వెన్నెలలుఁజెన్నెసలారు సుధాకరుండుమో
డులు చిగురింపఁగాఁ గరపటుత్వము నూపు వసంతుడెప్డునీ
లలితచమత్క్రియారచన లక్ష్యములై కనుపట్టుచుండెడున్. 20.

ఉ॥ ఔతవసించు కప్ప కుదరస్థితినుండెడు పిండకోటికి
న్నేమ్తయు నీరుగాలి యిడి మేవడి జీవమునిల్పనోపు నీ
చేతలు చిత్రముల్దలఁప జీర్ణతరుత్వచమందునాభిలోఁ
బూలికరీషమధ్యమున భుక్తియొసర్తువు ప్రాణికోటికిన్. 21.

ఉ॥ ఏ నెటు గాంతు నేపగిది నేర్పడగ న్వినుతింతుని న్నవా
ఙ్మానసగోచరుం బరమమౌని దురాపదు నిత్యునవ్యయున్
ఈనిఖిల ప్రపంచమున నెయ్యెడఁజూచిన నీవిలాసము
ల్గానగనౌనె కాని మరి కానగనేరను నిన్ను నెమ్మెయిన్. 22.

చ॥ వితత నభోంతరాళములు వేయి యుగంబులు సాచ్చిచూడ నీ
యతులిత నైజరూప లవమైన గ్రహింపగ నేర్చుటెట్లు శా
శ్వతుఁడ వనాది మధ్యుఁడవు శక్యమె నిర్గుణకాలభాగ ని
శ్చితుఁగ నెఱుంగ నెవ్విధము శేముషిగల్గిన యట్టి వారికిన్. 23.

ఉ॥ కావున దేవ నిన్నెఱుఁగఁగల్గుటకుందగు సాధనంబుల
న్నీవయొసంగ గావలయు నెమ్మినసుగ్రహముంచి నాపయిం
గేవలమూఢుడం జడుడఁ గిల్బిషమగ్నుడ నిన్ను వేడెదం
గావుము కావు మో వరద కావు మనాథు ననున్దయానిధీ. 24.

మ॥ విషయేచ్ఛావిషబీజ జాతము సదావిర్భాతిమ త్స్వార్థదు
ర్విషపూర ప్రవివర్ధితంబు నుదయద్వేష ప్రసూనంబు కి
ల్బిష శైవాలవతీతటీరుహము దుర్భేద్యంబు సంసారపు
న్విషవృక్షంబు దయాశమాది సుఫలోపేతంబుగాఁజేయ వే. 25.

ఉ॥ నీ కృపగల్గెనేనియును నిక్కము నీరధి మేరువయ్యెడు,
న్వీకజ్వలించు నగ్నిశిఖ వేహిమపూరముగు, న్విషోగ్రద
ర్వీకర దంష్ట్రిలం దమృతవృష్టి జనించెడు, మిత్రిత్రల్లియా
నాకుఁదరంబె నీయఘటనాఘటనాద్భుత శక్తులెంచగన్. 26.

చ॥ ఇసుమున వేగువారలకు నెల్లెడఁదోచు పయఃప్రపూరముల్
వసుమతి వేసవివ్బడల వర్షముఖంబగు మేఘబృందముల్
శిశువు ధరిత్రిజారగనె చేపెడు స్తన్యముతల్లిఱొమ్మునన్
వశమె నుతింప నీకృపయు వత్సలభావము జీవకోటిపై. 27.

చ॥ దిసమొలఁ దిండికై యలయ దేహము వజ్రనిభత్వమందెడున్
దొసగులఁ దోగుచిత్తములఁ దోచెడు సౌమ్యమృదుత్వసంపదల్
ప్రసవపు వేదనల్గడవ ప్రస్ఫుట పుత్రసుఖంబు చేకురున్
వశమె నుతింప నీకృపయు వత్సలభావము జీవకోటిపై. 28.

శా॥ ఏవంకం బరికించి నం దొసఁగులే యీరీతి సౌఖ్యోచ్చయ
ప్రావిర్భాతికి హేతుభూతములుగాఁ బ్రజ్ఞాయుతిం జేసి తీ
వీవింతల్దలపోయ సుప్పతిలు నెంతేవిస్మయంబాత్మల
న్దేవా తావక చాతురీమహిమ వర్ణింపం దరం బెట్లగున్. 29.

మ॥ అనఘా నీవిమలాంతరంగమొక యావంతేనియుం గందినన్
ఘనపం క్తులవిఁ గప్పసాంద్రతమము ల్గ్రమ్ము న్నభవిన్విద్యుతు
ల్వినువీథిం దులకించి మించెను మొయుల్వ ర్షవ్యన్ముఖంబయ్యెడుఁ
న్వెనువెంటంబడి సర్వతోముఖముగా వీతెంచుజంఝానిలం
బు నిజోద్ధత్యవిపాట్యమానవిపతద్భూజాగ్రశాఖోగ్రమై. 30.

అమృతాంజనము:—పార్శ్వపునొప్పుల బాఱిదోలును పడిశముల నాపును. వెల 0-8-0.

తామిరతములము:—అన్ని విధములయిన చర్మరోగములబాపును వెల 0-6-0

చ॥ తరువులు గూలు వారినిధి తల్లడమందె తరంగఫేనము
ల్బొబ్బరల నభంబు చాయలకుఁ బొంగి ధరంగబలింపఁజూచు ని
ర్ఝరములు మిట్టులెక్కు గిరిసంచయ మూరగిలు న్మహానదు
ల్మరలి యనేకశాఖలయి మార్గము దప్పు సమీరణాహతిన్. 31.

మ॥ పటుజంఝానిలచోదితంబులయి భాస్వత్తిగ్మభానుప్రభా
పటలంబుం గబళించి మించి తమమున్బ్రహ్మాండభాండంబులం
దెటుచూడంగవియించి పృథ్విపయి నెంతేవారిపూరంబులు
త్కటమై వెల్లిగొనంగ వృష్టిఁ బరపున్ ధారాధరవ్యూహముల్. 32.

చ॥ తపనుఁడు మిన్నునం దనప్రతాపముఁజూపుచునుండు వేడిగా
డుపుచెలరేగివీచెడుఁ గడున్వడఁ గూర్చుచుఁ బ్రాణికోటికి
న్విపులవనాంతరంబులను వీడులపల్లెల ధూమకేతనుం
డపరిమితప్రతాపసముదగ్రత నేర్చుఁజరాచరంబులన్. 33.

చ॥ కలక యొకింతదీరగనె గాలియడంగెడు వీవసాగెడు
న్మలయగిరీంద్రశృంగములమాటుననుండి సమీరణుండని
శ్చలత వహించుఁదోయనిధి శాంతసమస్తతరంగరాజియై
జలదపరంపరల్సడలి సౌమ్యమరీచులభానుఁడొప్పెడున్. 34.

చ॥ తొలకరిఁ దీర్పఁదక్షణమ తోయదపంక్తులు మింటఁదోఁచి య
గ్గలముగు కాకరేగుచును గాసిలుభూమికి దప్పిదీర్చు శా
ద్వలములు వొల్చెడున్మరకతచ్ఛవి నెల్లెడ నేత్రపర్వమై
సలలితసస్యసంపదల క్ష్మాతలమంతయు సంతసించెడున్. 35.

మ॥ బలవద్రాజ్యరమామదజ్వరమునం బ్రాప్తించు నంతర్వ్యథం
గలమాన్నంబు ఘృతంబు పాయసము శాకంబు ల్ఫలాహారముల్
గళపర్యంతముగాగ మెక్కి మృదుతూలస్నిగ్ధశయ్యాన్సుషు
ప్తిలవంబుం గనలేని యుద్ధతులు పృథ్వీభర్తలట్లుండగా. 36.

మ. అలఘుక్షుద్వ్యథ మాన్చికోలునకునై యందందనల్లాడు చా
కలముల్మ్రింగుచు నెండవానలకు నగ్గంబై శిలాకంటక
స్థలి నిద్రించు దరిద్రకోటి సుఖనిద్రం దేర్తు వత్యంతముం
దలమే ప్రస్తుతిసేయఁ దావకదయాదాక్షిణ్యమున్రక్షకా. 37.

చ॥ పటుగతి మండు వేసవిని బట్ట పగల్సికతాస్థలంబున
న్నిటలము స్వేదపూరముల నిండ శ్రమంపడి సుర్రిక్కి యింటికిం
బొటుకునఁ బ్రొద్దుగ్రుంకఁగనె పోయిపురంగట నాలుబిడ్డలొ
క్కటఁ దనచుట్టుగొల్వఁగ సుఖంబునఁ గొండొక విశ్రమించి యా
కటి తమినందరుం గలిసి కల్గినమట్టును గంజిద్రావి పి
మ్మట సుఖనిద్రఁజొక్కెడు సముంచితభాగ్యము నుప్పరీని క
క్కటిక దలిర్పగా నొవగి, కాంచనసౌధముల న్మరిన్మణీ
ఘటిత విశాలకుట్టిమసుఖస్థలి నంచితసింహపీఠి బ్రా
కటవిభవంబునం గొలువు కార్యము దీరిచి షడ్రసాంచిత
స్ఫుటమధురాన్నపానములు పుష్పసుగంధవిలేపనంబులు
త్కటసుఖమావహింప మృదుతల్పమునన్నిదురంగనంగలే
కటునిటు బొర్లఁజేసెదవహర్నిశమున్నృపకోటి నెప్పుడున్. 38.

ఉ॥ కాలమహాస్రవంతి నడి గర్భమునందలి సైకతంబులై
గ్రాలు కుటుంబముల్విపుల రాష్ట్రములు న్గ్రహమండలంబులుం
గాలవశంబునం బెరుగుఁ గాలవశంబున నంతరించెడుం
గాలము కర్మము న్మెలఁగుఁ గ్రన్నన నీకనుసన్న నచ్యుతా. 39.

ఉ॥ నీల నభోవితానమున నిర్మలదీప సముజ్జ్వలాకృతి
న్వ్రేలెడుచుక్కలొక్కొకటి నిక్కమ యొక్కొకసూర్యబింబ మీ
లీల నసంఖ్యమైదివి వెలింగెడు సూర్యకుటుంబకోటిఁదా
నోలిభజించు నీపదపయోజము లెప్పుడు దీనరక్షకా. 40.

ఉ॥ దండిగ నీపదాబ్జముల దాస్యము సేయుననంతకోటి బ్ర
హ్మాండములందు నొక్క పరమాణువు నాజనునస్మదీయ మా
ర్తాండకుటుంబమందు నొకవ్యక్తిగ బొల్చెడుభూమిలోపల
న్ఖండములెన్నియోఁ గల వఖండముగా భువి నేలు వారలున్. 41.

ఉ॥ చండవిరోధిదర్పముల శౌర్యసముజ్జ్వలదుష్ప్రధర్షదో
ర్దండవిజృంభణంబున దురంబుల నాజడిపుచ్చి యిచ్చలం
గొండొకకాలమేలి తుదకుం దమ బొందులతోడ భూమియున్
దండితనంబువీడి తమదారిని బోయిరి గాక నిల్చిరే. 42.

ఉ॥ ఎందరు మండలాధిపతు లీగతి నేగిరి నామమాత్రులై
యెందరు పండితప్రవరు లీభువివీడిరి కీర్తిశేషులై
యెందరు సాధుశీలురు మహీమృతులైరి యశోవశిష్టులై
యందొక వ్యక్తిచర్యలకు నచ్చెరువందెదు లోకమక్కటా. 43.

చ॥ ఇలపయి నేకదేశమున నీగతినొక్క వెలుంగుకొల్గులో
పలఁ గడతేరువారి ప్రతిభాగుణలేశము పాటిసేయుచుం
దలపరు సర్వకారణుననంత విభూతులాకించు కౌత్మలం
గలదె విమోహమీదృశముగానరు తత్త్వము పామరుల్నరుల్. 44.

చ॥ చిలుకకు పండ్లు గోయిలకు చిక్కని కెందలిరాకు జొంపము
ల్జలములనాచు మీలకును శాద్వలబాలతృణంబులేడికి
న్నలినమృణాలముంచకును నత్తలుకొక్కెరకు న్మధువ్రతం
బులకును బూవుఁదేనియలు బువ్వగజేయవె దీనరక్షకా. 45.

చ॥ ఇలగల సర్వజంతువులకీగతి వానికొలంది భుక్తికై
యులవడఁజేసినాకొకని కన్న మొసంగవె యేలబేలనై
బలువగఁ దిండికై బడలి భక్తినిను న్నిముసంబు నాత్మలోఁ
దలపక ప్రొద్దుపుచ్చెదను ధర్మనిమూఢత దీనరక్షకా. 46.

క. వినుతించిన నిందించిన, ననఘా మనమునఁ బ్రియంబు ♦ నప్రియమును లే
కునికియు ప్రేసిన నైనను, గనలు వాడమమియుఁ బ్రబుద్ధ ♦ గణ్యాగుణంబుల్.

చ॥ నిగమశిఖా రహస్యములు నేరిమిమీర ననేకవారము
ల్దగఁబరికించు వారలకు దక్కవు భక్తుల చిత్తసీమలం
దగిలినరీతి నీచరణ తామరసంబుల సామనంబు హ
త్తఁగఁ గరుణింపవే యవిరతంబుగఁ జేటిగతి న్దయానిధీ. 47.

చ॥ జలజదళాళి బాహ్యమున ఝుంకృతి సేసెడు షట్పదంబులో
పలఁ జని తన్మరంద మధుపానముదంబునఁ జొక్కినంత నే
వెలుపలి పూర్వవృత్తముల విస్మృతి సేసి తదేకలీనమై
మెలఁగెడిభంగి, పామరులు మెచ్చి నిజోన్నతి ప్రస్తుతింపగాఁ
బలుమరు గూఢతర్క పథవర్తనలం గడతేరుట న్విశృం
ఖలమగు బుద్ధి నన్యమతఖండనతత్పరులైన పండితు
ల్పలుకగరాని నీయమలపాదపయోజమరందశీకరం
బలవడినంతనే కడుఁ గృతార్థతనుందురు మౌననిష్ఠులై. 48.

మ॥ మతిభేదంబుల కౌనుకూల్యతఘటింపంబూని మేధానిధు
ల్మతసిద్ధాంతములెన్నియేని రచియింపందోచె ప్రస్థానము
ల్వితతంబై బహుసంఖ్యమై వివిధమై వీనిన్విచారించిన
న్గతిసామాన్యము గమ్యమేకమునునై కన్పట్టు నెప్పట్టునన్. 49.

శా॥ ఆకాశంబుననుండి ధాత్రిఁబడుతోయంబు ల్వెసంగూడి నా
నాకల్లోలవతీముఖంబున నదీనాథుంబ్రవేశించు నా
వీకన్భక్తి యనేకచిత్తములనుద్వేలంబుగాబుట్టియ
స్తోకానేకమతప్రచారసరణిం దోతెంచు నీపాలికిన్. 50.

ఉ. నీపదపంకజంబులను నెమ్మిభజించెడు నట్టివారికిం
బాపముపుణ్యము న్భవము బంధము కర్మము సర్వధర్మము
ల్వేపడిపోవు కాయఁగని వెంటనె డుల్లెడు పువ్వుచందమై
యాపయి శాస్త్రమేటికిఁ బ్రయత్నమదేటికి వాదమేటికిన్. 51.

చ. తడవ్రుల ధర్మహానియు నధర్మసమున్నతి దోచుపట్టుల
న్వడిభగవన్నియుక్తి ననవద్యచరిత్రులు శాంతచిత్తులుం
గడఁగి యనర్థవారకముగా పరమార్థము తేటజేయుచు
న్నుడివిన బోధలే వెలయు నూత్నమతంబులుగాగ నెల్లెడన్. 52.

చ. అనులిన చిత్తసాధనసమర్థము ధర్మము దేశకాలపా
త్రములను బట్టిమారినను దగ్గతమైచను సూక్ష్మధర్మసా
రమునకు మార్పులేదు వివరంబుగ దానినెఱుంగకున్న ధ
ర్మము సవరింపఁ బోఁజనదు ప్రాజ్ఞులకెంతటి వారికేనియున్. 53.

చ. చదువులవల్లఁ జొప్పడదు సద్గురుబోధల రాదు యుక్తిచేఁ
గుదురదు కర్మనిష్ఠ సమకూరదు భక్తిలభింప దేమియు
న్మది పదిలంబుగాక పరమంబగు తత్త్వము ధాత్రినెట్టి కో
విదులగు వారికేనియును వేయివిధంబులఁ బోల్చిచూచినన్. 54.

చ॥ మదిపదిలంబుగాగఁ దగుమార్గము లారయనన్మతంబులం
దొదవుటఁజేసి యన్నియుఁ బ్రయోజనవంతము లంతరంగశు
ద్ధిదములు శ్రద్ధధానులకు దీనినెఱుంగక చాపలంబునం
గుమురొకయింతలేకెపుడుఁ గ్రొత్తలె కోరుదురెందుఁబామరుల్.

ఉ॥ ఏమతమైననేమి మరియేపథమైననునేమి యింద్రియ
గ్రామము నిగ్రహించి తగుశ్రద్ధయు భక్తియు సేకరించినన్
ఏమతమైననేలమరి యేపథమైనను నేల నింద్రియ
గ్రామవశంబునం దగిలి శ్రద్ధయు భక్తియునుజ్జగించినన్. 56.

చ॥ ఇలమత మారయ న్నరుల కేర్పడినట్టిదిగాన మానవు
ల్దొలుతఁ బశుత్వముం దొలఁగఁద్రోచి నరత్వము స్వీకరింపగా
వలె మతమున్గ్రహింపఁగను వాంఛజనించిననేని ధాత్రిఁగే
వలపశువృత్తి వర్తిలెడు వారలకేల మతప్రచారముల్. 57.

చ. మతము ప్రధానమే మతి సమంచితశుద్ధి నెసంగకున్నచో?
మతము ప్రశస్తమై దురితమగ్నులఁ గాంచమె లోకమందునన్?
మతమునఁ బోవునే మతిసమంచిత శుద్ధి పొసంగియున్న? నే
మతములఁ గానరారు జనమాన్యచరిత్రులు ధాత్రిలోపలన్? 58.

చ॥ నరుఁడయి గైకొనన్వలె మనఃపరిశుద్ధికినై మతంబుఁ ద
త్పరుఁడయి ధర్మనిష్ఠ వెసఁబాపవలె న్మదిలోని కల్మషం
బరసి నిజాంతరంగమున స్వచ్ఛత చొప్పడనేని పిమ్మట
న్గురుచరణంబు పట్టి కనుఁగోవలె తత్త్వము శాస్త్రపద్ధతిన్. 59.

చ॥ ఎదఁ బశువృత్తినిల్పి పయి నేమత తత్త్వము మాటువెట్టినం
గుదురదు చిత్తశుద్ధి జనకోటుల వంచన ముందుముందు శ్వా
పదమున మేకవన్నె క్రియఁ బాపముసాగు ననర్గళంబుగాఁ
దుది నిరయం బవశ్యమును దోడ్పడనుండునె యట్టివానికిన్. 60.

చ. మదిపదిలంబుగాక పరమంబగు తత్త్వము పొంతఁబోయినం
గుదురదు బ్రహ్మనిష్ఠనోన గూర్చినదెల్లను నిష్ఫలంబగు
న్మొదటికి మోసమౌఁ బసరు పూపను బండగ వేయఁ గుళ్లుఁగా
కొదవునె పండుదాన జనులూహ యొనర్పరుగాక ధాత్రిలోన్.

మ॥ పశువృత్తి న్మతచర్చసేయు నతఁడౌఁ బ్రత్యక్షమౌ రాక్షసుం
డశనాయాపరతంత్రుడై మెలగు హింసాసక్తి నెల్లప్పుడున్
పశిగాఁపండి యశాస్త్రపక్షిఁ బరతత్త్వప్రాప్తికై చూచువాఁ 62.
డు శమంబందక బ్రహ్మహంతయయి భ్రష్టుండై నశించుందుదిన్.

ప్రవృత్తిమార్గము.

మ. రా. శ్రీ, చెన్నాప్రగడ - భానుమూర్తి బి. ఎ., గారిచే రచియింపఁబడినది.

చ॥ అనయముఁ బామరుం డెపుడు స్వార్థపరాయణుఁడై యొనర్చు నా
పనులను ధర్మనిష్ఠవలుపన్వలెఁ బ్రాజ్ఞుఁడును న్ఫలాభిసం
ధిని విడనాడి యట్లుమన నిర్మలమయ్యెడు నంతరంగ మా
వెనుక నిజాత్మతత్త్వము వివేచన సేసి కనుంగొనన్వలెన్॥

మ॥ అపి తత్త్వం త్వయిచేదపాస్తమఖిలం చాధ్యస్తమంచుం గురుం
డుపదేశింపగ నంతరంగమున యందొప్పారు నారోపితం
బవనీతంబయి యొక్కసారిగ నుసోహం బ్రహ్మయస్మీత్యయం
బపరోక్షంబయి స్వప్రకాశమగు లే ఖ్యాతంబు జ్ఞానంబు నాన్॥

చ॥ కలుషితమైన నీటను ముఖప్రతిబింబము దోచనట్లు తే
కలుషితమయిన చిత్తమునఁ గల్గదు జ్ఞానము గాన మున్నుగా
నలనరుపన్వలె జ్జనుడు స్వచ్ఛతఁ జిత్తమునందు నాపయి
న్సలుపవలె న్విచారమును జ్ఞానముఁ గూర్చి వినిర్మలాత్ముఁడై॥

చ॥ ఘనమనుకౌర మోహమయ గాఢత మోంతరితాత్మ తేజుఁడై
జనుఁడు ఫలాభిసంధినొకసారిగ వీడఁగ లేఁడు దానికై
తనసుఖమాత్మఁ గోరి మును దానొనరించెడు నట్టి ధర్మము
ల్వానరుపఁ గాఁగ డంగవలె లోకహితార్థము దారఁ జిత్తుఁడై॥

మ. తనయందుందన చౌ కుటుంబమున నత్యంతాను రక్తాత్ముఁడై
జనుఁ డేప్రొద్దుఁ జరించుచుండునిది నైజప్రాప్తధర్మంబు త్రి
ప్పన సాధ్యంబగు నైజమిద్ధరఁ జిరాభ్యాసంబునం గాక కా
వునఁ గర్తవ్యము దారధర్మరతి యెప్డున్నైజ సంశుద్ధికిన్.

మ. నిరతాభ్యాసము నైజతుల్యముగఁ టన్దేహాంబలం దాత్మతన్
ధరనాత్మీయతనొప్పులంటునఁ జిరాభ్యాసంబు చేఁగాంతు మీ
తెఱఁగొప్పన్నిజదేశ ఘస్జనులనాత్మీయత్వ మధ్యస్తమై
స్థిరమై యాత్మలనిల్చునేని విలసద్దేశాభిమానంబగున్.

మ. మమకారంబును మిత్రదార సుతసంబంధి ప్రపంచక్రియన్
గ్రమియింపన్వసుధాకుటుంబకత సౌకర్యంబు సంకేపరుం
గ్రమయుక్తిన్వసుధాకుటుంబకుఁడు నిష్కామక్రియాసక్తిఁ జి
త్తమలంబుం దొలఁగింపఁదక్షుఁడయి తత్త్వప్రాప్తికిం బాత్రుఁడౌ

మ. తనవారన్మతి యాక్రియం గ్రమత శుద్ధంబై తుదిన్ధాత్రినె
ల్లను స్వీయంబుగఁ గైకొనందగు విశాలత్వంబు నశ్మించుచో
వ్యానస్వార్థంబు పరార్థమంచును మహావ్యామోహ ముల్దీరిన
న్జనునిష్కామత సర్వధర్మములు నైష్కర్మ్యంబు నుంజొప్పడున్

శా. సంకల్పంబు ఫలాభిసంధి విడి స్వచ్ఛంబైనయా వెన్కని
ష్పంకంబయ్యెడు నంతరంగ మొగి శశ్వత్ప్రాప్త జన్మోద్ధితా
తంకావాపకమైన కర్మములు బంధప్రాప్తికిం గాక హృ
త్పంకేజప్రవికాసకంబులయి తత్ప్రాప్తి మూలంబులౌ.

మ. క్రమతం జిత్తము శుద్ధమౌటకిది మార్గంబారయం దక్క మా
ర్గములత్యంతదురాపము ల్సకలసంగ ర్మంబులన్నిగ్రహం
బమరంగాని తలంపులన్నిలుపుటత్యంతంబు నిందుష్కరం
బును హృక్లేశయుతంబు ప్రచ్యుతియు నెప్డున్సిద్ధమస్పష్టమున్.

చ. భువిని ప్రవృత్తిఁ బుట్టు ఫలభోగ విరాగము పోల్చి చూచిన
న్దివిజలదంబునీడల జనించిన చిచ్చురపిన్గు చందమై
యవిరతము న్రగుల్కొనుచు నాత్మ వెలింగను నారదేమిటం
బ్రవిమలచిత్తశుద్ధికిని బ్రాజ్ఞతనుండను సాలవాలమై.

మ. మమకారంబు విశుద్ధమై విజయగా మార్గంబు మర్త్యాళికు
త్తమమీపద్ధతి గాంచు దీనజనుఁ డాత్మప్రాప్తియు న్వానిసం
ఘము నిత్యోన్నతి పాత్రమై యుభయ సౌఖ్య ప్రాపకంబైనయీ
క్రమమౌన్యుక్తికి సంఘరాశికరయంగా ముక్తికి న్భుక్తికిన్.

మ. జనసామాన్యము లీప్రవృత్తిపథము న్సమ్యగ్గతిం బూనినం
గను దేశంబులు ఖండముల్వసుధయుం గాలక్రమ ప్రాప్తి భు
క్తిని ముక్తిం గ్రమతన్నివృత్తిపథయుక్తింబోవ గానర్హులెం
దును నీకాలము వారిలో నరయఁ గాదు ప్రాప్తి పురిద్ధాత్రిలోన్.

మ. అవనిన్నిత్యమునిత్యముం గలిసి నిత్యప్రాప్తికై వేయుతీ
ప్రవిరక్తిం దమసౌ ప్రవృత్తియనసంగం బన్యమంత స్తమో
భవ దుర్వేద సముద్భవం బియహాభ్రింశోన్ముఖంబెప్డు దీ
నివివేకింపఁ గార్యకర్మచయము న్వేదంగ రాదెన్నఁడున్.

చ. భువినివిరక్తి నాగభంగభోగ విరక్తియు గాని కార్యక
ర్మనికతి గాదు కేవల తమఃప్రభవంబది యింద్రియంబుల
ర్థవిషయ చింతనుండి విహితంబగు కర్మము లుజ్జగించిన
న్బ్రవిమలమౌనె చిత్తము మనఃపరిపాకము లేనివారికిన్.

చ. తలపులు నిల్పనుద్యులకు ధర్మమెనుమ్మనకూల సాధనం
బిలపయిమఖ్య మాధిక్యతలెల్లను సంగము వీడి సల్పఁగా
వలెఁ గడు ప్రముత్తులయి స్వస్వవిధాయక కార్యకర్మముల్
నిలువ నిగ్రహంబెడనలీక నివృత్తిమనఃప్యకోటికిన్.

చ. అనవరతాను భూతిమెయినన్యమెఱుంగక జ్ఞాననిష్ఠులై
చనుసనకాదులుం బరవశత్వము చొప్పడ భక్తినిష్ఠులై
తనిసెడు నారదాదులును ధర్మము లొంటను నన్యమేమియుం
గనఁబడకట్టి వారలకు కార్యము కర్మము లేమివారికిన్.

చ. ఉనికి యచాల తాదృశుల మర్వసమస్తము నుద్ధరింపగా
బనియొకఁ డుండునే త్రిగుణపద్ధతి మీరినవారికెంకికిన్.
ఘనతర భక్తినిష్ఠులను జ్ఞానవిభూతికి మార్గదర్శకుల్
జనులకుఁ దోఁచిపోవుటయె చాలు మొకో క్షణమాత్రమేనియున్.

కవిత్రయప్రశంస.

మ.రా.శ్రీ, శతఘంటము వేంకటరంగశాస్త్రిగారిచే వ్రాయఁబడినది.

దేశభాషలలోనెల్ల నత్యంత మధురంబని ప్రశస్తిఁ గన్న తెనుఁగుభాషను భూషించి పోషించినవారు ముఖ్యముగా నన్నయభట్టు, తిక్కనసోమయాజి, యెఱ్ఱాప్రెగ్గడ యను నీముగ్గురు మహాకవులని తెలుఁగువారికెల్లఁ దెల్లంబు. వ్యాకరణశాస్త్రమునకుఁ బ్రవర్తకులై పాణిని కాత్యాయన పతంజలులా శాస్త్రసంప్రదాయమున మునిత్రయమని పేరుగాంచినరీతిని నీముగ్గురును దెనుఁగుభాషకుఁ బ్రవర్తకులై కవిత్రయమని పేర్కొనంబడుదురు. పెక్కులేల ? వీరుద్రొక్కినదే తెలుఁగుభాషకుఁద్రోవ. వీరిప్రయోగమే లక్షణము. వీరు పల్కినదే ప్రమాణము. వీరు ప్రయోగించి యుండరేని యయ్యది వ్యాకరణ విరుద్ధమైనను బ్రయోగార్హంబు. ప్రాణగొడ్డము మున్నగునవి ప్రయోగార్హంబు లయ్యెఁగదా.

వీరిలోఁ బ్రథముఁడైన నన్నయభట్టారకుఁడు శాలివాహనశకము 944 (క్రీస్తుశకము 1022) సంవత్సరము ప్రాంతమున ననఁగా నిప్పటికి రమారమి 880 సంవత్సరములకు మున్పటి ప్రాంతపుఁ గాలమున నుండెనని కవిచరిత్రమందు బ్రహ్మశ్రీ, రావుబహద్దర్, కందుకూరి వీరేశలింగముపంతులుగారు తీర్మానించి దీనికిఁ బ్రమాణముగా రాజరాజనరేంద్రుఁడు చంద్రగ్రహణ పుణ్యకాలమందు భారద్వాజగోత్రుఁ డాపస్తంబ సూత్రుఁడునగు చీడమార్యునకు గోదావరి మండలములోని "కోరుమిల్లి" యను నగ్రహారము నిచ్చినప్పటి తామ్రదానశాసనములోనున్న

శ్లో॥ "యోరక్షితుంవసుమతీం శకవత్సరేషు వేదాంబురాశినిధి
వర్తిషు సింహగేర్కే।
కృష్ణద్వితీయ దివసోత్తర భాద్రికాయాం వారేగురోర్వణి
జలగ్నవరేభిషిక్తః॥"

అను శ్లోకముఁ బ్రమాణముగా నుదాహరించి రాజరాజనరేంద్రుని యాస్థాన విద్వత్కవియగు నన్నయభట్టారకుఁడు నప్పటివాఁడేయని వ్రాసిరి. తిక్కనసోమయాజి క్రీస్తుశకము 1250 సంవత్సరము ప్రాంతమున ననఁగా నిప్పటికి రమారమి 660 సంవత్సరములకు మునుపటి ప్రాంతపుఁ గాలమున నుండెననియు, నెఱ్ఱాప్రెగ్గడ యిప్పటికైదు నందల ముప్పది సంవత్సరములకు ముందుండెననియుఁ గవిచరిత్రవలననే తెలియుచున్నది. వీరికిఁబూర్వ మాంధ్రకవులే లేరనికాని యాంధ్రభాషా కవిత్వమే లేకుండెననికాని నన్నయ భట్టారకున కీవల నెఱ్ఱనార్యుఁడు లోకవిఖ్యాతిఁగనునంతకొక్క తిక్కనసోమయాజి దక్క నితర కవులెవ్వరును లేరనికాని చెప్పను వలనుగాదు. రామాయణముఁ దెనిఁగించిన మంత్రిభాస్కరుఁడును, (దిక్కనసోమయాజి పితామహుఁడు) దిక్కనసోమయాజి కంకితముగా దశకుమారచరిత్ర దెనిఁగించిన కేతనయు, నథర్వణాచార్యుఁడును, వేములవాడ భీమనయు మున్నగు కవులు పెక్కండ్రును వారు రచించిన కావ్యములు పెక్కులునుగలవు. కలిగిన నీముగ్వురి కవిత్వమే సమస్తపండితులకుఁ బరమాదరణీయంబై పరమ ప్రమాణంబై యితరులకుఁ ద్రోవజూపఁజాలియుండుటంగాఁబోలు సర్వోత్తమ ప్రశస్తి వీరికిఁ దక్కెను. మఱియుఁ దెలుఁగుభాష కిప్పుడు దొరకునట్టి వ్యాకరణములకంటెఁ బూర్వమైన యీముగ్వురు మహాకవులు రచియించిన భారతమే ప్రమాణలక్షణంబై యొప్పిన దాన నాభారతమునకుఁ గర్తలగు నీముగ్వురు కవులే కవిత్రయమని పేర్కొనంబడి యుండవచ్చును. నన్నయభట్టు భారత భాగమునకుఁ బూర్వకాలికమైన యాంధ్రకావ్య మెయ్యదియుఁ గానంబడమిం జేసి నన్నయభట్టారకుఁడే యాంధ్రభాషను బ్రథమ కవియని పూర్వకవు లమ్మహాకవింగొనియాడిరి. వసుచరిత్రములోని

మ॥ "మహిమఁ బాగను శాసనుండు స్పజియింపం గుండలీంద్రుండు ని
మ్మహనీయస్థితి మూలమైనిలుప శ్రీనాథుండు ప్రోవఁ బమహా।
మహులౌ సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటిల్లినీ
బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁదత్త్వాగల్భ్యమూహించెదన్"

అను పద్యమునందు వాగను శాసనపదముచే నన్నయభట్టును పేర్కొనుటయు,

శ్లో॥ "వాచామాంధ్రిమయీనాంయః ప్రవక్తా ప్రథమోభవత్।
అచార్యంతం కవీంద్రాణాం వందేవాగనుశాసనమ్ ॥"

అను శ్లోకము నన్నయభట్ట స్తుతిపరమై బహువిద్వత్పరంపరానుగతముగ నమన్వితమై యుండుటయు విచారింపఁగా నన్నయభట్టు తెలుఁగు కవులలోఁ బ్రథముఁడని, పూర్వకవు లభిప్రాయ పడినట్లు నమ్మవలసి యుండెను నన్నయభట్టునకుఁ బూర్వమును గొందఱు కవులుండిరనియు, వారు గొన్ని కావ్యముల రచించిరనియు, నయ్యావి ముందు లభింపమింజేసి యప్పటికి దొరకినవానిలో నన్నయభట్టు భారత భాగము మొదటిది గావునఁ దత్కర్త యగు నన్నయభట్టున కాదికవియను పేరు మునుచెల్లెఁ గాని దానిం బ్రాచీనకావ్యములు దొరుకుచున్న యీ కాలమున నట్లు దలఁపరాదని యిప్పుడొక్క ప్రచారము పొడతెంచు చుండెనుఁగాని దాని యాథార్థ్యమిట్టిదని యుక్తిప్రమాణ పురస్సరంబుగాఁ బండితులు విమర్శించి నిర్ధారణ చేయునంతకు నన్నయభట్టు ప్రథమ కవియను బహుకాల పండిత వ్యవహారమే గతానుగతిక న్యాయమునఁ గొనుట యిప్పటికి లెస్సయగును. ఆదికవియైననేమి కాకుండిననేమి యది యట్లుండె. లాక్షణికమై రసవంతమై భావసుభగమై యర్థగంభీరమై శ్రవణ మధురమై సమస్త విద్వదాదరణీయమై యొప్పు కవిత్వము రచియించి యాంధ్రిలోకమునకు మహోపకారముఁ గావించినదాన నన్నయభట్టారకుఁడెంతటి పొగడ్తకైన నర్హుండ కాకయుండుగాదు. అమ్మహాకవి కావ్యముఁ జదువుచుఁ దదర్థమారయునప్పుడు రసజ్ఞుల కితరవిషయచింత వీడి తదేకమయత్వ మావహిల్లునని రసికులగు విద్వాంసులకెల్లఁ దెల్లంబ. అట్టి యనర్గళ మృదుకవిత్వరచన యాతనికే చెల్లును. దూరాన్వయముగా గూఢార్థపదములఁ గ్లిష్టముగఁ బ్రయోగించి తమ కావ్యములకుఁ దామే వ్యాఖ్యానము చేసినంగాని యర్థబోధముగాని విధమున రచియించుట కవిత్వప్రౌఢియని యెవ్వరైనం దలంతురేమొకాని పరమ ప్రాచీనకవుల యుద్దేశము వర్తమాన విద్వత్కవుల యభిప్రాయము నట్టిదిగాదు. సాధ్యమగునంతకు భావము సుబోధమైయుండఁగ రచించుటయే మహాకవికి లక్షణమని యందఱు నొప్పుకొందురు. ఇట్టికవిత్వము నన్నయభట్టు సొమ్మైయుండెను. ఇయ్యర్థము భారతముఁ జదువువారికెల్ల ననుభవ గోచరంబకాని యుండుగాదు. తెలుగువారిలో భారతముఁ జదువనివారును విశేషించి యాదిపర్వమేనియుఁ జదువనివారు నుండరని తలంచెదను. ఇటీవలి కొంతకాలముదనుక ను వీధిబడులలో సైతము ప్రథమశిక్ష నభ్యసించు బాలురకుఁ "బెద్దపుస్తక" మను పేరుతో నాదిపర్వమునుఁ జెప్పుట తెలుఁగుదేశమున వాడుకయై యుండెఁగదా. నూతన విద్యాభ్యాసముచేయువారికిఁ దొలుదొలుతఁ గఠినపద గ్రంథములఁ జెప్పుట యసాధ్యమనియుఁ దొలుత లలితపదగ్రంథములఁ జదివించి యందుఁ గృతార్థులైన పిదపఁ గఠినపద గ్రంథములఁ జదివించుట బాలకుల విద్యావృద్ధికి సహకారియనియుఁ దలంచి యక్షరములగూర్చి గుణించి చదువనేర్చిన బాలురకెల్ల మొట్టమొదట నాదిపర్వమే తెలుఁగువారు చెప్పుచుండిరి. కావున నాదిపర్వమత్యంత లలితశైలిఁ గ్రాలెడునని యాంధ్రిపండితులందఱు నొప్పుకొన్న విషయమనిచెప్పఁ బనిలేదు. ఈకవికిఁ గుదిరిన యనర్గళలలిత ధారాప్రచారం బసాధారణంబు. శైలి యందఱకును దెలిసియున్ననిందుఁ గొన్ని పద్యముల వ్రాసినచో నీవ్యాసమున కలంకార మగునని కొన్ని పద్యముల నుదాహరించెద.

క. తగునిది తగదని యెదలోఁ।
వగవక సాధులకుఁ బేదవారలకెగ్గుల్।
మొగిఁజేయు దుర్వినీతుల।
కగునని మిత్తాగమంబులైన భయంబుల్." ఆది. అ. 1.

మ॥ "విపరీత ప్రతిభాషలేమిటికి సుగ్రీవనాథ యీపుత్త్రిగా।
త్రిపరిష్వంగ సుఖంబు నేకొనుము ముక్తాహార కర్పూర సాం।
ద్రపరాగ ప్రసరంబుఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుంబుత్త్రిగా।
త్రపరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడుం జీతమే."
ఆది. అ. 4.

చ॥ "పొలుపుగఁ బూసికట్టి తొడిభూరి విభూతి ప్రకాశితంబుగాఁ
గలయఁగఁ దత్పురీజనులు కాంస్యమృదంగక శంఖభేరికా।
హలపటహధ్వనుల్ సెలఁగ నాటలుఁ బాటలు నొప్ప నెల్లనా।
రలు పని చేసిరచ్చనలురై పతకొద్రికి నుత్సవంబుతోన్." ఆ.అ.8.

ఉ. "మంచిభూరిభూమిసుర సమాజము నెల్లను భక్తితోడఁ బూ।
జించి యభీష్ట దానములు సేసి ధనార్థులఁ దన్పి దిక్కులన్।

నించెయశంబు బంధులకు నెయ్యురకుఁ హృదయప్రియంబుగా।
వించెవిభూతియేర్పడఁ బవిత్రుఁడు ధర్మసుతుండు నెమ్మితోఁ."

సభా. ఆ. 1.

ఉ. నన్నునుగౌఁగిలించికొని నాకదనంబు నకుఁ నిజాన్వయమా,
నన్నుచేసియొక్క మృదుశబ్దము నెమనోహరంబుగా,
నెన్నెదు నట్టిశబ్దము మునీశ్వరముఖ్య యేనెఱుంగ వ,
య్యన్నవబ్రహ్మచారి ముఖమంబురుహంబు ప్రమంబు చూడఁగన్.

అర. ఆ. 3.

ఉ. శారదరాత్రులుజ్జ్వల లసత్తర తారకహార పఙ్క్తులన్,
జారుతరంబులయ్యె వికసన్నవకైరవ గంధబంధురో,
దారసమీర సౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక,
ర్పూర పరాగ పాండురుచి పూరములంబర పూరితంబులై."

అర. ఆ. 4.

ఇయ్యదియే నన్నయభట్టు భారతరచనలో నుపల భ్యమానములగు పద్యములలోఁ గడపటిది.

తిక్కన సోమయాజి కవిత్వముంగూర్చి కొంత వి చారింతము. ఇమ్మహాకవి పేరువారననేల, తెలుఁగు కవు లందఱిలోనం గడుంబొగడ్తగన్న మహాత్ముఁడు. ఈతఁ డు దొలుదొలుత మనుమసిద్ధిరాజున కంకితముగా నిర్వ చనోత్తర రామాయణము రచియించెను. తన పితామ హుఁడైన మంత్రి భాస్కరుడు రామాయణమున గాండ షట్కము ముందే తెనిఁగించియున్నదానఁ దానుత్తర రామాయణ మాంధ్రీకరించెను. అది రఘువంశాది సం స్కృతకావ్యములరీతిఁ గేవల పద్యాత్మకమై యుండెడు. పిమ్మట నాకవి యగ్నిష్టోమముచేసి సోమయాజియై భార తముఁ దెనిగించెను. నన్నయభట్టు భారతాంధ్రీకరణము నకుఁబూని సంస్కృత మహాభారతము గద్యపద్యాత్మక మై యుండినదానం గాఁబోలుఁ దానును గద్యపద్యోభ యమయముగా రచియించెనని యెంచి యీకవియు నత నిమార్గమునే ప్రమాణీకరించి యవలంబించినవాఁడు గా వునం గాఁబోలుఁ దానును విరాటపర్వమాదిగఁ బదియే ను పర్వములు గద్య పద్యోభయ మయముగా రచియిం చెను. గద్యపద్యోభయమయ రచనగా వింపుట దనరచ నా నియమ నిరూపణమున విరాటపర్వాది నిక్రియ పద్య మున నీకవి నిరూపించెను.

ఉ. కావున భారతామృతముఁ గర్ణపుటంబుల నారఁ గ్రోలియాం,
ధ్రావలి మోదముం బొరయునట్లుగ సాత్యవతేయ సంస్మృతి,
శ్రీవిభవాస్పదంబయిన చిత్తముతోడ మహాకవిత్వదీ,
క్షావిధినొంది పద్యముల గద్యముఁ రచియించెదఁ గృతిన్.

కవిత్వ మర్మమెల్ల నిమ్మహాకవి నన్నయభట్టుకృత భారత భాగమునం గ్రహించి యంకురితత్వ దశలోనుండిన యద్దానికిఁ దన నిరుపమాన ప్రతిభావిశేషమునఁ బెంపు సంపాదించి పల్లవితత్వకుసుమితత్వ ఫలితత్వ దశలు సమ కూర్చి వన్నెపెట్టెను. సంస్కృతమున నున్నదట్లు తెనిఁ గించిన మాత్రన కవిత్వమునకుఁ జమత్కారంబు గలుగ దు. విశేషించి యియ్యర్థము పురాణేతిహాసాదులయాం ధ్రీకరణంబునెడ నన్వయించు. మఱి కవి తనబుద్ధికౌశల మున రసవంతములగు కల్పనలమర్చి కూర్చిన రచనావిశే షమునఁ జమత్కార చారుత్వంబులేపారెడు. అట్టి రచ నా చాతుర్యము తిక్కనసోమయాజికిఁగుదిరినట్టుల లితరు కమరినదిగాదు. తత్తత్సమయ సముచితమగు రసము చ దువువారికిని వినువారికి నత్యంత హృదయంగమంబుగా రచి యించుట కీతండేమార్గదర్శి. కావుననే శ్రీనాథుఁడు "వా క్రుత్తుఁ దిక్కయజ్వప్రకారము రసాభ్యుచితబంధముగ నొ క్కొక్కమాటని చెప్పెను. భారతమునందు శృంగార వీరరౌద్ర కరుణాదినానారసముల నిరూపణమున నాప్రక రణములు చదువునెడను వినునెడను విబుధులకుఁ దన్మ యత్వ మావహిల్లునని విద్వాంసులకెల్ల నంగీకార్యంబైన విషయంబని యూహించెద. ఈకవి భారత రచనారంభ మునఁ దనకవిత్వ నిబంధనలును బాండిత్య ప్రకర్షంబును జెప్పక విడిచినను దనబాల్యంబున రచించిన నిర్వచనోత్తర రామాయణమునఁ జెప్పిన నియమములఁగొనియే భారత పంచదశపర్వముల రచించెను. ఈకవి కవిత్వమునఁ దె నుఁగుపదములు మూఁడుపాళ్లుగను సంస్కృతపదము లొ క్కపాలుగనుండును. నన్నయశైలి యట్టిదిగాకున్నను జే యంబూనినకావ్య మాంధ్రవాఙ్మయముగావునఁ దెనుఁ గు పదము లెక్కువచేర్చుట లెస్సయను తలంపునంగాఁ బోలుఁ దెనుఁగు పదములు బహుళముగఁ బ్రయోగించె ను. దీర్ఘసమాసములమీఁద నీకవి కాదరములేనట్లుతో చెడు. దీర్ఘసమాసము లెక్కడనో వెదకినం గొన్నిగాన నయ్యెడు. ముఖ్యముగ నాశ్వాసాద్యంత పద్యములలో

నట్టివి గన్పట్టెడు. దీర్ఘసమాసము లిట్టివని చూపఁగాఁ బోలు విరాటపర్వంబున,

స్రగ్ధర. మాలిస్రక్సంగరంగన్మధు కరపటలీ మానసాకృష్టవిద్యా,
శాలిస్ఫారాబ్జ రేఖాంజలి ఘటఘటనాచారు ఫాలస్థలశ్రీ,
పాలశ్రేణీ విశాలాంబక కుముదవనీ బాంధవాయత్తచంద్ర,
శ్రీలీలాగాధ కాంతిస్మిత వదన రుచిస్ఫీత నాగేంద్రకేతుః."

అను పద్యమున నొక్క దీర్ఘసమాసమును రచించెను. ఇఁకనెక్కడనేనియుఁ గొన్ని దీర్ఘ సమాసములు చూపట్టిన నింతదీర్ఘతమములుగావు. చిన్నచిన్న పదములఁ గూర్చుటయే రచనాచమత్కారమని యీకవిమతము. ఇయ్యర్థము నిర్వచనోత్తర రామాయణమున,

క॥ లలితపద హృద్యపద్యం।
బులనకి తార్థంబుఘటిత పూర్వాపరమై
యలఁతి యలఁతి తునియలుగా।
వాలసంధించినవిధంబు నమరగవలయుక్॥

అనుపద్యమున నిరూపించెను. ఈకవిలోకగ్రామణి సమస్తశబ్దజాలంబు దనమనోదర్పణంబున నేర్పడుచుండఁ బ్రకృతార్థమునకును రచనకును దగినపదముల నిష్టానుసారముగ గ్రహించిరచించెఁగాని, పాదపూర్ణార్థము గాని, ప్రాసవిశ్రమార్థముగాని కష్టించి పదములచేర్చి కూర్చి రచనంగూలార్చిన వాఁడుగాఁడు. ఇందీతనికి నియమమని నిర్వచ నోత్తరరామాయణములోని,

క॥ "తెలుఁగు కవిత్వముచెప్పం।
దలఁచినకవి యర్థమునకుఁ దగియుండెడుమా।
టలుగొని వళులుం బ్రాసం।
బులునిలుపక యొగినిబులిమి పుచ్చుట చదుర్కే॥

అనుపద్యమున స్పష్టమయ్యెడు. రసము, భావము, ధ్వని, రీతి, శయ్య, పాక, మలంకారము, గుణము మున్నగువానికెల్ల నిమ్మహాకవిరచన యాధారమైయుండెడు. ఈకవి కవిత్వమున నెంతచర్చించిన నంత రసోదయంబయ్యెడుఁగాని, యొకనాఁటికిని విసుగుబుట్టదు. అలంకారములలో శబ్దాలంకారము లత్యంతాడంబరంబులేక విమర్శించువారికి శ్రుతి మధురంబుగా గోచరించునట్లు సంకలితంబులై యుండెడు. ఇంమనన్నయభట్టు శైలియు నిట్టిదే. అర్థాలంకారంబులలోఁ జమత్కారమును గూర్చునుపమోత్ప్రేక్షోల్లేఖస్వభావోక్త్యాదులీకవి కత్యంత ప్రియములు. స్వభావోక్తికితఁడాచార్యుండని చెప్పనొప్పెడు. ఏయలంకారము నిరూపించినను గల్పనలతిహృద్యంబులు. శ్లేషాలంకార మొక్కటి యీకవికి నాప్రియంబనితోఁచెడు. నన్నయభట్టు నీపట్టున నిట్టివాఁడే. కావుననే నన్నయభట్టుభారతభాగమున, "కద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు కరిమకరనికర కరాఘాత జాతవాతోద్ధూత తుంగతరంగాగ్ర సముచ్ఛలజ్జలకణాసారచ్ఛటాచ్ఛాదితగగన తలంబైనదాని, నుద్యానవనంబునఁబోలె బహువిద్రుమలతాలంకృతంబైనదాని, నాటకప్రయోగంబునుంబోలె ఘనరసపాత్ర శోభితరంగ రమ్యంబైనదాని, దివంబునుంబోలె నహిమకర భరితంబైనదాని" యనిసముద్రవర్ణనప్రకరణంబునను, దిక్కనసోమయాజి భారతభాగమున,

క॥ "ఇనుఁడు దనకపక్షునేతెం।
చినరాగముఁ బొందుటది యుచితమనగాఁ గెం।
పునమెఱసి పశ్చిమాశాం।
గనజనసంభావనముల గౌరవమొందెన్॥

అనిసూర్యాస్తమయ సంధ్యారాగవర్ణనంబునను "చనివివేక రహితు హృదయంబునుంబోలెఁ దమోదూషితంబును, విదగ్ధవనితా ప్రాయంబునుంబోలె దుర్నిరూపంబును, ఘోరాటవీ భావంబునంబోలె నిర్మనుష్యంబును, గాపురుషలక్ష్మీవిలాసంబునుంబోలె ననుపయోగ్యంబును, ననభ్యస్త శాస్త్రంబునుంబోలె దుర్గమంబును, స్వప్నలబ్ధ పదార్థంబునుంబోలె నదృష్టి గోచరంబును, విషమ కావ్యమునుంబోలె నస్పష్టాలంకారంబును, బాలిశురాజ్యంబునుంబోలె జారచోరహృద్యంబును నైనయాస్తనాగారంబు ముఖభాగస్థలంబుసేరి." యనినస్తనాగారవర్ణనంబునను నింకనుండినచో నెక్కడనేనొక్కటిరెండుచోట్లఁ దక్క దక్కినచోట శ్లేషాలంకారము భారతమునఁ బొడగట్టదు. ఈమహాకవి తెనుగునందేకాకసంస్కృతమునందును గావ్యకర్తయనియుఁ దానవితని కుభయకవి మిత్రుడనుపేరు గలిగెననియుఁ గేతనతనదశకుమారచరిత్రలోఁ గృతిపతియగు నిమ్మహాకవిం బ్రసంసించుచు నీక్రిందిపద్యమునం బేర్కొనియె.

క॥ అభినుతుఁడు మనుమభూపతి।
సభఁదెనుఁగున సంస్కృతమునఁ జతురుఁడైతా।

నుభయకవి మిత్రనామము।
త్రిభువనముల నెగడ మంత్రితిక్కండు దాల్చెన్॥

ఇమ్మహాకవిశైలి భారతముఁ జదువువారికెల్లఁదెల్లంబె. తెలుఁగువారిలో భారతము చదువనివారునూటికొక్కండైనను డుట యరిదిగదా. కావున నీకవిరసవన్మూలముల కవితామృతంబుఁ గ్రోలని తెలుఁగువారుండఁజాలరు. ఈకవిశైలి యందఱకుందెలిసి యున్న నీకవివర్యు పద్యములగొన్నింటి నిందుఁ బొందుపరచిన నీవ్యాసమునకుఁ బ్రాణముపోసినట్లగునని తలచి ఈకవిభారత భాగమునఁ గొన్నిపద్యముల నిందుదహరించుచున్నాడను.

సీ॥ నత్తమ్మిరేకుల మెత్తఁదనముదెచ్చి
యచ్చున బెట్టినట్లంద మొంది,
చక్రవాకంబుల చందంబుగొనివచ్చి
కుప్పలుచేసినట్లొప్పు మెఱసి,
చందురు నునుగాంతికందెర్చి కూర్చిబాగునకు
దెచ్చినయట్లు కోమరుమిగిలి,
యలికులంబులకప్పు గలయంతయును బుచ్చి
నారువోసినభంగి నవక మెక్కి,
తే॥ గీ॥ యక్షితిలకములఁ గుచములు నాననంబుఁ
గచభరంబున నిట్లున్న రుచిరమూర్తి
యనుపమానభోగములకు నాస్పదంబు
గాదె యీత్రిప్పలేటికిఁ గమలవదన॥ విరాట. ఆ. 2.

ఆ॥ వె॥ "అధిపయిట్టి మీకు నన్యోన్యకలహంబుఁ
నాకుఁజూడ మేలసంగరాదు
కౌరవ పక్షములకుఁ బ్రియముహితంబును
నాత్మఁగోరువారి నడిగిచూడు." ఉద్యో॥ ఆ॥ 8।

ఉ. "ఏమిరకర్ణ! భీమునటులేటికి దిట్టితతండు దోలసి
గ్గేమియులేక పాఱునెడ నెవ్వరునిట్టిరినిన్నుగెల్వ సం
గ్రామములోనఁ దప్పిదము గల్గినయంతన యింతగర్వ మే
లా మనుని న్నెఱుంగమె చలంబున సాత్యకి యిప్డుగెల్వఁడే."
ద్రోణ॥ ఆ॥ 4॥

సీ. "చంచులఁ జిగురాకు సించియాడుచు నలి
నెలుగిచ్చు గండుగోయిలలసొంపు,
నలరుఁ దేనియఁ గ్రోలి యొలయుసోలంబున
మురియుతేఁటులనును బ్రోతయింపు
దమిఁబద్దరసమాని తనులోనఁ జెలఁగుమఁ
బల్కురాచిల్కల పసవుగంగు
గోల్ఁకుల కెలఁకులఁగూడి క్రీడించుచుండెడు
వంచతండంబు నడబెడంగుఁ

తే. గీ. దరఁగఁదేలుచుఁ బూఁదీఁగఁ దగులుకడుచు
వచ్చుచిఱుగాలి సోనున కిచ్చమెచ్చి
తగిలికొని యాడుచును వినతయనుగ్రహ
నయమున మున్నిటి చేరువ వనమునందు." ఆదిశాస. ఆ. 1.

ఇమ్మహాకవి కుభయభాషాకవిత్వ కౌశలంబకాక యద్వైతాది శాస్త్రార్థ పరిజ్ఞానంబునందు నసదృశసామర్థ్యంబును గలదు. మనుమసిద్ధిరాజు రాజ్యము నతనిదాయాదు లాక్రమించుకొన్నపిదప నతనిరాజ్య మతనికిఁ గ్రమ్మఱ సాధించి యీనెంచి కాకతి గణపతిదేవుఁ బ్రార్థింపనరిగి యీకవియప్పుడచటఁ దత్సభలో ననుమకొండనుండు బౌద్ధవిద్వాంసులతో వాదించివారింగెలిచి యద్వైత మతప్రతిష్ఠఁగావించి జయపణముగా నిర్ణయించిన ధనముగ్రహించి పెక్కుసత్కారంబుల బడసి కాకతిగణపతిదేవు సహాయమున మనుమసిద్ధిరాజునకు యథాపూర్వముగ రాజ్యపునఃప్రతిష్ఠ గావించెనని సోమదేవరాజీయములోని యీక్రింది గద్యపద్యముల నేర్పడియెడు.

తే. "చేయఁదక్కువయైన దేవాయతనము
లపుడుపూర్తిగఁ గట్టించి యలరుచున్న
చోటనొకనాఁడు తిక్కనసోమయాజి
వచ్చెనెల్లూరినుండి భూవరునికడకు.

సీ. వచ్చినయాయార్య వర్యునెనర్కొని
వినయసంభ్రమభక్తు లినుమడింప
నతిథిపూజలొనర్చి యతనిచేభారతా
ర్థమును ద్వైతాద్వైత తత్త్వములును
విస్తృతచిదచిద్వివేకలక్షణములుఁ
బ్రకటధర్మానర్మ పద్ధతులును
రాజనీతిప్రకారంబును భారత
వీరులచరితంబు వినుచునుండి

తే. గీ. యనుమకొండ నివాసులైనట్టిబౌద్ధ
జనులరావించి వారిఁదిక్కనమనీషి
తోడవాదింపఁ జేసినఁ దొడరివారిఁ
జులకగా సోమయాజులుగెలుచుటయును.

వ॥ అప్పుడు బౌద్ధదేవాలయంబులు గూలంద్రోయించి గణపతిదేవరాజు సోమయాజుల పటువాక్యశక్తికి మెచ్చి యతనికిబహువిధ ప్రకారంబులఁబూజించి యెనిమిది గ్రామంబులనొసంగి యతఁడువచ్చినకార్యంబడిగిన నాభూవరునకు నివివరుండిట్లనియె.

తే. ఇనకులోద్భవుఁడయినట్టి మనుమసిద్ధి
రాజునెల్లూరు బాలించునోఁ, జెలంగి
యతనిదాయాదు లతని నుక్కఱఁగఁబట్టి
యునిచిరాజ్యంబుఁ దమ యేలుచున్నవారు.

క. కావున మీరిపుడచటికి
వేవేగం దఱలివచ్చి విడమఁడఁగ నా
భూవరుఁ బునరభిషిక్తునిఁ
గావింపగ వలయుననిన గణపతివిభుఁడున్.

ఆ. వె. అట్లకాక యనుచు నాపనికొడఁబడి
యత్యుదారగుణ సముగ్రుఁడగుచుఁ
దవిలి యప్పుడొక్క నవలక్షధనమును
యజ్ఞకుండలములు నతనికిచ్చె.»

ఇంతటివాఁడయ్యు నిమ్మహాకవి నన్నయభట్టుపై నతిగౌరవమునిచెనని,

ఉ. «ఆదరణీయ సార వివిధార్థగతిస్ఫురణంబుగల్గి య
ష్టాదశ పర్వనిర్వహణ సంభృతమై పెను పొందియుండనం
దాదిదొడంగిమూఁడుకృతు లాంధ్రికవిత్వవిశారదుండు వి
ద్యాదయితుండొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్.

అనువిరాట పర్వాదిభాగమందలి పద్యమునన్నయభట్టునకిచ్చినయుత్తమ విశేషణము లనేర్పఱుచుండెను.

ఎఱ్ఱాప్రగ్గడ కవిత్వమున్ననో నన్నయభట్ట తిక్కనసోమయాజి రచనల రెంటినినుసరించి యుండెడు. ఇమ్మహాకవి వారినిద్దఱినే ప్రశంసించుఁగాని మధ్యకాలమున నెందఱోకవులుండినను వారలఁ బేర్కొనఁడయ్యె. కావున నేయీతఁడు హరివంశముఁ దెనిగింపఁబూని,

ఉ॥ నన్నయభట్ట తిక్కకవినాథులు చూపినత్రోవపావనం।
బెన్న పరాశరాత్మజ మునీంద్ర నివాజ్మయమూది దేవుఁడ।
వ్వెన్నునివృత్తమీవు గడువేడుకతో వినుచాయుఁడుండ వి।
ట్లన్నియుసంఘటించె నుదభీప్సితసిద్ధికి రాజపుంగవా॥»

అనుపద్యమున నన్నయ తిక్కనార్యులు చూపినదిత్రోవయని ప్రశంసించెను. మఱియుఁ బూర్వకవిస్తుతిచేయుచో,

ఉ॥ «ఉన్నతగోత్ర సంభవము నూర్జితసత్త్వము భద్రజాతి సం।
పన్నమునుద్ధతాన్య పరిభావిమదోత్కటమున్ నరేంద్రపూ।
జోన్నయ నోచితంబునయియొప్పెడు నన్నయభట్టకుంజరం।
బెన్ననిరంకుశోక్తిగతి నెంతయు గ్రాలుటఁ బ్రస్తుతించెదన్॥»

అని నన్నయభట్టును,

మ. «తనకావించిన సృష్టితక్కరుల చేతంగాదు నానేకధం।
బునఁ బాఁబల్కిన పల్కులాగమములై పొల్పొందు నాజ్ఞానిన
త్తనునీతండొకరుండనాఁ జనుమహత్త్వాప్తిం గవిబ్రహ్మనా।
వినుతింతుం గవితిక్కయజ్వనిఖిలోర్వీ దేవతాభ్యర్చితున్.

అనితిక్కన సోమయాజినిం బ్రస్తుతించెను. ఈపద్యములఁ గల్పించిన యుపమానోపమేయభావముఁ బరికించినచో నీకవినన్నయభట్ట తిక్కన సోమయాజులలో నించుక తారతమ్యముంచెనని యూహింప నవకాశము గలిగెడు. నన్నయభట్టురచించిన భారతపు మూఁడుపర్వములలో నారణ్యపర్వోత్తర భాగముత్సన్నమగుటయు దానిఁదనకు నన్నయార్యు మీదనున్న గౌరవముపేరిమి నాతండే రాజరాజ నరేంద్రునకంకితముగా రచించిన తెఱంగునఁ బూరించెను. ఇయ్యర్థ మారణ్యపర్వాంతమున నీకవి రచించిన యీక్రిందిపద్యమున స్పష్టము.

క. «ధీగవిచారుఁడు తత్కవి
తారీతియుఁ గొంతదోఁపఁ దద్రచనయకా
నారణ్య పర్వశేషముఁ
బూరించెఁ గవీంద్రకర్ణ పుటపేయముగాన్.»

సోమయాజి మహాభారతమున విరాటపర్వాదిస్వర్గారోహణ పర్వాంతము దెనిఁగించినమీఁద భారతపరాంశమనఁదగు హరివంశము నీకవి తెనిఁగించెను. భాస్కరకృత రామాయణము సమగ్రముగా లభింపక కొన్నిభాగము లుత్సన్నములైన కతమునంగాఁబోలు నీతండు దానురామాయణ మాంధ్రీకరించెను. మఱియు లక్ష్మీనృసింహపురాణమును రచించెను. నన్నయభట్టు తిక్కనసోమయాజియను నిద్దరేతనకుఁ బూజనీయులని నిశ్చయించికాఁబోలు నీతండు దనగ్రంథము లందు వారలనే ప్రస్తుతించెను. చూడుఁడు, లక్ష్మీనృసింహ పురాణమున,

ఉ॥ «భాసురభారతార్థముల భంగులనిక్కమెఱుంగ నేరమిం
గానటబీనచే చదివి గాథలుద్రవ్వ తెనుంగువారికిం
వ్యాసమునిప్రణీత పరమార్థము తెల్లగఁజేసినట్టి య
బ్జాసనకల్పులందలంతు నాద్యులనన్నయ తిక్కనార్యులన్॥»

అనుపద్యమునఁ బ్రస్తుతించెను.

ఇమ్మహాకవి కవిత్వము నన్నయభట్టు శైలిని దిక్కనసోమయాజి శైలినింబోలి సంస్కృతాంధ్ర పదములు సమభాగములై యమరఁదనరి యనర్గళమ్మృదుల ధారాప్రసారంబై రసోచితపద రచనాచమత్కృతంబై, గంభీరార్థ పరిష్కృతంబై, శ్రుతిరసాయనంబై, నన్నయ తిక్కనా

ర్యులిద్దఱి కవిత్వసారస్య మొక్కటయై రూపాంతరంబు గొన్న తెఱంగున నభిరామంబై చదువువారికిని వినువారికిని డెందంబుల నమందానందంబు గ్రందుకొలిపెను. కావుననే యిమ్మహాకవికిఁ బ్రబంధపరమేశ్వరుం డనుపేరు చెల్లెను. ఈకవిరచించిన గ్రంథములలో భారతారణ్యపర్వోత్తరభాగంబును హరివంశంబును దెనుఁగుదేశమందెల్లనిరంతర ప్రచారంబై నెగడుచు డెను. ఇయ్యుత్తమకవి శైలియ దఱికును సువిదితంబు. ఏపద్యమెత్తినను రమణీయంబ. నాపనికిఁగృతార్థత్వంబుఁ గావించికొనదలంచియీ కవిరచనలలో నారణ్య పర్వోత్తరభాగమునను హరివంశంబునను గొన్నిపద్యము లీక్రింద నుదాహరించెదను.

ఉ. «రాజులఁ బిల్వఁబంపుము ధరాసురసంఘము నామతింపు పే
రోజనుదాత్తయజ్ఞ, గృహయూపతతుల్ పముకట్టి బాపు వి
భ్రాజితభక్ష్యభోజ్య విధిభవ్యపదార్థము లానయింపు మ
వ్యాజ విభూతిమైన మరవల్లభు చాడ్పునఁ జేయుజన్నముల్.

అర. ఆ, ౬.

ఉ. «తేనెలుగ్రోలిక్రోలి కడుఁదియ్యని కమ్మని పండులింపు సొం
పొనఁగనాని యాని పఱపందిఁ నీడలు సొచ్చిచొచ్చి మం
దానిలశైత్య సౌరభ పసుగ్రతమంగడుఁ జొక్కిచొక్కి యు
ద్యానమునందు మారుత సుతప్రముఖుల్ విహరించితృప్తులై.»

అరణ్య. ఆ. ౭.

ఉ. «గౌరవ లాఘవంబులకుఁ గారణమందఱకుం దపస్సమా
చారము తారతమ్యము నిజంబిది జన్మగురుత్వహీనతల్
గోరగణింపరివ్విధిము నంచితబుద్ధినెఱుంగు పుణ్యుఁ డిం
పారఁగఁబొందుఁ గాంక్షిత సుభాగమమున్ బరలోకభద్రమున్.

హరివం. పూర్వభా. ఆ. ౧.

తే. గీ. «వెన్నఁబెట్టెడవాడు మాయన్నయన్న
మువ్వలును మొలగంటలు మొరయనాడు
నచ్యుతుఁడు గోపికలు దమయాత్మభ్రమసి
పెరువుపరువను మఱచి సంప్రీతిఁజూడ.»

హరివం. పూర్వభా. ఆ ౪.

సీ. «కమలాప్య సెమ్మొగము కమ్మనితావికి
దంకడిఁ దమకించు తఱితతయును
ముద్దియ యల్లద్రొక్క ముద్దాడుపలుకులు
వినఁగను త్తలపడు వేడుకయును
బూఁబోఁడి నెమ్మదిఁబొందు యానందంబు
కడఁగానఁబూనెడి కౌతుకంబుఁ,
గామినికొండొండఁ గడలొత్తుకోర్కులు
నిండింపఁ గాంక్షించు నెఱగడఁకయు,

తే. గీ. భామయును నేను నన్యోన్యభావమగ్న
లగుటయెఱింగిన యాప్తజనాళిప్రియము
నిర్వహింపంగఁగలుగుట నిక్కమునకు
నరయనేభంగి భాగధేయంబొ నాకు.»

హరివం. ఉత్తరభా. ఆశ్వా. 3.

ఉ. «అంటిన గందుమేనుఁ బసనారెడుజవ్వనమున్ రవంబు పై
న్నిండుచుగూర్చుకామమును నిబ్బరమైనమదంబునై మనం
బొంటికిఁబోక భర్తృరతి కవ్విళులూర నిరంతరస్పృహా
కంటకితాంగియై యలరు కన్నియ బాణుని కూఁతురత్తఱిన్.»

హరి॥ ఉత్తర॥ ఆ॥ ౭॥

ఆంధ్రభాషా ప్రావీణ్యమున కాధారభూతులై యాంధ్రలోకమున కత్యంతోపకారులై యాంధ్రకవుల కెల్ల నాచార్యులై యధికవిఖ్యాతింగన్న నన్నయభట్టు తిక్కనసోమయాజి యెఱ్ఱాప్రెగ్గడయను ముమ్మరుమహాకవుల కవిత్వ చమత్కార మారయనెంతటి మతిమంతులకైన నరిదియన్న నాయట్టి యపటుమతికిఁ జెప్పవలయునే? ఏనెపముననైన వారికావ్యములు పలుమాఱు చదివిననించుక జ్ఞానముదయించునను తలంపునఁ జదువుచుండవలయును. ఎఱింగినయంతేనియు నంతయు వ్రాయఁబూనినం గొంతకాల విళంబము వలసియుండెను. అవకాశమున్నంతకు వారికవిత్వమునరయుట సర్వవిధముల శ్రేయోమూలంబనియెంచి గ్రంథవిస్తరభీతిచేం దత్యల్పమునూచింపఁబడియె. విద్వదాదరణీయంబైన యీయాంధ్రపత్రికలో నీమదీయవాక్యములఁ గొన్నిచేర్పనవకాశమొసఁగి యాదరించిన తత్పత్రికాధిపతిం గృతజ్ఞతాపురస్సరంబుగ నభినందించుచు నిఁకనింతటితోఁ జాలించెద. భారతవిషయముల జర్చింపవలయునన్న నేండ్లు పూండ్లుపట్టుఁగాని యొంతటివారికి నొక్కనాటి పనిగాదని విద్వాంసులకెల్ల దెల్లంబకదా.

4-44(a)



మైసూరు యువరాజుగారు.

శ్రీ హైదరాబాదు యువరాజుగారు.



శ్రీ రాజా ఆనందగజపతి మహారాజుగారు.



శ్రీ విజయరామ గజపతి మహారాజుగారు.

భగవద్రామానుజ దర్శన సంగ్రహము.

మ. రా. శ్రీ, గో॥ రమాకాంతాచార్యులుగారిచే వ్రాయబడినది.

భగవద్రామానుజాచార్యులు చెన్నపట్టణమునకుఁ బదునాలుమైళ్ళలోనున్న శ్రీ పెరుంబుధూరు (భూతపురి) యనెడుగ్రామమునఁ గ్రీస్తుశకము 1017వ సంవత్సరమున నవతరించెను. ఈయనతండ్రిపేరు ఆసూరి కేశవాచార్యులు. తల్లి కాంతిమతీదేవి. శాఖ యజుశ్శాఖ, సూత్రమాపస్తంభసూత్రము. మనరామానుజునకు బిన్నవయసులోనే తండ్రి పరమపదించెను. తల్లియగు కాంతిమతీదేవి యతనినిం గాంచీపురమునకుం గొంపోయి విద్యాభ్యాసము చేయించుచుండెను. పదియాఱేండ్లప్రాయము వచ్చునప్పటికి రామానుజులు సాంగవేదాధ్యయనముచేసి యప్పటి యద్వైత వేదాంతులలోఁ బ్రసిద్ధిఁగాంచియున్న యాదవప్రకాశునియొద్ద వేదాంతశాస్త్రముఁ జదువుచుండెను.

2 ఆకాలమున శంకరాచార్యులచే స్థాపింపఁబడిన షణ్మతములలోను ముఖ్యముగా నెన్నఁబడుచుండిన యద్వైతసిద్ధాంత మాసేతు హిమాచల పర్యంతము వ్యాపించి పాదుకొనిపోయెను.

3 ఈసిద్ధాంత సారాంశమేమనఁగా:—

(1) జగత్తంతయుమిథ్య, (2) జీవుఁడనువాఁడొకఁడు లేఁడు. భగవంతుఁడవిద్యామోహితుఁడగునపుడు తాను జీవుఁడనిభ్రమపడును. (3) భగవంతుఁడు నిర్గుణుఁడు.

జగత్తుమిథ్య: మనకు సమస్తజ్ఞానమును నింద్రియములద్వారా కలుగుచున్నది. బాహ్యప్రపంచమెల్ల మిథ్యయగుచో నింద్రియములకు విషయభూతమగు పదార్థమే లేదు. మఱియుఁ బాంచభౌతికమగు శరీరమందలి యింద్రియములును గల్లయే యనితీరవలెను. జ్ఞానసాధనమగు నింద్రియములును జ్ఞానవిషయమగు ప్రపంచమును రెండును గల్లయయినచో జ్ఞానజ్ఞేయములఁ కవకాశము లేదు.

జీవుఁడు: ఈశ్వరుఁడే యవిద్యచే మోహితుఁడయి జీవుఁడయ్యెనని చెప్పుచుండిరి. ఈయవిద్య యున్నదని కాని లేనిదనికాని చెప్పుటకు వీలుకానిదఁట. నిర్గుణుఁడును నిర్వికారుఁడగు నీశ్వరుఁడెట్లు లీయవిద్యచే మోహితుఁడయ్యెననిన దానికి సదుత్తరము రాదు.

భగవంతుఁడు: ఇతఁడు నిర్గుణుఁడు. అనఁగా నేగుణమును లేనివాఁడు. సుగుణదుర్గుణములు రెండును లేవు. అట్లయినచో నతనిని మనము తెలిసికొనుటెట్లు? ఉపాసించుటెట్లు?

3. యాదవప్రకాశునియొద్ద నద్వైత బ్రహ్మసూత్రభాష్యమును జదువుచున్న రామానుజున కీసిద్ధాంత వేదహృదయమగునా? యార్యమహర్షులచే ననాదినుండి శిరసావహింపఁబడుచున్న వేదములిట్టి బోధచేయునా యని సందేహించుచు సత్యార్థ జిజ్ఞాసతో నుండెను.

4. ఇట్లుండ నొకనాఁడు మనరామానుజుఁడు గురువగు యాదవప్రకాశునకుఁ దలంటుచుండెను. అపుడా యాదవప్రకాశుఁడు "కప్యాసంపుండరీకాక్షమేవమక్షిణీ" యనుశ్రుతికి నీశ్వరుని నేత్రములు కోఁతియాననమువలె నున్నవని యర్థముచెప్పెను. జగదీశ్వరునకు నవమానకరముగాఁ జెప్పఁబడిన యయ్యశ్లీలార్థమును వినిన రామానుజుఁడు వేఁడికన్నీరువిడిచెను. ఆకన్నీరు గురుని శరీరముపైఁబడి చుఱ్ఱుమనుటయు నతఁడు తలయెత్తిచూచి దుఃఖించుచున్న రామానుజుని శోకకారణమడిగెను. రామానుజుఁడు గురువుతో నతఁడుచెప్పిన దపార్థమనియుఁ గపిశబ్దమునకు సూర్యుఁడని యర్థము చెప్పికొనినచో నీశ్వరనేత్రములు రవికిరణవికసితపుండరీకములవలెనుండునని యేర్పడుననియు నివేదించెను. అందుమీఁద రామానుజునిమీఁద గురునకుఁ గోపమువచ్చి యతనిని విద్యాశాలనుండి వెడలనడిచెను.

4. అద్వైతసిద్ధాంతము వేదహృదయము కాదనుటకు రామానుజునకేమి యాధారముకలదను నంశము విచారింపవలసియున్నది. వేదము లపౌరుషేయము

లనియు నవి భగవన్ముఖోద్గతములగుటచేఁ బరమప్రమాణములనియు సమస్తాస్తికులగు హిందువులును శిరసావహించుచున్నారు. ఈవేదములలోని యుపనిషద్భాగము చిదచిదీశ్వర స్వరూపమును బోధించును. ఈయుపనిషదర్థమునే వేదాంతశాస్త్రము నుద్ధరించిన శ్రీవ్యాసమహర్షి బ్రహ్మసూత్రములుగ వ్రాసియున్నాఁడు. వీనినేమతత్రయాచార్యులునుఁ బరమ ప్రమాణముగా నంగీకరించి భాష్యములను వ్రాసియున్నారు. అందువలన బ్రహ్మసూత్రములు వేదహృదయమని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఈభాష్యరచనకుఁ బూర్వము బ్రహ్మసూత్రములకు వ్యాసశిష్యుఁడగు బోధాయనుఁ డొకవృత్తివ్రాసెను. అద్వైత భాష్యమునువ్రాసిన శంకరాచార్యులవారీవృత్తినిఁ బూర్తిగా నంగీకరింపక తమ యిచ్ఛానుసారముగ సూత్రసమన్వయముచేసిరి. ఇట్లేలచేసిరనఁగా బోధాయనవృత్తి నంగీకరించినచో శంకరాచార్యుల యద్వైతవాదమున కవకాశముగలుగదు. భోధాయనుఁడు మహర్షియును వ్యాసశిష్యుఁడు నగుటచే సూత్రార్థ మతనికి యథార్థముగా నెఱుఁగుటకు నవకాశముగలదు, కావుననే శ్రీమద్రామానుజులు బోధాయను నివృత్తి ననుసరించి శ్రీభాష్యమునువ్రాసి వేదహృదయమగు విశిష్టాద్వైతసిద్ధాంతము నుద్ధరించెను.

5. విశిష్టాద్వైతసిద్ధాంతప్రకారము, చిత్తనియు (అనఁగా జ్ఞానాత్మకుఁడగుజీవుఁడు) అచిత్తనియు (అనఁగా జడాత్మకమగు ప్రకృతి ఈశ్వరుఁడనియుఁ దత్వములు మూఁడు, చిదచిత్తులు రెండు, సనాతనములు నిత్యములునయి యీశ్వరునకుఁ బరాధీనము లయియుండును. జీవుడు కించిజ్ఞత్వాది లక్షితుఁడయి యీశ్వరునకు శేషభూతుఁడయి యుండును. ప్రకృతి యసత్యమేకాని. మిథ్యమాత్రముకాదు. అసత్యమనఁగా నెల్లప్పుడు నేకరీతిగా నుండక నిరంతర పరిణామమును బొందునది. మిథ్యయనఁగాఁ గల్లలేనిది. ఈశ్వరుఁడు నిస్సమాభ్యధికుఁడు. నిఖిల హేయ ప్రత్యనీకకళ్యాణ గుణైకతానుఁడు. జీవుఁడనాదికర్మవాసనలచే జననమరణ రూపసంసార ప్రవాహమునంబడియీఁదులాడుచు భగవన్నిర్హేతుక కటాక్షముచేఁ గరజ్ఞానభక్తి ప్రపత్తి వైరాగ్యములనెడి పరంపరాసాధనములఁ గైకొని ముక్తిఁజెందఁగలఁడు.

6. ఈపైఁ జెప్పఁబడిన సంగతులను బట్టిచూడఁగా శ్రీమన్మథనాథ దత్తుఁడు తనమహాత్ముల చరిత్రలో వ్రాసిన ‘‘ఈశ్వరుఁడు గుణరహితుఁడనెడు శాంకరవాదమునందు నీశ్వరుఁడులేఁడని చెప్పెడు బౌద్ధవాదముకంటె నేమియతిశయము కనఁబడదనెడు వాక్యము సత్యమనిచెప్పుటకు సందేహములేదు. కావుననే యాస్తికులలోఁ జాలమంది యద్వైతమతమును బ్రచ్ఛన్నబౌద్ధమందురు. ఈ ప్రచ్ఛన్నబౌద్ధమును నిరాకరించి ప్రకృతి సత్యత్వమును, జీవేశ్వరభేదత్వమును, భగవత్కల్యాణగుణైకతానత్వమును మరల నార్యుల మానసముల నెలకొల్పిన మహానుభావుఁడు మనరామానుజుఁడు.

7. రామానుజుని కాలమున బహుదేవతారాధనము మెండుగనుండెను. ఈశ్వరుఁడొకఁడను జ్ఞానము నుగంటెను. కొందఱు శక్తిని కొందఱు సూర్యుని గొందఱుగణపతిని, గొందఱు మహేశ్వరుని మఱికొందఱు విష్ణుని నారాధించుచుండిరి. ఇందువలన నీశ్వరతత్వము నెఱుఁగుటకు వీలులేక బహుమతము లేర్పడెను. శ్రుతివాక్యసమన్వయము సరిగాఁజేసికొనఁజాలక పోవుటయే యిట్టిదుస్థితికిఁగారణము. పరతత్వమును వర్ణించుటలో వేదమునందీ పైశబ్దములేగాక యింద్రాదిశబ్దములును వాడఁబడియున్నది. కాని యివియన్నియు నీశ్వరుని యొకానొకగుణమును వర్ణించుచున్నవి. అట్లయినచో నీశ్వరుని సమస్తగుణములును వర్ణింపఁగల యొకపదమేమైనఁ గలదా? యని విచారించినయెడల నట్టిశబ్దము నారాయణశబ్దమని మహోపనిషత్తు నారాయణోపనిషత్తు, సుబాలోపనిషత్తు, శ్వేతాశ్వతరోపనిషత్తు బృహదారణ్యకోపనిషత్తు, తైత్తిరీయోపనిషత్తు ఋగ్వేద యజుర్వేదములు, బురుషసూక్తమును నుద్ఘోషించుచున్నవి. ‘‘ఏకోహవై నారాయణ ఆసీత్ నబ్రహ్మనేశానః’’ ఇత్యాదిశ్రుతులచే నారాయణపరత్వము నిషేధపూర్వకముగా స్థాపింపఁబడుచున్నది. మఱియు ‘‘నారాయణా ద్బ్రహ్మాజాయతే. నారాయణాద్రుదో్రజాయతే’’ త్యాదిశ్రుతుల

చే బ్రహ్మరుద్రాది సమస్తదేవతలును నారాయణు నుండియే యుద్భవించినట్లుచెప్పి యేశ్రుతియందును నారాయణునకు సృష్టికర్త మఱియొకఁడు కలఁడని చెప్పకపోవుటచేఁ బరతత్వమొక్కఁటేయనియు నాపరమపురుషుఁడు నారాయణశబ్దవాచ్యుఁడనియుఁ దేలుచున్నది.

8. ఇంతేగాదు. పరమపురుషుఁడు శుద్ధసత్వ ప్రధానమగు తత్వము. ఆయనసాత్వికావతారము విష్ణువు. రాజసావతారము బ్రహ్మ. తామసావతారము మహేశ్వరుఁడు. భగవంతుని సాత్వికావతారమగుటచే ముముక్షువులకెల్ల నుపాస్యమగు దైవము విష్ణువు. మిగిలిన యిరువురు రాజసతామసులకే పూజ్యులు. అల్ప ఫలదాతలు. ఈసాత్వికరాజస తామస విభాగము వేదోప బృంహణములగు పాద్మస్కాందాది సమస్తసాత్విక పురాణాంతర్గతమగు నుమామహేశ్వర సంవాదము లందుఁగాననచ్చుచున్నది. మఱియుఁ 'త్రైగుణ్య విషయావేదాః' అని గీతావాక్యమును గలదు. కావుననే, శ్రుతి స్మృతీతి హాస పురాణముల యందన్నిటను సాత్వికదైవ ము నుఁ బరాత్పరుఁడును నగు నారాయణుని విషయమయి ప్రశంసించునవియే ముముక్షువుల కుపాదేయములని శాసించెను.

9. ఈపైఁజెప్పిన సంగతులచే నాకు విష్ణుకంటె నితరమగు దైవతములందు ద్వేషమని యూహింపఁదగదు. ఈశ్వరుఁడొకఁడా, పలువురా ? ఒకఁడేయైనయెడల నతఁడు శ్రుతులందే శబ్దముచే వాచ్యుఁడగుచున్నాఁడను ప్రశ్నలను వేసికొన్నచో నారాయణశబ్దవాచ్యుఁడు పరతత్వమని యేర్పడుచున్నది. రామానుజుని సిద్ధాంతమిదియే. ఇందుమూలముననే నేకేశ్వరోపాసనము రామానుజుఁడుద్ధరించెననుటకు సందియములేదు ఇంతేగాదు. రామానుజునికాలమున హఠాది యోగములచే ముక్తివచ్చునను విశ్వాసముండెను. ఇవి ముక్తిసాధనము కాదని బ్రహ్మసూత్రములలో వ్యాసమహర్షి చెప్పియేయున్నాఁడు. కాని జనులుమాత్రము మానరైరి. అందుచే రామానుజుఁడు ముక్తిసాధనము భక్తికంటె వేఱులేదని బోధించెను. అష్టాక్షరీమంత్రములో సిద్ధాంతమెల్ల నిమిడియున్నది. కావుననే నా రాయణునికంటె నన్యదైవమును భక్తికంటె నితరోపాయమును, నష్టాక్షరికంటె నితరమంత్రమును ముముక్షువుల కుపాదేయముకాదని యామనఖండితముగా శాసించెను.

10. రామానుజులు చరమదశయం దుపదేశించిన యెనుబదిరెండువార్తలలో భగవద్భక్తులయందు జాతివివక్షచేసెడువాఁడు మహాపాపియనియు శాశ్వతనరకము పాలగుననియును చెప్పెను. రామానుజునికాలమునఁ జిదచిదీశ్వర స్వరూపమును నిరూపించు నష్టాక్షరీమంత్రమును బ్రాహ్మణులకుఁ దప్ప నంధకారమందు మునిఁగియున్న ద్విజేతరులగు శూద్రచండాలాదుల కుపదేశింపఁబడదయ్యె. ద్విజేతరులెవ్వరునుఁ దత్వజ్ఞానము పొందఁదగ్గలుగారని యప్పటి బ్రాహ్మణులమతము. వివిధజాతులయందుద్భవించి భాగవతశాస్త్రమునకెల్ల మూలపురుషలనఁదగియున్న యాళ్వారుల శ్రీసూక్తిసుధాప్రవాహమనవగాహనముచేసియున్న మనరామానుజునకు మాము తత్వోపదేశముచేయుటకుఁగాను జాతివివక్షచేయ కూరిరముగాఁ గనఁబడెను. అందుచేతనే గుప్తముగానుచవలసినదని గురువుచే ననుజ్ఞాతుఁడయ్యును భగవన్మంత్రమును వందఱికి జాతివివక్షలేక వెదజల్లెను. అవ్వార్తవినిన గురుఁడాచార్యోల్లంఘనమునకుఁగాను రామానుజులు నరకముపాలు గావలసివచ్చునని మందలింప దేశికునితో రామానుజులు "స్వామీ ఈమంత్రార్థ మెఱిగినమోక్షమేగదా ఫలము. నే వెదఁజల్లిన యీమంత్రముచే గోట్లకొలఁది జీవులు మోక్షపదవిఁజెంద నేఁజూడఁగల భాగ్యము లభించినఁజాలు. వారిశుభముకై నేను నరకమనుభవింపవలసివచ్చినను ననుభవింతు" నని యుత్తరమిచ్చెనఁట. ప్పుడయ్యాచార్యులు మనరామానుజుని మహౌదార్యమునకును జీవదయాపరత్వమునకును శ్లాఘించి కౌగిలించుకొని జాతివివక్షతలేకుండ సమస్త జనులకును సకలోపనిషత్సారమగునష్టాక్షరమంత్రము నుపదేశింపవచ్చునని యనస్థాపించిన యమ్మహాసిద్ధాంతమునకు "రామానుజదర్శన" మని పేరిడెను. అందువలననే కడజాతి మాలవాండ్లలో గూడ దాసరులను పేర వైష్ణవులిప్పటికిని గలరు. ఉత్తమజాతియందుఁ బుట్టిన బ్రాహ్మణులకును, కడజాతివాండ్ర

చండాలురకును శ్రీవైష్ణవసిద్ధాంతప్రకార ముపదేశింపఁబడు మంత్రమంత్రార్థములొక్కటియే. భగవద్భక్తులలో వర్ణభేద మెన్న రాదని రామానుజుని యభిప్రాయము. ఇందునకు నిదర్శనముగా రామానుజులు భగవదారాధనకుఁ బూర్వము స్నానమాడి పవిత్రుఁడయి యుండుటచేత వర్ణముచే శూద్రుఁడయ్యును జ్ఞానముచే భాగవతశిఖామణి యగు ధనుర్దాసుఁడాయనకు ధౌతవస్త్రము లందిచ్చుచుండెడివాఁడు. మఱియు మేల్కోటలోనున్న చడాంలురేఁడాడికి నొకమాఱు భగవదాలయములోనికి నిరాటంకముగా రావచ్చుననియు రామానుజుఁడాజ్ఞయిచ్చెను.

11. విగ్రహారాధనము చేయఁదగునా దగదాయను విషయము చర్చించుటకు చిన్నవ్యాసములో వలనుపడదు. "అంతర్బహిశ్చతత్సర్వ వ్యాప్యనారాయణస్థితః" అనునట్లీశ్వరుఁడు సమస్తమునం దంతర్యామిగానుండుటచే విగ్రహారాధన చేయవచ్చుననియే రామానుజుని మతము. ఈవిషయమెట్లున్నను రామానుజులు దేవాలయములను దనమతప్రవర్తనకు సాధనముగా నుపయోగించుకొనెను. ఈశ్వరసన్నిధియగుటచే దేవాలయములందుఁ జతుర్వర్ణములును గలిసిమెలసి యేకపంక్తినిఁ దీర్థప్రసాదస్వీకారము నిరాక్షేపముగాఁ జేయవచ్చునని శాసించెను. ఇదిజాతివైషమ్యములు నశించి సమదృష్టి బలియుటకును భగవద్భక్తులకు స్నేహభావ ముదయించుటకును నుద్దేశింపఁబడెను. మఱియు నేఁటేఁటఁ బ్రతిదేవాలయమునందును నధ్యయనోత్సవముచేయ నేర్పాటుచేసెను. అందుఁ జతుర్వేదములును షట్ఛాస్త్రములును, శ్రీభాష్యాదిప్రస్థానత్రయమును శ్రీరామాయణ భారతాదిసమస్తసాత్త్వికపురాణములును బాగుగా నభ్యసించిన విశిష్టాద్వైతపండితు లుత్సవమునకు సమావేశమయిన ప్రజల భాగవతసిద్ధాంతమును బోధించునట్లు రామానుజుఁడు శాసించెను. ఇంతేగాక రామానుజ పీఠమునకు సంబంధించి నేఁటికిని బ్రసిద్ధిగానున్న యష్టదిగ్గజములునుఁ జతుస్సప్తతి సింహాసనములును సిద్ధాంతవ్యాపకమునకుఁగా రామానుజునిచే నియమింపఁబడెను. కాని యీదేవాలయములుగాని యీసింహాసనస్థులగు నాచార్యపురుషులుగాని రామానుజోద్దేశము నిప్పుడు నెరవేర్చుచున్నట్లు తోఁచదు.

12. ద్రవిడదేశమందు వివిధకాలములందు వివిధజాతులయందు జన్మించిన భగవద్భక్తులు తమకుఁగల భగవదనుభవమును సరళభాషలోఁ బద్యగద్యాత్మకముగ నుడివియున్నారు. వీనినిఁ బరిశీలించినచో నుపనిషదర్థమే బోధించుచున్నవి. వేద మపౌరుషేయమనియు నందుచేఁ బరమప్రమాణమనియు మనవారినమ్మకము. వేదార్థము నన్యభాషలోఁ జెప్పిన దానియందు మాత్ర మట్టిగౌరవముఁ జూపరు. వేదమందున్నను మతేభాషాగ్రంథమందున్నను భగవద్విషయ మేకరీతి సమానగౌరవము బొందఁదగునని రామానుజునియభిప్రాయము. కావుననే భగవద్విషయశాస్త్రమగు ద్రవిడ ప్రబంధములకు ద్రావిడవేద నామధేయమును రామానుజులును దత్పూర్వాచార్యులు వాడియున్నారు. నేఁటికిని నుభయవేదాంత ప్రవర్తకులను బిరుదము వైష్ణవులు ధరించుచున్నారు.

13. మఱియు రామానుజులు స్త్రీల దుస్థితినిగూడఁ గొంత బాగుపఱచెను. స్త్రీలకుఁ బరపురుష స్పర్శతగదు సరేకదా సోదరునితోఁగాని తండ్రితోఁగాని యేకశయ్యఁ గూర్చుండఁదగదని మనవారియభిప్రాయము. అట్టిచో నుత్తమజాతి స్త్రీలకు భర్తచనిపోయినంత మాత్రముచే నుత్తమాంగమును నీచజాతివాఁడగు నంబష్ఠునిచేతి కిచ్చి వపనము చేయించుకొనుటకు స్త్రీజనపవిత్రత్వమునకుఁ గేవల విరోధమని తలఁచి రామానుజుఁడట్టి కృత్యము దగదని శాసించెను. ఇందునకు ప్రబలముగా ధర్మశాస్త్రవచనములు లేకపోలేదు గాని యవిప్రవర్తనచేసిన వారుమాత్ర మాయనకుముందు లేరైరి. ఇదిగాక స్త్రీలును భక్తియోగముచే మోక్షమందఁ దర్హులని యాయనమతము. కావుననే 'ఆండాళ్ళను నొకభక్తురాలు పన్నిద్దఱు సూరులతోఁ బాటునేఁటికిని శ్రీవైష్ణవులచేఁ బూజింపఁబడుచున్నది.

14. ఈపైఁ జెప్పఁబడిన విషయములను నిష్పాక్షికబుద్ధిచే విచారించినయెడల రామానుజాచార్యులు సాంఘికవిషయములలోను మతవిషయములలోను నాధునికకాలములో బ్రథమసంస్కర్తయని యొప్పుకొనకతీరదు.

15. నవనాగరికులగు నేకేశ్వరోపాసకుల కందఱికి రామానుజుని సిద్ధాంతము రుచించునను నమ్మకముతో నీసంగ్రహము వ్రాసినాఁడను. ప్రమాణవాక్యసహితముగా వ్రాయుటకు నేవ్రాయమానినాఁడను.

శ్రీకృష్ణదేవరాయలకాలంబున నాంధ్రభాషాస్థితి.

మ. రా. శ్రీ, నాగపూడి - కుప్పుస్వామయ్య బి. ఎ. గారిచే వ్రాయఁబడినది.

జనులు కాలక్రమంబున నభివృద్ధిఁబొరయు చందంబున నాయాదేశభాషలును క్రమంబున నభివృద్ధింగాంచుట స్వభావసిద్ధము. సంస్కృతభాష తెలుంగున మన యాంధ్రభాషయుఁ గ్రమక్రమంబున నభివృద్ధింగాంచుచువచ్చె. వేదంబు లనాదులనియు నపౌరుషేయములనియుఁ బెద్దలు వక్కాణింతురు గావున వానిని విడిచితిమేని గీర్వాణభాషను దొలుతఁ బురాణేతిహాస గ్రంథంబులును ననంతరము కావ్యనాటకాలంకార గ్రంథంబులును బొడమినవాడ్కి నాంధ్రంబునను దొలుత భారతము, రామయణము, భాగవతము, మున్నగు పురాణ గ్రంథంబులును బిమ్మటఁ గావ్యాలంకార గ్రంథంబులను బొడమె. పురాణశైలికిని గావ్యశైలికిని జాలభేదముగలదు. పురాణంబులు సకలజన సమాదరణీయంబులు. కావ్యంబులు పండితజనైకవేద్యంబులు. పురాణగ్రంథంబుల శైలి తద్దయు రసవంతమయ్యుఁ దత్కృతికర్తలు ముఖ్యముగాఁగథా సందర్భములనే పాటింపవలసిన వారుకావునఁ దిక్కన సోమయాజి "యత్నమించు కంతయైనను వలవదు, వలసినట్లు చెప్పవచ్చియుండు" ననిచెప్పిన చొప్పున యత్నగౌరవము లేక నునుదియ్యని పలుకులతో గ్రంథములు రచియించి పేరుగాంచిరి. వారిలోఁ గవిత్రయమని సుప్రసిద్ధిఁ గాంచిన నన్నయ, తిక్కన, యెఱ్ఱాప్రెగ్గడ,యను నిమ్మువ్వురు గీర్వాణులలోఁ శ్రీమూర్తులంబోలె సకలసుకవిజన స్తవనీయులై యొసఁగుదురు. ఆంధ్రకవితాలతావితానంబున కిమ్మహాకవుల కవనంబులే యపలంబములు. వారికాలంబున నాంధ్రసరస్వతి జనపదంబున వెలయు లలనవోలుపునఁ బరిమితాలంకార భూషితయు నకుటిల సహజవచన సుభగయునై చెన్నుమీఱె. కవిత్రయము వారి రచనలలోఁ దారతమ్యంబులు నిరూపింపఁబూనుట చక్కెర, తేనియ, ద్రాక్ష మీఁచపులలోఁ దారతమ్యంబుల రయఁబూనుట వంటిది. తద్రచనలతోఁ దులఁదూఁగునట్లు కవనముచేసిన వారింత కెవ్వరునులేరు.

పురాణ గ్రంథంబులు రచింపఁబడిన పిమ్మట నాంధ్ర కవీశ్వరులు సంస్కృతమునఁ గాళిదాసాదులకైవడిఁగావ్యరచనలకుఁగడంగిరి. ఆంధ్రంబునఁ గావ్యరచనలకుఁద్రోవ చూపిన మహాకవి శ్రీనాథుఁడు. ఇతఁడునిర్మించిన శృంగారనైషధమతిప్రౌఢిమచే నివ్వటిల్లుచుఁ గావ్యంబులలో నుత్తమంబని పేరుగాంచె. అయినను నిదిసంస్కృతమున శ్రీహర్షకవివ్రాసిన నైషధకావ్యమునకు భాషాంతరము గాని స్వతంత్ర గ్రంథము కాదు.

ఇట్లు కొంతకాలమునసఁ గాళిదాసాది మహాకవిరచిత మహాకావ్యంబుల విధాలంకార పరిశోభితయై తేఁరిల్లు గీర్వాణభాషాయోషంగాంచి యాంధ్రభాషా రమణియు భూషణ విశేషంబులుదాల్ప మనంబున నువ్విళ్లూరు చుండఁదనచేసిన సుకృత పరిపాకంబున విద్వద్రాజచూడామణియగు కృష్ణదేవరాయల కాలంబునఁ దత్కోరికి సఫలంబయ్యె.

కృష్ణదేవరాయ లేలుచుండిన రాజ్యంబునకు రాజధానియై మహావిభవంబుచేఁ జెలువారిన విద్యానగరంబిప్పుడు బళ్లారి జిల్లాలోని హంపియనఁ బరగు పల్లియఁ బొంతఁదుంగభద్రాతీరంబునఁ బాడుపడి యునికింజూడఁడొందంబునఁ గొందలంబుక్రందు కొనియెడి. ఈరాజ సార్వభౌముఁడు రాజాధిరాజమకుటనీరాజితచరణ తలుండు. ఇతఁడు కేవల నృపాల మాత్రుండుగాక మహాపండితుఁడును గవినాథుఁడునునై గీర్వాణాంధ్రభాషల స్వయముగా మహాగ్రంథములు రచియించి సుకవిపుంగవులచే ననేక కావ్యంబులు రచియింపఁ జేసెను. తననగరు "భువనవిజయ" మనుపేర నొకసభను నిర్మించి యందనవరత మిమ్మహీనాథుండు కవినాథులతో విద్యావినోదంబులు సలుపుచుండె.

కృష్ణదేవరాయల యాస్థానంబున నెనిమండ్రు కవీశ్వరులుండిరి. వారిలో నల్లసాని పెద్దనయు ముఖ్యుఁ డు

మ్మనయని పేర్కొనంబడు నందితిమ్మనయు నగ్రగణ్యులు. కృష్ణదేవరాయలు కవీశ్వరుల దెస నెంతటి గౌరవము నెఱపుచుండెనో కనుగొనుఁడు.

అష్టార్థి వేశ్వరుండు.

«హితుఁడవు చతురవచోనిధి వతులపురాణాగ మేతిహాసకథార్థస్మృతియుతుఁడ వాంధ్రకవితాపితామహుఁడ వెవ్వరీడు పేర్కొననీకున్»

«వస్తవంతానములలోఁ బ్రశస్తిగాంచి
ఖిలము గాకుండునదిధాత్రిఁగృతియుకానఁ
గృతిరచింపుము మాకుశిరీషకుసుమ
పేశల సుధామయోక్తులఁ బెద్దనార్య»

యని ప్రార్థింపఁగాఁ బెద్దన యయ్యెడని మనుచరిత్రమను కావ్యరత్నమును రచియించి కృతిపతిత్వము కృష్ణదేవరాయల కొసంగె. శ్రీనాథుఁడు కావ్యశైలికి మార్గదర్శియని మున్నె నుడివితిమిగదా. స్వకపోలకల్పనముగా ప్రబంధములురచింప దారిచూపిన మహాకవి పెద్దన. కావ్యరసాస్వాదనలోలుపులగుసుకవివతంసులు సంస్కృతమున రఘువంశము మేఘసందేశము కుమార సంభవము లోనగు మహాకావ్యఁబులంబోలె నాంధ్రంబున మనుచరిత్రఁబును నుత్తమ కావ్యంబని కొనియాడుదురు. పాకము ద్రాక్షాపాకమై మధురసరసరచనలచే నొప్పు మిాఱి స్వభావోక్తి వర్ణనలఁగ్రాలుచు సహృదయ హృదయంగమఁబుగ నలరుటంజేసి కవితాసారజ్ఞుండగు కృష్ణదేవరాయలు «మనుచరిత్రంబందికొని పురంబేగింపఁబల్లకితాఁజేతఁబట్టిమెత్తె.» «కోకటగ్రామాద్య నేకాగ్రహారముల్చాలసీమలనిచ్చి సంతరించె». ఆంధ్రగీర్వాణంబులన సదృశంబగు పాండిత్యము పొలుపార నొక యుత్పలమాలికా వృత్తమాలిక నాశువుగఁ జెప్పుడని కృష్ణదేవరాయలు తన యాస్థానంబునమన్న కవీశుల నర్థింప నెవ్వరును జెప్పకున్న నల్లసాని పెద్దన యట్టి వృత్తమాలికంజెప్పి మెప్పించిన నప్పార్థివేంద్రుండు «బిరుదైన కవిగండ పెండేరము నొకదాసిందెచ్చి దాని «కీవతగుదు» వనియతని పాదములఁదొడిగె». ఇంతటి కవితాప్రాగల్భ్యఁబు కలవాఁడుగావునఁ గృష్ణదేవరాయలు పెద్దన «యెదురైనచోఁదనమదకరీంద్రమునిల్పి కేలూతయిచ్చియెక్కించుకొనియె» నఁట.

పెద్దనకు సమానుఁడగు కవీశ్వరుఁడు ముక్కుతిమ్మన. అతఁడొనర్చిన పారిజాతాపహరణమను మహాకావ్యము మనుచరిత్రముతోఁ దులఁదూఁగును. అందలి వర్ణనలలోను నుల్లేఖములలోను గొన్ని యెంతయు నపూర్వములై సురుచిరములైయుండును. అందలి పదలాలిత్యమును రచనాసౌకుమార్యమును, శయ్యాచమత్కృతియుఁ దద్దయు మనోజ్ఞములు. కావుననే «ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు» అని కవివరులీతని రచనలఁ బెల్లుగాఁ గొనియాడుదురు. పారిజాతాపహరణమును గృష్ణదేవరాయలకే యంకితము సేయఁబడియె.

ఇమ్మహీరమణుని యాస్థానఁబున నెందఱేని గవులుఁడినను నెనమండ్రు కవీశ్వరులు ప్రముఖులై యష్టదిగ్గజములనం బేరుగాంచిరి. వారు పెద్దన, ముక్కుతిమ్మన, రామాభ్యుదయాది కావ్యకర్తయగు నయ్యలరాజు రామభద్రుఁడు, శ్రీకాళహస్తి మాహాత్మ్యప్రణేతయగు ధూర్జటి, రాజశేఖరచరిత్రము నొనర్చిన మాదయ్యగారి మల్లన, కళాపూర్ణోదయము ప్రభావతీ ప్రద్యుమ్నము మొదలగు మహాప్రబంధములు పెక్కులొనర్చి వినుతికాంచిన పింగళి సూరన, మనుచరిత్రమున కంటెను రసవంతంబగు కావ్యంబని యనేక పండితులచేఁ గొనియాడంబడు శ్లేషకావ్యరత్నంబగు వసుచరిత్రమును రచియించిన రామరాజభూషణుఁడు, పాండురంగ మాహాత్మ్యమును రచియించిన తెనాలి రామకృష్ణుఁడు ననువారెనమండ్రు. వీరిలోఁగొందఱు కృష్ణదేవరాయల కాలఁబుననుండిరనుటకుఁ బ్రబల నిదర్శనములు చూపట్టవుగాని యందఱును నాసమీప కాలఁబుననె యుండిరనుట నిశ్చయము.

మఱియు నమ్మానవేంద్రుని కాలంబునకుఁ గొంచెము తరువాతఁ బెక్కండ్రు దిట్టకవులు కావ్యంబులురచించి యాంధ్ర సరస్వతికి వెండియుఁ దొడవులు దొడిగించిరి. భట్టుమూర్తి యలంకార గ్రంథరత్నంబగు కావ్యాలంకార సంగ్రహంబును సంకుసాల నరసింహకవి కవికర్ణ రసాయనమను మహాప్రబంధమును, గింసాలి భద్రయ్య సరసమనోరంజనమును, తెలగనార్యుడు యయాచరిత్రమను శుద్ధాంధ్రకావ్యంబును రచియించిరి.

కృష్ణదేవరాయలు ప్రత్యహంబును గవిపుంగవులతో విద్యావినోదఁబులు సల్పుచుండెనని మున్నె నుడివితిమిగదా. వారిచేఁ బ్రబంధములు రచింపించుటయుకాక

యన్య దేశంబులనుండి తన్నుఁజూడ నరుగుదెంచిన కవీశ్వరుల నెంతయు గౌరవంబున నాదరించి యల్లసాని పెద్దనాది నిజాస్థాన కవినాథులచేతను స్వయముగాను వారింబరీక్షించి సముచిత సత్కారంబు లొనర్చుచుండె.

క॥ ప్రతివర్ష వసంతోత్సవ । కుతుకాగత సుకవినికరగుంభితకావ్య ।
వ్మృతిరోమాంచవిశంకిత । చతురాంతఃపురవసూప్రసాదనరసికా॥

అని యీవిషయమును ముక్కుతిమ్మనార్యుఁడు పారిజాతాపహరణములో వర్ణించియున్నాఁడు. కావునఁ దనరాజ్యంబున కాక యాంధ్రిదేశంబునందంతటను విద్యకుఁ బ్రచారంబుగలిగి కవులువాడమి గ్రంథనిర్మాణంబులు కావించుచుండిరి. ప్రభుసమాదరణము విద్యాప్రచారమునకు ముఖ్యకారణమని దీనివలనఁదెల్లంబయ్యెడి. ఇది యాకాలంబుననకాక యిప్పటికిని నిక్కవంబనుట కొక్క చిన్నదృష్టాంతము వివరించెద. కార్వేటినగరంబున నింమమించుగా నూటేండ్లకుఁబూర్వము కసవరాజు రామకృష్ణమరాజను నతం డప్పటి ప్రభువునొద్ద నమాత్యుఁడైయుండె. అతఁడు విద్యాసక్తుండుకావున నొక్కనాఁడతని సమ్ముఖమ్మునఁ బ్రసంగ వశంబున నొక పండితుడు కృష్ణదేవరాయలంగూర్చి యతని పేరోలగంబున నల్లసాని పెద్దన

"మ॥ శరసంధాన బలక్షమాది వివిధైశ్వర్యంబులుంగల్గిని
ర్భరషండత్వ బిలప్రవేశచలన బ్రహ్మఘ్నతల్మానిన
నరసింహక్షితి మండలేశ్వరుల నెన్నన్వచ్చునీసాటిగా
నరసింహక్షితి మండలేశ్వరుని కృష్ణారాజ కంఠీరవా॥"

అని వినుతించిన నన్నరనాథాగ్రణి యలరి నాలుగువేల వరాలొసంగెనని చెప్పెను. అప్పలుకులువిని యాయమాత్యవరుండు పెద్దనఁబోలెఁ గవిత్వము చెప్పువారు గలరాయని యడిగిన నాపండితుఁడు కృష్ణరాయల చందంబుననిచ్చు ప్రభువులుగలరేని పెద్దనమాడ్కిఁ గవిత్వము చెప్పు కవీశ్వరులుంగలరని గంభీరస్వనంబున విన్నవించె. అమ్మాటలువిని కసవరాజు రామకృష్ణమరాజు వెడ వెడ యలుకవొడమి కృష్ణదేవరాయలిచ్చినరీతిని మేమిచ్చెదము. పెద్దనచెప్పిన పద్యముంబోలెఁ బద్యమును జెప్పువారిం జూపుమాయని గద్దించిపలికిన నప్పండితవర్యుండించుక మనంబున నాలోచించి యేనుజెప్పెదనని

"మ॥ వసుసంపత్తి సువృత్తి భూభృతి దయావైదగ్ధ్యముల్గల్గిమే
పసదుచ్చత్వకగత్వ జాడ్యబుధ శిక్షాచౌర్యముల్మానినం
గసవక్ష్మాధర రామకృష్ణులను బల్కన్వచ్చునీసాటిగాఁ
గసవక్ష్మాధర రామకృష్ణనృపతీ కాంతా మనోజాకృతీ॥

అని చదివిన నమ్మంత్రివరేణ్యుండును దక్కంగల పండితజనులును నాపద్యము పెద్దనచెప్పిన పద్యముమాడ్కినుండుటయ్యేకాక కొన్ని యంశములలో దానికంటెను నిది రసవంత మనుటంగాంచి పరమాశ్చర్యంబుఁజెందిరి. కసవరాజు రామకృష్ణమరాజు కరంబు సిబ్బితింబొరసి మొగంబున విన్నఁదనంబుదోఁప నాకవీశ్వరునికి మ్రొక్కి కవిపుంగవా నీవు ప్రతిజ్ఞం జెల్లించుకొంటివి. ఏను నాప్రతిజ్ఞంజెల్లించుకొననేరకున్నాను అజ్ఞానంబునఁ బలికిన నాపలుకుల మన్నింప వేఁడెద. అనిచెప్పి నాలుగునూర్ల వరాలొసంగి సత్కరించిపంపె. ఆకవీశ్వరునిపేరు పాలమంగలము అప్పయ్య. అతని సంతతివారు కొందఱున్నారు కాని యతఁడొనర్చిన గ్రంథములేవియు నాకులభింపలేదు.

ఇట్లు కృష్ణదేవరాయ లాంధ్రికవులం జెల్లుగానాదరించి వారిచే గ్రంథములు రచియింపఁజేయుటయే కాక తానుం గొప్పకవికావున "నుత్ప్రేక్షోపమలజాతి పెంపెక్కరసికులౌనన" మదాలసచరిత్ర మున్నగు కావ్యంబులు రచియించి యాంధ్రిపంచకావ్య రాజంబులలో నొక్కటి యని పేరుగాంచిన యాముక్తమాల్యదయను నామాంతరముగల విష్ణుచిత్తీయమను మహాప్రబంధమును రచియించి శశ్వత్కీర్తిగాంచెను.

ఆకాలమున నాంధ్రికవిత్వము శైలిందెలుపుటకై కొన్నిపద్యముల నుదాహరించెద.

సీ॥ ఈరుదరీకుహరసుప్తోత్థశార్దూలముల్
ఝురవారిశోణితశంకఁద్రావ
వనమధ్యకుంజశాద్వల చరన్మృగ
పంక్తిదావపావకభీతిఁ దల్లడిల్ల
నాశ్రమాంతరభూరుహాగ్రము లుర్మని
కోటి బద్ధకాషాయవిభ్రాంతిఁజూడ
ఘనసానుశృంగశృంగాటకంబులఁగాంచి
యమరులు హేమాద్రియనుచువాలఁ

తే॥ గీ॥ గాసెఁబేశలగతిఁగింశుకప్రవాళ
ఘుసృణకి సలయకంకేళి కుసుమగుచ్ఛ
బంధుజీవజపారాగ బాంధవంబు
లన్నగంబున జరతారుణా తపలుము॥ (మనుచరిత్రము)

సీ॥ ఏవిహంగముఁ గన్న నాలుఁగులిచ్చుచు
సారెకును సైకతంబులఁగూడఁదారు
తారికన్గొనియది తనజోడుగాకున్న
మెడయెత్తికలయంగ మింటనరయు
నరసికన్నీటితోఁ మరలి తామరయెక్కి
వదనమెండఁగ వరోవారినద్దు
నద్దిత్రావఁగ సైపకట్టిట్టు గన్గొని
ప్రతిబింబమీక్షించి భ్రమసియొఁ డలయు॥

తే॥ గీ॥ మఱికియొఱక్కలు దడియ వేళొక్కతమ్మి
కఱుగునరిగిరవంబుతోఁ దిరుగుతేంట్లఁ
బొడుచుముక్కున మఱియును బోవువెదకు
సంజఁబిరియఁబాసివగనొక్కచక్రవాకి (మనుచరిత్రము)

ఉ॥ తామరదోయిలోఁ దగిలిపాలెడు తేఁటులఁబోలెఁ బెన్నెఱుల్
వేమఱుచేతులంబిడిచి విప్పివిదిర్చినఖాంకురంబులం
గోమలలీల గువ్వ తెలిగొజ్జఁగి నీరెడఁజల్లిచల్లిగం
ధాములకంబువెట్టె నొకయంగన కాళియనాగభేదికిన్॥

(పారిజాతాపహరణము)

సీ॥ విరహులమైసోకి వేఁడియౌ వెన్నెలఁ బచ్చివెన్నెలనులి వెచ్చచేసి
కలువపుప్పొళ్ళచేఁ గసటైనవెన్నెల వలిపవెన్నెలలోనవడిలితేర్చి
చంద్రకాంతపునీట జాలైనవెన్నెల ముదురువెన్నెలఱుణుబదనుచేసి
పతులమైపూతంబిసాళించు వెన్నెలఁదనుపువెన్నెలరసాయనము
గూర్చి।

తే॥గీ॥ చిగురువిలుకాని జాతరసేయఁబూని
కొలముసాములనందఱఁ గూడఁబెట్టి
వంతుగలయంగ బువ్వంపు బంతివిందు
పెట్టిరెలమిఁజకోరపుఁ బేరటాండ్రు॥

(పారిజాతాపహరణము)

ఉ॥ కద్రువకాన్పువాచవులుగా విహరించితటీతటీకని
ర్ణిద్రలతాంతకాంతనవనీపవనీతతులం దెమల్చిహా
రిద్రులతావిహారి శబరీకబరీ హతిఁగుందిపంపన
క్షుద్రతరోర్మిఁగ్రుంకిరఘుకుంజరుఁదార్కొనెఁగమ్మతెమ్మెరల్

(రామాభ్యుదయము)

సీ॥ తోరంపుఁజనుదోయి త్రుళ్ళింతల
నిడంగఁదగుచోట్ల గుద్దంటఁద్రవ్వి త్రవ్వి
వేళ్ళఁగ్రైవపిఱుదుబల్విడిఁ జలింపంగను
నడినిట్టువట్టును నడిచి నడిచి
యడుసుతుంపర చెక్కుటద్దంబులను
బర్వహుళ్లకు మడవలు మార్చిమార్చి
నడువులేఁదీవియనకనకల్ గుడువనింపు
నఁదగు మోపులుమోసిమోసి

తే॥గీ॥ చిఱుచెమటఁజేర్చు వింతకౌమ్మెఱుఁగుతోడఁ
గొమరుమేనొప్పసారెకుఁ గొప్పవదల
నేమిటికినైనఁ దాయున్న యేగియేగి
యెల్లపనులునొగర్చి నింపెసక మెసఁగ॥

(కళాపూర్ణోదయము)

ఉ॥ వెన్నెలతేటనిగ్గునరవిందపుఁ దేఁకు మృదుత్వముంబదా
ర్వన్నియఁబాలువాపసిఁడిరంగు మెఱుంగులధాళధళ్యముం
గన్నియరూపుగాఁ గరువుగట్టిమనోజుఁడు పోఁతఁబోయఁబో
లున్నెఱనేర్పుతో ననుటలోకులపల్కెడి చాలదేమియున్

(ప్రభావతీ ప్రద్యుమ్నము)

సీ. భోగిమట్టినవాని భోగిఁజుట్టినవాని
భోగిఁబట్టినవానిఁ బోలనేర్చుఁ
దమ్మిఁదాల్చినవానిఁ దమ్మిఁదొల్చినవానిఁ
దమ్మిమెచ్చినవానిఁ దారసించు
మృగముఁనుంచినవాని మృగముఁద్రుంచినవాని
మృగముబొంచినవాని మీఱఁజాలుఁ
గొండనొక్కినవానిఁ గొండఁజెక్కినవానిఁ
గొండఁగ్రుక్కినవానిఁ గొదవసేయు॥

తే.గీ. భరణభూతిజవప్రభాబాహుశక్తి
మతికళాశౌర్యసత్యశుంభత్ప్రభావ
భోగగాంభీర్య గుణములఁ బుడమినేన్న
పాలకులు సాటియాతిమ్మపార్థివునకు॥(నరసభూపాలీయము)

సీ. లలనాజనాపాంగవలనావసదనంగతులనాభికాభంగదోఃప్రసంగ
మలసానిలవిలోలదళసాసవరసాలఫల సాదరశుకాల పనవిశాల
మలినీగరుదనీకమలినీకృతధునీక మలినీసుఖితకోకకుల వధూక
మతికాంతసలతాంతలతికాంతరనితాంతరతి కాంతరణతాంత సు
తనుకాంత

తే॥గీ, మకృతకామోదకురవకావికలవకుల
ముకులసకల వసాంతప్రమోదచలిత
కలితకలకంఠకలకంఠ కాకలివి
భాసురము వొల్చు మధుమాసవాసరంబు. (వసుచరిత్రము)

శా. రాజీవాక్షులనేఁచు పాతకివి చంద్రారాజవానీవునీ
రాజత్వంబునఁ జక్రముల్మనియెనో రంజిల్లి సత్సంతతుల్
తేజంబందెనొడిందెనో యహిభయోద్రేకంబు తాఁజెల్లరే
రాజైపుట్టుట రశ్మిమాత్రఫలమే రాజౌట దోషార్థమే. (వ)

శా. ప్రాతఃకాలకుమారశేఖరచతుఃప్రాప్తిన్ లసన్మౌక్తికో
పేతాగారముల్లఁ జెల్వెసఁగు తద్బిందుచ్ఛటాజాతఖ
ద్యోతచ్ఛాయలఁగొంతసేపు బహుగత్యోన్నె దీర్ఘదేహంబులై
లూతాకల్పితతంతుసద్మములు వొల్చుం జెప్పఁజిత్రంబులై.

(శ్రీకాళహస్తిమాహాత్మ్యము)

శ్రీ ఆగా ఖాన్ గారు.

అతి గౌరవనీయులగు అమీరలిగారు.

కీర్తి శేషులయిన. బదరుద్దీన్ తయ్యబ్జీగారు.

న్యాయమూర్తి అసుతోష ముఖర్జీగారు సి. ఎస్. ఐ.

కీర్తిశేషులయిన మహాదేవ గోవిందరానడేగారు.

దిన్షా జి- ఎడల్‌వాచాగారు.



న్యాయమూర్తి సర్ జి. ఎల్. చందావార్కరుగారు.

మ. శివభక్తోన్నతినున్నవారు ప్రమథుల్ శ్రీకాళహస్తీశుఁడై
శివుఁడున్నాఁడిదె జ్ఞానపుష్పకలికా చిహ్నంబుతోనున్న దీ
శివిహారాద్రి యమాశవేఁడి పులహాసంజాతమై యున్న దిం
క విచారింపఁగ నేలనేఁడె మనకుం గైవల్య సౌఖ్యంబగున్.

(శ్రీకాళహస్తి మహాత్మ్యము.)

ఇట్లు తిక్కన కావ్యంబులలో నుదాహరణంబుల రయునవి. కృష్ణదేవరాయల కాలమునఁ గవీశ్వరులన్యదేశపదములను దమకావ్యములలోఁ బ్రయోగింపనారంభించిరి. తెలుఁగు పదములకంటె సంస్కృతపదములను బెల్లుగాఁ బ్రయోగింపఁజొచ్చిరి. సంస్కృతరచనలలోను దీర్ఘసమాసములఁ గరంబాదరింపఁగడంగిరి. ప్రౌఢిమఁజూపుటకై కవీశ్వరు లిట్టి రచనలొనర్చిరని యెన్నఁదగియున్నది. ఆకాలంబున నాంధ్రసరస్వతికిఁ గలిగిన ప్రాభవంబు క్రమక్రమంబుగఁ డిందుపడినను నేటికాలంబునను గుడ మన ప్రభువుల యాదరంబున నున్నతదశకు వచ్చుచున్నదని యెఱుంగుటకెంతయు స్వాంతంబున సంతసిల్లుచున్నారము.

ఛందశ్శాస్త్రమున నేను గనిపెట్టిన నూతనవిషయములు.

మ॥ రా॥ శ్రీ, తేకుమళ్ల - రాజగోపాలరావు బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.

గీ॥ పలుకు నుడికారమున నాంధ్రభాషయంద్రు
ప్రౌఢిఁబలికింప సంస్కృతభాషయంద్రు
ఎవ్వరేమైన నందురు నాకేమికొదువ
నాకవిత్వంబు నిజము కర్ణాటభాష॥ శ్రీనాథుఁడు.

ఛందశ్శాస్త్రము అనాదిసిద్ధమైనది. వేదాంగములలో నొక్కటియై పరమపవిత్రమైన ఛందశ్శాస్త్రము వేదపఠనమునకు మూలాధారముగానున్నది. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, జ్యోతిషము, నిరుక్తము, కల్పము ననువేదషడంగములలో నొక్కటియై, యపశ్రుతిలేకుండ వేదము వచించుట కాధారభూతమైన యీఛందస్సు వ్యాకరణమునకంటెఁ గూడ నతిశయగుణము కలదగుటచేతనే, యేమంత్రమును జదివినను, నేవేదభాగము వచించినను నందు అనుష్టుప్ఛందః త్రిష్టుప్ఛందః, బృహతీఛందః, యని ఛందస్సు పేరు తప్పక కానబడును. వేదసంబంధములైన మంత్రములన్నింటిలోను ఋషిపేరును, దేవతపేరును, ఛందస్సుపేరును, ముఖ్యములయినట్లు మంత్రములనించుక తెలిసినవారు గూడ గ్రహింపఁగలరు. ప్రపంచములోని యన్యభాషల ఛందస్సులన్నియు సంస్కృతఛందస్సు కేవిషయమునను జాలవు. ఏడు, ఎనిమిది, పది, రీతులకంటె నెక్కుడు పద్యములులేనివై, నిన్నగాక మొన్న పుట్టిన యన్యభాషల ఛందస్సులన్నియు 18, 42, 17, 26 అక్షరగణవృత్తములను, అసంఖ్యాక మాత్రగణవృత్తములనుగల దేవభాషాఛందస్సుతోఁ బోలఁగలవా? తొల్లియొక కాలమున నపశ్రుతిపడి వేదములన్నియుఁ జెడిపోవుచున్న కాలములో భగవానుఁడైన శ్రీపింగళనాగమూర్తి, పింగళాచార్యరూపమున నవతరించి యెనిమిదధ్యాయములుగా ఛందస్సూత్రములను ఛందశ్శాస్త్రమును జదువనివాఁడు వేదవిషయమున వ్యర్థుఁడగుచున్నాఁ

8

వచించి, వేదములను సవరించి, పిమ్మట పతంజలిమునిరూపుఁడై మహాభాష్యమను పేర వ్యాకరణభాష్యమును, యోగశాస్త్రమును లోకమునకొసఁగి, యటువెనుక జ్యోతిషాంగమును వేదమునకొక యంగముగా విరచించి యంతర్ధానము చెందినట్లు పవిత్రములైన ప్రాచీనగ్రంథములు సూచుచున్నవి. సర్వత్ర వేదాంగమైన యీపింగళినాగుని ఛందస్సిట్లారంభింపఁబడినది. "సురాసురవరైర్జగద్భిర్నరైస్సమ్మితం భ్రమతి వాఙ్మయం జగతి యస్య; స జయతి పింగలనాగః శివప్రసాదాద్విశుద్ధమతిః; శ్రీ రు విద్ధి ను కారిం లక్ష్మ్యా వసున్వితం యకారాఖ్యమ్ లఘుమధ్యమం తు ఘ సకారమన్తే గురుబద్ధమ్ * * * ఆదిమధ్యావసానేషు యరతా యాంతిలాఘవం భజసా గౌరవంయాంతి మనౌ తు గురులాఘవమ్॥

కాని పింగళినాగునికి పూర్వమునందే సంస్కృతమున ఛందస్సూత్రములు కలవు. పింగళినాగుఁడే తన ఛందస్సునందు సైతవ, క్రౌష్టి, యాస్క, కాశ్యపాది ఛందోసూత్రకారుల నామముల నుదహరించియున్నను, వీ ఛందస్సులెచ్చటను కానబడుటలేదు. ఈపింగళుని ఛందస్సునందలి మొదటి యధ్యాయమున గణనిర్ణయమును, ద్వితీయాధ్యాయమున వేదమంత్రముల గణవిభజనక్రమమును, తృతీయాధ్యాయమున పాదలక్షణమును, గాయత్రి త్రిష్టుపాద్యధికారములును, చతుర్థాధ్యాయమున విషమవృత్తలక్షణమును, పంచమ, షష్ఠ, సప్తమాధ్యాయములలో సమవృత్తలక్షణమును, నష్టమాధ్యాయమున ఛందశ్శాస్త్ర విశేషములను నర్పరించఁబడినవి. ఒక్కయక్షరమైన వ్యర్థముగ నుండకుండ సంక్షిప్తముగా వ్రాయఁబడిన యీఛం

ము. అట్టిపరమ పవిత్రమైన ప్రాచీనఛందశ్శాస్త్రము నానాటికి సామాన్య మానవులచేతఁ బడి, చెడి, తుదకు భాషకపకారము చేయఁగల యపవిత్రసూత్రములచే బద్ధమైయాంధ్రభాషలోఁ బడుటచే, 1902 వ సంవత్సరమున నాఛందశ్శాస్త్రమును నేను బ్రకటించుచు దానికొక యనుబంధమును వ్రాసియున్నాను. తఱువాత నేను అప్పకవి మున్నగు ప్రాచీనులెవ్వరును గనిపెట్టలేక తప్పులక్షణములు వ్రాసిన వానినిబెక్కింటిని సవరించి, ఆంధ్రఛందస్సు నంతను గాలించి, తుదకు ఆశాస్త్రమునకు మత్పరిశోధనా లభ్యములైన నూతనవిషయములను బెక్కింటినిఁ జేర్చితిని. ఇఁకమీఁదట ఆంధ్రదేశమున నుండవలసిన ఛందోసిద్ధాంతములు నేనుజేసినవానిని జేర్పనియెడల నసంపూర్ణములై యుండును. అందువలన నందలికొన్నింటిని నిదివఱకేచెన్నపురిలోని శశిలేఖపత్రికా ముఖమునను, నీయాంధ్రపత్రికా ముఖమునను, బ్రకటించి మఱికొన్ని ముఖ్యవిషయముల నీవ్యాసమున వ్రాయుచున్నాను.

సూత్రములు.

1. ఆంధ్రఛందశ్శాస్త్రమునకు సంస్కృతమాద్య ప్రకృతి;

1 మ, య, ర, స, త, జభ, న— యనుగణములును, గురులఘు భేదములును, నాంధ్రభాషకు సంస్కృతభాష నుండియే వచ్చినవి. దీనికి పరమపవిత్రమైన పింగళుని సూత్రము నుదహరించియున్నాను.

2. లల, లగ, గగ, గల, నల, నగ, సల, సగాది ద్వ్యక్షర, చతురక్షర పంచాక్షరగణములన్నియు సంస్కృత ఛందోబద్ధములు. పింగళుని ఛందమున లఘువునకు 'ల, యన్న సంజ్ఞయు, గురువునకు 'గ, యన్న సంజ్ఞయు నుండుటచేతను, నాతడిట్టిలక్షణ ములనే వాడుటచేతను నీవిషయమున సందేహములేదు. హరిణప్లుతమునకుఁ బింగళుని సూత్రము హరిణప్లుతాసౌ స్లౌ గ్నౌ భ్రౌ భ్రౌఅనగా హరిణప్లుతమునకు ససస లగ। నభభర.

3. ఆంధ్రభాషలోని యిరువదియాఱు ఛందస్సులును సంస్కృత పింగళుని ఛందస్సులోనివి. ఈఛందస్సులలో రూపనిష్పత్తి చేయఁబడిన వృత్తములకు సంస్కృత కర్ణాటాంధ్రములందేకనామమే కలదు. వీనినామములు కర్ణాట భాషాఛందోతత్వసంబంధ విచారణప్రదేశమున నీవ్యాసములో వ్రాయఁబోవుచున్నాను.

4. సమ, అర్ధసమ, విషమవృత్తముల భేదము సంస్కృతఛందస్సులోనిది. ఇందుకుఁ బ్రమాణము పింగళనాగుని సూత్రములు. వృత్తమ్; సమమర్ధసమం విషమంచ) సమంతావత్కృత్వః కృతమర్ధసమం విషమంచ। రాశూన్యమ్ ఇది వీనిసామాన్యలక్షణము.

5. పద్యమును పాదములక్రింద విభజించుట సంస్కృతము నుండి వచ్చినది.

6. ప్రస్తార ప్రత్యయములు సంస్కృతమునుండి యాంధ్రమునకువచ్చినవి.

7. ఛందమన్న నామము సహితము సంస్కృతము నుండియే తీసికొనఁబడినది.

8. అన్యభాషలనుండి తీసికొనఁబడనట్టియు, కేవలాంధ్రభాషాజనితములు కానట్టియు సమస్తఛందో విషయములును సంస్కృతమునుండియే తెలుఁగుభాషలోనికి వచ్చినవి.

2. కర్ణాటకభాష ద్వితీయ ప్రకృతి.

1. కర్ణాటభాషా కవిత్వము ఆంధ్ర కవిత్వముకంటె 900 ఏండ్లుపురాతనమైనది. ప్రథమకర్ణాట భాషాగ్రంథము క్రీస్తుశకము 138 ప్రాంతములందు సమంతభద్రునిచే వ్రాయఁబడినట్లూహింపఁ బడుచున్నది. ఈభాషకు సంస్కృత మాద్యప్రకృతి, అందుండియే దీనిగురులఘుభేదమును, అక్షరగణములును దీసికొనఁబడినవి. అలంకారములుదండివ్రాసిన కావ్యాదర్శము మున్నగు సంస్కృత గ్రంథములనుండి గ్రహింపబడినవి.

కాని సంస్కృత భాషకేవల శబ్దగతలింగములు కలది. కర్ణాటాంధ్రములు అర్థగత లింగములు; మఱియుసంస్కరింపఁబడినభాషయగుటచే సంస్కృతమున సకలాభిప్రాయములకు మాటలుదొరుకును. అందువలన నర్థగాంభీర్యమునకు సంస్కృతము పెట్టినది పేరు. కర్ణాటభాష యట్టిదికాకపోవుటచే దీనికవిత్వము అందముగానుండుటకై యితరమార్గావలంబనము ముఖ్యమైనది. శబ్దాలంకారములు కర్ణాట భాషకుఁ బ్రధానములగుట కిదియేకారణము. ఇట్టి శబ్దాలంకారములనే నిత్యముగాఁజేసి, కన్నడమున సమస్తపద్యములకును బ్రాసమును దల్లక్షణవేత్తలు కొనివచ్చిరి. ప్రతిపాదములో నుబ్రథమ ద్వితీయాచ్చుల నడిమి హల్వర్గము శబ్దాలంకార సూచకమై ప్రాసమనుపేరఁ బిలువఁబడుచున్నది. ఇందుకుబ్రమాణము:— కర్ణాటభాషా గ్రంథములలో నిప్పుడు మనకులభ్యమైన యాదిగ్రంథమగు కవిరాజమార్గము నందలి ద్వితీయ పరిచ్ఛేదము.

పద్యములు 28—43.

క॥ నుతశబ్దాలంకార దొ। ళతిశయమీకన్నడక్కె సతతంప్రాసం
కృతకృత్య మల్లవల్లభ। మతదిందదఱప్రపంచ మీతఱనక్కుం.
క॥ వినుత ప్రాసంశాంతో। పనతంవర్గోదితం సమీపగతం మ
త్తనుగతమంతగతం సం। జనితవిభేదోక్తియిందమింతాలుతరం.
క॥పాదదొళెరడనెయక్కర। మాదరదిందాదుదావు దదనఱుదనితుం
పాదదుళిదువు దదక్కుం। భేదోక్తిక్రమది చారితోరుప్రాసం.
క॥ మనెగిందు బర్కుమెందా। ననేకతర వస్తువాహనాది యనొసదిం
బనెపవరి సిసుడలర్ద్దం। జనేశ నింతేక కటుదు పోదనొవేలుం.
క॥ ఎంబుదు వినుతప్రాసం। సంబంధాక్ష దొళెల్లమూఱెగళంత
త్తింబాగిబెరసిశోభా।డంబరమంపడెగుముచిత కావ్యోక్తిగళోళ్.
క॥ బెరసిరమం సంయోగా। క్షరంగళే కవ్వరంగళిం సుప్రాసం
నెరెదువిపర్యా సక్రమ। దిసతతంశాంతపూర్వమక్కుంప్రాసం.
క॥ పత్తిప్రమాదఫలకము। నత్యుగ్రగ్రాహ నివహసంక్షోభితదోళ్
మత్తిరత్నాకరదోళ్। పుత్రికెయనెబిల్ద శింతుబాల్దుదెచోద్యం.
క॥ శాంత ప్రాసదభేదము। దింతక్కుం వర్గదక్కెరంగళ్నాల్కుం
సంతమిరిపేల్దతాణదొ। శంతక్కుం ప్రాక్తనోక్త వర్గప్రాసం॥

క॥ సకలజనవినుతసంశిత । ముఖసదృశవిశాల వివిధవిభవోదయసం
ప్రగతగుణగణన సరిబలః। విఘటనసంకంద నణువనారాఘవనః॥
క॥ ఇనుదల్వర్గప్రాస। కృదాహృతంపతితుశషసవర్ణత్రయమం.
విదితప్రాసవివిక్తా। స్పదదొల్వివె పేల్ డొదదు సమీపప్రాసం.
క॥ శశధర. బింబాననెయం। ఝషకేతన కేతనాభతను తవనుతియం
బిసవిశదవర్ణయంకం। డొసెదంబనదొళగెజనకతనయాశనణువం.
క॥ ఎందింతు. సమీపప్రా। సందర్శిత భేదమాయ్తను ప్రాసముమం
వందిస్లిదెణెయక్కరమెంధొందిఱుళిశవదిసిబందొడనుగతమక్కుం.
క॥ జనవినుతననఘననుపమ। ననునయపరనెరెపెసనినినునినినినినుషనో
జనితము దననిలతనయన। ననన్నతవచన ప్రపంచ నింతిరెనుడిదం.
క॥ ఇంతిదనుప్రాసం పా। దాంత దొళొందావుదాను మిట్టక్కరమం
ముంతణపాదాంతంగళొ। ళుంతడెయదె పేల్దొడంత ప్రాసం॥
క॥ అతివిశద యశోవృత్తం। నతనకళారాతిజన వితానంమత్తం
వితతశ్రీసంపత్తం। సతతంనృపతుంగదేవ నొలవిందిత్తం॥
క॥ ప్రాసానుప్రాసాంత। ప్రాసాంగళ్గొఱ మతిశయంగళ్గాప్రసా
భాసంగళు ళిదమూఱు। భాసురనృపతుంగ దేవవిశదక్రమదిం॥

తాత్పర్యము:— శ్లాఘ్యమగు శబ్దాలంకారమున ఎల్లప్పుడు నుకన్నడమునకుఁ బ్రాసమనునది ముఖ్యంబైయున్నది. దానియొక్క విస్తారమెట్లనిన, నదికాంతోపనతంబు, వర్గోదితంబు, సమీపగతంబు, అనుగతంబు, అంతగతంబు, విభేదోక్తి, అని ప్రాసము ఆఱు తెఱంగులుగానుండును. ప్రతిపాదమున రెండవయక్షరమునందు వచ్చినయక్షరమునే పెట్టుట విభేదోక్తిప్రాసము అన్ని ప్రాసములలోను నీవిభేదోక్తిప్రాసమే శ్లాఘ్యంబనఁబడును. ద్విత్వాక్షరంబులచే ప్రాసమెప్పిన నదికాంతప్రాసంబనఁబడును. వర్గయుక్తలకు వరుసగాఁ బ్రాస చెప్పికొనిన నదివర్గప్రాసంబనఁబడును. శషసస—ప్రాసలంబెట్టిననది సమీప ప్రాసంబనఁబడును. పాదమధ్యంబుల బ్రాసాక్షరంబుల ననుగతంబుంజేసిన నదియనుగత ప్రాసమనఁబడును. పాదాంత్యాక్షరముల రైక్యమేయంత్య ప్రాసమనఁబడును. ప్రాస, అనుప్రాస, అంత్యప్రాసంబులను నీమూఁడే అతెంటిలో ముఖ్యంబైనవి. తక్కిన మూఁడును బ్రాసాభాసంబులనఁబడును.

3. కందపద్యము- అక్కరలు మున్నగునవి కర్ణాటభాషనుండి తెలుగునకు వచ్చినవి. అందుసంస్కృతములోని యార్యావృత్తములు కర్ణాటభాషయందు కందపద్యములుగాఁ జేయఁబడినవి. కాళిదాసుని నళోదయమున కందములు చాలకలవు. దానిభేదములే కన్నడమునగలవు. కర్ణాటభాషలో కందమునకెట్టి లక్షణముకలదో యట్టి లక్షణమే యాంధ్రకందమునకుఁగలదు. అక్కరలు కేవలకర్ణాటభాషాపద్యములు కర్ణాటభాషాకవితోత్పత్తికిఁబూర్వమున నే సంస్కృతములోని షడ్వింశచ్ఛందములను బ్రస్తారింపఁబడినను నందలికొద్దిసంఖ్యగలవృత్తములుమాత్రమే సనామకములైయుండెను. మిగిలినవృత్తముల గణములులెక్కలవలనఁ దేలినను, పద్యరూపమున వ్రాయఁబడినప్పుడవి యెంతవఱకుపయుక్తముగానుండునో యెవ్వరును గనిపెట్టియుండలేదు. పింగళినాగునిచే నుదహరింపఁబడని యీక్రిందివృత్తములను నాగవర్మ తనకర్ణాటభాషాఛందమునందు నిర్వచించెను.

కర్ణాటవృత్తములు.				వాని తెలుగునామములు.	
1. నారీవృత్తము.		ఇది తెలుఁగున		శ్యామాంగవృత్తము.	
5. ప్రవరవృత్తము.		”	”	వినయవృత్తము.	
3, పావన.		”	”	మృగీ.	
4. జనోదయ.		“	”	సుకాంతి.	
5. ప్రేమ.		”	”	కన్యా.	
6. కాంచనమాల.		”	”	పంక్తి.	
7. తిలక.		”	”	నందా.	
8. నంద.		”	”	సతీ.	
*9. ప్రేమ.		”	”	అంబుజ.	
10. ఉదాత్త.		”	”	శశివదన.	
11. శశికాంత.		”	”	చంద్రవదన.	
12. కుముద.		”	”	వసుధా.	
13. మధుమతి		”	”	మదనవిలసితము.	
14. సునామ		”		విభూతి	
15. మందానిల		”		రుక్మవతి	
16. చిత్రపద	(9)	”		పంక్తి	(6)
17. సైనిక	(5)	”		శ్యేని	(6)
*18. చంద్రిక	(8)	”		భద్రక	(7
19. సాంద్రపద	(పా)	”		మౌక్తికమాల	(7
*20. ద్రుతపూర్వవిలంబిత	(9)	”		ద్రుతవిలంబిత	(
21. నిరుపమ	(7)	”		ప్రియంవద	
*22. లలితపద	(7)	”		తోదక	(
23. చంద్రిక	(6)	”		చంద్రవర్త్మ	(
*24. ప్రవరాక్షర	(6)	”		ప్రమితాక్షర	(6)
25. పుట	(7)	”		ప్రహేయ	(8
26. వైశ్వదేవ	(5)	”		విశ్వదేవి	(
*27. కుట్మలవనమయూర	(4)	”		వనమయూర	(7)
28. సౌందర	(8)	”		సుందరీ	(9)
29. విచిత్రలలిత	(11)	”		అలసగతి	(10)
30. సురంగకేసర	(పా)	”		సుకేసర	(10)
31. నవనళిన	(10)	”		మనోజ్ఞ	(10)
32. జగద్వందిత	(12)	”		అశ్వగతి	(10)
33. మంగళ	(8)	”		పద్మక	(11)
34. విజయానంద	(12)	”		చంద్రశ్రీ	(10)
*35. మల్లికామాల	(6)	”		మత్తకోకిల	(1
36. కందర్పజాత	(5)	”		కుసుమితలతావేల్లిత	(12
37. అనవద్య	(11)	”		ఖచరప్లుత	
38. నాగరంజిత	(12)	”		అంబురుహ	
*39. వనమంజరి	(7)	”		మానిని	
*40. హంసగతి	(11)	”		కవిరాజవిరాజిత	
*41 హంసపద	(8,7)	”		బంధుర	
42. విదళితవనరుహ	(12)	”		ధరణిదరగతి	

దీనిని బట్టి తత్పూర్వమున సంస్కృతమునందు సహితము రూపనిష్పత్తి చేయఁబడని యంబుజ, భద్రక, ప్రతివిలంబిని, తోదక, ప్రమితాక్షర, వనమయూర, మత్తకోకిలా, మానినీ, బంధుర, కవిరాజవిరాజితాదులు కర్ణాటకమునుండి యాంధ్రభాషను వచ్చినట్లు స్పష్టముగుచున్నది. ఆయాపద్యముల క్రింద్రి కర్ణాటభాషలలోని యతిస్థానములు. ( ) గుండలీకృతము లైనవి ఖ్యలక్షణలచే దెలియును. కర్ణాటభాషా కవితోత్పత్తికి బూర్వమున సంస్కృతమున రూపనిష్పత్తిచేయఁబడిన 1. శ్రీ 2. దిగంత 3. విచిత్ర 4. తనుమధ్య 5. విద్యున్మాలా 6. చిత్రపద 7. మాణవక 8. హంసక 9 హాలముఖ 10. భద్రక 11. భుజగశిశుభృత 12. హంస 13 మత్త 14 మణిరంగ 15. ఇంద్రవజ్ర 16 ఉపేంద్రవజ్ర 17. దోదక 18. రథోద్ధత 19 చంద్రికా 20. భ్రమరవిలసిత 21. స్వాగత 22. శాలినీ 23 సుముఖీ 24 తోటక 25. ఇంద్రవంశ 26 స్రగ్విణీ. 27. జలోద్ధత 28 కుసుమవిచిత్ర 29 ప్రభాత 30. మంజుభాషిణీ 31. మత్తమయూర 32. వసంతతిలక 33 ప్రహరణకలిత 34. సౌందరీ 35. మాలినీ 36. మణిభూషణ 37 పంచచామర 38. పృథ్వీ 39. శిఖరిణీ 40. మేఘవిస్ఫూర్జిత 41. శార్దూలవిక్రీడిత 42. మత్తేభవిక్రీడిత 43. ఉత్పలమాలా 44 చంపకమాలా 45. మహాస్రగ్ధరా 46 మత్తాక్రీడా 47 తన్వీ 48. తరలా 49. భుజంగవిజృంభితాదులు. సంస్కృత కర్ణాటాంధ్రములలో నేకనామమునే కలిగియున్నను, నందు భిన్నయతిస్థానములను జూపుచున్నవి. రగళాదులును నిట్టివె.

3. ద్రవిడభాష తృతీయప్రకృతి.

క్రీస్తుశకము ప్రారంభమునకు పూర్వమే ద్రవిడభాషయందు గ్రంథరచన ప్రారంభమైనది. ద్రవిడభాషలోని శిలప్పడికారమను గ్రంథము రచింపఁబడి యిప్పటికించుమించుగా రెండువేలయేండ్లుదాఁటినది. ఈగ్రంథమునందు యతిప్రాస నియమములు కలవు. ద్రవిడభాషాపద్యములకు యతియలంఘ్యమైనది కాదు ఈయతిని వారుమోనై యని చెప్పుదురు. పూర్వమిష్టమైనప్పుడే యతినివేసికొనుట యాచారముగానుండెను. ఇంచుమించుగా 1000 యేండ్లనుండి మాత్రమే యీ మోనైయలంఘ్యముగా నుండెను. ద్రవిడపద్యములయతులకు

అ ఆ ఐ ఔ లు	మిత్రములు.
ఇ ఈ ఎ ఏ లు	మిత్రములు.
ఉ ఊ ఒ ఓ లు	మిత్రములు.

ద్రవిడభాషలో క ఖ గ ఘ యను నాలుగక్షరములును పదమును స్థలమునుబట్టియు, క, యను నొక్క యక్షరమువలననే యుచ్చరింపఁబడును.

చ ఛ జ ఝ శ స లు	చ వలనను,
ట ఠ డ ఢ లు	ట వలనను,
త థ ద ధ లు	త వలనను,
ప ఫ బ భ లు	ప వలనను

నుచ్చరింపఁబడును.

ద్రవిడభాషలోనిట్లు కవర్గయుక్తులకు, క, యను నక్షరమొక్కటియే యున్నది.

అట్లే చవర్గ యుక్తులకును శ ష స లకును, చ, యనునక్షరమును, టవర్గ యుక్తులకు, ట, యనునక్షరమును, తవర్గ యుక్తలకు, త, యనునక్షరమును, పవర్గ యుక్తులకు, ప, యనునక్షరమును మాత్రమే కలవు.

అరవములో, క, యనునక్షరమునకు, క, యే యతి. కాని, క, యనునది క ఖ గ ఘ లకు నాల్గింటికినిఁగూడ నేకాక్షరమగుటచే సమస్తోచ్చారణలకును క ఖ గ ఘ లకు యతిచెల్లుచున్నది. కాఁబట్టి ద్రవిడభాషలో,

క ఖ గ ఘ	లకు	యతిచెల్లును.
చ ఛ జ ఝ శ ష స	లకు	,,
ట ఠ డ ఢ	లకు	,,
త థ ద ధ	లకు	,,
ప ఫ బ భ వ	లకు	,,

ఇదిగాక యీ భాషలో "జ్ఞ" "న" లకు యతిచెల్లును. (మ)(వ)లకు యతిచెల్లును. (శ)(త)లకు యతిచెల్లును. మొదలియందున్న యీ రెండుయతులు రెండును తెలుఁగునలేవు.

అరవమున సంయుక్తాక్షరములు లేనందున నందుసంయుక్తయతులులేవు.

వృద్ధ + ఏక = వృద్ధైక యను రీతిగా సంధివచ్చినప్పుడు ఏకారమునకుఁగాక ఐకారమునకే అరవమున యతివేయుదురు. ఆంధ్రకర్ణాటములలో రీతిప్రాపమే యఱవమునను గలదు. కాని కర్ణాటాంధ్రములలో వలెనిదినిర్బంధమముకాదు. అందువలన అఱవమునుండి కర్ణాటభాషామార్గమునఁ బ్రాసము తెలుగునకు కివచ్చినది యతియఱవము నుండియే వచ్చినది. అందువలన నాంధ్రప్రాసమునకు మాతృక కర్ణాట ప్రాసమగుచున్నది. అందువలన యతియొక్కటియే యఱవమునుండి తెలుఁగున వచ్చినది. అనేకపద్యములును, బ్రాసమును కర్ణాటకమునుండియే తెలుఁగునకు వచ్చినట్లింతవఱకే నిరూపించియున్నాను. కాఁబట్టి నేను కర్ణాటభాష నాంధ్రమునకు ద్వితీయప్రకృతినిఁగాను, అఱవమును తృతీయ ప్రకృతినిగాను నిర్ణయించితిని. ఆంధ్రభాషా ఛందోతత్వనిర్ధారణమున నేనేయిట్టి ప్రథమప్రయత్నముచేసి సఫలీకృతుడ నగుటచే, దీనినివెల్లడించుటవలన జనించు నానందకారణమున నాకలముసరిగాసాగకున్నది. అయినను విశేషవిషయములన్నియు నేను నాఛందశ్శాస్త్రమున వ్రాసిప్రకటింప బోవుచుండుటచే నిందుసందేహములు కలవారు ఆగ్రంథమును జదివి విమర్శింపవచ్చును.

యతియనునది సంస్కృతము నందుఁగూడఁగలదు. కాని యాయతికిని ఆంధ్రయతికినిఁ జాలభేదముకలదు. సంస్కృతమున యతిస్థానమున నూతనపద మారంభమగును. కాని యచట నిర్ణితాక్షరము రావలసిన నియమములు లేనేలేవు.

ఇందుకుఁ బ్రమాణము:— పింగళునిమూలసూత్రము.

యతిర్విచ్ఛేదః.

దీనికి హలాయుధుఁడు వ్రాసిన మృతసంజీవనీవ్యాఖ్య:—

విచ్ఛిద్యతే విభజ్యతే పదపాఠోస్మిన్నితి 1. విచ్ఛేదో విశ్రామస్థానం, సచయతిరిత్యుచ్యతే। నాన్యత్ర 2. శాస్త్రేయతిశబ్దేన వ్యవహారాదర్శనాన్నిరర్థకం సంజ్ఞాకరణమ్ నైషదోషః। యతిరిత్యాగమాదిష్వాచార్య పారంపర్యాగతా 3 సంజ్ఞేయం తనుమధ్యాదివత్। తస్యాశ్చాస్య వ్యుత్పత్త్యర్థకథనం 4. యతిర్విచ్ఛేదయితి, తస్మాదదోషయితి। అస్తిచలోకేశాస్త్రాంతరేషుచ 5 యతిసంజ్ఞా వ్యవహారః। అపిచ అథయతిరిత్యధికారః 6 ఆసప్తమాధ్యాయ పరిసమాప్తేః। సముద్రేన్ద్రియ రసాద్యాది షూపదిష్టతే 7. సముద్రాదిశబ్దాః సాకాంక్షత్వాద్ యతిరిత్యనేనైవ సంబధ్యన్తే। యతిశబ్దస్యాధికరణ వ్యుత్పత్త్యా సముద్రాద్యవచ్ఛిన్నే వ్యవహారేషు యతిః. కర్తవ్యా ఇత్యర్థః। సిద్ధ్యతి అత్రైవ. యత్యుపదేశో పనిషద్భవతి॥

యతిస్సర్వత్ర పాదాన్తే శ్లోకార్ధేచ విశేషతః
సముద్రాదిపదాంతేచ వ్యక్తావ్యక్తవిభక్తికే॥
క్వచిత్తుపద మధ్యేపి సముద్రాదౌ యతిర్భవేత్
యతిపూర్వాపరౌభాగౌ నస్యాతామేకవర్ణకౌ॥
పూర్వాంతవత్ స్వరస్సంధౌ క్వచిదేవపరాదివత్
ద్రష్టవ్యో యతిచింతాయాం యణాదేశపరాదివత్॥

తరువాత నీశ్లోకములకు లక్ష్యములు చూపబడినవి. యతివిషయమున నిట్లింతవఱకే 1023 వ వత్సరమునకుఁ బూర్వమున వ్రాయఁబడిన యీఛందోగ్రంథమున నున్నది.

కర్ణాటభాషయందు యతివిషయమున వ్రాయఁబడినవిషయము నీదిగువ నుదహరించుచున్నాను. ఇది సంస్కృత ఛందోనుసారముగ నున్నది.

కవిరాజ మార్గము. ప్రథమపరిచ్ఛేదము.

యతివిషయము.

క॥ యతియెంబుదుసిర్వతాణం। కృతాప్పదంన్ప్రశ్ఖ్యాతి పదపద్ధతియో
ళ్ప్రతితంఛందోవిదిత। ప్రతీతశాస్త్రోక్త మార్గదిందతి వుదదం॥ 70.
క॥ కేడదసితంనుబగెయః। కూడదుకూడిదసుమలుగు విపరీతముమం॥
మాడుగుముదఱుంకర్మ। కోడిబర్దుంకల్కమటివరా ర్యూభ్యతళిదాళ్॥
క॥ తడవదిసియతియనింతిర। తొడర్చికెదెప్పెర్దొడక్కుమదుయతిభంగం॥
సడలిసదలసదరంపే। ళ్వెడెమోళ్నెలెపేళ లాప్పాడంతదుదోషం॥
క॥ కేడదసి దొడంబగెయుం। కూడదకూడిదుమకులునువిపరీతముమం॥
మాడుగుముదఱుంకమ్మన। కోడిబర్దు కల్కెక ల్తరాబ్బిణంనణముం
క॥ దోషము నెగుణదవోలు। ద్భాషిసికిన్నడమళొల్దు పూర్వాచార్య
ర్దోసియ నెనిఱుసిఖండ। ప్రాసమునతిశయమి దెంగ యతియుమిక్కున్॥
క॥ నిరతిశయసుకృమనుబం। ధుర కవిజనతాప్రయోగ సంబంధనది॥
గురుజనుస సనథరసం। ధరలీలాలసవిలాసి నీచళింబోళ్॥ 75.

క॥ అంతుంయతియం పేళ్గా। ప్సంతాద్యకొళసనాదార్యమోళ్కంగళ్
ళంపంతం ద్వితీయపాదగ। తాంతదొళక్కంగచతుష్పదీపదవిగళోళ్॥

తా॥ అర్థవ్యక్తికి తొందరకలుగకయుండునట్లు శ్రావ్యముగా పద్యముండుటకై యేర్పఱుచుకొన్న విశ్రాంతియే యతి. ఎట్టివిశ్రాంతి లేకపోవుట దోషంబైనను కర్ణాటవ్రాసిన కవులు యతిలేకపోవుటను గుణముగానెంచుకొని యతినివదలి వ్రాయుచువచ్చిరి. అయినను గందమునందు ద్వితీయచతుర్థపాదములలో యతిననుసరించుట నామార్గముగానున్నది. ఈకవిరాజమార్గము మనకిప్పుడు అభ్యమైన ప్రథమకర్ణాట భాషాగ్రంథము

ఇంతవఱకు నాంధ్రభాషాఛందోత్పత్తినిగూర్చి నేనుజేసిన పరిశ్రమవలనఁ దెలియఁబడిన నూతనతత్త్వములను గొన్నింటినిగూర్చి వ్రాసియున్నాను. దీనినిబట్టి (1) గురులఘుభేదమును, గణముల నిర్వచనమును గొన్నిపద్యముల లక్షణమును ప్రస్తారమును— నిట్టివిషయములు సంస్కృతమునుండియును (2) ప్రాసమును, గొన్నియితర పద్యములను కర్ణాటభాషనుండియును (3) యతిమాత్ర మఱవమునుండియు నాంధ్రభాషకువచ్చినట్లు నేను సిద్ధాంతము చేయుచున్నాను. అందుఁ గన్నడమును ద్వితీయప్రకృతిగా నేను సిద్ధాంతీకరించుటకగు మఱి రెండుకారణములనుగూడ నిచట నుదహరించిన యెడఁ నాయుఁగల ప్రబలాధారములు మఱికొన్ని వ్యక్తమగును.

(1) కర్ణాటభాషాప్రాచీన గ్రంథములలో కందపద్యము విస్తారముగానున్నవి. అందు అక్కఱపాదములుగల నవీన కర్ణాటపద్యములుగాక, నాలుగేసిపాదములుగల పద్యములేకలవు. కందపద్యముల తఱువాత నాకాలపు కర్ణాటభాషలో నెక్కుడుగా వాడఁబడినపద్యములు చంపకోత్పలములును, శార్దూలమత్తేభములును, స్రగ్ధర మహాస్రగ్ధరలునుమాత్రమే. ప్రాచీన కర్ణాటక గ్రంథములకును నాంధ్రగ్రంథములకు భాషాభేదము లేనియెడల, రెంటను విస్తారముగానున్న పద్యములు సమానములే. కర్ణాటభాషలో విస్తారముగా వాడఁబడు పద్యములనుగూర్చి నన్నయభట్టారకునికిఁ బూర్వుఁడైన నాగవర్మతన ఛందోంబుధిలో నిట్లు వ్రాయుచున్నాఁడు.

మ॥ గురువొందాదియొళుత్పలంగురు మొదలొళ్ ... శార్దూలమా।
గనునాల్కుర్లఘుసంతు స్రగ్ధరె లఘుద్వంద్వం గురుద్వంద్వమం।
గిరెమత్తేభలఘుద్వయం త్రిగురువిందక్కుం మహాస్రగ్ధరం।
హరిణాక్షీగురు నాల్కు చంపక మివాఱుఖ్యాతికర్ణాటకం॥

యతి నిర్బంధముచే రెండేసి యతులుగల స్రగ్ధర మహాస్రగ్ధరలు తెలుగున నంతగా వాడుకలోనికి రాలేదు. కాని యివియు విస్తారముగా నాంధ్రమున వాడఁబడు ప్రసిద్ధవృత్తములే యయియున్నవి. అఱవపద్యముల పోకడయే వేఱు. కాబట్టి యీవిషయమున నఱవము తెనుఁగున కంతగా నుపయోగకారికాలేదు.

(2) తెనుఁగు కవిత్వములో సంస్కృతపదములును సంస్కృత సమాసములును, వికృతులును నెక్కొనుపయోగింపఁబడు

న్నవో యట్టివమానోపయోగమె కన్నడమునఁ బ్రాచీనమునుండియు గలదు.

4. ఆంధ్రభాషవికృతి.

ఇందు సంస్కృత, కర్ణాట, ద్రవిడభాషా నియమములు కొన్ని మాఱ్పులతోఁ దీసికొని రాఁబడినవి.

ఆంధ్రఛందోతత్వ విచారము.

1. పైవిషయములను మనము గమనించినప్పుడీ క్రింది సంప్రదాయములు ముఖ్యముగా విచారణీయములగును. సంస్కృతభాష నుండి గురులఘుభేదములను, గణములను స్వీకరించుటలో నాంధ్రులు మార్పులంతగాచేయలేదు. కాని యాంధ్రఛందో సూత్రకారులు కర్ణాటభాషలోని, గల, న, స, గగ—యను బ్రహ్మగణములను, నల, నగ, సల, భ, ర, త, మ, సగ—యను విష్ణుగణములను, మగ, సగగ, రగ, నగగ, తగ, సలగ, మలఘు, సగల, భగురు, నలగ, రల, నగల, తల, సలల, భల, నలలములను—రుద్రగణములును గల పద్యముల లక్షణములనెఱుగక వానికి సూర్య-ఇంద్ర-చంద్ర-గణములను నామములనిడి, గల, నల—లను మాత్రమే సూర్యగణములనుగాను, నల, నగ, సల, భ, ర, త—లను మాత్రమే ఇంద్రగణములనుగాను, రుద్రగణములను, చంద్రగణములనుగాను స్వీకరించుటచే—నన్నయాది కవులువాడిన యక్కరాదిపద్యములలు విరుద్ధలక్షణము కలిగియున్నట్లు కానఁబడుచున్నది. అందువలన నాంధ్రలక్షణ సరిగానుండుటకై బ్రహ్మవిష్ణురుద్రగణముల నాంధ్రభాషలోనికి నివచ్చి, యక్కరలవిషయమున గల, న, స, గగ—లను సూర్యగణములనియు, నల, నగ, సల, భ, ర, త, సగ, ములను ఇంద్రగణములనియు మనము లక్షణము మాఱ్చవలెను.

2. రేఫద్వయప్రాసవిషయమునఁ బ్రాచీన కన్నడములో నిర్బంధములులేవు. నవీనకన్నడమున నీరెండురేఫములకు భేదమేలేదు. అఱవము ననను నిట్టినియమములేదు. సంస్కృతములోలేని ప్రాసనియమ మాంధ్ర కవితకు ద్వితీయ ప్రకృతియైన ప్రాచీనమునకుఁ గారణము నైన కర్ణాటకమునుండి వచ్చియుండుటచేతను, నట్టి కర్ణాటమునకును నాంధ్రమునకును నీరేఫద్వయవిషయమునమాత్రమే ప్రాసభేదముండుటచేతను,— నిట్టిభేదము సూర్యచంద్రాదాది గణభేదమువలె విలక్షణమైయున్నది. కాఁబట్టి యిట్టిభేద మంగీకరింపవలసినదికాదు. కర్ణాటభాషకు సహితము అగ్రాహ్యములై ప్రాచీనప్రయోగశరణ్యములుగామాత్రమేయున్న వర్గప్రాసాదికములు (ధథ, దధ, ఋర,) సహితము మనకుఁ బరమ ప్రమాణములగుచుఁ బ్రయోగసర్వముగా నున్నప్పుడు, కర్ణాటములోఁగూడ నన్నఁడు నగ్రాహ్యముగానుక తుదకభేదమంది నరేఫద్వయ ప్రాసమాంధ్రలాక్షణికుల నేల వివాదముల పాలుచేయవలెనో సహృదయులే నిర్ణయించుకోఁగలరు. కొన్నివిషయములలో విపరీతలక్షణములను వ్రాసిన యప్పకవియే యిట్టివివాదములకు మూలకారణుఁడు.

యతిప్రాసములు.

ఆంధ్రభాష కన్యభాషలనుండి తేఁబడిన యతిప్రాసములను గూర్చి యించుక ప్రస్తావించి యింతటితో నీవ్యాసమును ముగించుచున్నాను. ముందు ప్రాసమును గూర్చి వ్రాసి తరువాత యతినిఁగూర్చి చర్చించుదును.

(1) ప్రాసమాద్య ప్రకృతియగు సంస్కృతమున ఛందస్సుకు నిర్బంధముగాలేదు. వేదమును సహితము శాసించు పింగళుని ఛందస్సు ప్రాసమునుగూర్చి యొక్కముక్కకూడఁజెప్పలేదు. మఱియు నిటీవల వ్రాయఁబడిన సంస్కృతకావ్యములకుఁగూడఁ బ్రాసమొక ఛందోనియమము గాలేదు.

(2) ఆంధ్రములోఁ బ్రాసమును గవులు పాటించినను దానినొక నిర్బంధముగానే భావించిరనుటకీ క్రిందివిషయములు ప్రమాణములు:—

(అ) కర్ణాటభాషలో ప్రాసములేని పద్యమేలేదు, అట్టిసమయమునఁ దెలుఁగుభాషలోని సర్వపద్యములకును నిర్బంధముగాఁ బ్రాసముండవలయునన్న నియమమేలలేదు? కర్ణాటమునందుఁబలెఁ గాక తెలుఁగునఁ బ్రాసములేని గీత సీసపద్యములను గల్పించుకొనుటకేమి హేతువుచెప్పఁదురు? ప్రాసము నిర్బంధముగుటచేతనేకదా ప్రాస నిర్బంధములేని కొన్నిపద్యములు కవులకావశ్యకము లైనవి. ప్రాసమొకనిర్బంధ మేకాదేని కవులు ప్రాసమును గీతసీసములకును నేలవేయరాదు? ప్రాసమక్కఱలేదనఁగానే, యంతియ చాలునని ప్రాసములేకుండనే కవులుపజాతులను వ్రాసికొనుటలేదా? దీనివలన ప్రాసమొక నిర్బంధమనియు దీని నక్కఱలేదన్నప్పుడు పూర్తిగా మానుటయే కవులకిష్టముగానుండెననియుఁ దెలియుటలేదా? శబ్దాలంకారముగా వసుచరిత్రాదులయందు గీతసీసములు వ్రాయఁబడెనేని యట్టియలంకారము లలంకార శాస్త్రసంబంధికములై యితరపద్యములకును జెల్లుచునేయున్నవి గాని కేవల ప్రాసమునకుమాత్రమే చెల్లుటలేదు.

(ఆ) ఏభాషయందైనను బ్రాసములు విస్తారముగా వాడవలసిన లయగ్రాహ్యాదిపద్యములు విశేషముగా వ్రాయఁబడుచున్నవా? ఎందువలన ఒకశతావధానిని నూరుగురును లయగ్రాహి వృత్తములనే యడిగినయెడల నాతఁడెంత కష్టముచెందును?

(ఇ) నన్నయతిక్కనాదులవంటి మహాకవులుసహితము కర్ణాటభాషకుఁగూడ నప్రయోగము లనిపించుకొనురీతి ప్రాసములను వేయుటకుఁ గారణమేమి? ప్రాసాక్షరవ్యంజనమునే వేసికొనక యఱవమునుండి కన్నడమునకురాఁబడిన యగ్రాహ్యప్రాసము మఱుఁగున చేర్చివ్రాసిన యీక్రింది తెలుగుపద్యములకుఁ గారణము సరియైనప్రాసవ్యంజనము దొరుకమిచేతనేకదా?

ఈ క్షత్రియవంశ్యులై ధరణిం గావంగఁ బుట్టినవారు బ్రాహ్మణ।
క్షత్రియవైశ్యశూద్రులనఁగాఁదగు నాలుగుజాతులన్ స్వచా।
రిత్రము తప్పకుండఁగఁ బరిక్షితుఁ గాచినయట్లు రామమాం।
ధాతృరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబునన్॥

(నన్నయభట్టు.)

శా. నాతో మార్కొనలేరు నిర్జరపురీనాగేంద్రబృందారకా।
రాతులు క్రన్నన దేవసంఘములు పోరన్దీర్ఘసంగ్రామకుఁ।
డీత్రైలోక్యమునందుఁ గల్గడురణం బేపోట లేకుంటఁగా।
జేతుల్వేయు వృధాభరంబగుచు వచ్చెన్దేవయీ మేనికిన్॥

(నాచనసోముఁడు)

క॥ వసుధా కళత్రునకు సా। రసకళ నేత్రునకు మురదరాతి మదతమో।
విసరాంబుజమిత్రునకు। న్విషమశిలీముఖ సహస్రనిభగాత్రునకున్।

ఉ॥ అంధకవృష్ణిభోజకురాన్వయభూపతులెల్ల నీదెసన్।
బాంధవసౌహృదప్రణయభక్తి విశేషములొప్పనీమనో।
గ్రంథి మడంగఁ జేయు ననకంబునఁ బూనినవారు లోభమో।
హాంధులధార్తరాష్ట్రులు నయమ్ము మెయిన్మనమ్రియిత్తురే,

ఎఱ్ఱాప్రగడ

క॥ వింధ్యాద్రిపోలె నా ప్రతి। వింధ్యుఁడచలితోగ్రమూర్తి వెలియ నిలిచెగ।
ర్వాంధ్యమలరఁగను దీప్తా। వంధ్యాస్త్రములకు మారవరుపైఁ బఱపెన్.

తిక్కనసోమయాజి.

చ. చిలుకలు కూయునో చెవులు చిల్లులు వోవఁగనంచు నెన్నఁడున్।
వెడలఁడు నందనోపవనవీథులకై యటమాళిభాగని।
ర్మల శశిరేఖ చేయు నపరాధమునన్ జగదైత్యశాసనుం।
గొలువఁడు పాకశాసనుఁడు కోమలినీదెసఁ గూర్మి యెట్టిదో,

శ్రీనాథుఁడు.

ఇట్టి కారణములనుబట్టి తెలుఁగులోఁ గవులకుఁ బ్రాస మొక నిర్బంధముగానే యున్నట్లు కానబడక మానదు.

యతి.

(1) ఆంధ్రమున కాద్యప్రకృతియగు సంస్కృతమునఁగాని, ద్వితీయ ప్రకృతియగు కర్ణాటమునఁగాని లేనేలేక, తృతీయప్రకృతియగు నఱవమున వికల్పముగా యతియున్నకాలములో నిది నిత్యముగా తెలుఁగునకు వచ్చినది. అందువలన దీనికిఁ బ్రాసమునకున్నంత ప్రమాణబలము లేదు.

2. యతియు నొక నిర్బంధమే యనుట కీక్రిందివి కొన్ని కారణములు:— (అ) నన్నయభట్టువంటికవులు విహితము, సర్వయతిగానో సర్వప్రాసయతిగానో సీసములు వ్రాయఁబోవుచు 6,7 చోట్ల యతి వేసి తక్కినచోటుల ప్రాసయతి వేయుటకును, లేదా, 6,7 చోటులను బ్రాసయతి వేసి తక్కినచోటుల యతి వేయుటకును గారణమేమి? పద్యములోఁ జాలవఱకొక నియమానుసారముగా వ్రాసి, పిమ్మట యట్టి నియమమును నాపద్యముననే మీఱుటయేల యని యాలోచించునప్పుడు సర్వయతినియమముగాని సర్వప్రాసనియమముగాని భావవ్యక్తి కాటంకములగుటచే నిట్టిచోటులలో నియమమును మీఱుటయే పద్యరచనమునకుఁ దేలికయైనట్లనుభవజ్ఞుల వ్రాఁతలు ప్రమాణముగానున్నవని సులభముగాఁ దేలఁగలదు. భారతాదిగ్రంథములలో బహుసీసపద్యములలో నీకష్టము స్పష్టముగాఁ దేలుచున్నది. ఇట్లు సర్వయతిగాఁగాని సర్వప్రాసముగాఁగాని వ్రాయుట కష్టమగుటచేతను, బూర్వకవులీనియమమును నెరవేర్పలేక పోవుటచేతను గవిబ్రహ్మయగు తిక్కన పాతపుంతను విడనాడి వీలయినట్లెల్ల యతిని బ్రాసయతిని వాడి, పూర్వనియమ భిన్నముగాఁ దనగీతసీసములను వ్రాసెను. భావవ్యక్తికిట్టి నూతనమార్గము లనేకములను దెచ్చుకొని, ప్రాచీన ఛందో సంప్రదాయములను కావ్యానుకూలముగా మార్చుకొనుటచేతనే తిక్కనకవి బ్రహ్మయను పదమునకుఁ దగియున్నాఁడు. తిక్కనకాలమునుండి నేటివఱకును సర్వకవులును సర్వయత్యాది నియమములను వీడి గీతసీసములను వ్రాయుచున్నారు.

(ఆ) కర్ణాటభాషలో యెక్కువ వాడుకగలిగియున్న యాఱువృత్తములలో నాలుగుమాత్రమే (ఉ. చ. శా. మ.) తెలుఁగులోనికి విస్తారముగా వాడుకలోనికివచ్చుటయు, మిగిలిన రెండును (స్రగ్ధరయు, మహాస్రగ్ధరయు) దెలుఁగున నంతగా వాడఁబడకపోవుటయు నేల? భావవ్యక్తికిని, రాగమునకును గొందమ నాలిగిటికిని నివి తీసిపోకపోయినను, నిందు ప్రతిపాదమునకును రెండేసి యతులుండుటలేదా?

(ఇ) సంస్కృతకర్ణాటములలో యతిస్థానమున నూతనపదమారంభమగును. తెలుఁగున నీనియమమేల లేదు? అక్షరనిర్బంధమొక్కటియుండుటచే విచ్ఛేద నియమముగూడఁ దెచ్చిపెట్టుకొనుట కూడదనియేకదా దీనివలన స్ఫురించవలసిన భావము?

(ఈ) యతికి మాతృకయైనయఱవములో 1. బిందుయతియు, 2. బిత్వసంబంధయతియు, 3. వృద్ధియతియు, 4. యుష్మదస్మత్పదయతియు, 5. పరరూపయతియు, 6. ప్రాదియతియు, 7. నిత్యసమాసయతియు, 8. దేశ్యనిత్యసమాసయతియు, 9. నిత్యయతియు, 10 విభాగయతియు, 11. నామాఖండయతియు, 12. పంచమీవిభక్తియతియు, 13. కాకుస్వరయతియు, 15 ప్లుతయతియు లేవు. ఈయతులన్నియు సంధిసంబంధమైనవి. సంధివచ్చినప్పుడు పూర్వస్వత్వములకును నూతనాగమములకును గూడ యతి వేసికోవచ్చునని యఱవములో లేదు. ఈ 14 యతులును నీయొక్క విషయమునకే ముఖ్యముగా ఏర్పడినవి. అయినను నీనియమము ప్రమాణరహితము. అల్లే బిందుయతులును, విశేషయతులును, అభేదయతులును అఱవమున లేవు. ఇవి నవీననియమములు. ఈనియమములవలన 1. వర్గయుక్కులు బిందుపూర్వకములై వర్గపంచమాక్షరములతో యతిచెల్లుననియు, 2. "జ్ఞ" కును కఖగఘులకును యతిచెల్లుననియు, 3. రెండచ్చులుగాని హల్లులుగాని చేరియున్న కొన్నితావులలో నుభయయతులు చెల్లుననియు, దేలు

చున్నది. ఈరీతినియమములేల తెలుఁగునకుఁ గావలసివచ్చినవి? యతికిఁ గొంత స్వతంత్రమీయవలె ననియేకదా?

(ఆ) యతినియమములేని దండకాదులలో యతినెందుకు కవులు వేయుటలేదు.

గీత సీసములు.

ప్రాసయతులును ప్రాసములును నను నీరెండు నియమములును నేభాషకును బూర్వకాలములో లేవు. అట్టి యమములను రెంటినిఁగూడ నాంధ్రభాషకుఁ గొనివచ్చినప్పుడు కవులకించుక స్వతంత్రమిచ్చుట ముఖ్యమై యుండును. గీతసీసములు ప్రాసయతులను గాక, ప్రాసములనుగాక, యుభయప్రయోగార్హములై బహుపద్యరచనానంతరమున నడుమనడుమ కవులకు గొంతిసహాయము చేయుచుండును.

నిర్యతిప్రాసపద్యములు.

ఆంధ్రభాషలో నిర్యతిప్రాసముగా బద్యములనేల వ్రాయరాదు! బహుశబ్దశోభితమై నూతనపదసృష్టికి బూర్ణసహాయము చేయు సంస్కృతమున యతిప్రాసములులేవు. కన్నడమున యతిలేదు, శ్లోకావ్యయవిషయమునఁగానిశబ్దసంఖ్యావిషయమునఁగానినూతనపదసృష్టివిషయమునఁగాని యద్వితీయములగు సంప్రాయములుగల సంస్కృతముకంటె తెనుఁగేమియతిశయమైనది సంస్కృతమునకేతగనియతిప్రాసములుకేవలముగ్ధయగు నాంధ్రభాషాయోవకేమిప్రయోజనము? యతిప్రాసనిర్బంధములేని హిందూస్థానాదిభాషలు సంస్కృతముతో సమానముగానెసఁగుచున్నటికెనిఁ జావనిగ్రంథములను బ్రపంచమునకిచ్చియుండగాఁ దెలుగల్లేల నిర్యతిప్రాసపద్యములనుగూడ స్వీకరింపరాదు? సంస్కృతద్రవిడములలో లేని నిత్యయతిప్రాస నియమమున, సంస్కృత కర్ణాట ద్రవిడములలో లేని నిత్యయతినియమమును నాంధ్రులవలంబించుట "కౌపీన సంరక్షణార్థమయంపటాటోపః" యన్నట్లున్నది. ఒక్కటికొక్కన కుదప్ప నితరకవులకేక్కిని నాంధ్రమున యతిప్రాసములుశోభించలేదు.

అన్యదేశములలో గొన్నింట ప్రాసనియమమాత్రమే యుండినను గాలక్రమమున నదియంతరించినది. ఆంధ్రభాషలో నిదివరకు నిత్యముగానున్న యతిప్రాసనియమములేల నిత్యముగా నుండవలెనో సిద్ధాంతముగుపఱుపను బహ్వన్యప్రకృతి భిన్నముగా వెలయుఁ వీనిని వికల్పముగానుండునట్లు పండితులంగీకరింతురుగాత.

అ మృ తాం జ న ము.

అమృతాంజనము స్వదేశవస్తు సంపుటిచే సిద్ధముచేయబడినది.

తలనొప్పులకు, అన్నినొప్పులకు, దివ్యౌషధము.

వేలకువేలు సీసాలు విక్రయము. వెల ౦-౮-౦ మాత్రమే!

ఏపత్రికను చూచినను యీచక్కనిబొమ్మ గానుపించుచుండును! నిజమే, కారణమొకటిగలదు. ఈ చక్కనిబొమ్మ అమృతాంజనము డిపో వారి ప్రకటనలను సూచించుచుండును. ఈ చక్కనిబొమ్మవలెనే ఆయౌషధములును చక్కగా గుణము నిచ్చును.

ప్రకటనల నుచితముగా వ్రాయువారికి పంపుదుము.

చిరునామా:—

అమృతాంజనం డిపో,

బొంబాయి.



హిందూ దేశ సేవక సంఘము, పునహా.

60(బి)



హిందూవితంతుశరణాలయము, పునహా.

60(c)



ట్రాన్సువాలులోని భారతీయ ప్రముఖవర్గము.



శ్రీరావు వేంకట మహీపతి గంగాధర రామారావు బహద్దర్ గారి అనాథశరణాలయము, కాకినాడ.

శ్రీ విద్యార్థినీ సమాజము, కాకినాడ.

సంస్కృతాంధ్రములు.

మ. రా. శ్రీ, జల్లేపల్లి హనుమంతరావుగారిచే వ్రాయఁబడినది.

ఆంధ్రభాషా సముద్ధరణాభిలాషు లగు దేశీయమహాజనుల కొకవిన్నపము.

ఆంధ్రపత్రికాధిపతుల ప్రేరణచే నేనీవ్యాసమును వ్రాయఁబూనితిని. ఇందలియంశ మొక మహావివృతాంశములో నొకభాగము. పత్రికాధిపతులు తమసంచికలో నాకొసగినయవకాశము ననుసరించి సంక్షేపముగవ్రాసితిని.

ఆంధ్రభాషాజీవనమున బూర్వప్రకృతావస్థలలోవిశేషవ్యత్యాసము కలిగెననియు బ్రకృతావస్థనుండి తిరుగాభాషనుద్ధరింప వలయుననియు దలచి యందుల కుపాయముల జింతించు మహాజనుల యుద్యమములెంతయు గొనియాడ దగినవి. అయిన నుపాయములం దనేకభిన్నాభిప్రాయము లున్నవి. అందొకటీవరకాంధ్రము సంస్కృతభూయిష్ఠమయినదనియు నదితొలగించి యాంధ్రమును సంస్కృతముతో సంబంధమేమియు లేకుండఁజేసి స్వతంత్రభాషగా జేయవలయుననియు నొకమతము కొందరు మహనీయులనదగినవారే యవలంబించియున్నారు. ఈమతమెంతదనుక సరియైనది యెంతదనుక సాధ్యము అనువిషయముల రెండిటినిమాత్ర మిందువిచారింతుము.

ప్రతిభాషయందును రెండుభాగములు, పండితభాషయనియు బామరభాషయనియు గలవు. అందు బామరభాష జీవనమునకు మాత్రముపయోగింపవచ్చును. తెలివి పాండిత్యము సంపాదించుటకు మాత్రముచాలదు. దానికిబండితభాషయేసాధనము. ఏకాలమునందైన లోకమునునడుపునది పాండిత్యమేకాని మౌర్ఖ్యము కాదనుట తెల్లము. మొదటగారణమేదైన నాంధ్రులుమాత్రము మనకు దెలిసినకాలమునుండి సంస్కృతభూయిష్ఠమగు భాషనే మాట్లాడుచు వచ్చిరి. రాజ్యపాలనమెల్లప్పుడు మంత్రాయత్త మగుటచేతను రాజ్యతంత్రములు ధర్మసూక్ష్మములతో నిండియుండుటచేతను ధర్మములు విద్యాసాధ్యములై యుండుటచేతను విద్యాభ్యాసములేక లోకజ్ఞానమేకలుగుట కవకాశములేదు. ఆంధ్రుల చరితములందు రాజ్యతంత్రముల దెలుపు గ్రంథములెన్నడుగాని పూర్వముండినటు లగుపడదు. ఇదిగాకసంస్కృతమున నాదినుండి వలసినశాస్త్రములు సిద్ధముగానుండినవి. శాస్త్రములు విద్వాంసులకే శక్యమయినవి. విద్య బ్రాహ్మణుల హస్తగతమైయుండెను. బ్రాహ్మణులుతమ దినచర్యలో నెల్లపుడు సంస్కృత సంపర్కమే కలవారు అందువలన వారికిసంస్కృతవిద్యలేక జరిగినదికాదు. కావున సంస్కృతగ్రంథములు వారిచేతిలోనుండినవి. మాత్సర్యము సకలజనాదరముగల మహాభూతము. అందువలననే యిప్పటినాగరికులు సయితము కొన్నివిద్యలను గోప్యముగానుంచి బాహాటప్రచారమియ్యకున్నారు. పూర్వకాలమున సంగతి జెప్పనేల. తమకుమాత్రము స్వాధీనమయియున్న గ్రంథముల నెల్లరకు తెలియునట్లు తెనుగుఁజేసిన దమ కెంతనష్టము. స్వభావము నెవరువిడుతురు. కావుననావిద్వాంసులు సంస్కృతగ్రంథముల దెనుగుజేయుట యలవడినదికాదు. ఇదియునుగాక యాంధ్రభాష సంస్కృతమువలె విస్తరించినదికాదు. వేదశాస్త్రాధీనులమగు మనమాశాస్త్రములను దెనుగునకు దెచ్చినను నూతనముగ నాంధ్రపదములనుగల్పింపవలెనుకాని సిద్ధపదములులేవు. నూతన పదములనుగల్పించి యొకపదార్థమునకె రెండుపదములకు మారుగా నిదివరకు సిద్ధముగానుండి తెలిసిన సంస్కృతపదమునే తెచ్చికొనుటసులభముకదా

తే. జరయు మరణంబు మర్త్యుని ♦ జన్మమాది, గాఁగ వెనువెంటఁ దగులునం ♦ గంబు వేచి
యెల్లి సేసెద ననక మే ♦ లిపుడచేయు, తనయు గాచునె మృత్యువు ♦ జనుల పనులు. భా. శాం.

యని సంస్కృతపదము లాంధ్రమునకుదెచ్చికొనిరి. అదియు నుదెలియనివా రాసంస్కృతపదముల నుచ్చరించుటలో సామర్థ్యములేక తబ్బిబ్బుగా నుచ్చరించునప్పుడించుక భేదముండినను వానిని గైకొని తద్భవములని యంగీకరించిరి. తద్భవతత్సమములు రెండును సంస్కృతపదములేయని మనమెంచదగియున్నది. ఇంకననేక కారణములచేతగూడ సంస్కృతగ్రంథములే తెనుగునవిస్తరిల్లినవి. అందువలననే సంస్కృతసంపర్కమత్యావశ్యకమైనది. సంస్కృతభాషయందు ముఖ్యముగాబాండిత్యముండుటచేత నాంధ్రభాష సంస్కృతమువలె నన్నికార్యముల కుపచరించు శక్తికలది కాకుండుట చేత సంస్కృతమునందే మిగుల నభిమానముగలిగి పండితులు సంస్కృతమురానివారిని బామరులవలెఁ జూచుచుండిరి కావున నాంధ్రభాష పామరభాషవలె దేలినది. ఇపుడు మనవారు కొందరాంగ్లేయభాష మాటాడువారికంటెనాంధ్రమును మాటాడువారిని నిరసించుచుండలేదా? ఆంధ్ర దేశపాలకులు కొందరాంధ్రభాషనువృద్ధిచేయదలచి పండితసహాయములేక శక్యముకానందునఁ బండితులందాపనిఁబెట్టిరి. ఇరుగుపొరుగులనుజూచికదా మనమునేర్చుకొందుము? భాషాభివృద్ధినవలంబించిన విద్వాంసులు తమకుపకరించుభాష మరియొకటి లేకుండుటయేగాక సంపూర్ణమై యెల్లభాషలకు గురువుగానుండ దగి తమకు స్వభాషాభూతమైన సంస్కృతభాషనే గురువుగా గొనియందలిగ్రంథములే వ్యాకరణము, ఛందస్సు, అలంకారములు, కావ్యములు, కవిత్వము మొదలగు నన్ని భాషావయవములను దెనుగునకుదెచ్చిరి. అందుచేతనే విద్యతోసంబంధముగల శబ్దములన్నియు సంస్కృత శబ్దములే యయినవి. ఈరీతిని సంస్కృతాంధ్రములకు ననపాయసంబంధము నానాటికిదిట్టపడి తుదకు దెనుగు ముప్పాతిక సంస్కృతమే యయినది.

ఇట్టిసంబంధ మెడలించి తెనుగునొక స్వతంత్రభాషగాజేయుదుమని కొందరియభిప్రాయము. లెస్సగావిమర్శించినచో నీమతము సరియైనదికాదు. ఇందుకుదృష్టాంతమొకటి కలదది యాంగ్లేయభాషయే. ఆంగ్లేయభాష నేటికున్న భాషలలో మిగుల వృద్ధినొందినదని యందరకుఁ దెలిసినదే. కాని విచారించినచో నిప్పటియాంగ్లేయభాష నిక్కముగా నాంగ్లేయభాషకాదు. పూర్వమునార్మనుల పాలనమునుండియనేకాన్యభాషా పదములగైకొని నేటికన్యభాషా శబ్దభూయిష్ఠమైయుండినను బేరుమాత్రము నిలుపుకొన్నది. అది న్యాయమే. అన్యపదముల దనలోనికి దెచ్చుకొన్నపుడు తన రూపమిచ్చి తనవ్యాకరణమునకు వశముచేసికొని కోడండ్రకువలెఁ దనయింటిపేరిచ్చుచున్నది. పుట్టినిల్లు మాత్రము వేరు. ఆరీతినే మనపూర్వవిద్వాంసు లన్యపదముల నాంధ్రమునకు దెచ్చినను దెనుగువ్యాకరణము విధించురూపముల నొసంగి తెనుగు పేరునిలిపిరి. నిక్కముగా భాషాభివృద్ధి నొనరించుటకిదియేమార్గము. ఈరీతినిప్పటి యాంధ్రము నిక్కముగానాంధ్రమేకాని సంస్కృతభూయిష్ఠ మనరాదు. కోడండ్రవలన దనకులము పెరుగునేకాని నిర్మూలము కానేరదు. తెనుగు మొదటినుండి యిప్పటికిని స్వతంత్రభాషయేకాని పరతంత్రభాషకాదు. స్వతంత్రవ్యాకరణము లేని భాషమాత్రమే పరతంత్రయగును.

ఇకను రెండవయంశము తెనుగునందున్న సంస్కృతసంపర్కముతొలగింప సాధ్యమగునాయని యోచింప వలసియున్నది. ఇందుమీద వివరించినరీతిని గ్రంథములన్నియు సంస్కృతమునందెయుండుటయు దెనుగున బరిభాషా పదములు లేకుండుటయు నూతనముగానట్టి పదముల తెనుగునఁగల్పింప ననువుగాకుండుటయు నాలోచించిన నీసంస్కృతసంపర్కము విడుట కవకాశములేదు.

మనమందర మిదివరకు జీవించురీతి లెస్సమారిననేకాక యీయోచన కవకాశమైనకలుగదు. అప్పుడైనను సందేహాస్పదము. నానాటికి సంస్కృతవిద్య క్షీణించుచుండిన నాంగ్లేయమో మరియొకభాషయో యాధారముగ జేసికొని సంస్కృతభాషను నిరాకరింపవచ్చును. నానాటి కిపుడెల్ల దేశములవారు సంస్కృతభాషా భక్తులగుచు నందలి

అమృతాంజనము:—ఆంధ్రదేశమందెల్లవారిచేతను గొనంబడుచున్నది.

అమృతాంజనము:—తలనొప్పులు, వాపులు, బెణుకులు, సర్వవిధమయిన చిల్లరరోగములకు దివ్యౌషధము. వెల 0-8-0.

గ్రంథముల నతిపూజనీయముగ నెంచుచు దానినుద్ధరించుట కమితమైన వ్రియప్రియాసముల నొందుచుండు కాలమున దాని దొలగించుకొనుకోరిక యవివేకము నసాధ్యమును.

ఇపుడు సంస్కృత సంపర్కమువలన గలుగులాభ మమరియొక భాషవలన బొందెదమన్న నదియునుదోష యుక్తమే. ఇదివరకున్న సంస్కృతసంపర్కముకాక మరియొకభాషా సంపర్కముగూడ తెచ్చుకొనుటయే. తెనుగుసభాషా సామర్థ్యము చాలకేగదా సంస్కృతసాహాయ్యము మొదవినది. కావుననేదైననొకభాషాసహాయము లేక మనకవసరముతీరదు. అందుకిదివరకే మనతోగలిసి యేకమైన సంస్కృతభాష విడిచి మరియొక క్రొత్తదాని దెచ్చుకొననేల? అదియనవసరము నవివేకమునుగాదా? ఇదివరకుండిన సంస్కృత భూయిష్ఠమయిన తెనుగొకటియు నిపుడున్న పామరసామాన్యముగా మాటాడుభాషయొకటియు నికమీద గల్పింపబూనిన భాషయొకటియు మూడు తెనుగుభాషలు నేర్చుకొనవలసి యుండును. ఇదియెంతసాధ్యమోమీరేయోచింపుడు. ఇటులనే ఆంగ్లేయ భాషలోనొకవింతపుట్టినది. అందు శబ్దములను వ్రాయువర్ణక్రిమము(Spelling) మనభాషయందు వలెనుండదు. ఉచ్చారణ కుపయోగింపనివర్ణము లనేకముండును. ఒకశబ్దమే పలు విధముల నుచ్చరింపబడును. వ్రాతయందొకరీతిగానున్న నుచ్చారణయందొకరీతినుండ ననరాదు. ఈభేదములన్ని నివారించి దృష్టిగోచరమగు వర్ణసమూహ ముచ్చారణయందే విలక్షణములేకుండునటుల వర్ణక్రిమ మవలంబించెదమనియొకకొందరుకొన్ని శతాబ్దములనుండిపరిశ్రమచేసినను నేటికిసయితమదిసాగదయ్యె. ఇపుడు సంస్కృతములేకుండ దెనుగుభాషను జేయుదమన్న నంతకంటె మిగులదుస్సాధ్యము.

ఈయంశము విస్తరించివ్రాయ నవసరములేదు. ఇంచుకాలోచించిన నామతము దోషయుక్తమనియు విసర్జనీయమనియు దోచకమానదు.

మనభాష వృద్ధినొందవలెనని కోరెడువారు మనభాషయందలి శబ్దజాలమును వ్యాకరణమును వృద్ధిచేయవలయును. ఏభాషలోని శబ్దమైనను మనభాషలోనికిదెచ్చినపుడు మనవ్యాకరణమొసంగిన రూపమును ధరించుచు మనలోజేరిన మనభాషయేయగును. ఈరీతినే యాంగ్లేయభాష యాంగ్లేయమనబడుచున్నది. కావున లెస్సగా నన్నిభాషలలోని పదములను దెనుగువ్యాకరణమునకు లొంగించివ్రాయుదము. భాషయువృద్ధినొందునుగాని సంస్కృతహీనమగు తెనుగు సంస్కారహీనమై యొక్కనిముసమున మృతినొందును.

ఇందరుమహనీయు లొక్కమొగి నింతదోషయుక్తమగు మతమునెటుల నవలంబించిరని యడుగవచ్చును. నాయెరిగినమట్టుకీమతమువారు సంస్కృతము రానివారును స్వల్పముగా నెరిగినవారును. వీరియెడల నభావవైరాగ్యమె యిట్టిమతములకు కారణము. అనగా నశక్తియును దుర్జనత్వమును. కొందరు తమకాంగ్లేయ భాషాపాండిత్యమువలనగలిగిన యుద్యోగగౌరవమునుబట్టి తమకంటె నాంధ్రభాషాజ్ఞానహీనులగు మొరకుల కుద్యోగవశమునవశమై వారిని సంతోషింపజేయుటకు వీరును మరింతమూర్ఖులై యిదివరకున్న తత్సమాది నాలుగువిధముల తెనుగుకాక పంచమ తెనుగును గల్పించుచున్నారు. ఒకక్రొత్తకలక్టరు దొరవారు తెనుగున బరిక్షనిచ్చుచున్నారు. మరియొక దొరవారు పరీక్షించుచున్నారు. ఒకగుర్రపువాడు గుర్రమును దెచ్చియుండగా వానితోదెనుగున సంభాషించి తెనుగుపాండిత్యము జూపింపుమని పరీక్షకుడనగా రెండవదొరవారిట్లు పలుకుచున్నారు:—

"ఏమండీ గుర్రపువాడా గుర్రముగారు గడ్డిభోంచేసినాడా"

ఈప్రశ్ననుగురించి పరీక్షకుడు చర్చచేయగా నాచిన్నవిద్యార్థి యిటులనుచున్నాడు. అందరు గౌరవపాత్రులేగనుక ఏమండీయని బహువచనము. మనిషియొకడేగావున నేకవచనము. పెద్దవారు గౌరవనీయులు. గుర్రము పెద్దజంతువు కావున గుర్రముగారు అనిగౌరవార్థమున బహువచనము. గుర్ర మొకటేగనుక భోంచేసినాడాయని యేకవచనము. తినుటయనునది పామరభాషగ్రామ్యము. పండితుడుగనుక దొరగారు భోంచేయుటయని సంస్కృత శబ్దప్రయోగము. ఈవ్యా

క. ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనులగోష్ఠిఁ గదలకధర్మం
బెఱుఁగుచు నెఱేఁగిన దానిని, మఱవ కనుష్ఠించునది సమంజస బుద్ధిన్. భా. ఆ.

ఖ్యానము నింతసహేతుకముగా జర్చించిన యావిద్యార్థిని నిదివరకువచ్చిన యాంగ్లేయులలో నెవ్వరింతపండితులురాలేద నియు నాతనిబరీక్షించుటకు దనకు దగినసామర్థ్యములేనందున లజ్జగించుచున్నాననియు బరీక్షకదొరవారనిరి. ఈరీతి పాశ్చాత్యవిద్వాంసులు తమలౌకికాధి కారములచేతనేకాక యిట్టిపాండిత్యమును దానివలనగలుగు దుర్గుణపుంజములను గలిగిన ప్రభువులు స్వలాభమునుగోరి మొరుగు నాంధ్రపండితమ్మన్యులను జేరదీసి భాషాసంస్కరణమునకు బూనుచున్నారు. ఒకదొరయు మరియొక యరవదేశీయుడును యాంధ్రభాషాసంస్కార మొనరింతురంట. వీరుసాయబు పంచాంగముపట్టెను. ఇట్టివారు సంస్కారముజేయువారు. భాషాభివృద్ధినిగోరువారు ముందువీరిని సంస్కరింపవలెను. ఈమతము కేవలమూర్ఖమతము. ఇది యెన్నడుగానికొనసాగనేరదు.

ఈయంశమునుగురించి సోదాహరణముగా నన్నియంశములును సహేతుకముగ విస్తరించివ్రాయుట కవకాశము చాలనందున సంక్షేపముగవ్రాసితిని. ఉండిన సంక్షేపదోషములేకాని వాదనాశక్త్యభావ దోషములుకావని యెరిగి మన్నింతురని మహనీయుల వేడుచున్నాను.

చ. ధన మది యేల భోగమును ♦ దానము లేదగు నేని శత్రుమ
ర్దన మొనరింపఁడేని బల ♦ దర్పము లేల సధర్మవృత్తికిఁ
గొనకొనఁడేని విక్క్రముని ♦ కుంజర యేల జితేంద్రియుండు గాఁ
డనఁ జనునేని నాత్మవిధ ♦ మారయునాగ్రహ మేల చెప్పుమా.

చ. పలుకక యుండుకంటెఁ దగఁ ♦ బల్కుట మేలు వినుండు సత్యముం
బలుకుట ధర్మమార్గమునఁ ♦ బల్కుట సర్వజనప్రియంబుగాఁ
బలుకుట యొలి నెక్కుడగు ♦ భంగులు వీని నెఱింగి యొండుపైఁ
బలుకక నాల్గుచందములఁ ♦ బల్కఁగ మెత్తురు వాని దేవతల్. భా. శాం.

బుద్ధజయంతి.

మ.రా.శ్రీ, గొల్లపూడి - సీతారామశాస్త్రి బి. ఎ., బి. యల్., గారిచే వ్రాయఁబడినది.

తే॥ గీ॥ ఉన్నతాదర్శముల సదుద్యోగములను
సుందరాకారముల నెల్ల సుగుణమణుల
సకలనరులును ప్రేమింతురి సహజముగను
కారణాంతరం బేమియు కలుగకున్న॥

సౌందర్యంబు శారీరకముగాని, మానసికముగాని సర్వదా ఆనందదాయకము. శిలలయం దమూల్య రత్నంబులును, వృక్షములయందు సర్వాలంకారశోభిత మైన క్రొమ్మావిగున్నలును, పతంగమములయందు సుపర్వంబులును గాన విద్యావిశారదలగు పక్షిరాజంబులను మెప్పుగాంచుచుండును. ఋతువులయందు వసంతమును, రాత్రులయందు షోడశకళాపరిపూర్ణుడైన చంద్రుని జెందిన నిశలును నాహ్లాదకరంబులు. మానవులయందు రాష్ట్రాభిమానులును, దేశాభిమానులును, కవిసార్వభౌములును, సన్మార్గులును, దూరాలోచనాశీలురగు రాజ్యతంత్రజ్ఞులును, సర్వజనసమాదరణీయ మతకర్తలగు లోకాశ్రయులును వందనీయులు. వీరలచరితంబులే వర్ణనీయంబులు. వీరలచరిత్రయె దేశచరిత్ర. వీరల నామోచ్చారణచేత శరీరము పులకరించును. వీరలమాహాత్మ్యంబువిన్నమనంబువికసించు, సదాలోచనాంకురములు మొలకలెత్తు, సత్కార్యాచరణయందు కోరికవొడము. వీరలసాంగత్యముచేత భీరుత్వముపోయి, కార్యశూరత్వము కల్గు; వీరల సమాశ్రయంబుచేత సర్వార్థంబులును సమకూరును. జీవితమును సఫలమగును.

పైనబేర్కొనబడిన వారియందు కవి సార్వభౌములును మతకర్తలును ఫలాపేక్షలేకయె తమజీవితోద్దేశ్యకార్యములను నిర్వర్తించెదరు. ఈరెండు తెఱగతులయందు మతకర్తయేశ్రేష్ఠుడు. భాషాపరిజ్ఞానంబున్నను లేకున్నను, లౌకికానుభవమున్నను లేకున్నను, మతమెఱుంగనివారును మతబోధకు కఱగనివారును ప్రపంచమున నరుదు. «రవిగాననిచో కవిగాననకుండునే» యను రీతి కవుల లోకజ్ఞానమపరిమితము. లోకజ్ఞానమేకాక పరలోకజ్ఞానమునుకలిగిన మహానుభావులగు మతకర్తలు గౌరవతములు.

అట్టి యుత్తమపదార్థులై పండితపామరసామాన్యంబున కెల్లను బూజనీయులై నెగడుమతకర్తలసంఖ్య స్వల్పము. చీనాదేశస్థుడగు కన్ఫ్యూషియసుని మతమును, పారసీదేశ ప్రాచీనబోధకుడైన జోరోష్టరునిమతమును, అరబ్బియానుపావనమొనర్చిన మహమ్మదునిమతమును, పాలిస్తనున కాచంద్రార్కంబగు కీర్తినిదెచ్చిన యేసునిమతమును, భరతఖండంబున వ్యాప్తమైయున్న హిందూమతమును, ప్రపంచమున నాల్గవభాగమందుకంటె హెచ్చుగా ప్రసరించియున్న బౌద్ధమతంబును ప్రపంచమతములలో ముఖ్యములు.

ఈకడపట నుదహరింపఁబడిన బౌద్ధమతకర్తయైనమహాత్ముండేజాతివాడు ? ఏదేశంబునజన్మించె, నెచ్చటబోధించె, నెచ్చో జీవన్ముక్తుండయ్యె ? ఆర్యావర్తదేశంబుననార్యక్షత్రియులలో శాక్యులను జాతివారొకరు కలరు. ఆజాతికంతయునుప్రభువై సుద్ధోదనుడు సుగుణకదంబయగు మాయాదేవిని వివాహమై కపిలవస్తు నగరంబున రాజ్యంబు సలుపుచుండె. 2400 సంవత్సరములక్రిందట నాపావనులకు గౌతముడను బాలుండు జననమందెను. బాల్యముననే మాతృవిహీనుండయ్యు నాబాలుండేలోపంబునులేక పెంపబడెను. శైశవంబున గం

క. నీచగతి యెల్లభంగుల, యాచనయని తెలిసి తగని ♦ దడుగుదు రేని
యాచకవర్గము లోపల, నీచకులనఁబడరె యెంత ♦ నేర్పరులైనన్. భా. స్కం. 6.

గానదీతటంబులను, హిమవత్పర్వతప్రాంతములను తిరుగుచుండెడివాడు. సుకుమారకోమల శరీరంబును కష్టములపాలుసేసి తపంబొనర్చినతావు ఉరువేలావనంబు. తపంబునిష్ప్రయోజనంబగుటకు చింతిల్లి జ్ఞానాన్వేషణముచేసి, తదుదయంబుఁ బొడగాంచి లోకోపదేశమునకు కంకణముగట్టినప్రదేశము బుద్ధగయ. ప్రథమోపన్యాసము జరపిన స్థానముపుణ్యక్షేత్రమగు కాశి. బోధనామృతము వెల్లిగొల్పి పాపాత్ముల హృదయతాపంబు వారించి నిర్వాణసుఖంబు జెందినక్షేత్రము కుశినగరము.

సీ॥ సుద్ధోదనసుతుండు సుకుమారదేహుండు
    శాక్యులయువరాజు శాంతిపరుడు,
ఆబాల్యమును పరధ్యాన మగ్నతచేత
    యోచనాశీలత నొప్పుచుండ,
వైరాగియగునంచు భయమందిజనకుండు
    భువన మోహినిదెచ్చి పొందుగూర్చె,
నాయశోధరగూడి యనివార్య సౌఖ్యంబు
    మఱిగి బాహ్యంబు దామఱచియుండ,
దైవవశమ్మచే ధారుణీప్రజలలో
    దైన్యవృత్తాంతంబు తగిలె మదికి
తగుల తపియించె హృదయంబుదానగరుణ
    నలమె, నాకరుణాప్రవాహంబు మించి
స్వార్థమునుముంచి వెల్లువై వఱదయగుచు
    నితరచింతల పెకలించి యీడ్చివేయ॥

సీ॥ అశరీరవాక్కుచే నాహూతుడైనట్లు
    రాజ్యంబు పితరుని రమణిసుతుని,
నొక్కటవిడనాడి యోగియై వనవాసి
    యై తపోనియతిమై యలరియలసి,
దేహశోషణచేత తీవ్రవేద నెగాని
    దుఃఖమూలంబేమి తొలగదంచు,
నీసృష్టిమాత్రంబు నీదేహతత్వంబు
    అతిచేత జెడిబోవు మితినిబరగు
తే. గీ॥ మధ్యమార్గంబు సద్ధర్మమార్గరాజ,
    మంచుదెలియంగ బుద్ధుండునయ్యెదాని,
    బోధజేసి గురూత్తంసుడై ధనువుల
    వీడి పార్థివార్చితుడౌచు వింతగాను,
    సిద్ధిజెందెను సర్వార్థ సిద్ధుడతడు॥

ఇట్లు హిందూదేశంబున పుట్టి, పెరిగి తపసుజేసి, బుద్ధుండై, బోధకుడై ధర్మోపదేశముజేసి, నూతనమతము స్థాపించి యిచ్చటనుండియె అన్యదేశములకు వ్యాపింపజేసి యిచ్చటనే సిద్ధిజెందినశాక్యసింహుని కీదినమునసీదేశముల జరుగుగౌరవమేమి, పూజలేమి, ఉత్సవములేమి, జ్ఞాపకార్థమై కృతజ్ఞతాసూచకమై కన్పట్టు చిహ్నలేమిగలవని మనము యోచించవలయును.

ఆమహామహుని నామమెఱింగినవారి సంఖ్య స్వల్పము. ఆనామమహాత్మ్యంబు దెలిసినవారరుదు. మతగ్రంథములాలేవు. జీవితచరిత్రములా పూజ్యములు. సామాన్యజనులచే పఠనీయమగువాఙ్మయము నందెందునయిన నామము గాన్పించదు. ఈతనిగూర్చి సంస్కృతములో గ్రంథములున్నదియు, ఆగ్రంథము లేమూలనున్నదియు తెలియదు. ఆంధ్రభాషయందు దశావతార చరిత్రమను గ్రంథమున బుద్ధుని ప్రశంసకలదు. గ్రంథములకన్న శాశ్వతమును, అవగాహన సౌలభ్యమును గలట్టియు, క్షేత్రములును, విహారములును, పర్వత గుహలును, ఈమహాత్ముని చరిత్రను దెలిపెడివి ఏర్పడియున్నవి. అచ్చటికి జనులు వేలకొలది తీర్థయాత్రాపరులు వెళ్లుచున్నారు. కాని వారికి యీసంబంధమేమియు తెలియుటలేదు. ఆక్షేత్రముల యధిష్ఠానదేవతలు బుద్ధసంబంధము గలవిగావు. కాన యీశాశ్వతచరిత్రకారులును' కథకులును మహానముద్రను ధరించియున్నారని చెప్పవలసి వచ్చుచున్నది. ఈతండు దశావతారములలో నొకడుగా పరిగణింపబడుచున్నాడు గాని వానికి దేవళములుగాని, పూజలుగాని అధమపక్షము జయంతులుగాని జరుగుటలేదు. గౌరవమునకు మాఱుగా సామాన్యాభిప్రాయ మాతనియందు దోషారోపణముగూడ చేయుచున్నది. ఈయవతారోద్దేశ్య మేమనియడుగ రాక్షసులను నాస్తికులనుజేసి, వారి బలమును క్షీణింపజేసి వారి సంహారమును సులభపఱచుటయని చెప్పుచున్నారు. జగన్నాథమందొక దేవాలయ

ఆంధ్రపత్రిక:—కరణములు, కాపులు, భాగ్యవంతులు, పేదలు ప్రతివారును వేలకొలది చదువుచున్నారు. శనివారమురోజున గంజాం, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరుజిల్లాలలోని చందాదారులు పత్రికకై యెదురుచూచుచుందురు. చందాసం॥నకు 2-2-0.

ము కలదు. దానిగురించిన కథయు కడుచిత్రము. అయ్యా దియు నాచారలోపము కలిగినప్పుడు మనవారు సర్వము జగన్నాథముని విసుగుకొనుటయు విచారింప నాయన మ తసిద్ధాంతములను మఱచి జనులు వాని నింద్యములుగా గ్రహించినట్లు తోచుచున్నది. బుద్ధగయకు యాత్రజే యుటయు గలదు.

వాఙ్మయమందు చరిత్రగ్రంథములుగాని, మతగ్రంథ ములుగాని ఉన్నవాలేవా యని విచారించుటవలన ప్ర యోజనములేదు. ఉన్నను వానిని జనులు సామాన్యపఠ నీయ గ్రంథములుగా గ్రహింపకుండుటయు తన్మతకర్త నుగూర్చి దురభిప్రాయములు గలిగియుండుటయు కడు శోచనీయములు. ఈయవస్థకు కారణములేవి? ఈయనమ తమును ఖండించిన ఖండించిరిగాక, ఆనూతన మతస్థాప కు లీయనయందలి సుగుణ సంపత్తినిజూడరో, గౌరవా ర్హుండు కాడని నిషేధించిరో, దేశదౌర్భాగ్యతచేత దేశీ యులీ నిర్దుష్ట నిష్కళంక ప్రవర్తకునియందు విముఖు లయిరో, ఆకాలపు గ్రంథకర్తలు వీనివిషయమెత్తరో యె త్తినను దూషించి విముఖత్వము పుట్టించిరో శాస్త్రపరి చయంబులేని నాబోంట్లు చెప్పలేరు. శాస్త్రవేత్తలిట్టి సం దేహంబుల దీర్ప ప్రార్థితులు.

ఇట్టియుపేక్షకు గారణమేమి? అది మనదేశీయులకు తగునా? తక్కుంగల మతకర్తలను ఋషులను, గౌరవిం చు మనకు బుద్ధుని నిరాకరించుట శ్రేయస్కరమా? నా గరికాగ్రగణ్య దేశంబులయందెల్లను శ్లాఘింపబడుచున్న శాక్యముని తజ్జన్మస్థాన నివాసులమగు మనము కీర్తింపజెల్ల దా? అదియు మనకు ధర్మముగాదా? మనకృతజ్ఞతను సూచింపకున్న దోషముకాదే? మనమతమా మహాను భావుని బోధనుండి యెన్నిసంగతులను గ్రహించియుండలే దు? అందులకైనను వందనముల నర్పింపరాదే? ఉత్తమో త్తమ ధర్మములను బోధించి ధర్మములను మించిన ప్రేమ చే జీవరాశులనెల్ల నాకర్షించి అన్యోన్య సద్భావంబు గఱ పి, దానికన్నను మిన్నయైన నిష్కళంక నిరుపమా త్మప్రవర్తనచే భూతభవిష్య ద్వర్తమానంబుల ... దును కలుగబోని యున్న తాదర్శములను నిదర్శించు మ ర్గదర్శకుడైయున్న మహానుభావుండైన బుద్ధునివిష యనక తన్నామంబు స్మరింపక తచ్చరితంబు పఠిం ... ద్వ్యాఖ్యామృతమును గ్రోలక గ్రోలియు, నాబోధి ... ని గౌరవించక గౌరవించియు, తథాగతుని ప్రేమింపక మించియు తత్తదసమాన ధర్మసందేశకునిబూజింపక ... డుట యెట్లు పొసగును.

సీ॥ సమ్మోహనాకార సత్కళాపూరుడై
చైత్రసంచారుడౌ చందమామ,
ఆనందకరుడౌనుగాని శశాంకంబు
వీడకుంటకునొచ్చి వెల్లనయ్యె
పొగడు గన్నగులాబి పుష్పంబు కంటకా
వృతమౌట కనలి దానెఱ్ఱబారి,
కాని దోషాదులులేని సుచరితుండు
జ్ఞానసంపన్నుడు సత్యవాది
తే. గీ॥ ధర్మమెఱిగినమాత్రాన ధన్యతేమి,
ఆచరణమూలముననె తదనుభవంబు,
చాయనెయాత్మసంసిద్ధి సాధ్యమంచు,
జూపెను నిదర్శనంబున స్తోకమహిమ,
యుతుడు బుద్ధుడ ద్వితీయు డుర్విలోన.

ఇట్టియుదారాది సుగుణ సంశోభితునియందు గ న్పట్టు ఉపేక్షకు నజ్ఞానమే కారణముగాని నిరసనభావంబు గానేరదు. ఈకాలంబున భాషాభివృద్ధియు, జ్ఞానాభివృద్ధి యు తత్పరికర సంపత్తియు కలుగుచున్నది. మాతృదేశౌ న్నత్యమును బయలుపఱుప ప్రయత్నములును జరుగుచు న్నది. పూర్వకాలపు గొప్పతనమును ఆదర[ము]... ...ను ల్లడిజేయబడుచున్నవి. బుద్ధుని చరిత్ర... గ్రంథములును ప్ర రమగుచున్నవి. ఇప్పుడు మనమీతని చరిత్రజ్ఞానము వ్యా పింపజేసి, ఈతనియందు ప్రజల కనురాగము కలుగజేసి, ఈతని విషయమై జయంతుల నుత్సవములను నేర్పరచుట విఘ్యుక్తమును లాభకారియునైయున్నది. స్వార్థపరత్వ

విడిచి, ఆత్మార్పణము సంగత్యాగము మొదలయిన ...బులు తఱిగి, దైన్యంబు వృద్ధియైయున్న కాలంబు ...యమునకును, ప్రజాక్షేమమునకును, ధర్మమున దేశహితమ్మునకును, లోకోపకారమునకును, ...ు సంసారమును రాజ్యమునువీడి, తనయావజ్జీవ ధారవోసిన మహానుభావుని చరిత్రజ్ఞానము, సమా...మును లాభకారియును కాకపోవునా?

తే॥ గీ॥ కాలమను వాలుకాభూమి గానుపించు,
నంతరించిన పెద్దల యడుగుజాడ
లవియు వారిచరిత్రంబులరసివినుచు,
నున్న నాత్మజీవితముల నుద్ధరింప,
తలపు వలయును ధైర్యంబు కలుగు మనకు.

హిందూ వితంతువుల స్థితి, వారు దేశమునకెట్లుపయోగపడుదురు.

శ్రీమతి దామెర్ల సీతమ్మగారిచే వ్రాయబడినది.

॥ విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శునిచైవ శ్వపాకేచ పండితాస్సమదర్శినః ॥

అనుసీగీతావాక్యము ననుసరించి అందరకునువిద్య, ...ము, వైరాగ్యము, మోక్షమును సంపాదించు కొనుట ...రమైయున్నది. ఎట్లన విద్యవలన జ్ఞానముకలుగును. ...నమువలన వైరాగ్యముకలుగును. వైరాగ్యమువలన ముక్తి కలుగును. విద్యయనగాజ్ఞానము. జ్ఞానమనగానాత్మ ...నము. ఆత్మజ్ఞానమనగా పరమేశ్వరుడు సర్వాంతర్యామి ...గుటచే నంతటను అన్నివస్తువులయందును పిపీలికాది ...హ్మపర్యంతము నిండి నిబిడీకృతమై యున్నాడను విష...మును తెలిసికొని ...నవలెనేఅంతటను చూచుచు సమ...ష్టికలిగియుండుట. ఇదియే వేదశాస్త్రము లెన్నిచదివి ...ు తెలిసికొనవలసిన ...యంశము. ఎన్నివిద్యలుచదివినై ఎన్ని ప...ల్ల... పడినైనను దీనినిముఖ్యముగ తెలిసికొన...లెను. దీనిదెలిసికొనుటకు ప్రస్తుతకాలపు పురుషు... బొత్తిగనవకాశ మున్నట్లుగాన్పింపదు. అచ్చటచ్చట ...కగలవారున్నను ప్రయత్నించుటలేదు. స్త్రీలకు విద్య ...ుచే జ్ఞానహీనులై ఇంటిలోకూర్చొని వృధాకాలక్షేపముును జేయుచున్నారు. వితంతువులును నిట్టివారేకావున వారును లోకాభిరామాయణములతోను, పరనిందలతోను, తమకుపకారము చేసినారుకారని బంధువర్గమును నిందించుటతోను, తమకుధనము సంపాదించి యుంచనందులకు పతినిందలతోను కాలముగడుపుచున్నారు. బాగుగానాలోచించి చూడగా వితంతువులు సన్యాసులవంటివారు. గావునసన్యాసులకును, సన్యాసినీలకును (వితంతువుల) వైరాగ్యమే ప్రధానము. గాని ప్రస్తుతము సన్యాసులకును, వితంతువులకును గూడ వైరాగ్యము లేకపోవుట మిక్కిలి విచారకరము. సన్యాసులును, వితంతువులును గూడ గృహస్థులయిండ్లలోజేరి వారికొంపలు గుల్లచేయుచుతమ ఆశ్రమధర్మములను మరచి సంచరించు చున్నారు. గనుక బుద్ధిమంతులు శీఘ్రముగ ...ంచి సన్యాసులను వితంతువులను సరియైనమార్గమునబెట్టి లోకమును బాగుచేయవలయును.

వితంతువులస్థితి.

ఎవరైనను ప్రయాణమగునప్పుడు వితంతువు లెదురుగారారాదు. ప్రొద్దునలేవగనే కనుపడరాదు. శుభ

అమృతాంజనము:— గతించిన 13 సంవత్సరములనుండి ఆంధ్రదేశమందు గొప్పకీర్తినిపొందియున్నది. హిందూస్థానమందు ఈ ...మృతాంజనమునకున్న ఆమ్మకము వేరుతలనొప్పి మందులకు లేదు. బూటకపుమందుల కజూచి మోసపోవలదు. వెల 0-8-0.

కార్యముల కింటిలోపల పనులు చేయుటకు పనికివత్తురు కాని వాకలిలోనికివచ్చి నలుగురికి కనుపడరాదు. సువాసినులకు పసుపుకుంకుమలు వితంతువులీయరాదు. లౌక్యరీత్యా యేవిధముచేత జూచినను వితంతువు లమంగళకర మయిన వారుగాపరిగణింపబడుటచే నెట్టి సత్కార్యమునైనను ముందంజవేసిశ్రద్ధాభక్తులతో చేయుటకవకాశముకలుగకున్నది. భర్తగతించిన తోడనే యేఅన్నయింటనోమరదియింటనోచేరి వారినిపీడించుకొని తినుచున్నారు. తాముండవలసిన రీతియెద్దియో చేయవలసిన కార్య మెద్దియో యెరుంగకున్నారు. ఇట్టి యసామర్థ్యమునకును న్యాయాన్యాయ వివేచనలేకపోవుటకును విద్యలేమియే కారణముగ గాన్పించుచున్నది. బాలవితంతువుల విషయము చెప్పుట కలవిలేదు. పసితనంబున తాళిదుకట్టినవాడు చనిపోయెనని జీవించియున్నంత కాలము విధవలనిచెప్పబడుచున్నారు. ఏదోషమునెరుగకున్నను చీరకట్టినతప్పు, రవికతొడిగినతప్పు, తలదువ్వుకొనినతప్పు, పాటపాడినతప్పు, ప్రపంచములోని తప్పులన్నియు వారియందే నారోపింపబడుచున్నవి. ప్రస్తుతకాలంబున వితంతువులస్థితి యింతింతయని వచించుటకు వీలులేనిదుర్దశయందున్నది. బాలవితంతువులకు వైధవ్యమె ట్లారోపింపబడినదో తెలియకున్నది.

వితంతువులు లోకమున కెట్లుపయోగపడుదురు.

విద్యావతులై, విరాగిణులై, స్వార్థత్యాగముంజేసి, శాస్త్రజ్ఞానమును సంపాదించి బోధకురాండ్రు కావలయును. లౌక్యవిద్య బాగుగనభ్యసించి బాలికాపాఠశాలల యందుపాధ్యాయినులు కావలయును. సన్యాసినులై భిక్షాటనముంజేయుచు తత్వబోధజేయుటకు బయలుదేర వలయును. వైద్యశాస్త్రము బాగుగచదువుకొని వైద్యముచేయవలయును. ప్రసవశాస్త్రమును నేర్పుతోగమనించి కాన్పులను జేయించవలయును. సేవాసదనములను నిర్మించిరోగులకు అశక్తులకుసేవ చేయవలయును. ఇట్టికార్యములను జేయుటకు వితంతువుల కెక్కుడవకాశముకలిగియున్నది. లోకోపకార బుద్ధిగల మహాసీయులు వితంతువులకు ఆశ్రమములను పాఠశాలలనునిర్మించి విద్యాబుద్ధులు గఱపి జ్ఞానవంతులంజేసి, ఈశ్వరుడు తొలగించిన సంబాధను ఉన్నవారు కలిగింప ప్రయత్నింపక, చనిపభర్తతోపాటుదే భార్యయునని యెంచి దానియాశవీడి వైరాగ్యమును చక్కగబోధించి లోకోపకర్తలుగజేసి విడచివేసినచో నెంతటిపరోపకారమను జేయుటకు సమర్థలై లోకమునకు కావలసినంత పయోగపడగలరు.

బాలవిధవలు, భర్తయెట్టివాడో భర్తకును తమకును నెట్టిసంబంధమో, భర్తవలన నెట్టిలాభమో, నెట్టినష్టమో యెఱుగని సమయమున సూత్రధారణచేసినవాడు గతించుటవలన వారిని విధవలనుట న్యాయము కాదు. విధవలకు చేయుశిక్షలు వారికిచేయుట తప్పు. ఏలనన సూత్రధారణమాత్రమున పతియెట్లు గాననగునో ఒకదానిపతియొకడని లోకులకు దెలియచేయుటకు సూత్రధారణ మొకదృష్టాంతమని తోచుచున్నది. అంతమాత్రముచేత పెండ్లిపూర్తియైనదనియు, ఆ త్రాడుకట్టినవాడు చనిపోయిన విధవయనియు, నెచ్చటను చెప్పబడి యున్నట్లు కనపడదు. సూత్రధారణ దోషముదక్క భర్తకును వారికిని నేవిధమగు సంబంధమును లేకపోవుటచేతను, వారికన్యాత్వముచెడనికారణమునను వారినికన్యలనియు బ్రహ్మచారిణీలనియు చెప్పనొప్పు. ఆజన్మాంతము కన్యాత్వముచెడకుండ బ్రహ్మచారిణీలయి సంసారబాధలందగులక బ్రహ్మజ్ఞానసంపన్నలై, లోకోపకారముం జేయుచు తుదను ముక్తినొందుట యుత్తమము. ... పవర్తింపగలుగుట కష్టతరము. వారికివిద్య ...
యో యెఱుంగక శాస్త్రపరిచయములేక ...
మాటయే యెఱుంగకుండుటచే వారలట్లు నడువజాలరు. అదిగాక యవ్వనవతులగు విధవలనిండ్లలో ననేకమందిభార్యభర్తల నడుమనుంచినచో నాదంపతులయొక్క నడత

క. కామక్రోధాధికముల్, భూమీశ్వరకర్మబంధ ♦ ములు మఱియునుజే
తోమూలములగుటనుదా, రీమహిలో మనసునమ్మ ♦ రెప్పుడు బెద్దల్. భాగ. స. ౧౫

యిచ్చటలను చూడనుజూడను వారిమనస్సులు చెడి ర్గములం ద్రొక్కగలరు. అట్టివారు మనలో ప్రస్తు గోట్లకొలదిగలరు. పాపము వారిననేల? దృఢమన మహాతపశ్శాలులై కందమూలఫలముల నాహార మెనుచు వనముల గ్రుమ్మరు పరాశరమునులంత మనస్సునిలుపలేకపోయిరని మన గ్రంథములు తెలి యుచున్నవిగదా? ఏజ్ఞానమునులేక నీతియెట్టిదో మెట్టిదో యెఱుంగని యిక్కాలపు బాలవితంతువు గ్రతగనెట్లు కాలముగడుప గలుగుదురు? వారికే ధర్మ మనుబోధింపక తలలుబోడిచేయించి వంటల పొయిలో టచే కొంతమందినీతికినిలువబడి మనస్సును కట్ట కుచున్నారు. కొందరు తలలుబోడులైన తలపులు ంలాయని మనస్సునుబోడి చేయు విధంబెఱుంగక ష్టవిహారంబునలుపుచు చెడిపోవుచున్నారు. కావున ౨తంతువులకు, వితంతువులకు ప్రత్యేకముగా నాశ్ర ల నేర్పరిచి తత్వబోధ చేయుచు, వేదశాస్త్రచోది తంబగువిద్యగరపి వైరాగ్యమును కలుగజేసినచో వారి కేజ్ఞానముకలిగి యిహసుఖముల యందాసవీడి జీవించి యున్నంత కాలము లోకమునకు పాటుపడి ముక్తినొం దుదురు. వితంతువులు లోకమునకుజేయు నుపకారమిం తయనిచెప్పుటకువీలులేదు. వారికిదగిన విద్యనేర్పి వారిధ ర్మములను వారికిబాగుగ దెలియపరచి సన్మార్గములను బెట్టుఘనులున్నచో వారెంతఘన కార్యములైన నిముష ములో నెరవేర్చి లోకమునుద్ధరించ గలుగుదురు.

గీ॥ దైవమెపుడు మీమనముల దయనుగల్గ।
జేసివిధవల బాధలడంచ వేగ।
నాశ్రమంబులు శీఘ్రంబ యమరునటుల।
జేయుగావుత సోదరశ్రేష్ఠులారా॥

గీ॥ విధవలకు బుద్ధిధైర్యంబు వేగనొసగి।
లోకహిత మనారతమును లోటులేక।
జరుపజ్ఞానంబు దయచేసి సాదరముగ।
నప్పరాత్పరుఁ డెపుడు కాపాడుగాత॥

చ. సరసిజనాభ సత్పురుష ♦ సంగసమంచిత భక్తియోగవి
స్ఫురణ ననుగ్రహింపఁబడి ♦ శుద్ధమునొందిన వానిచిత్తము
స్థిరబహిరంగముం గనదు ♦ చెందదు భూరి తమస్స్వరూపసం
సరణగుహం జిరంబు గనఁ ♦ జాలు భవన్మహనీయ తత్త్వమున్.   భాగ. స్కం. 4.

ఆ. ఎలమిఁ బ్రదుకనిచ్చు ♦ నెనసినవారికి, దేహమెల్లభంగిఁ ♦ దీపుగాదె
యచ్యుతుండు వచ్చి ♦ యర్థించెనేనిని, దన్నునిచ్చునట్టి ♦ దాతగలఁడె.   భా. స్కం. 6

ఆ. ఎఱుకగలుగు నాతఁ ♦ డేది యొనర్చిన నదియొనర్తు రితరు ♦ లైనవార
లతఁడు సత్యమిట్టి దని రేని లోకంబు, దత్ప్రవర్తనమునఁ ♦ దగిలియుండు.   భా. స్కం. 6

ఉత్తమ విద్యాబోధకలక్షణములు.

మ.రా.శ్రీ, రాయసము వెంకటశివుఁడు బి. ఎ. యల్. టి. గారిచే వ్రాయఁబడినది

విద్యాబోధనమనునది వృత్తులలో నుత్తమమయ్యును, వ్యాపారములలో నధమమైనదను సామెత యొకటి యాంగ్లేయభాషలోఁగలదు. ధనార్జనమె ముఖ్యోద్దేశముగఁ గలిగి యీవృత్తిఁ జేపట్టువారు మోసపోదురనియు, కాని, అన్నివృత్తులకును, అన్నివ్యాపారములకును నావశ్యకమగు జ్ఞానమును లభింపఁజేసి, ఐహికాముష్మిక సుఖములకు దారిచూపఁగల యీవిద్యా బోధనాకార్యమును సదుద్దేశముతోఁ జేయఁబూనువారు మాత్రము ధన్యులగుదురనియు, నీసామెత తాత్పర్యము. జ్ఞానబోధచేసి పొట్టపోసికొను స్వదేశీయులగు కొందరిని సోక్రిటీసను గ్రీసుదేశపు ప్రాచీన వేదాంతి విద్యావిక్రేతలని పిలిచి, వారి వృత్తిని గర్హితముగఁ జూచెడివాఁడు. మనదేశమందును, బూర్వకాలమున విద్యావిక్రయము నిషేధకార్యము. ఉత్తమ విద్యాబోధకుఁ డెపుడును శిష్యునియొద్దనుండి పారితోషికమును గ్రహింపక, విద్యాపరిపూర్తియైన పిమ్మట నతఁడు హృదయపూర్వకముగను, శక్త్యనుసారముగను, నొసఁగు గురుదక్షిణనుమాత్రము గైకొనుచు వచ్చెను. పూర్వకాలపు సాంఘికస్థితిగతులలో ననేకమార్పులు గలుగుటచేత, పూజ్యులగు ప్రాచీనులు విద్యాబోధనా విషయమై వ్రాసిన నియమముల ననుసరించుట మనకు వలను పడకున్నను, వారియూహలయందుఁగల యొక మహాసత్యమునుమాత్రము మనము గమనింపవలయును. కుటుంబ పోషణాదికార్యములు నెరవేర్చుకొనవలసిన వారగుటచేత, జ్ఞానబోధకులు కాలానుగుణ్యముగ ధనమును సేకరింపవలసినను, ధనస్వీకారమె ప్రధానముగఁ జేసికొనినచో వారు కృతకృత్యులు గానేరరు. విద్యాబోధనము మహత్తరమగు కార్యములలో నొకటి. ఇదియొక ధర్మకార్యమనిచెప్పినఁ జెప్పవచ్చును. ఈశ్వరముఖమును జూచియును, పారమార్థిక చింతతోడను, నీఘనకార్యమునకుఁ దొడంగిన బోధకుఁడె బోధకుఁడు, అట్టి గురుసమ్ముఖమునఁ బఠించిన శిష్యునికి లభించినవిద్యయె విద్య. గురుశిష్యులమనసులు కళంకరహితములై యుండునపుడె బోధనామహాకార్యము సఫలమగును. విద్యాబోధనా సమయము ఆత్మతో నాత్మసంభాషించు పవిత్రసమయము. ఇట్టిసమయమున గురుశిష్యులలో నేరిమనసుగాని హేయమగు తలంపులకు లోనయ్యెనేని, యీపవిత్రకార్యమునకు విఘ్నముగలుగును.

మెఱకనుండి పల్లమునకు నీరుప్రవహించును. జ్ఞానాధికతగల గురువు మనసునుండి వెడలిన విద్యాజలమె శిష్యహృదయమను నిమ్నప్రదేశము నవ్యవహితముగఁ జొరఁగలదు. బోధనాకార్యమును సమగ్రముగ నిర్వహింపఁజూచు మనుజుఁడు విద్యాసముద్రుఁ డనిపించుకొనుటకుఁ దగియుండవలయును. గురుశిష్యు లిరువురకును నేవో యొకటి రెండుపుస్తకములే యాధారమైనచో విద్యార్థికిఁ నుపాధ్యాయునియెడలఁ దగిన గౌరవముగాని, విద్యాస్వీకారమందు మంచియుత్సాహముగాని, యుండఁజాలదు. శిష్యుని మనోనేత్రమున కెపుడును, గురువు విద్యాసంపత్తి, లోతుతెలియఁబడని మహాసముద్రమువలెను, శిఖర దర్శనముగాని హిమాలయపర్వతము చాడ్పునను, మహాకారమును దాల్చియుండవలెను. ఉపాధ్యాయుఁడు, తాను బోధింపఁబూను శాస్త్రమును బాగుగ నేర్చియుండుటయేగాక, ఆవిషయమై నూతనముగఁ బ్రచురింపఁబడు గ్రంథసముదాయమును నానాటఁ బఠించుచు, బోధనాకార్యమునందలి క్రొత్తక్రొత్త సంగతులను మెలకువలను గ్రహించుచు వాని ననుసరించుచున్నప్పుడె, యతనిబోధన శిష్యజన హృదయరంజకముగను నుపయోగకరముగను నుండును. అట్టిబోధకునియందు శిష్యుల కపారమగు

క. హితవుగలకుడుపు మఱిరు, గ్వితతులఁ బొడమంగనీని ♦ విధమున నతిస
ద్వ్రతుఁడైనవాఁడు నిర్మల, మతిచేనఘరాశినెల్ల ♦ మట్టముసేయున్. భా. స్కం. 6.

భక్తి వినయములు గుదురును. "బడికిబోవుమనిన గుడికిఁ బోవు మేఁకవలె" బాలురు తలంచుచుండుట, పాఠశాలలలో సామాన్యముగ బైని సూచించిన మంచిపద్ధతులు తెలిసిన గురువులు లేకపోవుటవలననె. తగినంత విద్యనేర్చియుండువాఁడె విద్యాబోధన కర్హుఁడని మనదేశీయులంత బాగుగ గ్రహింపక, బిగ్గరగసఱచుటయు, బాహాటముగ బెత్తముతో జడిపించుటయునె యుపాధ్యాయ లక్షణములని తలంచుచున్నారు. కావుననె "బ్రదుకలేనివాఁడు బడిపంతు"లగుచున్నాడు! అందువలననె, అన్నివృత్తులకును మూలాధారమును, అన్నిసాధనములకును ముఖ్యసాధనమును, నగు జ్ఞానబోధనచేయవలసిన విద్యాలయములె యజ్ఞానతిమిరమున కాలయములై, చదువరులకు విద్యాభ్యాసమునందను రక్తినిబుట్టించుటకు మాఱుగా విరక్తిని గలిగించుచు, "చదువుచెప్పుటహీనంబు జగతియందు"నను భావముగల లోకోక్తుల కెడమిచ్చుచున్నవి!

విద్యాబోధనలవలని, ముఖ్యప్రయోజనము, జ్ఞానముకంటెను విద్యార్థికి నీతిసంపద నధికముగ సమకూర్చుటయె. బాలప్రాయమున మనసు మార్దవము గలిగియుండును. అపుడు గమనించిన సంగతులను, నడచుట కనువుపడిన త్రోవలును, మనసున గాటముగ నాటుకొనును. ఉపాధ్యాయులమాటలును చేష్టలును లేఁబ్రాయమున నున్నశిష్యుల మనసులకు సులభముగఁ బట్టువడును. బోధకునిప్రవర్తనయె బోధింపఁబడువారి గుణాధికముగ నానాటఁ బరిణమించునుగాన, ఉపాధ్యాయుని యందధికనీతి సంపద గలిగియుండవలయును.

ఉపాధ్యాయుని వర్తన యెపుడును గాంభీర్యము నుదాల్చి, శిష్యహృదయములందు సదా భయమును గలుగఁ జేయునట్టిదిగనుండవలెనని కొందఱిమతము. నిజమగు జ్ఞానౌన్నత్యమునునయసంపదయును గల బోధకులందు స్వాభావికముగనే శిష్యులు భయభక్తులు గలిగియుందురు. మనసున కనేకశక్తులు గలవు. మంచి యుపాధ్యాయుఁడు సర్వదా మానుష స్వభావమును గ్రహించుచు, తదనుగుణ్యముగఁ గార్యసాధనముఁ జేయుచుండును. బాలకుని మనోకుసుమమును వికసింపఁజేయుట తనముఖ్యధర్మమని యతఁడు గుర్తెఱిఁగి యుండును. పాఠశాల, సంసారమహాభవనమునకుఁ బ్రతినిధిగాఁ గట్టఁబడిన బొమ్మరిల్లువంటిది. సంసారమొకధర్మము చేతనేగాక, సర్వధర్మములచేతను శోభిల్లుచుండును; దీని నొకరసమేగాక' సర్వరసములును నలంకరించియుండును. కావున విద్యాబోధకుఁడును, రానున్న సంసారాశ్రమము నందలి ధర్మముల నొక్కింత శిష్యులకు రుచిచూపుచు, నందఱికి నన్నిరూపులనుదాల్చి, అన్నివిధములగు ధర్మములందును వారికొకింతపరిచితిని గలిగించుచు, అన్నిరసములచేతను వారిహృదయపుష్పములను వికసింపఁ జేయవలయును. శ్రీకృష్ణుఁడు అర్జునునిపట్ల మెలఁగెనని భాగవతము నందలి యీక్రింది పద్యములోఁ జెప్పఁబడినట్టుగ, ఉత్తమవిద్యాబోధకుఁడు విద్యార్థియెడల మెలంగుచుండును:—

సీ. చెలికాఁడ రమ్మని * చీరునొక్కొకవేళ
    మన్నించునొకవేళ * మఱఁదియనుచు
బంధుభావంబునఁ * బాటించునొకవేళ
    దాతయైయొకవేళ * ధనములిచ్చు
మంత్రియై యొకవేళ * మంత్రమాదేశించు
    బోద్ధయైయొకవేళ * బుద్ధి సెప్పు
సారథ్యమొనరించుఁ * జనవిచ్చియొకవేళఁ
    గ్రీడించునొకవేళ * గెలిసేయు
నొక్కశయ్యాసనంబున * నుండుఁగన్న
    తండ్రికైవడిఁజేసిన * తప్పుగాచు.

ఉత్తమవిద్యాబోధక లక్షణములలోఁ గొన్నియిచట వివరింపఁబడినవి. కాని యీలక్షణములు మాత్రమెయొకమనుజుని నుత్తమోపాధ్యాయునిఁగఁ గావింపనేరవు. విద్యాబోధకతా రహస్యమిదియనిచెప్పశక్యముగాదు. కవితా నైపుణ్యము వలెనే యిదియు స్వతస్సిద్ధమగు నేర్పరితనమనియు, పుణ్యఫలమనియు, మహిమమనియుఁ జెప్పవచ్చును. ఇట్టివిద్యాబోధక నైపుణ్యప్రభావముచేత, ఎట్టిమందుని హృదయమును జ్ఞానజ్యోతిచే వెలుంగుచున్నది; ఎట్టిచలచిత్తునికైనను చిత్తస్థైర్యము గలుగుచున్నది; ఎట్టి కఠినఁపు సంగతులును సులభముగ గ్రాహ్యమగును; విద్యాస్వీకారమనునది మిగుల వినోదకరమగు నాటగను, పాఠశాలయొక క్రీడాగృహముగను మాఱుచున్నవి!

బ్రహ్మజ్ఞానము THEOSOPHY.

బ్రహ్మజ్ఞానసమాజము.

మ.రా.శ్రీ, పి. సీతాపతయ్య బి. ఏ. గారిచే వ్రాయబడినది.

బ్రహ్మజ్ఞానమనగనేమి? బ్రహ్మజ్ఞాన సమాజమనగనేమి? దానిసిద్ధాంతము లెయ్యవి? యనియనేకు లిక్కాలము ననడుగుచున్నారు. దాని సిద్ధాంతములఁ గొన్నింటి సామాన్యజనులు నెఱుఁగఁజాలరు. కొన్ని పండితులకైన దుర్లభంబులు. అయ్యవి సమస్తమతములకు మూలాధారము. ధర్మమున కాలవాలము. ముముక్షులకుఁ దంగేటిజున్ను. జననమరణరూపకమగు సంసారప్రవాహంబు దాటు నావ. ప్రపంచమున మతంబులెన్నియో యున్నఁ గలవు. అవి పరస్పర విరుద్ధములని భావించి జనులు కలహించుచున్నారు. దానంజేసి లోకమునకుఁ గలిగిన కష్టములఁ జెప్ప నలవికాదు. "బహుళా విప్రతిపత్తి నీవిషయముఁ బాడైన శాస్త్రార్థములన్". ఇట్టి శాస్త్రార్థంబులను ప్రపంచమార్తాండుని వేసిమిచే దప్పిఁగొన్నవారికి నీసమాజము చలువపందిరి. దాని సిద్ధాంతములన్ని నామూలాగ్రముగ నుడువ నేర్పు నాకలవడకున్నను గొంతఁదెలుప సాహసించెద.

1875 సంవత్సరము నవంబరునెల 17 వ తేదియం దీసమాజ మమెరికాఖండమునందు బ్లావెట్స్కీ యాల్కాట్టను మహాత్ములచే స్థాపింపఁబడియె. సమాజము నూతనమేకాని దాని సిద్ధాంతములు సనాతనములు. ఇది శుక్లపక్ష చంద్రరేఖయుంబోలె నానాట నవకమెక్కి పూర్వదిశకు నెగఁబ్రాకుచు భారతదేశముఁజేరి కలాపరిపూర్ణతంగాంచి విబుధులనెల్లఁ బోషించుచున్నది. సర్వమతసామాన్యమ్ములగు సనాతన సిద్ధాంతములనివి లోకమునకుపదేశించు. సర్వమతంబులవారును దీనియందు నైకమత్యముగ వర్తించుచున్నారు. దీనిం జేరఁదలంచినవారు స్వమతంబు విడనాడవలసినపనిలేదు.

పశ్చిమదేశములందలి జనులు విషయసుఖంబులం దనిలి పాపపుణ్యములనెంచక వర్తింపఁదొడఁగిరి. అచ్చటి పండితశిఖామణులు తర్కవాదంబులకు నింద్రియమ్ములకు నగపడనివన్నియు లేవని వాదింపఁజొచ్చిరి. ఈశ్వరుఁడును జీవుఁడును లేడనిరి. సమస్తంబును స్వభావజంబని బోధింపఁబూనిరి. ఇట్టి పాశ్చాత్య శుష్కవాదంబులు పుణ్యదేశంబగు నీభారతఖండమునందును మెల్లమెల్లనఁ దలచూపసాగె. పూర్వాచార్యులెల్ల రోయము నేమనుకున్నట్టుగ నయ్యె. అంతధర్మంబు మఱచె. స్వోదరపోషణంబె పురుషార్థమయ్యె. అట్టిసమయమున మహాత్ములు [illegible] లోకము నుద్ధరింపఁబూని బ్రహ్మజ్ఞానసమాజమును స్థాపించిరి. కాలదేశమ్ముల కనుగుణమ్ముల మతంబుల ననేకములఁ బూర్వము లోకమున స్థాపించిన మహాత్ములు వర్తమానస్థితికిఁ దగినవిధంబున ధర్మములబోధింప దొరకొనిరి. మతంబులెల్ల నొక్కసనాతనధర్మంబునకు శాఖలని తెల్పిరి.

పరావిద్యయనియు నపరావిద్యయనియు విద్యద్వివిధంబు. అపరావిద్య సామాన్యగురువులవలన నెఱుంగనగు. పరావిద్య స్వప్రయత్నంబుచే ననుభవమునకుఁ దెచ్చికొనవలయు. "ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి స పశ్యతి" సర్వభూతంబులఁ దనవలెఁ జూచువాని కది లభించు. ఇదియె బ్రహ్మజ్ఞానము. మనుజుని యజ్ఞానమె మతంబులకెల్ల జన్మభూమియని ప్రకృతిశాస్త్రజ్ఞులు వాదించుచున్నారు. అది యట్టిది కాదనుమా. ఒక్కొక్క మతంబును బ్రహ్మమునం జేర్చుమార్గము. ఆకసమునుండి పడు నీరు సముద్రంబుఁ జేరునటుల సర్వదేవనమస్కారములు పర

తే॥ బాష్పములు పేరియఁగ సాతె ♦ పూఁట చెలిని, గోరియలరింపటకుఁ జవ ♦ ల్గిడుటఁగాఁచి
నీట మునిచిన మేటి [illegible] న్నియ పసిండి, పూఁడె ముసఁ గ్రుంకుఁ గడలిలోఁ ♦ బ్రొద్దు వ్రాలె. తిమ్మకవి, సీ.వ.

మేశ్వరుఁడెందు. "ఏకంసత్యం విప్రాబహుధావదంతి" సత్యమొక్కటి, పండితులనేకవిధంబుల దానింజెప్పుదురు. పరమేశ్వరుం డొక్కరుండుగలఁడని విశ్వసించినంతన చాలదు. వానిం బ్రత్యక్షముగ నెఱుఁగవలయు. ఆయెఱుక శాస్త్రములఁ బఠించినఁ గలుగదు. దానికై విద్వాంసుల సేవింపఁ బ్రయోజనంబులేదు. కొండల గుహలవసించినఁ గావరాదు. హృదయ సంపుటమునఁ దిరంబుగ వెలుగు వానిం గాంచవలయు. అట్టియెఱుకతోడనే లోకమంతయు నీశ్వరమయముగఁ గన్పట్టు. ఇదియె పరమార్థము. ఇయ్యెదియె బ్రహ్మజ్ఞానము. ఈసమాజమీయర్థంబును లోకమునకుఁ జాటిచెప్పుచున్నది.

సిద్ధాంతములు రెండు ప్రాముఖ్యములు. "ఏకమేవాద్వితీయమ్". ఈశ్వరుఁడొక్కరుఁడు. అతఁడు సర్వవ్యాపి. సమస్తమును నీశ్వరుఁడే. ఇదియె మొదటి సిద్ధాంతము. దీని నన్నిమతంబులును బోధించుచున్నవి. "నతదస్తి వినాయత్స్యాన్మయా భూతంచరాచరమ్", అనిగీతావాక్యము. ఈశ్వరునకు వెలిగా నొక్కపదార్థమును బ్రపంచమునలేదు. వాఁడుశాశ్వతుఁడు. జీవులెల్లరు వానియంశములు. కాన నరుఁడును శాశ్వతుఁడు. "అజోనిత్యశ్శాశ్వతోయం పురాణో నహన్యతే హన్యమానే శరీరే", జీవుఁడు నిత్యుఁడు. పురాణపురుషుఁడు. పుట్టుచావులు లేనివాఁడు. దేహములుమాత్రము నశించుఁ గాని వాఁడు నశింపఁడు. మరణమనదేహ పతనంబుగాని వేరొండుకాదు. పితృలోకంబు నేలుచు జీవులఁజంపు మృత్యుదేవుఁ డొక్కరుండు కలఁడనుట మిథ్యావాదంబు. అజ్ఞానంబె మరణంబు. జీర్ణవస్త్రంబుల విడనాడి నూతనవస్త్రములు ధరించు మాడ్కి నరుఁడు జీర్ణ దేహములవిడిచి క్రొత్తశరీరములఁగాంచు.

ఈశ్వరుండన్నింట ననుస్యూతం బగుటంజేసి భిన్నపదార్థత్వనంబు మోహంబు. నామరూపభేదములు గన్పట్టినను వస్తుభేదంబులేదు. అవినశ్వరములు. అట్టిగుటవలన సమస్తంబు నొక్కటియె. ఇదియె సోదరభావము. పరమేశ్వరుఁ డందఱియెడఁ బరిపూర్ణుండై వర్తించుచున్నవాఁడు గాన నొక్కనికిఁ గీడుదలంచినను జేసినను లోకమునకెల్లఁ గీడుసేయుటయే సుమా, ఈశ్వరుఁడు సర్వవ్యాపియను సిద్ధాంతము మతంబులకెల్ల నెట్టిమూలమో యట్టులనే జీవులు సోదరులనుట ధర్మమునకుఁ గుదురు. కాన నొరుల కెగ్గొనర్చిన నది తనకగుటనిజంబు. విషంబు మ్రింగిన నది దేహమంతయు వ్యాపించుఁగదా. దుష్టసంకల్పములును గర్మములును సోదరభావమునకు శత్రువులు. కర్మములకంటె సంకల్పములు బలవత్తరములు. భారత దేశస్థులీయర్థంబు నెఱింగి యనుష్ఠించుచున్నారో గదా? మన దేశమున విద్యాగంధమునెఱుంగక సార్వకాలంబును గింపచులై కష్టములందు వార లనేకులుగలరు. అట్టివారికిమనవారు సహాయము చేయకయుండుటయేగాక వారిం గాలఁ జసురుచున్నవారు. ఈదుష్కార్యంబు మనలం గట్టికుడుపుచున్నది. దేహమున నొక్కయంగంబు చెడినను దేహమంతయు బలహీనతఁ గాంచుఁగదా. ఈశ్వరుండు సర్వసముఁడు. ఇట్టిసోదరభావము ననుష్ఠింపనివారు తాము విద్యావంతులమనియు, ధనవంతులమనియు, శ్రేష్ఠకులజులమనియు విఱ్ఱవీఁగనేల? దేహంబు కుళ్ళికంపెత్తుచుండ శిరంబునకు సొమ్ములుపెట్టుట తెలివియగునే? అనుష్ఠానంబులేనివిద్యయేల? ధనమదియేల? విద్యాధనంబులకుఁ బరోపకారమెగదా ప్రయోజనము. ఆఁకలిగొన్నవాని కన్నమిడరుగాని కాశీయాత్రలఁజేయుదురు. పంచములఁ దఱుముదురుగాని కోపంబుమానరు. అక్కటా! భారతమాత కెప్పుడీ దురవస్థతొలంగునో ?

ప్రపంచమందలి మతంబులెల్ల నీశ్వరునిజేరు మార్గములని మున్నె వక్కాణించితి. ఒకమతం బొకనికి రుచించు. మఱియొకటి వేఱొకనికిఁ దగియుండు. మనుజులు భిన్నరుచిగలవారు. వారికి బుద్ధివికాసంబును వేఱుగనుం [illegible] [illegible] దానిబోధించువిధము లనేకములుగనున్నవి. ఈశ్వరుఁడు సర్వాంతర్యామియని యెఱింగినవాఁడెవ్వఁడును బరమతంబుల దూషింపఁబూనఁ

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి. ఈపోలిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము.

డు. ఒక్కొకమనుజుఁడును వారికనువగు మార్గమున నడచుచున్నవాఁడు. సమస్తమతంబులందునుగల విశేషార్థముల నరుఁడు గ్రహింపవలయు. సర్వమతంబులకు మిత్రభావమునంధించునది బ్రహ్మజ్ఞానసమాజము సుమ్ము. వాసిదేన న్యూనాధికంబులఁ గల్పించుకొని కలహించుటవెఱ్ఱితనముగాదే ?

సమస్తపురాణములును శాస్త్రములును బ్రహ్మజ్ఞానముచే సుబోధంబులగు. ఇదియె జ్ఞానకవాట కుంచిక. ప్రకృతిశాస్త్రజ్ఞుల కందరాని విషయంబులు సులభంబుగఁ గానవచ్చు. బ్రహ్మాండసృష్టియు జీవవికాసమును గరతలామలకంబగు. ఈబ్రహ్మాండమునకుఁ గర్తయగు నీశ్వరుఁడు సచ్చిదానంద స్వరూపుఁడు. అతఁడు త్రిగుణాత్మకంబగు ప్రకృతియందుఁ బ్రవేశించె. అతనిసంకల్పముచే భూతంబులుద్భవిల్లె. అంతఁ గ్రమక్రమంబుగ సప్తలోకమ్ములుంగలిగె. మనవారు లోకంబులెల్ల నొక్కదానిపై నొక్కటిగనున్నవని తలంతురు. అది సరి కాదు. అన్నిలోకములును నోతప్రోతన్యాయముగ నొక్కదాని యందొకటియున్నవి. ఓతప్రోతయన గుడ్డయందలి నూలుపోగుల విధమని యర్థము. భూలోకమున్నదె భువర్లోకమును, దానియందె స్వర్గలోకమునున్నది. ఇత్తెఱంగున లోకంబులన్నియు నొక్కదానియందొకటి యోతప్రోతముగనున్నవి. ఈసప్తలోకంబులందు మూఁడులోకములు మాత్రమె జీవవికాసమునకగునవి. "అథత్రయో వై లోకాః దేవలోక పితృలోక మనుష్యలోక ఇతి" యని యుపనిషద్వాక్యము. తక్కిన నాల్గులోకముల దేవగణము నివసించు.

జీవుఁడీశ్వరాంశమగుటంజేసి సచ్చిదానందస్వరూపుఁడు. జీవునియందివి బీజరూపములుగనుండు. వాఁడు స్వతంత్రుఁడు. త్రిలోకానుభవంబుఁ గోరి వాఁడు లోకయాత్ర సలుపు. దానికై ప్రాకృత దేహములం ధరించి తనస్వరూపమ్మును మఱచి సంసారమునఁ దగులువడియె. మూఁడులోకములఁజరింప వానికి మూఁడు దేహములుగలవు. భూలోకమున పార్థివశరీరము. భువర్లోకమున నాపశ్శరీరము. స్వర్లోకమున తేజశ్శరీరము. లోకంబులట్లు దేహంబులును నోతప్రోతములుగ నున్నవి. పార్థివశరీరంబగు స్థూలదేహముగూర్చి మిగులఁజెప్పనేల? ఆపశ్శరీరము ఈదేహముచే నరుఁడు సుఖదుఃఖములఁ జెందుచున్నవాఁడు. ఇంద్రియములెల్ల నీదేహమునందున్నవి. స్థూలదేహమున గోళములుమాత్రము గానవచ్చు. నిద్రించునపుడు నరుఁడు స్థూలదేహంబులు విడిచి భువర్లోకంబున సంచరించు. అపుడు సామాన్యజనునకు నాలోకమున బహిర్విషయ జ్ఞానంబులేదు. అట్టిజ్ఞానమిపుడె కలుగవలయునేని యోగమభ్యసింపవలయు. జాగ్రదవస్థయందును మనప్రజ్ఞ దీనియందు వ్యాపించుచుండు. ఒకానొకపుడు మృతిఁజెందిన స్నేహితులను బంధుగులను మనమాలోకమునఁ జూచుటజాగ్రదయవస్థయందు స్మరణమునకు రావచ్చు. నరుఁడు స్థూలదేహపతనానంతరము భువర్లోకమున వసించు. అపుడు వాఁడు తనసంకల్పపంజరంబునఁ జిక్కి పెక్కువెతలంజెందు. కానసిపుడె దానినిగ్రహింపవలయు. దుష్టసంకల్పములనెల్ల మొదలంటఁ గోయవలయు. భూతదయఁ బ్రోదిసేయవలయు. అట్టివానికి నాలోకమున లగ్గగుటనిజంబు. తేజశ్శరీరము ఇదిస్వర్లోకదేహము. దేహములన్నిటికంటె సూక్ష్మతమములగు నణువులచే నిర్మితము. ఇయ్యది సంకల్పమువలన స్పందనముఁగాంచు. ఆచలన మాపశ్శరీరమున వ్యాపించు. అంతస్థూలదేహమందలి మేదస్సు చలింపఁ జొచ్చు. ఇదియె సంకల్పరహస్యము. నరుఁడు మేల్కొనియుండునపుడెగాక నిద్రించునపుడును మరణానంతరమును దనసంకల్పములయందె వర్తించుఁగాననిదియెల్లప్పుడును చలించుచుండు. దీనిఁ గ్రహింప యోగము బహుకాలమభ్యసింపవలయు. వైరాగ్యమును దోడ్పడవలయు. స్థూలదేహముతోఁ జేయుకర్మములకంటె సూక్ష్మదేహములతోఁ జేయుకర్మములు బలవత్తరములు. మనసంకల్పములు సూక్ష్మలోకమున రూపముధరించు. వానికి భావబింబములని పేరు. ఇవి దుష్టభావబింబములయ్యేనేని తనకును లోకమునకును గీడొనర్చు. కాననెవ్వనికిని గీడుకలనైన

తే॥ చక్కఁదనమును గానమును ♦ జవ్వనంబు, మక్కువయుఁ బ్రోడతనమును ♦ నిక్కువంబుఁ
దాలిమియుఁ గల్గునిల్లాలి ♦ నేలువాని, కారయఁగ వేల్పురాచప్రో ♦ ల్గోర నేల॥ తిమ్మకవి, నీ.ప

దలంపరాదు. స్థూలదేహమునకెట్టుల వ్యాయామము ముఖ్యమో యట్టులనే మనశ్శరీరమునకు సర్వభూతదయయుఁ దేజశ్శరీరమునకు జ్ఞానమును ముఖ్యములు. అవిలేకున్న నీదేహములు ప్రవృద్ధిఁజెందవు. ఇదియే సర్వధర్మములకును మూలము.

ఒక్కొక్కలోకమున నొక్కొక్కశరీరముతో నరుఁడు వర్తించు. పార్థివశరీరంబువిడిచి వాఁడు భువర్లోకంబుఁజొచ్చు. ఆలోకమునఁ దనదుష్టకర్మముల ఫలంబనుభవించి యాశరీరంబుఁద్యజించి స్వర్లోకంబుఁజేరు. అచ్చోఁదనభూలోకానుభవంబులనెల్ల నాత్మశక్తులుగమార్చుకొను. ఆదేహంబు నశించినతోడన తనస్వస్థానమునఁ గొంతతడవుండి మఱల జన్మమునకువచ్చు. అప్పుడు నూతనదేహముల గల్పించుకొను. తనపూర్వజన్మకర్మములన్నియు వాసనారూపముగ వానినంటివచ్చు. ఇవ్విధంబున జీవుఁడు కర్మబద్ధుఁడై సంసారచక్రంబునం దవిలి ముల్లోకములఁ బరిభ్రమించుచుండు. జీవుఁడు స్వతంత్రుఁడు. వాఁడు స్వేచ్ఛగా త్రిలోకానుభవముంగోరి దేహధారి యయ్యె. వాఁడుస్వతంత్రుఁడై కర్మముల నాచరించు. ఒక్కొక్కకర్మము ను వానికి బంధకంబగు. కామంబె సమస్తకర్మములకు బీజము. కర్మము బంధహేతువుగాక మోక్షమునకుఁ గావలయునేని యజ్ఞార్థమై దానినాచరింపవలయు. యజ్ఞార్థమనఁ లోకహితమునకయి కర్మములుచేయుట. స్వార్థపరత్వము బంధకంబగు. లోకహితంబుకొఱకుఁ గర్మమాచరించినది తన్నును లోకమును నుద్ధరించు. ఇట్టికర్మమే మోక్షమునకుమార్గము. మోక్షమనఁ దానుమాత్రమె సంసారబంధమునుండి వెలివడుటకాదు. లోకమునెల్లఁ గాపాడవలయు. జీవుఁడు ప్రవృత్తిమార్గమునఁ జరింపమొదలిడి పాషాణాదిధాతువర్గమునందు బ్రవేశించి యచ్చటి యనుభవంబులచేఁ గొంతవికాసమంది వృక్షవర్గముం జొచ్చు. అటుపిమ్మట పశువర్గమున ననేకజన్మములెత్తి మనోవికాసమొకకొంతఁగాంచు. అంతమానుషదేహమునఁ బ్రవృద్ధిజెందు. అపుడు నరుఁడు పుణ్యాపాపము లొనర్చుచు కర్మబద్ధుండగు. పుణ్యమన లోకహితంబున కగు కర్మము. తదితరము పాపము. మనుజుఁడు తనకోరికలచే నిహలోకమున జన్మించు. వాఁడు భూలోకసుఖంబులఁగాని పదార్థములఁగాని యభిలషించు ననుక మఱలమఱల జన్మమెత్తవలయు. వాఁడు క్రమక్రమంబుగ నాశలనెల్ల దిగఁద్రావి త్రిలోకానుభవంబున బ్రహ్మవికాసంబుఁజెంది సంసారచక్రమునుండి విడుమరఁగాంచు.

కామంబె పునర్జన్మమునకు బీజము. జీవన్ముక్తుఁడు గావలయునేని దయయు సత్యము లోనగు సద్గుణంబులు గలుగవలయు. జీవన్ముక్తునకు జననమరణంబులులేవు. అట్టివాఁడులోకము నుద్ధరింపజన్మించుగాని కర్మబద్ధుఁడై జననమందడు. బ్రహ్మాండమున వాఁడెఱుఁగనిదెద్దియులేదు. వాఁడు దయాసముద్రుఁడు. ఇట్టిమహోన్నత పదవిఁగాంచియు వాఁడు లోకహితార్థమై కర్మమాచరించవలయునని సామాన్యజనుని గుఱించి చెప్పవలయునే? మనుజుఁడు సార్వకాలంబుల దన దేహబలమును బుద్ధిబలమును లోకముకొఱకు వినియోగింపవలయు. అట్టివానికి ముక్తి తన చేతిలోని దగు. కఱుపే కైలాసమని యెన్నువారికిది చేదగునేమో? నిర్మలోదకంబు చెవింబడి శూలవుట్టించుఁగదా.

జాగ్రదవస్థయందె ముల్లోకములందుఁ బ్రజ్ఞతో సంచరించుశక్తి నరునకిఁకమునున్న రానున్నదని బ్రహ్మజ్ఞానసమాజము బోధించుచున్నది. వాఁడు క్రమక్రమంబుగ నతీంద్రియార్థములఁ దనసద్వర్తనంబుచేఁ బ్రత్యక్షముగఁగాంచు.

బ్రహ్మజ్ఞానము పరమరహస్యము ... తేటతెల్లముగఁజూపు. సర్వమతసమ్మతంబులగు సిద్ధాంతములబోధించు. సంసారప్రవాహమునుండి వెలివెడలు మార్గమిదియని తెల్పు. వ్యత్యాసంబు మాన్పు. శాస్త్రంబుల సమన్వయముసేయు. సమస్త దుఃఖములకదిమందు. అజ్ఞానంబెగదా దుఃఖములకెల్లజన్మభూమి. అట్టి యజ్ఞానాంధకారంబునకిదివేవెలుంగు. సుఖదుఃఖములు నశ్వరంబులు. జీవుఁడు సచ్చిదానందస్వరూపుఁ డగుటం జేసి వానికి దుఃఖమెక్కడిది? అది పరమేశ్వరు కృపచే నశించులోకమునమాయమగుఁగాత.

హరికథ.

మ.రా.శ్రీ, ఆజ్జాడాదిభట్ట నారాయణదాసుగారిచే వ్రాయఁబడినది.

ఆస్తిక్యమును ధర్మాధర్మములను సర్వజన మనోరంజనముగ నృత్యగీత వాద్యములతో నుపన్యసించుట హరికథ యనఁబరఁగు. అట్టి యుపన్యాసకుడు కథకుడనఁబడును. దైవభక్తియు సత్యము భూతదయయు హరికథయందలి ముఖ్యాంశములు. దేవునిగొల్చి తరించిన ప్రహ్లాదాది పరమ భాగవతుల చరిత్రములను సావిత్రీ ప్రముఖ పతివ్రతా చారిత్రములను హరిశ్చంద్రాదివీర చరిత్రములను దెల్పినచో మంచి యభివృద్ధి యగునని వాల్మీకి వేదవ్యాసుడు మొదలగు మహర్షులు కావ్య పురాణేతిహాసంబులం బన్నిరి. నారదుండు దొట్టి పరమ మునులు భగవన్నామ సంకీర్తనము సేయుచు నాడుచు బాడుచు లోకులం దరింపఁజేసిరి.

శ్లో॥ వీణావాదన తత్వజ్ఞో । శ్రుతిజాతి విశారదః ।
తాలజ్ఞశ్చాప్రయాసేన । మోక్షమార్గంనియచ్ఛతి॥

అను యాజ్ఞవల్క్య స్మృతివచనానుసారముగ యోగము చేతను సంగీతముచేతను దక్క వేరు మార్గమున మోక్షము సాధింపరాదనియు యోగముకన్న నిరపాయమగు, సంగీతావలంబనముచేత,

శ్లో॥ గాయంశ్చరిత్రాణి రథాంగపాణే ।
నృత్యన్నిరస్తాఖిల కర్మబంధః ।
నిరంకుశస్సర్వసమోవిరాగీ ।
కైవల్య మభ్యేతిముకుందభక్తః ॥

అను నారద స్మృతిప్రకారము సర్వవస్తువులయందు నాను దేవ భావనచే మనోవాక్కాయ కర్మములచే దేవుని భజించుచు సర్వ జనులకు దైవభక్తిని బోధిపదగు మోక్షసాధనము సంగీతముకన్న వేరులేదని రూఢిగ దెలిసిన పురందర విఠ్ఠలాది వాగ్గేయకారులిక్కలయుగమున గీత ప్రబంధములు విరచించి యాడుచు బాడుచుం బరుల దరింపచేసి తాము తరించిరి

శ్లో॥ తస్యగీతస్యమాహాత్మ్యం । కేప్రశంసితుమీశతే।
ధర్మార్థకామమోక్షాణా । మిదమేవైక సాధనమ్॥

అను శాస్త్రముంబట్టి వాగ్గేయకార సత్తముఁడగు వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణ మను గీత ప్రబంధ మొనరించి కుశలవులచే జగదాహ్లాదకరంబుగఁ ద్రేతాయుగంబున బాడించెను. భరతముని ప్రముఖుల నాదికాలమున "శివస్తుతౌ ప్రయోజ్యాని । మోక్షాయవిదధే విధిః" అని బ్రహ్మరచితములగు మద్రకాది గీతములను శివసన్నిధిం బాడిరి. కలియుగమునందు ప్రాచీనులలో సుప్రసిద్ధులగు వాగ్గేయ కారులు జయదేవుడు గీతగోవిందమును, నారాయణతీర్థులు శ్రీకృష్ణ లీలాతరంగిణులను, దీక్షితులు కృతులను విరచించిరి. ఆంధ్రభాష యందుగూడ క్షేత్రయుడు, రామదాసు, త్యాగరాజు, సుబ్రహ్మణ్య కవి, గోగులపాటి కూర్మన్న మొదలగు మహానుభావు లుభయతారకముగ గీతబంధముల గావించి ప్రఖ్యాతివడిసిరి. కొద్దికాలమునుండి మహారాష్ట్రము మొదలగు పెక్కు దేశంబులలో సంగీత సాహిత్య విశారదులు కొందరు జీవనార్థమై కథకవృత్తి నవలంబించి హరిభక్తవేషంబుల ధరించి దైవభక్తిని ధర్మాధర్మములను జనులకు బోధించుచు పౌరాణికులు కథకులు భాగవతులు దాసులు మొదలగు సంజ్ఞలంబరఁగుచున్నారు.

శ్లో॥ విష్ణుభక్తా ఏవ విప్రా । నాన్యావేద విదా అపి ॥

యను స్మృతివాక్యము చొప్పున సూతాది కథకులం దలంచి బ్రాహ్మణేతరులు గూడ కథకులై యుచిత సత్కారములు వడయుచున్నారు. హరికథా శ్రవణమువలన శ్రోతలకు నిఖిలశ్రేయోభివృద్ధి యగును. కథకులకు గూడ ధర్మార్థ కామమోక్షములు లభించును. శ్రుతిస్మృతి విజ్ఞానము, శబ్దానుశాసనజ్ఞత, అభిధాన ప్రవీణత, ఛన్దః ప్రభేద వేదిత్వము, అలంకార కౌశలము, రసభావపరిజ్ఞానము, దేశస్థితిచాతురి, నానా భాషావైశద్యము, స్వరకల్పనాశారదత్వము, కలాశాస్త్రనైపుణి, తూర్యత్రితయచాతుర్యము, హృద్యశారీర శాలిత, లయతాళ కలాజ్ఞానము, ప్రభూతప్రతిభోద్భూతభాస్వము, సుభగగేయత, శరీరగాత్రజ్ఞత్వము, వాక్పటుత్వము, సభారంజన సామర్థ్యము, రాగద్వేష రాహిత్యము, ఉచితజ్ఞత, సాధ్విత్వము, అనుచ్ఛిష్టోక్తి నిర్బంధము, నూత్నధాతు వినిర్మాణదక్షత, పరచిత్త పరిజ్ఞానము, ప్రబంధ ప్రగల్భత, కృతిగీత విరచనానైపుణి, పద్యాంతరవిదగ్ధత, త్రిస్థానగమక ప్రౌఢి, వివిధాలప్తి నిపుణత, విశేషావధానశక్తి, రమ్యరూపము, స్వేచ్ఛాసంచారము, స్వతంత్రజీవనమును, వాగ్గేయకారుడగు నుత్తమ కథక లక్షణములు.

సీ॥ ఘనశంఖమోయన గంఠంబు పూరించి మేలుగ శ్రుతిలోన మేళగించి
నియమము తప్పక నయఘనంబుల బెక్కు రాగభేదంబుల రక్తిగొల్పి
బంతులెగిర్చిన పగిదిగాలజ్ఞతన్ జాతిమూర్ఛనలొప్ప స్వరముపాడి
చక్కనినృత్యము సర్వ రసానుకూలంబుగాగ నభినయంబుచేసి
స్వకృతమృదుయక్షగాన ప్రబంధసరణి
వివిధదేశంబులం బిన్నపెద్దలుగల
బలుసభలహరిభక్తి నుపన్యసింప
లేని సంగీత కవితాభిమానమేల ॥

ఆంధ్రులకొక విన్నపము.

మ. రా. శ్రీ. తాపీ॥ ధర్మారావు బి. ఏ. గారిచే వ్రాయబడినది.

లోకంబునఁ బ్రాకటదశఁ బొంది విజృంభించుచున్న భాషాసమితిం జూచి మన యాంధ్రంబునందుఁ గానమి, నవీనపదమునం బొంది, పొందికగా నమర్చు శక్తి లేకుండుటం జేసి చేయునది లేక లోకంబు ద్విగుణీకృతంబుగా నెంతవంకలు పెట్టువారలనేకులుంట మీ రెఱుఁగనియా? అట్టివారలకిప్పుడుట్టట కనుపించు భాషోద్రేకోద్యమంబులం గాంచినంత దిగ్భ్రాంతియుం గలిగినట్లు సంతోషం బబ్బుఁగదా. మనభాష—కదకాద—యింక నెక్కడిభాష భాషయనునంత నశ్వమని నయనంబులనుండి బాష్పధారలు వెల్లి గురియుచుండ, నాంధ్రులేదదియనువు పదవికి నాళ్ళమాటలు వక్కాణ్యమించి, తెలుగు కేహియని యింగ్లీషు భాషయే యాచించుచుండ నింకొకభాషయా? ఇదియే భాషయని మనవారు చేయుచేష్టలు వానిఁ గాంచినా? హా! ఆంధ్రభాషామతల్లీ, నీకెట్టి ప్రాప్తి వచ్చినది. ఇదియే యుపయోగాన స్థితి, యాంధ్రదౌర్భాగ్యమా, లేకమా సావరిత్సమా? లేకున్న నాంధ్రభాషాస్తితుమామానుసులారా, తొల్లొల్లనే భాషాగీతంబులనిన నవల వాడనయ్యెలలనత్యంత సుఖంబనతయనించినారేమో, పిదపనే భాష మతల్లిదండ్రులు బడుత, నాయనా యని వనవనంబులప్పొంగఁ బిలిచినారలో, యింకను నీభాష ననుదర్భంబులగు రెండుపదంబులఁ దడబడనుడివి జనకుల కొత్తదంబను ననకమోదకలాభంబునఁ జేయఁ జాలిరేమో, యేభాష మృదుత్వంబునకు రెండవయిటాలియ యని వాస్నెక్కెనో యట్టి మనయాంధ్రంబు ప్రస్తుతస్థితి నంటయేమి? అక్కటా కృష్ణాగోదావరీ పుణ్యనదీజలాసిక్తమగుటవలనే భాగ్యనిర్ఘనమైనట్టి నన్నయ తిక్కనాది కవిజ్ఞానప్రభలచే సారస్వతపుఁడి, యల్లసాని పెద్దనామాత్యునిచే పెంచఁగనుంది, మ్లేచ్ఛకులాటవీ దహనదక్షుఁడగు కృష్ణరాయల యాస్థానంబున నగ్రస్థానంబున వెలిఁగెడి యాంధ్రభాషాసన్నంబు మనచేతఁ జెడినమాటెక్క, పేటువనిక్రింది మీరు నంగానక త్రొక్కిపెడు నితరభాషాకల్మతర్కమ్ములకు నోటువడియుంటఁ గాంచినందుకు రోషము దించవారుందురా? ఏతజ్జంతించినగేమి? ఆంగ్లంబున మాటలాడఁ దొడఁగినంతఁ దొట్రుపాటొదవుటయు, నాలుక యాడకుంటయు, పూమ్మని పూని నోరెఱచినంత నీరెలుంగు వడుటయు, నాలుగుపుట్టుకు జెమ్మటలు గ్రక్కి దేహమంతయుఁ దొల్లింటి పటుత్వముపీడి వడవడవడంకుటయు, భయమ్మునఁ జరణంబులు నీరంబుగలిసుఁడుటయు, లోనగాగల పరాణచిహ్నంబులుఁ గాన, పరభాష రసాయనంబునకుఁ గరంబు లొంగుటఁ జూచినంత మనభాష ప్రస్తుతస్థితి నన్నెరి యనో కదా? సంస్కృతంబునకు మద్దతెల్లనందియున్న యాంధ్రంబునకుఁ దెలపనైకనగానక ప్రస్తుతమునకిదియంబు నొసంగిన నన్న ఉమింపనేడ కోలసంగనా. కదకద—సంస్కృతంబుగనది ప్రస్తుతమే. దేవతలెల్లయు మాలు వనోల్లతంబులగనున్నను వానిపై గ్రక్కి గ్రక్కి ప్రసంగటహీనమగాదో, మన పూర్వులు ద్రొక్కినదారిని పాడుపాటఁ బడెడి బానిసత్వత్తి దీనత్వంబుదొంగదో, యింగ్లీషునన్న యర్థనీతంబు లొనిచ మత్కర్తోపలుగాంచి మనలేవికిఁగొడట సక్కమా లినతనంబుగాదో, మనగ్రంథంబులలోని రసంబు నెల్లఁజను నెఱుకసేయుదగు దగనమర్థులుగలుగమి గ్రంథంబులొకమూలఁ ధూళిధూసరితంబులయుంటఁ గాంచినంత నచ్చు దుఃఖకరంబులు ప్రస్తుతస్థితింకెలునో, మాతృభాషేతరంబగు పరాణంబునఁ బెక్కుచరణంబులొక్కమొగిఁ గంతంతంబులగనుండ, బొట్టుంజేర్చినను తెలుంగువదంబులగానరాని యాంధ్ర బి. ఏ. లనుఁ జూచినంతఁ దమంతంబుము నచ్చునిర్ణపబులు త్వత్వంబు వెల్లడిసేయవో, వయ్యెలం దెలుంగన్న తనాద్రులే పెదవి విఱిచి, (after all that is not a good language) యనుమాటనయినను పరాణంబుననే నుడివినంత జాతుండై విను చున్న యాంధ్రభాషాభిమానుని హృదయంబునం దతిశ్వదంబు నెలుకస్నేయ పదనంబునఁ గూడెడ స్వదకరంబు ప్రస్తుతయంగనమాటఁ జాదో, మీరెఱుంగరు.

ఇట్లు లోపంబులు గలిగియుంట చాలు భాషాసంస్కరణకుతూహలస్తుమానమానసులారా, భాషాసంరక్షణంబునకుఁ గంకణంబు గట్టుకొని ప్రహాంశ, దరియకుమా ప్రాసప్యంబునఁ జెల్చిరి. అయ్యలారా, భాషనుఁ బెద్దభాషగా నంగీకరించుట సక్కనం బే, దానిలోపంబుల సవరించవలయుననుట సత్యంబే, భాషాసంస్కరణము కర్తవ్యమే. కానియిందియా సంస్కరణము, యెద్దానిని మనమాంధ్రంబునకు వేరుపరుంగనవలెనో దానిస్థాపించుటయా తెలుఁగునకు సంరక్షణము. ఇందుకుఁ దెలుంగననేమియో యెఱుంగని పరాణభాషాభిముఖ్యుం డెన్నటిం జెప్పినన్నరే, అజ్ఞానంబునకో సుజ్ఞానంబునకో పలువురితఁడన్ని భాషలనేర్పరి యన్న తనసత్యయశోగర్వ

గీ॥ గుణవిహీనుఁడు సామ్రాజ్య గురుతఁ గన్న । వసుధవానికి స్థిరగౌరవంబురాదు;
ధరణిలోపలదారిద్ర్య దశనుగన్నఁ । గలుగు గుణవంతునకె స్థిరగౌరవంబు. స. శా. నా.. శం.పీ.

పర్వతాధిరూఢుండయి ద్రవిడుం డెన్నియసందర్భ ప్రలాపంబులాడిన న్నరే, తన్నాక్యాను సారంబుగఁ జనిన నతిసులభంబుగ గ్రంథకర్త నామంబుగంచవచ్చునని యేమోంగ్లేయని మనవారలు గ్రామ్యపద భూయిష్ఠంబుల గారడిపాత్రంబు లెన్నియల్లినన్నరే, నాయూహకంబునఁజూడ వ్యాకరణయుక్తమే మేటియని తోచెడిని. ఎవ్వారినిఁ జూచిమనవారలు గ్రామ్యంబుఁవ్రాయ నుంచినయని కేనుచున్నారలో, అయాంగ్లేయుంబాత్రంబులు మనమెఱుంగనివియా? ఆంగ చిరజీవితంబులగు గ్రంథంబుల నెంతగ్రామ్యమున్నదో మనకుఁదెలియదా? గంజాము వారిపాత్రంబుల కొండలరపుపుచు, విశాఖపురివారి కావ్యంబులపుద్రంబునను, గోదావరి కృష్ణాజిల్లాలవారి గ్రంథంబుల నదులలోఁ గలుపు నీగ్రామ్యపూహ యేమున గన్నయూనలకుం గలిగియుండిన నెంత సంతాపకరము గనుండును. వారియర్థంబులెల్ల మనకనర్థంబులుగాఁ వారి భాగరతము భారత మనుయుద్యుండును కదా. వారినువంబుల నిట్టి మహా వాడమునీయనంచుకు దైవమున కంజలి నిదేసేయుచున్నవాఁడ.

మనవారలకిప్పుడున్న పాణపదయూచనావృత్తి మాన్పకో నమన్న చక్కనిత్రోవ యొక్కటియే —యుపన్యాసంబులను వృద్ధిసేయుంచుం, భాషాంతరీకరణంబులం బుకొల్పటయు. దీనింగుద మట్ట్రగ్రహించినంగలుగులాభం బింతింతనరాక యుండుననినాతో నేకీభవింపు వారలనేకులుంటకు సంశయంబులేదు. దీనంగలుగుచుఖ్యాంశంబు, మనయూహలనాంధ్రంబున వలుపసమర్థులనుగుచు నాంధ్రవాఙ్మయంబును వృద్ధిచేయజాలిన వారమగుదుము. ఇట్టిభాషాంతరీకరణోపన్యాసంబుల వలననే కదా యైరోపాదేశ భాషలన్నియు వృద్ధికి వచ్చెనని చెప్పియందు నేనంతయు నిమిత్తీతినని భావించెద.

పిదప మనకంటఁబడఁ గట్టినట్టిగుపడునవి ప్రస్తుతము, సీరాముసేన, యనుయున్న నవలనాటకంబులు. ఇవ్వి యసంఖ్యాకంబులయి దినదినము ప్రవర్ధమానంబగుటంగాంచి యెంతయు సంతసింతును గాని, యిందుకపరిశీలించిచూడ నింతయానందం బకారణంబగునేమోయని శోచమమందును. ఏలనన నీపాత్రంబులఁ గథావస్తు చమత్కారంబులకును, జిలిబిలి పద్యంబులకును, శృంగార రంగంబులకును జూచుచున్నారలే కాని పాత్రల మనోప్రవర్తనంబున కింతయుఁజూచుట గానకున్నారము. అంగ్లేయ మహాకవులారా పాత్రలతోసమంబుగ రంగంబునకువచ్చి తమయూహల వెల్లడిజేయు కవింగల [illegible] నుండిపా [illegible] కవింగలనాటకంబునను కథయే ప్రధానమయ్యెనేని సంధ్యాకాలాదివర్ణనలనుచు, కవియూహలనుచు, విశేషాంశంబులనుచుం జదువరుల కాలంబును వ్యర్థము చేయుచు, నెన్నియో డొంకతిరుగుడులం దిరిగి తాజచ్చి మమ్ముఁగూడఁ జంపనేల? వ్రాయువానికి శ్రమావ్యయమును, చదువరులకు కాలవ్యయమును, నమ్మువేయువారలకు ధనవ్యయమును గలిగింపక, అనగనగనొక రాజుని చిన్నకథం జెప్పరాదా. అటుగాక నవలలనియు నాటకంబులనియు నూతన నామంబులంగల్పించి, పేరుఁ బెట్టయు నూరుచెప్ప యుంజేయ నేల? ఆకథావచమత్కారంబులను జిలిబిలి పద్యంబులను చదువరుల మనంబుల నాల్గడుగులయిన లేవనెత్తఁజాలవన్న వానివలనంగల ప్రయోజనంబులేమి? కానవింక నోకవీశ్వరులారా గ్రంథకర్తలారా, ఇంక మీకల్పనలను కథలను మానియొక్కింతవిషయ నైజములయందు (Incilent & Character) మీదృష్టినిలుపుఁడు, నిలిపిమీచే వ్రాయబడు గ్రంథములయందలి పాత్రల నైజవిషయంబుల పరస్పరసంపర్కంబుం జూపుఁడు. చూచి నైజంబులవృక్షంబుల గతిం బెంపుడు. అవిధంబున మనోప్రవర్తనంబు (Portrayal of mind) గావింపుడు. అట్టిమనోప్రవర్తనంబునకే మీరు బూనిరేని మీకథలెంత పురాతనంబులయినను, నవీనులమనంబులకంటి మీ వేఁగోరబడు జయంబు మీకగును. లేదేని మీకథావచమత్కారమెంతయుండినను, మీకల్పనలెంత స్తవనీయంబులయినను రానురాను విప్రనారాయణుని పద్యాభవంబట్లు పటుత్వంబువీడవలసివచ్చును. మనోప్రవర్తనంబైన నీపటుత్వతిరోధానముండదు. ఏలనన మనంబునూనువట్టిదికాదు. ఇయ్యదియే జనసామాన్యాంశము (Universal element) నియ్యదిదేశకాలభేదంబులకుఁ నెడమియ్యక, జాతివిరోధంబులకు లొంగక, వర్ణభేదంబులకుఁ బట్టువడక మానవుల ననుసరించుగుణసముదయంబగుట నేదేశంబులఁజూచినను యెట్టికాలంబుల పరీక్షించినను, యేజాతి ననుమనుండినను, ఆయాదేశకాలవర్ణంబులకుఁదగి, యెల్లరచే మెప్పునందును. ఎవనిమహిమ దూరదేశంబులో నున్నదికదా యని దేశీయులెల్లనెప్పుడువిచారింతురో అట్టిడాంటి (Dante) యను నిటాలియమనకు పరోత్కృష్టమగు పదవియు, నెవనిమహాత్మ్యంబువొగడ వేశోళ్ళచాలువకయిననుం దరముకాదో యెవనికిలోక మంత్రయుం దనవిజస్థితిఁజూపెనో, అట్టిషేక్స్పియరను (Shakespeare) మహాకవికులోకము యొక్కమెప్పును, ఎవనిచరిత్రము మన్ములకెల్ల కనుంగరతలామలకంబో, యెవనిఘీతేజంబుసమృద్ధింపనలవి కాక దైవతావతారంబని యెన్నఁబడెనో, యెవనికసాధ్యము కార్యములగ్గుబుకళ్ళమో అట్టి కాళిదాసునకు మన్నానలిచ్చిన యుత్తుంగస్థానంబును, ఈజనసామాన్యాంశమేయిచ్చెను.

[illegible] పైచిత్రంబులను, ప్రకృతియందలి బాహ్యకార్యంబులయందు నేకత్వము జనులకెఱుకసేయుఁ గవియెంతయశక్యమో, కవియందలిసాహసంబుం దెలిసికొనుమార్గంబుఁ జూపు విమర్శకుండు నంతయశక్యముండు నాయూహ. రత్నగర్భయను సముద్రమున్నంతవరియా? దానిలోతుప

అమృతాంజన మన్నినొప్పులకు సిద్ధౌషధము. జనుల యసమానాదరణమె దీనికి దృష్టాంతము. వెల 0-8-0

జంతువాతహారి:— నులిపురుగులను ఎమిడికలను వెడలగొట్టును. చిన్నపిల్లలకమూల్యమయినది. దీనివెల 0-8-0

ల్లములకెఱింగి, యెంతయో శ్రమకోర్చి, నీటమున్గి ముత్యంబుల జనుల కిచ్చునాతఁడులేకున్న నారత్న గర్భవలని లాభముండునా! ఇంతపరో పకారియగు విమర్శకుండు మొనమొన్న మనముఁ జూచినతిట్టు నాల్కవారిలో నొక్కఁడయియుండనోపడుగదా. విమర్శకునకు దిట్టుటలో నేమియు లేదు. ఎద్దానియందైన నందమున్న యెడల దాని నితరుల కెఱుక సేయుటయే వాని కార్యము. విమర్శవలనిలాభం బులవేరుగఁ జెప్పక, మనలో మేటి యగు షేక్స్పియరు 17 వ శతాబ్దమున వ్రాసినవాఁడయ్యు 19 వ శతాబ్దంబున కోలెరిడ్జి (Coleredge) యనుకవి విమర్శ వ్రాయునంతదనుక నింత మెప్పును బడయలేదని చెప్పియీదృష్టాంతమే నేఁజేయు పనినెల్లఁ జేయుననుకొనియెద.

కావున యాంధ్రమహాజనులారా! ఆంధ్రంబునుండి ప్రహేయంబనుదానిందొలఁగఁ ద్రోయనిలువుడు, గ్రామ్యమునుదూరంబున నునుపుడు, మనోప్రదర్శన, నైజనిర్మాణాది జనసామాన్యాంశము కొఱకుజూడుడు. విమర్శలవర్ధిల్లఁజేయుఁడు. అట్లుఁజేసి మావందనము లందుడు.

భ ర త మా త.

మ. రా. శ్రీ, మంగిపూడి వేంకటశర్మగారిచే రచియింపఁబడినది.

సీ॥ వల్మీక సంభవ వ్యాస కాళిదాస, బాణాది సత్కవి బ్రహ్మలకును
శుక వసిష్ఠాత్రి కౌశిక శౌన కాగస్త్య, గర్గాది సన్ముని భర్గులకును
శంకర రామానుజాంక గౌతమ బుద్ధ, మధ్వాది మతకర్తృమండనులకు
శ్రీరామదాస విద్యారణ్యబిరుదాంక, మాధవాచార్యాది సాధువులకు
గీ॥ రామకృష్ణ దయానంద రామతీర్థ
బుధనుత వివేక నానను ముఖ్యులైన
భక్తులకు నాశ్రమంబయి భవ్యకీర్తి
భరితమై తేజరిల్లె శ్రీ భరతభూమి.

సీ॥ వర రామమోహనేశ్వరచంద్రకేశవ, చంద్రసేనాపి సంస్కర్తలకును
నారద తుంబురు నందికేశ త్యాగ, రాయాది పండిత గాయకులకు
కవిగురు చాణక్య కామందక యుగంధ, రాదిరాజ్యాంగతంత్రజ్ఞులకును
శర్వవర్మ గుణాఢ్య శర్మ తాతాభిధా, ప్పయదీక్షితాది సత్పండితులకు
ఆ॥ శిబిదధీచి కర్ణ జీమూత వాహన
దాన వేశ్వరాది దాతలకును
జన్మభూమియగుచు జగదేకపూజ్యమై
భవ్యకీర్తిఁ గాంచె భరతభూమి.

సీ॥ సగరనైషధ హరిశ్చంద్రార్జున పురూర, వాది మహాచక్రవర్తులకును
పృథురంతి గయ భగీరథ మరుత్త దిలీప, రామాదులగుమహారాజులకును
బుద్ధిసాగర మహా బుద్ధిసాగరభట్టి, మాదనముఖ మహామంత్రులకును
వరయుధిష్ఠిర శాలివాహన విక్రమా, ర్కాది మహాశకకర్తలకును
గీ॥ భీష్మద్రోణాదులగు మహా వీరులకును
వాయుకేనయాది సుభట నికాయమునకు
వాసమై భాగ్య లక్ష్మి నివాసమగుచుఁ
జిరతరఖ్యాతి వహియించె భరతభూమి.

సీ॥ అనసూయ గాంధారి జనకజ దమయంతి
సావిత్రి మొదలైన సాధ్వులకును
సీతకర్ణాటి విజ్జిక శీల మొల్ల వెం
గమ మున్నగల కావ్య కర్త్రిణులకు
ఆత్రేయి సులభ మహాశ్వేత మైత్రేయి
గార్గి మున్నగు జ్ఞాన కళికలకును
భామతి ఖన రమాబాయి సరసివాణి
మున్నగు శారదామూర్తులకును
గౌరి ప్రమీలయు నూరిజహాను దు
ర్గావతి మొదలైన రాణులకును
గీ॥ చిత్రలేఖా ప్రముఖకళా సీమలకును
లీలమొదలైన గణిత లలితలకెల్ల
మాతృదేవతమై జగన్మాన్య యగుచు
చిరతరఖ్యాతి వహియించె భరతమాత.

సీ॥ గంగా సరస్వతి కావేరి కృష్ణ న
ర్మద మున్నగల నదీ నదములకును
హిమవంత మాల్యవంత మహేంద్ర మలయ విం
ధ్యయు మొదలైల పర్వతంబులకును
నవరత్న రజత కనక తామ్ర సువ కా
యః పూర్ణ ఖని సమూహంబులకును
కల్పక కల్పత్యనల్ప మూల్యద్రుమ శో
రణ్యాంబులగు మహారణ్యములకు
గీ॥ అఖిల సుఖసంపదల కత్యనంత భువన
మాన వోన్నత్య సాధనా సూన సకల
బీజ భాజనమై మహావిమలకీర్తి
భరితమై తేజరిల్లు శ్రీభరతభూమి.

సనాతనధర్మము.

శ్రీమతి, జూలూరి తులశమ్మగారిచే వ్రాయఁబడినది.

ఇప్పటికాలపు స్త్రీ పురుషులు, నవనాగరికులమనియును కుశాగ్రబుద్ధులమనియును, మిక్కుటమగు దేహబల బుద్ధిబలసంపన్నులమనియును, సదాచార తత్పరులమనియును, సత్యవచోధురీణులమనియును, శూరాగ్రేసరులమనియును, పండిత శిరోమణులమనియును, తక్కుంగల సద్గుణపరంపరల కాలవాలమైతిమని దుర్భ్రమగలవారలై, పూర్వుల యాచారములకును, ధర్మములకును వ్యతిరేకార్థములఁ గల్పించి వేళాకోళములఁ జేయుచుందురు. ఏవారిబుద్ధి వైశద్యమెంతవరకు గలదో వారంతియే తెలిసికొనఁ జాలుదురనుట సుప్రసిద్ధమే యగునుగదా. పూర్వులకును ప్రస్తుతకాలమువారికిని గల తారతమ్య మొక్కింత యాలోచించిన నిజంబెద్దియో బోధపడగలదు.

ఏబది వత్సరంబులకుఁ బైనను అంతియేక్రింద కాలమునను గలుగు బుద్ధిబల సద్ధర్మాది సద్గుణంబులు మిక్కిలి వ్యత్యాసముగాఁ బరిణమించుచున్నవి.

అట్లనే పైకాలమునకును రాబోవుకాలమునకును అద్దానికిఁ దగిన వ్యత్యాసమునుఁ బొందకమానదు. మన తల్లిదండ్రులకుఁగల దేహబల బుద్ధిబల సదాచార సద్ధర్మములు మనకడ గలుగలేదని నొక్కి వక్కాణింపవచ్చును. ఇది యెల్లరు నొప్పుకొనవలసిన యంశమై యున్నది. మనకుఁ గలంతమాత్రమైనను మనసంతతికి గలుగుటరిది. మనసంతతివారి సంతతికిని వారిసంతతికిని క్రమక్రమముగా తగ్గిపోవుచుండును. ఎట్లన నేబది వత్సరములక్రిందట నుత్పత్తినొందిన మనుజులిప్పటికిఁదగిన బుద్ధి బలాదిసద్గుణములుగలిగి నాలుగువంతులలో నొకటిగాని యొకటిన్నరవంతుగాని మానవులు జీవించియుందురు. తక్కిన మూడు రెండున్నరవంతుమానవులకు వాతపిత్తశ్లేష్మాజీర్ణాది రోగయుక్తులై దినదిన ప్రవర్ధమానములగుచున్న యౌషధములను సేవించుచు కాలవైపరీత్యముచేత దగ్గిపోవు దేహబల బుద్ధిబలాదుల కౌషధసేవనమువలన నిల్వనేరవు గావున సదా ఆమయులై స్వల్పభుక్కులై యొకమారు భోజనమును స్వీకరించిన మరి యాదినమునకు భోజనముపై నాసవదలుకొనినవారలై కాఫీలనియును రొట్టెలనియును ఫలాహారములనియును లేనిపోని టక్కులఁబోవుటయెగాని గర్భగతమగు పదార్థ మించుకయునూ లేకయుండును. ఆశ, అసత్యము, అబలత్వము, ఈర్ష్య, క్రోధము, మోహము, మోసము, దురాచారము మున్నగు దుర్గుణము లధికములై క్రమముగా నశించుచుండిరి.

మనపూర్వులన్నను అమాయికులయి యౌషధములయెడ నమ్మకమును విశ్వాసమునుఁ గలిగి ఔషధ సేవనమన్న నెట్టిదో యెరుంగక నిర్మలవృత్తిచే మెలంగుచుండెడివారు. వారిలో వారు మాబిడ్డను మీకొసంగుదుమని వచించుకొన్న నదివివాహమయినట్లుగా తలంపవలసియే యుండునది, యొకరికడ నొకరు ధనము ఋణపూర్వకముగా గయికొనిరేని మాటప్రకారమేగాని పద్దువ్రాయుటయు వ్రాసికొనుట యెరుంగరు. తిరిగి సొమ్మొసంగునపుడు యీసంక్రాంతి కాసంక్రాంతియని నోటిలెక్కలతో వ్యవహారములు ఫయిసలు చేసుకొనుచుండెడివారలు. యొకవేళ నెవ్వరయిన మోసడికత్తెవారి సొత్తునపహరించ యత్నించిరేని పంచాయతీల నేర్పరచుకొని తీర్మానించుకొనుచుండెడివారు. అప్పుడీన్యాయ సభలెక్కడనున్నవో తెలియజాలదు. పూర్వకాలమునందు ప్రాంశరినోట్లును తనఖా దస్తావేజులున్నూ ఏవిషయములయిన తగాదాలున్నూ లేనట్టు ప్రతిగ్రామములయందును ఇంగ్లీషువారేర్పరచిన చట్టములతో తీర్మానింపఁబడు న్యాయశీలములగు కచేరీ తెలుపుడు చేయుచున్నది.

క. తగవెఱిఁగి మానఘనుఁడై, నెగడీ యనవలిప్త మార్గనిష్ఠుఁడగు బుధుఁ
డాగమము సెదరంగఁ బలుకుట, జగతీసుర వధముతోడ సరియని రాద్యోల్. కో. ఎఱ్ఱాప్రగడ.

ఇప్పటివారు సూత్రధారణాత్పూర్వమందయిననూ పరమందయిననూ కొన్నిఘడియ లెక్కువ తక్కువగా యేవిధమయిన కలహములుగాని తటస్థించిన యెడల నొండొరులకు సంబంధబాంధవ్యములు వదలుకొనుచున్నట్లు మనమువినుచున్నాము. వేయేల, పూర్వుల మాటయందంత విలువగల్గియున్నది. వారునడువ నారంభించిరేని ప్రాతఃకాలమున బయలువెడలి సూర్యాస్తమయసమయమునకు నాలుగామడనయిన ననాయాసముగా చేరెడువారు. జొన్నలుమొదలగు ధాన్యాధికములలో నెవ్వియయిన శేరు, శేరున్నరవరకూ తక్కువకాకుండ తయూరుచేయబడిన పదార్థము నెద్దానినయిన భుజించెడివారు. ఒకవేళ నాహారపదార్థము తటస్థింపకున్నను నిరాహారులయి రెండుమూడు దినములయినను నెంతమాత్రము బలహీనులు గాకుండనుండెడివారు. వారొకరు మోసినబరువునుఁ జేసినపనియును యిప్పటివారు పదుగురైనను బరువుమోయుటగాని వారిపనినిఁగాని జేయలేరు.

అప్పటిస్త్రీలు సైతము మిక్కిలిశూరత్వము గలవారని వినుచుంటిమి. పూర్వమొకప్పుడుసమరమున వెన్నిచ్చివచ్చిన ఖడ్గతిక్కన భార్యయును ఆతనితల్లియునుస్నానమాడుటకు మంచమడ్డుపెట్టి పసపు ముద్దగూడ నచ్చటనిడి యున్నకుండిరనియును తిక్కనస్నానమునకరిగియూత్రోత్తిమార్పులనుఁజూచి యిదియేటివింతయని యడిగిన సమరమున వెన్నిచ్చివచ్చుట అబలత్వమువలననేగదా. మన యుభయులకును భేదమావంతయును లేదనునమ్మకముతో నిట్లుగావించితినను తనసతిపల్కులకులుకుచుండ నాతనితల్లి పుత్రవాత్సల్యమైనఁ జాటింపక రోషమతిశయింపజేయు వచనంబులఁ బరిభవించినతక్షణంబ యుద్ధంబున కరిగి గెలుపొందెనని తెలియవచ్చుచున్నది. స్త్రీలకే యిట్టిపరాక్రమముగలదనిన పురుషులసంగతి వ్రాయవలయునా. వీరికి పూర్వులగువారి విషయమై యాలోచింతము. బ్రహ్మక్షత్రియులలో వేదవేదాంగపారంగతులై నిత్యనైమిత్తిక కర్మకలాపంబులు నిర్వర్తించి దానయజ్ఞ తపోసత్యంబులఁ బవిత్రపురుషులై అశ్వమేధ, దశాశ్వమేధ, శతాశ్వమేధంబుల నపారదక్షిణలతో పారమొందించి నిత్యసత్యవ్రతశీలురై యేదియెటుల గావలయునని తలంచిననట్లగునట్టి వాక్శుద్ధియును నణిమాద్యష్టసిద్ధులం బొంది సర్వము దివ్యదృష్టి నవలోకించు సామర్థ్యముగలిగి సర్వచరాచరంబులు నిమిషమాత్రంబునఁ జూచుటకును సంచరించుటకును స్వాధీనము గలవారలై మెలంగుచుందురు. పోతనార్యుడును శ్రీనాథుడును భావమరుదులనియును పోతనార్యుడు మిక్కిలి బీదవాడైయుండఁగా కృష్ణదేవరాయుల కంకితమొసంగిన నీకు సకల సంపత్తులును సంప్రాప్తించునని శ్రీనాథుడు పోతనార్యునకు ప్రోత్సాహ మొనర్చెననియును అందుల కాతఁ డియ్యకొనమియును శ్రీనాథుడు తనసోదరినిఁ గనుగొనవచ్చుచుండగా నాతని బావగారు మడకదున్నుచు నాతనిఁగని యెద్దులనువిప్పగా నిరాధారముగదున్న నారంభించెననియును యీవైపరీత్యమును బోయలాతనికి మనవిసేయఁగా తనపల్లకిబోయి లిరువాగువారును తప్పుకొనవలసినదని శ్రీనాథుడు సెలవొసంగ నట్లుగావింపగా నాధార రహితమై వచ్చుచున్న యాందోళనమునుఁగని ప్రజలచ్చెరువందిరనియును కవులచరిత్రయందు వ్రాసియున్నారు. ఇందుగల యథార్థము కొంతవరకైనను నిశ్చయముగాకమానదని వ్రాసియున్నారు. అప్పటి కవులయందట్టి మహత్తులు గలిగియుండును. వీరికి పూర్వులగు కాళిదాస భవభూత్యాదులు మున్నగు కవిగాగ్రిమణులును, వారికి బూర్వులగు శుకవ్యాస పరాశర్యాదులును, వారికి పూర్వులగువాసిష్ట శక్త్యాదులు మున్నగు మునిచంద్రులును, మాంధాతృ, దధీచి, శిబి మొదలగు రాజచంద్రులును, హరిశ్చంద్ర నలరామయుధిష్ఠిరాదులు పరాకాష్ఠ పారీణతగల చక్రవర్తులును మున్నగువారు మున్ను కార్యరూపమగు నాగరికతయేగాని చర్మరూపమగు నాగరికత నెరుంగకసమలోష్టకాంచనులై వలసినంత

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి.

ఈనాటిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము.

కార్యంబా సన్నంబయ్యేనేని కాలవశంబునఁ బ్రాప్తించిన ధనంబులఁ బరిగ్రహించి కాలోచితములగు పర్ణపటకుటీరముల నిర్మించుకొని గృహభారమును నిర్వహించుకొనుచుండిరి. అట్టివారియంగనామణులు సైతము స్వభావాలంకారములగు సద్గుణంబులేగాని యితరాలంకారములు హారడుగుటయును వీరిడుటయునులేదు. ఇప్పటివారన్ననో యేవిధముచేతనైనను ధనార్జనమునకుఁ బాల్పడి యెంతధనమార్జించినను యాసదీరక గొప్పగొప్పగృహముల గృహోపకరణముల గృహిణికి యలంకారముల నేర్పరచుచు యింక మరికొన్నిగావలయునను దురాశతో శ్రమల నొందుచుందురు. ఇందుకుదాహరణము పూర్వకవి విరచిత గ్రంథముల యందెచ్చట విందమన్న స్త్రీరత్నముల దేహసౌష్టవాద్యుత్తమ గుణంబులనే వర్ణించుచుండుటచేత వీరు పరిశుద్ధ వీర్యసంజనితలనుటకు సందియంబుండదు. వారి జననకారణమగు నమూల్యమగు తేజమే వారినట్టి స్థితియందుంచినది. వేదవేదాంగపఠనము, సద్గ్రంథరచన, సత్కాలక్షేపపరత్వము గలిగి స్వర్ణవికార భూషణంబుల మృత్పాత్రలవలెఁ దిలకించుచుందురు. ఇప్పటివారలా వర్ణనలం దలంచి పైనవ్రాసిన వార లనాగరికులని వారల నపహాస్య మొనర్చుచుందురు. వివాహములో వెనుకటికిని యిప్పటికినిగల తారతమ్యము నాలోచింతమన్న ముప్పది వత్సరములు గడచినపిమ్మట పురుషునకును, పదియారు యిరువదివత్సరములు గడచినపిమ్మట స్త్రీలకును వివాహములుసేయుచు నుచితముగా గానపద్గ్రహములు నంగీకరించు చుండెడివారు. ఇటీవల యవనుల యధికారమతిశయించి స్త్రీల నెచ్చటగన్న నచ్చటనే చెరబట్టుటయును,మారణము సేయుటయును,మిక్కుటముకాగా స్త్రీలోకమెల్లఁ గొంతవరకునశించుటచేత,వివాహమైన కాంతలను ముట్టమనెడువారి నిశ్చయమును నెరింగియును వివాహములుసేయ నుద్యమించినవారును, ఆలసించిన యెడల నక్కన్యల మరెవ్వరైన గైకొందురేమోయను భీతిచే చేసికొనువారును ధనమంతయును దురుష్కులచేఁ జిక్కుటచేతఁ గడుభీదతనంబునఁ గన్యాశుల్కములఁ బరిగ్రహించుచువచ్చిరి. ఇప్పుడన్ననో వరశుల్కములు మెండుగానేర్పడి కన్యాశుల్క వరశుల్క రూపంబులగు ఘోరాగ్రేసరులు ఘోరంబుగా బోరాడుచుండిరి.

అయ్యయో! పువ్వులనమ్మిన యూరనే పుడకల నమ్మవలసివచ్చినట్లు అట్టిమహనీయ సద్గుణ ప్రపూర్ణమగు నార్యసంతతివారమగు మనము పూర్వవర్తమాన కాలవ్యత్యాసంబులను సోపానంబుల పగిది కాలక్రమంబున నున్నత పదచ్యుతులమై నిక్షేపమునుఁ గోల్పోయిననిర్భాగ్యుని వడువున నిప్పుడు మేము భారతేయులమనియును ఆర్యసంతతివారమనియును సభలకెక్కి వక్కాణించుచు నపారంబుగ బయలువెడలు పత్రికాముఖంబులఁ బలువురము పలువిధంబుల వ్రాయుటయేగాని కార్యరూపమును బొందఁజాలమైతిమి. యెప్పుడు స్త్రీపురుషు లున్నతవిద్యనార్జింతురో యెప్పుడు దయాధర్మాది సద్గుణంబులు గలిగి వర్తింతురో అప్పుడుగదా నిజమైన భారతేయుల మనుకొనుట. ఇట్టి స్థితియందుండిన మనము భారతేయులమనుకొనుట లజ్జాకరముగదా? గావున నాప్రియసోదర సోదరీమణులు నావిన్నపము నామూలాగ్రంబుగ నాలించి ధనవ్యయముచేతను దేహపరిశ్రమచేతనుఁగాని సాధ్యము కాని మహత్కార్యమును అనగా పూనా, మైసూరు కాశీప్రయాగలయందు నిర్మింపబడినట్లు వివిధకళావిదితములగు విద్యానిలయముల నేర్పరపించి అంధకారనిర్మగ్నులమగు మాయజ్ఞానమును నశింపజేయుటకు సాధనంబగు నున్నతవిద్యను ప్రసాదింప యత్నించి సత్సంఘ సంస్కరణ మొనర్చి యీకార్యమునకు మార్గదర్శకులగుదురుగాక. అట్లుగాక నెవ్వరెన్నిమాటలు జెప్పినను వ్రాతలువ్రాసినను వాగ్వ్యయముచేసికొనుటయేగాక బీగమును బారవైచికొని ధనాగారమునుఁ బ్రవేశింప నిచ్చగించుజనునివలె హాస్యమునకుఁ బాల్పడుదురు. ఇట్లతి నిష్ఠురంబుగ మనవిచేయొనర్చుకొనిన సోదరిపై నాసోదరుల కాగ్రహమొదవినను శక్త్యనుసారముగా దేశక్షేమముకొరకై ప్రయత్నించివ్రాసిన తమచెలియలా లాయాగ్రహమునను గ్రహముగనే గ్రహించును.

స్త్రీవిద్యాప్రశంస.

మ.రా.శ్రీ బాలకవి పొరనంది వెంకట రమణమూర్తి గారిచే రచియింపఁ బడినది.

ఉ॥ కొందరుమూఢులీయవని కోమలగాత్రుల కెందు విద్య జె
ప్పందగదంచు వాదముల బ్రాయికముస్ బొనరింతురార! యే
మందుము వారిమూర్ఖతకు నాగతినేతమవారుతమ్ము నీ
బంధనమందు నైచునెడ వారలకన్నియు బోధగావొకో॥

గీ॥ భళిర యొకతల్లిగర్భ సంభవులునైన । పురుషులే విద్యనేర్చంగబోలుటకును।
తరుణులది నేర్వనిమ్మహి దగనిదాట । బాపురే వారలొనరించు పాపమేమొ॥

గీ॥ చదువెపో సర్వజనమాన్యసన్నుతంబు । చదువెపో మానవునకెందు సౌఖ్యదంబు ।
చదువెపో మహినఖిలార్థసాధకంబు చదువునకుసాటి సంపదజగతిలేదు॥

గీ॥ అనుచు నెఱిగియుచదివియు ననవరతము । వినుచుఁగ్రమ్మరమనవారు వింతగొలుప ।
వలదటంచును వాదముల్ సలుపువారు । కఠినమగునెదనున్న మూర్ఖతనుగాదె॥

చ॥ నిరతము నింటికృత్యముల నేర్పుమెయిన్ నెరవేర్చుటల్ సదా
వరునికి దోడుగా పనుల వర్తిలుటల్మునుగాక నెన్నియో
తరుణములందుధైర్యముగ ధర్మరతిన్ జరియించి సుందరుల్
విరివిగ కీర్తిగాంచుటలు విద్య ప్రభావము కాదె యారయన్॥

గీ॥ ఉర్వినొకహీనకులమునందుద్భవించు । మొల్ల మున్నగువనితా మతల్లులు స్థిర
మైనసత్కీర్తి ఫలమందుటరయువినుత । విమలవిద్యాలతా దోహదమున గాదె॥

చ॥ తనసతి యర్థకాయమని ధర్మవిదుల్ బలుకంగవించు దా
ఘనముగ విద్యనేర్చి తనకాంతకు నయ్యది నేర్పకుంట హా
మనుజుడు నర్థకాయమున మానితవిద్య విభూషణాళి పొ
ల్పునగడుదాల్చి శేషతనువుం వెలిజేయుట కాదె యారయన్॥

ఉ॥ స్త్రీలకు విద్యనేర్పుటను చేటగునంచును వాదమాడు మూ
ర్ఖాళి తెరంగుగాక ననయంబును నాంధ్రికవీంద్రులెల్లరున్
స్త్రీలకు విద్యనేర్పి భళికేయని లోకముతమ్ముమెచ్చ భా
షాలలనావిచారమును శాంతినొనర్తురుకాక భక్తితోన్॥

అక్షరగీతిక.

మ. రా. శ్రీ, వేంకట పార్వతీశ్వర కవులచే రచింపఁబడినది.

ఎంచగారాని శబ్ద ప్ర * పంచమందు
వేఱువేఱురూపంబుల * వెలయునీదు
విమల పదముల నాత్మ భా * వించుచుండు
మనిశమును మాకుఁదోడ్పడు * మక్షరంబ! 4.
మహితమైయొప్పు రుద్రాక్ష * మాలకన్నఁ
బేరుఁగాంచిన ముత్యాల * పేరుకన్నఁ
గోపుమాపెడు రతనాల * కోవకన్న
నెందు నక్షరమాలిక * యే ఘనంబు. 8.
దైవతత్త్వంబులైన వే * దంబులకును
ధర్మవిహితంబులైన శా * స్త్రంబులకును
న్యాయరూపంబులౌ పురా * ణంబులకును
మూలమగునది యక్షర * మాలగాదె? 12.
అఖిలమైన జగద్వ్యవ * హారమునకు
సకలమైన ప్రపంచ వి * జ్ఞానమునకు
వివిధమైన మనోభావ * వివరమునకు
నిరత మాధారమైన ద * క్షరముకాదె? 16.
ఒక్కటై యొక్కరూపు, నొం * డొంటిఁగలసి
వేఱుపోలిక నందుచు * వివిధగతుల
వలన వివిధాకృతులఁదాల్చి * వరలుచుండు
నట్టి యక్షర తత్త్వంబు * నరయవశమె? 20.
ధరణిలో నామరూపభే * దంబులైన
సకలజీవ భావంబులు * సకలలోక
గతులు, సకలేప్సితార్థ సం * తతులుఁ దుదకు
నక్షరమునందె సంక్రాంత * మగునుగాదె? 24.
నిత్యమై, నిర్మలంబయి * నిశ్చలమయి
నిఖిలమున కాదియై వర్ణ * నీయమైన
ప్రణవమోంకార రూపశ * బ్దంబుగూడ
మఱిపఱింజూడ నక్షర * మయమెకాదె? 28.

ప్రకృతి నన్యోన్యవస్తు సం * పర్కకలన
నాకృతి గుణంబులకు భేద * మైనయట్లు
లీలనన్యోన్యవర్ణ సం * మ్మేళనమున
నర్థఫలసిద్ధులకు భేద * మగుచునుండు. 32.
ప్రకృతి రూపంబుఁగని పర * బ్రహ్మమూర్తి
యఖిల భావంబులకును దా * వైనయట్లు
గ్రంథ రూపంబుగాంచి య * క్షరచయంబు
నఖిలభావంబులకును దా * వగుచునుండు. 36.
ఆకసమునుండిపుట్టిన * యట్టిశబ్ద
మాకసమువోలె నీరూప * మగుచునుండు
నక్షరంబునఁబుట్టిన * యట్టిశబ్ద
మక్షరాకృతితో నిత్య * మలరుచుండు. 40.
ధారుణి, నదీప్రవాహాప్తి * సారవంత
మర్థవంతము, ఫలవంత * మైనయట్లు
భావమక్షరసంస్ఫూర్తి * వలనసార
వంత, మర్థవంతము, ఫల * వంతమగును. 44.
వికలితనదీతరంగ మా * లికలలోనఁ
బ్రకటితాక్షర రూపమా * లికలలోన
శబ్దములెపుట్టు నైన న * క్షరభవంబు
లైనశబ్దంబులే సుమీ * సార్థకములు. 48.
వివిధమతములవారిచే * వివిధరూప
భావముల బ్రహ్మమర్చింపఁ * బడినయట్లు
వివిధభాషలవారిచే * వివిధరూప
భావముల నక్షరమువాడఁ * బడుచునుండు. 52.
ఆత్మనిర్వృతికో, పర * మాత్మదేవు
నరయుటకో, పరమాత్మ తా * నగుటకోఱికో
సంతరింపఁగఁదగిన వి * జ్ఞానమునకు
సాధనంబైనదల్ల యా * క్షరముకాదె? 56.

క. సమధిక భోగంబులచే, సమయుం గామమనుటిది మృషావాదంబా
జ్యమునం దోడ్తో ననలం, బమితంబై యొదవుఁ గాక యాఱునె యెందున్. హరి. ఎఱ్ఱాప్రగడ.

ఒకనిఁ బ్రేమించి తగురీతి * నోముటకును
ఒకనిఁగోపించి తగురీతి * నొంచుటకును
వలఁతియైయున్న నరపాల * వరునిచేతి
కలమునకుఁ గల్గుశక్తియ * క్షరమకాదె ? 60.
జగతిఁబుట్టింప, రక్షింప * నమయఁజేయఁ
గర్తయై, భర్తయై, సమా * హర్తయగుచు,
గర్తృకర్మక్రియాశూన్య * గతివెలుంగు
పరమతేజంబు నక్షర * వాచ్యమెకద ! 64.
ప్రకృతి జీవులలోన నీ * శ్వరునివెనుక
నిలువఁబడియున్న మానవ * కులమునెల్ల
నెలముపైమెట్టునెక్కింపఁ * గలుగుటకును
సాధనంబైన దక్షర * జ్ఞానమెకద ! 68.
సృష్టికర్తను నీజగ * త్సృష్టివేళఁ
దత్తదుచిత విజ్ఞానంబు * దనరఁజేయు
నేమహాశక్తి ? యట్టివా * ణీమతల్లి
యక్షరాకృతియే గదా * యరసిచూడ ! 72.

నీలములు, రత్నములు, గుణ * నియతిఁజేసి
ప్రబలియును నలంకార మా * త్రములెగాని
సార్థకమ్ములు, నుతపర * మార్థకములు
నైన యక్షరవర్ణతు * ల్యంబులగునె ? 76.
అక్షరంబీజగద్వ్యవ * హారమునకు
నెన్నియొ పదంబులను సృజి * యించుచుండ
నలపరబ్రహ్మలోకయా * త్రార్థమనుచుఁ
బ్రాణికోక కొన్నియొసఁగుటే * పాటిఘనత. 64.
విశ్వమెల్లను వార్తచే * వేయుచుండు
వార్తవేయును పత్త్రికా * వ్యాప్తివలన
పత్త్రికాస్ఫూర్తి యక్షరా * వాప్తిఁగలుగుఁ
గాన నక్షరమే జగ * త్కల్పకంబు. 84.
అక్షరము వాణికాధార * మగునొ ? వాణి
యక్షరంబునకాధార * మగునొ ? యక్ష
రాకృతియె వాణియొ ? యెఱిఁగి * యానతిండు
పదము లక్షర తత్వవి * జ్ఞానులార ! 88.

చాతకము.

మ.రా.శ్రీ, మంగిపూడి వేంకటశర్మగారిచే విరచితము.

చాతకమ ! నీపురాకృత * పాతకంబు
ఫలమొ ? కాకున్న జాతకఫలమొ ? యకట !
పడదు నీకింతయు సమస్త ప్రాణులకును
జీవనంబైన భూతల జీవనంబు.

కం॥ ఏమయిననేమి ? పండిత
పామరు లెల్లరును నిన్ను * బరమ వ్రతిక
గ్రామణిగా భావింతురు
హా ! మేల్ ! కీడునను మేలి * చ్చెఁ జాతకమా !

గీ॥ అబ్బినది నీకు మిగుల ఘ * నాశ్రయంబు
నెమ్మి మైనీవు దానినే నమ్మినావు
ప్రజకు "నీచాశ్రయం నక * ర్తవ్య" మనుచు
నీతిబోధించురీతినిఁ * జాతకంబ !

గీ॥ గగనమున నెన్నొ మేఘముల్ * గలవుగాని
యన్నియొకరీతి వర్షింప * వడ్డమైన
వారి వాహుల కడకేగి " నోరుఁదెరచి
యలుసు దనముగ దీనోక్తు * లాడఁబోకు !

గీ॥ తఱుచుగా వాననీరును * ద్రాగి చైను
లందఱును జిరంజీవులై * రంచువిందు
మెపుడుదానినె త్రావుదు * వీవు కాన
వర్ధిలుము చిరంజీవివై * వర్షపికమ !

ఆధ్యాత్మిక విద్యయొక్క ప్రాముఖ్యత.

మ. రా. శ్రీ, పులిగెడ్డ సత్యనారాయణ బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.

మనము నలుదిక్కుల పరికించి చూచితిమేని ఈసృష్టివైచిత్ర్యమంతయు కన్నులపండువుగ గాన్పించును. ఒకచెంత సముస్తసుమ ఫలభరితంబగు వృక్షజాతులును, అవ్యక్తమధురస్వరంబులతో మనం బోలలాడించు పక్షిసమూహంబులును, చిన్నెగతులచే దృష్టినాకర్షించు సారంగంబులును, గన్పట్టును. ఒకచో మనభయంబుత్పాదించు వ్యాఘ్రభల్లూకాది క్రూరమృగసంచయంబు గానవగును. ఒకదిశ ఉన్నతశైల శిఖరంబులును, "సకలక్ష్మాపృష్ఠదేశాళిగాంచి వనరాశింజొచ్చు" నదనదీ ప్రవాహంబులును మనంబు నాశ్చర్యభయంబులచే వ్యామోహింపఁజేయుచున్నవి. ఇట్టిస్వభావ వైచిత్ర్యముగల పదార్థసంచయమునుంగనిన మానవునిహృదయం బేకకాలమున ననేకవిరుద్ధభావములచే నల్లకల్లోలము సమునును. వివిధమనోవృత్తులుగల మనుజులు వివిధములుగ దలంచుచుందురు. కవియనవాడు మృదుమధుర పదంబులచే తనభావవృత్తిని దెలియజేయును. శిల్పి తనచాతుర్యమును ప్రతిమాప్రతిష్ఠవలనను, చిత్రకారుడు రంగులచే పటంబు బూరించుటవలనను, గన్పరతురు. తత్త్వశాస్త్రవేత్త దీనికి కారణమెయ్యదియో, యెందుండివచ్చి యెటబోవునో, పరస్పర విరుద్ధముగ గన్పట్టు నీవస్తుజాలమునకుగల సంబంధమెట్టిదియో యనువిచారముతో కొట్టుకొనుచుండును.

ఇట్టి ప్రకృతిపరిశోధనలు ప్రప్రథమమున బాహ్యప్రపంచమును విమర్శించుటలో గన్పట్టును. వేదములబరీక్షించితిమేని ఆర్యులు తాము పంచేంద్రియములచే గనుగొను జ్ఞానమునుగూర్చి యాలోచించినట్లు గోచరించును. షడ్దర్శనములయందును మొదటివియగు న్యాయవైశేషికంబులు ప్రకృతివిమర్శనయందే మునిగియున్నవి. యోగము, ఉత్తరమీమాంసలకాలము నాటికిగాని ప్రపంచేతరవస్తుజాలమునుగూర్చి యాలోచించినట్లు గన్పట్టదు. కాని బాహ్యప్రపంచమును జూచిన తరుగుల్మలతాదులును, జంతుజాలంబును క్రమంబుగ వృద్ధియై తిరుగ నశించుచుండుట మనంబునరదట్టును. అట్టితఱి "జాతస్య హి ధ్రువో మృత్యుః" యనువచనంబు సత్యంబుగ గాన్పించును. అందుచే మరణానంతమున నివియేమగునో యను సంశయముత్పన్నమగును. అనేకశతాబ్దములనుండి యనేకదేశ తత్త్వశాస్త్రవేత్తలు ఈప్రశ్నమునుగూర్చి తలమునకలయియున్నారు. కాలక్రమంబున బుద్ధిమంతుల విచారములలోనుండి నిజము బయలువెడలుచునేయున్నది. మరణము లోకమున్నంతకాలము ఈజ్ఞానము పరిణమించుచునేయుండును. ఈవ్యక్తప్రపంచము అవ్యక్తముగ నెప్పుడైన యున్నదా; ఇది నిత్యమా యను సంశయము అమరణాంతమునుగల్గుచునేయుండును. కనుక బాహ్యప్రపంచజ్ఞానమె చాలదు. మనోవృత్తులగూర్చియు, అంతఃశక్తులగూర్చియు చర్చింపవలసివచ్చెను. ఆత్మ "యంతర్ముఖంబు" కావలసివచ్చెను ఇట్టి చర్చలు మనము ఉపనిషత్తులకాలమునాటికి గనుచున్నాము. ఇట్టిహంశములన్నియు మనము "అధ్యాత్మికవిద్య" యందు గందుము. బాహ్యప్రపంచమునకు వ్యతిరేకమగు విషయములగూర్చి చర్చించునది ఆధ్యాత్మికవిద్యయైయున్నది. "కార్యవర్గంబు కారణసంఘంబు నధికరించి చరించు యాత్మతత్త్వము ఆధ్యాత్మమనంబడు" అని బమ్మెరపోతనామాత్యుడు చెప్పుచున్నాడు. పంచేంద్రియాతిరేకంబగు ప్రపంచమును ఆధ్యాత్మిక జ్ఞాననేత్రంబుచేతనె గనుగొననగును.

ఇట్టిమతవిషయక జ్ఞానము మనదేశమందేగాక అన్నిదేశములయందును గాననగును. ప్రపంచచరిత్రమునంతయు బాగుగపరిశోధించిచూచిన సకలదేశవాసులును యెద్దియోయొకవిధముగ మతవిషయమున బాటువడినట్లు గన్పట్టును. లోకప్రఖ్యాతిగన్న ఆర్య, క్రైస్తవ, బౌద్ధ, మహమ్మదీయ మతంబులేగాక, యింకచిన్నచిన్న జాతివారును తమతమ మతములందాసక్తితో బాటుపడుచుండుట జూడనగును. మతాసక్తినిగూర్చి శ్రీ వివేకానందస్వామి యిట్లు చెప్పుచున్నాడు. "భగవంతునిగూర్చి జ్ఞానమలవర్చు పరిశ్రమకంటె లోకంబున మానవునకు ప్రియతమంబగు వస్తువింకొకటిలేదు. పూర్వంబునగాని వర్తమానంబునగాని ఆత్మవిషయమునందును, భగవంతునిగూర్చియు మానవుల పర్యవసానమునుగూర్చియు బోధించు విద్యలంతకంటె మరియేవిద్యయందును మానవులు తమశక్తిని ధారవోయలేదు. మనము ప్రపంచ వ్యవహారములయందె మునిగియున్నను జీవితమందొకనిమిషమయినను ప్రపంచేతర వ్యాపారముంగూర్చి తలపకమానము. ఇట్టిపరిశ్రమ యనేకయుగములనుండి జరుగుచున్నది. ప్రతిదేశమునందును గాననగును. మానవుడుతనయంతశ్శక్తుల వెలిబుచ్చ ప్రయత్నించును. మనయభివృద్ధి, పరిణామము మొదలగునవి మానవునిపర్యవసానమునుగూర్చియు, భగవంతుని గూర్చియు చేయబడు పరిశోధనములవలన దేటపడును.„ వేరొకచో వారిట్లు నిరాఘాటముగ జెప్పుచు

గీ॥ సాధుజనులకు నాపదల్సంభవిల్లు । కాలమునని ధైర్యంబు ప్రకాశమొందు;
అఱుగరాచిన సమయంబునందుకాదె । వసుధపయి గంధసారంబు పరిమళించు?

న్నారు. "అధ్యాత్మిక జ్ఞానము సమస్త మనోవ్యాపారములలో నుత్తమమయినది. దీనియందు మానావమానంబులగు ఉభయశక్తులుఅంగీభూతమయి యున్నవి. స్వపక్షాభిమానమును, విపక్ష ద్వేషంబును అసూయతయు, దీనివలననె యుత్పన్నమగుచున్నవి. మనశ్శాంతి నొసంగు ముఖ్యధర్మంబులును, విరోధులయం దసహనబుద్ధియు, మతాభిమానము వలననే గలుగుచున్నవి. సూక్ష్మధర్మంబుల నుపదేశించునదియె యుత్తమమతంబు. మతవైషమ్యమువలననె ఘోరరణంబులుదయించి దేశమును రక్తపూరితముగావించెను.మతాభిమానమువలననె అనదలగురోగులకు వలయుచికిత్స గూర్చు వైద్యశాలలును నిరుపేదలకుసౌఖ్యమొసంగు సత్రములును, తక్కుంగల శ్రేయోదాయకములగు పనులు జరిగెను. ఇది అనేక వేలసంవత్సరములనుండి పారంపర్యముగాజరుగుచున్న ధర్మమయియున్నది. దేశమంతయు నిట్టిసంక్షోభములచే శోషించు సమయమున దేశవిప్లవము నణపగలిగి గంభీరస్వరములచే ప్రజల మతములనరికట్టి మనశ్శాంతినొసంగు మహనీయు లుదయించిరి." ఇట్లు సమస్త దేశములవారును తమతమ మతధర్మముల నాచరించుచు నేయున్నారు. మనము సకలమతముల దరచిచూచితిమేని యాధారధర్మము లొక్కటియే యయినట్టు గన్పట్టును. ప్రతి మనుజునికిని స్థూలదృష్టి కగోచరంబగు అధ్యాత్మిక తత్వంబొండు గలదు. అట్టిదృష్టిచేజూచిన సమస్తమతముఖ్య ధర్మము లొక్కటియే యయినట్టు గన్పించును. దీనింబట్టిజూడ ఆధ్యాత్మికతత్వము మానవుని స్వభావ ధర్మమయియున్నదని నిర్ధారణజేయనగును.

మతవిషయకజ్ఞానము ముఖ్యమయినదని జర్మను తత్వశాస్త్రవేత్తయగు కాంటు యీక్రిందివచనముల దెలుపుచున్నాడు. "శాస్త్రజన్య జ్ఞానమును అనుభవజన్యజ్ఞానమును మతవిషయక ప్రశ్నమందు కొద్దిభేదము గలిగియున్నను మొత్తముమీద పరస్పరవైషమ్యములేక యేకార్థమునే సూచించును...అయినను అనుభవైక. వేద్యమగుట చే ప్రాపంచక జ్ఞానముశాస్త్రజన్యజ్ఞానముకంటె బలవత్తరమైనది. కనుక యేతీరున నాలోచించినను అత్మగలదనియు, అదినిత్యపదార్థమనియు, కర్మఫలనియంత్రుడగు ఆదికర్తయొకడు గలడనియు, దలచి ప్రవర్తింప వలెను." హేతువాదప్రముఖుండగు కాంటుమహానుభావుని వచనములు మనప్రస్తుతాంశమున కొంతయు బలవద్భూతంబులు.

ఇక మత మేవిధముగ పరిణమించెనో యెట్టిలాభము లను మానవకోటికి యొసంగెనో కొంచెముసూచించెద. దానినిబట్టిమతముయొక్క యుత్కృష్టత మనముజూడ గలము. లోకమందుజనులు దేశభేదముచేతను, ఆహార విహారభేదములచేతను, శీతోష్ణాది స్వాభావికజన్య విభేదములచేతను, ఆచారభేదములచేతను వేర్వేరుగ విభజింపబడి యున్నారు. ఇట్టివారినందరి నేకీభావముగ జేర్చి యైకమత్యమునిచ్చునది మతంబయియున్నది. అందుకు దృష్టాంతముగ తురుష్కములోనున్నను, పారశీకములోనున్నను హిందూదేశములోనున్నను, మహమ్మదీయులందరు మహమ్మదునామ ముచ్చరింపగనే సంతోషపులకాంకితులగుచు పరస్పరసహకారు లగుదురు. అవిధముగనే పలస్తీనాదేశమందుండు యేసుజన్మభూమిని జూడబోవు యాత్రాపరుల రక్షించుటకుగాను క్రైస్తవలోక మంతయు నెట్లుసంఘటించెనో చరిత్రల జదువువారికెల్లరకు విశదంబె. మరియు మానవులనందరి నేకజాతివారిగ సంఘటించు మహచ్ఛక్తులన్నిటియందును మతమునిరుపమానమై యుత్తమోత్తమంబగు శక్తియయియున్నది. ఒకవస్తువునందు వివిధపరమాణువు లేవిధమున కూర్పబడునో అవిధముననే యేకమతావలంబకులు గూర్పబడుదురు. మతావేశము ఆధారముగనున్నగాని లోకమందుండు గొప్పకార్యములు గానేరవు. లోకోద్ధారకులగు మహనీయులందరు గొప్ప మతప్రవక్తలయియున్నారు. లోకములజయింపగలుగు హానిబలు, అలెగ్జాండరు, నెపోలియను మొదలగు మహనీయులందరును, ప్రజలమనముల జ్ఞానతలంకురింపజేసి నూతనావేశమును పురికొల్పగల్గు మహాశక్తులయందును, జీర్ణమతముల తిరుగ రేకెత్తునట్లుజేయు శంకర, బౌద్ధ, క్రైస్తవ, మహమ్మదుమొదలగు దేశికులయందును మతశక్తిసాధన భూతమయియున్నది. మతమునుండి పర్వతారణ్యములు దాటిలోకముల ప్రజ్వరిల్లజేయు యనంతశక్తి యుద్భవిల్లుచున్నది.

మరియు మతము మనకు గమ్యస్థానమునొక దానినేర్పరచును. అట్టిగమ్యస్థానము జేరుటకువీలగు వివిధమార్గములు జనసామాన్యముచే వాడుకచేయనగు. మతము సర్వజన సమాదరణీయము నాచరణీయమును గనుక సమస్తజనులకు నుపయోగకరంబుగ నుండవగు. గమ్యస్థానము దూరంబుగనుండునని మనము సంశయింప బనిలేదు. ఏమతములో గమ్యస్థానము దూరముగనుండునో అమతంబె సర్వజన సమాచరణీయంబని వివేకానందస్వామి చెప్పుచున్నాడు. కనుక లోకంబున కుపయోగించునట్లు మతసంబంధమగు జ్ఞానమంతయు లోకంబు నావరించియుండవలయును. మానవులు ప్రపంచవ్యాపారములయందు దేనియందు సంచరించుచున్నను తదనుగుణంబులగు ధర్మములు జెప్పునదియె సర్వోత్కృష్టమైన మతంబయియున్నది. మనము ఔపనిషదుల జూచినవారియందు రాజకీయవ్యాపారములయందారితేరి అనుభవజన్య జ్ఞానమెక్కుడుగ గలవారె గన్పట్టుదురు. కొందఱమంది ఉపనిషద్గ్రంథకర్తలు చక్రవర్తులయియున్నారు. అడవులకుబోయి కందమూలఫలాశనులయిన ఋషులకు యుపనిషద్జ్ఞానము తెలియదని చెప్పుచు అనుభవజన్య జ్ఞానమె ముఖ్యమని తెలిజేయు వేదగర్భితయుపాఖ్యానంబొండుగలదు. దీనిని శ్వేతకేతూపాఖ్యానంబందురు. అరుణీపుత్రుండగు శ్వేతకేతు కొండొకనాడు పాంచాలక్షితీంద్రుడగు ప్రవాహనజైవాలివద్దకు వచ్చెను. అంత

అమృతాంజన మన్నినొప్పులకు సిద్ధౌషధము. జనుల యసమానాదరణమె దీనికి దృష్టాంతము వె॥ 0-8-0
జంతువాతహారి:— నులిపురుగులను ఎమిడికలను వెడలగొట్టును.చిన్నపిల్లలకమూల్యమయినది. దీనివెల 0-8-0.

కపూర్వము అతడును తండ్రియు అరణ్యనివాసులు. ప్రవాహనుడు ఆత్మతత్వమునుగూర్చియు, పునర్జన్మమునుగూర్చియు, మరణాంతరస్థితినిగూర్చియు శ్వేతకేతునిప్రశ్నించెను. కాని యవి యతనికేమియు దెలిసినవికావు. అతనితండ్రికిని దెలియవయ్యె. అప్పుడు వారిరువురును రాజువలన నేర్చిరి. కనుకఅధ్యాత్మిక విద్యయం దారితేరుటకు ప్రాపంచిక జ్ఞానమును, వ్యాపారాభిరతి యుండవలెను.

పిమ్మట నేచర్చింపబోవుహాంశము, అధ్యాత్మిక విద్యయొక్కయు నీతిశాస్త్రముయొక్కయు పరస్పర సంబంధమునుగూర్చి యయియున్నది. ఆధ్యాత్మికవిద్య నీతిశాస్త్రమునకు బాహుద యయియున్నది. దైవ భక్తులందరును వినమ్రులును, నీతిశాస్త్రపారీణులును యయినట్టు మనకువారిచరిత్రల జదివినగోచరించు. మతప్రవక్తలందరు తమమతావలంబకులకు నీతిమార్గముల నుపదేశించియేయున్నారు. ఉపనిషత్తులయందు సత్యంవద, ధర్మంచరేత్యాది వాక్యంబులు ప్రమాణంబులు. పురాణేతిహాసంబులు నీతిబాహుళ్యంబులు. బైబిలునుజూచిన నందెల్లెడ నీతివాక్యంబులె గన్పట్టును. యేసు తన శిష్యులకాసించిన దశవిధనీతులె దీనికి దృష్టాంతంబులు. భక్తులనీతిమార్గంబును సూచించుటకు ప్రహ్లాదుని గుణగణంబులు వినుతించు ఈ క్రిందిపద్యములజూడుడు.

సీ॥ తనయందునిఖిల భూతములందు నొకభంగి
సమహితత్వంబున జరగువాడు।
పెద్దలపొడగన్న భృత్యునికైవడి
జేరి నమస్కృతుల్ చేయువాడు।
కన్నుదోయికి నన్యకాంత లడ్డంబయిన
మాతృభావముచేసి మరలువాడు।
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను
దీనులగావ జింతించువాడు।

గీ॥ సఖులయెడ సోదరస్థితి జరపువాడు
దైవతములంచు గురువుల దలచువాడు।
లీలలందును బొంకులులేనివాడు
లలిత మర్యాదుడయిన ప్రహ్లాదుడధిప॥

* * *

సద్గుణంబులెల్ల సంఘంబులైవచ్చి
యసురరాజు తనయునందునిల్చి
పాసిచనవు.....................॥

మతోద్ధారకులయందును, దైవభక్తులయందును, నిట్టియుత్సాహ జనకంబులగు పాత్రంబు అనేకంబులుగలవు. మతచర్చవలన హృదయంబు తేటవడును. బుద్ధిసాధుమార్గంబునజేరును. అందుచేత నేగదాప్రస్తుతరాజకీ యోద్యోగులు కొందరువిద్యార్థులకు మతవిషయకజ్ఞానము నొసజల్లప్రయత్నించుచున్నారు.

అధ్యాత్మిక నీతిశాస్త్రముల పరస్పరసంబంధమునుగూర్చి పెక్కుఅభిప్రాయ భేదంబులు గలవు. ఈభేదము చిరకాలమునుండి చూడనగును. భాగవతముననిట్లు చెప్పబడియున్నది. "తత్త్వజిజ్ఞాసయనునది ధర్మజిజ్ఞాసయగుటచే గొందరుధర్మంబే తత్త్వంబని పల్కుదురు." ఇట్లు ధర్మతత్వంబుల నైకదృష్టితో జూచువారి యందగ్రగణ్యుడై నవీనుడగు శాస్త్రజ్ఞుడు జర్మను శాస్త్రవేత్తయగు కొంటు. సత్పదార్థము నీతికి యాలవాలము, తన్నిమిత్తమున సాధుజనులకు విజయంబగు. భగవంతుడను వాడొకడు లేకపోయినను మనమొకనినిసృజియింపవలెను. ధర్మముతోడ నైక్యభావమువహించుటచేత నె తత్వమునిజమగుచున్నది అనికొంటుమతము. కాని యీసిద్ధాంతమును బమ్మెరపోతనయు, వివేకానందయు, మ్యాతూ్యు ఆర్నాల్డును ఒప్పుకొనలేదు. మాత్యుఆర్నాల్డు యిట్లుచెప్పుచున్నాడు. నీతిశాస్త్రముల ముఖ్యోద్దేశము మనంబులనాకర్షించి, విషయోపభోగంబులనుండితప్పించి, వన్మార్గంబుననిడి మానవులకుసుఖంబు గూర్చుటయయియున్నది. తన్నిమిత్తముకొన్నిమార్గములును సద్వాక్యంబులును చెప్పబడియున్నవి. మనుజు డుత్సాహముగనున్నను, నిరుత్సాహముగనున్నను ఆమార్గముల నవలంబించినయెడల గమ్యస్థానమును జేరుదురు. మతముయొక్క ముఖ్యోపయోగ మేమనిన నీతికి యుత్సాహజ్వాలను గూర్చుటయయియున్నది. అందుచే కఠినతరమగు నీతిమార్గమునబోవుట సాధులకు చేదోడును, పామరజనులకు మార్గదర్శియునగుచున్నది. ఇట్లుమతంబు నీతికి యుత్సాహదీపంబుగూర్చి కఠినత్వమునుతిమిరమును బారదోలును. గ్రీకునీతిశాస్త్రవేత్తయగు ఎపిక్టిటసును క్రీస్తును సరిపోల్చిచూచిన నీతారతమ్యమగపడును. యేసే గదావగము ప్రపంచమును జయింపగల్గెను. ఆవిధముననె మనదేశమునందును ఉపనిషత్తులజ్ఞానమును పౌరాణికమతంబును విచారించినతేటపడును. ఉపనిషత్తులు కొందరిచేతనె పఠింపబడుచున్నవి. పౌరాణిక కథలు దేశమంతయు నల్లుకొనియున్నవి.

మతమువలన యిహలోక లాభమేమయిన కలదాయని కొందరడుగవచ్చును. శాస్త్రముయొక్క విలువ యుపయోగముచేతనే దెలిసికొనబడదు. ఉపయోగమువలన శాస్త్రములుగణుతింపబడిన నేటిప్రపంచమింత నాగరికతయందుండదు. ఉపయోగముకొరకే విద్యుచ్ఛక్తిమొదలగు స్వభావజన్య శక్తులను ప్రకృతిశాస్త్రవేత్తలు గనుగొనలేదు. శాస్త్రము అభివృద్ధిజెందిన తరువాత యుపయోగము తనంతతాను బయలువెడలును. ఆవిధముననె ఆధ్యాత్మిక విద్యయు యుపయోగముచే గణుతింపగూడదు. ఉపయోగమనెడి పునాది మిక్కిలి బలహీనమైనది. అయినను యుపయోగమును బట్టిచూచిన

తే. అంగములు కూర్మమెట్లు ప్రత్యాహరించు, నట్లు కామముదనయంద యడచజాలు
ధన్యుచిత్తుడానంద తత్వంబు నొందు, నితరులెల్లగాలగ్రస్తు లింత నిజము. హరి, ఎఱ్ఱాప్రగడ.

మతము ముఖ్యతమంబని మనకు తెలియును. సకలజనులు ప్రయత్నించు నది సౌఖ్యానందములే గనుక, ఆనందములలో శ్రేష్ఠమగు బ్రహ్మానం దము మతమునుండియే బయలువెడలుచున్నది.

ఇంకొకవిధమున నాలోచించిన మతప్రశంసమిక్కిలి యావ శ్యకమయినట్టు గోచరించును. మనము దేశదేశముల పూర్వచరిత్రల జదివిచూచిన ప్రతిచోటను న్యాయశాస్త్రములు, సంఘనిర్మాణములు రాజకీయశాస్త్రములు నిరాఘాటముగ మతముచే నల్లుకొని పోయి నట్లు గన్పట్టును. రోముదేశపు ప్రసిద్ధ ద్వాదశస్మృతులును, మహ మ్మదీయన్యాయ సిద్ధాంతములును, హిందూధర్మశాస్త్రములును, ఆంగ్లో సాక్సనుచట్టములును బరికించినచో మనకీసంగతి తేటపడగలదు. కనుక ప్రాచీన ధర్మశాస్త్రములుగాని, సంఘ నిర్మాణములుగాని హృద్గతము చేసికొందమన్న మతజ్ఞానమలవరచు కొనుట యావ శ్యకము.

ఇంతవరకు మతము మానవమనంబుల గలంచు మహాచ్ఛక్తి యనియు, ఆచరణీయంబగు గమ్యస్థానము నేర్పరచుననియు, నీతినిప్ర జ్వరిల్లజేయుననియు, ఉపయోగకరమనియు, సకల సంఘ నిర్మా ణములకధి భూతమనియు దెలిపియుంటిని. ఇన్నిటికంటెను రమ్య తరంబగు ముఖ్యోపయోగంబు మతంబున గలదని నాకు దోచుచు న్నది. మనుజుడు తన జీవితమెట్లు గడపినను అవసాన దశయందు అవ్యక్తమగు కొండొక పదార్థముకొరకు పరితపించుచు శాంతిని గో రుచుండును. అట్టి మనశ్శాంతి ఆధ్యాత్మిక విద్యనుండియె వెలువడు చున్నది. 'ఆవేళ యమదూతలు...' అను నరసింహశతకపు బద్య మును మన దేశమువారందరు నిత్యము బఠించుచున్నదియేగదా. భగ వంతుడు ప్రేమస్వరూపుడు గనుక సకలలోక సముజ్జీవనంబగు ప్రే మ మతంబుననుండియె యుత్పన్నమగుచున్నది. ఆధ్యాత్మికజ్ఞానము మన హృదయ పుటంబులనుండి వెలువడుగాని మేధస్సునుండిగాదు. అది సంచలింపజేయు మనోవ్యాపారముల వలననె యుత్పన్నమగు చున్నది. రామకృష్ణాది నామములు ఆర్యులను, మహమ్మదు అల్లా నామములు మహమ్మదీయులను, యేసు మేరీ నామములు క్రైస్తవు లను నెట్లు చిరకాలమునుండి సంతోష పూరితులం జేయుచున్నవో యోచింపుడు. మరియు సకల ఆశలు దిగనాడియుండు మానవునకు ఆధ్యాత్మికవిద్య గ్రీష్మంబునబడు వర్షధారలవలె యమృతతుల్యంబ గు. ధైర్యంబు విడనాడిన కరీంద్రుని మొరలాలకింపుడు.

శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవేతప్ప నితఃపరంబెరుగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా ॥

ఉభయ సేనామధ్యంబున విషాదచిత్తుండగు అర్జున హృదయ సంతాపము నధ్యాత్మికవిద్యయేగదా శాంతింపజేసెను.

ప్రస్తుతము పాఠశాలలందు విద్యార్థులకు మతవిద్య గఱపక పోవుటచే గల్గు నిక్కట్లు యెల్లరకును అనుభవైక వేద్యమె. తన్ని వారణార్థము దేశమందంతటను యత్నములు జరుగుచున్నట్లు మనకు వార్తాపత్రికల మూలమున దెలియవచ్చుచున్నది. కాని బాలురకెట్టి విద్య యర్హమగునో యనుసంగతి వివాదాంశమయి యున్నది. ఆ ధ్యాత్మికవిద్య బోధించుటనుగూర్చి వ్యాస విస్తరభీతి యగుటచే నే విశేషముగ జెప్ప దలచుకొనలేదు. అంతియగాక ప్రస్తుత వ్యాసం బునకది యనుపయోగంబు. కాని యొక్కసంగతి మనము మనం బున నుంచుకొనవలెను. తత్త్వవేత్తలచే చర్చింపనగు గుహ్యతమంబ గు మతరహస్యములను బాలుర నవనీత హృదయంబుల నాటుట హా నికరమైయున్నది. అట్లుచేయుటవలన కలకాలము వారికిమతము నం దసహ్యము గల్గును. దీనికి 'మెకాలే' యను ఆంగ్లేయ పక్తియొ క్క జీవితమె దృష్టాంతము. మెకాలే తండ్రివలె మనదేశమునందును తలిదండ్రు లెందరో తమ బాలురను చిన్నతనమునందె మతరహస్య ములనేర్వ నిర్బంధించి, వారిని శాశ్వత మత విముఖులజేతురు. అట్లు గాక ప్రాచీనమత ముఖ్య ధర్మంబులును, సాంప్రదాయములును బా లురకు నేర్పి వారికి మతవిద్యయందు నుత్సాహమును, ఆసక్తియు గూర్పవలెను. మతవిద్యయం దుత్సాహమున్న ప్రాపంచిక మతంబు లనెల్ల బఠించి వానియందు తమ భావవృత్తి కనుగుణంబుగ నొక దాని నెంచుకొనగలరు. మన పాఠశాలలును సర్వకలాశాలలును ప్ర స్తుత మనదేశస్థితియం దింతకుదక్క మరేమియు జేయలేవని దోచు చున్నది.

సనాతనమునుండియు మన భరతఖండము ఆధ్యాత్మికజ్ఞానము నందు విశేష గౌరవము నందియున్నది. పాశ్చాత్యులచేగూడ పొగ డ్తగనిన బుద్ధ, శంకరాది మత సంస్కర్తలు మనదేశమునం దుద్భవిం చిరి. కాలక్రమంబున మనదేశమునకును మహమ్మదీయ, జొరాస్ట్రి యను, క్రైస్తవ మతంబులు వచ్చినవి. లోకప్రఖ్యాతిగనిన సకల మతంబులకును హిందూదేశము రంగస్థలమయియున్నది. పశ్చిమఖండ జ్ఞానము భరతవర్షము నల్లుకొనినతరువాత దేశజ్ఞానమంతయు నూతనో జ్జీవనము నందుచున్నది. పదునేనవ శతాబ్దమున ఐరోపాఖండమున జ్ఞానోదయమయినట్లు ప్రస్తుత కాలంబున మనదేశంబున సకలవిధముల జ్ఞానము పునరుజ్జీవన మందుచున్నది. ఈనూతన పరిణామతరంగము ఆధ్యాత్మికవిద్య నంటకపోలేదు. "అనేక శతాబ్దముల వారసులము" అని ఆంగ్లేయకవియగు టెనిసను జెప్పినట్లు, మనము అనేక దేశములయొ క్కయు శతాబ్దములయొక్కయు వారసులమయియున్నాము. సక లదేశ జ్ఞానమును, సకలమత జ్ఞానమును మనకు దొరువబడుటచే, మన ము మన పూర్వులకంటె మంచిస్థితియందున్నాము. సకల మతంబుల విమర్శనాబుద్ధిచే గ్రహించి, తత్సంసర్గకారణంబుగ ఆర్యమతమున నుండు గుణగణంబుల గ్రహించి, ధీజడిమబోద్రోచి, దేశమునుపూర్వపు గౌరవస్థితిలోనికి దెచ్చుటకు భారతవర్షీయులందరు బాటుపడుదురని ప్రార్థించుచున్నాను.

ఎవరెక్కువ; స్త్రీలా? పురుషులా?

శ్రీమతి, మాడభూషి చూడమ్మగారిచే వ్రాయఁబడినది.

శ్లో॥ శ్రియై సమస్తచిదచిద్వి । ధానవ్యసనహారిణే ।
అంగీకారిభిరాలోకై! స్సార్థయన్త్యైకృతోఞ్జలిః॥

మాయావృతుడగు బ్రహ్మవిచిత్ర ప్రపంచమును సృజించుటచేతను, తత్ప్రపంచమును సమానప్రేమతో విష్ణువు పరిపాలించుటచేతను, మోహాంధకారులగు పాపుల సంహరింతుననియు తన్నుపొగడినవారికి శంభువు శరీర మెరుగని యిష్టసంపదలిచ్చుటచేతను, ఒకరికంటె నొకరు ఘనులని తగవులాడునెట్లో సరస్వత్యాదిసతులు వాగ్దేవతను నేననియును సంపత్స్వరూపురాలను నేననియు, సౌభాగ్యమునిచ్చుదానను నేనేయనియు, మరియునెట్లో ఈ పైనుదహరించిన "స్త్రీలా? పురుషులా? ఎవరెక్కువ;" యనుప్రశ్నము అట్లేయుండును. బ్రహ్మవిష్ణుమహేశ్వరుల వలన క్రమముగా సృష్టిస్థితిలయాదులును వాగీశ్వరీకమలలు దేహులకు జ్ఞానాద్యభివృద్ధులు పెంపొందించుటకును యెట్లుసమానులో గృహాదివిషయములకు స్త్రీ పురుషులట్లేసమానులు. ఈసమానగౌరవములు ఆర్యులనాటనుండియు స్త్రీలకు గల్గియున్నవి.

భగవంతుండగు నారాయణుడు చేతనాచేతనంబగు సృష్టిని సృజించి దానిని శ్రీ లక్ష్మితనకటాక్షంబులచే నంగీకరించినయడ సార్థకమగునని పైశ్లోకమందుచెప్పినటుల గాన్పించుచున్నది. స్త్రీపుంస్త్వములు ఉత్పత్తి స్థితులకే విభజనగా సృజింపబడెనేగాని పురుషునికంటె విద్యాభివృద్ధులలో తక్కువగానుండి నీచత్వ మనుభవించుమనిగాదు. ఇందుకు తార్కాణముగా పూర్వస్త్రీల ఔన్నత్యమిక్రింద వివరించియున్నాను. మనహిందూదేశమునందు పూర్వము నుండియు నేటివరకు ననగా కాలమునను సరించి స్త్రీ పురుషులు వేదాదివిద్యలు జదువుటయందును రచించుటయందును మనఃప్రౌఢిమగలవారై సుగుణముల కాటపట్టయి నాగరికతకు నెలవైయున్నటుల ఋగ్వేదమువలనను పురాణాదులవలనను, ప్రస్తుత తెలుఁగు శబ్దములవలనను దెలిసికొనుచున్నారము. మొదట యాదిమార్యులచే నేర్పరుపఁబడిన వేదోదితవర్ణములునాలుగు. ఇప్పుడవి తారుమారై జనసంఖ్యనువలె వర్ణసంఖ్యకూడా లెక్కింప నశక్యమై యుండెను. మొదట యార్యులు హిమాలయము దాటి కనుమలదారిని స్త్రీబాలురతో నదీతీరముల నివశించియున్నటులను దృగ్గోచరమగు అగ్ని, ఇంద్రుఁడు, సూర్యుడు మున్నగు వారినే కుటుంబసహితముగా స్తోత్రముచేయుచున్నటులనుఁ గాన్పించుచున్నది. పిదప కొంతకాలమునకు వాయువు మరుద్దేవతులు మొదలగువారును దైవములనియేస్తుతించిరి. భగవద్భక్తివిషయములో మహమ్మదీయులవలెగాక మనవారు నాలయములకుపోవుటయు తాము దేనినినమ్మి యాచరించుచుండెడివారో యది తమకుటుంబమువారికి సరిగానేర్పుచుండువారు. నేటికాలమున కించుకతగ్గినను, దేవాలయములు తీర్థములుచూచుటకు పిల్లలేడ్చుచున్నను పురుషుడుగూడ యుండిగాని లేకున్నగాని స్త్రీలుపోయిచూచు యాచారము, సమానగౌరవము మనము చూచుచున్నారము. ఇంటగల వ్రతములుగాని నోములుగాని చేయుటలో ధనవ్యయమునకును పురుషునియడుగవలసిన యావశ్యములేని స్వాతంత్ర్యము మనము గలిగియున్నారము. వేదకాలపుటార్యులు జన్నములుచేయుచు స్త్రీలతో వేదమంత్రములు పఠింపుచు దేవతల నాహూయముచేయుచు హవిస్సుల నిచ్చుచున్నటుల వినుటయు చూచుటయు గల్గుచున్నది. మనలో వివాహాది వైదికకార్యములు చేయవలసివచ్చినచో స్త్రీపురుషులు

గీ. సుదతియేటికి నంతర్విశుద్ధిలేని । బాహ్యసంశుద్ధి బహుతీర్థపరిచయమున ।
వేయిగడవల జలముల వెలిఁగడిగిన । గలుగునేశుద్ధి వారుణీకలశమునకు ॥ శ్రీనాథ. కాశీ.

సమానస్వాతంత్ర్యముతో జరిగించుట మనము చూచుచుంటిమిగదా ? స్త్రీలేక పురుషుడు దేవకార్యములేవియు చేయగూడదనట్లు మనపెద్దలవలన వినుచుంటిమి. ఇందుకు కారణముగా భార్యలేనివారుగాని భార్యగ్రామాంతర గృహాంతరములకేగినపుడుగాని మనుజుడు భార్యఅవికను గొంటనుంచుకొని మరీ చేయవలెనట. వైదికకర్మయగు ఆ ర్ధీకములకుగూడ భార్యలేనివానిని భోజనమునకు పిలువరు. ఇందువలనే వృద్ధులుగూడ అసంఖ్యవివాహములు చేసి కొను యాచారము ప్రబలెను.

ఇట్లు గృహాధికారమునందును దేవస్థానములకేగు స్వాతంత్ర్యములేగాక వేదోపనిషత్తులు అధ్యయనాధ్యాపనలు జరిగించుటకును సభలలోఁజర్చించుటకును సమానగౌరవమిచ్చి కాపాడిరి. అందువిశ్వవార సూర్యలీలావతి మున్నగువారు ప్రసిద్ధిగలవారు. మరియు వేదాంత విద్యనభ్యసించి పురుషులతో సమానముగా పిలువబడి వాదోపవాదములు జరిగినటుల యీక్రింది సంవాదమువలన తెలియగలదు. యాజ్ఞవల్క్య మహామునికిని గార్గికిని సంభాషణము.

గార్గి:— పూజ్యులగు నోబ్రాహ్మణులారా! మీరు అంగీకరించితిరేని నేను యీయాజ్ఞవల్క్యుని రెండుప్రశ్నలనుఅడిగెదను. ఆప్రశ్నలనుఁగూర్చి యాజ్ఞవల్క్యుఁడుత్తరముచెప్పినయెడల మీలోనెవరును బ్రహ్మసంబంధమును గూర్చి యాజ్ఞవల్క్యుని జయించువారులేరని పలికెను.

బ్రా:— ఓగార్గీ అట్లెయడుగుమా.

గార్గి:— యాజ్ఞవల్క్యుఁడా ? శూరవంశపురాజు శత్రుసంహారమునకు మంచిబాణములతో వ్యథపెట్టుటకెట్లు సమీపించునో అట్లే నేను రెండుశ్రేష్ఠములైన ప్రశ్నలతో సమీపించియున్నాను. నీవు బ్రహ్మవేత్తవైతివేని ఈప్రశ్నలకు సమాధానము జెప్పుమా ?

యా:— ఓగార్గీ ! అటులనే ప్రశ్నవేయుము.

గా:— బ్రహ్మాండముకంటె ఉపరిభాగమునందును క్రిందిభాగమునందును మధ్యమునందును, భూత, వర్తమాన భవిష్యత్తులునగు ద్వైతమయిన యీసమస్తములును దేనియందు ఏకీభవించియున్నదని ఆగమన్యాయమువలనఁజెప్పుదురో అట్టిసమస్తమును దేనియందు వస్త్రముయొక్క పడుగుపేకలువలెనే ఏకముగా కల్పింపబడియున్నది ?

యా:— ఓగార్గీ ! బ్రహ్మాండముకంటె ఉపరిభాగమునందును క్రిందిభాగమునందును, మధ్యమునందును భూత వర్తమాన భవిష్యత్తులునగు వ్యాకృతమునైన సూత్రాత్మకమగు జగత్తంతయు దేనియందు ఏకముగాఁ గల్పింపబడినదనిచెప్పుదురో అట్టిసూత్రమునందవ్యాకృతాకాశమునందు ఉత్పత్తిస్థితిలయకాలములయందు వస్త్రముయొక్క పడుగుపేకలవలెనే ఏకముగాఁ గల్పింపఁబడియున్నది.

గా:— నీవు నేనడిగినప్రశ్నను విశేషించిచెప్పితివి. కనుక నీకొరకు నమస్కరించుచున్నాను. ఇంకొకప్రశ్నచేయుటకు నన్ను ధైర్యముకలదానినిగాజేయుము, అని గార్గి పలికెను. వీరిసంవాదముబృహదారణ్యకోపనిషత్తు పంచమాధ్యాయముయొక్క ఆరవ యెనిమిదవ బ్రాహ్మణములలో నున్నది. ఈపైసాజన్యసంభాషణమునకునెంతయు నుప్పొంగి యీగార్గి చరిత్రము వ్రాయుచు అబలా సచ్చరిత్ర రత్నమాలగ్రంథకర్త్రిణియగు అచ్చమాంబగారిట్లువ్రాసిరి:- నే వ్రాయుటకంటె నిదివరకు వ్రాసినయామె మనోభీష్టము నేనిచ్చట జదువరులకు తెలిపిన బాగుండునని వ్రాయుచున్నాను.

"బ్రహ్మవిదులగు బ్రాహ్మణులందరు తాము వాదించి యోడినపిమ్మట నొకస్త్రీ వాదించుట కనుజ్ఞవేడగా నందువలన తమగౌరవము తగ్గునని తలంపక స్త్రీయని యామెను హీనముగానెంచక గౌరవించి యనుజ్ఞనిచ్చుటఁ జూచువారికెల్లరకును గార్గి తన సమకాలీనులలో నెంతగౌరవింపబడుచున్నది తెలియకమానదు. ఆమె గొప్ప బ్రహ్మవిదులతో సమానముగాఁ పిలువబడి జనకునిచే మన్ననలు వడసెనుగాన నప్పటివారు స్త్రీపురుషులలో నెవ్వరైనను

అమృతాంజనము డిపో:—వారిఅమృతాంజనమును ఆంధ్రదేశములో వాడనివారులేరు. గొప్పడాక్టరులు, వైద్యశాలలవారు మామందులను వాడుచున్నారు. వెల0-8-0. వలయువారు:— అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి

విద్యాగుణసంపదలఁ గలవారలుండినచో వారందరిని సమముగా సన్మానించుచుండిరి. కాని స్త్రీలు విద్యాగుణసంపదలచే బురుషులకంటె నధికులైనను స్త్రీజన్మమెత్తిన దోషమువలననే యిప్పటిస్త్రీలవలె నసమానపాత్రలు కాకుండిరి. ఆకాలపు పురుషులకు స్త్రీలు తమతోడ సమానులనియును దమను వారు మన్నించునటులఁ దమరును వారిని సన్మానించుటఁ దమకర్తవ్యమనియును దలచుచుండువారు. పూర్వకాలమునందు యిప్పటివలెగాక స్త్రీపురుషులు సమానగౌరవ స్వాతంత్ర్యములతో నుండిరని తెలియుచున్నదిగదా ? దృగ్గోచరమగు సృష్టిలోఁగూడ ప్రతిజడపదార్థము సమానోపయోగముగను సమాన సామర్థ్యముగను పనిచేయుచున్నటుల మనము చూచుచున్నాము.

మనము నిత్యమువాడుచున్న ఘనపదార్థమగు కత్తెర రెండువైపులఁగూడ సమానమైన పదునుగలదయి యెంత బలమైన గట్టిగుడ్డనైనను తెగగొట్టుచున్నది. అదిరెండిటియొక్క పదునుచేతనే అట్లుపయోగించునుగాని వకటి తుప్పుపట్టినను వకటిలేకున్నను కత్తెరగునా ? అదియున్న లాభముండునా ? మనము ప్రతిదినముయొక్క బండిగూడనిట్టిదే? ఎద్దులుతోలుమనిషిగూడ నున్నను దానిని సమానముగా భారమువహించిన చక్రములు రెండులేకయున్న అదినడచునా? దానికికట్టెడుఎద్లును సమానబలము తెలివిగలిగియుండవలెను. అట్టె యీసంసారశకటము నీడ్చుటకును లేవనెత్తుటకును స్త్రీపురుషులు సమానాధికారులు గానిచో నొకవైపు బక్కఁది మరియొకవైపు బలముగల యెడ్లనుపూని బండిని నడపించి నటులుండును. ఈ సంసారమున్రతానుకు కష్టించి ధనము తెచ్చుటకు పురుషుడొకమానముగను గృహకృత్యపుపనులు నెరవేర్చుటకు స్త్రీపదార్థములుగను సమానబరువు చూపుచుందురు. స్త్రీ యిట్టినిర్వాహకురాలు యెట్లగును, అనుప్రశ్నకు విద్యాసాగరులు స్త్రీగాని పురుషులుగాని వివేకసంపదనందినయమార్గవర్తనులగుటకు విద్యముఖ్యావశ్యకమని యొకసమయమున నుడివియున్నారు. గనుక ఈవిశ్వప్రపంచరాజమార్గమున సంసారశకటమును నడపుటకు స్త్రీపురుషులు విద్యవలన వినయత్వాది సద్గుణములు సమానముగాపొంది సమానభారముతో నున్నవారని యొప్పుకొనవలయునుగాని పురుషుడెక్కువ స్త్రీయెక్కువయని చెప్పుట కెంతమాత్రము వీలులేదు. ఇది నిర్వివాదాంశముగా చదువరులు గ్రహింతురుగాక. ఇందలితప్పులను బాలునిపల్కులవలెనేతలచి యొప్పులనేగ్రహించుటకు నాచదువరుల వినయపూర్వకముగా వేడుచున్న దానను.

చమత్కార చంద్రిక.

మ॥ రా॥ శ్రీ, మంగిపూడి వేంకటశర్మగారి విరచితము.

ఆ. వె. కుతికనలుపుగాని * శితిగంఠుఁడాగాఁడు
పాముగాదు నెమలి * పక్షిగాదు
గంతులిడుచు నడుమఁ * గాని కప్పయుఁగాదు
దీనిభావమేమి? * తెలుపరయ్య ! 1.

గీ॥ వెలయు వర్ణత్రయంబున * వృక్షమొకటి
మొదటి వర్ణద్వయంబునఁ * బొదలు గజము
అమరు జంబీర మంత్య ద్వ * యంబు వలన
వృక్షమేదియొ ? తెల్పుఁడీ ! * విబుధులార.! 2.

ఆ॥ వె॥ కనులు మూయఁడెపుడుఁ * గ్రతుభుజుండునుగాఁడు
వాలముండుఁగాని * పాముగాదు
తీర్థ సేవ సేయు * దేవభక్తుఁడుఁగాఁడు
దీనిభావమేమి ? * తెలుపరయ్య ! 3.

తే॥ గీ॥ పక్షివర్యుండు పరగుఁ బం * చాక్షరముల
వానితలఁదీయ క్షుద్రదే * వతజనించు
వానితలఁదీయఁ దక్కఁడ * జానుమీరు
దాని ప్రథమాక్షరముఁదీయ * దనరునృపతి. 4.

ఉత్తరములు:— 1. ఊరపిచ్చుక. 2. దానిమ్మ. 3. చేప. 4. కపోతరాజు.

గీ. అతిథిగడునల్పుఁడైనను నధికుఁడైన । నింటికే తేరఁ బ్రియమందు నెవ్వఁడేని।
వానిగౌరవమదిగౌరవంబుగాని । కాదుగౌరవ మాకార గౌరవంబు ॥ శ్రీనాథ. కాశీ.

మనకుఁగావలసినదేది? పరార్థపరత్వము.

శ్రీమతి బాలాంత్రపు - శేషమ్మగారిచే వ్రాయఁబడినది.

అద్వితీయ ప్రపంచములోని మానవులు ముఖ్యముగా నేర్చుకొనవలసిన ధర్మము పరార్థపరత్వము. అనగాపరులప్రయోజనమం దాసక్తిగలిగియుండుట. దయాపరుండగు యీశ్వరుఁడు మనలసృజించి సమస్తపదార్థములను మనకొరకే పరిపూర్ణదయానముద్రుఁడై యొసగుచున్నాఁడు.

ఆయనచేసృజింపఁబడిన యీసృష్టియందలి అసంఖ్యజీవరాసులయందు దయగల్గినడచుకొనుటయే ఆమహాస్త్రీయునియెడల కృతజ్ఞులమైయుండుట. ఇందులకు మనమెట్లునడచిన కృతజ్ఞతగలుగగలదు! పిపీలికాదుల జంపకుండుట, పక్షిమున్నగు మృగములువశైరాలకాహారమిచ్చి సంతసించుట ముఖ్యము. అందు మనుష్యులయందు మిత్రలక్షణ సోదరప్రేమగల్గియుండుట యావశ్యకము. ఈప్రకారము నడచుకొనుటకు మనకేసాధనము కావలెను? పరార్థపరత్వము.

నేనిప్పుడు పరార్థకురాండ్రగు స్త్రీలనుగూర్చి కొంచెముగా వ్రాసెదను. ప్రస్తుతము హిందూకుటుంబయుజమానురాండ్రగు స్త్రీలు పరార్థపరత్వము పలువిధములుగా జూపిరి.

స్త్రీరత్నమగు శ్రీమతి బండారుఅచ్చమాంబగారు రత్నమాలనొసంగి జగత్ప్రసిద్ధులై గ్రంథరూపమున పరార్థపరులైరి. తచ్చరిత్రలోని రాణిభవాని మహారాణియయ్యు తనజీవితమంతయు పరోపకారమునందేగడపి ప్రజాసౌఖ్యమే తనసౌఖ్యమునితలచి శరీరమును ప్రజలకొరకు ధారపోసిరి. నేటివరకామెచే నిర్మింపఁబడిన సత్రములు పలుసౌఖ్యములనిచ్చుచు కాశీయందున్నవి.

ఇటులనే అహల్యాబాయియు తనభర్తగతించిన వెనుకఅనేకచిక్కులకులోనయ్యు ప్రజలనతిప్రేమతోకాపాడుచు శత్రువులనయితము మధురనీతివాక్యములచేత వశులగావించి ప్రజలగాపాడెను. పలుధర్మకార్యములుచేసి చివరకు బ్రాహ్మణపిల్లవానికి రాజ్యమిచ్చి స్వప్రయోజనశూన్యత్వమును గనుపరచిరి.

ఆనంగీబాయి జోషియనుమహారాష్ట్రాంగన తనజీవితమును జాతిస్త్రీలనిమిత్తముపయోగింపనెంచి అమెరికాయందు డాక్టరుపరీక్షనిచ్చివచ్చి కీర్తికాయమును పొందెను. 20 సంవత్సరముల వయస్సున పాతాళలోకమగు నమెరికాకు నొంటరిగాబోయిహిందూస్త్రీలలో వైద్యురాండ్రులేని లోటుతీర్పనెంచి కేవలము పరోపకారమే తనజన్మమునకు ఫలమని యెదనెంచి కులస్త్రీలకు మార్గదర్శినియయ్యెను. ఇట్టిమన హిందూస్త్రీలు అనేకులు పాటుపడి గతించిన వారనేకమందిగలరు. చరిత్రలయందును పురాణాదులయందును వర్ణింపబడిన నాయికారత్నములుగాక నాచిన్నతనమునాటికి ప్రసిద్ధురాలై అన్నప్రదాతయనిగొనియాడఁబడి కీర్తిశేషురాలైన డొక్కాసీతమ్మగారుస్వార్థత్యాగులనిచెప్పుట కెంతమాత్రమును సందియములేదు. అర్ధరాత్రియందతిథివచ్చినను విసువులేక భుజింపపెట్టునని పురుషపుంగవులు సహితము గొనియాడుచుండెడువారు. ఇట్టికీర్తి యీయమెకెట్లుగల్గినది? తనస్వప్రయోజనమునువిడిచి పరార్థపరురాలై యితరులమేలుకొఱకు తనజీవితమునుధారవోసినందున యని చెప్పవలెను. ప్రస్తుతమున సరస్వతిపత్రికనుపోషించునట్టియు, ఆంధ్రభాషామతల్లిని గాపాడునట్టియు విద్యార్థులకు అన్నాదికములిచ్చి విద్యాదానముచే

అమృతాంజనము:- వీటినిగొనని వర్తకుడెక్కడనులేడుగాని, పంచభాష గుర్తుగల అమృతాంజనమునే గొనుడు.
పుటలుగల వివరమునుదెలుపు పుస్తకముచితముగ గోరువారికి బంపుదుము. వెల 0-8-0.

యు పోలవరం జమీందారుగారి తల్లిగారగు కామాయ మ్మగారు మహాసంపన్నురాలైయుండియు, డంబము మున్నగునవిలేక అనేకబీదకుటుంబముల పోషించియు, బీదలకు వివాహాదులుచేసియు, విద్యార్థుల కన్నసత్రిములువేయించియు ఖ్యాతిగాంచిరి. దీనబంధురాలగు నామెయొక్క సద్గుణరాజమగు పరార్థపరత్వమామెతో నంతరింపక ఆమెచాయయనదగుకోడలు బంగారమ్మగారి యందును గానుపించెను. ఈమెజీవితములో చేసికొనిన ధర్మములుగాక జీవితాంతమందు తండ్రివలనపొందిన స్వాతంతయు 50వేల రూప్యములు బీదవిద్యార్థులకిచ్చునట్లు ధర్మముచేసి యేకూటిచిలుక యాపల్కు-పల్కు-నను సామ్యమును స్థిరపరచి కీర్తిశేషురాలైరి.

ఇట్లు వ్రాయగడంగిన లెక్కింపలేని చరిత్రలుగలవు. అందరిని పేర్కొనుటకు నాకుశక్తిచాలమికి వగచుచు నతిక్లుప్తముగా వ్రాయు విషయములనేగాని యీసంచిక యందచ్చువేయమను నియమమునుబట్టియు యింతట ముగింపుచేయుచుంటిని. పురోవృద్ధికి స్వార్థత్యాగముచేసిన గాని మార్గముగాజాలదు. పరార్థపరత్వమె ప్రాణికి మలయమారుతమువంటిది. పరార్థపరత్వమే సమస్తదుఃఖములబాపు శాంతమువంటిది. పరార్థపరత్వముకంటె నుత్కృష్టధర్మము వేరులేదు.

చదువరులగు సోదర సోదరీమణులారా! ఇట్టి ధర్మము స్త్రీలమగు మనము ముఖ్యముగా పొందదగినది. వితంతువులు దీనిని శిరోభూషణముగా ధరించిన మరణముచు లేమిచేయు అమృతమువలె, ప్రసిద్ధిగాంచి వన్నెకెక్కుదురు. నా యీ అల్పవాక్యములయందలి తప్పులనుమన్నించి దయాపూర్వకముగా మన్నించుటకు వినయముగావేడుచు విరమించుచుంటిని.

చ॥ నెలతరో! నీవు నిత్యముగ * నిల్చెడు స్థానముఁ జెప్పుమన్న న
వ్వోలయఁగనామె యిట్లనె మ*యూర విరించి మహీధ్రి నామముల్
వలనుగ వ్రాసి యానడిమి * వర్ణములెల్లను ద్రోసిచూడ నా
నెలవగునంచు నా నెలవు * నెత్తియునేర్పడ మాకుదెల్పఁడీ! 5

ఉ॥ ఐదవపాలుదేవునకు * నందుల నాలవపాలు పత్నికిన్
మోదము మీరశేషమున * మూఁడవభాగముఁ బట్టికిచ్చి మ
ర్యాదగ నర్థమున్ హితున * కంపి భుజించెను మూఁడుపండ్లుతా
నాదిని నెన్నిపండ్లుకొనె * నాయజమానుఁడు మాకుఁదెల్పుడీ! 6.

సీ. నోరయుంగదు కూడు * నీరులేక భుజించు
కన్నుకలదు గాని * కాంచలేదు
పలుకుదురనుమాట * కలికంబునకులేదు
పలికింప నెల్లప * ల్కులను బలుకు
జనులను రంజించు * పనికిఁ గట్టనుబడుఁ
గూర్మి నెల్లరిచేతఁ * గొట్టఁబడును
కరపాదములులేవు * నరవాహనమునెక్కి
యెల్ల వేభలలోని * కేగివచ్చు

ఆ. వె. ఒనర వలువఁ గట్టు * నుష్ణీషమును బెట్టు
స్థాణువనఁగ నుండుఁ * బ్రాణమెఱుఁగ
దుల్లసిల్లఁజేయు.* నెల్లరయుల్లముల్
దీనిభావమేమి? * తెలుపరయ్యా! 7.

సీ॥ తులలేనిధనము బే * రులకుఁ గూర్చునదేది?
గిరిజామనోనాథు * గేహమేది?
విరివిగాఁ దుమ్మెదఁ * విహరించు నెలవేది?
ఓడ కంబుధి * దాటు చుండునేది?
కలకాల మొకలాగ * కల్ల యౌనదియేది?
శ్యామల కచల మే * లైనదేది?
దివిషద్గణము నడ * తెంచు మార్గంబేది?
కరివేల్పుఁగన్న మృ * గంబదేది?

తే. గీ. వలపుదొర లెక్కములఁ బట్టఁ * గలుగునేది?
బలుకుదురు లేక లెస్సగాఁ * జెలఁగదేది?
అన్నిప్రశ్నంబులకుఁగూడ * నాదులందె
యుత్తరములున్న యవిచూచి * యుల్లసిలుఁడు!

ఉత్తరములు:—(5) 1. నలినవనము 2. లక్ష్మి. (6) 15 పండ్లు. (7) మద్దెల. (8) 1. తుల 2. గిరి 3. విరి 4. ఓడ 5. కల 6. శ్యామ 7. దివి 8. కరి 9. వల 10. పలుకు.

కేశవర్ధని:- తలవెండ్రుకలను తుమ్మెదలరెక్కలవలె నునుపుగానుంచును. మెదడుకు చలువచేయును. తలనొప్పులను తీసివేయును. వెల 1-0-0. అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి.

హిందూ స్త్రీల ప్రస్తుతస్థితి.

శ్రీమతి మామిడన్న - కామేశ్వరమ్మగారిచే వ్రాయఁబడినది.

లోకమునందు ప్రతివస్తువును మార్పుచెందుట ప్రకృతిధర్మము. మార్పుజెందనివస్తువు లోకమునలేదు. స్త్రీలయందునునట్లే మార్పుకలిగినది. మొదటనణువులుచేరి క్రమక్రమముగ బొమ్మరాళ్ళయి, చిన్నమెట్టలై, చట్టులై, పెద్దగుట్టలై, కొండలై, పర్వతములైనవి గదా! వెనుకటి చీమదూరని చిట్టడవులును, కాకిదూరని కారడవులును ఇప్పుడు సుందరములగు మందిరములచేతను సువాసనగల చక్కని పుష్పములనిచ్చు చెట్లచేతను ఔషధరాజములనిచ్చు ఓషధులచేతను జీవనాధారమగు ధాన్యములుపండు పంటపొలములచేతను నద్భుతమగు మార్పుచెందినవి. వెనుకటిస్థితిని జూచియుండిన మానవుండు ఇంతవరకు బ్రదికియున్నచో నీయద్భుతమగు మార్పుఁ జూచి యాశ్చర్యమును బొందకమానడు. సమస్తమునకును కాలముప్రధానము. ప్రస్తుతము స్త్రీవిద్యయందును నట్టిమార్పేకలిగినది. విద్యనభివృద్ధిపరుప పాటుపడినవారే లోకమునకు నిజమగు నుపకారముచేసినవారు. వారియుద్దేశమునకు ఫలముకలుగుచున్నది. ఈకాలమందు యేపట్టణములు పల్లెటూళ్ళు చూచినను అందరుకాకున్న కొందరైనను చదువురాని స్త్రీలులేరు. ఇప్పటిస్త్రీ వెనుకటికాలపుస్త్రీలవలెగాకవిరామముగలిగినపుడు పుస్తకముఁ జదువుకొనును, వీణ, ఫిడేలు, హార్మోనియము వాయించును. యంత్రసహాయమువలన బట్టలుకుట్టును. పత్రికలకు వ్యాసములువ్రాయును, మెడపట్టీలల్లును, పరీక్షలకు చదువును. స్త్రీలుచదువుకొనగూడదను మధ్యకాలపుమాట మరపునకువచ్చినది. ఎచ్చటచూచినను స్త్రీసమాజములు హెచ్చి మంచిచెడ్డలు ముచ్చటించుచున్నారు.

ఐకమత్యము నభివృద్ధిచేసికొనుచున్నారు. ఉపన్యాసములు చేయుచున్నారు పత్రికలకు వ్యాసములు వ్రాయుచున్నారు. ఇంతేకాక హిందూసుందరి, సావిత్రిమొదలగు పత్రికలనుచూచినచో నెంతమంది సుందరీమణులు చక్కనివ్యాసములు వ్రాయుచున్నారో మనకు తెలియుచునేయున్నది. ఈకాలమందు స్త్రీలు పత్రికాధిపత్యమును చక్కగ నిర్వహింపగలుగుచున్నారు. సభలయందు చక్కని ఉపన్యాసముల నిచ్చుచున్నారు. మృదుమధురకావ్యములు రచించుచున్నారు. లంకాయోగము, కుశలవులకథ మున్నగునవి మనోహరముగాబాడి యానందించుచున్నారు. ఇట్లనేకమంది స్త్రీలు హృదయరంజకముగానుండు చరిత్రములనుజదివి కాలము సద్వినియోగమునకు దెచ్చుచున్నారు. ప్రస్తుతపుస్థితిచూడఁగా పూర్వపు సీత, సావిత్రి, దమయంతి, చంద్రమతి మున్నగువారివలె నీస్త్రీలోకము కొద్దిరోజులలో నున్నతస్థితికి రాగలదను ధైర్యము కలుగుచున్నందులకెంతయు సంతసింపవలసియున్నది. ఇందుకుతోడ్పాటుగా పట్టణములలో జనానాపాఠశాలలుంచుటయు కొందరుస్త్రీలు బోధకురాండ్రుగా పల్లెలకేగుటయు అవసరమైయున్నది. ధనములేమిచే నేకార్యమును కొనసాగనేరకున్నది. ఇట్టిప్రయత్నములు ధనవంతులగు పురుషులసహాయమునను విద్యావతులగు స్త్రీల ప్రోత్సాహమునను నెరవేరవలయును. బోధకురాండ్రుగా రాబోవువారి వ్యయమును ప్రతిగ్రామమున నిల్వయుండు ధర్మాదాయపుసొమ్ము ఖర్చులనుభరించిన మెడలబాగుగనుండును.

సోదరసోదరీమణులారా! లోకోపకారులు స్త్రీవిద్యాభిమానులునగు మీరుచెప్పుట మాత్రమెగాక పైజెప్పినసంగతులను గమనింపప్రార్థితులు.

ప్రాచీన చిత్రనిర్మాణము.

మ. రా. శ్రీ. రాయప్రోలు - సుబ్బారావు గారిచే వ్రాయఁబడినది.

కళలు జీవపోషకములు. కాంతులు కళాభరణము లు. రసము లుజ్జీవికలు. కళావికాసమే సౌందర్యము. తదనుభవము చరితార్థదాయకము. ప్రకృతి సౌందర్యమయము. నిరామయప్రదేశములు నిశ్చలప్రభాతములు. వసంతకుటీరములు రాగస్ఫురణములు. సౌందర్యప్రభ లనేక గతిప్రసారములు. నిరస్త నీరదావరణములగు గగన ప్రభలు తన్మయామోదోకము నుత్పాదించును. చంద్రికా సాంద్రములగు నాకాశప్రకాశములు విషయసంచారము ను ద్రేరేచును. స్థానికసౌందర్యముకూడ నిట్టిద. శాంతపరీతములగు నరణ్యవాటికలు తపస్సంధానయోగ్యములు. కుసుమితలతావితానములగు శారికీరనివాసభూములు నాయికా విహరణానుకూలములు. ఇందు భావసంయోగము పరస్పరపోషితము. కావున యథాప్రవర్ధనము. కళాగమనము నానాగతిస్ఫురణము. చిత్రలేఖనమొకట. తదుక వైచిత్ర్యమింకొకచోట. కాంతివైచిత్ర్యము మఱొకయెడ. కాని వృత్తియొక్కటియె. అదిసౌందర్యము. కళలద్దముల వంటివి. అందుసాంఘిక తత్వపు విన్నాణము ప్రతిఫలించును. జాతీయవృత్తి సౌకుమార్యము విడంబించును. అందువలనరసోదయకారకమగు రుచి గోచరించి హృదయవైపుల్యమునకు 'రుచి' ననుసంధించును. భావమునకు స్థాయియుం గుదురుపడును. కళాహీనమగు జాతీయజీవనము 'అరుణిమదూలిన యధరము' వంటిది. ఇదియార్యులయాశయము. భారతజాతీయజీవనము చిరకాలము నిద్రావస్థం దగుల్కొనినది. కళలు తేజోహీనములై క్షీణించినవి. ప్రాణాగారము త్సాహము. హృద్హోహదములేమిఁదొలి టైన న్నెతఱిగినది. ఇపుడు మరల సంచలన మారంభమైనది. కావుననే.

ఉ॥ రాజకళోదయంబు నవరాగభరామితమైహసించు, భా
యాజటిలప్రబోధ సమయంబగుటన్ దగనాదిమార్యతే
జోజయకాంతుసంచలనశోభలెగన్పడునెందు, భారత,
క్ష్మాజనయిత్రిపుత్రజన సంచయపూజితయైన చాడ్పునన్.

అనిప్రాచ్యకవి పాడుచున్నాఁడు. నవీన భారతమండలమందొక మహావిప్లవము జరుగుచున్నది. తద్రక్తనాళికలు జ్వరతీవ్రింబున ననుగమించుచున్నవి. ఆవేశతరంగిణియిరుగట్టులనిండి తొలంకఁబాఱుచున్నది. జీవనబింబము వికాసపుంజముల నూరక వెదఁజల్లుచున్నది. విస్మృతకూపగతములైన కళలు క్రొత్తసొబంగులతో నుదయించుచున్నవి. రాత్రిగడచినది. సమయశాంఖికుఁడు యథాకాల ప్రబోధితులంజేయ సుమఃకీర్తన మారంభించియున్నాడు. భావిసూచితములై కాంతులందంద ప్రాచ్యగిరిం బ్రాపించుచున్నవి. కావున నవోదయ విలసనములగు చిత్రకళల ప్రాచీననిర్మాణము నొకింత విశదీకరించుటకిదియ యదను. భారత చిత్రనిర్మాణ మనాది సుప్రసిద్ధము. తత్కళావరిణామమును జాతీయపరివర్తనమును బరస్పరములుగ వర్ధిలినవి. ప్రాచీన చిత్రనిర్మాణము ప్రారంభదశయందు మతోత్కర్ష ననుసరించి మూర్తీభవించినది. క్రీస్తుపుట్టుటకుఁ బూర్వ మనేకశతాబ్దముల క్రిందటనే ప్రాచ్యమండలమున జిత్రనిర్మాణముకలదు. కాని రూపములుమాత్రమిపుడు కానరావు. ఆశయములు నిల్చియున్నవి. శ్లోకాంతర చిత్రప్రతిబింబభావము లీయభిప్రాయమున కూతనిచ్చుచున్నవి. ఋగ్వేదీయయుగమునందుఁ గళ కేవలభావస్థాపితమై సాగ్రప్రదిపితమైయుండినది. స్వభావ లాంఛనముగు 'ఉష' నొకసౌందర్యవతికింబోల్చి, తదుదయభావమునకు 'వికాసోజ్జీవకల' ప్రతిపాదించిన యార్యకవుల యూ

క. ఇచ్చేవారలసంపద । హెచ్చేదేశాసి లేమి యేలాకలుగున్ ।
అచ్చలమనీళ్ళుచల్లిన । విచ్చలవిడి నూరుచుండు వినరావేమా ॥

హాబింబములు చిత్రగర్భితములనుట నిర్వివాదము. రేఖానిర్దిష్టముగఁ జిత్రమెప్పుడు యథారూప నిర్మితమైనదో చెప్పఁజాలము. బౌద్ధయుగారంభమునాటికి ప్రాచ్యచిత్రము కొన్ని ప్రారంభదశలు గడచినట్లు గన్పట్టుచున్నది.

ప్రాచ్యచిత్రమునందలి ప్రథమదశ శిల్పము. అందుఁదక్షక వైదగ్ధ్యము ముఖ్యము. బౌద్ధయుగమునాటికిఁ జిత్రమునకు బృథగ్జీవనములేదు. మతభావవ్యాప్తిననుసరించి వర్ధిల్లెను. బౌద్ధమతము ప్రాథమిక దశయందుఁ గేవల ధార్మిక వ్యవస్థాకలితమైయుండెను. బుద్ధుఁడు స్వీయప్రబోధలయందెందును రహస్యార్థతత్వమును, మానుషాతీతవ్యాప్తింగాని వివరించినవాఁడుకాఁడు. కావుననే యాకాలపుఁ జిత్రనిర్మాణముగూడ యథాస్థితియందనువర్తించెను. పవిత్ర్యచిహ్నములుగ 'స్తూపములును' 'విహారములును, నిర్మింపఁబడెను. ఇందాకాలపుఁ జిత్రము ప్రదర్శింపఁబడినది. మధ్యహిందూస్థానములోని, బార్హతి, సంచి మున్నగు ప్రదేశములయందలి బౌద్ధస్తూపములును, దత్పరిఖాకుడ్యనిర్మాణములును బౌద్ధ ధార్మికవృత్తులను ప్రతిరూపభావంబులతో నిప్పటికిని చూపుచున్నవి. ఇందలిచిత్రము "సాలంకృతమయ్యు" మతోత్కర్ష ప్రబద్ధితము. మహాత్ముఁడగు బుద్ధుని జాతకకథావిధానముల నాదర్శనరశిం బ్రదర్శించుచు బౌద్ధధార్మిక సూత్రార్థములను స్పష్టీకరించుఁ బ్రమాణబింబము లనేకము లీస్తూపాంతర్భాగములయందుఁ జిత్రింపఁబడియున్నవి. అందలిచిత్రబింబములఁ గొన్నింటి నిందుఁ బొందుపఱచెద. "మృగములు సాధువృత్తిం గుసుమపుంజంబులఁ గొనివచ్చి పూజాస్థానములయందునర్పించుట, రాజలాంఛనప్రభూషితములైన మదపుటేనుంగులు వరుసలుదీరి యూరేగింపుల ననుకరించుట, పద్మపుంజంబులచే రంజితములై జలచరము లందంద దుముక్రీడ, నా[illegible]కానొకదున్న [illegible] గ్రావుల [illegible] శతలోదకమున మునిఁగియు మునుంగక యీదులాడుట." ఈ భావరూపములన్నియు బార్హతిద్వారబంధస్తంభోపరిభాగంబులయందుఁ జిత్రింపఁబడియున్నవి. ఈకాలపుఁజిత్రమునఁ గాంతివిషయమంతగాఁ బరిగణింపఁబడలేదు. ఎల్లోరాగుహాలయందుఁ గొన్ని రంగులుదీర్చిన స్థలములుగలవు. కాని తత్కాంతివిధానమెల్ల నమితతేజోకలితమై దీప్తిప్రాముఖ్యముగనున్నది. కావునఁ బ్రాచ్యచిత్రము ప్రథమదశయందుఁ దక్షకకళానుగతమై రాణించినది.

బుద్ధుడస్తమించినపిదపఁ జిత్రమన్యమార్గమునఁ బరిభ్రమించినది. క్రైస్తవశకారంభంబున బుద్ధునివిగ్రహములుజేయఁబడి పూజింపఁబడుట యారంభమైనది. మహాయన బౌద్ధమతమభివృద్ధిఁ జెందినకాలఁది, జిత్రమందు బెక్కుమార్పులుజరిగినవి. పతంజలియోగశాస్త్రతత్వము తత్కాల మతోత్కర్షయందు గాఢసంస్కారమును దాకొల్పెను. బౌద్ధధర్మవ్యవస్థయు, పాతంజలీయోగవ్యక్తియు నన్యోన్యసంఘర్షణా పూర్వకముగ 'నూతనభావకల్పన' యందుఁ బరిణమించెను. ఆభావమె ధ్యానిబుద్ధవ్యాప్తి. పిదప లోకపాలకులను దైవిక కళాప్రభూతులుద్భవించిరి. హైందవ మూర్తిత్రయాశయమె, 'అవలోకితేశ్వర' 'మంజుశ్రీ' 'వజ్రపాణి'యను దైవికాంశత్రితయమై ప్రతిబింబించెను. ఈకాలపుఁ జిత్రము రాగోద్రేకముకాదు. కేవలసాత్విక కళాభూయిష్ఠము. కాయికచిహ్నములగు బాహ్యరూప విధానములయందీ చిత్రమంతగాఁ బ్రసక్తి వహింపదు. ఆదర్శము నూతగాఁగొనిఁ భావచిత్రితమైన మనోబింబమును మూర్తీభవింపఁ జేయుటయందెంతయు నుద్యమించును. జ్ఞానప్రదానమగు సత్యగ్రంథమొక హస్తమునధరించి యజ్ఞాన తమశ్చటలనవలఁదోలు 'జ్వలితశూలము' నింకొకహస్తమునబూని బోధిసత్వరూపియైన 'మంజుశ్రీ'యను బౌద్ధదేవతావిగ్రహము ప్రాచీనచిత్ర ద్వితీయదశావస్థ కుదాహరణముగఁ గొనవచ్చును. ధ్యానిబుద్ధుని మనోబింబ[illegible]గూడ నిట్టిద, [illegible] మనోవ్యాప్తిం బ్రదర్శించుచు, దన్మయతంబరిభ్రమించు భావవ్యవస్థ ప్రతిపాదింపఁబడినది. క్రైస్తవశకము నైదారు శతాబ్దములయందు మాగధరాజ్యలక్ష్మి యొకానొక వి

అమృతాంజనము:— ఎక్కడజూచినను అమృతాంజనము ప్రకటనలే ఏపత్రిక చదివినను, ఏగ్రంథమెత్తినను నవియే గానఁబడును. ఎందువలన? ఏలయనగా అమృతాంజనముయొక్క కీర్తి అంతవిఖ్యాతమైనది. గాఁబట్టి!! వెల 0-8-0.

చిత్రచిత్రనిర్మాణము నభివృద్ధిపరచెను. ధీమార్ విధపాలయను తండ్రికొడుకులు స్వకీయముగఁ జిత్రసంస్కారమొనర్చిరనియు, 'నాగరూప' పటములు తత్కళాభావకులసృష్టియే యనియుఁ దెలియవచ్చుచున్నది. దక్షిణాపథమందు సేవింపఁబడు 'నటరాజ' విగ్రహముకూడ నీకాలమునకు సంబంధించినదేయని యూహింపఁబడినది. కాంతిసౌకుమార్య మీద్వితీయావస్థయందుఁగూడ నుచితసంస్కారమందినదికాదు. పరిసియనుల సంపర్కమున నవీన ప్రాచ్యచిత్రనిర్మాణము 'వికాసకలితమై దీపింపవలెనని విధినియతిగానోపు.'

అజంతా విహారములయందలి 'సతేజోచిత్రములు' మిగుల ప్రశంసనీయములు. దాదాపుగ రెండువేలమైదేండ్లు గడచినను [illegible] రంగులిప్పటికిని మెఱుంగులు తుఱంగలింపుచున్నవి. ఈవిహార భిత్తికలపైనున్న 'సతేజోచిత్రబింబములన్నియుఁ జారిత్రాంశక ప్రపోషితములుగను, మతభావ నిరూపితములుగనున్నవి. వర్షధారలచే నందందు రంగులుకొన్ని కనుమాసినను, నిరాదరణవశంబున రూపచిహ్నములు మఱికొన్ని శైథిల్యగతములైనను నీసతేజోచిత్రబింబములు బౌద్ధయుగపుకళావైదగ్ధ్యమును, తేజోవికాస ప్రాశస్త్యమును జెప్పకచెప్పుచున్నవని డాక్టర్ ఆనంద కుమారస్వామిగారు వ్రాయుచున్నారు.

క్రైస్తవశకము ఏడవశతాబ్దము తరువాత మోగలుల సామ్రాజ్యము విస్తరించువఱకుఁ జిత్రతేజమును గురించి మనకేమియుఁ దెలియవచ్చుటలేదు.

ఆకృతిసౌందర్యమునఁ జైత్యములు కడుసుప్రసిద్ధములు. ఇవిబౌద్ధవిహార సంకల్పయుగమున కొంతయర్వాచీనములుగఁ గన్పట్టుచున్నవి. ఇటీవలనాంధ్రపత్రికా ముఖాలంకృతమైన కార్లీచైత్యమును పాఠకులు సూచియుందురు. ఇందుశిల్పకళానైపుణ్య మేడవశతాబ్ద మహోన్నతదశ ప్రకాశించుచున్నది. అజంతావిహారములలోని సుధారచిత ప్రాకారములమీఁద ననేకసతేజోచిత్ర బింబములుకలవు. పరసియాదేశపు రాయబారి 'పులికేశిని' యాస్థానమునకరుదెంచిన చిత్తరవొకటి కనులపండు వొనర్చుచున్నది. ఈపులికేశిని తూరుపుచాళుక్య వంశస్థాపకుఁడు. మహావీరుఁడు. చైనాయాత్రికుఁడగు హ్యూనుత్సాంగు పులికేశినీ సామ్రాజ్యమునుగురించియు నాతని యపారవరూధినీ దృఢిమనుగూర్చియు నమోఘముగ ముచ్చటించియున్నాఁడు. ఈపరిసియా రాయభారము దాదాపుగ 625 సంవత్సర ప్రాంతమందు జరిగినది. సింహాసనస్థుఁడైన పులికేశిని లాలాటభాగము చిత్తరువునందొకింత చెడియున్నది. ఈచిత్తరువుంజూచిన కళాచోదకులెల్ల నతిసుకుమారములగు తనూవిలసన నిర్మాణముల నుద్దీపింపఁజేసిన చిత్రోపకరణములును, తేజోవంతులగు రంగులును మిగులనున్నతినంది యుండవలెనని యూహింపకపోరు.

ఇంకమధ్యకాలపుఁ జిత్రమునొకింత విచారింతము. మోగులు సామ్రాజ్యప్రాపకమున నభివృద్ధిఁజెందిన చిత్రలేఖనమె మధ్యకాల చిత్రమనఁబడుచున్నది. ఇపుడుమనకు నిలచియున్న సచిత్ర తేజోబింబపటములు పరిసియనుల కళావికాసితములని కొందఱందురు. కాని యదియనృతము. 'హైన్యగతమైన పరిసియాచిత్రమొకింత మోగల్ చిత్రమునఁగదంబించియున్నది. అదియునిపుడిపుడు బలవన్మరణము నందుచున్నది' అని రోజర్ ఫ్రై అను కళావిమర్శకుఁడు సిద్ధాంతీకరించియున్నాఁడు. కావున నీచిత్రముపరిసియా కళాసాంకర్యముగాక, పరిణామానుసరణిదశాభేదలగితె యభివృద్ధినొందిన హైందవకళాంశమెయని యెన్నఁదగిన్నది. ఈమాధ్యయుగచిత్రలత మహాచక్రవర్తియగ్బరుపాదుషారుచ్యభిమానముచేతను, దర్బారాజాంగరిపోషణమువలనను, 'గుల్మిత పల్లవిత పుష్పితాలనంది రాణించినది. కళాప్రమోదియగు నాపాదుషావాక్యములుగ నొకయశోగీతమిట్లు వెల్లడించుచున్నది.

''సతేజోచిత్రము ననేకులీసడింతురు. అట్టివానేనుప్రేమింపను. కాంతిపోషకుఁడగు కళాలేఖకుఁడు బింబమును యథావిధిఁ జిత్రించి, ప్రాణమునుఁబోయ

ఆ. మాటదిద్దవచ్చు మరియొగ్గులేకుండ । దిద్దవచ్చు రాయి తిన్నగాను ।
మనసుదిద్దరాదు మహినెంతవారికి । విశ్వదాభిరామ వినరవేమ.

పు డమానుషమగు దైవకళం గుర్తింపనభిలషించును. కా నదైవజ్ఞాన సంపాదనయందుఁ గళలుసాయపడును.'' అగ్ని రుచక్రవర్తి నిద్రించు ధవళాగారములయందు నలుగడల నున్న గోడలపై ననేకచిత్రలేఖనములు గలవఁట. ప్రాసా దమెల్ల జీవకళాపాదనమై యుండవలెనని యాచక్రవర్తి యూశయము. మొగలులరుచియొకింత భిన్నమయ్యు హైందవచిత్రకళా జీవనసమేళనమున 'వియోగవ్యవస్థ'ను బ్రతిపాదించినదికాదు. ఈయుగపుఁజిత్రము తేజోవికాస మునఁ జాలవఱకభివృద్ధిమైనది. కాళిదాసుని నాయికలు యథావస్థలయందుఁ జిత్రింపఁబడినవి. దమయంతీ వియో గము నతేజోబింబమున నిరూపింపఁబడినది. చిత్రముల యందెల్ల 'రాగ' స్ఫురణము ప్రేమింపఁబడి పోషింపఁ... ను. రుచి ...

ఖండనంచ్ఛన్నుఁడై, 'ముఱుంగువడిన ముద్దుమోము సొ బంగుం' దలపించుచున్నాడు. అంతయు జీవకళామయ ము. కాంతిసాధారణముగఁ బంగరుపూతచే నుజ్జీవింపఁబ డుచుండెడిది. 'ఉమాభావము' బహుశః యొకానొక 'హైందవచిత్రలేఖకునిచే' నొకమహమ్మదీయకళాప్రమో దికొరకై వ్రాయఁబడియుండును. శిరోర్థభాగాచ్ఛాదన ముగూడ నీయాశయమునే సూచించెడిని. కాంగ్రాకళా నైపుణ్యము శివతాండవమున బ్రకాశితమైయున్నది. ఈ పటమునందలి చిత్రజీవమావేశపూర్ణము. సకలచరాచర ములును బ్రాంతీయవాటికయుఁ దన్మయతం బరిభ్రమిం చుచు శైవతాండవామోద మగ్నములైయున్నవి. ఈచిత్ర ...చటనున్నను విడదీయవచ్చును. కనినికలు...

...ముప్పలవల ముద్దుమొగంబులు ముసుంగి ...ధురీభార తరంగితమగు పవనాందోళికల ...ందించును వేసవినంజల జరుగు మందిరోపవనవిహారస కళా భావమునఁ బ్రాముఖ్యగుణమై పరిణమించెను. ...లును, దూలికలును, బత్రములును దక్కుంగలకళా ...ములన్నియుఁ జిత్రలేఖకులచేతనే చేయఁబడుచుం ఈచిత్రవిధానమును జయప్రదముగ నిర్వహించి ...ాంచినవారిలో కాశీకాంగ్రాకళా భ్యాసకులు ప్రా లు. శివపూజారతయగు 'ఉమా' చిత్రపటమీాన ...ానందకుమారస్వామిగారిచే కాశీచిత్రకళా ప్రా నకుఁ బ్రమాణముగఁ బ్రచురింపఁబడినది. ఈచి తేజోవికాసమై పదునైదవ పదునారవ శతాబ్ద 'లిత్యమును, వర్ణమార్దవమును బ్రకటించుచు వురు చెలికత్తియల వెనుదవిలియుండఁ బ్రా ఘుమవిశుద్ధశాద్వల స్థానమున నాసీనయైనట్లు నది. లింగాకృతినున్న శైవభావమున గాంగ సమాశయ నివృత్తమై కళాకాంతిం బ్రతిఫలిం ది. పూజాపళ్ళెరమునఁ బ్రసూనములు నూ ంజిమను వెదఁజల్లుచు ప్రాంతీయసౌందర్య సచున్నవి. సోముఁడును జలీకృతజీమూత

ధానగుణము. వెండియు నీకాలపుచిత్రము రజోద్ధురతనా పాదించి, పరివర్తింపఁజేయును. నాయికానాయక సమేళన స్థలాంతరములెంత మాధుర్యరాగసంకలిత... సీమలంతవేటల కనువై భీభత్సరస పోషణ ...లములై యుండును. మొగలుల చిత్రమురాగరస ప్రబోధకమై కాంతిప్రకాశపేశలముగ నొకానొక సౌందర్య రుచితత్వ మును బ్రదర్శించుచుండును.

ఇఁక నాధునిక చిత్రమునుగూర్చి ప్రశంసింపవలసియు న్నది.అదియింకొకసారి వివరించెదను. బాణపుత్రియగు ను షాకన్యకకుఁ జిత్రపటములు లిఖించి ప్రదర్శించిన చిత్రరేఖ భారతీపుత్రియని మరువవలదు. పత్రలిఖితశీలయగు శ కుంతల జీవప్రాపితమై మనోదర్పణములం బ్రతిఫలించుచు న్నది. కళలు విలాసయోగ్యములు. కామినీభావమార్దవ మీాచిత్రాశయముల నతిసులభముగ ముద్రితములుగ జే యఁగలుగును. చిత్రవిషయిక వ్యాసములు తత్ప్రతిబింబ సహకారములైనచోఁ జక్కఁగ గోచరించును. ఆంధ్రమండల మునందీ చిత్రకళాభిరుచి కొంతతగ్గియున్నది. జాత్యభ్యుద యమునకుఁ దత్పునర్వికాస ప్రకాశమావశ్యకము. పత్రి కాధిపతులును కొంతవరకీ యుద్యమమునకుఁగడంగి వి ధ్యుక్తముగ నిర్వహింతురుగాత!.

ఆంధ్రభాష చెడుచున్న మార్గములు.

మ. రా. శ్రీ, క. భాస్కరరావు బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.

శ్రీరంజిల్ల, నఖండ శేముషీవిభవాభిరాము, లనుపమశాస్త్రజ్ఞాన శోభితులగు విద్వాంసుల కాకరంబగుచు పాశ్చాత్యదేశజనులజ్ఞానగాంఢాంధకార నిర్మగ్నులై యుండినపుడు జ్ఞాన దివ్వియ నొపంగి వారింబ్రబోధించుచుండిన యీభరతవర్షంబునఁ జెన్నారు దేశభాషలలోఁ కెల్లఁ దెలుఁగుబాస లెస్సయనం బ్రఖ్యాతింగాంచి ...న మెఱుంగుదుముగదా. ఈయాంధ్రిభాషా వధూ ...ృదుపదంబులకును, మధురవచనంబులకు ను, ...ంగుభావంబులకుం, జక్కనిరీతులకుం, దోడుగ పంక్తు... ...ణికింగల సర్వరసాలంకార మనోహర వాక్యసారం... ...చిన తేజంబునఁ బెంపుఁగాంచుటయును మన మెఱు... జులత్వమునకు, మృదుమధురపదఘటిత ... కలరి పరదేశవాసులుగూడ "మేలు మేలం"చు దలలూచఁగల్గిరన ...నవారిమాట నికేలఁజెప్ప. ఆంధ్రికవిత్వ మనోహర వ్వభావమున ...నందించి రాజాధిరాజులును నాంధ్రికవులం దమకన్న నధిక గౌరవపాత్రులుగ భావించి సన్మానించుచుండెడివారు. పాతసులు పూర్వమాంధ్రి కావ్యంబుల మాధురీమహిమ కబ్బురపాటు నొందుచు వచ్చిరనువిషయమునకు నిదర్శనము:—

ఆంధ్రిభాషా శబ్దమాధుర్యము.

1. "స్తుతమతియైన యాంధ్రికవి ధూర్జటిపల్కులకేల గల్గెనీ యతులిత మాధురీమహిమ"

2. "హాటక గర్భవధూలీ। లాటన చలితాంఘ్రినూపు రారావశ్రీ। పాటచ్చరములు తేనియ। తేటలు మాకూచిమంచి తిమ్మయమాటల్." అను ప్రసిద్ధవాక్యములవలన తెల్లంబగు.

3 "చెప్పఁదగుఁ గవితరసముల్। చిప్పిలనప్పప్ప బళిబళీయన" అనుచు నొకకవి వచించె.

ద్రవిడ దేశమునందుఁగూడ త్యాగరాజకృతు లానందముతో సంగీత విద్వాంసులు పాడుచుండుట యాంధ్రిభాషా శబ్దమాధుర్యమునకుఁ బ్రబల నిదర్శనముగదా. ఇట్లెల్లర కల్లారుముద్దుగ సంచరించుచుఁ దనదు పదప్రయోగంబుంగన్న విద్వన్మణులను బరవశులగునట్లు సేయుచుఁ జదువరులకెల్ల హాయిగూర్చుచుండిన తెలుఁగు పలుకుల వెలందికిపుడు గలిగిన యిక్కట్టు లిట్టివంచుఁ జెప్పనయితికాదు.

అక్కటకటా! యేమందు నమ్మందయానం గొందఱుపట్టి నడకతప్పఁ... గుంటితనము గలుగఁజేసిరి. పదముల పొందిక చెడుటచే నాశ్చం... గారగామిని యిపుడు తడబడు నడలతో వడిచెడి యడలుచున్నది. అర్థంబులేమి భావంబుచెడ గుణహీనయై దోషభూయిష్ఠయై వన్నె... మాయ రూపు మాఱురూపుగాగ నేడ్చుచున్నది. ఇట్లు నిందితములగు వృత్తులను, హేయంబులగు రీతులను గల్గి సాలంకారహీనయై యం... దముచెడి వికారరూపము గాంచుటంజేసి యాకామినిని యథార్థ... గు రసజ్ఞులుచూడ రోయుచున్నారు. పూర్వమామెకుఁ గల్గియ... డిన శబ్దసౌష్ఠవము సున్నయైనది. మనోహరధ్వనుల కాటపట్టుగ... డిన యక్కామినీ వచనరచన నేఁడు విందమన...

బిడ్డకన్న నెక్కుడుగఁ బోషింపఁబడుచుండిన యక్కామినీర... నేఁడు దిక్కుమాలినదై యనాథయగు. యువతి చందమున ... నవానిచేఁ నెల్లఁ జెనకఁబడుచుఁ బలువెతలగుందుచు గ్రామ్య... దినది. గ్రామ్యస్థితింగాంచియుండునపుడే తమకు సులభసా... ట నెఱింగిన నవరసికులు కొందఱట్టి స్థితియందె యామె... నగునంచు వాదింపఁదొడగిరి. అక్కటా! కావ్యేందిరా... తిపట్టెను? కళలుట్టిపడ, భావసౌష్టవంబు, నర్థగౌర... మంజులత్వంబు, ధ్వనిమనోహరతయు, నలంకారశోభయ... ష్ఠతయుఁ బ్రకటంబగుచుండ మహాత్ములగు సుధీమణు... ముద్దులు మూటలుగట్ట మెలంగుచుండిన నీకు నేఁడు క... తుల గుంటెనగత్తెల, త్రాగుబోతుల, పాపాత్ముల...తల డలవలసినగతి పట్టెనుగా! నిన్నాదరించి రక్షింపఁగ... భిమాని యొక్కరుండును లేడె? అజ్ఞాను, ... న్ను వికృతాంగిగాఁ జేయకుండ నిర్మలస్థితియం... ధీమతి యాంధ్రి దేశంబునం దొక్కండును గానరా...

చదువరులారా! వినుండు పూర్వమొక్క... ఇప్పుడిపుడెన్నే నిష్కృతక పదార్థంబులు వెలసినట్లే బలినట్లె, యాంధ్రిభాష పెక్కురూపములం... వారు కనివిని యెఱుంగని తెలుగులెన్నో...నే వానిలో నాకుఁ దెలిసినంతమట్టుకుఁ గొన్ని...

క. గానాదికళల కొదవలు, దాన తగందీర్చి పతి ముదం బొనరింపం
గా నునికి కెనయె పతిపమ, గానాదుల మెచ్చఁజేయు కాంతల బ్రతుకుల్.

ఇంగ్లీషు తెలుగొకటి, అరవపు తెలుగు మఱియొకటి, క్రిష్టియను తెలుగు వేఱొకటి, బెంగాలీ తెలుగు కొండొకటి, ఇఁకను సంస్కృతపు తెలుగు, తురక తెలుగు, మొదలయిన వెన్నిగలవో నేను వచింపఁజాలను.

ఇంగ్లీషు తెలుగు.

ఇంగ్లీషు తెలుగులో రెండురకములుగలవు. 1. ఒకరకములో తిలతండు లన్యాయముగా నింగ్లీషుశబ్దములు తెలుగుశబ్దములతోఁ గలిసి మెలిసి యేకవాక్యములోనే చూపట్టుచుండును. పూర్వ మీదోష మింగ్లీషు చదివిన చదువరులయందే యుండినది. కోటు, బూటు, హాటు తోఁగూడనీలోటును గల్గినదనుకొనుచుంటిమి. కాని యిది యిప్పుడు శాలువలు గప్పుకొను శాస్త్రులయందును, పట్టెనామములను ధరించు పరమవైష్ణవులయందును గలదు. "రూములో వస్తువులు అరేంజిచేసుకొని బుక్కులు దీసుకుని స్కూలుకువెళ్లి బెంచిమీద గూర్చోగానే మాష్టరువచ్చి లెస్సన్ బైహార్టు చేసావాయని క్వశ్చను వేసినాడు. నేను లాస్టునైటు చాలా హెడేకుగా నుండినందున బెడ్డుకువెళ్లగానే స్లీప్ వచ్చేసిందని చెప్పినాను." ఇట్లు మాటలాడు బుద్ధిమంతు లెందఱో గలరు. మనభాషలోలేని శబ్దములను వాడుకొనుట తప్పుగాకున్నను అనవసరముగా పరభాషా పదములను మనభాషా పదములను మిశ్రితముచేయుట యెంత హేయమగు కార్యమో చిరతరాభ్యాస కారణంబున నిప్పటి విద్యార్థులకుఁ దోఁచదేమొ గాని యిట్టి ఇంగ్లీషువాక్యములో నక్కఱలేని తెలుఁగుశబ్దమొకటి యుపయోగించిన నెంతవికారముగానుండునో వారే యోచింపవచ్చును. ఒక పరదేశభాషను నిర్మలముగా నుంచవలయునను ప్రయత్నము మనకింత గల్గియున్నపుడు మన మాతృభాష వంకరమై వికారరూపము గాంచకుండ రక్షించుప్రయత్నము మనకు లేకున్న మనల నేమన్నను దోషములేదుగదా. ఈభా షాదోషము నానాఁటపెరుగుచున్నది. పూర్వమిది సంభాషణలయందె ...ని యిప్పుడిపుడది గ్రంథములయందుగూడఁ బ్రవేశించు ... వనుపమాన నైర్మల్యశోభితంబగు నాంధ్రభాష ...శభాష కాకుండ భాషాభిమానులు తగిన

ఇంగ్లీషు ... ాషలో నొక రకమును జే...టిని. మఱియొక ర... మొదటిరకము వరకు జూడగానే యిది "క్రీ" ర... ము గాని యీరెండ...కము వరకు, పేరిననేతిలో పిసికికలిపి. ...ెను, కరగిం...పోసిన కొవ్వువలెను చూచినంతనే తెలియ... అక్షరములేగాక పదములుగూడ తెలుగు పదములేయైన... భావార్థంబులు మాత్రము నింగ్లీషుభాషగుటచే తెలు...లందవి వింతగాదోచును. వానిలోఁగొన్ని యింగ్లీషు చదివినవారికిఁగూడ తెలియరాని గోడుగానేయుండును. దీని కుదాహరణము లీయవలయుననిన వేనవేలుగలవు. ఇంగ్లీషుభాషలో వ్రాయఁబడియున్న పుస్తకములను దెలుగొనర్చిన పెక్కండ్రీ తప్పుఁజేసియుండుటను మన మెఱుంగుదుము. "అతఁడుతనకాలమునకు ప్రతినిధియైయుండె" నని యొక పుస్తకమునందుఁగలదు. ఇంగ్లీషు భాషాజ్ఞానములేని వారికిది యర్థమగునా? ఈవాక్యములోని యక్షరములును పదములును తెలుగువేకాని తద్భావము దెలుపనగు నాంధ్రశబ్దసంఘటన యిందులేదు. కావున నిది యర్థముకాదు. అర్థముగాని పదములను గూర్చుటవలన నావగింజంతయు ప్రయోజనంబు గలుగకపోవుటటుండ చక్కని పదములనుగూర్చి భావమును బ్రకటించు మార్గములను మఱచి వింతరచన కలవాటుపడి విద్యార్థులు భావను చెఱుపుటకుఁ దోడ్పడువారగుదురు. కావున నీదోషము భాషలోఁ జేరకుండఁ దగిన ప్రయత్నమొనర్పవలసి యున్నది.

1. ఆమెను వానికి వివాహమునకు నిచ్చెదను. ఇది(Give her in marriage to him)అను నింగ్లీషునకు తెలుగు. ఇంగ్లీషుమాటకు తెలుగుమాట వరుసగాఁ బెట్టుటచే నీవాక్య మేర్పడినది. ఈయభిప్రాయమును తెలుఁగునం దెఱుకపఱుచు పదప్రయోగ మిదికాదుగదా.

"పండితులకు పేరుజెందెను". ఇది(Pandit gained a nam... అను దానికి తెలుగు! ఇదియెంత చక్కగానున్నదో చదువర... యోచించుకొనవచ్చును.,,

"ఏకమత్యాభావమునకును, పరస్పర వియోగభావమునకును ప్రోద్బలములుసమాజమునగనిండి యాయనయందు దృఢంబులైయున్నవి." ఇట్లనియొకరు వ్రాసిరి.

ఈవాక్యము నందలి పదములు తెలుఁగుపదములేగాని వాక్యమాంధ్రవాక్యముకాదు. కావున భాషయాంధ్రభాషకాదు.

1. "నాభూరి యజమాన నాయకులార విచారణనైపుణి స్వాములార"

2. వానియానందమున నవకాశమున్నంతవరకు విషంబు గలుపుము.

3. "కాలముయొక్క భవిష్యద్గర్భమునం దెన్నెన్నియో కార్యంబులుగలవు. క్రమంబుగ నన్నియుప్రసవించును."

ఇట్టి వింతవాక్యంబులు కుప్పలుతిప్పలుగాగలవు.

అరవపుతెలుగు కన్నడపుతెలుగు మున్నగునవి.

ఇంగ్లీషు భాషయందుఁగల గ్రంథములనేగాక, ద్రవిడభాషా గ్రంథములనుగూడ కొందఱు తెలుగుసేయుచుండుటమనకుఁ దెలిసినను. పైజెప్పినదోషము లట్టివారియందును గలవు. ఈక్రిందివా

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృత... ంచిన మందులనేకములు వెలువడినవి.
...లిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము.

క్యము వలన వారువ్రాసినవ్రాత లెంతవికారముగానుండునో తెలియ కమానదు:—

1. "ఇట్టివిస్తారమై అతినిబిడమై అంధతమోమయమైనట్టి భయంకరారణ్యమునందును, రాత్రికాలము రాత్రియందును, అర్ధరాత్రిఅర్ధరాత్రియందునుఅతిశయమైనఅంధకారముఅరణ్యాబాహ్యాప్రదేశమునందును, అంధకారమే ఏదియు కనంబడను.అరణ్యమునందన్నా భూగర్భమునందలి అంధకారమువలె తమోరాసినిండియుండెను" పదముల పొందికలేక నసహ్యముగానుండు నిట్టివాక్యములుగల గ్రంధములిప్పు డెన్నేని బయలువెడలుచున్నవి.

వీనిలోన— 2. ముండఘాతకుఁడు 3. మనుష్యుడేయనినిరధించుటకు కొకుండెను. 4. ఈముండాకొడుకును 5. అవస్థావిశేషమునందు మనుష్యుడు అరణ్యహింస జంతువే కాని వేఱుకాను. 6. ఆభావమేదాని మనస్సునందు జాగరితమగుచుండెను. 7. ఈజలమునతమ పాదరేణువును దయపాలించుఁడు. 8 వీరికి అధికారి ఎఱ్ఱినిమూతివాడు. 9. దొంగముండాకొడుకు 10. దొంగభడవా 11 సిపాయిలంజకొడుకులు— ఇట్టి పదప్రయోగంబులు లెక్కకుమిక్కిలిగా కావ్యగ్రంథములయందుఁ గానవచ్చుట విచారకరము గాదె?

ఇట్టి హేయభాషామయగ్రంథములే యాంధ్రభాషకామయములుగానున్నవి. వీని నొకటి రెంటింజదివితిమా మనకున్న భాషాసంపద సున్నయగుటకును, తెలుగుకవిత వన్నెమాయుటకును, నేసందియమునులేదు. అన్నములోన విసముచేరకుండఁ జూచుకొనునట్లాంధ్రగ్రంథ భాండాగారంబున నిట్టిపొత్తములు చేరకుండ జూచుకొనవలయును. మనమాతృభాషయొక్క రూపుచెడుట మనము చెడుటే యగును.

క్రిస్టియను తెలుగు.

తెలుగురాని యసమర్థులు బైబిలు మున్నగు క్రిస్టియనుమత గ్రంథములనువ్రాసివింత తెలుఁగొకండుదేశమునఁబ్రబలునట్లొనర్చిరి.ఇట్టి పొత్తములను నిరంతరము పఠించుచుండుటచేఁ దదోధ్బకులునునొక నూతనభాషనుగ్రహించి భాషించువారైరి. దేశమునకీ మతముక్రొత్తదైనట్లె తదోధ్బకుల భాషయునుగ్రొత్తదయ్యె. తన్మత ప్రచారమునకిట్టి భాషయనుకూలముగామి యటుండ తదీయసహవాస కారణంబున నిర్మలమగునాంధ్రభాష వన్నెతగ్గవదగుట కవకాశముగలిగె. దీనికినిదర్శనముగా, తెనుగుబైబిలు నుండి యొకటిరెండుదాహరణములనొసగెదను.

క్రిస్టియనుతెలుగునకు ఉదాహరణములు.

1. నీవు క్రీస్తువైనా అప్రవక్తవైనాఏలియావైనాకాకపోతే .. స్నానమిస్తున్నావని ఆయననుఅడిగిరి.

2. నీయింటిఆసక్తి నన్నుభక్షించెను.

3. దేవునిరాజ్యమునకు సాగుతున్నారు.

4. ఆకాశరాజ్యము తనకుమారునికి పెండ్లివిందుచేసిన వొకరాజునుపోలియున్నది.

5 ఆచొప్పునమాలో యేడుగురు సహోదరులు వుండిరి. మొదటివాడు పెండ్లాడి చనిపోయెను. అతనివల్ల సంతానములేనందున తనభార్యను తనసహోదరునికి విడిచెను. యేదోవానిపుట్టుకు రెండోవాడున్ను మూడోవాడున్ను మొదలైనవారు యీలాగే జరిగించిరి.

పుస్తకమంతయు నిట్టిభాషతోడనే వ్రాయబడినది. ఇట్టిగ్రంథములను జదువువారికెట్టిభాష యలవడునో, ఇందువలనాంధ్రమునకెట్టిహానిగు పొసగియుండునో వేఱుగవివరింప వలసిన యక్కర గలుగదుకదా.

బంగాళీభాష.

వంగదేశభాష కొన్నిసంవత్సరములక్రిందట మిగులహీనస్థితి యందుండెనుకాని యాదేశమున సంస్కృతభాషయందు పరిపూర్ణ పాండిత్యము గలిగియుండిన కావ్యకర్తలు వర్ధిల్లఁదొడంగి నంతన యాభాషయుమిగులయభివృద్ధిఁగాంచ నారంభించెను.ఇట్లుసంస్కృత భాషతోడ శీఘ్రమసన్నిహితసంబంధమేర్పడుటచేనాభాషలోసంస్కృత శబ్దములును సమాసములు నమితముగాఁజేరినవి. ఇట్లుసంస్కృత శబ్దభూయిష్ఠంబగు భాషాగ్రంథముల నాంధ్రీకరించు యత్నంబునమన దేశమునందలి నూతనకావ్యకర్తలాభాషలో వ్రాయబడియున్న కావ్యములలోని శబ్దజాలములనున్నవి యున్నట్టులె తెచ్చి యాంధ్రశబ్దములమన్య నతికెంపనారంభించిరి. ప్రయత్నపూర్వకముగా గ్రుచ్చఁబడిన నెమలియీకలతో నాడంబరముగాఁ దిరుగనెంచినకాకివలె సహజముగాఁదాము ప్రయోగింపఁ జాలనిదీర్ఘ సమాసములను బెండుముక్కలబోలు తమస్వంతపదములమధ్యఁ జొనిపివింతవాక్యరచనఁ జేయుగ్రంథకర్తలను నేడుమనముచూచుట సంభవించుచున్నది.

ఉదాహరణములు.

1. ప్రభాతవాయువు కొందఱకునైసాంగగ్లానిహరియించుచు కొందఱకు చింతాసంతప్త లలాటస్నిగ్ధంబుగావించుచు

2. అంతనోషధీ స్పృష్ట విషధరంబు భంగి గర్వితశైవాలిని అవనత ముఖియయ్యెను.

3. ఒకక్షుద్రకాయ బాలికాకృతినున్న యువతి.

4. నిర్దోష గఠినక్షుద్రమస్తకానులంబిత భుజంగాశితుల్యంబయిన నిబిడకుంచిత కేశభారంబు కంపంబునొందసాగెను.

శి. •ఎందు నీతి విహీనుని ♦ జెందునట్టి! సిరిని దిట్టుదురెట్లు దాఁ ♦ జేరె నతని
ననుచు భూజనులందఱు ♦ నినుము గూడి! యున్న యగ్నికిఁ బెట్టు రా ♦ కుండు నెట్లు. పింగళి.సూ.కళా.

ఇట్టి కావ్యములను గూర్చి వ్రాయవలసిన విషయములు పెక్కులుగలవుగాని గ్రంథవిస్తరభీతిచే వానినిట వివరించుట మానితిని. స్వభావవిరుద్ధమగు నిట్టిభాషవలన నాంధ్రముయొక్క మాధుర్య సౌకుమార్యములు చెడుటయును, నే సుగుణంబుల పెంపున తెలుగునకు (Italian of the East) అనుబిరుదు గలిగెనో యాగుణములు నానాట నశించుటయును దప్పక సంభవించును. కావునపాలములోనికలుపుతీయు కాపువానివలె బ్రకటింపదగి యుండని వికృతభాషామయ వాక్యములు వర్ధిల్లి మాతృభాషం జెరుపకుండఁ దగిన ప్రయత్నములు సేయుట భాషాభిమానుల కత్యంతకర్తవ్యమగు.

పూర్వకవుల కవితా మాధుర్యమునకుఁ గారణము.

పూర్వమువిద్యావంతులు కాఁగోరినవారుతగినగురువునాశ్రయించి వారియుపదేశానుసారముగా వరుసదప్పక పంచకావ్యాదులు ముఖస్థలము లగునట్లు చదివిభాషయందలి పదప్రయోగంబులం జక్కఁగాఁదెలిసికొని, కావ్యగుణదోషంబుల నెఱింగిన పిదపయే గ్రంథరచనజేయ నెంచెడివారు. అప్పుడైనను మొదటశతకంబులు మొదలగు చిన్నచిన్న పుస్తకములను వ్రాసి గురువుచూపిన మార్గములను దప్పకుండ నవలంబించుచు పండితాదరణీయమగు మనోహర కవిత్వలక్ష్మి యలవడినవెనుకనే కావ్యరచన కుపక్రమించెడివారు. అట్టివారువ్రాసినకావ్యములు రాజసభాపూజ్యంబులై ప్రకటితంబులగుచుండెను. ఇపుడన్ననో యూరూర నచ్చుకూటములు లెక్కకుమిక్కిలిగా నేర్పడియుండుటంజేసి యెవ్వరేయల్ప కార్యములనువ్రాసినను నవియచ్చువేయఁబడి ప్రకటింపబడుట కవకాశము గలిగెను. కావున తుదకు మనుచరిత్రయిట్టిదంచు నెఱుంగనివారుకూడ దాము గవులమంచుఁ బేరుగాంచు నాతురత నిచ్చవచ్చినట్లెల్లఁ బొత్తములనల్లి బిల్లిగానల్లి యెల్లయెడలఁ గొల్లలుగా వెదఁజల్లఁగల్గిరి. గుణహీనములగుకావ్యము అచిరకాలంబున నంతరించుట నిక్కువంబెయైన నవి యున్నయల్పకాలంబుననైనభాషకుఁగొంత దోషము గలుగజేయక మానవు. కావున నిట్టివి పుట్టకుండుటకు వలయునుపాయంబారయనగు. ఆంధ్రభాషకీవరకె యసమర్థులగు కవులవలనఁ గల్గిననష్టమమితమనఁ జను, నింకను నుపేక్షించెద మేని నిర్మలాంధ్రభాషాసంరక్షణ యసాధ్యమగు కార్యమగును.

మనభాష చెడకుండ కాపాడుమార్గములు.

ఆంధ్రభాష చెడకుండ కాపాడుటకుఁ గొన్నియుపాయములుగలవు. మనదేశమునందు ప్రకటింపబడు పుస్తకములు సాధారణముగ వార్తాపత్రికాధిపతులకు విమర్శనార్థము పంపబడుచుండును పత్రికాధిపతులు సర్వసామాన్యములగు కొన్నిపొగడికోలిమాటలు వ్రాసియూరకుండక, యెవరురచించిన గ్రంథములైనను నామూలాగ్రముగ విమర్శించి గుణములనేగాక దోషములనుకూడ శంకింపక చూపవలయును. ఏపొత్తమైనఁ బ్రకటించుటకుఁ దగియుండకున్న నది యిట్టిదంచు జనసామాన్యమునకుం దెలుపవలయును. అట్టిపొత్తములను ముద్రించు శాలాధికారులు ముందువానిం జదివిచూచి యవిభాషం జెరుపునట్టివైనచో ముద్రణకంగీకరింప కుండవలయును. రాజకీయవిధులను గ్రంథకర్త ఉల్లంఘించకుండునట్లు వారెంతశ్రద్ధతోఁజూచుకొందురో అంతశ్రద్ధతోడనే నిర్మలభాషావిధులను గూడ వారుల్లంఘించకుండఁ జూచుకొనవలెను. కేవలద్రవ్యార్జనముకన్న మాతృభాషాసంరక్షణము ముఖ్యపురుషార్థ మగుంగదా. ఇట్లు ముద్రణాధికారులును, వార్తాపత్రికాధికారులును నిర్మలభాషావన పరాయణులగుదురేని కొంతకాలము కడచినవెనుకనైన మనభాష తొల్లింటి లావణ్యమును లాలిత్యమును గాంచుననుటకు సందేహములేదు.

నూతన గ్రంథకర్తల కొకవిన్నపము.

సహోదరులారా! ఆంధ్రభాష ప్రయోగమే శరణముకాఁగలది కావున ప్రామాణికగ్రంథరాజములను మనమామూలాగ్రముగఁ జదివి యందలి పదప్రయోగత్వముం జక్కఁగఁదెలిసికొనినంగాని నిర్దుష్టమగు రచనమునకుఁ బట్టుపడదు. ఇంగ్లీషుభాషను జక్కఁగావ్రాయగల్గుటకు మనమెన్నిసత్కావ్యములను బునఃపునః పఠింప వలసియున్నదో మనమెఱుంగని సంగతికాదు. కావున నాంధ్రభాషయందు నుమనుచరిత్ర వసుచరిత్రలను నైషధమును రాఘవపాండవీయః ముఖస్థములగునట్లు పఠించి కవిత్రయము వారికావ్యరత్నమును మొదటినుండి చివరవరకు శ్రద్ధతోఁజదివి కళాపూర్ణోదయము ప్రభావతీప్రద్యుమ్నము పారిజాతాపహారణమువంటి లలితవాక్య శోభితంబులగు ప్రబంధములను గొన్నింటినినైన నవలోకించు వఱకును మనముసొంతకవనముఁ జేయ నెంచఁగూడదు.

మఱియొక విన్నపము.

ఇతర భాషలలోఁగల గ్రంథములనాంధ్రీకరించు నపుడాగ్రంథములోని వాక్యములున్నవియున్నట్లు తెలుగుమాటలతోఁ గూర్చక వానియర్థతాత్పర్యములను ముందుఁ జక్కఁగాఁ దెలిసికొని ఆయాభావంబుల నాంధ్రభాషలోనెట్లు వివరింతురో అట్లు వ్రాయవలయును. ఇదిమిగుల కష్టకార్యమగుటెఱుంగుదును. ఉభయభాషలయందును జక్కనిప్రజ్ఞగలవారే యట్టికార్యములనిర్వహింప సమర్థులు. కావునమనకట్టి సామర్థ్యమున్ననే యట్టిగ్రంథరచనకుం బూనుకొనవలయును. లేకున్నమనము మనభాషకు మేలుసేయుటకు బదులు గొప్పకీడే చేసినవారమగుదుము.

భాషాభిమానముచేఁ బురికొల్పఁబడి వ్రాసిన ఈహితోపదేశంబులను సుహృదులనురాగభరితమానసులై యామోదించుచు నిరంతరమునిర్మలాంధ్రభాషాపోషణమునకుం దగినమార్గంబులరయుచుందురుగాత.

104(a)

పార్వతీపరమేశ్వరులు.



ఏసుక్రీస్తు.

గౌతమబుద్ధుడు, సుజాత.

జోరాస్టర్.

శ్రీ రా మ కృ ష్ణ ప ర మ హం ౦ స.



శ్రీశృఙ్గగిరిపీఠస్థసచ్చిదానన్దనృసింహభారతీస్వాములు.



ఈశ్వరచంద్ర విద్యాసాగరుఁడు.



స్వామి దయానంద సరస్వతి.

(104(C))



కే. ఆర్. కామాగారు.



కౌంటు టాల్ స్టాయి.

వివేకానందస్వామి.



హెన్రీడ్యూనాంటుగారు.

104 (d)



శ్రీ శశిపాద బెనర్జీగారు.

పండిత శివనాథ శాస్త్రిగారు.

బ్రహ్మానంద కేశవ చంద్రసేను.

మహర్షి దేవేంద్రనాథ టాగోర్.

క్రైస్తవమత విమర్శనము.

మ. రా. శ్రీ, మల్లాది - వేంకటరత్నము బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.

మన దేశస్థులనేకులు క్రైస్తవమతమనఁగనే మిక్కిలి భయపడెదరు. అందులకుఁ గారణములు లేకపోలేదు. క్రీస్తుమతబోధకులు హిందూమతమందలి లోపములని తామెంచుకొనువానిని సదా ఖండించుచుండుటయును, తమమతమే లోకోత్తమమైనదని బోధించుటయును, కులభేదములులేక సకలజాతులవారియొద్ద సన్నోదకములను గైకొనుటయును, అట్లేవారి మతము నవలంబించువారును చేయుచుఁ, దమబంధుమిత్రాదులను విడనాడవలసి వచ్చుటయును మనవారట్లు భయపడుటకుఁ గొన్నికారణములైయున్నవి. ఈవిషయమునఁ గ్రీస్తుమతబోధకులును మన దేశస్థులునుగూడ మిక్కిలిపొరపడుచున్నారు. క్రీస్తుమతముయొక్క వాస్తవార్థమును మనముచక్కఁగాఁ బరిశీలించినయెడ దానిలోని సారాంశములన్నియును సర్వమతములవారు నొప్పుకొనవలసినవేయని తెలియకమానదు. దానియాథార్థ్యమును దెలిసికొననందుననే క్రీస్తుమతబోధకులును సామాన్యక్రైస్తవులును మిక్కిలిపొరపడి నిష్కారణముగా వైషమ్యములకుఁ జోటిచ్చుచున్నారు. అందువలన మనదేశస్థులు క్రీస్తుమతమునుగూర్చి తప్పులైన యభిప్రాయములుకలిగి మిక్కిలివిరోధించుచుఁ గ్రైస్తవులను మాలమాదిగలతో సహానులనుగాఁ జూచుట కటస్థించుచున్నది. ఇదియంత శ్లాఘ్యమైనదికాదని వేరెనుడువనేల? ఈమతము మనదేశమందిప్పుడు ప్రబలనారంభించినదిగాన విద్యావంతులందఱును దీనినిబరిశీలించి దీనిలోని సత్యాసత్యములను గ్రహించుట యుక్తము. "సద్విద్యయెందున్నఁజేకొనవలయు"నని మనకొకశ్వరుఁడొక్కఁడు చెప్పియున్నందున నీమతమం దేవిషయములైనను మనకుఁగ్రొత్తవియున్నపక్షమున వానినంగీకరించుట బుద్ధిమంతుల లక్షణము. కాబట్టి క్రీస్తుమతములోని ముఖ్యాంశములనిచ్చట సంగ్రహముగాఁ దెలిపెదను.

యేసుక్రీస్తనునతఁడు ఇప్పుడుసిరియా లేక పాలస్తీనా అనఁబడు దేశములో రమారమి రెండువేలయేండ్లక్రిందట జీవించియుండెను. అతఁడు యూదులనెడి జాతివారిలోఁజేరినవాఁడయి ముప్పదియేండ్ల యీడురాఁగానే తన దేశస్థులలో మతవిషయమయిన దిద్దుబాటులను జేయుటకుఁ బూనుకొనెను. మనదేశస్థులలోవలెనే ఆయనదేశస్థులలోను ఆకాలములందొక విధమైన కులభేదముండెను. వారు తామేసర్వేశ్వరునియొక్క బిడ్డలమై యున్నామనియును లోకములోని తక్కినదేశస్థులందఱును దేవునిచేతఁ దృణీకరింపబడుచుందురనియును వారునమ్మి,మనదేశస్థులు మాలల నెట్లిపుడుచూచుచున్నారో అట్లేవారును ఇతరదేశస్థులనందఱియెడల నటించెడివారు. ఇదియునుగాక యూదులలో ననాచారములును దురాచారములునుగాలక్రమమునఁబెరిగి దైవారాధనమన్న హాస్యాస్పదమైయుండెను. వారు బాహ్యాచారముల నెక్కువగా గణించుచు, మనుష్యమాత్రుల మెప్పును సంపాదించుకొనఁ గోరినవారై, తమహృదయములందు నిజమైన దైవభక్తి లేనివారయి యుండిరి.

యేసుక్రీస్తు తనపూర్వులమతమిట్టి క్షీణదశకుఁ దేఁబడియుండుటచూచి, దానినిసంస్కరింపఁ బూనుకొనెను. దేవుఁడొక్కఁడే యున్నాఁడనియును, ఆయన యాత్మస్వరూపుఁడనియును, అందువలనఁ బ్రతిమారాధన మంగీకారయోగ్యమైనది కాదనియును, దేవునినారాధించువారు మనుష్యుల మెప్పువడయుటకుఁగాక తమహృదయములలో యథార్థముగా నుపాసింపవలసినదనియును, యేసుక్రీస్తు

ఆ. వెల్ల మడుఁగుఁగొంక ♦ విచ్చిన రీతిఁ బా, లారఁ బోసినట్టి ♦ యందముగను
బిండిఁ జల్లినట్లు ♦ పండువెన్నెలలుగా, యంగఁదొడఁగెఁ జెలువమరసంతఁ. పింగళి. సూ. కళా.

బోధించెను. మఱియునాయన తనదేశస్థులు దేవునిదృష్టి యందొక విశేషమైన జనులుకారనియును, లోకమందలి సమస్తదేశములవారును దేవునిబిడ్డలేయైయున్నారనియును, దేవునిదృష్టియందు మనుష్యులందఱును సమానులే యనియును, లోకములో మానవజన్మమెత్తినవారందరును సోదరులవంటివారైయున్నారనియును అందువల్ల వారందఱు నొండొరులను బ్రేమించుచు, తమ్మునుబోలె నితరుఁనందఱిని జూచుచుండవలెననియును బోధించెను.

ఇట్టిబోధను ఆయనకొన్ని యుపమానముల మూలముగా తనదేశస్థుల హృదయములలో నాటఁజూచెను. ఆయనమిక్కిలి సాత్వికుఁడైయుండితనబోధ కనుగుణముగఁ దానునుజేయుచు, మనుష్యులందఱెట్టి సత్ప్రవర్తనము కలవారైయుండవలెనో తన నడవడి మూలకముగా దృష్టాంతపఱిచెను. "మోక్షమందలి మీతండ్రి (అనఁగా దేవుఁడు) యెట్లుపరిపూర్ణుఁడైయున్నాఁడో, అట్లే మీరును బరిపూర్ణులైయుండుఁడు" అనియాయన తనశిష్యులకు నేర్పెను. ఆయనపరోపకారబుద్ధి నితరులకు సదా మేలుచేయుచుండి, తనశిష్యులునట్లే చేయుచుండవలయుననియు బోధించెను.

ఆయనచెప్పిన యుపమానములలో నొకదానిని యిచ్చట దృష్టాంతముకొఱకుఁ దెలిపెదను. ఒకవకీలు యేసుక్రీస్తు వద్దకువచ్చి 'అయ్యా! నేను మోక్షమునకు బోవుటకేమిచేయవలెన'ని యడిగెను. వేదములో నేమనియున్నదని ఆయనవానినడిగెను. అతఁడు నీదేవుఁడైన ప్రభువును నీయావచ్ఛక్తితోడను మనస్ఫూర్తితోడను ప్రేమింపుము; నీపొరుగువానినిగూడ నిన్నువలెనే ప్రేమించుకొనుము. అనియున్నదని ప్రత్యుత్తరమిచ్చెను.నీవనినదిసరి. అట్లు చేయుము, నీకుముక్తికలుగునని యేసుక్రీస్తనెను. అతఁడుతాను సత్పురుషుడననిపించుకొనుటకొరకు అయితే నాపొరుగు వాఁడనఁగా నెవఁడు అనిప్రశ్నించెను. అందులకు యేసుక్రీస్తు ఇట్లుప్రత్యుత్తరమిచ్చెను:— "ఒకమనుష్యుఁడు ఒకయూరినుంచి మఱొకయూరికిఁ బయనమైపోవుచుండెను. మార్గమందు వానినిదొంగలుకొట్టి దోచుకొని ప్రాణావశిష్టునిగ విడిచిరి. అప్పుడాకస్మికముగా నొకపూజారి యామార్గమునఁ బోవుటతటస్థమయ్యెను. అయితేఅతఁడు వానినిజూడఁగనే దూరమునకుఁ దొలఁగిపోయెను. అట్లేమఱొకనిష్ఠాపరుఁడును జేసెను. తుదకాదేశస్థులకు గిట్టని మఱొక ప్రయాణికుఁడు ఆమార్గమునబోవుట తటస్థించెను. అతఁడు దొంగలచేతఁ జావగొట్టఁబడి పాఱవేయఁబడినవానిని జూచి, జాలిపడి, తనవద్దనుండిన నూనెను వాని గాయములమీఁదఁబోసి, కట్లుకట్టి, తన బండిలోనెక్కించుకొని, యొకసత్రమునకుఁ గొంపోయి, వానికిఁజికిత్సచేయించెను. తానుమఱలవచ్చువఱకు వానినిగాపాడవలసినదని సత్రపుయజమానునితోఁజెప్పి, ఆయనకు ఖర్చులకిచ్చి, అతఁడువెళ్ళిపోయెను. ఈముగ్గురిలో నెవరు దొంగలలోఁబడినవానికిఁ బొరుగువాఁడని యేసుక్రీస్తడిగెను. ఆవకీలు వాని కుపకారముచేసినవాఁడే యని ప్రత్యుత్తరమిచ్చెను. 'నీవునువెళ్ళి అట్లేచేయుము' అనియేసు చెప్పెను.

ఇట్టి బోధలలో నేమితప్పున్నది? అయిననిది యాయనదేశస్థులకు సమ్మతముకాకపోయెను. నిజమాడిననిష్ఠురమన్నట్లు ఆయనవారిలోని లోపములనుగనుపఱిచి వారిని గొప్పదశలోనికిఁ దెచ్చుటకుఁ బ్రయత్నించుటయే వారిమనస్సులలో విరోధకారణమయ్యెను. ఆయన సత్యమతవిషయిక ప్రసంగములనేచేసెనుగాని యెన్నఁడును రాచరికపు వ్యవహారములలో వేలుపెట్టుకొనలేదు. ఒకప్పుడాయన విరోధులు తంత్రబుద్ధితో నాయనను చిక్కులలోఁ బెట్టజూచినపుడు, ఆయనచక్రవర్తికిఁ జెల్లవలసినవానిని ఆయనకుఁ జెల్లింపుఁడు, దేవునికి సమర్పింపవలసినవానిని దేవునికి సమర్పింపుఁడు అని యాయన వారితో స్పష్టముగాఁజెప్పివేసెను. అయినను వారాయనమీఁద లేనిపోని యపరాధములుమోపి యాయనను జంపించివేసిరి.

యేసుక్రీస్తుచరిత్రమును మిక్కిలిసంగ్రహముగా నిచ్చటసూచించితిని. దీనిలో నేమిలోపములున్నవి? చదువ

అమృతాంజన మన్నినొప్పులకు సిద్ధౌషధము. జనుల యసమానాదరణమె దీనికి దృష్టాంతము. వెల 0-8-0
జంతువాతహారి:— నులిపురుగులను ఏలికపాములను వెడలగొట్టును. చిన్నపిల్లలకమూల్యమయినది. దీనివెల 0-8-0.

రులె యోచింపఁగలరు. ఈయనచరిత్రమును మన దేశస్థులలోఁ బూర్వాచారులును మిక్కిలి శిష్టాచారులునైన కొందఱు పండితులుచదివి యేసుక్రీస్తొక మిక్కిలి గొప్ప ఋషియని నాతోఁజెప్పియున్నారు. మనమితర దేశస్థుల చరిత్రములనుజదివి వానిలోని మంచిసంగతులను గ్రహించుచున్నాముగదా! ఆలాగే యేసుక్రీస్తు చరిత్రములోని మంచిసంగతులను గ్రహించుటకు మన మేల వెఱవవలెను?

ఆయనచరిత్రము క్రైస్తవుల వేదమైన బైబిలనెడి గ్రంథములోని సువార్తలనెడిభాగములో నున్నది. ఆసువార్తలు యేసుక్రీస్తుయొక్క ప్రథమశిష్యులు కొందఱు వ్రాసినవి. యేసుక్రీస్తే తనచరిత్రమును స్వయముగా వ్రాసియున్నయెడల లోకమునకెంతయో మేలైయుండును. అట్లువ్రాయకుండుట మనదురదృష్టము. మహమ్మదుగారుతప్ప మతేమతోద్ధారకుఁడును స్వయముగాఁ దన మతప్రామాణికమగు గ్రంథమును వ్రాసియుండ లేదు. మహమ్మదుగారైనను దనమతగ్రంథమును వ్రాయవలెనని యుద్దేశపూర్వకముగాఁ బూనుకొనక అప్పుడప్పుడు సమయోచితముగా వ్రాసియుంచిన కాగితములను ఆయనశిష్యులు ప్రోగుచేసి ప్రకటించిరి. అందువల్లనే కురానులోఁగొన్ని యసందర్భములు కాన్పట్టుచున్నవి. అట్లేబైబిలులోనున్న సువార్తలనెడి క్రీస్తుచరిత్రములను శిష్యులు బహుకాలముకడచినపిదప వ్రాసియున్నందున, వానిలోను గొన్నిలోపములు కాన్పించుచున్నవి. కనుక ఆగ్రంథములను మనముపరిశీలనాబుద్ధితోఁ జదువుకొని, వానిలోనసంగతములైన యంశములను విసర్జించి, నిజదైవారాధనమునకు సాయపడువిషయములను మాత్రమే చేకొనవలయును.

నేనిప్పుడువ్రాసిన విషయములలో నేవి హిందూమతగ్రంథములలోలేవని కొందఱడిగెదరేమో? అట్టియున్న విషయములను మనమితరమతగ్రంథములలోఁ గూడ నున్నవని కనుఁగొనుట మనకేమంచిదికాదా? అట్టివానినిముఖ్యముగా నాచరింపవలసినదేగదా. మనగ్రంథములలో లేనివిషయము లేవియైనను క్రీస్తుమతములో నున్నపక్షమున నట్టివానినిగూడ మనము గ్రహించుట యుక్తమేగదా. మనశాస్త్రములలోలేక యితర దేశస్థుల శాస్త్రములలోనున్న నూతనాంశములను మనమిప్పుడు గ్రహించుచుండుటలేదా? మతవిషయములలోమాత్రము మనమేల భేదబుద్ధి నగుపఱుపవలెను?

క్రీస్తుమతము నవలంబించుట యనఁగా మనబంధుమిత్రాదులను శుద్ధముగా విడనాడుటయని తలపకుఁడు. క్రీస్తెన్నఁడునట్లు బోధించియుండలేదు. తనబోధనుగైకొని తనమతము ననుసరింపఁగోరువారు తమయావచ్ఛక్తితోడను దానిననుసరించి తనబోధప్రకారము వారినడవడిని దిద్దుకొనవలయుననియును, అడ్డగోడమీఁది పిల్లివలెనిటుచేయకను అటుచేయకనుఉండి చెడిపోవగూడదనియును ఆయనబోధించెనేగాని, మనబంధుమిత్రాదులను విడిచిపోవలసినదని బోధింపలేదు. ఐహికవిషయములలో మనమెట్లు మనకుమంచివనితోఁచిన యభిప్రాయముల నవలంబించుచున్నామో, అట్లే యాముష్మికవిషయములలోను మంచివని మనకుఁదోచినమార్గముల నవలంబించుటకుగూడ మనము స్వేచ్ఛాపరులమై యుండవలయును. ఏదేనిమనలను జెఱచునదైనయెడల దానినుండి మనము దూరమునకుఁ దొలగియుండుట శ్రేయస్కరమైనపద్ధతి. అట్లే క్రీస్తుమతములోని సద్విషయముల నవలంబించుటవల్ల మనకుఁగీడేమియైనను గలుగునని మనకుఁదోచినచో మనముదాని ననాదరించుట మంచిమాటయేకాని సద్విషయముల నవలంబించుటవలనన్నెన్నఁడైననుగీడుగలుగునా? మంచిదోవలోనడచువారికి గీడుసంభవించెనేని దానిని విసర్జించుటయేయుక్తము. అట్లుగాక, చెడ్డత్రోవలలో నడచుటవల్లనే చెఱుపుసంభవించుచున్నందున, సమస్తమతములును సమస్తశాస్త్రములును మనము దుర్మార్గములనుండితొలఁగి సన్మార్గముల నవలంబింపవలయునని బోధించుచున్నవి.

నాటకచరిత్ర.

మ.రా.శ్రీ, కోలాచలం - శ్రీనివాసరావుగారిచే వ్రాయఁబడినది.

ఆర్యావర్తమున నాటక జననాభివృద్ధులను గుఱించిన విషయముగాని- నాటకప్రదర్శన వ్యాప్తి యెంతవఱకునుండిన విషయముగాని తెలిసికొనుటకుఁ దగిన సాధనములు దొరకవు. అయినను విద్యాప్రావీణ్యతఁ గనుటకు మన పెద్దలేర్పఱచిన పద్ధతి ననుసరించి పూర్వకాల పండితులనేకులు గ్రంథములను ముఖస్థముగనుంచికొని వానిని తమ సంతతికిగాని తమ శిష్యులకుఁగాని నేర్పుచున్నందున ననేకగ్రంథంబులు పరమతస్థుల పాలంబడి పరశురామప్రీతి గనకను, రామబాణాది క్రిమికీటికాది కంటకముల బాఱికిఁ జిక్కకను నిలిచెను. అట్టిగ్రంథములేయిపుడచ్చుపడి మన మెల్లరము జదువుటకు లభించినవి. అనేక గ్రంథములు నామమాత్రమునకైనను నిలువక యెటులనో యడుగంటినవి. పూర్వకాలపుఁ జరిత్రాంశములు మనకు లేనందున నే విషయముగాని యిదమిద్ధమని నిర్ధరింపనలవిలేక యిటులుండు నని యెడి యూహలపై నూహలల్లుటకు మార్గములు దొరికినవి. నిజము తెలియని కారణంబున నూహాజనిత వాదంబులు బలమైనవి. మనకు సంబంధించిన యెట్టి విషయంబునను శోధనాసమర్థులగు నాంగ్లేయులుగాని యితర పాశ్చాత్యులుగాని యెటునిర్ధరించి వ్రాసిరో యని వారి గ్రంథంబు లన్వేషించునంతటి స్థితి సంభవించినది. ఇట్టిసందర్భములుంటబట్టి పూర్వకాలపు స్థితిగతులువ్రాయ నెట్టివారును వెనుదీయుదురు. అట్టివారిలో నేనొకఁడను. కావున నేనిందుఁబొందుపఱచిన నాటక చరిత్రాంశములందెద్ది యయిన లోపముండిన దానిఁ దిద్దినగును.

2. ఆర్యావర్తమునఁ బండితులనేకులు పూర్వకాలంబున ననేకవిధ నాటకంబు లసంఖ్యాకంబులుగ వ్రాసియుందురని నేఁదలంచెద. ప్రస్తుత మచ్చున నగపడు నాటకములు బహుస్వల్పముగనున్నవి. అనేక నాటకములు పేరునకైనను నిలువక నశించియుండవచ్చును. నాటకాంత సాహిత్యమని బిరుదందిన పండితులు పలువురార్యావర్తం బెల్లెడ నిండియుండిన కాలంబున నింతటి స్వల్పములగు నాటకములుమాత్రమే వ్రాసినారని మనము తలంచుట కేమార్గము నగపడదు. ఇఁక మనకుఁ బ్రస్తుతము దొరకిన కొన్ని నాటకములైనను మన పూర్వికులు పాత్రలచేఁ బ్రదర్శింపఁబడఁజేసిరా? అటుగాక కేవల పఠనమాత్రమునకు వ్రాసియుంచిరా? యను విషయమును గుఱించి సైతము నిర్ధరించుటకు మనకు నేచరిత్రాంశములులేవు. అయిన నీనాటకములకుఁ గలిగిన దృశ్యప్రబంధము, రూపకము లను ప్రఖ్యాతనామంబులే యవి ప్రదర్శనంబునకుఁగానే పండితులు వ్రాసిరను విషయమును నిర్ధరించుచున్నవి. నాటక ప్రస్తాపనలో, నెచటను దిదృక్షువులుగ వచ్చిన సభ్యులను వర్ణించుచు వారి మన్ననఁ గోరుచుంటఁ జూడఁబ్రతి యొక నాటకము ప్రదర్శింపఁబడినదియని కాని ప్రదర్శించుటకయి వ్రాయఁబడినది యని కాని మనము నిస్సందేహముగ నూహింపనగును. బౌద్ధమత వ్యాప్తిబలమయినతఱిఁ గృష్ణమిశ్రయను పండిత శిఖామణి ప్రబోధచంద్రోదయమను వేదాంత నాటకము వ్రాసెననియు, నది విశేషముగఁ బ్రదర్శింపఁబడుచుండెననియును దానినిఁ జూచిన బౌద్ధు లనేకులు తమ మతవాదములను వదలిరనియును బౌద్ధమతస్థుఁడగు మగధరాజు తన యాస్థాన పండితులఁగూడి మిథిలానగరంబునకుఁబోయి యానాటక ప్రదర్శనంబుఁ గని వంతసించి తన మతమునందలి పట్టుదల మానెననియు నొక చరిత్రకారుఁడువ్రాసినాడు. డిల్లీనగరంబును నాదర్షా నశింపఁజేయునపుడొక తుక్కయాయాయను నటుఁడు నాటకంబాడి తన నైపుణిఁజూపి నాదర్షా ప్రసాదమునకుఁ బాత్రుఁడై జనుల బాధతప్పించెనని హిందూదేశ చరిత్రకారుఁడొకఁడు లిఖించెను. పై సందర్భ విషయములు మనము చక్కఁగ నాలోచించినయెడల మన పూర్వికులచే వ్రాయఁబడిన నాటకములు చదువుటకుమాత్రము వ్రాయఁబడినవికాని ప్రదర్శనమునకు లిఖింపఁబడినవి కావని నిర్ధరించుటకు సాధ్యముకాదు. ఎపుడెక్కడ నెవరిచే మనపూర్వికుల నాటకంబులు ప్రదర్శింపఁబడెనను విషయము చర్చించుటకు మాకుఁదగినన్ని సాధనములులేవు. పాశ్చాత్యులిపుడు 2500 సంవత్సరముగఁ బ్రదర్శించుచువచ్చిన నాటకము లెన్నఁడెవరిచే నెచట ప్రదర్శింపఁబడెనో యానాటకములందెవరు భూమికలు ధరించిరో యను విషయములు చక్కఁగ వ్రాయఁబడినవి కావున వారి నాటకవిషయములనుగుఱించి నిస్సందేహముగ వ్రాయనుత్సాహంబు గలుగుచుండును.

3. నాటక ప్రాచుర్యము ప్రపంచంబునందెల్లెడఁ బ్రారంభమున దేవతాసంబంధేతి వృత్తావలంబనము కలిగియున్న దనుటకు సందియంబులేదు. అనేక పౌరాణిక కథలేమి వేదాంతవిషయములేమి జనసామాన్యమునకు బోధపఱచుటకు సాధ్యమయిన సులభమార్గములు దృశ్యప్రబంధము లగునుకాని వేఱెవ్వియుఁగావు. పాశ్చాత్యులనేకులు విద్యావిహీనులైయుండు కాలమున నచ్చటి మతాచార్యులు తమతమగ్రంథములు వారికిబోధించుటకు వేఱేమార్గముగానక ముఖ్య

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి.
ఈపోలిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము.

విషయములు రూపకములుగ వ్రాసి వానిని దాసే ప్రదర్శించుచు వచ్చిరి. ఇటులొనరించుటచే ననేకులకుమతాచార విషయములు బోధపడెను. ఈమత విషయంపు నాటకములకు "మిస్టరీస్, మిరకల్సు" అను ప్రఖ్యాత నామమచట గలిగెను. ఇవి మన ప్రబోధచంద్రోదయనాటకములఁ బోలినవి. ఈ నాటకముల ప్రాచుర్యము పదునైదవశతాబ్దమువఱకుఁ బశ్చిమఖండమునఁ బ్రబలియుండెను. క్రీస్తునకు నాలుశతాబ్దములకు మున్నే గ్రీసుదేశములో "యిల్యూషినియాన్" అను నాటకములు దైవసంబంధములుగా నుద్భవించి పిదప వివిధవిషయాధికశాఖలచేఁ బ్రబలెను. గ్రీకులనేకులు చదువురానివారయినను వారనేక నాటకములు విని దానిచే విద్యాప్రావీణ్యముగని రాజకీయవ్యవహారములందుఁ దార్కికుల రీతిగా వాదములు సలుపుచుండిరి. కేవల ప్రాచీన నాటక కవుల ముఖ్యోద్దేశము, జనులకు దైవభక్తియు విద్యాభివృద్ధియు, నీతి పథావలంబనము నాటకప్రదర్శనములచే గలుగవలెననికాని, వానినుండి చెడుగుకలుగవలెననికాదు. నాటకప్రదర్శనములచేఁ జెడుగే నాటికిఁ గలుగదు. ఈవిషయమున ననేకులాంగ్లేయ పండితుల తాత్పర్యము నా తాత్పర్యమును బలియపఱచుచున్నది. ప్రొఫెసర్ బ్లాకీయనెడి యాంగ్లేయ పండితశ్రేష్ఠుఁడొకడీఁ విషయమును జర్చించుచుఁ బూర్వకాలంబున నాటక రంగస్థానము విద్యాపీఠముగ నుండెననియును నాటకములఁజూడ నపేక్షింపనివారు వాని స్వారస్యమును గ్రహింపఁజాలని బుద్ధిహీనులనియును వ్రాసినాడు.

4. మనప్రాచీన నాటకోత్పత్తిస్థాన మార్యావర్తమనుటకు సందియములేదు. పరదేశములనుండి తెచ్చికొని పెంచుకొన్నవికావు. పర్షియన్ దేశస్థులుగాని అరెబ్బులుగాని ఈజిప్షియనులుగాని హిందూదేశమునకు వచ్చినపుడు వారికి నాటకసమాచారమే తెలియదు. మహమ్మదీయులు దండెత్తినపుడు వారికి నాటకములులేవు. కావున ప్రాచీన నాటకములకుఁ బారదేశిక సంపర్కమేమియు లేదు. పాశ్చాత్యులలో నాటకబీజ మంకురించుటకు బహుకాలము మున్నే మన నాటకములు ప్రబలి ఫలవంతమయి జీర్ణదశకు దిగియుండెను. నాటకమునకుఁ బ్రకృతిబీజములగు గానాభినయ నృత్యభాషలార్యావర్తమున నెన్నియో యుగములకుమున్నే యుద్భవించినవి. వ్యాకరణ గ్రంథకర్తయగు పాణినికాలమునకు మున్నే నాటకములాకృతిని బూనినవి. భరతాచార్యులు వీనికన్నిటికిని గారణభూతులని పెద్దలువాడుచున్నారు. అయితే వారిగ్రంథమిదియనిగాని వారిసూత్రములే యివియనిగాని, నిర్ధరించి యెవరును చెప్పఁజాలరు. భావ రాగ తాళ మేళనమునకు "భరత" యనుశబ్ద మక్షరసంకేతవాచకమని కొందరి యభిప్రాయము. అటులనే "స-రి-గ-మ-ప-ధ-ని" యను సప్తస్వర సాధనాతి ప్రావీణ్యముగలది సాని. ప్రథమాంత్యాక్షర సంకల్పనమున "సాని" యను సంకేతవాచకమేర్పడినదని కొందఱి తాత్పర్యము. ఎవరి తాత్పర్య మెటులుండ నీ నాటకములార్యావర్తములోనే పుట్టిపెరిగినవనుటకు సందియములేదు. నిష్పక్షపాతంబునఁ జూచు పాశ్చాత్యపండితులు సైతమిదే తాత్పర్యమిచ్చినారు. ఇఁక మృచ్ఛకటిక శాకుంతలాది నాటకములకు మున్ను నాటకములుండలేదని తాత్పర్యపడుట సమంజసముగాదు. దూరాలోచనపరులమై యానాటకముల భాషానైపుణిని బరిశీలించిన యెడలఁ దన్నాటక కర్తలెన్నియో నాటకములుచదివి వాని సారమంతయు గ్రహించి తమ సాహిత్య ప్రావీణ్యముచక్కఁగ వినియోగించిపై నాటములు వ్రాసిరనుటకు సందియ ములేదు. పదునాఱవశతాబ్దమువఱకుఁ బాశ్చాత్యులలో లిఖితరూపకమైన చరిత్రలెవ్వియులేక షేక్స్పియర్ నాటకములు మాత్రము దొరకియుండినసో షేక్స్పియర్ నాటకములకు నాదికారణభూతుడనియుఁ నంతకుమున్ను నాటకములుండలేదనియును వాదములు గలుగుచుండెడును. అయితే మనహిందువులకు నంటిండార్భాగ్యదశ పాశ్చాత్యులకునంటలేదు. వారేవాదమువచ్చినను లిఖితరూపకమయిన సాక్ష్యముదెచ్చుచున్నారు. మనకాబలములేదు.

5. మనప్రాచీననాటకను లన్నియును మోదాంతములుగఁ బరిణమించుచుండెను. ఇతివృత్తమంతయు ఖేదస్వభావమున నిండియుండినను కవులెటులయినను దానిని మోదాంత మగునటుల మార్చుచుండిరి. ఇప్పటికవులాపద్ధతిని మార్చి విషాదనాటకము లనియును, మోదాంతనాటకములనియు నేర్పాటొనరించినారు. పాశ్చాత్యులలో సైతమిట్టి మార్పులు మొదటినుండి కలుగుచువచ్చినవి. ఇఁక నాటకములో నుండఁదగిన కాలదేశకర్మైక గుణత్వమును గుఱించిపాశ్చాత్యులేకాభిప్రాయులైలేరు. మనప్రాచీనుల మార్గావలంబనము సులభసాధ్యముకాదు. దేశకర్మైకగుణత్వ మెటులయిన సాధింపనలవి యగునుకాని కాలైకమత్యమును సాధింపఁ గష్టసాధ్యమనినేనెన్నెద. ఇట్టివివిధవిషయ మేళనముకలుగఁజేయుట కష్టమని యెంచికొంబోలు పాశ్చాత్యులు తమనాటకములయంకములకు విభేదనమేగాక రంగవిభేదన మొకటి హెచ్చుగఁ గల్పించి నాటకసరణిసులభముగులా గొనరించిరి. మనప్రాచీననాటకకర్తలు సైతము పైగష్టములు గుర్తెఱిఁగి యొకయంకములోనే ప్రదేశాంతరములని కల్పించిరి. ఈమార్పుచే నొకయంకమున రాఁదగిభూమికల సంఖ్యాతిశయ కష్టముసైతము తగ్గుచున్నది. తెరల ముచ్చటహెచ్చుచున్నది.

6. ఆర్యావర్తమునందుండిన కేవలప్రాచీన నాటకకర్తలు కంసవధ, బలిబంధనము మొదలగు దివ్యేతివృత్తములుగల నాటకములు ప్రదర్శించుచుండిరి. పిదప మర్త్యేతివృత్తములుగల మృచ్ఛకటిక ముద్రారాక్షసాదినాటకములు ప్రబలెను. దినక్రమముగ దివ్యమర్త్యోభయ సకలితేతివృత్తములు నాటకములుగఁ గలిగి ప్రస్తుతము

కం. సుఖమున సుఖము లభింపదు, ప్రకరవ్రతములకు నియమ ♦ పద్ధతులకు ను
న్ముఖుఁడై వానఁ జరించిన, నఖిలోత్తమమైన ధర్మ ♦ మలవడు నాథా. రామా. వా. సు.

మరలదివ్యేతివృత్తములుగల నాటకములకు దిగను గ్రంథకర్తలుతమ యావచ్ఛక్తిని వినియోగించుచున్నారు. మాలతీమాధవముబోలు నుత్పాద్య కథలనుగల్పింపరు. మృచ్ఛకటికనుబోలు దేశాచారవిచార విషయములను గుఱించివ్రాయరు. ముద్రారాక్షసముబోలు మంత్రాలోచనలును జనుల నడవడికలునుగల నాటకములు లిఖింపరు. ఇప్పటి నాటకగ్రంథకర్తలు పలువురొక్క కథనే యనేకవిధములుగమార్చి పౌరాణికకథలను వ్రాయుచున్నారు. మనలోనిది పెద్దలోపముగనున్నది. కవులువ్రాయవలెననిన మఱి మనదేశ చరిత్రాంశములెన్నిలేవు? ఇఁకఁ జరిత్రాంశములు పౌరాణికకథలవలె జనులకు బోధపడవను విచారమా? మనజనులంతటి మతిమాంద్యులుకారు. పైన పైన చరిత్రాంశములు నాటకరూపమున వారికి బోధించినచో వాని పైవారికి నాశకలిగి వానినేచూడ గోరుదురు. పదునైదవ శతాబ్దమునఁబశ్చిమ ఖండమునఁ బ్రదర్శించుచుండిన బైబిలుకథ లిప్పటియాంగ్లేయులుచూడనిచ్ఛయింతురా? విద్యావిహీనులగు జనులకుఁ జరిత్రాంశములఁదెలిపి వారివిద్యాభివృద్ధికి మార్గములు చూపవలసినపని గ్రంథకర్తలదిగనుండును. కొని వన్నెలు పూసుకొని మంచిసుస్తులతోడగి రొక్కముపుచ్చుకొని వారికిఁదెలిసినవిషయములే మరలవారకిఁదెలుపుటయనుచితము. వినోదమూలకముగ జనులకు విద్యాభివృద్ధి గలిగించుటనాటకముల ముఖ్యోద్దేశము. పార్సీనాటక సాంఘికులవలె విలువగలతెరల ముచ్చటలు సౌందర్యాతిశయ నేపథ్యసాధనములు, కోటలు, తోటలు, పేటలు, ఆయోమార్గములు, సముద్రములు,వంతెనలు,వాహనములు మొదలగు వస్తుప్రదర్శనములచే జనులధనము కొల్లగొట్టుట ధర్మవిరుద్ధము. విద్యాభివృద్ధికరములుగాని నాటకములు బూటకములగును.

7. భూమికలు ధరించు వారక్షరాస్యులుగ నుండవలెను. చిలుకపలుకులవలె మాటలునేర్చుకుని రంగస్థానమున నిలచియాడు వారిపాటలబలె నేర్చినవికొన్ని వెడలగ్రక్కిపోయినచో నాటక ప్రదర్శనము రసాభాసమగును. ఆంగిక, వాచిక, సాత్వికాహార్యాద్యభినయములలో వాచికసాత్వికాభినయములు ముఖ్యములు. వానిని సాధింప విద్యావంతులకు సాధ్యమగును కొని యితరులకు నలవికాదు. మాటలుమ్రింగుచు మాటలాడునప్పుడు “అ,ఈ” యనితొందరపోవుచు శబ్దక్రమములఁ దలక్రిందుజేయుచు స్పష్టోచ్చారణములేక మాటలాడినచో నెంతటిరసాస్పదమైన నాటకమైనను నీరసముగఁ దోఁపకమానదు. వాక్యార్థభావముఁ జక్కఁగగ్రహించి దానిని సాత్వికాభినయమునఁ బ్రదర్శించు వాఁడు నాటకవిద్యాప్రవీణుఁడని ప్రఖ్యాతినందును. ఇట్టిపేరుబడయుటకై పాశ్చాత్యులొకభూమికపాత్రము సంవత్సరములకొలఁది నభ్యసించుచున్నవారు. పదార్థాభినయము నాటకమునందుఁ బరిహాసాస్పదమగును. కేవలాంగికాభినయము నింద్యము. తత్తత్కాలోచితాహార్యాభినయమువశ్యానుసరణీయము.

8. నన్నయార్యుని మొదలుకొనిపందొమ్మిదవ శతాబ్దాంతమువఱకునాంధ్రంబున నాటకంబులులేవని పలువురుపండితులు వాకుకొనుచున్నవారు. ఇదివిశ్వసనీయముకాదు. ఆంధ్రనాటక సాంఘికులనేకులుండిరి. వారు భాగవత భారత రామాయణాది గ్రంథసంబధకథలను సంపూర్ణంబుగ నాడుచుండినారు. గోపికాలీలలు, పారిజాతాపహరణము, విష్ణుమాయావిలాసము, సైంధవవధ, కీచకవధ, ద్రౌపతీవస్త్రాపహరణము, హరిశ్చంద్ర నళచరిత్రలు, సారంగధర కుమారరామచరిత్రలు, లేపాక్షీరామాయణము, ధర్మపురి రామాయణము, విద్యుత్ప్రభావిలాసము మొదలుగాఁగల యాంధ్రనాటకము లనేకములుండెను. వీనికియక్షగాన నాటకములని ప్రసిద్ధనామముండెను. వానిని నాటకసాంఘికులు రాజగృహములలోనేమి, ధనికుల యిండ్లలోనేమి, వీధులలోనేమి చక్కఁగఁబ్రదర్శించుచుండిరి. ఈ నాటకసాంఘికులలో ననేకులు పండితులుండిరి. వారియిఁటిపేరుతనముడివారిప్పటికి నచ్చటచ్చట నున్నవారు. ఘట్టుదేశపువారు, లేపాక్షీవారు, ధర్మపురివారు, భాగవతుల రంగయ్యగారు, ఈమొదలగు వారు దేశదేశములు సంచరించుచు నాటకములాడి, బహుమానములందిమాన్యంబులార్జించి పొగడికఁగనినారు. వీరాడుచుండిననాటకములు కొన్నియక్షగానములని యచ్చొత్తింపఁబడినవి. మిఁతవి దాఁగినవి. పాశ్చాత్యులలో సైతమీవిధమగు వీధినాటకములుండెను. వీనికి “పేజియన్ట్స్” యనివారుపేరిడి యుండిరి. ఈ “పేజియన్ట్స్” యను నాటకప్రదర్శనావిధానము విశదముగవ్రాయ నిచటనలవికాదు.

9. ఆర్యావర్తమునఁబండ్రెండవశతాబ్దమువఱకును బండితులుదశవిధరూపకములలోని నాటిక నాటకములే విశేషముగవ్రాసిరని నాకుఁదోఁచెడు. భాణ,ప్రహసన, వీధి, ఈహా, మృగాది రూపకములజోలికిఁబోరైరి. ఇవిప్రదర్శించుటకష్టమనియో, నీతిబోధకములు గావనియోకారణము తెలియదు. మహమ్మదీయ ప్రభుత్వకాలమునుండి యీరూపకము లార్యావర్తమునఁ గాలుంపసాగెను. దీనికిఁగారణంబులుచదువరులూహింపఁగలరు. స్త్రీలు వేషములుధరించి నాటకరంగ మలంకరించినటులనాకేగ్రంథమున నగపడదు. ఆర్యావర్తమునఁగల స్త్రీల మానమర్యాద స్థితిగతులాలోచించినచో నిట్టివిరుద్ధాచారం బెన్నటికిని జరిగియుండదనియే నాయభిప్రాయము. పురుషనియమములేని వారకాంతలుగాని, దౌర్భాగ్యవశమునఁ గులటలగ మారిన కులస్త్రీలుగానిబహిరంగముగ నాటకరంగమునందు వేషములుదాల్చి నిలచిరనువార్త ప్రాచీనాచార విరుద్ధముగనున్నది. పదునేడవశతాబ్దము వఱకుఁ బాశ్చాత్యులలో సైతమీపద్ధతియుండలేదు. ఈవిషయంబునఁ బాశ్చాత్యమార్గంబు హిందువులిఁక రెండు, మూడు శతాబ్దముల వరకు

అమృతాంజనము:— ఎక్కడజూచినను అమృతాంజనము ప్రకటనలే ఏపత్రిక చదివినను, ఏగ్రంథమెత్తినను నవియే గానఁబడును. ఎందువలన? ఏలయనగా అమృతాంజనముయొక్క కీర్తి అంతవిఖ్యాతమైనది. గాబట్టి!! వెల 0-8-0.

ననుసరింపఁగూడదు. పిమ్మట దేశాచారస్థితిగతుల ననుసరించియప్పటి వారెటులయినను జేసికొననిండు. అనేకపట్టణములలో భోగము వారును, కులటను, నాటకములాడుచున్నవారు. వయోవంతు లగు ధనికులును, విరసులుగానుండి తాము రసికులమని ప్రాగల్భ్య ములుపలుకువారు కొందఱును, వారిని బ్రోత్సాహపరచుచున్నవారు. దేశము చెడుటకు నిదియొక మార్గము. నాటకోద్దేశమునకు ధనేషణయే ముఖ్యసాధనముగ నుండినచో సాంఘికు లెన్నిపోకడలైనఁ బోనగును.

10. ఇటీవలకొందఱు నాటకసాంఘికులు నాటకములలో పద్యములు పాటలు నుండఁగూడదనియును, గద్యయొకటియే చాలు నని యును వాదించుచున్నారు. అట్టినాటకములు నీరసము లగునుగాని యందునస్వారస్యముండదు. పాటలు, పద్యములు లేనినాటకములు గనిలోదొరకి మెరుగుఁబెట్టని మణులబలెఁ బ్రకాశింపవు. ప్రాచీను లునాటకములలోఁ బాటలుండలేదని కొందఱు ప్రశ్నింపనగును. వారు గానయుక్తముగ శ్లోకములు పఠించుచుండిరి. ఇప్పటికినిసాం ఘికులు కొందఱు పాటలబలె గానయుతముగఁ బద్యములు చెప్పె దరు. కేవలవచనము నాటకములకు దూరము. సంస్కృతకవులుము న్ను సంగ్రహముగ వచనములు వ్రాసి కథాసరణి శ్లోకరూపకముగ వ్రాయుచువచ్చిరి. ఆంధ్రంబున నటువ్రాయుచు వచ్చినచో నది ప్రద ర్శనంబున రుచింపదు. కావున హెచ్చుగ వచనము వ్రాయవలసివ చ్చును. రౌద్ర, వీర, కరుణరసంబులు పిక్కటిల్లినతఱి వచనంబులం దుండు రసస్ఫూర్తి పద్యంబులకురాదు. కావునపద్యంబులు వ్రాయు కవులుసైత మట్టిరసస్ఫూర్తి కలుగు సమయమునఁ బద్యములువదలిర సానుసరణిని గద్యవ్రాయుదురు. ఇట్టిసమయమందుసైతము పద్యము లల్లుకొనుచుఁ గూర్చున్నవారు పండితఛాందసు లగుదురు. రసభూ యిష్ఠభాగములు కవులు వ్రాయునపుడు వారుకొన్ని సమయము లందు తమ్మెతాముమఱచి కేవలసాత్వికాభినయ మనుసరింతురు. అట్టిసమయమున వారినిఁదత్తద్విషయోచిత రసప్రవాహ మీడ్చికొని పోవుచుండును. ఇఁక నాటకభాష గృహములలోమనము వాడుకొను చుండు భాషగనుండవలెనని పాశ్చాత్యులలోఁగొందఱి మతము. మనలోసైతమిటీవల కొందఱీమతమున ననుసరించినారు. దీనినుండిగ్రాం థికభాషచెడును. మఱల నాటకగాంభీర్యమునకు భంగముకలుగును. ఇంతయగాక పాత్రోచితముగ నన్యదేశీయ పదవాక్యము లుపయో గింపఁబడవలెనని కొందఱభిప్రాయపడిరి. ఇదికేవలవినోద మార్గముగ నుండును. కానినాటక సాంప్రదాయమతముకాదు. “లోకోభిన్న రుచిః” యనియున్నదికదా. కానిండు.

11. ప్రస్తుత కాలస్థితిగతులు, జనులనడవడికలు, వ్యవహా రాచారములు, తరతరములుగ దెలియఁజేయు లిఖితగ్రంథములుగ నా టకము లుపయుక్తములై యుండవలెను. అటువ్రాయడములో ప్రభు గురునిందలుగాని, యొకయింటితనమువారి దూషణములుగాని ఉ రాదు. అటునిర్దోషముగ వ్రాయబడిన నాటకములను మూలలదాపక యుచ్చాటించి భాషాభివృద్ధికిఁ గారణంబుసేయవలెను. ఆంగ్లేయ మహాపండితుఁడొకఁ డింగ్లాండునుగురించి వచించునపుడు తమదేశము భాషాభివృద్ధిచే భాసిల్లుచున్నదనియు, తమనాటకములే భాషా భివృద్ధికిఁ గారణములనియువాక్రుచ్చెను. మఱియొకపండితుఁడు షేక్స పియర్ నాటకములుతమకు రెండవబైబిలయినవని పలికెను. ఈరీతి నివిద్యాభివృద్ధికిఁ గారణంబులగు నాటకము లాంధ్రంబునఁ గవుల నేకులు వ్రాసియుండినను వానినిముద్రింపింపక తమతోనేముగించికొన జూచుచున్నవారు. ఇదియుపేక్షణీయముగాదు.

12. దూరాలోచన పరులుగాని తలిదండ్రులుకొందఱు వివి ధదేశవిద్యాభివృద్ధులకుఁ గారణంబులుతెలియక నాటకప్రదర్శనము లుచూడ నపేక్షించు తమబాలురను ప్రతిబంధించుచున్నవారు. నాట కములు చూచుమాత్రమున చెడునట్టిబాలురు ముందెంతటి ప్రయోజకు లగుదురో చదువరు లూహింపఁగలరు. ఈవిషయంబున పాశ్చాత్యు లయభిప్రాయంబులు నాచేవ్రాయంబడిన “ప్రపంచ నాటకచరిత్ర” లోఁజూడనగును. బడిపిల్లకాయలు నాటకసాంఘికులలోఁ జేరివేష ములుధరించు పనులయందుఁ గాలంబుగడపఁగూడదు. నాటకముల లోఁబిల్లలు చేరినమాత్రమున వారికిఁ జదువుపై శ్రద్ధయుండదు.

13. నాటకసాంఘికులు జనసామాన్య సంఘయోగ్యులుగార నియుబహిష్కారులనియు నొకయుసంవాదం బిపుడయిదాలు శతాబ్ద ములనుండి కలిగినది. అటుకలుగుటకుఁ గారణంబున్నది. మహమ్మదీ యప్రభుత్వమార్యావర్తమునఁ బాదుకొని నిలచినతఱినుండి విద్యాభి వృద్ధిదాయకమగునట్టివిన్ని, నీతిప్రదాయకమగునట్టివిన్ని నాటకములు కఱవాయెను. భాణప్రహసన వీధినాటకములు బలమాయెను. ప్రభువు లను మెప్పింపఁదలంచినవారే మనహైందవ మతాచార వ్యవహార సరణిని దూషించుచుఁ బండితులను వెక్కిరించుచు బలుపోకడలు పోవ సాగిరి. ఇదియునుగాక నిరక్షరకుక్షులు వీధినాటకము లాడసాగిరి. హీనజాతివారు బొమ్మలాటలకుఁ బ్రారంభించిరి. అశ్రావ్యాశ్లీల పద భూయిష్ఠములగు పాటలుపాడి తోలుబొమ్మలవా రాటలాడనా రంభించిరి. పగటివేషధారులుబలమైరి. ఈచర్యలుగని మనపండితులు నాటకప్రదర్శనమును దూషింపసాగిరి, ఇట్టిదూషణకు పాల్పడినదిమ నదేశమొక్కటియేగాదు. గ్రీసు, రోము, ఫ్రాన్సు, ఇంగ్లాండు మొద లగు రాజ్యంబులందు నిదేరీతిగ నేదియోయొక కారణంబున నాటకము లుదూషణీయంబులయ్యెను. అయిన నట్టిదూషణ యాదేశములందు నిలుకడగ నిలువలేదు. క్రీస్తుశకము నాల్గవశతాబ్దమునకుమున్ను “యుఫోలిస్సు” యనుకవి “అల్సిబైడిస్” యనుమంత్రిని దూషించు చుఁబ్రహసనమాడినందున నాకవి సముద్రములో ద్రోయింపబడెను. పారిస్సను నటుఁడొకఁడు రాజుభార్యను కామించినందున జంపఁబడె

కం. ధర్మంబున నర్థంబగు, ధర్మంబున సుఖము గలుగు ♦ ధర్మముచే స
త్కర్మంబులు ఫలియించెడి, ధర్మకరా జగము ధర్మ ♦ సారంబె కదా.   రామా. వా. సు.

పైలాడీపనువాఁడొకఁడొక మంత్రిని వెక్కిరించినందులకు దేశభ్రష్టుఁడయ్యెను. మొలేరియను మహాకవియొకఁడు మతగురువుల దుర్వర్తనములు వెలివేయుచు నాటకములాడినందున నతఁడు శిక్షింపఁబడెను. రాబర్టువాల్ పోలను మంత్రినడవడికలను దూషించుచు గోల్డస్మిరంపను ప్రహసనమాడినందున నాటకప్రచారములకుఁ బ్రతిబంధములు కలిగెను. మతదూషణ ప్రహసనములు బలమగుటచే మతాచార్యులు నాటకములకు వైరులైరి. సారాబరన్ హార్డ్టు యను ప్రసిద్ధికెక్కిన నాటకీయస్త్రీ అమెరికాదేశమునందాడుచు నొకదినంబున మఠమునకుఁ బోయినతఱి నచటిమతాచార్యుఁ డాస్త్రీ తమనీతిని జెఱుపవచ్చిన భూతమని దూషించెను. అస్త్రీ తనగృహమునకువచ్చి, అయ్యా మనమిరువురము వేషధారులము కావున మనకున్యోన్య దూషణ తగదని జాబువ్రాసి మతాచార్యునకుఁ బంపెనఁట.

14. గ్రీసు, రోం, యింగ్లాండు మొదలగు దేశములలోఁ బ్రసిద్ధికెక్కిన ప్రవక్తలనేకులా కాలమునందుండిన నాటకప్రవీణుల ననుసరించి వాగ్ధోరణిఁ గఱచినారనుటకుఁ బ్రబలమయిన దృష్టాంతరములున్నవి. నటనాప్రవీణులకు సభాకంపము తొలంగును. నాటక తొట్రుపాటు మానును. మాటల తడబాటు తగ్గును. ఊహాశక్తి హెచ్చును. ధైర్యమువచ్చును. కావున నాటకములలోఁజేరి భూమికలుబూనినమాత్రాన వారుచెడుదురనునది విశ్వాసనీయముకాదు. ఎవరయిననటుచెడి యుండినచో దానికిఁ గారణంబు వారి ప్రారబ్ధకర్మయని పలుకవగును.

15. భూమికలుధరించు వారికి ననేకసుగుణములును యోగ్యతలును నుండవలెను. అందునముఖ్యములగునవి కొన్ని నేనిందువివరించెద. 1. యౌవనము, 2. ఆరోగ్యము, 3. దేహశక్తి, 4. సుందరరూపము, 5. ఏలోపములేని విశాలమగు శ్వాసకోశములును దృఢమైన నాళికల, చేరికగల గళమును, 6. చదువు, 7. జ్ఞాపకశక్తి, 8. నాటకీయసమాజజ్ఞానము, 9. వాక్పటిమ, 10. శ్రావ్యమైనధ్వని, ఈగుణములులేనిపాత్ర ప్రసిద్ధికిరాదు. ఇన్నిగుణములుండినను నీతివిదూరుడయినచో వానిగుణములు మృద్భాండములోని దీపకళికలబలెఁ బ్రజ్వలింపవు, కావున వేషము ధరించువానికి నీతిపథావలంబనము నాయకరత్నమువంటిది, అన్నిగుణములుండినను, రసోచితముఖభావ సందర్శనాతిశయనైపుణి కలుగుట యభ్యాససాధ్యంబుగాని సహజముగరాదు. కొన్నిసమయములందు వ్యతిరేకంబులైన మిశ్ర రసభావము నభినయించుసమయమువచ్చును. జతుగృహంబునఁ బాండవులు దహించిరనువార్త సభలోనున్న దుర్యోధనుఁడు వినినతఱి మదిని సంతసమందినను ముఖమున వ్యసనంబుసూచించెను. మాటలును వ్యసనసూచకముగ నుండవలెను. ఇటులనేకొన్ని సమయములందు వాక్యకాయకర్మంబు లేకమైయుండక భిన్నమగును. అట్టిభిన్నరసభావంబేకకాలంబున ముఖభావమున నగపఱచుట సులభసాధ్యముగాదు. కీన్, యిర్వింగు, ట్రీ మొదలగు వారీరసోత్పాదక భావసందర్శన ప్రావీణ్య మనేకవత్సరంబు లభ్యసించినేర్చిరి.

16 మనప్రాచీనులొనరించిన నాటక నాటికాదిప్రభేదములును, అఙ్కసంఖ్యానియమంబును, పాత్రసంఖ్యానిష్కర్షయు, నీమొదలగు కట్టుబాటులు ప్రస్తుతము మనమంతగఁ బాటింపఁదగినవికావు. దూరాధ్వాదులు ప్రత్యక్షనిర్దేశ్యంబులు కావను నీనియమములలోఁ గొన్నియిపుడలవాటునఁగల రంగస్థానాతిశయ కల్పనలవల్ల నతిక్రమించినను దోషంబులేదు. సురతచుంబనాలింగనాదులు రంగస్థానమునదూష్యములు. ప్రస్తావనాదిప్రసంగములు కాల విలంబనభీతిని వదలినను వదలనగును.

17. మనప్రాచీన పౌరాణిక నాటక కథాంశములించుమించుగ గ్రీసు, రోం, దేశస్థుల పురాణ కథలబలెనున్నవి. ఈకథాసమ్మేళనము లెటుకలిగెనో తెలియకున్నది. వీనియాదికర్తలు హిందువులో పాశ్చాత్యులో తెలియుటకష్టమయినది. శాకుంతలలోని యభిజ్ఞానాభరణము పోయినదిన్ని దానిని సరోవరంబున చేప మ్రింగినదిన్ని బెస్తవారాచేపను రాజున కిచ్చినదిన్ని దానిగర్భముననున్న యాభరణము రాజుచూచినదిన్ని యీకథాంశము సేమాస్ రాజగు పోలియాక్రటీసు కాలమున నతనికి జరిగినవని హిరోడిటిస్ వ్రాసినాడు. విక్రమోర్వశీయ కథాభాగమంతయును, "ఈరాస్, సిక్కి" అనుకథలో నించుమించుగనున్నది. ఇఁక సారంగధర, కుమార రామచరిత్రలుగల కథలనేకములు పాశ్చాత్యులలో నున్నవి. గ్రీకుభాషలో నీకథననుసరించునది "హిప్పొలటీస్, ఫీడ్రా" యనునది. ఇందులోను సవతితల్లి తనకొడుకును మోహించి విగతమనోరథయై తనమగనికిఁ జెప్పికొడుకును జంపించును. ఈనాటకము పాశ్చాత్యులు కొన్నిదినంబులాడి పదునేడవ శతాబ్దాంతమునవదలిరి. దీనిని మించినదుర్నీతిప్రదమయిన కథ ఆల్ఫ్వేయనియెడు ఆంగ్లేయకవియొకఁడు వ్రాసినాడు ఆనాటకముపేరు "డాన్ కార్లోస్" ఈకథలోఁ గొడుకు సభలో తనసవతితల్లిని తాను మోహించినానని తనతండ్రితో వాదించును. కథాశరీరములిట్టివి యుండినచో నవిప్రదర్శనీయములు కావు. ఇట్టివానిలోను నీతిగ్రహింపనగునని కొందఱు వాదింతురు. అయిననునవి గ్రాహ్యంబులుగావు.

18. మనప్రాచీన నాటకవిమర్శనము గ్రంథబాహుళ్యభీతి నివదలితిని. ప్రస్తుతాంధ్రనాటక విమర్శనమునకుఁ గాలంబు కాదిది.

కమ్మవారు.

మ॥రా॥శ్రీ, శతావధాని త్రిపురనేని - రామస్వామిగారిచే వ్రాయబడినది.

సీ॥ ఎవ్వారిశౌర్యవి, స్ఫూర్తి ధృతివీర్యంబు;
నరుల గుండెలకెల్ల నదటుగొల్పె
ఎవ్వారి యాటోప, మేయూతకట్టగా,
సెలగోలుసింహంబు, సీల్పెరిపుల
ఎవ్వారునిర్భీతి, హింధూమతంబుకై,
ప్రాణ మానంబుల బలిగనిడిరి
ఎవ్వారు రాయల కిచ్చిరి కౌన్క-గా,
నాదవింపు ర్గంబు, నరులఁగొట్టి

గీ॥ వారుసుభటసంస్తవనీయ, భాసమాన
కీర్తివల్లీసమాక్రాంత, కిరికరికమ
తప్రముఖభూరివత్స్వకాండ భరితక్ష
మాతలులుకమ్మవారలు మహితమతులు

ఆ. వె: చకితయవనబలము, సాంద్రకీర్తిఫలము;
విజయపురముబలము విగతచలము
నిరతభరిత హలము, నిర్జితాహితులము;
దొమ్మివెల్లికలము, కమ్మకులము.

సోదరులారా! చరిత్రములు వ్రాయసమకట్టువారు పరులదయాదాక్షిణ్యములఁ బాల్గొననిచ్ఛింపక నిష్పక్షపాతబుద్ధిపైఁ దమయభిప్రాయముల వెలిపుచ్చుట తమ విధ్యుక్తధర్మమైనను, మానవస్వభావమునంజేసి యొకానొకప్పుడొకించుక యయ్యదిపరిపాటింపమి కల్గునేమోయని నాయాశయము. పురాతన చరిత్రములు ఖిలీభూతములౌటచే హిందూదేశమునందునఁగల వివిధజాతులవారి చరితలు ప్రమాదపతితములుగాకుండ వ్రాయఁగల్గుటదుస్తరము. అందునేఁడు మాధ్యదశావస్థంబడిపోరలు నొకకొన్నికులముల పూర్వోత్కృష్టచరిత్రలకుఁ బుక్కిటిపురాణములపై నాధారపడవలసి వచ్చును. చరిత్రములు వ్రాయుటయందుఁగలిగిన మనపూర్వుల యుదాసీనత నేఁడు మనకెట్టికష్టదాయకమైనదో చూడుఁడి? నేవ్రాయఁబోవు నీసంగ్రహచరిత్రమునకుఁ జాటుధారావద్యములు శాసనములు, గ్రంథస్థమగు కథలాధారమౌటచే విశ్వసనీయము లనుటకు సంశయింపఁబని లేదు.

విపులముగ నీకులముంగూర్చి వ్రాయకమున్న, దీనిపుట్టుపూర్వము నొకింతుక చర్చింపవలసియున్నది. వీరి నామముంగూర్చి దౌర్వాస దేవ్యుప పురాణము నాధారముగాఁజేసికొని యొకరిల్లు వ్రాయుచున్నారు. చంద్రవంశంబున నావిర్భవించి దుర్భరపరాక్రమంబున జగతీతలంబు నేకచ్ఛత్రాధిపత్యముగా నేలి విఖ్యాతింబడసిన క్రముఁడనుధరాధినేత సంతతియౌటచేఁ 'గ్రములు' అనఁబడిరనియుఁ దత్క్రమశబ్దభవమే కమ్మయనియు నుడివిరి. ఈయుక్తి మాత్రము స్తోత్రపాత్రము. కానియిందు సత్యమున్నదనుట సాహసమగునేమో? ఏలయందురా? నిజముగఁ గ్రమశబ్దభవమే కమ్మశబ్దమైన, కమ్మవారింగూర్చి వ్రాయునప్పుడు ధూర్జటిమహాకవిగాని, దేవీభాగవత గ్రంథకర్తయగు ములుగు పాపయారాధ్యుఁడుగాని క్రమశబ్దమేల యుపయోగించరు? సంస్కృతనామాన్వితములైన కులములింకెవ్వియైనఁ దద్భవనామములతో వ్యవహారికభాషయందు నుపయోగింపఁబడుచుండెనా లేనిచో నొక్కయీకులముననకే యట్టిమారుపేరేలరావలయు? బ్రాహ్మణులను భాపలనుచుండిరా? (ఇదిగ్రంథస్థమే) కాన నీపేరున కీపుట్టువు విశ్వసనీయమైనది కాదు.

ఇఁక మహారాష్ట్ర చరిత్రకర్తలిట్లువ్రాసిరి; మాకుబిరుదపదముగా, నుపయోగింపఁబడుచున్న చౌదరిశబ్దము; 'చౌధురీ' యను మహారాష్ట్రశబ్దభవమనియు, నాఁటివ్యవహారముల మమ్ముంబోలినవారు 'కుంబీ'లనుమ

గీ. ఉత్తముండు హితముచేసి యూరకుండు। మధ్యముండు హితముచేసి మాఱువెదకు
నధముఁడొరుచేయు హితమైన నడచిపుచ్చు। హితముసకు నెగ్గుచేయువాఁడెవ్వఁడగును. నా. సో. ఉ.

హారాష్ట్రులు గలరనియు నందుచే వీరు మహారాష్ట్రులనియుఁ, దమపుస్తకపీఠికయందు వ్రాసిరి. కేవలము చౌధురీశబ్దమునుండి దీనిని సాధింపఁబూనుటయు సాహసమే. ఎందుకందురా? 'పంతులు' శబ్దప్రయోగమున నియోగులను మహారాష్ట్రులనఁదగునా? ఇంకవంశపరంపరగా మా పూర్వులనుండి వినుచున్న కథకూడ దీనికివిరుద్ధముగానున్నది. దక్షిణదేశమునుండి శస్త్రజీవులమై యీదేశమునకువచ్చినట్టు మాపూర్వులనుండి నేఁటివఱకు వినుచుంటిమి; దక్షిణదేశమున శివాజిచక్రవర్తిజనకుండు రాజ్యమునుగడించకమునుపే యీకమ్మకులీనులు విఖ్యాతింబడసి యున్నతదశయందుండిరి. కాన మేము మహారాష్ట్రులమనుకొనుటయుఁ బరిహాసాస్పద మగుననుకొనెద. ఇదియిటుండఁ బైపెచ్చు నేఁటికిని దక్షిణదేశవాస్తవ్యులైన మా వంశీయులు తమగృహములయందుఁ దెలుఁగుభాషమాత్రమె యుపయోగించుటంజేసి మాకును నరవవారగు దాక్షిణాత్యులకు నొకించుకైన సంబంధములేదని స్థిరపడెడి మఱికొందఱు మాకులనామముంగుఱించి యిట్లుచెప్పచుండిరి. 'ఓరుగంటి రాజ్యరమాధురంధరుఁడైన ప్రతాపరుద్రుడు తురకలచే ఢిల్లీకిఁగొనిపోఁబడినపుడు గూఢమగు కమ్మలు వానికి నోరుగంటినుంచి చేర్చుటచేఁ గమ్మవారనఁబడిరి;' దీనియందును నొక కొంచెపుదోషముండినది. ప్రతాపరుద్రుని మనుమఁడు మమ్ము తమవంశస్థులుఁగా బేర్కొని మాకొసంగిన శాసనమునందుఁ గమ్మశబ్దప్రయోగముండెగుటచే నానామమావఱకే సుప్రసిద్ధమైయుండవలయును, …చో నొకకొందఱెవ్వరో తమచర్యలచే నానామము గైకొన్న భూజానిదానికేల తలయూచును. రహస్యపుంగ… ఢిల్లీకి నడపినవారును, వారిసంతతియు నానామము …గుమరుగాని యొల్లెలయగుదురు. ఈకులనామముం… లువురు పలువిధముల వక్కాణించుచున్నను, నా…భిప్రాయమందొకదాని యందైననేకీభవింపఁజాలద… …చూచినను, దురవగాహంబగు దుర్గమారణ్యమునున్న బాటసారివలెనుంటిని; కులనామము తెలుఁగు శబ్దమాటచే గడుంగడు ప్రాచీనులుగారనియుఁ, జరిత్రములంబట్టిచూడఁ బౌరుషప్రధానంబగు జాతియనియు; నియోగులు పంతులు శబ్దముంబోలెఁ జౌదరిశబ్దమును దరువాత గ్రహించిరనియుఁ దోఁచుచున్నది; మొట్టమొదట నీచౌదరి శబ్దము బిరుదపదముగా నుపయోగించుకొన్నయట్లుగాన్పించదు; మొదట 'నాయఁడు' అనియు బిమ్మట 'నేఁడునీఁడు' అనియుఁ బిరుదపదములుగా వాడుకొనెడువారు; పిదపనెల్లరునాయఁడుశబ్ద ముపయోగించుకొనుటచేఁ గాఁబోలు దానినిడించి చౌదరిశబ్ద ముపయోగించుకొనుచుండిరి. మేము సంపూర్ణాంధ్రులమని చెప్పుటకు నరవభాషా సముద్రంబునమునింగియున్నను దమతమగృహంబులఁ దెనుఁగుభాష నుపయోగించుకొనుటయే బలవత్తరమైనసాక్షి. పోనిండు. ఏదియెట్లయినను మేము నేఁటికి సంపూర్ణాంధ్రులమే.

నిజమగుచరిత్రము తెలియనినాఁడు పలువురు తమకుఁదోఁచిన యట్లెల్ల యనుటసహజమే; ప్రాణధనముకన్నను మానధనము నెక్కుడుగాఁదలంచి రణాంగణమున వెనుకంజవెట్టక పోరాడి హిందూమతకన్యకకు దక్షిణహిందూదేశంబున స్వైరవిహార మొసంగిన మహనీయులు పెక్కురీకులంబునకు ముఖతిలకంబులుగా నమరియున్నారు.

నిర్నిద్రరౌద్రప్రభావంబున ఢిల్లీచక్రవర్తింగలంచి కాలవశంబున వైరుల మాయావాగురం జిక్కి ఢిల్లీకిఁ జెఱఁగొనిపోఁబడిన ప్రతాపరుద్రుం డీకాలమునకు శిరోభూషణమై విరాజించుచుండెను. పరాక్రమధనియై నిరుపమాన గుణఖనియై, పరలుటంజేసి యట్లంటిరంచు రేమొ. కాదు తత్పౌత్రదత్తశాసనంబునఁ దాముకమ్మకులీనులైనట్లు విస్ఫుటాక్షరంబుల లిఖింపఁబడియున్నది. కృష్ణరాయల యనంతరము "ఆంధ్రభాషాకుజము" నకు నాలవాలంబు గల్పించి సముద్యత్స్ఫూర్తిగాఁబోషించి తగుదోహదము నొసంగి మహావృక్షమై దశదిశ లావరించుకొనునట్లొనర్చి భూలోకదేవేంద్రుఁడై దేవేంద్రునిరసించు ప్రత్యర్థియై యమరావతీపురీనిర్మాతయై, తన్నగరనాథుఁడై, యద్యతనభోజ బిరుదాంకితుఁడై యాంధ్రకవులఁబోషించుటయందు రాయల

అమృతాంజనము:— తేలుబాధను తక్షణమే మాన్పును. పడిశెముల పారదోలును. బెణుకుల బేధించును. ఎట్టినొప్పుల నయినను మాన్పును. వెల 0-8-0. వేలకొలది సన్మానపత్రములు! వేలకొలదిబుడ్లు ప్రతివారము విక్రయము.

క్రీర్తికన్యకు వృద్ధదశనాపాదించి, కవినవరత్నములైన నవ రత్నకవులచే దేవీభాగవత ప్రముఖోద్గ్రంథములఁ గృతినం ది వాసిగాంచిన వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడీకులమున కు నవతంసకుసుమంబై తేజరిల్లుచుండెను.

పౌరుషము మాటయంటిమా ? మూరురాయరగండఁడైనరాయని దక్షిణహస్తమై చైత్రయాత్రలయందు పరిపంథి ప్రాణవాయువులఁ బీల్చుటయందు రాయల ఖడ్గభుజంగియై ప్రత్యర్థుల దుర్గమ దుర్గములకు లగ్గలువట్టి ముట్టడించునపుడు రాయల సూక్ష్మదృష్టి సాహసంబులై కమ్మశూరుల కధినాథుఁడై పెదారికట్టపట్టణ ధురంధరుఁడై రాయలకుఁ బ్రతిఘటించి తత్ప్రయత్నంబుల విఫలంబులఁ జేసిన యాదవిని నవాబు ప్రశస్తమస్తకంబున దినత్రయంబులో విద్యానగరపు కోటకొమ్మ నలంకరింపఁజేసి యర్థాసనంబుగొన్న రావెలమల్లిఖార్జునుఁడీకులంబునకు శిరోభూషణమే.

ఎవ్వఁడు తనరణభేరీక్వణనంబునఁ దురుష్కసేనానుల శ్రవణకుహరంబుల గల్పి గర్భనిర్భేదము గావించుచు నితరులచే నీక్రియ

మ. అబిసీతొండములుఁ ఘరంగులతలల్ హామీరురెట్టల్ గరీ
బు టొరల్ మన్నెదొరల్ బడాముసలిమాఁ పొట్టల్ తెగఁ గండికో
టబయళ్లఁ హెదరావుబాణహతిఁ గొండల్ గూలినట్లొప్పెనీ
ప్రబలోద్ధాటిని పెమ్మసాని పెదతిమ్మారాజకంఠీరవా !

(చాటుధార)

స్తుతింపఁబడెనో యట్టిపౌరుషము పూరుషరూపముగాంచిన గండికోటనాథుఁడైన పెదతిమ్మభూపాలుఁ డీకులమునకు నాభరణమే ! ఇట్టివీరపురుషచరిత్రములు పెక్కులుగాన్పించుచున్నవి. గ్రంథవిస్తరభీతిచేఁ గ్రోడీకరింపవలసినవాఁడనైతి. పొంగిపొరలి నిరాఘాటంబుగా దక్షిణదేశంబును నొక్కపెట్ట ముంచుకొనిపోనున్న తురుష్క వాహినికినానకట్టయై రాయలప్రాపున దుమ్ముదులిపి హిందూమతకన్యకుఁ దమ శౌహాలమాటున విశ్రాంతిగల్పింప భరతదేశంబును దమపవిత్రరక్తసిక్తంబుగావించినది యీకులమే. పరితాపరుద్రునికి సహాయముసేయుచుఁ దన్నగరసమీపముననుండిరనుట కమ్మమెట్టు (కంభంమెట్టు) నేఁటికిని వేనోళ్ళఁ జాటుచున్నది. ఒరులకూడిగముసేసి జీవింపనొల్లక కృషిచేఁ దమదారాపుత్రాదులఁ బోషించుకొనుచు నేఁటికి నాత్మాభిమానంబు గాపాడుకొనుచు విద్యాగంధమునఁ గల్గులాభమును గుర్తింపక మాధ్యదశంబడి పొరలిపొరలి యిప్పుడిప్పుడే కన్నులువిచ్చి కలయఁజూచి స్వసంఘపురోభివృద్ధికై మహాజనసభలం గల్పించి పాటుపడుచుండుట కెంతయు నంతసిల్లుచుంటిని. కానిధనాఢ్యులు, జమీందారులు జనసామాన్యముతోఁ గలసిమెలసి వర్తించుటచేఁ దమమర్యాదకు లోపము గల్గునను దురభిమానముచే నుదాసీనభావము దాల్చియుండిరని తెల్పి యఁజేయుటకు దురపిల్లవలసివచ్చె. ఇట్టిస్వాభిమానులెంత విద్యావంతులైన, ధనాఢ్యులైన నాత్మీయకులమున కుపకరింపమిచే వారివిద్యాధనములు నిరర్థములౌటయేకాక, యీయసహ్యాపుచర్యలకు భగవంతునికి నుత్తరవాదులు కావలసివత్తురని ఘంటాపథమ్ముగఁ జెప్పుచు నీవ్యాసమును ముగించుచుంటి.

చ. పులుఁగులుగూసె జక్కవలు ✦ పొందుగడాసె బొజంగు మూఁకకుం
బొలుపులు వాసె రిక్కగమి ✦ పోఁడిమిమాసెఁ బిసాళి తుమ్మెదల్
గొలఁకులఁ బ్రమోసెఁ జీఁకటులు ✦ గొబ్బునమాసె మరుండుతుంటవిల్
బలువడి నెక్కుఁ దీసెఁ దొగఁ ✦ పైదలియుం గనుమూసె నెంతయున్. తిమ్మకవి. నీలాసుందరీపరిణయము.

బిల్హణీయం.

రెండో అంకం.

మ. రా. రా. శ్రీ. గురజాడ అప్పారావు బి. ఏ., గారిచే వ్రాయఁబడినది.

(నారాయణభట్టు యింటిసావిడి. నారాయణభట్టూ, శిష్యుడు, వామనశర్మ ప్రవేశింతురు.)

నారా:— అరవైయేళ్ళుదాటి, యిప్పుడు కవిత్వంనేర్చు కోవాలంటే, యేలాసాధ్యవౌఁతుంది? రాజుకు కవిత్వం పిచ్చి, ఘట్టిగాపట్టుకుంది...... యీకవిత్వవఁన్న దానికి, వొకతోవా, తెన్నూ, నవబూ, సందర్భవూఁ, కానరాదు. యేదీ బిల్హణుడుచెప్పిన పద్యంలో మొదటివాక్యం చదువూ.

శిష్యు:— చదువును.

"అంకం కేపి శశంకిరేజలనిధేః పంకం।"

చంద్రుల్లో, కళంకమును, కొంతమంది, సముద్రంలో బురద గాభావించారు.

నారా:— కొంతమందిమనుష్యులు, చంద్రుల్లోవుండు కున్నఘువంటి మచ్చ యేదైతేవున్నదో, దాన్నిసముద్రపు బురద అనుకున్నారనికదూ, కవిఅభిప్రాయం? యేవెఱ్ఱివాడైనా, యెన్నడైనా, అలాఅనుకుంటాడా? బిల్హణుడు మహాపండితుడేగాని, కవిత్వంలో దిగగానే, అసత్యం కల్పించాడు యేవఁంటావ్?

శిష్యు:— ఔనండి.

నారా:— ఇకపద్యం యెలాఅల్లాడో చూదాం...... 'అంకం' అనేఒకమాటతీసుకున్నాడు. దానికి అనుప్రాసార్థం 'పంకం, అనేమాటొకటియెత్తాడు...... అటుపైని "ఆ అంకానికీ, యీపంకానికీ, యేలాగయూ అతకడం?" అని ఆలోచించి, యేంయెత్తు యెత్తాడంటే, పంకం సముద్రంలో వుఁటుందిగదా, చంద్రుడున్నూ సముద్రంలోనె పుట్టాడుగదా, ఆపుట్టడంలో బురదయేమాత్రమైనా వొంటికిఅంటకుండా వుంచ్చుందా, అనియోచింది, అంకపంకాలకి లంకెవేశాడు. అంతేకదూ?

శిష్యు:— అంతేనఁడి.

నారా:— సరేగాని, బురదంటూ వొకవేళ తగిల్నా, యెవడయినా కడుక్కోడ్రా? యిదంతా అసందర్భం చాలాకానవస్తూంది.

శిష్యు:— అవునఁడి.

నారా:— అయితే మనక్కూడా వొకప్రాసముక్క చూచిపెట్టు; శ్లోకం అల్లుదాం.

శిష్యు:— 'శంఖం, బాగుందండి.

నారా:— బాగుంది. అయితేశంఖానికీ, చంద్రుడికీ, యెలాగరా అతకడం?

శిష్యు:— యలాగనాఅండి, తెలుపుగనక ఉపమానం చాదాం.

నారా:— అంకం, వొఁకటి తగలడుతూందికదూ! శంఖానికి కళంక మేదీ?

శిష్యు:— కొంచెం మసిపూస్తే, కళంకం సాధ్యమౌతుందండి.

నారా:— ఓరి, మూర్ఖుడా! శంఖంపనికిరాదు, మరోమాటచూడు.

శిష్యు:— శంకా.

నారా:— శంకా? ... శంకా? ... శంకా? ... కళంకానికి, శంకెలా తగిలించడంరా-? ఆఁ! కుదిరింది, రాయి.

(నారాయణభట్టుచెప్పును శిష్యుడు రాయును.)

"అంకంకిమితిశశాంకే।

తామరతయిల్లము. తీట, దురద, ఏనుగగజ్జినల్లి ఎర్రతామరలు మొదలగు చర్మజాడ్యములను మూడుపూటలతో మాన్పును. వెల 0-6-0. వీటిని కొననివారులేరు. ప్రతివారము వేలకొలదిడబ్బాలు విక్రయము.

కథమిహాస్యాణాం జాయతేశంకా ॥ ,,

"శశాంకుడిలోవున్న మచ్చయేమిటని మనుషులకు శంకయే లాగుపుట్టగలదు ?

మహాబాగావొచ్చిందిరా, శ్లోకం; యేమంటావు

శిష్యు:— బాగానేవుందండి.

నారా.— మహా, మహా, అనాలివొట్టి బాగుండడం కాదు. మహాబాగుందను. మొట్టమొదటికే తాళంపట్టాం— అనగా, శంకకే శంక తగిలించావన్నమాట. యీపద్యం చూస్తే రాజుడంగైపోతాడు. వోమూాలశశాంకుడని శ్రాసే అంటూ, యింకాఅంకవన్నది, యేమిటే, అని, యెంతబుద్ధితక్కువ మనిషైనా అడుగుతాడా ?

శిష్యు:— (నవ్వుఆపుకుంటూ) యెవ్వడూ అడగడండి. ఉత్తరార్థం శలవిస్యారా ?

నారా:— యింకావుత్తరార్థంకూడా వుందిటా? యేమిసాధనం; చెప్పవలసిన అభిప్రాయం అంతాచెప్పెశాం గదా?

శిష్యు:— శంకర, అనేమరోమాటతీసుకుని, శంకరుడి సిరస్సుమీద చంద్రుడువున్నాడు గనక, యేదైనా వూహ కల్పనయెత్తితే సరండి.

నారా:— అసలుశంకనే, కొట్టిపారేశింతరవాత, మరి కల్పనకి జాగావొకటివుంచావా? ఇకతోవకనపడదే, ... కనపడదే, ... హాఁదొరికింది,, రాయి!.

(నారాయణభట్టుచెప్పును. శిష్యుడురాయును.)

"అంకంకిమితి శశాంకే కదాపిన్యాణాం
నజాయతేశంకా॥ ,,

శశాంకుడిలో అంకంయేమిటి, అనేశంక నరులకు యెన్నడూ కలగనేరదు?

నారా:— ప్రశస్తతరంగావొచ్చిందిరా! యేమంటావ్?

శిష్యు— (నవ్వుఆపుకొనను, ముఖం పక్కకుతిప్పి) ఔనండి.

నారా:— అట్టిశంకయెన్నడూ పుట్టనేరదని ప్రథమార్థంలో ప్రశ్నకు సమాధానం, మాంబాగా కుదిరిందిరా. యేదీపద్యం కలిపిచదువూ.

శిష్యుడు (చదువును.)

"అంకంకిమితి శశాంకే ।
కథమిహాస్యాణాం విజాయతేశంకా॥

నారా:— తగలేశావురా, బంగారంలాంటిపద్యం! శాంచంరాగవరసపెట్టి యాడవరాదూ!

శిష్యు—; (రాగవరసతో) అంకంకిమితశశాంకే।(అపైని చదవజాలక విరగబడినవ్వును.)

నారా:— యెందుకునవ్వుతావు? ఓరిపాడగట్టా! పద్యం బాగుందికాదంటావా యేమిటి ?

(నానామంత్రిప్రవేశించును.)

నారా:— వూరుకో ! వూరుకో ! నానామంత్రొస్తున్నారు. ఆపత్రందాచెయ్యి. గురుశిష్యులు (నిలుతురు)

నానామంత్రి:— యేమిటండోయి శిష్యుడిచేత రాయిస్తున్నారు? (శిష్యుడితో) యేమి, అబ్బాయీ, కనపడ్డవేమానేశావూ ?

నారా:— యేమీలేదండి. (గ్రంథంరాయిస్తున్నాను.

నానామంత్రి:— (శిష్యుడితో) యేదీ ఆరాసింది చదువూ. (శిష్యుడు తలగోక్కుంటూ గురువ్వేపుచూసును).

నానామంత్రి:— (శిష్యుడిచేతులో పత్రంలాక్కుని, చదువును. తలయెత్తి నారాయణభట్టుతో)

యవరు చెప్పారండీ యీశ్లోకం ?

నారాయ:— మాశిష్యుడూ.

శిష్యుడు:— యింతకన్న బాగా చెప్పగలనండి.

నారాయ:— యెడిశావూరుకో.

నానామంత్రి:— శ్లోకంమట్టుకు మహాబాగావుందండి.

నారాయ:— బాగుందంటారా? నాకుఆలాగేతోచింది

నానామంత్రి:— బాగుండడవంటే ఆలాగా యిలాగా అనుకున్నారా యేమిటి ? బిల్హణుడి పద్యాన్ని పగలగొట్టారే!

నారాయ:— మాశిష్యులుచెప్పమని పీక్కుతింటే యేదోచెప్పిచూదావని చెప్పాను.

ఆ. ఇరులగొంగతమ్మి ♦ విరిబోడి వగకాడు, చదలుమానికంబు ♦ జగము కన్ను
వేడివేలు పివము ♦ వేగానుపోటరి, ప్రొద్దు తూర్పుమలను ♦ బొడమెనపుడు. తిమ్మకవి. నీలాసుందరీ ప.

నానామంత్రి:— తర్కాంకురిశించిపోతిరే యిఖబిల్హాణు షు తలదాచుకోవాలి.

నారాయ:— పద్యం అంతప్రశస్తంగా వుందని శల విస్తారా ??

నానామంత్రి:— శలవియ్యడం, కాదు మనవి, అనం డి. మీశిష్యకోటిలో వాణ్ణి ఆమాట మరిచిపోకండి. ఆ శ్లోకప్రాశస్త్యానికి, అవధిఅంటూవుందండి? మీరేకవిత్వం చెప్పడం ప్రారంభిస్తే, యీకవీశ్వర్లంతా సూర్యుడి ముం దర చుక్కల్లాగ చకాషికలైపోరా ?

నారాయ:— శాస్త్రాలుచదువుకున్న మాబోట్లకి కవి త్వం చెప్పడవన్నది, తక్కువపనికాదండీ ?

నానామంత్రి:— యీరోజుల్లో తక్కువ విద్యలకీ, తక్కవమనుష్యులకే యెక్కువపీఠం. రాజద్రోహీ! తులు వా! ఆని, కాశ్మీరంనుంచి, అక్కడిరాజులు వెళ్ళగొట్టిన, యీబిల్హాణుడికీ, మహాప్రాజ్ఞులైన మన మహారాజులే, మీఅందరికంటే యెక్కువగౌరవం చేస్తున్నారు కారా ?

నారా:— బిల్హాణులనుకాశ్మీరంనుంచివెళ్ళగొట్టారండీ?

నానామంత్రి:— కూచోండి, చెబుతాను.(శిష్యుడితో) అబ్బాయీ, మీరుకొంతసేపు అవతలకువెళ్ళి చదువుకోం డి. చదువువంటివస్తువలేదు. (శిష్యునికివెళ్ళమని గురువు సంజ్ఞచేయును. శిష్యుడువెళ్ళును. నారాయణభట్టు నానా మంత్రికూచుందురు).

నానామంత్రి:— విన్నారా, కలశమహారాజు వొకవే శ్యను వుంచారు. ఆవేశ్యమీద బిల్హాణుడుఒకప్రబంధంచె ప్పగా, కలశమహారాజు సంతోషించి, బిల్హాణుడికి ఆవేశ్య దగ్గిర ప్రవేశం కలుగజేశారు. యీరాజులకి దయపుడితే, చెయ్యతగినమర్యాదా, చెయ్యదగనిమర్యాదా, కానరు. ఆపైని జరగవలిసిన పనియేదో, జరిగింది, దాంతో యీ తుంటరి కవికి ఉద్వాసనఅయింది.

నారా:— యింతవిద్వాంసుడుగదా, అలాజరిగివుంటుం దండీ? పండితుడన్నవాడు క్షుద్రులవలె నీచవృత్తులకు దిగడు. కిట్టకవెవరో యీకథకల్పించివుంటారని నామతం.

నానామంత్రి:— మీకులోకం తెలియదు. అట్టిసంశయ మే మీకుంటే, యీరంకుశ్లోకంచదివి నిజానిజాలు కనిపెట్టండి. దస్తూరీయెవరిదో పోల్చారా ?

పత్రంవొకటి చేతికియిచ్చును.

నారాయ:— యేమిటండిది ? దస్తూరిబిల్హాణులదే అను కుంటాను. (చదువును.)

> అలమతిచపలత్వా త్స్వప్నమాయోపమత్వా
> త్పరిణతివిరసత్వా త్సంగమేనాంగనాయాః ।
> ఇతియదిశతకృత్వస్తత్వమాలోచయామ
> స్తదపినహరిణాక్షీం విస్మరత్యంతరాత్మా ॥

ఈకవిత్వమూ, శృంగారం అన్నవి, యెంతటిపండితుడి కైనా, కళంకు తేకమానవు. అందుచాతనే మాతండ్రిగారు కవిత్వంచెప్పబోయేవుసుమా, చెడతావని శలవిచ్చేవారు. నేచెప్పినశ్లోకం చింపెయ్యండి.

నానామంత్రి:— చిదిచింపవలసిన శ్లోకంకాదు. మ హారాణీవారికి చూపిస్తాను. బిల్హాణుణ్ణి కొట్టగలిగిన పాటి కవి, మనఆస్థానంలో వొకరంటూవున్నారుగదా, అని వారు యెంతోసంతోషిస్తారు. ఈమూలంగా మీపైని మ హారాణివారికి కలిగిన ఆగ్రహం కొంతమళ్ళగలదు.

నారా:— నామీదేఆగ్రహం! యేం, నాయనా! యేం నాయనా! యెన్నడూ యేపాపంయెరగనే !

నా:— మీ అంతఅమాయకమైన బ్రాహ్మణ్ణి నేను యెక్కడాచూడలేదు. వూరందరికీ తెలిసినమాటైనా మీ కు తెలియదు !

నారా:— నావంటి బీదబ్రాహ్మడియందు ఆగ్రహానికి కారణ మేమిటినాయనా ?

నా:— వొకకారణం, స్త్రీలోలుడైన యీబిల్హాణుడి సహవాసం చేస్తున్నారనే- రెండోకారణం, మీరు ఈఆస్థా నంలో పండితులయివుండీన్నీ బిక్షాటనంచేసే పరదేశపం డితుడివల్ల బహుమానం పరిగ్రహించడం, ఆపరిగ్రహించి నతావళం మెడనివేసుకుని నిర్భయంగా తిరగడం. నేవం టూ, యెంతోదూరం మీయోగ్యత, శ్రీవారి సమక్షం

అమృతాంజనము:— ప్రతిచిల్లరజబ్బులకు వాడవచ్చును. ఒకబుడ్డి ప్రతియింటను యుండవలయును.

దంతచూర్ణము. వెల అతిస్వల్పము. డబ్బాకి 0-2-0లు మాత్రమె. పండ్లను ముత్యమువలె నుంచును.

లో మనవిచెయ్యబట్టి, మీకు అక్షేపణలేకుండా సరి పోయింది.

నారా:— పిల్లవాణ్ణి, మహరాజా, నాకొకహానిరా కుండా కాపాడండి. నాకులౌక్యం తెలియదు. అయితే యీతావళం అతగాడికి పంపివేదునా ?

నా:— అదికాదుకర్తవ్యం- మీకుసమ్మతమైంతే, నేనొకఉపాయంచేస్తాను. రుద్రాక్షలు ప్రతిబైరాగిదగ్గిరా దొరుకుతాయి. వాటికి విలవేమిటి ! బంగారం యేమాత్రం వుంటుందో ?

నారా:— యిరవైతులాలు వుంటుందని, మాయింటి ఆవిడెఅంది.

నా:— చూశారా, మొగవాళ్ళకంటె, ఆడవాళ్ళకి యెక్కువబుద్ధివుంది. "క్షణశఃకణశశ్చైవవిద్యామర్థంచ సాధయేత్,, అన్నాడు. యీతావళం యెప్పటికైనా మీకు దక్కేదికాదు, గనక, ఆయిరవైతులాలమీదామరి నాలుగుతులాలువేసి ఆవిలవగలకాసులు యిస్తాను; అవిపుచ్చుకుని అక్కగారికి ఒకకాసులపేరుచేయించండి. రండి, అక్కగారితో ఆమాటనేను స్వయంగామనవిచేస్తాను.

(ఇద్దరును, యింటిలోకి వెళుదురు).

(అదేస్థలం:— కేశవభట్టుప్రవేశించి, యిటూ, అటూ, చూచి, యెవరినీకానక, ఒకమూలకు కూచుని పుస్తకపత్రాలు తిరగవేస్తూవుండును. కొంతసేపటికి చేతులో రుద్రాక్షతావళమూ, ఒతపత్రమూ, పట్టుకుని, నానామంత్రిన్ని, సంతోషంగలముఖంతో నారాయణభట్టున్నూ, ప్రవేశింతురు. వీరు, మూలకూచున్న కేశవభట్టును చూడరు).

నానామంత్రి:— యిటుపైని బిల్హణుడితోకలియకండి. మాట్లాడ్డంకూడా తప్పించుకోండి. రుద్రాక్షతావళం యేమైపోయిందని యవరడిగినా, పోయిందనండి. రాజడిగితే అమ్మేశాననండి.

కేశవభట్టు:— (ముందుకువచ్చి)నిలిచి యీఅబద్ధాలు ఆడవలసిన అవసరమేమిటండి ?

నా:— మరేంలేదు. నారాయణభట్టు ధనికులుకారు పిల్లలవాళ్ళు అక్కగారివంటను అక్షేపణలేదు. అందుచేత,యీరుద్రాక్షతావళంవిక్రయించి, ఆసొమ్ముపెట్టి బంగారం కొనమని నాకు అక్కగారిశలవుకాగా, కాసులు తెచ్చి అక్కగారికి యిప్పుడేదాఖలు చేశాను.

కేశవభట్టు— కావొచ్చును. కాని, బిల్హణులతో కలియకపోవడానికీ, మాట్లాడకపోవడానికీ కారణమేముందనో కొంచంశలవు దయచేయుస్తారా ?

నారా:— వేశ్యమాట మీకుతెలియలేదుకాబోలు ?

కేశ:— వేశ్యమాటయేమిటండి?

నారా:— బిల్హణులు, కలశమహారాజులువుంచిన వేశ్యతో స్నేహం లావుచేశారట. అందుచేతనేవారు దేశంనుంచి తోలివేశారట.

కేశవ:— యేదుష్ట యీకల్పన కల్పించాడండీ!

(నారాయణభట్టునానామంత్రివేపుచూసివూరుకొనును.)

కేశవ:— (నానామంత్రితో తమరు యిప్పుడు దయచేయించి నన్నికాసులు, నేను తమకు దాఖలుచేస్తాను. భట్టుగారికి నేను చాలాసొమ్ము బాకీవున్నాను. రుద్రాక్షతావళంయొక్క విలవఅన్నది ఆబంగారంలోలేదండి. ఆమాలఅమూల్యమైనది. అదియిలా దయచెయ్యండి, వారికంతమందు తిరిగీ వుంచుతాను.

నా:— ఆలాగయితే నేనేవుంచుతాను (మాలనారాయణభట్టును మెడనువుంచబోవును)

కేశవ:— తమకంతశ్రమెందుకూ? నేనేవుంచుతాను. కేశవభట్టు మాలనుపట్టుకునితానువుంచప్రయత్నించును)

నా— నేనువుంచితే తప్పా !

కేశవ:— తమరు తగిలించవలసిన సూత్రం, యెప్పుడో ఒకప్పుడు మాఅందరికీ వుండనేవుంది.

కేశవభట్టూ, నానామంత్రీ తావళంతో పెనుగులాడుతూవుండగా తావళంతెగుననే భయంచేత, నారాయణభట్టుకూడా తావళంపట్టుకొనును. యింతలో బిల్హణు

క. పుత్రికలిమియె శుద్ధక । శత్రిమునకు లక్షణంబు లక్షణవతులై
పుత్రవిహీనతఁ బొరసినఁ । బౌత్రములే నతులుపతులు పాటింపుటకున్. నావనసోముని ఉత్తర హరివంశము.

డు ప్రవేశించును, ముగ్గురూ పట్టువొదలగా, తావళ మూ, నానామంత్రిచేతి పత్రమూ, నారాయణభట్టుచే తిపత్రమూ, నేలపడును.)

బిల్హణుడు (తావళముడు, పత్రములనుయెత్తి) యే మిటీదురంతం? యీపండితాగ్రేసరుడికి యెట్టిపాటువచ్చి నది! యీఉత్కృష్టమాలకు యెట్టిపాటువచ్చినది (ఒకపత్ర ముచదివి) ఇది నానామంత్రిగారికవిత్వం కానోపును. (రెం డపత్రంచూసి, ఆశ్చర్యపడి) యిదెయిక్కడికేలావచ్చింది?

కేశవ:— యేమిటండిఆపత్రం ?

బిల్హణుడు:-(ప్రత్యుత్తరమియ్యక)యిక్కడ కేలావచ్చె ను, యీపత్రం ?

నారా:— చెప్పవద్దని నానామంత్రిగారు, నాచేత ఘో రమైనప్రమాణంచేయించారు.

నానా:— (బిల్హణుడిచేతులు తనచేతులతో పట్టుకుని) క్షమధ్వాం! క్షమధ్వాం!

బిల్హణుడు:— "క్షమధ్వం,, యేమిటి, నీశాిద్ధం!

నానా:— నావల్లగట్టిపొరపాటువచ్చింది. క్షమించండి, తమవంటి మహాపండితులకు, ఆగ్రహంవన్నది వుండదు. యీశ్లోకం కాశ్మీరమహారాజులు వుంచిన వేశ్యనుఉద్దేశిం చి తాముచరించినారని తమశిష్యుడొకడు తెచ్చి నాకు చూపించాడు. దాంతో నాకు అనుమానంకలిగినమాట సత్యం- అనుమానంకలిగి తమకో సంబంధంవొసలుకొ మ్మని, నారాయణభట్టుగారితో నేనుచెప్పినమాటా సత్య మే. వారెమంచికోరి ఆలాచెప్పాను. అంతేగాని మీకుఅ పకారంచేదామని కించత్తుఅయినా నాఅభిప్రాయంకాదు. ఆసోమనాధుడుసాక్షి- అబద్ధవాడితే నానెత్తిమీద ఆ కాశవంతావిరుగుపడి పోవాలి. తమవంటి మహానుభావు లవిషయమై క్షుద్రులుచెప్పినమాటలు నమ్మడం బహు పొరపాటు. కేశవభట్టుగారు యీవేశ్యకథ అంతాశుద్ధఅబ ద్ధమని యిప్పుడే శెలవిస్తేగా, "యెంతటి కబుర్లయినా పుట్టించేమర్మజ్ఞులు వుంటారని ఆశ్చర్యపడ్డాను. వారి మాటంటే నాకుచాలా కుతూహలం. క్షమధ్వంఅనిమరిగీ ప్రా ర్థిస్తూన్నాను.

బిల్హ:— (ఇంతతడవు ఆలోచించి, తావళమునారాయ ణభట్టుమెడను తగిలించి నేను వెళ్ళిపోయినదాకా అయి నా, యిది మెడని వుండనియ్యండి. ఆతరవాత యెలాగా మీకుదక్కదు. అప్పట్లో యీదుష్టమంత్రికి యీమహా హారమును అర్పించి ప్రాణంకాపాడుకొండి. శూరాగ్రేస రుడైన దాహలాధీశుని కంఠంనుంచి దుష్టాగ్రేసరుడైన యీకుమంత్రికంఠమునకా! దేనికి యేకాలానికి, యేఅ వస్థవస్తుందో, కానలేం. (నానామంత్రి దగ్గరకువెళ్లి ము ఖంమీద ముఖంవుంచి) నామూలముగా యీఅమాయ కుడైన బ్రాహ్మడికి అపకారంచెయ్యకండి. మీయందు నాకు ఆగ్రహంలేదు. అందుకుతగదు. అసహ్యంకద్దు. మీ కుట్రకల్లొలక్ష్యం నేను యీదేశంవిడిచి వెళ్ళడమేగదా? మీరు అత్యాశ్రమపడకండి- వెంటనే వెళ్ళతలచినాను. ఆ హా! యేమి దేశం! యేమిమనుష్యులు! నిష్క్రమించును.

నానామంత్రి:— యీకళంకంలేకుండావుంటె, యింతవా డుమరిలేడు. నారాయణ,—ఆవార్త, అబద్ధమన్నారే?

నానామంత్రి:— అలాఅనకపోతే, మోహంయదట యే మన్ను? కేశవ:— (నానామంత్రితో) అయ్యా ఒకమన వి! తమఆగ్రహం మావుభయులమెడలా ప్రసరింపచెయ్య మని, తామువరం అనుగ్రహిస్తేనే, యీదేశంలో వుం టాం. లేకుంటె, దేశాంతరంపోతాం. మేము, అల్పులం. తాము ఆస్థానంలో చాలావున్నారు. వ్యవహారస్థితియెప్పు డు యేరీతిని వుంటునో తెలియదు. యీతావళం తా మువుంపించండి. యీసంగతి మేంయవరితోనూ చెప్పం. మేం పండితులం; అనేది వొకమాటా, చేసేది ఒకపనీకా నేరదు. మామా స్వభావాలుకూడా, యీపాటి తాము కానేవుంటారు.

నానామంత్రి:—రామా రామా! తావళంనాక్కావాల నుకున్నారా యేమిటి? అక్కగారు ముచ్చటపడ్డారుగదా అని కాసులు తెచ్చాను. మీవుభయులికీనా కంఠంలో ప్రా ణంవుండగా, హానిరాకూడదు. మీనాయనగారికీ మానా యనగారికీ ఉండేస్నేహమైనా ఆలోచించుకోనా? పండి తులంటే నాకుప్రాణంకాదా? నేను శుద్ధంయనుకున్నారా? అనుకు న్నారాయేమిటి? అక్కగారిదగ్గిర శలవుపుచ్చుకొని వెళ తాను. మీయోగ్యత వేరేనాకో చెప్పాలా?

(తెరదించవలెను.)

శ్రీమతి విద్యాగౌరి రమణాబాయి మహిపత్‌రాం బి. ఎ.
శ్రీమతి శారదాగౌరి భోలానాథ్ సరభై బి. ఎ.

(1) కీర్తిశేషురాలయిన సుబ్బమ్మగారు బి. ఏ.
(2) శ్రీమతి శ్రీరంగమ్మగారు బి. ఎ.
(3) శ్రీమతి రుక్మిణమ్మగారు బి. ఎ.

120(b)

శ్రీమతి తెలికిచర్ల కందాళవెంకటమ్మఅమ్మవార్లంగారు.

కీర్తిశేషురాలయిన డొక్కా శీతమ్మగారు.

కీర్తిశేషురాలయిన కొచ్చెర్లకోట బంగారమ్మగారు.

కీర్తిశేషురాలయిన వేమూరి శారదాంబగారు.

ఆంధ్రభాషా మహాసంఘము.

బ్రహ్మశ్రీ జయంతి రామయ్యగారిచే వ్రాయఁబడినది.

ఆంధ్రభాష భరతఖండమందలి ముఖ్యములగు దేశభాషలలో నొకటి. ఇది రెండుకోట్లకంటె నెక్కువసంఖ్యగల జనులచేఁ వాడఁబడుచున్నది. జనసంఖ్యనుబట్టి యిది భరతఖండమునందు మూడవభాషగను దక్షిణదేశమునందు మొదటిదిగను నున్నది. ఈభాష చెన్నపట్టణరాజ్యమునందుమాత్రమేకాక, హైదరాబాదు, మహిసూరు, మధ్యరాష్ట్రములు మొదలగు దేశములందుఁగూడ వ్యాపించియున్నది. కవిరాజ శిరోమణియగు కృష్ణదేవరాయలు "దేశభాషలందుఁ దెలుఁగులెస్స" యనినుడివెను. ఈసిద్ధాంతమిటీవలివార లీదేశస్థులేకాక ఖండాంతరులు సయితమంగీకరించియున్నారు. సర్వజనమనోహరమగు నీభాష పూర్వకాలమందు రాజావలంబనమువలనఁ బెఱిగి క్రమక్రమముగా నున్నతపదవినందినది. కాని యింకను వృద్ధిఁ జెందుట కవకాశము మిక్కిలిగలదు. భాషాభివృద్ధి నొనర్పఁదగినమార్గములలో ముఖ్యమగువాటి నీక్రింద సూచించెదను.

మనభాషాగ్రంథము లించుమించుగా నన్నియు సంస్కృత గ్రంథానుసారముగా రచింపఁబడియున్నవి. ఈ రీతిగ్రంథము లింకను బెక్కులు రచించుట కవకాశము కలదు. ఇంతియకాక సంస్కృతభాషలోలేని యనేకవిద్యావిషయము లిప్పుడు మనకాంగ్లేయ భాషామూలమునఁ దెలియవచ్చుచున్నవి. ఇంగ్లీషుభాష పాశ్చాత్యవిద్యలకెల్ల దర్పణమువంటిది. తన్మూలమున గ్రహింపఁదగిన యావిద్యలన్నియు నాంధ్రులకెల్లరకుఁ దెలియునటులఁ దెలుఁగున గ్రంథములు రచించుట యవశ్యకర్తవ్యము. ఆవిద్యలలోఁ బ్రకృతిశాస్త్రములు, అర్థశాస్త్రము, నీతిశాస్త్రము మొదలగు నాధునికశాస్త్రములు దేశాభివృద్ధికి మిక్కిలియుపయుక్తములు. వాటినన్నిటినిక్రమక్రమముగా నాంధ్రభాషయందు రచింపవలసియున్నది. ఒక్కశాస్త్రములేకాక వచన ప్రబంధములు, వ్యాసములు, ప్రసిద్ధపురుషజీవితములు, విమర్శనములు మొదలగు గ్రంథములు కూడఁ బాశ్చాత్యపద్ధత్యనుసారముగ రచింపవలయును.

సమగ్రమును సప్రమాణము నగు నాంధ్రదేశచరిత్రము వ్రాయుట మిక్కిలి యగత్యము. అట్టిగ్రంథములు ప్రస్తుతము బొత్తిగాలేవు, కాని చరిత్రవ్రాయుటకుఁ గావలసిన సాధనము లనేకములుగలవు. సర్వజ్ఞుఁడగు నీశ్వరుని సంకల్పమువలన మన పూర్వకవులు ప్రాయశః నిర్ధనులై తమతమకాలములందుండిన భూపతులను వారి మంత్రులు మొదలుగాఁగల యితరధనవంతులను నాశ్రయించి వారిని తమకృతులకుఁ బతులఁగా నొనర్చుటయు నట్లుచేయునప్పు డాకృతిపతులను వారిపూర్వులను స్తుతించుటయు సమకూరినవి. ఈస్తవములలో నతిశయోక్తులక్రిందఁ గొంతభాగమును గొట్టివేసినను, చరిత్రోపయోగములగు నంశములు పెక్కులుగలవు. కృతులయందు బహుశః కాలనిర్ణయములేదు. కాలనిర్ణయము కలిగి యితరవిషయములలోఁ గృతులఁబోలియున్నవి తామ్రశిలాశాసనములు. మఱియు నీశాసనములు తొలుత లిఖింపఁబడినవెకాని వాటిప్రతులు కాకయుండుటఁబట్టి పరమప్రమాణములుగా నంగీకరింపఁదగియున్నవి. ఇట్టిశాసనములు వేలకొలఁదిగలవు. శాసనములు, కృతులు, పురాణములు మొదలగుసాధనములను సావధానముగా నిష్పక్షపాతబుద్ధితో బరిశీలించినయెడల దేశవృత్తాంతము చాలవరకుఁ దేలును. తేలినప్పుడు ప్రస్తుతము పలువురనుకొనునట్లు మనదేశము పూర్వకాలమం దంధకార బంధురమగు ప్రాకృత

తే, గీ. మిత్రుఁడెవ్వాఁడు దేహికి, శత్రుఁడెవ్వఁ । డెలమిఁ బ్రియుఁడెవ్వఁడప్రియుం, డెవ్వఁడుర్వి ।

• రాగ రోషంబుల నిశంబు, బాగుమీఱఁ । గడిమిమై శత్రు మిత్రులఁ, గలుఁగజేయు॥ గో. వెం. బ్ర. పు.

స్థితిలో నుండినదికాదనియు, నాయాకాలములం దసాధారణప్రజ్ఞావంతులును లోకహితైకపరాయణులు నగు మహాపురుషులుండిరనియు, నట్టిమహనీయుల వంశములందుఁ బుట్టిన తమ భాగ్యమనల్పమనియుఁ బ్రతియాంధ్రునకును దోచుటయెకాక యుత్తరరామచరిత్రలోని యీ క్రిందిపద్యముయొక్క భావమెంత మందుని డెందమున కయినఁ బోధకలుగకమానదని చెప్పసాహసించెదను.

శ్రీరాముఁడు:—

చం॥ అలఘుతరార్కవంశకలశాబ్ధి శశాంకులుసర్వలోకపూ।
జ్యులునగుపార్థివుల్ తమవిశుద్ధచరిత్రముచేతఁ బండువె।
న్నెలగతిలోకమెల్లెడల నింపిన తోరపుకీర్తి కియ్యెడన్।
గలుషమొకింత నావలనఁగల్గినచో నిఁకనన్నుగాల్పనే॥

తెలుఁగుభాషలో నిఘంటువు లనేకములున్నను సమగ్రమయినదియుఁ బరమప్రమాణముగా గ్రహింపఁదగినదియు నున్నదనిచెప్పుటకు వీలులేదు. భాషలోని శబ్దములన్నిటిని గనపరచుచు వాటి యర్థభేదములను సాధ్యమయినంతవరకు వ్యుత్పత్తులను దెలుఁగునకు సంబంధించిన యితరభాషలలోఁగల సరూపశబ్దములను బ్రయోగములకుఁ బ్రమాణగ్రంథములనుండి యుదాహరణములను దెలుపునట్టి యొకనిఘంటువును రచించుట కర్తవ్యమయియున్నది. అటుపిమ్మట సంస్కృతమునందు శబ్దకల్పద్రుమాదిగ్రంథములవంటి యాంధ్రభాషా సర్వార్థసూచకమగు గ్రంథమొకటి రచింపవలయును.

తెనుఁగున లక్షణగ్రంథములు పెక్కులున్నను సమర్మకమగు భాషాజ్ఞానమును గలుగఁజేయు గ్రంథమొకటి క్రొత్తగా నిర్మింపవలసియున్నది. ఆంధ్రభాషాస్వరూపము చక్కఁగా నెఱుంగవలెనన్న నాభాషనుమాత్ర మభ్యసించుట గాక యాభాషకును అరవము, కన్నడము, కోదుభాష మొదలగు సజాతీయభాషలకును గల సంబంధములఁగూడ నెఱుంగవలయును. అట్టులయినఁగాని శబ్దతత్త్వము తెలియఁబడదు.

పయినచెప్పినప్రకారము నూతనగ్రంథములు రచించుటయెగాక భారతాది ప్రాచీన ప్రమాణగ్రంథములను సలక్షణముగా నుత్తమరీతి నచ్చొత్తించుట ముఖ్యకార్యము. అనేకు లనేకగ్రంథముల ముద్రింపించి లోకోపకారముచేసియున్నారు. కాని యాయచ్చులన్నియు నిర్దుష్టములని చెప్పవలనుగాదు. భారతమనేకసారులు ముద్రింపఁబడియున్నది. కాని ప్రతిదానియందు నేవో కొన్నిదోషము లారోపింపఁబడియున్నవి. ప్రకటనకర్తలు సాధారణముగా నొక్కటో రెండో వాతప్రతులు సంపాదించుటయు, వానివిమర్శించుటకు నొకపండితు నేర్పరుచుటయు నాపండితునకు మంచిదనితోచిన పాఠము నవలంబించుటయు నింతవరకుఁ జరుగుచున్నది. ఇంతమాత్రముచేత సరియగుపాఠము లేర్పడవు. అప్పకవ్యాది లాక్షణికులు తమతమసిద్ధాంతానుకూలముగఁ బాఠముల నచ్చటచ్చట దిద్దియున్నారు. మఱియు వ్రాతప్రతులయందుఁ దప్పులు మెండుగాఁ గనఁబడుచున్నవి. కవిహృదయమును దెలిసికొనవలెనన్న వేఱువేఱుప్రదేశములనుండి ప్రతులనేకములు సంపాదించి వాటినాయాప్రదేశములందు వాడఁబడుచున్న భాషావిశేషముల గుర్తెఱింగిన యైదారు లాక్షణికులచే విమర్శనముచేయించవలయును. ఈవిమర్శకుల కుత్తమమనితోచిన పాఠమును గ్రంథమునందంగీకరించి కేవలము తప్పులుగాని యితరపాఠముల విడిగాఁజూపవలయును. ఇట్లుముద్రించినగ్రంథములే ప్రమాణములును విద్వజ్జనసమ్మతములు నగును. ఈప్రకారము మొదటభారతము ముద్రించి పిదపఁ గ్రమక్రమముగా నితరగ్రంథముల నచ్చొత్తింపవలెను.

ఈకార్యములలో సులభసాధ్యములగు కొన్నిభాషాభిమానులగు కొందరు నెరవేర్చుచున్నారు. కాని మఱికొన్ని బహుజన ధనసాధ్యములగుటచే నట్టివారి గావు. ఈఘనకార్యము లొనర్చుటకును బ్రత్యేకనీవిషయమయి పాటుపడువారలకుఁ జేయూతయిచ్చి –

అమృతాంజనము:— వీటినికొనని వర్తకుడెక్కడనులేడుగాని, పంచభాష గుర్తుగల అమృతాంజనమునే గొనుడు. 24 పుటలుగల వివరమునుదెలుపు పుస్తకముచితముగ గోరువారికి బంపుదుము. వెల 0-8-0.

డ్పడుటకును, భాషావిషయికములగు సర్వప్రయత్నము లకును దారిచూపుటకును ఆంధ్రభాషా మహాసంఘమన నొక్కగొప్పసమాజ మేర్పరచుట యావశ్యకము. సంఘ మేర్పడినపిదప దానికుచితప్రదేశమునందొక కార్యాలయ మును గ్రంథభాండాగారమును కార్యకర్తలు నుండవలయు ను. మఱియు భాషావిషయములఁ గూలంకషముగాఁ జ ర్చించుట కొకపత్రికయుండవలెను. అనవయినచో సా మాజికులేకేట నొకచోటఁగూడి భాషావిషయముల గు రించి ముచ్చటించుటకుఁ దగినయేర్పాటు కావలసి యుండును.

ఈప్రకారము సంఘకార్యములన్నియు నిర్విఘ్న ముగా జరుగుటకు దేశభాషాభిమానులు చేయఁగలిగిన విద్యాధనరూపకమగు సహాయమంతయు గావలసియుండు ను. ఆంధ్రభాషావధూటి చేసికొన్న పుణ్యముచే భాషాభి మానులును దేశాభిమానులును చెన్నపట్టణరాజ్యమునం దుమాత్రమేకాక హైదరాబాదు దేశమునందుఁగూడ ప లువురుగలరు. విద్వత్ప్రభువులగు జమీందారు లనేకులు ప్రస్తుత మనేకవిధముల భాషాపోషణ మొనర్చుచున్నారు. వారును ధనవంతులగునితరులును సంఘనిర్మాణమునకు శ్రద్ధాపూర్వకమగు ప్రయత్న మొనర్పఁబడెనేని దానికిఁ దోడ్పడుదురనుటకు సందేహములేదు. వారుతోడ్పడిన చో గార్యము నెరవేరుననుటకును సందేహములేదు. భా షాభిమానులిదియంతయు సావధానమతులై పరిశీలించి యుద్యమము కొనసాగుటకుఁదగినప్రయత్నము తమతమ శక్తికొలఁదిఁ జేయఁ బ్రార్థించుచున్నాఁడను.

చమత్కార చంద్రిక.

మ॥రా॥శ్రీ, మంగిపూడి వేంకటశర్మగారి విరచితము.

సీ॥ భోజమహారాజు * పురమునామం బేది ?
పల్ల వాస్త్రిఁగన్న * తల్లియేది ?
కవిరాజ మణులకుఁ * గల నిధానం బేది ?
త్వరగనానెడు కాయ * ధాన్యమేది ?
వల్లిమ తల్లికి * వలనొప్పు పేరేది ?
ప్రాణికోటికి నుత్త * మాంగమేది ?
గాన శాస్త్రమునకు * మానతుల్యం బేది ?
బొందితో మరుజన్మ * మొందునెవఁడు ?
గీ॥ ఇన్నిఁటికిఁజూడ రెండేసి * యక్షరములు
ఆదులుడుపంగఁ దుదలెల్ల * నాదులగును
వీని భావంబు గ్రహియించి * విశదముగను
తెలుపఁగదరయ్య ! భావజ్ఞ * తిలకులార ! 9.

సీ॥ లజ్జయెవ్వరి కమూ * ల్యఁపు నలంకారంబు ?
నెలతోడి చెలిమి దే * నికిఁజెలంగు ?
కలహంస విహరించు * కాసార మెయ్యది ?
రామలింగ కవీంద్రు * నామమేది ?
దేవాంగులకునెల్ల * జీవనం బేలాగు ?
దుష్టుఁడెవ్వరివలెఁ దోఁచుఁ బ్రజకు ?
పంజకెంజాయ యేగాయ విరాజిల్లు ?
మూల్యంబు విపులమే మూలమునకు ?
గీ॥ చేప లేపిట్టలనుజూచి * చెందుభయము
అన్నిఁటికిఁగూడ నైదేసి * యక్షరముల
రమణ ననులోమమును విలో * మమునుగలిగి
కుదురుగా నుత్తరంబులు * కుదురవలయు. 10.

ఉత్తరములు:— (9) 1. ధార 2. రమ 3. మతి 4. తిల 5. లత 6. తల 7. లయ 8. యతి. (10) 1. కులస్త్రీలకు 2. కుముద ముకు 3. సురసరసు 4. వికటకవి 5. నేతచేతనే 6. కలిపోలిక 7. గులాబిలాగు 8 కురువేరుకు 9. లకుముకుల.

తే. గీ, పరఁగఁగటు వచనంబు కో, పమునఁబుట్టుఁ । బరుషవాక్యంబుచే శత్రు, భావ మొదవుఁ।
బరుషవాక్యంబు విడిచిన, పండితునకు । శత్రుఁడెవ్వఁడు ...

మహమ్మదు జీవితము.

మ-రా-శ్రీ. వృతెం - అలీషాకవిగారిచే వ్రాయఁబడినది.

ఈయజ్ఞపురుషుడు ఒకగొప్పసంఘసంస్కర్త. తన పేరుతో నొకమతమును నెలకొల్పి కీర్తిగానముల దిగంతములయందు నేటిదాక పాడించుచున్నాడు. అరబ్బీదేశములో మక్కాపట్టణమున తదధీశుఁడగు అబ్దుల్లాకు ఆమినాగర్భమున క్రి. శ. 525 వ సంవత్సరమున నిమ్మహాత్ముఁడు తేజోవంతుడై జన్మించెను. బాల్యముననే పితరులుపరమపదించిరి. మేనత్తపెంచెను గాని విద్యచెప్పించుట యెరుంగదు. ధనమునులేదయ్యెను. ఈమహమ్మదు చిన్ననాట నుండియు సద్గుణములచే యలంకరింపబడి జనుల దృష్టికి పూజనీయుడుగా గన్పడసాగెను.

మక్కాలో ఖొతీజాయను నొకధనికురాలిచే మహమ్మదు వర్తకసంఘముతో 12 వ యేట షాందేశమునకు పంపఁబడెను. అచ్చోటి మహాపురుషులు యీాయనను ప్రవక్తయనిగుర్తించి యర్ఘ్యపాద్యము లొసంగి సపర్యలుఁజేసి సాగనంపిరి. వీనినీడ భూమిపైబడలేదు. సర్వదా తలపై మేఘాచ్ఛాదితమై యుండెడిది. తనువులో సుగంధము వెల్లి విరియుచుండెనట. చూచినవారందరు తలలు వంచుచుండిరట. షాంనుండి మక్కాకువచ్చులోపల వీరి యనేక మహాత్మ్యములు వెల్లడియైనవి. అవియన్నియు ఖొతీజాకు తత్పరిచారు లెరింగింప నామె మహమ్మదును పెండ్లియాడెను. ధనములేనివారుమాత్రము జీవింపరాయనియో! పేదవానిభార్య ధనవంతురాలేలకావలెననియో! ఖొతీజాతనయశేష మహదైశ్వర్యము పేదలకు పంచియిచ్చెను. మహమ్మద్‌రసూల్ బహుకాలము శోహెహిరా అనుపర్వతమున తపంబొనరించెను. ఆయనకు నలువదియేండ్లువచ్చునరికి నచ్చోటకు జిబిరీక్ (విరించి) వచ్చి, ఓరసూల్! నిన్ను భగవంతుఁడు తనఆప్తునిగానెంచి నేటితో ప్రవక్తగావించినవాఁడు. కావున నీవు ఇస్లాంయను అనాదియైన భగవస్సిద్ధాంతమతమును మరల పునరుజ్జీవమొనరించుము. దానికి భగవంతుడు సహాయుడైయుండును. "లా యిలాహ యిల్లల్లా. మహమ్మద్‌రసూలిల్లా" యనుమంత్రము నీభక్తులకు ప్రబోధింపుము. దాన నిఖిలపాపంబులు హరించును. అని మఱికొన్నిరహస్యములు చెప్పి అంతర్హితుండయ్యెను. అందుకు రసూల్ సంతసించెను. వానివెన్నున మొహరేనబూవత్ యనుముద్ర వెలువడినది.

అప్పటి యరబ్బీదేశము నిఖిలవిద్యలకు నిలయమై యింటింట కవులతోడను పండితులతోడను వన్నెకెక్కియున్నది. కాని క్రూరదౌర్జన్యములకు నెలవై నిరంతర కలహకుతూహలంబున నోలలాడుచు నానాదేవతావిగ్రహములకు పూజానమస్కారములుఁ జరుగుచు మక్కాయొక గొప్పపుణ్యక్షేత్రమై యొప్పుచుండెను. అందుకాబాయను నొకమసీదు ఇస్మాయేలువల్ల పూర్వము కట్టబడినది. అప్పటికిది 360 విగ్రహములకు దేవళమై మారియున్నది. అచ్చోట మహమ్మద్‌రసూల్ నిలువఁబడి ప్రజలతో అయ్యా! మీారలింక విగ్రహారాధనములు మానవలయును. ఇదిపాపకార్యము అని యెలుగెత్తి యుపన్యసించెను. అది వారందరికి విషప్రాయమై కలహింపజొచ్చిరి. అందు వీని పినతండ్రియగు అబూజహల్ పరమవిరోధియై వేధింపజొచ్చెను. అట్లు విపత్తులకు తలయొసంగి 11 యేండ్లుగడిపెను. తన ఇస్లాం మతము క్రమముగా తలయెత్తి వ్యాపింపఁజొచ్చెను. క్రి. శ. 578 సంవత్సరములో మదీనాకువచ్చివేసిరి. నాటనుండియుహిజరీప్రారంభమైనది. కొన్నాళ్ళకు ఖొతీజాపరంగతించెను. ఆమెపుత్రిక ఫాతిమాదేవి సాధ్వీమతల్లికయయ్యెను.

కేశవర్ధని:- తలవెంట్రుకలను తుమ్మెదలరెక్కలవలె నునుపుగానుంచును. మెదడుకు చలువచేయును. తలనొప్పులను
శ్రీ... అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి.

చిరకాలమునుండి వేళ్ళుపారియున్న విగ్రహారాధనమును పెరుకుట కుద్యమించినప్పుడు దేశమున నొకఘోరవిప్లవ మొదయించినది. అప్పుడు మహమ్మద్‌రసూల్ అనేకమహత్తులఁజూపుట కవసరముపట్టినది. కొన్నిచోట్ల సంబంధములుఁజేసి కలహామణపవలసివచ్చినది. అప్పుడు యెనమండుగురు స్త్రీలను పెండ్లియాడెను.

మతద్వేషమున ననేకరాజులు యుద్ధములుచేయుచుండిరి. గాని మహమ్మదు యెవ్వరిని హింసింపలేదు. కొన్నాళ్ళకు వారందరు యిస్లాం మతమవలంబించి నానాదేశపురాజుల జయించి జయధ్వజములు పాతివచ్చిరి. అప్పుడు మతమునకు రాజ్యమువచ్చినది. ఖురాన్ (మహమ్మదీయవేదము) ఇందు ఆకాలపు నాగరికత,యుద్ధములు, ప్రవర్తలచరిత్రములు, రాజకీయములు, మతప్రబోధములు, జ్ఞాన, యోగ, ధ్యానవిధానములు విపులముగా గూఢముగానున్న నొక మహాగ్రంథము. ఇది భగవద్దత్తమైనది. జిబిరక్ వలన విని ప్రజలకు మహమ్మదు ప్రబోధించెను. దీనినే దలీఫ్(శ్రుతి)యందురు. మహమ్మదుయొక్క స్వంత ప్రబోధములకు హాదీస్ (స్మృతి) యందురు. మహమ్మద్ రసూల్‌యొక్క నడవడికయే షరీయత్ (కర్మకాండ.) మహమ్మద్‌రసూల్ యొక్కనాడు ఆకాశగమనము బురాఖ్ (కామధేనువు) పైగూర్చుండి చేసిరట. అప్పుడు వారి ఆయువులో నలువదియేండ్లు నశించెనట. వారి యావజ్జీవములో ప్రతిఘటియయు దుఃఖముగలదియే, యనివార్యమైన కడగండ్లకునోర్చి సర్వదా తనమతస్థుల శ్రేయోభివృద్ధికి దలపోయుచుండెను. మతముప్రబోధింప నారంభించిన 23 యేండ్లకు పరంగతించెను. అనగా క్రి. శ. 588 సం॥ లో దివి నలంకరించిరి.

మహమ్మదుయొక్క ప్రబోధములు.

1. విగ్రహారాధనముచేయువాడు కాఫర్ అనగ కృత్రిముడు.

2. ఒకడైన భగవంతునియెడ రెండవ రూపాపవాదమును మోపుట పాపమును కోరితెచ్చుకొనుట వంటిది. భగవంతుడు తప్ప నమస్కరింపవలసినది మఱియొకవస్తువులేదు.

3. భగవంతుని మనోవాక్కాయములచే పూజింపవలయును. అందునకు నమాజు అనుపద్ధతి సరిపడియున్నది.

4. ధనముగలవాడు నూటికి రూ 2-8-0 చొ॥ దానముసేయవలయును. లేనియెడ వానిధనము త్వరలోనశించును. (భాఢ్ఖావు) అనగా వడ్డితినువాడు రక్తపుఁగూడు తినుమహాపాపి. వానిదర్శింపరాదు.

5. అబద్ధము, మత్తు, జారత్వము, జూదము, అశుచి, యివిగలవాడు రౌరవములనుఁ బొందును.

6. యుద్ధమునఁజచ్చినవాడు మోక్షమును పొందుచున్నాడు.

7. స్త్రీ పురుషులకు సమానస్వాతంత్ర్య మున్నది. సన్యాసమునకంటె సంసారము మేలు. కామిగాక ప్రార్థింపవలయును.

8. జన్మములేదు. ప్రళయముగలదు. అప్పుడందరుచచ్చి మరలలేచెదరు. పుణ్యపాపములఫలము లనుభవింతురు. స్త్రీలు తమభర్తల చెరగుపట్టిలేచెదరు. పతివ్రతలుగాకున్న అగ్నిని దహింపఁబడుదురు.

9. జీవుడు సర్వదా బాహ్యమున భగవంతుని బూజింపవలయును. నేనేభగవంతుడనినవానిని అజ్ఞానిగా నెరుంగునది.

10. నేనుభగవంతుడనై భగవంతునిజూచినాడను. నన్నుజూచితే భగవంతునిజూడ నగత్యములేదు.

11. ఎవరిమతము వారికి యిష్టమైనది. మంచిగలచోట మన్నించవలయును.

12. (గోమాంసముతినుడని యెక్కడనుచెప్పలేదు. ఒకసారి పుగాకు గోమాంసము నిషేధమనిచెప్పిరి. ఆయన యెన్నడును భక్షింపలేదు.)

13. (ఏవిద్యచేతను యేయుక్తిచేతను యేలాగు దేశకాలములు మారినను తనమతమునకు హానిరానట్లుగను, ఏవాదమునకును చిక్కనట్లుగను తనమతము చక్కగా సంస్కరించి యేర్పరిచెను.)

పన్నులు.

మ. రా. శ్రీ. బందా-సూర్యనారాయణగారిచే వ్రాయఁబడినది.

నాగరికతగల ప్రతిదేశమందును ప్రభుత్వమనునది యొకటి కలదు. ప్రభుత్వమువారు ప్రజలయెడలను, ప్రజలు ప్రభుత్వము వారియెడలను నెరవేర్పవలసిన విధులు కొన్నిగలవు. ప్రభుత్వము దేశపురోవృద్ధికొరకు నేర్పడియున్నది. ప్రజలయొక్క ప్రాణములకును ఆస్తికిని యుపాయము గలుగకుండునటుల దేశమునందు శాంతినెల కొల్పుట, దేశపురోవృద్ధి కనుకూలములైన చట్టములనేర్పరచుట, ఈ చట్టములను న్యాయైకబుద్ధితో నమలులోబెట్టుట యనునవి ప్రభుత్వమువారు నెరవేర్పవలసిన విధాయకకృత్యములలో ముఖ్యమైనవి. కాని ప్రజలు తమయందు రాజ్యభారమేమియు లేదని తలంపగూడదు. ప్రజలయొక్క సహాయములేనిది ప్రభుత్వము సాగనేరదు. ప్రభుభక్తికలిగి చట్టములకులోనైయుండుట, చట్టముల నమలులోనెట్టుటకు ప్రభుత్వమువారికి సర్వవిధములతోడుపడుట, దేశమునందుశాంతినెలకొల్పుటకు ప్రభుత్వమువారికి చేయూతయొసగుట యనునవి ప్రజలు ప్రభుత్వమువారియెడల నెరవేర్పవలసిన విధాయక కృత్యములైయున్నవి.

చట్టములనేర్పరచినంతమాత్రమున ప్రభుత్వము జరుగనేరదు. చట్టములు సరియైన అమలులోనికి తీసుకొని రాబడవలయును. ఇందుకు పెక్కుమంది యుద్యోగస్థులేర్పరుపబడవలెను. ఈసిబ్బంది నేర్పరచుటకు ధనవ్యయమగును. ఈధనమును రాబట్టుకొనుటకు ప్రభుత్వము వారుముఖ్యముగా రెండుపద్ధతుల నవలంబించెదరు. 1. పన్నులువేయుట 2. వర్తకవ్యాపారము నవలంబించుట. ఈరెండుపద్ధతులలో ప్రధమమున చెప్పబడినదిముఖ్యము. ప్రభుత్వమువారి బొక్కసములోనికి వచ్చెడిధనములో పన్నులరూపమునవచ్చెడిధనమధికము. సాధారణముగా పన్నులమూలమున లభించెడు ధనసహాయముననే ప్రభుత్వముజరుగుచుండు. కానికొన్ని సమయములందు ప్రభుత్వమువారి కసాధారణమైన ధనవ్యయములను కలుగజేసెడికార్యములు తటస్థించును. ఇట్టి కార్యములలో యుద్ధములు, క్షామములు ముఖ్యములు. ఇటులుతలవనితలంపుగా సంప్రాప్తమైన కార్యసాధనముకొరకు ప్రభుత్వము వారు సాధారణముగా క్రొత్తపన్నులను విధించరు. ఇందుకు ముఖ్యమగు కారణములు రెండుగోచరమగుచున్నవి. 1. అకస్మాత్తుగా పన్నులువిధింపబడిన ప్రజలకనుమానమును, అశాంతియుగలుగవచ్చును. 2. పన్నులువసూలుచేయుటకు దగినకాలవ్యవధియు నుండదు. ఇట్టితరుణములలో ప్రభుత్వమువారితరదేశములనుండిగాని, లేకతమదేశములోనుండు గొప్పబ్యాంకరులనుండిగాని, గొప్పభూస్వాములనుండిగాని యత్యవసరధనమును వడ్డీకి నప్పుతీసికొనియెదరు. పిమ్మట వ్యయమునుతగ్గించి యాదాయమునువృద్ధి చేసిగాని, క్రొత్తపన్నుల మూలముగాగాని ఈయప్పును ప్రభుత్వమువారు మాపుకొనియెదరు. కాన ప్రభుత్వములోని ప్రతిమనుజుడును తనసంసారముకొరకు తాను చేసికొనిన ఋణముగాక ప్రభుత్వమువారుచేసిన ఋణములు కూడ తన్ను కొంతవరకు బాధించుననియెరుంగునది. అయిన నిట్టిఋణముల ప్రభుత్వమువారు తరుచుచేయరు. మామూలుపన్నుల మూలముననే రాజ్యయంత్రము నడుపబడును. ప్రభుత్వమువారిచేవిధింపబడినపన్నులు ప్రజలిచ్చి తీరవలయును. ప్రభుత్వపరిపాలనలో నుండు మనుజుడెవడును యీపన్నులు తప్పించుకొనలేడు. పన్నులబలాత్కారముగ రాబట్టుకొనుటకు ప్రభుత్వమువారికి పూర్ణమైన యధికారముగలదు. అయినను కొన్నిసమయములయందు పన్నులనుండి ప్రజలుతప్పించుకొనవచ్చును. ఒకవర్తకుడు పన్నులుచెల్లించకయే గూఢముగ నెగుమతి దిగుమతి వ్యాపారముచేయ నేర్పుగలిగియుండవచ్చును. రాబడిపన్ను ఇన్కంటాక్సునుండి కొంతవరకు తప్పించుకొనుటకు నొకానొకడు తనయాదాయమును తక్కువజేసి చెప్పి ప్రభుత్వమువారిని మోసపుచ్చగలుగవచ్చును. కాని యిట్టిమతము నవలంబించుట నీతిబాహ్యమనబడును. పన్నులు విధింపబడిన సరకులనుపయోగించకుండుట నీతిబాహ్యము కానేరదు కాని కష్టతరమగు కార్యమగును. ఏలయన పన్నులువిధింపబడిన ఉప్పు, నీరుమొదలగు వస్తువులవిడనాడి మనుజుడుజీవనము చేయనేరమియటుండ నూలువస్త్రములు మొదలగునవి మనుజుడు కొంతవరకు మాత్రమే విడనాడగలుగును. ఈపైనవివరించిన వస్తువులకు ప్రత్యామ్నాయితర వస్తువులనుపయోగించుటకు వీలులేమి వీనిమీదవిధింపబడినపన్నును తప్పించుకొనుట మనకుకష్టము. కానమిగులపరికించిచూచిన ప్రజలుపన్నులనిచ్చితీరవలయును.

ప్రభుత్వమువారికి భాగ్యవంతులును పేదవారును పన్నులు చెల్లించుచున్నారు. నిరుపేదయు పన్నులుచెల్లింపక తప్పదు. ఉప్పుమీదను, నూలువస్త్రములమీదను మనదేశమందు పన్నులువిధింపబడుచున్నవని యింతకుపూర్వము చెప్పబడియె. ఉప్పును భుజించక వస్త్రమును ధరించక కడుబీదవాడును జీవయాత్రజేయనేరడు. కాన భాగ్యవంతులును, బీదవాండ్రును, పెద్దవారును పిన్నవారును పన్నులను చెల్లించుచున్నారని మనముగ్రహింపవలయును.

అమృతాంజన మన్నినొప్పులకు సిద్ధౌషధము. జనుల యసమానాదరణమె దీనికి దృష్టాంతము. వెల 0-8-0

[illegible] ఎమిడికలను వెడలగొట్టును. చిన్నపిల్లలకమూల్యమయినది. దీనివెల 0-8-0.

రాజ్యనిర్వహణకార్యముకొరకు పన్నులు విధింపబడుచున్నవని యింతకుపూర్వము వ్రాయబడియె. ఈసందర్భమునమరి యొకటి, రెండు హంశములను తెలిసికొనదగు. సంఘసంస్కరణకొరకు పన్నులువిధింపబడుటయుకలదు. సారాయి, నల్లమందు, పొగాకు మొదలగు మత్తుపదార్థములను వేడుకకొరకు మనుజు లుపయోగించుట మనముచూచుచున్నాము. మనుజులదేహదార్ఢ్యతనుతగ్గించి సంఘబలమును క్షీణింపజేయు మత్తుపదార్థములను జను లుపయోగించకుండునటుల ప్రభుత్వమువారు వానిపైపన్నులను విధించిరి. ఈపన్నులుకేవలమాదాయముకొరకు నేర్పడలేదని ప్రభుత్వమువారు చెప్పెదరు. కాని యీతర్కము నందరు సిరసావహింపరు. పన్నులువృద్ధిచేసి నంతమాత్రమున జనులుమత్తుపదార్థముల నుపయోగించు నభ్యాసమును వీడెదరనిచెప్పుట కడుసాహసనీయము. దేహపోషణకేర్పడిన యాహారపదార్థములనైన తగ్గుచేసుకొనెదరుగాని జనులు దుర్వ్యసనముల వీడజాలరను హంశమును మనముకనులజూచుచున్నాము. "మ్రింగమెతుకులేకపోయినను మీసాలకు సంపెంగనూనె" యనునటుల బాహ్యభోగములకు మనుజులు లోబడుటమనము కనుగొందుము. పన్నులువృద్ధిచేయుటవలన మాత్రమేజనులు మత్తుపదార్థముల నుపయోగించుటమానుకొనరు. ఇదియిటులుండ మత్తుపదార్థములమీద యెక్కువపన్నులు విధించుట వలన నావశ్యకమైన యాహారపదార్థముల యొక్కయు, వస్తువులయొక్కయు క్రయముకూడతగ్గవచ్చును.

మరియు ప్రతిసంఘమందు నైశ్వర్యముతో తులదూగుధనవంతులును, తినుటకుకూడులేక దీనదశయందు మ్రగ్గడు బీదవాండ్రును, గలరు. ఇట్టివ్యత్యాసమును కొంతవరకు తగ్గించునుద్దేశ్యముతో కొన్ని పన్నులు విధింపబడుచున్నవి. రాజధానిపట్టణములలో నొక యాస్తివంతుడు చనిపోయినపిమ్మట నతనియాస్తిని సంక్రమింప జేసికొనువారు స్థానిక ప్రభుత్వమువారికి కొంతపన్నుచెల్లించినగాని యాయాస్తిని సంక్రమింపజేసికొనలేరు.

ఒకదేశమందలి చేతిపనులు మొదలగు వృత్తుల నభివృద్ధిజేయుటకొరకు నెగుమతి, దిగుమతి సరుకులమీద పన్నులువిధింపబడును. ఇట్టిపన్నుల విధించుట స్వదేశవస్తు ప్రోత్సాహమును పరదేశవస్తు బహిష్కారమునైయున్నది. దొరతనమువారిచేనిట్టి మతమవలంబింపబడిన దేశములలో ప్రజలుతమంతతాము పరదేశవస్తు బహిష్కారము నవలంబింప వలసినయగత్యముండదు.

ఇప్పటికి ముఖ్యములగు పన్నులస్వభావములుచెప్పబడియె. కేవలమాదాయము కొరకేర్పడిన పన్నులలో మనదేశమందు భూమిశిస్తు, ఆదాయపుపన్ను ప్రధానములు.

పన్నులవిధించుటలో దొరతనమువారు కొన్నినియమములు పాటించెదరు. ఈనియమములు పూర్తిగ సాధ్యములుకానేరవు. కేవల మసాధ్యములును కానేరవు. ఎట్టిరాజకీయ దురంధరులును యీనియమముల హృదయమునందుంచుకొనియేపన్నులను సంస్కరించుచుందురు. ఈనియమముల చక్కగా గ్రహింపవలెనన్న భూమిశిస్తులు, ఆదాయపుపన్ను యను రెండువిధములపన్నులను చదువరులుబుద్ధియందుంచుకొన వలయును. పన్నులవిధించుటయందు ముఖ్యముగా నాలుగునియమములుగలవు

1. సమానత 2. నిర్దిష్టిత 3. అనుకూలత 4. మితవ్యయము.

సమానత.

పన్నుల విధించుటలో దొరతనమువారు సమానత యనునియమమును పాటింతురు. సమానతయన పన్నుచెల్లించువారిలో ప్రతియొక్కడును సమానధనమొత్తమును చెల్లించవలయు ననుభావముకాదు. ఎ అనువాడు రు 10 ల పన్నుచెల్లించిన బి. అనువాడును రు 10 ల పన్నుచెల్లించ వలయునని గ్రహింపకూడదు. ఇదియసంభవము. ఏలయన నీయిద్దరు మనుజులును సమానముగుపన్నును చెల్లింపనక్కరలేదు. భాగ్యవంతులు బీదలకన్న నెక్కువపన్ను చెల్లించెదరు. ఈ "సమానత" యనుపదమునకు పలువురు అర్థిక శాస్త్రవేత్తలు పలువిధములైన నర్థమును కల్పించుచుండిరి. కొందరు సమానతయన యాదాయమునకు సరియైన దామాషాయిని పన్నులుచెల్లించుటయని వ్యాఖ్యచేయుచున్నారు. రు 100 లు ఆదాయముగల ఎ. అనువాడు రు 10 ల పన్నుచెల్లించిన రు 1000 ల ఆదాయముగల బి. అనువాడును రు 100 లు పన్నుచెల్లించవలయును. ఇద్దరును తమయాదాయములో 10 వ భాగము పన్నులరూపమున వినియోగపరచుచున్నారు. అయినను కొందరుశాస్త్రవేత్తలు 'సమానత' యను పదమునకు మరియొకవ్యాఖ్య చేయుచున్నారు. వారితర్కమీదిగువ చెప్పబడినట్లుండును.

ధనవంతుడుతనయాదాయములో 10 వ పాలు పన్నులకువినియోగించుట బీదవాడు తనయాదాయములో 10 వ పాలునిచ్చుట వంటిదికాదు. భాగ్యవంతునికి రు 1000 లు ఆదాయమనుకొనుడు. బీదవానికి రు 100 లు ఆదాయమనుకొనుడు. పైనవివరించిన దామాషాయి ప్రకారము పన్నులుచెల్లించినపిమ్మట భాగ్యవంతునికి రు. 900 లును బీదవానికి రు 90 లును స్వంతవినియోగమునకు మిగులును. భాగ్యవంతుడు రు900లు తనకుటుంబమునకు వెచ్చించుచుండ బీదవాడుతన కుటుంబపోషణకు రు 90 లు మాత్రమే కలిగియున్నాడు. ఉభయులును ఏకదామాషాయిని పన్నుచెల్లించుటవలన బీదవాడెక్కువ ధనపరిత్యాగమును, అందువలన యెక్కువసుఖపరిత్యాగమును దేశమున కర్పణచేయుచున్నాడు. ఇట్టివ్యత్యాసమును పూర్తిగసంహరింపబూనుటకే రాజకీయదురంధరునకు నలవిలేదు. ఇట్టిపనికిబూనుట

ఆ, వె. బ్రమసియైనఁజాలఁ, బరిహాసముననైన । మంచియైనఁ గోప, గించియైన ।
సరగనెదుటనైనఁ, జాటుమాటుననైన । వల్లభునిఁ గటూక్తిఁ, బలుకరాదు॥ గో. వేంకట. బ్ర. పు.

తెప్పకొయ్యా సహాయములేక సముద్రమును తరించుటకు యత్నించుటవంటిది. తినుబండారములమీద విధింపబడిన పన్నులు బీదలనెక్కువబాధించును. ఆదాయపుపన్ను ధనవంతుల కెక్కువభారము కలుగజేయును. అయినను అన్నితరగతులపన్నులును, పరీక్షించి మొత్తము చేసిచూచిన నుభయపక్షములవారి ధనపరిత్యాగమునకును, సుఖాదిపరిత్యాగములకును మిగులవ్యత్యాస ముండకుండునటుల ప్రభుత్వమువారు యత్నించెదరు.

మనుజుల ప్రాణరక్షణకొరకేర్పడిన వస్తువులమీద (ఆహారపదార్థములు, నీరు, వాయువు, దుస్తులు మొదలగునవి) పన్నులనియమింపగూడదు. ఇంతియేకాదు. ఇట్టిపదార్థములను సంపాదించుకొనుటకు వలయునంత యాదాయమునుగూడ యాదాయపుపన్నునుండి వినాయింపబడవలెను. కేవలముజీవనాధారమునకు వలయు యాదాయపుమితిని దొరతనమువారు న్యాయైకబుద్ధితో నియమించెదరు.

నిర్దిష్టిత.

ప్రభుత్వములోని ప్రతిమనుజు డెంతపన్ను, ఏసమయమున, ఎట్టివిధమున ప్రభుత్వమువారికి చెల్లగొట్టవలయునో యావృత్తాంతము ప్రజలకు ప్రభుత్వమువారు స్పష్టముగ వెల్లడి చేయుచుండవలెను. అట్లుకానిచో పన్నులు వసూలుచేయునధికారులు తమయధికారమును దుర్వినియోగముచేసి ప్రజలపాలిటికి బందిపోటుదొంగలవంటివారగుదురు. మనదేశమందలి జనసామాన్యము విద్యనేరమి యిట్టిసంగతులను తెలిసికొనుటకసమర్థులగుచుండిరి.

అనుకూలత.

ప్రజలకనుకూలముగానుండు తరుణమందు ప్రభుత్వమువారు పన్నులను వసూలుచేయుదురు. వ్యవసాయదారుఁడు పైరుతయారైన పిమ్మటగాని భూమిశిస్తు చెల్లించనేరడు. ఈతరుణమును ప్రభుత్వమువారు చక్కగానాలోచించి, నిర్ధారణచేయుదురు.

మితవ్యయము.

ప్రజలనుండి వసూలుచేయబడిన పన్నుల మొత్తమునకును ప్రభుత్వమువారి బొక్కసములో ప్రవేసించు మొత్తమునకును మిక్కిలి వ్యత్యాస ముండకుండునటుల ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకొనవలయును. కానమిక్కిలి ధనవ్యయముతోగూడిన పన్నులను దొరతనమువారవలంబించరు. అనగా వసూలుచేయబడిన పన్నులమొత్తమునుండి పన్నులువసూలుచేయు నధికారుల జీతములు మొదలగువానికి పెద్దమొత్తములను వెచ్చింపగూడదు. పన్నుల వసూలుచేయుటకు సాధ్యమగునంతవరకు తక్కువమంది యుద్యోగస్థులు నియమింపబడుట దొరతనమువారికిని ప్రజలకును శ్రేయస్కరము.

ఈపైనచెప్పబడిన సంగతులుమాత్రము కాకయింకొకటిరెండు హంశములను చదువరులు గ్రహింతురుగాక. రాజ్యయంత్రమునునడుపుటకును ప్రజలసౌఖ్యముల కొరకునేర్పడిన యితరకార్యములకును యగత్యమగు ధనమునుమాత్రమే దొరతనమువారు ప్రజలనుండిపన్నుల వలనరాబట్టుకొనవలయును. దూరదృష్టిలేమిచేతగాని, యమితవ్యయమువలనగాని ప్రజలపెట్టెలలోనిధనమును దొరతనమువారూడ్చిపెట్టకూడదు. ప్రజలుధనహీనులగుట దొరతనమువారి బలముతగ్గుటయే? ప్రజలు నిర్ధనులగుట దేశమునకు సర్వవిధములనపాయకరము. పేదరికమనునది కడునసహ్యకరమైన పీడదేవత. ఈపీడదేవత ధనవంతులను బీదవారినిగాజేసి పరిశ్రామికవృత్తులను మొదలంటనరికివేయును. మూలధనములేమిచే చేతిపనులు నశించును. పనివాండ్లు కడుపునిండ కూడులేనివారగుదురు. తినుటకు కూడులేమి దేహబలమును, బుద్ధిబలమును తగ్గినవారగుదురు. దేహబలమును బుద్ధిబలమును కోలుపోవుటచే క్రియాదక్షతలేనివారగుచు చేసెడుపనిని హంసపాదపూరితము చేయుదురు. లేమిమనుజులచే చేయింపలేని నీచకృత్యములేదు. కానదేశము బీదస్థితికిరాకుండునటుల జాగరూకులగుచు దొరతనమువారు ప్రజలను బిడ్డలరీతి ప్రేమించుచు తగుపన్నులను విధించి రాజ్యయంత్రమునడుపుచుందురు.

క. పతిసేవకంటె ధర్మము । సతులకు శ్రుతులందు లేదు, సతతము పతి శ్రీ ।
పతిఁగా మదిలోఁ దలఁచుచు । నతిభక్తి భజింపు దత్ప, దాంబుజ యుగముల్॥ గోపి. వెంకట. బ్ర. పు.

ఆంధ్రభాషలోఁగావలయు గ్రంథములు.

మ.రా.శ్రీ, ఆచంట - సూర్యనారాయణరాజు గారిచే వ్రాయఁబడినది.

మంచిబంగారముతో నమ్మకముగా బాగుగానే ర్పరియైనవానిచేఁ జేయించుకొనిన యలంకారములు రూపుచెడక, యెప్పటికైన విలువతగ్గక, యవి ధరియించువారి కానందమొసంగుచు, నట్టివారినిఁజూచిన యితరుల కామోదమిడుచునుండును. మిక్కిలినేర్పుగాఁ జేయంబడిన కృత్రిమపు (గిల్టు) నగలు తత్కాలమున నిజమైన నగకంటె నెక్కువయందముఁజూపి క్రమక్రమముగా రూపుపోగొట్టుకొని గర్హితమగును. ఆరీతినే భాషాయోషిన్మణికి గ్రంథములు స్థిరమైన యమూల్యాలంకారములు. పత్రికలు తత్కాలమున మెఱుపుఁజూపు కృత్రిమ భూషణములు. పత్రిక చేతికందినదినమున నెంతోయిష్టముతోఁ జదివినను మరికొన్నాళ్ళకు-కాదుకాదు-మఱునాఁటికే దానినిఁజదువ నిష్టపడకుందుము. అట్లని పత్రికలమానరాదు. అవినిరంతరము దినమునకొకరీతిగా నందముఁగూర్చునవి. భాషకు గ్రంథములు శాశ్వతోపకారము చేయునవి.

ఇదివఱకాంధ్రమున రచియింపఁబడిన నానావిధ కావ్యపురాణ ప్రబంధశతకాదులు పత్రికలవలె నాఁటితోనే గౌరవముగోల్పోక భువిలోనిల్చినంతకాల మొక్క తీరుననే చదువరులకు మేలుకూర్చుచున్నవి. కాని మన భాషలో నుండవలసినన్ని గ్రంథములులేమిని భాషాభిమానులందఱు సర్వవిధముల ప్రయత్నములఁజేసి కాలానుసారముగా దేశోపయోగకారకములగు పలువిధగ్రంథముల రచియింపవలసియున్నది. భాషనుమంచిస్థితికిఁ దెచ్చుకొను బాధ్యత యాభాష మాతృభాషగా గలవారియందుండును. ఉన్నగ్రంథములతోఁ దృప్తిఁబొందుట యభివృద్ధికి సూచకముకాదు.

ఉన్ననగలతోఁ దృప్తిఁబొందుట మనదేశపు స్త్రీలకు స్వాభావికముకాదు గనుకను, కాలమునుఁబట్టి యలంకారముల మార్చుకొనుచు నూతనాలంకారముల ధరించుట కాంతలకెంతో యిష్టముగనుకను మనయాంధ్రభాషాయోషిన్మణి కిపుడేవిధమగు నలంకారములు కావలయునో యోచింతము.

తొల్లింటి కవిపుంగవులు పురాణేతిహాసముల రచియించి యందుఁదమ యసాధారణ నైపుణ్యమునుఁజూపి మృతజీవులై శాశ్వతయశస్సాంద్రులైయుండిరి. ఆగ్రంథములు బయటపడిన చాలకాలమువఱకు గౌరవము నిల్పుకొనినవికాని యిపుడందుండు నంశములలోఁ బెక్కులసంభవములుగానున్నట్లు తోఁచుటచేతనో మఱియేమి కారణముచేతనో పెక్కుమంది యాంధ్రులకు-నందులో విద్యాధికులకు- వానియందు శ్రద్ధాభక్తివిశ్వాసములు నశియించినవి. కథావిషయమునఁ గాలవశమున గౌరవము గోల్పోయినను, భాషావిషయమున నమితోపకారము నేటివఱకును అవిచేయుచున్నవి. కావుననిపుడు నూతనముగా మఱికొన్నిపురాణముల వ్రాయఁబనిలేదు. భారతమితిహాసమైనను పంచమవేదముగాఁ బరిగణింపఁబడుటచేతను, లౌకిక పారలౌకికధర్మములు, యుక్తులు, పెక్కునీతులు, మొదలగు నంశములెన్నియో యందిమిడియుండుటచేఁ బామరులకుఁ దెలియునట్లు కథలుకథలుగా బ్రచురించుట యవసరము.

పురాణేతిహాసములలో వర్ణింపఁబడిన పాత్రముల గుణానువర్తనముల విమర్శించి విమర్శగ్రంథములఁ (Criticism on books) బ్రచురించినయెడల మనభాషలో నట్టివి లేనిలోపము తీఱిపోవును. ఉదాహరణము, భీష్ముఁడు

క॥ ఘనవేణి నిన్ను నీశుఁడు, దనమూర్తిగఁ దలఁచి మిగుల ♦ దయచేసెనచో।
వినియంబ పూని విశ్వభు, వనపూజ్యత మెలఁగవమ్మ ♦ వసుమతిలోనన్ ॥   శ్రీసురభి. మా. చంద్రి. ప.

తానుమరణించునుపాయము ధర్మజుతోఁజెప్పెను. అర్జునుఁడు వీరుడయ్యు కర్ణునకొకప్పుడు జడిసి కొంతసేపు కనుపడలేదు. ఇట్టియంశము లాయాపురుషుల గుణానువర్తనము న(Character) లోపములా? కావా? విమర్శింపవలయును.

కావ్యప్రబంధములు.

కొంచెము భేదముతో రెండును ఒకరీతిగ్రంథములే. ఇవి మనభాషలోఁ బెక్కులున్నవి. ఈగ్రంథములలో భాషలో నుండవలసినంతవఱకు, రసపోషణము, అలంకారవ్యాప్తి, భావగంభీరత, శబ్దసౌష్ఠవము, కథాచమత్కృతి, రచనాభిజ్ఞత, ధ్వని, శైలి, కవితాచమత్కృతులు మొదలగు సర్వాంచిత లక్షణములుకలవెన్నో కావ్యప్రబంధములున్నవి. పింగళిసూరనామాత్యుని కళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్నముల మించుట యసంభవమని యాంధ్రలోకములో నిదివఱకే వ్యాప్తమైనవార్త వినియుకూడ నెవ్వఁడైనఁ దానెంతసమర్థుఁడైనను కావ్యప్రబంధముల వ్రాసి మెప్పుఁబొందుటకు యత్నించుట హిమాలయపర్వతాగ్రమునకు మంచునుగొనిపోవుటవంటిది. కావ్యప్రబంధము లింకనక్కఱలేదు.

చరిత్రములు.

పురాణాది గ్రంథములలోనున్నవనుకొను చరిత్రాంశములు విశ్వసింపఁదగనివైనవి. ఏకారణముననో మనపూర్వులు నానావిధముల తమజ్ఞానమును పరువులెత్తఁజేసిరి. కానిచరిత్రవిషయమునఁ ద్రిప్పరైరి. అందుచే నెప్పటిచరిత్రయో యిపుడుమనము వ్రాయవలసివచ్చిన, నెన్నియోగ్రంథములు పరిశీలించి, శాసనములఁబరీక్షించి లోకములో వ్యాప్తమైన పుక్కిటిపురాణగాథల విమర్శించి యాపైని న్యాయవాదులవలె మనయుక్తి ప్రయుక్తుల నుపయోగించి చరిత్రప్రచురింపవలసి వచ్చుచున్నది. అదియైనను నిర్వివాదమగు గ్రంథమైనదికాదు. చరిత్రలేని కారణముచేతనే ఎంతమంది మహారాజులు, పండితులు, సత్యవంతులు, ధైర్యవంతులు, పరోపకారపారీణులు, ధర్మాత్ములు మొదలగువారు తమతమకార్యములచే స్థిరకీర్తిసంపాదింపవలసిన వారయ్యుఁ బేరైనలేకుండ నశించిరో. దేశాభివృద్ధికిఁ బూర్వులచారిత్ర మవసరము. నరులునీతిమంతులగుటకు, కీర్తిమంతులగుటకు, చరిత్రతోడ్పడును. ఏనరుఁడెట్టి యద్భుతక్రియలు సేయుచుండెనో యేమహాత్ముఁడు తననైపుణ్యముచే నైశ్వర్యము సద్వినియోగపఱచెనో, యేపుణ్యాత్ముఁడు పరోపకారములకు ముందంజవేయుచుండెనో, యేవీరుని యప్రతిహత పరాక్రమము దేశక్షేమమునకుఁ గారణమైనదో, యేమహాత్ముని యాధారమున బీదలుతమ్ము నాశ్రయించిన దరిద్రతాదేవతనుఁ బరాభవించిరో, ఏమహాత్ముని పరిపాలనమున లోకులుసుఖించిరో మొదలగునవి తెలిసికొనుట దేశలాభముకోరువాని కవసరమైయుండఁగాఁ బూర్వచరిత్రలు లేకున్ననెట్లుజరుగును? కావునఁ జరిత్రము లవశ్యముగా వ్రాయఁబడవలయును. ఆచరిత్రలతోఁబాటు స్థానచరిత్రములను వ్రాయుచుండవలయును.

నవలలు:— ఇవి చక్కనిభూషణములు. ఇవిక్రొత్తయలంకారములు. ఇవిమునుపు లేనేలేవు. ఈరచనయారంభమై కొన్నియేండ్లయ్యెను, ఇప్పటివఱకు వ్రేళ్ళమీఁద లెక్కింపఁదగినన్ని నవలలేబయలుదేరినవి. చదివినంతసేపు కథాచమత్కృతి వినుఁగుపుట్టింపదు. చారిత్రాంశములు తెలియుచుండును. నవలలు కావ్యప్రబంధములుసేయుపనియు, చరిత్రలుపు నుపయోగమును కూడ చేయుచుండును. మనయాంధ్రగ్రంథములలో నూటికిఁ దొంబదితొమ్మిదింట స్త్రీ వర్ణనములేని గ్రంథములేదు. కాంతావర్ణనము వినివిని విసుఁగువచ్చుచున్నది. ఎంతక్రొత్తవర్ణనముఁ జేసితిమనుకొన్ననుఁ బూర్వులకంటె నెక్కువగా స్త్రీని వర్ణింపలేము. కాఁబట్టి యాచర్వితచర్వణమైనయంశము నూతనముగా బయలుదేరుచున్ననవలలోను చరిత్రలలోనుఁగూడ గన్పట్టుచున్నది. కావున నవలలోఁ విసుఁగుపుట్టించు స్త్రీవర్ణనము కట్టిపెట్టి యందమునుగూర్చి ముచ్చటింపవలసినచోట్ల మనపద్మా

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి.

ఈపోలిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము. అమృతాంజనమునే కోరుడు.

లనుచాదుౕనివిడిచి స్వభావోక్తిగా సూక్ష్మముగావర్ణించి తృప్తిఁబొందవలయును. అధికవర్ణనను మెచ్చుకొనుదినములు గతించినవి. కొందఱు నవలలఁజదువుచు స్త్రీవర్ణనము రాఁగానే యాపేరానుదాటి చదువుచున్నారు. కావు నవలలువ్రాయువారలిది కనిపెట్టఁ బ్రార్థితులు.

బాలికలును చిన్నబాలురును చదువుకొనుట కనుకూలముగా నీతిగాథలును, పతివ్రతామణుల చరిత్రములను ప్రసంగముసేయఁదగినట్లు రచియింపవలసిన యవసరముకూడ గలదు.

పాఠశాలలలో వివిధతరగతుల బాలురును బాలికలును చదువుపాఠపుస్తకములు మంచితెలుఁగుతో నాంధ్రులు రచియించినవిలేవు. పురాణములలో యోధవీరులచారిత్రములను పాఠపుస్తకములుగా నుపయోగింపఁదగినట్లు వ్రాయవలయును. పరిశ్రామికగ్రంథాంశములు, వివిధశాస్త్రాంశములు పాఠములలో నుండవలయును. కొందఱొకసంఘముగాఁగూడి పాఠశాలకక్కఱవచ్చు పుస్తకములవ్రాయించి దొరతనమువారిచే నంగీకరింపఁజేసి యావి యుపయోగములోనికిఁదెచ్చుట యవసరము.

ఆంధ్రులందఱకు భాషమీఁదఁగానిజ్ఞానముమీఁదఁగాని పూర్ణాభిలాష యింకనుకలుగలేదు గనుక గ్రంథకర్తలు స్వలాభముఁజూచుకొనక శాస్త్రాంశములు, చరిత్రములు, నవలలు మొదలగునవి చిన్నచిన్న పుస్తకములుగాఁ బ్రచురించి స్వల్పధరలకు నమ్మించుచుండిన వేగముగా భాషాభిరుచియు జ్ఞానాభివృద్ధియుఁ గలుగునని పెక్కుమంది యభిప్రాయము. మిషనెరీలగ్రంథములు లీపద్ధతినే వ్యాపకము నెందెనవి. ఈదినములలో నెంతచౌకగా గ్రంథముదేతి కమరినంత విరివిగా వ్యాపకమగును.

గ్రంథకర్తలు లేకపోలేదు. వ్రాయవలసిన గ్రంథము లెఱింగినవారుకలరు కాని మహారాజులకు భాగ్యవంతులకు భాషపైనుండవలసినంత యభిమాన ముదయింపలేదుగాన మనభాష దుస్థితిని పీడకున్నది. దైవము ధనికులు తమబుద్ధి భాషావిషయమున ద్రిప్పునట్లు ప్రోత్సహించునుగాక.

శతకములు.

ప్రబంధములు వెడలు కాలమునాఁటినుండి యాంధ్రమున బయలుదేఱినవి. ఇంచుమించుగానన్నియు భగవదారాధనసేయునవయినను, పెక్కుశతకములు విగ్రహారాధన ననుసరించియుండుటచేతను, విగ్రహారాధన యిపుడు గౌరవముగోల్పోవుటచేతను, కాలవశమునఁ బెక్కుమంది యాంధ్రులకు నిజముగా భక్తి నశియించుటచేతను, ఇదివఱకుఁ బ్రచురింపఁబడిన శతకములఁజూచువారలే లేనపుడు నూతనశతకరచనకు గడంగుటకంటె వెఱ్ఱిపని మఱియొకటిలేదు. ఉన్నశతకములలో సర్వమతములవారు చదువఁదగినవి కలవు.

నాటకములు.

ఆంధ్రభాషకు రమారమి ముప్పదినలుబది యేండ్లనుండివచ్చిన నూతనాలంకారములు. ఇవియును లెక్కకుమించుచున్నవి. సంస్కృతనాటకములకుఁ గొన్నినియమములుకలవు. తెలుఁగునరచియించువారు నాటకనియమముల నేమియుఁబాటింపక చేతికివచ్చినట్లువ్రాసి ప్రచురించుచుండిరి. వ్యాకరణమును రూపుమాపిరి. గ్రాంథికశైలి పాడుచేసి గ్రామ్యమేప్రమాణముగాఁగొని వ్రాయుచున్నారు. పామరులకుదెలియుటకై యిట్టిపద్ధతి నంగీకరించినయెడల కాలక్రమమున భాష నాశనమై యిపుడు సంస్కృతమునకుఁ దెలుఁగుచేసికొనుచున్నట్లు కొంతకాలమునకు మనయాంధ్రగ్రంథములకుఁ దిరిగి గ్రామ్యగ్రంథముల వ్రాయవలసివచ్చునేమోయని భయముకలుగుచున్నది. ప్రహసనములు మొదలగువానిలో గ్రామ్యభాష నుపయోగింతురుగాక నాటకములలోనట్టి భాషవ్రాయుట భాషానాశన మార్గాన్వేషణమే. పురాణాంశములు కథలుగా నింకనాటకములు వ్రాయఁబనిలేదు. చరిత్రాంశములు నాటకములుగా వ్రాయవలయును. ఏమహాకార్యము

క॥ నిచ్చలు పుట్టినయింటికిఁ, జొచ్చినయింటికి నపూర్వ ♦ శుభకీర్తి తతుల్ ।
హెచ్చమెలంగవెతల్లి భ, వచ్చరితము భువనపుణ్య ♦ వైఖరిఁబొదలన్ ॥ శ్రీసురభి. మా. చంద్రి. ప.

సేయ నీనాటకములు వెలసెనో యాకార్యముమాత్రము దృశ్యప్రబంధములవలన నిజముగా జరుగకున్నది. ఆంధ్ర రంగస్థానమభివృద్ధికి రాలేదు. దానికిఁ గారణములు మెం డుగానున్నను ఇక్కడనుడువ సమయముకాదు.

శాస్త్రములు.

ఇవి సంస్కృతభాషలోఁ బెక్కులున్నవి. అయ్యవి యాంధ్రములోనికిపుడు మార్చుటకంటె వానిని నిష్పక్ష పాతబుద్ధితోఁజదివి, ప్రస్తుతము లోకమందున్న యితర దేశీయుల గ్రంథములనుఁజదివి సాధ్యమగునంతవఱకు న మ్మేళనచేసి యేశాస్త్రమున కాశాస్త్రము ప్రచురింపవల యును. శారీరశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము, మొదలగు నవి కొన్ని ప్రచురింపఁబడినవి. అంతటితోఁజాలదు. చిన్న చిన్నగ్రంథములు మొదలుకొని పెద్దగ్రంథములవఱకు ప్ర కృతిశాస్త్రముల బ్రచురింపవలయును. విజ్ఞానచంద్రికామం డలివారు ప్రచురించుశాస్త్రములు బోధపడుటకుఁ జిన్న గ్రంథములు వ్రాయవలయును. శాస్త్రములు పెక్కులు గలవు. అన్నియు నాంధ్రభాషలో నుండవలసినవే. సమ ర్థులగువారు వ్రాయవలసినదే. కానియట్లువ్రాయుటలో నేయేశాస్త్రములలో నెంతవఱకు మనపూర్వులు తమబు ద్ధికొనిపిరో నిష్పక్షపాతబుద్ధితో సంస్కృతగ్రంథముల నో పికతోఁ బరిశీలించివ్రాయుట న్యాయము. విజ్ఞానశీలుర గువారాయాశాస్త్రములలోని యొక్కొక్క యంశము నుగూర్చి చిన్నచిన్న పొత్తములుగారచియించి మిషనరీ లయొక్క యణా లైబ్రరీవలె, శాస్త్రజ్ఞానము పండిత పామరుల కతిచౌకగా విస్తరిల్లునట్లుసేయుట యవసరము. ఆంధ్రులదృష్టి కొంతకాలమువఱ కిట్లుండవలెను.

పరిశ్రామిక గ్రంథములు.

తెలుఁగున నింతవఱకు నివిలేవు. బట్టలనేత, దూ దిదారముగాఁజేయుట, సబ్బులుచేయుట, బట్టలకురంగువే యుట, క్రొవ్వువత్తులఁజేయుట మొదలగు నానావిషయి క గ్రంథములు చిన్నచిన్నపుస్తకములుగా దేశములో వి రజల్లుట యిప్పుడవసరము. జనులకు పరిశ్రామికపుశ్రద్ధ యతిశయించునపుడే యాజ్ఞానబీజము నాటవలయును. దేశాభివృద్ధికి హేతుకరమగు నీగ్రంథములు మనభాషా యోషిన్మణికి నూతనామూల్యాలంకారములై వన్నెమీ ఱుచుండును. కొన్నివిద్యల మనపూర్వులు గుప్తముగా నుంచుటచే నశియించెనని మీరంద ఱెఱింగియున్నారుకా న నివిదాఁచక లోకమున వెల్లడింపుఁడు. వ్యవసాయమ ర్మములు రైతులకుఁ దెలియవు. వస్తువుల యుపయోగ మెఱుఁగరు. కావునపరిశ్రామిక గ్రంథములెంతేని నవ సరములు.

సీ॥ నారీలలామనీ * పేరేమి చెపుమన్నఁ
దమిమీర నెడమనే * త్రమునుజూపె
మత్తేభయాన! నీ * మగనిపేరేమన్నఁ
దనచేతి జీర్ణ వ * స్త్రమునుజూపె
వెలఁది! నీకేమైన * బిడ్డలా! చెపుమన్నఁ
గరమొప్ప మింటి చు * క్కలనుజూపె
కుటిలకుంతలి! దు * కులము నామంబన్నఁ
బంజరంబున నున్న * పక్షిఁజూపె
గీ॥ ప్రభువు మీకెవ్వరన్న గో * పకునిఁజూపె
ధవుని వ్యాపార మేమన్న * దండమిడియె
చతుర మతులార! యీప్రౌఢ * జాణతనము
తెలిసికొనరయ్య! బుద్ధికౌ * శలముమెరయ. 11.

సీ॥ తుంగముస్తైలఁ బ్రీతి * తోలుకాడువేనికి?
భూపాలుఁడేటికిఁ * బుట్టువొందు?
కొఱగాని కొడుకులు * కొలవేనికి ఘటింత్రు?
జలనిధులన నేవి * వెలయుచుండు?
పెతరుల యాశీస్సు * ప్రేమ్మనేరికిఁజెందుఁ?
ఎట్లు హరిశ్చంద్రుఁ * డెసఁగెఁ గీర్తి?
ఏఱేమి సేయక * నీరు వృథాపోవు?
తొగల వ్యాకోచమే * పగిది నలరు?
గీ॥ కామకుండెట్లు మెలఁగునం * గనలచెంత?
శూరుఁడెద్దానిచే జయ * శ్రీరహించు?
అన్నిఁటికిఁగూడ నైదేసి * యక్షరములు
తగ విలోమానులోమముల్ * దనరవలయు. 12.

ఉత్తరములు:— (11) 1. వామాక్షి 2. కుచేలుఁడు 3. ఇరువదియేఁడు 4. ద్విజకులము 5. కృష్ణుఁడు 6. తపస్సు.
(12) 1. కిటికోటికి 2. నేలనేలనే 3. కులములకు 4. వేలగలవే 5. కులకులకు (అనగాకులశ్రేష్ఠులకు) 6. కల్లలొల్లక 7. కట్టకట్టక 8. నగులాగున 9. గులామువలాగు 10. చేతిహేతిచే.

జపానుదేశమునందలి వాణిజ్యవిద్య.

మ-రా-శ్రీ. వింజమూరి - భావనాచార్యులుగారిచే వ్రాయఁబడినది.

ఏదేశమునందు వాణిజ్యాభివృద్ధియగునో యాదేశ మన్నివిధముల సర్వోత్కృష్టత నొందుననుట నిర్వివాదాంశము. రుష్యాదేశము పరిమాణమునందు యూరపులోని యన్నిదేశముల కన్నమిన్నయయ్యు, వాణిజ్యములో నింగ్లాండు జర్మనీమొదలగు దేశములతో సరితూఁగఁజాలమింజేసి భాగ్యవంతము గాకయున్నది. ప్రస్తుతము పాశ్చాత్యులలో నగ్రగణ్యులుగనున్న యాంగ్లేయులు వాణిజ్యమువలననే నీయున్నతపదవికి రాఁగలిగిరని చరిత్రలు ఘోషించుచున్నవి. ఇపుడిపుడు జర్మనీవారు తమవాణిజ్యకౌశల్యము వలన నిగ్లాండును వెనుకకుఁ ద్రోక్కుచున్నారు. యూరపుదేశములటుండ, నిన్న మొన్నటివఱకును నూఁగుపేరులేని జపానుదేశమిపు డాసియాఖండములోని యితరదేశములకంటె వేయిమడుంగు లుత్కృష్టతను బొందియుండుటయేగాక, ఆంగ్లేయ జర్మనీదేశములను సహా వాణిజ్యమునం దాసియాఖండమునఁ దలయెత్తనీయకుండఁ జేయుటకుఁ దగియున్నదని యందరు నేకగ్రీవముగ నొప్పుకొనుచున్నారు. జపానువారీమధ్య లండనులో జరపిన సర్వవస్తుప్రదర్శన మాంగ్లేయులకుఁ గూడవిభ్రమమును గలిగించినది. బహువిశాలమైనాగరికాగ్రేసరులగు జనులచేనిండి నిబిడీకృతములగు నిండియా చైనా దేశములందు జపానుదేశీయ వస్తుప్రవాహములు వెల్లివఱదలుగఁ బాఱుచుండుటకుఁ గారణమేమియో మనము గమనింపవలసియున్నది. ఏబది సంవత్సరములలోపల నన్నివిధములరానురాను వృద్ధిఁబొందుచువచ్చి యిప్పుడీయున్నత పదవినిఁగాంచఁగలుగుట, జపానీయుల క్రియాశూరత్వమనకఁదీరదు. మనయిండియా ప్రజలవలె జపానీయులు వాక్శూరులు గాక క్రియాశూరులైయున్నారు.

జపానుదేశపు వాణిజ్యమును ప్రస్తుతపు మహోన్నతస్థితికిఁ దెచ్చిన మహనీయుండుకీర్తిశేషుండైన వైకౌంటుమోరీగారు. చిరకాలానుభవములేని సైన్యము యుద్ధమునకెటులఁబనికిరాదో యటులనేవాణిజ్య విద్యనేర్చుకొనని వర్తకుడు వర్తకాభివృద్ధిఁగావింపఁజాలండనియు, నితరవృత్తులకువలెనే వాణిజ్యమునకును విద్యయావసరమనియు నలువది సంవత్సరములనాఁడే మహానుభావుండు గ్రహించెను. ఇతఁడు కగోషియా ప్రభువుగారివలన లండను నగరమునకుఁ బంపఁబడి, యక్కడ మూఁడు సంవత్సరములు విద్యాభివృద్ధిగావించుకొని, స్వదేశమునకుదిరిగివెళ్ళియచటరాజకీయోద్యోగములోఁ బ్రవేశించెను. కానిసాముకేయను నొకజాతివారు యాయుధముల ధరింపకుండ నాటంకపరుపఁబడవలసినదను నీతనిపట్టుదల యీతని ప్రాణాపాయమునకు గారణమగుననియెంచి యీతఁడు రాజకీయోద్యోగమును విడువవలసివచ్చెను. ఇట్టిబుద్ధిశాలిని విడనాడలేక జపానుచక్రవర్తిగారు యమెరికా సంయుక్తరాష్ట్రముల రాజధానియగు వాషింగ్టను పట్టణములో మంత్రిగఁ గొంతకాలమును చైనాదేశములోని పికిన్ రాజధానిలో నుపమంత్రిగఁ గొంతకాలమును వీరిని నియమించిరి. 1885వ సంవత్సరమున మార్క్విసు ఇటోగారి మంత్రిత్వములో వీరు విద్యాశాఖా మంత్రిస్థానమున నియమింపఁబడిరి. 1887 వ సంవత్సరములో నీతఁడు దేశమునకుఁ జేసిన మహోపకృతికిగాను వైకౌంటను బిరుదొసంగఁబడెను. జపాన్ దేశపు గొన్ని దురాచారములను మాన్పినంగాని దేశాభివృద్ధి గాఁజాలదనియెంచి యాదేశమునందుఁ గ్రొత్తక్రొత్తపద్ధతుల నేర్పరచుటచే నీతనిఁబూర్వాచార పరాయణులం దొకండు సంహరించివేసెను. ఈ మహనీ

క॥ పతినింద సేయుభామిని । చతురతఁగావించు దాన ♦ జప పూజాసూ ।
నృతములు నిరశన దీక్షా । వ్రతములు పుణ్యంబు లన్ని ♦ వ్యర్థములుర్వీన్ ॥ గోపి. వెంకటకవి. బ్రహ్మపు.

యుండు విద్యాశాఖా మంత్రిగానున్నకాలములో నీతఁడుచేసిన మహాకార్యములు జపానుదేశము నిట్టి యుత్కృష్టదశకుఁదెచ్చినవనవచ్చును. వాషింగ్టను పట్టణమునుండి యితఁడు జపానుదేశమునకువచ్చినవెంటనే టోక్యో పట్టణంబున వాణిజ్యపాఠశాల నొకదానిని స్థాపించెను. ఇదియే జపానులోని ప్రథమవాణిజ్యపాఠశాల. ఈపాఠశాల స్థాపించిన గొలదికాలమునకే యాతండు చైనాదేశమునకుఁ బోవలసివచ్చినందున నీపాఠశాల వర్తకసంఘము వారిపాలై జీవచ్ఛవాకృతినిఁబొందెనుగాని యదృష్టవశమున జిరోయానోయనువారు దీనికిఁ బ్రధానాధ్యక్షుండుగ నేర్పడిరి. వీరును మోరీగారివలెనే సామురే కుటుంబములోఁజేరినవారై మికాడోగారి ప్రభుత్వము వచ్చువఱకును సైనికోద్యోగములోనుండినను, బిన్నవయస్సులోనే డచ్చిఫ్రెంచి యాంగ్లేయభాషల నభ్యసించి యూరపునకుఁ బోయివచ్చినవారు. వీరమెరికాలో మంత్రిగానుండివచ్చినవెంటనే, మోరీ గారు వీరినీస్వల్ప పాఠశాలకధ్యక్షులుగనుండుమనిగోరిరి. వీరి విశాలహృదయత్వమును బరోపకార పారీణతయు, దేశాభిమానమును, స్వార్థత్యాగమును, దమ మంత్రిత్వ పదవినివదలి యీస్వల్పోద్యోగము నంగీకరించుటకు వీరినిఁ బురికొల్పెను. వీరు పట్టుదలతోఁ బనిచేసి, యీపాఠశాలను నూతనస్థితికిఁదెచ్చి పఠనీయములగుఁ బాఠములనేర్పరచి యనుభవనీయులగు నుపాధ్యాయుల నియమించిరి. గణితము దస్తూరి లెక్కలువ్రాయుట మొదలగు వర్తకమున కుపయోగించుఁ బాఠములతోఁ గూడ నింగ్లీషు మొదలగు యన్యభాషలను నేర్పుచువచ్చిరి. వీరీపాఠశాలలోఁ బదునెనిమిది సంవత్సరములు పనిచేసినతర్వాత వీరిప్రోత్సాహముచే నీపాఠశాల టోక్యోపట్టణ పారిశుద్ధ్యాధికారులచేఁ గొంతకాలము పాలింపఁబడి తుదకు జపానుప్రభుత్వమువారి విద్యాశాఖపరిపాలనలోఁ బెట్టఁబడియె. ఈపాఠశాలలోఁ బట్ట పరీక్షలందేరువారు వర్తకసంఘములచే మంచి జీతములీయఁబడి ప్రోత్సాహ పరుపఁబడుచుండుటం జేసి యీపాఠశాల దినదినప్రవర్ధమానమాయెను. 1893 వ సంవత్సరమున యానోగారు శరీర దార్ఢ్యతలేమింజేసి దీనికి రాజీనామాయిచ్చిరి. ఇరువదిమంది బాలురతో వీరికి స్వాధీనపరచఁబడిన నీపాఠశాల వీరు రాజీనామాయిచ్చు సరికి వేయిమందిబాలురు గలిగి "హైయర్ కమర్షల్ కాలేజి"యను నామముతో జపానుదేశముననే గాకుండ నిండియా చైనా మొదలగు దేశములంగూడఁ బ్రసిద్ధిఁగాంచెను. ఇప్పుడీపాఠశాలలో సుమారు డెబ్బదిమంది యుపాధ్యాయులును 1200 మంది విద్యార్థులునుగలరు. ఈపాఠశాలననుసరించి యితరపట్టణములలో నయితము వాణిజ్యపాఠశాలలు నానాటికభివృద్ధినొందుచున్నవి.

వర్తకమన్న నిరసించు జపానీయులిపుడు వర్తకము నగ్రగణ్యముగానెంచి దాని యాధారముచే దిగ్విజయము గావింప నుంకించుచున్నారు. ఇప్పటిలెక్కలు నాకులభింపకఁబోయినను 1905 వ సంవత్సరమునకుఁ బిమ్మటననగా రుష్యాయుద్ధమందు జయమునుబొందినపిదప వీరి వర్తకమును శతగుణితములుగ వృద్ధిచేసిరనుటకు సందియములేదు. 1905వ సంవత్సరమునాటికి నీదేశమున 8612 వర్తకసంఘములుండెను.వీనిమూలధనము122,67,31,328 యెన్నులు. (ఒక యెన్నునగా రూపాయిన్నరకు సమానము) వీనిలో 214 వ్యవసాయసంఘములు. 2427 పరిశ్రమికసంఘములు. 5325 వర్తకసంఘములు. 646 ట్రాన్స్పోర్టేషనసంఘములు. (సరుకులను మనుష్యుల నొకచోటునుండి మఱియొకచోటునకుఁ దీసుకపోదగిన సాధనసామగ్రిగలవి.)

జపానీయులవలె వర్తక విద్యాభివృద్ధికిఁ దగినపాఠశాలలేర్పడుటయు వానిలోఁ గృతార్థులగువారికి వర్తకులు మంచివిరాళమిప్పించి ప్రోత్సాహపరచుటయు జరగినగాని యిండియాదేశపు దరిద్రదేవత విడిచిపోఁజాలదని నానిశ్చితాభిప్రాయము.

కృత్రిమ రత్నములు.

మ.రా.శ్రీ, వే. వి. శర్మ బి. ఏ. గారిచే వ్రాయబడినది.

అనాదినుండి వెండి బంగారములవలె నవరత్నములుకూడ ప్రపంచమందంతటను మిక్కిలి విలువగల పదార్థములుగ నెన్నబడుచున్నవి. రత్నవర్తకులకు, వజ్రములు, కెంపులు, పచ్చలు మొదలగు విలువగల రత్నములు వెండి బంగారములకంటెను మిక్కిలి యమూల్యమైన ధనమైయున్నవి. నవరత్నములు మిక్కిలి యరుదై, అసమానమైన కాంతిగలిగి, సాటిలేని కాఠిన్యము వహించియుండుటచేత వాని విలువ యువిశ్వసనీయముగ దిన దినాభివృద్ధి జెందుచున్నది. పూర్వము మనరాజులు రత్నములకై లక్షలకొలది వెచ్చించిన ద్రవ్యమును బట్టి "రాజుల సొమ్ము రాళ్ళపాల"ను సామాన్య లోకోక్తి యందరకును విశదమెగదా! ఈ 'రాళ్లపిచ్చి' మన దేశీయులకేగాక పాశ్చాత్యులు మొదలగు నవనాగరికులకుగూడగలదు. మహమ్మదీయ దండయాత్ర కాలమున మన హిందూదేశైశ్వర్యములో ముప్పాతిక వంతు నవరత్నములే యన్నను నతిశయోక్తి కానేరదు.

రత్నములు చాలయున్నను వజ్రము, వైడూర్యము, మరకతము, మాణిక్యము, గోమేధికము, పుష్యరాగము, నీలము, మౌక్తికము, పవడము, అను తొమ్మిదింటినిమాత్రము మన పూర్వులు రత్నరాజములుగ గ్రహించిరి. ఇవి యన్నియు వెండి బంగారములవలె భూమియందున్న గనులనుండి త్రవ్వితీయబడును. ఇందుచేత మనము నివసించుభూమికి 'వసుంధర' యను పేరు సార్థకము. ఆస్ట్రేలియా, ఆఫ్రికాఖండములలోని కొన్ని భాగములు, బ్రేజిల్, ఇండియా మొదలగు మరికొన్ని దేశములందు నవరత్నములు దొరకు గనులు గలవు. ఇప్పటికిని వజ్రరాజమని పేరువడసి ప్రస్తుత మాంగ్లేయప్రభువుల శిరముల నలంకరించుచున్న 'కోహినూర్' అను నమూల్యవజ్రము పదునారవ శతాబ్దమున కృష్ణామండలములోని బెజవాడ సమీపమున నున్న కొలూరు గ్రామప్రాంతములగల గనులనుండి తీయబడి డిల్లీ పాదుషాయగు షహజిహాన్ అను మహమ్మదీయ చక్రవర్తికి గోలకొండ నవాబుచే మొట్టమొదట నజరానాగా నియ్యబడెను. గనులనుండి తీసిన తరువాత రత్నముల నన్నిటిని సానబట్టుదురు. ఈ సానబట్టుటలో పూర్వకాలమున నేగాక యిప్పటికిని హాలెండు దేశస్థులగు 'డచ్చి' యను జాతివారు మిక్కిలి పేరుపడసి యున్నారు. సానబట్టినమీదనే రత్నములయొక్క ధర నిర్ణయింతురు.

కాలము గడిచిన కొలదిని త్రవ్వితీయుటకు సాధ్యమై భూగర్భిత రత్నములు తరిగి, యరుదై, వెల యెక్కువైనను లభించుట దుస్తరమగుట సహజము. అట్టి తరుణమున కృత్రిమములగు రాళ్లను తయారుచేసి నిజమైన రత్నములని యమ్ముటకు వర్తక సంఘములకు పరిపాటియగును. ఈరీతిని మంచిముత్యములకు బదులు 'కూటిముత్యము'లని వాడబడు మైనముతో నింపబడిన గాజుపూసలును, పవడములకుమారుగా 'వంటరాళ్ల'ని చెప్పబడు "కరపక్క రాళ్లు"ను ఇంద్ర నీలమణుల స్థానమున నీలిరంగుగల గాజుపూసలును మనము జూచుచునేయున్నాము. ఇట్లు తయారుచేయబడిన మాయ మణులకును స్వభావ జన్యములగు మణులకును సులభముగ పోల్చుటకు వీలయిన కొన్ని భేదములుగలవు. స్వభావ జన్యములగు మణులు శిలాస్ఫటికమువలె పలకలుతీరి వజ్రకాఠిన్యమును వహించి సానబట్టి పోయినను కొన్ని మితిమీరిన 'చమక' (లావణ్యము) గలిగియుండును. వజ్రమెప్పుడును అష్టముఖియై షట్కోణియైయే దొరకును. ఇట్లే కెంపు సర్వసాధారణముగ షణ్ముఖిగను, అష్టకోణిగను లభించును. రమారమి యెనిమిది సంవత్సరముల క్రిందటి వరకును చేయబడుచున్న కృత్రిమ రత్నములు తయారైన తరువాత స్వభావ సిద్ధములగు మణులవలె పలకలు దీరియున్నను, కాఠిన్యమునందును, 'చమక' నందును వీనికి సహస్రాంశమైనను దీటువచ్చెడివికావు కాని యిటీవల నూతనపరిశ్రమలకు మార్గదర్శియు, నవనాగరికత కునునికిపట్టును, శాస్త్రీయ పరిశోధనలకుపుట్టినిల్లునునైన ఫ్రాన్సుదేశపు రాజధానియగు ప్యారిసు పట్టణమున స్వభావసిద్ధములగు మణుల కేవిధముననూ దీసిపోని కృత్రిమ మణులను జేయుచున్నారు. వర్తక వ్యాపారములకు హాని లేకుండ వీనినిజేయు పద్ధతులు మిక్కిలి గోప్యములుగ నుంచుదరు. అయినను శాస్త్రజ్ఞానాభివృద్ధి పరాయణులిటీవల కొన్ని మార్గములను మాత్రము వెల్లడించిరి. ఇట్టి శ్రేష్ఠతమములైన కృత్రిమమణులను మాత్రము చేయుమార్గములను గురించిసంక్షేపముగ నిందు వ్రాసెదను.

రసాయనిక శాస్త్ర పరిశోధనలను, ఖనిజశాస్త్ర పరిశోధనలనుబట్టి చూడగా వజ్రముదక్క తక్కిన మణులలో చాలభాగము కురువిందములేక కురంజిరాయి జాతికిగాని గరుడపచ్చజాతికిగాని సంబంధించియున్నట్లు స్పష్టమగుచున్నది. గోమేధికము పుష్యరాగము ఇంద్రనీలము కెంపు బర్మా కెంపులు, ఊదారత్నము మొదలగు కొన్ని మణులు కురువింద జన్యములు అనగా వీనియందున్న ముఖ్యపదార్థము కురువిందమని గ్రహించునది. దీనితో గలసియున్న రెండవ పదార్థమునుబట్టి మణుల కొరకా వర్ణభేదములు గలుగుచున్నవి.

క॥ తనయులు భ్రాతలు జననీ। జనకులు మితఫలము నిలనొ ♦ సంగుదురటు వం।
చనసేయు కిందునందును। వనజాక్షికి నొసగునంత ♦ ఫలములనిచ్చున్॥ గో. వెంకటకవి, బ్రహ్మా. పు.

కురువిందమును ‘క్రోమియమ్ ఆక్సైడ్’ అను రక్తవర్ణముగల మరియొక పదార్థమును గలసి కెంపగును.

మరకతము (పచ్చ) వైడూర్యము ఇంకొకజాతి నీలము మొదలగునవి గరుడపచ్చ జన్యములు అనగా నవియన్నియు, గరుడపచ్చ సంబంధమైన ‘బెరిలియమ్’ అను నొక పదార్థమును ముఖ్యపదార్థముగ గలిగి యుండును. ఈ ‘బెరిలియమ్’ అనునది వేరువేరు పదార్థములతో గలిసి ఆయాకాంతులగల మణుల నొసంగును.

మొట్ట మొదట వర్తకసరిలోనికి తేబడిన మాయమణి వైడూర్యము. ఈజాతి వైడూర్యము చక్కని నీలివర్ణముగలిగి త్రవ్వితీసిన వైడూర్యమునకు దీసిపోక యనేక వర్తకులను సయితము మోసపుచ్చినది. కాని యాకృత్రిమమణి నిజమైన వైడూర్య మోర్చినంత కాకకు తాళజాలదని కనుగొనిరి. నాటినుండియు కృత్రిమ వైడూర్యము ధరతగ్గినది. కృత్రిమ మణులలోనెల్ల స్వభావసిద్ధమైన రత్నమున కేవిధమునను దీసిపోక వర్తకసరిలో దినదిన ప్రాముఖ్యము గాంచుచున్నది మాణిక్యము లేక కెంపు. కావున దీనిని జేయువిధ మించుక యిచ్చట తెలిపెదను.

ఇది కురువిందమునకు సంబంధించినది దీని రక్తవర్ణము, ‘క్రోమియమ్ ఆక్సైడ్’ అను నొక యెరుపు పదార్థమువలన గలుగుచున్నది. రమారమి పాతిక సంవత్సరముల క్రిందట మాయకెంపులు బజారులోనికి రాసాగెను. వీనిని ‘జెనీవాకెంపుల’ని పిలిచెడివారు. నిజమైనకెంపులు సానబట్టినప్పుడు రాలిన పొడితో వీనిని జేసెడివారు. అందుచేత వీనిలోనంత మోసముండజాలదు. ఎక్కువ కాకసోకినపుడు వీని పలకలుపోయి గాజుపూసలవలెనుండును. కాబట్టి వీనిని నిజమైన కెంపులనుండి విడదీయుట కష్టముకాదు.

1891 వ సంవత్సరమున ఫ్రెంచి రసాయనశాస్త్రజ్ఞుడొకడు కెంపులను తయారుచేసెను. రసాయన శాస్త్రప్రకారము కురువిందమునకు ‘అల్యూమినియమ్ ఆక్సైడ్’ అనిపేరు. దీనిని పటికనుండి తయారు చేయవచ్చును. ‘క్రోమియమ్ ఆక్సైడ్’ అను ఎరుపు పదార్థమును దీనితోగలిపి మట్టి మూసలోవైచి 1500 డిగ్రీల యుష్ణముగల కొలిమియందుంచినప్పుడు కెంపులు పలకలుతీరి మూసయందిమిడియుండెను. ఈకెంపులు నిజమైన మాణిక్యముల కేమియు దీసిపోకపోయినను మిక్కిలి చిన్నవగుటచేత వర్తకసరిలో పేరువడయలేదు.

1902 వ సంవత్సరమున మరియొక ఫ్రెంచి రసాయన శాస్త్రజ్ఞుడింకొక మార్గము గనిపెట్టెను. ప్రపంచమందున్న ప్రతివస్తువయు తగినంత కాక సోకినప్పుడు కరిగి ద్రవరూపము బొందును. ఎక్కువ యుష్ణము గలుగజేయుటకు సామాన్యమైన రెండుమార్గములుగలవు. విద్యుత్సహాయమువలన రమారమి 8000 డిగ్రీల యుష్ణము యుత్పత్తి జేయవచ్చును. ప్రాణవాయువుయు, జలవాయువుయుగలిసి మండినపుడెక్కువయుష్ణము వెలువడును. దీనికి యింగ్లీషుభాషలో ‘ఆక్సోహైడ్రోజన్ బ్లోపైప్’ అని పేరు. ప్రాణవాయువును, జలవాయువును గానిలేక కిరసనాయులు వాయువునుగాని రెండు వేరు వేరు గొట్టములగుండ రప్పించి యారెండు గొట్టములు గలియుచోట వెలిగించినచో నావాయుమిశ్రణము మండి మితిమీరిన యుష్ణమును గలిగించును. కెంపులుచేయుటకు గావలసిన ‘అల్యూమినియమ్ ఆక్సైడ్’ ను ‘క్రోమియమ్ ఆక్సైడ్’ను గల మిశ్రణము నీమంటలో నుంచినచో నదికరిగి స్ఫటికాకారముగల పెద్ద బర్మాకెంపులు, పలుకలుతీరి యేర్పడును. ఈమిశ్రణములో నేమాత్రము లోహామున్నను నారింజపండు రంగుగల పయాము కెంపు లేర్పడును. వీనివెల బర్మాకెంపులకంటె చాలతక్కువ గనుక, నామిశ్రణములో లోహాసంపర్క మేమాత్రమును లేకుండ జేయుదురు. ఈరీతిని తయారుకాబడిన కెంపులు సానబట్టుటకు వీలైనంత పెద్దవియై వెలమిక్కిలి సులభమై, నిజమైనకెంపుల కేవిధమునను తీసిపోకయుండును. అందుచేత నివి యిప్పుడు వర్తకసరిలో దినదిన ప్రాముఖ్యతను గాంచుచున్నవి.

ఈవిధముననే పుష్యరాగము, గోమేధికము, వైడూర్యము ఊదారత్నము, మరకతము, ఇంద్రనీలము మొదలగు ననేక విలువగల మణులను తయారుచేయుచున్నారు. ‘క్రోమియమ్ ఆక్సైడ్’ కు మారుగ ‘కోబాల్ట్ ఆక్సైడ్’ అను మరియొక పదార్థమును కురువిందముతో గలిపినయెడల ఇంద్రనీలమేర్పడును. ఇవిగాక మరికొన్ని మణులనుగూడ నదేరీతిని చేయుచున్నారు. వీని కన్నిటికిని ‘సంకలితమణులు’ అనిపేరు.

ఈసంకలిత మణులలో గొన్నిటిని జేయు మార్గము లతిగోప్యముగా నుంచుచున్నారు. తక్కిన మణులవలెగాక సంకలిత మరకతము పట్టి మోసము. ఇదిగరుడపచ్చ జాతిలోనిదైనను, దానికిని గరుడపచ్చకును నేవిధమైన సంబంధములేదు. మరకతములలోకొన్ని పచ్చగాజు ముక్కలును, మరికొన్ని మధ్యభాగమున పచ్చరంగుగల స్ఫటికముగను నుండును.

నిజమైన మణులతో గలిపినప్పుడేవి నిజమైనవో యేవిమాయమణులో తెలిసికొను మార్గమేమయిన గలదాయని యడుగవచ్చును. కెంపులుదప్ప తక్కిన మణులన్నియు నేవినిజమైనవో యేవి మోసమైనవో, కాఠిన్యమునుబట్టియు, ‘చమకు’ను బట్టియు, మరికొన్నిటిని కాకవేసియు పోల్చుట కవకాశముగలదు. కాని మణుల వర్తకమునం దారితేరిన వారికైనను కెంపులనట్లుపోల్చుట దుస్తరము. ఇవి కాఠిన్యమునందును, చమకునందును, నిజమైన కెంపులవలెనేయుండును. అందుచేత ప్యారిసు పట్టణమునందుగల మణులవర్తకులందరు నొక సంఘము నేర్పరచి, నిజమైన కెంపులగునో కా

అమృతాంజనము:— ఎక్కడజూచినను అమృతాంజనము ప్రకటనలే ఏపత్రిక చదివినను, ఏగ్రంథమెత్తినను నవియే గానబడును. ఎందువలన? ఏలయనగా అమృతాంజనముయొక్క కీర్తి అంతవిఖ్యాతమైనది. కాబట్టి!! వెల 0-8-0.

శ్రీమతి లేడీ హార్డింజిగారు వారికుమార్తె.

శ్రీమతి లేడీ క్లార్కు గారు.

శ్రీమతి లేడీ లాలీ గారు.

శ్రీమతి కూచ్ బెహారు మహారాణిగారు.

శ్రీమతి ఆనిబసెంటు దొరసానిగారు.

శ్రీమతి ఎం. ఇ. ఆర్చిబాల్డుదొరసానిగారు.

శ్రీమతి పిట్ దొరసానిగారు వారిజనని.

శ్రీమతి డాక్టరు బేనరు దొరసానిగారు ఎం డి.

136(c)

శ్రీమతి కుముదినీమిత్రగారు బి. ఎ.

శ్రీమతి పారుకుట్టి అమ్మగారు బి. ఎ.

శ్రీమతి స్వర్ణకుమారీ దేవిగారు బి. ఎ.

శ్రీమతి సరలాదేవి చౌదరాణిగారు బి. ఎ.



శ్రీమతి శాకరీబాయి షామరావు దీనానాథ్ మాన్కర్ గారు, బి. ఎ.

శ్రీమతి మొసలిగంటి రామాబాయమ్మగారు.



శ్రీ భారతీసమాజము, విశాఖపట్టణము.

దో సత్యమునడిగి కొనువారలను మోసబుచ్చకూడదనియు, అట్లవా తెలియక మోసబుచ్చినయెడల నట్టి కెంపులను తిరిగి తీసికొనవలెననియు, తీర్మానించిరి.

బంగారమునకు వన్నెనుబట్టి వెలకట్టినట్లు రత్నములకు రతులనుబట్టి వెలయుండును. ఇంగ్లీషులో రతులకు క్యారట్, అని పేరు. ఏడు క్యారట్లు ఎనిమిదిరతులకు సమానము. ఐదు క్యారట్లు సుమారు ఒక గ్రాము బరువుండును. ఒక రతికంటె కొంచెమెక్కువ గల మొకటికరగతి నిజమైనకెంపు 750 రూప్యములకంటె నెక్కువధర కమ్ముమున్నది. సుమారు రెండుంబాతిక రతులుగల కెంపు యొక్కవెల 7500 రూప్యములకంటె నెక్కువగలదు. కానియిది యే రతులుగల మాయకెంపులు రు. 2-4-0 లకును రు. 4-8-0 లకు దొరకుచున్నవి. స్వభావజన్యమగు మణులలో 10 క్యారట్లుయెత్తుగలవి దొరకుట మిక్కిలి దుస్తరము. కృత్రిమరత్నములలో నింతకు రెట్టింపు పరిమాణము గలవానినైనను నతిసులభముగ జేయుచున్నారు. ఒక ప్యారిసుపట్టణములో సాలుకు 1000 గ్రాములయెత్తుగల (50,00,000 క్యారట్లు) రత్నసరుకులు జేయుచున్నారు. ఆవర్తకమింకను దినదినాభివృద్ధి జెందుచున్నది. ఇట్టి విచిత్రమైన పరిశ్రమలనుబట్టి ప్రకృతిశాస్త్రములు దేశీయులయొక్క యైశ్వర్యములకెట్లు తోడ్పడునో చదువరులు గ్రహించెదరుగాక.

విధవావిలాపము.

మ. రా. శ్రీ బాలసాహ నాగరాజు - నారాయణమూర్తిగారిచే రచియింపబడినది.

సీ॥ నవమాసములుమోసి నను గాంచి పెంచిన
దయవీడిరే తల్లిదండ్రులార!
అతిబాల్యమున వివాహము జేసి కడకునన్
నట్టేట నిడిరె తోబుట్టులార!
పదిలమ్ముగా బెంచి తుదకు నాజీవమ్ము
మంటగల్పిరె మేనమామలార!
మావారికిం జెప్పి మఱలనుద్వాహంబు
జరిపింపరాదయో గురువులార!
అకట మాయనాథల మొఱలాలకింప
గఠిన పాషాణ తతులైన గరగుగాని,
జాలిజనియింపదయ్యె మీస్వాంతములకు
బూర్వభవపాపఫలముగా బోలునౌర॥

సీ॥ ఉదయ మారంభమౌటదియాదిగా నింట
బనులు సేయుచునున్న జననిదిట్టు।
ప్రొద్దుప్రొద్దున లేవబోవు వేళలయందు
దనకంటబడితినా తండ్రితిట్టు।
నెంపైన జనువప్పుడె [illegible] రుదెంచిన
"ముండా" యనుచు సోదరుండుదిట్టు।
లేనినేరంబులెన్నేని గల్పించుచు
గటకటా బంధువర్గంబుదిట్టు।
పనికిమాలిన యీ పాడు బ్రతుకుకన్న
నాత్మహత్యయె యుత్తమంబనుచు నెంతు
నౌర! మాయనాథలనెల్ల నవనిలోన
దిట్లు గోలకు బుట్టించితే దేవదేవ!॥

శా॥ ఆశీత శీతలోదకమునందున స్నానము; నెల్లవేళలన్
భూతలమందు శయ్య; యొకపూటయెభోజన; మింతెకాక దా
సీతన మాత్మవృత్తి; యెటు సేసిన వంకలనెన్ను బాంధవుల్;
నాతరమా భరింపగ క్షణంబుకు నీవిధవత్వ మీశ్వరా!

చ॥ అతులిత ధర్మశాస్త్రములయందు జరింపవె? "స్త్రీపునర్వివా
హితయగునట్లు బాల్యముననే పతిగ్రుడ్డీల్చినదో" నటంచు; దు
ర్మతులగు తల్లిదండ్రులు దుమార్తులపాలి[illegible]గాలుదూతలై
మతములటంచు బేడుదు మాంగళిముల్ దెగగో[illegible]

శా॥ నాథుండీల్గిన తక్షణంబ మెడలోనన్ గట్టు సూత్రంబె యా
నాథారంబుగ గొంచు బ్రాణములపై నాశింపకే పైని నే
బాధల్లేదని బోసికొందుమ జనులేభావ్యంబు; కౌతున్నచో
వైధవ్యంబతి దుర్భరంబు పునరుద్వాహంబు లేకుండినన్॥

శా॥ నైరుంగట్టి సుఖంబెఱుంగకయె హా! సన్యాసినీవృత్తితో
నేనాడుంగడుపారంగూడుంగనకే యీనిట్లు దుఃఖంబునున్
బూనంగా దలిదండ్రులార! భళిరే! మోహంబునన్ నాదరం
బా నాథక్ష్యపదార్థముల్ గుడుచుటల్ న్యాయంబె యోయీశపుండీ

శా॥ రామా! రామ! మగండులేని పతి గారాపుల్ గనన్ లేక "వా
హ్వా! మర్యాదగునయ్య [illegible] నుద్వాహంబ?" బంచెంత్రు; హా
భామారత్నము [illegible] యుద్వాహంబు లేకున్న [illegible]
నీమీ పాల్ [illegible] పురా! యెట్లుండురో బోధయా

చ॥ కరుణకల [illegible]! [illegible] సగన్నుగమార్తులము మ్య! మాఱయి [illegible]
గొ[illegible]! [illegible] నెఱుంగమయ్య! [illegible]
తరి బతి [illegible] వెల్లుడయ! తండ్రులకక్కఱలేని [illegible]
ద [illegible] మయ! ధర్మమటయ్య! యుపేక్ష [illegible]

చ॥ [illegible] ముప్పటులం దీరకమున్నె శిరో
గొ[illegible]య్య? పాపమని గొంకరటయ్య? [illegible]
జనుప [illegible] ధర్మమంచెవరి శాస్త్రమునన్ గలద [illegible]
య్యరె! విధవాంగనల్ జాలకనైరి గదయ్య [illegible]

శా॥ విద్యాభూషణ! హా! మనాథశరణా! విజ్ఞా
హృద్యోత్కృష్టవసర్మమార్గగమనా దీ[illegible]
యద్ధ్యాత్మా! యెటనుంటివో? సకలవి
విద్యాసాగర! నీవెరొక్కడవె మనోభీష్టంబు సిద్ధింప[illegible]గాని

(కృష్ణాజిల్లా) మొదలగు ప్రదేశము లీయంత్రశాలనిర్మించుటకు ననుకూలముగనున్నవి. ఈపరిశ్రమ మనదేశమున క్రొత్తయగుచు నేర్పరులైన పనివాండ్రు లభించునంశము హిందుదేశమునందెక్కడను సమానమె. ఆంధ్రదేశమునవరిపైరు సాలునకు రెండుమారులుపండుచున్నది. ఇట్టిసౌకర్యములు మరేయితరదేశమునను లేవని చెప్పనగును. కొల్లేరు సరస్సునందు మిక్కిలిపొడుగాటి వరిగడ్డిదొరకును. పొడుగాటి గడ్డిని యట్టలుజేయ గడు శ్రేష్ఠము. కొల్లేరునంగల జమ్ము గూడనిందులకుపయోగించును. ఈసరస్సు 10 యోజనములచతురము గలది. ఇందు 6 వేలపుట్లనేల వట్టిజమ్ముమాత్రమె పెరుగుచున్నది. కృష్ణా గోదావరిజిల్లాల వరిపైరు జెడుట మిక్కిలియరుదు. గానన నాభూములనుండి సర్వదావరిగడ్డి లభించుచుండును. మనప్రాంతములనెక్కడ నిట్టియంత్రశాల నిర్మించినను తయారగు సరకు బొంబయి కలకత్తామున్నగు సంతలకు సులభముగ నంపనగును.

అట్టల నిర్మాణమున వివిధశాఖలు.

1. ఆవిరికాగులు (స్టీంబోయిలర్లు):—

యంత్రములు నడచుటకునట్లలారుటకు వలయునావిరి బట్టీలలో దయారగును. ఈబట్టీలనే కాగులనియు నందురు.

2. జలయంత్రములు:— బట్టీలలో గడ్డినుడకబెట్టుటకిన గడ్డి శుభ్రముగా గడుగుటకును వలయునీటిని నీయంత్రమ య్యమున బావిమున్నగు వానినుండి చేదుదురు.

3. గడ్డికోయు యంత్రము:—వరిగడ్డి రెండుమూడు ముక్కలుగకోసిన నుడకబెట్ట సులభమెగాక గడ్డిని నధికముగ జేర్చవచ్చును. అయినజపాను దేశములోని 10 లల నొకదానియందువినా కొడువచోట్ల నీమరలులేవు. జపానుదీవులలో వరిపొలములగోసి చిన్నచేగట్టలగట్టి వెదురుకఱ్ఱలపై వ్రేలాడవేయుదురు. వరినుండి ధాన్యమును రాల్చుచిన్నమరలు గూడగలవు.

4. గడ్డిని దులుపుమర:— గడ్డిలోని బూడిద, తప్పగింజ, ధాన్యపుగింజలను, దులుపుట కొకమరకలదు. ఇదియు నిప్పనుదీవుల పదిశాలలనొకదాని యందుమాత్రముగలదు. పైజెప్పినమరలు రెండునులేకున్నను మనదేశమున నీకర్మాగారము స్థాపించవచ్చును.

5. సున్నపుతొట్టె:— గడ్డిలో రాసున్నపునీరు గలిపి ఉడుకబెట్టవలెను. అట్టిరాసున్నపు నీటిని దయారుచేయనొ వలయును.

6. గోళాకారమగా తిరుగుడుగడ్డి కాగులు.



ఇందువరిగడ్డి సున్నపునీరుజేర్చి యావిరితో మూడు మొదలు తొమ్మిది గంటలదనుక నుడకబెట్టగుండ్రని యాకారముగలిగి తిరుగుచుండుగడ్డి కాగులుగలవు. బట్టీరేకుదళము ముప్పాతి కంగుళముండును.

వివిధాంశములు.

1. ఎక్కుడు దళసరియట్టలను చేతితోనైనఁగాని, మరలతోనైనఁగాని రెండుమూడు పల్చనియట్టలనంటించి యొకటిగాఁజేయుదురు. ఈయట్ట లేకముగా మరమీఁదనగు వానికంటె నెచ్చువెలకమ్ముడువోవును.

2. అట్టలకొక పార్శ్వమున కాగితములంటించకయే సిలిండరు యంత్రమున రంగులు దేవచ్చును. ఇయ్యది "ఫోర్ డ్రినీరు" యంత్రమునఁగానేరదు.

3. జపానుదేశమున వరిగడ్డిమాత్రమే యీయట్టల జేయుటకు పయోగించుచున్నారు. అమెరికాలో వరిగడ్డి, గోధుమగడ్డియు, వాడుచున్నారు. హాలందుదేశమున గోధుమగడ్డి, కుళ్లిన ఆకలములు వినియోగమగును. జర్మనీదేశములో కఱ్ఱలనుండియే జేయుదురు. జపానులో 100రతులగడ్డికి రు. 0-12-6 ల ధరగలదు. (రతి 1-కి 40 తులములు)

4. జర్మనీదేశమున "హెలువిగ్గు" యేవిధమగు రంపపుపొట్టుతోనైన, నట్టలజేయు పద్ధతిని యంత్రమును జేసెను. ఈపద్ధతు లెవరికిని వలయునెడల రు. 22500 లనిచ్చినగాని లభించవు.

5. రెండుమూడుపల్చనియట్టలనుకలిపియంటించుదళసరియట్టలను పూర్వము ఆవిరిపొయుగదులలో గడమంచెలుగట్టియార బెట్టుచుండిరి. ఇప్పుడు జర్మనీదేశమున "బెన్నొసిచెల్డి హెరసుఫీల్డుకంపెనీవారు" చక్కనియార బెట్టుయంత్రమును గనిపెట్టిరి.

6. జర్మనీ జపానుదేశములలో నీయట్టలమీఁద వివిధ వర్ణముల పూఁతబెట్టి ఘళఘళలాడునట్లు జేయుచున్నారు. నీయట్టలనుంచి సొగసైనగిన్నెలు, పళ్లెములు, పెట్టెలు జేయుదురు. ఈవస్తువులనీరునించినను చెడవు.

7. ఈయిట్టలను అమెరికా దేశమున పొగబండి తలుపులకును, జపానుదేశమున నొకప్పుడగ్గిపెట్టెలు, బాబినులచేయుటకును, చీనాదేశమున బట్టలపెట్టెలకు, నిండ్లమధ్యగోడలకు నుపయోగించుచున్నారు.

8. రష్యాదేశమున గోధుమగడ్డినుండి ఆక్సాలిక్ ద్రావకము దీయుటకొక యంత్రశాలను నిర్మాణముఁ జేయుచున్నారు. ఇట్లు ద్రావకము దీయుటంజేసి నీయట్టకాగితములు మిక్కిలి చౌకగనమ్మవచ్చును. ఈద్రావకము 112 రతులు 24 రూపాయలకు నమ్ముడువోవునట. రష్యాలో 112 రతుల గడ్డియు 8 అణాల వెలకు దొరకును.

9. హాలందుదేశపు ముఖ్యపట్టణమునకు సమీప గ్రామాదులలో 20 యట్టల యంత్రశాలలుగలవు. వీరికిగాను 172,500 టన్నుల గడ్డి ఏటేటగావలెనట. (టన్ను 1-కి 2240 రతులు) ఇంగ్లండునకు హాలందుదేశమునుండిమాత్రమే 1909 వ సంవత్సరమున 9,515,070 రూపాయల విలువగల యట్టలుదిగుమతియైనవి.

ఫలితార్థము.

1. మనభారతవర్షమున ఏడెనిమిది కాగితములంజేయు కర్మాగారములున్నవిగాని యెచ్చటనీ యట్టలనుజేయుటలేదు. హిందూదేశమునకు నీయట్టలు కాగితములుగలని సుమారు ౫౦ లక్షలరూపాయల విలువగల దిగుమతి యగుచున్నవి.

2. ఒకపుట్టి యట్టలను తయారుచేయుటకు రెండుపుట్లయును, గడ్డిలో పదియవవంతు సున్నమును, నొకపుట్టెడు నుగావలయును.

3. మనదేశమున నొకేపంటకు యకరమునకు 3500 రతులు మొదలు 4000 రతుల గడ్డికి పైగానగును. కలకత్తాయందుండు హిందూదేశపు వ్యవసాయ సర్వాధికారి తామువ్రాసినగ్రంథమున హిందూదేశమున యకరమునకు రెండుటన్నుల వరిగడ్డియగునని నుడివిరి.

4. ఈయట్టలంజేయుటకు నొక్క వరిగడ్డియేగాక పనికిరాని కాగితములు, అట్టముక్కలు, ప్రాతరైలుటిక్కట్లు వినియోగించవచ్చును.

5. ఈపరిశ్రమ స్వల్పమూలధనముతో గూడనేర్పాటు చేయవచ్చునుగాని యితరదేశపునవీనపద్ధతులతో జేసినసరకుల పోటీలకుని లువలేక లాభమొందనేరము.

6. దినమునకు 6–8 టన్నుల యట్టలతయారుచేయు యశాల నిర్మించుటకు యంత్రములనిమిత్తము సుమారు లక్షరూపాయలును, పరకు పెట్టుబడి యేబదివేలరూపాయలును, కావలయును. పెట్టబడిసొమ్మునకు వడ్డీపోను నూటికి 20 చొ॥ లాభమొందుటనిశ్చయము.

7. ఈయట్టలు బొంబాయి, కలకత్తా, చెన్నపురి పట్టణములలో టన్ను 1 కి రూ. 100 నుండి 130 వరకు అమ్ముడువోవుచున్నవి.

ఉపయోగములు:— అనేకవిధముల పెట్టెలు జేయను, నూలుకట్టలకు, పుస్తకపుటట్టలు, రైలు టిక్కెట్లను, నింక ననేకమౌ చిల్లరపనులకును వాడుదురు.

ఆంధ్రమహాదేశీయులారా!

ఇందలిసంగతులనెల్లగ్రహించి మౌనమువహించియూరకొనకమీపవయము వాగ్రూపమునగాక కార్యరూపమున ఫలింపజేసి మనయాంధ్రదేశమును నీవిధమున కొదవభారతవర్షమునకు మార్గదర్శకము జేసెదరుగాక! మనహిందూస్థానమున నచ్చటచ్చట మొలకలెత్తిననికర్మాగారములకు వాటిల్లినదుస్థితులను జూచివెనుకంజపెట్టవలదనాప్రార్థన మంగీకరింతురని నమ్మెదను. ఏటికందురా? వానికిం నదుస్థితులు లాభము రామిచేగాను. ఆయాశాఖలయందు నైపుణ్యలేనివారిచే నడుపఁబడుటయు, వానినంటియున్నవారి దేశాభిమవిహీనతయు, ధనవిషయమై యక్రమవర్తనములు మున్నగునవి వేరొండుకాదు.

బొంబాయిరాజధానిలోను, వంగదేశములోను విదేశములకేగి పరిశ్రామికవృత్తులను నేర్చివచ్చినవారలకు ధనవంతులు, జమీందారులు, విద్యావంతులు, ప్రోత్సాహమిచ్చి ధనసహాయము జేయుట నవీన కర్మశాలల స్థాపించ శక్తులగుచున్నారు గాన నాంధ్రమహనులందరును తమశక్తివంచనలేక యేకీభవించి ధనముచేకూర్చి యయంత్రశాలలనుస్థాపింప ప్రయత్నింప మటిమటిప్రార్థితులు.

నిమ్నజాత్యుద్ధరణసాధనము.

మ.రా.శ్రీ, దుగ్గిరాల సూర్యప్రకాశరావు బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.

ఈదేశపు పురాతన గ్రంథములచొప్పున నిచటిప్రజలు దస్యులు, ఆర్యులని రెండుభాగములుగ విభజింపబడియున్నారు. ఆర్యులలో వర్ణభేదములు వారవలంబించిన వృత్తులనుబట్టి నిరూపింపబడుచుండెను. పూర్వకాలమునందు వృత్తులెవ్వనికిని జాతినిబట్టి నిర్ణయింపబడక, వానియిష్టానుసారములై యుండెను. రాజులు బ్రహ్మర్షులగుటయు, బ్రాహ్మణులు ధనురాదివిద్యలనేర్చి రాజ్యములనేలి యుద్ధములందు ప్రవీణులగుటయు సామాన్యవిషయముగనున్నట్లు పురాణేతిహాసములవలన విస్పష్టమగుచున్నది. రసభదేవుని నూఱ్వురు పుత్రులలో తొమ్మండ్రు భక్తిమార్గరతులైరి, 81 మంది కర్మమార్గగతులైరి, మిగిలినపదిమందియు రాజ్యములనేలిరి. ద్విజత్వమునకు భంగముకలుగకుండ నియమితసంస్కారములను గావించి తమయిష్టముచొప్పున మనపూర్వులు వృత్తులనవలంబించుచుండిరి. సింధునదీతీరమునుండి క్రమక్రమముగనార్యులు గంగాపరిసరభూములనాక్రమించి పిమ్మట వింధ్యకు దక్షిణప్రాంతములకు రానారంభించినదిమొదలు వారచటి యాదిమప్రజలతో సంపర్కముగలిగి సంఘమున సంకరమునకు దారిజూపిరి. బ్రాహ్మణుఁడుమొదలు చండాలునివరకు నందరును బ్రహ్మాంశసంభూతులను జ్ఞానము వారిని విడనాడనందున వృత్తివలన నెవ్వనికిని వర్ణహీనత నాకాలమున లేదయ్యె. ద్విజాతులలోని పతితులును, వేదచోదిత కర్మాధికారములేని యితరప్రజలును, ఆకాలమున వ్రాత్యులని పిలువబడుచుండిరి. అట్టివ్రాత్యులు వ్రాత్యస్తోమమనుక్రతువు నాచరించిరేని, వారగ్రవర్ణముల వారితో సమానమతసాంఘిక స్వాతంత్ర్యములనను భవింపుచుండిరి. నకాలమున యజ్ఞోపవీతధారణముసేయక భ్రష్టతజెందినవారు వ్రాత్యులని కొన్నిశాస్త్రములు నిర్వచించుచున్నవి. శాస్త్రవిహితకర్మల నాచరింపకభ్రష్టులైనబ్రహ్మక్షత్రియవైశ్యులు వ్రాత్యులనియు, వారు సంకీర్ణ, అనులోమ, ప్రతిలోమ, సంకరోత్పన్న, వ్రాత్య, బాహ్యజాతులుగనెరుగబడుచుండిరనియు స్మృతులవలనదెలియుచున్నది. అగ్రవర్ణములవారు హీనజాతుల స్త్రీలను, హీనజాతులవారగ్రవర్ణముల వారి స్త్రీలను చెలిమినిబలిమిని పరిణయమగు చున్నట్లు మనుస్మృతియాజ్ఞవల్క్యస్మృతిమొదలగువానివలనస్పష్టమగుచున్నది.ఆకాలమునందు మూఢాచారములు వాడుకయందున్నట్లు మనము నిస్సందేహముగ జెప్పవచ్చును.౧.కొన్నిసంస్కారములనుకావించి యనార్యుల నార్యులు తమ సంఘమునందుచేర్చుకొని, వారితోవివాహములు పంక్తిభోజనములు నిరాతంకముగ జరుపుచుండిరి. ౨. వివాహసంబంధములు సహపంక్తిభోజనము ప్రత్యేకముగయొకవర్ణమువారి యందుమాత్రమేగాక నన్నివర్ణములవారికిని సామాన్యమైయుండెను. 3. పతితులును, జాతిబహిష్కృతులును, సామాన్యసంస్కారములచేత,మఱలసంఘమునందు చేర్చుకొనఁబడుచుండిరి. ఇప్పటివర్ణశాసనకాఠిన్యమును క్రౌర్యమును పూర్వులెరుంగరు.

ఈకాలపు హీనజాతులనఁబడువారు వ్రాత్యసంతతివారని మనముతలపోయవలసియున్నది. వీరిలోస్వదేశీయవ్రాత్యులు విదేశీయవ్రాత్యులునుండవచ్చును. కాలక్రమమున సంఘశాసనకాఠిన్యముతొలగిపోయి, సంస్కారాధికారమునుబడసిన వ్రాత్యులు తమతోంటియులవాట్లకు దిగి యగ్రవర్ణములవారి సన్మానమునకుదూరులైయిప్పటిహీనస్థితికివచ్చి యుండిరని తలపోయుటకు కారణము

అమృతాంజనము:— ప్రతిచిల్లరజబ్బులకు వాడవచ్చును. ఒకబుడ్డి ప్రతియింటను యుండవలయును.

దంతచూర్ణము. వెల అతిస్వల్పము. డబ్బాకి 0-2-0లు మాత్రమె. పండ్లను ముత్యములవలెనుంచును.

లు పెక్కులుకానవచ్చుచున్నవి. సామువేదీయమగు తాం డ్య బ్రాహ్మణమునందుగల వర్ణననుపట్టి విదేశీయవ్రాత్యు లు తురేనియాజాతివారని యూహింపఁదగి యున్నది. వారెట్టివారైనను, ఎవ్వరైనను, ప్రశ్నోప నిషత్తునందు,

వ్రాత్యస్త్వంప్రాణైకఋషిరత్తా విశ్వస్యసత్పతిః।
వయమాద్యస్యదాతారః పితాత్వంమాతరిశ్వనః॥

2 ప్రశ్న-11

అని వ్రాత్యశబ్దము పరబ్రహ్మపరముగ నుప యోగింపబడుటవలన నది గౌరవసత్కారార్హపదమయి యున్నది. అట్టి వ్రాత్యసంతతి వారగు హీనజాతులను స ముద్ధరించుట వివేకమహితులకును, దేశాభిమానులకును, విధాయకకృత్యము.

వ్రాత్యశూద్రాదులకు మతసాంఘికవిషయములందు సమానస్వాతంత్ర్యములనొసగనందున వారు తొలుతవిస్తా రసంఖ్యలుగ బౌద్ధమతమునందును పిమ్మట మహమ్మదీయ మతమునందును బ్రవేసించినటులచరిత్రములుద్ఘోషించుచు న్నవి. వర్ణాధిక్యతనే ప్రధానముగనెంచి, తమదరికిహీన జాతులనుచేరనీయకుండుటవలన దేశమునకు సర్వవినముల గలుగు నష్టములనుగ్రహింపనేరక మూకీభావముగనుండుట వలన,మనకాలమున నిమ్నజాతులవారుక్రైస్తవమతమును సంతోషపూర్వకముగ నవలంబించవలసినవారైరి దొరత నమువారు పదేండ్లకొకసారిప్రచురించెడు జనాభా లె క్కలను పరిశీలించిచూచితిమేనిహీనజాతు లన్యమతముల నవలంబించుటవలన హిందూసంఘమునకు గలుగుచున్న నష్టము తేటపడగలదు నిదర్శనముకొరకు వంగదేశమునకు గలిగిన నష్టమునిచటజూపెదను. ఆదేశమునందున్న స్వదే శక్రైస్తవులనటుండనిచ్చి,

1871 సం॥న	171 లక్షల హిందు	167 లక్షలమహ్మమ్మదీ	
	వులును	యులు నుండిరి.	
1881	... 172½	 179	... ...
1891	... 180	 196	... ...
1901	... 194	 220	... ...

1911 జనాభాలో వీరిరువురగతి యెట్లుండునో యెఱుఁగ రాదు. మహమ్మదీయులసంఖ్య హెచ్చుటకు మూడుకా రణములు చెప్పబడినవి. 1. హీనజాతులను విస్తారసంఖ్య లుగవారు తమమతమున కలుపుకొనుట. 2. వారిలోనతి బాల్యవివాహములు లేమిని పుట్టినవారిలో రోగములు చావులు తక్కువగనుండుట 3. వారన్నివృత్తులకు సంసి ద్ధులై ధనముసంపాదించి కుటుంబపోషణచేయుటకు సన్నద్ధులై గియుండుట. ఇతరరాజధానులయొక్క జనపరిగణన లెక్క లను పరీక్షించిన పక్షమున నట్టిఫలితార్థమే కానవచ్చుట నిశ్చయము.

అగ్రవర్ణములవారి నాటి దుస్పృహవైజ్ఞానలవసం పాదన సాధనములు దూరములై, అజ్ఞానతిమిరము బంధు రమై హీనజాతులవారిగతి శోచనీయముగనున్న కాలము న నితరదేశములందువలె హిందూదేశమునందును భగ వంతుడు భక్తుల నవతరింపఁజేసినవారికి గత్యంతరమును చూపియున్నాడు. దక్షిణదేశమునందు రామానుజుడు ను, పశ్చిమదేశమందు మహారాష్ట్రభక్తులును, వంగదేశ మున చైతన్యుడును, ఉత్తరహిందూదేశమునందు నానకు కబీరులును జన్మించి యథమజాతులవారికి సులభమార్గ ముగ పరమేశ్వరజ్ఞానమును లభింపఁజేసి, వారినిధన్యులగా వించి, సంఘమునందు వారి కాదరసత్కారములను సా ధ్యముగావించిరి. మహారాష్ట్రధర్మమును ప్రతిపాదించు టకుఁ బాటుపడిన మహారాష్ట్ర భక్తులవలన దేశమున కెక్కుడు మేలుగలిగి వారియుద్యమము చాలాకాలము వరకు గొనసాగెను. వారి యుపదేశబలము బ్రాహ్మణు లు మొదలు చండాలులవరకు వ్యాపించి సర్వసమత్వబు ద్ధి యందరియందు ప్రబలమయ్యె. దీనికేకనాథ, మోరో పంతు, చొక్కమేళులే తార్కాణము. ఈభక్తులీశ్వర జ్ఞానము [illegible]కును, పావనునకును, ఉత్తమవర్ణజాతు నకును, అథమజాతునకును సమముగ బోధించి యీశ్వ రుని సమభావమును లోకమునకు వెల్లడించిరి. దానిమూ లమున వ్యర్థకర్మలను[illegible]ంటి, బాహ్యాడంబరము రూపుమా

క. తామెరలు ముడిఁగె జక్కవ, చాములకు న్వెతలు పర్వెఁ • జక్కఁగఁబడుపుం
గోముఁలకు బొజుఁగులకును, నేనుంబొనఁగూడె నవుడు • చెప్పఁగ నరుదై. [illegible] సుందరి ప.

సి గూఢసిద్ధాంతము లనావశ్యకములై వర్ణాధిక్యత నిష్ప్రయోజనమై, భక్తియే మతమునకు ప్రధానలక్షణమనియు, సచ్చారిత్రము పురుషున కాభరణమనియు, భగవద్జ్ఞానమున కందరు నర్హులేయనియు తేటపడెను. ఈశ్వరదత్తపుస్తకములగు వేదములును బ్రహ్మముఖజాతులగు బ్రాహ్మణులును చతుర్థవర్ణములవారిని విడనాడి పంచములు భూమికి భారమైనప్పుడు భక్తులు వారిని తమసుబోధామృతధారలచే సిక్తులగావించి యోదార్చి జీవమును సహ్యముగావించి, తాము రచించి పాడుచుండిన శ్రావ్యగీతికల పఠనముచే నానందము నెల్లరకు సాక్ష్యముగావించిరి. ఆ భక్తుల ప్రభావమునుగుఱించి యొకచిన్నకథ నిచటవివరింతుము. పంధరపురపు విఠలదేవాలయమున దేవునిబూజించుటకు చొక్కమేళుఁ డొకనాఁడేగగ, నాతఁడు మహరు (చండాలుఁడు) డగుటవలన నాతని దేవాలయములోనికి గుడిపూజారులు రానీయరైరి. ఆతఁడు విగ్రహమున కెదురుగ రాజవీథిలో నిలువబడి దేవునిప్రార్థించుచుండ, నాచండాలదర్శనమువలన దేవున కమాంగళ్యము గలుగునని నమ్మి బ్రాహ్మణులాతని గుడివెనుకకు దరిమివేసిరి. అంతలో గుడిలోనివిగ్రహము చొక్కమేళుఁడు నిలిచియున్నవంక ముఖము వెట్టియుండుటను కనిపెట్టి విప్రులు భయాశ్చర్యమగ్నులైరి. తనభక్తుని నిరాదరణ చేసి యవమానపరచినందుకు దేవుఁడు కుపితుఁడయ్యెనని వారప్పుడు గ్రహించిరట. అంతటితో సంతృప్తుఁడుగాక విఠోబా గర్భాలయము నారాత్రివదలి, వృద్ధమహరుని వేషమున చొక్కమేళునింటికేగి యాతనిఁబూజించి భక్తజనపరాధీనుఁడను బిరుదమును నిల్పుకొనెనను ప్రతీతియుగలదు. శ్రీహరి ఈచొప్పున కర్షకులందును, హీనకులజులందును నుద్భవించి పెక్కుయద్భుతములను చూపెనని పురాణములం దచ్చటచ్చట నుదాహరణములు కానఁబడుచున్నవి. చైతన్యాదిభక్తులవలె పాటుపడెడు వారికాలమున హిందూసంఘమున బయలుదేరి రేని చొక్కమేళునివంటి ధన్యజీవులు మనకాలమున పంచములలో పెక్కండ్రు కానఁబడుటకు సందియములేదు. అన్యమతావలంబనము చేసినమాత్రాన నూత్నప్రజ్ఞ యొక్కట వారియందుదయించుననియు పంచములుగ నున్నంతకాలము నిసము కూడదనియు తలపోయువెఱ్ఱు లీకాలమునఁ లేరని నేఁదలచెదను. వారికవకాశముల నొసంగక మనమనాదరణము సేయుచున్నంతకాలము వారు హీనులుగనే యుందురు.

అగ్రవర్ణములవారు మొదటినుండియు పంచములపట్ల నిరసనభావము గలిగియున్నారని తలపోయుట న్యాయముకాదు. బ్రాహ్మణులలో మొదటినుండియు కొందరు పంచములను సముద్ధరించుటకు తమశక్తిప్రజ్ఞలను వినియోగించియున్నారు. షణ్మతోద్ధారకుఁడను ప్రఖ్యాతి వడసిన యాదిమశంకరుఁడు వారణాసి వీథులవెంట బోవుచున్నప్పుడు చండాలుఁ డెదురగవచ్చుటనుజూచి దారిప్రక్క కొత్తిగిలుమని యాతఁడు వానికి కనుసైగజేసెను. అంతట వాఁడు "నీయాత్మవంటిదే నాయాత్మయు; రక్తమాంసపూరితమైన నాదేహము నీదేహమువలెనే యీపృథ్వియందే పుట్టినది. నన్నేల ప్రక్కకు తొలగమనెదవ'ని బదులుచెప్పగ శంకరుఁడు సిగ్గుపడి "నీవు చండాలుఁడవైనను నాకుఁగురుఁడవ"ని సాష్టాంగ నమస్కృతులొనర్చెను. అధమజాతులవారు నరకాగ్నిని కూలుదురని చెప్పసాహసించువారు కలరేని రండని రామానుజుఁడాడిన వాక్యమున కర్థమేమి? నందుని కపిలుని దేవర్షివర్గమున జేర్చి పూజించుచున్న బ్రాహ్మణులకు క్షుద్రజాతులయెడల గౌరవభావము మొదటినుండియు లేదనజెల్లునా? తనయింటఁ జరిగిన సమారాధనమున ముందు చండాలునకుఁ గడుపారభోజనమిడి పిమ్మట బ్రాహ్మణులకన్నమిడిన యేకనాథుని వర్తనము స్తోత్రార్హముకాదా? పంచములగతిని చక్కపరుచుటకు ఘూర్జరదేశపు బ్రాహ్మణుఁడగు నరసింహమేహాని చేసిన పనులు భక్తవిజయము తెలుపుచున్నది. ఆర్యసమాజ స్థాపకుఁడగు దయానందసరస్వతీ స్వా

అమృతాంజనము:— వీటినికొనని వర్తకుఁడెక్కడనులేఁడుగాని, పంచభాష గుర్తుగల అమృతాంజనముచే గొనుఁడు
24 పుటలుగల వివరములుదెలుపు పుస్తకముచితముగ గోరువారికి బంపుదుము. వె॥ 0-8-0

మియు, సాధారణ బ్రహ్మసమాజ ప్రధానాచార్యుడగు శివనాధశాస్త్రియు, న్యాయ మూర్తి యగు చంద్రావార్కరు, కార్యనిర్వాహక సభ్యుడగు కృష్ణస్వామి అయ్యరు, సంఘ సంస్కార శిరోభూషణులగు వీరేశలింగముపంతులుగారు దివ్యజ్ఞానసమాజికులలో నగ్రగణ్యులగు సదాశివఅయ్యరుగారు మొదలగువారు దేశమందన్ని భాగములందును హీనజనసముద్ధరణముకొఱకు మనఃపూర్వకముగ యత్నించి శ్రమపడుచుండుటవలన బ్రాహ్మణులయందు సర్వ సమత్వబుద్ధి యంతరింపలేదని మనము నిర్భయముగ జెప్పవచ్చును. కాలము బ్రాహ్మణులను చేయుచున్నదికాని, బ్రాహ్మణులనబడువారు, ప్రత్యేకముగ పుట్టరను పరాశరవాక్యమును నమ్మిన వారింకను గలరనుదానికిప్పుడు బ్రాహ్మణులు పంచములగతిని చక్కపరుచుటకుచేయుచున్న యుద్యమములే ప్రబల నిదర్శనములు.

పంచముల నుద్ధరించుటకు మనమేల ప్రయత్నింపవలెనను సందేహము చాలమందికి కలుగుట నైసర్గికము. మతాధిపతులకుగూడ నీయుద్రేకము పొడముటకు ప్రబలకారణము లుండవలెను. క్రైస్తవ మతాభిమానము లేనట్టు నటించెడు యూరపియనులును, హిందువులును కలిసి హీనజాతులవా రన్యమత ప్రవిష్టులుగాకుండ జేయుట తమకుఁ గర్తవ్యమని నిశ్చయించిరి. మతసాంఘికకారణములనుబట్టియు, కొంతవరకు రాజకీయబాధలనుపట్టియు వారిని చేజారవిడుచుట యుచితముకాదని వివేకులు పెక్కండ్రు నిర్భయముగఁ వ్రాయుచున్నారు. ఈదేశమునందలి జనసంఖ్యలో నాలవపాలు మనకు సర్వవిధముల నిష్ప్రయోజకులై, గర్హ్యులై, తుదకు మనపట్ల ద్వేషభావమూనియుండుట మనకు శ్రేయోదాయకమని తలచువారుండబోరు. వారినందరిని సామదాన భేదోపాయములచేత దమలోచేర్చి, వారి నగ్రవర్ణములవారిపై ధ్వజమెత్తించవలయునని క్రైస్తవమత బోధకులు కొందరువ్విళ్లూరుచున్నారు. వారొకసారి క్రైస్తవులైరేని, హిందూదేశమందలి యూరపుపాలు జనము విదేశవస్తువులనేకొని, తమ వర్తకమునకు ప్రోత్సాహము కలిగింతురని నమ్మెడు కోమటిమిషనెరీలునుకలరు. ఇవన్నియు నటుండ, నొకసారి క్రైస్తవమతమవలంబించిన పంచముడు మనకడ సేద్యగాడుగను, పాలిగాడుగ నుండక స్వతంత్రభూస్వామి కాయత్నించును. ఆత్మగౌరవమును నేర్పుమతమునందు ప్రవేసించినవెనుక, నెవ్వడును పరులకు దాసుడై నికృష్టుడుగ నెన్నబడనొల్లఁడు. కావున జాతీయభావ మంకురించిన దేశపుప్రజలన్యమతావలంబకుల సహాయమపేక్షించుట వట్టిభ్రమ. తమస్వాధీనమందున్నంతకాలమువారినుపేక్షించి, పిదపవారినిబుజ్జగింపుటచేత వశంవదులగావించుకొన యత్నించుట కలలోనివార్త. కావునశతాబ్దములనుండి నీచదశయందున్న వారిని సాంఘిక, రాజకీయ విషయములయందును, జనసామాన్యసమ్మతమతవిషయములయందును సమానస్వాతంత్ర్యముల నుపేక్షభావముచేతనైన నొసంగుటకు మనము సంసిద్ధులము కావలెను. ఆంగ్లేయ ప్రభుత్వమునందు చండాలునకు రాజకీయ స్వాతంత్ర్యము లగ్రవర్ణములవారితో సమముగ చాలవరకుగలవు. భూమిపన్ను, ఇంటిపన్ను, బండిపన్ను, మొదలగువాని నిర్ణయించుటలో దొరతనమువారు వర్ణభేదమును పాటింపరు. శిక్షాస్మృతియొక్క యాచరణమున హిందూ, మహమ్మదీయ, హీనజాతి, భేదములను వారు పాటింపరు. సమర్థుఁడై నియమానుకూలుడైన చండాలుడు నగరపారిశుధ్య సంఘములందును శాసననిర్మాణసభలందును సభ్యుడగుట కాక్షేపణలు అభ్యంతరములు లేశమును లేవు. అటులైనచో నడ్డములెక్కడనున్నవి, వానినివారించుటెట్లను ప్రశ్నవచ్చుచున్నది.

ఒకపల్లెటూరునకుబోయి మనము చూచితిమేని చండాలవాటిక గ్రామమునకుదూరముగ ప్రత్యేకముగపొలములలోనుండును. వాండ్రుపొలము పాటువలనను చాపలను

తే. రేవెలందుకఁ బెండ్లాడ ♦ రిక్కరాయఁ, డేఁగుదేఁగలఁడని వేల్పు ♦ టిగురుఁ బోండ్ల
గములు గట్టిన క్రొత్తచెం ♦ గలువకోక, గములనఁగ సంజ కెంజాయ ♦ లమరె మింట. తి. నీలా. ప.

గూడబుట్టలను చేదలను విక్రయించియు స్వల్పముగ ధన మార్జించి జీవింతురు. బ్రాహ్మణా ద్యగ్రవర్ణములవారి యిండ్లలో శుభాశుభకార్యములకు ముందుగ మాలవానికి బుట్టలకు చాపలకు వర్తమానమునంపుదురు. శూద్రాదులయిండ్లలో శుభకార్యములందును, గ్రామదేవతల యుత్సవసమయములందును మాలమాదిగలు డప్పులనువాయింతురు. కొందరు చిన్నజమీందారుల దివాణములకడ నుదయాస్తమయసమయములందు నిత్యము చెప్పరానివాడు డప్పునిషాణి వాయించును. కొన్నిగౌరవ బ్రాహ్మణ కుటుంబములవారు పెండ్లిండ్లలో డప్పులను కూడ నితరబాజాలతోడ నేర్పరచుకొందురు. గ్రామస్థులకు చెప్పులజోళ్లను వాండ్రుకుట్టియీయవలెను. ఊరిలో నిమృత పశుకళేబరములను వాండ్రు తొలగింపవలయును. రాత్రులందు యామికకృత్యమును నిర్వహించి గ్రామసంరక్షణమును ముండేరిచేయుదురు. మనువు నిర్ణయించిన చొప్పున నేటివరకును దిక్కుమాలిన శవములకు నంత్యసంస్కారములను జరిగించుటకు వారేగతియగుచున్నారు. మ్యూనిసిపలు, లోకల్ ఫండు వైద్యశాలల లోమృతినొందెడు రోగులకు పెక్కంత్రకు వారే కన్నబిడ్డలై దహన ఖననములనుగావించుచున్నారు. గ్రామోద్యోగియులు తాలూకాకచ్చేరీలకు బంపు రొక్కపుసంచులను కడునమ్మకముతోగొనిపోయి వాండ్రిప్పగింతురు. నా యిరువదియొక్క సంవత్సరముల కొలువున మాల మాదిగ నవుకర్లకప్పగించిన గ్రామయిర్సాలులలో మోసము జరిగినట్లెప్పుడును వినిన చదివిన జ్ఞాపకము లేదు. ఇన్నివిధముల సంఘమునపట్ల భక్తివిశ్వాసములుకలిగి వారికి గడునుపయోగకారులైన వారినేల మనవారు కుమ్మరి, మంగలి, చాకలి, యీండ్రి, గవర మొదలగువారితోనయిననుసముగజూడనొల్లరను సందియము ప్రతివానికి కలుగవలసియున్నది. తప్పించుకొనుటకు సాధ్యముకాని ధూమనౌకా ధూమశకటయానములందుమాత్రము సర్వవర్ణములవారు ను వారితో సమముగనే కఫలకముపై కూర్చుండుటకు మనసును సమాధాన పరచుకొనుచున్నారు. కల్లుపాకలవద్ద నింక నీభేదబుద్ధిపోవు కాలమురాలేదు. అచ్చటనచూద్రులు పంచములతో కలిసికూర్చుని యేకపంక్తిని త్రాగుటకు సమ్మతింపరు. యూరపియను సారాయిలను షాపులలో నధికారి జాతివారితోను శ్రీ వేదమూర్తులతోను కలిసి త్రాగుటకు పంచములకు ధనములేమి గొప్పయడ్డముగనున్నది.

పంచములకు సమాన స్వాతంత్ర్యముల నీయవలయుననియు వారిని భ్రాతృభావముతో నాదరింపవలయుననియు, అట్లుచేయనంతకాలము మనము భగవదాపచారము చేసినవారమగుదుమనియు ధర్మప్రశ్నముల నుపన్యాసపీఠములనుండియు వార్తాపత్రికాముఖమునను మనము తెల్పుచున్నాము. కార్యసమయమువచ్చినప్పుడు పంచముని ముఖముచూచిన వేగమే మనకురోతపుట్టి వానిని దరికిజేరనీయము. దానికికారణము చాలవరకు వానియందున్నది. వాస్తవమయిన యభిమాన బుద్ధిగలవారు సహితము చండాలుల నేవగింకమానరు. పంచములు తినెడి యాహారపదార్థములు వారి పరిశుభ్రిహీనత, వారిత్రాగుబోతుతనము వారియకృత్యములు, సామాన్యముగ వారియెడల నితరులకు విముఖత గలిగించుట వింతకాదు. అట్టివారు మనకు సమ్మతులై మనసత్కారమునకు బాత్రులగుటయెట్లు? విద్యయే వశ్యౌషధము. వారికి మనమారోపించుదోషములన్నియు దాని సాన్నిధ్యమున పటాపంచలైపోవును. క్రైస్తవమిషనెరీలు పంచములను దానిసహాయము చేతనే మనుష్యులనుగావించుచున్నారు. వాండ్రను పొలముకాపులుగను గృహ సేవకులనుగను, వంటలవాండ్రనుగను నియమించి శుభ్రవస్త్రములధరింపజేసినంతమాత్రమున నుభయులకును లాభము లేదు. విద్యలేక వేషముమాత్ర ముండినంతకాలము, వాండ్రు సుమతీశతకములోని శునకమురీతినేయుందురు. వారికి యుక్త

కేశవర్ధని:— తలవెండ్రుకలను తుమ్మెదల రెక్కలవలె నునుపుగానుంచును. మెదడుకు చలువచేయును. తలనొప్పులను తీసివేయును. వెల 1-0-0. అమృతాంజనముడిపో, ఫోర్టు, బొంబాయి.

మధర్మములనునేర్పి, యాచొప్పున నడుచుకొనుటకు సాధనములనుచూపి, వారు వానినేమరి తొంటిమార్గములకు మరలకుండ కనిపెట్టుచుంటిమేని కొలదికాలమున వారితర శూద్రజాతులవారితో సమానులగుటకు కష్టముండదు. తాము మానవులేయనియు, నితరులకు గల సర్వస్వాతంత్ర్యముల ననుభవించుటకు తమకు స్వామ్యతగలదనియు గ్రహించునంతటి జ్ఞానమును మనము వారియందంకురింపజేసితిమేని మనము చరితార్థులమై వారినిధన్యులను చేయగల్గుదుము. ఆర్య, బ్రాహ్మసమాజములవారును వివేకానందసేవాశ్రమమువారు నీసంకల్పముతో పాటుపడుచున్నారు. కొన్నిచోట్ల వారిప్రయత్నములు ఫలోన్ముఖమునకు వచ్చుచున్నవి. కడచిన డిసంబరునెలలో కాకినాడలో నీయబడిన శీతకాలోపన్యాసములలో భగవద్గీతను గూర్చి యొకశాస్త్రిగా రుపన్యసించుచుండ పెక్కండ్రు వైదికోత్తములు వేంచేసిరి. అప్పుడు వారినడుమ లసదూర్ధ్వపుండ్రములను ధరించి పరిశుభ్ర వస్త్రములనుదాల్చిన కొందరిని మేము కూర్చుండబెట్టితిమి. సభముగియునంతదాక, వైష్ణవప్రపత్తిలోచేరిన, వారెవ్వరను సంకోచమేరికిని గలుగదయ్యె, ఆయూర్ధ్వపుండ్రులందరును రేచుపేటపంచములు. పంచమబాలపాఠశాలోపాధ్యాయులు. వారిశుభ్రము, వారిసద్వర్తనము వారిగ్రహణశక్తి, వారి కులమును పరిశీలించు నావశ్యకత నెవ్వరియందును గలిగింపదయ్యె. పంచముల నుద్ధరించుటకు సులభమార్గమిదియే. స్వప్రయోజనపరతచేనైననేమి, దయాస్వభావముచేనైననేమి, భగవత్ప్రేరేపణచేనైననేమి, పంచముల నుద్ధరించివారిని మనలోనిలుపుకొనుట మనకు విధాయకమని ప్రతిహిందువుకును నమ్మియుండవలయును. హిందువులసంఖ్యసగటున నన్నగిల్లుచున్నది. పంచములనుహిందువులలో పరిగణనసేయదగదని క్రైస్తవులును మహమ్మదీయులును వాదించుచున్నారు. దీనివలన రాజకీయోపద్రవము కూడ మూడనై యున్నది. పిల్లలయాటలలో నొకబాలుని రెండుభుజములను చెరియొకపక్షమువారును పట్టి మావాడంటే మావాడోయి యనుచు లాగెడురీతిని పంచములు హిందువులని మనమును కారని మహమ్మదీయులును వాదించిన లాభములేదు. విద్యాదానమొసగి వారలను మనకిరువురకు నన్యులగావించుచున్నవారు క్రైస్తవులు. మన శుష్కవాక్యాదరణమువలన పంచములకు తరణోపాయమురాదు. చన్నపురిరాజధానిలోని రిజల్టు గ్రాంటుపాఠశాలల పట్టికను జూచితిరేని, క్రైస్తవులు మాలలకొరకు స్థాపించిన పాఠశాలలు నూటికి దాదాపుగ డెబ్బదియైదువరకు గలవని తెలియగలదు. అట్టిసంకల్పదీక్షగల యప్పుడుకదా, మనయాందోళనలు వాస్తవమని లోకమునమ్మజాలును! మాటలచేత మనము పంచములను సంతుష్టిపరుపజూచినంతకాలము వారును మనలను నమ్మకసమయము వచ్చినపుడు తటస్థులుగనుండి మనకక్కరకురారు. పూర్వబంగాళారాజ్యమునందు మహమ్మదీయులు హద్దును పద్దును మీరి హిందూస్త్రీల మానము భంగముగావించుచున్నప్పుడైనను నామశూద్రులు బలశాలురయ్యు హిందువులకు సహాయ్యముచేయక యూరకుండుటకు చిరకాలసముపార్జితమైన యుపేక్షభావమే కారణమని పలువురు వ్రాసియున్నారు. ఈనడుమ బొంబాయిరాజధానిలోని మహారులు తమకు మతభ్రష్టత గౌరవములేకయే సైన్యములందును, ఆరక్షకసైన్యములందు నుద్యోగముల నిప్పించుట కుత్తరువులనువేడుచు నిండియాస్టేటు సెక్రెటరీగారికి బంపుకొనిన విజ్ఞాపనములోని విషయములన్నిటికిని విద్యాధికులెల్లరును ససాకల్యముగ జదివి తమబాధ్యతలను పూర్ణముగ గ్రహించుట వారికి విధియైయున్నది.

ఇకొకవిషయము నుదాహరించి యీవ్యాసమును నేను ముగింతును. పంచములవిద్యకొఱకు పాటుపడుచున్నవారికి కేవలము అక్షరజ్ఞానమును లభింపజేసిన మాత్రాన ప్రయోజనములేదు. బొంబాయి ప్రార్థనసమాజమువారి యాదరణమున జరుగుచున్న పాఠశాలలోవలె

క. బలితంపు సంజకెంజా, యలు నిద్దపు మావిచిగురు ♦ లని దేరితిమిం
గలయంగాం బర్వినకో, యిలమూఁక లనంగ గడలు ♦ సిరులు దనర్చెన్. తిమ్మకవి. నీలాసుందరీ ప.

వారమున కొకదినమునసైన నీతిమతవిషయిక బోధనము ముఖ్యము; కొంచెము వయసున పెద్దవాండ్రగు బాలురకు భజనసమాజముల నేర్పరచి వారిని భక్తుల గావింపవలయును; తాము నేర్చిన దాని నితరులకు నేర్పుటకు వారుసమర్థులగుటకు బోధనాభ్యసనశాలలచ్చటచ్చట నేర్పరుపబడవలయును; మధుపానముచలని ప్రమాదములను నష్టములను పదేపదే వారికి దెలుపుచుండవలెను; దేహారోగ్య విషయములను గురించి సమర్థులగువారిచేత సులభశైలిని చిన్నవ్యాసములను వ్రాయించి కరపత్రముల నచ్చొత్తించి వారికి బంచిపెట్టించవలయును; పరిశుభ్రమును నేర్పుటకు వారిచేత తరుచుగ స్నానమునుచేయించి దానిలాభమును వారికి స్వానుభవమువలన దెలుపవలెను; వారి కులవృత్తియగు చర్మకారవ్యాపారమున పాశ్చాత్యులు యంత్రసహాయ్యముచేత గావించిన యభివృద్ధిని వారికిదెలిపి, వారావ్యాపారమును మరల తమసొత్తుగ చేసుకొనుటకు మనము తోడ్పడవలయును. పాదరక్షల వ్యాపారము నీదేశమునందిప్పు డగ్రజాతుల హిందువులు తురకలు, చీనావారు, క్రైస్తవులు వశపరచుకొని, చమారులను దినబత్తెపువాండ్రనుగ జేసిరి. ఈదేశమునుండి లక్షలకొలది రూప్యముల చర్మము లితరదేశములకు గొనిపోబడి, యవిమరల మనదేశమునకు భిన్నవస్తురూపమున దిగుమతియై యెక్కుడువెల కమ్ముడుపోవుచున్నవి. వానిలాభమునంతయు చమారులకు దక్కునటుల జేయుటకన్న మనమువారికి జేయగలమహోపకార మింకొక్కటియుండబోవునా? దానికి వారికి విద్యాజ్ఞానదానము ముఖ్యముగ ముందుకావలయును. కావునవిద్యాధికులెల్లరును త్రికరణశుద్ధిగ హీనజాత్యుద్ధరణమునకు గంకణముకట్టి తమకాలమును, ధనమును, బుద్ధిని వినియోగించి వారికి మేలొనగూర్చి దేశాభిమానులై కీర్తిప్రతిష్ఠలను బడయుదురు గాత ?

గీ॥ ఇంటికిని వింటికినిఁ * బ్రాణమేది ? చెపుము !
కంట మింటను మనమేది ? * కాంచగలము
పువ్వు నవ్వు దేనినిఁగూడి * పొలపుఁగాంచు
ఒకటె రెండేసి ప్రశ్నల కుత్తరంబు. 13.

గీ॥ నెలనెలఁ గృశించి వర్ధిల్లు * నిపుణుఁడెవడు ?
వలవలని మీలనేడ్పింపఁ * గలుగునేది ?
కలకలని దుఃఖ నవ్వింపఁ * గలదియేది ?
ఉన్నయవి యాదులనె వీని * యుత్తరములు. 14.

గీ॥ దాయలును బిడ్డలును గోరు * దానిజెపుము !
భర్తమరమును మానియునుగోర * రానిదేది ?
ఏనుఁగును వర్ధియుఁ రహింత్రు * దేనివలన ?
ఒకటె రెండేసిప్రశ్నల కుత్తరములు. 15

ఉత్తరములు:—(13) 1. నారి 2. తారలు 3. వలపును. (14) 1. నెల 2. వల 3. కల. (15) 1. పాలు 2. కాంచనము 3. దానమున (దానమనఁగా మదమునునర్థియనఁగా నర్థవంతుఁడును ననికూడ నర్థములున్నవని గ్రహింపవలయును.)

అమృతాంజనము:— ఎక్కడజూచినను అమృతాంజనము ప్రకటనలే. ఏపత్రికచదివినను, ఏగ్రంథమెత్తినను నవియేగానఁబడును. ఎందువలన ననగా అమృతాంజనముయొక్క కీర్తి అంతవిఖ్యాతమైనది. వెల 0-8-0.

తిక్కన సోమయాజి చరిత్రము.

మ-రా-శ్రీ, కె. కృష్ణరావు బి. ఏ. బి. ఎల్. గారిచే వ్రాయఁబడినది.

«బోద్ధారో మత్సరగ్రస్తాః» అనువచనంబురీతి సాధారణంబుగఁ బండితప్రకాండులు పరస్పరకావ్యరత్నంబుల నసూయాక్షి రోగనిష్పీడిత దృక్కుల నరసి నెరసులఁ గొన్నిటి నారోపించుటచేఁ దృప్తి వహించి తద్రత్నంబుల నాత్మశేముషీశాణోపలంబుల నొరసిననా నెరసులు మగుడ గుణంబులుగా నెక్కుడఁ బరిణమించునోయని యట్లుసేయ నొల్లకుందురు. ఈపరస్పర వైముఖ్యంబు కృతి రత్నంబుల యెడన కాక తఱచుగాఁ గృతిరత్ననిర్మాతలయెడంగూడ వ్యాప్తంబగు. «సమకాలమువారలు మెచ్చరేకదా» యన్నట్లీస్వభావము సమకాలికులందుమఱికొంత మెండు. ఇందునకుదాహరణములెన్నియేనిఁ జెప్పంజొప్పడు. తొల్లి భవభూతి బాణుని «హటాదా కృష్టానాం కతిపయపదానాం రచయితా జనః» అనియాక్షేపించినట్లును «నీయాకొఱుకవిత్వపుమాటలు బాపన కవివరుని చెవికిఁ బ్రమదంబిడునే» అనిరామకృష్ణుఁడు రామరాజ భూషణుఁ దిరస్కరించినట్లును, ఆంగ్లేయకవీంద్రులలో నగ్రగణ్యుండైన షేక్స్పియరును బెన్‌జాన్‌సను లోనగువారు వేదురని భావించినట్లును గ్రంథములచేఁ దెలియ వచ్చుచున్నది. కాఁబట్టి కవీంద్రు లొండొరులదోషంబులఁ బ్రకాశింపఁజేసి గుణంబుల నాచ్ఛాదింతురనియు నొకవేళ గుణంబులఁ బ్రకాశింపఁజేసియున్నవానిని సత్యమని నమ్మవచ్చుననియు నీవిచారమునకు ఫలము. ఏల ఈవిషయమింత పెంచి వ్రాసితినన్నఁ దిక్కనచరిత్రమునకు ముఖ్యసాధనములైన యతని సమకాలికుల యభిప్రాయంబులు విశ్వసనీయంబులేయని చూపుటకై వ్రాసితిని. ఇఁకమనము మనప్రస్తుతవిషయమునకు వచ్చెదము.

ఒకమహనీయుని చరిత్రము వ్రాయువారియందును జదువువారియందును నాతనిరూపమిట్టిదని యెఱుఁగఁ గుతూహల పడనివారుండరు. అయినఁ దిక్కనచరిత్రమున కట్టిసాధనము లెవ్వియుగానరావు. తిక్కన కృతినందిన దశకుమారచరిత్రమునందుఁ గూడనీయంశమును గూర్చి విపులంబుగ నేమియుఁ వ్రాయఁబడలేదు. సాధ్యమైనంతదనుక దాని నేసహాయముగాఁగొని కొంతవిచారింప నుద్యమించుచున్నాఁడను. అయినదశకుమారచరిత్రము కృతియిచ్చినకావ్యంబుగాన నందుఁ గృతిపతిని వాడుకరీతిఁ బ్రౌఢోక్తుల నగ్గించియుండునని కొందరాక్షేపింతురుగాఁబోలు. అందులకు సమాధానము చెప్పెద వినుడు. కేతన యందఱివలెఁ గేవలధనాశచే నంకిత మొనర్చినవాఁడు గాఁడు. అట్టియాశ యుండియుండిన పక్షమున మనుమసిద్ధికే యొనర్చి యధిక ధనమార్జించి యుండును. తిక్కనయనన్య విద్యాపాండిత్యాదులయందుఁ దనకున్న యభిమానాతిశయంబుఁ బట్టియు నట్టిమహనీయుండు ప్రశంసించినంగాని తన చెప్పుకవిత్వము సార్థకతనొందదను తలంపునను నతండు కృతియిచ్చెంగాని వేఱుగాదు. «కవిత చెప్పి యుభయకవి మిత్రు మెప్పింప! నరిదిబ్రహ్మకైన నతఁడు మెచ్చ! బరగఁ దశకుమారచరితంబు చెప్పిన! ప్రోడనన్ను వేఱపొగడ నేల!!» అనుపద్యంబీయర్థమసూచించుచున్నయది. అదియునుంగాక తిక్కన యట్టిజ్ఞానసంపన్నునకు లేనిపోనిస్తోత్రపాఠంబు లుపాలంభరూపంబులై జుగుప్సాజనకంబులగుంగాని సంతోషదాయకంబులు గానేరవు. ఇఁకమనయుపక్రమిత విషయమునకుంబోదము. దశకుమార చరిత్రమునందుఁ గేతన «కనకగిరి తటీసంకాశ వక్షస్స్థలీ భాగునకు» అని నుడివియున్నాఁడు. పద్యప్రారంభమే యిట్లుంటచే మనము యతిప్రాసములకై తెచ్చిపెట్టుకొన్నది యనఁగూడదు. «శ్రీరమణీరమణీయమ! హారస్థలి విజితకాంచనోర్వీధరవి! స్తారిత బలుండు» అని యీయంశమునే కేతన మఱియొకచో వ్రాసియున్నాఁడు. ఏతద్వాక్య ద్వయంబు పరస్పర బలీయములై నెగడుచున్నవి. వీనిచేఁ దిక్కనపీనంబును విస్తారంబునగు వక్షంబు గలవాఁడనుట వ్యక్తము. కృతిపతియందలి యీవిశేషంబు సూచించు నిమిత్తంబుననే కేతన తనప్రథమనాందీ పద్యమునందు «శ్రీరమణీగృహాంగణము చెన్నువహింప నలంకరింపఁగాఁ! దోరణమంబ్రదీపమును దోహలియై యొడఁగూర్చినాఁ దగం! జేరియురంబునందుఁ దులసీవనమాలయుఁ గౌస్తుభంబునో! ప్పారఁగ నుల్లసిల్లు హరియన్నమ తిక్కని ధన్యుఁజేయుతన్.» అని హరియురంబు వర్ణించియున్నాఁడు. మఱియొకచో «కల్పకపరాభవకరణధురీణ దీర్ఘబాహుండెలమిన్» అని చెప్పఁబడియుండుటచేఁ దిక్కన యాజానుబాహుండనుట స్ఫురించుచున్నది. వెండియు నొకచోట «జలజ సుభగనేత్రుం» అనిపద్యప్రారంభమున నుండుటచే మనోజ్ఞములైన విశాలనయనంబులు గలవాఁడనుట ద్యోతకమగుచున్నది. తిక్కనప్రతీకంబులఁగూర్చి యింతకన్న మఱేమియుఁ గేతన చెప్పఁడయ్యె. «వియన్మణితేజుఁడు, అతిదినకర తేజుండు, మార్తాండ సమాన తేజుఁడు, నిజప్రభాదూషిత పావకేశుఁడు, పవిత్రమూర్తి» అనునట్టి విశేషంబు లచ్చటచ్చటఁ బ్రయోగింపబడియున్నవి. వీనిచేఁ బ్రకాశించు నరుణరుచి గలవాడని తేలుచున్నది. దీర్ఘబాహుఁడని తొల్లి వాకొనియుండుటచేఁ దాని

క. మరుఁడు దెరువరులనెల్ల, న్వెరవునఁ దీర్పంగఁగోరి ♦ విరివిగఁగఱిదే
వరయడుగున నిడుమల్లియ, విరులనఁగా రిక్క లెసఁగె ♦ వేలుపుద్రోవన్. తిమ్మకవి. నీలాసుందరీ ప.

కనురూపంబుగ నున్నతకాయుండనుట తెల్లము. మఱియుఁ దిక్కన యతని పితృపితామహులవలె సైన్యాధిపతి. ఈవిషయము “తిక్కదండాధీశా” తిక్కచమూపా” అని కేతనవాడియుండు సంబుద్ధులచేఁ దేటపడును. వాహినీపతిత్వమున కున్నత కాయులేయర్హులనుట ప్రసిద్ధము. కాఁబట్టితిక్కన కేవల కుబ్జుండు గాక మనుజసామాన్యమైన శరీరపరిమాణంబు గలిగియుండెననుట స్పష్టమగుచున్నది. ఇపుడుమనకుఁ దిక్కన విశాలవక్షుఁడనియు, దీర్ఘబాహుఁడనియు, విపులనేత్రుడనియు, నతితేజస్వియనియు నేర్పడెను. అతఁడతి సుందరమూర్తియని కేతన ప్రత్యాశ్వాసాద్యంత పద్యమునందును నుడివి యున్నాఁడు. “తనదుర్వారతరప్రతాపమునఁ జిత్రస్నేహముల్ గట్టినే। యునితండె ట్టివిదగ్ధుఁడో తలఁపుఁడో హాయంచు లోకంబుగో। వనపుచ్చంగర మొప్ప దర్పకుఁడు రాజత్సుందరాకారుశో। ధనసంపన్నుఁ గృతీశ్వరుం బ్రచురసౌభాగ్యాన్వితుంజేయుతన్” అనికవులలో నంతగా వాడుకలేని మన్మథుని వర్ణించునొక నాశీరర్థక పద్యమునే వ్రాసియున్నాఁడు.

ఇఁకఁ దిక్కన గుణాదులంగూర్చి విచారింతము. ఇతఁడు మనుమసిద్ధియొద్ద నిజకుల క్రమాగతంబైన మంత్రిపదం బలంకరించియుండెను. అంతియ కాదు. మనుమసిద్ధి వైరిరాజులచే రాజ్యపదచ్యుతుండగుడుఁ దిక్కన గణపతిదేవుని సాహాయ్యముచే మగుడ నాతని బూర్వస్థాన ప్రతిష్ఠితుంగూడఁ గావించెను. ఈయంశము తిక్కనయందలి స్వామిభక్తిత్వమును గార్యనిర్వాహకత్వమును విశదపఱచుచున్నది. దీనినెల్లజూడఁ దిక్కన “అందలంబు గొడుగు లడపంబు మేల్కట్టు। చామరములు జమిలి శంఖములును। గంబకట్లు భూమికానికగాఁగఁబెం। పెసఁగు రాచపదవులెల్లఁబడసె” అని కేతనచెప్పిన దొకవింతగాదు. అట్టి బిరుదములు వడయ నర్హుఁడేయని సర్వవిధంబులఁ జెప్పవచ్చును. “ఇట్లు పడసి సమస్తసంపత్సమేతుండై రాజ్యసుఖంబు లనుభవింపుచు” అని సైతమువాక్రుచ్చియున్నాఁడు. తిక్కన మంత్రిపదం బలంకరింప నర్హుఁడాయని మనము సంశయింపఁబనిలేదు. “సామాద్యుపాయవిదునకున్” “నీతిచాణక్యునకున్” “నీతినిపుణమతి జితపురుహూతా మాత్యునకున్” „అమర సచివమాయోపహాసునకున్” అని కేతన వచించియుండు నిత్యాది వాక్యంబులచేఁ దిక్కన నీతిశాస్త్ర పారంగతుడని తెలియవచ్చుచున్నది. ఇంతేల తిక్కన గణపతిదేవునిచే శత్రువులరూపుమాపి మనుమసిద్ధికిఁ గ్రమ్మఱ రాజ్యమిప్పించుట యతని సామాద్యుపాయ విజ్ఞతను దేటపఱచుచున్నది. మఱియు నతండు రాజ సభాంతరంబులఁ బూజితుండై లౌకిక వ్యాపారవేత్తయై కేతన వాక్రుచ్చియుండురీతి నద్భుత స్థైర్య గాంభీర్య గుణంబులతో విలసిల్లుచుండెను. ఇట్టి పురుషునికి రాష్ట్రనిర్వాహకత్వమొక పెద్దదికాదు. ఈగుణ గణంబులెల్ల మలయానిలంబు పరిమళంబుచేతంబోలె వినయత్యాగాది గుణంబులచే మఱికొంత శోభిల్లుచుండె. “సుకవీంద్ర బృందరక్షకుఁడెవ్వఁడనిన వీఁడవు నాలుకకుఁ దొడవైనవాఁడు” అని కేతన వ్రాసియున్నాఁడు. ఒక కవీంద్రులుమాత్రముగాదు. బ్రాహ్మణులునైత మితని నాశ్రయించియుండిరి. వారికి నగ్రహారాదులనిచ్చి పోషించుచుండెనని “అర్థిమైఁ బెక్కుళ్ల నగ్రహారంబులుగా నిచ్చెననుట పాగడ్తఫలము” “ధానధారాపల్లవితధాత్రీజుఁడు” అను మొదలైన వాక్యంబులచేఁ దెల్లమగుచున్నది. అట్లిచ్చుటకుఁ జాలినంత సంపదను గలిగియుండెను. తాను నపారవైభవముతో మనుచుండెను. ఇతని వినయ భావమునకితని గద్యమే ప్రబల నిదర్శనము. “ఉభయకవిమిత్ర బుధారాధనవిరాజి„ అని వ్రాసికొనియున్నాఁడు. నిర్వచనోత్తరరామాయణమునందు “నూత్నసత్కవీశ్వరుల సుభక్తిఁ గొల్చివారికృపన్ గవితావిలాసవిస్తరమహనీయుఁడైనవను” అనువాక్యము తిక్కనయొక్క వినయమును గడుంగడు వెల్లడిసేయుచున్నది. సంకుసాల నృసింహకవి, నెల్లూరు వీరరాఘువకవి మున్నగు వారీ మహాకవి వినయవాక్యంబులఁ జూచియుఁ దమ కావ్యంబుల స్వోత్కర్షతను జూపుకొనియుండుట మిక్కిలిచిత్రము. తిక్కన తాను మహాకవియైనను నన్యులకవిత్వమును గౌరవదృష్టితోఁ జూచుచువచ్చెను. నన్నయభట్టును “ఆంధ్రకవిత్వ విశారదుండు” “విద్యాదయితుండు” అను విశేషంబులచేఁ గొండాడెను. కేతన కవిత్వమును బ్రశంసించెను. అనంతామాత్యుని భోజరాజీయమునందలి “క్షితిఁగ్రతుకర్తనావినుతి చేకొని పంచమవేదమైనభా। రతము దెనుంగుబాస నభిరామముగా రచియించినట్టియు। న్నత చరితుండు తిక్కకవినాయకుఁడాదటమెచ్చి భవ్యభా। రతియనఁ బేరుగన్న కవిరత్నము బయ్యన మంత్రియల్పుఁడే” అనుపద్యముచే బయ్యనమంత్రి కవిత్వమును మెచ్చెననుట యేర్పడుచున్నది.

శ్లో॥ అపిముదముపయాన్తో వాగ్విలాసైస్స్వకీయైః ।
పరభణితిషుతోషం యాన్తికిం చైవసన్తః ।
నిజఘన మకరన్దస్యన్దపూర్ణాలవాలః ।
కలశసలిలసేకం నేహతేకింరసాలః ॥

అను శ్లోకార్థముచొప్పున సజ్జనులు తమ వాగ్విలాసముచేత సంతోషము ననుభవించుచుండియు నితరుల వాక్కులందు సంతోషమును బొందుదురు. తనదట్టపు మకరందధారలచేతఁ దన పాదునిండియున్నను దీయునిమావి కుండనీళ్లుపోఁత నపేక్షించుఁగాదె.

ఇఁకఁ దిక్కన యాచారవ్యవహారముంగూర్చి కొంతవిచారింతము. అముద్రితగ్రంథ చింతామణి యందొక లేఖకుండు తిక్కన నిర్గుణబ్రహ్మోపాసకుండని యభిప్రాయ మొసఁగియుండెను. అయ్యదియెంతయుఁ బొరఁబాటు. “మహేశ్వరాంఘ్రికమల ధ్యానైకశీలుండ” అని తిక్కన రామాయణమునందుఁ జెప్పుకొని యున్నాఁడు

అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి.
ఈపోటిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము. అమృతాంజనమునే కోరుడు.

వెండియు నతఁడు సోమయాజియనుట సర్వులకు విదితము. స్వప్నమునందు సాక్షాత్కరించిన హరిహరేశ్వరుని "కిమస్థిమాలాం కిముకౌస్తుభం వా పరిష్క్రియాయాం బహుమన్యసే త్వమ్। కిం కాలకూటః కిము వా యశోదా స్తన్యం తవ స్వాదు వద ప్రభో మే" అని వర్ణించియున్నాఁడు. కేతనయు "పూజాతర్పిత శశాంకశేఖరునికిలన్" "చిత్తనిత్యస్థితశివుఁడు" అని తిక్కనంగూర్చి నుడివియున్నాఁడు. ఇవియెల్లఁ దిక్కన సగుణ బ్రహ్మోపాసకుండనుట స్థాపించుచున్నవి. నిర్వచనోత్తరరామాయణమునందు "మహేశ్వరాంఘ్రి కమల ధ్యానైకశీలుండ" అని వాకొనియుండుటచే నతఁడు శివునియందుఁ గొంత పక్షపాతముగలిగియుండెనని చెప్పినఁ జెప్పవచ్చుఁగాని భారతము రచియించునప్పటి కట్టిదేదియుఁ లేదనుట తేటతెల్లము. తిక్కన యద్వైత మతావలంబి. ఇయ్యది భారతమునందలి యాశ్వాసాద్యంత పద్యములందును నితర పద్యములందును విదితంబగును. "ఏకాంతిక జనములు సు। శ్లోకుండగు హరి మనంబులో నుండునురా। లోకింప వారికతనికి। నేకత్వము గలను తెల్లమిది వేదములన్ ॥" అని జీవాత్మలకైక్యంబంగీకరించి యున్నాఁడు. తిక్కన యిట్లు పరమతత్త్వార్థవేత్తయయ్యుఁ గేవల కర్మఠచిత్తుఁడు. అధ్వరమొనర్చి సోమయాజియన నెగడె. అతని గృహమున స్వాహాస్వధాది శబ్దములెడతెగక ఘోషించుచుండినట్లు కేతన నుడివియున్నాఁడు.

ఇంకఁ దిక్కనకవిత్వ రచనాపాండిత్య విచారమున కించుక దొరకొందము. అతఁడు తనబాల్యము దాట్టి వేదాధ్యయనశాస్త్ర పఠనంబులు మొదలైనవి వల్పుచువచ్చెను. "జాతకర్మ ప్రముఖసంస్కారానంతరమున వేదాది సమస్త విద్యావిభాసియగుచు నసుమీన ప్రవర్ధనంబుఁ జెందె" అని కేతన వ్రాసియున్నాఁడు. వెండియు "విప్రకుల ప్రధానుఁడు పవిత్ర చరిత్రుఁడు దాత్తవేద వి। ద్యాప్రతిపాలకుండు విబుధప్రకరాభిమతార్థసంవిధా। నప్రవణుండు సద్గుణసనాథుఁడుఁ డజుండ నిశంబు నాత్మసా। మ్యప్రతిపత్తిఁ దిక్కనిఁ జిరాయురధిష్ఠిత కాయుఁ జేయుతన్ ॥" అని మనీషయందు బ్రహ్మకు సముండనియు, "మేదుర తేజోరాజిత। రోదోవివరుండు కొట్టరువు తిక్కనికిన్। వేదత్రితయాత్మకున కు। నాదిత్యుండొసఁగుఁగాత నభ్యుదయంబుల్" అని త్రయీవేద పారీణుండనియుఁ గేతన వచించియుండుటంజేసి తిక్కన యనన్య సామాన్యకలా కౌసలుండని స్ఫురించుచున్నది. ఎఱ్ఱాప్రెగడ "కవిబ్రహ్మ" యనియు, మారన "నవీన పరాశర సూనుఁడు" అనియుఁ దిక్కనను గీర్తించియున్నారు. ఇట్లెల్ల వినుతించినవారు సామాన్యులుగారు. వారును మహాకవులే. నిర్వచనోత్తర రామాయణమునందుఁ దిక్కన "అమలోదాత్తమనీష నేనుభయకావ్య ప్రౌఢిఁ బాటించు శిల్పమునం బారగుఁ డంగళావిదుడ" అని వ్రాసియున్నాఁడు. ఈయుభయకావ్య రచనాపటిమచేత నే తిక్కనకు నుభయకవి మిత్రనామము సిద్ధించినట్లు కేతనయొక్క యీ క్రింది పద్యముచేఁ దెలియవచ్చుచున్నది. "అభినుతుఁడు మనుసుభూవిభు। నసభఁ దెనుఁగున సంస్కృతమున జతురుండైతా। నుభయకవిమిత్ర నామము। త్రిభువనములు నెగడ మంత్రి తిక్కఁడు దాల్చెన్॥ ఉభయభాషాపారీణత లేకున్న భారతమును దెనిఁగించుట దుస్సాధ్యము తిక్కన వేదాధ్యయన సంపన్నుండనుట భారతమందలి యాశ్వాసాద్యంత పద్యములందిమిడ్చియుండు నుపనిషదర్థములం జూడ గోచరించును. వెండియు నితండు తర్క వేదాంతాది శాస్త్రములంగూడఁ బ్రావీణుండు. కనుకనే సోమదేవ రాజీయమునందు.

"అనుమకొండ నివాసులైనట్టి బౌద్ధ। జనులరావించి వారిఁదిక్కనమనీషి। తోడవాదింపఁ జేసినదోడరివారిఁ। జులకగా సోమయాజులు గెలుచుటయును, అని చెప్పఁబడియుండు లీల నతండు బౌద్ధులఁ గెలువఁజాలియుండెను. తిక్కన యిట్లు మంత్రిత్వమును దండనాయకత్వమును వహించియుండియు, యజ్వయై నిరంతర కర్మాచరణంబున దగిలియుండియు, భారతాది మహాకావ్య రచనాసంభ్రమో దీర్ణచిత్తుండయ్యు ఛాత్రజనంబులకు శ్రుతిశాస్త్రాదులం గూడఁ గఱపుచుండెను. ఈయంశ మాకాలమునందు వ్రాయబడిన సిద్ధేశ్వరచరిత్రముచే దేటపడును. "దిక్కుదిక్కులనుండి తెరలివిద్యార్థు। లక్కడక్కడను గావ్యములు శ్లోకార్థ। మొక్కొక్కవిధమున నొగివినిపింపఁ। జక్కనవినుచుఁ దానొక్కయందలము। నెక్కి తిక్కనసోముఁ డక్కడేతెంచె॥ అని వ్రాయంబడియున్నది. తిక్కనరచించిన గ్రంథములలో మొదటఁ బ్రసిద్ధికెక్కినది నిర్వచనోత్తరరామాయణము. పూర్వకాండమును దొల్లి భాస్కరుఁడు రచించియుండినందునఁ దిక్కన యుత్తరకాండ నాంధ్రీకరించెను. కావ్యమునందు గద్యలుంచని యొకనియమముం బాటించెఁగాని అదియంతకఠిన నియమముగాదు. ఈకావ్యము మనుమసిద్ధి కంకితము సేయఁబడియున్నది. నరాంకితము చేసెనని తిక్కనను గొందఱాక్షేపింతురు. అయిననతడర్థాపేక్షచే నంకితమొనర్చినవాఁడుగాఁడు. అట్టియిచ్చవుండినచో మనుమసిద్ధి రాజ్యప్రాప్తికిఁ దానహేతుభూతుండగుట యట్లంకితమొనర్చి మనోరథసిద్ధిఁబడయునంత యవసరముచూపట్టును. "ఏనిన్నుమామ యనియెడు। దీనికి దగనిమ్ము భారతీ కన్యక" అనికారణమును దిక్కనయే వక్కాణించియున్నాఁడు. "కృతిలేని నరేశ్వరవర్తనంబుర। త్నాకర వేష్టితావని వినంబడదాతఁడు మేరువెత్తినన్॥ అనుచొప్పునఁ గృతిఁబొందనిచోఁ దనప్రియసఖుండైన మనుమసిద్ధిపేరు చిరంతనమై నిలువదనుతలంపునఁ గృతియిచ్చెంగాని వేఱుగాదు. వెండియు నరాంకితముసేయుటతుందు దోషము నాకేమిస్ఫురింపదు. దేవాంకితము చేసితిమని యభిమానపడు నితరులు తమకావ్యములం దేమాత్రము భక్తిరసము నింపియున్నారో సర్వులకు విదితము. ఈకావ్యమునందు దామనిర్యా

క. మేలుం గీడును వచ్చుం। గాలముతో రెంటిచేతఁ గలఁగరు ధీరుల్
తేలుచు మునుఁగుచు నితరులు। జాలింబడుదురు వివేకసంగతి లేమిన్. నాచనసోమనాథుని ఉత్తర హరివం.

ణకథను జెప్పుటకు భీతిల్లి వదలిపెట్టెనని కొందఱు వాకొందురు. ఈయభిప్రాయము విశ్వాసార్హముగాదు. భారతమునందు స్త్రీపర్వ కథయుఁ గృష్ణనిర్యాణమును జెప్పుటకు భీతిల్లనివాఁడు దానికిమాత్ర ముభీతిల్లెనా? ఉత్తరరామాయణమును వ్రాయుటయందుఁ దిక్కన తాత్పర్యము సంస్కృతమునకు సరియైన తెనుఁగుసేయుటకాదు. ఒక సరసమైన కావ్యమును మనుమసిద్ధికిఁగృతియీవలయుననుట యతనితల పు.తన్నిమిత్తము కథను సంస్కృతమునుండి కొన్ని మార్పులతోఁగ్ర హించి తనకావ్యంబున కనుచితంబులనితోఁచిన కొన్నియంశములను వర్జించెను. అట్టివానిలో రామనిర్యాణ మొకటి ఉచితంబనితోఁచిన సీతారాముల వనవిహారము చంద్రోదయ వర్ణనము లోనగువానిని మూలమునకన్నఁ బెంచివ్రాసెను. కథయందలిమార్పులు మూలమున కన్న సరసతరముగాఁ జూపట్టెడి. ఒకయుదాహరణంబుఁ జూపెద. సంస్కృతమున రావణుండు నర్మదా నదీతీరంబున శివారాధనంబు సల్పుచుండఁ గార్తవీర్యార్జునుం డాత్మకాంతా పరివృతుండై జలకే ళిసల్పుచుఁ దనకరసహస్రంబులఁ బ్రవాహోదకంబుల నాఁగుటయు నయ్యవి పొంగి పూజాద్రవ్యంబులఁ జెఱుచుటయుఁ బదఁపడిచారులచేఁ గార్తవీర్యుండందునకుఁ గారణంబని యెఱింగి కోపగించియాతనితో దలపడినట్లు వ్రాయఁబడియున్నది. ఇయ్యెడ బాపరాజు "అమ్మహో పూజ గొనసాగినట్టులయిన, సంగరంబున గెల్చునేశత్రునైన। విఘ్నమం దిననోడు నవ్విధము మత్త। చిత్తుఁడౌట గణింపక చేయఁదొడఁగె॥" అనిచెప్పియున్నాఁడు. ఇందుసమరకారణంబును, రావణుఁడు ప్రమ త్తుఁడై పూజసల్పుటయు, నాపూజ సమగ్రముగాకున్న నోటుపడు ననుటయు దశానను శూరధర్మంబున కనురూపంబులుగావు. వెండి యుఁబ్రథమమున రావణాసురు నపజయంబును వెలిపుచ్చుటంజేసి గెల్పోటములఁ దెలియఁగోరు చదువరులయుత్కంఠ సెడి కథసార స్యవిహీనమైనది. తిక్కనయట్లుసెప్పక రావణుండు కార్తవీర్యుని పెంపుసైఁపనివాఁడయి మహిష్మతీ పురంబున కరిగి మట్టడించి పోరి కినర్జను రమ్మనుటయు, మంత్రిప్రభృతులతఁడు వీటలేమిఁదెలుపనతం డుమదీయ భుజాటోపంబునకు వెఱచిడాఁగియుండు. మీఁ జేనిడబ్బా టునఁ గవిసి యోర్చిపోదునని చాటిచెప్పి వింధ్యమున కరుగుటయుఁ నచ్చటఁ బూర్వోక్తవిధంబున నొండొరులకు యుద్ధంబు వాటిల్లిన ట్లును మిక్కిలి సరసంబుగఁ జెప్పియున్నాఁడు. ఇట్టి వెన్నియేనిఁ జూపవచ్చును. పాపరాజు పద్యములకన్నఁ దిక్కనపద్యములు రసపు ష్టిగలిగినవి. స్థాలీపులాక న్యాయ్యంబుగ నొకయుదాహరణం బొసఁ గెద. ప్రహస్తుఁడు రావణునకు లంకనుండి కుబేరుం దఱిమి వానినపహ రింమకొమ్మని బోధించుచోటఁ బాపరాజిట్లొక పద్యము వ్రాసియు న్నాఁడు.

శా॥ పౌలస్త్యాన్వయచంద్రశూరులకు సౌభ్రాత్రంబు బాంధవ్యముక్
వాలాయంబనవచ్చునే బలమునెవ్వాఁడందు వాఁడేకదా।
త్రైలోకంబున మేపి యానడతయే ధర్మంబు యక్షేశుపై।
నేలాయీ మొగమోట మాతని పురంబేలంక శంకింపగన్॥

ఈయర్థమునే తిక్కన యెంతసరసంబుగ రచించియున్నవాఁ డోకనుఁడు.

చం॥ తనయుఁడు తండ్రియగ్రజుఁడు తమ్ము
డనం జనునయ్య రాజ్యముల్।
గొనునెడ శౌర్యలంపటులకున్
మఱి చుట్టఱికంబుగల్గునే।
యనువగునంతకున్ రిపును
దగ్రతసైఁచిన నింకనూరకుం।
డనగునె వేగపోరికిఁ గడంగుము
నీభుజదర్ప మేర్పడన్॥

ఇఁకనాంధ్రకవితా లతకాలవాలంబును, సమస్తగుణరత్నంబు లకాకరంబును, బ్రయోగశరణంబునగు భారతముఁగూర్చి యొకకొన్ని విషయంబుల వివరించెద. ఈసందర్భమున నొకయంశము నొక్కివి చారింపవలసియున్నది. నన్నయభట్టు అరణ్యపర్వములోఁ గొంతదనుక దెనిగించి కీర్తిశేషుఁడగుడు. శోకభూయిష్ఠమయినయాపర్వమాంధ్రీక రింప దొడంగుటచే బుద్ధివైకల్యముసెంది మృతుఁడయ్యెనియుఁది క్కనతనకు నట్లగునని యాభాగమునువదలి విరాటపర్వమునుండిప్రా రంభించెననియు నొక్కప్రతీతిగలదు. బ్ర॥ శ్రీ॥ వీరేశలింగముపం తులుగారును దమకవి జీవితములందు "అరణ్యపర్వము నాంధ్రీకరిం చుటచేతనే నన్నయభట్టు మతిభ్రమణము కలిగి మృతినొందెనని తలఁ చుకొని తానుదానిని దెలిఁగించినచోఁ దనగతియు నట్లేయగునన్న భీతిచేత నితఁడు దానినిదెనిఁగింపఁడయ్యెను." అనివ్రాసియున్నారు. దీనిసత్యా సత్యములను బరిశీలింతము. మతిభ్రమణము నన్నయభట్టు నకుఁ బ్రాప్తించెనను విషయమున కాధారములైన యథర్వణాచార్యు లకును, భీమకవికిని సంబంధించిన కథలంగూర్చి పంతులుగారు "భీరు కవియు నథర్వణాచార్యుఁడును గూడ నన్నయ భట్టారకునికిఁ దరువాతకాలము వారనియేర్పడుటచేత నీర్ష్యాగ్రస్తుఁడని జనులన్యా యముగా నారోపించిన నిందనుండి విముక్తుడయి నన్నయభట్టారకు డనింద్యచరిత్రుఁ డగుచున్నాఁడు." అనివ్రాసిమగుడ మతిభ్రమణంబు నన్నయభట్టునకు సంప్రాప్తమయ్యెనని యేయాధారముచే వ్రాసిరో తెలియరాకున్నది. కావునదిక్కన యరణ్యపర్వ శేష మాంధ్రీకరింప భీతిల్లుటకు హేతువేగానరాదు. మఱియున్న నన్నయభట్టుఅరణ్యప ర్వమును సమగ్రముగాఁ దెనిఁగించెననుటయే సమ్మతము. లేనిచోఁ

అమృతాంజనము:— తేలుబాధను తక్షణమే మాన్పును. పడిశముల పారదోలును. బెణుకులబేధించును. ఎట్టినొప్పి నయినను మాన్పును. వెల 0-8-0. వేలకొలది సన్మానపత్రములు! వేలకొలదిబుడ్లు ప్రతివారము విక్రయము.

శ్రీమతి [illegible]

శ్రీమతి [illegible]గారు.

శ్రీమతి పండిత రమాబాయి సరస్వతిగారు.



శ్రీమతి డాక్టరు ద్వారకాబాయి కమలాకరుగారు, అమెరిక

152(b)

కాముక సమావేశము.

శ్రీమతి అన్నపూర్ణాదేవిగారు.

శ్రీమతి కాళహస్తి అలివేలుమంగమ్మగారు.

శ్రీమతి బొమ్మవరపు వెంకటరత్నమ్మగారు.

152(C)

అమృతాంజనము.

అమృతాంజనము స్వదేశమున సంపూర్తిగ సిద్ధము చేయబడినది.

భారతమాతకు సేవింపుటకు సాధనము స్వదేశవస్తు స్వీకారము.

తలనొప్పులకు, అన్నినొప్పులకు, దివ్యౌషధము.

వేలకువేలు సీసాలు విక్రయము. వెల ం-౮-ం మాత్రమే!

152(a)



శ్రీయుత గాంధిగారు.

[illegible]

గౌరవనీయులగు జీవంజిగారు.

[illegible]

13/7

దిక్కన యాంధ్రీకరించియే యుండును. ఈవాదంబున కాధారం బుల నారయుదము. తిక్కనవిరాటపర్వ ప్రారంభమునందు «అం దాదిదొడంగి మూఁడుకృతు లాంధ్రకవిత్వ విశారదుండు విద్యాదయి తుండొనర్చె మహితాత్ముఁడునన్న యభట్టుదక్షతన్» అనినన్న యభట్టు మూఁడుపర్వంబులు తెనిఁగించినట్లు తెల్లముగాఁజెప్పియున్నాఁడు. వెండి యుఁదిక్కనశిష్యుఁడైనమారన «భారత సంహితమ్మను త్రిపర్వములెవ్వ డొనర్చినట్టివిద్యారమణీయునాంధ్రకవితాగురు నన్నయభట్టుగొల్చెదన్ అనివిశదంబుగ వక్కాణించియున్నాఁడు. సగమునకెక్కుడు భాగ మును నన్నయభట్టు తెనిఁగింపక వదలియుండిన పక్షమున నరణ్యప ర్వమునుగూడఁ దెనిఁగించెనని వీరేలచెప్పరు. ఒకవేళదిక్కన యరణ్యపర్వమును మొదలుపెట్టిన విఘ్నోపహతుం డగుదునని వెఱచియుండినపక్షమున భారతము సమగ్రమైనపిదపనైనఁ బూరించి యుండునుగదా? వెండియుదిక్కన సమకాలికుండైన యథర్వణా చార్యుఁడున్నైతము విరాటపర్వముమొదలుకొనియే తెనిగింపఁబూనెను. ఇవియెల్లనన్నయభట్టు ఆరణ్యపర్వమును సంపూర్ణముగ నాంధ్రీక రించెననుటయే చూపుచున్నది. ఇదియేవాస్తవము. అపక్షమునసా భాగమేమయ్యెనని ప్రశ్నింతురు గాఁబోలు. తిక్కన యనంతరము నశించియుండును. భాస్కరరచితమైనరామాయణంబులోఁ గొంతభా గంబును అథర్వణాచార్యరచితమైన భారతమంతయును నశించియుం డుట ప్రసిద్ధము. తిక్కన యెఱ్ఱాప్రగడలకాలమునకు దాదాపు120 సంవత్సరములు గడచెనుగాన నక్కాలమున నశించియుండుట యొక్క వింతగాదు. భారతమువంటిమహాగ్రంథము ఆరణ్యపర్వమునందు గొం తభాగములేక కొఱతపడియుండుటను బదేను పర్వములు తెనిఁగించిన తిక్కనచూచి సైఁచికొని యుండెననుట స్వభావవిరుద్ధము. కాబట్టి తిక్కన ఫుక్కిటికతలను విశ్వసించి వెఱచుస్వభావము కలవాఁడుకా డనుట సిద్ధము.

నిర్వచనోత్తర రామాయణమం దితడుకవిత్వ ముండవలయు పద్ధతింగూర్చి చక్కగాఁ జెప్పియున్నాఁడు. «లలితపద హృద్యప ద్యం। బులన పద్యార్థంబు ఘటితపూర్వాపరమై। యలతి యలంతితు నియులుగ। హలసంధించినవిధఁబున మరగవలయుఁన్» అనివచించి యుండుచొప్పన నాతిదీర్ఘంబులైన సమాసంబులతోడను మృదుప దములతోడను గూర్చియున్నాడు. ఒకయుదాహరణంబుఁ జూపెద. «లలితక్రీడమెయిన్ సముత్కటమదోల్లాసంబునం బెక్కుభంగులఁ జేతోరమ చూతపోతలతి కాగుల్మప్రదేశంబులన్ గలయంగ్రుమ్మరి పొడ్కుమంబెమట నంగంబుల్ నవాంకూరసంకలనాశోభిత వల్ల రీనిభములై క్రాలంగరాజిల్లుచున్॥» కావునసే గణపురపు వేంకటకవి «ప్రాబంధికపరమేశ్వరు నర్థమహిమంబుభయకవిమిత్రుని పదలలితత» అనిమెచ్చుటించియున్నాఁడు. సమయసము చితశబ్దములుదక్క వ్యర్థ పదప్రయోగము సేయక యతిప్రాసములు కష్టముతోఁ గూర్చినట్లు తోపింపక పద్యమురచించు నైపుణ్యంబీతని కుండినట్లు మఱేరికిఁ జూపట్టదు, యక్కిమదుర్యోధనుని వీడ్కొనివచ్చు ఘట్టంబున నొకచిన్న యుదాహరణంబుఁ జూపెద. «అతఁడివి యేటిమాటలు। నీతోడగు టొల్లఁ బొమ్మనిన యక్కిమవృథా। యాతాయాత విషణ్ణుండై తనపుర మునకు మగుడనరిగెం బెలుచన్» ఇట్లప్రయత్నముతోఁ బ్రాసం బులు గుదిరినట్లు గనంబడినను దనకుఁ దోఁచినట్లెల్లఁ బద్యమును మొదలుపెట్టినవాఁడుగాఁడు. ఒకయుదాహరణంబిచ్చెద. «సాష్టాం గమెఱఁగినమరా।వష్టంభంబొప్పది వ్యవాహనలీలో। త్కృష్టగతినుల్లం గలియై। ధృష్టద్యుమ్నుండు వొలిచెఁదే జోమహిమన్» ఇచ్చటధృష్ట ద్యుమ్నశబ్దము ముందుబ్రయోగింపనెంచి పద్యమును సాష్టాంగశబ్ద ముతోఁ బ్రారంభించెను. శ్రీనాథుఁడు సీసపద్యరచనకుఁ బోలెఁదిక్క నకందపద్యరచన కెత్తినవాడు. కేవలము కందపద్యములనే కూర్చు చున్న కాచోడప్పయనునతఁడు తిక్కననుగూర్చి «ముందరిగి..వ దిన ములలోఁ గందమునకుసోమయాజి ఘనుఁడందురు» అనిచెప్పియు న్నాఁడు. ఈయర్థము నిరూపింపఁ బూర్వోక్త పద్యంబులెచాలు. తిక్కన విరాటపర్వమును మాత్రము పెంచి మూలమునకంటె నెక్కు వరసమునించి రచించెంగాని తక్కినపర్వములన్నియు సంగ్రహపర చెను. అతడు మొట్టమొదట «పదియేనింట దెనుంగు బాసజనసం। ప్రార్థ్యంబులై పెంపునం దుదిముట్టంరచియింప టొప్పు బుధసంతో షంబు నిండారగన్» అనినిశ్చయించిన చొప్పుననంతయుఁ గొన ముట్టునోలేదో యనుశంకఁ గొన్నికథలను సంకుచితంబుల జేయుచు దెనిఁగించెనని తోచుచున్నది. కొన్నిభాగములఁ గథాసందర్భమున కనుకూలముగురీతి సంగ్రహపఱచెను. యుద్ధరంగమధ్యమున భగవ ద్గీత పదునెనిమిది యధ్యాయంబులఁ గృష్ణుఁడర్జునున కుపదేశించుట కథామాత్రంబును భిన్నమొనర్చునని పదియేనుపద్యంబులతో ముగిం చెను. బ్ర॥ శ్రీ॥ వీరేశలింగము పంతులుగారు తెనిగించనే లేదంరి గాని యదిపొరబాటు. సనత్సుజాతీయము, భీష్మపర్వమున శ్వేతునియు ద్ధము మొదలైన వానిని దెనిగించకయే వదలెను. సంస్కృత భార తమున శ్వేతుఁడుభీష్మునితోఁబ్రథమదినమెల్లఁ బోరాడి సూర్యాస్త మయమున యనంతరము హతుఁడైనట్లున్నది. «వాగ్రుత్తు తిక్క య జ్వప్రకారము రసాభ్యుచిత బంధముగనొక్కొక్క మాటు» అనిశ్రీ నాథుఁడు నుడివియుండు లీలఁదిక్కపకవనంబెంతయు రసవంతమై నమలనములఁ దీయమగు పుండ్రేక్షువుంబోలెఁ జదువ జదువ నమందా

క. మిన్నుఁగొలఁకునఁ బూనినచ, క్కని చెందొవయనఁగఁడనరెఁ ♦ గలువలదొరలోఁ

గన నయ్యెఁగప్పు మదిక, త్తిన నేడుక నుండుగడుఁ ♦ దేటియునంగన్.

నంద సంధాయకంబై యింపారు విరాటపర్వంబొండు చదువనీయాంశంబు మనంబునకుఁ బట్టువడును. నేనొక పద్యముమాత్ర ముదాహరించెద.

«సీ॥ లలితంబులగు మట్టియలచప్పుడింపార సంచకై వడి నడనల్లవచ్చి। యొడమేని నెత్తావిసుడియంగఁబయ్యెద వగముదూలించి పైమగుడదిగిచి। సోలెడు సెలదీఁగ లీలఁ గ్రాలుచు వింతచెలువంబు దలకొనఁజేరినిలిచి। తెలిగన్నుఁగవపు సెచ్చెలియైన లేఁతనవ్వొలయంగ వరవంపుఖలుపవలికి। మెఱయురాగంపుఁ జెయ్వులు మేకొనంగ । సెడఁదసాగియించుమాట లసెలమిమిగుల। నిన్నునసుర కీర్తిగొలుచుఁ వన్నెఁ(తలుండ । నీరసాకారసైరంధ్రిఁగోరఁ దగునె॥

కవికాలనిర్ణయాదులు బ్ర॥ శ్రీ॥ వీరేశలింగము పంతులు గారిచే వ్రాయఁబడియుండుట ప్రసిద్ధము గావున నింతటితో విరమించెద.

తిక్కన «కృష్ణశతక» మొక్కటి రచించినట్లును, నయ్యదియిపుడు నామావశిష్టమైనట్లును, «మ॥ అరయన్ శంతను పుత్రుపై నరునిపై నక్రూరుపైఁ గుబ్జపై...» అనుపద్య మందులోనిదనియుఁనొక్క ప్రతీతిగలదుగదా «కృష్ణా దేవకీనందనా» అనుసంబుద్ధులతో ముగియు «దేవకీనందనశతకము» అను పేరుగల యొకపురాతనముద్రిత గ్రంథము నునేను బెంగుళూరునందుఁ జూచియున్నాఁడను. పైనుదహరించినపద్యంబు నందున్నది. అదియనర్గళకవితా ధోరణిగలది యయ్యులక్షణ విరుద్ధ ప్రయోగంబులతోఁడ నిండియుండుటఁబట్టి తిక్కనకృతముకాదనుశంకను బొడమించుచున్నది. ఒకపక్షమున నతడుబాల్యమున వ్రాసియున్నను వ్రాసియుండవచ్చును.

పతితజాతిస్థితి.

«మహామ్మదీయజాత్యభ్యుదయావసానము» అను గ్రంథమునుండి

మ.రా.శ్రీ, మాడపాటి హనుమంతరావుగారివలన ననూదితము.

చ॥ మనుజుఁడొకండు «బోఖ్రి» తమమాన్యుని వద్దకునేగిపల్కె; «నో
వినుతగుణానిదాన ! నిను వేఁడెదనర్థ మొకండు ; సర్వరో
గనిచయమందసాధ్యమనగాదగు నెయ్యదితావకీయసా
ధనమునమందులేనిడిగదల్పుఁ బడెన్ ; వివరించిచెప్పుమా ! »

ఉ॥ నానతఁడిట్లువల్కె ; « భువినామతమందునసిట్టి రోగమెం
దేనియునుండజాల ; దటులేలన దేవుఁడుసర్వవ్యాధులన్
బోనడపంగముఖ్యమనబోలు ఘనౌషధసంతతిన్ జన
ప్రాణమురక్షసేయుటకవశ్యముసృష్టిఁయొనర్చియుండఁడే ! »

ఉ॥ « కానిజగంబునన్గలదొకానొకరోగము ; వైద్యుడెప్పుడున్
దీనిమహాత్మ్యమిట్టిదని తెల్పి, ప్రతిక్రియసేయుచున్న న
ద్దానివినంగగోరక నతండువచించినమాటనెల్లిదం
బౌ నటులన్దలంచుటయె హానికరంబగుజాడ్యమిద్ధరన్ »

ఉ॥ «ఆవ్యాధికిఁగారణంబుల నవారిగఁదెల్పిన విశ్వసింపకన్
శోధననేరడీతఁడనుచున్ దమవైద్యునినిందఁజేయుచున్
బాధలనొందుచుండియును, బథ్యమునౌషధముఁ గాదలంపకే
యీధరజీవమున్గనుపు హీనులమృత్యువుపాలుసేయుదురే ! »

ఉ॥ తీరముదవ్వుగాఁగ, నతిదీర్ఘసముద్రములోననుండి, యం
దారసిచూడఁగాభయదమౌనుడిగుండములోన జిక్కియున్
బారములేకపీచెమ దు సౌఖ్యములోనయు, యింకమున్గకన్
దీరదటన్నదుస్థితినిదేలి, యమానుషమైనమాంద్యతన్
గారణమాత్రప్రాప్తమగు గాటపు నిద్దురదేలునాశ వా
కారులుగల్గునొక యనగావగుజాతి యిదేవిధంబగున్.

ఉ॥ ఒక్కటఁక్షీణనామక మహోగ్రఘనావళిమీన్న గప్పెడున్ !
ఒక్కటవారిదుర్గతిదురూహ్య ప్రతాపమునెల్లజాటెడున్ !
ఒక్కటవారిదుర్వ్యాధి, యొహో, యనిముందుకువెన్కకేగెడున్ !
ఒక్కటదిక్కులెల్ల దమయోగ్యకీర్తినివారికిట్లనన్ !
అక్కట! నిన్నమూరలెవరైమనగల్గితిరయ్య ! నేడుహా !
యొక్కెడిసొదునిద్ర మిముసెల్లర నాశముజేయవచ్చనే ?

శా॥ ఐనన్గాఢ సుషుప్తివంచనములోనైనట్టి యాజాతికేమైనన్లేవను; బన్నమంటైనదా నాపోవు; సంపూర్ణమౌ
దీనత్వమ్మున నైతమెంతోయు హామున్దీపింపవర్తిల్లెడున్
భానుండౌదలనెక్కె, తొల్లిక్కకదలింపన్ మేల్కొనన్గల్గునే?

మ॥ తమహీనస్థితిపైన లేశమునుసంతాపంబుశూన్యంబు; వే
గమజాత్యంతరమై భవమ్మును త్తపన్గల్గింపగాలేదహా !
అమితానందద మున్నచుండుటయె ; దైన్యాధిక్యతన్ సిగ్గులే
దుమహీనసుస్థితి బొందగోరరది యేదోషంబొ; స్వర్గంబుసై
తమపేక్ష్యం బయియొప్ప ; దానరకసంతాపం బలక్ష్యంబుగా
గ, మహీన్నాలుగుకాళ్ల జంతువులపోల్కన్ వారుజీవింపరే?

గీ॥ జ్ఞానమును, ధర్మమును, వ్యర్థహీనవస్తుతతిగజేసిరయారె, యీగతినిసభ్య, రాష్ట్రనివాసులలోన గౌరవముబడయు, ధర్మమీనింద్య చరితులదుర్మదమున, గీర్తిగోల్పోయి, తుచ్ఛకుకీర్తిగనరె ?

ఉ॥ నిర్మలభాగ్యభాగ్యవమునిర్జరశత్రువులందుగూర్చునా
ధర్మము; జంతువున్బలువిధమ్ముల మానిసిచేయగల్గునా
ధర్మము; కూరవన్యమృగతన్ వదయత్వమొనర్చజాలునా
ధర్మముమందభాగ్యులకు దాయగమారినదోసమున్నదే?

ఇండియాలో క్రైస్తవమతముయొక్క భవిష్యత్తు.

మిస్, ఎం. ఇ. అర్చిబాల్డ్ ఎం. ఎ. గారిచే వ్రాయబడినది.

ముప్పది కోట్ల జనసంఖ్యయును వివిధతరగతులును భాషలును అనేకశతాబ్దములనుంచి యుండియున్న మతమును గల ఈగొప్పదేశములో క్రైస్తవమతముయొక్క భవిష్యత్ స్థితి ఎట్లుండును: ఇందుకు నిస్సందేహముగా పరిపరి విధములయిన తాత్పర్యములుగలవు. "బౌద్ధమహమ్మదీయ మొదలయిన ఇతరమతములను హిందూమతము జయించలేదా, క్రైస్తవమత మేమిచేయగలదు? హిందూమతముయొక్క దార్ఢ్యము ఇప్పుడుతగ్గినదా ? దీనిఉన్న తాలయములను, ఉత్సవములను, కర్మలను, గ్రంథములను 333 కోట్ల దేవతలనుచూడుడు ? హిందువుల యావత్తుకార్యములున్న బ్రతుకంతయును మతమిశ్రితమైయుండలేదా? జాతి యనునది హిందూమతముయొక్క బలమైనపట్టుకాదా?" అని ఒకహిందూ మతాభిమాని చెప్పవచ్చును.

అయితే యిందుకు క్రైస్తవుడేమనును:— "మనుష్యునికి దేవునియున్నతమైన ప్రత్యక్షత క్రీస్తుమతములోనే బయలపర్చబడియుండలేదా? ఇదియే మానవజాతియొక్క అక్కరలకు అతిఘనముగాను అనువుగాను ఉపయోగపడునదికాదా? ఎప్పటియట్లిప్పటికిని ఎన్ని ఆటంకములు విరోధములు ఎంతబలముగానున్నను ఈమతమే మనహిందూదేశములో జయోత్సవముగానున్నదని చరిత్రవల్ల ఋజువగుచున్నది. శతాబ్దములు గతించినకొలది జీవముగలదిన్ని ఉపమింపలేనిబలము వృద్ధిగలదియునై యున్నట్టు తెలియవచ్చుచున్నది. మరియు దేవునివాక్యమును బట్టి చూచిన చివరకు జయముతో నిలుచు మతమిదియేయని నమ్ముటకాస్పదము కలిగియున్నది." "ఈసముద్రము నుండి ఆసముద్రమువరకు నదిమొదలుకొనిభూదిగంతములవరకు అతడురాజ్యముచేయును. రాజులందరు అతనికినమస్కారముచేసెదరు. అన్యజనులందరు అతని సేవించెదరు."

1. "చూడుడు. ఈమతసంబంధమైన పనిచేయు 4000 మందికంటె హెచ్చుమిషనెరీలు ప్రస్తుతమీదేశమందున్నారు. ఇంతమంది పనిచేయుచున్నను ఎంతమట్టుకు చేయగలిగిరి" అని కొందరనవచ్చును.

సరిగాచూచిన క్రైస్తవమతముయొక్క పని 1857 సం॥న ఈదేశమందు క్రమముగా నారంభమాయెను. షుమారు 10 సం॥లనుండి మాత్రమే ఈదేశక్రైస్తవులు మతవ్యాపకత్వమును గురించి పట్టుదలతో శ్రద్ధవహించి పనిజరిగించుచున్నారు. అయినను 1901 సం॥ జనాభాలెక్కలలో 10 సం॥ల కాలమందు హిందూదేశ జనసంఖ్య 100కి-2.5 చొప్పున క్రైస్తవజనసంఖ్య 100కి-30చొప్పున వృద్ధిచెందినట్లు కనవరుపబడియున్నది.

2. ఈపైని వివరించిన ఆశ్చర్యకరమైన అభివృద్ధి యీమతమందలి నమ్మకమునకు ముఖ్యహేతువుకాదు. ఎందుకనిన 100కి ఒకడుమాత్రమే క్రైస్తవుడైయున్నట్లు కనబడుచున్నది. అయితే ప్రపంచములో ఈమతమెట్టిస్థితి యందున్నది. లోక జనసంఖ్యప్రకారము చూచిన ఇది మూడవవంతు గలిగియుండి ఔన్నత్య స్థితియందున్నది. 19వ శతాబ్దమందు దీనియభివృద్ధి బహు ఆశ్చర్యముగనుండెను. అన్ని దేశములయందును సకల జనాంగములయందును వృద్ధిపొందెను. ప్రపంచములో అన్నితరగతులవారికిని అన్ని దేశములవారికిని ఉపయోగింపబడదగిన శక్తిగలదిగా ప్రతిష్ఠింపబడియున్నట్లు ఋజువగుచున్నది. ఇతరమతములలో నేదియు యిట్టిశక్తితో యింతమట్టుకు వృద్ధిపొందినట్లు కనుపించదు.

తే. తనర మగమానికపువాలు ♦ దాల్పుజోదు, వేడుకలుమీఱ నాడుమే ♦ లేమడమీఁద
గొనబు మీఁటెడు నపరంజి ♦ కుండయనగ, దూర్పుగుబ్బలిపైఁదోఁచెఁ ♦ దొగలతేఁడు. తిమ్మ. నీలా. వ.

3. క్రైస్తవమతములయొక్క జయములను గురించి చరిత్ర యేమి తెలుపుచున్నది. యేసు యొకయూదియ వడ్రంగి. పరిశుద్ధముగాజీవించెను. ఏమనుష్యుడును ఎన్నడును మాట్లాడలేనివిధమున మాట్లాడెను. శిలువమీద మరణమొంది మూడవదినమున పునరుద్ధానుడైపరలోకమున కారోహించెను. పిమ్మట తనశిష్యులమీద కాత్మబలమురాగా వారు ప్రతిస్థలములకువెళ్ళి లేఖనములప్రకారము క్రీస్తుఎట్లుచనిపోయి లేపబడెనో విశ్వాసులకెట్లు పాపపరిహారము దయచేయబడెనో ప్రకటించిరి. అదిగో శిలువవేయబడినవాని నామము లోకమంతట నిండుకొనెను. క్రీస్తు చనిపోయిన 30 సం॥లకు టసిటసను నొక రోమాచరిత్రకారుడు విస్తారక్రైస్తవ సమూహము రోముపట్టణములోనే మహాకఠినరీతిని వధించబడిరి అనివ్రాసెను. నిరీక్షణ హీనమైనట్టిన్ని కఠినమైనట్టిన్ని ఆరంభము కలిగియున్నను గ్రీకు తత్వశాస్త్రములు విగ్రహారాధన కిరాతకపు పట్టులు బలమైన మూఢవిశ్వాసము గలిగియుండినను వారిసనాతనమతము మొదలయినవి బహుగా ఎదిరించుచున్నను అప్పటి ముఖ్యఏలికలగు రోమాచక్రవర్తులు విడువని పట్టుదలతో తరుముచున్నను ఈక్రైస్తవమతము జయమునేపొందుచూ తుదకు పశ్చిమదేశ ముఖ్యమతము గా ఎన్నికనొందెను.

4. మరియు కొందరు "ఈమతములో అతిదిగువ జాతులవారుమాత్రమే చేరుచున్నారు. వారు కేవలము తృణీకరించబడిన హీనులేకదా? ఎట్లిది ఎన్నటికైన ఈదేశమందు వృద్ధిపొందగలద"ని యందురు. ఈతిరస్కారపు మాటలు సత్యమేయైయున్నను క్రైస్తవుడు తనరక్షకుడు ఈవిషయమునుగురించి ముందుగా చెప్పియున్నాడనియు ఆదినుండి క్రైస్తవమతము ఇట్టివే కలిగియున్నట్టు చరిత్రలయందు వివరముగా తెలుపబడియున్నదనియు తెలుసుకొని అధైర్యమునుపొందుటకు బదులుగా విశ్వాసానందములయందు వృద్ధినేపొందుచున్నాడు.

రోషహూగవర్నమెంటువలె ఇండియా గవర్నమెంటు ఇతరమతాన్వితులను బాధించక తమకనుకూలమగు మతములలో స్వేచ్ఛగానుండునట్లు సహాయకరులుగానున్నను క్రీస్తుయందు విశ్వసించు ప్రతియథార్థ విశ్వాసియు హిందూమతస్థులవల్ల బాధించబడుచుండుట అందరెరిగిన విషయమే. బాధించుట వేనవేలవిధములు. శరీరమును మాత్రమే బాధించుట బాధకాదుగాని స్వగృహమునుండి తోలివేసి స్నేహితులుదూరమై ఆస్తిని ఆక్రమించి జాతిభ్రష్టునిగా తీర్మానించి సమస్తవిధముల నీచునిగాసెంచుట అను నిట్టిబాధలను మరియేది మించియుండగలదు. ఈ శ్రమలన్నియు ఎందుకు. ఈక్రొత్తమత మవలంబించుటవల్లనేగదా. అయినను విశ్వాసి "నానిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు సంతోషించి ఆనందించుడి. పరలోకమందు మీఫలమధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి." అనుక్రీస్తుబోధవాక్యములను స్మరించి ఆదరణ పొందుచుండురుగాని అధైర్యము పొందుట కానుపించదు. మరియు తనయాశ్రితులు పొందబోవు దూషణ తిరస్కారములను ఎరిగి "నన్నుగూర్చియు నామాటలనుగూర్చియు సిగ్గుపడువాడెవడో వానిగూర్చి మనుష్యకుమారుడు తనకును తనతండ్రికిని పరిశుద్ధదూతలకును కలిగియున్న మహిమతో వచ్చునప్పుడు సిగ్గుపడును." అని క్రీస్తువారు ముందే తెలిపియున్నారు. ఇప్పుడు హిందూమతస్థులవలె పూర్వము గ్రీకులును రోమీయులును క్రీస్తుమతమును తిరస్కరించిరి. తుదకు అజ్ఞానాంగములలో ఆ ద్వేషము విశ్వాసమునకు గౌరవములకు మారినదికాదా?

ఒకప్పుడొక ప్రసిద్ధిచెందిన బ్రాహ్మణవకీలు నేను క్రైస్తవుడనైతే క్రీస్తుమతమునకు గొప్పఘనము మీకు గొప్పసహాయము కలుగునుగదా అనియనగా అట్టిది మీలోనుండు క్రైస్తవజీవనముబట్టి మాత్రమే యుండునని

తామరతయిలము. తీట, దురద, ఏనుగగజ్జి,నల్ల ఎర్రతామరలు మొదలగు చర్మజాడ్యములను మూడుపూటలతో మాన్పును. వెల 0-6-0/ వీటిని కొననివారులేరు. ప్రతివారము వేలకొలదిడబ్బాలు విక్రయము.

యు తప్పిపోయినవారిని వెదకి రక్షించి నిలువబెట్టుటకు క్రీస్తుయేసు ఈలోకమునకు వచ్చెననియు, ఆయన దృష్టిలో యొకఘనునియాత్మ ఎంతవిలువగలదో ఒకఅధముని యాత్మయు నంతే విలువగలదనియు చెప్పితిని.

బీదలకు వార్త ప్రకటించబడుచున్నది. అను దైవ వాక్యమందు క్రీస్తుమత మహిమ పునాదికనబడుచున్నది. దక్షిణమహాసముద్రమందు కొన్ని లంకలలోని నరమాంసభక్షకులను ఆఫ్రికా దేశమందలి బహుదేవతా మూఢారాధికులను ఇంగ్లండు దేశస్థుల పూర్వికులను ఈక్రైస్తవమతము ఎట్టిస్థితిలోనికి తెచ్చియున్నదో యాలోచించుడు. బర్మాదేశములో 35 వేల కెరీనుక్రైస్తవులున్న దక్షిణాముననున్న 1,00,000 మిషనెరీక్రైస్తవులున్న ఇంకా మనఆంధ్రక్రైస్తవులున్న ఎట్లు వృద్ధిగలిగియున్నారో చూడండి. తెనుగువారిలోనుండిమాదిగెవారు 1878 సం॥న10000 క్రైస్తవులైరి. ఇప్పుడు వీరిసంఖ్య 9,50,000 అయియున్నది. వీరిలో ననేకులిప్పుడు శూద్రుల బడులలో ఉపాధ్యాయులుగానున్నారు. వారిప్రోత్సాహములవలన శూద్రులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించుచున్నారు. తృణీకరించబడి హీనముగా నెంచబడిన జనులను ఉన్నతస్థితికి దెచ్చే శక్తిగల యీక్రీస్తుమతముతప్ప మఱియొకటి ఈలోకమందెన్నడును కనుపించలేదు.

5. హిందూదేశమందు క్రీస్తుమతాభివృద్ధిని తెలుపునట్టి గురుతులనేకములున్నవి. వాటినన్నిటి నొకజాబితాగా వ్రాసిచూపించుటకుగాని వివరించుటగాని కష్టము. క్రైస్తవమతబోధ క్రమక్రమముగా వ్యాపించుసదియై యున్నది. పరలోకరాజ్యము ఒకస్త్రీ తీసికొని పిండియంతయు పులిసి పొంగువరకు మూడుకుంచములపిండిలో దాచిపెట్టిన పుల్లనిపిండిని పోలియున్నది. అని క్రీస్తువారు చెప్పియున్నారు. మనఇండియాలో ఆపులిసినపిండి పనిజరిగించుచున్నట్టు కనబడడములేదా? దేవునియందు పితృభావమును మానవునియందు భ్రాతృభావమును స్త్రీలను ఔన్నత్యదశకు తెచ్చుకోరికయును సమస్తప్రజలు జ్ఞానాభివృద్ధిపొందవలెననే కోరికయును, పలువిధములగు లోకోపకారబుద్ధులు కలిగియుండ కోరికయును ఎన్ని అనీతికార్యములుచేసినను జాతిమాత్రము చెడకుండా చూచుకొనవలెననేరీతినికాక, నీతియే మతమునకు ముఖ్యమైనదిగా నెంచుటయును అనే యీమొదలగు నేర్పులచేత క్రైస్తవమతము ప్రజలను ఆకర్షించుచున్నది.

6. క్రీస్తుమతము తుదకు మహిమతో నిలిచేదని నమ్ముటకు యీపై నుదహరించినవేగాక మనుష్యులయొక్క అక్కరలకు పూర్ణతృప్తిని కలిగించేవిషయముకూడ దీనియందుమాత్రమే యున్నదని విశ్వాసియొక్క నమ్మకమైనది.

మనుష్యుడు అపరాధముక్రిందను పాపముయొక్క బలముక్రిందను అణపబడియున్నాడు. క్రీస్తుపాపమును భరించినవాడు "మనము పాపములవిషయమై చనిపోయి నీతివిషయమై జీవించునట్లు ఆయన తానే తనశరీరమందు మనపాపములను మ్రానుమీద మోసికొనెను." లోకము దుఃఖముతోనిండియున్నది. యేసుచెప్పునది యేమంటే "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైనవారలారా నావద్దకురండి! నేనుమీకు విశ్రాంతికలుగ జేతును." మరణాంతరమున యేమికలుగును. యేసుచెప్పునదేమంటే "నేనుపునరుద్ధానమును జీవమునైయున్నాను. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును."

క్రీస్తుమతములో ప్రేమముఖ్యముగా కనబడును. ఎందుకంటే దేవుడుప్రేమయైయున్నాడు. "క్రీస్తుప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నద"ని సత్యవేదమందు తెలుపబడియున్నది. ఒకసంపూర్ణమైనమాదిరిని లోకము ఎల్లప్పుడు వెతుకుచుండెను. అది క్రీస్తుయందపరిమితముగా కనుపించినది. ఆయన పాపమేమియుచేయలేదు. ఆయననోటను ఏకపటమును కనబడలేదు. ఆయనదూషింపబడియు బదులుదూషింపలేదు. ఆయనను విరోధించినవారి

శా॥ అజ్ఞానంబనఁగాఁ దమోవిలసనంబజ్ఞాన కార్యోదయం। బజ్ఞానాను గుణంబకాన గళితోక్తాచారమా దానికిఁ
బాజ్ఞిఁ ప్రాప్యఫలంబు నారకముగ [illegible]టచే। నజానాదుల [illegible] జమో। పాపించు [illegible]

లో బద్ధశత్రువు నహా ఆయనయందు యే తప్పితమును కనుగొనలేకపోయెను.

క్రీస్తుమతముయేమిటి ? అదిక్రీస్తే. ఆయన క్రైస్తవమతస్వారస్యము. ఆహా! ఇండియాప్రజలు సిద్ధాంతములను ఆచారములను పశ్చిమదేశమందలి క్రైస్తవమతశాఖాభేదములను చూడక శాశ్వతమైన ప్రేమతో ప్రేమించిన క్రీస్తునేచూచినట్లయిన ఆయనను రమణీయుడుగానున్నట్లు చూడగలరు. అప్పుడు కేశవచంద్రసేన్ అను మహనీయునివలె యీ దిగువప్రకారము చెప్పగలుగుదురు:—

"ఇండియాలోనివారందరుక్రీస్తు దేవునికుమారుడని నమ్మవలెను. మరిన్ని యేసుక్రీస్తు ప్రాయశ్చిత్తమునున్ను, మానవజాతికంతటికిని ఈయనే ప్రాయశ్చిత్తమైయున్నాడనికూడా ఇండియాఅంతయు ఒప్పుకొనును. మనము నమ్మిన నమ్మకపోయిన ఆయన తనప్రశస్తమయిన రక్తమును మనందరికొరకిచ్చియున్నాడు. ఆయన తనపనిచేసెను. మనపని మనము చేతుముగాక...నాకొరకును మీకొరకును ఆయన మృతినొందెననియు మనకొరకు సంపూర్ణప్రాయశ్చిత్తము చేయబడెనని నమ్ముదుముగాక. మీప్రకాశమైన ప్రశస్తమైన ఇండియాయను కిరీటమునకు క్రీస్తుగాక మరియొకరు అర్హులు కారు. క్రీస్తుకు అదితప్పక దొరుకును."

భాగ్యము.

మ.రా.శ్రీ, వేంకటపార్వతీశ్వరకవులచే రచియింపఁబడినది.

ఎట్టులుండునో నాభాగ్య * మెల్లియనుచుఁ
గాంచనెంచుటనాపని * కాదుకాదు
నేననుదాఁటిపోలేదు * నేఁడటంచు
నవగతంబగుచుండెనా * కదియెచాలు.

మృత్యువాక వేళనద్దమ * రేయినాదు
నెత్తురుహరించి,శ్వాసల * నిలుపనిమ్ము
నేనునాలోనిమేలిని * ధ్యానమునకు
నేకరణినైనఁగర్తను * గాకపోను.

కనఁపడకపోవుభాగ్యమా ! * కరగిపోవు
కనకమా ! యూరకేపోవు * ఘనబిరుదమా
మెరసిపోయెడునశ్మమా ! * మీకునెల్ల
ఱెక్కలున్నవటంచునె * ఱెఁగియుంటి.

ఎగిరిపోయెడుపక్షంబు * లెఱుఁగఁబడియె
నట్టిఱెక్కలర్పుచునుమాయ * మౌదుర్కెట్టె
ఇట్టివస్తులఁగాంచుచు * నెప్పటికిని
గూడనావనిభావించు * వాఁడగాను.

ఈప్రపంచకమేవాని * నిచ్చెఁగాన
వానినెల్లనుదానెపు * డైనవరియె
వెండికైకొననిమ్మపో * విడువనిమ్ము
కానినాపెన్నిధినిజేర * నైనఁగలదె ?

నేననాయాత్మఁజూడఁగా * నేర్చినపుడు
నన్నునేఁబూర్ణముగఁగనుఁ * గొన్నయపుడు
నేననాలోననానంద * మూనునపుడు
నేనెనారాజ్యమైయుందు * నిశ్చయముగ.

అమృతాంజనము:— ఎక్కడజూచినను అమృతాంజనము ప్రకటనలే. ఏపత్రిక చదివినను, ఏగ్రంథమెత్తినను నవియే గానఁబడును. ఏమువలన ననగా అమృతాంజనముయొక్క కీర్తి అంతవిఖ్యాతమైనది. వెల 0-8-0.

లోని కెల్టులు, ఫ్రాంక్లు బర్గండియన్లు గలిసి, ఫ్రెంచిమేను గను, ప్రష్యాలోని స్లావ్లు వెండ్లుగలిసి జెర్మన్లుగను, ఇండియాలోని హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, పారసీకులుగలిసి భారతీయులుగను ప్రధమమున మారినపుడే వీరెల్లరుగలిసి వసుధైకకుటుంబమను నున్నతాదర్శనము నవలంబించుచు, సర్వజన సౌభ్రాతృత్వమును నను దినాచరణములో జూపగలరు.

జాత్యైక్యతకు నావశ్యకములెవ్వి
సామాన్యమతము.

చిరకాలమునుండియు సామాన్యమతమును, సామాన్యజాత్యుత్పత్తియు, సామాన్యభాషయు జాత్యైక్యతకు నావశ్యకములని చెప్పుచూ నిట్టిసమాన స్థితిగతులు ఇండియాదేశమునందు లేకుండుటచే నిచ్చట జాత్యైక్యతాభావము వర్ధిల్లజాలదని వాకుచ్చుట యాచారముగనున్నది. ఇట్టివి యావశ్యకములాయనియు నావశ్యకములయినచో నవి మనదేశమునందు లేకున్నవాయనియు మనము యోచింపవలెను. ఇవన్నియు నున్నచో జాత్యైక్యతాభావము విశేషముగ వృద్ధిజెందుననుటకు సందియము లేదు. ... సర్వజను లేకమతావలంబకులై యుండవలెనను దినములు గడచిపోయినవి. ఇంగ్లాండులో ప్రొటెస్టెంటు తెగకుజెందిన రాజ్యాధిపతులు రోమనుకాతలిక్ మతమునకు జెందియున్న ఐర్లాండు దేశస్థులకు పరిపూర్ణ మతస్వాతంత్ర్యము నొసంగిరి. మరియు స్విట్జర్లాండు హాలండు ఇంగ్లాండు మొదలగు దేశములలో ననేకమతములున్నను, జాత్యైక్యతాభావము ప్రబలియున్నది. టర్కీదేశములో వివిధమతములకు జెందిన యూదులును, అర్మీనియన్లులును, తురుష్కులును, క్రైస్తవులును గలిసి తురుష్క జాతీయత నిటీవలనే స్థాపించిరి.

మఱియు పైనుడివిన దేశములయందలి మతభేదములు మనదేశములోనివానివలె భిన్నాచరణములతో నంత్యములుగాక, వివిధములగు తెగలకుండు భేదములు పరస్పర దుస్సహానములై ప్రాణనష్టమునకు గారణములాయెను. భిన్నమతపువారిని మేరియనురాజ్ఞి దహనముచేయించెను. ఎలిజబెత్తను రాజ్ఞియు, క్రామిూవెలును చంపించిరి. లూయిఅనురాజు ప్రవాసమునకంపెను. ఆల్వా యనునాతడు కఠినబాధలచే పీడించెను. మనదేశమునందు స్మార్తులును, మధ్వులును, వైష్ణవులును ఇట్లు అన్యోన్యపీడనము చేసినట్లెచ్చటను గానరాకున్నది. పైనవర్ణింపబడిన ఘోరములన్నియు నశించి యిప్పుడు సర్వపక్షముల వారును నేకదేశస్థులను నభిమానమునుగలవారై జాత్యైక్యతను పెంపొందించుకొనిరి. మనదేశమునందిట్టి యైక్యత ఏల వృద్ధిగానేరదో కారణము నూహింపలేకున్నారము. మరియు నేకమతవ్యాప్తిమాత్రముచే జాత్యైక్యతాభావముగూడ నభివృద్ధిచెందజాలదు. ఇంగ్లాండునకును, జర్మనీకిని, అమెరికాకును నొకమతములేదా? అయిన నివియన్నియు వివిధదేశములుగనే వర్ధిల్లుచున్నవి.

2. సామాన్యభాష.

దేశమునందు సామాన్యభాషలేకయే జాత్యైక్యతాభవము ప్రబలజాలదని యింకొక యాక్షేపణగలదు. భాష ఎల్లపుడును భావమునకై నియమింపబడినది. ప్రజల భావములు, అభిలాషలు, ఊహలు, ఆదర్శములు మొదలగువానియందు ఐక్యతగలిగియున్నపుడు భాషాభేదము జాత్యైక్యతకు నంతరాయముగానేరదు. మఱియు భావసమత్వములేనపుడు భాషైక్యత పొత్తునుగలుపజాలదు. కొనడాదేశములోనున్న హిందువులు కానడాదేశస్థులవలె నాంగ్లేయభాషను వాడినను, నిరు తెగలవారికి నించుకైన స్నేహాభావముండుటలేదు. కాని హిందూదేశములోని వివిధజాతులవారికిని పవిత్రగ్రంథములేమి, పుణ్యతీర్థములేమి, ఋషులేమి, కర్మలేమి, ఆచారములేమి సమానముగనుండుట ఎరిగియేయున్నారము. వివిధజాతులవారిచే సంస్కృతమే పవిత్రభాషగ బరిగణింపబడుచున్నది. వివిధజాతులవారు నలాంద, తక్షశిల, ధరణికోట, కాశీ మొదలగు పట్టణములయందలి సర్వకళాశాలలలో విద్యనభ్యసించుచుండిరి. వీరిచే బఠింపబడువేదములు, వేదాంగములు, శాస్త్రములు, సాహిత్యము, సర్వము ఒకవిధమయినవియే? ఇట్టిచో వీరు భాషాభేదముచే వేరువేరు తెగలుగ విభాగింపబడిరనుటయు, వీరికైక్యత సమకూడజాలదనుటయు సత్యమునకు విరుద్ధముగనుండును. మరియు స్విట్జ

గ్లాండులో జర్మన్, ఫ్రెంచి, ఇటాలియను అనుమూడు భాషలను, అమెరికాసంయుక్తరాష్ట్రములలో 14 భాషలనువాడెదరు. మనకు సామాన్యభాషగావలెననిన హిందీ భాష అందునకు పనికివచ్చునది గలదు

3. సమానోత్పత్తి.

జాత్యైక్యతకు వివిధజాతులవారికిని సమానోత్పత్తి యుండవలెనని గొందఱుచెప్పుదురు. ఈయంశము నించుకవిచారింతము. సమానోత్పత్తియన్న యర్థమేమి. ఒక తలిదండ్రులనుండి యుద్భవించి యుండవలెననియా. అట్టిచో నేదేశమునందును బ్రజలరక్తమమిశ్రితముగలేదనిచెప్పసాహసింపగలము. ఎచ్చటనైననున్నచో నాదేశము హిందూదేశమేయనియు, నాజాతివారు భారతీయులే యనియుగూడ జెప్పగలము. జాత్యైక్యతగలిగి స్వాతంత్ర సామ్రాజ్యము ననుభవించుచున్న దేశములయందెల్ల నిట్టి సామాన్యోత్పత్తిగలదా ? ఇటలీ, కానడా, అమెరికా సంయుక్తరాష్ట్రము, జర్మనీ మున్నగుదేశములలోని ప్రజలకు జాత్యుత్పత్తి ఏకమని యెవరును జెప్పజాలరు. పోనిమ్ము, ఆంగ్లేయుల యుత్పత్తి ఎట్టిదోచూతము. ఇప్పుడు ఆంగ్లేయులను వారిలో ప్రాచీననివాసులగు బ్రిటన్లును, [illegible] జయించిన రోమన్లును, దోపిడలుచేయు పిక్టు, డేన్లు, నార్వుమెన్లును, నాశనముచేయు శాక్సన్లును, సభ్యతనందిన నార్మన్లును గలిసియున్నారు. వీరిట్లుండ హిందువులెట్టివారో చూతము. వీరందరు నేకకుటుంబమునకు జెందినవారని కొంతవరకుజెప్పవచ్చును. ఇంక మహమ్మదీయులన్ననో మనదేశమున కనాదినుండియు వచ్చినవారిలో నిచ్చటనే కాపురముండి యీదేశమునే జన్మభూమిగ మార్చుకొనినది మహమ్మదీయులే. మహమ్మదీయరాజులు హిందువులను ఉన్నతపదవులయందుంచి కొన్నిసందర్భములవారి స్త్రీలను వివాహమాడుచుండిరి. షాజహాను, అక్బరు, ఔరంగజీబుల తల్లులు హిందువులే. హిందువులకును, మహమ్మదీయులకును, క్రైస్తవులకును మతభేదములుగలవుకాని యీభేదములు వ్యవహారములయందు తోడ్పాటునకవధిగానుండవు. సర్ సైయద్ అహమద్ ఖానుగారు వాక్రుచ్చినట్లు హిందువులును మహమ్మదీ

యులును భారతమా
నేత్రములేకున్నను తల్లిషి

సామాన్య

సామాన్య మతభాష

భివృద్ధికి సామాన్యసభ్యతయే
న్య జాత్యుత్పత్తికన్న సమానపు
సహకారి. ప్రస్తుతము భరతవర్ష నివాస
సామాన్యసభ్యతయు నిట్టిసమానపూ
నొక్కిచెప్పగలము. వీరిపవిత్రభాష
నది. వ్యవసాయమును గృహపరి
భివృద్ధిలోనికి దేబడెను. భూగర్భ
మునకును భూతలమునందలి యుద్భ
ములేదు. దేశమునందలి ప్రజాస
నది. దేశమునకు మూడుప్రక్కలస
పర్వతశ్రేణియునుండి అన్యులకు
భారతీయులలో సుప్రసిద్ధిగాంచిన యోధు
ప్రయాణికులునుగలరు. వీరిసహాయముచేత
డు మనదేశపువర్తకము, చీనా, జపాను, అ
జిప్టుదేశములతో మెండుగానుండెను. ప్రజ
త్తును ఎక్కువజాగ్రతతో గాపాడబడుచుండెను. చంద్ర
స్త్రమగు సొత్తుగనిపెట్టబడినపుడు ఆనష్టమునంతయు రా
జే భరించుచుండెను. విద్యాభివృద్ధికై ప్రశస్తమగు సర్వ
లాశాలలుండెను. బాటలు, నీటిమార్గములు, వ్యవసా
మునకువలయు నీటిసదుపాయములు మొదలగువా
విశేషధనము వెచ్చింపబడెను. ఉత్కృష్టమగు
యములు నిర్మింపబడెను. మతభేదములం
సహనము జూపబడుచుండెను. మనదేశ
దేశీయులు విశేషయాదరణతో జూడబడు
నైపుణ్యమిట్టిదని చెప్పనలవిగాకుండెను. గాన
ఖనము, శిలాతక్షణము-వీనియందు ప్రజ
ద్ధియనిర్వర్ణనీయము. యవనులు, ఆర
లు, ఆఫ్ఘన్లు, మంగోలులు, పోర్చు
చి, ఆంగ్లేయులు మున్నగు విదేశీ
జ్యాధిపత్యమును వహింపగలిగి

సంస్కృతభాషా వాఙ్మయము.

మ-రా-శ్రీ, రాజా మంత్రిప్రగడ- భుజంగరావు బహద్దర్ గారిచే వ్రాయబడినది.

హిందూదేశముయొక్క ప్రాచీనౌన్నత్యము సంస్కృత భాషామూలకముగ తెలియవచ్చుచున్నది.

సంస్కృత భాషావైఖరిని జూడగా మనపూర్వులు దేశమందుగల సమస్త వస్తుసంతతిని జనోపయోగమున కెట్లు తెచ్చిరో వస్తుతత్త్వ విమర్శయందెంత సూక్ష్మదృష్టి నుపయోగపఱచిరో వస్తుగుణములపై బుద్ధినధిరోహింపజేసి స్థూలశరీరముతో బోరానిస్థలముల కెట్లు పోగలిగిరో ఆశ్చర్యకరముగా తెలియవచ్చుచున్నది.

దూరదృష్టి, దూరశ్రవణములును, ఆకాశవిమానములు, అణిమాది అష్టాంగయోగసిద్ధులు మున్నగునవి ప్రాచీనకాలమునందు నిరంతరాచరణములుగా పేర్కొనబడియున్నవి. ఏకథచదివినను, ఏగ్రంథ మవలోకించినను మనుజుడు తనదృష్టికగపించని వస్తుగుణములతో, దేవ, భూత పిశాచగణముతో నెక్కువ సంబంధము పెట్టికొనినట్లు కాన్పించును.

అస్ఖలితబ్రహ్మచర్యము, ఊర్ధ్వరేతస్కతయోగదీక్షలవలన పూర్వులు కాలమునకు భూత, వర్తమాన, భవిష్యద్విపక్ష లేకుండచేసి ఆగతానాగతము లొక్కవిధముగా కనుగొనగలిగినట్లు తెలియవచ్చుచున్నది.

సంస్కృత గ్రంథములయందు వివరింపఁబడిన కొన్నియద్భుతములను విశ్వసించుటకు తగినయోగ్యత నైతము మనయందిప్పుడు లేకున్నది. యోగవిద్య అమెరికా దేశమునకు వలసబోయి వారికుత్తేజ మొసంగుచున్నది. సంస్కృతభాష వేదమూలకముగా జర్మనీదేశమునకు వలసబోయి యచ్చట కొనియాడబడుచున్నది. మంత్రశాస్త్రము నూతనసైన్సుశాస్త్రములలో క్రమముగా ప్రవేశించుచున్నది. వేదస్వర మాహాత్మ్యము కొలదిమందిచే తెలిసికోబడుచున్నది.

చూడఁజూడ సంస్కృతవిద్య ప్రపంచాధ్యాత్మిక విద్యగా పరిగణింపబడుచున్నది. దైవసాక్షాత్కారములు, పరకాయప్రవేశములు ఆకాశతత్త్వ విజ్ఞానము, ఖండాంతర జ్ఞానులచే యనుష్ఠింపబడుచున్నది.

రాజావలంబనముగాని, వాణిజ్యానుకూల్యతగాని లేకయున్నను సంస్కృతభాష ప్రపంచరంగమునందలి మానవకోటిచే ఆత్మజ్ఞానమునకై అభ్యుత్థానమును గనుచున్నది. ఇందులకు కారణమా భాషావర్ణమహత్తనిన నందఱొప్పుకొనరు కాని యందు విరచింపబడిన మహత్తరానేక విషయగ్రంథ పరంపరయనిన నందఱొప్పుకొందురు.

వేదమునందు మహత్తరమైన విషయ విలక్షణత గలదు. వేదమును తెలిసికొనుటకు షడంగములు కల్పింపబడినవి. వేదార్థమును ప్రకాశింపజేయుట కుపనిషత్తులు తపోధనులచే ననుగ్రహింపబడినవి. వేదము దైవమును జూపుమంత్రము. జ్ఞానోపదేశముచేయు గురువు హిందూదేశమునందలి మతములన్నియు వేదాధారములు.

మతవైరుధ్యత మతకర్తల జ్ఞానపరిమితిని దేశకాల పాత్రతాయోగ్యతలను దెలుపు కొలబద్దయనదగియున్నది.

మనుజునికి గోచరింపఁదగిన ప్రతివిషయమునకు నుత్తరములు సంస్కృతభాషయందుగలవు. సంస్కృతగ్రంథములు ప్రయోజనమునుబట్టి సంకల్పింపబడినవి. అగాధమగు ప్రపంచోత్పత్తి జీవముముక్షతలనుగూర్చియే విపులవిమర్శనములు గలవనిన నిక సూక్ష్మగోచరములగు ఖగోళాదిక విషయమునుగూర్చియు జలజంతు మయమగు మహార్ణవమునుగూర్చియు వస్తుప్రయోజనము పరమాణుసమ్మేళనమునుగూర్చియు, పంచభూతములనుగూర్చియు, ననేకయర్థ విషయ విమర్శనములు గలవని వేఱచెప్పబనియేమి ?

సంస్కృతభాషకుగల వ్యాకరణదక్షత లోకమున మఱియేభాషకును లేదు. ఒక్క వ్యాకరణశాస్త్రమేగాక అన్నిశాస్త్రములును దైవస్వరూప నిర్ణయాధారక మా

త్రప్రయోజనవంతములుగా నగపడుటచేతనే వానిచిరంజీవత నిలుచుచున్నది.

రాజ్యాంగ వ్యత్యయములవలని మార్పులుగాని, దేశకాల పాత్రాదులయందలి మార్పులుగాని సంస్కృతభాష నున్మూలము గావింపలేదు. సంస్కృతభాష సూర్యప్రభవలె శాశ్వతమై ప్రకాశమానమై వెలుగుచున్నది.

హిందూదేశమున ప్రపంచోత్పత్తి స్థితుల నభివృద్ధికి దెచ్చుటకుగూడ తపః ప్రభావవిలసితులు బహుళప్రయత్నములుగావించిరి. ఋషులైహికాముష్మిక విషయబోధకులుగానుండిరి. కొన్ని వేలసంవత్సరములు కొన్నికోట్లధనము వెచ్చించినగాని కనుగోబడని సృష్టిరహస్యములు ఋషులు తమ తపశ్శక్తిచే కనుగొని లోకమునకు వెల్లడించిరి. విశ్వామిత్రఋషి సృష్టి రహస్యమును కనుగొన్నవాఁడు. నమ్మినను నమ్మకపోయినను సరియే. త్రిశంకు స్వర్గమాతని సృష్టినిపుణతకు సాక్ష్యముగానున్నది. వైద్యశాస్త్రోత్కృష్టత సుప్రసిద్ధము గదా. మనలో ననేకులిట్టివి పుక్కిటిగాథలని కొట్టివేయుచుండగా ఖండాంతరమందలి సైన్సుశాస్త్రప్రవీణులిట్టివి యాధారములుగాగొని తాము కొంతవరకు సృష్టి రహస్యములను గ్రహించుచున్నారు. అమెరికాదేశములో మనబ్రహ్మజెముడు ముండ్లు లేకుండ పుట్టింపబడి సీమఆపిలువలె భక్షింపబడుచున్నది. చెట్లకాయలలో టెంకలులేకుండ మొక్కలు కల్పింపబడుచున్నవి. ఆకాశవిమానములు మఱల తలయెత్తుచున్నవి. శుక్రతంత్రమందలి మహాద్భుతములు క్రమముగా నెకొల్పబడుటను మనముగాకున్న మనసంతతివారైనను జూడవచ్చును.

మనశక్తిసామర్థ్యములు కారణాంతరములచే క్షీణించినవి. మనకుసాధ్యముగానిది దుస్సాధ్యములని తలంపరాదు. సంస్కృతభాషావిషయము లిప్పుడు సర్వప్రపంచ పర్యటనము సల్పుచున్నవి. బుద్ధిబలముగలవారి కది కామధేనువువలె ఫలించుచున్నది.

హిందూదేశమునకును సంస్కృతభాషకును అవినాభావసంబంధము. సంస్కృతభాష హిందూమతమందు ప్రవేశించినది. ఆర్యుడుదయము లేచినదిమొదలు రాత్రినిద్రించువరకును పంచాంగపు బ్రాహ్మణునివలనను, దైవప్రార్థనయందును, దేవాలయమునందును, నిత్యనైమిత్తికములయందును, వేదాంతమందును, జ్యోతిషమందును, వైద్యమందును సంస్కృతముజాడ గనుచుండును.

ఈకారణమున సంస్కృతభాషకు భరతవర్షము జన్మభూమియనఁదగియున్నది. ఇది వాల్మీకవ్యాసమును పరాశరాది ఆర్యకవిపుంగవుల కాటపట్టు. భాషాసతిని నూతనాలంకారములతో నోలలాడించిన కాళిదాసాది మహాకవులకిది పుట్టిల్లు. వారు కీర్తిశేషులయినను వారివాక్యరాజములు శబ్దవ్యాప్తికర్మాంబగు ప్రపంచమంతయు నిండియుండును. ఏమానవుని వాక్కులైనను ఉచ్చరింపబడిన పిమ్మట వానివానిశక్తినిబట్టి కొంతపనిచేయును. శబ్దమునకు మిక్కిలి తీక్ష్ణమైనశక్తిగలదు. సుభాషితములు చిరకాలస్థాయులై పరోపకారకములై యాచంద్రార్కము నిలుచుట సహజమగుటచే సంస్కృతవాణియిట్లు చిరంజీవిగా వర్ధిలుచున్నది.

ఇట్టి పరమోత్కృష్టభాషను భారతీయు లభ్యసించవలెనన్న యితరదేశీయులకంటె ననేకకారణములవలన వారికి సులభసాధ్యము.

చ. పరులెవరైనఁ దన్ను స్తుతిపాఠమొనర్చిన నుబ్బకుండఁ బా
మరమతిఁ దన్నుఁదిట్ట నవమానముగా గణియింపకుండఁ దాఁ
బరులఁ బొగడ్తగాని నగుబాటునుగాని యొనర్పకుండ ని
ద్దరఁ జరియించు మానవుఁడె ధన్యుఁడు మాన్యుఁడు సద్వరేణ్యుడుర్. మాలతీ వసంతము.

జాత్యైక్యత.

మ.రా.శ్రీ, భోగరాజు పట్టాభి సీతారామయ్య బి. ఏ. ఎం. బి. సి. యం. గారిచే వ్రాయబడినది.

హిందూదేశమునందు "జాత్యైక్యత" గలదనిన కొందఱకు విస్మయజనకముగను, మఱికొందఱకు హాస్యాస్పదముగను నుండవచ్చును. "ఇండియాయనునది దేశముకాదు, ఖండమనియు, నాదేశము భిన్నజాతులవారికిని, వివిధమతస్థులకును రణరంగమనియు, నాదేశస్థులు అసంఖ్యాకములగు భాషలను వాడెదరనియు నీవిధమున దేశాటనముసేయు పాశ్చాత్యుల పైమాటలనే మనలో ననేకులుగూడ ప్రమాణ... నెంచుకొనుచున్నారు. పాశ్చాత్య నభ్యతలతో సంపర్క... నొందనతోడనే మన దేశపు ప్రాచీనసభ్యతయొక్క విశేషాంశములను మఱచుటెంతయు శోచనీయము.

ప్రత్యేకజాతీయత యావశ్యకమా?

ప్రతిదేశమునందు నాదేశస్థులు తమప్రత్యేకజాతీయతాభావమును నిర్దుష్టముగ నిలుపుకొని, యభివృద్ధి పొందించుకొనుట యావశ్యకము. ఇట్టి ప్రత్యేకాభివృద్ధివలన వివిధదేశములకు పరస్పరనష్టములు సంభవింపజాలవు. దేశకాలపాత్రములనుబట్టి ప్రతిజాతివారియందును గొన్ని సుగుణములు వర్ధిల్లుననియు, ప్రతిసభ్యతయందును గొన్ని ప్రత్యేకధర్మములు వృద్ధిజెందుననియు జెప్పనావశ్యకములేదు. వివిధదేశములందు నాయా సుగుణసంపత్తియు, నాయావిశేషధర్మములును ప్రబలునపుడే మానవకోటియొక్క విజ్ఞానరాశి యెంతయు విపులమగును. ఇట్టినదాదర్శములే వివిధదేశములందలి రాజనీతిని నిరూపించి గానసాహిత్యములకు వన్నెదెచ్చి, జాతీయధర్మములను ప్రకాశింపజేసెను. వీనివలననే వివిధదేశములయందు నాశ్చర్యకరములగు శక్తులుదయించెను. వీనిననుసరించియే మానవబుద్ధి వేయితెరంగుల వికసించెను. ఇవిలేకున్నచో మానవకోటియంతయు చీమలబారువలె నేకరీ...గానుండి, ప్రాపంచకాభివృద్ధికెంతయు నావశ్యకమగు నానావిధత్వమును పొందియుండజాలదు.

ప్రత్యేకజాతీయత, సర్వజనసౌభ్రాతృత్వము.

ప్రత్యేకజాతీయతాభివృద్ధిని ముఖ్యముగ బోషించునది స్వదేశాభిమానమే. ఈదేశాభిమానమే దేశమునందలి పలుతెగలవారిని సమకూర్చి, రాజ్యాంగనిర్మాణమును నిలుపుటకును, దేశమునుండి పోయినదానిని తిరిగి సంపాదించుటకును వారిని హెచ్చరించుచు నీయుద్దేశములను గొనసాగించుటకుగాను తమసొత్తును, స్వాతంత్ర్యమును ప్రాణములను నర్పింపజేయును. ఒకదేశ మొకరిది, మఱియొకదేశము మఱియొకరిదను విచక్షణముసేయుట యాక్షేపణీయమనియు ప్రపంచములోని ప్రజలెల్లరు వసుధైకకుటుంబము, సర్వజన సౌభ్రాతృత్వము అనునీతులను గ్రహింపవలెననియు గొందఱుచెప్పగ వినుచున్నారము. ఉగ్గుపాలునుండియు నేకమేవాద్వితీయమను ధర్మమును గ్రహించు భారతీయులకిది నూతనభావముగాదు. ఇతిహాసములయందలి కృతయుగవర్ణనములను బఠించు హిందువులకిది క్రొత్తయంశమును బోధింపదు. కాని ప్రాపంచకానుభవములనుబట్టి యిట్టి యాదర్శములు సాధ్యములా, యసాధ్యములాయని ఇంచుక యోచింపవలసియున్నది. 20 వ శతాబ్దమునందును మనప్రస్తుత యవస్థచూడుడు. ఆఫ్రికాఖండమునందు విచారణలేకయె మనలను చెరసాలయందుంచుటయు, ప్రవాసములకంపుటయు చూచుచున్నారము. అమెరికాలోగొందఱు మనలను దొడ్డిగుమ్మములనుండియే లోనికిరానిత్తురు. ఆస్ట్రేలియాలో మనము కాలేబెట్టరాము. ఆహా! ఇదంతయు సర్వజనసౌభ్రాతృత్వమును బోధించు క్రైస్తవమతావలంబకుల ప్రవర్తనయేగదా? ఇటీవలనే బల్గేరియా టర్కీనుండి విడిపోయినది. ప్రతిక్షణమును క్రీటుద్వీపము టర్కీనుండి విడిపోయి గ్రీసులో జేరుటకు ప్రయత్నించుచున్నది. ఇటలీలోనున్న ఆస్ట్రిగాత్లు, లాంబర్డ్లుగలిసి ఇటాలియనులుగను, ఫ్రాన్సు

గినవా రెవరును లేక
ౘనను జాతీయజీవనము
ండెను. ఇట్టియున్నతసభ్యతకు
రాసభ్యతసహాయముచే ప్ర
రవేర్పవలసిన విధికృత్యమునకు
యగౌరవభావమును అనుదినము
నెదరుగాక! ఇట్టి యున్నతపదవినొందిన
పాశ్చాత్యులచే మిక్కిలి నిరసనభావము
దనుమాట మనమెఱిగియేయున్నా
యమగు నంశమేమనిన పాశ్చా
సించుటయేగాక మనలను మనమే
ష్కరము. ఆత్మగౌరవములేని మనుజు
ముదాయముగాని పరులచే గౌరవింప
లు నిరసించుటకు గొన్నికారణము
మన్నవి. బ్రహ్మక్షత్రియ వైశ్యశూ
మ మనసభ్యత సమర్థించుచున్నదనియు
మ దమతమ స్వామ్యములలో విశేషతార
గలవనియు చెప్పుచున్నారు. బ్రాహ్మణులు
ల తామేయుంచుకొనిరట. విద్యనుంచుకొనిరి
నాశింపలేదుగదా! ఐహిక సౌఖ్యములన్ని
యు నితరులకు వదిలివైచిరని చెప్పుటకు సందియమేమి!
ఏదేశచరిత్రను శోధించినను వ్యవహారములయందించుక
వ్యత్యాసములుండకుండుట దుస్సాధ్యము. ఆంగ్లేయదేశ
మునందు 18వ శతాబ్దాంతమువఱకును విద్యయంతయు
దేశపుబ్రాహ్మణుల (పురోహితుల) చేతులలోనుండె
ఇతరులకు విద్యగఱుపరాదని వీరుచెప్పుచుండెడివారు.
స్థితిగతులుమారి విద్యావ్యాప్తి సమాన
స్త్రీపురుషులకుండు స్వామ్యముల యడల
తారతమ్యములే యాంగ్లేయదేశమునందుండె
షించుచున్నది. ఈవ్యత్యాసములెన్నడును
భవమునకుగాని, జాతీయజీవనమునకుగాని
కజాలవు. ఇట్టిభేదములెన్నున్నను, గాఢ
ము భారతవర్షమునందు కన్యాకుమా
నారాయణమువఱకు నొక్కవిధ
మగుజీవనచరిత్రము నొక్కరీతిని జరుపబడు దినచర్యయు
గానవచ్చుచున్నది. ప్రతిమనుజునకునుండు కుటుంబాను
రాగమునందును, ప్రజలందఱకును గలిగిన జాత్యుత్పత్త్యా
భిమానమునందును, వయోవృద్ధులయెడల జూపబడు న
త్యంతగౌరవము నందును, నాధ్యాత్మిక సౌఖ్యముకొ
ఱకు చేయబడు నింద్రియ నిగ్రహణమునందును దేశ
మంతయు జాత్యైక్యతను బ్రకాశింపజేయుచున్నది.
పుణ్యక్షేత్రములను దర్శించుటకై జనులొకప్రాంతము
నుండి వేరొకప్రాంతమునకు దేశాటనము సేయు
చు, తమసోదరులయొక్క సుఖదుఃఖములను దెలిసికొ
నుట కవకాశమును గలిగియున్నారు. జాత్యైక్యతకు
మఱియొకనిదర్శనము జాతీయపండుగలు. ఈపండుగలు ప్ర
త్యేకమొకశాఖకు చెందినవిగావు. జాతీయోద్ధారకులగు
రామకృష్ణులజయంతులు, సూర్యచంద్ర గ్రహణములు,
ఉత్తరాయణ దక్షిణాయనములు సంవత్సరాది మొదల
గునవి ప్రత్యేకమొకశాఖకే వర్తించునవిగావు. నవరాత్రి
మహోత్సవమునాడు జాతీయయోధుల దిగ్విజయములు
స్మరణకుదేబడుచున్నవి. పాడ్యమిమొదలుపున్నమఅమావా
స్యలవరకు ప్రతితిథియు నెద్దియో యొకపండుగదినముగ
నో [illegible] నో నలుపబడుచున్నది. ఆర్యస్త్రీ
చే నాచరింపబడు వ్రతములన్నియు స్త్రీజీవితమునకు మా
ర్గదర్శులగు మహాపతివ్రతల సచ్చరిత్రను ఘోషించుచు
న్నవి. ప్రతిమనుజుడును అనుదినము సంధ్యావందనముచే
యుచు త్రికాలములయందు తనదేశముభరతవర్షమనియు
భరతఖండమనియు, మేరుపర్వతమునకు ఉత్తరదిగ్భాగ
మో లేక దక్షిణదిగ్భాగమోయనియు స్మరణకుదెచ్చుకొ
నును. సప్తసముద్రములను సప్తపర్వతములను, ద్వాదశ
నదులను సేవించి, దేశముయొక్క యైక్యత గమనించని
వాడు పుణ్యాత్ముడు గానేరడు. భూమాత, గోమాత,
గంగామాతఅనుభావములు అత్యల్పకుటీరములనుండి పర్వ
తగుహలవఱకును వ్యాపించియున్నవి. భారతవర్షమునంద
లి వివిధప్రజలును గారిడీవాని చిక్కులోని వివిధాంశము
లవలెనున్నారు. అంశములను నెల్లజేర్చి ప్రధానవస్తువుగ
మార్చుటకు అంశములన్నియు గలియగలవు. నొక్కవి

షయముమాత్రము గోచరముకావలెను. ఎంతబలవంతుడైనను తనకు బలముగలదను నాత్మజ్ఞానములేనిచో నా పురుషునిజీవితము నిష్ప్రయోజనమగునుగదా? పూర్వజ్ఞానమును నాత్మజ్ఞానమును లేని జాతు లధోగతిపాలగుచుండుటకు సందియములేదు. పేరూ, కాంబోడియా కొచ్చిచైనా దేశము లిట్టియధోగతియందేయున్నవి. మనయౌన్నత్యమును మనమే గ్రహించనపుడు ఇతరులు దానిని గ్రహింతురా? ఆంగ్లేయదేశపురాజగు మూడవజార్జి (1760-1820) కాలములో అమెరికనులు స్వాతంత్ర్యమునకై పోరాడుచుండినపుడు వారు స్వపరిపాలనమును గావించుకొనజాలరని రాజుగారి మంత్రులెల్లరు నొక్కి చెప్పుచుండెడివారు. అట్లే కానడా, ఐయోనియను ద్వీపములు, జపాను, పర్షియా టర్కీ దేశములు తలలెత్తుకొనుటకు బ్రయత్నించినపుడెల్ల నితరులు నిరుత్సాహబఱచుచుండిరి. మఱియు మనదేశమునందు నంతఃకలహములు పెక్కులనియు నందుచే జాత్యైక్యత సమకూడదనియు జెప్పుదురు. కడచిన రెండువేల సంవత్సరములలో మనదేశముకంటె ఐరోపాయందే ఎక్కువయుద్ధములు జరిగెనని నొక్కి చెప్పగలము. ఆంగ్లేయదేశములోని "గులాబీపుష్పయుద్ధముల... నెక్కువ ఘోరయుద్ధములనుగాని నెపోలియనుచే గావింపబడిన నరహత్యలకన్న నెక్కువఘోరహత్యలనుగాని మనదేశమునందు జూచియుండలేము. ఫ్రాన్సుదేశములోని విప్లవమువంటి విప్లవమునుగాని ఆంగ్లేయదేశపురాజగు ఒకటవచార్లెస్ యొక్క హత్యవంటి హత్యనుగాని మనమెఱుగము. జర్మనీలోని 30 సం॥ల యుద్ధమువలన నాదేశములోని జనులలో నూటికి 80 మంది వంతున మృతినొంది దేశాభివృద్ధియంతయు 2 శతాబ్దములపాటు వెనుకకుబడెను. 1851 వ సం॥ కనంతరము చూడుడు. సిపాయిల తిరుగబాటుయిన వెంటనే క్రిమియాయుద్ధము ఫ్రాన్సు ఆస్ట్రియాయుద్ధము తరువాత అమెరికా సంయుక్తరాష్ట్రములలో బానిసత్వమును నిర్మూలము నేయుటకు జరిగిన 5 సం॥ల యుద్ధము పిమ్మట, ఇటలీలో గారి బాల్టీగారి చర్యలు, ఆస్ట్రి... ర్కీ దేశములకు జరిగిన యుద్ధములు, రు... ను, రుష్యాజపానులకును, జపాను ... ద్ధములు వీనివంటి యుద్ధము... డుండెను?

జాత్యైక్యతకు మనయనమ... నమునుగూడ నభ్యంతరములట. స[illegible]... నిచ్చునపుడే తెలియగలవు. ఇంక సోమరితన... డ్రివంటిరాజ్యాంగము అన్నిపనులను జక్కబెట్టి కార్యములను నిర్వహించుచుండ సోమరితనమ... సోమరితనము చురుకుతనము అనునవి ని స్వతస్సిద్ధములుగావు. ఒకప్రాంత... రియొకప్రాంతమున సోమరితనముగ గా... మనిన మనము సోమరులముగాము, ... రాజ్యాంగవ్యవహారముల నించుక యు... పూర్వము మేధాబలము నభిలషించిన ... ధ్యాత్మికానురతులగు మనము భౌతికప్ర... వర్తించు నీవ్యవహారములను నిరసనభావముతో మి. ఇంచుక ప్రయత్న[illegible] ...ము బొంద[illegible] ...ణ్యము [illegible] మెల్లుకవలు [illegible] ఒకజాతి [illegible] ...గుణములవలన [illegible] రమను మహాధామమును బొందగలుగుట దుస్సాధ్యముగాదు. వీనినభ్యసించుట కెక్కువకాలముగూడ పట్టదు. చిరకాలమునుండి జాతీయజీవనమునకు వలయు గుణసంపత్తినిబొందిన దేశములన్నియు మనకు మార్గదర్శకములుగనున్నవి వీనిచరిత్రలసహాయముచే మనలో సాధ్యముగనేగా ముగగూడనున్న జాత్యైక్యతాభవమును బెంప కొని మతాచారములయందును, సాంఘిక వ్యవహా లందును భిన్నముగనున్నట్టియు నింకను భిన్న యుండగోరునట్టియు హిందూ మహమ్మదీయ, పారసీకులెల్లరము మాతృపూజయందును, యందును భ్రాతృభావము నవలంబింపుకొ

...మజార్జిసార్వభౌమ ...వర్ణనప్రతిపాదక ...మాలిక.

...ర్యప్రకాశముగారిచే రచింపబడినది.

...లిప్తనవకాశ్మీర ద్రవార్ద్రిస్ఫుర ।
...డా శ్రితావన కళాస్తోకప్రవీణుండు స ।
...శౌరి శ్రీమహితు జార్జిచక్రవర్తిన్సుధీ ।
...మత గృహాంచత్స్వాంతుడైయెంతయుఙ్॥
...హనీయుని లలితగృహంబు విలాసవసతి ।
...పాళికేధీరుపత్కీర్తి వరగంధసారచర్చ ।
...లికేయనఘుశాసనలేఖవలపుక్రొన్నవలదండ ।
నేమహామహుని వంరక్షణదీక్ష శ్రీరామరక్ష ।
...సాంద్రభోగామరేంద్రు ।
...ర్యధుర్యు నహార్యధైర్యు ।
...ర్తి శ్రీజార్జి చక్రవర్తి ।
...డు సత్కారుణచేత నేలుగాత ॥ 2.

...నేధీరు డొగినలజ్ఞాఢా పతీమణివిమలగర్భామృతాబ్ధి ।
నేలపచ్ఛీలుండు మేరినారీమణీపాణి వారిజముగూర్మి ।
దెనేనృపోత్తముడువిద్వద్గణప్రణుతభాస్వద్గుణాభరణవితతి ।
చనేప్రభుప్రముఖుండుభుజపీఠిపర్వసర్వంసహాచక్రమెలమి ।
...పసలావనీంద్రు ।
నట్టినృప...
నతిరుచిరవేషు నురుసుధీ హసితశేషు ।
చారుతరకీర్తి శ్రీజార్జిచక్రవర్తి ।
నీశ్వరుడు పత్కారుణచేత నేలుగాత ॥ 3.

సీ॥ తనపదాబ్జములకువినతరాణ్మకుటరత్నప్రభల్ నీరాజనములుగాగ ।
దనపత్కృపారసంబునకఖిలాశ్రితావళిలసద్భాజనవ్రజముగాగ ।
దనసుగుణ లతావితానంబునకు గగనంబురుకాయమానంబుగాగ ।
దనశౌర్యవహ్నికుద్ఘతపరిపంథిబృందముహీనశుష్కకాననముగాగ
దనరునెవడుగ్ర వైరికాంతాదృగంత ।
...గలదశ్రుధారార్ద్రిసుతలుడట్టి ।
విపులదోర్వీర్యు శ్రీజార్జినృపతివర్యు ।
నీశ్వరుడు పత్కారుణచేత నేలుగాత ॥ 4.

...ంద్రభోగంబు బోలి పొల్పగుదన భుజములు భూభారమును భరింప ।
...లీల విలసిల్లుతనకను ల్నిత్యలక్ష్మీవాస నియతినింప ।
...ర్తి బోలుపొరుదనమోము స్మితచంద్రికాంకుర శ్రీవహింప ।
...బోల్చదనవక్షమలజయశ్రీపీఠి ననుకరింప ।
వరలునెవడు పమస్త విద్వత్ప్రశస్త ।
నిస్తులాస్తోక సుగుణమాణిక్యభూష ।
ణప్రభూషితు డట్టిజార్జిప్రభువరు ।
నీశ్వరుడు సత్కారుణచేత నేలుగాత ॥ 5.

సీ॥ శ్రీమించునెవ్వాని చెలువంబునిఖిలజనోత్కారంబునకు నేత్రోత్సవముగ
వరలునెవ్వాని సద్వాక్సమత్కృతి విబుధాళికికర్ణరసాయనముగ ।
జెన్నారునెవ్వాని జిహ్వాగ్రమువిధాతృకామినీనటికి రంగస్థలముగ
నెసగునెవ్వానిమానసమీశ్వర పదారవిందయుగ్మమున కిందిందిరముగ ।
నట్టిసజ్జనమిత్రు సుద్యచ్చరిత్రు
మదనసమరూపు నప్రతిమప్రతాపు ।
వరసగుణధాము శ్రీజార్జిసార్వభౌము ।
నీశ్వరుడు సత్కారుణచేత నేలుగాత ॥

సీ॥ ఎవనిరాజ్యమునీరజవనీచయప్రియాస్తమయంబెరుంగకగొమరుమీరు
నెవని ప్రజల్మహాహృద్యానవద్య విద్యోదారులైయొప్పచున్నవార
లెవనిదేశము జనహితనీతియుత రాజరాజిపంసేవ్యమై తేజమెసగు
నెవనిభూములు బుధస్తవనీయవరత్న పహితాకరశ్రేణి బూలినలరు
నట్టిఘనకరుణాస్వాంతు నమితశాంతు
నలఘుబలవంతు గుణవంతునరికృతాంతు
నురుయశఃకాంతు శ్రీజార్జిధరణికాంతు
నీశ్వరుడు సత్కారుణచేత నేలుగాత॥

సీ॥ శాంతుడై కరుణానిశాంతుడై యమలసుస్వాంతుడై యధిగతాశాంతుడగుచు
భవ్యుడైసుజన సంభావ్యుడైరాజసుసేవ్యుడై సత్కావిస్తవ్యుడగుచు
ధీరుడై యురుమేరుధీరుడై సద్గుణాధారుడై ...దారుడగుచు
...ధర్మవిజ్ఞాతయై నిర్ణయధాతయై ధనయుతునేతయగుచు
ప్రాజ్ఞుడైభూరిప్రజ్ఞా మనోజ్ఞుడై సు
శీలుడై శ్రీవిలోలుడై స్థిరయశోవి
శాలుడైతగు శ్రీజార్జిచక్రవర్తి
నీశ్వరుడు సత్కారుణచేత నేలుగాత॥

సీ॥ తమకులాచారధర్మములదప్పకజనుల్సదమలగతి జరించెదరుగాత
కరువువ్యాధులుపోరు గలుగకలోకంబు పాడిపంటలుగల్గి ప్రబలుగాత
నిరతంబువిద్యవాణిజ్యంబుకృషివృద్ధి బేర్చి ప్రజకు మేలుగూర్చుగాత
మహదయోమార్గధూమతరిస్ఫుర ద్వ్యోమయానప్రచారమేపారుగాత
నెల్లజనుల మహోల్లాసముల్లసిల్ల
భూరికృప జార్జిభూనేత బ్రోచుగాత
నమ్మహామతికఖిల భాగ్యమ్ములొసగు
నీశ్వరుడు సత్కారుణచేత నేలుగాత॥ ...

గీ॥ శారదాభూరితర కృపాసారగరిమ
రచనగావించె నీనవరత్నమాల
కవితనేమాన సూర్యప్రకాశనామ
ధేయుడు సుధీనికాయవిధేయుడగుచు॥

పురాతనపువైద్యగ్రంథకర్తలు.

మ.రా.శ్రీ, అఖండం-శ్రీరామశాస్త్రిగారిచే వ్రాయఁబడినది.

కల్యాణగుణుండును దయార్ద్రహృదయుండును యగు బ్రహ్మ తాను సృజించిన ప్రాణుల కాధారంబగు దేహము లారోగ్య స్థితిలో నుంచుటకు తగిన సాధనంబగు నాయుర్వేదమును, శల్యము, శాలాక్యము, కాయచికిత్స, భూతవిద్య, కౌమారభృత్యము, అగద తంత్రము, రసాయనతంత్రము, వాజీకరణతంత్రమని యెనిమిదిభాగ ములుగ రచియించి మానవుల సంరక్షణార్థము తన కుమారుఁడగు దక్షప్రజాపతి కుపదేశించెను. ఆదక్షుండు సూర్యపుత్రులగు నశ్వనీ దేవతలకును, అశ్వనీయులు సహస్రాక్షునకును, సహస్రాక్షుండు భారద్వాజునకును, భారద్వాజుం డాత్రేయ, అగ్నివేశ, భేశ, జాతు కర్ణ, పరాశర, ధన్వంతరి, చరక, సుశ్రుతుడు మున్నగు ఋషిశ్రేష్ఠుల కుపదేశించినటుల గ్రంథరాజంబులవలన వెల్లడి యగుచున్నది. ఈ ఋషిశ్రేష్ఠులు వైద్యశాస్త్రము నభ్యసించి వారివారికిగల యను భవమునుబట్టి వేరువేరు గ్రంథములను రచియించిమిగులవన్నె గాంచిరి.

అశ్వనీదేవతలు:—వీరు దేవవైద్యులుగనుండి కాయచికిత్స మీఁదను శస్త్రచికిత్సమీఁదను చికిత్సాతంత్ర మాదిగాగల యనేక వైద్యగ్రంథములను రచియించి మిగుల ప్రఖ్యాతి గాంచిరనియును యెట్టి భయంకరమైన వ్యాధులనైన నతి చమత్కారముగ చికిత్సించిరని యును ఋగ్వేదమునుబట్టి వెల్లడియగుచున్నది.

ఆత్రేయుడు:—ఈ ఋషిశ్రేష్ఠుండు రచియించిన గ్రంథము లలో నొకటి «ఆత్రేయ సంహిత»యను గ్రంథము అయిదుభాగములు కలిగి దాదాపు నలుబదియారువేల శ్లోకములతో విలసిల్లుచున్నదనియు ను, యిప్పుడున్న వైద్యగ్రంథరాజములలో నెల్ల నీయాత్రేయసంహిత మిగుల ప్రాచీనత వహించి యుండెననియును చెప్పుచున్నారు.

అగ్నివేశుడు:—ఈ ఋషివర్యుండు రచియించిన గ్రంథరా జము వైద్యమునం దసమాన ప్రజ్ఞగల చరకమహామునివలన సవరింప బడి యిప్పటివరకును చరకసంహిత యని చాల ప్రఖ్యాతి గాంచు చున్నది.

ఈచరకమహాముని:—విశుద యను మునికుమారుడై క్రీ॥ము॥ 320 సంవత్సరములకు పూర్వము వారణాసీ నగరమునందు జన్మించి నటుల చెప్పుదురు. ఆకాలములో నీచరకుని కంటె మించిన వైద్య శ్రేష్ఠుండు లేడనుట నిర్వివాదాంశము. ఈచరకుడు సకలశాస్త్రవే త్తయగు నాదిశేషునియొక్క యవతారమని వాడుకొనుచుండిరి. ఈ ఋషివర్యుఁడు రచియించిన వైద్యగ్రంథమగుచరకసంహిత- శ్లోక స్థానము, కల్పస్థానము, శిద్ధిస్థానము, నిదానస్థానము, విమానస్థానము, శరీరస్థానము, ఇంద్రియస్థానము, చికిత్సాస్థానముఅనియెనిమిది భాగము లుగలిగినూటయిరువదియధ్యాయములుగ వవరించివ్రాసెను. ఈసద్గ్రంథ ము కాయచికిత్సాది విషయములను బోధించుటయం దుత్తమమైనది. ఈ చరక సంహితను సంస్కృతభాషలోనుండి యెనిమిదవ శతాబ్దమం దరాబియా దేశస్థులు తమభాషలోనికి తర్జుమాచేసికొనిరి. అవిసెన్న, రాజిస్, సిరపియాను మొదలగువారు రచియించిన లాటినుభాషాగ్రం థములలో నీచరక మహాముని పేరు తరుచుగా కాన్పించుచున్నది. ఈ చరక సంహితను కలకత్తాయం దవినాశచంద్ర కవిరత్నగా రాంగ్లే య భాషలోనికి తర్జుమాచేసి యిప్పటికి మూడుసంతులు ముద్రింపిం చినారు.

ఈతని తరువాతవాడు సుశ్రుతుడు:—ఈమహానీయుడు శ్రీ రాముని కాలములోని వాడగు విశ్వామిత్రుని కుమారుండనియును తండ్రి యనుమతిమీఁద తన యేడుగురు సోదరులతోను కాశీరాజగు దివోదాసునియొద్ద వైద్యశాస్త్రము నభ్యసించెననియును చెప్పుదురు. దివోదాసుడు శస్త్రవిద్యయం దసమాన ప్రజ్ఞగలిగిన దేవ వైద్యుం డగు ధన్వంతరియొక్క యవతారమని వాడుచుండెడివారు. ఈ సు శ్రుతుడు ధన్వంతరిచే నీయబడిన యుపన్యాసములు మొదటి యాయు ర్వేదాను సరణముగ మార్పులుచేసి «సుశ్రుత సంహిత» యను గ్రంథ రాజమును రచియించెను. ఈగ్రంథము శస్త్రచికిత్సాది విషయ[illegible] ను, శరీరశాస్త్రవిషయమైన సంగతులను బోధించుటలోను నుత్తమ మైనది. ఇది శస్త్రవైద్యమునకు గొప్ప ప్రమాణగ్రంథముగా హిందూ వైద్యులవలన మిగుల కొనియాడబడుచున్నది. ఈగ్రంథమునందు రో గాములు వెంటనే కుదురుట కనేకములైన యంత్రసాధనములు విశే షముగ చెప్పబడినవి. ఈసుశ్రుత సంహిత క్రీస్తుపుట్టిన తరువాత 800 సంవత్సరములకు ఆరాబియాభాషలోనికి తర్జుమా చేయబడెను.

వాగ్భట్టాచార్యుడు:—ఈమహానీయుడు క్రీస్తుపుట్టుటకు ముం దు రెండవ శతాబ్దములో ప్రసిద్ధిచెందెను. పడమటి యిండియాలో నిదగు సింధుదేశములో జన్మించెను. ఈయన రచియించిన గ్రంథము «అష్టాంగహృదయము» తనకు పూర్వీకులగు చరక, సుశ్రుత అగ్నివే శ, భేలమున్నగు ఋషిశ్రేష్ఠులు రచియించిన గ్రంథరాజంబుల నను

గీ. ఓపికను బాపు, బుద్ధినినూఁపు, సుఖము నాఁపు, నురుపాపములఁ గూర్పనోపు, నయము

ప్రాపుఁ బెడఁబాపు, రూపును మాపు, నౌర! కోపమునుబోగ తాపంబు దాఁపవలదె? కో.శ్రీ.సు.వే.

సరించి చక్కని మార్పులతో రచియించి పూర్వపు వైద్యగ్రంథము లన్నిటికి ఖ్యాతిదెచ్చెను. మఱియు నీయన «అష్టాంగసంగ్రహ»మను ఇంకనొక గ్రంథమునుగూడ రచియించెను.

మాధవాచార్యుడు:—ఈమహనీయుడు ప్రస్తుతము గోలకొండయని పిలవబడుచున్న కిష్కింధ యందు పండ్రెండవ శతాబ్దమందు జన్మించెననియు విద్యానగర రాజగు వీరబుక్క రాజునకు ప్రధానమంత్రిగా నుండెననియు తెలియుచున్నది. ఋగ్వేదమునకు వ్యాఖ్యానకర్తయగు శాయనయొక్క సోదరుండు. ఈమాధవాచార్యుఁడు హిందూవేదాంతముమీద «మాధవ వేదార్థప్రకాశ» మను గ్రంథమును, భాషావిషయమై «మాధవవృత్తి» యను గ్రంథమును, వైద్యమువిషయమై «మాధవనిదాన» మను గ్రంథమును, జ్యోతిషము విషయమై «కాలమాధవము» అను గ్రంథమును, న్యాయశాస్త్రము విషయమై, «వ్యవహార మాధవము» అను గ్రంథమును రచియించి మిక్కిలి వన్నెకెక్కెను. ఈమాధవనిదాన మందు రోగోత్పత్తియును వానిలక్షణములును వివరముగా వ్రాయబడియున్నవి. ఇయ్యది రోగనిదానమునందు ప్రబల ప్రమాణ గ్రంథమనుట నిర్వివాదాంశము. రోగనిదానమునందు మాధవాచార్యునికిని, రోగి నేయేయవస్థలయందే ప్రకారము కాపాడవలెనో వైద్యశాస్త్రవిధులను బోధించుటలో వాగ్భటాచార్యునికిని, చికిత్సవిషయమై చరకాచార్యునికిని చాలినవారు లేరు. ఈమాధవాచార్యుడు తనవార్ధకదశలో సన్యసించి విద్యారణ్యుండని పేరుబడసెను

భావమిశ్రుడు:—ఈవైద్యశ్రేష్ఠుండు 1550 వ సంవత్సరము లో మద్రదేశములోనుండి చాలప్రఖ్యాతిగాంచెను. భావప్రకాశమను గ్రంథమును రచించెను. పూర్వము ప్రసిద్ధిగాంచిన వైద్య శ్రేష్ఠులందరి యనుభవమును తనగ్రంథములో సంగ్రహముగ వివరించివ్రాసెను. హిందూదేశమునందలి వైద్యులవలన యీభావప్రకాశమను గ్రంథమత్యంతోపయుక్తమైనదనియును, బాహుళ్యమగు నార్యవైద్యగ్రంథసముదాయమునుండి యుపయుక్తంబగు విశేషాంశంబుల నిందుచేర్చెను. ఈభావమిశ్రుడు కాశిలో నివశించి యుండెననియును పెక్కుమంది విద్యార్థులీతనిచెంత నుండిరనియును చెప్పుదురు.

శార్ఙ్గధరుడు:—ఈతండు యిరువదియధ్యాయములు కలిగిన «శార్ఙ్గధరసంహిత» యనుగ్రంథరాజమును యుపయుక్తంబగు విశేషంబులను జూపుచురచించెను.

మరియును వైద్యామృతమును రచియించిన భట్టమోరేశ్వరుడును, వైద్యజీవనమును రచించిన లోలంబరాజును, చికిత్సాసంగ్రహమును రచించిన చక్రదత్తుడును చక్రదత్త, ముక్తావళియను గ్రంథములను రచియించిన చక్రపాణియును, చికిత్సాసారంబును రచియించిన గోపాలదాసుండును, అగ్నిపురాణమును రచించిన వ్యాసుండును, అమృతసాగరమును రచించిన ప్రతాపసింగుడును, యింకలెక్కలేని వైద్య గ్రంథకర్తలురచించిన గ్రంథరాజంబులు పెక్కులున్నట్టుగాన్పించుచున్నది. ఒక్కొక్కటి యొక్కొక్క విషయమును గూర్చివిశేషముగ బోధించుచుండును. శస్త్రచికిత్సాది విషయములను బోధించుటకు «సుశ్రతసంహిత» యుత్తమమైనది. కాయచికిత్సాదివిషయములనుబోధించుటకు చరకమనునది శ్రేష్ఠము. శాస్త్ర రహస్యములనుబోధించుటలో అష్టాంగహృదయము, అష్టాంగసంగ్రహము, అను గ్రంథంబులును రోగముల లక్షణములు నిదానమును తెలియజేయునది మాధవనిదానమును, రసములు, ఉపరసములు, లోహములు, నవరత్నములు, వీనిభేదములు, సమ్మేళనములు, మారణాద్యుపాయములనుబోధించునవి రసరత్నసముచ్చయము, రసరత్నాకరము, నాగార్జునీయము మొదలగుగ్రంథంబులును ప్రసిద్ధిజెందియున్నవి. బాహుళ్యమగునీవైద్యశాస్త్రముతరచినకాలదిని గ్రంథకర్తలును, గ్రంథములును వెల్లడియగుచున్నవి. వైద్యగ్రంథములన్నియును సంస్కృత భాషయందుండుటచేతను, ఆట్టిసంస్కృతభాష నభ్యసించువారలు వేయింటికొక్కరైనను లేకుండుటచేతను యత్యంతోపయుక్తంబగు వైద్యగ్రంథరాజముల నామములైనను తెలుసుకొనలేనట్టి యసమర్థులమైనందులకు చింతింపవలసిన యవస్థలో నున్నారము.

హిందూదేశవాసులమైన మనమందరమును సమస్తమునుండియు ననుభవింపవలసిన రీతిగననుభవింపలేకున్నాము. పరోపకారపారీణులగు ధనవంతులగు జమీందారులు హిందూవైద్యులకు తగుసహాయమొనరించి యాయుర్వేద మెల్లతావులయందును వెల్లడియై హిందూదేశమందారోగ్యదేవత తాండవమాడునటులజేసి యాయుర్వేదమునకుపూర్వపు మహోన్నతదశ వచ్చునటుల ప్రయత్నించు సద్బుద్ధి భగవంతుడు కలుగజేయుగాత!!

అమృతాంజన మమృతముతో సమమైనది. దీనివెల ౦-౨-౦.

కీర్తిశేషులైన జెంసెట్జీ నస్సర్వాంజీ టాటాగారు.

సర్ చిమ్నాభాయి మాధవలాల్ గారు. (కటు)

షర్ కరింభాయి ఇబ్రహీం (బారొనెటు)

రతన్ టాటాగారు.

రాజా రవివర్మగారు.

డాక్టరు ఆనందకుమారస్వామిగాగారు.

రవేంద్రనాథ్ టాగోర్ గారు.

ఆర్. వెంకయ్యగారు.

168(c)



కీర్తిశేషులైన గంజాం వెంకటరత్నం పంతులుగారు.

లాలా లజపతిరాయిగారు.

బాబు బిపిన్ చంద్రపాల్ గారు.

కీర్తిశేషులైన పల్లె చెంచల్‌రావుగారు.

కీర్తిశేషులైన అకవపల్లి సుబ్బారావుగారు.

కీర్తిశేషులైన గాజుల లక్ష్మీనరసు శెట్టిగారు.

శ్రీమాన్ తల్లాప్రగడ సుబ్బారావుగారు.

హిందూదేశాభ్యుదయమునకు స్త్రీలెట్లు తోడ్పడగలరు.

శ్రీమతి, కళ్ళేపల్లి, వెంకటరమణమ్మగారిచే వ్రాయబడినది.

ఇలావలయమ్మునంగల దేశమ్ములన్నిటికన్న మున్నె మహోన్నతదశయం దుండియుండినది హిందూదేశము. అయ్యది యిపుడతి నీచదశయందుండి యున్నయది. దాని నభ్యుదయమునకుఁ దేవలయునని దేశాభిమానులు పలువిధములగు ప్రయత్నము లొనరింపుచున్నారు. గాని సఫలీకృత మనోరథులు కాజాలకున్నారు. అందుకు స్త్రీలతోడుపాటు లేకపోవుటయే మూలకారణమని చెప్పవచ్చును. ఆమాటప్రస్తుతకాలపు హిందూసుందరుల స్థితిగతులనుఁబట్టి పరిహాసాస్పదముగాఁ దోచకమానదు. సర్వసాధారణములగు కార్యాలోచనములయందు సహితము "స్త్రీబుద్ధిః ప్రళయాంతకమ్మ"ని తృణీకరింపబడుచున్న యీపాడుకాలమున నాడువారి తోడుపాటు లాభకారియనిన నమ్మువారు నూటికొక్కరైన చిక్కరు. అయినను చక్కగావిమర్శించిన నిజము తేటతెల్లము కాకపోనేరదు. అందుకు పూర్వకాలముయొక్కయు, ప్రస్తుత కాలముయొక్కయు, స్త్రీలచరిత్రములను వారియుచ్చనీచములకు కారణములను తెలిసికొనుట యావశ్యకముగాన వానిని సంక్షేపముగా నుదహరించెదను.

పూర్వకాలమున సర్వవిషయములలోను, స్త్రీలు పురుషులతో సమానమగు స్వాతంత్ర్యములను కలిగియుండిరి. అందుచే నపుడు వేదద్రష్టలు, మంత్రకర్తలు, బ్రహ్మవాదినులు, తత్వకోవిదలు, ధర్మోపదేశినులు, యోగినీమణులు, బ్రహ్మచారిణులు, పండితలు, కవయిత్రిలు, వీరాగ్రగణ్యలు నగు సతీతిలకములుండిరి. కాబట్టి పురుషులు స్త్రీలసహాయములేక నేకార్యమునుగాని చేయసాహసింపకుండిరి. తుదకు నిత్యకర్మలగు స్నానసంధ్యాద్యనుష్ఠానములనేనియు చేయలేదని వారిచే గల్పింపబడిన "ధర్మపత్నీసమేతోహమ్మ"నుసంకల్పవిధానమే యడుగక నుడువుచున్నది. మరియు గృహిణియన పురుషుని యర్థాంగియనియు, రాజనదగు పురుషునికి మంత్రివంటిది భార్యయనియు నేడును వాడుకలోనున్న విషయమగుట దానినిగూర్చి విస్తరించివ్రాయుట యనవసరము. అట్టిసమాన స్వాతంత్ర్యములవలన నప్పటిభారతీయులందరు నన్యోన్యానురాగముగలిగి స్వార్థపరత్వమను మాటనెరుగక కొందరు విద్యవలనను కొందరుపరాక్రమమువలనను, మరికొందరు వాణిజ్యమువలనను, తక్కినవారు వ్యవసాయమువలనను విత్తమార్జించి దేశము నత్యున్నతదశకు దెచ్చిరి.

కొన్నిశతాబ్దములక్రిందట దినముల సామాన్యతనుఁబట్టి మనదేశము తురకలచే పరిపాలింపబడినది. వారి దుండగములవలన, పురుషులకుఁ బ్రాణములను, స్త్రీలకు మానములను గాపాడుకొనుటయే దుస్తరముగా నుండెను. అందువలన నాకాలమునకుఁ దగు సంస్కరణము లొనరింపబడెను. వానిలోనొకటి బాలికావివాహము. దీనిని ప్రబలజేయుటకు వివాహము కానంత వరకు స్త్రీకి చెల్లదగిన "కన్యా" శబ్దము పదిసంవత్సరముల బాలిక కభిధానమని పరాశరులును "అష్టవర్షాభవేత్కన్యా" యని మరికొందరును స్మృతులను కల్పించిరి. అందువలన బాలికలకు పరిణయములు బలవంతములయ్యెను. పసికూనల వివాహములు ప్రామాణ్యములయ్యెను. ఇట్టిమార్పువలన స్త్రీలకున్నతవిద్య లభించుటకు వీలులేకపోయెను. అల్పవిద్య ప్రమాదకరమని కుకవులవలన ననుభవపూర్వకముగా గ్రహించిన విద్యాధికు లల్పవిద్య నాక్షేపించిరి. దానినాధారము చేసికొని కొందరు స్త్రీవిద్యనే దూషించిరి. అందువలన స్త్రీలు జ్ఞాననేత్రహీనులై "విద్యావిహీనః పశుః" అనునటుల పశుప్రాయులైరి. కాలానురూపము

గఁ జేసికొనిన స్వయంకృతాప రాధమువలన పురుషుల ర్ధాంగియగు సన్మంత్రిని చెడగొట్టుకొనిరి. అందువలన సంసార భారమంతయు వహింపవలసిన వారలై దేశాభ్యుదయమునకు వలయు పనుల నొనరింప నశక్తులయిరి. మూర్ఖురాండ్రగు స్త్రీలు స్వాతంత్ర్యమునుఁ గోలుపోయి పారతంత్ర్యమువలన పురుషులచేతి కీలుబొమ్మలై దాస్యమే వృత్తిగానుండిన శూద్రులవలె నాదరింపబడిరి. మరియు పురుషులు తమకార్యములను సాధించుకొనుటకు సాధనములుగా నుపయోగింప బడుచుండిరి. పౌరుషముగల రాజులు సహితము తమ కన్యకలఁదురకల కొసంగి తమరాజ్యములను ప్రజలను కాపాడుకొనమొదలుపెట్టిరి. ఇట్టి చర్య, నీతిబాహ్యము కాదని సాధించుటకు, శ్రీహరి జగన్మోహినియై దుష్టులగు రాక్షసుల వంచించి సురలకమృతమొసఁగెననియు, బ్రహ్మదులు తిలోత్తమను సృష్టించిలోకకంటకులగు సుందోపసుందుల సంహరింప గలిగిరనియు, దేవేంద్రుడు రంభాద్యప్సరసల సహాయమున తన కార్యముల సాధించుకొను చుండుననియు, మొదలగు పురాణగాథలు కల్పింపబడినవి. వాని నాధారముచేసికొని కొందరు కుత్సిత పురుషులు స్త్రీల నెట్టినీచములు, హేయములు, నీతిబాహ్యములు నగుపనులకులోబరచిరో తలచుకొనిన, నెట్టి కఠినహృదయునికంటనైన నీరుకారక మానదు. దానిఫలితమే మనదేశమున వెలయాండ్రకుల మొకటి కలుగుటకును, కన్యావిక్రయమను నాచారము ప్రబలుటకును సందిచ్చినదని తోచుచున్నది. ఇట్టి కారణములవలన మనలోని నీతిబంధనములు శిథిలములై, జాతిబంధనలు దృఢపడి, పరస్పరమైత్రికిబదులు ద్వేషములునుదిరియైకమత్యము బొత్తిగానశించి, జనుల శరీరసామర్థ్యము తగ్గి రోగములంకురించి, కాటకములు ప్రబలి దేశము ధనహీనమగుటచే ప్రజలు స్వధర్మములను మరచి, సేవకావృత్తియే జీవనాధారము జేసికొని, పరతంత్రులై దేశము నతి నీచదశకుఁదెచ్చిరి.

“నృణాతి నయతి స్వవశం పురుషమితినారీ” పురుషునిస్వవశమందుంచుకొనినది గాన “నారి” యనబడుచున్నది. “పురంగృహం ధరతీతిపురంధ్రీ” పురమనగా గృహము. దానిని భరించునది పురంధ్రి. అని వ్యుత్పత్త్యర్థములు. ఇట్టి స్త్రీలయభిధానములను బట్టియాలోచింపగా స్త్రీలు గృహములకు రాణులైయుండుటయు, పురుషులు వారికివశులైయుండుటయు, భగవద్దేశమనగా ప్రకృతిలక్షణమని స్పష్టమగుచున్నది. దానిని పురుషప్రయత్నములు మార్పజాలవు. కాబట్టి కందుకము క్రిందవేయబడినను, మీదికెగురు నట్టుల స్త్రీలధఃపతితలైనను గృహములకు రాణులుగానేయున్నారు. నిండుసభలలో గంభీరములగు వాక్యములతో నుపన్యసించు మహానుభావులగు పురుషులు లోలోపల నాడువారి మూఢతకు లోబడి తమ మనోసాక్షి కనుగుణ్యమగు ప్రవర్తన నవలంబింపజాలకున్నారు. పురుషులకిది నీచురాండ్రగు మాస్త్రీల సహవాసదోషముగాని వేరొకటికాదు.

పురుషులకు స్త్రీలసహవాసము విధాయకకృత్యము. స్త్రీలు బుద్ధిహీనలైయున్నారు. “సహవాసయాదోష గుణాభవంతి” యనుటచే భ్రమరకీట కన్యాయానుసారముగా వీరేవారగుచున్నారు. ఈవిపదంబుధినుండి తరించుటకు స్త్రీలమూర్ఖతను తొలగించుటకు ప్రయత్నించుటకన్న సాధనాంతరములేదని నాతాత్పర్యము.

సద్బుద్ధివలనగాని స్త్రీలమూర్ఖత్వము పోనేరదు. ఉన్నతవిద్య లేకసద్బుద్ధిరానేరదు. స్త్రీలకున్నతవిద్య లభింపజేయవలెనని నర్సాపురపు స్త్రీవిద్యాభివర్ధనీ సమాజమువారు స్త్రీలకు పరీక్షలను, పారితోషకములను కల్పించి ప్రోత్సాహపరచుచున్నారు.(విజ్ఞానచంద్రికా పరిషత్తువారింగ్లీషు తెలియని యాంధ్రజనులలో స్త్రీలనొకతరగతిగా నెంచకపోవుట శోచనీయము.) ఇదియు నభ్యుదయ సూచకమేగాని బాలికావివాహముల ప్రాబల్యముడుగంటువరకు స్త్రీలకున్నతవిద్య లభించుట కలలోనివార్తయని నాయభిప్రాయము. కనుక దేశాభ్యుదయ మొనరింపగోరువారు మొట్టమొదట బాలికావివాహముల నిరుత్సాహపరచుటకు వలయునన్ని ప్రయత్నము లొనరింపవలెను. మనగ్రంథముల యందెచ్చటను గానరాబట్టి దురాచారమునుమాని నీతిబాహ్యముకాని సదాచార మవలంబించుటకు, కన్యావిక్రేతలు తప్ప తక్కినవారు వేరు

కంజవేయరు. ఆప్రయత్నము సఫలమగుటవలన నబలలు విద్యావతులు, సుగుణవతులు, ననుకూలవతులు నబలలునై ప్రస్తుత మర్థాంగహీనులైయున్న పూరుషుల పూర్ణాంగులంజేసి వారిపైనున్న సంసారభారమున పాలుగొని సన్నంత్రులై దేశాభ్యుదయమునకు తోడుపడగలరు.

పైనుదహరింపబడిన సంగతులవలన స్త్రీలెటుల తోడ్పడగలరను నంశమూహించుకొనదగియున్నను చదువరులకుం దేటతెల్లముగాఁదెలియుకొరకుఁ గొన్నిటినైనను వివరించి చూపవలసియున్నది.

1. "మహాజనోయేనగతస్సపంథా":— లోకులు మహాజనులమార్గముల నవలంబించెదరు గనుక లోకోపకార పరాయణులగువారు సత్యమనియు, లోకోపకారకమనియు, తాము దృఢముగా నమ్మినదానిని తామాచరింపుచు లోకమునకు నేర్పవలయును.

2. దేశాభ్యుదయమునకు సంఘముప్రధానము. సంఘమున నైకమత్యము మూలము. గనుకనే, రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు, రామకృష్ణసాత్యకులు, పంచపాండవులు, మొదలగు మనపూర్వపురుషులు, భిన్నోదరులైనను "అన్నదమ్ములసరాగమువారలదే సుమీ" యనునటుల ప్రవర్తించి లోకమునకు నైకమత్యమును నేర్పిరి. ప్రస్తుతకాలమున నన్నదమ్ముల శత్రుత్వమే బలకరముగానున్నది. అమ్మ నమ్మాయని పిలువజాలక నూరనమ్మాయని బిచ్చమెత్తువానివలె మనవారు సోదరులను సాధింపగోరి పరులకు పాధేయులై పడరానిపాట్లంబడి తుదకు ధనహీనులై చెడిపోవుచున్నారు. ఇట్టిశత్రుత్వము మూర్ఖలగు భార్యలవలన నంకురించి దినదినాభ్యుదయమొంది యేకగర్భ జనితులగు ప్రియసోదరుల భిన్నకుటుంబములుగా చెదరగొట్టి చెరచుచున్నది. అట్టివారు దేశమున నెటుల నైకమత్యమును నెలకొల్పగలరు. భార్య విద్యాధికురాలైనచో సుగుణవంతురాలై, భగవంతునివలె మగనిని, పితరులవలె నత్తమామలను, సోదరులవలె నాడుబిడ్డలు, తోటికోడండ్రు బావమరదులు మొదలగు వారలను బిడ్డలవలె పరిజనులనుభావించి వారియోగక్షేమములను పాంచాలరాజపుత్రికవలె పరామర్శింపుచు గృహమ్మున నంతఃకలహమ్ముల కెడమీయక నైకమత్యమును నెలకొల్పి వంశాభివృద్ధిచేయగలదు. భార్యయొకర్తుకయే యింతపనిచేయగలదన్నపు డింటనుండు నాడువారందరు నట్టివారేయైనచో చెప్పవలసిన దేముండును. అట్టి చెలుల తోడుపాటువలన పురుషులకు దేశాభ్యుదయమొనరించు పని కరతలామలక మన్న నతిశయోక్తికానేరదు.

ఏకార్యమొనరించుటకేనియు, ధనమావశ్యకము. "ధనమూలము జగమంతయు ధనవంతున కిష్టమగు పదార్థములెల్లం తనచేతిలోనివి" అనియు, "మనుపీనుగునిర్ధనుండు మదిబరికింపన్" అనియు, "నానాగుణగ్రణముకాంచనమ్మునిలచుర్" అనియు, ననుభవపరులగు మనపూర్వులనిరి. అట్టిధనము మనదేశమున నామావశిష్టమయినది. స్త్రీలమూర్ఖతవలనఁ గలుగు నన్నదమ్ముల శత్రుత్వమువలన చెడిన పితురార్జితముగాక, స్వార్జితమును స్త్రీలమూర్ఖతవలననే చెడుచున్నది. ఎట్లనగా, తమ బాలికలకు వరునినిర్ణయించునపుడు పెక్కు నగలుపెట్టగలవాని కొసగుటకు ధనికులయొక్కయు తమ్ము నేడువారమ్ములనగలతో నలంకరించుకొనుటకు తగినంతసొమ్మొసగగల వానికిచ్చుటకు బీదలయొక్కయు నాడువారు పట్టుపట్టి సాధించుకొనుచున్నారు. అందువలన సకలకార్యసాధనమగు ధనమును పురుషులు తోలుదొత్తనే గోలుపోవుచున్నారు. ఈ నగలను నవి, పొత్తిళ్ళలోని పసికూనమొదలు ముక్కాలిముసలివరకు క్రమక్రమముగా చెరిపించి చేయించబడుచుండును. ఇట్టిమాభూషణాభిలాషచే షరాబులు స్వర్ణకారులు, తస్కరులు మొదలగువారు ప్రబలుచున్నారు. మరియు వివాహాది శుభకార్యములయందు సంతర్పణలు సానిమేళములు, సంభావనలు మొదలగు నపాత్రదానములు మాపట్టుదలలవలననే చేయబడుచున్నవి. మన బ్రాహ్మణులుతప్ప తక్కినజాతులవారు కష్టజీవులై యున్నారు. సోమరులమగు మనబ్రతుకుకొరకె మనపెద్దలు వ్రతములను "వ్రతానాముత్తమంవ్రతం" అనిలెక్కకెక్కువగాఁ గల్పించినట్లు తోచుచున్నయది. దానివలన "వేలాముచెట్టి" గా, మేమే దానధర్మముల పేరుపెట్టి శిష్టాచారమని ధనవ్రియ మొనరింపుచున్నాము. మరియు బుద్ధిలేని ముద్దియలమగుటచే నింటనేరి కేవిధమగు

ఱబ్బువచ్చినను దిగులొంది దేవతావిగ్రహములకు ముడుపులనియు, నిలువుదోపులనియు సెంతయోసామ్ము వమ్ము చేయుచున్నారము. ఇట్టిదురాచారముల కొడిగట్టుకొని "తాచెడ్డకోతి వనమంతయు చెరిచె" ననునటుల పూజ్యులగుపురుషులను సహితము మూఢత్వములో జిక్కజేయుచున్న మేమున్నత విద్యావతులమైనచో ధనప్రవాహమునకు చెలియలికట్టవలె నడ్డుపడిన తోడుపాటుకాదా?

"నీతియె తోడవందరకును":-పరిశుద్ధప్రవర్తనయే ప్రతివారికి భూషణము. నీతిచెడినజాతి యధోగతిపాలగునని, యీజిప్టు రోము మొదలగుదేశచరిత్రలవలన మనకు తెలియుచున్నది. అట్టినీతి మనదేశమున గగనారవిందమైయున్నది. అయ్యొ నీతులవివరముగా వ్రాయుట సిగ్గులచేటు. అందులో ముఖ్యమైనది యసత్యవాక్యము. ఇట్టివన్నియు శిశుసంరక్షణకు పట్టముగట్టుకొనిన మూఢత్వవలన నుగ్గుపాలతో నేర్పుకొనబడి క్రమక్రమాభివృద్ధినొంది ప్రజ్వరిల్లుచున్నవి. స్త్రీలు సద్గుణాలంకారలైనచో బాహ్యాలంకారములగోరి ధనవ్రయ మొనరింపకుండుటయేగాక బాల్యంబున ననీతియంకురింపకుండునటుల తమపాపల కాపాడి తద్వారా దేశాభ్యుదయమునకు తోడ్పడగలరు.

సమస్తదేశములవారికంటె మనదేశీయులు బలహీనులైయున్నారు. శౌర్యధైర్య సాహసాదిగుణములయందు సహితము వెనుకబడియున్నారు. ఇయ్యది ప్రాపంచకజ్ఞానమావంతయు లేనట్టియు నవయవములన్నియు స్ఫుటముగా నేర్పాటుకానట్టియు పండ్రెండేండ్ల బాలికకును పదునాలుగేండ్ల బాలునకును గలుగుచున్న సంతానమువలన నగుచున్నదని బుద్ధిమంతులకొప్పుకొనక తప్పదు. స్త్రీలున్నతవిద్యావతులైనచోనిట్టిదురాచారముల కొడబడక బలవంతులు వీరాగ్రేసరులు శౌర్యధైర్యసాహసాది గుణసమేతులు నగు పితరులను భ్రాతలను పతులను గలిగి తోడుపడుదురు.

దేశాభ్యుద యమునకు భంగకరమగు సోమరితనము మాకునైజగుణముగా పరిణమించినది. అందువలన మా దేహములారోగ్యస్థితి యందుండక,నబలలమనిపిలువ బడుచున్నారము. నారిగర్భ జనితులగు వారబలలుకాక నబలులగుట యసంభవము. పనిలేక నింటగూర్చుండి ముఖస్తుతులొనరించు నపాత్రులకు దానధర్మములొనరించి, లోకులను సహితము, సోమరి పోతులను జేయుచున్నారము. అందువలన "నువనయనమునాటిమాటయున్నదినుమ్మా" అని మనలోభిక్షాటన మొకవృత్తియైనది. అదియే పెక్కుదుర్గుణముల కాలవాలమై, మనలను హీనదశకుఁదెచ్చినది. స్త్రీలుప్రాపంచక జ్ఞానముగలవారైనచో తా మెద్దియోకృషిచేసి, ధనవ్రయమున కడ్డుపడుట యేగాక,నితరులకునునేర్పి పాత్రదానమొనరింపుచు నపాత్రుల నిరుత్సాహపరచి, దేశమున నాటికొనియున్న దురాచారములను పోగొట్టుటకు, తోడుపడగలరు.

పై నుదహరించిన వానివలన సంసార నాటకము ప్రదర్శించుటకు భగవంతునిచే నియమింపబడిన సూత్రధారులు, స్త్రీలనియు, వారియోగ్యతా యోగ్యతలే,దేశమభ్యుదయమందుటకును, క్షీణించుటకును కారణములనియు స్పష్టమగుచున్నది. త్రికాలముల యందును స్త్రీల తోడుపాటుండియే యున్నది. భూతకాలమున స్త్రీవిద్యాస్వాతంత్ర్యములవలన, నభ్యుదయమంది, వర్తమాన కాలమున, స్త్రీలయవిద్యాపారతంత్ర్యము వలన క్షీణించుటను మనమువినియు కనియు నున్నారము. భవిష్యదభ్యుదయమునకు స్త్రీలయోగ్యతయే యాధారమై యున్నది.

గ్రహచార వశమ్మున, నవతి పుత్రుడగు శ్రీరాముని నరణ్యమ్మునకంపిన కైకతో పుత్రుడగు భరతుడేకీభవించినచో, నావంశమధః పతితము కావలసినదే. అందుకు తనపుత్రుడగు లక్ష్మణుని రామునితో నడవికిపంపి కైకేయీ భరతులకు, పశ్చాత్తాపము గలిగించి, యైకమత్యము నెలకొల్పి తద్వంశాభ్యు దయమునకు తోడుపడినది సుమిత్రయేకదా? అరణ్యావాసమ్మున ద్రౌపది తోడుపాటు లేకుండిన, పాండవుల యైకమత్యముచెడి యుండును గదా? చంద్రమతితోడు పాటిలేనిచో హరిశ్చంద్రుని సత్యవ్రతము నెరవేర్పబడియుండునా? నలుని పునరభ్యుదయమునకు దమయంతి తోడుపాటేకదా! వేయేల! సృష్టిస్థితిలయకరులగు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, సరస్వతీ, లక్ష్మి పార్వతుల తోడుపాటులేక తమతమ పనులొనరింపలేరు కదా.

కాబట్టి స్త్రీల తోడుపాటులేకనే కార్యమును కానేరదు. వారి మూఢాంధకారము, జ్ఞానజ్యోతివలన పోగొట్టబడినచో దేశాభ్యుదయమునకు తోడుపడ గలరని, నానిశ్చితాభిప్రాయము. దీననేమి పొరపాటు లున్న మన్నింప విద్యాధికుల బ్రార్థించు చున్నాను.

గవర్నమెంటువారి వేసవియాత్ర.

మ.రా.శ్రీ, గౌరవనీయులైన మోచెర్ల రామచంద్రరావుగారిచే వ్రాయఁబడినది.

మనదేశమునందు ఇండియా గవర్నమెంటువారును, చెన్నపురి, బొంబాయి, సంయుక్తరాష్ట్రములు మొదలగు రాష్ట్రప్రభువులును రాజ్యపరిపాలన కుపయోగపడు యావన్మంది ఉద్యోగస్థుల సహితముగా ప్రతిసంవత్సరము వేసవియందు తమతమ రాజధానులను వదలి కొండలమీదనున్న యితరపట్టణములకుబోయి, సంవత్సరములో సగభాగ మచ్చటనేయుండుట కొన్నిసంవత్సరములనుండి మామూలయినది. ఈయాత్రయనునది ప్రప్రథమమున గవర్నరుగారు ఒకసెక్రెటరీయున్ను యిద్దరుముగ్గురు గుమాస్తాలున్ను అయిదారుగురు బంట్రౌతులవలన మాత్రమేచేయబడి, వారుమాత్రము ఒకటిరెండుమాసములుకొండలమీదనుండి, కొదువయావన్మంది, గవర్నమెంటుఆఫీసర్లున్ను రాజధానియందే యుండుట జరుగుచుండెను. ఇటీవలక్రమక్రమముగా, గవర్నమెంటు యావత్తును అందరుసెక్రెటరీలున్ను వారివారి గుమాస్తాలున్ను యింకొవిశేషజనమున్ను వెళ్లుటయున్ను సంవత్సరమునందు ఆరుమాసములకుపైగా కొండలయందుండుటయును కొదువకాలము మాత్రమే, రాజధానిలోనుండుటయును జరుగుచున్నది. ప్రస్తుతము మద్రాసు గవర్నమెంటులోని ఒకటి రెండు డిపార్టుమెంటులు పూర్తిగాయావత్కాలమును కొండలమీదనుండుట కేయేర్పాటుచేయబడినది. ఈకొండలప్రదేశములు జనులు సామాన్యముగా వెళ్ళుటకువీలులేనివిన్ని ఒకవేళవెళ్లుదమన్నను అధిక వ్యయప్రయాసములు కలిగించునవియు నైయున్నవి.

2. ఇట్లుతమతమ రాజధానులువదలి విశేషకాల మీకొండలమీద నివసించుటకు కారణముయోచింతము. ఇదివరలో ఏర్పరుపబడియున్న రాజధానిపట్టణములలో వేసవిబాధ విశేషమనియును, కొండలమీద విశేషముగా పనిచేయవచ్చుననియు, చేయుపని నిశ్చలచిత్తులైచేయుట కనుకూలముగా నుండుననియు, గవర్నమెంటు నరను నడుపుముఖ్యోద్యోగస్థుల దేహస్థితి బాగుపడుననియు మొదలగునవి ముఖ్యకారణములనియు కొంతనుంది గొప్పఉద్యోగస్థులు అప్పుడప్పుడు చెప్పియున్నారు. ఇట్లుప్రభుత్వమువారు రాజధానిని విడిచిపోవుట నారంభించినప్పుడే, అప్పటిఇండియాకు అధికారులగు ఈస్టిండియా డైరెక్టరులిందుకు సమ్మతించక ఇండియాలోనుండి ప్రభువులకు కఠినముగా ఉత్తరువులిచ్చిరి. ఈదేశపుప్రజలుకూడా గవర్నమెంటువారీరీతిగ తమకుదూరముగానుండుటవలన తమకునష్టములువచ్చుననియు అందుచేత నిట్టియాత్రలు తగ్గించవలెననియు కోరుచూ అప్పటప్పట మీటింగులుమూలమునను మహజరుల మూలమునను తమయభిప్రాయమును గవర్నమెంటువారికి విశదీకరించిరి. ఈయాత్రవిషయమై యాలోచింప దగినఅంశములు రెండు. 1. యాత్రవలన పరిపాలనకు వచ్చెడుయిబ్బందులు 2. యాత్రవలనకలిగెడు విశేషధనవ్యయము.

మొదటియంశము విశేషముగా నాలోచించ వలసినదియు, మహత్తరమగు పరిపాలనాంశములలో జేరినదియు నైయున్నది.

గడచిన నవంబరు నెలలో చట్టనిర్మాణసభయం దీవిషయము చట్టనిర్మాణసభవారివలన చర్చింపబడినది. ప్రజాప్రతినిధులీయాత్రను మాత్రముకొంతవరకు నంగీకరించుచు గవర్నమెంటువారు కొండలమీద గడపుకాలమును తగ్గించినయెడల అనుకూలముగా నుండుననియు ప్రభుత్వమువారును ప్రజలును ఒండొరుల బాగుగ్రహించుటకును, ప్రజలుతమ కష్టనిష్ఠూరములను ప్రభుత్వమువారి కెరిగించుటకును, పరిపాలనాంశములు శీఘ్రకాలములో నెరవేర్చుటకును రాజస్థానమును సంవత్సరమునకు మూడుమాసముల కెక్కుడుగ చెన్నపురినుండి తప్పింపక యుండునటుల యేర్పాటు చేయుతీర్మానము విషయమై వాదించిరి. కానిప్రభుత్వమువారందున కంగీకరింపరైరి. మద్రాసు గవర్నరుగారగు లాలీప్రభువుగారుతాము తమపదవినుండి శీఘ్రకాలములోనే నివృత్తింపనై యున్నామనియును ఆకారణమువలన తాము నిష్పక్షపాతముగా వివాదాంశము యోచించుట కనుకూలముగా నున్నదనియు చెప్పుచు సాధకబాధకములతో నీరీతిగ నుడివిరి. నలువది యాబది సంవత్సరములనాటి యంశములను, యిప్పటియంశములను ఒకరీతిగాచూచుటకు వీలులేదనియును ప్రస్తుతపుసంగతులనుబట్టి వ్యవహారము చర్చింపవలసిన దనియును, పూర్వముగాక పోకలకును ఉత్తరప్రత్యుత్తరములకును సాధనములంతగా లేమింజేసి ఈస్టిండియా డైరెక్టరులట్టియాత్రకూడదనిరి. కూడదనిరిగాని ప్రస్తుతపు స్థితినిబట్టి గవర్నమెంటు ఎక్కడనున్నను యిబ్బంది లేదనియును వార్తాపత్రికలును జిల్లాకలెక్టరులున్ను యావత్తుసంగతులును తమకు వెంటనే తెలిపి తమకును ప్రజలకునుగల దూరమును తగ్గించుచున్నారనియును, శెలవిచ్చిరి. జిల్లాకలెక్టరులే తమచెవులు, కన్నులుగానున్నారని మెంబరగు అట్కిన్‌సన్ దొరగారు గవర్నమెంటు తరఫునచెప్పిన యంశము నామోదించుచు తమగవర్నమెంటుమెంబర్లు కలెక్టర్లుగానున్న కాలములో యావత్తుసంగతులు స్వయముగా తెలుసుకొనిరనియును, ఇదివరలో, షుమారు యిరువదిసంవత్సరములనుండి కలెక్టరుపనున్నగు ఉద్యోగములనుజేసి తుదకుగవర్నమెంటుమెంబర్లుగానున్న వృద్ధులగు యీమెంబర్లు కొండలకుబోనియెడల వారిదేహస్థితి చెడిపోవుననియును అందువలన మధ్యమధ్యను యితరులను అప్పాయింటు చేయవలసి వచ్చుందనియును అట్టివారివలన పనిసరిగా జరుగకపోవడమేగాక విశేషధనవ్యయ మగుననియు

మఱట్టివ్యయమీ యాత్రఖర్చుకన్న నెక్కువగానుండుననియును, మూడు నాలుగుమాసము లీకొండలమీద నున్నయెడల, ఆకాలము రాకపోకలకును రికార్డులుకట్టుటకును విప్పుటకును తిరిగికట్టుటకును మాత్రమువరిపోవుననియును గూడ శెలవిచ్చిరి.

ఈహంశమును యోజనకు తెప్పించిన వర్తకపు ప్రతినిధులగు లగు ఆనరెబిల్ ఆర్ దొరగారు గవర్నమెంటు విశేషకాలము కొండలకుబోవుటవలన వర్తకులకు నష్టమువచ్చుచున్నదని చెప్పగా, వర్తకులలాభముకొరకు గవర్నమెంటువారు చాలాసొమ్మును వ్యయపెట్టిరనియును పనులనుత్వరగా చేయించిరనియును వర్తకుల బ్రాంచిషాపులు ఉదకమండలములో గూడనున్నవనియు వర్తకుల కోరికలనుగవర్నమెంటువారెన్నడును నిరాకరించలేదనియును అందుచేతనీవిషయములో గవర్నమెంటును నెపపెట్టుటకు హేతువులేదని గవర్నరుగారు శెలవిచ్చిరి.

వీరుశెలవిచ్చిన యంశములన్నియు నేటివరకు యథార్థములై యున్నవి. కాని ఏముఖ్యకారణముచేత కొండలమీద విశేషకాలముండగూడదని ప్రజాప్రతినిధు లేకగ్రీవముగా నడిపిరో ఆకారణమునకు సరియైన జవాబు రాదయ్యెను.

రాజ్యతంత్రము నడపు ముఖ్యనాయకులు స్వయముగా ప్రజల లాభనష్టములను కష్టనిష్ఠూరములను చూచినయెడల అనాయాసముగా వ్యవహరించవచ్చుననియును అందువలన ప్రజలకును ప్రభుత్వము వారికిని అన్యోన్యానురాగము హెచ్చుననియు ప్రభుత్వమువారు ప్రజలకు దూరముగానుండి వార్తాపత్రికల వలనను గవర్నమెంటువారి తరపు వుద్యోగస్తులవలన తయారుచేయబడిన రికార్డులను చూచుట వలనను, ఇతరులు వలన, తెలియచేయబడుట మూలమును వ్యవహారములను గ్రహించుటవలన యథార్థము తెలియదనియును అందువలన పరిపాలన సరిగా నుండదను హంశము అందరును ఒప్పుకొనియున్నారు. ఆకారణంబుననే పార్లమెంటు మెంబర్లున్ను మన యువరాజులును యితర యింగ్లీషువారును యిండియాకువచ్చి స్వయముగా వంగతులనుచూచి తరువాత తమ యభిప్రాయము తేర్పరుచు కొనుచున్నారు. జర్మనీ యువరాజుగారిప్పుడు దేశాటనమొనరుచు జేయుచున్నారు. ఎంత జాగరూకతతో పనిచేసినను ఎంత అనుభవమున్నను స్వయముగా ప్రజలనుచూచి సాధ్యమైనంతవరకు వారువారు చెప్పుకొను వంగతుల నెప్పటికప్పుడు నాలకించి పరిపాలించినందువలన కలిగెడు లాభములు అందరికి తెలిసినహంశమే. ఇదివరకే గవర్నమెంటువారికి ప్రజల కష్టనిష్ఠూరములు బాగుగ తెలియుటలేదనియును, అందువలన ప్రభుత్వమువారెంత మంచియుద్దేశముతో పరిపాలించవలెనని తలచుకొనని యప్పటికిన్ని ప్రజలకు కలుగవలసిన లాభములు పూర్తిగ కలుగుటలేదనియును డి సెంట్రిలిజేషన్ కమిషన్ వారివద్ద అనేకులు సాక్ష్యమిచ్చియున్నారు.

ఇక రెండవ హంశమునుగూర్చి యోచింతము. ప్రతిసంవత్సరమీయాత్రలకు చేయుచున్న వ్యయమునుగూర్చి సార్వభౌమికచట్టనిర్మాణసభయందు మెంబర్లగు ఆనరెబిల్ న్యాయపతి సుబ్బారావుపంతులుగారు ఇండియా గవర్నమెంటును ప్రశ్నవేసిరి. ఆయుత్తరువునుబట్టి యేటేట ఈయాత్రల విషయములో అన్నిగవర్నమెంట్లవారి వలనను కలిసిసుమారు 10,00,000 వరకు వ్యయపరుచుచున్నట్లు తేలుచున్నది. అయితే యిదివరలో చెన్నపట్టణము గవర్నమెంటువారి ఖర్చువలెనే కొంచ మాగిచూచిన యెడల గవర్నమెంటు లెక్కలలో యాత్రకింద చేర్చుకొనబడక యున్నట్టియు న్యాయముచేత గవర్నమెంటువారి యాత్రలను అనుసరించియే చేయవలసిన ఖర్చులు చాలగనుండునని ఎల్లరకు విశదమే. చెన్నపురి రాజ్యమువారి యాత్రస్థానమగు ఉదకమండలము రమారమి 17000 జనులుగల నొకచిన్నపట్టణము. అందుకింద గడచిన యిరువది సంవత్సరములలో మునిసిపల్ గ్రాంటులలో చేర్చి గవర్నమెంటువారు సుమారు 10 లక్షల రూపాయలు వ్యయపరచినట్లు కనుపడుచున్నది. ఇంకను బాగుగా పరిశీలించినయెడల నీబాపతుక్రింద చేర్పవలసిన సొమ్ము యింకాయుండునని తలచెదను. ఇటులనే ఇతర యాత్రస్థలముల ఖర్చులు లెక్కవేసినయెడల విశేషముగానగును. అయితే యీఖర్చు అంతయు అక్రమమయినదని నేను చెప్పజాలను. గాని గవర్నమెంటువారు విశేషకాలము కొండలమీదనుండని యెడల ఆయాస్థానముల వృద్ధినిమిత్తమింత విశేషముగా వ్యయపరచ నవసరములేదని నాయభిప్రాయము. రాజ్యతంత్రము నడుపు ముఖ్యనాయకుల మనోదేహస్థితి ప్రజలకు ముఖ్యమయిన యంశమే. అందుకొరకెంత ఖర్చుపెట్టినను కొదవరాదు. ఐనను రాబడినిన్ని యితర ముఖ్యమయిన కర్చులనుకూడ కొంచమాలోచించవలసి యున్నది. యింకా యితరకారణములనేకములుగలవు. ముఖ్యమయిన రెంటినిమాత్రము నేను చర్చించితిని. ఈరెండు కారణములచేతను ప్రభుత్వమువారు తాముకొండలలోనుండు కాలము నెంత తగ్గించిననంత ప్రజలకును ప్రభుత్వమువారికిని అనుకూలముగా నుండును.

వేంకటాదిత్యుని కుమారసంభవము.

మ.రా.శ్రీ, బి. శేషగిరిరావు ఎమ్. ఏ. గారిచే వ్రాయఁబడినది.

ఈగ్రంథము నన్నయభట్టు భారతముకన్న పూర్వపుగ్రంథమని కొందరియభిప్రాయము. ఇదియేకాలమునాటిదో నిర్ణయించుట కుపచరించు నాధారములు గ్రంథమునందు గానరావు. గ్రంథస్థనిదర్శనములవలన గొంతవరకు గ్రంథకర్తతో సమకాలికులగు మహనీయులను గూర్చియు, వారిజయాతిశయములను గూర్చియు గొంత దెలిసికొనుట కవకాశముండును. గానియిట్టి సూచన లిందు లేకుండుటచే నిదర్శనాంతరముల ననుసూర్చుకొని విమర్శింపవలసియున్నది. కవితాధోరణిని బట్టికొన్ని యూహలు సల్పవచ్చునుగాని వానినిబలపరచుటకు నిర్వివాదములగు నితర హేతువులు గల్గినగాని వానివలన ప్రయోజనములేదు.

2. ఈగ్రంథమునందు మంగళశ్లోక మాంధ్రమునందు వ్రాయబడినది. తదనంతరము దేవతాస్తోత్రమును, సుకవిస్తుతియు, కుకవినిందయు, సప్తసంతానములలో కావ్యోత్కృష్టతయును, షష్ఠ్యంతములును వ్రాయఁబడినవి. ఇవియంతయును నన్నయ కిటీవలివారి కవితారీతియని భారతముఁ జదివినవారికి సులభముగా దెలియును. "కవిప్రబంధమును వ్రాయుచుండెనుగాన నీమర్యాదలబాటించెను; అంతమాత్రమున నాతని గ్రంథమునకు నన్నయాదుల మర్యాదలుపట్టవ"ని కొందఱూహింపవచ్చును. తానువ్రాయునది కావ్యమనియు, ఆశ్వాసాంత గద్యములయందు "కుమారసంభవ"కథ" యనియు కవివ్రాసియున్నాఁడుగాని ప్రబంధమువ్రాయు సంకల్పమెచ్చటను సూచింపలేదు.

3. పూర్వపుసంస్కృత కవులనుతించుచు కవి యుద్భటునికుమారసంభవమునుగూర్చి ముచ్చటించెను. ఈయుద్భటుఁడొక యలంకారశాస్త్రమువ్రాసి యందు తనకుమారసంభవమునుండి శ్లోకముల నుదాహరించెననియు, క్రీ॥ శ॥ 779-813 సం॥ నందు కాశ్మీరదేశమును పాలించిన జయాపీడుని యాస్థానమందీతఁడుండినట్లును వల్లభదేవుని సుభాషితావళియందు జెప్పఁబడియున్నది.

4. తనకావ్యమునుగూర్చి ఆ 1. 45 నందు "షట్త్రింశదలంకారాలంకృత్యంబై" యని కవి చెప్పుకొనియున్నాఁడు. క్రీ॥ శ॥ తొమ్మిదవశతాబ్దమునాటిపండితులగు వామనుఁడు, దండి మొదలగువారు నలువదియలంకారములనే యంగీకరించిరి. అలంకారనిర్ణయమునందు మన కవి యుద్భటుననుసరించియుండును. ఈసూచనలనుబట్టి యీకవి క్రీ॥ శ॥ ఎనిమిదవ శతాబ్దముకన్న పూర్వముండినవాఁడుగాఁడని నిశ్చయింపవచ్చును. ఇట్టిచర్చలయందు కవి యీనాటికన్న ప్రాచీనుఁడు గాఁడని యీ యీనాటికన్న నవీనుఁడు గాఁడనియు మాత్రము నిర్ణయించుటకు వీలుండును. ఇంతవరకీ హద్దులలో నొకటిఁ దేటపరచితిని.

5. ఈగ్రంథమందు ప్రాతమాటలనేకము గలవు. అవి ప్రస్తుత గ్రాంథికభాషలో లేవు. గ్రామ్యభాషయందును నీరూపమున లేవని చెప్పవచ్చును. గ్రంథమును ప్రకటించిన సంపాదకులు ప్రయాసపడి యాంధ్రగ్రంథములశోధించి కొన్నిమాటలప్రయోగము సూచించిరి గాని, చాలవరకు ద్రావిడ కర్ణాట గ్రంథములనుండి యుదాహరణము లగైకొనవలసివచ్చినది. దీనినుండి రెండంశము లూహింపవచ్చును.

1. ఈకవికి కర్ణాటభాష బాగుగఁదెలిసియుండెనట.

2. కవి ప్రాతమాటలను పనిపట్టియుపయోగించెనట.

ప్రస్తుతమిందు రెండవవిషయమును స్థిరపరచుటకుదగిన యాధారముకొంతదొరికినది. కవిత రెండుతెఱగులట.

1. మార్గకవిత. 2. దేశికవిత. దేశికవులను కీర్తించి "దేశీమార్గంబుల దేశీయములుగా నలంకారముల దానలంకరింప" యని వ్రాసియున్నాఁడు. నన్నయాదు లాంధ్రకవితను గీర్వాణకవితాధోరణిని బ్రవర్తింపజేయుట సహింపక నీతఁడు దేశకవితామార్గముల వ్రాయబూనియుండును. ఇందసంభవమేమియు లేదు. ఇందునుబట్టి చెప్పెనో యన్నట్లు తిక్కననిర్వచనోత్తరరామాయణమున కుకవుల నిందించుచు "పలుకులపొందులేక రసభంగము సేయుచు ప్రాతవడ్డమాటల దమనేర్పు జూపి" 1-6 అని వ్రాసియున్నాఁడు. ఈనిందమున నన్నెచోడుని వంటి దేశికవులపై తిక్కన వ్రాసియుండుననుట విశ్వసనీయము. తరువాత పద్యమందీభావమున కనుగుణ్యమగు పదముల నుపయోగించుటనుగూర్చి వ్రాయబడినది. దీనినిబట్టి నన్నయకాలమువరకు శబ్దముల యౌచిత్యమునుగూర్చినవివాదములు పుట్టలేదనియు, పిదప దేశికవులవ్రాతలు మెండుగాగ నాచర్చపుట్టెననియు, తిక్కన యీవిషయమునసే శాసించెననియు తోచకమానదు. ఈయూహయేసరియైనచో తిక్కన యీకుమారసంభవము నెరిగియే యుండవలయును. గాననీకవి నన్నయతిక్కనామాత్యుల మధ్యకాలమున తనగ్రంథమును వ్రాసియుండవలయును. ఈగ్రంథము తిక్కనయొద్ద [illegible] దరులే యొప్పుకొనుచున్నారు. అదియును గాక తిక్కననిర్వచనోత్తరరామాయణమును కృతినందిన గోడప్రభువును, వేంకటాదిత్యునకు టుంబిడ్డలను జ్ఞాతులైనట్టు స్థిరపరచు తామ్రశిలాశాసననిదర్శనము

తే॥ కమ్మకస్తురిగులికలు ♦ తమ్మిలేము, నిమురమంపునఁ బుక్కిట ♦ నించి మేలు!
కాంచివేకువను మిసెనాఁ ♦ గములముఖ, కోటరంబులనెలదేఁటి ♦ కొదమతెగసె. ము. తి. పారిజా.

లుగలవు. ఈ రెండుకుటుంబములవారికిని తరతరములనుండి, వైరములును గలిగియుండెను. అందువలన తిక్కన నన్నెచోడకవిని నిరసించిననిర సించియుండును. సంపాదకీయపీఠికయం దీగ్రంథము నెరిగినవారని చెప్పఁబడిన లాక్షణికు లెవ్వరును నీతనిగూర్చిగాని, యీతనివను శాలికులనుగూర్చిగాని యేమియును చెప్పఁబడకుండుట శోచనీయమే.

6. ఈకవిరాజశిఖామణి గోదావరిమొదలు సింహళమువరకు ను రాజ్యముజేసెననియు, కొన్నాళ్లు రాజ్యపదభ్రష్టుడై యజ్ఞాతవా సముజేసెననియు, పిదప క్రీ॥శ॥ 940 సం॥ నందు పాశ్చాత్యచళుక్యులతో పోరాడినిహతుడాయెననియు సంపాదకులు వ్రాయుచున్నారు. ఇట్టి యూహలకు ముద్రితమైన గ్రంథభాగమునం దాధారములుగానరావు. సంపాదకీయ శీర్షికయందు గ్రంథసాదృశ్యములును, నితరలాక్షణిక గ్రంథములయందు కుమారసంభవమునుండి యుదాహరింపబడిన పద్య ములును, తదితరసిద్ధాంతములును మెండుగా చెప్పఁబడినవి. గాని గ్రంథాధారములవలన స్థిరపడనేరని పైయంశములను బలపరచునాధా రములేవియును వ్రాయఁబడలేదు. ఇట్టిముఖ్యసిద్ధాంతములను చెప్పఁన కుండుట సంపాదకీయ మర్యాదకాదు. క్రీ॥ శ॥ 940 అను తారీఖెచ్చ టినుండివచ్చినది? దీనినిస్థిరపరచు తామ్రశిలాశాసనము లేమిగలవు? గ్రంథమందుకవి "తానుసూర్యవంశస్థుడననియు, కరికాలుడు తనకు టుంబమునకాదిపురుషుడనియు తనతండ్రి పాకనాటియం దిరువది యొక్కవేయింటికధీశుడగు చోడబల్లియనియు, తానుకాశ్యపగో త్రుడనియు, వేంకణాంబిక్కుడ, నన్నెచోడుడ, ఒరయూరిపురికి నధి పతి, కవిరాజశిఖామణి ననియుమాత్రమే జెప్పుకొనియున్నాడే." "గ్రంథకర్త కొంతవడి యజ్ఞాతవాసముచేసి పిదప గోదావరిమొదలు సింహళమువఱకు రాజ్యముచేసెను" అని యెచ్చట జెప్పబడియున్నది? ఈత నిరాజ్యవ్యాప్తిని గూర్చిగాని, రాజ్యాంగవిషయములను గూర్చిగాని గ్రంథమం దొక్కమాటయైనను లేదుకదా. సంపాదకులు వ్రాసిన యంశము లెచ్చటనుండి సంపాదింపబడినవి? ఆయుచ్చట నింపుకైన సంపాదకీయశీర్షికయం దెత్తుకొనకుండుట ధర్మమేనా?

7. సంపాదకులు చెప్పిన యంశములన్నిటిలో క్రీ. శ. 940 అను తారీఖుమాత్రము దుర్భేద్యము గానున్నది. క్రీ శ. 940 సం. లం దురాష్ట్రకూటులు పశ్చిమ చళుక్యదేశము నాక్రమించు కొనిరని యీగ్రంథ శోధనవలన తెలియుచున్నది. ప్రస్తుతము నాకులభించినంతవరకు గవర్నమెంటువారికై వ్రాయబడిన శాసన పరిశోధకుల శీర్షికలును, ఇండియను అంటిక్వారీ, ఎపిగ్రాఫియా కర్ణాటికా, నెల్లూరు శాసన ములు మొదలగు గ్రంథములను వెదకితిని. క్రీ. శ. 973 సం. తైలపు డను పాశ్చాత్య చళుక్యుడు తిరిగికళ్యాణపట్టణమున చళుక్యసామ్రా జ్యమును స్థాపించెననియే సూచనలుగలవు. ఈతడుపురాతన చళుక్య లదాయాదులసంతతి వాడుగాని అసలుకోవలోని వాడుగాడని శాసన పరిశోధకులు జెప్పుదురు. అయినను రాష్ట్రకూటులచే పరాజితులై చ ళుక్యులు దక్షిణదేశము పోయియుండవచ్చును. తైలపుడు కళ్యాణపు రికి తిరిగిసామ్రాజ్యస్థాపనాచార్యుడై వచ్చునపుడు కర్నాటదేశమునుం డివచ్చినట్లు ఓజూనిసాలంకుల చరిత్రమునందు జెప్పబడియున్నది. ఈవిష యమున (ప్రొ కహార్న్) మైసూరుశాసనములను జూచియుంటిని. బెల్గాంమి శిలాశాసనము (శ. సం. 976) నందుసోమేశ్వరుడను పాశ్చాత్యచ ళుక్యునకును నొకచోడవిభునకును యుద్ధముజరిగినట్లును, నందుచోడవి భుడు నిహతుడైనట్లును, జెప్పబడియున్నది. ఈపాశ్చాత్యచళుక్య సో మేశ్వరునితండ్రి జయసింహ జగదేకమల్లుడు రాజ్యముజేయుచున్న పుడు (క్రీ. శ. 1032-37) మల్లిచోడదేవుడనురాజు మైసూరునందు కొన్నినాడులనుపాలించుచుండెను. ఈతడుకరికాలకుల వంశజుడన నియు, ఒరయూరిపురవరాధీశ్వరుడననియు కొన్నిశాసన ములందు జె ప్పుకొనియున్నాడు. ఈశాసనములు కర్ణాటదేశములోనివి. సోమేశ్వ రునితో పోరాడి నిహతుడైన చోడదేవు డొరయూరిచోడుల వంశ జుడైయైనను, నాతడీమల్లిచోడదేవుని పుత్రుడైయైయుండును. ప్రసి ద్ధపురుషుడు గాకుండుటచే నాతనిపేరు శాసనములందు చెప్పఁన బడియుండలేదు. ఇదివరదైయైనను కొంకున్నను గ్రీ. శ. 940 సం. మాత్రము సంపాదకులు జెప్పిన యుద్ధము జరిగినట్లెచ్చటను, నెంత వెదకినను, సూచనలుగానరావు తమకేయాధారములు దొరకినవో సంపాదకులు జెప్పియుండిన విమర్శకులపని యెంతో తేలికయైయుండును. అంత మాత్రమున ప్రాచీనగ్రంథ సంపాదనాగౌరవము సంపాదకులకు గౌరతవహునని తలంచుటపిచ్చిభ్రమ.

8. పాకనాటియందిరువది వేయిచనునది, వెలినాటిచోడులు తాముపాలించితిమని చెప్పుకొనిన నాడువేల పరగణావలెనే చిన్న తాలూకాయైయుండును.

9. ఈపాకనాటి చోడులను గూర్చి రావుబహద్దరు వెంకయ్య గారు 1900 సం. అగస్టులో ప్రచురించిన ఏపిగ్రాఫిరిపోర్టులో కొంత విపులముగా వ్రాసియున్నారు. ఇందుదహరింపబడిన వంశవృక్షమువంద లిపునప్రస్తుతాంశమున కుపయోగించునని తోచినవిషయ ములనువ్రా సెదను.

• అమృతాంజనముయొక్క ప్రఖ్యాతివలన నమృతనామమును ధరించిన మందులనేకములు వెలువడినవి.

ఈపోలిక లమృతాంజనముయొక్క ప్రభావమునకు నిదర్శనము అమృతాంజనమునే కోరుడు.



ఈకుటుంబమువారు కావేరినిగట్టి త్రిలోచనపల్లవుని జయించిన కరికాలుని సంతతి వారమని చెప్పుకొందురు. ఇందు A గురుతుగల వంశావళివారి పేర్లు 1899॥ సం॥ నందు కోనిదేన సీమయందు జాగ్రత పెట్టబడిన 164, 165, 167, 168, 179, 199,205 నంబర్లుగల శాసనములవలనను B గురుతుగలపేరు 183 నం॥ రు శాసనమువలనను సంగ్రహింపబడినవి. ఇందిద్దరు మల్లిదేవులు కలరు. త్రిభువనమల్లదేవునికి కొడుకు నన్నెచోడుడు గలడు గాని ఈతడు పాకనాటియం దిరువదివేయిటి కధీశుడుగాడు. బి గురుతుగల వంశమందలి మల్లిదేవుడు యిరువదివేయిటి కధీశుడుగాని యీతనిపుత్రులయందు నన్నెచోడుడులేడు. ఈచిక్కు శాసనమునుపరిశోధకులే విప్పుటకుసమర్థులు. గాని నన్నిచోడుని తండ్రియగు త్రిభువనమల్లదేవునికాలము క్రీ॥ శ॥ 1137-1148 యని తేటపడుచున్నది.

10. కుమారసంభవమందు బల్లిచోడుడు పాకనా (నెల్లూరు) టి యందు రాజ్యముచేసినట్లు వ్రాయబడియుండుటచే నెల్లూరుశాసనములశోధించితిని. అందుకొన్ని ముఖ్యమైన సంగతులు తేలినవి. వానినిసంగ్రహించి వ్రాసెదను.

డి	48.	ఇది బల్లెచోడునిశాసనము.	క్రీ॥ శ॥	1145-46.
”	68	ఇదియు నాతనిదే.	క్రీ॥ శ॥	1147-48
”	49.	ఇదియు నాతనిదే.	క్రీ॥ శ॥	1166 67
O	42.	త్రిభువనమల్లు చోడునిశాసనము	క్రీ॥ శ॥	1148-49
O	19.	డిటో	క్రీ॥ శ॥	1152-53
				53 54
O	92.	బల్లిరాజుశాసనము	క్రీ॥ శ॥	1087 88
				88 89
		మల్లిచోడదేవరాజుశాసనము	క్రీ॥ శ॥	1226 27
				27-28

ఈతారీఖులన్నియు నొకేరాజుయొక్క రాజ్యకాలము సూచించును. వ॥ వెంకయ్యగారు తమ ఆగస్టు 1900 పత్రికలో నుదహరించిన త్రిభువనమల్ల దేవుని తారీఖు త్రిభువనమల్లదేవుని తారీఖులతో సరిపోవుచున్నవి. గాన నుదుదహరింపబడిన త్రిభువనమల్లదేవుడును బల్లిదేవుడును నొకేపురుషుడని యూహించెదను. క్రీ. శ.

1226-28 సం॥ పు మల్లిదేవుడును నీబల్లిదేవుడును మాత్రమొకేపురుషుడనుటకు వీలులేదు. ఏలయన బల్లిదేవుని తారీఖు క్రి. శ. 1137 అనుకొనినచో రాజ్యకాలము 91 సం॥ వచ్చును, 1089 అనుకొనిన 139 సం॥ వచ్చును. రెండును నసంభావితములే. గాన నీబల్లి మల దేవునిరాజ్యకాలము క్రి. శ. 1137-67 అని నిర్ణయించుటశ్రేష్ఠము. దీనినిబట్టి యీతనిరాజ్యకాలము 30 సం॥ వచ్చును. ఈతనిసుప్రసిద్ధతకిది యనుగుణముగానేయుండును. ఈతనిగూర్చి నెల్లూరుశాసనములందుగల బిరుదముల నిందు బొందుపరచుచున్నాను.

D 48. 1145-46 AD.	D 49. 1166-67 AD.	D. 68-1147-48 AD.	O. 19. 1153-54 AD.	O. 142 1148
స్వస్తిచరణ సరోరుహ విహితవిలోచన త్రిలోచన ప్రముఖాఖిల ప్రిథివీశ్వర కారిత కావేరీతీర కరికాలకులరత్న ప్రదీపాహిత సమూరాంకుశ శ్రీమన్మహామండలేశ్వర బల్లిచోడ మహారాజులు .... మల్లీశ్వర దేవరకు	స్వస్తిచరణ సరోరుహ విహితవిలోచన త్రిలోచన ప్రముఖాఖిల ప్రిథివీశ్వర కారిత కావేరీతీర కరికాలకుల రత్న ప్రదీపాహిత సమూరాంకుశ శ్రీమన్మహా మండలేశ్వర బల్లిచోడమహారాజులు .... మాజీవితవర్గమైన గుండ్ల కడీలోని చోడేశ్వర మహాదేవరకు	స్వస్తిచరణ సరసీరుహావిహితవిలోచన త్రిలోచన ప్రముఖాఖిల ప్రిథివీశ్వరకారిత కావేరీతీర కరికాలకులరత్న ప్రదీపాహిత సమూరాంకుశ శ్రీమన్మహామండలేశ్వర బల్లయచోడ దేవమహారాజులు............ అగస్తిరదేవరకు	స్వస్తిచరణ సరోరుహ విహిత విలోచన త్రిలోచన ప్రముఖాఖిల ప్రిథివీశ్వర కారిత కావేరీతీరకరికాలకుల రత్నప్రదీపాహిత (సమూ) రాంకుశ శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనదేవచోడమహారాజుల ఎంలికం... ....ఈరామేశ్వరదేవరకు ...	శ్రీమన్మహామండలేశ్వర త్రిబున మల్లదేవ చోడమహారాజులు ... .

ఇందుకుసంబంధించిన మరికొన్నియంశములను తెలుపుశాసనములు రెంటినిమాత్ర ముదాహరింపవలసియున్నది:—

D 24. (నెల్లూరు) శ. సం, 1189:— ఇందు, కాశ్యపగోత్రుడగుసింగయదేవగండిచోడదేవుడుకొండవీటి నేలిన రుద్రమదేవునికిసరదారుగానున్నట్లును నన్నెచోడునివంశస్థులబిరుదములవంటోడు «అపరిమితప్రతాపపతతహాత విద్యార్పితలక్ష్మీశ్వర ఒరయూరిపురవరాధీశ్వరకాంచీపురత్రిపురత్రినేత్ర» యనియున్నది. ఈతడుప్రతిష్ఠపుర మల్లినాథదేవరకు రాగభోగాలకు దానముచేసియుండెను.

D 28. శ.సం,1076:— శ్రీమచ్ఛాతశవగురు దేవునత్రిపురాంతకదేవునిప్రతిష్ఠించియారాధించుటకు హరిహరచోడ దేవమహారాజుభూదానముచేసెను. ఈరాజునకును చోళరాజులబిరుదములు చెప్పబడినవి. ఈశాసనచర్చలన్నిటివలనను నిర్ధారణగాతేలినయంశము లేవనగా:—

1. గవర్నమెంటురిపోర్టులో నన్నెచోడుని తండ్రియనిచెప్పబడిన త్రిభువనమల్లుడును నెల్లూరిశాసనములవలన తేలినత్రిభువనమల్లి బల్లిదేవులును నొకేపురుషుడు. అతడే కుమారసంభవమందు చెప్పబడిన చోడబల్లి.

2. ఈమల్లి(బల్లి)చోడునికొడుకు నన్నెచోడుడు క్రి.శ. 1147 సం॥ ప్రాంతమునను౦డినట్లు గవర్నమెంటురిపోర్టులో వ్రాయబడినది.

3. కుమారసంభవమును వ్రాసిన నన్నెచోడుడు సూర్యవంశపు కరికాలునివంశతివాడననియు, కాశ్యపగోత్రుడననియు చెప్పుకొనుచున్నాడు. నెల్లూరి బల్లిచోడుడును కరికాలకులవంశజుడనియు, కాశ్యపగోత్రుడనియు, సూర్యవంశజుడనియు, సుప్రసిద్ధము. గాన కుమారసంభవకవియు, ఎపిగ్రాఫీ రిపోర్టులో జెప్పబడిన నన్నెచోడుడును నొకేపురుషుడు.

4. కుమారసంభవమందును, శిలాశాసనములందును నొరయూరిపురాధీశులమని జెప్పుకొన్నను, నిది యిటీవలిపల్లవులు కాంచీపురాధీశులమని వ్రాసికొనినట్లే వట్టిబిరుదమైయుండును.

11. మైసూరు శాసనములకీచర్చతోగల సంబంధమించుక జెప్పవలసియున్నది. ఎపిగ్రాఫియా కర్నాటికా పదునొకండవ సంపుటమందు పాశ్చాత్యచళుక్యులయొక్కయు చోడులయొక్కయు శాసనములుగలవు. ఈ చోళులలో కరికాలకుల తిలకుడును ఒరయూరిపురవరాధీశుడునగు నొకమల్లదేవుడుగలడు. అతనిరాజ్యకాలము క్రి. శ. 1108-1150. ఈతనితోసమకాలికులగు పాశ్చాత్య చళుక్యులనేకులుగలరు. ఎట్లనిన:—

	క్రి. శ.
త్రిభువనమల్లుడు	1074-1126
త్రైలోక్యమల్లుడు	1127
త్రిభువనమల్లుడు	1128
భూలోకమల్లుడు	1143
జగదేకమల్లుడు	1143-1154

ఈపాశ్చాత్యచళుక్యుల శాసనములలో CL 21,22 నందు మాత్రము జగదేకమల్లు చళుక్యునితోమల్లదేవచోడుని సమకాలికునిగా చెప్పబడియున్నది. CL 21 నందు కరికాలకుల తిలకశ్రీమన్మహామండలేశ్వర ఒరయూరి పురవరాధీశ్వర త్రిభువనమల్లదేవుడు క్రి. శ. 1108 నందుమైసూరులో రాజ్యముచేయుచుండినట్లుచెప్పబడినది.

CL 21 క్రి. శ, 1147 నందీతనినే వీరనోనంబ జగదేకమల్లదేవుడని చెప్పబడినది. ఈతడు జగదేకమల్ల పాశ్చాత్య చళుక్యునికి సరదారుగానుండెనట. ఈచోళకుటుంబము ప్రధానకుటుంబముయొక్కశాఖయనియు తేలినది.

ఈ మైసూరుశాసనములవలన గలుగుసందేహము లేవన గా:—
నెల్లూరిలో క్రీ॥ శ॥ 1137–1164 నందు రాజ్యముచేసిన త్రిభువనమల్ల (బల్లి)దేవునికిని వీనికిని సంబంధముగలదా? అతడే యీతడా? అయినచో నాతడు మహిసూరుపరమున రాజ్యము స్థాపించియుండెనా? అయిన నాతడు పాశ్చాత్యచళుక్య జగదేకమల్లుని వరదారుడెట్లగును? పాశ్చాత్యచళుక్యనకును చోళరాజునకును జరిగినదని చెప్పబడిన యుద్ధము కాలచూరివంశస్థాపకులగు విక్రమ, బిజ్జలులతో చోళులకు జరిగిన యుద్ధములలో నేదియైన నైయుండునా?"

ఈప్రశ్నలకన్నిటికిని వ్లైయని సమాధానము చెప్పకొన్నను తెకిజాదిత్యనన్నెచోడునికాలము క్రీ॥శ॥ 1150 వ॥ ప్రాంతమందేయగును.

12. "సత్యాశ్రయనిలోట్టి చాళుక్యనృపులు" ఆంధ్రవిషయమున తెలుగుదేశకవిత నిలిపిరని కవివ్రాయుచున్నాడు. పైనుదహరించిన శాసన నిదర్శనముల ప్రకారమిందు చెప్పబడిన సత్యాశ్రయుండు భారతము రచియించుటకు నన్నయను బ్రోత్సాహపరచిన రాజరాజనియూహింపదగు. భారతమందు "సత్యాశ్రయకులతిలక" యని రాజరాజు విషయమునవాడ బడియున్నది.

13. పూర్వపురాజులకు రెండు రాజధానులుండుట గూడగలదు. ఉత్తరసర్కారులుకంపెనివారికిదఖలుపడుటకు సహాయపడిన విజయనగరపురాధీశ్వరుడగు శ్రీమదానందరాజునకు విజయనగరమును, రాజమండ్రియు ముఖ్యపట్నములుగానుండినట్లే యీనన్నెచోడుని వంశపువారికిని నెల్లూరునందును మహిసూరునందును రాజస్థానములుండవచ్చును. ఈయూహ సరియైనచో కుమారసంభవమందు ద్రవిడకర్ణాట పదములు మెండుగాగన్పట్టుట యొకచోద్యముగాదు.

14. కవి క్రీ॥శ॥ 940 సం॥ ప్రాంతపువాడని ధారాళముగా జెప్పుటకు తగిన బలమైన సిద్ధాంతముల వెనుకబెట్టి సంపాదకులు తమ శీర్షికయందేవో చిల్లరయుక్తులుచెప్పి చదువరుల సంతోషపెట్టదలచుట యుక్తముగాదు. ఈయంశమునుగూర్చి నిర్ధారణచేయుట కుపయుక్తములగు సాధారములు తమకు లభించినచో వానినేగాక తాము సంగ్రహించిన మూలగ్రంథము యొక్క ప్రతులనుగూడ విమర్శకులకు సులభముగానిప్పించి యాంధ్రసాహిత్యచర్చలయందు జదువరులకభిరుచిగల్గింతురుగాక!

15. సనాతనముగా తెలుగు కవనమునుగూర్చి మనవారినమ్మకములు సరిగావని సిద్ధాంతీకరింపగల్గు నమూల్యములైన ప్రాచీన గ్రంథములు దొరికినవని కుమారసంభవ సంపాదకులు. (మ॥ రామకృష్ణయ్యగారు) చెప్పుచుండుటచేత నామిత్రులు కొందరాంధ్ర సాహిత్య చరిత్రకొరకు జేయుచున్న పనికొంత నిలచిపోయినది. సాహిత్యచర్చలయందభిరుచికల్గి పనిచేయుచున్న విమర్శకులకు తమకులభించిన గ్రంథములప్రతులనుపంపుట కీగ్రంథసంపాదకులు యేర్పాటుచేయనియెడల కొనినచో మేమందరమును వారికి వందనములర్పింతుము. వారియనుమతిబొందిన గాని యీగ్రంథభాగములనైన నను బ్రకటింపమని వాగ్దానము జేయుచున్నాము. ఆంధ్రభాషాభివృద్ధికై పనిచేయుచున్న సహకారుల విశ్వసించి ప్రోత్సాహపరచుటచే నెవ్వరునుకనియుండని ప్రాచీనగ్రంథముల బయలుదీసిన గౌరవమును, ఘనతయునించుకేనియు గోరతవడవని కుమారసంభవ సంపాదకులు నమ్ముదురుగాక!

సింహాచల దేవాలయము.

మ. రా. శ్రీ. యస్. టి. వీరరాఘవాచారియార్ గారిచే వ్రాయబడినది.

"సీ॥ దర్పణాకృతిఁ దళత్తళలాడు కంబాలు డంబైచెలంగు వేడాహారంగు! చెప్పఁజూపగరాని యొప్పనుప్పరం బప్పళించెడు వంకకప్పుచొప్పు! చిత్రవిచిత్రమౌ చిత్రంపుఁబొమ్మల గులుకుచక్కని గుళ్లుగోపురములు! నమృతోపమానమై యలరారు గాంగధారాముఖ్య సకలధారాజలంబు॥"

ఇత్యాదిరీతులఁ గవులచే వర్ణింపఁబడుచుండు సింహాచలదేవాలయ మాంధ్రదేశమునకొక ముఖ్యాలంకారము. శిల్పకళాచాతుర్యమునను, అకృత్రిమ సృష్టివైచిత్ర్యమునను, రాబడియందును, దీనినిమించిన దేవస్థానము వేరొకటి మనయాంధ్రదేశమున లేదనిచెప్పవచ్చును. సింహాచలము విశాఖపట్టణమండలములోని వాయ్వేరున కతిసామీప్యమున సముద్రతీరమున నొప్పుచున్నది. ఈపర్వతరాజము సృష్టిచమత్కృతుల కునికిపట్టు. ప్రాయుల్లిట్టి యకృత్రిమరమణీయ దృశ్యములుగల ప్రదేశములయం[illegible] లయాదుల నిర్మించుట యాత్రికులమనం[illegible] త్వికప్రవృత్తులలవడఁజేయుటకేకదా? పర్వతారోహణమునకుఁ గట్టబడిన సోపానముల కిరువైపుల సూర్యరశ్మి కెడమీయక దట్టముగాపెరిగిన మాత పనసాది ఫలవృక్షపంక్తులును, యీతోటలకొసు పైనుండి కాలువలుగా ప్రవహించు జలధారలును రమ్యములగు కేళాకూళులును, విచిత్రములుగా కల్పింపఁబడిన ధారాజలపాతములును, చూపరుల కమితానందమునొసఁగి మార్గాయాసము

సెంతమాత్రము కనుపడనీయవు. పర్వతపుక్రిందిభాగము నుండి యంచెలుగా కొంతదనుక కొండపైకివ్యాపించి చక్కని శిల్పనైపుణ్యముతో నొప్పు జలయంత్రము లనేకములతో నలరారు సుందరోద్యానవన మొకటికలదు. పర్వతోపరిభాగమునఁబెట్టని కోటవలెనుండు శిఖరపంక్తిచే నావరింపఁబడిన యొకచక్కని లోయయందు దేవాలయము నిర్మింపఁబడినది. ఇందలి శిల్పచమత్కృతి వర్ణనాతీతము. ప్రతిస్తంభమందును, ప్రతిరాతియందును, దేవాలయమునం దెచ్చటఁజూచినను, చిత్రవిచిత్రములుగా చెక్కబడిన చక్కని జిలుగుపని ప్రతిభారతీయుఁడును గర్వపడఁదగినంత సర్వోత్కృష్టతను వెల్లడిచేయుచుండును. దేవాలయ శిఖరమునకు యెదుటనున్న "వంకకప్పు" అనివాడుకచేయబడు నొకగుమ్మటము (Dome) యొక్క లోపలి పైభాగమున మల్లిమొగ్గవలెనుండు మహదాకృతిగల రాయి యొకటి క్రిందికి వ్రేలాడునటుల రాతికప్పులో నతివిచిత్రముగా నమర్పఁబడినది. ఇది యచ్చటి గొప్పవిచిత్రములలో నొక్కటి. దేవాలయమున కుత్తరభాగమునఁ గొంతదూరమున గంగధారయను నొకరమణీయ ధారాజలపాతముకలదు. యాత్రికులు దీనిక్రింద స్నానముచేయుదురు. దీని నీరుమిక్కిలి మధురమైనది. ఇవి యనారోగ్యములై రోగాదులనుగలిగించునని కొందరు తలంతురు. ఇదిగాక నింకను పెక్కుధారలుగలవు. కానివీటిలో గంగధారయే ముఖ్యమైనది. ఈనిజలమే పర్వతమంతటను గొట్టములు, కాలువలు, కృత్రిమజలయంత్రములు మూలముగా ననేకతోటలకు ప్రవహింపఁజేయుదురు. దేవుని నిజరూపదర్శనము సంవత్సరమున కొక్కరోజునమాత్రమే దొరకును. ఇతరదినములలో విగ్రహమంతటను మంచిగంధముచే కప్పఁబడి గుమ్మటందువలె కనుపడును. ప్రతియేటను వైశాఖశుద్ధ తృతీయాతిథియందున నీచందనాచ్ఛాదనము తీసివేయఁబడి,

"సీ. ధరణిగుప్తంబైన చరణయుగ్మముతోడ నలరారుప్రక్కగాయంబుతోడ। రమణీయమైన వరాహాననముతోడఘనతరఫాలలోచనముతోడ। నిగనిగలాడు బల్నిడుద కీల్జడతోడ నవ్యగోక్షీరవర్ణంబుతోడ। మైనిండనలదిన మంచిగంధముతోడ నమితభక్తానుగ్రహంబుతోడ."

నొప్పుదేవుని నిజరూపవిగ్రహమును యాత్రికులు గుంపులుగుంపులుగా నతిసంభ్రమముతో వీక్షింపుచుందురు. ఇందుకు బహుదేశములనుండి యాత్రికు లసంఖ్యాకముగా వత్తురు. ఈదినమున మాత్రము పర్వతమంతయు నెటుజూచినను నేలయీనినట్లు జనమయముగానుండును. ఈదేవాలయము బహుపురాతనమైనదిగా కనుపట్టును. దీనిలోని ప్రతిరాతియందును లెక్కలేనిశాసనములు కలవు. వీనినిబాగుగా పరిశీలించినచో చరిత్ర కనుకూలించు విషయము లనేకములు లభింపగలవు.

ఉత్తరపువైపుబేడాలో నొక స్తంభముమీద నాంధ్రభోజుఁడని వినుతికెక్కిన శ్రీకృష్ణదేవరాయలవారి పూర్వదిగ్విజయయాత్రలో నిచ్చటఁజెక్కింపబడిన శాసనమొకటి చూడనగును. ఇంకను చదువుటకు వీలులేని ప్రాచీనలిపులతోను, ఓఢ్రలిపులతోను చెక్కబడిన శాసనములనేకములు కలవు. పదునొకండవ శతాబ్దమున విశిష్టాద్వైతమతమును ప్రకాశింపఁజేసిన శ్రీరామానుజాచార్యులవారీదేవస్థానము నొకప్పుడు సందర్శించినటుల కొన్నిగ్రంథములలో నుదహరింపబడుటచే నీదేవాలయము తొమ్మిది శతాబ్దములకు పూర్వముకూడ నిట్లే యుండియుండవచ్చును. కొండపై గుడిచుట్టును చిన్నపల్లెయొకటికలదు. వర్షకాలమున నీప్రదేశమనారోగ్యమైనదగుటను కొండజ్వరములబాధ విశేషముగా నుండును.

ఈదేవస్థానము విజయనగరరాజుగారిది. దీనికి భూములవలనగాక కేవలము యాత్రికులవలన సాలుకుముప్పదివేల రూప్యముల రాబడికలదు. దీనికి రైలుమార్గమున్నది. ఇది బెంగాలు నాగపురం లైనులోనిది. కొండక్రింద కూడ నొకచిన్నయూరుకలదు. దీనిని అడివారమని వాడుక చేయుదురు.

సంఘపారిశుద్ధ్యము.

మ. రా. శ్రీ, యస్.యల్, నారాయణరావుగారిచే.వ్రాయఁబడినది.

॥సీ॥ అరయఁగ సత్వరజస్తమో గుణము లత్యాసక్తి నీసేవఁగఁ।
గరణీయంబుల కాత్మరక్షకును గల్గంజేసి తానంతము।
ష్కరులై వేరొనరించువారలను చక్కంజేయుచుఁ బ్రోచునీ।
కరుణాసారము నెంతచెప్ప నినువేడ్కఁగ్ గొల్చెదఁ సత్ప్రభూ॥॥

సంఘపారిశుద్ధ్యమునుగూర్చి బుధవరులెవ్వరును వ్రాయఁబూనసందున నీపత్రికారత్నంబున నట్టికొరంత యుండుసను చింతచే భాషాసామర్ధ్యవిహీనుండనయ్యు నిట్టిదానిఁ వ్రాయసాహసించితిని. లోపమెంతైనఁగలదేని భ్రాతృవాత్సల్యమున మన్నింతురుగాక.

ఈశ్వరసృష్టిలోసంగల జంతువులలోనెల్ల మానవులగ్రగణ్యులు. పశుపక్ష్యాదులకంటె బుద్ధియు, జ్ఞానమును నింద్రియవశశ్శక్తియుఁగలిగి యుంటంజేసి మానవజన్మమునకట్టి ఘనతయలవడెను. తమశక్తినిఁ దామెఱింగి నీతిబద్ధులై సత్పురుషు లనిపించుకొనుచు మెలఁగినఁగదా జన్మము సార్థకమగును. అట్టిజన్మసార్థకమును గనఁగోరువారు సజ్జనత్వమునుబూని సంఘపారిశుద్ధ్య సిద్ధాంతములను విడనాడకుండవలయు. హేమంబైనను మాలిన్యవిహీనంబగునట్లు శుభ్రపరచినంగాని ప్రకాశింపనట్లు మనుజుడెంత గొప్పవాడయ్యేను పరిశుద్ధాత్మకబుద్ధి గలిగినంగాని గణ్యుండుగానేరఁడు. మనోవాక్కాయ కర్మలయందు పరిశుద్ధులై యితరులయెడల సోదరవృత్తిని ప్రవర్తించుచు యింద్రియములను తమవశమున నుంచుకొని భగవానుఁడిచ్చిన యవయవములను సహజధర్మ కృత్యంబులనల్పుటయందే యుపయోగించుచు సంచరింపవలయును.

పవిత్రంబులగు వైవాహిక ధర్మములమఱచి సహధర్మచారిణులగు భార్యలయెడల పెడమోముపెట్టి పరస్త్రీలోలులై పెక్కుదుష్కార్యంబుల నాచరింప సాహసించు దుర్మార్గులగు పురుషులును తమభర్తలయెడల నట్లు ప్రవర్తించుకుమతులగు స్త్రీలును పెక్కండ్రుగలరు. తమకర్మలయందేగాక యాటపాటలయందును, పరిహాస సంభాషణాదులయందును, యపస్మారంబులును యపవిత్రంబులునగు వానినెన్నియో పలుకుచుందురు. వీనికన్నింటికిని మూలము మనస్సు. మానసికపారిశుద్ధ్యముగల వారట్టివానిఁ జేయనొల్లరు. సృష్టికర్తయు పరబ్రహ్మస్వరూపుఁడునగు యాదినారాయణుని తండ్రిగాదలచిఁ యాయనపుత్రబృందమగు పురుషవర్గమెల్ల సోదరులుగను పుత్రికావళియగు స్త్రీసమూహమెల్ల తోబుట్టువులుగను యెంచవలయును. పరస్త్రీని గనినంతనె తనతల్లి జాతిదియు సోదరవర్గములోనిదియునగు నొకయాకారముగఁ నెఱిగి, యేకమాతృగర్భజనితమైన తనతోబుట్టువుయెడలను తనజన్మంబునకు హేతుభూతంబగు జననియెడలను తానెట్లు ప్రవర్తించునో యట్లుప్రవర్తించువాఁడే మనుజుఁడుగాని మోహబద్ధుఁడై దుష్కార్యాలోచనలఁజేయువాఁడెట్లగును. పురుషుఁడేగాక స్త్రీయైనను పరపురుషునిగనినంతనె దనసోదరునిగను పితృసమానునిగను యెంచి యట్లుమెలఁగవలయును. ఇట్టిది వివాహధర్మముల నెఱవేర్చుచు భార్యాభర్తలన్యోన్యానురాగ బద్ధులయ్యెదరేనితప్పక యలవడును.

సర్వకార్యములకును మనస్సుముఖ్యముగాన దానినిసరిజేసికొన ప్రయత్నింపవలయు. వాక్కర్మలయందు పవిత్రులయ్యు మనస్సున నయ్యపవిత్రమునకుఁ జోటిచ్చువారును వ్యభిచారపిశాచ పీడితులే. మనస్సునకట్టి బలమునిచ్చుటకు నిరంతరము సత్సాంగత్యమునఁ గూడియుండవలయు. సత్సాంగత్యమన్న సత్పురుషసాంగత్యమేగాక, చదువుపుస్తకములును, పాడుపాటలును, చేయుసంభాషణములును, దృగ్గోచరంబులగు పదార్థంబులును యపస్మారంబులుగాక పవిత్రంబులై యుండవలయును. అపవిత్రవర్ణనలతోను దుర్మార్గప్రసంగములతోను గూడిన పాత్రంబులఁజదివి యెందఱు పరస్త్రీలోలురై సంసారవిముఖులై చెడిపోలేదు.

ప్రస్తుతకాలమందు సంఘమున పారిశుద్ధ్యమున కెచ్చటను చోటుగానరాకున్నది. భగవదారాధనకు పవిత్రస్థలముగదాయని దేవళమునకు బోవుదమన్న దానిపై నెందుఁజూచినను యనరాని ప్రతిమలు నిండియుండును. భాషాభివృద్ధికై యొక ప్రబంధమును జదువుదమన్న నది బూతులపంచాగమోయన్నట్లు యెన్నరాని వర్ణనలతో నిండియుండును. కవిపుంగవులు తమచసత్కృతులనెల్ల నావర్ణనల యందే యిమిడ్చిరి. ఎవ్వరైన భక్తిపూర్వకముగ భజనలసల్పుదురేమో యచ్చటికేగి మనశ్శాంతిని గనుదమన్న కవివరుల చమత్కృతులచే మోసపోయి పవిత్రుఁడగు శ్రీకృష్ణుని భగవదవతారపురుషుఁడైన స్త్రీలోలునిగ నెంచునట్టి భక్తులు పాడుపాటలన్నియు యపవిత్ర సంభాషణంబు లగుచున్నవి. ఇవియన్నియు మాటుమణిగినఁగాని సంఘము పరిశుద్ధమై యున్నతిఁ గాంచనేరదు.

వీనినన్నింటి నటుండనిచ్చి హిందూదేశమున సంఘవినాశమునకు ముఖ్యకారణమును, భారతమాతాదుస్థితికి హేతువునగు నొకపెనుభూతము దినదిన ప్రవర్ధమానమై పెరుగుచున్నది. అదియెద్దియనిన సంఘమునసెట్టి పవిత్రంబులును యాహ్లాదకరంబులు నగు కార్యములు సలిపినను, పలుకులయందును చేష్టలయందును యపవిత్రతయే తనకులవృత్తిగానెంచి సంచరించెడు వారకాంతా ప్రసన్నములేక జరుగకుండుట. తొల్లి మనపూర్వులు తాముభగవధ్యానము సేయుకాలమున పవిత్రులును, సంసారమన నెఱుఁగనివారు నగు కన్యలపలుకుల వినగోరుచుండెడివారు. రానురాను దేవళములయందట్లు భగవత్సంకీర్తనంబులుసేయ నియమింపఁబడిన కన్య లాజన్మాంతము పేరునకు మాత్రము కన్యకలై, దుర్మార్గులుబోధించు దుర్బోధనలకుఁ బాత్రులై భగవంతుడట్టి యపవిత్రకార్యముల సలుపదమ్మని యోగించెనని నమ్మియుండిరి. పాపము వారు సత్యము నెఱింగిననట్లు సేయరుగదా. నభలోనికొక భోగపుస్త్రీవచ్చి యపవిత్రపుపాటలఁ బాడుచు, నట్లే యభినయించుచున్న జూచి సంతసించుచు యానందపరవశులైదల యూపువారేగాని సత్యమును వారికెఱింగించువారు గానరాకున్నారు. నూటికొకరుండిననేమి. దుర్బోధనలు మెండుగనున్నప్పుడొక సుబోధనమేమి సేయగలుగును.

జాతీయౌన్నత్యమునకు సంఘపారిశుద్ధ్యము ముఖ్యకారణము. ఎప్పుడీ భారతవర్షంబున జనులందఱును పరస్త్రీ పురుషులను సోదరీసోదరులుగను, మాతాపితృ సమానులుగను నెంచెదరో, యెప్పుడు దేవాలయముల పైనను పడకటిండ్లయందునుఁగల యపవిత్రవిగ్రహములకు వినాశముగల్గునో తలపనర్హ్వంబులగు యవినీతులబోధించు పుస్తకము లెప్పుడమగంటునో, వారకాంతలెప్పుడు వైవాహితులై సంసారస్త్రీలై మెలంగుదురో, భారతీయులెల్ల ప్రాణత్యాగమునైనఁ సరకుగొనక వీనినన్నింటినుండి యెప్పుడు విముఖులయ్యెదరో యప్పుడుగదా మన దేశమాత ప్రతిభఁగాంచును.

దేశౌన్నత్యమున కింతముఖ్యములగు, సంఘపారిశుద్ధినిబంధనల భారతీయులెల్లరు యెఱింగి,జాగరూకులై నీతికోవిదులై మెలఁగుచు, నట్టిసత్యములోకమునందెల్ల ప్రబలునట్లుసేయుచు, ఆర్యావర్తమునకు దొల్లిటి యౌన్నత్యమును దెత్తురుగాక. దయామయుండును సర్వసాక్షియు నగు పరమపితవారి సత్కృతులకుఁ దోడ్పడునుగాక.

ఉ. భూరి వివేకసార తర భూరుహ మూల కుఠారమాతురం
బారయఁగార్య పూర్ణఫలమార్పెడు మారుత మాతురంబు, దు
ర్వార ప్రయత్నవారినిధి బాడబ మాతుర, మెల్లకాలమె
వ్వారికిఁగూడ దాతుర, మవారిత దుఃఖకరంబు ధారణిన్. కో.శ్రీ.రా. సునందనీ పరిణయము.

"కోహినూరు" వజ్రపు పూర్వ వృత్తాంతము.

మ. రా. శ్రీ, తల్లాప్రగడ పానకాలరావుగారిచే వ్రాయఁబడినది.

"కోహినూర్" అన ఉర్దుభాషయందు "కాంతిపర్వతము" అని యర్థము. ఒక గొప్ప వజ్రమున కీపేరు నాదిర్‌షా పెట్టెనని కొంతమంది యభిప్రాయము. కాని ఈవజ్రము కృష్ణాజిల్లాయందలి కొల్లూరుగ్రామమునందు దొరకుటచే కొల్లూరు వజ్రమునకు కోహినూరు వజ్రమను పేరు వచ్చినదని మరికొందరి యభిప్రాయము. పదములు ఒకభాషనుండి వేరొకభాషకు మారినపుడు వేరర్థము గలుగుట సామాన్యమేగదా.

వజ్రము నవరత్నములలో నొకటియై అందు ప్రధానమైనది. వజ్రము అంగారజాతియందలిది. అనగా దాని మేళనము అంగారము లేకకర్బనము.

వజ్రము కొంతకాలమువరకు నిప్పంటని వస్తువని ఎన్నుచుండిరిగాని 1694 సంవత్సరమందు ఫ్లారెన్సు పట్టణమందలి గొప్ప రసవాదులు వజ్రము నిప్పంటుకొనుననియు 900 డిగ్రీలశక్తిగల వేడియందుంచిన్న బొగ్గుపులుసు వాయువుక్రింద శేషములేక మారిపోవునని నిర్ధారణచేసిరి.

పురాతనమైన అతి విలువగల వజ్రములన్నియు మన భరతఖండమునుండియే వచ్చినవని మార్‌బర్ యూనివర్సిటీ ప్రొఫెసరైన డాక్టరు మాక్సుబాయెరుగారు వ్రాసియున్నారు. కాని ప్లైని అను ఇటాలియాదేశస్థుడు తన ప్రకృతిశాస్త్రమందు వజ్రములను గురించి వ్రాయుచు ఇండియాదేశమందు దొరకు వజ్రములన్నియు స్ఫటికసంబంధమైనవని వ్రాసియున్నాడు. రత్నములను నైజస్వరూపములను బట్టి గుర్తెరుగుదురు. ప్రతిరత్నమునకు ఒక స్వభావసిద్ధమగు ఆకృతి గలదు. పైన ప్లైని చెప్పిన స్ఫటికము షట్కోణజాతి యందలిది. అయితే వజ్రము చతుష్కోణజాతి యందలిది. ఈకారణములచే ఆకారము చూచినంతమాత్రమున వజ్రమైనదనియు లేక స్ఫటికమైనదియు సులభముగా చెప్పవచ్చును. అయితే ఈ ఆకృతులవలనఖనిజభేదములను గుర్తెరుగు శాస్త్రము ఇటీవల కనిపెట్టబడుటచే, తత్పూర్వుడైన ప్లైని తెలియని కారణమున అట్లువ్రాసెను.

వజ్రములు స్వాభావికముగ త్రిభుజాకారము గల అష్టముఖులై షట్కోణములుగ ఆకారమునుపొంది జలాశయములందును వండు సంబంధమైన భూములయందును కన్పట్టును గాని దక్షిణ ఆఫ్రికాయందు అగ్ని సంబంధమైన భూములయందు కన్పడినవి.

కోహినూరు వజ్రము అంగభూపాలుడును భారత యోధుడునగు కర్ణుని వద్ద కొంతకాలముండెననియు తరువాత క్రీ॥ పూర్వము 56 వ సంవత్సరమున ఉజ్జయిని చక్రవర్తియగు విక్రమాదిత్యునివద్ద కొంతకాలముండెననియు చాలకాలము తలచిరి. ఈసంగతి నిజముకాకపోయినను వజ్రమునుగూర్చి మన పూర్వులకు విశేషము తెలుసునని, బృహత్సంహిత మొదలగుగ్రంథములందు మణులనుగూర్చి యున్న సంగతులన్నియు చేర్చి 1879 వ సంవత్సరమున వంగదేశీయులైన రాజా సురేంద్రమోహన టాగోరుగారు వ్రాసిన మణిమాల యను గ్రంథమునుండి విశదముకాగలదు. ఈగ్రంథములో హైమ మాతంగ సౌరాష్ట్ర మొదలగు దేశములందు మణులు దొరకునని వ్రాశియుండిరి. హిమవత్పర్వతమునందు మణులు ఎప్పుడును దొరకినట్లు కనపడదుగాని యితర ప్రదేశములందు మాత్రము మణులు దొరకుచునే యున్నవి. అందుచెప్పిన మాతంగ దేశమందు చేరిన ప్రస్తుత కృష్ణాజిల్లాయందలి పరిటాల, కొల్లూరు, మల్లవల్లి మొదలగు గ్రామములందు 17 వ శతాబ్దమునందు వజ్రపు గనులు వెదలినట్లు బాల్‌గారు వ్రాశిన ఇండియన్ జియాలజీవల్ల తెలియవచ్చుచున్నది. టావర్నియర్ అను నాయన 1665 సంవత్సరము మొదలు 1669 సం॥వరకు ఇండియాలోనున్నపుడు కొల్లూరు గనులయందు 70,000 మంది జనులు [illegible]ము చేయుచుండిరని వ్రాశియున్నాడు.

ఈ కొల్లూరుగ్రామము ప్రస్తుత గుంటూరుజిల్లా తెనాలి తాలూకాలోనిదికాదు. ఈగ్రామము చింతపల్లికి సమీపమున కృష్ణానది దక్షిణతీరమున నుండెను. దీనినే టావర్నియరు కాలూరనెను.

మరియు ఆయన అవురంగజేబువద్దకు 1665 సంవత్సరమందు వెళ్లినపుడు అవురంగజేబు తన జవాహిరి నంతయు తనకు చూపెననియు, అందు 319½ రతుల బరువుగలిగి సగము కోడిగుడ్డు ఆకారము గల ఒకగొప్ప వజ్రము తనకు చూపెననియుకూడ వ్రాసెను. ఆవజ్రమునకు యీ టావర్నియరు "దిగ్రేటుమొగల్" అను పేరుబెట్టెను. ఆవజ్రముయొక్క పూర్వ వృత్తాంతమునుగూర్చి యిట్లువ్రాసెను. "ఈవజ్రము కొల్లూరు గనులలో 17 వ శతాబ్దమునందు దొరకెను. కొల్లూరులో ఒకనాడొక కాపు తనపొలము దున్నుకొనుచుండగా వాని నాగలికి ఒకరాయి అడ్డుపడెను. ఆవ్యవసాయదారుడు దానిం దీసిజూడ అది కన్నులు మిరిమిట్లు గొన ధగధగమనుచుండెను. అది 28½ రతులు బరువు గలిగి యుండుటచే ఆశ్చర్యపడి వెంటనేదానిని తీసికొని గోలకొండకరిగి యొక రవలవర్తకునికి చూప నాతడును ఇంతటి వజ్రమును ఎప్పుడును చూచియుండమి ఆశ్చర్యపడుచుండగా ఈసంగతి యితర వర్తకులందరికి తెలిసి అందరును గలసి కొల్లూరుకు వచ్చి ఈవజ్రము దొరకినచోట త్రవ్వించుట కారంభించిరి. కొంత త్రవ్వగా పెద్దపెద్ద వజ్రములు దొరకెను. తరువాత 900 రతులు బరువుగలిగి కోడిగుడ్డు ఆకృతిగల ఒకపెద్ద వజ్రము దొరకగా వారు దానిని తీసికొని గోలకొండకువెళ్లి అచటి నవాబునకు కానుకనొసం

గిరి." ఇది చాలకాల మానవాబువద్దనే యుండెను. కాని తరువాత షాహజహాను గోలకొండమీదికి దండెత్తి వచ్చినపుడు యీనవాబు యొక్క సేవకుడైన మిర్జుమ్లా అను నాతడీ వజ్రము నపహరించి షహజహానుకు సమర్పించెను. ఈవజ్రము తరుణి పెట్టబడక అవురంగ జేబు కాలమువరకు అట్లేయుండ అవురంగజేబు, అప్పుడు హిందుదేశములో నివసించియున్న హార్టెన్సియోబార్గియో అను వెన్నిసు వజ్ర కోతగానిచే, కోతగోయించెను. అతను 900 రతుల బరువుగల యీ వజ్రమును 319½ బరువుకు దించెనని టావెర్నియర్ వ్రాసెను. ఈవజ్రమును గురించి తరువాత చరిత్రలలో ఏమియు కనపడదు.

కాని బేబరువద్దకూడ 320 రతులు బరువుగలయొకవజ్రముగలదని అయనస్వీయచరిత్రలో వ్రాయబడియున్నది.

మరియు, మహమ్మదుషా కాలమందు 1739 వ సంవత్సరమందు దండెత్తివచ్చిన నాదిర్ షా కొల్లగొనిపోయిన కోహినూరు వజ్రముకూడ 320 రతులు బరువుగలదని వ్రాయబడియున్నది.

ఈపైసంగతులును యింకా ఇతర కారణములుగూడ నాలోచించి గ్రేటు మొగలను వజ్రమును బేబరువద్ద నున్నదన్న వజ్రమును, తిర్గి నాదిర్ షా కొల్లగొన్న కోహినూరు వజ్రమునుకూడ వేరువేరు వజ్రములుగావనియు, వేరువేరునామములతో చాలకాలమునుండి వ్యవహరింపబడుచున్న నొకేవజ్రమని ప్రొఫెసరు స్టోరిమాస్కిలైన్ అను నాయన సిద్ధాంతపరచెను. ఈఅభిప్రాయమునే సర్వసామాన్యముగ అందరు అంగీకరించుచున్నారు.

ఈకారణముచే యీవజ్రము టావెర్నియర్ వ్రాశిన ప్రకారము 17 వ శతాబ్దమునందుగాక అంతకు పూర్వమే 16 వ శతాబ్దారంభమందే దొరికినట్లూహించవలసియున్నది.

ఈవజ్రము 1739 వ సంవత్సరమున నాదిర్ షావల్ల సంగ్రహింపబడినను ఎట్లకో 1813 వ సంవత్సరమున లాహోరు పాలించుచున్న రాజా రంజితసింగ్ చే జిక్కెను. ఆమహానుభావుడు ఈవజ్రమును జగన్నాథస్వామికి సమర్పించవలెనను తలంపుతో నుండెనుకాని ఆయన 1839 సంవత్సరమునందే పరలోకగతుడయ్యెను. తరువాత ఈస్టు ఇండియా కంపెనివారు పంజాబును కలుపుకున్న తరువాత యీ వజ్రము వారిపాలబడెను. దానిని యీకంపెనీవారు 1850 సం॥మున శ్రీమద్విక్టోరియా మహారాజ్ఞికి సమర్పించిరి.

కొల్లూరు గనులనుండి వెడలిన వజ్రములు ఆంగ్లేయ చక్రవర్తి అవద్దమాత్రమేకాక యితర చక్రవర్తులవద్దగూడ ఔన్నత్యమును బొందియున్నవి. రష్యా చక్రవర్తిగారియొద్దనున్న ఆర్లాఫు అను వజ్రము 194¾ కారట్లు అనగా 222½ రతుల (1 రతి ⅞ కారటు) ప్రమాణముగలిగి ఆకృతియందును, లావణ్యము నందును, కాంతియందునుగూడ "గ్రేటు మొగలు"ను పోలియున్నది. ఈవజ్రము మొదట శ్రీరంగమందు రంగనాయకస్వామికి ఒక కన్నుబదులు అమర్చబడియుండెను. ఇటనుండి 18 వ శతాబ్దాదిని ఒక ఫరాసు యుద్ధభటునివల్ల సంగ్రహింపబడి ఐరోపాదేశముచేరెను. తరువాత 1791 సం॥మందున ఆమ్స్టర్డాం నగరమందు రష్యాచక్రవర్తినిగారికొరకు ప్రిన్సు ఆర్లాఫుగారు ఈవజ్రమును 21 లక్షల రూపాయిలకు గొనిరి.

ఇదియుగాక ఖోరాసాను దేశమందలి కూబానగరమును పట్టుకొన్నపుడు రిజాకూలీఖాను అను నాతనివద్దనుంచి అబ్బాస్ మిర్జా సంగ్రహించిన వజ్రపు ఫలకము 132 కారటులులేక 145 రతులు బరువుగలిగి కాంతియందును మెరుపునందును నీటియందును లావణ్యమునందును పైరెండు రవ్వలను బోలియుండెను.

ఈచమత్కారమగు సంబంధమునుజూచి టెన్నెంటు అను నాయన ఈమూడువజ్రములును కోతకుపూర్వము ఎట్లుండునో ఆ మాదిరి నస్ఫారమున నమూనాలుకట్టి దాని ఆకృతి చూడ, పూర్వము టావెర్నియర్ కొల్లూరు గనులలోనిదని వ్రాసిన 900 రతులు బరువుగల కోడిగుడ్డు ఆకృతిగల వజ్రమువలె నుంటచే ఆర్లాఫువజ్రమును, అబ్బాసుమిర్జావద్ది వజ్రమును, కోహినూరు వజ్రమునుకూడ ఆ పెద్దవజ్రమునందలి భాగములని సిద్ధాంతపరచెను.

ఇట్టి చమత్కారకథగల యీకోహినూరు వజ్రము చక్రవర్తినిగారికి సమర్పింపబడిన తరువాత దీనికోత సరిగానుండక పోవుటచేత 1852 వ సం॥మునందు అమస్టర్డాందేశస్థుడైన వార్ స్టాంజరు అను కోతగానిచే తిరిగి సానపట్టించిరి. ఈకోతపని రోజుకు 12 గంటలుచొప్పున పనిచేయుగా 38 రోజులుపట్టెను. ఈక్రిందిపటము అవజ్రముయొక్క ప్రస్తుత పరిమాణము నిరూపించుచున్నది.



ఇదియిప్పుడు 106 1/16 కారటుల బరువుగలిగి(121 రతులు)యున్నది. వజ్రవర్తకులు దీనికి 15 లక్షలరూపాయిలు ధరగట్టిరి.

ఈకోహినూరు వజ్రము శ్రీవిక్టోరియా మహారాజ్ఞి కాలమునుండియు నాంగ్లేయ చక్రవర్తుల కిరీటముల నలంకరించుచు, తనజన్మభూమియగు భరతఖండము ఆంగ్లేయరాజ్యమునకు శిరోభూషణమన్న వాక్యమును సత్యపరచుచున్నది. మనఆంధ్రదేశము నుండివెడలిన యీరత్నరాజము యొక్కయునికి ఎల్లప్పుడును మనచక్రవర్తులయొద్దనేగాన వారమునహిందూదేశమును ఎన్నటికినిమరవకుందురుగాకయని దేవుని ప్రార్థించెదము.

బెహరాంజి మలబారిగారు.



దామోదరదాసు సుఖడ్వాలాగారు.

ఆకల్కోట స్వాములవారు.

మాడపాటి వేంకటేశ్వరరావుపంతులుగారు.

గా॥ రాయ్ కిషోరిలాల్ గోస్వామి బహదూరుగారు.



గా॥ భూపేంద్రనాథబాసుగారు.

గా॥ మోచర్ల రామచంద్రరావుపంతులుగారు.

గా॥ కోలాచలం వేంకటరావుపంతులుగారు.

శ్రీభద్రాచలం జమీందారుగారు.

గురుజ జమీందారుగారు.



భద్రాచలం కుమారరాజాగారు.

పెద్దాపురం శ్రీరాజా వత్సవాయి జగపతిరాజాగారు.

మైలవరం జమీందారుగారు.

జటప్రోలు సంస్థానాధిపతులు.

రామచంద్రపురం జమీందారుగారు.

శ్రీ సంగవల్సజమీందారుగారు. (విశాఖపట్టణంజిల్లా.)

చిత్తశుద్ధి.

మ. రా. శ్రీ, అత్తిలి సూర్యనారాయణగారిచే వ్రాయఁబడినది.

శ్లో॥ మనఏవజగత్సర్వం మనఏవ మహారిపుః
మనఏవహి సంసారో మనఏవ జగత్త్రయమ్.

అని ఋభుగీతయందు వక్కాణింపఁబడినట్లుగా మనమనస్సే మనకు మిత్రమును శత్రువును సమస్తమునై యున్నది. మనసంఘముయొక్క ప్రస్తుతస్థితి మనచిత్తము నందింతకుమున్నుగల్గిన భావములవలననే కలిగియున్నదనుట కింతయును సందేహములేదు. ఏలయన, భారతము శాంతిపర్వమునఁ దెలుపఁబడియున్నట్లు మనయింద్రియ మహిమలెల్ల మనసుచేతిలోనివయై యున్నవి. ఇట్లు మనస్థితికంతకును మూలహేతువులై యున్న యింద్రియ వ్యాపారములన్నియు శ్రేయము(the good) ప్రేయము(the pleasant) అనురెండు భిన్నప్రయోజనములు గల్గియున్నవి. తాత్కాలికసుఖమునె యెక్కుడుగ భావించి మనచిత్తము స్వకీయమైన యమలత్వమును బాసి పలుమాఱు దుష్ప్రవృత్తులకుంజొచ్చి తుట్టతుదకు దుఃఖముల పాలగుచుండుటయు, ముందుకష్టములకు లోనుగావలసివచ్చినను స్వకీయమైన శుద్ధస్వభావమును నిల్పుకొని శ్రేయమునను సరించి కడపట సౌఖ్యానందముల ననుభవించుటయు, సత్యము మాట అత్యల్పానుభవసంపన్నులమైన మనకే స్పష్టముగఁ దెలియవచ్చుచున్నది. కావుననే మనము శ్రేయము నందఁగోరినపక్షమున మనయింద్రియ వ్యాపారములకన్నింటికిని మూలమైన చిత్తమును శుద్ధముగఁ జేసికోవలయునని సత్యద్రష్టలైన మహానుభావులందఱును సమస్తదేశములందును హితబోధ మొనరించియున్నారు.

శ్లో॥ కరేశ్లాఘ్య స్త్యాగః శిరసిగురుపాద ప్రణయితో
ముఖేసత్యావాణీ విజయి భుజయోర్వీర్య మతులమ్
హృదిస్వచ్ఛా వృత్తిః శ్రుతమధిగతంచ శ్రవణయో
ర్వినా ప్యైశ్వర్యేణ ప్రకృతిమహతాం మండనమిదమ్.

అనిభర్తృహరియోగీంద్రుఁడు కరము శిరము ముఖ్యగాగల వానికి దానముచేయుట ముఖ్యగాగల్గినవే ప్రకృతిసిద్ధములైన భూషణములని చెప్పుచు, చిత్తమునకు స్వచ్ఛమైనవృత్తియే గొప్పయలంకారమని నుడివియున్నాడు. పరిశుద్ధస్వభావము కొంతసహజముగ మనయంతరంగమునందున్నది. విమలములైన కిసలయములచేతను, స్వచ్ఛమైన యాకసముచేతను, శుద్ధములైన వాక్యములచేతను, అమలమైన వదనముచేతను, పవిత్రమైన హారముచేతను, నిష్కలుషమైన యంభోధిచేతను, అచ్ఛమైనచంద్రబింబముచేతను మనచిత్త మాకర్షింపఁబడుట కిదియే హేతువుకదా!

మనమేకర్మము నాచరించినను అదిపరిశుద్ధమై యుండుటకును, దానివలన మనకు లోకమునకు శ్రేయము నొనఁగూడుటకును, ముఖ్యముగ మన యంతరంగమున నిట్లుసహజముగనున్న యమలస్వభావము పెంపుజెంది దిటవుగల్గినదై యుండవలయును. మనమొనర్చు కార్యములన్నియుఁ దప్పక మనలోని వృత్తిని వెల్లడించునని చెప్పవలనుపడదు. ఒకానొకనినెట్టులో మోసముచేయవలయునన్న తలంపుతో వచ్చునట్టి మాయావి, తనహృదయము వ్యక్తముకాకుండునట్లు తేనియలొలుకుపలుకులను, దుర్జనులైన నుజూచి తలయూఁపందగిన కర్జములనుగలిగి, శుద్ధసాత్త్వికస్వభావంబును వెలిబుచ్చు సుమూర్తితో వర్తించుచుండుటయు; ఆశైశవము కొంపలఁగూల్చుటే కులవిద్యగనేర్చి, యసత్యదేవతనే యిలువేల్పుగభజించి, యసత్పథంబున నెవ్విధంబుననో యెంతయునిత్తముం గడియింపఁగల్గినవాఁడెప్పుడో యొకప్పుడు తప్పిదారి గొప్పపనులంజేయుచుండుటయు; మనము బహుతరముగాఁ గనుచున్నాము. ఇట్లు ముఖవైఖరులనుబట్టియే మోసగాండ్రయొక్కయు, సత్కృష్ణ కార్యములనుబట్టియే పృథగ్జనులయొక్కయు, స్వభావములు సంపూర్ణసాధుస్వభావములని వక్కాణించుట కావంతయు వలనుపడదుకదా? కావుననే, పురుషులయొక్క గుణాగుణముల విమర్శించి వారిజీవచ

త్రములను వ్రాయునపుడు వారపుడప్పుడుచేసిన యొక్కొక్క కార్యమునుండియే తత్స్వభావ నిర్ణయముచేయక, మొత్తముమీఁద వారిజీవన ప్రవాహమేదిక్కున కుఁ బ్రవహించుచున్నదో బాగుగఁబరికించి దానినుండియే వారిజీవితఫలముయొక్క మూల్యమును నిర్ధారణచేయుచున్నాము. అనఁగా, నొకమనుష్యుని జీవితము సార్థకమైనదా లేదాయని విచారించునపుడు, వాఁడుతనజీవితకాలమున మంచినిగ్రహించుచుండెనా? చెడ్డనుగ్రహించుచుండెనా? యని ముఖ్యముగఁ బరీక్షించుటలేదు; సత్కార్యములుచేసెనా? యసత్కార్యములుచేసెనా? యని యంతగఁజింతించుటలేదు. అతని స్వభావము మొత్తముమీఁద నన్నిటింబట్టి శోధించిచూడఁగా పరిశుద్ధమై మంచిదై యున్నదా? లేదా? యనియే మనము ముఖ్యముగ నరయుచున్నారము. ఈయర్థమునే సూచించుచు, మంచిని సంపాదించుకొనుట సామాన్య పశుధర్మమనియు, మంచినిజేయుట సామాన్య మనుష్యధర్మమనియు, మంచితనమే స్వభావముగఁ గల్గియుండుట యన్నదో యుత్కృష్టదివ్యగుణమనియు, మహాత్ముఁడైన మార్టినో వచించియుండెను.

ఈవిధముగా స్వభావసిద్ధమైన యంతరంగ పారిశుద్ధ్యమున్న పక్షమున మనము ప్రయత్నపూర్వకముగఁగాక యప్రయత్నముగనే మేలాడుచుందుము; అప్రయత్నముగనేదర్శనీయములగు శుద్ధపదార్థములఁ గనుచుందుము; అప్రయత్నముగనే శ్రావ్యములగు సద్వాక్యనములనాకర్ణింతుము; అప్రయత్నముగనే చింతనీయములగు సచ్చింతనలఁజేయుచు, కరణీయములగు కార్యములఁ గావించుచుందుము. అట్టి వినిర్మలస్వభావముఁ గల్గియుందుమేని, మనమన్ను ఆగంతుకముగఁ దానుండవలసిన స్థితినుండి సంచరించినను, క్రమ్మఱ శీఘ్రకాలముననే రెండుప్రక్కల సమభారముఁగల్గి యున్నతులవలె సరియైన యథాస్థానము నందుందుము, ఇట్టిస్థితియందు మనయున్నతస్థలమనోవృత్తులును, వాక్కును, అంగములును ప్రతిహతములయి యొక్కభంగిని జక్కనిసామరస్యమున వెలయుచుందుము. ఈసందర్భమున మన యొక్క ప్రాకృతిక ధర్మమును జ్ఞప్తి నుంచుకొనవలయును. ముందు మన మొక వస్తువును గ్రహించిననే కాని దానిని పరులకీయఁజాలము. దీనినె వినిమయ ధర్మమందుము. మనము పవిత్ర వాక్యముల నొరులకుఁ దెలుప నెంచితిమేని, పరిశుద్ధ క్రియలవలన లోకమునకు మేలు గలిగింప నభిలషించితిమేని, ముందుగనే మనము లోకము నందున్న పరిశుద్ధపదార్థములనే గ్రహింపవలయును; పరిశుద్ధధర్మములనే స్వీకరించి భజియింపవలయును.

మనహృదయమును పరిశుద్ధముగఁ జేయువిషయమున మనము ముఖ్యముగ గమనింప వలసిన యంశము మఱియొకటి యున్నది. చిత్తవృత్తులు సాజముగ ననేకములుగనున్నవి; అనేక విధములుగ నున్నవి. ఇంద్రియ వ్యాపారములుగఁ బరిణమించునవి యన్నియు మంచిమార్గమునఁ జొచ్చుట కెట్లు వినియోగ పడఁగలవో, చెడ్డమార్గమునఁ బ్రవేశించుటకునట్లె యుపయోగ పడుచున్నవి. ప్రకృతియందు మనుష్యుఁడు తనదుస్స్వభావమును నిర్జించి యున్నతగతినందుటకెట్టి యవకాశమున్నదో, సత్స్వభావమును విస్మరించి దుస్స్వభావమునకు లోఁబడి యధోగతిఁజెడుటకునట్టి యవకాశములే యున్నవి. ప్రకృతి సిద్ధములయిన కష్టజాలములెట్లు సుఖాధిక్యమును బొందుటకు మనుష్యుని ప్రేరేపించుచున్నవో, యట్లె మనయంతరంగమందలి దుస్స్వభావము సత్స్వభావమును వృద్ధిచేయు కార్యమునఁ దోడ్పడుచుఁ గ్రమముగా తాను తొలంగుచు దానికిఁ జోటిచ్చుచున్నది. అట్లు కాదేని, మనుష్యుఁడు ప్రకృతి ధర్మమునకు విరుద్ధముగనడచి విషయలోలుఁడై దుస్స్వభావమునకు దాస్యమునలుపుచు దుఃఖమనుభవింపవలసిన వాఁడగుచున్నాఁడు. కాఁబట్టి మానవుఁడు పరిశుద్ధ హృదయుఁడు కావలయునన్నచోఁ దనదుస్స్వభావమును విడనాడి దాని స్థానమున సత్స్వభావము నాదేశింపఁజేయవలయును.

“ఈలోకములో నేవస్తువును దాని స్థానమున మఱియొక వస్తువును నిల్పినఁగాని మూలముట్టుగఁ బోనేరదు” దని ఫ్రాన్సుదేశ చక్రవర్తిగాఁ బోలునొక్కరుండు వక్కాణించియున్నాఁడు! స్వభావమును బట్టియె ప్రత్యక్ష విరు

ద్ధగుణములు గల వస్తువులు రెండొక్కచోట నుండఁజాల వు. ఒక్క తావుననె గాఢాంధకారమును, అవిరళ తేజంబును, నిల్చియుంచుట యసంభవముకదా! ఒక పురుషుఁడె జితేంద్రియుఁడును, ఇంద్రియ విజితుఁడును గానేరఁడుకదా! భౌతికవిషయమున రెండు పదార్థము లేక స్థలమున నేక కాలముననే యుండఁజాలవను సత్యమొక్కటి యున్నది. ఆసత్యము ఆత్మిక విషయముల యెడఁగూడ సత్యమై వర్తిల్లుచున్నది. మనచిత్తము పవిత్రతకు నిలయముగ నుండవలయునేని నపవిత్రత యాస్థలమునుండి యొదిఁగి తీరవలయును.

ఈచిత్తశుద్ధిని వృద్ధిచేసుకొను మార్గము లనేకములున్నవి. అందు మిక్కిలి ప్రధానములుగఁ దోఁచువానిని యిప్పుడు తెలుపుచున్నాను. మన జీవితమున నుత్కృష్టమగు దానిని దేనిని పొందవలయు నన్నను, తత్పరమావధిని జేరుటకై, మున్ముందు మనడెందమున దుర్దమమైన దృఢ సంకల్పమొక్కటి యుండవలయును. సంకల్ప బలముచేత నెట్టి ఘనకార్యమును సులభ సాధ్యమగుచున్నది. సంకల్ప బలముగల వానికి ప్రాకృతిక శక్తులును, కాలమును, అదృష్టమును సమస్తమును దోడ్పడుచున్నవి. సంకల్పముచేతనే యీశ్వరుఁడు సువిశాలమైన యీవిశ్వమును సృజించెనని తైత్తిరీయోపనిషత్తు నుడువుచున్నది. ఆత్మ తాను వీక్షించెదననియు, తాను వినెద ననియు, సంకల్పించిన తోడనే యందులకనువగు సంగములు కల్గెననియు నుపనిషత్తులె యుద్ఘోషించు చున్నవి. ఇట్లగుటచే, మనమంత రంగపారిశుద్ధ్యము గలిగియుండుటకు ముందుగ "నేను పవిత్రుఁడనై యుండెద" నన్న సంకల్పము గాటముగ నుండవలయును.

సజ్జన సంగతియు, సద్గ్రంథపఠనమును, చిత్తశుద్ధి నందఁ గోరువానికిఁ బరమసాధనములయియున్నవి. నదీజలమంతయు వృథాగా సముద్రగామి కాకుండునట్లు లడ్డు వెట్టుటకేగాక, ప్రక్క కాల్వలఁద్రవ్వి వాని మార్గమునఁ జుట్టుప్రక్కలనున్న ప్రదేశమంతయు ఫలవంతముగఁ జేయుటకును దోడ్పడునట్టి యానకట్టవలె, సజ్జన సాంగత్యము మనశక్తులును బుద్ధులును సమస్తమును కుపథంబుఁ బ్రసరింపకయుండ సాయపడుటకే గాక నుపథంబునఁ జరిచి యభ్యుదయము నందుటకును దోడగుచున్నది. భావి జీవితమనుమందిరమునకుపునాదియని యేద్ది చెప్పందగియున్నదో, యంతరంగ ఫలకమున సుస్థిరములయిన సంస్కారము ముద్రితములగుటకేదియాదియైనయదనో, యట్టి బాల్యముఁ యట్టి విద్యార్థిదశయందు, "దుర్జనఃపరిహర్తవ్యః" అను నీతిని బాటించుటయు, బలప్రదమును వివేకదాయకమునైన సజ్జనసంసర్గంబు కలిమి నిరంతరము మేటిగఁ గలిగియుంటయు, నెంతయు నావశ్యకములని యొత్తి చెప్పంబనిలేదు.

పారిశుద్ధ్యాభివృద్ధికి సజ్జన సాంగత్యమెంత యావశ్యకమై యున్నదో, సద్గ్రంథపఠనము నంత యావశ్యకమై యున్నది. సద్గ్రంథముల మూలముననే మహాత్ములయిన వారితోడి మైత్రిని నెఱపఁగలుగు చున్నాము. పుస్తకముల మూలముననే మహనీయుల సద్భావములు స్వచ్ఛమైనయాదర్శంబు నందుంబలె నిష్కళంకముగఁ బ్రతిఫలించి మన మనసు నాకర్షించుచున్నది. సద్గ్రంథముల ద్వారముననే పూజ్యులయిన మనపూర్వులాడిన యమలవాక్యములు నేఁటికిని తమతొల్లింటి గాంభీర్యమున నవ్యంతయు దఱుఁగక ప్రవిమలముగఁ బ్రతిధ్వనించుచున్నవి; వారుచేసిన పుణ్యకార్యములు వారినున్నతికిఁ దెచ్చిన యాశయములు, వారికిఁ జైతన్యమిచ్చిన చింతనలు వారికఖండశక్తిని బ్రసాదించిన పరమానందములు, వారియభినివేశము వారి సత్సంకల్పము, ఇవియన్నియు మేలైన చిత్రపటమునందుంబలె స్వీయవికాసముతో, గన్నులకుఁ గట్టినట్లు గ్రంథముల మూలముననే కనుపట్టుచున్నవి. కొలఁదివారు గొప్ప వారును భేదమును జూపక సమదర్శిత్వముతో సద్గ్రంథము లెల్లరకును మనోహరములై యుండి రహస్యముగఁ దమ్ముఁగన్నవారి యంతరంగములను విమలములుగఁ జేయుచున్నవి. సజ్జన సాంగత్యమువలెనే బాల్యమున సద్గ్రంథములుచేయు నుపకారము సామాన్యముగ నెంతటి వారికి నెన్నఁదరము కాదు.

సజ్జనులవలనను సద్గ్రంథముల వలనను మనము నేర్చుకొని కొనియాడ...

తత దేకధ్యానమును నిలుపవలయును. ఈధర్మమును బోధిం
చుచు భారతమునందిట్లు తెలుపఁబడియున్నది:—

"తే॥ కరమునియతుఁడై కొంతేసికాలములకు ।
రీదధర్మాత్మ! శోభిగా రేయుఁ బగలుఁ
పాశిసంయమనము నడపంగవలయు ।
దానచిత్తంబుఁ దనుఁ బుశుద్ధతవహించు."

చిత్తవృత్తులు దుర్విషయముల మీఁదికిఁ బాఱకుం
డుటకై యేకాగ్రతతోఁ గొంతకాలము దనుక మనబుద్ధి
మనయును రాగములు మన భావములు మనచింతనలు తు
దకు మన భావనలు సైతము దుర్విషయములకుఁ జొఱ
కుండునట్లు గట్టి క్రమశిక్షను వర్తింపఁజేయవలయును. అ
యినను మనము చిత్తమునెంత శిక్షయందుంచిన నంతయె
క్కువగ స్థానముఁ దప్పితూలి చలించుట కవకాశముండు
ను. మనమొక ఱాతి నెత్తుగాఁ దీసికొని పోయిన కొలఁ
దిని భూమ్యాకర్షణముచే నెక్కువ వేగముగఁ గ్రిందఁబ
డఁ జూచుచుండునుగదా! కావున నట్టిస్థితి యందే మన
మెక్కుడు మెలఁకువ గల్గియుండి చిత్తముయథాస్థానము
నుండి యించుక చలించి విషయ ప్రవిష్టతఁ గాంచినప్పుడు
దీక్షతోడను పశ్చాత్తాపముతోడను, నెప్పటి నిజస్థితినందఁ
జేయవలయును. అట్లు చేయక మన మెంతటి స్వల్ప విష
యమున కధీనుల మైనను తుదకు వినాశము పాలుగావల
సి వచ్చును. అందుచేతనే కదా సంయమిలోక చక్రవర్తి
యనందగు గౌతమ బుద్ధుఁడు.

గీ॥ ఏహ్యమగు దుర్విషయ మాశ్రయించు నెవని
నట్టివాఁ డాత్మశత్రువై యడఁగఁడన్నె?
చెట్టుమీఁదను బ్రాఁకినయట్టి తీవ
మించియా చెట్టు పెంపుఁ దూలించుఁ గాదె?

అని హితోపదేశము చేసియున్నాఁడు. దీనిననుస
రించి చరించుచు, నిరంతరము మనము పారిశుద్ధ్యముమీఁ
దనే యేకాగ్రచిత్తతఁ గల్గి వర్తించుచున్నయెడలఁ గొంత
కాలమున కీశ్వరసాహాయ్యమునఁ బరిశుద్ధతయే మనస్వ
భావముగ మాఱును; అంతటినుండి మనయింద్రియ వ్యా
పారములన్నియు నప్రయత్నముగనే పరిశుద్ధములైయుం
డును. ఏకాగ్రతచేఁ గీటకము భ్రమరమగునను న్యాయ్య
... గము. ... మెన్నఁడేని భ్రమరముగ
మాఱవచ్చును మాఱకపోవచ్చును; కాని దుస్స్వభావము
గల్గియున్న పాపాత్ముఁడు సుస్థిరసంకల్పముతో నిశ్చల
ధ్యానముతో నిర్వికల్పదీక్షతోఁ బవిత్రతయే స్వరూపము
గాఁగల పరమేశ్వరునికళను గ్రహించి పూతచేతస్కుఁడగు
ట కింతయు సందియములేదు. సంకల్పసిద్ధిగల మానవుని
యెడ భ్రమరకీటన్యాయము యథార్థమై యొప్పుచున్నది.

పూర్వోక్తాంశములంబట్టి సంపూర్ణవైరాగ్యమే పా
రిశుద్ధ్య సంపాదనమునకుఁ బరమసాధనమని తలంపరా
దు. మనము చిత్తశుద్ధిఁ గల్గియుండుటకు దుర్విషయ వై
రాగ్య మావశ్యకమే యైనను, మనము సంపూర్ణముగఁ
గర్మలనే విడిచిపెట్టరాదు. "కర్మణైవహి సంసిద్ధి" యని
గీతావాక్యము మనమెల్లపుడును మనయభిరుచులకుం దగిన
వ్యాపారములందు దగిలియె యుండవలయును. వ్యాపార
ములేని మెదడు సైతానునకుఁ గర్మాగారమనిలోకోక్తి క
లదు. కావున మనము న్యాయబుద్ధితో నేదోయొక సద్వ్యా
పారముఁ జేయుచు దానివలన మనపరిశుద్ధస్వభావము దిట
వుపడునట్లును, మనవలన నావ్యాపారమునకును వృత్తికిని
గౌరవ మతిశయిల్లునట్లును, జూడవలయును.

మఱియు మనజీవయాత్రయందు సామాన్యముగ
పశువాంఛలనఁబడువాని పొంతఁబోక యుండవలయును.
మనముమాటాడు మాటలందు మార్దవమును, భుజియిం
చు నాహారములయందు మితత్వమును, తలంచు తలంపు
లయందు సాధుత్వమును, పొందియుండవలయును. మన
దేహమునుగాని మనచేతమునుగాని మలినపఱచువానిని
గ్రహింపరాదు. 'నసురాం పిబేత్' అను ధర్మమునననుసరిం
చి, దేహబలమును బుద్ధిబలమును గ్రిందుపఱుచు సురను
సేవింపకుండుటేగాక, మదమునొదవఁజేయు మఱియే యి
తర పదార్థమును స్వీకరింపఁజనదు. ఈనడుమ మదరాసు
శాసననిర్మాణసభలో (ఆనరెబిల్) పూజ్యులయిన హోమి
కుగారు చెప్ప సాహసించినట్లుగా సురాపానము దోషము
కాదని కొందఱనవచ్చును; గాని దానిని బంచమహాపాత
కములలో నొక్కటిగ జేర్చి,

"సురాపానం సకృత్ కృత్వా! అగ్నివర్ణాం సురాంపిబేత్
సపాతయే దథాత్మానం! ఇహలోకే పరత్రచ"

అని శాసించిన మనువృకాలమునుండియు సురాపానమును సంఘవినాశకమగు ఘోరకార్యముగఁ జూచుట కలవాటుపడిన మనము సకలదేశ క్షేమకరముగా దానిని రూపుమాపుటకుఁ దప్పక కృషిసలుపవలసియున్నది. వేయేల? మనయంతరంగ సత్స్వభావమునకు వేరుపుర్వులనందగు దురాగ్రహము, దుష్కామము, సోమరితనము, పాపపుంజూపులు, పవవుందలఁపులు, మున్నగు వానిని బరిహరింపవలయును.

ఇట్లుసంయమముచేతను పుణ్యవిధిసమాచరణముచేతను సంపాదించిన చిత్తశుద్ధివలన మనకిన్నిన్ని యనరాని శ్రేయంబు లొడఁగూడుచున్నవి. పారిశుద్ధ్యంబుకలిమిం జేసి కలిమితనయంతనవచ్చి యాశ్రయించుచున్నది. ఈయర్థంబును బోధించు నితిహాస మొక్కటికలదు. కలకత్తానగరమున, నిరుపేదకుటుంబమున నొక్కవితంతువుండెనఁట! ఆమె దరిద్రమున మునింగియున్న తనయన్నయింటనేయుండి సచ్చింతనలఁ జేయుచు సత్కార్యములఁ జేయనెంచుచుఁ బ్రొద్దులుపుచ్చుచుండును. ఇట్లుండ, వరలక్ష్మీపూజ సేయుదినములు సమీపించుటయు, నామె యనుదినమును వేఁకువనులేచి శుచియై గృహమును శోభాయమానముగఁ బరిశుద్ధముగ నలంకరించి మనోనైర్మల్యముతో హృదయమును పదిలపఱిచి, లక్ష్మీపూజచేయుదినముల కెదురుచూచుచు, సర్వమంగళప్రదమైన యామెను డెందమున నిలిపియుండెను. పూజాదినము లేతెంచెను. వరలక్ష్మి కలకత్తానగరమునఁ బ్రవేశించి తానుకాలుపెట్టఁ దగిన గృహమును మఱియెద్దానిని గానక తుదకు ఆవితంతువున్న గృహములోని కేఁగెను. వితంతువు వరలక్ష్మిని ముఖాముఖినిజూచి యానందమున బ్రొక్కెను. లక్ష్మితత్క్షణమున విశ్రమించి యావితంతువుయొక్క చిత్తశుద్ధికి సంతసించి వరమిచ్చెద వేఁడుకొమ్మనియె:- "అమ్మా! నీపాదములఁ గడుగుటకైన నిప్పుడింట శుద్ధజలము లేకున్నది. ఇప్పుడ గంగానదికిఁ బోయి పవిత్రజలముఁ దెత్తును. తిరిగి వచ్చునందాక ఇచ్చటనె నిల్వుము. వచ్చి కోరికఁ గోరుదు" నని చెప్పియొప్పించి నదికిఁ బోయి యందుమునింగి మృతిఁజెందెను. తర్వాత, వరలక్ష్మి తానుచేసిన బాసచొప్పున, ఆవితంతువు తిరిగిరాకుండుటచేఁ దానాయింట యెప్పటికి నిలువవలసివచ్చెను. తత్క్షణమె నిరుపేదగయుండిన యావితంతు సోదరుఁడు అనగనమునఁ దెల్ల భాగ్యవంతుఁడై ప్రఖ్యాతిఁజెందెనఁట! ఈయితిహాస మెట్టిదైనను మేలిమినీతులఁ గొండంటిని గఱపుచున్నది. ఏదేశమైనను కలిమిఁగలిగి యుండవలయునన్నచో నాదేశస్థులు పరిశుద్ధములైన వాంఛలుగలిగి పరిశుద్ధములైన సాంఘికసమయములుగలిగి మెలఁగుచుండవలయును. ఆ సుపరిశుద్ధముగ జీవించి తత్ఫలముగాఁ గలిగిన యైశ్వర్యమును నిరుపేదగయుండిన తన సోదరుని పాలుచేసి తానుకీర్తినంది యావితంతుబాలిక మృతిఁజెందినట్లే, మనము విశుద్ధజీవనమునలిపి యందువలనఁ గలుగు సంపదను మనసంఘమునకిచ్చి మఱి మరణింపవలయును.

పారిశుద్ధ్యము ప్రతివస్తువును సుందరమగునట్లుగా దర్శనీయమగు నట్లుగా జేయును. అంగవైకల్యము గలవారయ్యును, పరిశుద్ధాంతరంగులగుటచేత, దివ్యసుందరతేజమునఁ దేజరిల్లువారిని మనమెందఱను జూచుచున్నాముకాము? ఒక్కమనుష్యునియెడ నీయంశమెంత సత్యమో సంఘములయెడను, అంతేసత్యము. అమెరికాఖండమునం దుద్భవించిన భక్తవరేణ్యులలో నొక్కండయిన 'చానింగు' తాను దేశాటనముచేయుచు నొక్కగ్రామమునకుఁ బోయిచూడఁగా నది యనన్యసామాన్యమైన సౌందర్యమునఁ జూపట్టెననియు, నందలి ప్రజలు నిశ్చింతులై యానందమునఁ దేలియాడు హాళివలెఁ గనుపట్టిరనియు కారణమరయఁగా నాయూరివారందఱును గట్టుకట్టి కట్టడచేసికొని యంతవఱకు నభ్యాసపడియున్న త్రాగుఁబోతుఁదనమును విడిచిపెట్టి పరిశుద్ధజీవనము సలుపుచుంటిమని యేకగ్రీవముగ నందులకు సమాధాన మిచ్చిరనియు, ఆయనయే వ్రాసియున్న యొకగ్రంథమునఁ జదివియున్నాను.

ఈయన్నిప్రయోజనములకుం దలకట్టుగాఁ జిత్తశుద్ధివలన నద్భుతశక్తియొక్కటి కలుగుచున్నది. మహనీయులైన మతబోధకుల కందఱకును వీర్యము నొసంగినది చిత్తశుద్ధియే. చిత్తశుద్ధిగల వానియెదుట —

దరింపులు, అధికారులయాగ్రహములు, దుష్టవర్తనుల క్రౌర్యములు, తమతమ తలలవాంచుచున్నవి. ఇంగ్లాండు దేశమునందుఁ కారాగృహమునఁబడిన దుర్మార్గుఁడొక్కఁ బలవంతుఁడగుటచేత నెట్టులోఁ దప్పించుకొనిపోయి తన్నుఁ బట్టుకొనవచ్చిన రక్షకభటుల హస్తములనుండి యొక్క ఖడ్గమును లాగికొని యొక్కచో నిలువఁబడి దానిని దిర్దిరఁద్రిప్పుచుండెను. ఎట్టి వారు నాతని జేరవెఱచుచుండిరి. అట్టియెడ నామార్గమునఁ బోవుచుండిన మహాత్ముఁడయిన బ్రాడ్లా యాసంగతి గ్రహించి నిర్భయముగ నాతనిచెంత కేగి చేయి బట్టుకొని తనవెంట రమ్మని కారాగృహమునకుఁ గొనిపోయి విడిచెను. అట్టి క్రూరవర్తనుఁడు తేజస్స్వరూపుఁడైన యావిశుద్ధ మనస్కుని యెదుట భీతిమై నొదుగుటకు హేతువు చిత్తశుద్ధి శక్తి ప్రభావమే కదా ?

ఈయన్నింటిని మించిన విషయ మేమనఁగా సకల పరిశుద్ధ భావములను బ్రేరేఁచి, పెంచి, మనుష్యుని దివ్య పురుషుఁడగునట్లు తోడ్పడు పరమేశ్వరునే మానము చిత్తశుద్ధిచే నందర్శింపఁ గల్గుదుము.

సర్వశ్రేయః ప్రాప్తి హేతువును, అంచితశాంతి ప్రదమును నగు చిత్తశుద్ధి యుండెనేని, ఇప్పుడు వివిధ జాతులకుండు నెడము లడుగంటును; ద్వేషభావములు పంచబంగాళ మగును; పరస్పర పీడన మదృశ్యమగును; అన్యోన్యవిశ్వాసమతిశయిల్లును. లోకమంతయు నూతన చైతన్యమున విరాజిల్లును. సంఘాభివృద్ధియు, దేశాభివృద్ధియు మానవకోటి యొక్క యభివృద్ధియుఁ గోరుట్టి మనము చిత్తశుద్ధిచే నెల్లవారలు ప్రకాశించునట్టి మేలుదినమున కెదురు చూచుచుండవలయును. మన ప్రయత్నమున నట్టి మేలుదినము సమీపించుటకు సందియములేదు. స్వీడను దేశములోని స్టాకుహోము నగరమునందలి పౌరుల వర్తనమును గుఱించి యొక్క పత్రికలోఁ జదివిన వెనుక నట్టి మేలుదినముఁ జూడఁగల్గు భాగ్యము మనకుఁ గాకున్న మానె, మనసంతతి వారికైన నచిర కాలమునఁ గలుగక మానదని దృఢముగ విశ్వసించితిని. మనము చెన్నపురియందును కలకత్తా యందును 'ట్రాము' బండ్ల నెక్కినతోడనే మనయొద్దధనము పుచ్చుకొని టిక్కట్టుల నిచ్చువారును, నడుమునడుమ నందఱియొద్దనుసరిగా టిక్కట్టులున్నవో లేవోయని పరీక్షింప వచ్చు నధికారులు నెందఱో యుందురుకదా! అట్టివారు స్టాకుహోము నగరమున లేరఁట! బండి నెక్కఁదలఁచిన వారు తాము బండిలోఁ బ్రవేశించిన తోడనే తాము పోఁదలఁచుకొన్న దూరమున కెంత సొమ్ము చెల్లింపవలయునన్న నియమ మున్నదో దానిని బట్టి సరిగా నీతిఁ దప్పక యందున్న పెట్టెలో నంతసొమ్ము నుంతురఁట! ఇట్టి సువార్తయే మన మనోమండలమున వేఁగుచుక్కవలె నుదయించి కొలఁది కాలమునను జ్ఞానభానూదయ మగునన్న విశ్వాసమును, విశ్వాసముతో నభినివేశమును, అభినివేశముతో వీర్యాతిరేకమును, వీర్యాతిరేకముతో విజిగీషను, విజిగీషతో నున్నత దిః తేఁజంబును, బ్రసాదించి మానవకోటి యందఁగల మేలు దినమును సమీపింపఁ జేయుచున్నది. సకల కల్యాణాకరుండయిన పరమేశ్వరుఁడే భారతఖండ విజృంభణమును, తన్మూలమున మానవ కోటి విజృంభణమును, అభిలషించు మనచిత్తముల శుద్ధములు గావించి యెల్లపుడు మనకుఁ జేయూఁతయై నిలుచుఁగాక !

చ. నలినము శైవలంబున బెనంగొనియుండియు రమ్యమేయగున్;
మలినకళంకముం గలిగి మంజులత న్వహియించుఁ జంద్రుఁడున్;
చెలువుగ మించె నీజలజనేత్రయు వల్కల ధారణంబునన్;
[illegible] సుందరాంగులకుఁ దాను విభూషణమేదిగా దిలన్?

కం. వీ. శా.

పరిశ్రామికోన్నతికి దేశమునందుగల ఆటంకములు.

మ. రా. శ్రీ, నందిరాజు చలపతిరావుగారిచే వ్రాయఁబడినది.

ఒక దేశమందలి సంఘసంపత్తి యా దేశమందలి ఇండస్ట్రీల యభివృద్ధిని బట్టి యేర్పడుచుండును. ఇండస్ట్రీల యభివృద్ధికి మూఁడు ముఖ్యవిషయములు గలవు.

1. దేశమందు నిరంతరము సరకు దొరకుచుండవలయును. సరకనగా (A) వ్యవసాయ వృత్తిచే పండింపఁబడునదియు (B) భూస్థితిని బట్టి సహజముగా లభించు (1) చెట్లుచేమలు వానిబంక, తైలము, పట్ట, పూవులు, కాయలు, కలప, దుంప మున్నగునవియు. (2) ఖనిజపదార్థములు, ఇనుము మొదలగు లోహములు, రాయి, ఇసుక, మైకా, కిరోసిను మున్నగు తైలములు. (C) సముద్రము, నీరునందు పుట్టుచుండు జంతువులు, చేపలు, వానిచమురు, తిమింగిలములు వాని క్రొవ్వు, ఆల్చిప్పలు, ముత్యములు, [illegible], [illegible], [illegible]ములు మున్నగునవియు.

2. సరకును పుట్టించుటకు వలయు నేర్పు. ఇదియే పరిశ్రామిక విజ్ఞానము. ఇట్టి విజ్ఞానమువలన విద్యుచ్ఛక్తి, ఆవిరిబలము, మాగ్నిటిజము (వైశ్వానరశక్తి) బురదలో నుండి అల్యూమినమువంటి అద్భుతమగు వస్తుకల్పనము చేయు శక్తి, మొదలగునవి కలుగును.

3. దేశమందు గల సరకును, విజ్ఞాన శక్తిచే జనుల కుపయోగించు వస్తురూపముగా మార్చుటవలయు (పెట్టుబడి) ధనము.

ఈమూఁడు విషయములు లెచ్చట సమకూడి యుండునో యచ్చట శ్రీమహాలక్ష్మి తాండవ మాడుచుండును. పూర్వము కమలమందు నివాసముచేయులక్ష్మి యుగచర్యనుబట్టి యిప్పుడు ఇండస్ట్రీలయందు నివాస మేర్పఱచుకొనెను. లక్ష్మినిబట్టి ప్రపంచ పరిపాలనము చేయు శ్రీమహావిష్ణువును నచ్చటనే యధివసించుచున్నాఁడు.

ఈమూఁడువిషయములలో మొదటిదగు సరకుమన దేశమునందు సమృద్ధముగా నున్నది. నదీనదములు, సముద్రము, కొండలు ఎన్నఁడు తఱిగిపోని సరకును సమకూర్చుచున్నవి. ఉపయోగించుకొనుటకుచేతగాక మనము విడిచిపెట్టు వస్తుసమితిని గైకొని విదేశీయులు కోట్లకొలది ధనమార్జించుచున్నారు. కృషివలన పండింపఁబడు పంటలు బ్రాహ్మణుఁడు మొదలు మాలమాదిగల వరకుఁగల జనసంఘమువలన కొలదిగనో గొప్పగనో పండింపఁబడుచున్నవి. ఎక్కడనో కొన్ని ప్రదేశములలో తప్ప ఇంకను భూమి విరివిగానున్నది. వానిలో విలువగల పదార్థములను పండించు నేర్పు సింహళమునుజూచి మనము నేర్చుకొనవలసియున్నది. రైతులకు కృషి శాస్త్రములను జదువుకొను విద్య గావలయును. అక్కడక్కడ కృషి జయప్రదముగా నేయున్నది.

రెండవదగు విజ్ఞానవిద్య మనదేశమందు వ్యాప్తిగా లేదు. ఇందువలన మనమన్ని దేశములకంటె మిక్కిలి వెనుకబడి యున్నారము. మనకును, ఇతర దేశములకునుగల అమిత దూరమును బట్టి అనేక దేశములు మనకగుపడనంత దూరమున నున్నవి. దీనిని గవర్నమెంటు వారు వృద్ధిపఱచు మార్గము మిక్కిలి నెమ్మదిగా నున్నది. ఇదిచురుకుగా వ్యాపించుటకు మన దేశస్థులు ప్రయత్నింపవలయును. అచ్చటచ్చట విదేశపు మిషనరీలు, రక్షణసైన్యము, కాలికట్టు మున్నగు ప్రదేశముల యందలి జర్మను క్రైస్తవులు, వ్యాపారమునకై యీ దేశమునకు వచ్చిన ఖండాంతరులు కొంతసహాయము చేయుచున్నారు. కోట్లకొలది జనసంఖ్యగల యీ మహాదేశమున కచ్చటచ్చట గలుగు నీస్వల్ప కృషి చాలదు. ఈకృషివలననే మనవిజ్ఞానము వృద్ధి కావలయునన్న మరి కొన్నియుగములు పట్టును. కావున ప్రతిమానవుఁడును తనకు తోఁచినకొలది ధనసహాయముచేసి ఇండస్ట్రీలను బోధించు పాఠశాలలు నెలకొల్పవలయును. మన తెలుగు జిల్లాలలో బందరునందలి ప్రముఖులు చేయుచున్న ప్రయత్నమునకు ఆంధ్రు

లందఱు తోడ్పడవలయును. ప్రతియూర నిట్టి పాఠశాల యొకటి స్థాపింపఁ బడవలయును.

మూడవదియగు (పెట్టుబడి) ధనము. ఇదిదాటరాని అగడ్తవలె భయంకరముగా నున్నది. 3,4 వత్సరముల నుండి మనదేశమం దుత్సాహవంతులు పరిశ్రామిక విద్యలను కొంచెముగా గ్రహించి గొప్పవియు, కొద్దివియు నగు ఇండస్ట్రీలను, యంత్రశాలలను స్థాపించి గారు. వానకాలమందలి చిగిలింతవలె నవి రెపరెపపెరిగి మాయమైనవి. ప్రతియూరను, సబ్బు కొవ్వువత్తుల ఫ్యాక్టొరీలు, నేతశాలలు బయలుదేరి 6 నెలలు, 1 సంవత్సరము పనిచేసి చాలించినవి. కొన్ని చాలించఁదగిన స్థితిలోనున్నవి. కొన్ని కొనయూపిరితో నూగులాడుచున్నవి. ఈస్థితికి ద్రవ్యలోపమే ముఖ్యకారణము.

ద్రవ్యలోపమనగా ద్రవ్యముయొక్క హెచ్చువడ్డి. పశ్చిమఖండమందలి ధనమునకు నూటికి సాలుకు రు 3లు మొదలు 4½ వరకువడ్డిగలదు. గవర్నమెంటు వారు గాని గొప్ప ఆస్తిపరులు గాని పూచీపడునెడల పశ్చిమఖండమువారులెన్ని కోట్లరూపాయల నైనను సాలుకు 3,4 రూపాయిలకు వడ్డీకియ్యగలరు. ఇట్టి ధనముతో స్థాపింపఁబడిన ఇండస్ట్రీలు నూటికి రు 6 ల చొప్పున లాభము పంచిపెట్టినచో ఋణప్రదాతలమితానందము నొందెదరు. ఇక మనమాటో - నూటికి 12 మొదలు రు 24 రూపాయల వరకు, యేమియు కష్టపడక వడ్డీకిచ్చినంత మాత్రమున లాభము వచ్చుచున్నది. అట్టి నిరపాయమును సులువునైన వ్యాపారమును మాని నూటికి ఆరు రూపాయలు రాగల ఇండస్ట్రీలలో ధనమెవ్వరు దాచగలరు. వడ్డీ నష్టమేగాక అరుగు విరుగుల వలన మూలధనమునకే మోసమును రావచ్చునను భీతి బాధించుచుండును.

కాబట్టి నూటికి రు 4 ల చొప్పున వచ్చినను నష్టము లేని మూలధనముతో నూటికి కనీసము రు 12 లకు తక్కువ రాకుండ వడ్డీ సంపాదించవలసిన ధనము యెట్లుపోటీ కాఁగలదు. ఇది కుదిరినపక్షమున ఇండస్ట్రీలు కొలదికాలములో శుక్లపక్ష సుధాంశు వైఖరి క్రమక్రమాభివృద్ధిని గాంచగలవు.

ఇప్పుడు మనవారుస్థాపించిన కొన్ని యంత్రశాలలలో దొరలకు గిట్టునట్లు మనకును నూటికి 4,5,6 గిట్టుచున్నది. ఇదిమనకు మూడురెట్లునష్టము ఇండస్ట్రీల యభివృద్ధికిది గొప్పయాటంకము. దేశజులెల్లరు ప్రమాణములుచేసికొని యెక్కువధరలకైనను స్వదేశపువస్తువులనే కొందమని యనుకొనిరి. బీదజనులే కట్టుబాటున కాగలేక చౌకధరలకు దొరకు విదేశవస్తువులు ముందు చాటుచాటుగా, తరువాత ఇతరకారణములకల్పించి కొనసాగిరి. వస్తువులు చౌకగానమ్మి లాభములేకుండ యంత్రశాలలునడపుచున్న ఎవ్వరు మూలధనము నీయరు.

దీనికి ప్రతిక్రియయెట్లు? నాకు రెండుసులభోపాయములు తోచుచున్నవి. ఒకటి పశ్చిమఖండవాసులతో ద్రవ్య... వారితోటి పొత్తుతో యంత్రశాలలుస్థాపించి వారికిని మనకును లాభముకలుగునట్లుగా ప్రవర్తించుట. రెండవది షేరు1కి రూపాయికి మించకుండ ప్రతిజిల్లావారును ఒక్కొకలక్షచొప్పున ప్రోగుచేసి ఆధనముతో యంత్రశాలలుస్థాపించి వచ్చినలాభమును బదిసంవత్సరములకొకసారి పంచిపెట్టునట్లేర్పాటుచేయుట. ఇందువలన మూలధనము రూపాయి యగుటచేత దానివలని లాభనష్టములను ధనదాతలు పరీక్షింపరు.

ఇంతకంటె సులువైనమార్గము లుండియుండవచ్చును. వీనిని ఆంధ్రపత్రికాపాఠకులు పత్రికలకువ్రాసి ప్రజలకు మేలుచేయవలయును.

ఉ. అంచిత హారవల్లి వలయాభరణంబుల తక్కఁ ద్రోయుఁ జి
ల్కించుఁ బసిండి యేణమదమంగముఁ జేర్చుట తక్కరోయు జి
ద్దించు జవాది ధూపిత మయంమట తక్క విదిర్చుఁ బూవుఁ జె
మ్మించు జిలుంగ తక్కనగు యౌవత మొత్తునటంచు నవ్యముక్.

ఆముక్త.

కర్ణాటక గానము.

మ-రా-శ్రీ, హరి-నాగభూషణం బి. యే. గారిచే వ్రాయఁబడినది.

శా॥ శ్రీగోపీవరసీరుహాస్యలమునో * జీర్ణత్వము న్మాన్పఁగా
రాగోదార పదానుషంగ మహిమా * రమ్యత్వము న్భావజ
ప్రాగల్భ్యంబును దాళమానవిధము* న్ప్రీతిన్ని యోగించు నా
వాగుల్లాస విధాతునిం గొలిచెద * న్వంశప్రదీపున్హరిన్ ॥

రాగ = 1. ఎఱుపుఁదనము 2. రాగభేదములు.
పద = 1. పాదములు. 2. గీతములు.
భావజ = 1. మన్మథుడు. 2. రాగభావములచేఁబుట్టిన.
వంశప్రదీపుని = 1. కులమునకు వన్నెదీసికొని వచ్చువానిని.
2. వేణునాదప్రదీపుని.

అని యీశ్లోకమున కర్థములు కల్పించుకొనవలెను.:—

ఉ॥ తుంబురునారదాదినిజ * తోయజగర్భులు నైనగాన శా
స్త్రంబులు గూర్చి రంతియ ప * రస్పరభేదములన్నవంగ నొం
దంబరఁజేతఁబూని మది * తద్దయు వృక్కఁగఁ బాడలేని నే
నుంబనిఁబూని వ్యాసమున * నుంగగురీతిని వ్రాయ నేర్తు నే॥

ఉ॥ నాయెడ గౌరవంబు సుజ * నప్రకరంబు వహించి తప్పు లే
యేయెడ నైననుం గలుగ * నెంచక యొప్పులమాత్ర మెన్నుచు
న్న్యాయకఁ బ్రోచునంచు మది * భావనజేసెద క్షీరనీరము
ల్న్యాయపుఁబద్ధతిన్విరిచి * నాణెపుఁబాలను గ్రోలు హంసమై॥

సమయంబునకుఁదగినరీతి సుమనస్తుతిఁ గావించి నే వ్రాయఁగడఁగు వ్యాసమును బ్రారంభింతును గాక! అయ్యది గానమును గూర్చియని చదువరులందఱు నెఱిగియేయున్నారు. ప్రారంభమున మనము గానమున నేమో మనము దరచ వలసియున్నది. ప్రపంచమున మేలొందు విద్యలన్నియు మేధావిధానములే కాక మనస్సంతోషదాయకములనియు నెఱుంగవలెను. ఏవిద్యనైనను సంపూర్ణముగ నభ్యసనము గావించిన వానికి నావిద్దెయందె మనస్సంతుష్టి జనించుచుండునను మాట విద్యాతిశేషుల కందఱకుఁ దెలిసినవిషయమే. చిత్రపటముల సమగ్రంబుగ వ్రాయనేర్చినవానికి నద్దానియందుఁ గూలంకషంబగు నానందము వొడమును. సాహిత్యవిద్యానిపుణునకు నైషధాది గ్రంథ పఠనమున మనం బపరిమితానందమున లయము జెందెడును కవితావిశేషపరిపాకునకు నాశారదాస్మిలనమున మనంబు వికసించుచుండును కాననేవిద్దెనైనఁ దుదనంటఁ గఱచినవానికావిద్దె సంతోషానంద వార్థియందు మునుగంగఁజేయును. మఱియుఁ జిత్రపటములు కాని సాహిత్యవిద్యా రచనలు కాని కవిత్వసంపదలు కాని యేవైనను రచనాసమర్థునకే కాక తద్విషయిక వ్యాసంగులకుఁగూడ నానందంబు సంఘటింపజేయునను మాట యందఱకువిశదంబే.

చిత్రవిలేఖరి చిత్రరచనలచే సంతోషంబుఁబొందు నాకవిపాండిత్యంబున కచ్చెరువొందు చుంతకుము గాక నేపులు. అవిధము నే కవికవనంబు చెప్పి తానానందింప నాకవిత్వవిలోకనంబు తదితరులకుఁగూడ నమిత ముదంబొడఁగూర్చును.

ఇట్టివిద్యలలో ననేకంబులు శేముషీవిశేషులకుఁ దప్ప మఱియొరులకు నానందసంధాయకములు కానేరవు. సామాన్యజనులందరావిద్యా సారము గ్రోలుటరుదు. కాని యొకవిద్యమాత్రము ఆబాలగోపాలము గ్రోలఁదగినదై యున్నది. అదెద్దియన గానమే. వైద్యము తెలియనివారును, సంగీతము రానివారును బ్రపంచమున గానరానిచెప్పెడు లోకోక్తియందరకు దెలిసినదే కదా! ఆలోకోక్తియొక్క యాథార్థ్యమే మీరాకొంచెము విచారింతుముగాక. అరణ్యంబులలో నివాసములేర్పరచికొని నారచీరలఁగట్టికొనుచుఁ గందమూలము లాహారముగా గైకొని నాగరికతకు దూరులై తత్ప్రాంతపుజంతుసంతానంబుల నన్నివిధంబులననుకరించుచు నాయవియే మిత్రవర్గంబుగాఁ దలఁచుచు విహరించు నేనాదులు కోయవాండ్రు మొదలుగాఁగల ననాగరికులందఱును గూడ వారికిఁదగు మాడ్కి నుల్లాయి పదంబు పాడి యానందించుచుందురు. ఇదేవిధముగ జాతికులశీలంబుల కనురూపంబుగ నేజాతివారును గానరసంబును గ్రోలుచుండుటయందఱకుఁ దెలిసినవిషయమే. రస్కిన్ అను నింగ్లీషు తత్వశాస్త్రజ్ఞుడు వస్తుజాతిధర్మంబుల దరయుచు "నేజాతివారెంత నాగరకతవహింతురో తెలియఁగోరినయెడ వారు శిల్పవిద్యయందెంత నైపుణ్యముగలవారో యద్దాని గ్రహించిన యెడ నే జెప్ప సమర్థుఁడనగుదు" నని నుడివియుండెను. అనగా నేజాతివారుగాని వారినాగరకతా సదృశంబగు శిల్పకళానిపుణత వహించెదరు కావునఁ దన్నైపుణ్య పరిశీలనముచే నాజాతివారెంత ధర్మపరాయణులో యెఱుంగ నౌనని యాతనియభిప్రాయము. నేనుదఱచి చూడ నాతనియభిప్రాయము కడుమాన్యంబయ్యుఁ గించిత్ప్రతివాదవశంబే మోయని యూహించువాఁడ. గాంధర్వవిద్యాసామర్థ్య పరిశీలనముచే జాతివిశిష్ట గుణధర్మంబుల నుద్బోధింప మఱింత సులభమని తోఁచెడిని. విచారింపుఁడు. ప్రపంచమునఁగల మానవజాతులలో నేజాతివారి నాగరికతాప్రభావము సంగీతవిద్యయను నొఱపుఁజాలిదే నెఱుంగవీలు పడకో గమనింపుఁడు. ఒక్కొక్కజాతిని దీసికొని వేర్వేర విచారించుట కవకాశము లేకుండుటయే కాక యింకను నంతరాయములు పెక్కులుగలవు గాన నామాటయందుండు యథార్థమును జదువరులే గ్రహింతురుగాక. కావున గానవిద్య జాతివిశిష్టధర్మంబుల నెఱుంగఁజేయు నుపకరణమని తెలియవలెను. మఱియు నాగానవిద్యా పాండిత్యమునుబట్టి జాత్యనుగత నాగరికత వెల్లడియగును. అనగా గానమందెంత ప్రజ్ఞవహించిరో యద్దానిఁగమనింప నొకజాతివారె

తనాగరికతలో విశదమగును. మఱియు నాగానవిద్య నెట్లుపయోగించుచున్నారో దానినిపరిశీలించిన నాజాతివారి ధర్మశీలంబులు వెల్లంబులగు.

లోకంబునఁ గాంచఁదగు జాతులలో ననేకములు తమగానమొండితని లూలాయిపదంబులు పాడుటకును శృంగార రసాస్వాద జనకంబులగు కీర్తనాములఁ బాడుటకును నుపయోగించు చున్నారని చదువరులు కొంచమాలోచింపఁ దెల్లమగును. సంగీతమున నేమోగు రైఱుంగక వారటుల నావిద్యను వ్యర్థముగావించుచున్నారు. ఏదెట్లున్నను బ్రపంచంబునఁ గలజనులందఱుతమకుఁ దగినరీతిని గానమాధురి దేమనములు గ్రోమ్కఁజెందనివారు లేరనియెంచదగియున్నది.

సంగీతశబ్దార్థము నామూలాగ్రంబుగఁ దెలిసికొని దానియర్థమును సార్థకముఁ గావించినజాతులవారిలోఁ బ్రథమగణనీయులు మన హిందువులేయని నేఁగ్రింగఁ జెప్పబోవు విషయములచే నెఱుంగనౌను. చదువరులు చాలశ్రమనొందకయే నాయుక్తియథార్థమును గ్రహింతురని నమ్మువాఁడ.

సంగీతమన నేమో దానియుత్పత్తియెట్టిదో దానిసంపూర్ణప్రయోజన మేమో కొంచము విచారింతము.

శ్లో॥ నాదేనవ్యజ్యతేవర్ణః పదంవర్ణాత్పదాద్వచః
వచసో వ్యవహారోయం నాదాధీన మతోజగత్॥

మఱియు,

ఉ॥ నాదములోన లోకముల * నారతము న్భరియించుచుండు నా
నాదములోన మున్నుగు * నందుదయించెడి వేదవాక్య సం
పాదములైన శ్లోకముల * పారములైకనవచ్చు శాస్త్రసం
నాదములందు నాయువిని * వాదితనం యపద్ధతుల్జుమీ॥

నాదశబ్దము సంగీత పర్యాయ పదముగా శాస్త్రమందు వాడఁబడుటనుబట్టి లోకములన్నియు సంగీతంబునఁబుట్టి, దానియందు బోషింపఁబడి వృద్ధిజెంది దానియందే లీనములగుచున్నవని శాస్త్రములు చెప్పుచున్నవి. అనగా నాదమునకుఁ బరమాత్మమునకు భేదములేదని చదువరులు గ్రహింపవచ్చును. వేదాంతపరిశీలనముచేఁ బరమాత్మ యన నోంకార స్వరూపమని తెలియనగు. తత్స్వరూపవిజృంభణమే గానమని యెంచవగును. సాంసారత్యాగంబుగావించి నిరంతర ముముక్షుమార్గావలంబకులగు మునివతంసములు ప్రణవోపాసనచేఁ దరింతురు. యమపాశంబులఁబోలు సంసారిక పాశంబులఁజిక్కియుండునటుగద లనేక భ్రమియించు మనబోంట్లకు నోంకారసముజ్జృంభణంబగు గానమే భవతారకంబగునాధ్యాత్మీయవిద్యగా నెఱుంగవలెను. నాదబ్రహ్మోపాసకుండును కేవలముగానోద్ధారణకై జనించిన త్యాగరాజాఖ్యుండు తనయనుభవానువేద్యంబగు గానతత్త్వము ననేకకృతులందు జెప్పియున్నాడు. వాటిలోనొక్కండిక్కడ నుదహరించెదను.

బేగడరాగము - ఆదితాళము.

ప॥ నాదోపాసనచే శంకర-నారాయణ విధులు- వెలసిరి-ఓమనసా.
అ॥ వేదోద్ధరులు-వేదాతీతులు-విశ్వమెల్ల నిండియుండెవారలు॥ నాదో॥
చ॥ మంత్రాత్ములు యంత్ర-తంత్రాత్ములు మహిమ-మంత్రములెన్నో-
గలవారలు.
తంత్రిలయాస్వర-రాగవినోదులు-త్యాగరాజాహృత్స్వాంతనివాసులు
నాదోపాసన.

వేదములనుద్ధరించిన మహానుభావులును, వేదములకతీతులై ముక్తికాంతాసేవ్య మానసులగు వేదాంతానుభవజ్ఞులును, మంత్రాత్ములు యంత్రతంత్రాది మహిమోన్నతులును, తంత్రిలయాస్వరరాగ వినోదులును, సందఱును నాదోపాసనచేఁ బ్రపంచమును దరించిరి. దానికిఁదార్కాణము శంకరనారాయణాతీర్థులు మొదలుగాగలమహానీయులేయని యీకీర్తనయొక్క యర్థము.

ఈపైనిజెప్పిన హేతువులనుబట్టిమాడగా గానమునకు నోంకారమునకు నభేదంబనియు నారెంటిను పాసించుటచేఁ దరింపవలెనుపడు ననియుఁ దెలియనగును. కాన గానమునధ్యాత్మతత్త్వనివేదనవేమర్థంబగువిద్యయనియు దానియుత్పత్తి ప్రణవంబుననియు, నద్దానిప్రయోజనము భవతారకంబగు పరబ్రహ్మోపాసనమనియుఁ జదువరులుపైజెప్పిన యంశములచేఁ నెఱుంగనౌను. ఇట్టియాధ్యాత్మీయ విద్యనుఁ దత్స్వస్వార్థంబు నఁ బ్రయోజనముఁ గావింపక లూలాయిపదంబులును లోకవ్యవహార విషయంబులును బాడుటయం దుపయోగించు జాతులవారెట్టి నాగరికతానుబంధాయకులో దానినిబట్టి గ్రహింపవచ్చునని చెప్పనొప్పు. కావనే యివరలో గానమున జాతిధర్మ గుణశీలంబుల విశదీకరించునోపిడి నాయుమని చెప్పినమాటలయొక్క యథార్థము తేటతెల్లంబగుచున్నదికదా!

ఇట్టిగానవిద్యయొక్క యుత్పత్తి ప్రయోజనముల గుర్తెఱింగి యద్దానినుపాసించి తత్ప్రయోజనము సమర్థించినవారు మనహిందువులేకాని మఱెవరు నెగారని తక్కుజాతివారి గానచరిత్రల జ్ఞాపకముచేసికొనినయెడఁ దెల్లమగును. పాశ్చాత్యులలో గానమును బాగుగ ననుభవించువారు యిటాలియనులు, ఫ్రెంచివారని చెప్పుదురు. వారిగానముల గ్రామమూర్ఛన యంత్రములంతమునగా వారిగానవిన్యాసంప్రదాయములు సంపూర్ణమేధావిశేషములుకాని మాధుర్యజనకంబులుకాని కావని తెలిసికొనవచ్చును. అయితే తెల్లవారికి నల్లవారిపాట యెటుల హాస్యజనకమో నల్లవారికిఁ దెల్లవారిపాటకూడ నటులనే యానందప్రదాయకముకావని కొందరభ్యూహచేయుటకు వీలున్నదికాని భారతగాన కళావిశేషముల నేమాత్రమైన నెఱింగిన వారట్టి విపరీతాభిప్రాయమును బొందనేరరు. ఏమనగనిన మనగానమునగొద్దిగ నభ్యసించినను స్వరభేదవివేచనము (అనగాస్వరభేదంబుల నూలభముగాగ్రహించుట) లేకస్వరజ్ఞానమును నిపుణతకలుగును.

ఆస్వరజ్ఞానముచే హూణగానకళావిశేషంబులఁ దరయనా సార్థ్యంబుపొడమును. కానిహూణులకు మాత్రమట్టి స్వరజ్ఞానముండుటయనని నొక్కిచక్కనోపవగును. మఱియు వారిపాటలు మన గాయకులకింద్రియజ్ఞులైనను నతిసులభముగఁ బాడగల్గుదురు. కాని మన

కృతులను వారెన్నటికి నెట్టిసామర్థ్యము హిమోన్నతులైనను బాడఁజాలరనియు నొక్కి చెప్పవచ్చును. మఱియు వారిగానమంను మాధుర్యమునే గుర్తెఱుంగక స్వరభేదముల నన్నిటినొక్కతూరిగాఁ గురిపించి యవియపస్వరంబులాయని భ్రమఁజెందించి మాధుర్యము నుజంపుదురు. ఇదిగాక వారిపాటలయన్నియుఁ బ్రస్తారభేదంబులచేఁ గలుగుననేకరాగములలో నుండక యన్నియునొకటి రెండురాగములలోనే(ఉ॥ శంకరాభరణము) యిమిడియుండును. ఇట్టివితర్కముల ననేకములఁబట్టి హూణులగాయక ప్రభావమంత యున్నతమైనదని చెప్పుటకేమాత్రము వలనుచిక్కకున్నది. ఇంకఁ జాలభేదములున్నవికాని యవిసంగీతము నెఱుఁగువారే యనుభవంబునఁ దెలిసికొనఁ గలరుకాన నావిషయమును ముగించి ప్రకృతమునుగూర్చి ముచ్చటింతునుగాక. ఈవిధంబుననే స్వరజాతుల గానకౌశల్యంబును బరీక్షించి చూడ నేరును మనహిందువులంత గానవిద్యాప్రౌఢినిగాని యద్దాని పూర్ణప్రయోజనమునుగాని గుర్తెఱింగినవారు కారని ముమ్మాటికిఁ జెప్పనొప్పు.

తాదృశానుపమేయ గానవిద్యా కూలంకష ప్రయోజనసామర్థ్యవిస్తారులగు మనహిందువులావిద్యను లక్ష్యలక్షణ సమన్వయంబుఁగావించి సార్థకము గావించినవారు. ఆసేతుహిమాచలమగు భారతధరిత్రియందుఁ గలహిందూమనీషులొక్క గానశాస్త్రమునను సరించియే గానమునల్పుచుండిరి. అన్నివిద్దెలవలె సంగీతముకూడ సర్వకళానిధులగు వేదంబులందేయిమిడియున్నదని యందఱకుఁ దెలిసినవిషయమే. అయ్యాదిసామ వేదంబునఁబుట్టువుఁ గలదనియు నందఱకుఁ విశదమే. వేదంబులు పరమార్థబోధకంబులనియు సర్వప్రమాణవిచక్షణంబులనియు నందఱుహిందువులు విశ్వసింతురు. కాన గానమూ వేదములందే పుట్టుటచే నాయది భారతీయులకందఱకు నొకేవిధముగఁ బరిణమించినదని చెప్పనొప్పు. వేదములనుంచి గానమునోడిఁ గట్టిశాస్త్రముల నివేదించిన మహనీయులు కోహళార్జున హనుమదాదిమహర్షి సతంసములే. ఈశాస్త్రంబుల నన్నిటిఁ దరిచికలియుగంబున "సంగీతరత్నాకరము" ను పేరనాదిమలక్షణ గ్రంథమురచించిన మహాభాగుడు శార్ఙ్గదేవుఁడు. ఈ "సంగీతరత్నాకరము" ననుసరించియే యనేకశాస్త్రములు దరుపరిఁ బుట్టినవి.

ఉత్పత్తిస్థాన మొక్కటియైనను శాస్త్ర మొక్కండేయైనను శైలినిబట్టి మనగానము రెండువిధములుగా బరగుచున్నది. హిందూస్థానీగానమనియుఁ గర్ణాటకగానమనియు. ఈశైలిభేదము దేశభేదముచే జనించినదని యెఱుంగవలెను. ఒకతల్లిదండ్రులకు జనించిన సంతాన మేవిధంబుగ రూపురేఖా విలాసంబుల భేదమగుచుండునో యొక్క ధరాధరముననే జన్మముగాంచి యొక్క సంద్రమునందే సంగమించు వాహినులనేక భేదప్రభావములగునో యదేవిధంబున మన భారతగాన పరిస్థితి యుత్పత్తిస్థితుల నొక్కపట్టుననే కల్గియు శైలిభేదముచే రెండుదెఱంగులగుచున్నది. హిందుస్థానంబున జన్మము గాంచిన జనులుశారీరమానసికలక్షణము లందువలె గానమందునుగూడకర్ణాటదేశ సంజనితులగు భారతీయులనుండి భేదముగలవారైరి. కాని నిజమాలోచింపవారును వీరును నొకతల్లిపుత్రులే కొంచెఁగించిద్భేదముగలవారలే యనితోచెడిని.

హిందుస్థానగానము గానమంతగాఁ దెలియనివారికిఁ గూడ రుచినిబుట్టించు మాధురిగలదిగాఁ గనుపించును. వారుభుజించు నాహారపదార్థములువలె వారిగానముకూడ నవ్యక్తమాధురీ భరితంబే. మన కర్ణాటక గానమెట్టిదనఁ బండితపామరులకందఱకు నొకరీతిని నెమ్మదిమీద స్థిరమైన మనఃప్రమోదము గావించునది. వారిగానము లడ్డులవంటిది. మనగానము గారెలా వడలవంటిది. లడ్డులతిమధురములగుటచే నెక్కుడు తినలేక కడుపునిండక పూర్వమే తనివిచెందెదము. కడుపునిండువరకుఁ దనివిఁజెందక భుజింపఁదగినవి గారెలని "కడుపునిండినగారెలుకనరని" లోకోక్తినిబట్టి యందఱకుఁ దెలిసియే యున్నది. హిందుస్థానగానము పలువిధంబులగు ప్రస్తారములచేఁ బుట్టురాగకల్పనా మాధుర్యములేమింజేసి కొద్దికాలములోనే తృప్తిఁ గలుగఁజేయును. కర్ణాటకగానమన్నో పాడినకొలఁది మాధుర్యమెక్కుడగుచుఁ దృప్తినిగలుగఁజేయక మనంబును లక్ష్యసమగ్రంబుగఁజేయు ననేకరాగప్రస్తార చాతురీజనిత మాధురీభరంబయినది. ఎదెట్లున్నను నీరెండు తెఱంగుల భారతీయులచే నుపాసింపఁబడు గానము తక్కవజాతులవారి గానముల కతీతంబగు మాధుర్యధుర్యంబని యెంచవలెను.

ఇకనీవిషయము ముగించి కర్ణాటకగాన సంప్రదాయ మెట్టిదో కొంచెము విచారించెదముకాక. కర్ణాటకగానమును గడునభివృద్ధిలోనికిఁ దీసికొనివచ్చినవారు మనయాంధ్రులేయని మొదటఁజెప్పలసియున్నది. కొన్ని సంవత్సరముల క్రిందటివరకు మనతెలుంగువారు గానప్రాజ్యతఁగలవారై యనేకలక్ష్యలక్షణంబులఁ గూర్చి గానమునింతగొప్పదశకుఁ దీసికొనివచ్చిరని క్రిందఁజెప్పఁబోవువారి చరిత్రలబట్టి స్పష్టమగును. కొన్నికొన్ని కారణములచేత ద్రవిడ గాయకులు విజృంభించి మనయాంధ్రగాయకులఁ దలఁదన్ని గానవిద్య కధిష్టదేవతలాయనునట్లు పరిణమించినప్పటికి నిప్పుడిప్పుడు మరలఁ గొదలు ప్రాజ్ఞులు గానము తమసొమ్మనియు ద్రావిడులు తమవద్దనుంచి యప్పుగైకొని వడ్డిబేరములాడి తాముబాగుపడి యిప్పిచ్చినవాదివాలాతీయించిరని గ్రహించి తమధనమగుగానమును దాము హింప నడుముకట్టి మేధాసముజ్జృంభణోద్దాములై బయటికి వచ్చుచున్నారు.

ఇప్పటివలెనే పూర్వమందును మనగాయకులు పెక్కవడిసినవారయ్యు స్వదేశమందుఁ దగినంత ప్రోత్సాహములేనిగాంబున సంస్థానగౌరవంబులు నూపి గానమాదిగాఁగలుగు విద్యల నుత్సహించిన తంజపూర్విభుసంస్థానములకరిగి యాదేనే నివాసములేర్పరిచికొని స్వదేశదూరులైరని మన మాహింప యున్నది. గానమింతవృద్ధిలోనికిఁ దీసికొని వచ్చినవారు మనాంధ్రులైనను, వారుద్రవిడదేశమందు నివాసములు నిర్మించుకొనుట

చే ద్రావిడులావిద్యను సంపూర్ణముగ గ్రహించుటయు మన తెల్గువారు దానిని మఱచుటయు సంభవించెను. ఆ కారణంబున మనయాంధ్రుల పేరును రూపుమాపి ద్రావిడులు వారిలోఁ దంజావూరు గాయకులు సుప్రసిద్ధి వహించిరి. కాన మనమిప్పుడుచేయవలసిన దేమన మేధానిధులగు మనయాంధ్రులఁ గొందఱి నాదేశమున కనిపి గానరహస్యముల నన్నిటి నాగాయకులనుంచి గ్రహించి మనసొమ్మును మనముదీసికొనవలెను. దానికిఁ దగినప్రయత్నము లిదివరకే కొందఱు తెలివిఁగలవారిచే సమర్థింపఁబడుచున్నవి కాని యసూయాపరవశులగుచు జనులు వారికిఁ దగినప్రోత్సాహము గలిగింపకున్నారు. పని పట్టినయెడ ద్రవిడగాయకులనే పిలిపించుచు వారితోఁ గొంచెము తక్కువతక్కువగా గానపాండితి గలిగిన మనయాంధ్రుల నిరసించుచు వారికి నుత్సాహభంగము గావించు మనయాంధ్ర మహాజనుల పద్ధతి బహు శోచనీయమైయున్నదికదా! ఇప్పటికైనను దెలివి తెచ్చుకొని సుప్రోత్సాహము కలిగింపనిచో నట్టిప్రయత్నములు చేయు మానినులకు నిరుత్సాహము జనించును. దానంజేసి యాంధ్రదేశమీవిషయంబున నింతకు నెక్కుడుగుంటు ననుమాట నిస్సందేహము. ఆంధ్ర మహాజనులార? మేలుగాంచుడు! గానసభలనిర్మించి తెలుగువారికి దగిన ప్రోత్సాహము గలిగించి గానము నుద్ధరింపుడు! లేనిచో మీఁదనసామ్రాజ్యమునంతయు గోలుపోవుటయే కాక తల్లిని నిరోధించిన వారగుచున్నారు. ఇంక నీవిషయముముగించి ప్రాచీనాంధ్ర గాయకుల గూర్చి ప్రశంసించెదను.

ప్రాచీనాంధ్రగాయకులనమనమిప్పుడుచూచు గాయకులవంటివారని మీరూహించెదరేమో. అటులఁగాదు, వారికివీరికిఁ గలతారతమ్యము లరయుదురుగాక.

భోగపుసానులంగవిసి పూజ్యతబాసి ధనంబుఁ బోసి యు
ద్యోగమ్ముతంబు లేక చెడువాదనకెంతయుఁ గాలుదువ్వుచు
న్యాగవతప్రచారముల భావము లైకనుపట్టఁ గుక్షిర
క్షాముసుంచు గానము నుపాస్తివహింతురపూర్వగాయకుల్.

గానము భోజనమ్ముంగొనఁ గల్పితమంచు నెఱుంగకేసదా
ధ్యానమునందు నాదమె సమస్తచరాచరరూపమౌ మని
ధ్యానవిశోకమాత్మ రతిదాయకమౌ పరమాత్మయంచుఁ బ్రా
ణానిభజింత్రునాదముఁ బ్రపూతచరిత్రలు పూర్వగాయకుల్.

టిగాయకులకుఁ బూర్వపుగాయకులకుఁ గలతారతమ్యములా పైపద్యములు చెప్పుచున్నవి. గానమంతయుఁ నభ్యసించి దానిమాధుర్యమును గ్రహించు సారము గ్రోలి నిరంతర భక్త్యనురాగ సమ్మోదముఁ బొంది గానవిద్యకేఁ దరింపక నాలుగైదు వర్ణములు గృతులు వచ్చుతో నాపాటిగాయకుఁడు ప్రపంచమున నేఁడని విఱ్ఱవీగుచు వారెంతయోచుచు నావిద్యను ధనసంపాదక విద్యగానెంచి వెలయాండ్రలకమ్ముడు లేక వారిశరీరములనే వారివిద్యకు వెలగాగొనుచు జీవవర్తనమునకులోబడు నిప్పటిగాయకులలోఁ జాలమంది సంగీతార్థమును వ్యర్థముఁగావించుచున్నారు. ఇప్పటిగాయకులనమన యాంధ్రగాయకులే కారు తక్కువారుకూడయని గ్రహింతురుగాక అదేమిపాపమో! భాగవతశిఖామణులకు పావకవిద్యయను గానము నిరంతరశృంగార రసావలంబకలగుచు యోగుల భోగులఁ జేయు భోగపుసానులు నేర్చుటెంతయు శోచనీయముకదా! ఎట్టిపరమార్థవిద్యకెట్టి నీచస్థితి పాల్పడియె? జావళీలట రావలెనట పోవలెనట పక్కపైఁబరుండవలెనట ముద్దుఁగొనవలెనట పయ్యెద జారవలెనట నాయకుడునూచి సంతసింపవలెనట. ఇట్టిదుర్మార్గ బోధనలు సేయు జావళీలఁబాడి సభికులవలలోఁ జిక్కించుకొను భోగరత్నములకు సంగీతంబలవడ నాసంగీతవిద్య కిట్టినీచస్థితివచ్చుట కేమియాశ్చర్యము. అందునకు వెలయాండ్రనవలసినదేమి. సకలవిద్యాకోవిదులై సమస్త ధర్మవిజ్ఞానులయ్యు వివేకశూన్యులై భోగకాంతాగానవివశులై వారికివందలకొలఁది ధనమొసంగుచు ననేకవిధముల నాగాయనులకంటె పాండిత్యంబు గలవారును సన్మార్గప్రవర్తకులును గానవిద్యారహస్య కోవిదులునగు మగవాండ్రనిరసించు మగవాండ్రననవలెను. ఇరువదియైదు రూకలకొక మహావిద్వాంసుఁడు ఖర్చులు తాను పెట్టుకొని గానమొసలుపనుండగా రెండువందలు మూడువందలు రూకలు పుచ్చుకొని రాఁబోవు ఖర్చులకై మఱియొక శతమానమును లాగు భోగమాత్రానుకూల కన్యారత్నములఁ బిలిపించిపాటలవినఁగోరు పురుషమాణిక్యంబులెట్టివారో యాలోచించినఁ దెలియఁగలదు. ఇటులాడిన స్త్రీకంఠము బహుళమధుర స్వరోపేతంబనియు, గానమువారినోటినుండియే వినవలెననియు సర్వవిద్యాధిష్ఠాన దేవత స్త్రీ కాదాయనియుఁ గొందఱుమానినులు పల్కువగుదు. ఆమాటసత్యమే కాని సరస్వతి సకల విద్యాప్రవీణుండును, సకలచరాచర సృష్టినేతయునగు పితామహుని భార్యయే కాని మఱియొకర్తుక కాదని తెలియవలెను. భర్తయగుబ్రహ్మవుని నోరునందే కాక సమస్తవిద్వజ్జన ముఖంబుల వసించుటచే సరస్వతికూడ జాణియని అందురేమో. ఇట్టిమాట తపస్స్వాధ్యానసముచితులగు భక్తాగ్రేసరులనుచు నానందమును బొందవలసినది కాని తక్కువారికిఁగాదు. మఱియు స్త్రీకంఠము మధురమైనంతమాత్రనే వారిగానశ్రవణంబుకై ధర్మప్రవీణత గోల్పోవ వలసినదేనా? “ఇక నేమందునే చెలియా” యనుచు గాయని పాడగా సభికులందఱు నానందింపనగునా? మీరే యాలోచించికొనుఁడు., అయితే క్షేత్రజ్ఞుడు శృంగార రసంబును జిల్కుపదంబులఁ జేయలేదా? అవిపఠనీయములు కావాయని యందురేమో. నారాయణతీర్థ జయదేవ క్షేత్రజ్ఞులు శృంగారరసావలంబనముచే వాక్సృష్టిని వలలోజిక్కించుకొనిరి కానివారుజావళీలఁబాడి సభికులవలలోఁ జిక్కించుకొనఁదలఁచు భోగిరత్నములసాటులు కారు కాన వారిసంగీతకల్పనలు మిక్కిలి యాదరణీయములే. సృష్టివైదగ్ధ్యవైచిత్ర్యంబులన్నిటిని బాగుగ నరసినవారే కవులు. కానఁ దక్కునరసంబులతోఁ బాటు తెనుఁగువిపదంబును సార్థకంబు గావించుటకుమాత్రమే శృంగార రసంబును గూడ వర్ణించిన శ్రీనాథ పెద్దన ముక్కుతిమ్మన మొదలగు కవిసత్తంపముల శృంగారకల్పనలకును నిరంతరరతోత్సన్మాద వశంబునేఁ గాబోలు నోడలెఱుంగక పచ్చిబూతుల శృంగా

రము గిరియించి రసాభాసము గావించిన జారవనితయగు ముద్దుపళనిశృంగారకల్పనలకును నెంతభేదముకలదో యంతియభేద మా పరమభాగవత శిఖామణులగు క్షేత్రజ్ఞ జయదేవాదుల శృంగారగానకల్పనలకును వెలయాండ్రదాసులగువారిచే రచింపఁబడినజావళీలకునుగల దనిబుధులు తెలిసికొందురు గాక. మఱి వాండ్రైన నాన స్పృహించినకొలఁది నీవిషయంబును జర్చించితినిగాని శృంగారకవితా విమర్శనాసమర్థులగు స్త్రీలుబయలుదేరుచుండిరి కానవారివిమర్శనలచే మఱి వాండ్ర కింకయుశృంగారంబలవడ నికముందట్టి పచ్చిపచ్చి శృంగారమేరుచించుటచెల్లునేమోయని యూహించువాడ. ఇకనీవిషయమును ముగించి ప్రకృతాంశమును ముచ్చటింతును గాక!

ఈగానవిద్య వెలయాండ్రచేతులలోనుంచి వెలువడినకాని దాని సంపూర్ణప్రయోజన మందఱకు విశదముకానేరదు. మేలుకొనుఁడు. సంగీతవిద్యావేత్తలారా! వారిమాయలలోఁ జిక్కకుఁడు. వారికి శరీరముల నమ్మకుఁడు! అమ్మకన్నఁ బొట్టకూడువదందురు కాబోలు! నిజమే; భాగ్యవంతులారా! మీరు స్త్రీగానము వినవలచుచో మీస్త్రీసంతానమునకు బాల్యమునందే గానము నేర్పించి యానందింతురుకాక! పండితులఁ బ్రోత్సాహపర్చి వారిదైన్యమును మాన్చి గానముయొక్క శోచనీయతను దీసివేయుఁడు. ఇంతియయే నా ప్రార్థన. ప్రసంగవశాత్తు యింతగా నీవిషయమునుగురించి మాటలాడుట గానమునందు నభిమానముగలవాఁడనగుటచేత నద్దాని శోచనీయదశను జూడఁబొర్లి పొర్లివచ్చు దుఃఖమును మాన్పలేక యంతగావ్రాసితిని. నేనెచ్చటనైనను భగవత్కల్యాణ గుణాభిజ్ఞుఁడును మహాభాగవత శిఖామణియు నగు త్యాగరాజార్యుని కృతులఁ బాడుచుండ "ఇక నేమంచు నేచలియా" పాడుడని యడుగు సభికులు జ్ఞప్తికివచ్చుటచే నిదంతయు నాయనుభవవేద్యమనియు మీరూహింపవచ్చును. ఇకపూర్వగాయకులకు నిప్పటిగాయకులకు నుండు తారతమ్యంబులనిదివరకే చెప్పియుంటినిగాన నికముందు చెప్పఁబోవు ప్రాచీనాంధ్రగాయకులందఱు భాగవతశిఖామణులనియు నిరంతర భక్త్యావేశ మనస్సంకల్ప వికల్పశూన్యులనియుఁ బరబ్రహ్మమూర్తియు విద్యయగు గానమును బాసించి తరించిన పరమపావనచరిత్రులనియు మీరెఱుంగుదురుకద?

1. అహోబలపండితుఁడు.

చ॥ తెలుఁగున సంస్కృతంబునను * దేటగుపాండితిఁ జిల్కరించుముక్కై
తలవలపించిపండితుఁడ * తండెయనన్ బిరుదూనెగానముం
బలుపసఁజిమ్ములక్షణస * మస్తమువ్రాసెను పారిజాతము
న్బళిబళి సంస్మరించెదన * పారవిదగ్ధునహోబలున్గడుక్.

2. రామామాత్యుఁడు.

కం॥ అభినవభరతాచార్య! ప్రభగాంచిన పేరువాఁడు* రామామాత్యుం
డభిభావితరత్నాకరుఁ। డభిసంస్మరణీయుఁడుకద * యాదల
మనకుక్.

3. కల్లినాథుఁడు.

ఉ॥ తోడరమల్లవంశమునఁ * దోయధిఁజంద్రునిరీతిదోఁచివి
ద్యాలయుఁడైకుశీలవుల * కౌమభిత్తుగ గానశాస్త్రమిం
పైలలితంబుగాగ మహిం * వ్యాఖ్యఁగళానిధిఁ జేయు వైదుషీ
లాలసుఁగల్లినాథునివు * లంబుగ సంస్మరియింపవేడెదక్.

4. గోవిందామాత్యుఁడు.

గీ॥ అరువేలనియోగియు * నరుదుభక్తి।
రాముఁగీర్తించునాతఁడు * రమ్యమధుర
గానరచనలశాస్త్రల * క్షణకరుండు
సభ్యుడెంతయుగోవింద * సచివవరుఁడు.

5. రామదాసు.

మ॥ తహాశీల్దారుగనుండియు న్నైరనుసం * తప్తప్రతీకుండునై
విహగారూఢుని రామచంద్రునెపుడుక్ * కేనోళ్లఁగీర్తించుచో
విహగంబుల్పొలుపారు గానమహిమా * వేశంబులోకీర్తనల్
సహనీయుండగు రామదాసనగ సా*మాన్యుండెమాన్యుఁడగుక్.

6. క్షేత్రజ్ఞుఁడు.

మ॥ వ్రజనారీమణులేవిధంబుఁ రమా * వామాంగనాసంగుభ
క్తజనానందనిషంగురంగులిగురో * త్తన్వ్రీనుఁ జాటించితా
రజుభావంబునుగాంచిరావిధముగా * నాలీలలబాడితా
నజొడొనాదవిదుక్స్మరించెదన * త్యంతంబు క్షేత్రజ్ఞునిక్.

7. గురుమూర్తిశాస్త్రి.

ఉ॥ గీతములం ప్రబంధములఁ * గీర్తనల న్రచియించిగానమం
దీతఁడు లక్షణజ్ఞతవ * హించుటకాకలనాల్గువిద్దెలక్
శాతశునీషిమైపరగ * సాటులు నేరును లేరనంగ జీ
మూతనిభాంగుసాటిగురు * మూర్తివిశారదు సంస్మరించెదక్.

8. గిరిరాజకవి.

ఉ॥ భాగవతాంశసంజనితు * బద్మజురాణికి ముద్దుబిడ్డస
ర్వాగము నేదివేదపర * మార్థముల న్వివరించు నేతనా
త్యాగయఁ గన్నతండ్రికిని * దండ్రియు గానకళావిదుండునుక్
నాగశయానకీర్తనుఁడు * నంద్యుఁడగు న్గిరిరాజునాకిలక్॥

9. త్యాగరాజార్యుఁడు.

సీ. ఎవ్వాఁడు జనియించె * నేడుదీవులలోన,
సరిలేనిసుగుణసం * శంబునందుఁ
జిన్నారిపొన్నారి * చిఱుతప్రాయమునందె
తనిసెనెవ్వాఁడువే * దంబులందు
నూనూగుమీసల * నూత్నశోభకుమున్నె
చదివెనెవ్వాఁడుశా * స్త్రంబులన్ని
యెలయీడునందొక * యేడులోనమరెను
గానమంతయునేని * కడుపులోన

గీ. నతఁడు సామాన్యమనుజుండె * త్యాగరాజు
గానశాస్త్రమునుద్ధార * మూనఁగలుగు
పార్వతీధవునవతార * భావుఁడగును
గానసాష్టాంగదండంబుగా స్మరింతు.

ఉ. దైవముభావమంచుగురి * తప్పఁగఁబల్కునబౌద్ధధర్మవం
భావతమోభరప్రచుర* భానునిశంకరుఁబోలె శుద్ధచే
తోవిమలాత్మసంజనిత * తోషవిశేషధునీనివత్తువా
ణీవశలక్షుఁదాగయప * ణీప్రవృగంచితుఁగాఁదలంచెద

చ. నిముసముసైనను న్వజ * నేత్రునిధ్యానముఁ బాయకుఁడయు
న్సమదమమున్విరాగము * మనంబునఁనెంచుచు భిక్షుకత్వము
న్సమయముగాభజించుచుక * నత్ప్రితిభాయుతి శాస్త్రకోవిద
త్వమునుగుశీలశాగ్రణివి*థంబుగిరీశుడతండనన్నొప్పెడుఁగా జుమీ.

ఉ. గిరిశుఁడతఁడుగానియెడఁ * గేవలసాత్వికవృత్తిబూనిభూ
వరుఁడగు తంజపూర్విభుఁడు * వందలసారులు చూచువేడ్కరా
న్విరవము సూపి పార్థసఖు * నెమ్మొగము న్విడనాడిచూడనె
వ్వరిముఖుమంచు నెంతొగరు * వంబున నాతఁడువల్కనేర్చునే.

స॥ గరళంబుమ్రింగని * కార్తికేయునితండ్రి,
జగములఁ జెరుపని * శంకరుండు
త్రిపురాసురుల నాజి * ద్రెంపనికఅకంఠుఁ
డగ్నినేత్రములేని * యంబమగఁడు
పీయూషకరుజటా * పింఛమందునలేని,
కామారిమగఁడు వి * కర్తనుండు
సాక్షీరతీదేవి * జంటకన్నులనీరు,
నింపనికైలాప * నేతయతఁడు

గీ॥ నిరువురాలులపోరున * నీఁగకుండ
నెమ్మనివహించు నీశుండు * నిర్మలుండు
గానశాస్త్రమునుద్ధార * మూననెంచి
యవతరించిన త్రిపురారి * యతఁడునుమ్మ.

॥ కొందఱు శంకరుండనగఁ * గొందఱు బ్రహ్మతనూభవుండన
న్గొందఱుబ్రహ్మయేయనగఁ* గొందఱువ్యాసుఁడటన్న వెండియు
న్గొందఱు కొన్నిరూపజలన * కుంఠితరీతిని బల్కనందఱై
మందరధారినెన్నుచు శ*ముంబుఁగ్రమంబుగఁ బొందెనిద్ధరన్.

॥ ధనధాన్యాదుల నాసవీడవలయు * ధ్యానైకచిత్తుండటం
చును జెప్పంగలవారలెందఱో భువిం * జూపట్టనోగాని యా
వను వీడందగువారు త్యాగయ వినా*చతుష్పథంబుజ్జార
వ్యనరారిషణ బంధమోక్షమన జ్ఞా * నంబున్వినాసాఘ్యమా.
చిఱుత తనంబునందునసె * చెల్వగుసంస్కృతమందు సాహితీ
పరిణతుఁడౌచు శాస్త్రముల * పారముదంబులుగ్రోలిసారము

స్వరపమృదూక్తుల న్గృతులఁ * జక్కనొనర్చెను నాదమోదవం
భరణుఁడు త్యాగరాజిల శ * బాసనిభాగవతుల్వచింపఁగన్.

ఉ॥ విద్దెలనన్నియుంగఱచి * బిచ్చపు జీవనమిచ్చగించుఁ దా
నద్దిరయంచు బ్రహ్మమును * పాస్తివహించును నాదగీతిచే
సుద్దులనీతు లన్మధువు * సోనలఁగ్రోలఁగఁజేయుఁ దత్వముం
బెద్దలలోనఁ బెద్దయగు * మేటిస్మరించెద మట్టిత్యాగయన్.

ఉ॥ శారదనీరదేంద్రు ఘన * సారపటీర మరాళపార్వతీ
జారులఁగేరు త్యాగయ య * శంబదెనిండెదిగంతభూములన్
నారదమౌనిశిష్యుఁడని * నాదముపావనఁజేసిమోక్షమున్
ధారణఁజేసినాతఁడ ని * ధర్మవు భావమటంచుఁ దెల్లమై.

గీ॥ అవిరళంబుగఁ ద్యాగరా * జాప్తుఁద్యాగ
రాజుఁగీర్తింప మనకగు * దేజమఖిల
భువనమండలమందునఁ * బుణ్యకీర్తి
భారత ధరిత్రియాచంద్ర * తారకముగ.

ఇక ప్రాచీనాంధ్రగాయక చరిత్రములింతటితో ముగించి పూర్వాచార్యుల లక్షణంబుల ననుసరించియే పూర్వపరుల కేరికిని సాధ్యములు కానివియు సంగీత ప్రపంచంబునకుఁ గ్రొత్తయుగంబును గల్పించినవియు నగు గేయకల్పనలు తన మాతృభాషయగు నాంధ్రంబున రచించి యన్నిబాసలలోఁ దెలుఁగు బాపకే కవిత్వంబునకును గాన కల్పనలకును లెస్సయనిపించి తెలుగుబాసకును దెలుఁగు దేశమునకుఁగూడ వన్నెఁదెచ్చి కేవలావతారమూర్తి యని చెప్పవలసినరీతిఁ దాను మెలఁగుచుఁ దన వైదూష్యమును భగవదంశను రూఢముచేయు తన భగవద్గుణానుభవ సంకీర్తనలచేఁ దాను తరించుటయేకాక భూజనంబులఁ దరింపఁజేయుచు షుమారేబది యరువదియేండ్లకుఁబూర్వమువరకు జీవించియుండిన పరమభక్తాగ్రేసర త్యాగరాజార్యుల కీర్తనంబులఁ గొన్నిటి నీక్రింద నుదహరించి వారి యర్థప్రయోజనముల నాకుఁ దగినరీతి నివేదించుచు నీవ్యాసంబు ముగించెదఁగాక!

1. ధన్యాసిరాగము - ఆదితాళము.

పల్లవి॥ సంగీతజ్ఞానము భక్తివినా-సన్మార్గముగలదే మనసా ?.
అను॥ భృంగినటేశసమీరజఘటజమా-తంగనారదాదులుపాసించు॥

“భక్తిలేనిపూజ పత్రిచేటు” అను నటుల భక్తిలేని సంగీతజ్ఞానము వ్యర్థమనియు భృంగినటేశ నారదాదులందఱు భక్తిపూర్వకంబుగ సంగీతంబుపాసించి తరించిరికాని భక్తివినాకాదనియు నర్థము. నేనీకృతిచరణమునుగూడ వ్రాయకుండుటకుఁ గారణమేమన ఆచరణముయొక్క యర్థ సందర్భము గనుపింపకుండుటయే. తెలుఁగుబాస యేరాని ద్రవిడగాయకులనోటఁబడియుఁ దెలుగుబాపవచ్చియుఁ బాండిత్యములేమిచే నర్థజ్ఞానములేని తెలుఁగు పాటకులనోటఁ బడియుఁ ద్యాగరాజార్యుని ముద్దులుగుల్కు కృతులు కొన్నీవిధంబుననే యర్థవిహీనములై కనుబడుచున్నవి.

2. శంకరాభరణము - ఆదితాళము.

ప. మరియాదగాదురా,

అ. కరుణాకరా - వారినివీరిని - సరిజేసిచూచుచుండునది॥ మరియాద॥

చ॥ రాగము తాళము రక్తిభక్తియుజ్ఞాన - యోగము మఱియనురాగ
ముతేని - భాగవతులుదరశమను లెగాని - త్యాగరాజార్చిత - తా
రకచరిత॥ మరియాదగాదురా.

కొందఱు వేషధారులగు భాగవతులు త్యాగరాజార్యుని కంటఁబడగా నీకృతిని జేసియుండెనని మనమెంచవలెను. భక్తియే తన జీవనంబున కొలవాలముగుటచే నేధర్మమునైన నాభక్తిముఖంబుననే యాతఁడు చెప్పుచుండునుగాన భక్తిజ్ఞాన వైరాగ్య విహీనులగు భాగవతులు వేషధారులని చెప్పుటకై యీకృతియందీ విధముగ ననుచున్నాఁడు. "ఓరామా! కరుణాకరా! త్యాగరాజార్చిత తారకనామ! రాగతాళ రక్తిభక్తిజ్ఞాన యోగానురాగములుగల భాగవతులను, అనగా సదసజ్జ్ఞానముగలవారై సంగీతముఖంబునఁ దద్జ్ఞాన సంప్రదాయమగు భక్తిని వెల్లడిచేయుచు సచ్చిదానంద మయులగు భాగవతులను దద్గుణ విహీనులై కేవలోదర పోషణార్థమై వేషములుగైకొను భాగవతులతో సమానులఁజేయుట నీకుఁదగునా - ముమ్మాటికిని దగదుసుమా రామా - నీవు చాల యక్రమకార్యము సేయుచున్నావు." అని నిందావాక్యములచే రాముని విలాసము ననుభవించుచుఁ బ్రపంచమునకు నీతిని గఱపుచున్నాఁడు.

3. కళ్యాణిరాగము - చాపుతాళము.

ప॥ నిధిచాలసుఖమా రాముని స - న్నిధి చాలసుఖమా - నిజము
గఁబల్కు మనసా.

అ॥ దధి నవనీత క్షీరములురుచో - దాశరథి ధ్యానభజన సుధార
సమురుచో॥ నిజముగఁబల్కు మనసా॥ నిధి॥

చ॥ దమశమమను గంగాస్నానము సుఖమా కర్దమదుర్విషయ
కూపస్నానముసుఖమా - మమతాబంధనయుత నరస్తుతి సు
ఖమా - సుమతి త్యాగరాజనుతుని కీర్తన సుఖమా. - నిధి॥

ఆకాలమునఁ దంజావూరును బాలించుచున్న రాజు త్యాగరాజును సందర్శింపవేడఁగా నాతనిచే గౌరవముపొంద నొల్లక యీకృతిని జేసి వాని కుత్తరముగాఁబంపెను. ఆకీర్తనయొక్క యర్థము విశదమగుచున్నదియే కాన దాని సందర్భముఁబట్టి దాని యర్థప్రయోజనము తెలియనగును.

4. ఖరహరప్రియరాగము - రూపకతాళము.

ప॥ రామనీసమానమెవ్వరు - రఘువంశోద్ధారకా॥

అ॥ భామమరువంపు మొలక - భక్తను పంజరపుఁజిలుక॥ రామ॥

చ॥ పలుకుపలుకులకుఁ దేనెలొలుక మాటలాడు సోద - రులుగల
హరి త్యాగరాజ కులవిభూషణ మృదుసుభాష॥ రా॥

ఓరామా నీకు సమానము లేరను బ్రపంచంబునఁ గన్పట్టరు. నీవట్టివాడవు రఘువంశము నుద్ధరించినవాడవు. అని పల్లవియొక్క యర్థము. ఈమాటలనే భక్తికలిగినయెడ ననేక భావంబులతోఁ బాడ నగునుగదా! ఎట్లన రామా నీవసమానుడవు. ఏల? నీవు రఘువంశము నుద్ధరించినవాఁడవు. రఘువంశమునే యననేల ప్రపంచమునంతయు నుద్ధరించువాడవు. సత్యవాక్య పరిపాలనయందును, మాతృపితృభక్తియందును, నేకపత్నీ వ్రతమునందును, దుష్టశిక్షణ ధర్మరక్షణమందును, దయాస్వభావమందును, పౌరుషమందును నింకనేసద్గుణమందును నీతో సమానపదంబు బొందగలారు ప్రపంచమున లేరు. ఇట్టి సుగుణవర్తనంబున నీవు మెలఁగినవాడవై రఘువంశమును బ్రపంచము నుద్ధరించినవాడవు. అని అనేక భావములు భక్తికొలఁది కల్పనఁ జేయవచ్చునుగదా! ఇదేవిధముగ ననుపల్లవి చరణములయొక్క యర్థమునకుఁగూడ భావకల్పనలు సేయవచ్చునుకదా! ఇట్టి భావకల్పనలు చేయుట యభినయశాస్త్రమును జదివినవారికి సులభముగాఁ దెలియఁగలదు. భక్తిశాస్త్రము నభ్యసించుకొన్నవారికిఁగూడ యట్టి భావనాకల్పనము సుప్రసిద్ధమే. ఏతద్భావముల ననురూపంబుగ స్వరకల్పనావిశేషంబులఁ గూర్చిన యానందము మఱింత హెచ్చునుగాన నీకృతియందును నింక యిట్టికృతులందును స్వభావానుకూలస్వరకల్పనాసామర్థ్యముజూపి యానందించిన త్యాగరాజెట్టి యనుపమేయ భక్తిరససంపూర్ణ గాన మేధానిధానుఁడో భక్తులు దెలిసికొనఁగలరు.

ఈకృతియందు సంగతులని గాయకులచే ననఁబడు స్వరకల్పనలనేకంబులుండుటయుఁ బైకారణము గాక యొండొండుకూడ గన్పించుచున్నది. అదేదన. చూడుఁడు ఒక విద్యార్థి కళాశాలాపరీక్షకు జనినపిమ్మట తత్పరీక్షాఫలమునకై మిగులఁ గుతూహలముతో నున్నతఱి దాఁబరీక్షయందుఁ గడదేరిన సంగతి వినినతోడనే తానమితముదంబునుబొంది చెప్పినవారితోఁ జెప్పక నూర్గురితో నాజయమును గూర్చి నూరువిధంబుల ముచ్చటించుచు నానందించుట చనువరులందఱు తెలిసికొనియేయుందురు. ఇటులనే యానందసంధాయకమగు నేవిషయమైనను దదానంద మనుభవించువానికి వేయివిధంబుల స్మరణీయమగును. స్మరణీయమగు కొలంది యానందం బెక్కుడుజేయుచుండును. అదేవిధముగ భక్తుఁడుకూడ భగవద్గుణానుభవముచేయునపుడు దాని ననేకవిధంబులఁ బాడుచు ననేక స్వరకల్పనలుచేసి యానందించుచుండు నందుచేఁ ద్యాగరాజార్యుని కృతులందాతని భక్తిపారవశ్యత యనేక సంగతులనబడు స్వరకల్పనలందుఁ గనఁబడుచుండును. త్యాగరాజార్యుని కృతులన్నియు నిదేవిధమున భావసంపూజ్యములేకాని తక్కుగాయకులయొక్క దంభప్రలాపములగు వాక్చాతురీభరంబులుకావు. భావకల్పనానురూప స్వరకల్పనా విశేషముచే నాతని గానసామర్థ్యముకూడ నప్రతిమమని యూహింపవలయును. ఈవిషయంబులనుగూర్చి ముచ్చటింపవలెనన్న నొక పొత్తంబు వ్రాయవలెనుగాన నీవ్యాసంబున నీవిషయము నింతటితో ముగించెదనుగాక. వారుచేసిన కృతు లింతింతలేక యున్నవి. నన్నుకొలఁది నాకు

వక్షలయందు రామధ్యాన పారాయణంబేకాన నేనిమునంబున నేయభిప్రాయము వొడమునో యద్దాని నొక కృతిలోనిమిడ్చి తనయనుభవంబుల నివేదించియున్నాఁడు. వేదవేదాంత పురాణేతిహాసంబులఁజదువక యేయేతిదర్థంబులన్నిటిని నామూలాగ్రింబున వానికృతుల వలనఁ దెలియనగును. ఇది యతిశయోక్తి యెంతమాత్రము కానేరదు. త్యాగరాజ ప్రపంచంబున నవతరించుట సంగీతంబు నుద్ధరించి సంగీతముఖంబున సకలశాస్త్ర కోవిదత్వంబు జనుల కలవడఁజేయుటకేయని తెలిసికొని యాతనిచరిత్ర మెల్లకాలము స్మరించుచు చదువరులందఱు తలంతురుగాక.

ఉ॥ శంకరుఁబోలు తత్త్వమున శారదులున్నరుగేయువీరులు
స్సంకరమూని సత్యమున * గామయుక్షితిరుఖ ప్రభాంతిను
న్నశ్రీకు వశిష్ఠు సన్నర * భాత్మజు బాడెను త్యాగయార్యుఁలు
న్పంకజ నాభుఁబోలు భగ * వద్గుణపుంజాల భారతీయులో

జడదారిరాయుఁడు.

మ.రా.శ్రీ, యస్. దీక్షితులుగారిచే వ్రాయఁబడినది.

చ. ఇనుఁడపరాబ్ధిఁ గ్రుంకెను; మహీతల మెల్లఁదమంబు పర్వె; మె
ల్లన గమమూనె లోకము; విలాసముఁ జూపెను మిన్కు; నింతలో
మునియును నర్భకుండపుడు బోయెడుదారిని గొంతదూర మం
దునగడునున్నతంబగుచుఁ దోచెను హార్మ్య మొకండు దృష్టికిన్.

మ. దురితంబోయిది ఘోరమో దలఁపకే దూషింపఁగాఁ జాలకే,
వెరపున్ జెంది మునీశ్వరుండు నిలిచెన్ వేయేల నిక్కంబుగా
నరకంబే యెదురైనఁగాని ముని చెంద స్నేరఁడా భీతినిం
కరయన్ దానిలువెల్ల నామునియు నీరైపోయె దుఃఖంబుచేన్.

ఉ. కన్నులు జేవురింప మునిగట్టిగఁ గోపముఁ బూని భీతినిన్
జెన్నుగఁ ద్రోచివైచి యరచెన్ "గతినాత్ముఁడ యోకిరాతకా
తిన్నఁగ బోవకేమె" యని దీవ్రత నార్చియుకేమొ పల్కఁగా
నున్నతఱిన్ వినోద మొకటొప్పెను బాలునిమాపు రేఖలన్.

సీ. మొలక నవ్వులముద్దు మోమునకొకవింత తియ్యదనంబు సాహాయ్యమయ్యెఁ
బీతాంబరములతో విలసిల్లె దేహంబు గాంతి దేహము చుట్టుఁ గ్రమ్ముకొనియె
నందన వనవాసనలు దోఁచెనల్లెడ విరివియాకాయంబు పెంపునింపె
దిశలన్ని వెలుగుతోఁ దేజరిల్లఁగఁజొచ్చె వసుధ పావనమయి వఱలఁజొచ్చె
సత్యమే దైవమొకఁడు సాక్షాత్కరించెఁ। గ్రమముగా వృద్ధిఁజెందెడు కాంతితోడ।
నిర్మలంబయి స్వచ్ఛమై నిశ్చలంబు। నగుచు వర్ధిలుచున్నట్టి యశముతోడ.



దేశరాజు శీతారామారావుపంతులుగారు.



దేశరాజు కృష్ణయ్యాపంతులుగారు.



జయంతి రామయ్యాపంతులుగారు.



వి. గోపాలయ్యాగారు.

200(b)

వంగు శ్రీనివాసరావుపంతులుగారు.

పి. టి. శ్రీనివాసయ్యంగారు.

డాక్టరు ప్రిన్సిపల్ డి. లాజరస్‌గారు.

మల్లాది వెంకటరత్నముగారు.

200(C)



రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దూర్ గారు.

శ్రీ రంగారాయ బాలయ్యప్పారావు బహద్దూర్ గారు.



బళ్ళారి శ్రీ. ప్రయులు గారు.

శ్రీ రామమూర్తి గారు, విజయనగరం.

200(d)



శ్రీ శ్రీ శ్రీ రాజా కృష్ణచంద్ర గజపతి నారాయణ దేవుగారు, పర్లాకిమిడి.

దివాను వెంకటరామయ్యగారు బి. ఎ. బి. ఎల్.

కీర్తిశేషులైన శ్రీరాజా నారాయణదేవుబహద్దరుగారు, పర్లాకిమిడి.

కీర్తిశేషులగు శ్రీరాజావత్సవాయితిమ్మగజపతిమహారాజులుంగారు.
కీర్తిశేషులయిన శ్రీరాజావత్సవాయి రాయజగపతిమహారాజులుంగారు.

శ్రీవిజయనగర మహారాజ వంశము.

మ. రా. శ్రీ, కిళాంబి రామానుజాచార్యులు ఎం. ఏ. ఎల్. టి., గారిచే వ్రాయబడినది.

శ్రీవిజయనగర మహారాజ వంశము హిందూదేశమున ప్రసిద్ధిజెందిన రాజవంశములలో నొకటియై యున్నది. అనేక శతాబ్దముల క్రిందట నుదయపుర రాజ్యాధీశుని యనుజు డొకడు స్వరాజ్యమును వదలి మిథిలదేశమునకుం బోయెననియు, దత్సంతతి వారిలో నొకడైన మాధవవర్మ భిన్నగోత్రులగు నైనుక్షత్రియ శాఖలలోని వారితోగూడా యారవశతాబ్దమున దక్షిణ దేశమునకుం బోయి యుత్తరమున కటకము మొదలుకొని దక్షిణమున రామనాథమువరకునున్న ప్రాక్సముద్రతీరస్థమగు దేశమునంతయు జయించి, తుంగభద్రా తీరమున విజయనగరమను పట్టణమును దనరాజధానిగ జేసికొనెననియు, బిమ్మట గొంతకాలమునకు నాయనవంశజు లీవిజయనగరమును వదలికృష్ణా తీరమునవున్న బెజవాడ యను పట్టణమును జయించి దానిని ముఖ్య పట్టణముగ జేసికొనిరనియు, బదునాఱవ శతాబ్దమున నీబెజవాడ రాజ్యము గోల్కొండ నవాబగు సుల్తాన్ కూలియను నాయనచే నాక్రాంతంబయ్యెననియు, దదాక్రమ ణానంతరమున మాధవవర్మ వంశజుండొకడు మరియొక గోల్కొండ నవాబుచే నుత్తర సర్కార్లకు సుబాదారుగా నియమింపబడెననియు, నట్టి యధికారము పదునేనిమిదవ శతాబ్దమున మాధవవర్మ వంశజుల కౌరంగజేబు చక్రవర్తిచే స్థిరపరుప బడెననియు, నొక యాంగ్లేయ గ్రంథకర్త వ్రాసియున్నవాడు. ఔరంగజేబు చక్రవర్తిచే నిట్టి యధికార స్థిరీకరణ సమయమున నీయబడిన రెండువైపుల దారుగల కత్తి నేటివరకు విజయనగర మహారాజ వంశ చిహ్నముగ నున్నది. ఏతత్సాంవత్సరిక పత్రికలో బ్రతికృతి రూపమున జూపింపబడిన యానంద గజపతి మహారాజునకు బూర్వమైదవ పురుషుడైన విజయరామ గజపతి కాలమునుండియు నీరాజవంశ చరిత్రము నిస్సందేహముగ నున్నది. ఫ్రెంచి సేనానాయకుడగు బుస్సీతో బొబ్బిలికోటనుముట్టడించిన రాజు పైనజెప్పబడిన విజయరామ గజపతియే. ఈయన యనంతర మానంద గజపతియను నాయన విజయనగర రాజ్యమున కధిపతి యయ్యెను. ఈవీరుడుఫ్రెంచి వారిని విశాఖపట్టణమునుండి వెడలగొట్టి గోదావరీజిల్లాలో నుండిన కొండూరు గ్రామసమీపమున జరిగిన యుద్ధమున వారి నోడించినట్లును, ప్రథమమున నింగ్లీషు వారి నుత్తర సర్కారులకు దీసికొని వచ్చినట్లును, కొన్ని గ్రంథముల వలన నగుపడు చున్నది. ఈయన యనంతరము రెండవ విజయరామ గజపతి విజయనగర సంస్థానమునకు రాజయ్యెను. ఈయన కాలములో నీరాజు సోదరుడగు సీతారామరాజీప్రాంతమున నుండిన యనేకములగు జమీందారీలను జయించి, వానిలో గొన్నిటిని విజయనగరరాజ్యమునంగలిపి, తక్కిన వాటివలనం గప్పము గొనియెను. ఈ విజయరామ గజపతి యనంతరము తత్పుత్రుండగు నారాయణ గజపతి మహారాజు రాజయ్యెను. అనేకులకు మాన్యముల నిచ్చుటయేగాక, వందల కొలది గ్రామములను బ్రాహ్మణుల కగ్రహారములుగను, ఉత్తమ క్షత్రియులకు ముఖాసాలుగ నిచ్చిన మహానుభావుడీ నారాయణ గజపతిమహారాజే. ఇంతియగాక ప్రతిదినము భూదానపట్టిక నొక దానినివ్రాసి దానార్హుడగు పురుషుడు దొరకనిచో నట్టి పట్టిక నొకచోట నుంచి యట్టిదినమును దుర్దినమనిజెప్పియున్నట్లు వాడుకగలదు. ఈధార్మికుని కాలముననే విజయనగర సంస్థానమునకు ధర్మసంస్థానమను ఖ్యాతివచ్చినట్లు వినుచున్నాను. ఈనారాయణ గజపతి మహారాజునకు పూసపాటి కులాంభోధికి జంద్రుడనదగిన శ్రీ విజయరామగజపతి యుద్భవించెను. ఈమహారాజు కాలమందు విజయనగర సంస్థానమనేక విధములం బెంపొందెను. ఈయన వైద్యశాలలను, సంస్కృతాంగ్లేయపాఠశాలలను దనసంస్థానమునందు స్థాపించుటయేగాక కాశీ, చెన్నపట్టణము మొదలగు స్థలము

లలో స్త్రీవిద్యాభివృద్ధి నిమిత్తము బాలికా పాఠశాలల నుంచి, బాలుర విద్యాభి వృద్ధికి ధనసహాయ్యముచేసి, లోకోపకార మొనర్చిన సుగుణశాలి. ఈయన సకల కళాకుశలుడు. ఈమహారాజు వదాన్యత, రాజ్యపాలనధురీణత, సకల మనోరంజకత, అనేక భాషాచతురత మొదలగు గుణవిశేషములు గలవాడగుటవలన నాంగ్లేయ ప్రభువులవలనను, స్వదేశరాజులవలనను, అధిక గౌరవమును బొందెను. ఈ దేశమున లార్డు నార్త్ బ్రూకు రాజప్రతినిధిగానున్న సమయమున నీ మహారాజిండియా శాసన నిర్మాణ సభాస్తారులలో నొకడుగానుండి, హిజ్ హైనెస్, కే. సీ. యస్. ఐ. అను బిరుదములను, రాజధానిగమనాగమనవేళల బదుమూడు ఫిరంగులువేయు మర్యాదను హిందూదేశపాలకులవలన బొందెను. ఈ మహారాజు విజయనగర రాజలక్ష్మి యనదగిన యలకరాజేశ్వరీ దేవిని వివాహమాడి యొక కుమారీ రత్నమును, ఇద్దర గుమారమణులను గనియెను. విజయరామ గజపతి మహారాజ పుత్రికయగు హెర్ హైనెస్ శ్రీమహారాణీ అప్పలకొండ యాంబాదేవి మధ్య హిందూదేశమున నున్న రీవారాజ్యమునకుం బ్రభువై కీర్తిశేషుడైన రఘురాజు సింగ్ మహారాజుయొక్క పితృవ్య పుత్రుడైన రామరాజ సింగ్ మహారాజును వివాహమాడెను. లోకోపకారార్థము కాశీక్షేత్ర కేదారఘట్టంబున విశేష ధనవ్యయమొనరించి సోపాన పఙ్తిని, ప్రాసాదమును నిర్మించి, చెన్నపట్టణంబున జంతు శరణాలయంబునకై యధికద్రవ్యము నొసంగి విజయనగర వాస్తవ్యుల యుపయోగమునకై స్త్రీ వైద్యశాలనుస్థాపించి, లక్షలకొలది ధనమునిచ్చి సమస్తకాలములందు స్వపురజనుల కుదకలోపంబులేకుండునట్టి సాధనంబులం గల్పించి, పలువిధముల విజయనగర జనులం బోషించుచు దేశపాలకులవలన ననేకగౌరవముల నొందుచున్న మహనీయ యీ మహారాజ్ఞియె.

విజయరామ గజపతి పుత్రులలోం బ్రథముడగు నారాయణ గజపతి కుమార మహారాజు బాల్యమునందే స్వర్గస్థుడయ్యెను.

ఆనందగజపతి మహారాజ చరిత్ర:— విజయరామ గజపతి మహారాజ ద్వితీయ పుత్రుండగు నానంద గజపతి క్రీస్తుశకము పదునెనిమిదివందల యేబది సంవత్సరమున డిసెంబరు తే 31 దికి సమమయిన సాధారణ సంవత్సర మార్గశీర్ష బహుళ త్రయోదశి మంగళవారమున జనించెను. పండ్రెండు సంవత్సరముల ప్రాయము వరకును విజయనగరమున జననీ జనులకుల సంరక్షణముననుండి, నత్రప్రవర్తనులనియు, బాలశిక్షా ప్రవీణులనియు బేరొందిన బ్రాహ్మణ క్షత్రియ మహమ్మదీయ వినేతలచే శిక్షితుండై యాంధ్ర గీర్వాణపారసీక భాషలను, సంగీతాశ్వారోహణాది కళలనభ్యసించి, యీయభ్యాస విషయంబగు ప్రతివిద్యయం దపూర్వమేధావిశేషంబునుం జూపుచు, జనానందకరుండై యుండెను.

శైశవ విద్యాభ్యాసము:— ఆరంభమున నాంధ్రదేశంబున నిరుపమాన పాండిత్యంబుగల వాడని ప్రసిద్ధిజెందిన భాగవతుల హరిశాస్త్రియు, పిదప గాళీభీమేశ్వరశాస్త్రియు నీమహారాజునకు సంస్కృత భాషను నేర్పిరి. ఈయన కాంగ్లేయ విద్యా గురువులు ముగ్గురు. వీరిలో మొదటి వారిద్ద రాంగ్లేయులు. వీరు 'మేజర్ తామ్సన్' కార్లైల్ అనుపేరులు గలవారు. మూడవవాడు లింగము లక్ష్మాజీ పంతులుడను బ్రాహ్మణుడు. విద్యాభ్యాస కాలంబున నానందగజపతి యనేక విషయముల తనబుద్ధికౌశల్యమును జూపుచు, నాంగ్లేయాధ్యాపకుల కాశ్చర్యంబు కలుగునటుల ప్రశ్నముల వేయుచు, నుత్తరంబుల నిచ్చుచుండుటచే నీమహారాజునకు బాల్యమున "డాక్టర్" (విద్వాంసుడు) అను బిరుదమును వారిచ్చిరట.

కౌమార ప్రథమయౌవనములు:— పండ్రెండవ సంవత్సరము మొదలుకొని యిరువది తొమ్మిదవ సంవత్సరము వరకు జనకునితో నుత్తర దక్షిణహిందూస్థానములనేక పట్టణములం జూచుచు, నున్నత పదస్థులగు నాంగ్లేయులతోను ప్రఖ్యాతులగు రాజులతోను, ప్రసిద్ధిజెందిన యితర పురుషులతోను సహవాసముజేసి, జననాథునకుం దెలియవలసిన యనేక సంగతులం దెలిసికొని

తాబోయిన స్థలములందెల్ల విశేషప్రఖ్యాతిం గాంచిన విజయరామ గజపతి మహారాజునకుం దగిన పుత్రుండితం డనిపించుకొనియె. ఈమహారాజు తన పూర్వులనుండి విజయనగర సంస్థానమునే గాక మహనీయములగు వారి గుణములను గూడ పొందెను.

ఉపనయన వివాహములు:— ఈయనకు సుమారు పదునెనిమిది సంవత్సరముల వయస్సున నుపనయనము నిరువది రెండు సంవత్సరముల ప్రాయమున వివాహము నయ్యెను, ఈమహారాజు వివాహమాడిన రాజకన్యక రాజపుత్రస్థానముననున్న జయపురరాజ్యపు మహారాజునకు జ్ఞాతియైన కామాధిపతి కుమార్తె.

దేహబలము:— ఈమహారాజు దేహబలమునం దంద్రిని బోలియుండెను. ఒక సమయమున పులివేటకైయీ యనయు, నిద్దరాంగ్లేయులును బోయిరి. పులిని గొట్టిన గౌరవము తన యాంగ్లేయసఖులకు బూర్ణముగ నుండుటకై యీమహారాజు మృగయా సన్నద్ధుండు గాక, తటస్థుండైయుండె. ఆవేళను పులివచ్చి ప్రథమమున దనమీద దుపాకింబేల్చిన యాంగ్లేయునింజంపి రెండవవాడు తుపాకిం గాల్ప వానిమీదబడెను. ఈసమయమున నిరాయుధుండై ప్రక్కనున్న యీమహారాజు సమీపస్థుడగు నొకనిచేతి బల్లెమును దీసికొని మిత్రుని ప్రాణరక్షణమునకుంబోవ నాపులి వానినివదలి తనమీదికిరా బల్లెమునుక్రవలె మధ్యనడ్డువెట్టి పులినిం దోసివేయ, నది కొన్నిబారల దూరమున బడి భీతిచే దనప్రాణములం దక్కించుకొనుటకై పారిపోయెను. మరియొక సమయమున చెన్నపట్టణమున బ్రసిద్ధమగు నాంగ్లేయ వాణిజ్యాలయంబునకుం బోయి యచ్చట సత్వ పరీక్షార్థము చేయబడిన నొక యంత్రము నెత్తుటకు నాలోచింపుచుండ, నావాణిజ్యాలయపతి యనేకులైన బలవంతులగు యూరపు ఖండస్థులెత్తబోయి విఫల ప్రయత్నులగుటచే దానివైపు హిందూదేశస్థులు చూడనక్కరలేదని తిరస్కారముతో బలుక, నాలాగుననాయని యీమహారాజు దాని నతిసులభముగ నెత్త నాయాంగ్లేయ వర్తకు డాశ్చర్యము నొంది తలవంచు కొనెనట. మరియొక సమయమున నిటులనే విజయనగరములోనుండిన యొక పటాలముననున్న దొరలెవరెత్తలేని యంత్రము నతిసులభముగ నెత్తి వారందరికి నాశ్చర్యముం గలుగజేసెను.

ఈక్రింద వ్రాయబడిన శ్లోకంబులం జెప్పబడిన సత్పురుష గుణంబులీ యానంద గజపతి మహారాజునం దెంతవరకుండెనో యాయన నెరిగినవారు పలుకుదురు గాక!

ఆనందరాజ గుణములు:—

1. ప్రియప్రాయావృత్తిర్వినయ మధురోవాచినియమః,
ప్రకృత్యాకళ్యాణీ మతిరనవగీతః పరిచయః।
పురోవాపశ్చాద్వా తదిదమవిపర్యాసితరసం।
రహస్యంసాధూ నామనుపధివి-శుద్ధంవిజయతే॥

2. అనిందా పరవృత్తేషు, స్వధర్మపరిపాలనం।
కృపణేషుదయాలుత్వం సర్వత్రమధురాగిరః।
ప్రాణైరప్యుపకారిత్వం మిత్రాయావ్యభిచారిణే।
నాన్యోపతాపవచనం సర్వద్వంద్వ సహిష్ణుతా।
వచ్చిత్తానువిధాయిత్వా మితివృత్తం మహాత్మనాం॥

1. పితృమాతృభక్తి:— ఈవిషయమున నీమహారాజు శ్రీరామతుల్యుడని చెప్పవలసియున్నది. పితృభక్తిచే దన్మరణానంతరము తనకిష్టములేకున్నను, జనకుడుచేసిన యేర్పాటుల నన్నింటినుంచుటయేగాక యామహారాజుంగొల్చినవారందరికిని పూర్వమువలె జీతములను దక్కనమామూళ్ళనుంచి రక్షించెను. ఈయనమాతృభక్తియింతంతయని చెప్పనలవిగాదు. స్వతంత్రుడై, యన్నివిధముల సామాన్య జనులచేతనేగాక దేశపాలకులచేతను, స్వదేశ రాజులచేతనుగూడ నతిగౌరవము నొందుచున్న కాలమునసమస్తకార్యములందును జననియాజ్ఞను శిరస్సునవహించినడచుచుండెను. ఇటులనె సోదరియగు శ్రీయప్పలకొండయాంబామహారాజ్ఞియందుగూడ మాతృభక్తిం జూపుచువచ్చెను.

2. క్షమ:— సమస్తభోగాశ్రయులగు భూమీశులలోనెగాక, విరక్తులగు సన్యాసులలోను గూడక్షమాగుణంబున నీమహారాజుతో సమానులను గనుట సులభము గాదు. ఈయన శాంతమూర్తియని చెప్పనక్కరలేదు. నేనేగాక యీమహారాజుతో జిరకాల పరిచయముగలిగిన వారందరు నీవిషయమున నేకాభిప్రాయులై యున్నవారు

బాల్యమునుండియు నీయన క్షమాగుణము ప్రకటించుసంగతు లనేకములున్నవి.

3. కృపాళుత:— ఈయనను కరుణా సముద్రుడని జెప్పుట అతిశయోక్తిగాదు. వీరువారనక శోకతప్తులు రోగపీడితులు, దరిద్రులు నగువారందరు నీమహారాజు దయకు బాత్రులైయుండిరి. నింద్యములైనపనులం జేసినవారింగూడ కనికరించి యీదయాళు డాదరించెను.

నిర్గుణేష్వపిసత్వేషు దయాంకుర్వంతిసాధవః।
నహిసంహార తేజ్యోత్స్నాం చంద్రశ్చండాలవేశ్మని॥

4. ధర్మపరత:— ద్విజేతర వర్ణములవారు గుణసంపన్నులయ్యు, హిందూదేశ ప్రాచీనాచారములను బట్టి కొన్నివిషయముల ద్విజులతో సమానగౌరవముం బొందకుండుటయేగాక, ద్విజసామాన్య తిరస్కృతులగుట కేవల మన్యాయమని తలంచి యీమహారాజువారిలో జ్ఞానవంతులను సుగుణులను ద్విజులతోగూడ సమముగ గౌరవించుచు ననేకవిధముల వారికుపకారములనుజేసెను. ఈమహారాజు ధార్మికతను దెలుపునవి యనేకములున్నను వాటిలో మూటినిమాత్ర నీక్రింద వ్రాయుచున్నాను.

1. చెన్నపురి రాజ్యపరిపాలకులు జమీందారీ రహితులయొక్క క్షేమము నిమిత్తమొక శాసనముజేయ నిశ్చయించగ, నట్టిశాసనము భూనాధుల హక్కులనుజాల తగ్గించునటుల నుండుటనుజూచి రాజ్యవ్యవహారముల విశేషానుభవముగలిగి సమర్థుడైన యొకపెద్దయుద్యోగస్థుడు జమీందారుల కనుకూలమగు నొకవ్యాసమును వ్రాసెదనని జెప్ప నీక్రింద నుదహరించినట్లుపలికి యీయన ప్రయత్నమును మహారాజు వారించెను. చిరకాలమునుండియు జమీందారులు తమరహితులను క్రమముగ బాలించుటలేదు. ఈభునాథులగు రహితుల రక్షణమునకై ప్రజారక్షణధురీణులగు నాంగ్లేయప్రభువులు ప్రయత్నము జేయ వారికి దోట్పాటు గావించక పోవుట యటుండగా వారి సత్ప్రయత్నము నడ్డగించుట కేవల నింద్యమని మహారాజు వచింప పైనజెప్పిన పెద్దమనుష్యుడు సిగ్గువడి తలవంచి యూరకుండెను.

2. ఇంకొకసమయమున నొకపెద్దగ్రామము గొనుటకు మహారాజుచే నియుక్తుడైన యుద్యోగస్థుడు చౌకగగొనుచున్నాననిచెప్ప దానికిదగిన ఖరీదునియ్యవలసినదిగాని వెలతగ్గించకూడదని నివారించెనట.

3. మరియొకసమయమున నన్యులచే జిరకాలానుభూతమగు నొకగ్రామమును న్యాయసభా సహాయమున దీసికొనుటకు దనమంత్రులు ప్రయత్నింప గొన్ని కారణములవలన వారిప్రయత్నము నాపుటకు వీలులేనందున, వారుదలంచినపని యధర్మమని తెలుపుటకై యీరీతిని మహారాజుబలికెను. “మీకెదురు వారు న్యాయసభనుగెల్చిన సరియె. ఓడిపోయినయెడ తుదకాగ్రామమును వారికిచ్చివేయవలసి వచ్చును. ఇది నానిశ్చయము గనుక మీరాలోచించి నడువుడు.

5. ప్రోత్సాహనము:— ఈయన కేవలము యోగ్యతాపక్షపాతి యగుటవలన బుద్ధిమంతులకును సద్గుణులకు ననేకవిధముల సాహాయ్యమొనరించుటయేగాక, తాజూచినవారియందు స్వల్పయోగ్యతయున్నను దానిం బ్రకటించి యనుగుణంబులగు బహుమానంబు లిచ్చుటచే వారందరు మహోత్సాహులై స్వకీయ సుగుణాభివృద్ధిచే నీమహారాజు మన్ననం బడయవలయునని ప్రయత్నించుచుండిరి.

6. మర్యాద:— మర్యాద నీమహారాజుంజూచి నేర్చుకొనవలసినదియె. తక్కినగుణంబులటుండ నీరాజు మర్యాదా సౌజన్యంబులచే సకల జనరంజకుండయ్యె. ఈయన సౌందర్య మార్దవ వాఙ్మాధుర్య మర్యాదాది గుణములనందరి హృదయముల నాకర్షించుటవలన నాంగ్లేయులచే “ప్రిన్సుచార్మింగ్” (జగన్మోహనుడు) అనిపిలువబడెను. ఈయన దర్శనానంతరము సంతుష్టాంతరంగులై తామొందిన మర్యాద కుప్పొంగనివారిని నేజూడలేదు.

7. పరప్రాణరక్షకత:— పరుల ప్రాణరక్షణమునకై కొన్నిసమయముల నీమహారాజు తనప్రాణముల గోల్పోవునట్టి సాహసములనుజేసెను. ఒకప్పుడు పులివేటలో ప్రాణాపాయములోనున్న యాంగ్లేయసఖుని రక్షించినవిధము పైనజెప్పియుంటిని. ఇంకొకసమయమున గంగలోము

నిగిచచ్చుటకు సిద్ధమైయున్న యొకయాంగ్లేయుని, మరి యొకసమయమున రాత్రివేళకటకపురసమీపమున మహానదిలో మునుగుచు దేలుచు జావసిద్ధముగనున్న యనుచరుని నీదుకొనుచు వెళ్ళిరక్షించెనట.

8. వదాన్యత:— ఈమహారాజు తనజనకునివలె గుణజ్ఞుడగుటచే నీయన యీవి తరుచుగ దానార్హులకే యుపకారకమైయుండెను. లోకములో నిమ్మన్న గోపగించువారేగాని వలదన్న గోపగించు దాతలరుదు. నేజూచినవారిలో నట్టిదాత యీమహానుభావుడొక్కడె గన్పట్టుచున్నాడు.

9. సత్యసంధత:— సుగుణమణియగు నీమహారాజు విశేష విషయములనేగాక స్వల్పసంగతులలో గూడ తాబలికిన పలుకులబద్ధములు గాకుండునటుల నడచెను. ఈయన యొకటిజెప్పి మరియొకటిజేసెనని చెప్పగలవాడున్నాడని నేనమ్మజాలను. ఈకారణమున నీయన నెరింగినవారందరు నీమహారాజును సత్యసంధుడని కొనియాడుచుండిరి.

స్పృహణీయాః కస్యనతె, సుమతే, స్సరలాశయా మహాత్మనః। త్రయమపియేషాం వదృశం,హృదయం వచనం తథాచారః॥

10. సంగీతశాస్త్రజ్ఞానము:— సంగీతశాస్త్రంబున నీయనకు మంచిజ్ఞానము గలిగియుండెను. కనుకనె యీమహారాజు గానవిద్యావిశారదులగు ననేకగాయకుల దనయాస్థానముననుంచి, మంచిజీతములనిచ్చి పండితులతో గూడ వీరికి బహుమానములిచ్చుచు వచ్చెను. దూర్వాసుల సూర్యనారాయణశాస్త్రియను బ్రాహ్మణుడును మొహబత్ఖానను మహమ్మదీయుడును వీరిగాయకులలో ముఖ్యులుగనుండిరి. ఈమహారాజుచే గానవిద్యయందు శిక్షితుడైన వీణ వెంకటరమణదాసు దక్షిణ హిందూస్థానమున గాంధర్వవిద్య నసమానుడని ప్రసిద్ధినొందె. ఒకసమయమున బ్రసిద్ధుడైన యిటలీదేశస్థుడగు గాయకుడీమహారాజు వీణావాదనమును విని యాశ్చర్యము నొందెనట.

11. మేధాశక్తి:— ఈమహారాజు విశేష దేహసత్వము గలవాడని పైనజెప్పియుంటిని. దేహబలమువలె నీయన మేధాబలముగూడ యసాధారణమై యుండెను. ఈయనకు గ్రహణధారణములయందెగాక దుర్గ్రహవిషయవిచ్ఛేదనమందును నూతనకల్పనమందు నసామాన్యమైన శక్తిగలిగియుండెను.

12. పాండిత్యము:— చిన్నప్రాయము నుండియు జ్ఞానసంపాదనమందు విశేషాభిలాష గలిగియుండుటచే బుద్ధిమంతులతోను బండితులతోను దరుచుగ బ్రసంగించుచు నెల్లపుడు బుస్తకముల జదువుచు నీమహారాజు విశేషజ్ఞానమును సంపాదించెను. ఇందువలన నొకప్పు డసామాన్యవిషయములయందీయన చూపినజ్ఞానమును జూచి పండితులుగూడ విస్మయ మొందిరి.

వివిధగ్రంథ సంఘాతవిమర్ద విలిఖీకృతమ్।
యస్యచేతస్సరస్వత్యా విలాసముకురాయతే॥

యనుశ్లోకార్థ మీమహారాజునకు జాలవరకుంబట్టునని చెప్పవచ్చును.

13. పండితమిత్రత.— ఈమహారాజు తనపితృ పితామహాదులవలెనే విద్యాసక్తుడగుటవలన బండితమిత్రుడైయుండెను. ఈయనచే నాదరింపబడిన యాస్థానపండితులలో ముడుంబై నరసింహాచార్యస్వామి కొల్లూరు కామశాస్త్రి, పేరివేంకటశాస్త్రి, మండచిట్టి కామశాస్త్రి, మైసూరు భీమాచార్యుడు, మండ లక్ష్మీకామశాస్త్రి, పేరి కాశీనాథశాస్త్రి ముఖ్యులుగనుండిరి. వీరితో ననేకవిషయముల జర్చింపుచు వీరివలన ననేకవిషయముల దెలిసికొనుచు, వీరికజ్ఞాతపూర్వంబులగు ననేకసంగతులనుజెప్పుచు విద్యాగోష్ఠి ననేకసంవత్సరముల కాలముగడపెను. తనపండితులకందరికి ననేకసమయంబుల ననేకవిధంబుల ధనసాహాయ్యముజేసెను.

14. గ్రంథరచనా సామర్థ్యము:— సంస్కృతాంధ్రాంగ్లేయాది భాషలలో నిమ్మహారాజునకు విశేషజ్ఞానము గలిగియుండెనని పైనజెప్పియుంటిని. మొదటనుండియు నీవిద్వన్మహారాజు భోజునివలె కవిత్వమందు మిగులనాసక్తిగలవాడై, తరుచుగ దనపండితకవులకు సమస్యలనిచ్చి వానిబూర్తిజేయుంచుటయేకాక, వారిచే ననేకరీతుల కవిత్వము జెప్పించుచు వారితోగూడ తాగవిత్వముం జెప్పుటచే విద్వత్ప్రభువనియు నవీనభోజుడని

యు జనులచే బిలువంబడుచుండె. ఆంధ్రగీర్వాణభాషల లో నీమహారాజు చెప్పిన పద్యంబు లనేకంబులున్నవి. విశేషభావగర్భితంబులగుటవలన నీపద్యముల యర్థముం దీయుట సులభముకాదు. కాని కొంతశ్రమనుజేసి వాని తాత్పర్యము దీసినవారు మెచ్చక మానరు. ఈమహారాజు శైలినిజూపించుటకై రెండుపద్యములగ్రింద నుదహరించుచున్నాను.

1. ప్రాచాంరీతిః పౌనరుక్త్యప్రదాత్రీ, నవ్యా శిష్యాచార్య మాధుర్యధుర్యా। తస్మాదస్తుక్షాంతిశీలాయ తస్త్వం త్వత్సంబోధ్యం స్తోత్రికున్యాపదేశః॥

2. అచతురభిన్నుఅన్నదుమటంచుననిచింపగ గినుకసుక్రియున్। వచనభరంబునైనను నభంబువలెవ్ఛరియింపలేనిహో। సచివత జన్మలబ్ధమగు సంగతిబాయగలేక నేటికీ। కుచభరభిన్నమై నడుముగూలె నొకోచెలినాభివాపిలోన్॥

ఇటులనే యాంగ్లేయభాషలో జెప్పబడిన కొన్ని పద్యంబులున్నవి. ప్రయత్నములేక యీయన వ్రాసిన వన్నియు కదళీపాకము గలవై సామాన్యజన గ్రాహ్యములైయుండెను. గాని కొంచమాలోచించి వ్రాసినవన్నియు గూఢార్థ గర్భితంబు లగుటచే బండితేతర దుర్జ్ఞేయములుగ నున్నవి.

15. విద్యాభివృద్ధిప్రయత్నములు:— 1, విజయనగరపట్టణముననున్న కళాశాల విజయరామ గజపతి మహారాజుచే స్థాపితంబయ్యెను. దీనినే యానందగజపతి మహారాజు బి. ఏ. పరీక్షవరకు విద్యార్థులు చదువునటుల బెంపుజేసి వేలకొలది బీదలగు విద్యార్థులకు జీతము లేకుండ విద్యంజెప్పించుటయేగాక వారిలో బుద్ధిమంతులకు వేతనములనిచ్చియు మరియనేకవిధముల ధనసాహాయ్యముజేసి యుత్తరసర్కారులలో నింగ్లీషు విద్యాభివృద్ధిం జేసెను.

2. స్త్రీవిద్యాభివృద్ధికై విజయరామగజపతి మహారాజనేకపాఠశాలల స్థాపించెనని చెప్పియుంటిని. పురుషులకువలె స్త్రీలకు విద్యరానియెడ నీదేశము బాగుపడదను నిశ్చయముండుటచే నానంద గజపతి మహారాజు స్వజనకస్థాపితంబులగు పాఠశాలల నిలుపుటయేగాక, సర్వకళాశాలా ప్రథమపరీక్షకు దగునటుల విజయనగరమున నున్న యొకబాలికాపాఠశాలను బెంపుజేయ యత్నించెను గాని యీయుత్తమోద్యమము నెరవేరకముందె జనుల దురదృష్టముచే నీమహారాజు స్వర్గస్థుడయ్యెను.

3. ఇంగ్లీషువినాగా హిందువులు సామాన్యముగ నభ్యసింపగోరు విద్యయంతయు సంస్కృతభాషం దెలియనివారికి దుర్లభమగుటవలన ననేకశాస్త్రజ్ఞానము గలవారు బ్రాహ్మణులలోగూడ కొంచెముగ నున్నారు. ఇట్టి లోపమును బోగొట్టుటకై షట్ఛాస్త్ర విషయముల వ్రాయబడిన కొన్ని ముఖ్యగ్రంథములను దనపండితులచే దెనిగింపజేసెను. తానును వరదరాజకృతమగు లఘుకౌముదిని గొంతవరకు దెనిగించెను. ఇంతియగాక యీమహారాజాంగ్లేయభాషారచితంబులగు ననేకగ్రంథంబుల దాదెనిగింప బ్రయత్నించెను. ఆంగ్లేయ గద్య గ్రంథకర్తల లో జాన్‌స్ట్యుయర్టు మిల్, హెర్బర్టు స్పెన్సర్, మొదలుగు నవారియందును, ఆంగ్లేయకవులలో పోపు, ఎడ్వరుయంగ్ అనువారలయందు నీయనకు విశేషప్రీతి గలిగియుండుటచే వీరియభిప్రాయములను ప్రసిద్ధిజెందినయితరాంగ్లేయ గ్రంథకర్తల యభిప్రాయములను దెలుగువారికి దెలుపుటకై యీమహారాజు వ్రాసిన వ్యాసము లనేకములుగలవు. కానియవి సంపూర్ణములుగావు.

4. జ్ఞానాభివృద్ధికంటె లోకోపకారకంబైన పని మరియొకటిలేదు గావున దన్ముఖ్యసాధనంబులగు పాఠశాలల బెంపుచేయుటయేగాక, మంచిపుస్తకంబుల నెవ్వరైన నచ్చువేయించ దొరకొనినచో నట్టివారికి ధనసహాయము జేసెను. ఋగ్వేదసంహితా ముద్రణమునకై మాక్సుముల్లర్ పండితునకును, శబ్దార్థసర్వస్వ ముద్రణమునకై తారానాథ తర్కవాచస్పతికిని ప్రాచీన సంస్కృతగ్రంథముద్రణమునకై కాశీపండితులకును నీమహారాజుచేసిన సాహాయ్యము లోకవిదితమే. మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్య కృతమగు గురుశబ్దార్థసర్వస్వము నచ్చువేయించుటకీమహారాజుద్దేశించెను గానియాంధ్రజనుల భాగ్యహీనతచే నది ప్రారంభింపకముందె యీయన కాలధర్మమునొందె.

5. విద్యాభివృద్ధికై యీమహారాజుకున్న యభిలాషము సులభవర్ణనీయము గాకున్నను దీనింజూపించు నొకసంగతి నీక్రింద నుదాహరించుచున్నాను. చెన్నపురి రాజ్యము పెద్దదగుటవలన నిప్పుడు చెన్నపట్టణములోనున్న సర్వకళాశాల భావికాలమున జాలకుండుననియు, గొంతకాలమునకు దరువాత రాజధానికి దక్షిణదేశమున నొకటియు, నుత్తరదేశమున మరొకటియు, సర్వకళాశాలలు లేచుననియు నూహించి రాబోవుదాని కనుగుణంబుగ విజయనగరమును భావిసర్వకళాశాలాస్థానమగునటులజేయుటకు దన కళాశాలను బెంపుజేసి యనేకములగు సౌధంబుల గట్టించి వివిధ విద్యలను నేర్పగల విద్వత్సంఘమునకును విద్యార్థులకుం దగినగృహములను లక్షలకొలది ధనము వినియోగపరచి కట్టింప బ్రయత్నించెనుగాని యది విధిప్రాతికూల్యమువలన సంఘటింపదయ్యె.

16. శాసననిర్మాణ సభావిస్తారత:— ఆనందగజపతి మహారాజు మూడేండ్లు హిందూదేశముఖ్యశాసన నిర్మాణసభలోను, ఆరేండ్లు చెన్నపట్టణ శాసననిర్మాణసభలోను నొకశాసననిర్మాతగా నుండెను. ఇండియాదేశమున కాంగ్లేయప్రభువులుచేయు చట్టములన్నియు శుభకరములనియు, నీదేశమున కపకారకరములైనశాసనముల వీరెన్నడును జేయరనియు దృఢమయిన నమ్మకముండుటచే నీమహారాజుదాశాసననిర్మాతగానున్న సమయమున నేగాక నితరసమయములందుగూడ విశేషసహాయమును జేసెను. దయావిహీనులయిన తలిదండ్రులు తమకుమార్తెల సుఖదుఃఖముల నాలోచింపక శుల్కమునుదీసికొని తమపుత్రికల ననర్హులగు వరులకిచ్చువాడుక యీ తెలుగుదేశమునందు ప్రబలియుండుటచే నట్టి దురాచారమును బోగొట్టుటకై చెన్నపట్టణశాసననిర్మాణ సభవారిచే నొకశాసనమునుజేయింప బ్రయత్నముచేసెనుగాని బీదకన్యల దురదృష్టమువలన నది కొనసాగదయ్యెను. కాని స్త్రీపురుషులకు మహోపకారంబైన మరియొక శాసనోద్యమము, కొంతవరకీ మహారాజు సహాయమువలన సఫలమయ్యెను. పండ్రెండు సంవత్సరములు నిండకముందె స్త్రీలకు గర్భాధానముజేయు దురాచార మీదేశమున వ్యాపించియుండెను. ఇది బంగాళదేశములో మిక్కిలి సామాన్యముగనుండెనట. ఈదురాచారమును బోగొట్టుటకై యింగ్లీషు దొరతనమువారు ప్రయత్నించుచుండ నట్టిది తమకిష్టములేదని బంగాళదేశీయులెదిరింప నాసమయమునయట్టి శాసనమవశ్యమని తనయభిప్రాయమును వార్తాపత్రికలద్వారా లోకమునకు దెలియజేయుటయేగాక, కలకత్తాలోనుండు ముఖ్యజనులతో మాటలాడి, వారియభిప్రాయములనుమార్చి, వారిగుండ వంగజనుల నీశాసనమున కభిముఖులుగజేసెను.

17. ప్రజాపాలనము:— ఈమహారాజు విజయనగర సంస్థానాధిపత్యము వహించినపుడు విజయరామ గజపతి మహారాజుచే నియుక్తుండై చిరకాలమునుండి మంత్రిపదస్థుడైన పెనుమత్స జగన్నాథరాజు దివానుగనుండెను. జగన్నాథరాజు మరణానంతరము కానుకుర్తి హనుమంతరాయపండితుడు ముఖ్యమంత్రిగను, విజాపురపు కోదండరాయ పండితుడు ద్వితీయమంత్రిగను నియమింపబడిరి. హనుమంతరాయ పండితుడు స్వర్గస్థుడైనవెనుక కోదండరాయపండితుడు ప్రథమమంత్రియు చోడిమళ్ళ రామమూర్తి పండితుడు ద్వితీయమంత్రియునైరి. కోదండరాయపండితుని మరణానంతరము రామమూర్తిపండితుడు ప్రథమమంత్రిగను, దివాన్ బహాదూరు విజాపురపు అనంతరాయపండితుడు ద్వితీయమంత్రిగను నియమింపబడిరి. ఈమంత్రులకాలమున సంస్థానమున గొన్నిమార్పులుగలిగెను. ఈమహారాజు తనమంత్రులయందు పూర్ణమైన దయగలవాడగుటచే వారియందు సమస్తరాజ్యభారమునుంచి తానసేకవిధ విద్యావినోదముల గాలముగడపెను. కాన నధికజ్ఞానవంతుడు నత్యంత దయాళుండునగు నీయన పాలనమువలన బ్రజలు పొందదగిన లాభములను బొందరైరి. పైనజెప్పిన గుణము లొక్క రాజునందుండుట యరుదు. అట్టిరాజొకడు గలిగినప్పుడు ప్రజలు సుఖాతిశయముబొందరేని యిది కేవలము వారల దురదృష్టమే యని యనవలసియున్నది.

18. రాజభక్తి:— పదునెనిమిదివందల డెబ్బదితొమ్మిదవ సంవత్సరమున ఆఫ్గన్ దేశ రాజులకును హిందూదేశ ప్రభువులకును యుద్ధముజరుగుచుండగా నాయుద్ధమునకు గొంతసైన్యముతో దాబోయి మనదొరతనమువారికి సహాయముచేసెదనని తెలియజేయ దానికి వారంగీకరింపరైరి. సేనాసహాయము సంగీకరింపకపోయినను, ధనసహాయమైన గొనుడని మహారాజాంగ్లేయప్రభువుల వేడెను. అందునకును వారంగీకరింపరైరి. మరికొన్నిసంవత్సరములకు బిదప హిమవత్పర్వతము మీదనున్న స్వాకిమ్‌దేశస్థులతో మనప్రభువులకు బోరాటమైన సమయమున ధనసేనాసహాయములను జేసెదనని యీ మహారాజుచెప్ప బూర్వమువలెనె దొరతనమువారంగీకరింపరైరి. ఈకాలముననే గ్వాలియర్ జయపూర్ మొదలగు సమస్థానములలో సమయమువచ్చినపు డాంగ్లేయ ప్రభువుల తోడ్పాటునకై శిక్షితంబులైన సైన్యములవంటి క్షత్రియసైన్యంబు నొకదాని నీవిజయనగర సంస్థానమందుంచుటకు బ్రయత్నించెనుగాని యాంగ్లేయప్రభువులీ మహారాజుసాహసమునకు, నౌదార్యమునకు రాజభక్తికిని మెచ్చినను, యీయన యియ్యదలచిన సాహాయ్యము నంగీకరించకుండుటచే విజయనగర క్షత్రియసేనా సమాహారణంబున కవకాశము లేకపోయెను.

19. దొరతనమువారుచేసిన గౌరవములు:— చిరకాలమునుండి విజయనగరాధీశులు మహారాజనామముచే బిలువబడుచుండిరి. అయిన నేకారణముననోగాని విజయరామగజపతి మరణానంతరము నానందగజపతికి మహారాజనుబిరుదమును దొరతనమువారిచ్చిరి. ఈయన వైదుష్యమును విద్యాభివృద్ధి ప్రయత్నములనుజూచి దొరతనమువారీయనను జెన్నపురి సర్వకళాశాలా సభాస్తారునిగజేసిరి. క్రమముననీయన యోగ్యతావిశేషంబులంజూచి గౌరవనీయులగు రాజులలో నగ్రగణ్యులని దెలిసికొని దొరతనమువారు ప్రథమమున కె. సి. ఐ. ఇ. అనుబిరుదమును, అనంతరమున రాజసామాన్య దుర్లభమగు జి. సి. ఐ. ఇ. అనుబిరుదును యీమహారాజున కొసంగిరి.

నిర్యాణము:— పైనజెప్పినరీతిని హిందూదేశ పాలకులగు నాంగ్లేయప్రభువులచేతను, స్వదేశీయరాజులచేతను, విద్వాంసులచేతను, వీరు వారననేల నీయన నెరిగిన సమస్తజనులచేతను గౌరవించబడి సకలజనమిత్రుండై సంతతప్రవర్ధమాన జ్ఞానవిమలీకృతాంత రంగుండైన యీయానందగజపతి మహారాజు పదునెనిమిదివందల తొంబదియేడవ సంవత్సరము మేయినెల యిరువదిరెండవతారీఖునకు సమమయిన హేవిళంబిసంవత్సర వైశాఖ బహుళషష్ఠీ శనివారమునాటిరాత్రి కీర్తిశేషుడయ్యె. ఈయననిర్యాణమువలన జనులకుగలిగిన దుఃఖమును దెలుపునట్టి కొన్నిపద్యంబుల నీక్రింద వ్రాయుచున్నాను. వీనింజేసినకవి మహారాజుతోనెట్టి సంబంధములేనివాడు.

సీ॥ నేడుగాభోజావనీజానిదివికేగె
నంచు పండితులు దుఃఖాబ్ధిమునుగ।
నేడుగారాయలు నిర్యాణమును బొందె
నని యాంధ్రకవులు పెన్వనట జెంద।
నేడుగా దమకెల్ల నిలువనీడ దొరంగె
నంచు సేవకులెల్ల నార్తిగుంద।
నేడుగాగన్న తండ్రిని గోలుపోయి య
నాథలైరి పురిజనంబులెల్ల।
కటకటా పాపపు విధాత కరుణలేక।
సకలభూజన రక్షావిచక్షణాతి।
సత్కృపామతి నానందగజపతీంద్రు।
బ్రుడమి నెడబాపి దివికిగొంపోవుటయును॥

౨. సీ॥ పండితోత్తములకు భాగ్యమైకెలసిన
యానందగజపతి యస్తమించె।
బీదలపాలిటి పెన్నిధియైయున్న
యానందగజపతి యస్తమించె।
తెలుగుదేశపు రాజతిలకమై యొప్పిన
యానందగజపతి యస్తమించె।
విద్దెలలోనెల్ల నుద్దియై నెగడిన
యానందగజపతి యస్తమించె।
ననుచు లోకులు శోకాన మునిగియుండె।
హేవిలంబియ వైశాఖ హీనపక్ష।
షష్ఠి శనివాసరపురాత్రి సమయమునను।
నవని నానందగజపతి యస్తమించె॥

౩. సీ॥ సత్యంబునను హరిశ్చంద్రు డందురుగాని
నేడు నీసత్యంబు జూడగల్గె।
దానంబునను భానుతనయుడందురుగాని
నేడునీవితరణ జూడగల్గె।
విక్రమంబునగార్త వీర్యుడందురుగాని
నేడు నీశౌర్యంబుజూడగల్గె।
ధరశాంతమున ధర్మ తనయుడందురుగాని
నేడు నీయోర్మిని జూడకలిగె।
ననుచు వర్ణింతు రౌరనిన్నవనిపతులు।
ఘోటముగ ధాంధ్రలాట కర్ణాటవిభులు।
పూసపాటుకులాంభోధి పూర్ణచంద్ర।
రాజదేవేంద్ర యానందరాజచంద్ర॥
౪. సీ॥ ఇదె మహారాజువా రేతెంచెదరటంచు
పూసోటమార్గాన బోవువారు।
ఇదె మహారాజు వారేతెంచెదరటంచు
గంటోను మెంటులో గాచువారు।
ఇదె మహారాజువారే తెంచెదరటంచు
గోటగుమ్మములోన గూడువారు।
ఇదె మహారాజువారే తెంచెదరటంచు
మేడలపైనెక్కి మెసలువారు।
కటకటా యిట్టివారలెక్కరణినింక।
శ్రీమదానంద గజపతి క్ష్మామహేంద్ర।
చంద్రుడస్తాద్రికేగిన జూడదెలిసి।
యెంతగుందుచున్నారొ వంతగూలి॥

ఈమహారాజు పితృమాతృభక్తి, క్షమ, కృపాళుత, ధర్మపరత, పరోత్సాహనము, మర్యాద, పరప్రాణరక్షకత, వదాన్యత, సత్యసంధత, మేధాశక్తి, పాండిత్యము, పండితమిత్రత, గ్రంథరచనా సామర్థ్యము, విద్యాభివృద్ధి ప్రయత్నము, స్థూలసూక్ష్మ వివేచనశక్తి, దూరదర్శిత్వము, గుణగ్రహణ పరత్వము, వాక్పటిమ, బాహ్యాభ్యంతర శౌర్యము, స్వదేశాభిమానము, రాజభక్తి మొదలగు గుణంబుల నేయేసమయంబుల నెటులజూపించెనో వానిని లోకమునకుందెలుపు చరిత్రము వ్రాయవలెనన నొకగ్రంథము వ్రాయవలెనుగాని పత్రికాముఖమున దెలియజేయుట యసాధ్యము.

ఆంధ్రపత్రికాధిపతిగారు యీ మహారాజు చరిత్రము నీసాంవత్సరిక సంచికలో గొన్నిపుటములలో నిమిడ్చివ్రాయమని కోరినందున నతిసంక్షేపముగ వ్రాసితిని. ఈకారణమున ననేకవిషయములను వదలిపెట్టవలసివచ్చెను. కావున నీమహారాజు నెరిగిన వారందరు నీవ్యాసమతి సంక్షిప్తమగుటవలన గలిగిన లోపంబులను క్షమింతురని వేడుచున్నాను.

నాటకములు.

మ. రా. శ్రీ, విక్రమదేవ వర్మగారిచే వ్రాయఁబడినది.

జీవుఁడు సుఖస్వరూపుఁడగుటంజేసి సుఖమునొందఁ దానెల్లపుడును గోరుచుండు. జ్ఞానముండినంగాని, సుఖలాభంబు గలుగదు. కావుననే సకలజంతు సంతానములలో జ్ఞానజీవుండగు నరుండె నిజంబయిన సుఖంబుం బొందంజాలు. మనుష్యుఁడు విజ్ఞానముంగని యైహికాముష్మిక సుఖంబులం బడయుట కొఱకె కరుణాపారావారుండగు నప్పరమపురుషుండు వేదంబులను బ్రసాదించె. వేదంబులు ప్రభుసమ్మితంబులగుటంజేసి యందుదాహరణంబులుండవు. కనుకఁ దదుక్తములయిన జ్ఞానాస్పదనీతులు సోదాహరణములుగానున్నచోఁ బాలకులమానసంబులందు గాఢముగానాటుకొనునని తలంచి కృపాళురగు ఋషిపుంగవులు పురాణములను రచియించి ప్రకటించిరి. పురాణమ్ములు మిత్రసమ్మితమ్ములగుట నొక్కొక్కచోట నీతి నొక్కివక్కాణించుచుండు. అట్లు పలుకుట సుకోమల హృదయులగు కొందఱికి నించుక వెగటు పుట్టించునని యెంచి, తదుక్తకథలనె కవివరులు వివిధ వర్ణనాంశములతోఁ గాంతాసమ్మితంబులగు కావ్యంబులనుజేసిరి. కావ్యములు కేవల శ్రావ్యములగుటచేత నంతగాఁ జిత్తాకర్షకములు గావనియు నవి దృశ్యప్రబంధములుగా నున్నచోఁ జూపఱయుల్లంబులందు నీతివల్లు లల్లిబిల్లిగానల్లుకొని పల్లవించుననియు నాలోచించి లోకోపకారులగు కవి

రాజులు పండితపామర ప్రమోదదాయక సంగీత మిళిత ములుగా నాటకములను విరచించిరి. నాటకములు జనుల యున్నతి సాధనములనుట నిస్సందేహము.

విబుధోత్తముల యుపన్యాసంబులను వినుటచేత నే కవిసత్తముల నాటకంబులను గనుటచేత నే పశ్చిమ ఖండవాసులు నాగరికాగ్ర గణ్యులయిరన్నచో నదియత్యుక్తి గానేరదు. కాఁబట్టి నాటక రచనము దదభినయము ను నత్యంతావశ్యకములు.

భరత ఖండమందలి భాషలలో హిందీ భాషయె నాటక యోగ్యమయినదనియు నాంధ్రభాష బొత్తిగా నుపయోగింపదనియు నట్లుకాకున్నఁ బూర్వకవులు నాటకములను దెనిఁగించిరైన నుండరా? యనియు నొకరని రి. అట్లనుట సరికాదు. ఏలయన:— దేశభాషలయందు లెస్సయయినదని ప్రఖ్యాతి గాంచిన తెనుఁగుభాష భావ ప్రకటనమునకుఁ బనికిరాదనఁ జాలము; మఱి నాగరికులగు నాంధ్రులు సూచింపదగినయర్థమును సూచింపనేరరనలేము. కావున నాటకప్రయోగమునకుఁ దెనుఁగు గడుఁదగిన దని నుడువుటకు వెనుదీయము.

కవిత్వము సైతము కాలానుగుణము. నన్నయాదులు పురాణముల తెనిఁగించిరి; పెద్దనాదులు కావ్యములను గల్పించిరి; ఇప్పటికవులు వచన ప్రబంధములను నాటకములను సైతము రచించుచున్నారు. పురాణములను దెనిఁగించినవారు తెనుఁగుభాష కావ్య నిర్మాణమునకు పయోగింపదని యెంచిరనియును గావ్యకర్తలాంధ్రభాష నాటక రచనమునకును వచన ప్రబంధములకును వలను పడదని తలంచిరనియును జెప్పుట యతిసాహసము! కవులెప్పుడును నిజాభిమతము ననుసరించి కబ్బంబులను జేయుచుందురు. కనుక నన్నయ పెద్దనప్రముఖ పూర్వకవులకు నాటక రచనమునందు నభిరుచిగలుగమిం దద్రచనము ను వారు మానుకొనిరనుటయె యుక్తియుక్తము.

నాటకమునందుఁ బాత్రోచితభాష నుపయోగింపవచ్చునా? కూడదా? యనువిషయమువిచారింతము. మహాకవికాళిదాసాదులుపాత్రోచితభాష నెనుపయోగించియుండుట సుప్రసిద్ధము. ఆంగ్లేయ కవులు సైతము పాత్రోచిత భాషను వ్యవహరింతురు. పల్లెయందలి గొల్లవాఁడు పట్టణమందున్న పండితుని పగిదిఁ బలుకుట "పిట్టచిన్నది; కూత పెద్దది" యనునట్లు స్వభావవిరుద్ధమయి హాస్యాస్పదముగానుండును. స్వాభావికములగు నాటకములెజనుల మనమును మిగుల రంజింపఁ జేయఁగలుగును. ఆతత్వంబు నెఱింగిన కొందఱు ధీరులు తమనాటకముల యందుఁ బాత్రోచితభాషను వాడుచున్నారు. అట్టిభాష గ్రామ్యమనియును దూష్యమనియును గబ్బంబులందు వాడఁగూడదనియును గొందఱు పండితోత్తములు సాటుచున్నారు. పాపము! ఇట్టి వారి దూషణములకు జడిసియే కాఁబోలు నొక కవి తననాటకమునందుఁ దెనుఁగు తెన్నెఱుంగని తురుష్కప్రభునినోట స్వచ్ఛములగు నాంధ్రపదంబులను బలికించి రసభంగంబు గావించె! పండితోత్తములారా! పాత్రోచిత భాషను వాడువారు గ్రామ్యభాషా జ్ఞానము లేనివారు కారు; పూర్వంపుఁ గబ్బంబులందు గ్రామ్యప్రయోగంబులు లేకపోలేదు. అవి లేకున్నచో ననింద్యగ్రామ్యమను శబ్దము సృష్టింపఁ బడకుండును. ప్రాణాపహారకమగు విషము నన్నిపాతరోగి కౌసంగఁ బడునపుడు హితకరమగునట్లు కావ్యానర్హ మగు గ్రామ్యభాష నాటకమునందుఁ బాత్రోచితముగా వాడఁ బడునపుడు పూజ్యమేయగు.

గ్రామ్యభాష నియమములేనిదయి యొక్కొక్క మండలమున నొక్కొక్క విధముగా వాడఁబడు చుండుటవలన నాంధ్రుల కందఱకుం దెలియమి నది ప్రయోగ యోగ్యము గాదని మఱి కొందఱి మతము. విమర్శింపఁగా నొకభాషకును మఱియొక భాషకు నుండునంత భేదముండక, యీషన్మాత్ర భేదముండుటంజేసి, కవి నిజమండల ప్రచలిత గ్రామ్యభాషను వ్యవహరించి నచోనది యిక్కాలపు జనసామాన్యమునకుఁ దెలియకపోదు. కాఁబట్టి యిట్టివాదము నిరర్థకము.

ఇప్పటి నాటకములలోఁ గొన్నిటియందు సందర్భశుద్ధి లేకుండుట గన్పట్టెడిని. అదిముఖ్యముగా నుండవలయునని పెనఁగులాడు వారేరును గానరారు. సందర్భ శుద్ధి లేని నాటకములు సరసుల మానసములకు నుల్లాసము సల్పఁజాలవు. కానఁ గవీశ్వరులు సందర్భశుద్ధిం బాటించి నీతిబోధకములగు నాటకములను రచించుచు జనులు విజ్ఞాన సంపన్నులయి యైహికాముష్మిక సుఖంబు లొందునట్లు చేయుదురుగాత!

త్రిలింగశబ్దానుశాసనము, అధర్వణకారికలు.

నిజము నిలకడమీఁదగాని తెలియదు.

మ. రా. శ్రీ, పాడి - వేంకటస్వామిగారిచే వ్రాయఁబడినది.

భూమిచదునుగా నచలమైయుండెనని మొదట సర్వదేశములవారు నమ్మియుండెడి యంశ మెంతకాలమునకోగాని, యితరగోళములవలె నాకాశమున వ్రేలుచుఁ దిరుగుచుండెడినని సిద్ధాంతపడలేదుగదా! సూర్యచంద్రులను బర్వదినములలో రాహుకేతువులు పట్టి మ్రింగుదురను పురాణగాథ యందలినమ్మకము, సిద్ధాంతగ్రంథములు లోకమునఁ బ్రచురమైన యింతకాలమునకుఁగదా? మూలముట్టుగా దొలఁగిపోయినది? పైజాపట్టణమున నొఱఁగిన గోపురమునేఁడో! రేపో! పడిపోవు ననుభయము, భూమికాకర్షణ శక్తికలదని గలిలియో సిద్ధాంతము లోకమున వెల్లడి యగువఱకును బోలేదుగదా! కొన్నివేల సంవత్సరములక్రిందట నుద్భవిల్లి దక్షిణ హిందూదేశమున జాలభాగము వ్యాపించి ద్రవిడభాషాకుటుంబమునఁ బ్రథమగణ్యయ యిప్రఖ్యాతిఁగాంచిన యాంధ్రభాషా యోషామణికిని, పదిపంద్రెండువందలసంవత్సరములక్రిందట బాల్యకృత్యములవీడి యౌవనావస్థనొందంగుచున్న యాంధ్రకవితాసతీమణికిని, యేడెనిమిదివందల సంవత్సరముల ప్రాయముగల నన్నయభట్టారకుఁడు నియంతయనియు, జనకుఁడనియు "బిల్లిపట్టిన యూరపు పగిదిఁ బెనఁగులాడుట" యింత కాలమునకుఁగదా? యొకవిధముగానుపశమిల్లినది? రాజరాజనరేంద్రునికి సారంగధరుఁడను కొమారుఁడుగలఁడనియు, నతఁడు నన్నయ ప్రయోగములకు వ్యతిరేకములగు కొన్నిసూత్రములుగల యాంధ్రశబ్ద చింతామణిని జదివి యైనాఱు వందల సంవత్సరములందనుక సిద్ధులలోఁగలసి జీవించి యుండి జ్ఞాపకముంచుకొని త్రోవలోఁదటస్థపడిన యెలకూచిబాలసరస్వతికిచ్చెననియు, నతఁడు తెలుగుటీక వ్రాసి దానిని బ్రచురించెననియు వచ్చెడు ప్రమాదములు మొన్న మొన్నఁగదా? పండితపరంపరనుండి పూర్ణముగాఁ దొలంగిపోయినది? మఱియు, సంస్కృతమున ధావకమహాకవి రచియించిన ప్రియదర్శనా, రత్నావళీ, నాగానందము మొదలగు నాటకములు శ్రీహర్షదేవుఁడు రచియింపలేదనియు, నన్నయభట్టారకుఁ డాంధ్రశబ్ద చింతామణిని రచియింపలేదనియు నల్లసాని పెద్దనామాత్యుఁ డాముక్తమాల్యదను రచియింపలేదనియు ననునంశము లీనడుమనుగదా? పండితకవిసంఘముల హృదయములనుండి పాఱఁదోలఁబడినవి?

ఇప్పుడు, దాదాపుగా మూఁడునాలుగు వందలసంవత్సరముల లోపున రచియింపఁబడిన యాముక్తమాల్యదాది మహాకావ్యములయందును, దదితర గ్రంథములయందునుగల ప్రయోగములు లక్షణములుగాఁ గానంబడుచున్న కొన్నిశ్లోకము "అధర్వణకారిక" లనునామమునఁ బ్రసిద్ధములై యహోబలపండితీయ విరచితంబగు నాంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానంబున గానఁబడుచున్నయవి. "త్రిలింగశబ్దానుశాసన" మనునామంబున నధర్వణనామాంకితములగు గద్యములు గలిగి తొమ్మిదికాండముల చిన్నివ్యాకరణము మిగుల ప్రాచీనంబై మఱియొకటి యొప్పంగుచున్నయది. ఇవి రెండును నాంధ్రభాషానుశాసనములు; అధర్వణకర్తృకములని యాదరింపబడుచున్నయవి. దానంజేసి యీకృతులను రచియించినవాఁ డొక్కఁడేయని పెక్కండ్రభిప్రాయపడుచున్నారు. కొందఱు, త్రిలింగశబ్దానుశాసనకర్త మిగుల ప్రాచీనుఁడు వేఱనియు, గారికలకర్త నవీనుఁడు మఱియొకడనివాదించుచున్నవారు; కావున, నీయుభయుల వాదములకును మూలాధారము లీవ్యాకరణములగుటచే గర్తృకాలాదులు నిర్ణయించుటకాధారము లేమియు గోచరింపకపోయినను, సారస్వతమునందలియేయేగ్రంథములకు బిమ్మట నేయేగ్రంథములు రచియింపబడినవియు దెలిసికొనఁగొంత వలనగును; గావున నీరెండుగ్రంథములయందలి యంశములఁబట్టియు, లక్షణములంబట్టియు, రచనాధోరణినిబట్టియు భాషానుశాసనమునకు మొదటుపోరం గానివదియెద్దియో! పిమ్మట గడంగినది యెయ్యదియో యథామతివిమర్శించి నిర్ణయించుచున్నవాఁడ.

అధర్వణుఁ డని ప్రసిద్ధిగాంచిన యొకపండితకవి లాక్షణికుఁడు నన్నయభట్టారకునకించుక పూర్వముననో! యించుక పరముననో సమకాలముననో! యుండవలయునని యెల్లపండితకవి లాక్షణికులును దలంచుచున్నారు. అధర్వణకృతములని ప్రసిద్ధిగాంచినవి:—
1. త్రిలింగశబ్దానుశాసనము. 2. భారతవిరాటోద్యోగ పర్వములు, 3. ఛందస్సు. 4. కారికలు. ఈనాలుగుగ్రంథములలో 1-4 వ్యాకరణములు కనబడుచున్నవి. 2-3 భారతఛందములు వినబడుచున్నవి. ఈనాలుగును ఏకకర్తృకములో! భిన్నకర్తృకములో! ఏకకాలికములో! భిన్నకాలికములో! కనబడుచున్నకృతులలో త్రిలింగశబ్దానుశాసనమునందలి యంశములను, రచనను బట్టి నన్నయకుఁబూర్వమున రచియింపబడినట్లు కనబడుచున్నది. కారికలయందలి యంశములను, రచనను జూడఁగా, నన్నయకు బిమ్మట మిగుల దూరమున బొడమినట్లు పొడకట్టుచున్నది. అధర్వణుఁడు నన్నయాసు గొంచెమువరుసని కింవదంతికలదు. అదియు మూలములేని వ్యాఖ్యానము. "వేలుచూచి మ్రానిపేరు చెప్పవా" రనునట్లు రంగనాట్చందము, అప్పకవీయములోనగు లక్షణగ్రంథములలో నుదహరింపబడిన 2-3 పద్యములంబట్టి యధర్వణుఁడు నన్నయకు బిమ్మటివాఁడనియు, కావుననే, విరాటోద్యోగపర్వములు రచియించెననియు నాకాశ హర్మ్యమును నిర్మించిరి. ఈకవియెప్పటిలో! ఏకాలము

నుండెనో! యనుదాని నిరూపించుట నిరాధారమున నెమకులాడక ప్రకృతమునకు బ్రయత్నించెద.

త్రిలింగ శబ్దానుశాసనము గద్యపద్యాత్మకంబై 1. సంజ్ఞా, 2. సంధి, 3. తత్సమ, 4. అచ్ఛిక, 5. తద్ధిత, 6. సమాస, 7. కారక, 8. తిజంత, 9. కృదంతములను తొమ్మిదికాండములు గలిగి నూట అయిదు అనుష్టుప్శ్లోకములతో నొప్పుచున్నయది ఇందుగౌతమపుష్పదంతాదుల వాక్యములును, శ్లోకములును మాఱి కొన్నిగలవు. మఱియు, 1. బృహస్పతి, 2. కణ్వుడు, 3. పుష్పదంతుడు, 4. రావణుడు, 5. సోమచంద్రుడు, 6. ఇంద్రుడు, 7. గౌతముడు నను వారలిందుట్టంకింపబడిన ప్రాచీనాంధ్రవ్యాకర్తలు.

దక్షిణహిందూ దేశప్రాచీన లిపిశాస్త్ర కర్తయగు బర్నెర్ దొరగారు, త్రిలింగశబ్దానుశాసనమున రెండుచోట్ల 'హేమచంద్రుడు, పేర్కొనబడియుండుటం జేసియు, హేమచంద్రుడు పదునొకండవ శతాబ్దముననున్న వాడగుటంజేసియు, నథర్వణుడు పండ్రెండవ శతాబ్దప్రాంతమున నుండియుండవచ్చునని వ్రాసిరి. కాని, యా దొరగారుదహరించిన లిపిబోధకశ్లోకములు త్రిలింగ శబ్దానుశాసనములోనివి కావు. అందు పేర్కొనంబడిన హేమచంద్రుడు, ఆంధ్రవ్యాకరణ కర్తయు గాడు. హేమచంద్రుడు:— 1. ఆభీరు, 2, అభీరి, 2. ఆవంతి, 3. గూర్జరి, 4. బాహ్లిక, 5. శౌరసేని, 6. మాగధి, 6. ఆధ్రి, 8. గౌడి, 9. వైదర్భి మరాటి. 10. నేపాలియను దశవిధ ప్రాకృతభాషలనుగూర్చి వ్రాసిన యతడు అని మాక్సమూలరు, సైన్సాఫ్ లాంగ్వేజి. సం. 1. పే. 171 మఱియు, గీ. విశ్రుతులు హేమచంద్ర త్రివిక్రమాదు లానరజాపిరిం ప్రాకృతంబునకు ద్రోవయని, యప్పకవి. అ. 4.

త్రిలింగ శబ్దానుశాసనమున, శ్లో. హేమచంద్రాది మునిభిః కథితం చాంధ్రలసొత్మని కొన్నిప్రతుల గానంబడుచున్నయది; కాని; శ్లో. సోమచంద్రాది కవిభిః కథితంచాంధ్ర లక్షణ. మ్మనియుండవలయు. హేమచంద్రుడని వ్రాతపొరపాటున పడియున్నది. శ్లో వాచేభద్రం భవతువినతా, మానవేస్తు ప్రణామో ధ్యాత్వాలక్ష్మీ న్నృహరిమధునా మానసేసోమచంద్రమ్, అనియు; "యదాసువాసోమచంద్ర- శ్లో. ప్రయోగమేవపశ్యంతి మూఢా మేధావినస్తున."యనియు, నాంధ్రకౌముది. త్రిలింగశబ్దాను శాసనమునందు నీవచనమేయున్నది. అచట 'సో, అనుదానికి బాఱుగ 'హే, యనునది పొరబాటున నొండె, బ్రసిద్ధమకొన్నటవ నామగ్రహణమున నొండె బడియుండును. త్రిలింగశబ్దాను శాసనాచ్ఛికకాండమున హే (సో) మచంద్రః జిద నుస్వారవ్య అనునాసికంచ రలయోగళ్యః ద్వితీయాయాః రలోప ధారీటిఙ్ టిఙా ప్రకృతిశ్చయో పధాత్త్రః మైచతృతీయా....హాదుతశ్చ." అని ఈవాక్యములు సోమచంద్రుని యాంధ్ర వ్యాకరణమునకుండవలసినవి; కాని హేమచంద్రుని ప్రాకృతవ్యాకరణమున నుండవలసినవి కావుగదా?

త్రిలింగ శబ్దాను శాసనకాలమున నాంధ్రముకు లక్షణము మిక్కిలి కొంచెముగానున్నట్లు కానంబడుచున్నది. అందు- అచ్చులలో, ప్రత్రివక్రకతమ సంజ్ఞలులేవు. హల్లులో, కచటతపలకు పరుష సంజ్ఞలేదు. గజడదబలకు సరళసంజ్ఞయులేదు. చయ్యులు, జయ్యలునని సంస్కృత ప్రత్యాహార సంజ్ఞలే యుపయోగించె. మిగిలిన హల్లులకు స్థిరసంజ్ఞయులేదు. చిగురుటాకు, కలువటమ్మ, పేదరాలు, బాలింతరాలు, రాజానాజ్ఞ మొమునందములోనగు పదములలో టుగాగమ, రుగాగమ, నుగాగమలు విధించుశాసనములులేవు. ఆకాలమున నిట్టిపదములనెట్లు ప్రయోగించుకొనుచు వచ్చిరో తత్సమకాండమున, నామప్రత్యయములుకాని- 'రామునిచేతన్ రామునకున్ అనుమొదలగు చోట్ల, వానిపూర్వాగమములుగాని వివరింపబడవయ్యె. శ్లో. ఉంచి కుండావల్లవలన, వంకండీతి పంచమి- నిర్ధారణే కన్నకంటే దేశ్యేపాదుడిత్యపి" అని పుష్పదంతుని వ్యాకరణముననున్న పంచమీవిభక్తి ప్రత్యయముల నుదాహరించె. ఈప్రత్యయములలోనివి కొన్నిలోకంబున గలవు. కొన్నిప్రయోగంబుల గలవు. పారుడియనునది యెచ్చటను గానంబడదు. కారకకాండమున "శ్లో. కర్తృకర్మాది కంసర్వం పాణినీయవమండితమ్. తత్సతుజ్ఞాత దేశ్యానాం సమానంకారకాదికమ్. అనికొన్నిచెప్పి సమాసాంతమున, శ్లో. అనుక్తం సర్వశాస్త్రంతు, రావణీయె విలోకయేత్. అనిరెండుకాండములను ముగించె. తిజంతమును, దత్సమదేశ్య, నామధాతువులను, లడాదిపంచ లకారములను పేర్కొని, శ్లో. ఏతేషా ప్రక్రియార్థంవై బార్హస్పత్యా నిలిఖ్యతే." యని, "ఆవిక్షితమిత్, తస్యలుక్ తినితిమి వృత్తమే, తివితిరి మధ్యమె, ఎనివరి ప్రథమె ణిచ్చ ణిదనుస్వారః అనుమొదలగు కొన్నిబృహస్పతి విధులననుకరించి వ్యాకరణము సమాప్తినొందించె. వీనింబట్టిచూడంగా నింత కొంచెపాటి లక్షణములుగల వ్యాకరణము భారతాదిగ్రంథములు లోకమునం బ్రచురములగు నంతభాషా సంపన్నకాలమున:— "శ్లో. బాలవాప్పత్యాని సూత్రాణి కాస్యాంవ్యా కరణంవిదన్. నానావిధ ప్రయోగాంశ్చ జ్ఞాత్వా విధసంక్తికాన్. ఆంధ్రసంస్కృతమర్యాదా భిజ్ఞైసాధువిచారితాన్. సోమచంద్రాది కవిభిః కథిసంచాంద్రలక్షణమ్. అనియుండుటచే నెన్నియో లక్ష్యలక్షణగ్రంథముల బరిశీలించి, చతుష్షష్టి కళాధుర్యుండగు నథర్వణుడిట్టి స్వల్పవ్యాకరణమును రచియించి యుండెననుట యాకాలమునభాషయు లక్ష్యలక్షణములును మిక్కిలి విరళముగానుండుటను సూచించుచున్నది. భాషాప్రయోగాది సుభిక్షకాలమున నల్పలక్షణమునురచియించుట, కర్తృ నల్పజ్ఞ కాదు. కాబట్టిత్రిలింగ శబ్దానుశాసనము రచియింపబడిన కాలము నన్నయాదులకు బూర్వమున ప్రయోగలక్షణములు మిక్కిలి తక్కువగానున్నకాలమని యాగ్రంథముచూచినవారికెల్ల దోపకమానదు.

ఇకగారికలగూర్చి వివరించెద. అథర్వణకారిక లనియెడు వికృతి వివేకము గ్రంథకర్తరచించిన విధమున బరిచ్ఛేద ప్రకరణాదివిభాగములతో నితరవ్యాకరణములవలె బూర్వోత్తర సంబంధములతో నెచ్చటను గానంబడదు. "ప్రభంజన ఆహోబలవతి" యను

గ్రంథనామమున బరగు "గాలిసరసయ్య" చే రచియింపబడిన "కవిశిరోభూషణ, మను సాంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానంబున నుదహరింపంబడిన రమారమి మూడువందలు కారికలు మాత్రమిప్పుడు కానంబడుచున్నవి. ఏడెనిమిదికారిక లితరటీకలయందు గనబడుచున్నవి.

అథర్వణకారికల ప్రతులు నాలుగు నాకు దొరకినవి. అందు 1. ఓగిరాల రంగయ్యగారు సంపాదించినది. క 200. 2. విజయనగరము నుండి తెప్పించినది కా 1 216. 3. చామర్లకోట వింజమూరి లత్సారావుగారు సంపాదించినది. కా 378. 4. రావుబహదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారు వివేకవర్ధనిలో ప్రకటించినది. కా 378 1-2 ప్రతులలో బరిచ్ఛేదాది విభాగములు లేవు. 3-4 మాతృకాప్రతులు; అహోబల పండితీయమునుండి పరిచ్ఛేద క్రమముగా నెత్తి వ్రాయబడినవి. కావున, సంజ్ఞా, సంధి, యజంతము, హలంతము, క్రియయను నైదుపరిచ్ఛేదములు గానంబడుచున్నవి. కాని పూర్వోత్తరసందర్భములు లేవు. ఇది గ్రంథకర్తృవిభాగము కాదు. ఇందలి సంజ్ఞాపరిచ్ఛేదమున, కావ్యాదర్శము, కావ్యప్రకాశలోనగు సంస్కృతలక్షణగ్రంథములనుండి యలంకారాదుల నుదాహరింపబడిన శ్లోకములు 60-70 గలవు, అథర్వణుని కారికలు రమారమి మూడువందలుండవచ్చును. అహోబలపతి. "అథర్వణుని కారికలయందలి సారమంతయు నిందేయుంచినాడను; కావున దత్కారికల గ్రంథమును జూడవలయుననభిలాషను బండితులు విడువవలయు. శ్లో. యస్మారో థర్వణగ్రంథ సోప్యత్రైవ విధీయతే. తేనతత్ఫక్కికాలోకలాలసాత్యజ్యతే బుధైః" అని వ్యాఖ్యానాదిని వచించుటం జేసి యిందుదహరింపగా మిగిలినవి యొక్క కొన్ని కారికలు మాత్రమే యుండునని తోచుచున్నది.

అథర్వణుండు తన కారికలయందు 1. హరి. 2 శ్రీకవి. 3. విష్ణుశర్మ. 4. ధూర్వహుడు. 5. శృంగారభూషణుడు ననువైయాకరణుల నామములం బేర్కొనియె. వీరు రచియించిన వ్యాకరణము లెచ్చటను గానరావు. హరికారికలు శిథిలములై నామావశిష్టములయిన కతంబుననే 1840 సం॥ ప్రాంతమున, గోదావరీమండల కాకినాడ వాస్తవ్యులగు శిష్టు కృష్ణమూర్తిశాస్త్రులవారు, తాము హరిపదవాచ్యులగుటచే భ్రమానమున హరికారికలను నామముంచి వానికి వృత్త్యుదాహరణములు మాత్రము రచియించినట్లు వ్రాసికొనిరి. శ్లో॥ శిష్టకులకలశజలనిధి-శీతకరః కృష్ణమూర్తి సంఖ్యావాన్- షడ్దర్శనీవ్రతంస్త్ర, స్తనోతి హరికారికావళేర్వృత్తిం - అని పరిష్కృతమున గానంబడుచుండెడు హరికారికలు అథర్వణకారికలలో బేర్కొనబడిన హరిచే రచియింపబడినవి కావు. ఈకారికలనే పరవస్తు చిన్నయసూరిగారు బాలవ్యాకరణమునకు తెనిగించి యందలి వృత్త్యుదాహరణములనే పొందుపఱచిరి. ఆయన రచించిన పిమ్మట నాయనకొమారుడా వ్యాకరణమును 1858 సం॥ ముద్రింపించి ప్రకటించె. ఇంత సమగ్రలక్షణముగల వ్యాకరణ మథర్వణకారికలకు బూర్వముననగాని. నన్నయాదులకు బూర్వముననగాని రచియింపబడియుండెననుట విశ్వాసపాత్రముగాలేదు. అన్యుల గ్రంథము లిట్టివనిరైయిన నెవ్వరు నెఱుంగరు. కారిక లథర్వణుడు రచియించెననుటకు నహోబలపతి తక్క వేఱొండు సాక్ష్యము లేదు. "సంస్కృతభాషయందు బొరబాటున నపశబ్ద ముచ్చరించినయెడల బాణినినిగాని, పతంజలినిగాని స్మరింపవలయుననియు షడ్విధప్రాకృతముల నపశబ్ద ముచ్చరించినచో వాల్మీకినిగాని, మహేశ్వరునిగాని స్మరింపవలయుననియు; నాంధ్రమున నన్నునే (యథర్వణునే) స్మరియింపవలయు; కా- శ్రుతేరపశబ్దే చోక్తేవా, ప్రమాదాత్పాణినిం స్మరేత్. ప్రాకృతే షడ్విధేచాపి, వాల్మీకింవా, మహేశ్వరం- ధ్యాయేదత్రైతు మామేవ, స్మరేత్పండిత సమ్మతః" అని కనబడుచున్ననునన్న అనునది సర్వనామంబగుటచే నామంబు నిర్ధారణంబు కామింజేసి కర్తృనిర్ణయంబు గావింపవలనుపడదయ్యె. ప్రస్తుత మీకృతియేకాలమున రచియింపబడినదియు దెలిన పిదప దదనుసారముగ గీర్తియు నిర్ణయింపబడును.

వ్యాకరణాదికృతులకు గాలనిర్ణయము చేయుటకు సరియగు సాధారములు గానరావు; కాన సారస్వతమునందలి యేయే గ్రంథములలోని ప్రయోగములకు లక్షణములై కానంబడుచున్నవో, యాయా గ్రంథములంబట్టి కాలనిర్ణయంబు కావింప ననువగుటజేసి యందలి కొన్ని యుదాహరించెద.

అథర్వణకారికలయందు:—

1. సంస్కృతీయంబులగు నచ్చులకు సంధి - గంగనుకాసె. శ్రీరంగభర్తంచు. శౌరిచ్చుశుభము. కా. కుత్ర చిత్సంస్కృతీయోపి ప్రాశోస్య త్రిమాత్రాభవేత్.

2. సంబోధనాసులమీది పరుషములకు గసడదవాదేశము. ఒకడన్విడరంగ వలిందలూనరేన్ - కా.-కాకాసంబోధనేచైవ త్యాస్య యే కర్మధారయే. అచేతనార్థకేశబ్ద ఇతి శృంగారభూషణః-

3. ద్రుతమున కచ్చుపదమగునపుడు ద్విత్వంబు- వచ్చెన్నతివ- కా.-నోవాద్విత్వం క్వచిచ్ఛిష్టం పరప్రాణేన సంగతే-

4. పద్యావసానముల ద్రుతమునకు ప్వత్వము నిషేధము. తెప్పగాన్-రాఘవునితోన్- కా.పద్యావసానే సర్వేషాం ప్వత్వం నాప్నోతి సాధుతా.

5. సంబోధనమున స్త్రీవాచకములకు బారమున "రో" వచ్చును. చెలియరో! అక్కరో! కా - + + ఇతి స్త్రీవాచకో భవేత్ - పరత్రైవ.

6. "రో" యనునది రూఢములగు దేశ్యపదములమీదనువచ్చును. అమ్మక చెల్లరో? కా. అన్యత్రాపిక్వచిద్రోస్యా దూఢదేశ్యే ప్రయోగతః

7. సంబోధనమున "కొన" యనునది తెనుగు పదముమీద వచ్చును. నాయమ్మకొన! నాతల్లికొన! కా. క్వచిదామంత్రణేకానా వైకృతాత్పరతోమతః.

8. ఒకానొకచో నర్థభేదమున "ఇగా" యనునగివచ్చును. దుష్టునగు. ఎల్లిగా! ఎల్లిగాడు. ఫల్లిగా! పుల్లిగాడు. కా. అర్థభేదే క్వచిచ్ఛబ్దాదిగా స్యాచ్ఛతతో పిదుష్.

9. పూజ్యార్థమున ద్రుతవహితమైన (గారు, వచ్చును. రామయ్యంగారు వెంకయ్యంగారు కా॥ పూజ్యతే సద్రుతః కారుద్భేదకం తూ భయాత్మకం.

10. పూజ్యార్థమున బహువచనల గారముమీఁద (వారు, వచ్చును. వంశకథనమునందును నగుస్వాములవారు. వరదరాజవారి వంగడంబు. కా॥ తచ్ఛబ్దస్య బహుత్వం స్యాల్లవర్ణాత్స విశేషణమ్. లోకోక్త్యా వంశకథనే భవేదస్యత్ర తచ్ఛ్రుతిః.

11. లింగభృంగాదులకు సంబోధనమున ముపర్ణకలోపము. లింగా! భృంగా! కా॥ లింగభృంగాదిశబ్దేభ్యోమ్వాదిరామంత్రణేతువా.

12. ఈవర్ణకము పరమగునపుడు నాగాగమాభావము. రాముఈఁ. విధాతృఈఁ-కా॥ సర్వేషా మేవచోదంతశబ్దానాం వాపరే భవేత్ నఃప్రాయస్స్వాద్యద్యకారాచ్చ సర్వపండిత సమ్మతః.

13. క్త్వార్థపదముతోడి ద్వంద్వము కొందఱకిష్టము. వచ్చిరాములు. ఇచ్చియీయములు. వచ్చిరాములు. కా॥ ద్వంద్వంకేషాంచి దిష్టంస్యాత్క్త్వార్థశబ్దేన కుత్రచిత్.

14. శ్లేషయందు పఖండనిర్బిందు పదములకు యోగము కొందఱికిష్టము. అనఘ శ్రీధరణీశుఁడొప్పె సగురూఢాపూర్వ సత్కీర్తితోఁ - కా॥ శ్లేషే పఖండ నిర్బిందు మేకనం కుత్రచిన్మతమ్.

15. మనుజ సంజ్ఞలయందు రాజాదులు పరమగునపుడు అత్యప్రభృతులాదేశములగు-రామరాజు-తిమ్మరాజు. రామారావు- తిమ్మానాయఁడు. రామిసెట్టి- తమ్మిశెట్టి- అయ్యపరాజు - మల్లపరాజు - కృష్ణమరాజు కోనమరాజు - కా॥ ద్వ్యక్షరాది చతుర్వర్ణపర్యంతం జననామసు-లోపస్స్వాద్ద్వ్యాది వర్ణానాం శబ్దేరాజాదికేపరే - క్వచిదత్త్వం క్వచిచ్చాత్త్వం, క్వచిదిత్త్వం క్వచిత్పునః క్వచిన్మత్వం యథాయోగమన్యచ్చవ్యవహారతః ఇత్యాద్యనులు పెక్కులుగలవు. గ్రంథవిస్తరభీతిచే విరమించినాఁడ.

ఈలక్షణములను బట్టిచూడగా నీకారికలు పండ్రెండవ శతాబ్దమునకుఁ బూర్వమునసుండు గ్రంథములలోని లక్ష్యములకేగాక పదునాఱవ శతాబ్దప్రాంతములయందలి గ్రంథములలోని లక్ష్యములకును లక్షణములైయున్నటులఁ గానంబడుటవలనఁ బదునేడవ శతాబ్దప్రాంతమున నథర్వణుఁడను పేరిటి వారెవ్వరో, రచియించియుండవలయు. ఒంటె, నాదిహరికారికలు నామావశిష్టము లగుటంజేసి పందొమ్మిదవ శతాబ్దమునఁ దన్నామమున శిష్టుకృష్ణమూర్తిగారు రచియించినట్లు, అథర్వణుఁడు రచియించిన త్రిలింగ శబ్దానుశాసనము దొరుకమింజేసియో! యత్యల్పమగుటంజేసియో! భారతమును రచియించిన నన్నయభట్టాంధ్ర శబ్దచింతామణినిగూడ రచియించియుండెననునట్లనే యహోబలపతియో! మఱియెవ్వరో! యీకారికల రచియించి గ్రంథప్రాశస్త్యమునకై యథర్వణుని పేరుపెట్టి ప్రకటించినట్లు కానంబడియెడు; గాని త్రిలింగశబ్దానుశాసనమును రచియించిన చతుష్షష్టి కళాధుర్యుఁడగు నథర్వణుఁడుగాని, పండ్రెండవ శతాబ్దప్రాంతమున నుండి భారతభాగమును రచియించెననెడి యథర్వణుఁడుగాని యీకారికల రచియించినట్లు గానంబడదు.

భారతమును లక్ష్యగ్రంథమును రచియించిన నన్నయభట్టీ యాంధ్రశబ్దచింతామణియను లక్షణగ్రంథమును రచియించెనని న్నాదరము గలిగినట్లే భారతభాగమును రచియించిన యథర్వణుఁడు గొప్పలక్షణ గ్రంథమగు కారికలను రచియించెననిన. ప్రమాణముగానుండునని సాధించుటకా! యీకారికలనెవ్వరో రచియించియుందురు. లేకున్న దత్తాక్షరలక్ష్య లక్షణముల ననుసరించి త్రిలింగశబ్దానుశాసనమును నొకచిన్నవ్యాకరణమును రచియించి యశంబుగాంచిన యథర్వణుఁడు భవిష్యత్ప్రయోగ జ్ఞానంబును గలిగి కారికలను నింతవిపులలక్షణములనేల రచియించును? ఇప్పటివలె నప్పుడు తరగతి చదువులు లేవుగదా? కారికలముందు త్రిలింగ శబ్దానుశాసనమును నొక వ్యాకరణమేనా! ఇది వేఱుగా నొకగ్రంథమని కారికల యట్టి గ్రంథమును రచియించిన యతఁడు చెప్పుకొన సాహసించునా?

అహోబలపతి తనవ్యాఖ్యానమున నథర్వణునికిద్వితీయాచార్యుండనియుఁ గారికలకు వికృతి వివేకంబనియు నీయునామముల వ్యవహరించె. ఈనామములు కారికలలోఁగాని, తదన్యగ్రంథములలోఁ గాని యెచ్చటను గానఁబడవు. అహోబలపతి యథర్వణుని భారతము నెఱిఁగియున్నట్లు కనఁబడదు. ఈద్వితీయాచార్య బిరుదమెందు గలదు. ఈబిరుదము భారతభాగము రచియించుటచే వచ్చెనదా? వ్యాకరణభాగము రచియించుటచే వచ్చెనదా, రెండు రచియించుటచే వచ్చెనదా? భారతము నెఱుఁగకపోయినను గారికలను రచియించుట బట్టియె యీవ్యాఖ్యాత యీపేరుపెట్టినట్లు కానంబడుచున్నది. ఇదియునుంగాక యీవ్యాఖ్యాత తనవ్యాఖ్యానము నాదిని "ప్రసిద్ధుఁడగు సారంగధరునిచేవ్రాయఁబడిన యాంధ్రశబ్దచింతామణి టీకను ప్రచురము సేయుటకై నన్నయభట్టు వాయువంశమున నహోబలపతియనుపేర జన్మించె. శ్లో॥ ప్రసిద్ధసారంగధరేణ టీకామపి స్ఫుటీకర్తుమతీవ హర్షాత్ - వామాలవంశేకవతతారభూయ శ్రీనన్నవిద్వానహ మేవసోస్మి" అని చెప్పుకొనుటంజేసి యాలోచించిచూడఁగా నహోబలపతియే ద్వితీయాచార్యుఁడయినట్లు తోచుచున్నయది.

కాబట్టి త్రిలింగశబ్దానుశాసనమను చిన్నవ్యాకరణమును రచియించిన యథర్వణుఁడను వ్యాకర్తవేరనియుఁ గారికలనబరగు వికృతివివేకమని యెడపెద్దవ్యాకరణమును రచియించిన వ్యాకర్తవేఱనియుఁ బదునేడవ శతాబ్దప్రాంతమున నహోబలపతియో? మఱియెవరో కారికలరచియించి గ్రంథప్రాశస్త్యమునకై పూర్వముననున్న యథర్వణుని పేరుపెట్టిరనియు నూహింపవలసియున్నది.

విమర్శకులు, సూక్ష్మబుద్ధులు నగు పండితులిందలి పరమార్థమును గ్రహింతురుగాక. యథార్థమెన్నటికైన బయల్పడుగాక.

మనశ్శక్తి.

మ.రా.శ్రీ, ముక్తినూతులపాటి - గోపాలకృష్ణయ్యగారిచే వ్రాయఁబడినది.

శ్లో॥ మన ఏవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః ।
బంధాయ విషయాసక్తం ముక్త్యైనిర్విషయం స్మృతమ్॥
"భగవద్గీత" ఉపనిషత్.

ప్రపంచమునందలి మానవకోటియంతయు, దుఃఖము నపేక్షింపక, సుఖంబునే కోరుచున్నటుల యెల్లఱకుం దెల్లంబయిన విషయంబె. అట్టి సుఖము మనస్స్వాధీనమైనదనియు, బాహ్యవిషయ సంసర్గవలనఁ గలుగు సుఖము దుఃఖజనకమయినదనియు, ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు కన్గొనియున్నవారు. నిరుపేదయైననుఁ దనకుఁ గలిగినదానితోడనె సంతృప్తినొంది, సుఖమునుఁ బడయుటయు, మహదైశ్వర్య వంతుడయినను విషయ సుఖంబులవలనఁ దృప్తిఁజెందక దుఃఖముల ననుభవించుటయు లోకానుభవమై యున్నది. అరయుగ, సుఖంబునకు మూలకారణము, సంతోషముకాని, ధనముకానట్లు తెలియుచున్నది. సంతోషామృతరస తృప్తులగువారిని, విషయసుఖ జనిత తృష్ణ బాధింపఁజాలదు. రక్త, పీత, శ్వేత; నీలి మొదలి వర్ణములుఁగల కంటియద్దములను వేసికొని, లోకమందలి వస్తువులనుఁ జూచువారికి, నాయా యద్దములకు నుచితముగురీతి, వస్తువులు కనుపించునటుల, మానవుల మనంబె వ్విధంబుగ నుండునో, లోకంబు నవ్విధంబుగనే యుండును. సంతుష్టాత్ములకు, సంతోషానంద భరితముగను, దుఃఖితాంతఃకరణులకు, నెచటఁజూచినఁ దృప్తిలేక, వ్యసనాంధకార బంధురితముగను, కామాత్ములకు, ప్రణయమయంబుగను, ధనసంపాదనా పరాయణులకు, ద్రవ్యమయంబుగను, బ్రహ్మానుభవ తత్పరులకు, బ్రహ్మమయంబుగను, లోకము కన్పట్టుచున్నది. లోకమందలి వస్తువులేకాకారముగనుండినను, వారి, వారి చిత్తమునకుఁ దగినటుల, వస్తువు లాయావిధంబుగఁ దోచు చున్నందున, మనస్సు ననుసరించి లోకము విస్తరింపఁబడుచున్నది గాని లోకము ననుసరించి చిత్తముండుటలేదు. సుషుప్తికాలమందు, మనసులీనమై యుండుటవలన, లోకము లున్నను మనోగోచరములగుట కానము. దీనింజూడ, మనస్సులయించిన లోకంబు లడంగుననియు; మనసు వికాసమునొందిన లోకము లభివృద్ధియగుననియుఁ జూపట్టుచున్నది. చంద్రునియందు చంద్రికవలెనున్న పరమాత్ముని సంకల్పమే మనస్సనంబడు. మనస్సన వేఱొండులేదు, సంకల్ప సముదాయమై యున్నది. సంకల్ప సంచయమను నాహారము లేనిచో మనస్సునశించు.

2. మనస్సంకల్పములకు నొండొంటికి నెప్పుడు నేమిటను భేదముగలుగదు. ఇదియునుంగాక, అవిద్య, సంసృతి, చిత్తము, మనస్సు, బంధము, మలము, తమము, అనునవి సంకల్పము పేర్లయి యొప్పును. ఈసంకల్పములు, పూర్వజన్మ సమార్జిత వాసనానుగుణ్యముగఁ బొడముచు, కార్యరూపముగఁ బరిణమించును. నేలయందు విత్తిన విత్తనము, సూక్ష్మముగనుండి, కాలానుప్రాప్తముగ, నంకురించి, పల్లవించి, కుసుమించి; ఫలించు తెఱంగున, ప్రాక్తనజన్మసంచిత వాసనాపుంజము, బీజరూపముగ, దేహమను క్షేత్రమందుఁ బ్రవేశించి, విషయేంద్రియ సంయోగంబునఁ గ్రమంబుగ, నంకురిత, పల్లవిత, కుసుమిత, ఫలితావస్థలనుఁ జెందును. దుర్వాసనలవలన దుష్టసంకల్పములును, సద్వాసనలవలన సత్సంకల్పములునుఁ గలుగుచుండు. దుష్టసంకల్పము లంకురించినపుడు, వివేకలవిత్రముచే నిర్మూలముఁ గావింపఁవలయు. మనమొక పదార్థము ననుభవించినను, భావించిన, నయ్యది సంస్కారరూపముగ వాసనాస్థితినిఁ జెందును. భావనయే వాసనయనంబడు. వాసన యన సూక్ష్మావస్థాపద వ్యవహార్యమై, యంకురించని సంస్కారవిశేషము. భావనారూపమగు వాసన, విభావానుభావ సాత్త్విక వ్యభిచారిభావసామగ్రిసంపత్తిచే, నంకురిత, పల్లవిత, కుసుమిత, ఫలితావస్థలనొందుట, దృశ్యప్రబంధములయం దెల్లఱకు ననుభవసిద్ధమైన విషయంబె. నాటక ప్రయోగముందు శకుం

తలా దుష్యంతుల యనురాగంబును; సీతా రాముల వియోగంబును, పాండవ వనవాసంబును, ద్రౌపదీ వస్త్రాపహరణంబునుఁ గాంచు సామాజికుల హృదయముల యందలి వాసనలు, ఆయాయవస్థలను భావించుటచే నంకురితాద్యవస్థలనుఁ జెందినటుల, తత్సూచకములగు, రోమాంచము, అశ్రుపతనము, హాతద్దైవధిక్కారము; శోకము; శరీరకంపము లోనగు భావములు (అవస్థలు) కలుగుటచే, శృంగార, కరుణావీర రసార్ణవమునందు, సామాజికుల హృదయంబులు మునింగినవని తెలియఁబడుచున్నదికదా ? కావున, వాసనలు ఆయా యవస్థలను భావించుటచే నానావిధంబులగు, స్థాయీభావరూప ఫలితావస్థలనుఁ జెందుచున్నవని విదితమగుచున్నది. ఇట్టి భావనలు, చక్షుఃప్రీత్యాద్యవస్థలచేతను, ఫలితావస్థనుఁ జెందుచున్నవి. అనేక జన్మసమార్జిత వాసనామయ మనస్సు, లత్తుకను, మైనమునుఁ బోలియున్నది. అగ్న్యుష్ణాది తాపములచే, లత్తుకను, మైనమును, కఱగించి, అందెవ్విధములగు నణువులనుంచినను లోనికిఁజేర్చికొని బిగిసికొనిపోవు చందంబున వాసనారూపమగు మనసును, రాగద్వేషాదులచే కఱగి, ఆకాలమునందు భావించు (కన్పట్టు) విషయంబులను లోనికిఁ జేర్చుకొనును. శ్రేయస్కాములు, దుష్టవాసనలను నశింపఁజేసి, సద్వాసనలనుఁ జేర్చికొనుటకై, సత్సాంగత్యము, సద్గ్రంథపఠనావలోకాదులఁ గావింపవలయు. శ్రావ్యగాన రసముతోఁ జేర్చి హరికథా కాలక్షేపముఁ గావించిన శ్రోతలమనస్సు శ్రావ్యమగు గానముచే నాకర్షింపఁబడి, వృత్త్యంతరములు లేక యానందకందళితమై కఱగుచుండిన కాలమందు, భగవద్భక్తి, తత్త్వజ్ఞానాశక్తి బోధకవిషయములంజొనిపిన చక్కఁగ నాటుకొనును. ఇవియే సద్వాసనారూపముగనుండి, మలినవాసనలఁ జేరనీయక పెంపొందుచుండును. కాఁబట్టి భగవత్కథలు, గానరస యుక్తములుగనుండిన, నాబాలగోపాలమునకు మానసికానందము నొందించునని ప్రాచీనాద్యులు తలంచియున్నారు.

3. మనము పాటఁబాడినపుడును, మాటలాడినపుడును; శబ్దాకర్షనయంత్రమందుఁ బెట్టు ఫలకము లీశబ్దముల నాకర్షించి, సూక్ష్మరూపముగఁ జేర్చికొని, యంత్రమందుంచఁబడినపుడు, పాటఁబాడి మాటలాడు చందంబున, దృఢముగ భావించినను, మనఃపూర్వకంబుగ కార్యము లొనరించినను; ఇవియన్నియు, (వాసనలు) బృహన్మస్తిష్కమందలి మేదస్సునందు, పరమాణురూపములుగఁజేరి, విషయేంద్రియ సంయోగంబున, సమయముగలిగినపుడు కార్యరూపములుగ పరిణమించును.

మస్తిష్కమునందు, సహస్రార చక్రమను నామాంతరముగల, సహస్రదళములుగల పద్మముకలదని, యోగశాస్త్రజ్ఞులు వచియించు విషయమును యోచించగ, వేనవేలు సంఖ్యలుగల పరమసూక్ష్మ రంధ్రములందు గలవనియు; వానియందే, సంకల్పములు చాళ్లు, చాళ్లుగా ప్రతిఫలించి, రక్తప్రసారము గలిగినపుడు, వృత్తిరూపములుగాఁ బరిణమించునని, పాశ్చాత్య మానసిక శాస్త్రజ్ఞుల మతమైయున్నది. మానసిక సంకల్పముల కన్నింటికి, మేదస్సు, ఉత్పత్తిస్థానమనియు; దానిని పదిలముగ రక్షించుకొనవలయుననియు శారీర శాస్త్రజ్ఞులు నుడువుచున్నారు. సంకల్పమున కుత్పత్తిస్థానము హృదయమా ? మేదస్సా ? యని మానసిక శాస్త్రజ్ఞులు పలు తెఱంగుల యూహించుచున్నారు. కాని సిద్ధాంతీకరింపఁబడియుండలేదు. ఆధ్యాత్మిక శాస్త్రమందు, పాశ్చాత్యుల మతము నకంటె, ప్రాచ్యులమతము సమాదరణీయము.

4. మహాపట్టణమునం దనేకచోట్ల నుంచఁబడిన వార్తాహరణ తంత్రుల కన్నిఁటికి నొకచోట, కూటస్థానమేర్పఱచఁబడి తత్స్థానాధిపతి సహాయంబున కార్యంబులు నిర్వర్తింపఁబడు చందంబున నీ నవద్వార పురమందుఁడు జ్ఞానేంద్రియ నాడీసముదాయమున కంతటికి మేదస్సుకూటస్థానమైయుండి తత్స్థానమందుండు, మనస్సుచే నఖిలేంద్రియ వ్యాపారంబులు జరుపఁబడుచున్నయవి. ఆయాయంత్రస్థానముల యందుండువారు, ఒండొరులతో సంభాషింపఁ దలచుకొనినను కూటస్థానాధిపతికి ముందు తెలిపి, వానిచే తంత్రీసంధానమును బడయక, సంభాషించుకొనలేని చందంబున; ఇంద్రియములును; తమ సంకల్పంబుల, కూటస్థానాధిపతియగు మనస్సునకుం దెలుపక

కీర్తి శేషులైన బచ్చు రామేశంగారు.

శ్రీ శేషులైన రాజా రామకృష్ణయ్యగారు.

శ్రీ శేషులైన తెలగపూడి సుందరరామయ్యగారు ఎం. ఎ.

కూనర్ ధనలక్ష్మిశ్రేష్ఠిగారు.

కీర్తిశేషులైన బసవరాజు గవర్రాజుగారు.

కీర్తిశేషులైన కోపల్లి వెంకటరమణరావుగారు బి. ఏ.



కీర్తిశేషులైన దాసు శ్రీరాములుపంతులుగారు.

కీర్తిశేషులైన వావిళ్ళ రామస్వామిశాస్త్రీగారు.

౧. అర్. కృష్ణశాస్త్రిగారు. ౨. ౨. రామశాస్త్రిగారు.



కొప్పరపు వెంకట సుబ్బరాయకవిగారు. కా॥ వెంకట రమణకవిగారు.



బాలాంత్రపు వేంకటరావుగారు. ఓలేటి పార్వతీశముగారు.

కంతమనేని వెంకటరంగయ్యగారు. హనుమోర రామస్వామిగారు.



కొప్పూరు బసవిరెడ్డిగారు. ములుకుట్ల అచ్చుత రామయ్యగారు.

తమ వ్యాపారంబులందుఁ బ్రవర్తింపఁజాలవు. మనస్సంయోగములేక యేదేనొక యింద్రియము స్వీయవ్యాపారము, స్వాభావికముగఁ జేసినను చేసినటుల భావింపఁబడదు. మనఃపూర్వకంబుగఁ జేసిన కార్యమునకే ప్రయోజనంబుకలదు. కూటస్థానమందా యధిపతి లేనపుడు సంభాషింపఁదలచినవారు సంభాషింపఁజాలక అతనికై వేచియుండి యాతనిచే తంత్రీసంధానముఁబడసిన పిమ్మట మాటలాడుకొను చందంబున మనస్సును, కార్యాంతరాసక్తమై యుండినతఱి ఇంద్రియములును వేచియుండి అవహితమయినపుడు తెలిపి స్వీయవ్యాపారంబులఁ జేయంగడంగును.

5. తప్తాయఃపిండము నెవ్విధముగ సాగఁగొట్టిన నవ్విధంబున, అగ్నికన్పడుచందంబున, మానసికాగ్నియు, శరీరమునసుసరించి ప్రవర్తించుచుండు. శరీరము, రోగపీడితమయినపుడు, మనస్సు, నిరుత్సాహమును, దుర్బలమునొందుటయు, దేహమారోగ్యముగనుండ ఉత్సాహమును వికాసమునుఁ జెందుయుంటయు నెల్లఱకుఁ దెలియుచున్నది. మనోబల వికాసముల నపేక్షించువారు, శారీరకారోగ్యబలముల నభివృద్ధిఁ జేసికొనవలయుననెడి పద్ధతి నవలంబించియే, పాశ్చాత్యులు, దేహబలారోగ్యముల విషయమును ముఖ్యముగఁ జూచుకొందురు. మన ప్రాచీనార్యులు, దేహబలారోగ్యములనుఁ జూచుకొనుటయేగాక, మనోబల విషయమునుఁగూర్చి మిగుల పాటుఁబడి, అనన్యసాధ్యమగు తపశ్శక్తిబలంబుచే నాశ్చర్యకర కార్యముల ననేకముల నొనరించినవారు. దేహబలంబునకంటె ననేకమడుంగులు మనోబలము మిన్నయగుచున్నది. తారకానికర మధ్యంబున వెలుగొందు సుధాకరుని చందంబున, దేహబలముగల మానవులనేకుల మధ్యంబున, మనోబలముగల మహనీయుఁడు, మాననీయుఁడై విరాజిల్లుచుండు.

మనస్సంతోషంబున, శరీరమునకుఁ బుష్టియు, తేజస్సునుగల్గు. మనోవ్యథకలవారు, పుష్టిదాయకములగు పదార్థముల నమితముగ భుజించినను, దుర్బలు లగుచుండుట యందఱకుఁ దెలిసిన విషయంబే. శారీరక వ్యాధికంటె, మానసికవ్యథ, మానవుల పలువిధంబులగు నష్టములకు లోఁబఱచి, పీడించుచున్నది. శారీరక ధర్మమునకంటె, మానసికధర్మమే కడుముఖ్యమని మహాభారత శాంతిపర్వమునందు శాసింపఁబడియున్నది. తరుణీమణినొకర్తునుఁ గాంచిన శిశువు, స్తన్యపానము నొసంగుటం బట్టి యాహార పదార్థంబనియు; బాలకుఁడు, మాతృవలెఁ బ్రోచుటంచేసి వాత్సల్యపదార్థంబనియు; తరుణుఁడు స్వర్లోకసౌఖ్యంబులనిచ్చు భోగపదార్థంబనియు; విరాగి మేదోమజ్జాస్థి రక్తామిషపూరితంబగు, శవాకారంబనియుఁ దలఁచును. శరీరమొకటియైనను, భావభేదంబులచే వేఱుగఁ దలపఁబడుచున్నది. పురుషుఁడొకరుఁడు; తన శరీరముచే ముద్దులమూటఁగట్టు తనపట్టిని యాలింగనముఁ జేసికొనును. ఆశరీరముచే తన, మందస్మితోదంచిత వదనారవిందయగు, తనకాంత నాలింగనము గావించుకొనును. ఇచట నొకశరీరముచేతనె రెండుకార్యములు గావించినను మనోభావభేదముచే మొదటిది వాత్సల్యదాయక పదార్థమనియు; రెండవది యనురాగదాయక పదార్థమనియు తెలియఁబడుచున్నది. కావున శరీరముచేతఁజేసిన దానికంటె మనస్సుచే నొనరించినదానికే, ప్రాధాన్యత కలుగుచున్నయది.

6. ఐహిక విషయ సుఖముల ననుభవించుటవలన, దుఃఖము లొదవునని, తలంచియే, మన ప్రాచీనార్యులు ఆధ్యాత్మిక జ్ఞానము నభివృద్ధిఁజేసికొని, యాత్మానందకందళిత హృదయారవిందులై శాశ్వత సౌఖ్యముల నందుచున్నారు. ఇహలోక భోగపరాయణులగు, వారగాథ దుఃఖసాగరమందు, మునుంగుచున్నారు. పాశ్చాత్యులైహికసుఖ సంపాదనాపరాయణులైయుండ, భారతీయులాత్మీయ సుఖానంద తత్పరులై; ఖండాంతర, ద్వీపాంతరవాసులకు జ్ఞానవిషయంబున నుపదేష్టలును; నిదర్శనభూతులునైయుండిరని, యాధునిక తత్త్వశాస్త్రజ్ఞులు నొక్కివక్కాణించుట యెంతయు యథార్థంబని తలంచిన వారందఱు, ఆత్మీయశక్తినే యభివృద్ధిఁ జేసికొనుచున్నారు.

7. ఐహిక విషయ సుఖంబులు, జలబుద్బుద ప్రాయంబులు. ఆముష్మిక సుఖంబులు శాశ్వతానందసంజనకంబులు. దీపాగ్నినిఁజూచి యాహారమని భ్రమఁజెంది శల

భంబులుదానం బ్రవేశించు చందంబున కామినీ జనహావ భావాది శృంగార వికారములకులోనై మానవుల మనమ్ములు కామాగ్నియందు దహింపఁబడుచున్నవి. పైని కుండు జలంబులనుండు మీనంబులఁ బట్టుటకై బడిశాగ్రమునం దామిషమునుంజూపి గ్రహించులాగున, మన్మధ ధీవరుండు కామినీజన నవతారుణ్య లావణ్య సంజనిత వివిధశృంగార చేష్టాసంపత్తినింజూపి మానవుల మనోమీనంబుల హరించుచున్నవాఁడు. కావున ధీరులగు పురుషవరేణ్యులు విషయారణ్యంబులందు నిరంకుశముగ సంచరించు చిత్తమత్తేభంబుల జ్ఞానాంకుశముచే స్వాధీనపఱచు కొనవలయును.

మనోమర్కటము సంసార మహీరుహ విషయాశాఖాతతియం దనవరతము సంచరించుచుండు. విద్యావినయ సౌజన్య సౌశీల్యౌదార్యాది సుగుణగణ నికేతనులగు మతిమంతు లనేకుల సత్సహవాసంబున కామినీమణుల భ్రూచాపవినిర్ముక్తమార క్రూర నారాచంబు లనంబరగు కటాక్ష వీక్షణములచే విద్ధచేతస్కులై మోహజాలములలోఁ జిక్కి, సుగుణ సంపత్తినిఁ గోల్పోయి తుదకు బేలలగుచున్నారు. దీనికంతటికిఁ గారణము మనస్సును స్వాధీనమందుంచుకొనకుండుటయేకదా? మృగతృష్ణికా జలప్రవాహంబులంగాంచి మృగంబులు ప్రధావించుచందంబున మనఃకురంగంబులు విషయాశామరుభూములందుఁ బరుగిడుచుండును. ధీరవరేణ్యుఁ డెవ్విధంబేని కష్టములకైన నోర్చి మనస్సును స్వాధీనముఁ జేసికొనెనేని నిఖిలసుఖంబుల ననుభవించును. పోయినత్రోవనే మనస్సునుఁ బోనిచ్చిన మహాదుఃఖ గర్తములందుఁ బడవైచును.

8. దుష్టాశ్వంబులం బూన్చిన రథంబునెక్కి ప్రభువాకఁడు సుందరోద్యాన మందిరమునకుఁబోవునెడ క్షుణ్ణమగు మార్గముయొక్క యిరుప్రక్కల నగాధములగు గర్తములుండెను. అత్తఱి సారధి నేర్పరియై పరాకులేక పగ్గములు చేఁబూనిన నాహయంబు లభిమత ప్రదేశమునకుంగొనిపోయి చేర్చును. అట్లుగాక సారధి మద్యపానపరాయత్త చిత్తుండయిన నీదుష్టతురంగంబులు పెడత్రోవకునీడ్చి గర్తంబులోఁబడవైవ రథము తుత్తునియలగుటయేగాక రథికాశ్వసారధుల శరీరంబులు గాయములతో నిండి తుదకు ప్రాణహానియు సంభవించు. అప్పగిది ఇంద్రియ హయంబులచే నమర్పఁబడిన శరీర రథంబు నారోహణముఁ గావించినవాఁడు జీవుడను ప్రభువు. బుద్ధియను సారధి మనఃప్రగ్రహములనుఁజేపట్టి జాగరూకతఁ గలిగి హయంబుల చోదనముగావించిననీతి న్యాయక్షుణ్ణమార్గంబునఁ జక్కఁగఁబోయి శాశ్వతానంద భాసురంబగు పరబ్రహ్మానంద మందిరమునకుంజేర్చును. అటులేక బుద్ధిప్రమాదావస్థనుఁజెందిన నీ యింద్రియాశ్వంబులు విషయాశా మహాగర్తంబులోనికిం బడఁద్రోయునెడ బుద్ధీంద్రియ జీవులకు మహాదుఃఖంబులు సంప్రాప్తమవును. కాఁబట్టి కుశాగ్రబుద్ధిచే నేమఱక ఇంద్రియములను దానికి నాధారంబగు మనస్సును స్వాధీనమందుంచుకొనవలయును. ఓడను నడపు సరంగు ఆయోడచాపలును త్రాళ్లును తన స్వాధీనమందుంచుకొనిన నిష్టమున్నచోటికి నడపును. ఆ త్రాళ్లును చాపలును గాలికి త్రెగిన ఓడ సరంగు స్వాధీనములోనుండక యేప్రక్కగాలికొట్టిన నావలనికి లాగికొనిపోవునుగాని సరంగు కిష్టమున్నచోటికి పోఁజాలదు. ఈ మాడ్కి మనస్సును, ఇంద్రియవర్గంబును స్వాధీనంబున నుండిన సకల పురుషార్థములు మనోరథములు బడయనగునుగాని, అయ్యవి వశవర్తులు కానిచో నవిజూపు విషయగహనములలోఁ బ్రవేశింపవలయు. కాన, మనస్సును స్వాధీనమందుంచుకొనిన ననేకలాభములుఁ బడయనగును. అతి చంచలమగు పారదముయొక్క చాపల్యమునుఁ బోఁగొట్టి ఘుటికాభస్మాదులు గావించిన రససిద్ధులు కలిగినటుల మన శ్చాంచల్యమునుఁ బోగొట్టి వశవర్తి జేసికొనిన ననేక యోగసిద్ధులనుఁ బొందవచ్చును.

9. మనస్సంకల్పములకుఁ జెప్పనలవికాని, శక్తులు కలిగియున్నట్టు కనుఁగొనిన పాశ్చాత్యశాస్త్రజ్ఞు లద్భుతావహములగు, కార్యములొనరించుచుండ, భారతీయులు, తమశాస్త్రంబులలోని, పరమరహస్యంబుల నింకనుఁ బరిశీలింపకుండుట కడుశోచనీయము. పతంజలి యోగశాస్త్రమందును, యోగవాసిష్ఠమందును, మనశ్శక్తిప్రభావమునుఁగూర్చి పలువిధములఁ జెప్పఁబడినది. ప్రభాకరాత్తి

మువలన రేడియమ్మను తేజఃపుంజపదార్థమును, జలప్రవాహపతనమం దనిర్వచనీయమహిమఁగల విద్యుచ్ఛక్తిని గనిపెట్టి. వానిచే నాశ్చర్యకరకార్యము లొనరించుచుండ పరమాత్మతేజః ప్రతిబింబితమగు మనశ్శక్తినిఁ వశవర్తి జేసికొని, దానిచే నేమేమి యద్భుతావహకార్యము లొనరింపఁగూడదు? వేయేల సృష్ట్యాదులొనరింపనగును. శాత్రవారణ్య వీతిహోత్రుండగు విశ్వామిత్రుండు, బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టిసేయుటయు, నిఖిలలోక ప్రకాశితకీర్తిచంద్రుండగు నగస్త్యమహామునీంద్రుండు వింధ్యమహీధరమునడఁగునట్లు శాసించుటయు, సముద్రోదకముల నఱచేతిలో నుంచికొని పానముగావించుటయు చ్యవనసంయమివరేణ్యుండు వజ్రపాణియగు పాకశాసను హస్తంబు స్తంభింపఁజేయుటయు మహర్షులనేకులు నిగ్రహానుగ్రహవంతులయి మహాకార్యము లొనరించుటయు, నివియన్నియు తపఃప్రభావంబువలన గాదె? తపఃప్రభావంబన వశీకృతమానసికేచ్ఛాశక్తియనంబడు. ఇచ్ఛాశక్తి కిట్టి మహామహిమకలిగి యున్నదని తెలిసికొనియే ప్రాచీనార్యులు నశ్వరములగు నైహికసుఖంబులను విడనాడి కాయక్లేశాదులకునోర్చి తపశ్శక్తినిఁబడసి లోకానుగ్రహతత్పరులై సద్గ్రంథములను రచియించి తన్మహిమను వెల్లడించినారు.

10. సంపూర్ణముగా నిండిన తటాకమందలి యుదకము పల్లపుభూముల కప్రయత్నముగ పాఱుచు, మెఱకభూములకు పాఱక, యంత్రాదిసాధనములచే నీరెక్కినట్లు మన స్తటాకమందలి తేజోమయరసంబును కామక్రోధాద్యైహికవిషయసుఖంబుల మీఁది కప్రయత్నంబుగ ప్రసరించుచు శమ దమ తితిక్షా భక్తిజ్ఞానవైరాగ్యంబులనెడు నూర్ధ్వభూములపైకిఁ బ్రసరింపనపుడు యోగాదియంత్రసాధనముల నుపయోగించి ఫలవంతములుగ వింపవలయు. ప్రతినిమేషమందును మానసిక తేజోద్రవ్యము దుర్వినియోగమగుచుంట కనిపెట్టిన తత్త్వశాస్త్రజ్ఞులు మనోనిగ్రహమువలన ననేకలాభములున్నవని దెలిసి, దానినభివృద్ధిఁజేసికొనుచున్నారు. మనోనిగ్రహమువలన నిచ్ఛాశక్తియు సంకల్పసిద్ధియుఁ గలుగును. సచివులును జ్ఞానులును ఉపన్యాసకులును ఉపదేశికులు పత్త్రికాధిపతులును మనోబలంబుచేఁగదా లోకమును రంజిల్లఁజేయుచుండినది. అట్టిమనోబలంబునలవఱచుకొనుటకై శ్రేయస్కాముడగు ప్రతిమానవుఁడును ప్రయత్నింపవలయు. దయామయుండగు పరమేశ్వరుండు మనలనుద్ధరించుటకై మనస్సును ఇంద్రియవర్గంబునొసంగియుండ వాని శక్త్యుపయోగములఁ గన్గొనక దుర్వినియోగమం దుపయోగపఱచి నిరయగర్తమందుపడు మూఢునికంటె నాత్మద్రోహి మఱియొకఁడుకలఁడే? కావున మహావిభూతినొసంగిన పరమేశ్వరునియెడఁ గృతజ్ఞులమై సత్పథమందుఁ బ్రవర్తించి మనశ్శక్తిని స్వాధీనముఁజేసికొని అట్టిశక్తిని మాతృదేశంబునకును సోదరులకును వినియోగించు నుద్దేశముగల మనలను దీనజనావన తత్పరుండగు పరమేశ్వరుఁడుఁబ్రోచుగాత.

దంత చూర్ణము.

ప్రతివారముఁ వేలకువేలు డబ్బాలు విక్రయము. దంతచూర్ణమువలన చిగుళ్లు గట్టిపడును. రక్తము స్రవించదు. దంతశూల నశించును. నోటిదుర్గంధములు పోవును.

ప్రతివారునుకొనవచ్చును. దీనివెల డబ్బా 1-కి 0-2-0 మాత్రమే?

చిరునామా:— అమృతాంజనం డిపో, 109 ఫేర్‌రోడ్డు, బొంబాయి.

ఆత్మనిరూపణము.

మ.రా.శ్రీ, దొడ్డేపల్లి - వెంకటరమణాచార్యులగారిచే వ్రాయఁబడినది.

"ఆత్మలాభాత్పరోలాభో నాస్తి దేహభృతామిహ"

ఈజగత్తులోనుండు మనుజులకాత్మను దెలిసికొనుటకంటె నెక్కువ లాభములేదు.

సర్వజ్ఞుడు సర్వశక్తియగు నీశ్వరునిచే సృష్టమయి చేతనాచేతనాత్మకమయిన యీజగమునందుండు స్వేతర సకలప్రాణి సంఘాతముకంటె మనుష్యుడు జ్ఞానాధిక్యముచే నధికుడై యున్నాడు. ఈజ్ఞానమఖిల పురుషార్థ సంపాదన సాధనము. తనస్వరూపము ననగా నాత్మస్వరూపము నీశ్వర స్వరూపమును యథావస్థితముగా దెలిసికొనుటయె యీజ్ఞానమునకు ముఖ్యప్రయోజనము. అది లేనిచో నరుడాహారనిద్రా భయాది స్వప్రవృత్తి మాత్రోప యుక్తజ్ఞానముంబట్టి యితర జంతువులతో సమానముగా బరిగణింపబడును. కావున ప్రతిమానవుండును తన్నుదా నెరుంగవలయును. తనునుదా నెఱుంగనిచో నితరపదార్థముల నెట్లు దెలిసికొనం జాలును? నేను నేనని, అహంశబ్ద వ్యవహార గోచరమయి యెల్లరకు ననుభూయమాన మగుచున్నదియైనను ఆత్మ స్వరూపము శాస్త్రజ్ఞాన సహకృతమైన విమర్శచేగాని తెలియబడదు, శరీరమేతానని పామరులు భ్రమజెందుచున్నారు.

కావుననేతనశరీరముపై నితరుడు గొట్టినచోఁ దానువానిచేతం గొట్టఁబడె ననుకొనుచున్నాడు. ఈభ్రాంతి ఆత్మానాత్మ వివేకముగల విద్వాంసులకు గూడ బాధితానువృత్తముగా నుదయించుచున్నది గాని వారలకు పునర్విమర్శముననది పరిహృతంబైనను పూర్వవాసనా వశంబున నాపాతప్రాప్తంబై వెండియు విమర్శ బలంబున నివృత్తమగుచుండును. పామరులకట్టి స్వాత్మవిమర్శ లేదుగావున నది దృఢంబైయుండును. కొందరు విమర్శించియు జన్మాంతర పాపవశంబున విపరీతజ్ఞానబలాత్కారవశంవదులగుదురు. వారు నాస్తికులలో నగ్రగణ్యులు. వారె చార్వాకులనియు లోకాయతికులనియుం జెప్పబడుచున్నారు. వారిమతములో దేహమె యాత్మయని సిద్ధాంతము. వేద ప్రామాణ్యము నంగీకరించరు. ప్రత్యక్ష ప్రమాణముతప్ప ప్రమాణాంతరముల నొప్పరు. పృథివ్యప్తేజో వాయువులను నాలుగు భూతములు మాత్రమే కలవందురు. ఆకాశమను భూతము లేదందురు. మాదక ద్రవ్యములగు కిణ్వాదులనుండి మదశక్తివలె పూర్వోత్తర భూతచతుష్టయ సమ్మేళనమువలన చైతన్యము జనించుచున్నదనియు నాభూతములు నశించిన వెంటనె చైతన్యము గూడ నశించుననియు నిట్లగుట స్వభావ సిద్ధమనియు జెప్పుదురు. దేహాతిరిక్తాత్మ సద్భావమందు ప్రమాణాభావమువలన చైతన్య విశిష్టదేహమే యాత్మయని వీరి యభినివేశము. అర్థకామములే వీరికి పురుషార్థములు. కంటకశస్త్రపాతాది జన్యమయిన దుఃఖమే నరకము. లోకమందు ప్రథితయశుడైన భూపాలుడె భగవంతుడనియు దేహనాశమే మోక్షమనియుం జెప్పుదురు.

కావున వీరివలె ప్రత్యక్షదృష్టమైన స్థూలదేహమే యాత్మయని గాని యికముందు ప్రతిపాదించబడు బౌద్ధులవలె యాత్మక్షణికమని గాని తలంచక అతీంద్రియార్థ బోధకమగు వేదశాస్త్ర ప్రామాణ్యమువలనను వైదిక శాస్త్ర ప్రతిపాదిత యుక్తిబలమునను స్వానుభవము వలనను శిరఃపాణ్యాద్యవయవ విలక్షణమైజ్ఞానానంద మయమయి వెలుంగుచున్న యాత్మ స్వరూపమును విమర్శించి దెలిసికొనుట శ్రేయస్సు గోరువారి కందరికి యావశ్యకము. కావున ప్రకృతోద్యమము ననుసరింతము.

తానన్నవాడే నేనన్నవాడు. వాడేయాత్మ. వానికే పురుషుడనియు చేతనుడనియు జీవుడనియుబేర్లు.

శరీరమే యాత్మయనుట మిక్కిలి యనుచితము. శరీరమనే కావయవసంఘాతమని పండితపామర సామాన్యముగా నందరు నెఱింగినదియె. ఇన్ని యవయవంబులును ప్రత్యేకముగా నాత్మలగుచో నొక్కొక్క శరీ

రమం దనేకాత్మలుండవలసివచ్చును. బహురాజకమయిన రాజ్యమునవలె నీయవయవ సమూహమందు బరస్పర వివాదములు ప్రసక్తములగును. ఇందులో నొక్కయవయవమే యాత్మయగుచో నట్టియవయవంబున కుపఘాతము సంభవించిన యెడల జైతన్యము నశింపవలసివచ్చును. అట్లుగాక లోకములో పాణిపాదనేత్రాదులందు వైకల్యము నొందిన వారలును చిరకాలము సజీవులై యుండుట గనుచున్నాము. ఇంతియగాక సర్వశరీరమును వ్యాపించు సుఖదుఃఖానుభవంబులకనుపపత్తి గలుగును. అవయవములు దప్ప నాదియను నదియొక్కటి వేఱుగా గానరాదు. నాశరీరమని తనకును శరీరమునకును భేద వ్యవహారము స్వస్వామిభావ సంబంధమును సర్వానుభవసిద్ధములు. అట్లనె నాయాత్మయనియు వ్యవహారంబుగలదేయని శంకబొడమును. లెస్సగా విమర్శించినచో నాశంకకవ కాశములేదు, ఆత్మశబ్దము సంస్కృత భాషలో శరీరాన్తః కరణస్వరూపా ద్యనేకార్థములం జెప్పుచున్నది. గాన నాయాత్మయనుచో దనశరీరమని గాని తనయన్తఃకరణమనిగాని తన స్వరూపమనిగాని తలంచుటవలన గలిగిన వ్యవహారము. అంతియగాని తనకంటె దానువేరను తలంపునంగాదు. అట్లయినచో 'నానేనని' యాంధ్రభాషలోగూడ వ్యవహారము గలుగ వలసివచ్చును.

ఇంద్రియము లాత్మయంటిమేని శరీరాత్మ వాదమందువలె నొక్క శరీరమున ననేకాత్మలుండ వలసివచ్చును. మరియు నేనేను మునుపు దీనిని జూచితినో యిప్పుడా నేను దీనిని స్పృశించుచున్నానని జ్ఞానముకలుగుచున్నది. చూచుట చక్షురింద్రియముపని స్పృశించుట త్వగింద్రియముపని. ఈచక్షుస్త్వగింద్రియములు రెండును భిన్నభిన్నాత్మ లయినచో వేరయిన యిద్దరు పురుషులకువలె నొక యింద్రియమునకు గలిగిన విషయ ప్రతిసంధానము మరియొక యింద్రియమునకు సంభవించగూడదు. అట్లుగాక పైనుదాహరించిన వాక్యములో వీక్షణక్రియాకర్తస్పర్శన క్రియాకర్త ఒక్కడేయని కర్త్రైక్యమే ప్రతీతివిషయ మగుచున్నది. ఇంతియగాక మున్నుకన్నుగల వానికి దురదృష్ట వశముచే నదిచెడును. అట్టివాడు పూర్వము దా జూచిన వస్తువులను స్మరించుటయుంగలదు. ఇంద్రియములె యాత్మలయినచో జూచిన యాత్మనశించెంగదా ఆవస్తువులను స్మరించు వాడెవడు.

ఐననంతః కరణంబొకటి గలదు. అది యన్నిపనులకుం బొదువుగాన నదియాత్మ యనవచ్చునను శంకతోచును.

ఒక్కపనికి లోకములో గర్తయు గరణంబు వేఱుగానుండుట జూచుచున్నారము గాని కర్తయు కరణము నొక్కటి గానేరవు. స్మరణాది కార్యములకు నంతః కరణమే కర్తయయినచో నింక గరణంబెయ్యది.

ప్రాణ మాత్మ యనరాదు. అదియొక వాయువు. అదియుచ్ఛ్వాస నిశ్వాసంబులచే లోనికి వెలికి నడచుచున్నది. అట్లునడచు నూర్పును దనచేతిమీదికి నడపి స్పర్శబలంబున నిది నాప్రాణమని మనుష్యుడు దెలిసి కొనుచున్నాడు. కావున నిట్టి ప్రాణవాయువు కాత్మత్వమెట్లు సిద్ధించు ?

కొందరు జ్ఞానమే యాత్మయని చెప్పుచున్నారు. కాని యీపక్షము శ్రుతిచేతను యుక్తిచేతను బాధితము 'ఎట్లన' ప్రభప్రభావద్ద్రవ్యమున కెట్లు గుణభూతమో మాధుర్యము, తెలుపు, నలుపు మొదలగు గుణములెట్లు మరియొక వస్తువు నాశ్రయించి దాని ధర్మములగుచున్నవో అట్లనే ప్రకాశరూపమయిన జ్ఞానమింకొక వస్తువు నాశ్రయించి దాని ధర్మమై యుండవలయును, ఇంతియగాక లోకములో సంవిత్తు, అనుభూతి, అవగతి, జ్ఞానము మొదలగు శబ్దములు సంబంధి శబ్దములని శబ్దార్థ వేత్తలు వాడుచున్నారు.

సంబంధి శబ్దమనగా నింకొకదానితో సంబంధించి సాకాంక్షమై యుండునది. ఎట్లన పుత్రుడనగా నెవరి పుత్రుడు. సోదరుడన నెవరి సోదరుడని వీరితో సంబంధించిన వారి విషయమయి ప్రశ్న పొడముసట్లు జ్ఞానమన నెవరి యొక్క జ్ఞానమని కర్తను దేని నెరింగిన జ్ఞానమని కర్మను ఆకాంక్షించుచున్నది. కావున జ్ఞానధాతువునకు లోకమందుగాని వేదమందుగాని అకర్మకముగాను అకర్తృకముగాను ప్రయోగమును కానము. జ్ఞానమున కుత్పత్తివినా

శములు ప్రత్యక్షముగా గానవచ్చుచున్నవి. ఇట్లు ప్రతిక్షణము పుట్టుచు నశించుచుండెడి జ్ఞానమునే యాత్మయని యంగీకరించిన యెడల వెనుకటి దినమున చూచిన దానిం గూర్చి దీనిని నేను నిన్నటి దినమున చూచితినని మఱునాడు కలిగెడి ప్రత్యభిజ్ఞయును (Recognition) కుదరదు. ఈపక్షమందు మరియొక్క ప్రతితీ బాధయు గలదు. ఎట్లనగా నాత్మజ్ఞానమున కాశ్రయమయినది గాక కేవలము జ్ఞానమైయుండు స్వభావమే కలదియగు నెడల (అహంజ్ఞానమే) నేనే జ్ఞానమునని తన్ను జ్ఞాన మాత్రముగ వ్యవహరించుట తప్ప (అహమిదంజానామి) నేను దీని నెఱుగుచున్నానని తన్ను జ్ఞానము గలవానిగ జెప్పగూడదు. ఈయర్థమును నేనెఱుగుచున్నాను అనుటచే విషయము నెఱింగెడి నొక జ్ఞానమునకు తానాశ్రయమను నంశము తోచుచున్నది. కావున నిట్లాత్మయొక్క జ్ఞానాశ్రయత్వ జ్ఞాతృత్వములు ప్రత్యక్ష సిద్ధములు. ఇందుకు మూలప్రమాణములగు శ్రుతులనుగూడ నుదాహరించుచున్నాము.

"అథయోవేదేదంజిఘ్రాణీతిసఆత్మా(ఇక నెవడు దీనిని వాసన జూచుచున్నానని ఎఱుగునో వాడు ఆత్మ) "నపశ్యోమృత్యుంపశ్యతి" (ఆత్మను జూచెడివాడు మృత్యువును జూడడు) "విజ్ఞాతారమరే కేన విజానియాత్. (ఓయీ! జ్ఞానస్వరూపమైన వాని నెట్లు దెలిసి కొనవలయును.)

కాబట్టి పూర్వోక్తయుక్తి కదంబము నంతయును సంకలితముజేసి చూడగా నాశరీరము నాకన్ను నామనస్సు నాయూర్పు నాజ్ఞానమునను చు వీటినన్నిటిని నావియని యభిమానించు నభిమంత యొకడుండబోలును.

ఇదిగాక సాంఖ్యులు గూడ "సంఘాతస్య పరార్థత్వాతే" అని అవయవ సంఘాతముతో గూడిన రథప్రాసాద యంత్రాదు లెప్పుడు తమకొరకు గాక పరుని ప్రయోజనము కొరకే వినియోగించ బడుచున్న వనియు నట్లనే అవయవ సమూహముతోగూడి యంత్రనిర్విశేషమయిన యీదేహమును చేతనుడైన మరియొకని భోగము కొరకే సృజించ బడినదనియు నుడివిరి. ఇట్టి భోగోపకరణమగు శరీరము నధిష్టించి దీనిభోగమును గొనువాడె యాత్మ. వాడీ శరీరావయవేంద్రి యాదులకంటె నత్యంత భిన్నుడు. ఈయర్థము నీదిగువ వ్రాయబడిన శ్రుతి స్మృతి పురాణ వాక్యములు బలపర్చుచున్నవి.

"పంచవింశోయంపురుషః—(ఈజీవుడిరువదియైదవవాడు) పంచవింశఆత్మాభవతి(ఆత్మఇరువదియైదవ వాడగుచున్నాడు) యఃపరఃపకృతేః ప్రోక్తఃపురుషః పంచవింశకః సఏవ సర్వభూతాత్మా నరఇత్యభిధీయతే। ఆత్మాశుద్ధోక్షర శ్శాంతోనిర్గుణఃపకృతేఃపరః। ప్రవృద్ధ్యపంచయోనాస్త ఏకస్యాఖిలజన్తుషు। పిండఃపృథగ్యతః పుంసశ్శిరః పాణ్యాదిలక్షణః। తతోహమితి కుత్రైతాంసం జ్ఞాంరాజనే కరోమ్యహామే। కింత్వమేతచ్ఛిరః కింనుశిరస్త వతథోదరమే। కిముపాదాది కంత్వంవైతవైతత్కింమహీపతే। సమస్తావయవేభ్య స్త్వంపృథగ్భూతవ్యవస్థితః। కోహమిత్యేవనిపుణో భూత్వాచిన్తయపార్థివ। పంచభూతాత్మకే దేహేదేహీ మోహతమోవృతః। అహంమమైతదిత్యుచ్చైః కురుతే కుమతిర్మతిమే। ఆకాశవాయ్వగ్ని జలపృథివీభ్యః పృథక్స్థితే। ఆత్మన్యాత్మమయం భావంకః కరోతి కళేబరే' (ఏపురుషుడు ప్రకృతికంటె వేఱనియును, యిరువదియైదవవాడుగాను, చెప్పబడెనోవాడె సమస్త భూతములకు నాత్మయనియును, నరుడనియును చెప్పబడుచున్నాడు. ఆత్మశుద్ధుడు, నాశములేనివాడు, శాంతుడు, సత్వాదిగుణములు లేనివాడు ప్రకృతికంటె భిన్నుడు, సమస్త జంతువులయందు నొక్క రూపమైయుండు నాత్మకు వృద్ధిక్షయములు లేవు. ఓ రాజా! ఏకారణమువలన శిరము, హస్తము మొదలగు లక్షణములుగలిగిన శరీరము జీవునికంటె వేఱుబడియున్నదో ఆకారణము వలననే ననెడి యీసంజ్ఞను దేనియందు చేయుదును? నీవు, యీశిరమా, లేక శిరమునీదియా? ఈపాదము మొదలయినవి నీవా? లేకయవినీవా? ఓరాజా! సమస్తములయిన యవయవములకంటె నీవు వేరయినవాడవు. ఎఱుకగలవాడవగుచు నేనెవ్వడని యాలోచించుచుమా, పంచభూతమయమైన శరీరమందు మోహమనెడి చీకటిచేగప్పబడినవాడును, మతిలేనివాడునైనజీవుడు నేను, ఇదినాది, యనిదృఢమైన నమ్మకముగలిగి యు

న్నాడు. ఆత్మ, ఆకాశము. వాయువు, అగ్ని, జలము పృథ్వి వీనికంటె వేఱైయుండగ నెవడు శరీరమందాత్మ బుద్ధిజేయును.

ఇట్లు యుక్తిశాస్త్ర ప్రమాణబలముచే సాధించ బడిన యీయాత్మ యెట్టిలక్షణములతో గూడియున్నదో అట్టి లక్షణముల నిటపై విచారింతము.

ఈయాత్మలోగడ సమర్థించినట్లు దేహేంద్రియ మనఃప్రాణబుద్ధి విలక్షణము, అజడము. ఆనందమయము, అణువు, అవ్యక్తము, నిత్యము అచిన్త్యము, నిరవయవ యము, నిర్వికారము, ఈశ్వరనియామ్యము.

అజడమనగా నసన్యాధీన ప్రకాశముగలదియనుట ఇతరము నపేక్షించక తనంతటదానే ప్రకాశించునదియని యర్థము. ఒకదీపము దీపాంతరము నపేక్షించకయే స్వవ్య వహారమునకు కారణమగునటుల నీయాత్మయును పరప్ర కాశ నిరపేక్షముగా తన్ను వ్యవహరించుటకు కారణమై యున్నది. ఇందుకు ప్రమాణశ్రుతులు. "హృద్యన్త ర్జ్యోతిః పురుషః" (హృదయమధ్యమందు ప్రకాశించెడి పు రుషుడు) "అత్రాయం పురుషస్స్వయం జ్యోతిర్భవతి" (ఇచ్చట ఈపురుషుడు స్వయముగ ప్రకాశించువాడై యున్నాడు.)

ఆనందమయమనగా నెల్లపుడు సుఖరూపమైయుం డుట. అనుకూల మానందము. తనకు దాననుకూలుండ గుట యాత్మసాక్షికము. నిద్రించి లేచినవాడు సుఖముగా నిద్రించితిననుకొనుట దీనికి నిదర్శనము. "నిర్వాణమయ ఏవాయమాత్మా (ఈయాత్మ సుఖమయుడు) "అనుకూ లం సుఖందుఃఖం ప్రతికూల మితిస్థితేః । స్వాత్మాస్వస్యా నుకూలో హిత్యాత్మ సాక్షిక ఏకసః" (సుఖమనగా నను కూలము దుఃఖమనగా ప్రతికూలము, అని యుండుటవల న తనయాత్మ తన కనుకూలుడనుటకు సాక్షియాత్మయే) "హృదిహ్యేవాయమాత్మా" (హృదయమందే యీ యాత్మయుండును) అను శ్రుతిచే నీయాత్మ హృదయావ స్థితమనియును, "తేనప్రద్యోతనైష ఆత్మానిష్క్రామతి చక్షుషోవామూర్ధ్నోవా" (ఆప్రకాశముచే నీయాత్మనేత్ర మునుండియైనను శిరమునుండియైనను బయలుదేరుచున్న ది.) అనుదానిచే నుత్క్రమణమును, "యేవైకేచాస్మా ల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవతే సర్వేగచ్ఛన్తి" (ఎవర యితే ఈలోకమునుండి వెళ్లుచున్నారో వారందరు చం ద్రునేపొందుచున్నారు) అను దానిచే వెళ్ళుటయును, "తస్మాల్లోకాత్పునరేత్య స్మైలోకాయ కర్మణే" (ఆలో కమునుండి మగల ఈలోకమునకు కర్మానుష్ఠానముచేయు నిమిత్తము వచ్చుచున్నాడు) అను దానిచే వచ్చుటయు ను యీయాత్మకలిగియున్నట్లు శ్రుతులు చెప్పుచున్నవి గ నుక నిశ్చయముగా నాత్మ యణుపరిమాణముగలది య ని గ్రహించవలయును. సూత్రకారులుగూడ ఆత్మయొ క్క అణుత్వమును సాధించునపుడు "ఉత్క్రాన్తిగత్యా గతీనామే" "స్వశబ్దోన్మానాభ్యాంచ" "అవిరోధశ్చందనవ త్" "గుణాద్వాలోకవత్" ఇత్యాది సూత్రములచే నా త్మకు ఉత్క్రాంతి (పైకివెడలుట). గతి (వెళ్ళుట) ఆగతి (రాక) ఇవి యున్నవని శ్రుతులు చెప్పుటచేతను 'ఏషోణు రాత్మాచేతసావేదితవ్యః, అను దానిలో నాత్మ అణువని చెప్పబడుటచేతను, "ఆరాగ్రమాత్రోహ్యవరోజి దృష్టః (జీవుడు ఆరయనెడు నొక సూదియొక్క కొనపాటి ప్ర మాణము గలవాడుగా జూడబడెను) అనిష్కర్షించబడి న మానముగలవాడనియును, మణిద్యుమణి దీపాదులేక దేశమందుండినను తమకాంతి నెల్లెడల బ్రసరింప జేయు నట్లు ఆత్మ హృదయావస్థితమయ్యును ధర్మభూతజ్ఞానము చే సర్వదేహమును వ్యాపించి "నాకు పాదమందునొప్పి శిరమునందు సుఖము" అని సుఖదుఃఖముల ననుభవించు చున్నదనియును సమర్థించిరి.

ఆత్మ దేహానురూప పరిమాణుండని యార్హతమతము ఇది శ్రుతివిరుద్ధము. ఆత్మ గజశరీరమును విడిచి పిపీలికా శరీరమును జొచ్చునప్పుడు శైథిల్యము నొందవలసియుండు ను. ఈయాత్మ చక్షురాదీంద్రియములచే ఘటపటాదుల వలె గ్రహించబడదు గాన నవ్యక్తము.

నజాయతే మ్రియతేవాకదా చిన్నాయం భూత్వా భవితావానభూయః అనుప్రమాణముచే నీయాత్మనిత్యు డు ఇతనికి జన్మజరామరణాదిషడ్భావవికారంబులును లేవు. ఈశ్వరుడు ప్రజల సృజించె. వెండియుం జంపుననువాక్య

ములకు గరణకళేబరములతో గూర్చెననియు వాటినుండి బాపెననియు యర్థము. అట్లుగాక జీవుడు మున్ను లేనివాడై క్రొత్తగాబుట్టినయెడల నశించుట ప్రసక్తమగును. స్వర్గనరకమోక్షాదుల బ్రతిపాదించు సర్వశ్రుతిప్రమాణ వాక్యములుం గల్లయగును.

అచింత్యమనగా నచిత్తుతో సమానమైనది యని తలంచుటకు వీలులేకయుండుట .

ఆత్మజ్ఞానైకాకారము గావున నిరవయవము.

నిర్వికారమనగా నచిత్తువలె వికరించుట లేకుండ నేకరీతిగనుండుట,

ఈశ్వర నియామ్యమనగా- యీశ్వర బుద్ధ్యధీనముగ నెల్లవ్యాపారములును కలుగునట్లుండుట "య ఆత్మాన మంతరోయమయతి,, ఎవ్వడాత్మలోపల నున్నవాడై నియమించుచున్నాడో) అనువాక్యముదీనికిప్రమాణము

ఆత్మపూర్వోక్త విశుద్ధలక్షణ లక్షితుండయ్యు ననాద్య విద్యాసంబంధంబునం దత్పరవశుండగుచు జ్ఞానానందమయంబగు స్వస్వరూపం బెఱుంగక దేహాత్మాభిమానంబునొంది యహంకార పిశాచగ్రస్తుడై దేహసంబంధులయిన దారపుత్రాదుల యందలి మమకారంబునను మిథ్యాజ్ఞానంబున దేహపోషణాద్యనుకూలంబులగు నన్నపానాదుల వలన గలుగు నాభాససుఖంబె సహజసుఖముగా దలంచి దానియందలి రాగంబునం దత్సాధన సంపాదనేచ్ఛుండగిలి వానింగైకొన బ్రవర్తిల్లుచో వచ్చు ప్రతిబంధంబుల ద్వేషంబుగలిగి యిట్లు రాగద్వేషాయత్తచిత్తుడై పుణ్యపాపంబులజేయుడు. దానివలన స్వర్గనరకము లనుభవింపుచుం దచ్ఛేషంబులతో జన్మాంతరంబులం జెందుచు నిట్లు సకల సంతాపంబుల నొందుచున్నాడు-

ఈయాత్మలందరు నవిద్యాబద్ధులు. వీరికి జీవులనియుం బేరుగలదు- ఈజీవులకు నేతద్బంధక దోషంబులకును నియంతృత్వము వహించి స్వతంత్రుడై నిర్దోషుండై యపరిచ్ఛిన్న మహిముండైయుండు నాత్మయొక్క-డుగలడు. అతండె పరమాత్మయనంబడును- అతండె బ్రహ్మంబనియు బరబ్రహ్మంబనియు నీశ్వరుండనియు జెప్పబడుచున్నాడు-

"బ్రహ్మవేద బ్రహ్మైవభవతి" (బ్రహ్మనెఱింగినవాడు బ్రహ్మయేఅగుచున్నాడు) తమేవం విద్వాన మృతఇహభవతి (వానినిట్లెఱింగినవాడు యిచ్చట మోక్షముజెందుచున్నాడు-) ఇత్యాదిశ్రుతులు బ్రహ్మజ్ఞానమే ముఖ్య మోక్షసాధనమని వక్కాణించుచున్నవి.

కేశవర్ధని.

దీనివెల రు. ౧-౦-౦

కేశవర్ధని:-ఘుమఘులాడు సువాసనగలది. కేశవర్ధని:-కురులను మనోహరముగ బెంచును. కేశవర్ధని:-చెంద్రుకలను నునుపు దేర్చును. కేశవర్ధని:- మెదడుకును కండ్లకును చలువచేయును. కేశవర్ధని:- స్త్రీలకు విద్యార్థులకు, మనోపరిశ్రమ చేయువారికి అమూల్యమయినది.

చిరునామా:- అమృతాంజనం డిపో, ఫోర్టు, బొంబయి.

చలిజ్వరము.

దీని వ్యాపకము - నివారించుపద్ధతులు - చికిత్స.

మ॥ రా॥ శ్రీ, అచంట - లక్ష్మీపతి బి. ఏ. యం. బి. సి. యం. గారిచే వ్రాయఁబడినది.

నామాంతరములు:— మన్యపుజ్వరము, వరుసజ్వరము, ఇంగ్లీషున మలేరియా, శీతకట్టుజ్వరము.

1. చలిజ్వరము:— జ్వరమువచ్చునప్పుడు చలితో వచ్చును గనుక దీనికి చలిజ్వరమని పేరు

2. మన్యపుజ్వరము:— మన్యములనగా అడవిప్రదేశములు. అచ్చట ఈజ్వరము హెచ్చుగవ్యాపించి యుండునుగనుక ఈ జ్వరమును మన్యపుజ్వరమందురు. కాని యిప్పుడీజ్వరము నిజమయిన అడవులనుండి చెన్నపట్టణము మొదలగు మహాపట్టణములను నివాసస్థానముగా నేర్పరచుకొనుటచేత దీనికీపేరు నిరర్థకమగుచున్నది. ఇట్టి వ్యాధి పట్టణములను నివాసముగా నేర్పరచుకొనుటకు కారణముముందు తెలియగలదు.

3. వరుసజ్వరము:— రోజువిడచి రోజుగాని, దినదినముగాని, క్రిందచెప్పబోవునట్లు క్రమముతప్పక వచ్చుచుండుటచే నీజ్వరమున కువరుసజ్వరమని పేరుగలదు.

4 మలేరియా:— ఈపదమునకు ఇంగ్లీషుభాషలో చెడుగాలియని ఉత్పత్త్యర్థము. ఈజ్వరము బురదగుంటలు మొదలగువానినుండి వచ్చుచెడుగాలిని పీల్చుటవలన కలుగుచున్నదని ఆంగ్లేయులు కొంతకాలము క్రిందటనమ్ముచుండిరి. అందువలనదీనికి మలేరియాఅనిపేరు పెట్టిరి కాని క్రిందమీరుచదువబోవు ప్రకారము ఈ జ్వరమునకు ముఖ్యకారణము దోమకాటని స్పష్టపడియున్నందున మలేరియాఅనియెడి పేరుకూడనిరర్థకము.

దోమజ్వరము:— కొందరుదీనికి దోమజ్వరమనిపేరుపెట్టిన బాగుండునని తలంచిరి కాని చలిజ్వరమన్నపేరు చిరకాలమునుండి వాడుకలోనున్నందునను, సాధారణముగా ఈజ్వరమునకు ముఖ్యచిహ్నములు చలియును జ్వరమును అయియున్నందునను, చలిజ్వరమనుపేరే ఇందువాడుచున్నాను.

5. శీతకట్టుజ్వరము:— శీతకాలమునందు అనగా, నవంబరు, డిశంబరు, జనవరు, ఫిబ్రవరునెలలలో అనగాకార్తిక మార్గశిర పుష్యమాఘమాసములలో ముఖ్యముగా మకరసంక్రాంతి నెలలో ప్రబలియుండుటచేఈజ్వరమునకు శీతకట్టుజ్వరమనియు పేరు.

వ్యాధియొక్క ముఖ్యచిహ్నములు:— 1. ఏదో యొకక్రమమున అనుదినముగాని దినమువిడచి దినముగాని సాధారణముగా చలితో ప్రారంభించిన జ్వరమువచ్చుట.

2 ఒకనాటి జ్వరమునకును మరియొకనాటి జ్వరమునకును మధ్యకొంత విరామకాలము జ్వరము లేకుండ యుండుట.

3. ఒకనినుండి మరియొకనికి ఒకానొకవిధమయిన దోమవలన వ్యాపించుట.

4. రక్తహీనము, పాండువు, జ్వరగడ్డ మొదలగునవి దీర్ఘజ్వరముచేకలుగుట. ఇవిఈవ్యాధియొక్క ముఖ్యచిహ్నములు.

ఐరోపాఖండమునందు అనాదినుండియు, దక్షిణభాగమున నీజ్వరములు అమితముగ నుండినవి. గ్రీసుదేశమునందు హిపాక్రటీసు మొదలగు వైద్యులు, విడచివిడచి వచ్చుటయు, చలికలిగియుండుటయు, కొన్నిజ్వరములు విషజ్వరములనియు, మరికొన్ని సామాన్యములనియు వర్ణించియున్నారు. కాని మొన్నమొన్నటివరకు ఐరోపాదేశీయులు ఈజ్వరము చెడువాయువులవలన వచ్చుచున్నదని నమ్మియుండిరి. ఏలయన ఈజ్వరము విరివిగ నీటిముంపుగల పల్లపుప్రదేశములయందును, గడ్డిజమ్ము మొదలగు నవిగల అంచులు, బందలు, గుంటలుగల ప్రదేశములయందును ప్రబలియుండుటచేతను అందుముఖ్యముగా ఆకలములుకల్లుబకు తగియుండు కొద్దిపాటి నీరుగల ప్రదేశములలో మాత్రము ఈవ్యాధి వ్యాపించియుండుటచేతను దీనినిబట్టి విషవాయువు బురదనేలలనుండియే వచ్చుచున్నదని వారు తలంచియుండిరి ఈవ్యాధియొక్క వ్యాపకమునకిట్టి బురదనేలలు ఎట్టిసహాయకారులో ముందు చదువగలరు

1640 వ సంవత్సరమునందు చింకొనను నామె (Countess Chinchon) ఐరోపాదేశమునకు ఇప్పుడామెపేరుమీదుగా వాడబడు సింకోనాబార్కను కొయినా పట్టనుకనిపెట్టి ఈజ్వరమునకు మిక్కిలి ప్రసిద్ధిగా ఉపయోగించుచుండెను.

1880 వ సంవత్సరమువరకు అనేకమందివైద్యులు కొందరిది సూక్ష్మజీవులవలన బుట్టినదనియు, మరికొందరు చెడుగాలి వలనబుట్టినదనియు వాదించుకొనుచుండిరి.

ఈసంవత్సరమున లేవరన్ అనుఫ్రెంచివైద్యుడు ఈవ్యాధిగలరోగులనెత్తుటిలో చంద్రవంకవలె ప్రత్యేకఆకారముగల యొకపురుగునుకనిపెట్టెను. పిమ్మట ఈపురుగు కదులుచుండుటయు దానినుండి పిల్లలుపుట్టుటయు ఈతడుకనిపెట్టెను. చలిజ్వరములయొక్క ఉత్పత్తినికనుగొనిన మహానుభావులలో నీతడే మొదటివాడు. ఈతనికీర్తిశాశ్వతముగనుండును. ఇతడిట్లు కనిపెట్టినను చిరకాలము వరకు ప్రజలు దాని ఉపయోగము కనుగొనలేకపోయిరి. ఏలయన ఇటలీదేశపువైద్యసంఘమువారు, బురదనుండితీసిన ఒకానొక విధమయిన సూక్ష్మజీవియే ఈచలిజ్వరమునకు కారణమని వాదించుటచే లేవరను యొక్క వాదము మూలబడెను.

1894 సంవత్సరములో మేన్‌సన్ అను నాతడు చలిజ్వరములు వచ్చు స్థలములును, దోమలుండు స్థలములును, ఒకటియే అయియుండుటచేత దోమలకును, చలిజ్వరములకును ఏదో ఒక విధమయిన సంబంధముండవలెనని ఊహచేసెను. ఇదిగాక మానవుల నెత్తురును వెలపలకుతీసినప్పుడేగాని చంద్రవంకవలెనుండు మలేరియా పురుగులకు పిల్లలు, నెత్తురు దేహములో ప్రవహించునప్పుడు పుట్టవని మేన్‌సన్ కనిపెట్టెను. ఇట్లు మలేరియా పురుగునకు వెలుపలకు తీయబడిన రక్తమునందుమాత్రమే ప్రత్యేకవిధముగ వృద్ధిపొందు స్వభావముండుటవలని ప్రయోజన మేమో కనిపెట్టవలెనని అతడుప్రయత్నించెను. ఈతనిదారి ననుసరించి 'మేజరు రాస్' అను నతడు 1895 సం॥రం మే నెలలో చెన్నపట్టణములో ననేక సంవత్సరములు కృషిచేసి ఈ దిగువ నుదహరించిన ప్రకారము కనిపట్టెను. ఇతడు సాధారణముగ మనయిండ్లలోనుండు 1 వ పటములో చూపబడిన క్యూలెక్సు అను నొకానొక విధమయిన దోమలనుపట్టి చలిజ్వరపు రోగులమీద కరపించెను. 1 టవ పటము క్యూలెక్సుదోమ. అట్లు చలిజ్వరపు నెత్తురు త్రాగిన దోమలనుపెంచి మొదటిదినమున ఒకదానిని రెండవదినమున మరియొకదానిని మూడవదినమున ఇంకొకదానిని ఇట్లు అనేకదినములు వరుసగా దినమున కొక్కొకదోమను కోసి పరీక్షించెను. మలేరియాపురుగు వెలపలకంటె, దోమకడుపులో మిక్కిలి వృద్ధిగ పిల్లలను పెట్టుట కనిపెట్టెను.

పిమ్మట ఆగస్టు 1897 వ సంవత్సరములో క్యూలెక్సుదోమను విడచి రెండవపటములోచూపబడిన అనోఫెలీసు దోమనుపట్టి పరీక్షింప ప్రారంభించెను. 1898 సంవత్సరములో ఇతడు కలకత్తాకు మార్చబడెను. ఇచ్చట చలిజ్వరపు వ్యాధులు లేకపోవుటచేత ఈచలిజ్వరమువంటి మరియొక జ్వరమును పక్షులలో కనిపట్టి ఈపక్షులయొక్క జ్వరమును కలిగించు పురుగులయొక్క గ్రుడ్లును మలేరియా పురుగుల గ్రుడ్లవలెనే దోమకడుపులో పెరుగుటయు ఆగ్రుడ్లు దానిపొట్టగోడలో చొరుచుకొని రక్తప్రవాహముగుండ ఉమ్మితిత్తులలోనికిపోయి ప్రవేసించుటయుకనుగొనెను. 2. A. ప్రక్కనుండు. అనాఫొలీసు దోమయొక్క పటముచూడుము. అందుబాణముగుర్తులు మలేరియాపురుగులుపోవు మార్గమునుచూపుచున్నవి. తరువాత నితడు కొన్ని దోమలను పెంచి చలిజ్వరము గల పిచికలమీద కరపించి చూడగా ఆ దోమల ఉమ్మిలో చలిజ్వరపు పురుగుల గ్రుడ్లను కనుగొనెను. ఈదోమలచే రోగములేని పిచికలను కరపింపగా 5 మొదలు 8 దినములలో పరీక్షార్థమేర్పడిన 28 పిచికలలో22 కు తప్పక ఈవ్యాధి వచ్చెను. అటుపిమ్మట ఇటలీదేశపు వైద్యులందరును మిక్కిలి శ్రమపడి పనిచేసి ఒకమనిషినుండి మరియొక మనిషికి దోమమూలమునకే చలిజ్వరము వ్యాపించుచున్నదని కనిపట్టిరి. ఇది ఎట్లన చలిజ్వరముగల రోగియొక్క నెత్తురును త్రాగిన దోమలనుపెంచి, ఏమియును రోగములేని మనుష్యులకు కరిపించిరి. పిమ్మట కొన్నిదినములలో ఆమనుష్యునకు తప్పక చలిజ్వరము వచ్చుటయు అతని నెత్తురులో మలేరియా పురుగులు అనేక వేలుగా వృద్ధినొందుటయు కనిపట్టబడెను. దీనినే ఇంగ్లాండుదేశములో మేకసన్ కూడ శోధించి స్థిరపరచెను. అది ఎట్లన ఇటలీదేశములో చలిజ్వరపురోగిని కరచిన దోమలను లండనుపట్టణమునకు రవానాచేసి అక్కడ రోగములేని ఇద్దరు మనుష్యులకు కరపించిరి. కొన్ని దినములపిమ్మట ఈ ఇద్దరికి చలిజ్వరమువచ్చి వారినెత్తురులో మలేరియా పురుగులు కనబడెను.

మలేరియాపురుగుయొక్క జీవితపు చరిత్ర:—

చలిజ్వరముయొక్క కారణము చక్కగ తెలుసుకొనవలెనన్న మలేరియా పురుగుయొక్క జీవితపుచరిత్ర మొదట తెలుసుకొనవలెను. వేరొకమాట తెనుగుభాషలో లేనందున దీనికి పురుగు అని పేరుపెట్టితిమేగాని దీనియొక్క నడవడికలు చదివినపిమ్మట ఇది సామాన్యమయిన పురుగుకాదని మీరు తెలుసుకొనగలరు. ఇది జీవశాస్త్రములోని వికారిణి వంటిది. (విజ్ఞాన చంద్రికా గ్రంథమాలలోని 3 వ గ్రంథములో మొదటి ప్రకరణమును చూడుడు.) ఇదియును వానివలెనే జీవస్థానముగల మూలపదార్థపు సముదాయము. దీనికి నోరు లేకున్నను నెత్తురుత్రాగి వృద్ధిపొందును. పిల్లలను పెట్టును. దీనికి కాళ్లు చేతులులేకున్నను ఒకచోటునుంచి మరియొకచోటికి ప్రాకును. దీని పరిమాణము అంగుళములో 12 వేలవంతుండును.

ఇది రక్తముత్రాగి బ్రతుకునని చెప్పియుంటిమి. ఈపురుగు తన ఆహారమును సంపాదించుకొనుటకుగాని జీర్ణము చేసుకొనుటకుగాని శ్రమపడదు. ఇతర జీవులచే తయారుచేయబడి సిద్ధముగానున్న ఆహారము తిని బ్రతుకును. ఇందుచేనిది జీవశాస్త్రములో పరాన్నభుక్కులనియెడు జాతిలో చేరుచున్నది. దీనికి ఇద్దరు పోషకులు పోషించుచుందురు. దీనికి మొదటి పోషకుడు మానవుడు. మానవులరక్తము దాని వాసస్థానము. ఈరక్తమును త్రాగి త్రాగి, తిన్నయింటి వాసములు లెక్కించినట్లు తన పోషకులకే అపకారముచేయును. రెండవపోషకుడుదోమ. ఈయిద్దరుపోషకులయిండ్లలో నీపురుగు ఎంతెంతకాలము ఎప్పుడెప్పుడు నివసించునో తెలుసుకొనవలెను.

మలేరియా మననెత్తురులో నెట్లు నివసించునో తెలిసికొనుటకు మన నెత్తురునుగురించి ముందుగా నెరుగవలెను. మన రక్తమునందు 3 వ పటములో చూపిన ప్రకారము ఎర్రకణములు తెల్లకణములు అని రెండువిధములగు అణుమాత్రము అయినజీవులు రసి అను ఒకానొకవిధమయిన ద్రవపదార్థమునందు తేలుచుండును. ఈకణములను ఒకదానిప్రక్క నొకటుండునట్లుగా పరచిన యెడల ఒక చదరపుటంగుళము స్థలమునందు ఒకకోటి పదునేడువేల (1,00,17,000) కణములు పట్టును. ఇందలి ఎర్రకణములే మలేరియా పురుగున కాహారము. ఇక నీయెర్రకణములో ప్రవేశించిన మలేరియాపురుగు ఎట్లు పెరుగునో చూడుము. నెత్తురుచుక్క నొకదానిని సూదిమొనతో నెత్తి ఒక గాజుపలకమీద పరచి తొగరుచెక్క మొదలగు కొన్ని వర్ణములు పట్టించి 1200 రెట్లు హెచ్చుఆకారముకనుపింపజేయు సూక్ష్మదర్శినితో పరీక్షింపగా 3 వ పటముతో చూపబడినప్రకారము కనుపించును.

అంకె 1,2,3,4 అను అంకెలుగలవి తెల్లకణములు. వీనిలో మధ్యభాగమున దట్టమైన కందిగింజ వర్ణముగలభాగము జీవస్థానము ఇది పలువిధములైన తెల్లకణములలో పలువిధములుగానుండును. జీవస్థానము చుట్టునుండునది మూలపదార్థము. దీనికి తేలికైన ఎర్రరంగుపట్టియున్నది. ఈఅంకెలుగల కణములుగాక మిగిలినవి ఎర్రకణములు.

ఈయర్రకణములలో జీవస్థానములేదు. ఈయర్రకణములే మన ప్రాణములకు ముఖ్యాధారమైన ప్రాణవాయువును (Oxygen) ఆమ్లజని గాలినుండి మనకు సంపాదించుచున్నది. 4వ పటములో ౧మ, అనుచోటులందుగల యర్రకణములలో మలేరియా పురుగులు పెరుగుచున్నవి. అందుకొన్నిచిన్నవి. మరికొన్ని క్రమక్రమముగా పెరిగి ఎర్రకణములనుతిని నశింపు చేయుచున్నవి. ఎడమప్రక్కనొకచోట మలేరియా పురుగుల గ్రుడ్లు ఒకగుంపుగానున్నవి. అవియును ఎర్రకణములలో ప్రవేశించుటకు ప్రయత్నించుచున్నవి.

5వ పటముచూడుము:— అందు 1; సాధారణమైన యర్రకణము, 2; యర్రకణములోని మలేరియాపురుగు ప్రవేశించినది. 3; ఈయర్రకణములో మలేరియాపురుగు పెద్దదయినది, 4; ఈయర్రకణములో నీపురుగుయొక్క జీవస్థానము రెండుగా విభజింపబడినది. ఈరెండు దిరిగి విభాగమై నాలుగగును. నాలుగెనిమిదై ఎనిమిదిపదహారై అతిత్వరలో ఎర్రకణము నిండిపోవును. 5; ఈయర్రకణములో మలేరియా పురుగుయొక్క జీవస్థానము అనేక ముక్కలుగా విభాగముజెంది ఒక్కొక్కముక్కచుట్టు కొంతమూలపదార్థముచేరి ఒక్కొక్కముక్క యొక్కొక్క మలేరియా పురుగుపిల్లఅగుచున్నది. 6; ఈయర్రకణము పగుల్చుకొని అనేక మలేరియాపురుగుపిల్లలు వెలువడుచున్నవి. అవి ఒకటవసంఖ్యగల సాధారణమైన యర్రకణములలోనికి ప్రవేశించబోవుచున్నవి. ఇవిసాధారణమైన మలేరియా పురుగుయొక్క సంతానవృద్ధి (Reproduction) విధానము.

మనరక్తములో ప్రవేశించినతరువాత ఈప్రకారము ఒక్కొక్క దినమునకు అనేకలక్షలపిల్లలుపుట్టి పెరుగుచుండును. ఇట్లు దినదినమునకు కోట్లకొలది మలేరియాపురుగులు పెరుగుచు ఇవి రక్తములోని ఎర్రకణములన్నిటిని తిని రోగిని కృశింపజేయును. కొంతకాలమున కారోగి చచ్చినయెడల అరోగియందుండు మలేరియా పురుగులన్నియు చావవలసినదేకదా. సృష్టివైచిత్ర్య మెట్టిదోచూడుడు! ఈజాతి జీవులిట్లు నశింపకుండ తరతరములు వృద్ధియగుటకై వేరొకవిధమైన సంతానవృద్ధి విధానము ఏర్పడియున్నది.

రెండవవిధమయిన ఈసంతానవృద్ధికి సహాయపడుటకే దోమలుపోషకులగుచున్నవి. మనరక్తములోని ఎర్రకణములలో కొన్నిమలేరియాపురుగులు 5వ పటములో 3లో చూపబడినప్రకారము యుక్తవయస్సునకు పెరిగినతరువాత వానిజీవస్థానము విభాగమునొందక 7లో చూపబడినప్రకారము అర్థచంద్రాకారము నొందును దీనినుండి 8,9 పటములలో చూపబడినప్రకారము రెండువిధములగుమార్పులు కలుగును. 8లో చూపబడినది మొగపురుగుగను 9లో చూపబడినది అడదిగను పరిణమించును. పిమ్మట మొగదాని జీవస్థానము 10లో జూపబడినప్రకారము ముక్కలుముక్కలై 12 లో చూపబడినప్రకారము ఒక్కొక్క జీవస్థానమునకు కొంతకొంత మూలపదార్థముచేరి తోకలుగా నేర్పడును. ఈతోకలు పక్వమైనతరువాత ఊడిపోవును. ఈతోకలే పురుషబీజములు. అనగా ఒక్కొక్కటి ఒక్కొక్క పక్వమైన అడమలేరియా పురుగుతో చేరి 14లో చూపబడినప్రకారము సంయోగమునొంది దానిని గర్భవతిగాచేయును. అడమలేరియా పురుగు గర్భవతి అయినతోడనే దానిగుండ్రని ఆకారముమారి కోలను గానగును. 15చూడుము. పిమ్మట దానిజీవస్థానము నేకముక్కలుగా చీలి ఒక్కొక్కముక్కచుట్టు కొంతమూలపదార్థమేర్పడి దానినుండి లెక్కలేనన్ని గ్రుడ్లుపుట్టును. 16,17,18 చూడుము. పిమ్మట అడమలేరియాపురుగు పగిలి దానినుండి అనేకములయిన గ్రుడ్లు వెలువడును. ఇవియే పిల్లమలేరియా పురుగులై 1లో చూపబడిన రక్తకణమున ప్రవేశింపబోవుచున్నవి. 8 మొదలు 18వరకు చూపబడిన మార్పులన్నియు మలేరియా పురుగులు దోమయొక్క కడుపులోను నెత్తురులోను జరుగుచున్నవి. దోమయొక్క నెత్తురునుండి పిల్లమలేరియాపురుగులన్నియు దోమయొక్క ఉమ్మితిత్తులలో చేరియుండును. ఒక్కొక్కదోమ కాటుకు వందలకొలది పిల్ల మలేరియాపురుగులు మన నెత్తురులో కలియును. ఒక్కరాత్రి ఈదోమ ఎంతమందిని కుట్టునో అంతమందికిని మలేరియా పురుగులను రక్తములో ప్రవేశపెట్టును.

పయినవ్రాసినదానిని బట్టిచూడగా కొంతవరకు మలేరియా పురుగు కొంతవరకు మానవునిచే పోషింపబడియు పిమ్మట దోమచే పోషింపబడియు జీవించునని తెలియగలదు. ఈరెండును కానిచోట ఇదియొకక్షణమయినబ్రతుకదు. ఒకమానవునినుండి మరియొకమానవునకు మలేరియాఅంటుకొనవలెనన్న దోమసహాయములేనిదే కానేరదు.

సాధారణముగా మనము ఇండ్లలోచూచు దోమలన్నియు మలేరియాపురుగును జేరవేయునవికావు. ఈదోమలలో 12 పెద్దజాతులుకలవు. అందు రెండుజాతులు మాత్రము మనకు వైద్యవిషయములో ముఖ్యమయినవి. ఇవి (1) క్యూలెక్సు (Ceulex) (2) అనాఫోలీసు (Anopholes) అనునవి. 1,2 పటములుచూడుము. అందు 1. క్యూలెక్సుదోమ 2 అనాఫోలీసుదోమ. ఈదోమలు పెద్దవై యుక్తవయస్సువచ్చినతరువాతనే గాలిలో ఎగురును. చిన్నతనములో నివిచేపలవలె నీటిలో నివసించుజంతువులు. అప్పుడు వీనికి రెక్కలుండవు. వీనిగ్రుడ్లు నీటిలో తేలినప్పుడుమసిబొగ్గుపొడినీటిమీద చల్లినట్లుగాకనుపించుచు నల్లనినలకలవలె తేలుచుండును. పిమ్మట రెండుమూడుదినములలో ఈగ్రుడ్లుపెరిగి 6వపటములో చూపబడినప్రకారము అతివేగముగ నీదుచు ఆతురతతో నీటియందుండు మురికిని తినుచు చకచకలాడుచు నీటిలోమునిగి పరుగులెత్తుచుండును. 6వ పటములో 1 అనాఫోలీసుదోమపిల్ల. ఇది నీటిపయిభాగమునకు సమముగా 6వ పటములో 1 అనుచో చూపబడినప్రకారము మునిగియుండును. క్యూలెక్సు దోమపిల్లలు 6వపటము 2 అనుచో చూపబడినప్రకారము నిలువున తలక్రిందుగా ఈదుచుండును. ఇవి మాటిమాటికి నీటిపయిభాగ

మునకు తేలి గాలిని పీల్చుకొని తిరిగి మునుగుచుండును. ఈపిల్లలు తిరిగి బంతులవలె ముడుచుకొని రెండు మూడుదినములవరకు చురుకుతగ్గియె కొనొకవిధమయిన నిద్రావస్థలోనుండును. పిమ్మట వీనికి రెక్కలు వచ్చి మనము చూచుచుండు దోమలుగామారి గాలిలో ఎగిరిపోవును. వీనికి కండ్లు రెండుఉన్నను బాగగాచూడలేవుగాని వాసన మనకంటె మిక్కిలి సూక్ష్మముగ కనిపెట్టగలవు. ఇవి రాత్రులయందు తిరుగు జంతువులు. పగటివేళయందు ఎక్కడయినను చల్లని నిశ్శబ్దమైన నీడలలో నిద్రించును. సూర్యాస్తమానమయిన పిమ్మట మేయుటకును గుడ్లుపెట్టుటకును బయలు దేరును. కాని మబ్బుదినములలోను, ఎండచొరని అడవులలోను చీకటిగదులలోను ఎల్లప్పుడు తిరుగుచుండి స్వేచ్ఛగా కుట్టుచుండును. వీనిలో ఆడవిమాత్రమే నెత్తురుత్రాగి బ్రతుకునవి.

మొత్తముమీద దోమయొక్క జీవితకాలము 30 మొదలు 50 దినములు. అందు మొగవానికంటె ఆడవి ఎక్కువకాలము జీవించును. ఈదోమలను దోమతెరగుడ్డతో కప్పబడిన పంజరములో మిక్కిలి సులభముగ పెంచవచ్చును. ఈపంజరము కొంచెము చీకటిగల చోటనుంచి దానిలో బియ్యమును నానుచును ఒకతొట్టినీళ్లను పెట్టిన చాలును.

ఈపయిజెప్పిన 2 విధములయిన దోమలలో అనాపోలీసు జాతియందలి ఆడదిమాత్రమే మలేరియాపురుగును జేరవేయునది. క్యూలెక్సుదోమ ఏనుగకాలు లేక బూదకాలు అనువ్యాధిని వ్యాపింపజేయునది. గావున నీక్రూరజాతి దోమలను తక్కినవాని నుండి గుర్తించుట ముఖ్యము.

1. క్యూలెక్సుదోమ ఇండ్లలోతిరుగుచుండును. ఇండ్లప్రక్కలనుండు నీటిగుంటలలోను పగిలిపోయిన కుండలలోను పువ్వుల మొక్కల కుదుళ్ళలోను పశువుల అడుగులలో నిలుచు చిదపనీటిలోను ఎక్కడెక్కడ బురదనీళ్లు దొరకినను అక్కడక్కడ గ్రుడ్లుపెట్టుచుండును.

అనాపోలీసుదోమ గ్రామమునకు కొంచెము దూరముగా నివసించును. చాలరోజులవరకు నిలవయుండునని తోచునీటిలోను, నాచుతుక్కకలిగి నెమ్మదిగా ప్రవహించు అవలు బందలు మొదలగు వానియందును, ఊడుపుచేలమధ్యనుండు గుంటలలోను నీరు నిలువయుండు పల్లపుభూములలోను అదిగుడ్లనుపెట్టును.

2. క్యూలెక్సుయొక్క గుడ్లు ఒకదొప్పవలెనుండు ముద్దగాపెట్టబడి నీటిలోతేలుచుండును. అనాపోలీసుదోమ తనగ్రుడ్లను నీటిమీద తేలుచుండు ఏదయిన ఒకపుల్లమీదగాని ఒకఆకుమీదగాని పెట్టును. నీళ్లలో నెప్పుడును పెటదు.

ఇంకను విచిత్రమైన భేదములెన్నియోగలవు. అవిఅన్నియు నేర్చుకొనతలచుకొను సదువరులు విశేషగ్రంథములను చదవవలెను. యుక్తవయస్సువచ్చి ఎగురుచుండు దోమలలో ముఖ్యమైన భేదమొకటి మిక్కిలిఉపయోగకరము. 2వపటములో 3. చూపబడినప్రకారము అనాపోలీసుదోమ గోడమీదవాలినప్పుడెల్లను తనతల గోడకునగ రనుపొట్టకాళ్లు గోడకుదూరముగను ఉండునట్లునిలువుగావ్రాలును. 1టవ పటములో చూపబడినప్రకారము క్యూలెక్సుదోమయొక్క తల కడుపురెండును గోడకు సమానదూరముననేఉండును. ఇదిగాక అది వ్రాలినప్పుడు దానికి కొంచెము గూనుఉన్నట్లుగా కనుపించును.

క్యూలెక్సుదోమలకు అనాపోలీసు దోమలకుగల భేదము కనిపెట్టినతరువాత.అనాపోలీసుదోమలలో మిక్కిలిభయంకరముగు ఆడుదానియొక్క ప్రత్యేకమయినగుర్తులు మనము తెలుసుకొనవలెను. ఆడిఎట్లన ఆడుదానికి మీసములుచిన్నవిగను పొట్టివిగనుఉండును. 7లో 1చూడుము. మొగవానికి కుచ్చువలెనుండు మీసములుండును. 7వ పటములో రెండుచూడుము.

చలిజ్వరమునందలి భేదములు.— ఇందుమూడు ముఖ్యమయినభేదములు కలవు.

1 అనుదినముఅనగా 24 గంటలకొకసారివచ్చునది.

2. 48 గంటలకొకసారిఅనగా దినమువిడచి దినమువచ్చునది. 8వపటము చూడుము.

3. 72 గంటలకొకసారి అనగా 3 దినములకొకసారి వచ్చునది. 9వ పటమును చూడుము.

ఇదిగాక ఇందులో రెండుదినములకొకసారివచ్చు రెండుజ్వరములు ఒకేమనుష్యునకు వరుసగ రెండుదినములలో ప్రారంభమైనయెడల అనగా ఒకటవ తేదీని ఒకజ్వరమును రెండవతేదీని ఒకజ్వరమును ప్రారంభించినయెడల ఒకటవతేదీని ప్రారంభించిన జ్వరము 3వ తారీఖునను రెండవతేదీనివచ్చిన జ్వరము 4వ తారీఖునను వచ్చుటచే అను దినమునువచ్చుజ్వరమువలెనే కనుపించును. 10వ పటమును చూడుము. ఇందు నాలుగవదినమున క్వయినా ఇచ్చుటచే ఒకజ్వరము నిలిచినది. రెండవజ్వరము ఇంకనువచ్చుచుండుటచే దినదినమువచ్చు జ్వరము దినమువిడచి దినమువచ్చుజ్వరముగా మారినది.

పైపటములలో 98.4 వద్దచూపబడిన గీటుసామాన్యమైన శరీరముయొక్క వేడిని చూపట్టును. ఈగీటుపైన 99 మొదలు 105 వరకునున్న గీటులకు యెదురుగా చూపబడినలెక్కలు ఆయాదినములందుండు జ్వరమును సూచించును.

ఈజ్వరములలో కొన్ని సాధారణపు జ్వరములు (Beneign Fevers) అనగా క్వయినాఅను మందునకును సులభముగ లొంగునవి. 8వపటములో చూడుము 30గ్రెయినుల క్వయినా ఇచ్చినతోడనే జ్వరము నిలిచిపోయినది. కొన్నివిషముజ్వరములు(malignant Fevers) చిరకాలమువరకు విడవనివి. 11వ పటములోచూడుము. విడవకుండ ఈజ్వరము అరునపాలుగావచ్చినది. ఈజ్వరములకన్నిటికి కారణముగు మలేరియాపురుగులన్నియు ఒక్కజాతిలోనివికావు. ఏజాతిజ్వరమునకుఆజాతిపురుగులు వేరువేరుగ కలవు. అందుక్రమము విడచివచ్చు 48 గంటల జ్వరము మిక్కిలి అపాయకరమైనది. ఈజ్వరములన్నిటిలో ఎడమడొక్కలోనుండు ప్లీహము అనునొక అవయవము (Spleen) సాధారణముగ పెద్దదియగును. దీనిని జ్వరగడ్డయని చెప్పుదురు. ఈజ్వరములయొక్క భేదములను గురించియు శీతలవళ

ఉష్ణదశ స్వేదదశ అనుమూడవస్థలనుగురించియు ఇంకొనితరలక్షణము
లను గురించియు నిచ్చుటవ్రాయుటకు స్థలము చాలదు. కావున వే
రొకగ్రంథముగా ప్రకటింపదలచికొని కొన్ని ముఖ్యలక్షణములను
మాత్రము క్రింద వివరించితిమి.

లక్షణములు:— 1. జ్వరమునకు సూచనలు 2. నిజమయి
నజ్వరము 3. విరామకాలములు.

జ్వరమురాకపూర్వము కొన్నిదినములు ఏదోబద్ధకముగానున్న
దనిగాని పనితోచుట లేదనిగాని, విచారకరముగా నున్నదనిగాని
రోగిచెప్పును. కాళ్లు చేతులు వడుము లాగుకొనిపోవుట గ్రు
డ్లుపీకుట ఎడమడొక్కలో నొప్పిగానుండుట అన్నహితవు తగ్గిపోవు
ట విరోచనబద్ధము మొదలయినవి ఉండవచ్చును. కొంచెము చలిచలి
గాగాని కొంచెము జ్వరమువచ్చినట్లుగాని యొకదినములో ఏదో ఒకస
మయమున తోపవచ్చును. ఒక్కొకప్పుడు ఈచిహ్నములు దినమువిడ
చి దినమునఉండవచ్చును. మలేరియా పురుగుయొక్క అంటుసోకిన
రెండువారములలోగా జ్వరమెప్పుడువచ్చినను రావచ్చును. ఈజ్వర
మురొక్కరాక రక్తములో ప్రవేసించిన మలేరియా పురుగులసం
ఖ్యనుబట్టియు, వానిజాతినిబట్టియు వానిశక్తినిబట్టియు రోగియొక్క
బలమునుబట్టియు భేదించుచుండును. ఈసూచనలేమియులేకనే నిజమ
యినజ్వరము అకస్మాత్తుగారావచ్చును.

2. నిజమయినజ్వరము. ఇదివరకున్నసూచనలు హెచ్చగును.
రోగి పనిచేయలేకపోవును. తరుమ ఆవలించుచుండును. ఒడలు విర
చుకొనును. తలనొప్పి హెచ్చగును. వెన్నువెంబడిని కాళ్లుచేతులవెంబ
డిని చలియు వణుకునుపుట్టును. ముఖమువాడిపోయి నల్లబడును. పి
మ్మట అధికమయినవణుకు ప్రారంభించును. పండ్లు కరచుకొనిపోవు
ను. శ్వాస వణుకుతోకూడినదై ఎగుడుదిగుడు గావచ్చును. మాట సగ
మువగము వచ్చును. నాడినీరసించి వేగమధికమగును. ఇంటిలోనున్న
కంబళ్లు దుప్పట్లుఅన్నియు కప్పుకొనును. పాపము చలిమాత్రముతీర
దు. ఒక్కొకప్పుడు వాంతులును విరోచనములును ఉండవచ్చును.
కాళ్లుచేతులు అమితముగ లాగుకొనిపోవును. చెవులలో ధ్వనిబయ
లుదేరవచ్చును. రోజువిడచి రోజువచ్చెడు సామాన్యజ్వరములో వ
దుపు తక్కినజ్వరములకంటె హెచ్చుగానుండును. అరగంట మొద
లు గంటవరకుగాని అంతకంటె హెచ్చుగగాని చలియుండవచ్చును.
పిల్లలకుదుపుకనబడదు. దీనికిబదులుబాలపాపచిహ్నములనబడుఈడ్పు
గాని వాంతులుగాని రావచ్చును. చలిరాకముందే జ్వరము కొంచె
ము ప్రారంభించి జ్వరము కుదుపుతోపాటు 104 మొదలు 106 డిగ్రీ
లవరకు హెచ్చును. పిమ్మట అమితముగానుండు చలి భగభగమను
మంటలుగామారును. ఈమంటలు అప్పుడప్పుడువచ్చి తుదకు శరీర
మంతయు ఏకవేడిగామారును. ముఖముకందును. కండ్లు ఎర్రనగును.
నోరుఎండిపోవును. నాలుక గిడచపారును. శరీరము వేడిగాను పొడి
గానుండును. రోగి విసుగుకొనుచు పొర్లుచుండును. దాహము హె
చ్చును. కప్పుల్లను ప్రక్కదుప్పట్లను తీసివేయుచునుండు బలమయినజ్వర
ములో మతిభ్రమించును. పిచ్చిమాటలాడును. ఒక్కొకప్పుడు స్పృ
హ తెలియకపోవును. ఆకుపచ్చని పసరు వాంతిఅగును. విరోచనములు
కూడాఉండవచ్చును. నాడిస్ఫుటముగనుండును. అతివేగముగలిగి
యుండును. జ్వరగడ్డపెద్దఅగును. ఎడమడొక్కలో నొక్కినకొంచె
ము నొప్పిగలుగును. ఇప్పుడు జ్వరము 107 డిగ్రీలవరకు హెచ్చినను
హెచ్చవచ్చును. ఈఉష్ణదశ 4 లేక 5 గంటలుండును. పిమ్మట చెమ
టప్రారంభించును. సామాన్యముగా తలమీదప్రారంభించి వేగమె
ఒడలంతయు ప్రాకిమిక్కిలి అధికమై ప్రక్కబట్టలు తడిసిపోవును.
పిమ్మట త్వరలో జ్వరము తగ్గి లక్షణములన్నియుపోవును. నాడిమృ
దువై మందమై నోరుచెమ్మగిలి జ్వరమురాకపూర్వ మున్నప్పటికం
టె సుఖముగానున్నదని రోగిచెప్పును. కానికొంచెము నీరసముగా
మాత్రముండును. సామాన్యముగా రోగివెంటనేనిద్రపోవును. పిల్లల
కు సామాన్యముగా చెమటపట్టకపోవచ్చును

3. విరామకాలము:— జ్వరముదిగిపోయినతోడనే రోగితన
పనులు చేయుటకు దారుఢ్యముకలిగియుండును. ఒడలు చల్లగనుండి
మొదటిసారిజ్వరమువచ్చినప్పటినుండిలెక్కచూచుకొనగా 24,48 లేక
72 గంటలకు తిరిగి మొదటిరోజున ఏయేలక్షణములతో అనగా చలి
కుదుపుజ్వరముచెమట వీనితో తిరిగివచ్చును. కుదిరెడురోగులలో
మందుపుచ్చుకొనకపోయినను కొన్నినాళ్లకు జ్వరముపాతబడి మొద
ట ఆలస్యముగావచ్చి తరువాత క్రమముగనశించును. కానిసామాన్యము
గా మందుతిననియెడల కొంతకాలమునకు నీరసమధికమయి రోగి
మృతినొందును.

విషమజ్వరములలో చలియుండుకాలముతగ్గి జ్వరముండుకాల
ము 8–12 గంటలవరకుగాని అంతకంటెహెచ్చుగాని వ్యాపించును.
సామాన్యముగ చలియేయుండదు. చెమట కొద్దిగపట్టును. పిమ్మటరో
గికొంచెము సుఖముగా నిద్రపోవును. రెండుమూడుసారులు జ్వరము
వచ్చినతర్వాత విరామకాలమనగా జ్వరములేనికాలముతగ్గును. పిమ్మ
టవిరామకాలములలోగూడ జ్వరము పూర్తిగవిడువదు. ఒక్కొక
ప్పుడు మొదటినుంచియు జ్వరము పూర్తిగా విడవకుండ నుండవచ్చు
ను. అశ్రద్ధచేసినయెడల రోగికి ఇతర అవయవములలో రోగముప్రా
రంభించి రోగి మృతినొందును.

వరా— విషమజ్వరమనగా సన్నిపాతజ్వరముగాదు.

చికిత్స— ముఖ్యముగా కొయినాఇచ్చుటయే యీజ్వరమునకు
చికిత్స. ఈవ్యాధికి ప్రస్తుతము దీనితో సమానమగుమందు ఏదియు
నులేదు. కాబట్టి అది ఉపయోగించుటకుగల మెళకువలను వివరించు
గ్రంథము విజ్ఞానచంద్రికా గ్రంథమాలవారిచే ప్రకటింపబడును.

సామాన్య చలిజ్వరములలో ఇది అతిత్వరితముగను నిశ్చయ
ముగను పనిచేయును. మలేరియాపురుగులు చిన్నవిగా నున్నపుడు
కొయినా మిక్కిలి పనిచేయును. మలేరియా పురుగులు పెరిగి
పెద్దవై అవిచీలి గ్రుడ్లుపుట్టినప్పుడు చలియుజ్వరమును ప్రారంభిం
చును. జ్వరమువిడచెడువరకు ఈగ్రుడ్లు పిల్లలయి ఎర్రకణములలో

ప్రవేశింపబోవుచుండును. ఇట్టిసమయమున అనగా జ్వరము విడచిన తరువాత తిరిగి జ్వరము వచ్చులోపల క్వాయినాయొక్క గుణము హెచ్చుగ నుండును. తరుచుగ ఉపయోగించు మందు క్వాయినా సల్ఫేటు (గంధకితము) అనునది దీనిని నిమ్మకాయ రసముతోగాని, డైల్యూటు హైడ్రోక్లోరిక్ ఆసిడ్డు, డైల్యూటు సల్ఫ్యూరిక్కు ఆసిడ్డు మొదలగుపుల్లని ద్రావకములుగాని కొంచెముచేర్చి నీళ్లలోకలిపి ద్రావకముచేసి ఉపయోగించుటయుక్తము. క్వాయినా హైడ్రోక్లోరేటు అనునది, సల్ఫేటుకంటె నీళ్లలో చక్కగ కలియుచున్నందునను, మందుయొక్క సత్తువ ఎక్కువకలదిగనుకను శరీరమునకు చక్కగనడచునుగనుకను, సల్ఫేటుకంటెమంచిది. కానిదీనిఖరీదు హెచ్చు. ఇదినీళ్లలోకలిపిగాని పాలలో కాఫీలో కలిపిగాని ఇచ్చినరుచి అంతగా తెలియదు. పైరెండిటిని మాత్రలుగాకూడ నియ్యవచ్చును. విషమచలిజ్వరములలో క్వాయినా జీర్ణమగుటలేదని అనుమానమున్నపుడును అధికముగా వాంతిఅయినప్పుడును లోతుగ కండలోనికితగినగా జుపిచికారీతో జాగ్రతగా క్వాయినాద్రావకమును వైద్యుడుపిచకారీచేయవలెను. క్వాయినా ఆసిడ్ హైడ్రోక్లోరేటు వకపాలు పొంగిచల్లారినసీళ్లు రెండుపాళ్ళు, కలిపిచేసినద్రావకము 10 మొదలు 20 చుక్కలవరకు ఒక్కొకసారి పిచికారీచేయవలెను. ఆసనమార్గమున ఎనీమాగా క్వాయినాయివ్వ నియ్యవచ్చును.

సాధారణముగ మలేరియాజ్వరము వచ్చినరోగికి ఈక్రిందిప్రకారము వైద్యముచేయవలయును. జ్వరమువచ్చినతోడనే పరుపుమీద పండబెట్టి చెమట పట్టించెడు ఏదయినను గాని, 5 గ్రెయినుల ఫినాసిటనుగాని వేడినీళ్లతో ఈయవచ్చును. మొదటిమోతాదు చెమటపట్టువేయుమందు 10 లేక 15 గ్రెయినుల క్వాయినాను నీళ్లలోకలిపిఇచ్చి పిమ్మట 4 గంటలకుగాని 6 గంటలకుగాని ఒక్కొక్క మోతాదుచొప్పున వ్యాధిబలమునుబట్టి 5 మొదలు 10 గ్రెయినుల వరకు క్వాయినాను ద్రావకముగా ఇయ్యవలెను. జ్వరము రాకపూర్వము రసభస్మము (Calomel) గాని రసముకలిసిన మరియొకమందుగాని ఆముదముగాని, సునాముఖి కషాయముగాని ఒకటి రెండు విరోచనములగునట్లు ఇచ్చుటమంచిది. ఆహారము తక్కువగను సులభముగ జీర్ణమగునదిగను ఈయవలయును. పాలు, జావ, పలుచనిగంజి, కాఫీ, మొదలగునవి ఇచ్చుటయుక్తము. అప్పుడు తయారు చేయబడిన లిమనేడు సోడ మొదలగునవి ఇయ్యవచ్చును. "పిల్లలకు, ఆడవాండ్లకు, క్వాయినా చేదుఅనిచెప్పువారలకు," యూక్వాయినా అను ఒకతరహారుచిలేని క్వాయినాను ఈయవచ్చును. మోతాదులు క్వాయినామోస్తరే అయినను ప్రమాదకరమైన వ్యాధులలో దీనిని నమ్ముట యుక్తముగాదు. ఇట్టివారలకు సామాన్యముగా ఒకఎనీమా ఇచ్చి 30 గ్రెయినుల క్వాయినాను గిద్దెడుపాలలోగాని, ఉప్పునీళ్ళలోగాని కలిపి ఆసనములో పిచికారీచేయవలెను. విషమజ్వరములలో కాలము వృథాగాచేయక, కండలోనికి పిచికారీచేసినమంచిది. క్వాయినావలన తత్కాలపుచెవుడును, నడుమునొప్పియు, తలత్రిప్పయు, వాంతియగుటయు, ఆకలిలేకపోవుటయు, శరీరముమీద దద్దురు బయలుదేరుటయు, కండ్లుచీకటులు క్రమ్ముటయు, మొదలగు దుర్గుణములు కలుగవచ్చును. ఇవియన్నియు మందునునిలిపినతోడనే పోవును. తెలియక అధికముగాతిన్నయెడల, మూత్రము రక్తమువలెపడుట, వధించుట, శరీరమునొప్పులు కంపమునొందుట, మరణము సంభవించుటయు కూడతటస్థించును. కొందరికి ఎంతఎక్కువతినినను జబ్బుచేయదు.

కొద్దిదినములు జ్వరమువిడచినతోడనే చలిజ్వరముపోయినదని నమ్మవద్దు. క్వాయినా యెన్నిదినములు తీసుకోవలసినది ఎంతెంత మోతాదులు తీసుకొనవలసినది వైద్యుని ఇష్టముచొప్పున జరగవలసినది. గాని రోగియిష్టప్రకారముకాదు. వైద్యుడు ఎడమడొక్కలోనుండు జ్వరగడ్డను పరీక్షచేసి అదిపూర్ణముగా పోవువరకును చలిజ్వరపుపురుగు రక్తములో ఉన్నదనియే భావించవలయును. సామాన్యజ్వరము వచ్చురోజులలో ఒక్కొక మోతాదుకు 5 గ్రెయినుల చొప్పున దినమునకు 3 సార్లును, జ్వరము పూర్తిగా విడచినతరువాత ఇదేప్రకారము ఒకవారమును, పిమ్మట 15 దినముల వరకు ఉదయం 5 గ్రెయినులును, సాయంత్రం 5 గ్రెయినులును పిమ్మటమరి 15 దినములు ప్రతిదినమును ఉదయం 4 గ్రెయినుల క్వాయినా పుచ్చుకొనవలెను. ఈదినములలో ఎప్పుడుఒకసారి అయినను జ్వరమురాకూడదు. అట్లువచ్చినయెడల "రెడ్డివచ్చెమొదలాడరా" అన్నట్లుఈజ్వరము విడచినదినము మొదలు లెక్కప్రారంభించవలెను. చలిజ్వరమువచ్చినతరువాత 2 నెలలు మొదలు 3, 4 సంవత్సరముల వరకు ఒక్కొకప్పుడు క్వాయినాను తీసుకొనవలసివచ్చును. ఇట్లుక్వాయినా తీసుకొని చలిజ్వరము కుదుర్చుకొనని వారు తమ శరీరముయొక్క ఆరోగ్యమును బాగుపరచుకొనలేక పోవుటయేగాక ఇరుగుపొరుగు వారలకు గూడ అపాయహేతువు లగుచున్నారు. చలిజ్వరమును వ్యాపింపజేయుటకు దోమ ఎంతసహాయము చేయుచున్నదో ఈరోగులును అంతసహాయము చేయుచున్నారు. ఏగ్రామములోనైనను ఒకరోగిలేనిదే దోమయుండియును, కరచియునుగూడ ఇతరులకు చలిజ్వరము పుట్టించలేదు.

కావున చలిజ్వరమును మనదేశమునందు రూపుమాపవలెనన్న 3 విధముల చేయవచ్చును.

(1) బందభూములు వ్యవసాయమునకు అర్హములగునట్లుచేసి నీటిముంపు లేకుండజేసినయెడల దోమపిల్లలకు నివాసస్థానము లేకపోవును. దోమలకు గ్రుడ్లుపెట్టుటకు స్థలముదొరకదు. చెన్నపట్టణము రాజమహేంద్రవరము మొదలగు పట్టణములలో రోడ్డుప్రక్కలనుండు మురుగు కాలువలు, మురుగునీటిగుండ్లు మొదలగునవి పూడ్చివేసినచో దోమలకు పిల్లలుపెట్టుటకు స్థలమెక్కడదొరుకును? ఇట్లుచేయుటచే దోమలసంతతి కొంతకాలమునకు నశించును.

(2) చలిజ్వరముగల రోగులకు వెంటనే క్వాయినాయిచ్చిదోమకు మలేరియాపురుగు దొరకకుండచేయుట. ఇదిగాక ఆట్టిరోగులను దోమతెరలు గల మంచములలో పొద్దుగ్రుంకినతోడనే కప్పిపెట్టి

దోమను అట్టిరోగుల రక్తముదొరకకుండచేయుట. దోమతెరలోనున్నరోగియొక్క కాలుగాని, చేయిగాని, దోమతెరను ఎక్కడతాకినను దోమ తెరవెలుపలవ్రాలి అక్కడనుండియే రోగియొక్క రక్తమును సంపాదించుకొనగలదు.

(3) చలిజ్వరముండుచోట్ల నివసింపవలసి వచ్చినయెడల తన్ను కాపాడుకొనవలెననినవాడు, ప్రొద్దుకూకినతోడనే దోమతెరలో దూరవలెను. ఇట్టివారు తమశరీరములో ఏభాగమును తెరనుఏమాత్రమును తాకనీయకూడదని జ్ఞాపకముంచుకొనవలెను.

ఏలయనగా ప్రొద్దుకూకినతరువాతగాని దోమకరవదు.

లేదా అనుదినము 5 గ్రెయినుల చొప్పున క్వయినాపుచ్చుకొనుము దోమకాటువలన చేరబోవు మలేరియాపురుగులకు క్వయినాఅను విరుగుడును తనరక్తములో చేర్చిపెట్టుకొనుట.

(4) మలేరియా రోగులున్నస్థలమునకు అరమైలుదూరములో కాపురముండుట. ఏలననగా దోమతననివాసస్థానమునుండి అరమైలుకంటె ఎక్కువ పరిగెత్తలేదు. అయినను మధ్యమధ్య చెట్లున్నయెడల దోమలు అక్కడక్కడ చెట్లమీద విశ్రమించి ఇంతకంటె హెచ్చుదూరము పోవచ్చును. కావున మలేరియా జ్వరమును రూపుమాపవలెనను ప్రతిమానవుడును తన్నుమాత్రము దాచుకొనుటకు ప్రయత్నింపక చదువురాని ప్రజలకెల్లరకు పైనవ్యాసమునందలివిషయములను చక్కగబోధపరచి గ్రామసమీపములందుండు మురుగునీటిగుంటలను పూడ్పించుటకును, పల్లపువ్యవసాయము మాన్పించుటకును, చలిజ్వరముకలప్రతిరోగికి క్వయినానిచ్చి జ్వరమును వెంటనే కుదిర్పించుటకును, విడువక ప్రయత్నించవలయును. ఇట్లుచేయుటచే పరోపకారము చేయుటయేగాక తాముకూడ ఈజ్వరములనుండి తప్పించుకొనగలరు.

పటములు.



(1) మామూలుదోమ.



(2) అనాఫిలిసుదోమ.



(3) మానవులరక్తము. 1,2,3,4 తెల్లకణములు. మిగిలినవి ఎఱ్ఱకణములు.



౩. A. అనాఫిలిసు దోమ ముక్కులోపలి నిర్మాణము.







)6) 1. అనాఫాలీసు దోమపిల్ల. 2. క్యూలెక్సదోమపిల్ల.



(7) A. దినదినమువచ్చు జ్వరము క్వైనా ఇచ్చినతోడనే నిలిచిపోయినది.



(7)అనాఫాలీసుదోమలముఖములు, 1. ఆడుది.2.మగది.



(8) 1, ౩ రోజుల మధ్యాహ్నము అనగా 48 గంటలకొకసారి వచ్చు జ్వరము. నాల్గ వజ్వరము 30 గ్రేయినులిచ్చియునా ఆపుటకు వీలుకాదు.

సి. రామలింగారెడ్డి ఎం. ఎ. గారు.

సి. వై. చింతామణిగారు.

పి. కర్షాస్పుగారు, ఐ సి. ఎస్.

కొండి రామమూర్తిగారు.

232(b)

కూచి నరసింహంపంతులుగారు.

గిడుగు రామమూర్తిపంతులుగారు.

బుర్రా శేషగిరిరావుగారు. ఎం. ఏ.

అత్తిలి సూర్యనారాయణగారు.

232 (L)

ధర్మవరం కృష్ణమాచార్యులుగారు.

మా° దేవలి రామచంద్రశాస్త్రిగారు.

పాలెపు గోపాలంగారు.

కోలాచలం శ్రీనివాసరావుగారు.

232(d)

మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు.



దోడ్డపల్లి వెంకటరమణాచార్యులుగారు.

సీతారామ ఘనపాఠిగారు.

శ్రీపరవస్తు శ్రీనివాసభట్టనాథాచార్యులయ్యవార్లంగారు.



(8) 72 గంటలకు ఒకసారివచ్చుజ్వరము.



(10) 48 గంటలకొకసారివచ్చు రెండు జ్వరములు. 4వ తేదిని క్వాయినా తీసుకొనుటవలన 1,3, తేదీలను వచ్చిన జ్వరమునిలిచి పోయినది.



(11) ఇది విషజ్వరము. ఇది క్రమములేకుండ రెండుమాసములవరకు విడువక వచ్చుచున్నది. క్వాయినాకు సాధారణముగలొంగదు. ఇట్టిజ్వరములకు క్వాయినా నుకండములోనికి పిచికారిచేయుటయు క్షమము

చిత్రపటముల వివరణము.

శ్రీరాధాకృష్ణులు.

శ్లో. భుజేసవ్యే వేణుం శిరసి శిఖిపిచ్ఛం కటితటే
దుకూలం నేత్రాంతే సహచరకటాక్షం విదధతే।
సదాశ్రీమద్బృందావనవసతిలీలా పరిచయో
జగన్నాథస్వామీ నయనపథగామీ భవతు మే॥

హిందువులకు శ్రీరాధాకృష్ణులు కామవర్జితమైన ప్రేమకు దృష్టాంతము. శ్రీకృష్ణుఁడు దనమురళీగానముచే రాధాస్వాంతమును దన్మయత్వముగఁ జేయుచుండెను. రాధకు మాధవుఁడే శరణ్యుఁడు. సర్వకాల సర్వావస్థలయందును రాధకు మాధవావలంబన మవసరముగనుండెను. శ్రీకృష్ణుడును రాధాసన్నిధిని బ్రహ్మానంద పరవశత్వము నొందుచుండెను. రాధామాధవుల యవ్యాజానురాగము ప్రకృతిపురుషుల సంయోగమునకు నిదర్శనము. ప్రకృతికిఁ బురుషుడాశ్రయము. పురుషార్థసిద్ధికిఁ బ్రకృతి సాధనభూతము. సంసారము ప్రకృతిరూపమయము. ప్రకృతిరూపముల నాత్మార్థము వినియోగించుట భగవదారాధనకు సాధనము. రాధాకృష్ణుల నిరతిశయానందావస్థ యీతత్త్వార్థమును బోధించుచున్నది. మఱియును రాధాకృష్ణుల గాఢానురాగము సంసారసుఖమునకు బ్రమాణముగనున్నది. రాధకుఁ గృష్ణుని సాన్నిధ్యమానందమునకుఁ గారణమగుచున్నది. మాధవునకు రాధావిలాసము సుఖసంపత్తినిఁ గలిగించుచున్నది. స్వార్థాభావమైన దాంపత్యము సంసారసుఖమునకు సాధనభూతమగుచున్నది.

శ్రీపంచమజార్జి రాజేంద్రుఁడు.

విధినియమ మలంఘనీయము. శ్రీసప్తమ ఎడ్వర్డు సార్వభౌముని యాకస్మికమరణము శ్రీపంచమజార్జికి సార్వభౌమప్రాప్తికిఁ గారణంబుగఁ బరిణమించె. శ్రీపంచమజార్జి చక్రవర్తి శ్రీఎడ్వర్డుప్రభువుగారి ద్వితీయపుత్రులు. వీరు 1865 వ సంవత్సరములో జూను మూడవ తేదీని జననమొందిరి. పండ్రెండవయేటను బ్రిటానియాయను యుద్ధనావలో నావికాసైనికుఁడుగఁ జేరి సామాన్య సైనికులతోటిపాటుగ శిక్షనుఁ బొందెను. ప్రొద్దున లేచినదిమొదలు రాత్రి పదిగంటలవరకుఁ దనపనులనుఁ జేయుచు సహచరుల మెప్పులఁ బొందుచుండెను. 1879 వ సంవత్సరములో బచాంటియను యుద్ధనావలో లోకసంచారమునుఁ జేయ నారంభించి 1882లో స్వదేశమునకు మరలివచ్చెను. ఒకానొకసమయమున నావికులకిట్లు శ్రీపంచమజార్జి సార్వభౌముడు హితోపదేశమునుఁ జేసెను:— "మానవులజయమునకు సత్యసంభాషణము, వినయము, ఉత్సాహముగారణములగుచున్నవి. సత్యసంభాషణమువలన మీయనుచరులకు మీపై నమ్మకమేర్పడును. వినయవిధేయతలవలన మీపై యధికారులకు మీపై విశ్వాసముగలుగును. వ్యగ్రోత్సాహము విజయమునకుఁ దోడ్పడును." యార్కుప్రభువు పదునాలుగేండ్లు నావికాసైనికుని శిక్షనుబొంది 1889లో స్వతంత్రాధికారమునుఁ బడసెను. 1891లో రాజుగారి యన్నగారు స్వర్గస్థులగుటంజేసి వీరికి యువరాజత్వము లభించెను. యువరాజుగారు 1893 లో శ్రీవిక్టోరియా మేరిగారినిఁ బెండ్లియాడిరి. వీరికింతవర కైదుగురు పుత్రులును నొకపుత్రికయును గలిగిరి. యువరాజుగారు 1905 లో రాణీసమేతముగ హిందూదేశమునుఁ జూచుటకు వచ్చియుండిరి. ఆసేతు హిమాచలపర్యంతమునఁగల ప్రజలు వీరికొనంగినస్వాగతసత్కారములు హైందవులరాజభక్తిని వేనోళ్ళఁజాటుచున్నది. యువరాజుగారి సమయోచిత ప్రసంగములును వారి ప్రజానురాగ తత్పరతనుఁ బ్రకటించుచున్నవి. శ్రీ సప్తమ ఎడ్వర్డు సార్వభౌముడు స్వర్గస్థులైరి. యువరాజుగారు శ్రీపంచమజార్జి సార్వభౌమనామమును వహించుచు రాజ్యభారమును గైకొనిరి. రాజ్యభారగ్రహణసమయమున నీసందేశమును హైందవప్రజలకంపిరి:—

మత్ప్రియజనకుని యాకస్మిక విచారాక్రాంతమరణమువలననే నీప్రాచీనోత్తమ రాజవంశానుగతంబైన సా

మ్రాజ్యమున కేలికనైతిని. హిందూదేశవాసులైన సంస్థానాధీశులను రాజకుమారులను జనులను నేనభినందించెద.

ఈసందర్భమున హిందూదేశములోని భిన్నజాతి మతావలంబనులైన ప్రజలందరును రాజ్యమునకును రాజ్యాభిషిక్తులకును జూపిన విశేషదయోపేతభక్తి భావనలకు నాహృదయంగమంబైన వందనముల సమర్పించెదను. కీర్తిశేషులైన విక్టోరియా మహారాజ్ఞి 1858 సంవత్సరమున ప్రత్యక్షముగా రాజ్యభారము వహించినపుడు తమ ప్రజలకును సంస్థానాధీశులకును సందేశమునుబంపిరి. పంచాశద్వర్షానంతరము శ్రీ కీర్తిశేషులును నాప్రియసుతుడును మత్ప్రియజనకుడును నీమహోత్సవ స్మరణసందేశమునంపెను. ఇవి సామ్రాజ్యపాలనమునకు ధర్మోదార భావనాశాసనములు. నాభావిరాజ్యకాలము నందీభావనానుగుణ్యముగ నేనువర్తించెదను. అయిదేండ్లకుముందు నాదేవీ సమేతుడనై రాజానుమతిని వారాజ్ఞాపించిన రీతిని నేను హిందూదేశమును దర్శించితిని. ఈవిశాలదేశమునందుండు గ్రామపట్టణనగరములను సంస్థానాధీశులను పూర్వాచార వ్యవహారములను మానాగరికతకుఁ బూర్వము ప్రసిద్ధిగాంచిన మందిరములను దేశచారిత్రలో సుప్రసిద్ధములైన రాష్ట్రములను మేము స్వయముగ వీక్షించితిమి. ఈయద్భుత యాత్రాజనిత సంతోష సమావేశములును దృఢభావములును,బలహీనములుగానేరవు, మరియు నశింపనేరవు. నేను నిర్వర్తింపనున్న మహదుదార కార్య నిర్వహణమునకై మీభక్తి వ్యవసాయ పురస్కృతమైన సహాయమునందు నాకుదృఢవిశ్వాసముగలదు. పాలనమునకు ముఖ్యోద్దేశముగనుండు నాగాఢానుకంపమున కుమీసదోృసాహాయ్యమునందు నాకుదృఢమైననమ్మకము గలదు ''

డిసంబరునెల 12 తేదిని స్వయముగ నింద్రప్రస్థనగరములో బట్టాభిషిక్తులగుటకు రానుద్యమించిరనుట హిందూదేశాభ్యుదయమునకు శుభసూచకము. భగవదనుగ్రహమువలన నీరాజదంపతులు చిరకాలము రాజ్యభారమునువహింతురుగాత.

శ్రీవిక్టోరియా మేరీ రాణి.

శ్రీమేరీరాణిగారితండ్రి టెక్ప్రభువు. తల్లి మేరి ఎడిలేడుగారు. ఈయు వతీమణి ఎడ్వర్డు చక్రవర్తిగారిపౌత్రం డ్రికూతురు. మేరి రాకుమారిగారు 1867 వ సంవత్సరంబునఁ బుట్టిరి. యువరాజుగారి సుందరాంగికి శాఖావశిష్టమాతులేయులు. విక్టోరియా మేరిగారికిని చక్రవర్తిగారి జ్యేష్ఠపుత్రులైన క్లేరెన్సుప్రభువుగారికిని వివాహము నిశ్చయింపఁబడినది, కాని దైవయోగంబునవారు 1892 సంవత్సరంబునఁ గాలధర్మమునొందిరి. పిమ్మట వారిసోదరులైన యార్కుప్రభువుగారికిని విక్టోరియా మేరీగారికిని పెండ్లిజరిగెను. జీవజాలములకు సుఖదుఃఖములు స్వాయత్తములైన కర్మఫలములుగదా. శ్రీమేరిగారి సహజసౌందర్య సద్గుణంబులు జనంబుల మనంబుల రంజింపఁజేయుచుండును. రాణిగారు రాజుగారితోఁ దమసామ్రాజ్యములోని భిన్నరాజ్యములకుఁబోవుచు విధాయక కార్యంబుల నెరవేర్చుచుఁ బ్రజానురాగమునుఁ బడయుచున్నారు. శ్రీమతి సౌభాగ్యవతి మేరిరాణిగారుచిరకాలము వర్ధిల్లెదరుగాత.

హార్డింజి ప్రభువుగారు.

ఇపుడు హిందూదేశమునకు గవర్నరు జనరలుగ నియమింపఁబడిన హార్డింజిప్రభువుగారు 1858 లో జననమొందిరి. వీరు రష్యామొదలగుదేశములందు రాజప్రతినిధిగనుండిరి. శ్రీసప్తమఎడ్వర్డుగారి శాంతిస్థాపనాప్రయత్నములలో వారికాంతరంగిక మిత్రులుగనుండిరి. వీరుహిందూదేశ రాజ్యభారమును వహించినపిమ్మటఁ జేసిన ప్రసంగములవలన వారినిష్పక్షపాతబుద్ధియును ప్రజానురాగతత్పరతయును వెల్లడియగుచున్నవి. దేశీయమహాసభావాదపత్రమును స్వీకరించి దేశీయనాయకులను గారవించిరి. రాజద్రోహసభాసమావేశశాసనములోని కఠిననిబంధనలనుఁ దొలగించి దేశీయుల కృతజ్ఞతకుఁబాత్రులైరి. వీరిపాలనాకాలము దేశహితార్థమై వినియోగింపఁబడుననుటకనేకశుభసూచనలుగలవు. వీరిమితభాషణములు సమయానుకూలములై స్వతంత్ర స్వభావమునుఁ బ్రకటించుచున్నవి.

క్రూప్రభువుగారు.

ప్రజాస్వతంత్ర వాదావలంబనులైన ప్రభువులలో వీరగ్రస్థానమును వహించుచున్నారు. నూతనపార్లమెంటుకూడిన పిమ్మట వీరు హిందూదేశపుమంత్రిగ నియమింపఁబడిరి. ప్రభువులసభలోఁ బ్రజాస్వతంత్రవాదులకు నాయకత్వమును వహించుచు వారికార్యములనతినైపుణ్యముతో నిర్వర్తించుచుండిరి. క్రూప్రభువధి నివేశస్థలములకు మంత్రిగనుండిన కాలములో సింహళ ద్వీపవాసులకుఁ బ్రాత్యామ్నాయపాలనమును బలపఱచెను. ఈయనగొప్పభూస్వామి. రోజుబరిప్రభువుగారి కల్లుడు. వ్యాధిగ్రస్తతచేఁ దమపనినిపుడు చాలించుకొనిరి. దేహారోగ్యము గలిగిన శ్రీపంచమజార్జి రాజేంద్రుని పట్టాభిషేక మహోత్సవ సమయమున క్రూప్రభువు హిందూదేశమునకు రాగలరు.

నైజాము యువరాజుగారు.

స్వదేశసంస్థానములలో నిజాముగాజ్య మగ్రస్థానము నలంకరించుచున్నది. విస్తీర్ణము 89,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 1,33,75,469. ఆదాయము దాదాపు అయిదుకోట్లురూపాయలు. నిజాముగారి ప్రజలలో సగముభాగముకన్న నధికులు తెలుగుబాసను మాటలాడువారు గలరు. శ్రీనిజాము యువరాజుగారు కాలక్రమమున రాజ్యభారమును వహించఁగలరు. విద్యావినయ సంపన్నులును శౌర్యపరాక్రమోపేతులును నైన శ్రీయువరాజుగారిని భగవంతుడు రక్షించుగాత.

మైసూరు యువరాజుగారు.

మహిషాసురుని ఊరుగాన మైసూరనఁబడుచున్నది. రెండువేలేండ్లకుఁ బూర్వమీదేశమును శాతవాహన వంశజులైన యాంధ్రరాజులు పాలించిరి. పిమ్మట గాదంబులు, పల్లవులు, చాళుక్యులు రాజులైరి. ప్రస్తుతము పాలించురాజులు యాదవవంశజులు. లింగాయత మతస్థులు. వీరిమూలపురుషులు 1399 ప్రాంతముల నీసీమకుఁజేరిరి. విస్తీర్ణము 29,433 చతురపుమైళ్లు, జనసంఖ్య 60,00,000 ఆదాయము రెండుకోట్లరూప్యములు. స్వదేశసంస్థానములలో మైసూరు బాగుగఁ బాలింపఁబడుచున్నది. ఈసంస్థానమునందు స్త్రీలకొక కళాశాలగలదు. బంగారపుగనులు విద్యుచ్ఛక్తిచేఁ ద్రవ్వఁబడుచున్నవి. మూలాన్వేషణ కళాశాలయొకటి బెంగుళూరులో స్థాపింపఁబడినది. యువరాజుగారిపుడు దేశమునుఁ బాలించు మహారాజుసోదరులు. అన్నదమ్ములన్యోన్యానురాగము గలవారై రాజ్యవ్యవహారములఁ జక్కఁబెట్టుచుందురు. యువరాజుగారు స్వకీయపరిజనమునం దభిమానముగలిగి కలియకఁ గలిగి ప్రవర్తించుచుందురు. రాజవంశజులకు సహజమైన గర్వములేక ప్రసన్నభావముతో నందఱితోను స్నేహభావముతో మెలంగుచుందురు.

ఆనందగజపతిమహారాజుగారు విజయరామ గజపతి మహారాజుగారు:— వీరలచరిత్ర మీసంచికలోని 201-209 పుటలలో వ్రాయబడినది.

శ్రీవాసిరెడ్డి వేంకటాద్రినాయుడుగారు.

పదునేడవ శతాబ్దమునందు త్రిలింగదేశముయందుండు రాజమండలిలో నగ్రగణ్యుడై నవరత్నస్థగిత కిరీటాధిపతియై త్రిలింగదేశమును బాలించిన యానృపచంద్రుడు కార్యశూరులని ఘనతగాంచిన కమ్మకులభూషణుడు. క్షాత్రదక్షుడని జగత్ప్రఖ్యాతివడసిన జగ్గమ్మపతికిని పతివ్రతా శిరోమణియగు అచ్చమాంబకును సుతుడు. శ్రీవెంకటాద్రీంద్రుడు శైశవమునుండియు భాషాభిలాషచే ప్రబలి షోడశవత్సరంబుల ప్రాయము వచ్చువరకు సంస్కృతాంధ్ర తురుష్కభాషలయందు కృతార్థుడగుటయేగాక రాజ్యాంగ తంత్రనైపుణ్యమునందతి ప్రసిద్ధి వడసినవాడయి ఇద్ధాత్రీంద్రుడుదమపూర్వుల కనాదిరాజధానియగు లక్ష్మీనృసింహాసనాధిపత్యము వహించి ప్రజాక్షేమమే తనక్షేమముగా నరసి పరిపాలించుచు నూతన రాజ్యస్థాపనయందు అభిలాషియై సామోపాయములచే దనశక్తిసామర్థ్యములను జరపి మలరాజు, యార్లగడ్డ, వత్సవాయి, ఇమ్మనేని, కల్దిండి, జూవవు, మానూరు, అశ్వారావు, మాణిక్యరావు, వెలుగోటిరావు మొదలయిన రాజుల రావించి మన్నించి రాజసమ్మేళన సభల స్థాపించి నూతన రాజనీతిపద్ధతుల నేర్పరచి ఆరాజబృందము వలన సమస్త యశఃప్రశస్తింజెందె శ్రీమాన్ మహారాజ

రాజాధిరాజ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు బహద్దరు మన్నెసుల్తాన్ మన్నెహంవీర మన్నెరాయ ముస్తుభాన్నగరు ముస్తుజాన్నగరు వీరశంకర బసవవీర ప్రతాపరాజ మార్తాండగండర గండాద్య తన భోజమహారాజ బిరుదాంకితుండని ప్రఖ్యాతివడసి కమ్మరాష్ట్రమును స్థాపింప కుతూహలాయత్తచిత్తుడై జగ్గయ్యపేట, అచ్చమ్మపేట మొదలుగాగల నూతన పురంబుల నిర్మించెను. విద్యాధికుడగుటచే రాజ్యాంగము లన్నిటిలోవిద్యాపోషణయే ముఖ్యాంగముగ గైకొని వివిధదేశ విద్వద్ధురీణుల పిలపించి బోషించుచు కవివరులను రావించి గౌరవించుచు భోజరాజాంధ్ర భోజరాజుల యనంతరము భాషాయోషపోషణ శూన్యమైయున్నదని యూహించి ఆయా విద్వన్మణులలో యుభయభాషా విద్వత్కవి నవరత్నములనేర్పరచి తన ప్రధాన రాజధానియగు అమరావతీపట్టణంబున సభాభవనమున కెదురుగా విద్యాభవన మేర్పరచి అందు భాషాయోషను కవిరత్నములచే నలంకరించి విద్యావిహీనతచే నంధకార బంధురముగనుండు నాంధ్రప్రపంచమును ప్రచండతాండవముగ ప్రకాశింపజేసి వివిధదేశ విద్వద్ధురీణులచే రచించినప్రబంధములకృతినొందెను.

కాంచన గంగాశిఖరము.

హిమాలయ పర్వతశిఖరములో ఏవరెస్టు ఉన్నతతమము. కాంచనగంగ రెండవది. దాని ఎత్తు 28,146 అడుగులు. ఇది సిక్కిమునేపాళదేశములకు సరిహద్దులోనున్న పూర్వహిమాలయ పఙ్త్కిలోగలదు. చూచుట కతిమనోహరముగ నుండును.

నవాబు సర్ సాలార్ జంగ్.

పందొమ్మిదవ శతాబ్దమున హిందూదేశమునకుఁ గీర్తినిగణించిన రాజనీతిజ్ఞులలో సాలారుజంగుగారినిఁ బోలినవారులేరు. వీరిదూరదృష్టి సిపాయిల తిరుగుఁబాటు సమయములో నైజామురాజ్యమును రక్షించినది. ఈమహనీయుఁడు 1853 నుండి1883 వరకు నిజామురాజ్యమునకు మంత్రిత్వమును వహించిరి. ఈకాలములో నీమంత్రి పుంగవునిచే రాజ్యతంత్రములలో ననేకములైన మార్పులు సేయఁబడినవి. రాజ్యాదాయ మభివృద్ధిచేయఁబడినది. విద్యాలయములు స్థాపింపఁబడినవి. వైద్యశాలలు గల్పింపఁబడినవి. న్యాయసభ లేర్పరుపఁబడినవి. రాజ్యాంగములన్నియును బ్రిటిషు రాజ్యమునందువలె స్థాపింపఁబడి ఈయమాత్యవర్యుని ప్రజ్ఞాకౌశలములచే బాగుగ నడిపింపఁబడినవి. ఇటీవల బ్రిటిషుపరిపాలకుల కొసంగఁబడిన బీరారు రాష్ట్రములను నైజామునకుఁ రాఁబట్టవలయునని వీరు విశేషము శ్రమపడిరి. సర్ సాలరుజంగుగారి ప్రభుభక్తియును, దూరదృష్టియును, రాజనీతిపరిజ్ఞానమును, సత్యప్రియత్వమును, స్వాతంత్ర్యమును శ్లాఘనీయములు. ఈమహనీయుండు 1883 లోఁ గీర్తిశేషుండయ్యె.

మహారాజా సర్ కిషన్ప్రసాద్ బహదూరు.

నైజామురాజ్యములో మంత్రిపదవి మొదటిదిగను పేష్కారపదవి రెండవదిగనున్నది. చందూలాల్ వంశజులు సామాన్యముగ పేష్కారుపదవిలో నుండువారలు. వారివంశజులైన మహారాజా కిషన్ప్రసాదు బహద్దూరుగారికి 1902లో మంత్రిత్వపదవి లభించినది. ఇప్పటికిని వీరాపదవినిఁ జూచుచున్నారు. వీరికాలమున రాజ్యాంగపద్ధతులలో ననేకములైన మార్పులుసేయఁబడి దేశమభివృద్ధినిఁ గాంచుచున్నది.

దర్భంగ మహారాజుగారు.

సర్ రామేశ్వరసింగు గారీసంస్థానమునకు 1898లో నధిపతియయ్యెను. ఈభూములు పూర్వము జనకమహారాజుచేఁ బాలింపఁబడిన మిథిలారాష్ట్రమునకుఁ జెందియున్నవి. విస్తీర్ణము 2,110 చదరపుమైళ్ళు. ఆదాయము రూ. 32,00,000. దర్భంగమహారాజులు బ్రాహ్మణవంశజులు. ప్రస్తుతము దీనికధిపతిగనున్న రామేశ్వరసింగుగారు విద్యాధికులు, దేశభక్తిపరాయణులు, హిందూమతాభిమానులు. వీరిదివరలో జరిగిన సనాతన ధర్మమతసభల కగ్రాసనాధిపత్యమును వహించిరి.

బర్ద్వాను మహారాజుగారు.

ఈసంస్థానము వంగదేశమునందుఁగలదు. పరిమితి5000 చదరపుమైళ్లు. బ్రిటిషుపరిపాలకులకు సాలుసరి రూ35,00,000 భూమిసిస్తు చెల్లించబఁడుచున్నది. అందరి భూస్వాములలో నీమహారాజధికమైన భూమిసిసును

కల్పించుచున్నాడు. ప్రస్తుతమధికారమును వహించు మహారాజాధిరాజ విజయచందమహతబుగారు 1903లో నధికారభారమును బూనుకొనెను. సర్ ఆండ్రూ ఫ్రేజరు గారినొక సర్వఘ్నుడు చంపఁబూనినపుడీ మహారాజడ్డప డుటచే వీరు ప్రసిద్ధికెక్కిరి. సార్వభౌమిక శాసననిర్మాణస భలో భూస్వాములకు ప్రతినిధిగనున్నారు. వీరు రాజ భక్తితత్పరులు. ప్రజాస్వాతంత్ర్యవాదములకుఁబరాఙ్ముఖు లు. ప్రస్తుత దేశస్థితిలో హైందవులారంభోచితనిర్బంధకవిద్య కుఁ దగరని వీరిమతము. వీరిప్రసంగములవలన వీరికిఁగలీన వంశజాతాభిమానమధికముగఁ గలదని తేలుచున్నది.

సర్ విలియం వెడ్డరుబరన్:— వీరలహాబాదులో జరిగిన దేశీయమహాసభ కధ్యక్షులుగనుండి హిందువుల కును, మహమ్మదీయులకును, యూరపియనులకును వారి పరస్పరస్నేహభావము దేశాభివృద్ధికి ముఖ్యమని హితో పదేశమునుఁజేసిరి. వీరువృద్ధియ ప్రయాసములకోర్చి యిం గ్లాండునందు హైందవుల పక్షమునుబూని పనిఁజేయుచు న్నారు. వీరిచరిత్ర మాంధ్రపత్రికలో ప్రచురింపఁబడినది.

ఏ. ఓ. హ్యూముగారు:— దేశీయమహాసభాస్థాపన మునకు వీరు ముఖ్యకారకులు. వృద్ధావస్థలోనున్న వీరి ప్పటికిని హైందవజాతీయ పక్షవాదముల నింగ్లాండులో వ్యాపింపఁజేయుటకై పాటుపడుచున్నారు. రాజకీయవ్యవ హార స్వతంత్రాభివృద్ధికి దార్జన్యము తగదనియును శాం తిమార్గాను గమనమావశ్యకమనియును వీరేటేట హైం దవులకు హితోపదేశమునుం జేయుచున్నారు. వీరివంటి యాంగ్లేయ పౌరప్రముఖులు కొందరుండిన హిందూదేశ పాలనము సులభసాధ్యమగుచున్నది.

గౌరవనీయులగు గోపాలకృష్ణ గోఖలెగారు.

దేశసేవనుఁజేయఁ గంకణమునుఁ గట్టుకొనినవారి లో నిపుడు గోపాలకృష్ణ గోఖలేగారికి మించినవారులేర నుట యతిశయోక్తిగాదు. స్వభావ మతిసౌమ్యము. జ్ఞా నమతివైశాల్యము. యుక్తాయుక్తవివేచన మతిసూక్ష్మము. వాగ్ధోరణియనర్గళము. భాషాపాండిత్యము సహజము. ఉ త్సాహమత్యంతము. దురభిమానమత్యల్పము. దేశాభిమా నము గాఢము. వినయము స్తవనీయము. స్వభావమతి గంభీరము. భావన లత్యుదారములు. ఇట్టి సద్గుణరాశికిఁ బ్రామాణ్యుఁడుగా నెన్నఁదగిన గోఖలెగారేరి పొగడ్తల కుఁదగరు? గోఖలేగారు 1866లో జన్మించిరి. తలిదండ్రు లు శ్రీమంతులుగాకున్నను విద్యనుఁజెప్పించిరి. 1884 లో బి. ఏ., పరీక్షలోఁ గృతార్థులైరి. ఆయేడె దక్షిణవిద్యా సంఘములో నొకసభికుడుగఁ జేర్చుకొనఁబడిరి. ఈసంఘ సభికులాసంఘమునకు సంబంధించిన విద్యాలయములలో నెలకు రూ. 75ల వేతనమునుఁ దీసికొనుచు నిరువదేం డ్లుపాధ్యాయులుగ నుండవలయును. 1902 వ సంవత్సర మువరకు వీరు ఫర్గుసను కళాశాలలో నుపాధ్యాయులుగ నుండిరి. మొదట నాంగ్లేయభాషను గణితశాస్త్రమునుఁ గఱపుచుండిరి. పిమ్మటఁ జరిత్రమును నార్థికశాస్త్రమును నేర్పుచుండిరి. వీరు విద్యార్థులకిచ్చిన యార్థికశాస్త్రోప న్యాసములు శాస్త్రజ్ఞులచేఁ గొనియాడఁబడుచున్నవి. ఈ సమయమున ధీసంపన్నుఁడు మహాదేవ గోవిందరానడెగా రు మహారాష్ట్రులలోనే కాక హైందవులలోనెల్లఁ బూ జ్యుడుగ నెంచఁబడుచుండెను. గోఖలెగారీగురువర్యుని పాదకమలసన్నిధిని నార్థికశాస్త్రవిచారణల నభ్యసించె ను. ఈశిక్షణమె తనయార్థికశాస్త్ర పరిజ్ఞానమునకుఁ గా రణమని గోఖలెగారనేకసారులు నుడివియున్నారు. ఫర్గు సన్ కళాశాలలో నుపాధ్యాయుడుగ నుండినకాలములో నీవిద్యాభిమాని గ్రామగ్రామములకుఁబోయి రెండులక్ష లరూప్యములను యాచించి తెచ్చి కళాశాలాధిపతులకు స మర్పించెను. ఈబుద్ధిశాలి పునహాలోనుండు సార్వజనిక సభచేఁ బ్రచురింపఁబడు పత్రికకుఁ గొంతకాలమును సుధా రపత్రికకు నాలుగేండ్లును సంపాదకత్వమును వహించెను. ఇపుడు జ్ఞానప్రకాశయను దైనిక వార్తాపత్రికకు సం పాదకుడుగ నున్నాడు. 1897 లో వెల్బికమిషనులో సాక్ష్యమిచ్చుటకింగ్లాండుకుఁ బోయియుండెను. అచ్చట నుండగాఁ దనమిత్రులు వ్రాసిన జాబులలోని సంగతులు కొన్నియాంగ్లేయ వార్తాపత్రికలలో బ్రచురింపించెను. వీటిని ధృవపఱచుటకుఁ దగిన యాధారములేమింజేసి గోఖలెగారు క్షమార్పణను వేడిరి. ఇందువలనఁ గొంద రుమహారాష్ట్రులకు వీరిపైనసూయభావము జనించిన

దికాని పార్లిజ్ఞులకు వీరియాచరణము సరసముగనున్న దని తోచకమానదు. 1900-1901లలో వీరుబొంబాయి రాష్ట్రశాసనసభలో సభ్యులుగనెన్నుకొనఁబడిరి. 1902 నుండి నిప్పటికిని సార్వభౌమిక శాసనసభలో సభ్యులుగ నున్నారు. 1905,1909 సంవత్సరములలో నింగ్లాండునకుఁ బోయి హిందూదేశ రాజ్యపద్ధతులనుగురించి యనేకము లైన యుపన్యాసంబులనిచ్చెను. మోర్లిప్రభువుగారు గోఖలెగారితో రాజ్యాంగ సంస్కరణములను గురించి సంప్రతించిరి. కాశీపురంబునజరిగిన దేశీయమహాసభ కధ్యక్షులుగనుండిరి. 1905లో వీరిచే పునహాపట్టణమునందు హిందూదేశ సేవకసమాజము స్థాపింపఁబడినది. ఆసామాజికులు వీరివలెనే స్వార్థత్యాగదీక్షనుఁ బూనిదేశసేవనుఁ జేయుచున్నారు. గోఖలెగారికిపుడు నలువదియైదేండ్లు గలవు. ఏడేండ్లకుముందు వీరికిఁ గళత్రవియోగము గలిగినది. కాని తిరిగి పెండ్లియాడక దేశారాధనకై దమయావచ్ఛక్తిని వినియోగించుచున్నారు. సార్వభౌమిక శాసననిర్మాణసభలోను మిగిలినచోట్లను వీరుచేయు ప్రసంగములు భావగర్భితములై రసవంతములై వినువారిమనంబుల నాకర్షించుచుండును. మహావక్తలని ప్రఖ్యాతిగాంచిన పార్లమెంటు సభానాయకుల సంభాషణములవలె వీరి ప్రసంగము లతిగంభీరములై యొప్పుచుండును.

గోఖలెగారు దేశమునకుఁజేయుచున్న సేవవర్ణనాతీతము. వారి పరమశత్రువులైనను వారి సదుద్దేశములను శంకింపరు. ప్రజలును పాలకులును వీరిని హిందూదేశమునకుఁ బరమహితమునుఁజేయుచున్న మహనీయుడని తలచుచున్నారు. అఖండప్రజ్ఞాకౌశలములకును, సాధుస్వభావమునకును, స్వార్థత్యాగమునకును, దేశభక్తికిని శ్రీ గోపాలకృష్ణ గోఖలెగారిజీవితము పరమప్రమాణము.

సర్ ఫిరోజిషా మెహతా.

వీరిచరిత్రము ఆంధ్రపత్రికయం దొకసారి వ్రాయఁబడినది. దాదాభాయి నారోజిగారయినపిమ్మట హిందూదేశ ప్రముఖులలో వీరు మొట్టమొదటివారు. ముప్పదిసంవత్సరములనుండి బొంబాయి పురపాలనాసంఘమందు నగరసేవచేయుచున్నారు. మూడుపర్యాయములధ్యక్షులైరి. రాజప్రతినిధిగారి శాసననిర్మాణ సభలో బొంబాయి ప్రతినిధిగ నుండెను. బొంబాయి శాసననిర్మాణసభలో నిరువది సంవత్సరములనుండి ప్రతినిధిగనున్నాడు. దేశీయమహాసభానాయకులలో నొకఁడు. అనఘక(?)గ్రావ నాధిపతిగగూడ నయ్యెను. ఈయనను బొంబాయినగరమున కనభిషిక్తాధిపతి అనిపిలుచుటయే ప్రజలకీయనయందున్న యనురాగాతిశయమును జూటుచున్నది.

రైటానరెబిల్ అమీరలిగారు.

వీరు కలకత్తాలో ఉన్నత న్యాయమూర్తిగానుండి యుపకారవేతనమును బుచ్చుకొని యింగ్లండునకువెళ్లి యొకయాంగ్లేయ యువతిని బెండ్లాడిరి. వీరు సర్వహిందుస్థాన మహమ్మదీయ సమాజనాయకవర్గములో నొక్కరు. లండనులోనున్న యానమాజమునకు వీరుకార్యదర్శి. వీరిన్యాయశాస్త్ర విద్యాపారంగతను మెచ్చి దొరతనమువారు వీరిని ప్రీవికౌన్సిలు సభికునిగాఁ జేసినారు. ఇండియాలోని యున్నతన్యాయస్థానములనుండి సీమకు వెళ్ళు అపీళ్ళను విచారించు ప్రివీకౌన్సిలులో వీరిపుడు తమసభ్యపదవిని నిర్వహించుచున్నారు.

శ్రీ ఆగాఖాన్ గారు.

షియాసున్నీయను తెగలలోషియా మహమ్మదీయులకీయన మతగురువు. హిందూదేశమహమ్మదీయ నాయకులలో నగ్రగణ్యుఁడు. సర్వహిందూస్థాన మహమ్మదీయ సమాజమున కధ్యక్షుఁడు. అలిఘడు మహమ్మదీయ విద్యాలయస్థాపనకై నిరంతర కృషిసలుపుచున్నవాడు. ఈయన ఉర్దుఆంగ్లేయభాషలలో మహావక్త. ఈయన హిజ్ హైనెస్సఆగాఖాన్ అనుపేరఁ బిలువబడుచున్నాఁడు. ఈయనచరిత్రము నాంధ్రపత్రికలో నొకసారి వ్రాసియుండినది.

గౌరవనీయులగు అలిఇమాంగారు.

గౌరవనీయులగు సింహాగారికిఁ దరువాత వీరురాజప్రతినిధిగారి కార్యనిర్వాహకసభలో న్యాయాంగమంత్రి పదవినందినారు.

కీర్తిశేషులైన బదురుద్దీన్ తయబ్జీగారు.

ఈయన 1844వ సంవత్సరము అక్టోబరునెల 8వ తేదిని జననమొందెను. బొంబాయి యెల్ఫిన్‌స్టన్ కళాశాలలోఁ జదివి తరువాత నింగ్లండు దేశమునకు వెళ్లి, న్యాయవాది పరీక్షనిచ్చి, మరల హిందూస్థానమునకు వచ్చి బొంబాయి యున్నతన్యాయస్థానములో న్యాయవాదిగఁ బ్రవేశించి, 1895వ సంవత్సరమున న్యాయాధీశపద

వి నలంకరించెను. ఈయన యుత్తమన్యాయవాదియు ప్రజాహితవాదియుగానుండెను. ఒకపర్యాయము దేశీయ మహాసభ కగ్రాసనాధిపత్యమును వహించి దేశీయనాయకులలోఁ బూజ్యస్థానమును గడించెను. మహమ్మదీయ సంఘ సంస్కర్తలలో నీయనయొక్కఁడు. తమకుమార్తెల నింగ్లండు దేశమునకుఁ బంపి విద్యనుచెప్పించినవారిలో నీయన పేరు ప్రసిద్ధిఁగాంచినది. తనకుటుంబములో ఘోషాపద్ధతిని మాన్పించిన మహమ్మదీయనాయకుఁ డీతఁడు. 1906 వ సంవత్సరము ఆగస్టునెల 19 వ తేదినాఁడు హృద్బాధవలనఁ గీర్తిశేషుఁడయ్యెను.

సర్ నారాయణ గణేశచంద్రావార్కరుగారు.

ఈయన ప్రస్తుతము బొంబాయి హైకోర్టులో న్యాయాధీశుఁడుగ నున్నాడు. సంఘసంస్కరణసభకు ప్రధానకార్యదర్శి. బ్రహ్మసమాజీకుఁడు. విద్యార్థులకయి బొంబాయిలో విస్తారము పాటుపడుచుండును. మంచివక్త. దేశీయ మహాసభకొకపర్యాయము అగ్రాసనాధిపతిగ నుండెను. ఈయన చరిత్ర ఆంధ్రపత్రిక యందొకసారి ముద్రితమైయుండెను.

దిన్షాయెడల్జి వాఛాగారు.

ఈయన పార్సీ కులశిరోమణి. బొంబాయినగరవాస్తవ్యుఁడు. ఆర్థికవిషయములో నధిక కృషిఁజేయు వాడు. బొంబాయిలో వర్తకవ్యాపారములను జరుపుచున్నాఁడు. బొంబాయి పురపాలనా సంఘములో నొకసభ్యుఁడు. పూర్వమొకపర్యాయ మీయన దేశీయ మహాసభ కగ్రాసనాధిపత్యమును వహించియుండెను.

మహాదేవ గోవిందరానడిగారు.

ఈయన మహారాష్ట్రబ్రాహ్మణుఁడు. బొంబాయి హైకోర్టులో న్యాయాధిపతిగనుండెను. దేశీయసంఘసంస్కరణసభను స్థాపించెను. మిక్కుటమయిన దేశభక్తికలవాఁడు. మహారాష్ట్రులచరిత్ర, హిందూదేశార్థికచరిత్ర యనుగ్రంథములను ఇంగ్లీషుభాషలో వ్రాసెను. గోఖలేగారికిగురువు. వీరిచారిత్రమాంధ్రపత్రికయందొక పర్యాయము ముద్రింపఁబడెను.

న్యాయమూర్తి అసుతోషముఖర్జీ సి. ఎస్. ఐ. గారు.

ఈయన కలకత్తా ఉన్నతన్యాయస్థానములో న్యాయాధిపతి. కలకత్తా విశ్వవిద్యాలయమున కుపాధ్యక్షుఁడు. తన వితంతు కుమార్తెకుఁ బునర్వివాహముఁజేసి సంఘసంస్కరణమును బోషించినవాఁడు. ఈయన యోగ్యతాగుణములకు మెచ్చి దొరతనమువారీయనకు సి. ఎస్. ఐ. అను బిరుదమునిచ్చి సత్కరించినారు.

హిందూదేశసేవకసమాజము:— ఈసమాజము గౌరవనీయులగు గోపాలకృష్ణ గోఖలేగారివలన 1905 లో స్థాపింపఁబడినది. దేశసేవనే దీక్షగావహించి యావజ్జీవమును పరులసేవకై యర్పించు దేశపుత్రులిందులోఁ జేర్చుకొనఁబడుచున్నారు. ఆసభలోఁ బ్రవేశించువారు మతజాతికులభేదములఁ బాటింపఁగూడదు. ఈసమాజములోఁ జేరినతోడనే యయిదుసంవత్సరములవరకు దేశసేవా సంబంధములగు వ్యవహారములలో వారుశిక్షితులగుదురు. తరువాత నాయాప్రాంతముల యవసరములనుబట్టి రాజకీయోపన్యాసముల నిచ్చుటకును, దేశీయమహాసభాకూటముల నచ్చటచ్చట స్థాపించుటకును, క్షామబాధా నివారణకార్యములను నిర్వహించుటకును, నిమ్నజాతుల నుద్ధరించుటకును, సంఘసంస్కరణ మొనరించుటకును, విద్యను వ్యాపింపఁజేయుటకును, వీరుపంపఁబడుచున్నారు. దీనిని గురించిన చిత్రపటమునందు చెన్నపురి, వంగదేశమహారాష్ట్ర, పాంచాలాది సర్వప్రాంతములవారునుగలరు. స్వలాభమునకయి యీసామాజికుడు గడించునది యొకడబ్బైనను లేదు. తమ దేహబలమును, బుద్ధిబలమును, విద్యాబలమును, దమసర్వస్వమును దేశసేవకై వీరువినియోగించుచున్నారు. వీరందరును పునహాలోని ముఖ్యాధికారియాజ్ఞలకు లోఁబడి పనిచేయుచుందురు. వీరుదేశక్షేమమునకయి ముఖ్యావసరములగు పనులను నిర్వహించుటకు సర్వకాల సర్వావస్థలందును సంసిద్ధులుగానుండి తమజీవనమును పావనము చేసికొనుచున్నారు.

నిలుచున్నవారు:— ఎడమవైపునుండికుడివైపును.

1. ఎస్ రామచంద్రరావుగారు బి. ఏ. 2 కె. ఆర్॥ రాయికర్ గారు. 3. సి. ఎస్. దేశ్లే. బి. ఎ. గారు. 4. ఎన్. రంగనాథం బి. ఏ. గారు. 5. వి. వి. ఎ. బర్వేగారు. 6. ఎల్. వి. క్షైకినిగారు. 7. ఎస్. హెచ్. హుస్సెన్ గారు. 8. కె. పి. కౌల్ బి.ఏ. గారు.

కుర్చీలలోఁ గూరుచున్నవారు.

1. ఎన్. ఎం. జోషిగారు బి. ఏ. 2. ఎస్. ఏ. బాలకృష్ణ

య్యరుగారు. 3. ఎ. వి. పట్వర్ధన్ గారు బి. ఏ. 4. వి. ఎస్. ఎస్. శాస్త్రిగారు. బి.ఏ. 5. గౌరవనీయులగు జి. కె. గోఖలే గారు సి. ఐ. ఇ. 6. ఎస్. ఎ. ద్రవిడ్ ఎం. ఏ. గారు. 7. జె. కె. దేవధర్ గారు. ఎం. ఏ. 8. హెచ్. ఎస్. కుంజ్రుగారు బి. ఏ బి. ఎస్. సి. 9. యు. పి. బానర్జీగారు బి. ఏ.

నేలమీాదకూరుమన్న వారు

1. బి. ఎం. ఆనందరావుగారు బి. ఎ. 2. డి. వి. వెలంకరు గారు. 3. వి. వెంకటసుబ్బయ్యగారు బి. ఎ. 4. కె. బానుగారు. 5. వి. ఎస్. తివారిగారు ఎం ఎ. 6. ఎస్. జి. వేజుగారు బి. ఎ.

పునహాలోని హిందూవితంతు శరణాలయము.

ఈశరణాలయము పునహాలో ప్రొఫెసర్ కర్వేయను మహారాష్ట్ర బ్రాహ్మణునిచే స్థాపింపఁబడి నేఁటికి దాదాపు పదిసంవత్సరములైనవి. నేటికిఁ రమారమి 120మంది వితంతువు లిందున్నారు. ప్రొఫెసర్ కర్వేగారు దేశసేవా తత్పరులగు కొందరు మహనీయులచే నెల కొల్పఁబడిన ఫర్గుసన్ కళాశాలలో గణితశాస్త్రోపన్యాసకుఁడై నను, దమకచ్చట లభించు 50 రూప్యముల వేతనముతోఁ దృప్తిని గాంచి యుండుటె వారి స్వార్థత్యాగమునకు నిదర్శనము. అట్టి వారిచే స్థాపింపఁబడిన శరణాలయములో వితంతువులకుఁ బెండ్లిండ్లు చేయుటే ముఖ్యోద్దేశముకాదు, కానివారికి [illegible], [illegible], వైద్యము, శిశూభ్యసనము, ఉపమూతావృత్తి మొదలగు స్వతంత్ర జీవనోపాయములను నేర్పి, వారిస్థితిని సర్వవిధముల బాగుపరచుటయె ముఖ్యమైన సంకల్పము. పి[illegible]హము లాడువారు కూడఁ గొందరుకలరు. అచ్చట కులభేదముల పట్టింపు పూర్తిగఁ గలదు. ఏకులము వారాకులమునకుఁ జేరిన స్థలములో వండుకొని భుజించుచున్నారు. పూర్వనాగరిక కోటిలో జేరినవారు గూడ నిరభ్యంతరముగఁ దమబిడ్డలను చదివించుట కచ్చటికిఁ బంపుచున్నారు.హిందూ దేశస్థులు చేయుధనసహాయము వలననే యాశరణాలయము నడచుచున్నది. ఈశరణాలయ మందిరము పునహాకు సమీపము నందున్న హింగణెబుద్రూక్ అనుచోట నెల కొని యున్నది. దీనికి సంబంధించిన చిత్రపటములో మూఁడవపఙ్త్తి కుర్చీలపైఁ గూర్చుని యున్న ముండిత వితంతునారీమణులు దేశసంచారముచేయుచు, నుపన్యాసము లిచ్చుచు, శరణాలయము నకై ధనమును గూర్చుచున్నారు. ఆంధ్రపత్రికలో నీశరణాలయమును గురించి పలుమారు ప్రస్తాపింపఁ బడియున్నది. అద్వితీయమగు నీశరణాలయమును స్థాపించిన కర్వేగారికిని, వారికి సహాయపడు వారికిని, పరమాత్మమేలుచేఁ గూర్చుఁగాత.

ట్రాన్స్వాలు భారతీయులు.

ట్రాన్స్వాలు దేశములో దెల్లవారు ప్రవేశించిన తరువాత వారి సేవావృత్తి కొరకచ్చట మన నల్లవారు కావలసి వచ్చిరి. వేలకొలఁది మన వారచ్చటికిఁ బోగా వారికిఁ దగిన యాహార పదార్థాదుల నమ్ముటకును, మరియు నానావిధ వాణిజ్య వ్యాపారములను జరుపుటకును మనదేశీయు లిచ్చటినుండి యనేకులు వెళ్లి యచ్చట నివసింపఁ బూనిరి. అచ్చటి తెల్లవారు బోయరు యుద్ధమునకుఁ దరువాత మన నల్లవారిపై మత్సరమూని,యచ్చటి నుండి వారిని దరుమఁగొట్టుటకై బహువిధ ప్రయత్నములను జేయుచున్నారు. ఆప్రయత్నములలో వారు మనవారిని నష్టకష్టములకుఁ బాల్పడఁజేయుట యొకటి. అచ్చట తెల్లవారిహింస యధికమైనంత మనవారిలో నైకమత్యముతత్సమానముగానధికమగుచున్నది.వారున్యాయము నుబడయుటకొరకు పోరాడుచున్నారు.దీనినిగురించినచిత్రపటము ఇటీవలట్రాన్స్వాలునుండి వెడలఁగొట్టఁబడినభారతీయులనుగలది. ఇదివారుచెన్నపురిలోనున్నపుడు దీయఁబడినది. వీరిలోహిందువులు మహమ్మదీయులు క్రైస్తవులందరును జేరియున్నారు.

పిఠాపురమురాజాగారి యనాథ శరణాలయము.

ప్రస్తుతము పీఠికాపురము నేలుచున్న శ్రీరాజారావు వేంకటకుమార మహీపతిసూర్యారావు బహద్దరుగారిచేఁ గాకినాఁడపురవరమున స్థాపింపఁబడినదీ యనాథ శరణాలయము. ఇది స్థాపనము గాంచి దాదాపు రెండుసంవత్సరములుగా వచ్చినది. దీని కొరకయి దానచణులగు రాజాగారు సెలవు చేసినట్టి సొమ్ము వేలకొలఁది కలదు. ఇంకను వీరు వ్యయము చేయనెంచినదియు నెంతయొకలదు. ఇచ్చట నాంధ్ర దేశములోని దిక్కుమాలిన పసిపిల్లలకునాహారాదిన దుస్తోపచారములతో విద్యాబుద్ధులొసగ

బడుచున్నవి. దీనికయి క్రొత్త భవనమొకటి సిద్ధమగు చున్నది. పట్ట పరీక్షలో గడదేరి, చెన్నపురిలో నొకయున్నతోద్యోగము నందుండిన వి. పి. రాజు గారీశరణాలయమునకుఁ బైవిచారణకర్త. ఆంధ్రదేశము నందంతట ను సంచారముచేసి, యనాథలగు పిల్లలను బోగుచేయు మహాకార్యమును పిళ్లారిసెట్టి సీతారామయ్యగారు నిర్వహించుచున్నారు. ఇచ్చటనున్న బిడ్డలకు స్వతంత్ర జీవనోపాయ సాధనములగు కృషికర్మ లనేకములు నేర్పబడు చున్నవి. దాన కర్ణులని సుప్రసిద్ధిఁ గాంచుచున్న శ్రీపీఠికాపుర సంస్థానాధీశులు ఈశరణాలయమును స్థాపించి యాంధ్ర దేశీయుల కృతజ్ఞతకుఁ బాత్రులైనారు.

కాకినాడ స్త్రీవిద్యాభి వర్ధనీ సమాజము.

ఈసమాజము కాకినాడ పురములో నెల కొని యున్నది. హిందూత్తమజాతి కులీనస్త్రీలు స్వసంఘ, స్వకీయాభి వృద్ధికయి, యీసమాజమున నుపన్యాసాదులనిచ్చుచు, సద్గ్రంథ పఠనమును జేయుచున్నారు. ఈ సమాజికులలోఁ గొందరు నారీమణులీ సంవత్సరాది సంచికకు వ్యాసములను వ్రాసి మమ్ము గౌరవించినారు.

మహానందీశ్వర దేవాలయము.

కర్నూలు మండలములోని నంద్యాలునకుఁ బది మైళ్ళదూరమున నాగ్నేయభాగమున మహానందీశ్వరాలయముగలదు. నల్లమలకొండలలో నీటిబుగ్గలనేకములుగలవు. వాటిలో మహానందిదగ్గరనున్నది శ్రేష్ఠమైనది. ఈ నీటిబుగ్గవచ్చుమార్గములో నొకదేవాలయము గట్టఁబడినది. ఈనీరు శివలింగము క్రిందుగాఁ బ్రవహించునటులు చేయఁబడి నందిముఖమునుండి నొకకొలనులోఁ బ్రవేశించునటు లేర్పాటుచేయఁబడినది. ఈకొల నయిదడుగుల లోతును ముప్పదడుగుల చతురశ్రాకారమును గలిగియున్నది. కొలనులోని నీరొకవైపునుండివచ్చును రెండవవైపునుండి నిర్గమించుచు నందియాలు తటాకమునకుఁ బారుచుండును. ఈనీటి యానారమునఁ గదళీవనంబులును, తమలపాకుతోటలును, చెరుకుతోటలును నలుదిక్కులవర్ధిల్లును న్యాప్రదేశమతి మనోహరంబుగనుండును. కొలనులోని నీరు పరిశుభ్రముగను, కించిదుష్ణముగను, తక

మువరకునునుండుటంజేసిస్నానమాహ్లాదకరముగనుండును. ఈచిత్రపటములో మహానందీశ్వరాలయమును యాత్రికులుకొలనులోస్నానముజేయుటయునుఁజూపఁబడినది.

తాజమహల్ దివ్యమందిరము.

ఈప్రపంచములోఁ గల యద్భుత సప్తకములోఁజేరిన యీదివ్య మందిరము, పూర్వము మొగలాయిచక్రవర్తిగా నుండిన షహాజహానునిచే నిర్మింపఁబడినది. ఇది యాచక్రవర్తి యొక్క యర్థాంగ లక్ష్మిగా నుండిన ముంతజ్ మహల్ నారీమణి యొక్క కళేబరము భూస్థాపితమును గాంచిన స్థలము. కోట్లకొలఁది ధనమును వ్యయముచేసి యాచక్రవర్తి యీదివ్య భవనమునుపరుణస్ఫటికశిలలతో నిర్మింపఁజేసెను. దీని నిర్మాణనైపుణ్యమిప్పటికిని లోకము నాశ్చర్యమగ్నము గావించుచున్నది. ఏకపత్నీ వ్రతోత్కృష్టతను, తన దాంపత్య పరస్పరానురాగమును షహాజహాను చక్రవర్తి లోకమునకీ విధమున జాటి చూపినాఁడు. ఈమందిరము యొక్క యంతర్భాగము 29 వ పేజిని ముద్రింపఁబడినది. అందుఁగానవచ్చు నున్నతాసనము క్రిందనే ముంతజుమహల్ చక్రవర్తిని యొక్క కళేబరము భూస్థాపితమైనది.

విక్టోరియా టర్మినసు రయిలుస్టేషను, బొంబాయి.

ఈచిత్రపటమును చూచినవారికి యీస్టేషనెటువంటిదో బోధపడఁగలదు. ఇందు 6 ప్లాటుఫారములు గలవు. దినమునకు హిందూస్థానము నందన్నిచోట్లకును 50 రయిలుబండ్లయినను బయలుదేరివెళ్లుచుండును. కళ్యాణినుండి వచ్చిపోవుబండ్లకు లెక్కలేదు పూనానుండివచ్చుతపాబండ్లుగాక వివిధదేశములకయినుతపాబండ్లు దినదినము వెళ్ళివచ్చుచుండును. ప్రతిదినమును సుమారు 10,000 మంది ప్రయాణీకులు ఎక్కిదిగుచుందురు ఈభవనమందు జి. ఐ. పి. రయిలుకంపెనీవారి ప్రధానకార్యస్థానమున్నది, వారిధనాగారమిందుగలదు. ఇది నగరమధ్యమందు గొప్పను యిదానమున కెదురుగానున్నది. బొంబయినగరము నలంకరించుచున్న సుందరమందిరములలో నిదియొకటి.

బొంబాయిపట్టణ పాలనా సభామందిరము.

ఈమందిరము 11,19,969 రూ॥లు వెచ్చించినిర్మింపబడినది. బొంబాయినగరరాజము నలంకరించుచున్న

దివ్యసుందరభవనంబులలో నిదియొక్కటి. బొంబాయిపుర పాలనాసంఘమువారికి 1 కోటి 20లక్షలు సాలుకు వసూలగుచున్నవి. ఇండియాలోని మునిసిపాలిటీలలో నిది మొట్టమొదటిది. అట్టిసంఘమునకిట్టి మందిరము ఎంతయు తగియున్నది.

శ్రీ కాళహస్తి.

ఈపుణ్యక్షేత్రము ఖ్యాతిగాంచిన శివక్షేత్రములలో నొకటి. దీనిచరిత్ర మాంధ్రపత్రికలోఁ బ్రచురింపఁబడినది.

చిదంబరము.

చిదంబరము దక్షిణ హిందూస్థానములోని పుణ్యక్షేత్రములలోఁ బ్రసిద్ధిగాంచినది. దేవాలయ గోపురాదులు 39 యెకరములస్థలము నాక్రమించుకొని యున్నవి. నాటుకోటిసెట్టులు విశేషధనవ్యయమునుఁజేసి వీటిని పునరుద్ధారణమునుఁజేసిరి. ప్రాకారాంతర్భాగమున సహస్రస్తంభమంటపమును సోపానాలంకృతంబైన తటాకమును సుందరమైన దేవాలయగోపురాదులునుగలవు. గర్భగుడిలో నాకాశలింగముగలదు. దీనినే చిదంబరరహస్యమందురు. తెరనెత్తినపుడు గుడిలో నేమియును గనుపించదు. చిదంబరదేవాలయము శిలానిర్మిత చిత్రశోభిత మైహిందువుల శిల్పిరచనానైపుణ్యమునకు నిదర్శనముగనున్నది.

గన్నవరం ఆక్విడక్టు

గోదావరినదీజలమును పంటకాలువలకై వినియోగించుటకే ఆనకట్ట గోదావరిజిల్లాలంకలగన్నవరంవద్ద కట్టఁబడినది. దీనికి కొన్నిలక్షలరూప్యములు వ్యయమయినవి. ఈయానకట్టచూడవలసిన చిత్రములలో నొక్కటి.

శ్రీరంగము.

ఈపుణ్యక్షేత్రము విష్ణుక్షేత్రములలో సుప్రసిద్ధమైనది. తిరుచునాపల్లి కనతిదూరమున కావేరీతీరమున నున్నది. వైష్ణవభక్తాగ్రేసరుండైన శ్రీరామానుజులీక్షేత్రమున చిరకాలము నివసించియుండెను. ముక్కోటి ఏకాదశీదివసంబున యాత్రికు లసంఖ్యాకముగ శ్రీరంగనాయకస్వామిని సేవింపఁజనుదెంచెదరు. ఈదేవాలయమున కేడు ప్రాకారములుగలవు.జనులీప్రాకారంబులనడుమనిండ్లలోని వసించుచుందురు.స్వామికనేకాముల్యాభరణములుగలవు

జటప్రోలు రాజాగారు.

వీరునిజాం రాజ్యములోనున్న జటప్రోలు సంస్థానాధీశులు. ఆంధ్రభాషాపోషకులు. దాతలు. వేటాడుటయందు మంచిప్రజ్ఞకలవారు, వీరిసమార్తయు వేటాడుటయం దాసక్తికలది. ఈమెపులిమీద నెక్కియుండగా దీయఁబడిన రూపపటము నీసంచికలో ముద్రింపఁబడినది.

శ్లో॥ కింవాశనేన ధనేన వాజికరిభిః ప్రాప్తేన రాజ్యేనకిం
కింవాపుత్రకళత్ర మిత్రపశుభిర్దేహేనగే హేనకిం।
జ్ఞాత్వైతత్ క్షణభంగురం సపది రే త్యాజ్యం మనోదూరతః
స్వాత్మార్థం గురువాక్యతో భజ భజ శ్రీపార్వతీవల్లభం॥

పార్వతీ పరమేశ్వరులు పురాణదంపతులు. పార్వతిని సతిగాఁ బడయుటకై పరమేశ్వరుడు తపంబొనరించెను. పశుపతినిఁ బతినిగాఁ బడయుటకై గౌరియునుఁ దపంబొనరించెను. పార్వతినిఁ బరమేశ్వరు డర్ధాంగినిగా గ్రహించెను. ప్రకృతిపురుష సంయోగము సృష్టికిఁగారణము. శివుడు కామవర్జితుడు, వైరాగి. పార్వతి వైరాగిని వరించి ధన్యతనుగాంచెను. బుద్ధి ఆత్మోపయోగార్థమై వినియోగింపఁబడిన వారి జన్మము ధన్యత్వమునొందును. మఱియు పార్వతీ పరమేశ్వరులవంటి దాంపత్యమిహపరసుఖములకు సాధనభూతము.

గౌతమ బుద్ధుడు.

ఈమహానుభావుఁడు ఈదేశమున 2600 సంవత్సరములకు ముందుజననమొంది యహింసను, స్వార్థ త్యాగమును బోధించినవాఁడు. ఈయననుగురించి విశేషముగ నీసంచికలోని బుద్ధజయంతి వ్యాసమున వ్రాసియున్నది.

సుజాతయను నారీమణి బుద్ధ సత్వమను వృక్షమును బూజించుటకై వచ్చి, యావృక్షమునకు నివేదనముగా నర్పించిన పాలను, ఆచెట్టుక్రిందఁ గూర్చుని యుండిన బుద్ధుఁడు త్రాగి, బోధ తత్వజ్ఞానమును బడసినది యిందలి చిత్రపటములలో నొక్కటి కలదు.

ఏసుక్రీస్తు.

క్రైస్తవ మతస్థాపకుడు. 2000 సంవత్సరములక్రిందట పాలిస్థీనియందుదయించి మతబోధఁజేసెను. ఈయనఆసియాఖండవాసి. పాపసముద్రములో మునిఁగియున్న మానవులపై కనికరముంచి పరమాత్మ ప్రత్యేకముగాఁదన ప్రియపుత్రుఁడగు నీయనను లోకమునకంపెనని క్రైస్తవులు నమ్ముచున్నారు. మానవకోటిచేసిన పాపము

కయి పరిహారముగాఁ దమరక్షకుఁడు తనప్రాణములను శిలువమీఁద గోలుపోయినాఁడని వారివిశ్వాసము. సర్వజనసమత్త్వము, ప్రేమ, భ్రాతృవాత్సల్యతయనుసిద్ధాంతములనునీమహాపురుషుఁడెడతెగక బోధించెను. ఇప్పుడు భూలోకమందలి మానవులలో సగముపాలు క్రైస్తవమతావలంబకులు. అఖండసామ్రాజ్యములనేలు రాజ్యాధిపతు లకును, నీతనినామము సంస్తవనీయమైనది. ఈసంచికలో నీయనమత మునుగురించి రెండువ్యాసములున్నవి.

శ్రీ రా మ కృ ష్ణ ప ర మ హం స.

ఈయన వంగదేశవు బ్రాహ్మణుడు. సన్యాసదీక్షను వహించి నవీనవేదాంతమును దమశిష్యవర్గమునకు బోధించెను. ఈయన కేవల భగవద్భక్తుఁడు. ఉపమాన పూర్వకమైన యీయన గారి సద్బోధనలు హృదయంగమములు. లోకప్రఖ్యాతిని బడిసిన స్వామి వివేకానందులు వీరి శిష్యవర్గములోఁ జేరినవారు. వీరిమతము అమెరికా మున్నగు విదేశములలోఁగూడ వ్యాప్తిని గాంచుచున్నది.

శ్రీజగద్గురు సచ్చిదానంద భారతీనృసింహ స్వాములు.

వీరాదిశంకరుల పీఠమును బ్రస్తుత మలంకరించు స్వాములు. వీరు విద్యావంతులు సద్గుణసంపన్నులు జగత్పూజ్యులు. పూర్వమిది ఋష్యశృంగునియాశ్రమమని తలంచఁబడుచున్నది. ఈమఠమునకు శృంగేరిపట్టణమును 249 గ్రామములునుగలవు. విద్యారణ్యస్వామి దీనికిఁబూర్వము మఠాధిపత్యమును వహించెను.

ఈ శ్వ ర చం ద్ర వి ద్యా సా గ రుఁ డు.

ఈయనయు వంగదేశీయుఁడు. ఉత్తమ కులీన బ్రాహ్మణుఁడు. 20 ఏండ్ల ప్రాయములోనె సంస్కృతమున నఖండ పాండిత్యమును గడించి, పద్యగద్యరచనలలో బహుమతులఁ బడసెను. 5 ఏండ్ల కాలములో నాంగ్లేయ భాషలో విద్వాంసుఁడయ్యెను. ఈయన తల్లియగు భగవతీ దేవి ప్రేరణనుబట్టి వితంతూద్వాహము శాస్త్రసమ్మతమని సిద్ధాంతీకరించి, స్వయముగఁ దానే వితంతు వు నర్వివాహములను జేసెను. ఆధారములను జూపి, దానికి బ్రోత్సాహ మొనఁగెను. ఈయన విద్యాసాగరుఁడే కాక, దయాసాగరుఁడు కూడనయి, యెందరి యాపన్నుల దుఃఖములనో తీర్చిన మహాఘనుఁడు. ఈయన అనేకగ్రంథకర్త. స్వార్థత్యాగి. సత్యప్రియుఁడు. ఈయనగారు1891 వ సంవత్సరమునఁ గీర్తిశేషుఁడయ్యెను.

స్వా మి ద యా నం ద స ర స్వ తి.

ఈయన కత్తివాడలో జనన మొందినయుదీచిబ్రాహ్మణుఁడు. 20 ఏఁట సన్యాసముకు గైకొని వివిధక్షేత్రములఁదిరిగి, యనేకులవద్ద విద్యనభ్యసించి, తనకాలమునఁ దనవంటి పండితుఁడు లేఁడను నంతటి గొప్ప విద్వాంసుఁడయ్యెను. ఈయన ఆర్యసమాజమను వైదిక మతమును స్థాపించెను. ఈయన సత్యప్రియుఁడు. ఖండితవాది అఖండ బ్రహ్మచర్యమును జరిపినవాఁడు. మహాయోగి. ఆర్యసమాజము ద్వైతమతము· వేదమీశ్వర దత్తమని,ఆర్యసామాజికులు విశ్వసించుచున్నారు· ఈస్వామిగారు విషప్రయోగమువలనఁ దమ 59 వయేటఁననఁగా క్రీ·శ· 1883 వ సంవత్సరమున బరలోకప్రాప్తిగాంచిరి.

కే. ఆర్. కామాగారు

భారతదేశ పితామహుఁడగు దాదాభాయినౌరోజిగారికి సహకారిగనుకు నాయకప్రియమిత్రుఁడుకు నయినవాఁడు. బొంబాయిలోని పారశీక సంఘసంస్కరణమునకును, స్త్రీవిద్యాభివృద్ధికిని నెంతయోశ్రమపడియెను. జోరాష్ట్రియన్ (పారశీ) మత గ్రంథములపై వ్యాఖ్యానమును వ్రాసి మతగురువులలోపములను నిర్భయముగా బయటపెట్టెను. బొంబాయినగరములో గతించిన 50 సంవత్సరములలోనే జనోపయోగ కార్యము జరిగినను నందుకామాగారి పేరుండనిదిలేదు. పారశీ పంచాంగమును స్వతంత్రముగ గుణించెను. ఈయన 16 మాసముల క్రిందట కాలగతినిఁజెందినారు.

కౌం టు టా ల్ స్టా యి గా రు.

ఈయనచారిత్ర మాంధ్రపత్రికలో నాలుగుమాసముల క్రితము వ్రాయఁబడినది. రష్యాదేశమునకుఁ జెందిన ప్రభువుల సంతతివారు. గొప్పభూస్వామి. పాశ్చాత్యదేశములందు నాస్తికత్వము ప్రబలుటకు వారిరక్షకుఁడగు యేసుక్రీస్తుబోధనలను వరకుచేయకపోవుట వలన ననియు, అన్యోన్యశత్రుత్వములు, యుద్ధములుశమింపవలయునని యు యేసుక్రీస్తు బోధించినమార్గములను తిరిగిజనులుపట్టవలయుననియు నమ్మి అనేకగ్రంథములను, నవలలను, చిన్నికథలను శరీరము పులకరించినన్నులనీరుకారునట్లు వ్రాసినారు. ఈపుస్తకములన్నియు యూరపుఖండములోని నన్నిభాషలలోను భాషాంతరీకరింపబడి లక్షలకులక్షలు విక్రయమగుచున్నవి. ఈయనకీర్తి భూలోక వ్యాపకమునుగాంచుటవలన నీతడువ్రాసిన పుస్తకములకయి రష్యాప్రభుత్వమువారు శిక్షించుటకు ప్రయత్నించియు దేశక్షోభముకలుగునని యేమియుచేయలేకపోయిరి. కొన్నిమాసముల క్రిందట టాల్‌స్టాయిగారు పరలోకవాసమునకేగిరి.

వివేకానంద స్వామి.

వంగదేశీయుఁడు. పట్టపరీక్షలో నుత్తీర్ణుడయినవాఁడు. రామకృష్ణపరమహంసకు ముఖ్యప్రియశిష్యుడు. వేదాంతమునుగురించి అమెరికా యూరపుఖండములలోనుపన్యసించి యచ్చటనేక వేదాంతసమాజములను స్థాపించెను. హిందూదేశీయుల వేదాంతమునందిప్పుడింతపాశ్చాత్యుల కభిరుచికలుగుటకు వివేకానందుని పరిశ్రమయే మూలకారణము. ఈస్వాములవారికి అతిబాల్యవివాహములనిన, కులభేదములనిన, తలకంటగించుచుండెను. పరదేశగమనము, నిమ్నజాత్యుద్ధరణము, స్త్రీస్వాతంత్ర్యములు పురోవృద్ధికి ప్రధానసాధనములని బోధించెను. ఏకార్యనిర్వహణమునకయినను దేహపటుత్వ ముండవలయుననియు, వదిలేనిజాతీయులు దేనికిని కొరగారనియు వాకొనెను. ఈయన జీవనచరిత్ర ఆంధ్రిపత్రికలో నొకపర్యాయము ముద్రింపబడినది.

రివరెండు క్లా దొరగారు.

అమెరికన్ బాప్టిస్టు మిషనను క్రైస్తవమత ప్రాపకసమాజమును గుంటూరుమండలములోని ఒంగోలు పట్టణమందు స్థాపించిన దొరగారీయన. అచ్చటనేక కళాశాలలనుగూడ స్థాపించెను. వేలకొలది హిందూ తక్కువజాతుల వారిని క్రైస్తవమతమున జేర్చుకొనెను. ధాతునామసంవత్సరపు క్షామకాలమున వేలకొలది జనులకునన్నోదకముల నిచ్చి కాపాడెను. అమెరికాలో ధనమును ప్రోగుజేసి తెప్పించి స్వమతప్రచారమునకయి దివారాత్రములు కష్టపడిన సత్పురుషుఁడీతఁడు. ఈదొరగారి పేరువినిన హిందువులుసయిత మాప్రాంతములలోఁ జేమొత్తి దండముపెట్టుదురు.

శశిపాద బెనర్జిగారు.

తమ దేశభక్తివలనను, స్వార్థత్యాగమువలనను స్వరాష్ట్రమునందేగాక ఇతర రాష్ట్రములయందను దమ నామమును స్మరణీయమగునట్లు చేసిన వంగదేశ పురుషశ్రేష్ఠులలో శశిపాదబెనర్జీగారొకరు. మొట్టమొదట యుపాధ్యాయుడుగనుండి విద్యార్థులకు సేవజేసెను. వంగదేశమందొక వితంతుశరణాలయమును స్థాపించి దిక్కుమాలిన వితంతువుల కృతజ్ఞతకుఁ బాత్రుడయినవాడు. సంఘసంస్కరణ ప్రతిబంధకములను అంతరాత్మ ప్రబోధనల నాలకించి తొలగించుటకు కష్టపడినవారిలో నీయనయొకఁడు.

పండిత శివనాథ శాస్త్రిగారు.

వీరు సాధారణ బ్రహ్మసమాజమును స్థాపించినవారిలో నొకరు. హూణభాషయందు ఎం. ఏ. పరీక్ష నిచ్చినారు. సంస్కృతభాషలో గొప్పపండితుడు. బంగాళీ భాషాకవిశేఖరుఁడు. కేశవ చంద్రసేన, మహర్షి దేవేంద్రనాథ టాగోరుల ప్రియశిష్యుఁడు. దైవభక్తితత్పరుఁ డనభక్తి వైరాగ్యముల బోధించు మంచి యుపన్యాసకుఁడు. బ్రహసమాజ మతవ్యాపనకు బాటుబడుచున్నవారిలో నిపుడగ్రగణ్యుఁడు. వయసున వృద్ధుఁడయ్యును, ఉత్సాహమున నవయౌవనుఁడై పరిశుద్ధాస్తిక మతవ్యాప్తికి నిరంతరకృషి సలుపుచున్నవారు. వీరాంధ్ర దేశమునకు నప్పుడప్పుడువచ్చి యుపన్యసించుట కలదు. వీరును వంగదేశమున జన్మించినవారె.

బ్రహ్మానంద కేశవ చంద్రసేను.

శ్రీరామ మోహనరాయలు స్థాపించిన బ్రాహ్మమతములోఁ గొన్నిమార్పులను గలుగఁజేసి, సాధారణబ్రహ్మసమాజమను పేర నొకశాఖను గల్పించిన మహాపురుషుఁడు. బ్రహ్మానంద కేశవ చంద్రసేనుగారు నిరుపమాన దైవభక్తి సంపన్నుఁడు. దేవేంద్రనాథుని శిష్యవర్గములోఁజేరినవాఁడు. మహావక్త. విద్యాధికులలో బ్రాహ్మమతము ప్రచారమును గాంచుటకు ముఖ్యకారణ భూతుఁడు కేశవ చంద్రసేనుగారు. ఈయన యింగ్లండు దేశమునకుఁగూడ వెళ్లి యుపన్యాసముల నిచ్చి, యచ్చట వారిమెప్పును బడిసినవాఁడు. ఈయనయు వంగదేశీయుఁడె. కుచ్ బెహారు మహారాణిగారు వీరి కూతురు.

మహర్షి దేవేంద్రనాథ టాగోరుగారు.

ఈయన, రామమోహన రాయలకుఁ దరువాత బ్రహ్మసమాజమును ఆదిబ్రహ్మసమాజమను పేరనిలిపి, దానిని దనకృషివలనఁ బెంచి పెద్దచేసిన మహనీయుఁడు. ఈయన మహర్షియనుః పేరునకుఁ దగినవాఁడు. అనుపమాన భక్తి సంపన్నుఁడు. అఖండ పండితుఁడు. ఈయన యనేక గ్రంథముల వ్రాసెను. వేదోపనిషత్తుల నాధారముగాఁ గలిగిన వీరి గ్రంథములు సర్వజనాదరణీయములై యొప్పుచున్నవి. ఈయన మహాయోగి. మృదుసంభాషణల నితరుల హృదయముల నాకర్షించు మహదద్భుతమైన శక్తి వీరియందుండినది. వీరికి శిష్యులైన వారిలో బ్రహ్మానంద కేశవ చంద్రసేను లొకరు. వీరుపరమ పదమునందిన దినమునఁ గలకత్తాలో మూడులక్షల జనులు వీరి కళేబరముతో స్మశానవాటికకువెళ్లి, తమభక్త్యను రాగములన్ను వెల్లడిచేసిరి.

బందరు జాతీయకళాశాల.

మన ఆంధ్రదేశమందు స్థాపింపఁబడిన జాతీయ విద్యాలయములలో నిది రెండవది. ఈవిద్యాలయములో ప్రారంభవిద్యయును, ముఖ్యముగా కర్మవిద్యయును గఱపఁబడుచున్నవి. ఇట్టివిద్యాలయమును స్థాపించి మనప్వాశక్తి, స్వసహాయములను ధృవపఱచిన బందరుపుర వాస్తవ్యుల దేశాభిమానము మిక్కిలి కొనియాడఁదగినది. దీనిని పోషించుచున్న ఆంధ్రులును వందనీయులు. శాస్త్రిపధ్యాయ న్యాయశాస్త్ర పరీక్షలయందు ధన్యకీర్తినిగాంచి స్వలాభము నపేక్షింపక యీవిద్యాలయముకొఱకయి తన యావచ్ఛక్తిని ధారపోయుచున్న దేశభక్త కోపల్లి హనుమంతరావు ఎం. ఏ, బి. ఎల్ గారు ఆంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులు. ఈసంచికయందు ముద్రింపఁబడిన రెండు చిత్రపటములలో మొదటిది విద్యాలయభవనము, రెండవది యంత్రశాల.

విద్యాగౌరులు రమణాబాయి, శారదాబాయిగారలు.

వీరు కీర్తిశేషులయిన సర్దార్ భోలానాథ్ సరభైగారి వంశమునకుఁ జెందినవారు. అహమదాబాదులోని స్త్రీవిద్యాలయములో ప్రవేశపరీక్షలో కృతార్థులయిన తరువాత అచ్చటనేయున్న గుజరాత్ కాలేజిలోఁ బ్రవేశించి బి. ఏ. పరీక్షను హేతువాదమును, నీతిశాస్త్రమును పుచ్చుకొనియందు గడిదేరిరి. రమణాబాయిగారు 1876 సం॥నందు జననమొందిరి. ఈమె సంఘసంస్కర్తయు, ఇంగ్లండునకు మొట్టమొదట వెళ్లిన హిందువులలో నొక్కఁడును నగు మహీపత్రాంరూప్రాంగారిని వివాహమాడినది. శారదాగారిగారు 1882 వ సం॥నందు జన్మించినది. 1901 సం॥నందు అనగా పందొమ్మిదవయేట బి. ఏ. పరీక్షలో ధన్యతనొందిన పిమ్మట డాక్టరు శ్రీమంత్ బాలక్రాం మెహతాగారిని పెండ్లిచేసికొనినది.

సౌభాగ్యవతులు సుబ్బమ్మ, శ్రీరంగమ్మ, రుక్మిణమ్మగార్లు.

వీరు మైసూరులోని మహారాణీ కళాశాలయందుఁ జదివి బి. ఏ. పరీక్షలోఁ గృతార్థులయినవారు. రూపపటములో నిలవబడియున్న సుబ్బమ్మగారు కీర్తిశేషురాలయినది. మిగిలిన యిద్దరును మహారాణీకళాశాలలో నుపాధ్యాయినులుగ నిప్పుడున్నారు.

శ్రీమతి తెలికిచర్ల వేంకటమ్మ అమ్మవార్లంగారు.

ఈమె గోదావరిజిల్లా కోరుకొండ వాస్తవ్యులగు తె॥ రంగాచార్యులగారి ధర్మపత్ని. శ్రీవయిష్ణవులు. ముగ్గురు కుమార్తెలున్నారు. ఈమె 112 సంవత్సరములు జీవించి అనాయాసముగా స్వర్గస్థురాలయిన పుణ్యాత్మురాలు. ఈమె జీవితకాలమంతయు నిరంతరాన్నదానము సుచేసి ఆప్రాంత్యములలో గొప్పకీర్తిఁ బొందిన పడతి యయియున్నది.

డొక్కా సీతమ్మగారు.

గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకా మండపేట గ్రామవాసియగు అనపిండి భవానిశంకరుడుగారి పుత్రికయు, రాజవోలు తాలూకాలోని లంకలగన్నవరము కాపురస్థుడగు డొక్కా జోగన్నగారి భార్యయునగు డొక్కా సీతమ్మగారు 60 యేండ్లు జీవించి 1909 సంవత్సరము 27 యేప్రిలు తేదిని స్వర్గస్థురాలాయెను. ఆమె దివారాత్రములు జాతిమతభేదములేకుండ నన్నప్రదానము చేసి. తాను వినినంతవరకు క్షుద్బాధ నెవ్వరికి గలిగింపదయ్యె. స్వసుఖమును లేశమునేక్షింపక యామె చేయుచుండిన అన్నప్రదానము మండలమందంతట ప్రసిద్ధమై, యెడ్వర్డు సార్వభౌముని పట్టాభిషేక సమయమున నామెను దొరతనమువారు గౌరవసూచకముగ పట్టమునొసగిరి. ఆమెకిద్దరు పుత్రులుకలరు. వారు తల్లియొక్క గౌరవమును క్రియాపూర్వకముగ నిప్పటికిని నిలుపుచున్నారు. ఆమె పుత్రిక లిరువురు నామె బ్రతికి యున్నప్పుడే మృతులైరి.

శ్రీమతి కొచ్చెర్లకోట బంగారమ్మగారు.

ఈమె పోలవరం జమీందారుగారగు శ్రీ కొచ్చెర్లకోట వేంకటకృష్ణారావు బహద్దర్ గారిభార్య. కొన్నిమాసముల క్రితము స్వర్గస్థురాలయినది. మృతినొందుటకు పూర్వము తనకున్న 25,000 రూపాయల నగలను దానధర్మములకయి వినియోగించెను. ఆంధ్రస్త్రీలలో నిట్టి దానము చేయువారుండుట కడుంగడు ప్రశంసనీయము.

శ్రీమతి వేమూరి శారదాంబగారు.

ఆంధ్రదేశమందు ప్రఖ్యాతికెక్కిన దాసు శ్రీరామకవిగారి పుత్రిక. తండ్రిగారివలననే చక్కని విద్యం గఱచి తెలుఁగులోఁ గవనము చెప్పనంతటి సామర్థ్యముకలదయెను. సంగీతవిద్యనుగూడ బాగుగనభ్యసించెను. నాగ్నజితీపరిణయమను, మాధవశతకమును రచించెను.

లేడీ హార్డింజిగారు.

మన గవర్నరు జనరలుగారగు హార్డింజిప్రభువుగారి భార్య. అలెగ్జాండ్రారాణిగారికి "పడకగదిప్రక్వేణి" యను గౌరవపదము నొందినవారిలో నీమెయొకర్తుక. మనదేశమందలి స్త్రీలకొరకయి యీదొరసానిగారు చాలపరిశ్రమ చేయుచున్నారని తెలియవచ్చుచున్నది.

క్లార్కు దొరసానిగారు.

బొంబాయి గవర్నరుగారగు సర్ జార్జి క్లార్కు దొరగారు ఆరుమాసములక్రిందట నీమెను వివాహమాడిరి. ఈదొరసానిగారు బొంబాయిలోని స్త్రీజనప్రీతిని నెక్కువగా గడించినారు.

లేడీ లాలీగారు.

అయిదు సంవత్సరములనుండి చెన్నరాజధానిలో గవర్నరుగ నున్న సర్ ఆర్థర్ లాలీగారి సతీతిలకము. భర్తకన్నికార్యములలోను సహాయపడుచుండును. వీరి యేకపుత్రుడు రెండుసంవత్సరముల క్రిందట ఉదకమండలములో గుఱ్ఱపుస్వారిచేయుచు మృతినొందినప్పుడు చెన్నరాజధాని ప్రజలు వీరియందుజూపిన సహానుభూతి వీరి జనప్రియత్వమును దెలుపుచున్నది.

కూచ్ బేహారు మహారాణిగారు.

ఈమె కేశవచంద్రసేనుని పుత్రిక. కూచ్ బేహారు మహారాజునకుఁ బరిణయమాయెను. ఈమె కిరువురు కుమార్తెలుగలరు. వారింగ్లండునందు విద్యనభ్యసించుచున్నారు. ఈమెయు, మహారాజుగారును అనేకపర్యాయము లింగ్లండునకు వెళ్లి తమ సంస్థానమునందు క్రొత్తక్రొత్తమార్పులను బ్రవేశపెట్టుచున్నారు. ఈమె ఇంగ్లీసు విద్యఁ జక్కగా నభ్యసించినయువతి.

ఆనిబెసంటు దొరసానిగారు.

ఈమె సార్వదేశిక బ్రహ్మజ్ఞాన సమాజమున కధ్యక్షురాలు. ఆంగ్లేయ నారీమణి. పతిపరిత్యాగానంతరము, మొట్టమొదట నాస్తికమత ప్రచారమునకుఁ బని జేసి, దానికిఁ దరువాత కర్నల్ ఆల్కాట్ మేడంబ్లవెట్స్కీ అను మహాత్ముల శిష్యత్వమును బూని, బ్రహ్మజ్ఞాన మత ప్రచారమునకు బాటుపడుట కారంభించినది. ఈమె యనర్గళమృదు మధురవాగ్ధారాపూరితములైన యుపన్యాసములు సమ్మోహనాస్త్రములై భారతీయ విద్యాధికుల నెందరినో యీమెకు శిష్యప్రశిష్యులనుగాఁ జేసినవి. ఈమెగారు సెంట్రల్ హిందూకాలేజను పేర నొక కళాశాలను కాశిలో స్థాపించినది. ఇప్పు డొక విశ్వవిద్యాలయమును స్థాపించుటకై ప్రయత్నించుచున్నది. ఈమెగారిని వీరిశిష్యులు తమ గురువుగాను, దైవముగాను భావించుచున్నారు. భారత దేశము నుద్ధరించుటకై శ్రద్ధవహించు వారిలో నీమెయు నొక్కతె.

ఎం. ఇ. ఆర్చిబాల్డుదొరసానిగారు.

ఈమె గంజాంజిల్లాలోని శ్రీకాకుళమునందున్న క్రైస్తవమత వ్యాపకురాలు. ఎం. ఏ పరీక్షలో ధన్యతనొందిన నారీమణి. వివేకవతి యను ఆంధ్ర మాసపత్రికకు సంపాదకురాలు.

మిస్ ఎస్ పిట్ దొరసానిగారు.

సంచికలోని రూపపటములో నిలబడియున్నది. పిట్ దొరసానిగారు. కుర్చీమీద కూరుచున్నది వారితల్లి. ఈమెపేరు అనంతపురముజిల్లాలో నాబాలగోపాలమునకు విదితమయియున్నది. పెనుకొండ తాలూకాలో నొకప్పుడు సహాయ మండలాధిపతిగనున్న పిట్ దొరగారిని వివాహమాడి అచ్చటి తెలుగుప్రజల కెంతయో యుపకారము చేసినది. ఇప్పుడు కేంబ్రిడ్జినగరమందున్నది. తెలుగుభాషను వ్రాయను చదువను నేర్చుకొనినది. ఇచ్చటనే నామె జీవితకాలమును గడపుచు ఆంధ్రులకు సేవజేయు నుద్దేశముతో పెనుగొండకు రానున్నది.

డాక్టరు బేయరుదొరసానిగారు.

ఈమె గుంటూరుజిల్లాలోని చీరాలలో అమెరికన్ లూతరన్ మిషన్ వారి స్త్రీవైద్యశాలయందు ప్రధాన వైద్యాధికారిగానుండి అచ్చటుప్రక్కలనున్న స్త్రీలకు నెంతయో యుపకారమును జేయుచున్నది. ఎం. ఏ. ఎం. డి. పరీక్షలలో ధన్యతఁగాంచినది.

శ్రీమతి కుముదినిమిత్రగారు బి. ఏ.

ఈమె దేశభక్తుడును, సంజీవినీ పత్రికాధిపతియు వంగదేశీయుడునగు కృష్ణకుమారమిత్రుని ప్రథమపుత్రికారత్నము. బి. ఏ. పరీక్షలో కృతార్థురాలయి కొన్ని బంగారు పతకములనుగూడ సంపాదించినది. సంగీతవిద్యయందు మంచి ప్రవీణురాలు. సుజ్ఞానినానకు చారిత్రమును వంగభాషలో వ్రాసినది. మరికొన్ని గ్రంథములను గూడ వ్రాసినది.

శ్రీమతి స్వర్ణకుమారీదేవిగారు.

ఈమె వంగదేశస్థురాలు. వంగభాషలోఁ గొన్ని నవలలను రచియించెను. "విధిప్రేరితమయిన పూదండ" యని ఆంధ్రపత్రికలో కొన్ని మాసములుముద్రింపఁబడిననవలనీమెయే వంగభాషలో వ్రాసినది.

శ్రీమతి పారుకుట్టిఅమ్మగారు బి. ఏ.

ఈమె మళయాళదేశపు నారీమణి. బి. ఏ. పరీక్షయందుఁ గృతార్థురాలయినది. ఆంధ్రహిందూ యువతీమణులలో నొక్కరు నిట్టి పరీక్షల నిచ్చినవారు లేరనుట శోచనీయము.

శ్రీమతి సరళాదేవి చౌధరాణిగారు బి.ఏ.

ఆంగ్లేయభాష లో బి. ఏ. పట్టపరీక్షనిచ్చిన వంగదేశపునారీమణులలో నీమెయొక్కతె. హిందూస్థాన మరియు పంజాబియను పత్రికలకుఁ స్వామియు, పంజాబు ఆర్యసామాజిక వర్గములోఁ జేరినవాఁడు నయిన రామభజదత్త చౌదరిగారి ధర్మపత్ని యీమె. వంగభాషయందుఁ గొన్నిగ్రంథములను వ్రాసినది. సంగీతమునందుఁ బ్రవీణురాలు. ఈదేశమునందుఁ స్త్రీసమాజములను స్థాపించుటకుఁ దోడ్పడుచున్నది. భారతమహిళా పరిషత్తును హిందూదేశ స్త్రీసమాజ స్థాపనకతి ముఖ్యకారకురాలు.

శ్రీమతి శోకరీబాయి బి. ఏ.

మహారాష్ట్రులలో ప్రభువులను నొక తెగవారుకలరు. వారి తెగలో బి. ఏ. ప్యాసయిన పడతుకలలో నీమె మొట్టమొదటిది.

శ్రీ భారతీసమాజము విశాఖపట్టణము.

విశాఖపట్టణమందలి స్త్రీల యుపయోగార్థమై నీసమాజమును నచ్చటి యువతీమణులు స్థాపించుకొనిరి. ఈసంచికలోని చిత్రపటములో మధ్యకూరుచుండిన పురుషుఁడు శ్రీయోగి శ్రీనివాసశాస్త్రిగారు.

శ్రీమతి మొసలికంటి రామాబాయమ్మగారు.

ఈమె చెన్నరాజధానిలో ననేకచోట్ల డిస్ట్రిక్టుమునసబుపనిని చేసిన నాభిరామమూర్తిపంతులుగారి పుత్రిక. కృష్ణాజిల్లా కంతేరు నందిపుడు ప్రచురింపఁబడుచున్న హిందూసుందరిని పది సంవత్సరములునడపినది. మాతృభాష ఓఢ్రమే యయినను, సంస్కృతాంధ్రభాషలయందీమెకు మంచిపాండిత్యమున్నది. సంగీతమును చక్కఁగాఁబాడగలదు. ఈమెపాడుకృతులు స్వకల్పితములు. తెలుఁగుభాషలోఁ జక్కగా నుపన్యాసము లిచ్చుచుండును. ఈమెచే స్థాపింపఁబడిన స్త్రీసమాజములు ఆంధ్రదేశమందు వర్ధిల్లుచున్నవి. గృహకార్మనిర్వహణమునందీమె కత్యంతశ్రద్ధకలదు. వంటలక్కయను గ్రంథరచనకీమెచాల సహాయపడినది. స్త్రీవిద్యాభివృద్ధికై నెంతయు పాటుపడుచున్నది.

శ్రీమతి హమాబాయి పెటీట్ గారు.

బొంబాయినగరమందు పెటీటు వంశమువారు కోటీశ్వరులయి యున్నారు. హమాబాయిగారుకన్య. 24 సంవత్సరములవయస్సు. తనకున్న 10 లక్షల రూపాయల నగలను పారశీ కన్యాశరణాలయములు స్థాపించుటకయి నిచ్చివేసి కొందరు ధర్మకర్తల నేర్పఱచి ప్రఖ్యాతిని పొందినది.

శ్రీమతి అలి అక్బరిగారు.

బొంబాయిలో ఘోషాపద్ధతిని మానివేసిన మహమ్మదీయ నారీరత్నములలో నీమె మొట్టమొదటిది. విద్యాధికురాలు. బొంబాయిలోని స్త్రీల యభివృద్ధికై సత్కార్యములను చేయుచుండును. బొంబాయిలోని సేవాసదన సంబంధమున నీమెయెక్కువ పరిశ్రమ చేయుచుండును.

పండిత రమాబాయి సరస్వతిగారు.

ఈమె క్రైస్తవ మతమునవలంబించిన హిందూయువతి. గొప్పవిద్యావంతురాలు ఈమెకున్న కార్య నిర్వహణ సామర్థ్యము అనుపమానమయినది. ఇంగ్లండు, అమెరికా, మొదలగుదేశములకువెళ్లి ధనము నార్జించి పునహావద్దనొకగ్రామములో భూమినియాంగ్లేయదొరతనమువారి వద్దనుండితీసికొని అచ్చటనూతనపరిశ్రమలను, స్థాపించి, క్రొత్తపద్ధతులననుసరించి భూమిని సేద్యము చేయించుచున్నది. ఈమె చేతిక్రింద దాదాపు 1500 మంది క్రైస్తవస్త్రీ పురుషులున్నారు. తన యావచ్ఛక్తిని పరమార్థమునందు వినియోగించుచున్నది.

డాక్టరు ద్వారకాబాయి కమలాకరుగారు ఆమెభర్త.

ఈమె మహారాష్ట్రస్త్రీ. చెన్నపురియందు ఎఫ్. ఎ ఎల్. ఎం. బి. ఎస్. పరీక్షలందేరి శ్రీపిఠాపురము రాజాగారి ధనసహాయమున ఇంగ్లండు నకువెళ్ళినచ్చట యున్నత వైద్యవిద్య నభ్యసించి చెన్నపురిలో వైద్యురాలుగనున్నది. ఈమెపట్టుదలయు పరిశ్రమమును నెంతయు శ్లాఘనీయమయినవి. ఈమెభర్తగారు సీకస్టంసుఆఫీసులో చెన్నపురియందొక యుద్యోగిగనున్నాడు. తనధర్మపత్నికి ఎల్లప్పుడును సహాయపడుచు ఇంతవిద్యాప్రవీణురాలుగ జేయుటకు ముఖ్యకారకుడీపురుషపుంగవుడే.

కాముకీ సమావేశము.

ఈపటము మొగలులకాలమందొక చిత్రకారునిచే వ్రాయబడినది. ప్రియుడును, ప్రియురాలును రాత్రివేళ కలసికొనుట యిందు లిఖింపబడియున్నది.

శ్రీమతి అన్నపూర్ణాదేవి.

ఈమెగంజాం జిల్లాలోని ఓఢ్రులలో గాయత్రులనియు, పట్నాయకులనియు పిలువంబడుకులమునకు జెందినయువతి. ఈమె1884 సం॥ మేనెల 10 వ తేదిని జననమొందెను. ఓఢ్రభాషలో ననమాన కవిత్వమును జెప్పగలదు. ఏకేశ్వరోపాసనమునందును, సంఘసంస్కారణమునందును నీమెకెక్కుడు యభినివేశముకలదు. ఓఢ్రులలో జనానాపద్ధతి అతికఠినముగనున్నది. ఈమెయీపద్ధతి ననుసరింపకుండుటచేత భార్యాభర్తలు కులబహిష్కార ప్రాప్తులయినారు. భర్తగారగు శ్రీయుత శ్రీరామ పట్నాయకులుగారు ప్రస్తుతము బరంపురములోరివిన్యూ సెటల్ మెంటు ఆఫీసునందుద్యోగములో నున్నారు.

శ్రీమతికాళహస్తి అలివేలుమంగమ్మగారు.

ఈమె చెన్నపురి వాస్తవ్యురాలును నాయుడుకులమునకు జెందినయువతి. వయసు 27 సంవత్సరములు. ద్రావిడాంధ్ర హూణభాషలలో పాండిత్యముకలదు. స్త్రీవిద్యాభివృద్ధికొరకును, బ్రహ్మమతముకొరకును పాటుపడుచుండును. అరవభాషలో జక్కని యుపన్యాసములనిచ్చుచుండును. దేశీయమహాసభకొక పర్యాయము 100 రూపాయిలు జమచేసి పంపియుండెను

బొమ్మవరపు వేంకటరత్నమాంబగారు.

ఈమెకాకినాడలో స్త్రీవిద్యావిషయికమయిన యుపన్యాసములనిచ్చుచు దైవసంబంధమైన చర్చలు జరుపుచు స్త్రీలనొకసంఘముగాజేర్చి వారికి యుపకారమొనరించుచున్నది.

శ్రీయుత గాంధిగారు.

వీరిచరిత్ర మాంధ్రపత్రిక యందొకసారివ్రాయబడినది. దక్షిణ ఆఫ్రికాలో హైందవులనాయకులు. గొప్పదేశాభిమాని.

లాల్ శంకరు, ఉమాశంకరు.

ఈయన గుజరాతిదేశమందలి నాయకులలోనొక్కడు సంఘసంస్కరణాభిమాని, విద్యావంతుడు, బ్రహ్మసమాజికుడు, దేశభక్తుడు.

జీవన్జీగారు.

ఈయన భారతీయ మహమ్మదీయుడు. వర్తకమునిమిత్తమై బొంబాయి రాజధానినుండి యుగాండఅను ఆఫ్రికాలోనిరాజ్యమునకు వెళ్లియుండెను. ఈరాజ్యము ఇంగ్లీషువారిది. రయిలులువేయుటకును, కూలిపనులకును ఇండియానుండి నచ్చటికివెళ్లిన భారతీయులు పడు కష్టములనుజూచి తన్నివారణార్థమై ఎక్కువపనిని చేయుచున్నాడు. యుగాండశాసననిర్మాణ సభలోసభ్యుడు.

లాల్ భాయి దలపత్ భాయి.

అహమదాబాదులోని ధనాధికులలో నొక్కడు. స్వంతమిల్లులుగలవు. వారికొన్ని మిల్లులకు ఏజంటు దానధర్మ కార్యములలో ఖ్యాతినిబొందినవాడు.

జెంషెడ్జినస్సర్వాంజీ తాతాగారు.

వీరిచరిత్రము ఆంధ్రపత్రికలో యిదివరకువ్రాయబడినది. 30 లక్షలరూప్యములు మనదేశాభివృద్ధి కవశ్యకమగు ప్రకృతిశాస్త్రమూలాన్వేషణాలయమునకిచ్చెను. తానుసంపాదించినధనములో చాలపాలుధర్మకార్యములకే వినియోగించెను. సీమకు తెలివిగల బాలురకు విద్యార్థివేతనములిచ్చి గొప్పపరీక్షలలో గడతేరుటకై పంపెను.

సర్ చినాభాయి మాధవలాలు. సి. ఐ. ఇ.

ఈయన అహమదాబాదు పురవాసి. బట్టలకర్మాగారాధిపతి. విశేషధనసంపన్నుడు ప్రకృతిశాస్త్ర విద్యాలయమునకు 5 లక్షల రూపాయలిచ్చినాడు. అహమదాబాదులో నెన్నియో దానములు

248(a)

ముస్నంగి రామయ్యపంతులుగారు.

కె. నరసింహంగారు.ఎం.ఏ.బారిష్టర్.



దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు.



కనకపల్లి భాస్కరరావుగారు.

248(b)

వేదుల కామశాస్త్రిగారు.

యం. బుచ్చికామకవిగారు.

అకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు.

పురాణంకొండ మల్లయ్యశాస్త్రిగారు.



ఆచంట సూర్యనారాయణరాజుగారు.



కస్తూరి శివశంకరకవిగారు.

కామిశెట్టి పేరమ్మనాయుడుగారు.





గ్రంధి రంగయార్యులుగారు.

248(d)



[illegible]మదేవవర్మగారు.

నడకుదుటి వీరరాజకవిగారు.

న్యాపతి రామారావపంతులుగారు.



ఉమ్రా ఆలీషాకవిగారు

చేసినాడు. విద్యాలయములకు సహాయము చేసినాడు. విద్యార్థులకు భోజనవసతులకయి గృహములను కట్టించినాడు. బొంబాయిదొర తనమువారు షర్ అనుకితాబునిచ్చి గౌరవించినారు.

సర్ కరింభాయి ఇబ్రహీం.

ఈయన బొంబాయిపురవాసి. బారొనెట్ అను యెంతధనికులకయినను లభింపనిగౌరవ మీయనకీయబడినది. ప్రకృతిశాస్త్రవిద్యాలయమునకు 10 లక్షలరూపాయలను దానమిచ్చినాడు. బొంబాయిలోని మహమ్మదీయులకు సతతము దానము చేయుచుండును. బొంబాయిలోని మహమ్మదీయ నాయకులలో నగ్రగణ్యుడు.

రతన్ తాతాగారు.

తాతాగారికుమారుడు కులపావనుడు. మహాదాత. వాణిజ్యవ్యాపారములందు మంచిసమర్థుడు. ట్రాన్సువాలుభారతీయ నిధికి ౕ౦,000 రూపాయలిచ్చెను.

రాజారవివర్మగారు.

ఈయనవ్రాసినపటములు హిందూదేశములో ప్రతిగ్రామమునందును అల్లుకొనినవి. వీరిపేరు భరతఖండమునందు యెఱుంగనివారుండరు. మనపూర్వచారిత్రములను, ఔన్నత్యమును చిత్తరువుల రూపమున వ్రాసి జాతీయజీవనములో నూతనోజ్జీవమును కల్పించినాడు. ఈయనచిత్తరువులు భరతభూమికి గౌరవమును దెచ్చినవి.

డాక్టరు ఆనందకుమారస్వామి.

ఈయన చిత్రకళాశాస్త్రమునందెక్కువ పరిశ్రమను జేసినాడు యూరపుఖండమునందును నివసించుచుండును. చిత్రపరిశోధనములో నీయనతో సమానులు ఇండియాయందేమి ఇంగ్లండునందేమి బహుఅల్పముగ గలరు. అలహాబాదు చిత్రవస్తుప్రదర్శనములోని చిత్రకళాశాల కుమారస్వామిగారి యాధిపత్యముక్రింద నుంచబడెను. చిత్రశాస్త్రసంబంధ వ్యాసములను వార్తాపత్రికలకు వ్రాయుచుండును.

రవీంద్రనాథ టాగోరుగారు.

ఈయన మహర్షి దేవేంద్రనాథ టాగోరుగారి కుమారుడు. చిత్తరువులు వ్రాయుటయందు అసమానప్రజ్ఞావంతుడు. రాజారవివర్మతో సీవిద్యయందు సరిపోల్పదగినవాడు.

ఆర్. వెంకయ్యనాయడుగారు.

ఈయన చెన్నపురియందు సుప్రసిద్ధమగు రూపపటములకుత్తమ కార్యస్థానముగలవాడు చిత్రచాతురియు గలవాడు. వ్యాశక్తివలన ధనమార్జించి చెన్నపురిలో పెద్దవారయిన ఆంధ్రులలో వెంకయ్యగారొకరు

గంజాం వేంకటరత్నం పంతులుగారు.

ఆంధ్రవిద్యాధికులలో గొప్ప న్యాయవాదులయి శాసననిర్మాణసభలో ప్రజాప్రతినిధులయి దేశసేవచేసినవారిలో గంజాం వేంకటరత్నం పంతులుగారొకరు. వీరు ఒకసంవత్సరముక్రిందట కీర్తిశేషులయిరి.

లాలాలజపతిరాయిగారు

ఈయనపేరు హిందూస్థానమందంతటనెల్ల ప్రజలెరింగియేయున్నారు. పంజాబు చీఫ్‌కోర్టులో న్యాయవాది, ఆర్యసమాజీకుడు గొప్పవక్త, దేశభక్తుడు పంజాబులో విద్యావ్యాపనమునకయి చాలపరిశ్రమచేసెను. క్షామబాధవలన భూకంపమువలన జనులు క్రమలపాలయినప్పుడును ధనమును బ్రోగుచేసి ఆస్థలములకువెళ్లి తత్బాధానివారణమునకై కృషిచేసెను. దేశీయమహాసభా ప్రతినిధిగ ఇంగ్లండుకు బోయి నచటనుపన్యాసములిచ్చెను.

బాబు బిపిన్‌చంద్రపాలుగారు.

ఈయనపేరు దేశమంతను వ్యాపించియేయున్నది. వంగదేశీయుడు జాతీయ పక్షవాది అత్యున్నతవక్త వార్తాపత్రికా సంపాదకుడుగ కొంతకాలముండెను. ప్రస్తుతమింగ్లండులో నున్నాడు.

పల్లే చెంచల్ రావు పంతులుగారు.

చెన్నరాజధానిలో నాంగ్లేయవిద్య ప్రారంభమయినతరువాత నీదేశీయ నాయకులయినవారిలో చెంచల్ రావు పంతులుగారొకరు. దేశాభిమానులు. రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభలో ప్రజాప్రతినిధులుగ నుండిరి.

గాజుల లక్ష్మీనరసు నాయుడుగారు.

వీరిచరిత్ర విపులముగ నాంధ్రపత్రికలో నొకపర్యాయము ముద్రింపబడినది. చెన్నపురికాపురస్థుడు. వ్యాపారమువలన చాల ధనము నార్జించెను. ఆకాలములో దొరతనము వారిచర్యలను న్యాయము తప్పినప్పుడు నిర్భయముతో ఖండించుచు సీమలోనిపైయధికారులకునయితము విజ్ఞాపనములు బంపుచుండెను.

బెహరాంజిమలబారిగారు.

ఈయన బొంబాయివాస్తవ్యుడగు పాంగళికుడు పారసీసంఘసంస్కరణమునకై చాలపరిశ్రమ చేసెను. ఆంగ్లేయ వార్తాపత్రికలను స్థాపించి తత్సంపాదకుడుగనుండి ఎక్కువకీర్తినొందెను. మనహిందూస్థానమందలి సంపాదకులలో మలబారిగారితో సమతూగువారు లేరు. బొంబాయిలోని "సేవాసదనమును" స్థాపించి స్త్రీలోకమునకుమహోపకారము చేసినాడు. హిమవత్పర్వతములలో క్షయవ్యాధి చికిత్సా శ్రమము స్థాపించి పుణ్యమును గట్టుకొనెను. మహారాజులకును, రాజులకును, జమీందారులకును, విద్యాధికులకును, గవర్నమెంటువారికిని, వాయిసురాయ్ లకును మలబారిగారియందత్యంత యనురాగము కలదు. ఎవరికిని తెలియకుండ దేశోపకారమును చేయు మహానుభావులలో నీతడు మొట్టమొదటివాడయినను నీతనికీర్తిదేశమందంతటను నల్లుకొనినది. ఒకపర్యాయము కె. సి. ఎస్. ఐ. అను బిరుదును ఒకగవర్నరుగారిచ్చెదమనగా వినయపూర్వకముగా నాకు వద్దని సెలవిచ్చినారట.

దామోదరదాసు సుఖడ్వాలా.

బొంబాయిలో వ్యాపారమువలన చాలధనము నార్జించుచున్నాడు. సంపాదించిన ధనమంతయు సత్కార్యములకయివ్య

యము చేయుచుండును. స్వంతముగనొక అనాధశరణాలయముగట్టించి పసిబిడ్డల పోషణార్థమై స్వార్జితమునుండి ద్రవ్యమునిచ్చుచున్నాడు. నిమ్నజాత్యుద్ధరణము కొరకయి చాలసొమ్మును ఖర్చుపెట్టినాడు. పరోపకారపారాయణుండైన నీసత్పురుషుని పరమాత్మకాపాడునుగాక.

మాడపాటి వెంకటేశ్వరరావుపంతులుగారు.

ఈయన నూజవీడు సంస్థానమున కుదివానుగానుండెను. బెజవాడయందు ఎడ్వర్డుకారొనేషన్‌హాలని యొకపురమందిరమును గట్టించినాడు. ధనసంపన్నుడనియు, దాతయనియు కీర్తికలదు.

గౌరవనీయులగు గోస్వామిగారు.

వీరువంగదేశ లెఫ్టినెంటు గవర్నరుగారి కార్యాలోచనసభ్యులు అనగా ఆరాష్ట్రపాలకులలో నీయనయొక్కరు. నెలకు రు 5000 లు వేతనములభించును. ఈయనవిద్యాధికుడు. దేశాభిమాని.

గౌరవనీయులగు భూపేంద్రనాథ్ భోసుగారు.

వీరు కలకత్తాయున్నత న్యాయసభలో నొక న్యాయవాది. రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభా సభ్యులు దేశీయమహాసభా నాయకులలోనొకరు. గొప్పవాచాలతగలవాడు. దేశసేవ చేయుచున్న పుణ్యపురుషులలోనీయనయొక్కడు.

గౌ॥ మోచర్ల రామచంద్రరావు పంతులుగారు.

గౌరవనీయులగు పేరాజుగారు మృతినొందినపిమ్మట కృష్ణాగోదావరిజిల్లాల మునిసిపాలిటీలచేత చెన్నపురి శాసననిర్మాణసభకు ప్రజాప్రతినిధిగ నెన్నుకొనబడినారు. ప్రజావాంఛితములను సభలో చక్కగా వెలిబుచ్చుచు యుపకారమును జేయుచున్నారు. రామచంద్రరావుగారు ఏలూరుపట్టణములో న్యాయవాదిగనున్నారు.

కోలాచలం వెంకటరావుగారు.

వీరుబళ్ళారిలోనున్న నొక న్యాయవాది. సంఘసంస్కర్త. చెన్నపురి శాసననిర్మాణసభలో సభ్యుడుగ నిదివరకుండిరి. ప్రపంచముచుట్టుతిరిగివచ్చిన తెలుగుబ్రాహ్మణుడు ఈయన పెక్కుదానములనుధర్మకార్యములకయి చేసినవారు. ఈయనకుమారుడు బారిష్టరు పరీక్షలో నధికనేర్పు న్యాయవాదిగనున్నారు.

భద్రాచలం జమీందారుగారు. వారిపుత్రుడు.

ఆంధ్రదేశమందలి గొప్ప జమీందారులలో వీరొక్కరు. సజ్జనులనియు, మంచి దాతలనియు పేరొందినారు. వీరికుమారులును వీరివలెనేధర్మదాతలు. విద్యాపోషకులు.

శ్రీరాజా వత్సవాయి గజపతిరాజుగారు.

వీరు సంఘసంస్కరణప్రియులు. దేశ, విద్యాభిమానులు. పెద్దాపురాధీశుల వంశములోనివారు. ప్రస్తుతము గొప్ప యీనాందారులు. పెద్దాపురములో నొక జాతీయ పఠనమందిరమును స్థాపించినారు. ఇం దాంధ్రగ్రంథములు చాలగలవు.

మైలవరం జమీందారుగారు.

వీరు కృష్ణాజిల్లా మైలవరము జమీ కధిపతులు. దాతలు. ఆంధ్రభాషాభిమానులు.

రామచంద్రపురం జమీందారుగారు.

గోదావరిజిల్లాలోని రామచంద్రపురంబునందుందురు. దేశాభిమానులు. దీనజన రక్షకులు. ఆంధ్రభాషాపోషకులు. ఐశ్వర్యముతోఁ దులదూగుచున్నారు.

రాజా విశ్వేశ్వర నిశ్శంక బహద్దరు
శ్రీసంగమవలస జమీందారుగారు.

వీరు అభినవ భోజులని ప్రసిద్ధిగాంచిన శ్రీరాజామృత్యుంజయనిశ్శంక బహద్దరువారి పౌత్రులు. శ్రీరాజా చంద్రశేఖర నిశ్శంకబహద్దరువారి పుత్రులు. ప్రస్తుతము సంగమవలస సంస్థానమును బరిపాలించుచున్నవారు. వీరువయస్సుచే చిన్నవారయ్యును, సద్గుణంబులను, సత్ప్రవర్తనంబునను పెద్దవారై యెల్లజనులయుల్లంబులబల్లవింపజేయుచున్నవారు. ఆంధ్రగీర్వాణాంగ్లేయోత్కలాది భాషలయందు వీరికిమిక్కిలి ప్రావీణ్యముగలదు. ఆంధ్రభాషయందు వీరికిగలయభిమాన మనుపమానమైనది. వీరు కవితాప్రియులు. కవులనాదరించుటయందు వీరికిగల యాసక్తియనన్యసామాన్యము. వీరువిద్యావివేకసంపత్తిచేతను, దానదయాధర్మాదులచేతను, తాతగారింబోలియున్నవారు.

దేశరాజు శీతారామారావుపంతులుగారు.

వీరు గుంటూరు మండలములోని బాపట్లవాస్తవ్యులు బి. సి. ఇ. పరీక్షలోఁ దేరినతరువాత మైసూరురాజ్యమునందు ఇంజనీయరింగుశాఖలోఁ బ్రవేశించి కొన్నిసంవత్సరములలో ఎక్సిక్యూటివుఇంజనీయరుపదవిని బడసిరి. కొంతకాలము మైసూరు మహారాజుగారి రాచనగరపాలకుఁడుగ గూడనుండెను. మైసూరురాజ్యము నందున్నతపదవియందున్న ఆంధ్రులలో నీయనగారొక్కరు.

రావుబహద్దరు దేశరాజు కృష్ణయ్యపంతులు గారు.

ఈయన దేశరాజు శీతారామరావుగారితమ్ముఁడు. బి. ఎ. పరీక్షలో నుత్తీర్ణుఁడయి గవర్నమెంటువారి యుద్యోగములోప్రవేశించి సెటల్‌మెంటు కమీషనరు పదవినిగూడఁ బడసెను. ఈయనచేసినసేవకు గవర్నమెంటువారు మెచ్చుకొని రావుబహదూర్ అనుగౌరవబిరుదమునిచ్చిరి.

జయంతి రామయ్యపంతులుగారు.

వీరు 20 సంవత్సరములనుండి చెన్నపురికొరతనమువారి కొలువులోనున్నారు. ప్రస్తుతము మదరాసులో మూకవప్రెసిడెంసీ మేజస్ట్రీటుగనున్నారు. తెలుగుబాసయందు గొప్పపాండిత్యముగలవారు. పురాతనవస్తుశోధనము నందీయనకెక్కువగా నభినివేశము గలదు.

వి. గోపాలయ్యగారు.

వీరుఉత్తరార్కాటుజిల్లానివాసులు. బి ఏ. బి. సి. ఐ. పరీక్షలలో దేరినవారు. తెలుగుభాషాపాండిత్యము కలవారు. ప్రస్తుతముగంజాం జిల్లాపర్లాకిమిడి పురమందు ఎక్జిక్యుటివు ఇంజనియరుగనున్నారు.

మంగు శ్రీనివాసరావుగారు.

వీరు పర్లాకిమిడి రాజాగారి కళాశాలకు ప్రిన్సిపలుగనున్నారు. భారతీయ విద్యాధికులనే ప్రధానోపాధ్యాయులుగాగల చెన్నపురి కళాశాలలోనిదియొక్కటి.

పి॥ టి॥ శ్రీనివాసఅయ్యంగారు.

వీరు విశాఖపట్టణమందలి ఎ. వి. ఎస్. కళాశాలకు ప్రిన్సిపలుగారు. చెన్నపురి విశ్వవిద్యాలయములో నొకసభ్యులు. ఎం. ఎ. ఎల్. టి. పరీక్షలోఁ దేరినారు

ప్రిన్సిపల్ డాక్టరు లాజరస్ బి. ఎ. గారు.

ఈయన ఆంగ్లో హైందవుడు. 35 సంవత్సరములనుండి విశాఖపట్టణములోని లండన్ మిషన్ హైస్కూలులోఁ బ్రధానోపాధ్యాయుడుగనున్నాడు. ఇంగ్లండు మొదలగుదేశములకు వెళ్లివచ్చుటవిద్యాపద్ధతులనుఁ గనుఁగొనివచ్చినాఁడు. ఆనరరి మేజస్ట్రేటుగను, మునిసిపలు కౌన్సిల్లరుగను, జిల్లాబోర్డుమెంబరుగను నుండి విశాఖపట్టణముజిల్లాలో గొప్పదేశసేవనుజేసి యున్నాడు.

మల్లాది వేంకటరత్నముగారు.

ఈయనదొరతనమువారి విద్యాలయములో నుపాధ్యాయుడుగనున్నాడు. రాజమహేంద్రవరములో దొరతనమువారి యుపాధ్యాయ బోధనావిద్యాలయమునకు వైసుప్రిన్సిపలుగనుండెను. ఈసంచికలో క్రైస్తవమతమునగురించి యొకవ్యాసమును వ్రాసినారు.

శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావుగారు.

వీరు ఏలూరు పురవాస్తవ్యులు. జమీందారులు. ఆంధ్రభాషయం దష్టావధానముచేయుదురు. వీరుకొన్ని పుస్తకములనుగూడ వ్రాసినారు. సంస్కృతాంధ్రహూణభాషలయందు ఘనమయిన పాండిత్యముకలదు. ఈసంచికకొక వ్యాసమునుగూడ వ్రాసియున్నారు.

పేర్ల రామమూర్తిశ్రేష్ఠిగారు.

విజయనగరములోఁ బ్రసిద్ధికెక్కిన చిన్నజమీందారులు. విశాఖపట్టణములో కాంబెల్ పుస్తకభాండాగారమునేర్పాటుచేసిరి. విజయనగరములో విక్టోరియా మెమోరియల్ హాలుకు ధనసహాయమునుఁజేసిరి. అన్నసత్రములు, చెఱువు మరమ్మతులు మొదలగుసత్కార్యములకు ధనసహాయము చేయుచు కీర్తిఁగాంచియున్నారు.

రాజా శ్రీ పద్మనాభనారాయణదేవుగారు.

ఈయన పర్లాకిమిడి రాజాగారి సోదరులు. ఓఢ్రభాషయందు నాటకములను నూతనపద్ధతిని వ్రాసినారు. పర్లాకిమిడియందొక నాటకశాలను స్థాపించిరి. విద్యార్థులకు సహాయమొనరించుచుండెడివారు. దేశీయసభయందెక్కువ యభిమానమునుఁ గలిగియుండెడివారలు.

శ్రీరాజా వీరప్రతాపరుద్రగౌరచంద్ర గజపతి నారాయణదేవు బహద్దర్ గారు.

వీరు పర్లాకిమిడి సంస్థానాధీశులయి యుండిరి. స్వసంస్థానమునందొక కాలేజయును పర్లాకిమిడినుండి నౌపాడకు 9 లక్షలు విసియోగించి వేయించిన రయిలుమార్గము ను వీరి దేశాభిమానమును చాటుచున్నవి. ఔదార్యపురుషులు. పరోపకార పారీణులు. 1905 వ సం॥న కీర్తి శేషులయిరి.

శ్రీ దంతులూరి వెంకటవిజయ గోపాలరాజుగారు.

వీరు బవులివాడ మొఖాసాదారుగారు. ఆంధ్రభాషాభిమానులు. ధనవంతులు. ధర్మకార్యములను చేయుచుండువారు.

రాజావత్సవాయి తిమ్మగజపతి రాజుగారు.

రాయ జగపతి రాజుగారు.

వీరును వీరి సంతతివారును పెద్దాపురములో 1700 వ శతాబ్దమునందు రాజ్యమేలిన క్షత్రియులు. రాయ జగపతిరాజుగారు కొద్దికాలమే రాజ్యమేలి చేతిలోనున్న పిల్లవాడగు కుమారునితోకూడ స్వర్గస్థులయిరి. వీరి వంశస్థులు గొప్ప యీనాముదార్లుగ నిప్పటికిని పెద్దాపురమునందున్నారు. ఈపటములు పూర్వకాలపు ప్రభువులు ధరించు యుడుపులను వారిరీతిని సూచించుచున్నవి.

బచ్చు రామేశంగారు.

ఉత్తరసర్కారులలో మహాదాతలనిప్రఖ్యాతిగాంచిన వైశ్యకులతిలకములలో బచ్చురామేశముగారు అగ్రగణ్యుడు. అన్నప్రదానమపరిమితముగా జేసినారు. కతువులలో ననేకమంది కన్నోదకములిచ్చిరక్షించినాడు. చెఱువులుత్రవ్వించినాడు. అనేకకన్యాదానములుచేయుటకు ధనసహాయము చేసినాడు.

పైడా రామకృష్ణయ్యగారు.

వీరు కాకినాడలో గొప్పవర్తకులు. ధర్మదాత. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగముగారికి స్త్రీపునర్వివాహములు చేయుటకయి 30,000 రూపాయలిచ్చినాడు. వధూవరులకు మరికొంతధనమిచ్చుచుండెడివాడు. స్వపట్టణమునందుగూడ చాలధర్మకార్యము లొనరించినాడు.

వెలగపూడి సుందరరామయ్య పంతులుగారు ఎం. ఏ., బి. ఎల్.,

వీరు ఆంధ్రులందఱకిని లలామభూతులు. మద్రాస్ యూనివర్సిటీ స్థాపింపబడిన తరువాత మొట్టమొదట ఎం. ఏ. పరీక్షలో గృతార్థులైనవారు వీరే. వీరు 1848 వ సంవత్సరమందు జననమొందిరి. మచిలీబందరునందున్న నోబిలు కాలేజిలో వీరువిద్యాభ్యాసముఁజేసి 1864 లో ఎఫ్. ఎ. ప్యాసుచేసిరి. తరువాత చెన్నపట్టణమునకుఁ బోయి బి. ఏ. ఎం. ఏ. పరీక్షలనిచ్చిరి. వీరు ఎం. ఏ. ప్యాసు చేయువరకు మద్రాసురాజధానిలో నాపరీక్షనిచ్చినవారు ఎవరును లేరు. కావున వీరు ఎం. ఏ. పరీక్షనిచ్చినతోడనే 20 తోపులువేసిరని చెప్పెదరు. ఆంధ్రులకట్టి గౌరవము గలుగఁజేసిన సుందరరామయ్యగారిని ఎంతపొగడినను చాలదు. వీరు బి. ఎల్. పరీక్షకూడనిచ్చిరి. వీరుడిస్ట్రిక్టు మునసబుగనియు సబ్‌జడ్జిగనియుఁ జేసి 1880 వ సంవత్సరమున అనగా 32 సంవత్సరముల కే పరలోకగతులైరి. వీరు ఇంకను బ్రతికియుండినయెడల హైకోర్టుజడ్జి అయి యెంతయు గౌరవముజెందియుందురు. వారియకాల మరణమువలన ఆంధ్రులకు నపారమైన నష్టము కలిగినదని చెప్పుటకు సందేహములేదు.

పూసర్ల చినతమ్మన్న శ్రేష్ఠిగారు.

వీరు విశాఖపట్టణముజిల్లా భీమునిపట్టణము వాస్తవ్యులు. వైశ్య వర్తకులు. ధనికులు, దాతలు.

బసవరాజు గవర్రాజుగారు.

వీరు కందుకూరి వీరేశలింగముగారి ప్రియస్నేహితులు. వారు చేసిన సత్కార్యములన్నిటియందును జీవించియున్న దినములలో సహాయము సేయుచు వచ్చిరి. కృతజ్ఞతాపూర్వకముగ శ్రీపంతులుగారు గవర్రాజుగారి పెద్దఛాయాపటమును రాజమహేంద్రవర పురమందిరమందుంచినారు.

కోపల్లి వెంకటరమణరావుగారు.

ఈయన బి. ఏ. పరీక్షయందు గడతేరినాఁడు. వెంకటగిరియందీయనచేస్థాపింపబడిన విద్యాలయము హైస్కూలయి అభివృద్ధిలోనున్నది. జాతీయవాదులలో నొక్కఁడుగనుండెను. ఆంధ్ర కర్ణాట భాషలయందెక్కువ పాండిత్యముగలవాఁడు. ఆంధ్రమున కొన్ని నాటకములను రచించెను. వెంకటరమణరావుగారు ఆంధ్రపత్రికను మొట్టమొదట స్థాపించినప్పుడు ఆరుమాసములు సంపాదకుడుగానుండెను. విషజ్వరపీడితుఁడై 1909 వ సంవత్సరము ఫిబ్రవరినెలలోఁ గీర్తిశేషుఁడాయెను.

దాసు శ్రీరాములుకవిగారు.

దాసువారికుటుంబము కృష్ణాగోదావరిజిల్లాలలో నెక్కువ ప్రఖ్యాతిని గాంచినది. శ్రీరామపంతులుగారు విద్యాధికులగు నారుగురు పుత్రుల జనకుఁడు. ఆంధ్రభాషాకోవిదుఁడు. ఆంధ్రదేవీ భాగవతము మొదలగు గ్రంథములనురచించెను. వీరుమృతినొంది కొన్ని సంవత్సరములయినవి.

కీర్తిశేషులయిన వావిళ్ళ రామస్వామిశాస్త్రిగారు.

వీరుచెన్నపురిలోఁ బ్రసిద్ధికెక్కిన సంస్కృతాంధ్ర గ్రంథవిక్రేతలుగనుండిరి. అనేకగ్రంథములను ముద్రింపించిరి. సంస్కృతాంధ్రములలో మంచిపండితులని పేరువడసిరి.

కొప్పరపు సోదరకవీశ్వరులు.

వీరు గుంటూరుజిల్లా కొండవీటిసీమలోని నరసారావుపేట తాలూకా కొప్పరపు గ్రామవాస్తవ్యులు. అన్నగారిపేరు వెంకటసుబ్బరాయలు. తమ్మునిపేరు వెంకటరమణరాయలు. పెద్దవారికి 25 సంవత్సరములును రెండవవారికి 23 సంవత్సరములును వయస్సుండును. వెంకటరాయలు 11 వ యేటనే పద్యములల్లువాడు. ఇప్పటికివీరునూరునూటయేబది అష్టావధానములేమి, శతావధానములేమి చేసియున్నారు. మొట్టమొదట గంటకు నూరుపద్యములను చెప్పగలిగియుండిరి. ఇప్పుడు గంటకు నాల్గునూరులు చెప్పగలరు. ఇప్పటికి సుమారు 30,000 పద్యములఁ జెప్పినారు. వీరికి సరస్వతులనియు, ఆశుకవిసింహంబులనియు, అనుకవిచక్రవర్తులనియు గౌరవంబులను నానాపట్టణములవారిచ్చిరి. వీరుబంగారు పతకహారంబులను ధరించుచున్నారనిన నదిఅతిశయోక్తి కాదు.

రామకృష్ణకవులు.

వీరుపిఠాపురము సంస్థానమునం దాస్థానకవీశ్వరులుగ నున్నారు. శతావధానముచేయగలరు. ఆంధ్రదేశమం దిప్పుడిప్పుడే కీర్తినివహించుచున్నారు. కవితాపత్రికా సంపాదకులు.

వేంకటపార్వతీశ్వర కవులు.

కృష్ణాజిల్లా తణుకువాస్తవ్యులు. శతావధానమును చేయుటయేగాక జనోపయోగమయిన గ్రంథములను పెక్కులురచియించి ప్రసిద్ధికెక్కినారు. ఈసంచికలోఁ గొన్ని పద్యములచ్చటచ్చట వీరు వ్రాసిపంపినవి ముద్రింపఁబడినవి.

కంఠమనేని రంగయ్య, హనుమోర రామస్వామిగార్లు.

కవుతవరములో జరిగిన ప్రథమకమ్మ మహాజనసభకు రంగయ్యగారు అధ్యక్షుఁడుగను రామస్వామిగారు ఆహ్వానసంఘాధ్యక్షుఁడుగను నుండిరి. ఈసభ సమావేశసంకల్పములు ఫలించినవనుటకు కృష్ణామండలములో నిప్పుడు కమ్మవారిచే నేర్పఱుపఁబడుచున్న బాలబాలికాపాఠశాలలు పంచాయతీసభలు సాక్ష్యముగనున్నవి.

కొవ్వూరు బసివిరెడ్డిగారు, ములుకుట్ల అచ్యుత రామయ్యగారు.

బసివిరెడ్డిగారు కృష్ణాజిల్లా నిడదవోలులోనుండు గొప్పవ్యాపారులు. రయిసుమిల్లునకు అధిపతి. దానధర్మము లుచేయువాఁడు. అచ్యుతరామయ్యగారు న్యాయవాది. దానధర్మపరుఁడు.

ఎం. రామలింగారెడ్డిగారు.

ఈయన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ పట్టపరీక్షలో నుత్తీర్ణుఁడయినవాఁడు. దేశచరిత్రా పరీక్షలయందుఁ బహుమానములనుగడించివిద్యార్థి వేతనములను గడించినవాఁడు, తెలుగుభాషలో గొప్పపాండిత్యముకలదు. మైసూరురాజ్యములో విద్యాశాఖయందుప్రజొకయుద్యోగిగనున్నాఁడు.

సి. వై. చింతామణిగారు.

ఈయన విజయనగరం కాపురస్తుడు. అలహాబాదులో నాంగ్లేయభాషలోఁ బ్రచురింపఁబడుచున్న లీడర్ అను దైనికపత్రికకు సంపాదకుఁడు గనున్నాడు. "హిందూసంఘసంస్కరణము" గ్రంథమునకు సంపాదకుఁడుగనుండెను. ఇంగ్లీషుభాషయందు గొప్పపాండిత్యము కలదు. అంధ్రులలో ఆంగ్లేయ దైనికపత్రికకు సంపాదకుడుగానుండునట్టి యదృష్టము మరియెవ్వరికిని లభించలేదు. చింతామణిగారు దేశభక్తులు. వ్యవసాయపరాయణులు. వీరికిమున్ముందు గొప్పగౌరవము అలభించునని తలంపఁబడుచున్నవి.

పి. కర్ణాప్పగారు.

ఈయన పారశీకుఁడు. 13 సంవత్సరములు చెన్నరాజధానిలో మండలకరగ్రాహిగాను, సహాయము దలాధిపతిగను నుండెను. కోటప్పకొండ అల్లరులలో అసమర్థతను జూపినాడని యుద్యోగపదవిని చెన్నపురిదొరతనమునారు తగ్గింపగా రాజీనామానిచ్చెను. ఈయనకు నెల 1 కి 300 రూప్యములు ఉపకారవేతనమును స్టేటుసెక్రటరీగారిచ్చినారు. ఈయన చక్కనిఇంగ్లీషు గ్రంథములను వ్రాసినాడు. వీరితండ్రిగారు దాదాభాంజీగారు బరోడారాజ్యమునకు దివానుగానుండి యుపకారవేతనమును పుచ్చుకొని ప్రస్తుతము బొంబాయినగరమందున్నాడు.

కొంతి రామమూర్తిగారు.

ఈయన కాకినాడవాస్తవ్యుఁడు. చెన్నపురి ప్రెసిడెన్సీ కళాశాలలో విద్యనభ్యసించి పట్టపరీక్షలో గణితశాస్త్రమునందు రాజధానిమొత్తమునఁ బ్రప్రథముఁడుగఁ గడతేరెను. తాతాగారియొక్కయు, ఇండియా గవర్నమెంటువారియొక్కయు, విద్యార్థి వేతనము నుసంపాదించి లండనులోను క్రేంబిడ్జిలోను ఇండియన్ సివిలుసర్వీసు బారిష్టరు పరీక్షలకుఁ జగ్గుచున్నాడు. ఈయనయుత్తర సర్కారులలోఇంజనీయరుగానున్న కొంతివేంకటరామయ్యగారి పుత్రుఁడు.

కూచినరసింహము పంతులుగారు

వీరు పిఠాపురములోని రాజాగారి హైస్కూలులో బ్రధానోపాధ్యాయులుగనున్నవారు. వీరివద్ద ననేకమంది చదువుకొని ఆంధ్రదేశమం దున్నతోద్యోగములలోనున్నారు.

గిడుగు వేంకటరామమూర్తిగారు

వీరుపర్లాకిమిడి రాజాగారి కళాశాలలో దేశచరిత్రను బోధించు యుపాధ్యాయులుగనున్నారు.

బుర్రా శేషగిరిరావుగారు

వీరు ఎం, ఏ, పరీక్షలో దేరినవారు. విజయనగరం మహారాజుగారి కళాశాలలోనుపాధ్యాయులుగనున్నారు.

అత్తిలి సూర్యనారాయణగారు

వీరాంధ్రపత్రికకు తరుచుగ వ్యాసములను వ్రాయుచుందురు. ఈసంచికలోఁ జిత్తశుద్ధినిగురించి యొకవ్యాసమును వ్రాసినారు. కాకినాడ పిఠాపురంరాజాగారి కళాశాలలో సహాయోపాధ్యాయులుగ నున్నారు.

ధర్మవరం కృష్ణమాచార్యులుగారు.

వీరికీర్తి ఆంధ్రదేశమందంతటను వ్యాపించియేయున్నది. చిత్రనళీయనాటక కర్త. సంస్కృతాంధ్ర కర్నాటభాషాకోవిదుఁడు. బళ్లారిలో నొక న్యాయవాది.

పాలెం గోపాలముగారు.

వీరాంధ్రభాషాపండితులు. కొన్ని నాటకములను, తదితరపుస్తకములను వ్రాసినారు.

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు.

వీరువిశాఖపట్టణమందున్న ఆంధ్రపండితులు. గ్రంథకర్తలు.

కోలాచలం శ్రీనివాసరావుగారు.

వీరు వ్రాసిన సునందనీ పరిణయాది నాటకములాంధ్రదేశమునందంతటను బ్రదర్శింపఁబడుచున్నవి. ఆంగ్లేయభాషలో నాటకచరిత్రమును వ్రాసిరి. బళ్లారిలో నొక న్యాయవాదిగ నున్నారు. వీరు సదుదార స్వభావులు. ఈసంచికలో నాటకములను గురించి యొక వ్యాసమును వ్రాసియున్నారు.

మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు.

వీరు విజయనగరములోని సంస్కృతకళాశాలలో బ్రధానోపాధ్యాయులు. మహాపండితులగుటచేత దొరతనమువారు మహామహోపాధ్యాయ యను బిరుదము నిచ్చిగౌరవించిరి.

దో॥ వెంకటరమణాచార్యులుగారు.

వీరు విజయనగరము కళాశాలలో సంస్కృత పండితులు. ఈసంచికకు "ఆత్మనిరూపణము" అను నొకవ్యాసమును వ్రాసినారు.

శీతారామ ఘనపాఠిగారు.

ఈయన వేదమును క్రిందినుండి పైవరకు చదువగల అత్యద్భుత మేధాసంపన్నుడు. గొప్ప గౌరవములను కీర్తినిఁబడసినాఁడు.

శ్రీమాన్ శ్రీపరవస్తు శ్రీనివాసభట్టరాచార్యులయ్యవార్లంగారు.

మదరాసు రాజధానిలో మిగుల ప్రసిద్ధివడసిన శ్రీపరవస్తు శ్రీనివాసవేంకటరంగాచార్యులువారికి భ్రాతృవ్యులు. వీరికి సంస్కృత, లాటిన్, హిబ్రూభాషలలో విశేషపాండిత్యముకలదు. అగస్త్యాఖ్యానతత్వము, ఆదిత్యాఖ్యానతత్వము, కమలనీకహాసటీకకు వ్యాఖ్యానగ్రంథమును వ్రాసి పేరుపొందినారు. వీరు విశ్వావసు సంవత్సరములో స్వర్గస్థులయిరి.

మున్నంగి రామయ్యపంతులుగారు.

వీరు లింగధారిబ్రాహ్మణులు 1844 సం॥ మచిలీపట్నములో జన్మించిరి. 1868 లో జిల్లాకోర్టులో హాజరుపనిలోఁ బ్రవేశించి 1872 లో గుంటూరుడిస్ట్రిక్టుకోర్టు మునసబుగ నియమింపఁబడిరి. పిమ్మట బందరు బెజవాడ నరసాపురము తణుకు బరంపురము బాపట్ల కాకినాడ మొదలగుచోట్లను 1904 వరకు డిస్ట్రిక్టు మునసబుగానుండి సత్కీర్తినిగాంచి ఉపవేతనమునుబొంది స్వస్థలమునుఁజేరిరి. 1882 లో వల్లూరు జమీందారుగారికిని రయితులకును కలతలేర్పడి నపుడు వీరు వ్యవస్థాపకులుగ నియమింపఁబడిరి. తమసామర్థ్యముచే నాకలతలనంతరింపఁజేసిరి. రామయ్యపంతులుగా రాశ్రితకోటి కుపకారము జేయుచు లింగధారులలోఁ బ్రసిద్ధినిగాంచిరి. ఆంధ్రపత్రికాధిపతియును విద్యార్థిదశలో వీరిపహాయమునుఁబొందెను. వీరి వ్యవహారకౌశలమునకు మెచ్చుకొని మండలన్యాయాధిశులనేకులు వీరికిఁ బ్రశంసాపత్రముల నొసంగిరి. 1907 లో పంతులుగారు కీర్తిశేషులైరి.

కే. వి. ఎల్. నరసింహంగారు.

ఈయన ఎం. ఏ.; ఎల్. ఎల్. బి; బారిష్టరు పరీక్షలలోఁగడతేరినాడు. బి. ఏ. పరీక్షలోఁ దెనుగునందు రాజధానికి మొత్తము నప్రథమమున ధన్యతఁగాంచెను. ప్రస్తుతము చెన్నపురి హైకోర్టులో న్యాయవాదిగనున్నాడు.

దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు.

వీరు బి. ఏ. పరీక్షలో లబ్ధవిజయు లయినవారు. కాకినాడలోని గోదావరి కలెక్టరుకార్యస్థానమందొక యుద్యోగిగనున్నారు. ఆంధ్రభాషా వార్తాపత్రికల యభివృద్ధిని గోరుచున్నారు. హిందూస్థానములోని వివిధరాష్ట్రములను జూచివచ్చినవారు. సంఘసంస్కరణాభిమానులు. నిమ్నజాత్యుద్ధరణమును గురించియొక వ్యాసమునీ సంచికకు వ్రాసినారు.

కనకపల్లి భాస్కరరావు బి. ఏ. గారు.

ఈయన బి. ఏ. పరీక్షలోఁ దెనుగుశాఖయందు చెన్నరాజధానికిఁ ప్రథమస్థానమునఁ గృతార్థులయినవారు. ఈసంచికకొక వ్యాసమును వ్రాసినారు. ప్రపుల్లముఖి మొదలగు గ్రంథములను రచించిరి.

వేదుల కామశాస్త్రిగారు.

వీరు హిందూశాస్త్రములందును, ముఖ్యముగా జ్యోతిషశాస్త్రమునందును అసమాన పాండిత్యము కలవారు. వీరికి వేదాంతమునందుగల పరిశ్రమ విశేషము. విశాఖపట్టణముజిల్లాలో మహాదాతలని పేరును గడించినారు. 1909 వ సం॥నందు స్వర్గస్థులయిరి.

యం॥ బుచ్చికామకవిగారు.

విశాఖపట్టణ నివాసులు. ఆంధ్ర పండితులు. గ్రంథకర్తలు.

ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు.

వీరు రాజమహేంద్రవరములో దొరతనమువారి కళాశాలలో నాంధ్రపండితులుగనున్నారు. కొన్ని ఆంధ్రగ్రంథములను రచించినారు.

పురాణకొండ మల్లయ్యశాస్త్రిగారు.

వీరు పిఠాపురమునందు రాజాగారి హైస్కూలులో నాంధ్రోపాధ్యాయులుగ నున్నారు. గొప్ప ఆంధ్ర పండితులు.

ఆచంట సూర్యనారాయణరాజుగారు.

ఈయన చాలకాలమునుండి పాఠశాలా ప్రధానోపాధ్యాయుఁడుగానుండి యాంధ్రమునఁ గొన్నిగ్రంథములను పద్యగద్యాత్మకముగా రచియించెను. మర్చెంటు ఆఫ్ వెనీస్ అను షేక్స్పియరు వ్రాసిన నాటకమును హృదయంగమముగాఁ దెలుగులోనికి భాషాంతరీకరణముఁజేసి

రి. గోదావరీమండలోనుపాధ్యాయ సభస్థాపించి ఎనిమిదేండ్లు కార్యదర్శిగనుండిరి. పెక్కు ఆంధ్రపత్రికలకుపవిలేఖకుడై బోధకులకుపకరించు శారదయను పత్రికను గొంత కాలము ప్రచురించిరి.

కామిశెట్టి పేరమ్మనాయుడుగారు.

గోదావరిజిల్లాలో ఫ్రెంచివారి పట్టణమగు యానాంపురవాస్తవ్యుఁడు. ఇచ్చట కీర్తివడసిన మహాజనులలో నీయనయొక్కఁడు. ఆపట్టణమునకు మేయరు (పురపాలనాధ్యక్షుడు)గ నుండెను. ఈయన దానధర్మములనుగూడ చేసినారు.

గ్రంధి రంగయ్యార్యులు

ఈయన గుంటూరు కాపురస్థుఁడగు వైశ్యుఁడు. సంగీతవిద్యాపాండిత్యము గలవాఁడు. శృతిస్మృతి పరిచయుఁడు. సంస్కృతభాషాజ్ఞాని. ఆర్యవైశ్య సభాకార్యదర్శి.

శ్రీవిక్రమదేవ వర్మగారు.

విశాఖపట్టణము జిల్లాలోని జయపురాధీశ్వరుని పితృవ్యపుత్రులు. సంస్కృతభాషయందుఁ గొన్ని పుస్తకములను, ఓఢ్రభాషయందును ఆంధ్రభాషయందు కొన్ని నాటకములనువ్రాసెను. మాలతీ, కృష్ణార్జునల చరిత్రములననవి చెన్నపురి విశ్వవిద్యాలయ ప్రథమపట్టపరీక్షలకొకప్పుడు పఠనీయగ్రంథములుగా నిర్ణయింపబడెను.

న్యాయపతి వెంకటరామారావుగారు.

వీరు గంజాంజిల్లా టెక్కలి వాస్తవ్యులు. కృష్ణదేవుగు ఎస్టేటుకు మేనేజరుగనున్నారు. ఆంధ్రమున కొన్నిపుస్తకములను వ్రాసినారు.

నడకుదుటి వీరరాజకవిగారు.

ఆంధ్రమున కొన్నిగ్రంథములను, నాటకములనురచించిరి.

ఉమ్రమే అలీషాకవిగారు.

ఈయన మహమ్మదీయుడు. వీరికుటుంబమున ఆంధ్రభాషాజ్ఞానము పారంపర్యముగ వచ్చుచున్నది. ఈయనవయస్సు 25 సంవత్సరములకుమించదు. కవిత్వముధారాప్రవాహముగాఁ జెప్పగలరు. సీతాపతి పరిణయము, శారికాస్వయంవరము, మణిమాల, విచిత్రబిల్హణీయము, చంద్రగుప్త, ప్రహ్లాద, ఇత్యాదినాటకములను, ప్రబంధములను వ్రాసినాడు. కాపురస్థలము గోదావరి మండలములోనిపిఠాపురము.

ఆదిభట్ల నారాయణదాసుగారు.

ఉత్తరసర్కారులలో నారాయణదాసుగారితో సమముగ హరికథలను చెప్పువారు వేరొకరుండరు. ఈయన ఆంధ్రగ్రంథకర్త. వీరిచే వ్రాయఁబడిన కొన్నిపుస్తకములు చెన్నపురి విశ్వవిద్యాలయ పరీక్షకుఁ బఠనీయగ్రంథములుగ నిర్ణయింపఁబడినవి.

యోగి శ్రీనివాసశాస్త్రిగారు.

(భారతీసమాజ పటములో వీరుగలరు.)

సంఘసంస్కరణము కొరకును, స్త్రీవిద్యాభివృద్ధి కొరకును వీరుచాల పరిశ్రమ చేయుచుండురు. యోగముచేసి చూపగలరు. ఈమధ్యరాజభక్తిని పురిగొల్పుచు కొన్నియుపన్యాసముల నిచ్చియున్నారు.

గుమ్మలూరి లక్ష్మీనరసింహశర్మగారు.

ఈయన గానవిద్యానిపుణుడు గుమ్మలూరి వేంకటశాస్త్రులుగారిపుత్రుడు. పదునొకండేండ్లనుండియు కవిత్వము జెప్పసామర్థ్యము గలిగియుండెను. గర్భచిత్రబంధ కవిత్వమునందు నేర్పు కలదు. నీతిదర్పణము, సావిత్రీచరిత్రము, జానకీపరిణయము ఇత్యాది పుస్తకములను వ్రాసినారు. కాపురస్థలము విజయనగరము.

బాలకవి భోగరాజునారాయణమూర్తిగారు.

ఈయన అతిబాల్యమునుండియు ననాయాసముగాఁ గవిత్వమునుజెప్పు నేర్పును కలిగియుండిరి. ప్రాయము పదునెనిమిదేండ్లుండవచ్చును. ఘోషయాత్ర, ప్రభావతీపరిణయము, ప్రచండపాండవము ఇత్యాదినాటకములను, విమలాదేవి యను నవలను, కృష్ణకుమారియను ప్రబంధమును రచించినాఁడు.

బాలాంత్రపు రామచంద్ర సత్యనారాయణ.

ఈబాలకుఁడు పదునేనుసంవత్సరములు మాత్రమే జీవించెను. ఈచిన్నవయస్సుననే రుక్మిణికల్యాణము, ద్రౌపదీస్వయంవరము, శ్రీరామవిజయము అను చరిత్రములుగల గ్రంథములను వ్రాసెను. శైశవమున నింతటి మేధానిధియగు నీబాలకుని జీవితము బాలకులకెల్ల నాదర్శముగ నుండనోపును.

త్రిపురనేని రామస్వామి చౌధరిగారు.

ఈయన అష్టావధానమును చేయగలరు. కృష్ణాజిల్లా అంగలూరుపురవాసి. ఇంగ్లీషునందుఁ బ్రవేశపరీక్షలో గృతార్థులైనవారు. సంఘసంస్కరణాభిలాషి. ఆంధ్రభాషలో మంచిప్రవేశముగలదు. కొన్నిగ్రంథములను రచియించియున్నారు. కమ్మకులస్థులు.

దేశీయవిద్యాలయము రాజమండ్రి.

ఈవిద్యాలయము 1908 వ సంవత్సరం జనవరి 19 వ తేదీని స్థాపింపబడినది. ఇందుయున్నతవిద్యయు, స్వతంత్రజీవనము చేసికొనుటకుతగిన అనేకవృత్తులును నేర్పబడుచున్నవి. ఈవిద్యాలయములో 166 విద్యార్థులును, స్వల్పజీతములు పుచ్చుకొనుచున్న 20 మంది యుపాధ్యాయులును ఉన్నారు. 8 ఎకరములు విస్తీర్ణముగలిగి ఫలవంతమయిన భూమిలోనొకబంగాళీయును, దానిచుట్టునొక తోటయును గలదు.అందే విద్యాలయ మున్నది విద్యాలయభవనము వేఱొకటికట్టింపఁబడుచున్నది. ఈభూమిలో 4 ఎకరములలో వ్యవసాయపుపనులు నేర్పుటకుఁ దగినయేర్పాటులు జేయుటకు నిశ్చయింపబడినది. ఈసునకార్య నిర్వహణముకొఱకై ధనముకావలయును. దేశాభిమానముగల ఆంధ్రులెల్లరు నీమహాకార్యమునకు, దోడ్పడ బ్రార్థితులు. సొమ్ముపంపఁదలఁచు కొనినవారు జనరల్ సెక్రటరిగారికి, దేశీయవిద్యాలయము, రాజమండ్రి, అనివ్రాయవలయును.

వితంతుశరణాలయము.

రావుబహద్దరు వీరేశలింగము పంతులుగారిచే నిది రాజమహేంద్రవరములో చిరకాలముక్రిందట స్థాపింపబడినది. ఆంధ్రులిదీని స్థిరస్థాపనార్థమై తోడ్పడవలయును.

కళ్లేపల్లి వెంకటరమణమ్మగారు.

ఈమె యీసంచికలో నొకవ్యాసమును వ్రాసియున్నది. ఆంధ్రభాషనుఁ జక్కగాఁజదువుకొనిన నారీరత్నము: కాకినాడ స్త్రీసమాజములో నీమెయప్పుడప్పుడు వ్యాసములనువ్రాసిచదువుచుండును.

రావుబహద్దరునిలియం వేంకటరామయ్యగారుబి.ఏ.బి.ఎల్.

ఈయనబరంపురములో న్యాయవాదిగనున్నాడు. కల్లికోట కలాశాలకు ఉపాధ్యక్షుఁడు. గవర్నమెంటు ప్లీడరు. డిస్ట్రిక్టుబోర్డు మెంబరు. దేశాభిమాని.

తల్లాప్రగడ సుబ్బారావుగారు.

సుబ్బారావుగారు నియోగిబ్రాహ్మణులు 1856 సం॥ గోదావరిమండలములో జన్మించిరి. బి. ఏ; బి. ఎల్; పరీక్షలలో సుతీర్ణులై చెన్నపురిలోనున్నత న్యాయసభలో న్యాయవాదిగనుండిరి. అత్యద్భుతమేధావంతున్నాడు. బ్రహ్మవిద్యావిశారదుడు. ముప్పదినాలుగు వయేటను లోకాంతరగతులైరి. వీరుజీవించియుండిన గొప్పస్థితిలో నుండియుందురు.

ప్రవృత్తిమార్గము.

మ. రా. శ్రీ, చెన్నాప్రగడ భానుమూర్తి బి. ఏ. ఎల్. టి. గారిచే రచియింపఁబడినది.

ఉ. వారఁ నాత్మనిల్పి మనవర్తనలఁగ్రమశిక్షజేసినం
సారమొనర్చికోలె యుపకారముగానొకొ దానిఁబోలనీ
ధారుణినొండుమేల్గలదె తథ్యపులోకహితంబు పల్కుచో
వారలసాటియే యొరులు వాస్తవమెంచరు పామరుల్నరుల్.

ఉ. లోకహితంబు నాగనిమాలోకసుఖంబనుభ్రాంతి మగ్నులై
లోకులకన్న పాపములు లోనగువాని నొనంగువారలఁ
లోకహితైషులంచును జనుల్గొనియాడుచు నెట్టిమోహమో
గైకొనరాదనంబు మెయిజ్ఞానుల భక్తులశాంత చిత్తులన్.

ఉ. నిత్యమనిత్యముందెలియనేరనివారికిఁ గల్గదెన్నఁడు
న్సత్యమసత్యముం దెలియఁజాలు వివేకముగాన ధాత్రిపై
వ్యత్యయమయ్యెజ్ఞానమునయంబనయంబు గుణంబుదోషము
న్సత్యమసత్యము న్హితమనర్థమునై యవివేక మంగతిన్.

ఉ. జ్ఞానుల భక్తినిష్ఠులఁ బ్రశాంతుల నాదరముప్పతిల్లన
న్మానముసేయ బూనిన సనాతనధర్మము భక్తినిష్ఠయున్
జ్ఞానవిభూతి నించుచుజగంబునకెల్లను మార్గదర్శకం
బైనుతిఁగాంచనోపుమన యార్యమతం బనివార్యవైఖరిన్

శా. ఆదర్శంబులకెందునేకొదువ యార్యావర్తదేశంబునన్
లేదీదేశపువారలన్యమతము ల్వీక్షించి తద్ధర్మము
ర్యాదల్గైకొన గోరుట ల్ఘనసగాగ్రాసీనుడై బాలకై
వేదిక్కుల్పరికించువాని తెరగుల్వేయేల నూహించినన్.

శశిలేఖ:— ఈమంచి తెలుగు వార్తాపత్రిక ప్రతి మంగళవారము, గురువారము, శనివారములలో, అనగా, వారమునకు మూడుసార్లు బ్రచురింపఁబడుచున్నది. దీనికి చందా సం॥నకు రు. 7 లు, ఆరునెలలకు రు. 3-8-0 లు, మూడునెలలకు రు. 2 లు. వీరికివ్రాసి సాంపిల్ పత్రిక తెప్పించుకొని చూడవలయును.

గట్టుపల్లి - శేషాచార్యులు, శశిలేఖా ఆఫీసు, జార్జిటవున్, చెన్నపురి.

Printed by BHIVA HARI at the "Tatva-Vivechaka Press" No. 1, 2, and 3, Khetwali Back Road & publishhed by the Proprietor K. Nageswara Rao, 109, Frere Road, Fort, Bombay.

అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు.

త్రిపురనేని రామస్వామి చౌధరిగారు.

గుమ్మలూరి లక్ష్మీనరసింహశర్మగారు.



బాలకవి భోగరాజు నారాయణమూర్తిగారు.



వితంతు శరణాలయము, రాజమహేంద్రవరము.

బాలకవి సత్యనారాయణగారు.

శ్రీ శ్రీ వెంకటరమణమ్మగారు.

నకలులు గల్పింపఁబడుచున్నవి. పంచభాషి చీటిని జూచుకొనిన మోసముగలుగదు.

వేల సీసాల విక్రయము. లాభించకున్న సొమ్ము తిరిగి ఇయ్యబడును.

అ మృ తాం జ న ము.

అమృతాంజనము స్వదేశవస్తు సంపుటిచే సిద్ధముచేయబడినది.

తలనొప్పులకు, అన్నినొప్పులకు, దివ్యౌషధము.

వేలకువేలు సీసాలు విక్రయము. వెల ౦-౮-౦ మాత్రమే!

సీ. అ*తిశైత్యమునబుట్టు • నమితమౌతలనొప్పి
హరియించు క్రియయమృ • తాంజనంబు
మృ*దుసువాసనఁగల్గి • మెదడునుగాపాడ
నమృతోపమంబమృ • తాంజనంబు
తాం*త్రికక్రియనోర్చు • తగనివృశ్చికబాధ
నార్చునౌషధమమృ • తాంజనంబు
జ*నుల ప్రాణంబులఁ • దినునట్టినొప్పుల
నడఁచు మేల్మందమృ • తాంజనంబు

తే. గీ. న*వ్యదివ్యగుణ ప్రపూ • ర్ణతనుగాంచి
ము*దము గూర్పంగ దివినుండి • సదయవృత్తి
డి*గిన సంజీవనియనంగ • జగతిఁబరగి
పో*ర్టుబొంబాయిలోవెల • పొల్చుచుండు.

తలనొప్పులకు, కీళ్ళపోట్లకు, వాయువునొప్పులకు, పక్షవాతములకు, బెణుకులకు, వాపులకు, పార్శ్వపునొప్పులకు, తేలుకాటుకు, ఉబ్బులకు, దగ్గుకు, శైత్యమునకు పుండ్లకు మంచిమందు. వేలమంది దీనిని పొగడి వ్రాయుచున్నారు. ప్రతిగృహమున నుండతగినది. వాడిన నిజము తెలియును.

నాగపురము ప్రదర్శనములో పతక మొసగఁబడినది.

అమృతాంజన మన్ని చోట్ల విక్రయింప బడుచున్నది.

మందులు, ప్రకటనలు దొరుకుచోటు:—

చిరునామా:— అమృతాంజనం డిపో, పోర్టు, బొంబయి.

వావిలికొలను - సుబ్బరాయ విరచితగ్రంథములు.

౧. ఆంధ్రవాల్మీకి రామాయణము.

ఇది సంస్కృతమున వాల్మీకి మహర్షి రచియించిన శ్రీమద్రామాయణమునకు సరియైన తెనుఁగు పద్యకావ్యము. ఉత్తరకాండముతోడ నేడుకాండములుగలవు. మంచి దళసరవు 50 పవునుల కాగిదములపైఁ బెద్దయక్షరములతో ముచ్చటగ నచ్చొత్తింపఁబడి రెండుసంపుటములుగ నిండు కాలికోవస్త్రముతో బైండు చేయింపఁబడినది. పండితులకుఁ బామరులకు స్త్రీలకు బాలురకుఁగూడ నర్థమగునట్లు సులభమై శుద్ధమై యానందకరమైనశైలి వ్రాయఁబడినది. ఆంధ్రలోకప్రసిద్ధము.

హెచ్చరిక:—దీని ప్రశస్తి నెఱిఁగిన కొందఱు తమగ్రంథముల నీపేర విక్రయించుచున్నారు. కావున నిజమైన యాంధ్రవాల్మీకి రామాయణముఁ గోరువారు "వావిలికొలను సుబ్బరాయ విరచితమైన యాంధ్రవాల్మీకి రామాయణము 7 కాండములు 2 సంపుటములుగలది" యని వ్రాయవలయును.

రెండు సంపుటములవెల పోస్టేజిగాక రు. 4-8-0 6 ప్రతులు 24-0-0

౨. శ్రీసుభద్రావిజయము. (నాటకము.)

ఇది నూతనముగ ముద్రింపఁబడినది. రసజ్ఞులగు నాంధ్రులందఱు దీనిఁదప్పక పఠింపఁదగు. కథాసంవిధాన చమత్కృతి, మనోహరశైలి, పలుకుపొందికలయందిది మిక్కిలి శ్లాఘ్యము. అత్యుత్తమమని నాటకరసవేత్తల యభిప్రాయము. 60 పవునుల దళసరవుఁ గాగితములపైఁ బెద్దయక్షరములతో ముచ్చటగ ముద్రింపఁబడినది. పోస్టేజీగాక వెల 0-9-0. 6 ప్రతులు రు. 3-0-0

౩. శ్రీకుమారాభ్యుదయము:—ఆంధ్రలోక సుప్రసిద్ధము చతుర్విధ కవిత్వమందలి చమత్కారములెల్ల నెఱుఁగఁగోరువారు దీనిని బఠింపవలయును. 30 ప్రతులుమాత్రమేకలవు. వలయువారుత్వరపడుఁడు. రు. 1-0-0 పోస్టేజిగాక.

4. శ్రీకౌసల్యాపరిణయము:—కౌసల్యా దశరథులకు జనియించు కుమారుఁడు తన్నుఁజంపునని రావణుఁడెఱిగివారి వివాహము విఘ్నపఱుప దశరథు సముద్రములోఁద్రోచి కౌసల్యను మందసమునదాఁచినను జిత్రముగ వారివివాహమగుట లోనగువింతకథగలది. రామభక్తులకు, భాషాభిమానులకు నవశ్య పఠనీయము. వెల రు. 0-9-0.

సుమనోల్లాసము:—శ్రీకుమారాభ్యుదయమునకుఁడీక బంధపటములుగలవు. రం. వేంకటసుబ్బయ్య ఎం. ఏ. గారిచే విరచితము. వెల రు. 0-8-0

భీమేశ్వరపురాణము:—భీమఖండము. దక్షారామమాహాత్మ్యము. శ్రీనాథకవికృతము వెల రు. 0-10-0 కాలికోబైండు. రు. 1-0-0.

వలయువారీక్రింది అడ్రెసుకు వ్రాసికొనవలెను:—

కొత్తపల్లి - వేంకటపద్మనాభశాస్త్రి

96 వీరరాఘవమొదలివీధి తిరువళిక్కేణి, చెన్నపురి.

ఆంధ్ర వచనభాగవతము

బ్రహ్మశ్రీ, శతఘంటము. వేంకటరంగశాస్త్రి గారిచే విరచితము.

సంస్కృత శ్రీమద్భాగవతమునకు సరిగా సలక్షణమైన తెనుఁగుభాషను వచనముగారచియింపఁబడిన యీగ్రంథమును మేము ముద్రించి ప్రచురించుచున్నాము. ఇప్పటికి ప్రథమద్వితీయతృతీయ చతుర్థస్కంధము లొక్క సంపుటముగాఁ జదువువారి సౌకర్యార్థము ప్రచురించియున్నాము.

వెల పోస్టేజిగాక రు. 2-0-0

పంచమషష్ఠసప్తమాష్టమనవమస్కంధముల సంపుటము 1911 సంవత్సరము మేనెల ఆఖరుననున్ను, దశమైకాదశ ద్వాదశస్కంధముల సంపుటము సెప్టంబరునెల ఆఖరుననున్ను ప్రచురింపఁబడును.

సంపుటము 1-కి వెల పోస్టేజిగాక రు. 2-0-0

గ్రంథము మొత్తమునకు రు. 6-0-0

మూడుసంపుటముల వెలయును ఇప్పుడే ముందుగా మాకు అందచేయువారు ప్రత్యేకముగా పోస్టేజి యియ్యనక్కఱలేదు.

ప్రతులు త్వరలో చెల్లుచున్నవి గనుక వలయువారు త్వరలో వ్రాయవలయును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండుసన్స్

323, తండియార్పేట, 192, ఎస్ప్లనేడ్. మదాసు.

బ్రాంచీ:- రాజమండ్రి.

జ్ఞానవాశిష్ఠము.

జ్ఞానవాశిష్ఠము, ఆంధ్ర తాత్పర్య విశేషార్థ సహితము. ఇందు వైరాగ్య, ముముక్షు, ఉత్పత్తి, స్థితి, ఉపశమ, నిర్వాణము లనునాఱు ప్రకరణములు గలవు. వీనియందో అతిచిత్రములగు నలుబది యెనిమిది యుపాఖ్యానములుగలవు. ఇవియన్నియు పరబ్రహ్మమును సులభముగాబోధించునవియే. ౧౦౨౦ పేజీలును, ఫుల్ కాలికో బైండును గలదు. వెల పోస్టేజితో రు. 6-8-0 లు మాత్రమే.

సుభాషితమణికంఠహారము.

ఆంధ్రతాత్పర్యసహితము. ఇందుపార్వతీ పరమేశ్వర సంవాదము, లక్ష్మీవిష్ణు సంవాదము, గౌరీలక్ష్మీ సంవాదము, సత్యాకృష్ణా సంవాదము, దుర్జనసజ్జన సంవాదము, అశ్వగర్దభ సంవాదము, హంసబక సంవాదము, మొదలగునవియు, నవరసములునుగల 500 శ్లోకములును, ఫుల్ కాలికో బైండునుగలవు.

వెలపోస్టేజితో రు. 1-3-0 లు మాత్రమే.

ము. నాగలింగశాస్త్రీ.

93 వరదాముత్తియప్ప వీధి, మద్రాసు.

వజ్రనాభవిజయము. రు. ౦-౧-౨-౦

ఇది ప్రభావతీ ప్రద్యుమ్నకథ 8. అంకములనాటకము.

ఈపద్యము చదువుఁడు:—

ఉ॥ చూత శిలీముఖమ్ములకు*జొక్కి విరాళికిఁ దక్కి యాజగ
న్మాత భవాని చెప్పిన క్ష*ణంబున నుండియుఁ బ్రేమనొక్క చే
రీతి శిరుస్ మదిన్ బలవ*రించు సుతారపు ముద్దరాలు నీ
చేతను జిక్కె నింక నెటు॥చేసెదవో యదువీరనందనా!

ఆనందోదయము. రు. ౦-౬-౬.

ఇది విప్రనారాయణ చరిత్ర 5 అంకముల నాటకము.

ఈపద్యము చదువుఁడు:—

చ॥ అలుకలుచాలునయ్య పరి*హాసములెన్నఁడెఱుంగవయ్య వే
శ్యలముగదయ్యమామునలి * దాడినమాటలు నుత్తవయ్యలోఁ
దలఁపకుఁడయ్య వేరు; పద*దాసిని మీకుఁగదయ్య నేను బు
ల్పులకుఁబనేమియయ్యపరి*పూర్ణకృపన్ గనుమయ్యశన్నిఁకన్

శృంగారతరంగిణి. రు. ౦-౪-౦

ఇది ఘాణము నిలువెల్ల శృంగారము. ఈ పద్యమును చదువుఁడు,

గీ॥ గణికలకు నెంతసేపు రొ*క్కమ్ము తోడఁ
గాని యితరముతోఁ బ్రసం* గమ్ము లేదు
గనుక ముందె నిర్ధనుఁడు పం* డుని విధాన
వేశ్యలకు నొక్కదండముఁ * బెట్టవలయు.

వలయువారు గ్రామము, పోస్టు, జిల్లా స్ఫుటముగ వ్రాయుఁడు.

ద్వివేది - బ్రహ్మానందశాస్త్రి

తుని, గోదావరిజిల్లా.

ప్రకటన.

మావద్ద ఆంగ్లేయ, సంస్కృత, ఆంధ్రగ్రంథములు, ప్రఖ్యాతిగాంచిన శ్రేష్ఠమైనమదాసు నశ్యము, పాఠశాలలకు కావలసిన సమస్తపుస్తకములు, నోటుబొక్కులు, కాఫీబొక్కులు వెలసరసముగా దొరకును. మాక్యాట్లాగు ఉచితముగా వలయువారికి పంపెదము. చిరునామా:—

యస్. వెంకట్రామయ్యులుఅండుసన్.

బుక్ సెల్లర్లు, జనరల్ సప్లయిదార్లు,
జార్జిటౌను, మదాసు.

దంతచూర్ణము.

అతిచవుకయయినది !! డబ్బా 1-కి 0-2-0మాత్రమే !!!

వేలకువేలు విక్రయము.

ఈచూర్ణము పండ్లను ముత్యములవలె తెల్లగానుంచును. రక్తస్రావము నాపును. చిగుళ్ళను బలపఱచును. దుర్గంధములను బాపును. దంతశూలలను హరించును. ఒకసారికొనినవా రెల్లప్పుడు కొనుచున్నారు.

చిరునామా:—

అమృతాంజనము డిపో,

పోర్టు, బొంబాయి.

విజ్ఞాన చంద్రికా గ్రంథమాల.

1. దేశాభివృద్ధికి అవశ్యకములయిన గ్రంథములు ప్రచురించి భాషాభివృద్ధి చేయుటయే ఈగ్రంథమాల యొక్క ఉద్దేశము. ఇందు సంవత్సరమునకు స్వతంత్రమైనవచనగ్రంథములు నాలుగు ప్రచురింపబడును. 2. కొందరు తలచినట్లు ఇదిమాస పత్రికకాదు. 1. దేశదేశముల చరిత్రములును.2. ప్రకృతిశాస్త్రమును, 3. దేశోపకారులగు కొందరు మహనీయుల చరిత్రములును, 4. ఇంగ్లీషు నందలి ఉద్గ్రంథముల భాషాంతరీకరణములు ప్రచురింపబడును. కావ్యనాటకాదు లిందుండవు. చరిత్రానుసారములగు కల్పితకథలు, న్యూసుకూడ ప్రచురింపఁబడును.

3. మాగ్రంథములన్నియు ముఖ్యముగాజనసామాన్యముకొరకు వ్రాయబడు చున్నందున వానిని సులభమైన వెలకు నీయదలచినారము. 4. ఈగ్రంథమాలలో నిదివరకు అచ్చు వేయబడినగ్రంథముల నన్నిటిని గొనుచు. ఇకముందు సంవత్సరమునకు నాలుగు చొప్పున ప్రకటింపబడు గ్రంథముల నన్నిటిని గొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు చందాదారులు. 5. శాశ్వతపు చందాదారులకు ఈగ్రంథమాలలోని గ్రంథములన్నియు, అంచెకూలి మేమేభరించి 100 పుటలకు 0-4-0 చొప్పున వెలకట్టి ఇచ్చెదము. ఇతరులకు ఈపుస్తకములు అంచెకూలిగాక 100 పుటలకు 0-6-0 చొప్పున వెల ఏర్పరచబడును. చందాదారులకు సంవత్సరమునకు మూడు నాలుగు రూపాయలకంటె క్రొత్తగ్రంథములకై నెక్కుడుఖర్చు కానేరదు. చందాదారులకు అనుబంధ గ్రంథములు ఉచితముగా నీయబడును. 6. శాశ్వతపు చందాదారులు సంవత్సరపు చందా మొదట నీయనక్కరలేదు. ఒక్కొక పుస్తక మచ్చుపడగానె అది వ్యాల్యూపేబిలు ద్వారా పంపబడును. 7 వెనుకటి గ్రంథముల నన్నిటిని గొనువారు 0-4-0లు, ముందు ప్రచురించునవి మాత్రమే కొనగోరువారు రు. 1-0-0 ప్రవేశ రుసుముక్రింద చెల్లించవలెను. ఈ ప్రవేశరుసుము తమ దరఖాస్తుతో పంపవచ్చును, లేదా మొదట పంపు వి. పి. లో చేర్చి రాబట్టు కొనబడును. 8. మాగ్రంథము లన్నియు నునుపు కాగితములపైముద్రింపబడి పెక్కు బొమ్మలచే నొప్పుచు క్యాలికో బైండు చేయబడి సుందరముగా నుండును. ఇదివరకు ప్రకటింపబడిన గ్రంథములు.

పేరు	చందాదారులకు	ఇతరులకు	పేరు	చందాదారులకు	ఇతరులకు
1. అబ్రహాములింకను.	0-8-0	0-12-0	8. ఆంధ్రులచరిత్రము (మొభా)	1-0-0	1-4-0
2. హిందూ మహాయుగము.	0-11-0	1-0-0	9. విమలాదేవి.(విచిత్రమైననవల)	0-13-0	1-2-0
3. జీవశాస్త్రము.	1-0-0	1-8-0	10. కలరా.	0-4-0	0-6-0
4. రాణీసంయుక్త అద్భుతమైననవల	0-9-0	0-12-0	11,12,13 ప్రకృతిశాస్త్రముల ప్రథమపాఠము.(జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము, శారీరశాస్త్రము)	1-2-0	1-10-0
5. మహమ్మదీయ మహాయుగము.	1-3-0	1-12-0	14. భౌతికశాస్త్రముల ప్రథమపాఠములు	0-7-0	0-10-0
6. పదార్థవిజ్ఞానశాస్త్రము.	0-14-0	1-5-0	15. రా. బ. క. వీరేశలింగముగారి స్వీయచరిత్రము.	1-0-0	1-8-0
7. రసాయనశాస్త్రము.	1-0-0	1-4-0			

☞ ఈపైవెలలలో శాశ్వతపు చందాదారు పోస్టేజి నీయనక్కరలేదు. ఇతరులుపోస్టేజిభరించవలెను.

మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.

విజ్ఞాన చంద్రికా గ్రంథమాల.

కొన్నిగ్రంథములు.

హిందుమహాయుగము.

ఇది హిందూదేశ కథాసంగ్రహములోని మొదటి భాగము. మన పూర్వుల రాజ్యవిస్తారము. అప్రతిమ శౌర్యంబును, అకలంక స్వదేశభక్తియు దెలిసికొన గోరువారీ గ్రంథమును తప్పక చదువవలయును. అత్యంతన పురాతన కాలమునుండి మహమ్మదీయుల దండయాత్ర వరకుగల చరిత్రమంతయు సవిస్తరముగా వర్ణింపబడినది. గ్రంథకర్త కే. వి. లక్ష్మణరావు ఎం,ఏ. గారు. మాచందాదారులకు 0-11—0. ఇతరులకు రు. 1-0-0.

రాణీ సంయుక్త.

జగద్విఖ్యాతమై, నాలుగు నాటక రచనలకు మార్గదర్శకమై, శైలియందును, కథా చమత్కారము నందును, నిరుపమానమై, పండితులచేతను, పామరులచేతను, పొడ్తగగన్న ఈఅద్భుతనవలనుగురించి ఎంతవ్రాసిననుతనివిదీరదు. దీనిని జదివి ఇందలి సారస్యమును పాఠకులేగ్రహింతురుగాక! చందాదారులకు 0.9-0. ఇతరులకు0.12-0 గ్రంథకర్త. వేలాల సుబ్బారావుగారు.

విమలాదేవి.

ఇది క్రొత్త విచిత్రమైన నవల. రంగు పటములు కలిగియున్నది. రాజ సింహుని యొక్కయు, అతని భార్యయగు విమలాదేవి యొక్కయు, శౌర్యము, ధైర్యము, మతాభిమానము మొదలైన విందు జక్కగా ప్రదర్శింపబడినవి. ఇందిరా దుర్గాదాసుల రాజభక్తి, దేశరక్తి, ధర్మాసక్తి, గోలకొండలోని యక్కన్న మాదన్నగార్ల వైభవము, వైశంర యోగిచేసిన యద్భుత కృత్యములుమిగుల రమణీయముగా వర్ణింపబడినవి. కథా సందర్భము అత్యద్భుతము. వర్ణనలు అశ్రుతపూర్వములు. మా చందాదారులకు 0-13-0 ఇతరుల కురు. 1-2-0 గ్రంథకర్త బాలకవి, భోగరాజు నారాయణ మూర్తిగారు.

మహమ్మదీయ మహాయుగము.

కొందరు తలచినట్లు హిందూదేశము మహమ్మదీయులకు సులభముగా వశము కాలేదనియు, హిందువులు అభిమన్యుని వలెనే యపరిమితపరాక్రమమును జూపిమోనమునకును రాజద్రోహమునకును లోనై యోడిపోయిరనియు నీగ్రంథమునందు సప్రమాణముగా జూపబడినది. ఇందు శ్రీకృష్ణరాయ, పృధ్వీరాజు, రాణాప్రతాప్‌అక్బరు, మానసింగ్, నానక్, మొదలయిన మహాత్ముల దివ్యమైన పటములుకలవు. గ్రంథకర్త కే. వి. లక్ష్మణరావు ఎం. ఏ. గారు. మాచందాదారులకు. రూ. 1-3-0 (ఇతరులకు 1-12-0.)

రసాయనశాస్త్రము.

మనపూర్వులు బంగారము చేయవలయునన్న కోరికచే ఈశాస్త్రమును, అభ్యసించిరి. ఇప్పుడు ఇంగ్లీషువారు ఈ శాస్త్రమును, అభ్యసించి కోట్లకొలది ధనముసంపాదించుచున్నారు. ఇట్టి ఘనమైన విద్య మనవాంధ్రకు తెలియుటకై చక్కని వచన శైలిని వ్రాయబడినది. ఈగ్రంథమునందు హిందూ రసాయన శాస్త్రము యొక్క చరిత్రకూడ రసవంతముగ వ్రాయబడినది. 320 పుటలు. 75 పటములు. గ్రంథకర్త వేమూరి విశ్వనాథశర్మ బి ఏ.గారు చందాదారులకు 0-13-0ఇతరులకు. రు.1-4-0

మేనేజరు - విజ్ఞాన చంద్రిక,

చింతాద్రిపేట - మద్రాసు.

కేశవర్ధని.

సువాసనలతో ఘుమఘుమలాడుచుండును !! ఎనిమిదితులములనూనె సీసాయందుండును !!!

దీనివెల రు. ౧-౦-౦

అనేకతలనూనెలు బయలుదేరినవి. మానూనె ఆంధ్రులవలన 12 సంవత్సరములనుండి వాడబడుచు ప్రసిద్ధిజెందినది. సువాసనలతో ఘుమఘుమలాడుటయేగాక పెద్దసీసానిండ పోయుటచే చాల కాలము వాడవచ్చును.

కేశవర్ధని:— మెదడుకు చలువజేయును. కండ్లకు చలువజేయును.

కేశవర్ధని:— వెండ్రుకలు పెరుగును. వెండ్రుకలురాలకుండును.

కేశవర్ధని:— వెండ్రుకలు నునుపుదేరును. మనోహరముగానుండును.

కేశవర్ధని:— సువాసన గలిగియుండును.

తామరతయిలము.

మా తామరతయిలము ప్రతివారము అనేకవందల డబ్బీలు వ్యయమగుచున్నవి. ఎట్టిజాతి తామరనయినను నతిసులసుముగ నీతయిలముమాన్పును. మంటపమాత్రమునుండదు. మూడుపూటలతో తామరలను నిర్మూలముచేయునుగాని మరికొన్నిపూటలురుద్దుట యుత్తమము. వెల 0-6-0 లుమాత్రమే. ఎంతకాలమయినను చెడక డబ్బాలోనియందు నిలిచియుండగలదు.

తామరతయిలము:—దురద, ఉంగరములవంటిచుల్లుపొక్కులను నాశముచేయును.

తామరతయిలము:—తీట, ఏనుగగజ్జి రసికారుట, నయముచేయును.

తామరతయిలము:—నల్ల, ఎర్రతామరలను, చర్మములోని పురుగులను చంపును.

తామరతయిలము:—ఎట్టిజిలలనయిననాపి, చర్మమును యథాస్థితికిదెచ్చును.

తామరతయిలము:—వెల డబ్బా 1-కి 0-6-0 లు మాత్రము.

తామరతయిలము:—ఆంధ్రదేశమందంతను అమృతాంజనడిపోవారి తయిలము సుప్రసిద్ధము.

తామరతయిలము:—ఎల్లప్పుడును ఒకబుడ్డిని యింటియందుంచుకొనుట యుత్తమము.

తామరతయిలము:—అమృతాంజనము, తామరతయిలము దేశమునందెల్లెడల ప్రాకుచున్నది.

చిరునామా:— అమృతాంజనండిపో, ఫోర్టు, బొంబాయి.

అమృతాంజనము.

అనేక వేల యోగ్యతాపత్రములు ! ! నెలకు వేలకు వేలు బుడ్లు విక్రయము ! ! !

ఆంధ్రదేశమం దమృతాంజనము నెరుంగనివారు లేరు.

ఎందువలన ? ? ఈ క్రింది కారణముల వలన

(1) సర్వవిధములయిన నొప్పులను బాపును.

(2) రాచిన రెండునిమిషములకే నొప్పులు మాయమగును.

(3) ఘుమఘుమలాడు సువాసనను గలిగియుండి మనోహరముగ నుండును.

(4) ఒకపర్యాయము కొనినవారు దానియోగ్యతవలన ఎల్లప్పుడు కొనుచున్నారు.

(5) ప్రతియింటికిని యుదకమెంత యవసరమో అమృతాంజన మంతఅవసరము.

(6) పసిపిల్లల శరీరములమీదగూడ నిరపాయముగ వాడవచ్చును. వెల 0-8-0 మాత్రమే.

మితవ్యయమునకు ప్రసిద్ధిగాంచిన భారతీయులు వేలకు వేలు బుడ్లు ప్రతినెలయును అమృతాంజనమునందు గుణములేనిది కొనరుగాన మీయింటియందొక బుడ్డినయినను యుంచుకొనుడు. ఈరోజున నే వ్రాయుడు.

ఏపత్రికను చూచినను యీచక్కని బొమ్మ గానుపించుచుండును ! నిజమే, కారణమొకటిగలదు. ఈ చక్కని బొమ్మ అమృతాంజనము డిపో వారి ప్రకటనలను సూచించుచుండును. ఈ చక్కని బొమ్మవలెనే ఆయౌషధములును చక్కగా గుణము నిచ్చును.

ప్రకటనల నుచితముగా వ్రాయువారికి పంపుదుము.

చిరునామా:—

అమృతాంజనం డిపో,

బొంబాయి.

Blank Page